

871



శ్రీ కీ. శే. వీణాచార్య, తుమురాడ సంగమేశ్వరశాస్త్రిగారు



శ్రీ. కీ. శే, తనికెళ్ల లక్ష్మీనరసింహమూర్తిగారు



శ్రీ ఆత్మకూరి హనుమంతరావుగారు (యమవేషమున)



కీ. శే. శ్రీపాద సుందరరామశాస్త్రిగారు




ప్రొఫెసరు గోగినేని రంగనాయకులుగారు




శ్రీ రజినాల్డు రైనాల్డ్సుగారు



ఎ. రామస్వామి [illegible]రిగారు (౹)



శ్రీ కల్లూరి చంద్రమౌళిగారు (౹)




శ్రీ భిషగ్వర డా. యస్. రాజారామ రావుగారు (తిరుపతి)




శ్రీ నాగళ్ల. కృష్ణయ్యగారు (౹)



శ్రీ. శ్రీకిటి రామకోటయ్యగారు (౹)



యస్. యస్. మరియప్పగారు





మంత్రిగారికి జిల్లాబోర్డువారొసంగిన హెండిపెట్టె:—చిత్తూరుజిల్లా బోర్డు [illegible] రొసంగిరి. ఇది జిల్లాబోర్డు భవనము రూపమున నున్నది. ముందరిభాగమున కాళహస్తిశివం తెన్, చిత్తూరుపాఠశాల, పెనుమూరు [illegible] నెగిలీ చెక్కబడినవి. దీనిని సుప్రసిద్ధ నగిలీకర్తలగు వీకంనీ [illegible]వారు (మదరాసు) తయారుచేసిరి.



శ్రీ. [illegible]. యస్. వి. రామానుజం శెట్టిగారు


ROYAL
TYPEWRITERS


ROYAL
TYPEWRITERS


SCIENTIFIC AMERICAN
ROYAL

వెల 50 మాత్రలు   రు. 5-0-0.

సువర్ణ సుందర రసము

సర్వ సవామేహములకు సంజీవివంటిది.

सुवर्ण सुंदर रस

SUVARNA SUNDARA RASA



శ్రీ వేటూరి సుందర శాస్త్రిగారు

ఔషధ నిర్మాతలు

ఆర్ష రసాయనశాల

ముక్త్యాల (కృష్ణా)

చిత్రముల వివరణము

...ంకమ్మగారు, కొ్రపాటి

బంపిగు. గుంటూరులో పికెటింగుచేసినందులకు అరెస్టు చేయబడిరి.

...ంగచ్చి అమ్మాళ్ గారు

మదరాసులో శాసనోల్లంఘన మొనర్చి ఆరునెలలు విడికైదును పొందిరి.

...ంజయ్య చౌదరిగారు, అన్నె

వీరిది ముదునూరు. ఆరునెలలు ఆరువారాలు కఠినశిక్ష.

...చ్చయ్యారావుగారు, రావు

ఉప్పుసత్యాగ్రహమునకుగాను ౮-౫-౩౦వ తేదినాడు ఆరునెలలు విడికైదును పొందిరి.

...నంతాచార్యులుగారు, పరాశరం

గుంటూరుజిల్లా అయిదవ కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు. స్వాతంత్ర్యోత్సవసమయమున అరస్టుకాబడినవారు. అరెస్టు ౨౬-౧-౩౦. ...నశిక్ష నాలుగునెలలు.

...నంతాచార్యులుగారు, వింజమూరి, బి. ఏ.

గుంటూరులో అరెస్టయి ఆరునెలలు కఠినశిక్షను అనుభవించిరి. (౫-వ గుంటూరుడిస్ట్రిక్టు కాంగ్రెసుకమిటీ అధ్యక్షుడు).

అరెస్టు ౮-౬-౧౯౩౦.—విడుదల ౨౨-౧౦-౧౯౩౦.

...ప్పారావుగుప్తగారు, జవ్వాది

వీరిది ఏలూరు. వీరికి ఆరునెలలు కఠినశిక్ష.

...ంజనేయశాస్త్రిగారు, బాలసూరికుచ్చి

వీరిది నరసారావుపేట. వీరికి ఉప్పుసత్యాగ్రహము కారణముగ ఆరునెలలు శిక్ష.

...నారాయణచౌదరిగారు, మొవ్వా

జంపని (గుంటూరుజిల్లా) వాస్తవ్యులు. వీరికి శాసనోల్లంఘనకు ౧౫-౬-౩౦ నాడు ౧ సం. కఠినశిక్ష విధింపబడెను.

...ందరావు సతిగారు

వ్యవసాయశాఖ డిప్యూటీ డైరక్టరుగారి సతి. చెన్నపట్టణమున ...వన్యాయ... నియమింపబడినది.

... కె. బి. ఏ., (కెప్టను)

...ముల్కి... వాస్తవ్యులు, దక్షిణకనరా లవణశాసనోల్లంఘనమునకై ...సూలలో ...నెలలు శిక్షింపబడిరి.

కనకమహాలక్ష్మమ్మగారు, కోటమర్తి

భీమవరమున క్రి. ప్రొ. కో. క్రింద అరెస్టు ౧౨-౬-౧౯౩౦. విడుదల డిసంబరు ౧౧ తేది. ఆరునెలలు విడికైదు. వీరికి వయసు ౬౫ సం.

కనకమ్మగారు, కొవ్వాలి

పడమటి గోదావరిజిల్లా రెండవ కాంగ్రెసుసంఘమునకు కార్యదర్శిని. అరెస్టు ౧౭-౨-౧౯౩౧. నాలుగునెలలు విడికైదు.

కనకమ్మగారు, పొణకా

నెల్లూరు—సత్యాగ్రహమున పాల్గొన్నందులకు ౨౬-౬-౩౦ నాడు ౬ నెలల శిక్ష విధింపబడెను. విడుదల డిసంబరునెల ౨౬-వ తేది

కమలాదేవిగారు, వేదాంతం.

వీరిది కాకినాడ. అఖిలభారతజాతీయోపసంఘ సభ్యురాలు, ఆంధ్రరాష్ట్రీయోపసంఘసభ్యురాలును. కాకినాడలో జరిగిన జాతీయ మహాసభలో స్త్రీ సేవాదళమునకు నాయకురాలుగ నుండెను. సత్యాగ్రహమునకు పూర్వము కొంతకాలము పక్షవాతముతో మంచము పట్టియుండినను ఏప్రెలుమాసమున సత్యాగ్రహమున పాల్గొని మేనెల ౨౯-వ తేది రాత్రి నిర్బంధింపబడి మరునాడే ఆరునెలలు విడికైదు విధింపబడెను. విడుదల ౧౨-౧౧-౧౯౩౦.

కమలాబాయిగారు (౨)

సర్ టి. మాధవరావుగారి వంశమువారు - చెన్నపురి. అరెస్టు ౪-౨-౧౯౩౧. ఆరునెలలు విడికైదు.

కమలాబాయిగారు (౮)

స్వదేశీలీగుసభ్యురాలు, చెన్నపురి. అరెస్టు ౩-౨-౧౯౩౧. ఆరునెలలు విడికైదు.

కమలావతిగారు, దుగ్గిరాల

బొద్ధవాఙ్మయబ్రహ్మ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారిభార్య. పడమటిగోదావరిజిల్లా కాంగ్రెసుసంఘకార్యదర్శిని. ఏలూరు స్వాతంత్ర్య దినోత్సవసందర్భమున ౨౬-౧-౧౯౩౦ అరెస్టు. నాల్గు నెలలు విడికైదు.

కామాక్షి అమ్మాళ్ గారు

౧౫-౧-౧౯౩౧ నాడు చెన్ననగరమున అరెస్టయిరి.

కుటుంబ సుబ్బారావుగారు, జొన్నవిత్తుల (జె. వి.)

గొడవర్రుగ్రామవాస్తవ్యులు. బెజవాడలో సత్యాగ్రహోద్యమమునందు ౨౪ సం. కఠినశిక్షను పొందిరి.

కృష్ణమూర్తిగారు, తన్నీరు

గుంటూరుజిల్లా ఉప్పుసత్యాగ్రహమున పాల్గొనిరి. ఒక సంవత్సరము శిక్ష.

కృష్ణమూర్తిగారు, నాళం

ఏలూరు. క్రిమినలు లా సవరణచట్టము ప్రకారము ౬ నెలల కఠినశిక్షను పొందిరి.

కృష్ణమూర్తిగారు, పసల

వీరిది పడమటి విప్పఱ్ఱుతాలూకా జిల్లాబోర్డుల సభ్యులు. తాడేపల్లిగూడెంతాలూకా సత్యాగ్రహసంఘ నియంత. ౧౦-౬-౩౦ వీరికి ఒక ఏడాది విడికైదు విధింపబడెను.

కృష్ణమూర్తిగారు, భమిడిపాటి

గంజాంజిల్లా కాంగ్రెసుసంఘ కార్యదర్శులు. ఉప్పుసత్యాగ్రహమున నాయకత్వము వహించి అరెస్టయిరి. ఆరునెలలు కఠినశిక్ష.

కృష్ణయ్యరుగారు, ఇ. బి. ఏ., బి. యల్.

చెన్నపురి సత్యాగ్రహదళ నియంత. వీరికి ఆరుమాసముల కఠిన కారాగారశిక్షను విధించిరి.

కృష్ణరావుగారు, కర్లపాలెం

చీరాల సారస్వతసమితి కార్యదర్శులు. వీరికి చీరాల సత్యాగ్రహోద్యమమునందు సంవత్సర కఠినశిక్ష విధింపబడెను. అరెస్టు ౧౩-౬-౧౯౩౦.

కృష్ణాబాయిగారు

సర్ టి. మాధవరావుగారి కుటుంబమువారు - చెన్నపురి. అరెస్టు ౮-౨-౧౯౩౧. ఆరునెలలు విడికైదు.

కృష్ణారావుగారు, ముట్నూరి

వీరు కృష్ణాపత్రికకు సంపాదకులు. కొద్దికాలము ఆంధ్రరాష్ట్ర కాంగ్రెసుసంఘమున కధ్యక్షులుగ నుండిరి. జూన్ మాసము ౨౪ తేదీన వీరికి రెండుసంవత్సరముల కఠినశిక్షను విధించిరి. ఫిబ్రవరి నెల ౩-వ తేది విడుదల యయిరి.

కోటిరెడ్డిగారు, పట్నం

గంగపట్టణము (నెల్లూరు) శాంతిసైనికులు. వీరికి యాభై రూపాయలు జరిమానాయు తొమ్మిదినెలల కఠినశిక్షయు విధింపబడెను.

కోటీశ్వర శర్మగారు, తూములూరు

గుంటూరు రెండవకాంగ్రెసు కార్యసంఘసభ్యులు. అరెస్టు ౮-౧-౧౯౩౧.

గంగరాజుగారు, దండు

కేశవరంవారు. తాడేపల్లి గూడెం తాలూకా నల్లజర్లలో ఈతచెట్లుకొట్టినందుకు ౧౧-౬-౩౦. అరెస్టు అయినారు.

గురుమూర్తిగారు, పాలకోడేటి, డాక్టరు

వీరికి సెక్షను ౧౮౮ క్రింద మూడునెలలు కఠినశిక్షయును ౨౦౦ రూ. జరిమానాయును విధింపబడెను.

గోపాలకృష్ణయ్యగారు, వి.

కాకినాడ సత్యాగ్రహనాయకులు. సత్యాగ్రహసందర్భమున శిక్షింపబడిరి.

గోపాలకృష్ణయ్యగారు, వావిలాల

వీరిది సత్తెనపల్లి. తూర్పుగోదావరిజిల్లా. వీరికి శిక్ష తొమ్మిది నెలలు.

గోపాలరావుగారు, ముస్తరాజు

వీరికి అయిదు నెలలు కఠినశిక్ష విధింపబడెను.

గోపాలరెడ్డిగారు, బెజవాడ. బి.ఏ. (విశ్వభారతి)

వీరిది బుచ్చిరెడ్డిపాలెము. సమితి సంఘసభ్యులు. శిక్ష ౨౬-౫-౩౦ నాలుగు మాసములు విడికైదు పొందిరి.

గోపగారు, క

౧౯౨౦ సం. సహాయనిరాకరణవాదియై ఇప్పుడు గంజాము జిల్లాలో జాతీయప్రచారము చేయుచున్న పంచమయువకులు.

గోవిందాచార్యులుగారు, ఆత్మకూరి

ఏలూరు నాయకులు. వీరికి ఒకసంవత్సరము విడికైదు విధింపబడెను.

చిట్టయ్యగారు, కాట్రగడ్డ

గుంటూరు మండలపు ఏడవ కాంగ్రెసు సంఘసహాయకార్యదర్శి. అరెస్టు ౧౯౩౧ సం. ఫిబ్రవరి ౧౮-వ తేది.

చినయజ్ఞనారాయణశర్మగారు, భమిడిపాటి

వీరు విశాఖపట్టణము నాయకులు. సత్యాగ్రహమునకై ఏప్రియల్ మాసము ౧౮-వ తేది నాడరెస్టుచేయ బడిరి. ౨౪-వ తేదినాడు వీరికి ఆరునెలలు కఠినశిక్ష విధింపబడెను.

చిన్నసామి అయ్యంగారు, ఆర్

మదరాసు జిల్లాకాంగ్రెసు సంఘకార్యదర్శి. వీరికి ౬ నెల కఠినశిక్ష.

చుక్కమ్మగారు, ముల్పూరి

పడమటిగోదావరిజిల్లా మొదటి కాంగ్రెసు సంఘాధ్యక్షురాలు

జగన్నాథగుప్తగారు, విన్నకోట

వీరిది విశాఖపట్టణము. గొప్పవర్తకులు. సత్యాగ్రహమున పాల్గొన్నారని వీరికి ౧౬ నెలల కఠినశిక్ష విధించిరి.

జగన్నాథరావుగారు, మల్లిమడుగుల

విశాఖపట్టణములో సత్యాగ్రహ మొనర్చినందులకు ౧ సం. ము శిక్ష విధింపబడెను.

జనార్దనరావుగారు, కే

వీరు ఏలూరున ౨-౪-౧౯౩౦ నాడు ౧౪౪ సెక్షనును తిరస్కరించి ౨ ఏండ్లు శిక్ష పడసిరి. (తంజావూరు బోర్స్టలుస్కూలులో చదువుట.

జమదగ్నిగారు

సైదాపేటలో ౯-౫-౩౦ నాడు ౧ సం. కఠినశిక్ష విధింపబడెను.

జానకీబాయిగారు, దిగుమర్తి

విశాఖపట్టణముజిల్లా నాయకురాలు. జూన్ నెల ౧౩ వ తేదీ నాడు ఈమెకు ౬ నెలల కఠినశిక్ష విధింపబడెను.

తాయారమ్మగారు

ఈమె గంపలగూడెం జమీందారుగారి బంధువు. ఈమెకు నెల్లూరున ౨౬-౬-౩౧ నాడు ఆరునెలలుశిక్ష విధింపబడెను.

తిరుమలరావుగారు, మొసలికంటి

కాకినాడ నివాసము. ౨౫-౪-౩౦ నాడు సంవత్సర కఠినశిక్ష వీరికి విధింపబడెను. ఫిబ్రవరి ౪౮ నాడు విడుదల చేయబడిరి.

దుర్గాంబగారు, తూముల

గుంటూరుజిల్లా కావూరులో ఉప్పుసత్యాగ్రహోద్యమమున ౬ నెలల శిక్ష.

దుర్గాప్రసాదరావుగారు, పులగుర్త

వీరిది ధవళేశ్వరము. భీమవరమున అరెస్టు. శిక్ష ఆరు నెలలు.

దుర్గాబాయమ్మగారు, గుమ్మిడిదల

ఈమె వాసస్థలము కాకినాడ. వీరికి ఆంధ్రాంగ్ల భాషలయందు చక్కని పరిచయము కలదు. ఈమె హిందీకూడ నెరుగును. ఇంతకు పూర్వ మీమె కాకినాడలో స్త్రీలకు హిందీ పాఠశాలలను స్థాపించి నిర్వహించియుండెను. ఉప్పుసత్యాగ్రహ సందర్భమున మదరాసు కేతెంచి యచటనే సత్యాగ్రహమును నడిపించిరి. మేనెల ౨౪-వ తేది కాంగ్రెసుప్రచారమునకై వాలాజీపేట ఆర్కాటుపట్టణముల కేగి యట సత్యాగ్రహమును గురించి యుపన్యసించిరి. ఆర్కాటుపట్టణమున నానాటి రాత్రియే నిర్బంధింపబడి వెల్లూరు న్యాయాధికారిచే ౯+౩ నెలలు విడికైదు విధింపబడిరి.

నటరాజన్‌గారు డాక్టరు, పి.

చెన్నపురి శాంతిసైన్యాధిపతి. చెన్నపురిలో వీరి కారయూప ముల కఠినశిక్ష విధింపబడెను.

నమశ్శివయ్యగారు, మన్యం

వీరు ఏలూరు వర్తకులు. మన్యం పేరలింగంగారి కుమారులు. వయసు ౧౩ ఏండ్లు: ౭-౭-౩౦ నాడు ౧౪౪ సెక్షనును ధిక్కరించి రెండేండ్లు శిక్షనుపొంది చెంగల్పట్టుస్కూలుకు పంపబడిరి.

నరసయ్యగారు, తోట

బందరు సత్యాగ్రహి. స్వరాజ్యపతాకసంరక్షణయందు కడు ధైర్యసాహసములు చూపినవారు. ౨౧-౫-౩౦ నాడు వీరికి ౧౮ నెలలు శిక్ష విధింపబడెను.

నరసింహంగారు, చెరుకువాడ

౧౯-౪-౩౦ బందరులో నిర్బంధింపబడిరి. ౨౧-వ తేదినాడు వీరికి ఒకసంవత్సరము విడికైదు విధింపబడెను.

నరసింహారావుగారు, కాకుమాను

తెనాలిలో వీరి కొక సంవత్సరము కఠినశిక్ష విధింపబడెను.

నరసింహారావుగారు, జి.

సత్యాగ్రహమునకై గుంటూరులో సంవత్సరకారాగారశిక్ష నందిరి.

నాగేంద్రరావుగారు, కోక

ఆదివెలమకులమువారు. బెజవాడలో జాతీయపతాకము నెత్తి నందులకు ఒకసంవత్సరము కఠినశిక్షను పొందిరి.

నాగేశ్వరరావుగారు, ఏ. బి. డాక్టరు

రాజమండ్రి. మదరాసులో అరెస్టుచేయబడిరి.

నాగేశ్వరరావుగారు, యర్ర

ఏలూరు వర్తకశిఖామణులు. క్రిమినలు లా సవరణ చట్టము ప్రకారము ౬ నెలల కఠినశిక్షను పొందిరి.

నారాయణగారు, జనస్వామి

కొల్లూరు గ్రామనివాసులు. ఉప్పు సత్యాగ్రహమున పాలుగొని ఒకసంవత్సరము కఠినశిక్షను పొందిరి.

నారాయణరాజుగారు, దంతులూరి

భీమవరము తాలూకాబోర్డు అధ్యక్షులు. ౧౦౭ సెక్షను ప్రకారము ఒకఏడాది విడికైదు పొందిరి.

నారాయణరాజుగారు, దండు బి. ఏ. బి. యల్.

౨౩-౫-౪౯ నాడు ౧ సం. విడికైదు.

- మమూర్తిశాస్త్రిగారు, మల్లాది

రాజోలు. ఉప్పుచట్టము నుల్లంఘించినందుకు వీరికి రెండు సంవత్సరముల కఠినశిక్ష విధింపబడెను.

రామమూర్తి సతిగారు, శొంఠి

శ్రీ శొంఠి రామమూర్తిపంతులుగారి భార్య. చెన్నపట్నమున గౌరవన్యాయాధికారిణిగ నియమింపబడిరి.

రామరావుగారు, కడియాల

వీరిది కానుపాడు గ్రామము (పశ్చిమగోదావరి). మైనరు అను కారణముతో రెండుసంవత్సరములు శిక్ష విధించి తంజావూరి బోర్టన్‌ల్ స్కూలుకు పంపబడిరి.

రామశాస్త్రిగారు, పారనంది కీ. శే.

పర్లాకిమిడిపురవాసులు. సంస్కృతాంధ్రముల రెంటియందును ప్రసిద్ధిచెందిన విద్వాంసులు. అనేకవిద్వత్సభలలో వాదప్రతివాదముల గావించి సత్కారములనందినవారు. కొద్దికాలము పిఠాపురము సంస్థానపు టున్నతవిద్యాశాలలో నుపాధ్యాయులుగనుండి పిదప ౧౯ సంవత్సరములు గౌరవవేతనమును బొందిరి. వీరు పెక్కు గ్రంథములను రచించిరి. శిష్టాచార సంపన్నులు. ఇట్లు తమ జీవితమునంతయు సద్వినియోగము గావించి తుదకు తమ ౭౯ వ సంవత్సరమున ౬-౧౨-౩౦ నాడు ఏవ్యాధియు లేక భగవన్నామసంకీర్తనముచేయుచు పరమపదించిరి.

రామానందచౌదరిగారు, కానూరి (కవుతవరం, కృష్ణా)

౧౪౩ ఐ. పి. సి. ౭౪ సాల్టుఆక్టుక్రింద వీరికి ౧ సం. ము కఠినశిక్ష విధింపబడెను.

రామారావు కుమారి (ఏణాక్షి) గారు యమ్.ఏ.

'షిరాజ్' 'వసంతసేన' చలనచిత్రనాటకములలో నాయిక. మంచిపేరుగన్న నటకురాలు. ఈమె యిటీవల వివాహము చేసికొన్నది.

రామారావుపంతులు సతిగారు, తూము

ఏజెన్సీలో ౧౦ ఏండ్లనుండి కాంగ్రెసు ప్రచారము చేయుచున్నారు. ౧౯౨౨ లో రాజమండ్రి తాలూకా సీతానగరం ఫిర్కాలో పన్నులు నిలుపుదలచేసినపుడు అచ్చట చాలా ప్రచారము చేసిరి. ఇపుడు ఏజెన్సీలో ఉప్పు-సత్యాగ్రహ ప్రచారమును చేయుచున్నారు.

రాములు గుప్తగారు,

చీరాల. ఒకసంవత్సరము విడికైదు.

లక్ష్మీఅమ్మాళ్ గారు, బి.

డాక్టరు శంకరయ్యరుగారి భార్య. తమిళ కార్యసంఘ సభ్యురాలు. చెన్నపురి—అరెస్టు. ౩-౨-౧౯౩౧ ఆరుసెలలు విడికైదు.

లక్ష్మీకాంతరావుగారు, జె.

గుంటూరుజిల్లాలోని కట్టంపూడి వీరి వాసస్థలము. సత్యాగ్రహమునందు పాల్గొన్నందులకు ౯ నెలలు మూడువారముల శిక్షను పడసిరి.

లక్ష్మీదేవిగారు, డా.

శ్రీ డాక్టరు ఆచంట లక్ష్మీపతిగారి కుమార్తె. ఈమె లండనుకు పోయి అచట యం. ఆర్. సి. పి., యల్. ఆర్. సి. యస్. పరీక్షలయందు జయమునుగాంచినది. ఎడింబరో మొదలయిన నగరములయందలి ఆసుపత్రులలో ప్రసూతి విద్యను చక్కగా నేర్చి ఆ చెన్నపురికి వచ్చినది.

లక్ష్మీనరసమ్మగారు, శృంగారకవి

పడమటి గోదావరిజిల్లా రెండవ కాంగ్రెసుసంఘాధ్యక్షురాలు. అరెస్టు ౧౧-౨-౧౯౩౧. నాల్గునెలలు విడిఖయిదు.

లక్ష్మీనరసింహంగారు, వెచ్చా

బందరు. ౧౯౩౦ సం.రం మేనెల ౧౧ వ తేదిని పదినెలల శిక్షను పొందిరి.

లక్ష్మీనరసింహమూర్తిగారు, తనికెళ్ల కీ. శే.

వీరిది పిఠాపురము. ౧౯౨౦ లో కాంగ్రెసున చేరినారు. తాలూకా కాంగ్రెసు సెక్రెటరిగను, అధ్యక్షునుగను కొంతకాల ముండిరి. ౧౯౨౭ సం. మున ఆంధ్రపత్రికా సంపాదకవర్గమున కొన్నినెలలు పనిచేసినారు. వీరి పేర పిఠాపురమున నొక బాడ్మింటను టూర్నమెంటు ౧౯౨౮-వ సంవత్సరమున ప్రారంభింపబడినది. అందు గెలుపొందిన వారికి ఏటా వెండికప్పులు, వెండిపతకములు, బ్యాట్లు బహుమానముగా నిత్తురు.

లక్ష్మీనారాయణనాయర్ సతిగారు, బి. ఏ.,

ఈమె తిరువనంతపురమునందలి సుప్రసిద్ధగాయకశిఖామణి కూతురు. అణ్ణామలె విశ్వవిద్యాలయమున సంగీతపరీక్షయందు కృతార్థురాలయినది. తిరువనంతపురం మహారాజాకాలేజిలో సంగీతోపాధ్యాయిగా నున్నది.

లక్ష్మీపతిశాస్త్రిగారు, పెనుమర్తి

బందరు. ౨౮-౬-౩౦ నాడు ఆరుసెలలశిక్ష పొంది విడుదల ౧౯౩౦ సం. డిసంబరు ౨౭-వ తేది.

లక్ష్మీబాయమ్మగారు, ఉన్నవ

దేవరంపాడులో ౧౦-౬-౩౦ అరెస్టు ఆరుసెలలు కఠినశిక్ష.

విశ్వనాథంగారు, కొవ్వాలి

దేశభక్తులగు శ్రీ కొవ్వాలి గోపాలరావుగారికి వీరు సోదరులు. తణుకుగ్రామమున నిర్బంధింపబడి మూడుసంవత్సరములు శిక్ష విధింపబడి తంజావూరు బోర్టలుస్కూలుకు పంపబడిరి.

విశ్వనాథదాసుగారు, బి. ఏ. బి. యల్

మదరాసు శాసనసభలో గంజాం జిల్లా శాసనసభా ప్రతినిధి. శాసనోల్లంఘనోద్యమమున పాల్గొనినసేరమునకై వీరికి ౧ సం. శిక్ష విధింపబడెను.



అమృతాంజనము

అన్ని నొప్పులకు పరమామృతము

చక్కని డబ్బితో సహా సీసా 1-కి వెల 0—8—0.

అన్ని చోట్ల దొరుకును

అమృతాంజనము దేశమం దంతటను వ్యాపించి లక్షలకొలది అమ్మకమగుచు, జనోపయోగమై, నలుబది సంవత్సరములుగా నిబడసియున్న దను సంగతి లోకవిదితముగదా!

అమృతాంజన మనగ తలనొప్పి నుండని ఆసేతుహిమాచలము, దేశమం దంతటను ప్రసిద్ధి చెందినది విజ్ఞానసర్వస్వములు (Encyclopædias) గూడ ఘోషించుచున్నవి.

తలనొప్పులు, పార్శ్వపు నొప్పులు, కీళ్ల నొప్పులు, కణత లు, మెడ నొప్పులు, మాడుపోట్లు, వాయువుపోట్లు, మూ...శంక, లు, గాయములు, తేలు-జెట్టికాట్లు, పక్షవాతము, పడిసెము, ...యము, ఉబ్బసము, బెణుకులు, సంధివాతము, శైత్యము, శైత్యము, ఎగరొప్ప, వణకులు, నెత్తురుకారుట, చీముపట్టుట, ...పేలు, మొటిమలు, పురుపుటికాయులు, వాపులు, తీపులు, పులు, బొబ్బలు, దద్దులు, తామర, తీట, దురద, మంట, కర్పాణే,

అమృతాంజనము ...మృతాంజనమే కాని ...తాంజనము అనేకులు చేము ప్రతియొక్క రు వధ మని నిర్ధారణ చేసి నొప్పులను నివర్తించునని చెప్పుట గాదు. ఇతర



నకు సాటియైన మందు వేరొకటి లేదు. అమృ పరీక్షింపబడి యిక్కాల మనఃస్ఫూర్తిగ, ఉత్తమా యున్నారు. ఇది అనేక చెప్పుట, మాటమాత్రము ఔషధములను ఉపయో గించి తృప్తికరము లేకున్నచో, ఈ అమృతాంజనమును ఒక్కసారి యుపయోగించి చూడుము. అట్లు ఉపయోగించిన, అనుభవములో నిశ్చయము తెలియగలదు.

డబ్బీ 1-కి 0-6-0 **తామర తైలము** డజను 3-8-0

రాజారాణి గుర్తుగల తామరతైలము పూతినాశకము లగు చాల మంచి మందులతో తయారుచేయబడి ప్రఖ్యాతిగాంచినవి. పెక్కు యేండ్లనుండి యున్న తామర, తీట, వనుగుజ్జి, శోభ, పొడలు మొదలగువానిని రెండేపూతలతో నిర్మూలముచేసి చర్మమును శుభ్ర పరచును. దీనిని చర్మముపై రాచిన మంట యుండదు.

మోహిని తైలము

స్త్రీ పురుషులు వాడుటకు యోగ్యమైనది

మెదడునకు, కంటికి చలువనిచ్చి సౌందర్యమును పెంపొం దించి కురులను బెంచును. సువాసన గలిగించి మనోహరముగా నుండును సుఖనిద్ర, విశ్రాంతి నిచ్చును. వెల సీసా 1-కి 0-12-0 లు.

డబ్బి 1-కి 0-2-0 **దంత చూర్ణము** డజను 1-4-0

పంటిపోటును బాపి, నోటి దుర్గంధమును పోగొట్టి పండ్లు తోముటకు బాగుండును. చిగుళ్లనుండి రక్తము కారకుండును

అమృతాంజనం డిపో మద్రాసు — బొంబాయి — కలకత్తా.

ఆనందాశ్రమ గ్రంథ రత్నమాల ప్రచురములు

శ్రీమద్భగవద్గీత

ప్రతిపదటీకా భాష్యవిశేషార్థ సహితము.

ఈగ్రంథము మొదటికూర్పునందు శ్రీరామానుజభాష్యము ననుసరించి టీకాతాత్పర్యములు సంగ్రహముగ వ్రాయఁబడినవి. భాష్యమును యథామూలముగా తెనుఁగు చేసినచో మిక్కిలి యుపయుక్తమని యనేకులు కోరినందున భాష్యము నం దొక్కవిషయముకైన విమవక అంపలిప్రమాణములకు ఆకరములతోడను, కష్టములైన ప్రమాణములకు అర్థములతోడను, భాష్యమునందు సందిగ్ధములైన విషయములకు తాత్పర్యచంద్రిక నుండి విశేషముగా వివరణములతోను గూర్చి, తేటతెనుఁగున ఈమూఁడవకూర్పును ముద్రించియున్నారము. ఇందు గీతార్థ సంగ్రహమునకు టీకయు చరమశ్లోకమునకు లోకాచార్యులు రచించిన రహస్యార్థమును గలవు. ఈ మూఁడవకూర్పునందు సుమారు 500 పుట లధికముగాఁ జేర్పఁబడియున్నవి. క్యాలికో బైండు గిల్టుపేరు గలది. 3-4-0

భగవద్గీతలు ఆంధ్రతాత్పర్యసహితము. క్యాలికో గిల్టు 1-4-0
,, డిటో పేపరుబైండు 1-0-0
,, ,, వచనగ్రంథము క్యాలికోబైండు 0-6-0
,, ,, పేపరుబైండు 0-5-0
నీతిశాస్త్రము 0-3-0
ఆదిత్యహృదయము 0-3-0

శ్రీమదాంధ్రమహాభారతము— పద్యకావ్యము.
గ్లేజుకాగితములపై అచ్చొత్తింపబడినది. మేలు క్యాలికోబైండు గిల్టుపేరు గలది. 7 సంపుటముల ప్రతి 14-0-0
8 సంపుటముల ప్రతి 13-0-0

శ్రీమదాంధ్రమహాభాగవతము—పద్యకావ్యము.
పోతనామాత్యప్రణీతము. అందమైన పటములతో గ్లేజుకాగితములపై అచ్చొత్తింపఁబడినది. క్యాలికోబైండు గిల్టుపేరు గలది.

సంపూర్ణప్రతి ఒకేసంపుటము 5-8-0
సంపూర్ణప్రతి 2 సంపుటములుగా 7-8-0
సంపూర్ణప్రతి 3 సంపుటములుగా 8-4-0

సమస్త సంస్కృతాంధ్రగ్రంథములు మాయొద్ద దొరకును. పూర్తిక్యాటలాగు గోరువారు:—

ఎ. కణ్ణన్‌శెట్టి అండు కంపెనీ,

196 చైనాబజారు రోడ్, మద్రాసు.

(రత్న పురుష లేహ్యము)

బలహీనతను పోగొట్టి బలము కలుగజేయునది. మి
మీరిన సంసారసౌఖ్యము, ముష్టిమైథునము, సుఖవ్యాధుల
యింకా యితర కారణములవల్ల కలిగిన శుక్లనష్టమును పో
గొలుటయేగాక మూత్రరోగములు, సంసారసుఖముచే కా
లాగుట, శీఘ్రస్ఖలనము పోనణచి వీర్యము గట్టిపడున
చేయును. బలము కలుగును. అనేకులచే కొనియాడబ
చున్నది.

డబ్బీ ఖరీదు రు. 3—4—0


(శగ లేహ్యము)

ఏజాతి శెగనైనను తగ్గించును. డబ్బీ ఖరీదు రు. 1—8—0

కోరువార్కి కేట్లాగు వుచితము.

శ్రీ పట్టాభిరామ వైద్యశాల


రాయవరం, తూర్పుగోదావరిజిల్లా



కిర్లాస్కర్

ఉక్కు కుర్చీలు

టీపాయీలు
స్ప్రింగ్
మంచములు
&
దుప్పట్లు,
జమఖానాలు.



ఆకర్షణీయమైనవి. యెక్కువకాలము మన్నును సరసమైన వెలలు. చిత్రింపబడిన క్యాటలాగునకు వ్రాయుడు:

కిర్లోస్కర్ బ్రదర్సు లిమిటెడ్.,

వెంకటసుబ్బారావుగారు, శీరము

గుంటూరుసత్యాగ్రహనాయకులు. వీరికి సంవత్సర శిక్ష విధింపబడెను.

సుబ్రహ్మణ్యశాస్త్రిగారు, ధారా

గుంటూరుజిల్లా ఆరవ కాంగ్రెసుసంఘమునకు కార్యదర్శి. అరెస్టు ౧౯౩౧ ఫిబ్రవరి ౩.

వెంకటాచలంగారు, వారణాసి

బందరులో ౧౪౪ సెక్షను నుల్లంఘించినందులకై వీరికి ఆరు నెలల కఠినశిక్ష విధింపబడెను.

వెంకటాద్రిగారు, దుర్భా

శాసనోల్లంఘన మొనర్చినందులకు ౨౭-౫-౩౦ నాడు వీరికి ...డుమాసముల కఠిన శిక్ష విధింపబడెను.

వెంకటేశ్వరరావుగారు, గాదిరాజు

బెజవాడ హిందూస్థాన్ సేవాదళాధ్యక్షులు. క్రిమినలు లా సవరణచట్టము ప్రకారము ౬ నెలలు కఠినశిక్ష విధింపబడెను.

వెంకటేశ్వరులుగారు, తిరువీథుల

చీరాలలో సత్యాగ్రహమున పాలుగొన్నందులకు వీరికి సంవత్సరము కఠినశిక్ష విధించిరి.

వెంకటేశ్వరులుగారు, దువ్వూరి

ముక్త్యాలవాస్తవ్యులు. సత్యాగ్రహులకు భోజనము పెట్టినందుకు వీరికి ఆరుమాసములు కఠినశిక్షయు వేయిరూపాయలు అపరాధమును విధించిరి.

...కన్నగారు, బోయిన

వీరు మహాదేవపట్నం నివాసులు. గొల్లకులమువారు. తాడేపల్లిగూడెంసంతలో విదేశవస్త్రముల నమ్మనవద్దన్నందుకు ౮-౬-౩౦ అరెస్టు అయినారు. శిక్ష ౫ వారములు విడిపైరు. ౧౦-౬-౩౦.

...కయ్యగారు, చుండూరి

గుంటూరుమండలపు ఏడవ కాంగ్రెసుసంఘమునకు అధ్యక్షుడు. అరెస్టు ౧౯౩౧ ఫిబ్రవరి ౧౮.

వెంకటగంగయ్యగారు, మద్ది

వీరికి గుంటూరులో ఒకసంవత్సరము విడిశిక్షయు విధింపబడెను

...తలాదేవిగారు, వడ్డిపర్తి

ఈమె బీ... లోని ఆడాలోగల కైర్వెవాక... గనుండి దేశసేవచేయునుద్దేశముతో ... ఆంధ్రరాష్ట్రీములో పలుతావుల ...కు మదరాసులో పికెటింగు...

శర్మగారు, జి. యస్. డా.

బెజవాడ మునిసిపల్ కౌన్సిలరు. సత్యాగ్రహోద్యమమున పాల్గొన్నందులకు వీరికి ౧౪ సంవత్సరము కఠినశిక్ష విధింపబడెను.

శాస్త్రిగారు, టి. వి. (వల్లూరు)

వెల్లటూరు రక్షోత్సవమున అరెస్టు.

శాస్త్రిగారు, వి. యల్. బి. ఏ.

చెన్నపురి ఆంధ్రమండలకాంగ్రెసుసంఘాధ్యక్షులు. ౧౪౪ సెక్షనును ధిక్కరించినందులకు వీరి కారునెలల కఠినశిక్ష విధింపబడెను. అరెస్టు ౮-౫-౧౯౩౦. విడుదల ౨౩-౧౦-౧౯౩౦.

శివరామకృష్ణయ్యగారు, రావర్ల

కాంగ్రెసు సభ్యులు. గుంటూరులో ౧౬-౧-౧౯౩౧. అరెస్టు

శివశంకరశాస్త్రిగారు, తల్లావజ్ఝల

సాహితీ సమితిసభాపతి. సత్యాగ్రహమునకై శిక్షింపబడిరి. శిక్ష ౧౪ సంవత్సరము.

శేషగిరిరావుగారు, అధరాపురపు

గుంటూరు రెండవ కాంగ్రెసు కార్యసంఘసభ్యులు. అరెస్టు ౭-౧-౧౯౩౧.

శేషమాంబగారు, కాళింగి

వైశ్యయువతీ విద్యాలయ స్థాపకులు. ౧౯౩౦ జూలై ౩-వ తేదిని ఈమెకు ఒక సంవత్సరము కఠిన శిక్ష విధింపబడెను.

శేషయ్యగారు, అవనిగడ్డ

గుంటూరుజిల్లా ఆరవకాంగ్రెసుసంఘమునకు అధ్యక్షుడు. అరెస్టు ౧౯౩౧. ఫిబ్రవరి ౩.

శేషురెడ్డిగారు, బండి

గంగపట్టణము (నెల్లూరు) శాంతి సైనికులు. వీరికి తాళ్లు నరికినందులకై ౭-౬-౩౦ నాడు ౯ నెలలు కఠినశిక్ష విధింపబడెను.

శేషురెడ్డిగారు, బొమ్మా

గండవరముజిల్లా కాంగ్రెసుఅధ్యక్షుడు. లవణసత్యాగ్రహసందర్భమున నాలుగునెలలు విడిపైరు పొందిరి. శిక్ష ౨౬-౫-౩౦.

(శ్రీ) రామమూర్తిగారు, చేబియ్యం

వీరు ఏజెన్సీ సత్యాగ్రహ దళాధిపతి.

(శ్రీ) రామమూర్తిగారు, మల్లెల

బెజవాడలో ౧౪౪ సెక్షనును ధిక్కరించి జాతీయపతాకను పట్టినందులకు ఆరుమాసములు కఠినశిక్షను బడసిరి.

సత్యనారాయణగారు, తూములూరు

...ండవకాంగ్రెసు ... సభ్యులు. అరెస్టు ... జనవరి. ...

విశ్వసుందరమ్మగారు, తల్లాప్రగడ

శ్రీ తల్లాప్రగడ నరసింహశర్మగారి భార్య. నాలుగు నెలలు విడికైదు. శర్మగారును ౧-౬-౪౦ నాడు ౧ సం. విడికైదు పొందిరి.

వీరభద్రరావుగారు, విశాల

వీరిది బాదంపూడి. వీరు తాడేపల్లి గూడెం తాలూకా కాంగ్రెసుసంఘకార్యదర్శి. ౧౦-౬-౩౦ నాడు అరెస్టు అయి ఒక యేడాది విడికైదు శిక్షను పొందిరి.

వీరభద్రరావుగారు, సిరిపురపు

బెజవాడలో ౧౪౪ సెక్షను ధిక్కరించి జాతీయపతాకను కట్టినందులకు నెలల కఠినశిక్షను పొందిరి.

వీరమాణిక్యంగారు

ఏలూరు నర్తకులు. ౬ నెలలు శిక్ష పొందిరి.

వీరయ్యచౌదరిగారు, పిన్నమనేని

కురుమద్దాలిలో తాటిచెట్లు నరికినందుకు వీరికి ఆరు నెలలు శిక్ష విధింపబడెను.

వీరరాఘవశ్రేష్ఠిగారు, నాగసూరి

నెల్లూరులో ౨౯-౫-౩౦ నాడు శిక్ష. ఒక సంవత్సరము విడికైదు.

వెంకటకృష్ణయ్యగారు, చల్లా

గుంటూరుమండలపు ఏపిసి కాంగ్రెసుసంఘమునకు సహాయ కార్యదర్శి. అరెస్టు ౧౯౩౧. ఫిబ్రవరి ౧౯.

వెంకటకృష్ణయ్యగారు, ముష్టి

వీరు కొల్లూరుగ్రామవాసులు. సత్యాగ్రహోద్యమమున పాలుగొన్నవారు. వీరికి ఒకసంవత్సరము కఠినశిక్ష.

వెంకటగిరిరావుగారు, మద్దుల

భట్టిప్రోలులో సత్యాగ్రహోద్యమమునందు పాల్గొని ౧ సం.ము కఠినశిక్షను పొందిరి.

వెంకటజోగయ్యగారు, గరికిపాటి

ఏలూరి జాతీయవిద్యాపీఠమున నుపాధ్యాయులు. తాడేపల్లి గూడెం తాలూకా నల్లజర్లలో తాటిచెట్లను నరికిరను నేరమునకు ౧౨-౬-౧౯౩౦ అరెస్టు అయిరి.

వెంకటదుర్గామల్లికార్జునశర్మగారు, వేము (బెజవాడ)

౨౬-౫-౩౧ నాడు [illegible] కఠినశిక్ష పొందిరి.

వెంకటప్పయ్యచౌదరిగారు, కావూరి

తెనాలిలో శాసనోల్లంఘనోద్యమమునందు వీరు ౬ నెల కఠినశిక్షను పడసిరి.

వెంకటరత్నంగారు, కాకాని

బెజవాడ తాలూకాలోని ఆకునూరు వీరి వాసస్థలము. అక్రమసంఘాభ్యులనెడి నేరమునందు రెండుసంవత్సరముల కఠినశిక్ష పొందిరి.

వెంకటరత్నం చౌదరిగారు, సూరపనేని

వీరిది కృష్ణాజిల్లా దివితాలూకా పెదసనగల్లు. లవణ శాసనోల్లంఘనము వలన ఆరునెలల ౧౫ రోజులు శిక్షను పొందిరి.

వెంకటరమణమ్మగారు

స్కూలు ఫైనలు పరీక్షయందు కృతార్థురాలయి సంక్షిప్త లేఖనమును అభ్యసించి అందును పరీక్ష నిచ్చినది. ఆంధ్రదేశము సంక్షిప్త లేఖనము నభ్యసించిన స్త్రీ ఈమెయే. ఈమె ఇపుడు ఎల్. ఎమ్. పి. చదువుచున్నది.

వెంకటరమణారెడ్డిగారు, బండి

నెల్లూరుమండలమందలి గంగపట్టణ మీశాంతిసైనికుని నివాసము. తాటిచెట్లు నరికినందులకు వీరికి తొమ్మిదిమాసముల కఠినశిక్ష విధింపబడెను.

వెంకటరామయ్యగారు, పోతుకుచ్చి

(నల్లూరు) పల్లటూరు రథోత్సవమున అరెస్టు.

వెంకటరాములుగారు, పెండెం

వీరిది చీరాల. అఖిలభారత పద్మసాలెయువజనమహాసభాధ్యక్షులు. నెల్లూరుమండలమున కావలిగ్రామంలో ౯-౬-౩౧ నాడు అరెస్టు. ఒక సంవత్సరము విడిఖయిదు.

వెంకటరావుగారు, కళా

వీరికి కాకినాడలో ౧౯-౪-౩౦ నాడు ౧ సంవత్సరము శిక్ష విధింపబడెను.

వెంకటరావుగారు, రావు

తూర్పుగోదావరిజిల్లాలోని గోరస వీరినివాసస్థలము. [illegible] గూడెం కుమారరాజాగారికి వీరు తోడియల్లురు. శాంతిసైనికులకు ఆతిథ్య మిచ్చినందులకై ౨౩-౫-౩౦ [illegible] ౧౪౪ ఐ. పి. సి. [illegible] వీరికి ఆరునెలలు కఠినశిక్ష విధింప

వెంకటసుబ్బయ్యగారు, ఓ

నెల్లూరు. ఉప్పు స[illegible] నాడు నాలుగు నెలలు

శ్రీ శివాభ్యాం నమః

శ్రీ ప్రజోత్పత్తినామ సంవత్సర సిద్ధాంత పంచాంగము

శ్లో. శ్రీకల్యాణగుణావహం రిపుహరం దుస్స్వప్నదోషాపహం, గంగాస్నాన విశేషపుణ్యఫలదం గోదానతుల్యం నృణామ్;
ఆయుర్వృద్ధిద ముత్తమం శుభకరం సంతాన సంపత్ప్రదం, నానాకర్మసుసాధనం సముచితం పంచాంగ మాకర్ణ్యతామ్.

ఆంధ్రపత్రిక

దినపత్రిక

చందా సం॥ కు	రు	౨౪-౦-౦
,, ౬ నెలలకు	,,	౧౨-౦-౦
,, 3 ,,	,,	౬-౪-౦
,, ౧ ,,	,,	౨-౨-౦

వారపత్రిక

చం సం॥ కు	రు	౪-౦-౦
సంచిక సహా	,,	౫-౦-౦
ప్రత్యేకము సంచిక	,,	౨-౧-౧



భారతి

సచిత్ర మాసపత్రిక

ప్రారంభము ౧౯౨౪ వ సంవత్సరము అందఱును చదువవలసిన మంచి గద్య పద్య వ్యాసము లుండును.

త్రివర్ణ చిత్రములు

సాదాచిత్రము లనేకములు గలది.

చందా సం॥ కు	రు	౬-౦-౦
,, ౬ నెలలకు	,,	3-౦-౦
విడిపత్రిక	,,	౦-౮-౦

ఈ పంచాంగము

శ్రౌతశైవమార్గప్రవర్తకులు, జోస్యుల వంశార్ణవ పూర్ణశశాంకులు నగు
బ్రహ్మశ్రీ మల్లయారాధ్యులవారి పుత్త్రిండును, బ్రహ్మశ్రీ కుప్పా వేంకటకృష్ణశాస్త్రి,
యి. నాగేశ్వరశాస్త్రిలుగార్ల ప్రియశిష్యుండును నగు

కనకయ్య సిద్ధాంతిగారు గణించినది

ఆంధ్రపత్త్రికా ముద్రాశాలయందు ముద్రితమైనది.

సంవత్సరఫలము

ఈ సంవత్సరమున చైత్ర వైశాఖమాసములయందు అచ్చటచ్చట స్వల్పవృష్టియు, ఎండ వేడిమియు ప్రారంభమై శల్ప మవాతము హెచ్చుగా వీచును. జ్యేష్ఠమాసమునందును ఎండలు మెండై పడమరగాలివీచును. అధికాషాఢ నిజాషాఢములయందు వస్యానుకూలముగా వర్షించును. శ్రావణ భాద్రపదమాసములయందు సువృష్టిన్ని ఆశ్వీజ కార్తికమాసములయందు వాయుసహితవృష్టిన్ని కలుగును. నవనాయకులలో రసాధిపతిగాక తక్కినవారు శుభులు అవుటచే అన్ని పంటలున్నూ బాగుగా ఫలించును. చెఱకు బెల్లము పొగాకు వగైరా రసవస్తువులకు ధర అధికముగ నుండును. పూర్వాపరసస్యములు బాగుగ ఫలించును. పశువులు క్షీరప్రదములై సుఖముగ నుండును. ప్రజలు చోర రోగాదులవల్లను, అగ్నివల్లనున్ను బాధలులేక సుఖముగా నుందురు. ప్రజలు రాజులవలన బాధనొందెదరు. అధికాషాఢ బ ౧౦ మొదలు నిజాషాఢ బ ౧౧ వరకు గురు మౌఢ్యము—నిజాషాఢ బ ౬ షష్ఠి ప్రభృతి ఆశ్వీజ శు ౫ పంచమివరకు శుక్రమౌఢ్యము. చైత్ర, భాద్రపద శుద్ధ పూర్ణిమలయందు సంపూర్ణ చంద్రగ్రహణములున్నూ ఫాల్గున శుద్ధ పూర్ణిమయందు ముచ్యమానోదయ చంద్రగ్రహణమున్నూ పదునాలుగు విసముల కధికముగా పంటలుపండి నాలుగు పాదములవర్ష మున్నూ కురియును. జ్యేష్ఠ బ ౧౨ లు యమునానదీపుష్కరప్రవేశము.

స్వస్తి సర్వేజనాః సుఖినో భవంతు. శ్రీ శ్రీ శ్రీ శ్రీ శ్రీ

శ్రీగురుభ్యో నమః.

వాగీశాద్యా స్సుమనస స్సర్వార్థానా ముపక్రమే;
యంనత్వా కృతకృత్యా స్స్యుస్తం నమామి గజాననమ్.

అవాచ్యాత్మస్వరూపాయ శివభావప్రదాయినే;
నమ స్సద్గురునాథాయ షట్స్థలబ్రహ్మరూపిణే

గురవే సర్వలోకానాం భిషజే భవరోగిణామ్;
నిధయే సర్వవిద్యానాం దక్షిణామూర్తయే నమః.

గురుస్తవము

శ్రీవత్సాన్వయవారిరాశిశశినా కౌండిన్యగోత్రాంచితా
విద్యార్థివ్రజవత్సలా సుచరితా సాంగత్రయీపారగా;
రాజద్రాజసుపూజితా సవినయం సాభ్రాత్రభాజా సుకృ
ప్రాజ్ఞా వేంకటకృష్ణనామసుమనోనాగేశ్వరాఖ్యౌ భజే.

దైవజ్ఞవంశావళిః

శ్రీమజ్జోస్యులవంశమౌక్తికమణి ర్జ్యోతిశ్శాస్త్రాగ్రణీ
శ్శుద్ధాత్రేయమహర్షిగోత్రమహితో మోహాదివిధ్వంసకృత్;
విశ్వఖ్యాతచగాశ్వలాయనమహర్షి ప్రోక్తసూత్రాంచిత
శ్శైవాచారపరాయణో హి కనకారాధ్యశ్శ్రముజ్జృంభతే.

తస్య హ్యాత్మభవో భవాంఘ్రియుగళీసద్భక్తికుంభోద్భవో
దూరోత్సారితదుర్మదవ్యపగతో యోగోల్లసత్సాత్త్వికః;
మల్లీలాయుతమల్లికార్జునసమాఖ్యాఖ్యాతదిగ్వైభవో
దేశే మధ్యతనే చకాస్తి పరమస్తోమ స్తపస్తోదృశః.

తస్యాహం తనయ స్సమిద్ధవినయస్సర్వేశ్వరాంఘ్రిద్వయీ
సేవాసాదితశక్త్యుపాధిగతసత్యాత్మప్రబోధోదయః,
శ్రీమజ్జ్యోతిషతంత్రవారిధివిగాహోదగ్రశుద్ధాశయ
స్సాధుశ్రీకనకాఖ్యయో వ్యరచయత్పంచాంగమేత న్ముదా.

సంవత్సరాది దివసకృత్యము

అబ్దాదౌ బంధుసంయుక్తో మంగళస్నాన మాచరేత్,
వస్త్రైరాభరణై ర్దేహ మలంకృత్య తత శ్శుచిః.

విఘ్నేశం భారతీం ఫేటాన్ దైవజ్ఞ మభిపూజ్యచ;
సంవత్సరఫలం సమ్యక్ శ్రుత్వా విప్రాన్ సమర్చయేత్.

ఈ (ఆంధ్ర) దేశమున లోకవ్యవహారమునకు చాంద్రమానాబ్దము గ్రహించునది. శేషాచలమునకు దక్షిణదేశమున సౌరమానాబ్దము గ్రహించునది. వింధ్యకును నుత్తరదేశమున బార్హస్పత్యమానాబ్దము గ్రహించునది. అంతటను గురూదయాబ్దమును గ్రహించునది. ఈ సంవత్సరమునకు చాంద్రమానాబ్దము ననుసరించి ప్రజోత్పత్తిసంవత్సర మని పేరు. సౌరమానము ననుసరించి-చైత్ర శు ౧ మొదలు చైత్ర బ ౧౦ వరకు ప్రమోదూతసంవత్సర మనియు, అటుపైని సంవత్సరాంతము వరకు ప్రజోత్పత్తిసంవత్సర మనియు పేరు. బార్హస్పత్యమానము ననుసరించి ఈ సంవత్సర చైత్ర శు ౧ లు మొదలు జ్యేష్ఠ బ ౧ వరకు చిత్రభానుసంవత్సర మనియు అటుపైని సంవత్సరాంతమువరకు స్వభానుసంవత్సర మనియు పేరు. గురూదయాబ్దమున-పుష్యాబ్ద మని పేరు.

ఈ ప్రజోత్పత్తి నామసంవత్సరమునాటికి

సృష్ట్యాదిగత సౌరాబ్దములు	౧౯౫, ౫౮, ౮౫, ౧౩౨
కల్యాది గతాబ్దములు	౫౦౩౨
శాలివాహనశకాబ్దములు	౧౮౫౩
ప్రభవాది గతాబ్దములు	౪
విక్రమార్కగతాబ్దములు	౧౯౩౭–౩౨
ఫసలీ	౧౩౪౧–౧౩౪౧
హిజిరి	౧౩౪౧

అగుచున్నది.

సకలకల్యాణభాజనమైన ఈ ప్రజోత్పత్తినామ సంవత్సరము నాటికి సౌరసిద్ధాంతము ననుసరించి ఆదిసృష్టికర్తయగు బ్రహ్మయొక్క-తరువాతిదివసమున సగమునకుపైన మొదటి వత్సరమున, మొదటిమాసమున, మొదటి పక్షమున, మొదటి దినమున పగలు, ౧౩ గడియలు ౪౨ విగడియలు గడచినది.

అబ్దత్రయ ఫలము

చాంద్రమానాబ్ద ఫలము

శ్లో. సువర్ణం సర్వధాన్యాని సులభాని యయుర్నరాః,
దృప్తాస్సర్వసంపద్భిః క్షేమారోగ్యం ప్రజాపతౌ.

ఈఫలము సంవత్సరారంభమునుండి సంవత్సరాంతమువరకు జరుగును.

సౌరమానాబ్ద ఫలము

శ్లో. సువృష్టి స్సర్వదేశానాం ధనధాన్య సమృద్ధయః,
క్షేమం సుభిక్ష మారోగ్యం ప్రమోదే ధర్మ తత్పరాః.

ఈఫలము సంవత్సరారంభమునుండి చైత్ర బ ౧౦ లు వరకు జరుగును. తరువాత సంవత్సరాంతమువరకు పైనిచెప్పిన చాంద్రమానాబ్దఫలము జరుగును.

బార్హస్పత్యమానాబ్ద ఫలము

శ్లో. చిత్రార్క వృష్టిసస్యాదైః శ్రీవిచిత్రా నిఖిలా ధరా,
నిరాకులాఖిలా లోకా శ్చిత్రభాన్వాఖ్యవత్సరే.

ఈ ఫలము సంవత్సరారంభమునుండి జ్యేష్ఠ బ ౧ వరకు జరుగును. తరువాత సంవత్సరాంతమువరకు స్వభానుసంవత్సరఫలము.

శ్లో. నందంతీహ జనాస్సర్వే భూమి ర్భూరిఫలాన్వితా,
స్వభానువత్సరే భూమి ర్నృపభూపాలవిగ్రహః,

ఈ ప్రజోత్పత్తి సంవత్సరమునకు రాజు మొదలైన పరిపాలకవర్గము—తత్ఫలము

రాజు-శుక్రుఁడు

శ్లో. సమృద్ధ సస్యా వసుధా సువృష్టి
ర్గావో హి సంపూర్ణ పయోధరా శ్చ,
ప్రియాః ప్రియాణాం జనయంతి తోషం
కావ్యోపచారై ర్భృగుజేఽబ్దనాథే.

గ్రంథాంతరే:

శ్లో. పేపీయతే మధు మధౌ సహ కామినీభి
ర్జేగీయతే శ్రవణహారి చ వేణువీణా,
బోభుజ్యతే విధిసుధా త్స్వజనై స్సహాన్న
మబ్దేఽపి తస్య వదనస్య జనాభవఘోషైః.

ఈ ఫలము పాంచాల విదర్భ సౌరాష్ట్రదేశముల కధికముగా కలుగును.

మంత్రి-చంద్రుఁడు

శ్లో. సువృష్టిస్సర్వసస్యానాం ఫలితాని భవ తి చ,
క్షేమారోగ్యం సుభిక్షంచ జాయతే శశిమంత్రితః.

ఈ ఫలము పాండ్ర కళింగదేశముల కధికముగాఁ గలుగును.

సేనాధిపతి-చంద్రుఁడు

శ్లో. అతివర్షం చాతివాయు రరోగా స్సుఖినో జనాః,
బహుక్షీరప్రదా గావ శ్చంద్రే సేనాధిపే సతి.

ఈ ఫల మన్ని దేశములకును ప్రాప్తించును.

సస్యాధిపతి-గురువు

శ్లో. యవగోధూమచణకాః ఫలితాశ్చ భవంతి హి,
క్షితధాత్రీ చ ఫలితా గురౌ సస్యాధిపే సతి.

ఈ ఫలము ఘూర్జర, యవనదేశముల కెక్కుడుగా ప్రాప్తించును.

ధాన్యాధిపతి-బుధుఁడు

శ్లో. మధ్యవృష్టి ర్మందతోయం మేఘా వాతేన పీడితాః,
త్రాస స్సర్వనృపాణాం చ బుధే ధాన్యాధిపే సతి.

ఈ ఫలము సర్వదేశములకును గలుగును.

అర్ఘాధిపతి-చంద్రుఁడు

శ్లో. సువృష్టి స్సర్వసస్యానా [illegible] తే
మహతీ చార్ఘవృద్ధిశ్చ చంద్రే చార్ఘాధిపే సతి.

ఈ ఫల మన్ని దేశములకును ప్రాప్తించును.

మేఘాధిపతి-చంద్రుఁడు

శ్లో. సువృష్టి స్సర్వదేశానాం ఫలితా ధాన్యజాతయః,
బహుక్షీరప్రదా గావ శ్చంద్రే మేఘాధిపే సతి.

ఈ ఫల మాంధ్రదేశమున కెక్కువగాఁ గలుగును.

రసాధిపతి-శని

శ్లో. మధ్యవృష్టి ర్మందసస్యం రసజాతి ధనక్షయః,
మ్లేచ్ఛానాం జాయతే వృద్ధి ర్మందే యది రసాధిపే.

ఈ ఫలము కొంకణ మగధదేశముల కెక్కువగాఁ గలుగును.

నీరసాధిపతి-గురువు

శ్లో. పూగీఫలా న్యఖిలరత్న సువర్ణ ధాన్య
కార్పాస చర్మ కుసుమాని చ చందనం చ,
వృద్ధిం యయు ర్ద్విజగణా స్సుఖినో భవంతి
భూమావ నీరసపతౌ సురరాజపూజ్యే.

ఈ ఫలము మాళవదేశమున కెక్కువగాఁ గలుగును.

పశుపాలకుఁడు-శ్రీకృష్ణుఁడు

శ్లో. పశువృద్ధి స్సుభిక్షం చ బహుళసస్యార్ఘ సంపదః,
సంపూర్ణ తృణవృద్ధిశ్చ గోపాలే పశునాయకే.

స్థానసంరక్షకుఁడు-శ్రీకృష్ణుఁడు

శ్లో. కృష్ణే తు పయసా గావః.

పురోహితుఁడు-గురువు

శ్లో. విప్రాస్స్వకర్మనిరతా నీరోగా స్సుఖినో జనాః,
గావః కామదుఘా లోకే గురౌ పురోహితే సతి.

పరీక్షకుఁడు-గురువు

శ్లో. పరీక్షకే సురాచార్యే సర్వసస్యార్ఘ వృష్టయః,
ప్రజానురాగ మన్యోన్యం నీతియుక్తాః పరీక్షకాః.

గణకుఁడు-శుక్రుఁడు

శ్లో. గణకే భార్గవే లోకే గణకా బుద్ధిసంయుతాః,
వృష్టిసస్యార్ఘ వృద్ధిశ్చ సుఖిన స్సర్వజంతవః.

గ్రామపాలకుఁడు-చంద్రుఁడు

శ్లో. చోరాహితాఖిలాశంకా స్సత్యవాదీ నృపోత్తమః;
ఫలితా వృక్షజాతిస్తు శశాంకే గ్రామపాలకే.

దైవజ్ఞుఁడు-సూర్యుఁడు

శ్లో. విప్రాస్స్వకర్మనిరతా స్సర్వేషాం శుభదా వరాః,
రక్తభూమిస్తు ఫలితా రవౌ దైవజ్ఞనాయకే.

ఈ పురోహితాది ఫలములు సర్వదేశములకును వర్తించును.

మేఘము-వర్షము

ఈ ప్రజోత్పత్తి సంవత్సరమునకు—ఆవర్తనామక మేఘము మేరుశిఖరమున పుట్టుచున్నది.

శ్లో. మందతోయం మహావర్షం సేంద్రచాపం సగర్జితమ్,
వృద్ధిస్సాస్యత్సూర్వసస్యం చ ఆవర్తే మేఘలక్షణమ్.

వర్షము-నాలుగుతూములు

శ్లో. చతురాఢక సువృష్టిః.

ఫలము: ఇందు పదిపాళ్లు సముద్రమునను, ఆఱుపాళ్లు పర్వతములయందును, నాల్గుపాళ్లు భూమిపైనను వర్షించును. ఇట్లు ఇంద్రుడు నియమించినాడు.

తూముయొక్క పరిమాణము

శ్లో. షష్టియోజన విస్తీర్ణం శతయోజనమున్నతమ్,
ఆఢకస్య ప్రమాణంతు దేవమానేవ గణ్యతే.

వర్షధాన్యాదుల వృద్ధిక్షయములు

వర్షము ౧౧; ధాన్యము ౧౫; శీతము ౧౧; తృణము ౧౫; ఉష్ణము ౮; మారుతము ౬, ప్రజావృద్ధి ౧౬; ప్రజాక్షయము ౧౮; రాజవిద్వరము ౧౮; ఉగ్రము ౧౮; పుణ్యము ౧౮; పాపము ౧౮; వ్యాధులు ౧౫; శాంతి ౧౩; ఆచారము ౧౭; అనాచారము ౧౩; జన్మము ౧౧; మరణము ౬; దేశోపప్లవము ౮; దేశస్వాస్థ్యము ౬; చోరభయము ౧౧; చోరనాశము ౨౧; అగ్నిభయము ౧౮; శాంతి ౮; మృగోపద్రవము ౧౦; మృగక్షయము ౧౫; కీటకభయము ౨౧; కీటకనాశనము ౧౩; మూషకోత్పత్తి ౬; మూషకనాశనము ౧౧; సర్పోత్పత్తి ౨౧; సర్పనాశము ౨౧; కామము ౫; లోభము ౧౬; మోహము ౧౫; మదము ౫; మాత్సర్యము ౬; సుఖము ౧౧; దుఃఖము ౧౧; భోగము ౬; విడంబము ౫; వనోవ్యథ ౧౮; ద్వేషము ౧౧; ప్రతిష్ఠ ౨౧; అప్రతిష్ఠ ౧౩; ద్యూతము ౨౧; మత్తత ౧౧; వరోత్పత్తి ౧౮; స్త్రీోత్పత్తి ౫; ధాతువాదము ౬; భయము ౧౩; శౌర్యము ౧౮; దుష్టనిగ్రహము ౨౧; శిష్టపరిపాలనము ౮; సత్యము ౬; అసత్యము ౧౧; విశ్వాసము ౧౩; అవిశ్వాసము ౧౫; దయ ౧౮; నిర్దయ ౧౮; న్యాయము ౧౬; అన్యాయము ౧౬; అజ్ఞానము ౮; జ్ఞానము ౧౬; కాపట్యము ౬; నిష్కాపట్యము ౬; ధర్మము ౧౮; అధర్మము ౧౮; గోమాయువృద్ధి ౧౩; తన్నాశము ౧౦; శలభవృద్ధి ౧౩; తన్నాశము ౪; మశకవృద్ధి ౧౭; తన్నాశము ౧౭; మత్కుణవృద్ధి ౮; తన్నాశము ౪; వృశ్చికోత్పత్తి ౧౭; తన్నాశము ౧౭; వ్యాఘ్రవృద్ధి ౪; తన్నాశము ౧౦; సస్యవృద్ధి ౫; తన్నాశము ౭; శుకవృద్ధి ౭; తన్నాశము ౭; పికవృద్ధి ౯; తన్నాశము ౫; కుక్కుటవృద్ధి ౯; తన్నాశము ౯; పత్రివృద్ధి ౪; తన్నాశము ౭; ధేనువృద్ధి ౨; తన్నాశము ౭; మహిషవృద్ధి ౭; తన్నాశము ౫; మృగవృద్ధి ౪; తన్నాశము ౫; ఛాగవృద్ధి ౫; తన్నాశము ౫; అశ్వవృద్ధి ౫; తన్నాశము ౩; గజవృద్ధి ౭; తన్నాశము ౪; ఉష్ట్రవృద్ధి ౪; తన్నాశము ౪; విప్రవృద్ధి ౭; తన్నాశము ౨; క్షత్రియవృద్ధి ౪; తన్నాశము ౫; వైశ్యవృద్ధి ౩; తన్నాశము ౩; శూద్రవృద్ధి ౭; తన్నాశము ౩; మ్లేచ్ఛవృద్ధి ౩; తన్నాశము ౨; సంకరవృద్ధి ౫; తన్నాశము ౮; వజ్రవృద్ధి ౫; వైడూర్యవృద్ధి ౨; గోమేధికవృద్ధి ౩; పుష్యరాగవృద్ధి ౪; విద్రుమవృద్ధి ౫; మరకతవృద్ధి ౫; మాణిక్యవృద్ధి ౫; నీలవృద్ధి ౫; ప్రవాళవృద్ధి ౫; సువర్ణవృద్ధి ౨; రజతవృద్ధి ౪; తామ్రవృద్ధి ౮; కాంస్యవృద్ధి ౨; లోహవృద్ధి ౯; అయోవృద్ధి ౨; త్రపువృద్ధి ౧౦; సీసవృద్ధి ౧౦; రసవృద్ధి ౭; వ్రీహివృద్ధి ౧౬; శాలివృద్ధి ౧౯; కుళుత్థవృద్ధి ౧౧; తిలవృద్ధి ౧౪; ముద్గవృద్ధి ౧౪; సర్షపవృద్ధి ౭; చణ ౭; చణకవృద్ధి ౭; గోధూమవృద్ధి ౧౯; కోద్రవవృద్ధి ౧౦; ప్రియంగువృద్ధి ౧౭; యావనాళవృద్ధి ౧౯; శ్యామాకవృద్ధి ౧౨; రాజమాషవృద్ధి ౪; నీవారవృద్ధి ౧౭; శింబిధాన్యవృద్ధి ౧౨; అతివృష్టి ౫; అనావృష్టి ౧౫; స్వచక్రభయము ౬; పరచక్రభయము ౩; విద్యుత్తు ౧౦; శిలాపాతము ౮; గర్జితము ౮; అండజములు ౮; స్వేదజములు ౬; ఉద్భిజ్జములు ౧౫; జరాయుజములు ౮; స్థావరములు ౧౮; జంగమములు ౮; ఇతర జీవరాసులు ౧౫.

మేషసంక్రాంతికాలము-ఫలము

ఈ సంవత్సరమున చైత్ర కృష్ణ ౧౧ ఏకాదశి సోమవారము నాడు, తత్కాలద్వాదశీతిథియందు సూర్యోదయాది ఘ. ౩౬-౩౧ విఘటికలకు సూర్యుడు మేషరాశియందు ప్రవేశించును.

కాలఫలము

శ్లో. రాత్రౌ చేన్మేషసంక్రాంతి స్సువృష్ట్యారోగ్య సంపదః.

వారఫలము

శ్లో. సోమవారే సుభిక్షకృత్.

ఈ ఫలము ద్రవిడ గౌడదేశముల కక్కువగా నుండును.

ఆర్ద్రానక్షత్ర కాలము-ఫలము

ఈ సంవత్సరము అధికాషాఢ శుద్ధ సప్తమీ సోమవారము నాడు పూర్వఫల్గుని నక్షత్రమందు సిద్ధనామయోగము గరకరణమున ఉదయాది ఘ ౯-౨౮ విఘటికలకు సూర్యు డార్ద్రానక్షత్రమున ప్రవేశించును.

తిథిఫలము:	సప్తమ్యాం క్షేమ ముత్తమమ్.
వారఫలము:	సోమవారే సుభిక్షకృత్.
నక్షత్రఫలము:	భగర్క్షే శుభదః ప్రోక్తమ్.
యోగఫలము:	సిద్ధియోగే సుభిక్షకృత్.
కరణఫలము:	దుర్భిక్షం గరజావ్యయే.
కాలఫలము:	దివార్ద్రా సస్యనాశాయ.
గ్రంథాంతరే కాలఫలము	పూర్వాహ్ణకాలే జగతో విపత్తిః.

భరణ్యాది మణ్మాండల ఫలం-అతివృష్టిః

జ్యేష్ఠ శుక్ల ప్రతిపద్యుక్త-సోమవారఫలం

శ్లో. సుభిక్షం క్షేమ మారోగ్యం వృష్టిస్సస్యవివర్ధనీ,
ఆనందనిరతా ధాత్రీ జ్యేష్ఠాద్యా చేందువాసరే.

ఆషాఢ శుక్ల పంచమీయుక్త సోమవారఫలం-అతివృష్టిః

ఆషాఢ శుక్ల నవమీయుక్త స్వాతీనక్షత్రఫలం

శ్లో. ఆషాఢే శుక్లపక్షే తు నవమీ స్వాతిసంయుతా,
వాయుస్సర్వత్ర సంవాతి భూమౌ బీజం న వాపయేత్.

ఆషాఢ కృష్ణపక్షరోహిణీయుక్త తిథిఫలం

శ్లో. ఆషాఢే కృష్ణపక్షే తు దశమీ రోహిణీయుతా,
సర్వసస్యసమృద్ధిస్స్యా ద్దేకాదశ్యాం తు మధ్యమమ్.

ఈ నాలుగుఫలములు చాంద్రమానమున కెక్కువగా ఫలించును.

కుజచారఫలము

వక్రము లేదు-జ్యేష్ఠ శు ౮ లు లగాయతు నిజాషాఢ శు ౩ లు వఱకు అంగారకుఁడు సింహరాశియందు సంచరించును. సంవత్సరారంభమునుండి సంవత్సరాంతమువఱకు కుజుఁడు పుష్యమీనక్షత్ర ౩ తృతీయపాదము లగాయతు-ఉత్తరాభాద్రద్వితీయపాదమువఱకు ఋజుగతిచే సంచారము చేయును.

శ్లో. సింహం గతే క్షితిసుతే యది సింహభాగే
శోషం నయే త్త్రిశయకాల ఇవాంబురాశిమ్,
భీమేంద్రనీలసదృశం ఘనమేఘబృందం
ఖద్యోతకైః కృపణదాన మివాంబుశిమ్.

శ్లో. చిత్రావిశాఖాశుహినాంశుభేషు
విశ్వంభరాయా స్తనయః ప్రయాతః,
ధరాం సమస్తా ముదకప్రమగ్నా
ముదగ్గతిస్థూలతనుః కరోతి.

శ్లో. యామ్యాసార్ప విశాఖాసు త్రిపూర్వేషుచ భూమిజః;
కరోతి మహతీం వృష్టిం వారిపూర్ణా వసుంధరా.

శ్లో. స్వాతీమిత్రేంద్రరౌద్రాహిప్రాజాపత్యోత్తరేషు చ.
సంహరన్ జలదాన్ హంతి భౌమ స్సంవర్తకా నపి.

బుధచారః:—

చైత్ర శు ౭ శ పశ్చాదుదయం	వైశాఖ శు ౬ పశ్చాదస్తమయం
వైశాఖ బ ౧౨ ప్రాగుదయం	జ్యేష్ఠ బ ౧౨ శ ప్రాగస్తమయం
నిజాషాఢ శు ౨ శు పశ్చాదుదయం	శ్రావణ శు ౫ పశ్చాదస్తమయం
శ్రావణకృష్ణ ౮ శ ప్రాగుదయం	భాద్రపద బ౧౨ ప్రాగస్తమయం
ఆశ్వయుజ బ౧౪ సో పశ్చాదుదయం	మార్గశీర్ష శు౨ సో పశ్చాదస్తమ
మార్గశీర్ష బ ౩ ఆ ప్రాగుదయం	పుష్య శు బ ౬ ప్రాగస్తమయం
మాఘ బ ౧౦ బు ప్రాగుదయం	ఫాల్గున శు ౧౪ సో పశ్చాదస్తమయం

బుధచారఫలము

శ్లో. ఆర్ద్రాది పితృభాంతేషు దృశ్యతే యది చంద్రజః,
తదా దుర్భిక్షకలహా రోగాణాం చాపి వృద్ధికృత్.
పౌషాషాఢశ్రావణాస్వైశాఖే ష్విందుజ స్సమాఘేషు,
దృష్టః క్షుభాయ జగతాం శుభఫలకృ త్త్వ స్తగ స్తేషు.
ఇషోర్జమాసయో ర్వహ్నిశస్త్రదుర్భిక్షకారకః,
ఉదిత శ్శశిజో నృణా మితరేషు శుభప్రదః.

గురుచారము

గురువు ఈ సంవత్సరారంభమునుండి జ్యేష్ఠ బ ౧౧ లు వఱకు మిథునరాశియందును, అదిమొదలు కార్తిక శు ౭ వఱకు కర్కాటకరాశియందును, అదిమొదలు మార్గశీర్ష నవమివఱకు సింహరాశియందును, అదిమొదలు వత్సరాంతమువఱకు కటకరాశియందు వక్రత్వము చేతను సంచరించును.

శ్లో. సురేంద్రవంద్యే భువి యుగ్మరాశౌ
గతే క్షితీశాః కలహోత్సుకా స్స్యుః,
ఈతేర్భయం శస్త్రభయం నరాణాం
క్వచి త్ప్రవర్ష ౯తి పయోధరాశ్చ.

శ్లో. బృహస్పతౌ కర్కటరాశిసంస్థే
గావశ్చ మేఘాశ్చ పయోధరా స్స్యుః,
సస్యాభివృద్ధిశ్చ భవేద్ధరిత్ర్యాం
సదా ద్విజాశ్చా ధ్వరతత్పరా స్స్యుః.

శ్లో. సింహరాశిగతే జీవే నిస్స్వా భూసురసజ్జనాః,
అతివృష్టిర్వ్యాళభయం నృపా యుద్ధే లయం యయుః.

గురువు మూఁడురాసులయందును సంచరించు ఫలము

శ్లో. ఏకస్మిన్ వత్సరే జీవే రాశిత్రయ ముపాగతే,
తదా వసుంధరా కీర్ణా కుణపైస్సప్తకోటిభిః.

శుక్రచారఫలము

నిజాషాఢ శు ౬ మంగళవారం	తూర్పున అస్తమించును.
ఆశ్వయుజ శు ౫లు	పడమర ఉదయించును.
పుష్యమీనక్షత్రమున	అస్తమించును.
స్వాతీనక్షత్రమున	ఉదయించును.

శ్లో. రౌద్రభాది చతుర్థేషు ఉదయే చాస్తగే భృగౌ,
విప్రపీడాః ప్రజాయంతే సస్యవృద్ధిః ప్రజాయతే.

శ్లో. స్వాతీత్రయే భృగోశ్చాస్తే బోధయేచ్చ ప్రవర్షతి,
ఉదయాస్తమయే యాతి శుక్లపక్షే యదా భృగుః.
గజాశ్వరాజపుత్రాణాం శోణితం పిబతే మహీ,
ఉదయాస్తమయే యాతి కృష్ణపక్షే యదా సితః.
గజాశ్వరాజపుత్రాణాం వృద్ధిం స కురుతేఽన్వహమ్.

శనిచారము

ఈ సంవత్సర ప్రారంభమునుండి జ్యేష్ఠ బ ౧౪ లు వఱకు ఉత్తరాషాఢనక్షత్రమున సంచరించును. అదిమొదలు మార్గశీర్ష శు ౩ ౬ వఱకు వక్రగతిచేతను పూర్వాషాఢనక్షత్రమున సంచరించును. అదిమొదలు సంవత్సరాంతమువఱకు ఉత్తరాషాఢనక్షత్రమున సంచరించును.

ఈ సంవత్సరము ప్రారంభమునుండి పుష్య శు ౪ చవితివఱకు ధనుస్సునందును, అదిమొదలు సంవత్సరాంతమువఱకు మకరరాశియందును సంచరించును.

శ్లో. విశ్వేఽర్క్ష(ఉత్తరే) యవనాంగదేశ
బాహ్లీకసౌరాష్ట్ర విదర్భవాసినః,
వినాశమాయాంతి ధరాశ్చ భీతి
చోరాగ్ని వృష్ట్యాహవరోగయుక్తాః.

శ్లో. అప్యేగోఽర్కి కోసలాంగ వంగమాగధ పాండ్యహృత్.

శ్లో. షండే స్థితే ధాన్యని వృష్టిహాని
స్స్యాద్భూపతీనాం కలహం ప్రహార్ఘ్యమ్,
పాంచాలకాశీకురుకోసలాంశ్చ
నష్టాశ్చ కాశ్మీర కళింగ వంగాః.

శ్లో. వక్రస్థితే భానుసుతేఽతిభీతిః
స్యాదర్ఘవృద్ధి ర్మహతీన వృష్టిః,
దశార్ణదేశా యవనాశ్చ నష్టాః
పురోహితా విప్ర భిషఙ్నృపాలాః.

గురుశుక్రమౌఢ్యనిర్ణయము

ఈ సంవత్సరమున అధికాషాఢ బహుళ దశమిమొదలు నిజాషాఢ బహుళైకాదశివఱకు గురుమౌఢ్యము.

నిజాషాఢశుద్ధ షష్ఠిమొదలు ఆశ్వయుజశుద్ధ పంచమివఱకు శుక్రమౌఢ్యము.

పుష్కరప్రవేశము

ఈ సంవత్సర జ్యేష్ఠబహుళద్వాదశి శనివారమునాఁడు యమునానదీ పుష్కరప్రవేశము.

మకరసంక్రాంతి కాలము-ఫలము

ఈ సంవత్సర పుష్యశుక్ల షష్ఠీ గురువారము తత్కాలమున సప్తమితిథిని ఉత్తరాభాద్ర నక్షత్రమున శివనామయోగమున గరజికరణమున సూర్యోదయాది ఘ ౧౬-౧౬ విఘటికల కాలమునందు సూర్యుడు మకరరాశియందు ప్రవేశించును.

అస్య క్షీరమన్నవ్య మందనామధేయం, విప్రాణామరిష్టం; నింబోదకస్నానం, రాజ్ఞాం శుభమ్; నీలవస్త్రధారణం, మహాభయం; లాక్షారసగంధం, యుద్ధం భవతి; జపాపుష్ప ధారణం, యశోహానిః; గోమేధ



కాభరణం, పశునాశనం; సీసపాత్రే భక్షణం, ఆరోగ్యం; శయః పానం, పశునాశనం; బదరీఫలభక్షణం, శుభం; గజవాహనం, రాజ్ఞామరిష్టం; కోదండాయుధధారణం యుద్ధం; కాంచనచ్ఛత్రధారణం, స్వర్ణనాశనం; అస్త్రధారణం, రోగభయం; అగ్నేయదిగ్యానం, తద్దేశానామరిష్టం; విస్మయశ్చేష్టా, ప్రజావ్యాధిః; నివిష్టావస్థా, సస్యవృద్ధిః.


పక్షఫలము :

శ్లో. శుక్లపక్షే యదా పుష్యే మకరస్థే దివాకరే,
ప్రజానాం వ్యాధిపీడా న నృపాణాం సమరం భవేత్.

తిథిఫలము రోగనాశనము; వారఫలము సువృష్టి; నక్షత్రఫలము బ్రాహ్మణారిష్టము; యోగఫలము శుభము; కరణఫలము సస్యవృద్ధి; లగ్నఫలము ప్రపంచమునకు సంతోషము; ముహూర్తఫలము వ్యాధిపీడ. సంక్రాంతి పుణ్యకాలమున స్నానదానాదికము చేయవలయును.

శ్లో. సంక్రాంతిపుణ్యకాలే స్నానదానాదికం నకుర్యాదిదం;
తస్మాత్సర్వప్రయత్నేన సర్వ గ్రావ్యం నివర్తయేత్.

చంద్ర గ్రహణములు



ఈ సంవత్సర చైత్ర శుద్ధ ౧౫ పూర్ణిమా గురువాసరమున హస్తా నక్షత్రమునందు కేతుగ్రస్తమైన ఖగ్రాస (సంపూర్ణ) చంద్రగ్రహణము. పింగళవర్ణము.

	ఘ. వి.		ఘం. ని.
ఉత్తరాది అగ్నేయస్పర్శకాలము	౧౪-౧౫	రాత్రి	౧౧-౪౭
వాయువ్యనిమీలనకాలము	౧౬-౪౫		౧౨-౪౬
మధ్యకాలము	౧౮-౩౫		౧-౩౧
ఈశాన్యోన్మీలనకాలము	౨౦-౨౭		౨-౩౬
బింబాదర్శనకాలము	౩-౪౨		౧-౫౮
నైరృతి శుద్ధమోక్షకాలము	౨౨-౫౫		౩-౧౫
అద్యంతపుణ్యకాలము	౯-౪౦		౩-౫౮

గ్రహణమాసఫలం

శ్లో. పుణ్ఢ్రోడ్రపాపపవిశాఖ్య పోస్యశిల్పిలేఖకాః,
కొందంతే మంచవృష్టిస్సాన్యగ్ర హణే సతి చైత్రకే.

శ్లో. మాఘఫాల్గున చైత్రేషు జ్యేష్ఠ శ్రావణమాసయోః,
సర్వగ్రస్తోఽగ్ర ఇందుర్వా రాజరాష్ట్రవినాశకృత్.

అయనఫలం

సౌమ్యాయనే విప్రభూపాన్ హంతి.

హస్తనక్షత్రమందు గ్రహణము సంభవించుటచే వాయవ్యమండలము-శక్తఫలము

శ్లో. వాయవ్యమండలే గ్రస్తే చోర రోగాగ్ని జం భయమ్,

వర్ణ ఫలము

పాండువిలోహితరూపః క్షుత్రధ్వంసాయ భవతి వృష్టేశ్చ.

ఈగ్రహణము అర్ధరాత్రాత్పూర్వము సంభవించుటచేత పూర్ణిమా ప్రయుక్తమై శ్రాద్ధములు పగలు రెండుజాములలోగా జరిగించవలసినది.

కారికావృత్తౌ


శ్లో. యామా మూర్ధ్వం మధ్యరాత్రా దధశ్చే
తత్పూర్వం మధ్యాహ్నే చ కర్తవ్యమేవ.

నిత్యభోజనము, మూడుయామములవ్యవధిగా చేయవలసినది.

శ్లో. చంద్రగ్రహే తుయామాన్ స్త్రీన్ బాలవృద్ధాతురైర్వినా,

క[illegible]తులా ధనుః కుంభ మీనరాశులయందు జనించినవారున్ను, హస్త ఉత్తర చిత్ర నక్షత్రములయందు జననమొందినవారున్ను, ప్రకారాంతరముచే కన్యా తులా కుంభ మిథునరాశులయందు జననమొందినవారున్ను శాంతి యథావిధిగా చేసికోవలసినది.

ప్రజోత్పత్తి సంవత్సర భాద్రపద శుద్ధ ౧౫ పూర్ణిమా శనివారమున ఉత్తరాభాద్రా నక్షత్రమున రాహుగ్రస్తమైన ఖచ్ఛన్న (సంపూర్ణ) చంద్రోపరాగము, పింగళవర్ణము.



	ఘ. వి.		ఘ. వి.
అస్తాది ఈశాన్య స్పర్శకాలము	౧౩-౧౫	రాత్రి	౧౧-౧౭
నైరృతినిమీలనకాలము	౧౬-౧౪		౧౨-౨౮
మధ్యకాలము	౧౭-౦		౧-౧౨
అగ్నేయోన్మీలనకాలము	౧౮-౪౫		౧-౫౪
బింబాదర్శనకాలము	౩-౩౦		౧-౨౪
వాయవ్యమోక్షకాలము	౨౨-౫౨		౩-౫
ఆద్యంతపుణ్యకాలము	౯-౨౩		౩-౪౬

గ్రహణమాసఫలము

శ్లో. కళింగ వంగ సౌవీర సౌరాష్ట్రమ్లేచ్ఛకాన్ నృపాన్,
హంతి రాహుస్సభస్యేచ యోషిద్గర్భ వినాశనమ్.

అయనఫలము

శ్లో. విట్శూద్రాన్ దక్షిణాయనే హంతి.

వర్ణఫలము

శ్లో. పాండువిలోహితరూపః క్షుత్రధ్వంసాయ భవతి వృష్టేశ్చ.

గ్రాసఫలము


సర్వగ్రస్తౌ చంద్రసూర్యౌ క్షుద్వ్యాధ్యగ్నిభయప్రదౌ.

ఈ గ్రహణము ఉత్తరాభాద్రానక్షత్రమున సంభవించుటచే వారుణమండలఫలము.

శ్లో. వారుణే సర్వజంతూనాం క్షేమం రాజ్ఞా మశోభనమ్.

మీన-మేష-మిథున-సింహ-కన్యారాశులయందు జననమొందినవారున్ను ప్రకారాంతరముగా మీన-ధను-సింహ-మేష రాశులయందు జననమొందినవారున్ను శాంతి చేసికోవలసినది.

పూర్ణిమాప్రయుక్తశ్రాద్ధములు పగలు రెండుజాములలోపుగాను జరిగించుకోవలసినది.



ఈ సంవత్సర ఫాల్గున శు ౧౫ పూర్ణిమా మంగళవారమున ఉత్తర ఫల్గునీ నక్షత్రమున కేతుగ్రస్తమైన ముద్యోతనోదయము అను పేరుగల చంద్రగ్రహణము ౧౫ విపములకు పైని గ్రహణము-కృష్ణవర్ణము.

	ఘ. వి.		ఘ. వి.
సూర్యోదయాది ఆగ్నేయ స్పర్శకాలము	౨౫-౫౯	రాత్రి	౪-౬౩
మధ్యకాలము	౨౯-౫౧		౫-౫౬
వాయవ్యమోక్షకాలము	౩౩-౪౩		౬-౨౬
ఆద్యంతపుణ్యకాలము	౮-౪౪		౩-౬

గ్రహణమాసఫలము

శ్లో. పీడాకరం ఫాల్గున మాసి పర్వం
వంగాంగకాశంతిక మేఖలానామ్,
నృత్తజ్ఞ సస్యప్రభవాంగనానాం
ధనుష్కరగ్రక్షేత్ర తపస్వినాంచ.

అయనఫలము

సౌమ్యాయనే విప్రభూపాన్ హంతి.

వాయవ్యమండలఫలము

శ్లో. వాయవ్యమండలే గ్రస్తే చోరరోగాగ్ని జం భయమ్.

వర్ణఫలము

శ్లో. చంద్రసూర్యోపరాగేషు కృష్ణవర్ణేన సంయుతా;
క్షూద్రారిష్టం మహార్ఘంచ అతివృష్టిర్నిరంతరమ్.

ఈ గ్రహణమునకు పూర్ణిమాప్రయుక్త శ్రాద్ధములు రాత్రి మోక్షానంతరము చేయవలసినది. నిత్యభోజనమున్నూ రాత్రియందే చేయవలసినది. పగలు చేయఁగూడదు. పతివిహీన స్త్రీకర్తృక శ్రాద్ధములు ఈ రోజున ఉపవసించి మఱునాఁడు చేయవలసినది.

శ్లో. గ్రస్తే చంద్రే తూదితే తస్య ముక్తిం
దృష్ట్వా తత్ర శ్రాద్ధమన్నేన కార్యం-ఇతి కాశికావృత్తౌ.

కన్యా తులాధనుః కుంభ మీన రాసులయందు జనన మొందిన వారును ఉత్తర-పూర్వఫల్గుని-హస్తనక్షత్రములయందు జనన మొందిన వారును, ప్రకారాంతముగా కన్యాతులాకుంభ-మిథునరాసులయందు జనన మొందినవారును శాంతి యథావిధిగా చేసికోవలసినది.

కందాయములు

అశ్వ	భ	కృ	రో	మృ	ఆర్ద్రా	పున	పుష్య	ఆశ్లే	మఖ
౧	౪	౭	౨	౫	౧	౩	౬	౧	౪
౨	౦	౧	౨	౧	౧	౨	౧	౧	౨
౩	౪	౪	౨	౦	౩	౧	౪	౨	౦

పూఫ	ఉఫ	హ	చి	స్వా	వి	అనూ	జ్యే	మూ
౭	౨	౫	౦	౩	౬	౧	౪	౭
౦	౧	౨	౦	౧	౨	౦	౧	౨
౭	౧	౪	౨	౦	౩	౧	౪	౨

పూషా	ఉషా	శ్ర	ధని	శత	పూభా	ఉభా	రేవ
౨	౧	౧	౩	౬	౧	౪	౭
౦	౧	౨	౦	౧	౨	౦	౧
౦	౩	౧	౪	౨	౦	౩	౧

శ్లో. ఆదిశూన్యే మహావ్యాధి ర్మధ్యశూన్యే మనోవ్యథా,
అంత్యశూన్యే ఫలం స్వల్పం త్రిశూన్యే నిష్ఫలం భవేత్.

శ్లో. విష మేష్వర్థలాభస్స్యాత్సమే తు సమతా భవేత్,
శూన్యే శూన్యత్వమాప్నోతి కందాయఫలమీదృశమ్.

ఆదాయవ్యయములు

	ఆ.	వ్య.		ఆ.	వ్య.
మేషవృశ్చికములకు	౨	౮	ధనుర్మీనములకు	౫	౧౪
వృషభతులలకు	౧౧	౧౪	మకరకుంభములకు	౮	౮
మిథునకన్యలకు	౧౪	౧౧			
కర్కాటకమునకు	౮	౧[illegible]	సర్వాదాయము		౫౬
సింహమునకు	౧౧	౫	సర్వవ్యయము		౭౧

రాజపూజ్యావమానములు

	పూ.	అ.		పూ.	అ.
మేషమునకు	౧	౨	తులకు	౫	౬
వృషభమునకు	౪	౭	వృశ్చికమునకు	౧	౨
మిథునమునకు	౭	౭	ధనుస్సునకు	౪	౨
కర్కాటకమునకు	౩	౩	మకరమునకు	౭	౨
సింహమునకు	౬	౩	కుంభమునకు	౬	౫
కన్యకు	౨	౬	మీనమునకు	౩	౫

సంవత్సరఫలములు

అశ్విని, పుష్యమి, స్వాతి, అభిజిత్తు	ఈనక్షత్రములకు	రాజపూజ్యత
భరణి, ఆశ్లేష, విశాఖ, శ్రవణం	,,	యుద్ధము
కృత్తిక, మఖ, అనూరాధ, ధనిష్ఠ	,,	భూమలాభము
రోహిణి, పుబ్బ, జ్యేష్ఠ, శతభిషం	,,	మనస్తాపము
మృగశీర్ష, ఉత్తర, మూల, పూర్వాభాద్ర	,,	ఆయువృద్ధి
ఆర్ద్రా, హస్త, పూర్వాషాఢ, ఉత్తరభాద్ర	,,	అర్థలాభము
పునర్వసు, చిత్త, ఉత్తరాషాఢ, రేవతి	,,	రోగము

వెలల హెచ్చుతగ్గులు

చాంద్రమానము ననుసరించి

చైత్ర, అధికాషాఢ, నిజాషాఢ, శ్రావణ, భాద్రపద, కార్తిక, మార్గశీర్ష, పుష్యమాసములయందు వెలలు సమముగ నుండును.

వైశాఖ, మాఘ మాసములయందు వెలలు తక్కువగ నుండును.

జ్యేష్ఠ, ఫాల్గున మాసములయందు వెలలు హెచ్చుగా నుండును.

సౌరమానము ననుసరించి

మేష, మిథున, మకర, మీనమాసములయందు వెలలు సమముగ నుండును.

వృషభకర్కాటకమాసములయందు వెలలు తక్కువగ నుండును.

సింహ, కన్యా, తులా, వృశ్చిక, ధనుః, కుంభ మాసములయందు వెలలు హెచ్చుగ నుండును.

వర్షయోగములు-తద్భంగములు

చైత్రమాసము

ఈ మాసమున గ్రహములు దుష్టనాడులయందును, సునాడులయందును, ఉండుటచే స్వల్పవృష్టియు, ఉష్ణాధిక్యమును గలుగును.

వైశాఖమాసము

ఈ మాసమున గ్రహసంచారాదులవల్ల కొలఁదిగా వర్షమును స్వల్పవర్షము పడకుండ గాలి యెక్కువగా కలుగుటయు కలుగును.

మహాత్మాగాంధిగారు వ్రాసినది :—

"నమూనా పెన్సిళ్లు పంపినందుకు మీకు వందనములు, పెన్సిళ్ల విషయమై నాకంతగా తెలియకపోయినను, అవి బాగుగనే యున్నవని చెప్ప గలను."

పండిత జవహర్‌లాల్ నెహ్రూగారు వ్రాసినది :—

"గడచిన మూడు లేక నాల్గువత్సరములనుండి మద్రాసు పెన్సిలు ఫ్యాక్టరీవారి పెన్సిళ్లనుపయోగించుచుంటిని. అవి నాకు చాలా తృప్తికరముగా నున్నవి. ఈయుత్పత్తిశాలయందును చూచు భాగ్యము నాకు లభించినది. అందలి పనులు నిర్వహించు పద్ధతులు నాకు మెచ్చదగినవి, ఈసంస్థకు దిగ్విజయము చేకూరునుగాక యని కోరుచున్నాను."

డాక్టర్ ఎం. ఎ. అన్సారిగారు వ్రాసినది —

"నేను మద్రాసు పెన్సిల్ ఫ్యాక్టరీని దర్శించితిని. పెన్సిళ్లను తయారుచేయు నేర్పును పద్ధతులను జూచి ఆనందించితిని. ఇందుపయోగించబడు పెక్కు-వస్తు సముదాయములు స్వదేశీయములైన నగుటచే మిక్కిలి సంతసించుచున్నాను. విదేశీ పెన్సిళ్లకు బదులుగా, హిందూదేశమున తయారైన పెన్సిళ్లనె యెక్కు-వాసక్తితో ప్రతిభారతీయుడు నుపయోగించునని భావించుచున్నాను. ఈస్వదేశసంస్థకుగొప్ప జయము చేకూరుగాక యని యభిలషించెదను."

శివప్రసాద గుప్తగారు వ్రాసినది :—

"నేను పెన్సిల్ ఫ్యాక్టరీని దర్శించినప్పుడు మేలు రకపు పెన్సిళ్లను కొన్నిటిని జూచితిని. దిన మొకటికి 20,000 పెన్సిళ్లను తయారుచేయుటకు పెట్టినికాని యంత్రములకు ఖర్చు పెట్టబడుచు. ఇంత జనాభా కలిగిన మనదేశమునందు, 20,000 పెన్సిళ్లు ఖర్చుగాక పోవుట, ఘనతరముగు నభివృద్ధి మనమపేక్షించవలసియున్నది. ఈ పరిశ్రమను మనదేశీయులు తగిన శ్రద్ధనవహింతురని నమ్ముచున్నాను. ఈపరిశ్రమకు అత్యంత జయము చేకూరునుగాక యని ప్రార్థించుచున్నాను."

జ్యేష్ఠమాసము

ఈ మాసమునందు గ్రహములలో ఎక్కువమంది వాత, అతివాత దహనాది దుష్టనాడులయందు సంచరించుటచేత పశ్చిమ వాయువును, ఉష్ణాధిక్యమును విశేషముగా గలిగి బుధశుక్రసమాగమాది సుయోగములవలన ఖండవృష్టి గలుగును.

ఆషాఢమాసములు

జ్యేష్ఠ బహుళాష్టమి మొదలు అధికాషాఢ శు సప్తమివఱకు సూర్యుని మృగశిరానక్షత్రసంచారకాలమునందు రవ్యాదిగ్రహములన్నియు దుష్టనాడీసంచారముచేత పశ్చిమవాయువును, ఉష్ణాధిక్యమును గలుగును.

అధికాషాఢ శు ౭ లు మొదలు బ షష్ఠివఱకు సూర్యుని యొక్క ఆర్ద్రానక్షత్ర సంచారకాలమునందు సూర్యుడు పూర్ణ జలరాశియందు స్త్రీ నక్షత్రమునందు ప్రవేశించుటచేతను బుధశుక్రుల మధ్య రవి నడచుటచేతను గ్రహములు దుష్టనాడులయందు సంచరించినప్పటికిని అప్పటప్పట సామాన్యముగా వర్షించును. అధికాషాఢ బ ౬ షష్ఠి మొదలు నిజాషాఢ శుక్ల పంచమివఱకు పునర్వసు నక్షత్ర రవి సంచారకాలమునందు గుర్వస్తమయము, గురు బుధ చంద్ర సమాగము మొదలుగాగల సుయోగములు గలుగుటచే సింహాంగారకాది, శుక్రాంగారకాది స్వల్పదోషము లున్నప్పటికిని విశేషముగా వర్షము కురిసి నదులు బాగుగా ప్రవహించును.

నిజాషాఢశుక్ల పంచమి మొదలు బహుళ పంచమివఱకును సూర్యునియొక్క పుష్యమీనక్షత్రసంచారకాలమునందు గ్రహములన్నియు సునాడులయం దుండుటచే సామాన్యముగా వర్షించును.

నిజాషాఢ శు ౧౮ లు మొదలు బ ౫ లు వఱకు గురు శుక్రులు ఏకరాశిగతు లగుటచే బాగుగా వర్షించును. నిజాషాఢబహుళ పంచమి మొదలు శ్రావణశుద్ధ నవమివఱకు ఆశ్లేషానక్షత్రమునందు సూర్యునియొక్క సంచారకాలమునందు ఖండవృష్టిగా మంచి ... లు కురియును.

శ్రావణమాసము

శ్రావణశుద్ధ నవమి మొదలు బహుళవిదియపర్యంతము సూర్యుని యొక్క మఘానక్షత్ర సంచారకాలమునందు సూర్యుడు స్త్రీ నక్షత్రయుక్తుడై నిర్జలరాశియందు ప్రవేశించుటచేతను, శుక్రాంగారకాదిక్రూరయోగములవల్లను వర్షాభావము కాదగి యున్నప్పటికిని చిత్తానక్షత్రమునందు కుజసంచారమును, గ్రహములకు జలనాడీసంచారాదిసుయోగములవల్లను సస్యానుకూలముగ వర్షించును.

శ్రావణ బహుళవిదియ మొదలు భాద్రపద శు ౧ లు వఱకు సూర్యునియొక్క పుబ్బానక్షత్ర సంచారకాలమునందు స్త్రీ పుంనక్షత్రయుక్తుడై నిర్జలరాశియందు ప్రవేశించుటచేతను అంగారకచలనమువల్లను రవి బుధ గురుశుక్రులు మాత్రము జలనాడులయం దుండుటచేతను జలచంద్రకాలమున బాగుగా వర్షించును. వాయువుతోఁ గూడి వర్షించును.

భాద్రపదమాసము

భాద్రపద శు ౧ మొదలు బ ౧ పర్యంతము సూర్యునియొక్క ఉత్తరానక్షత్ర సంచారకాలమునందు బుధ శుక్ర సమాగమాది సుయోగములవల్ల సస్యానుకూలముగ వర్షించును.

భాద్రపద బ ౧ లు లగాయతు ఈ బ ౧౪ వఱకు సూర్యుని యొక్క హస్తానక్షత్ర సంచారకాలమునందు విశాఖయందు కుజుఁడుండుటచేతను రవి బుధ గురువులు జలనాడులయందుండుటచేతను, ఇతర గ్రహములు దుష్టనాడులయందు ఉన్నప్పటికిని రవి స్త్రీ పుంనక్షత్రయుక్తుడై పూర్ణ జలరాశియందు ప్రవేశించుటచేత కొంచెము వాయువుతోఁ గూడి సంపూర్ణమైనవృష్టి గలుగును.

ఆశ్వయుజమాసము

భాద్రపద బహుళ ౧౪ మొదలు ఆశ్వయుజ శుద్ధ ౧౩ పర్యంతము సూర్యునియొక్క చిత్తా నక్షత్ర సంచారకాలమునందు చతుర్గ్రహకూటము గలుగుటచేతనున్ను గ్రహములన్నియు దుష్టనాడులయం దుండుటచేతనున్ను మధ్యవృష్టి కలుగును.

ఆశ్వయుజ శు ౧౩ మొదలు ఈ బ ౧౧ పర్యంతము సూర్యుని యొక్క స్వాతీనక్షత్రసంచారకాలమునందు వాయుసహితమైన వర్షము సస్యానుకూలముగా కురియును.

కార్తికమాసము

ఆశ్వయుజ బ ౧౧ మొదలు కార్తిక శు ౧౧ వఱకు సూర్యుని యొక్క విశాఖానక్షత్ర సంచారకాలమునందు సామాన్యవృష్టి గలుగును. అనూరాధామూలాంతమువఱకు సూర్యుడు సంచరించు కాలమునందు మధ్యదేశమునందు స్వల్పవృష్టి కలుగుగును.

దేశారిష్టయోగములు

ఈ సంవత్సరమున గురుఁడు మూఁడు రాసులయందు సంచరించుటచేతను, కుజగురువులకు శనిగురువులకు షష్ఠాష్టక సమసప్తకాది దోషములు గలుగుటచేతను లోకమునకు అరిష్టము కలుగును.

పంచాంగశ్రవణఫలము

యశ్శృణోతి మధుశుక్లపక్షకే వర్షసాధకచివాధికంఫలమ్; ప్రాప్నుయా ద్దురితముక్తవిగ్రహః ఆయురర్థ మతులం యశస్సుఖమ్. కన్యాశనీ కాంచనదిగ్గజానాం గవాం సహస్రం పరితం ద్విజేభ్యః; దత్వా ఫలం యల్లభతే మనుష్య స్తత్ఫలా న్యబ్దఫలాని శృణ్వన్.

రాజా మంత్రీ సస్యనాథో రసానా
మీశస్సార్ధం స్వామినో నీరసానామ్;
అర్ఘాధీశః కించ మేఘాధినాథో
దద్యు శ్శ్రియ శ్శృణ్వతాం తత్ఫలాని.

రామానుజీయ శ్రీవైష్ణవ తిరునక్షత్రములు

చిత్రి	అశ్విని	మేషమాసము	వడుగనంబి తిరునక్షత్రము	
	కృత్తిక	,,	ఉయ్యకొండార్	,,
	ఆర్ద్ర	,,	యెంబెరుమానార్	,,
	పునర్వసు	,,	ముదలియాండాన్	,,
	,,	,,	చక్రవర్తితిరుమగనార్	,,
	చిత్త	,,	మధురకవుల	,,
	హస్త	,,	తేవప్పెరుమాళ్	,,
వైయాశి	స్వాతి	వృషభమాసము	అళగసింగర్	,,
	,,	,,	పెరియతిరుమలనంబి	,,
	విశాఖ	,,	నమ్మాళ్వార్	,,
	అనూరాధ	,,	పెరియభట్టర్	,,
ఆని	స్వాతి	మిథునమాసము	పెరియాళ్వార్	,,
	అనూరాధ	,,	నాథమునుల	,,
ఆడి	పూర్వఫల్గుని	కటకమాసము	శ్రీ ఆండాళ్	,,
	,,	,,	యదుగిరినాచ్చియార్	,,
	ఉత్తరాషా	,,	ఆళవందారు	,,
	,,	,,	పుండరీకాక్ష	,,
ఆవణి	రోహిణి	సింహమాసము	శ్రీ కణ్ణన్	,,
పెరటాశి	విశాఖ	కన్యామాసము	తిరుమలనంబి	,,
	శ్రవణము	,,	వేదాంత దేశికుల	,,
	,,	,,	తిరువేంగడముడైయాన్	,,
ఐప్పశి	కృత్తిక	తులామాసము	కూరకులోత్తమదాసర్	,,
	మూల	,,	మనవాళ మహామునుల	,,
	పూర్వాషా	,,	సేనమురలియాళ్వార్	,,
	శ్రవణం	,,	పొయిఘయాళ్వార్	,,
	,,	,,	పిళ్ళైలోకాచార్యర్	,,
	ధనిష్ఠ	,,	పూదత్తాళ్వార్	,,
	శతభిషము	,	పేయాళ్వార్	,,
కార్తికై	కృత్తిక	వృశ్చికమాసము	తిరుమంగైయాళ్వార్	,,
	,,	,	నంబిళ్లగారి	,,
	రోహిణి	,,	తిరుప్పాణియాళ్వార్	,,
మార్గళి	జ్యేష్ఠ	[illegible]	తొండరడిప్పొడియాళ్వార్	
	,,	,,	పెరియనంబి	,,
తై	పునర్వసు	మకరమాసము	యంబార్	,,
	మఘ	,,	తిరుమడిశయాళ్వార్	,,
	హస్త	,,	కూరత్తాళ్వార్	,,
మాశి	మృగశిర	కుంభమాసము	తిరుకచ్చినంబి	,,
	పునర్వసు	,,	కులశేఖరాళ్వార్	,,
	రోహిణి	,,	నంబెరుమాళ్	,,
పంగుని	పుష్యమి	మీనమాసము	యతిరాజసంపత్కుమారర్	
	ఉత్తర	,,	శ్రీరంగనాచ్చియార్	,,
	రేవతి	మేషమాసము	పెరియ పెరుమాళ్	,,

వైశాఖ శు ౫ వైఖానసానాం శ్రీనివాససుఖివేదాంత తిరునక్షత్రం.
మాఘ శు ౧౨ వైఖానసానాం శ్రీరామజన్మోత్సవం.
శ్రావణ శు ౧౫ మంగళవారం వైఖానసానాం విఖనసాచార్య తిరునక్షత్రం.
ఆషాఢ శు౧౪ శనివారం వైఖానసానాం చూట్టకుడుతనాచ్చ్యారు తిరునక్షత్రం.

శ్రీమాధ్వ పుణ్యదినములు

చైత్రశు. ౨ వేదవ్యాసతీర్థుల పుణ్యదినము
శు. ౬ కవీంద్రతీర్థుల ,,
౧౩ సత్యవ్రతతీర్థుల ,,
బ ౩ వాగీశతీర్థుల ,,
బ. ౧౩ సత్యవిజయతీర్థుల ,,
వైశాఖ శు ౩ విద్యాధిరాజతీర్థుల ,,
జ్యేష్ఠ శు. ౩ సత్యసంధ తీర్థుల ,,
బ. ౨ సత్యపూర్ణతీర్థుల ,,
బ. ౩ రఘువర్యతీర్థుల ,,
ఆషాఢ శు. ౯ సత్యాధిరాజతీర్థుల ,,
బ. ౫ శ్రీజయతీర్థుల ,,
శ్రావణ శు. ౧ రాఘవేంద్రతీర్థుల ,,
శు. ౭ సత్యవరతీర్థుల ,,
భాద్రపదశు.౧౧ సత్యేష్టకామతీర్థుల ,,
బ. ౩౦ మాధవతీర్థుల ,,
ఆశ్వయుజశు. ౨ సత్యపరాయణతీర్థుల ,,
కార్తిక శు. ౧౦ సత్యవరతీర్థుల ,,
శు. ౧౧ వేదనిధితీర్థుల ,,
బ ౭ విద్యానిధితీర్థుల ,,
బ. ౧౪ పద్మనాభతీర్థుల ,,
మార్గశిర శు. ౧౧ సత్యనిధితీర్థుల ,,
శు. ౧౨ రఘునాథతీర్థుల ,,
పుష్య శు. ౧౨ రఘూత్తమతీర్థుల ,,
బ. ౬ సత్యకామతీర్థుల ,,
బ. ౭ నరహరితీర్థుల ,,
బ. ౧౪ విద్యాధీశతీర్థుల ,,
బ. ౩౦ పురందరదాసతీర్థుల ,,
మాఘశు.౯ (మధ్వనవమి)అనంతతీర్థ ,,
ఫాల్గుణ శు. ౨ సత్యబోధతీర్థుల ,,
శు. ౪ వ్యాసరాజస్వాముల ,,
శు. ౬ సత్యవ్రతతీర్థుల ,,

ప్రసూతిశాంతి నక్షత్రములు

ఉత్తర (పా. ౧)	ఆశ్లేష (పా. ౪)
పుష్యమి (పా ౨, ౩)	మఖ (పా ౧)
పూర్వాషాఢ (పా. ౩)	రేవతి (పా. ౪)
చిత్త (పా. ౧, ౨)	అశ్విని (పా. ౧)

జ్యేష్ఠ, మూల ఈ నక్షత్రములయందును, తండ్రి యొక్క జన్మనక్షత్రములయందును శిశువులు పుట్టినచో శాంతిచేయవలెను.

శంకుస్థాపనాది ముహూర్తములకు శుభమైన తిథి వార నక్షత్రములను తెలియజేయు చక్రము

ముహూర్తముల పేరు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషవిధులు
శంకుస్థాపనము	౩-౫-౭-౧౧-౧౩	బు-గు-శు	రో-మృ-హ-రే-అనూ-ఉ ఫ-పుష్య-శ్ర-పున-ధ-శ-అశ్వి-స్వా	వృ-కర్కా-కుం-మీ	చతుర్థశుద్ధి
గృహప్రవేశము	౨-౩-౫-౭-౧౦-౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ ఫ-స్వాతి-అనూ-శ్ర-ధ-శత	వృష-సింహ-వృశ్చి కుం-మీ-క-ధ-మి.	అష్టమ,ద్వాదశశుద్ధి
నిషేకము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-రో-ఉ ఫ-హ-స్వా-అనూ-మూల-ఉ షా-శ్ర-శత-ఉ భా	వృ-మి-కర్కా-సిం తు-ధను-కుం-మీ న	లగ్నశుద్ధి
గర్భాధానము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	రో-ఉ ఫ-హ-స్వాతి-అనూ-ఉ షా-శ్రవ శత-ఉ భా-ధని-మృగ	వృ-మి-క-సిం-తు-ధను-కుంభ	లగ్నశుద్ధి-సప్తమమందుం పాపగ్రహములు లేకుండుట-పర్వవర్జము
పుంసవనము	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-మృగ-పున-పుష్య-ఉ ఫ-హ-చి-స్వా-అనూ-మూల-ఉ షా-శ్రవ-ధ-శత-ఉ భా-రే	మే-ధ-మి-మీ	నవమశుద్ధి-మూడవ మాసము
సీమంతము	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	ఆ-మం-గు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ ఫ-హ-చి-స్వా-అను-మూ-ఉ షా-శ్ర-ధ-శ-ఉ భా-రే	మే-ధ-మీ	౪-౬-౮-మాసములు-నవమశుద్ధి
జాతకర్మ	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	రో-ఉ భా-ఉ షా-స్వా-పున-శ్ర-ధని-శత-అశ్వి-హస్త-పుష్య-అనూ	వృష-తు-మి-క-ధ-మీన-కటక	అష్టమశుద్ధి
నామకరణము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-ఉ ఫ-ఉ షా-ఉ భా-స్వా-పున-శ్ర-ధ-శ-హస్త-పుష్య-అనూ	వృ-తు-మి-కన్యా-ధను-మీన-కటక	అష్టమశుద్ధి
డోలారోహణము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-ఉ ఫ-ఉ షా-ఉ భా-పున-హ-చి-స్వాతి-వి-అనూ	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీ	౧-౩-౫ మాసములు శుభము-అష్టమశుద్ధి
అన్నప్రాశనము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ ఫ-ఉ షా-ఉ భా-హ-చి-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధను-మీ	పురుషులకు-౬-౮-౧౦ మాసములు, స్త్రీలకు ౫-౭-౯-మాసములు, శుభము. దశమశుద్ధి,లగ్నమందు పాపగ్రహములు లేకుండుట
కర్ణవేధ	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-మృ-పుష్య-హ-చి-స్వాతి-అనూ-శ్ర-ధ-శ-రే-ఆర్ద్ర-ఉ ఫ-ఉ షా-ఉ భా	వృ-మి-కర్కా-క-తు-ధ-మ	౬-౮ మాసములయందు శుభము-అష్టమశుద్ధి
కేశఖండనము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-మృ-పున-పుష్య-హ-చి-స్వా-శ్ర-ధ-శ-రేవతి	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ	ఉత్తరాయణం-పూర్వాహ్ణము
అక్షరస్వీకారము	౨-౩-౫-౭-౧౦	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-హ-చిత్త-అనూ-శ్ర-ధ-రేవతి	మే-కర్కా-తు-మ	ఉత్తరాయణం, ౫-వ సం అష్టమశుద్ధి, సూర్యుడు చరస్థిరరాసులయం దుండగా
విద్యారంభము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	ఆ-సో-బు-గు-శు	అశ్వి-మృ-ఆర్ద్ర-పున-పుష్య-ఆశ్లే-పూ ఫ-పూ షా-పూ భా-హ-చి-స్వా-అనూ-మూల	మే-కర్కా-తు-మ	అనధ్యయనములను విడిచిపెట్టవలెను. శస్త్రవిద్యాభ్యాసమునకు-ఆది-మంగళవారములు-శుభము
ఉపనయనము	౨-౩-౫-౭-౧౦	బు-గు-శు	అశ్వి-రో-మృ-పున-పుష్య-ఉ ఫ-ఉ షా-ఉ భా-హ-చి-స్వా-శ్రవ-ధ-శత	పాపగ్రహములు కేంద్రమందు లేకుండ నుండు లగ్నము	అష్టమశుద్ధి-లగ్నమందు పాపగ్రహములు లేకుండుట-పూర్వాహ్ణము

ముహూర్తములు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు	విశేషవిధులు
వివాహము	౨-౩-౫-౭-౧౧ ౧౩	బు-గు-శు	రో-మృ-మ-స్వా-హ-అనూ-శ్ర-రే-ఉఫ-ఉషా-ఉభా-మూల	వృ-మి-కర్కా-కన్య-తు-ధను-మీన-మే	సప్తమశుద్ధి
కంఠక ధారణము	౨-౩-౫-౧౦-౧౩	సో-బు-గు-శు	అశ్వి-పున-పుష్య-ఉఫ-ఉషా-ఉభా-హస్త-చి-స్వా-అనూ-శ్ర-రే	వృ-మి-కర్కా-క-తుల-మ-కుం-ధ	పూర్వాహ్ణమందు శుభము
నవవస్త్ర ధారణము	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	బు-గు-శు	అశ్వి-ఉఫ-ఉషా-ఉభా-హ-చిత్త-స్వా-అనూ-శ్ర-ధ-శత-రే	వృ-మి-కర్కా-క-తు-ధ-మీ-మ-కుం	తృతీయశుద్ధి
ప్రయాణము	౨-౩-౫-౭-౧౦ ౧౩	సో-బు-గు-శు	మృ-అశ్వి-పుష్య-పున-హ-అనూ-శ్ర మూల-ధ-రే	మే-వృ-కర్కా-తు-ధను-మీనం-మకరం	పంచమశుద్ధి-వారశూల-తిథిశూల-నక్షత్రశూలలుకల దిక్కులు వదలిపెట్టవలెను
కూపారంభము	౨-౩-౫-౭-౧౦ ౧౩-౧౫	సో-బు-గు-శు	అశ్వి-రో-పుష్య-ఉఫ-ఉషా-ఉభా-హ-అనూ-శ్ర-శత-ధ-రే	కర్కా-వృ-మీ-మ-	తూర్పు-ఈశాన్య-ఉత్తర దిక్కులయందు ఉత్తమము
బీజావాపమునకు	౨-౩-౫-౭-౧౦ ౧౧-౧౩	సో-బు-గు-శు	రో-హ-చి-స్వా-పున-పుష్యమి-ఉఫ-ఉషా-ఉభా-మూల-ధ-రే	వృ-మి-కర్కా-కన్య-తుల-ధను-మీనం	శుభగ్రహదృష్టిగల లగ్నము శుభమైనది

ఈ ముహూర్తములకు ఏకవింశతి మహాదోషములు వదలిపెట్టవలెను. పంచకరహితముగ నుండవలెను. చంద్రతారాబలము లుండవలెను. పాపగ్రహములు అనగా రవి, చంద్ర, కుజ, రాహు, కేతు, క్షీణచంద్ర, పాపయుత బుధులు లగ్నమునకు ౩-౬-౧౧ స్థానములయందును, శుభగ్రహము లగు గురు, శుక్ర, పూర్ణచంద్రులు, పాపయుతుడు కాని బుధుడు, లగ్నమునకు ౧-౨-౪-౫-౭-౯-౧౦-౧౧ స్థానములయందును ఉండిన శుభము. చంద్రుడు పాపిష్ఠుడైనను, శుభుడైనను లగ్నమునం దుండకూడదు.

పంచకమును దెలిసికొను పద్ధతి

శుక్లప్రతిపత్తు మొదలు తిథి సంఖ్యయును, ఆదివారము మొదలు వారసంఖ్యయును, అశ్విన్యాదిగా నక్షత్రసంఖ్యయును, మేషాదిగా లగ్నసంఖ్యయును గలిపి, తొమ్మిదిచే భాగించగా శేషము పంచకమనబడును. అందు ౧ మిగిలెనేని మృత్యుపంచకము, ౨ మిగిలెనేని అగ్నిపంచకము, ౪ మిగిలెనేని రాజపంచకము, ౬ మిగిలెనేని చోరపంచకము, ౮ మిగిలెనేని రోగపంచకము. శేష సంఖ్యలు నిష్పంచకములు (శుభమయినవి). మతాంతరము : తిథిసంఖ్య శుక్లపక్షమునో శుక్లప్రతిపత్తునుండియు, కృష్ణపక్షములో కృష్ణప్రతిపత్తునుండియు గణించుట గలదు. మార్తాండగ్రంథకర్త గతతిథులను లగ్నసంఖ్యను కలిపి తొమ్మిదిచే భాగించగా శేషము ముందుచెప్పిన ప్రకారముగా చూచుకొనుట కూడ గలదు. ధ్రువకము కలుపుట శాస్త్రసమ్మతము కాదు.

అమృతయోగములు

ఆ॥ రో-ఉత్తర-ఉషా-ఉభా-హస్త-రేవతి-శ్రవ-మూల
సో॥ మృగ-స్వాతి-రేవతి-పున-శ్రవ
మం॥ రోహి-మూల-అశ్వి-ఉఫ-ఉషా-ఉభా
బు॥ పూషా-పూఫ-పూభా-కృ-ఉఫ-ఉషా-ఉభా
గు॥ అశ్వి-పుష్య-స్వా-మ
శు॥ మూ-హ-రే-అనూ-స్వా-ఉఫ-ఉషా-ఉభా
శ॥ మ-స్వా-కృ-రో-శత

మరణయోగములు

ఆ॥ అనూ-జ్యే-మ-విశా-ధని
సో॥ విశా-కృ-మ-పూభా-ఉషా
మం॥ శత-ఆర్ద్రా-విశా-పూభా
బు॥ ధని-మూల-రే-అశ్వి-హ
గు॥ మ-రో-శత-ఆర్ద్రా-విశా-పూఫ
శు॥ పుష్య-రో-జ్యే-శ-అశ్వి-మ
శ॥ ఉఫ-హ-చి-ఉషా-పూభా-ఉభా-రే

రాహుకాల గుళికకాలములు

సూర్యోదయము 6 ఘంటలకు అయ్యే దినములకు

వారములు	రాహుకాలము		గుళికకాలము	
	మొదలు	వరకు	మొదలు	వరకు
ఆదివారము	4½	6	3	4½
సోమవారము	7½	9	1½	3
మంగళవారము	3	4½	12	1½
బుధవారము	12	1½	10½	12
గురువారము	1½	3	9	10½
శుక్రవారము	10½	12	7½	9
శనివారము	9	10½	6	7½

సూర్యునియొక్క ఉదయాస్తమయకాలములు

నెలలు	తేది	ఉదయం ఘం	ఉదయం ని	అస్తం ఘం	అస్తం ని	నెలలు	తేది	ఉదయం ఘం	ఉదయం ని	అస్తం ఘం	అస్తం ని
౧౯౩౦ సం. ఏప్రిల్ నెల	౧	౬	౪	౬	౧౪	అక్టోబరు	౧	౫	౫౯	౫	౫౨
	౧౦	౫	౫౮	౬	౧౫		౧౦	౬	౦	౫	౪౪
	౨౦	౫	౫౧	౬	౧౭		౨౦	౬	౨	౫	౩౮
	౩౦	౫	౪౪	౬	౨౦		౩౦	౬	౫	౫	౩౩
మే	౧	౫	౪౪	౬	౨౦	నవంబరు	౧	౬	౬	౫	౩౧
	౧౦	౫	౪౨	౬	౨౨		౧౦	౬	౧౦	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౨౬		౨౦	౬	౧౫	౫	౨౮
	౩౦	౫	౩౬	౬	౨౬		౩౦	౬	౨౧	౫	౨౭
జూన్	౧	౫	౩౬	౬	౩౦	డిసెంబరు	౧	౬	౨౨	౫	౨౮
	౧౦	౫	౩౬	౬	౩౨		౧౦	౬	౨౭	౫	౩౦
	౨౦	౫	౩౮	౬	౩౫		౨౦	౬	౩౨	౫	౩౫
	౩౦	౫	౩౯	౬	౩౭		౩౦	౬	౩౫	౫	౩౬
జూలై	౧	౫	౪౦	౬	౩౭	౧౯౩౧ జనవరి	౧	౬	౩౧	౫	౪౬
	౧౦	౫	౪౨	౬	౩౭		౧౦	౬	౩౫	౫	౫౫
	౨౦	౫	౪౬	౬	౩౬		౨౦	౬	౩౭	౬	౦
	౩౦	౫	౪౮	౬	౩౨		౩౦	౬	౩౮	౬	౫
ఆగస్టు	౧	౫	౪౯	౬	౩౧	ఫిబ్రవరి	౧	౬	౩౮	౬	౫
	౧౦	౫	౫౧	౬	౨౭		౧౦	౬	౩౫	౬	౧౧
	౨౦	౫	౫౭	౬	౨౨		౨౦	౬	౩౩	౬	౧౪
	౩౦	౫	౫౫	౬	౧౪		౨౮	౬	౨౬	౬	౧౬
సెప్టెంబరు	౧	౫	౫౬	౬	౧౪	మార్చి	౧	౬	౨౬	౬	౮
	౧౦	౫	౫౬	౬	౮		౧౦	౬	౧౬	౬	౧౦
	౨౦	౫	౫౭	౫	౫౬		౨౦	౬	౧౨	౬	౧౨
	౩౦	౫	౫౮	౫	౫౨		౩౦	౬	౫	౬	౧౪

ఆనందాదియోగములు

ఆది	సోమ	మం	బుధ	గురు	శుక్ర	శని	యోగములు	ఫలము
అశ్వి	కృ	ఆర్ద్ర	హ	అనూ	ఉషా	శ	ఆనందః	ద్రవ్యలాభము
భర	ఆ	మ	చి	జ్యే	అభి	పూ	కాలదండః	విఘ్నము
కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	ఉభా	ధూమ్రాక్షః	హాని
రో	పు	ఉఫ	వి	పూషా	ధ	రే	ప్రజాపతిః	కార్యసిద్ధి
మృ	ఆ	హ	అ	ఉషా	శ	అశ్వి	సౌమ్యః	ధనవృద్ధియము
ఆ	మ	చి	జ్యే	అభి	పూ	భ	ధ్వాంక్షః	విఘ్నము
పున	పూఫ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	ధ్వజః	రాజ్యలాభము
పు	ఉఫ	వి	పూషా	ధ	రే	రో	శ్రీవత్సః	లక్ష్మీలాభము
ఆర్ద్ర	హ	అనూ	ఉషా	శత	అశ్వి	మృ	వజ్రః	కలహము
మ	చి	జ్యే	అభి	పూభా	భ	ఆ	ముద్గరః	మరణము
పూఫ	స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	ఛత్రం	రాజ్యలాభము
ఉఫ	వి	పూ	ధ	రే	రో	పు	మిత్రం	కార్యసిద్ధి
హ	అనూ	ఉషా	శ	అశ్వి	మృ	ఆర్ద్ర	మానసః	శ్రీలాభము
చి	జ్యే	అభి	పూభా	భ	ఆ	మ	పద్మం	కార్యహాని
స్వా	మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	లంబం	భోజనలాభము
వి	పూషా	ధ	రే	రో	పు	ఉఫ	ఉత్పాతః	ద్రవ్యనాశము
అనూ	ఉషా	శత	అశ్వి	మృ	ఆర్ద్ర	హ	మృత్యుః	హాని
జ్యే	అభి	పూభా	భ	ఆ	మ	చి	కాలః	కార్యహాని
మూ	శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	సిద్ధిః	కార్యసిద్ధి
పూషా	ధ	రే	రో	పు	ఉఫ	వి	శుభం	శుభకార్యసిద్ధి
ఉషా	శ	అశ్వి	మృ	ఆర్ద్ర	హ	అనూ	అమృతం	స్త్రీసంతోషము
అభి	పూ	భ	ఆ	మ	చి	జ్యే	ముసలం	భోజనహాని
శ్ర	ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	గదా	అశుభము
ధ	రే	రో	పు	ఉభా	విశా	పూ	మాతంగః	స్వర్ణలాభము
శ	అశ్వి	మృ	ఆర్ద్ర	హ	అనూ	ఉషా	రాక్షసః	క్లేశము
పూభా	భ	ఆ	మ	చి	జ్యే	అభి	చరః	దుర్వార్తాశ్రవణము
ఉభా	కృ	పున	పూ	స్వా	మూ	శ్ర	స్థిరః	కార్యసిద్ధి
రే	రో	పు	ఉఫ	విశా	పూ	ధ	వర్ధమానః	అతిశయలాభము

గౌరీపంచాంగము కాలము ౧-కి ఘడియలు ౩¾. ఘంట ౧, నిమిషములు ౩౦.

పగటిముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	ఉద్యో	అమృ	రోగం	విషం	ఉద్యో	రోగం	విషం
౨	లాభం	విషం	ఉద్యో	అమృ	విషం	జ్వరం	అమృ
౩	విషం	ఉద్యో	జ్వరం	శుభం	జ్వరం	అమృ	జ్వరం
౪	అమృ	లాభం	లాభం	ఉద్యో	లాభం	కలహం	ఉద్యో
౫	శుభం	జ్వరం	అమృ	రోగం	అమృ	లాభం	శుభం
౬	ధనం	అమృ	ఉద్యో	శుభం	విషం	సుఖం	లాభం
౭	అమృ	లాభం	విషం	ధనం	కలహం	ధనం	ధనం
౮	విషం	ధనం	లాభం	అమృ	జ్వరం	అమృ	లాభం

రాత్రిముహూర్తములు

వారములు	ఆది	సోమ	మంగళ	బుధ	గురు	శుక్ర	శని
౧	శుభం	రోగం	జ్వరం	లాభం	సుఖం	అమృ	విషం
౨	అమృ	లాభం	ఉద్యో	రోగం	రోగం	జ్వరం	ఉద్యో
౩	జ్వరం	ధనం	కలహం	విషం	కలహం	కలహం	శుభం
౪	రోగం	ఉద్యో	లాభం	ఉద్యో	లాభం	లాభం	అమృ
౫	కలహం	రోగం	రోగం	శుభం	ఉద్యో	శుభం	కలహం
౬	లాభం	అమృ	లాభం	లాభం	జ్వరం	ధనం	రోగం
౭	ఉద్యో	విషం	ఉద్యో	ధనం	లాభం	అమృ	అమృ
౮	రోగం	జ్వరం	ధనం	లాభం	ఉద్యో	విషం	లాభం

నవగ్రహములు ద్వాదశస్థానములయం దుండునపు డిచ్చెడి గోచారఫలములను తెలియజేయు చక్రము

గ్రహములు	౧	౨	౩	౪	౫	౬	౭	౮	౯	౧౦	౧౧	౧౨
రవిః	స్థానచలనం	భయం	సంపత్తు	మానభంగం	భయం	శత్రుక్షయం	దేహపీడ	రోగం	భయం	లాభం	ఆరోగ్యం	వ్యయం
చంద్రః	సౌజన్యం	వ్యయం	లాభః	రోగం	కార్యనాశనం	ధనం	లాభః	వ్యయం	వ్యాకులం	లాభం	సుఖం	దుఃఖం
కుజః	భేదం	వ్యయం	లాభం	శత్రుపీడ	రిపుభయం	ధనలాభం	కలహం	భయం	వ్యయం	చలనం	లాభం	రోగం
బుధః	బంధనం	లాభం	వ్యయం	శత్రుభయం	దరిద్రం	భూషణం	వ్యసనం	సంతోషం	దుఃఖం	శుభం	సుఖం	వ్యయం
గురుః	గమనం	ధనలాభః	ఆపత్తు	నాశనం	సంపత్	క్లేశం	ఆరోగ్యం	హాని	ధనాగమనం	హాని	సంతోషం	పీడా
శుక్రః	ఆరోగ్యం	భాగ్యం	సౌఖ్యం	సుఖం	పుత్రలాభం	మానహాని	క్లేశం	భయం	ధనలాభం	హాని	సౌఖ్యం	లాభం
శనిః	అఫలం	హాని	సంపత్తు	కుక్షిరోగం	బుభుక్షు	లక్ష్మి	రాజదండం	దుఃఖం	రోగం	జాడ్యం	లాభం	క్లేశం
రాహుః	భయం	కలహం	సౌఖ్యం	మానహాని	ధనవ్యయం	సుఖం	భయం	మృత్యువు	సంతాపం	కలహం	లాభం	హాని
కేతుః	భయం	విరోధం	సుఖం	మానహాని	ధనక్షయం	సుఖం	భీతి	హాని	కలహం	విరోధం	ధనాగమః	హాని

ప్రయాణమునకు

తిథిశూల, వారశూల, నక్షత్రశూల, లగ్నశూలలు

దిక్కులు	తిథులు	వారములు	నక్షత్రములు	లగ్నములు
తూర్పు	౧, ౯	శని, సోమ	జ్యేష్ఠ, ధనిష్ఠ	తుల, కుంభము
ఆగ్నేయము	౩, ౧౧	శని, గురు		మకరము
దక్షిణము	౫, ౧౩	గురు	శ్రవణము, అశ్విని	మీనము, వృశ్చికము
నైరృతి	౪, ౧౨	సోమ, శుక్ర		కర్కాటకము
పడమర	౬, ౧౪	ఆది, శుక్ర	రోహిణి, పుష్య	ధనుస్సు, సింహము
వాయవ్యము	౭, ౧౫	మం, ఆది		మేషము
ఉత్తరము	౨, ౧౦	బుధ, మం	పూర్వఫల్గుహస్త	వృషభము, కన్య
ఈశాన్యము	౮, ౩౦	బుధ		మిథునము

దశావధానములయొక్క పేర్లు

౧ దృష్టి, ౨ నృక్పూజ. ౩ త్యాగవ్యాప్తి, ౪ స్తుతి, ౫ మనోవ్యాప్తి, ౬ సానురాగమనోఒర్పన, ౭ గణప్రణామము, ౮ గణస్తుతి, ౯ గణలీలానందనిమగ్నత, ౧౦ లింగనిమగ్నత.

షడక్షరీ మంత్రజపమునకు వృత్తులు

శ్లో. అర్థరూపా పరావిద్యా పశ్యంతీ వర్ణరూపిణీ;
మధ్యమా పదసంపాప్యా వైఖరీ వాక్యరూపిణీ.

విశేషార్థప్రకాశిక.

తా. మంత్రార్థమును తెలిసి జపించుట పరావృత్తియనబడును. షడక్షరీయంత్రమునందు వర్ణములు చూచుచు జపించుట పశ్యంతీవృత్తియనబడును పదములను అనగా మంత్రమునందు గల మూడుపదములను గుర్తెరిగి జపించుట మధ్యమావృత్తియనబడును. మంత్రమునంతయు నొకవాక్యముగా చూచుచు జపించుట వైఖరీవృత్తియనబడును.

స్త్రీ ప్రథమరజస్వల అయిన తిథులు-నక్షత్రములు వాని గుణదోషములు

తిథులు: పాడ్యమియందు మహాపాపినియును, విదియయందు పుత్రవతియును, తదియయందు సౌఖ్యవతియును, చవితియందు వ్యభి చారిణియును, పంచమియందు శుభప్రదురాలును, షష్ఠియందు విశృత సంచారిణియును, సప్తమియందు శుభప్రదురాలును అష్టమియందు విశృతసంచారిణియును, నవమియందు విశేషకష్ట యును, దశమి యందు పుత్రవతియును, ఏకాదశియందు శుచి శీలదియును, ద్వాదశియందు పరులను దూషించునదియును, త్రయోదశియందు పుత్రవతియును, చతుర్దశియందు కోపనయును, పూర్ణిమామావాస్యలందు దుష్టచారిణియును అగును

నక్షత్రములు: భరణి, ఆశ్లేష, పుబ్బ, పూషా, పూభా యీనక్షత్రముల 1-వ పాదము భర్తృనాశనమును, 2-వ పాదము పుత్రనాశనమును, 3-వ పాదము ధననాశనమును, 4-వ పాద మశుభ మును గలిగించును. మరియు కృత్తిక, ఆర్ద్ర, పున, మఖ, జ్యేష్ఠ యీ నక్షత్రములయొక్క 1-వ పాదము మంగళము గలిగించును రెండవపాదమునకైన 25 గురకు భోజనము పెట్టవలెను. 3,4 పాదము లను, ఆది, మంగళ, శనివారములయందును, దుష్టకాలములయందును, దుష్టతిథులయందును, దుష్టయోగములయందును, రజస్వల అయిన యెడల యథావిధి శాంతి చేయవలెను.

ద్విపాది త్రిపాది నక్షత్రములు

దుష్టతిథ్యాదులయందు మరణము-దోషము-శాంతి

రో, కృ, మృ, పున, ఉత్తర, చిత్త, విశా, ఉషా, భరణి యీ నక్షత్రములయందు, మృతిపొందినవారు 8 మాసముల వరకును, ధని, పూభా, ఉభా, రేవ, శత, యీనక్షత్రములందు మృతి పొందినవారు 6 మాసములవరకును పాడువేయవలెను. ౧-౬-౧౧, ౧౩-౧౪-౨-౮-౧౨ ఈ ౮ తిథులయందును, శుక్ర, శని, ఆది, మంగళవారములయందును, మృతినొందినయెడల శాంతిచేయవలెను.

క్షౌరయోగ్యములగు తిథి వార నక్షత్రములు

పూషా, పుష్య, పున, రేవ, హస్త, శ్రవ, మృగ, ధని, అశ్వి, చిత్త, జ్యేష్ఠ, స్వాతి, శతభిషం ఈ నక్షత్రములు, సోమ, బుధ, గురు వారములు, విదియ, తదియ, పంచమి, సప్తమి, ఈతిథులు క్షౌరము నకు ప్రశస్తములు.

గండపురుషస్థితి

గండపురుషుడు కార్తిక, ఆషాఢ, ఫాల్గున, వైశాఖమాసముల యందు ఆకాశమునను, మాఘ, భాద్రపద, చైత్ర, ఆశ్వయుజమాస ములలో పాతాళమునను, జ్యేష్ఠ, శ్రావణ, మార్గశిర్ష, పుష్యమాసము లలో భూమియందును ఉండును. రజోదర్శనము ప్రసూతి మొదలగు నవి సంభవించినపుడు గండపురుషుడు భూమియం దుండెనేని దోష మధికమగుటచే విశేషశాంతిచేయవలెను. మిగతకాలములో దోషము సామాన్యము.

వార దుర్ముహూర్తములు

ఆ	సో	మం	బుధ	గురు	శుక్ర	శని
ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ	ఘ ఘ
౨౮-౨౯	౧౮-౧౯, ౮-౯		౧౫-౧౬, ౧౧-౧౨	౮-౯	౧-౨	
౨౩-౨౪, ౪౩-౪౪			౨౩-౨౪, ౧౮-౧౯	౩-౪		

బల్లిపాటునకు ఫలములు

శిరస్సు-కలహము, ముఖము-బంధుదర్శనము, కనుబొమ్మలనడు మ-రాజానుగ్రహము, పైపెదవి-ధనవ్యయము, క్రిందిపెదవి-ధనలా భము, ముక్కుచివర-రోగము, కుడిచెవి-దీర్ఘాయువు, ఎడమచెవి-వర్తక లాభము, నేత్రము-బైదు, గడ్డము-రాజదండనము, నోరు-భయము, కంఠము-శత్రుహాని, కుడిభుజము-ఆరోగ్యము, ఎడమభుజము-స్త్రీసం గమము, కుడిముంజేయి-కీర్తి. ఎడమ ముంజేయి-రోగము, పృష్ఠ గ్రము-దోషము, ఉదరము ధాన్యలాభము, రొమ్ము, నాభి-ధనలాభ ము, ప్రక్కలు-సుఖము, పాదము-ప్రయాణము, వీపు-శుభము, గోళ్లు-ధనవ్యయము, లింగము-దారిద్ర్యము. జుట్టుకొన-మృత్యువు. ఈ ప్రదేశములయందు తొండ ప్రాకినను ఫల మిట్లే యని తెలియునది.

ప్రసూతి విషయిక తిథ్యాదిగండములు

అమావాస్యా ప్రతిపత్తులయొక్క సంధియందును, పంచమీ షష్ఠులయొక్క సంధియందును, దశమీ ఏకాదశులయొక్క సంధియం దును, పూర్ణిమా ప్రతిపత్తులయొక్క సంధియందును, రెండుగడియల కాలము తిథిగండ మనబడును. కటకసింహములయొక్క సంధికాలమం దును, వృశ్చికధనుస్సులయొక్క సంధికాలమందును, మీనమేషముల యొక్క సంధికాలమందును, అరగడియకాలము లగ్నగండ మనబడును, రేవతి అశ్వినులయొక్క సంధికాలమందును, ఆశ్లేషా మఖలయొక్క సంధికాలమందును, జ్యేష్ఠామూలలయొక్క సంధికాలమందును, ఎనిమిది గడియలు నక్షత్రగండ మనబడును. ఈ గండకాలములయందు జనిం చిన శిశువులకు శాస్త్రోక్తరీతిగా శాంతి జరుగవలెను. దుష్టనక్షత్ర ములయందు జనించినయెడలను శాంతి విధ్యుక్తముగా చేయవలెను, గండత్రయమందు జనించినశిశువు జీవించుట దుర్లభము.

1931 మార్చి నెల			
20	౭	౧౫	శు॥ ప్ర౨౧-౧౫ ఉ భా౧౩-౩౫శు౧-౪౬బ౨౦-౧౫రా౧౬-౨౭ త్యాజ్య౮-౨౦అహః౩౦-౧౬ భా౨౮ రవిః౫౯-౩౭ శూన్యతిథిః, చాంద్రమానాబ్దాదిః, తైలాభ్యంగః, నింబకుసుమభక్షణం, నూతనవస్త్రధారణం, వసంతనవరాత్రప్రారంభః, ప్రపాదానం, చంద్రోదయః-దక్షిణశృంగోన్నతిః, ఘ౧-౪౫చ౨౯
21	౮	౧౬	శ॥ ద్వి౨౮-౩౭రే౯-౧౯బ్ర౩-౪౪కౌ౨౮-౩౭ త్యాజ్యాభావః, ద్వితీయాతిథిః రాత్రౌ ఘ౧-౫౩ప౧ శీకాల
22	౯	౧౭	ఆ॥ తృ౨౭-౫౪అశ్వి౨౪-౩౫ఐం౨-౫౩గ౨౭-౫౪వ౧౩-౨౧ త్యాజ్య౪-౧౯రా౧౯-౩౧అహః౩౦-౪ మేషాయనగో రవిః౫-౩౬ ఉత్తమమన్వాదిః, ఆందోళనతృతీయా, సౌభాగ్యగౌరీవ్రతం, ఘ౧-౧ప౨
23	౧౦	౧౮	సో॥ చ౩౦-౪ భ౨౭-౫౪వై౨-౨౬భ౩౦-౪రా౨౯-౩ త్యాజ్య౪-౧౦ఘ౧-౯౩
24	౧౧	౧౯	మం॥ పం౩౧-౧౨కృ౩౦-౨౫వి౦-౫౫ప్రీతి౫౭-౪౨బ౧-౭ శేషః౩-౧౯ పునస్త్యాజ్యాభావః అహః౩౦-౬ఉ భా౩ రవిః౨౦-౯ మత్స్యజయంతిః దగ్ధయోగః ఘ౧-౭ప౪
25	౧౨	౨౦	బు॥ ష౩౧-౫౨రో౩౧-౫౦ఆయు౫౫-౫౧కౌ౧-౨ద౧౧-౨ త్యాజ్య౪-౪౧౫-౩౯ ఘ౧-౨౫ ౫
26	౧౩	౨౧	గు॥ స౨౯-౧౭మృ౩౧-౪౫సౌ౫౧-౩౪వ౨౯-౧౭రా౨౨-౧౦ త్యాజ్య౩-౫౬ఘ౧-౩౩౬
27	౧౪	౨౨	శు॥ అ౨౬-౩౪ఆర్ద్ర౩౦-౪౧శో౪౫-౧౩బ౨౬-౩౪రా౨౯-౧౭ పుష్పవిరామతిథిః, అహః౩౦-౪ఉ భా౪ రవిః౪౩-౧౦ భవాన్యుత్పత్తిః, అశోకాష్టమీ ఘ౧-౪౧ప౭ \[తిః, దగ్ధయోగః శివపూజా ఘ౧-౪౯చ౯
28	౧౫	౨౩	శ॥ న౨౨-౪౯పున౨౯-౩౯అతి౩౯-౧కౌ౨౨-౪౯ శేషః౩-౨౭రా౧౭-౨౨ తిథిక్షయం, స్మార్తానాం శ్రీరామజయం
29	౧౬	౨౪	ఆ॥ ద౧౯-౧౭పుష్య౨౫-౪౯సు౩౨-౨౧గ౧౯-౧౭రా౨౫-౩౯ వైష్ణవైకాదశీతిథిః, సర్వత్రాజకళా, ఘ౧-౫౯
30	౧౭	౨౫	సో॥ ఏ౧౩-౫౩ఆశ్లే౨౨-౨౦ధృ౨౫-౧౦భ౧౩-౫౩రా౨౧-౪౪డోలోత్సవః సర్వేషామేకాదశీ, దగ్ధయోగః ఘ౨-౫౨౧
31	౧౮	౨౬	మం॥ ద్వా౭-౨౫మఖ౧౯-౭౧పూ౧౭-౩౯బా౭-౨౫రా౬-౪౪అహః౩౦-౨రే తి౧౯-౫౩ విష్ణోః దమనోత్సవః, అనంగత్రయోదశీ, ప్రదోషః ఘ౨-౧౩ప౧
1931 ఏప్రిల్ నెల			
1	౧౯	౨౭	బు॥ త్ర౧-౨౬పుబ్బ౧౫౩-౫౫గండ౧౪-౨౧౯౯-౫౫తై౧-౨౬రా౧-౪౨అవమ అనధ్యాయత్రయం ఘ౨-౨౦ప౧౭
2	౨౦	౨౮	గు॥ ○ పూర్ణి౯-౩ఉ ఫ౧౦-౧౭వృ౭-౧౯ధృ౨౧-౯౯-౪౯-౪౯రో ఉత్తమన్వాదిః, దమనపూజా, శ్రీరామ చంద్రదర్శనం అన్వాధానం చంద్రగ్రహణం ఘ౨-౪౯-౩
3	౨౧	౨౯	శు॥ కృ ప్ర౪౩-౫౩హ౬-౧౫వ్యా౪౭-౯బా౧౬-౨౧౫-౩ త్యాజ్య౪౬ అహః౩౦-౬౧శే౨ రవిః౨౯-౫౧ యాగకాలః ఇష్టి ఘ౨-౩౭ప౧౪
4	౨౨	౩౦	శ॥ ద్వి౫-౫౧చి౨-౪౧స్వా౫౬-౪౭హ౪౧-౧౨తై౧౧-౨౬౧౫-౫౬ఘ౨-౪౫౯౫
5	౨౩	౩౧	ఆ॥ తృ౩౪-౩౨వి౫౭-౧౬వ౩౭-౫౯౬-౪౧౧౨-౫౭ త్యా౩-౫౧ వసంతితముఖ్యో రవి౩౧-౧౯ ఘ౨-౫౩ప౬
6	౨౪	౧	సో॥ చ౩౧-౪అనూ౫౫-౫౯ప్రీ౨౯-౧౭బ౨-౪౯ద౭-౩ త్యా౩-౫౫అహః౩౦-౩౪రవ౩గవిః౫౧-౩౭ఘ౩-౧ప౬౭
7	౨౫	౨	మం॥ పం౨౯-౩౯జ్యే౫౫-౫౪ వ్య౨౩-౩౬తై౨౯-౩౯దర౯-౫౪ దగ్ధయోగః, శుభ ఘ౩-౯౧౯ శ్వేతవరాహకల్పాదిః \[౧౯
8	౨౬	౩	బు॥ ష౨౭-౨౩మూ౫౬-౪౭౯౯-౪౫౭౨౭-౨౩రా౨-౦౪శుక్రాం ఘ౩-౧౭
9	౨౭	౪	గు॥ స౨౭-౨౨పూ ఫా౫౯-౫౩ప౧౬-౫౦బ౭-౨౨ద౧౧-౩౪ఘ౩-౨౫౯
10	౨౮	౫	శు॥ అ౨౯-౩౩ఉ షా౬౧-౧౧౧౪-౫౬కౌ౨౯-౩౩ద౨౧-౧౧అహః౩౦-౪౯౪ రవిః౧౫-౨౦ దగ్ధయోగః ఘ౩-౩౩ప౨౧
11	౨౯	౬	శ॥ న౩౧-౯ఉషా౨-౪౧సి౧౪-౭౩౧-౯ద౧౩-౭ఘ౩-౪౧౨౨
12	౩౦	౭	ఆ॥ ద౩౪-౪౪శ్ర౭-౧౯సా౧౪-౩౨-౫౬౧౯-౧౪ త్యా౪-౨౨ఘ౩-౪౯ప౨౩
13	౧	౮	సో॥ ఏ౩౯-౧౬ధ౧౨-౫౪శు౧౪-౫౩బ౭-౦రా౧-౫౨ త్యా౪-౨౫అహః౩౦-౫౨ అశ్విని మేషే రవిః౩౯-౩౦ విషువత్పుణ్యకాలః మధ్యాహ్నాత్ప్రభృతి పుణ్యకాలః, సౌరసంవత్సరాదిః ఘ౩-౫౬ ప౨౪ సర్వేషామేకాదశీ
14	౨	౯	మం॥ ద్వా౪౪-౨౦శత౧౯-౭శు౧౬-౯శౌ౧౧-౪౭రా౫-౫౭ ఘ౦-౪ప౨౫
15	౩	౧౦	బు॥ త్ర౪౯-౨౪పూభా౨౫-౪౨బ్ర౭-౫౩గ౧౬-౨౫రా౨౧-౧౬ ప్రదోషః ఘ౦-౧౨౬ \[ప౨౭
16	౪	౧౧	గు॥ చ-౫౪-౩౭ఉ భా౩౨-౧౦ఐం౧౯-౧౨ధ౨౨-౦ త్యాజ్యాభావః, మాసశివరాత్రిః, అనధ్యాయత్రయం ఘ౦-౧౯
17	౫	౧౨	శు॥ ● అమా౫౯-౫౯రే౩౯-౬వై౨౧-౪౦చ౨౬-౪౭ద౫౯ అహః౩౦-౨౭అశ్వి౨ రవిః౪-౭ సూర్మకల్పః, అన్వాధానం, పిండపితృయజ్ఞః ఘ౦-౨౬-ప౨౯

రా౮-బు	గు
బ౧౧ మేషే రవిః	శు
బు౧౨ మేషే బుధః	
శు	౩౦ కుంభే శుక్రః
శ	కే

కుజచారః	శు౨ శ పశ్చాదుదయంబు \[౧-౪౧	శు౧౫గు-అశ్వి౨ ౧౯-౩౧	శుక్రచారః	బ౬బు-శతభిషశు౫౯-౪౫
శు౧౩ బు పుష్య ౩ \[శు౫౮-౫౬	శు౩ఆ-రే౧బు౪౬-౩౯	బ౨శ-అశ్వి౩బు౪ ౨-౨౪	శు౧బు-శని౧శు౧౫-౪౩	బ౯శ-పూర్వాభా౧శు౫౮-౨౩
బ౧౩బు-పుష్య౪కు \[౪౩-౨౯	శు౫మం-రే౨బు౧౫-౨౦	బ౪సో-అశ్వి౪బు౫౪-౪౨	శు౩ఆ-శని౨శు౩౫-౩౧	బ౧౧సం-పూర్వాభా౨శు \[౩౪-౫౧
బుధచారః	శు౭గు-రే౩బు౪౬-౧౪	బ౯శు-భర౧బు౪౬-౫౪	శు౬బు-శని౩శు౫౬-౨౯	బ౧౩సో-పూర్వాభా౩శు \[౨౪-౧౪
శు౧ శు ఉభా ౪ బు \[౫౦-౧౯	శు౯శ-రే౪బు౫౦-౪౨	బ౧౨మం-భ౨బు౩౯-౧	శు౯శ-శత౧శు౪౯-౩౧	శనిరాహుకేతుచారాః నస్తః
	శు౧౨మం-అశ్విని మేషేబు \[౧౧-౨౦	గురుచారః	శు౧౨మం-శత౨శు౩౫-౪౬	
		బ౧౪గు-పున ౪ బు౫౨- \[౧౧	బ౨శు-శత౨శు౨౬-౧౧	
			బ౪సో-శత౩శు౧౪-౩౪	

శ్రీ ప్రజోత్పత్తినంవత్సర వైశాఖమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

1981 ఏప్రియల్ నెల

18	౬	౧౩	శ॥శు-ప్రత౧-౧౦ అశ్వ౪౩.౧౫ వి౨౧-౫౩ కౌం౨౯-౨౭ రా౧-౨౦ త్రిద్యుస్పృక్ యోగకాలః వైశాఖస్నానప్రారంభః, ర(త్రా)౦భుం-౩౩ న-౨౯
19	౭	౧౪	ఆ॥ప్ర౨-౬భర౪-౧౯ ప్రీతి౨౦-౩౬ బ౨-౬ దిగ-౫౧ చంద్రోదయః దక్షిణశృంగోన్నతిః భుం-౪౧ః౩౦
20	౮	౧౫	సో॥ద్వి౪-౭౬ కృ౫౧-౬ ఆయు౯-౨౪ కౌ౪-౧౬ దిగ-౪౩ అహః౩౦-౧౦ అశ్వ౩ రవిః౨౯-౧౨ పరశురామజయంతిః, అక్షతృతీయా, కరకప్రదానం, ఉదకుంభదానం, సౌభాగ్యగౌరీవ్రతం భుం-౪౯ చ౧౭ పెహజాన్నల
21	౯	౧౬	౦॥తృ౫-౪౯౫౧-౪౧ సౌ౪-౧౬౮౫-౪౩౧-౯ త్యా౪-౬ త్రేతాయుగాదిః భుం-౫౪చ౨
22	౧౦	౧౭	బు॥చ౪-౪౭ మృ౫౨-౧ శో౧౪-౪ భ౪-౪౧ ద౫-౪౫ అహః౩౧-౧౪ నృష భాయనగతోరవిః ౨౩-౨౦ శంకరజయంతిః భుం-౩౧౩
23	౧౧	౧౮	గు॥పం౩-౪ ఆర్ద్ర౫౧-౧౩ అతి౧౦-౬ బా౩-౪ ద౧౨-౪౪ అహః౩౧-౧౬ అశ్వ౪ రవిః౫౪-౩౯ భుం-౧౨౮౪
24	౧౨	౧౯	శు॥ష౦-౧౩ వ్యం౫౬-౨౩ పున౪౯-౧౯ శూ౪-౫౬ గృ౫౪-౨౩ తై౦-౧౩ ద౨౦-౧౬ అవమ, శివభుం-౨౦ న౫
25	౧౩	౨౦	శ॥అ౫౧-౫౯ పుష్య౪౬-౩౯ శూ౫౨-౪౬౯౨౪-౧౦దిగ-౨౮ భుం-౨౮౧౬
26	౧౪	౨౧	ఆ॥న౪౬-౩౬ ఆశ్లేష౩-౧౪ గ౪౫-౪౧ బా౧౯-౧౪ ద౧౬-౫౦ మక్రాం భుం-౩౬౧౪ వైష్ణవానాం శ్రీరామజయంతిః
27	౧౫	౨౨	సో॥ద౪౦-౪౯ మ౩౯-౨౮ వ్య౩౮-౧౫ తై౧౩-౪౨ ద౧౧-౨౨ రా౨౬-౪౧ అహః౩౧-౨౪ భ౪౧ రవిః౨౦-౩ భుం-౪౪
28	౧౬	౨౩	మం॥ఏ౩౪-౪౯ పుఫ౩౫-౨౨ హ్ర౩౦-౩౬ బ౪-౪౯ కౌ౭-౪౯ రా౨౦-౩౯ సర్వేషామేకాదశీ భుం-౫౨౯ [వర
29	౧౭	౨౪	బు॥ద్వా౨౮-౪౧ ఉఫ౩౦-౧౦ వ్యా౨౨-౫౩ బా౨౮-౪౧ రా౧౯-౧౬ ద్వాదశీతిథిః పరశురామద్వాదశీ ప్రదోషః భుం-౫౯ న౧౧
30	౧౮	౨౫	గు॥త్ర౨౩-౧౧ హ౨౭-౧౦ హ౧౪-౫౪ తై ౨౩-౧౧ రా౧౪-౨౫ త్యా౩-౪౫ అహః౩౧-౩౦ భర౨ రవిః౪౦-౨౯ తిథిద్వయం నృసింహజయన్తిః, భు౨-౭౧౧

మే నెల

1	౧౯	౨౬	శు॥చ-శి౧౭-౨౧ చి౨౩-౨౯ వ౭-౪౪ వ౧౭-౨౧ రా౫-౧౧ త్యా౩-౪౭ పూర్ణిమాతిథిః అన్వాధానం భు౨-౧౫ న౧౨
2	౨౦	౨౭	శ॥ పూ౧౧-౫౮ స్వాతి౨౦-౨౧ సి౧-౧౦ వ౫౪-౩౧ బ౧౧-౫౮ రా౭-౨౯ మహావైశాఖీసద్యన్నఛత్రవ్యజన పాదుకోపహదానాని, యోగకాలః, వ్యాసపూర్ణిమ భు ౨-౨౩ న౧౩
3	౨౧	౨౮	ఆ॥కృ-ప్ర౭-౩౩ వి౧౭-౫౭ వరి౪౮-౪౦ కౌ౭-౩౭ ద౨౭-౪౨ భు౨-౩౧ న౧౪
4	౨౨	౨౯	సో॥ద్వి౪-౧ అనూ౧౬-౨౬ వ౩-౪౫ గ౪-౧౩౦-౧౯ అహః౩౧-౩౮ భర౩ రవిః౧౩-౩౫ పార్థివకల్పాదిః, కర్తరి ప్రారంభః భు ౨-౩౮ న౧౫
5	౨౩	౩౧	మం॥తృ౧-౨౫ వ్యం౫౮-౨౦ జ్యే౧౫-౫౯ శ౩౯-౪౮ భ౧-౨౫ త్యాజ్యాభావః అవమ క్రముదిగొండ శంకరారాధ్యస్వామినామారాధనం భు౨-౪౬ న౧౬
6	౨౪	౩౦	బు॥పం౫౯-౩౯ మూ౧౬-౪౧ సి౩౭-౩౫ కౌ౨౮-౫౯ ద౧౨-౩౮ రా౯-౪౪ శక్రాం భు౨-౫౪ న౧౭
7	౨౫	౧	గు॥ష౬౧-౦ పూషా౧౮-౩౮ సా౩౪-౪౨ క౨౯-౪౯ రా౭-౫౫ అహః౩౧-౪౪ భర౪ రవిః౪౧-౪౪ త్రిద్యుస్పృక్ దగ్ధయోగః భు౩-౨ న౧౮
8	౨౬	౨	శు॥ష౧-౫౭ షా౨౧-౪౮ శు౩౩-౪౦ వ౧-౫ బాం-౪౩ భు౩-౧౧ న౧౯
9	౨౭	౩	శ॥స౩-౩౧ శ్ర౨౬-౧౦ శు౩౩-౩౦ బ౩-౩౦ రా౫-౨౩ భు౩-౧౮ న౨౦
10	౨౮	౪	ఆ॥అ౭-౦ధని౩౧-౩౩ బ్ర౩౪-౧౩ కౌ౭-౧౦ రా౧౯-౨౯ శుక్ర. భు౩-౨౫ న౨౧
11	౨౯	౫	సో॥న౧౧-౨౫ శత౩౭-౩౮ ఐం౩౫-౨౮ గ౧౧-౨౫ రా౨౩-౨౮ త్యా౪-౨౬ అహః౩౧-౫౨ కృత్తికాగరవిః౮-౧౪ మృస్మార్తశీలాకరామ్మణిపర్జనీ హాని భు౩-౩౩ న౨౨
12	౩౦	౬	మం॥న౧౭-౧౫ పూభా౪౪-౧౦ వై౩౫-౨౮ భ౧౭-౧౫ త్యాజ్యాభావః ఏకాదశీతిథిః భు౩-౪౧ న౨౩ [న౨౪
13	౩౧	౭	బు॥ఏ౨౧-౨౯ ఉభా౫౦-౪౩ విష౪౭ బా౨౧-౨౯ ద౧౧-౪౭ త్యా౪-౨౬ శూన్యతిథిః సర్వేషామేకాదశీ భు౩-౪౮
14	౧	౮	గు॥ద్వా౨౬-౧౮ రే౫౬-౪౨ ప్రీతి౧-౭ తై౨౬-౧౮ ద౨౩-౪౮ అహః౩౧-౫౬ కృత్తికాద్వితీయే వృషభేరవిః ౩౬-౭ హరిపదపుణ్యకాలః మధ్యాహ్నప్రభృతి పుణ్యకాలః, ద్వాపరయుగాంతిః, రాత్రింభు౩-౫౭ న౨౫ ప్రదోషః
15	౨	౯	శు॥త్ర౩౦-౩౩ అశ్వ౬౦-౧ ఆయు౪౦-౪౯ వ౩౦-౩౩ రా౧౯-౧౨ త్యా౪-౨౦ భుం-౩న౨౬ మాసశివరాత్రిః
16	౩	౧౦	శ॥చ-శి౩౩-౪౮ అశ్వ-౨౬ సౌ౪౦-౫౦ భ౨-౧౦ ద౨౭-౪౮ అనధ్యయనత్రయం భుం-౧౧ న౨౭
17	౪	౧౧	ఆ॥ ● అ౩౫-౧౫ భ౬-౨౧ శో౩౯-౫౭ న౪-౫౨ రా౫-౫౧ అన్వాధానం పిండపితృయజ్ఞః భుం-౨౦ న౨౮

రాహు	౪-బు		గు
	బ౧౨వృషేరవిః		కు
	బ౧౩ మేషే		
	శుక్రః		
శ			కే

కుజచారః				
శు౭శ-ఆశ్లే౧శు౨౪-౯	శు ౧౧ మం భ౧ వక్రీబు [౫౨-౩౫	బ ౧౨ గు ప్రాగుదయంబు [౪౦-౩౦	శు౧౧మం ఉభా౩శు౩౪- [౧౯	బ౧౩శు-అశ్వ౧శు౧౧-౧౯
కృప్రతిఆ-ఆశ్లే౨శు౪౧-౪	బ౨సో-అశ్వ౪ వక్రీబు౫౮- [౧౦	గురుచారః	శు ౧౪ శు ఉభా ౪ శు [౨౦-౪౧	బ౩౦ఆ-అశ్వ౨శు౫౯-౨౬
బుధచారః [౫౩-౧౦		బు౭ఆ-పున౨శు౫-౪		శనిచారః
కృ౯ సో-ఆశ్లే ౩శు౨-౨ [౨౯	బ౭ఆ-అశ్వ౩ వక్రీబు ౩౩- [౪౯	శుక్రచారః [౨౩	బ౨సో-రేశు౬-౫	శు౪బు శనివక్రారంభః౩౪- [౯
శు౨సో బుధ వక్రారంభః [౨	బ౧౧బు-బు నవక్రత్యాగః ౩౨౦	శు౨ సో-పూభా౪శు౧౯-	బ౫బు-రే౨శు౫౩-౧౨	రాహుకేతుచారా
శు౬శు-పశ్చాదస్తంబు ౧౧-		శు౫౬-ఉభా౧శు౧-౨౧	బ౭శ-రే౩శు౩౯-౯	బ౬శు శేగ రా, హ౩కేతుః
		శు౭శ-ఉభా౨శు౪౭-౨౫	బ౧౦మం-రే౪శు౨౪-౪౫	[౨౦-౩౪

శ్రీ ప్రజోత్పత్తినంవత్సర జ్యేష్ఠమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

1981 మే

18	౫	౧౨	సో॥ శు ప్ర ౩౬-౪౬ కృ౯-౯ అతి ౩౭-౩ కిం ౭-౧౮౧౭-౩౪ త్యాజ్య ౪-౭ అహః ౩౨-౪ కృ ౩ రవిః ౪-౨౬ యోగకాలః భుం-౯౯౯
19	౬	౧౩	మం॥ ద్వి ౩౬-౩౫ రో ౧౧-౧౫ సు ౩౪-౫౬ శా ౬-౪౦ ది ౨౫-౨౪ సోపపదం, సాధ్వకలీ జయింత్యౌ, పముక్కంగ చంద్రో దయః భుం-౩౭౮౩౦
20	౭	౧౪	బు॥ తృ ౩౪-౩౮ మృ ౧౧-౫౨ ధృ ౩౧-౧౬ తై ౫-౩౬ రాం-౩౦౧ రంభాతృతీయా భుం-౪౬ ౧ మొహరం
21	౮	౧౫	గు॥ చ ౩౧-౪౭ ఆర్ద్ర ౧౧-౨౦ శూ ౨౬-౩౩ భ ౩౧-౪౭ రా ౮-౨౦ అహః ౩౨-౧౦ కృ రవిః ౩౩-౨ భుం-౫౪౮౨
22	౯	౧౬	శు॥ పం ౨౭-౫౮ పున ౯-౪౪ గం ౨౧-౫౨ బా ౨౭-౫౮ గి ౭౮-౫౫ పంచమీతిథిః శవ భుం-౩౮౩
23	౧౦	౧౭	శ॥ ష ౨౩-౯ పుష్య ౭-౧౬ వృ ౧౪-౩౫ తై ౨౩-౧౯ రా ౫-౨౦ తిథిద్వయం అహః ౩౨-౧౨ మిగ నాయనగతో రవిః ౯-౧౭ భుం-౧౨౮౪
24	౧౧	౧౮	ఆ॥ స ౧౮-౧౪ ఆశ్లేష ౫ ధ్రు ౭-౪౫ వ ౧౮-౧౦ ౩౨-౧౩ అహః ౩౨-౧౪ అష్టమీతిథిః భుం-౨౦ ౮౫
25	౧౨	౧౯	సో॥ అ ౧౨-౧౪ మం-౨౨ పూఫ ౫౫-౫౯ వ్యా ౦-౨౮ హా ౫౨-౨౮ బ ౧౨-౧౪ దిన ౯-౨ అహః ౩౨-౧౪ గో ౧ రవిః ౨-౩ భుం-౨౮౮౬
26	౧౩	౨౦	మం॥ ద ౬-౧౮ ఏప్యం ౫౩-౪౭ ఉ ఫ ౫౨-౨౪ వ ౫-౧౩ కౌ ౬-౧౧ ది ౧౩-౩ దశపాపహరదశమి అనసు రా ౪ భుం-౩౭౮౭
27	౧౪	౨౧	బు॥ ఏ ౫౪-౦ హ ౪౭-౫౯ సి ౩౬-౨౯ వ ౨౩-౧ది ౧౧-౩౬ స్మార్తానామేకాదశి నిర్జలైకాదశి, భుం-౪౬-౮
28	౧౫	౨౨	శు॥ ద్వా ౪౮-౧ చి ౪౪-౧౩ వ్య ౨౯-౧౫ బ ౨౧-౦ ౬-౪౧ రా ౨౫-౧౨ అహః ౩౨-౧౮ గో ౩ రవిః ౩౧-౫౨ కర్తరిత్యాగః వైష్ణవానామేకాదశి, రామలక్ష్మణ ద్వాదశి, భుం-౫౪౯ సూర్యజయంతిః
29	౧౬	౨౩	శు॥ త్ర ౪౨-౫౬ స్వా ౪౦-౫౫ వరి ౨౩-౧౩ కౌ ౧౫-౯ శేష ౧-౧౭ రా ౨౨-౧ త్యా ౩-౫౦ ప్రదోషః భు ౨-౩౮౧౦
30	౧౭	౨౪	శ॥ చ ౩౮-౨౬ విశా ౩౮-౨౦ ప ౧౬-౪౫ గ ౧౧-౪౧ రా ౧౫-౪ అనూయయత్రయం భు ౨-౧౨౧౨
31	౧౮	౨౫	ఆ॥ ● పూ ౩౪-౧౭ అనూ ౩౬-౩౫ శి ౧౦-౫ ౩ ధ ౬-౨౧౦ ౧౮-౪ అన్యకమనావాదః, వృవభ పూజ, వటసావిత్రీవ్రతం, అన్వాధానం భు ౨-౨౦౮౧౩

జూన్

1	౧౯	౨౬	సో॥ కృ ప్ర ౩౨-౫ జ్యే ౩౫-౫౧ సి ౫-౫౧ కౌ ౩౨-౫ త్యాజ్యాభావః అహః ౩౨-౨౧ గో ౩ రవిః ౧-౨౩ భు ౨-౯౮౧౪
2	౨౦	౨౭	మం॥ ద్వి ౩౦-౩౬ మూ ౩౬-౧౭ సా ౧-౪ ౨౫౭ ౩౯౫ ౩౦-౩౬ ౩ ౨-౧౫ శ్రాంభు ౨-౩౭౧౫
3	౨౧	౨౮	బు॥ తృ ౩౦-౨౪ పూషా ౩౭-౫౪ శు ౫౫-౫౪ భ ౩౦-౨౪ ది ౫-౧ రా ౨౬-౨౮ త్యాజ్య ౧౨ భు ౨-౪౬౮౧౬
4	౨౨	౨౯	గు॥ చ ౩౧-౨౮ ఉషా ౪౧-౪౭ బ్ర ౫౪-౪౪ బా ౩౧-౨౮ శేషః ౩-౪౦ ౧౯-౪ అహః ౩౨-౨౪ గోచిత రవిః ౩౧-౪౧ భు ౨-౫౫ ౮౧౭
5	౨౩	౩౦	శు॥ పం ౩౩-౩౯ శ్రవ ౪౪-౫౨౦ ౫౪ ౩౧ కౌ ౫-౭ రా ౨౩-౧౬ శుభే భు ౩-౩౮౧౭
6	౨౪	౩౧	శ॥ ష ౩౭-౨౭ ధని ౫౧-౧౨ వై ౫౭-౪౪ గ ౫-౩౩ త్యాజ్యాభావః భు ౩-౧౨౮౧౮
7	౨౫	౧	ఆ॥ స ౪౧-౧౫ శత ౫౬-౧౫ వి ౫౬-౨౨ భ ౯-౨౦ ది ౯-౪౯ భు ౩-౨౦ ౮౧౯
8	౨౬	౨	సో॥ అ ౪౬-౮ పూభా ౬౦-౧ ప్రీ ౫౭-౫౮ బా ౧౩-౫౯ ది ౧౩-౪ త్యాజ్య-౨౬ అహః ౩౨-౨౬ మృగశిరప్రథమచరణే పుంపుంసక్షేత్రే అర్ధ్రజలరాశౌ రవిః ౦-౪౭ భు ౩-౯ ౮-౨౦ [౩-౩౭ ౮౨౦
9	౨౭	౩	మం॥ ద ౫౧-౧౬ పూభా ౨-౩౫ ఆయు ౫౯-౪౫ తై ౧౮-౪౨ ది ౯-౧౩ భు
10	౨౮	౪	బు॥ ద ౫౬-౧ ఉభా ౯-౧౦ సౌ ౬-౯ వ ౨౩-౪ ౨౯-౪౭ కేశేభు ౩-౪౬ ౮౨౨
11	౨౯	౫	గు॥ ఏ ౬౦-౦ రే ౧౫-౧౯ సౌ ౧-౧౦ బ ౨౮-౪ త్యాజ్యాభావః అహః ౩౨-౨౮ మృగ ౨ రవిః ౩౧-౫ రాక్రాం త్రిద్యుస్పృక్ భు ౩-౫౫ ౮౨౩
12	౩౦	౬	శు॥ ఏం-౧౭ అశ్వ ౨౦-౪౭ శో ౨-౭ బాం-౧౭ దిన ౫౨-౧౪ సర్వేషామేకాదశిభు ౪-౩౮౨౪ [౮-౨౫
13	౩౧	౭	శ॥ ద్వా ౩-౩౧ భర ౨౫-౧౯ అతి ౨-౨౧ తై ౩-౩౧ ౨౪-౩౦ యమునానదీపుష్కరప్రవేశః, శనిప్రదోషః భు ౪-౧౨
14	౩౨	౮	ఆ॥ త్ర ౫-౩౮ కృ ౨౮-౪౧ సు ౧-౪౧ వణి-౩౮ శేషః ౧-౧౩ పునస్త్యాజ్యాభావః, మాసశివరాత్రిః అనధ్యయనచతుష్టయం భు ౪-౨౦ ౮౨౬
15	౧	౯	సో॥ చ ౬-౨౭ రో ౩౧-౪౯ ధృ ౧-౫౫౭ ౩౪౬-౨౮ ది ౧౦-౬ రా ౧౨-౩౦ అహః ౩౨-౩౦ మృగ ౩ మిథునే రవిః ౧-౩౮ షడశీతి పుణ్యకాలః సంక్రమణాత్పరతః షోడశఘటికాః అన్వాధానం, భు ౪-౯ ౮౨౭
16	౨	౧౦	మం॥ ● మా ౬-౩ మృగ ౩౧-౪ ౨గం ౫ ౩-౫౪ నా ౬-౩ రా ౨౦-౦ పిండపితృయజ్ఞః-యోగకాలః గ్రాంభు-౯౮౨౮

ర	బు శు	ర	గు
	బ ౧౪ మిథునే రవి బ ౧౭ కటకగురుః శు ౨౮ సింహే కుజః బ ౧౯ వృషేబుధః బ ౨౫ వృషేశుక్రః		శు
శ			కే

కుజచారః	శు ౫ శు-భర ౧ బు ౨౩-౨౧	బ ౧౦-బు-రో ౧ బు ౧౨-౩౪	శుక్రచారః	బ ౮ సో-కృ ౨ శు ౫౯-౨౭
శు ౧ సో-ఆశ్లేష ౫౭-౨౦	శు ౮ సో-భర ౨ బు ౧౧-౩౨	బ ౧౧ శు-రో ౨ బు ౯-౪	శు ౩ బు-అశ్వ ౩ శు ౪౨-౧౨	బ ౧౬ శు-కృ ౩ శు ౪౩-౫౪
శు ౮ సో-మఖ ౧ శు ౪౫-౩౦	శు ౧౨ శు-భర ౩ బు ౨౨-౧౦	బ ౧౨ శ-ప్రాగ్ సంబు ౪౩-౫	శు ౬ శ-అశ్వ ౪ శు ౨౭-౯	బ ౧౩ ఆ-కృ ౪ శు ౯-౩౧
బ ౧ సో-మఖ ౨ శు ౨౮-౪౧	శు ౧౪ శ-భర ౪ బు ౮-౫౦	బ ౧౩ ఆ-రో ౩ బు ౫-౫౨	శు ౯ మం-భర ౧ శు ౧౨-౪౬	శనిచారః
బ ౭ ఆ-మఖ ౩ శు ౪౨-౯	బ ౨ మం-కృ ౧ బు ౫-౩౪	బ ౧౪ సో-రో ౪ బు ౫౬-౪౦	శు ౧౨ గు-భర ౨ శు ౫౫-౧౨	బ ౩౧ మం-పూషా వక్రీ
బ ౧౨ శ-మఖ ౪ శు ౫౬-౧౬	బ ౪ గు-కృ ౨ బు ౯-౨౦	గురుచారః	శు ౧౫ ఆ-భర ౩ శు ౩-౧౬	[౧-౩
బుధచారః [౨౧	బ ౬ శ-కృ ౩ బు ౧-౬	శు ౧౨ గు-పున ౩ గు ౨౦-౪౫	బ ౩ బు-భర ౪ శు ౯-౨౨	రాహుకేతుచారా నస్తి
శు ౩ బు-అశ్వ ౪ బు-భర ౧ బు ౫౭	బ ౮ సో-కృ ౪ బు ౨౨-౪౭	బ ౧౨ శ-పున ౪ గు ౭-౨౩	బ ౬ శ-కృ ౧ శు ౧౩-౩౨	

శ్రీ ప్రజోత్పత్తిసంవత్సర అధికఆషాఢమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

17 [illegible] త్యాజ్యాభావః చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః ఘుం [illegible]

18 [illegible] అహః [illegible] మృగర రవిః [illegible] అనుమ [illegible]

19 [illegible]

20 [illegible]

21 [illegible]

22 [illegible] శ్రీ స్త్రీసగ్రే [illegible] జలరా [illegible] రవిః [illegible]

23 [illegible] అష్టమీతిథిః ఘుం [illegible]

1931 జూలై

24 [illegible] త్యాజ్యాయం అహః [illegible] కటకాయనకతోరవిః [illegible]

25 [illegible] త్యా [illegible] అహః [illegible] ఆర్ద్రా [illegible] రవిః [illegible] ఏకాదశీతిథిః [illegible]

26 [illegible] మేకాదశీ ఘుం [illegible]

27 [illegible] త్యా [illegible] ప్రదోషం

28 [illegible] త్రయం ఘుం [illegible]

29 [illegible] అహః [illegible] రవిః [illegible] అమా [illegible]

30 [illegible] యోగకాలః [illegible]

1 [illegible]

2 [illegible] త్యా [illegible] అహః [illegible] రవిః [illegible]

3 [illegible]

4 [illegible]

5 [illegible]

6 [illegible]

7 [illegible] అష్టమీతిథిః [illegible]

ఆగస్టు

8 [illegible]

9 [illegible] అహః [illegible] రవిః [illegible]

10 [illegible]

11 [illegible] త్యా [illegible]

12 [illegible] ప్రదోషః [illegible]

13 [illegible] అహః [illegible]

14 [illegible] అమావాస్యాయాః [illegible]

15 [illegible] త్యా [illegible] అమావాస్యానానం, పిండపితృయజ్ఞః ఘుం [illegible]

కుజచారః	[illegible]	[illegible]	శుక్రచారః	[illegible] ఆర్ద్రా [illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	కేతుచారంనాస్తి
[illegible]	[illegible]	గురుచారః	[illegible]	రాహుకేతుచారః
బుధచారః	[illegible]	[illegible]	[illegible]	[illegible] రాహుః
[illegible]	[illegible]	[illegible] పశ్చాద్ద స్తమి	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	

శ్రీ ప్రజోత్పత్తిసంవత్సర నిజఆషాఢమాసతిథివారనక్షత్ర యోగకరణాదులు

16	౧		౯ ఆ॥ శు-ప్రతి-౬౪ పుష్య ౭-౫౫ హర్ష-౧౯ బవ-౧౨ దీ-౨౧ త్యా ౩-౫౧ అహః ౩౨-౨౦ పునర్వసు కటక రవిః ౪౧-౨౧ సూర్యోదయాది రాత్రి ప్రభృతి దక్షిణాయనపుణ్యకాలః, చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః యోగకాలః
17	౨		౧౦ శు॥ ద్వి-౨౨-౯ ఆశ్లేష ౪-౫౯ వ౧-౪౭ సిం ౩-౨౭ కౌ ౨౨-౭ దిం ౧౮-౧౯ తిథిద్వయం భు ౧-౩ చంద్రద్విలవల్ [భు ౫-౪౯
18	౩		౧౧ శ॥ తృ ౧౬-౫౨ మఘ ౧౨౬ వ్య ౪౭-౫౯ ౧౬-౫౨ తి ౧౩-౧౨ త్యా ౩-౪౬ చతుర్థీతిథిః భు ౦-౧౪ చ౨
19	౪		౧౨ ఆ॥ చ ౧౧-౭ పూఫ ౩౭-౨౯ పరి ౩౯-౩౧ భ ౧౧-౭ వి ౧-౬౦ ౨౧-౫౬ భు ౦-౨౪ చ౩
20	౫		౧౩ సో॥ పం ౫-౨౬ ఉ ౦౫౩-౪౫ ఉఫ ౩౩-౧౮ శి ౩౧-౫౫ బా ౫-౨౭౦-౩౪ త్యా ౩-౪౩ అహః ౩౨-౧౮ పుష్యమి ౧ ప్రథమదరకాటే స్త్రీపుంసక్షేత్రే నిర్గలరాశౌ రవిః ౧౧-౫౭ స్పు-౧గపం-మ్ము, కుమారషష్ఠి, స్కంద భు ౧-౩౫-౪
21	౬		౧౪ మం॥ ష ౫౨-౪ హ ౨౯-౯ ౨౪-౧౫౭ ౨౩-౧౪౦ ౧౫-౩౭ త్రాం, రావేభు ౦-౭౬ చ౫
22	౭		౧౫ బు॥ అ ౪౬-౪౯ చి ౨౫-౧౨ సి ౧౬-౪౯ భ ౧౯-౪౫౦-౬-౬ భు ౦-౫౬
23	౮		౧౬ గు॥ న ౪౦-౩౭ స్వా ౨౧-౪౦ సా ౯-౩౪ బా ౧౪-౩౦ ౨.౪౪ అహః ౩౨-౧౬ పుష్య ౨ రవిః ౪౧-౦౦ భు ౧-౭ [చ౭
24	౯		౧౭ శు॥ ద ౩౬-౫౦ వి ౧౮-౪౩ ౨-౫౫ ౫౩-౫౫ తై ౯-౧౪ ది ౨౮-౨౪ త్యా ౩-౫౧ చాక్షుషమన్వాదిః, అగస్త్యోదయః ౨-౪౭ శాకవ్రతారంభః భు ౦-౧౮ చ౮
25	౧౦		౧౮ శ॥ ఏ ౩౩-౧౪ అనూ ౧౬-౩౩ బ్ర ౫౧-౧౨ ౫-౧ ద ౩౦-౧౯ త్యా ౩-౫౫ అహః ౩౨-౧౪ కటకసంక్రాంతి రవిః ౩౭-౨౪ సర్వేషామేకాదశీ, శయనైకాదశీ, గోపద్మవ్రతారంభః భు ౧-౨౮ చ౯ [వ్రతారంభః-ప్రదోషః భు ౧-౩౯ న ౧-
26	౧౧		౧౯ ఆ॥ ద్వా ౩౦-౧౧ జ్యే ౧౫-౨౦ ఐం ౪౬-౫౧ బా ౩౦-౧౧ త్యాజ్యాభావః దగ్ధయోగః, వాసుదేవద్వాదశీ, చాతుర్మాస్య
27	౧౨		౨౦ సో॥ త్ర ౨౮-౫౮ మూ ౧౫-౧౩ వై ౪౨-౪౬ తై ౨౮-౫౮ గ ౧౧-౧౩ ౭-౨౯ అహః ౩౨-౧౨ పుష్య ౩ రవిః ౫-౪౪ అనస్యూయావ్రతం భు ౧-౪౯ చ౧౦ [స్త్రీణాం చంద్రదర్శనం
28	౧౩		౨౧ మం॥ చ ౨౭-౫౯ పూషా ౧౬-౧౨ వి ౧-౩ ౨౨-౫౯ ౪-౪౫ త్యా ౪-౯ శ్రీకాంత శివపవిత్రార్పణం భు ౨-౦ చ౧౧
29	౧౪		౨౨ బు॥ ౦ పూ ౨౪-౪౬ ప్రీ ౩౧-౩౮ బ ౨౫-౪౭ వి ౨౯-౬ త్యా ౪-౧౪ వ్యాసపూర్ణిమ, శివశయనం పవిత్రార్పణం కోకిలావ్రతం అన్వాధానం యతీనాం వ్రతకాలః భు ౨-౧౧ చ౧౩ [భు ౨-౨౧ చ౧౪
30	౧౫		౨౩ గు॥ కృ ప్ర ౩౧-౫౧ ౨-౩ ఆయు ౩౭-౫౭ కౌ ౩౧-౫౧ ౪౪ త్యా ౪-౧౯ పుష్య ౪ రవిః ౩౪-౯ యోగకాలః
31	౧౬		౨౪ శు॥ ద్వి ౩౩-౧౬ ౪౩ తౌ ౩౮-౪౪ తై ౧-౫౫ ౪-౨ త్యా ౪-౨ అహః ౩౨-౪ పుష్య ౪ రవిః ౪౧-౪౦ చాతుర్మాస్యవ్రతారంభః భు ౨-౩౨ చ౧౫
1	౧౭		౨౫ శ॥ తృ ౩౮-౨ శ్ర ౩౨ ౯-౩౩ ౫-౭౦ ౧౭-౫౭ త్యా ౪-౨౫ భు ౨-౪౩ చ౧౬
2	౧౮		౨౬ ఆ॥ ౪౨-౫౪ పూభా ౩-౩౪ బ ౧-౫ బా ౧-౩౧ త్యాభావః భు ౨-౫౩ చ౧౭
3	౧౯		౨౭ సో॥ ౪౮-౧౯ ఉ భా ౪౫-౧౧ ౪౨-౪౧ ౧౫-౨౭ త్యా ౪-౨౬ అహః ౩౨-౦ ఆశ్లేష ప్రథమదరకాటే స్త్రీపుంసక్షేత్రే నిర్గలరాశౌ రవిః ౧౧-౪౫ రాక్రాం శనీ భు ౩-౪ చ౧౮ [చ౧౯ శుక్రమౌఢ్యారంభః
4	౨౦		౨౮ మం॥ ష ౫౨-౫౪ రే ౫౧-౩౩ ౪౪-౬౧ ౧-౨౬౧౮ త్యా ౪-౨౫ భు ౩-౧౫
5	౨౧		౨౯ బు॥ స ౫౭-౧౮ అశ్వ ౫౭-౩౧ ౪౫ ౫౪-౫౫ ౧౪-౪౪ త్యా ౪-౨౪ భు ౩-౨౫ చ౨౦ [అన్వాధానం త్రయోదశీ భు ౩-౩౬ చ౨౧
6	౨౨	౩౦	గు॥ అ ౬౦-౦ భ ౬౦-౦ ౧౪౫-౩౪ వా ౭-౩౬ ౩-౨౬ త్యా ౪-౧౯ అహః ౩౧-౫౭ ఆశ్లేష రవిః ౪౧-౨౬ దుర్గాష్టమీ
7	౨౩	౩౧	శు॥ అ ౧-౨౬ భ ౨-౧౯ ౪౫-౩౫ కౌ ౧-౩౬ ౨-౨౮ త్యా ౪-౧౫ భు ౩-౪౭ చ౨౨
8	౨౪		౧ శ॥ న ౫౩ కృ ౧౯ ధ్రువ ౪౪-౧౪౫ ౨-౫౩ తై ౧౬-౧౪ త్యా ౪-౧౦ భు ౩-౫౭ చ౨౩
9	౨౫		౨ ఆ॥ ద ౩-౫౬ రో ౨-౪౬ వ్య ౪౦-౫౫ ౩-౫౬ ౨౩ త్యా ౪-౬ భు ౪-౭ ౨౪
10	౨౬		౩ సో॥ ఏ ౨-౪౩ మృ ౧౧-౧ హ ౩౮-౩౫ బా ౩-౪౩ ౧౩-౨౨ త్యా ౪-౧ అహః ౩౧-౪౪ ఆశ్లేష ౩ రవిః ౧౦-౩౭ కామికైకాదశీ సర్వేషామేకాదశీ భు ౪-౧౮ చ౨౫ [చ౨౬
11	౨౭		౪ మం॥ ద్వా ౨-౧౩ ఆర్ద్ర ౧౦-౩౧ వజ్ర ౪౫ తై ౨-౧౩ ౧౯-౨౧ త్యా ౩-౫౬ శనిప్రదోషః భు ౪-౨౯
12	౨౮		౫ బు॥ ౫౬-౧౧ పున ౧౩-౩౩ సి ౨౮-౫౪ ౫౬-౨౫ ౨౮-౫౩ త్యా ౩-౫౨ మాసశివరాత్రిః భు ౪-౪౧ చ౨౭
13	౨౯		౬ గు॥ అమా ౫౧-౩౬ పుష్య ౭-౪౧ వ్య ౨౩-౧-౨౩-౫౩ ౨౬-౩౪ త్యా ౩-౪౯ అహః ౩౧-౪౧ ఆశ్లేష రవిః ౪౦-౧౦ అన్వాధానం-పిండపితృయజ్ఞః-త్రిగ్రహాణాం భు ౪-౫౦ చ౨౮

1931

చం			కు
	కుంజ సింహే		ర బు
	బుధః		గు
	కుం కటకే		
	శుక్రః		
శ			కేతు

కుజచారః			శుక్రచారః	
ఆ ౩ శతభిష ౨ ఉ ౫౧-౧౪	కు ౨ కు పశ్చాదుదయం బు [౨౭-౧౮	బ ౫ సో పూఫ ౧ బు ౫-౩౮	కు ౨ శ ఆర్ద్ర ౪ కు ౫-౬	బ ౭ బుపుష్య ౨ కు ౨౯-౯
కు ౧౦ శు శ ఫ ౨ కు ౨-౩౯	కు ౩ శ ఆశ్లే ౨ బు ౨౯-౨౧	బ ౭ బుపూఫ ౨ బు ౪౮-౪౦	బ ౫ సో పునర్వసు ౬-౫౪	బ ౧౧ శుపుష్య ౪ కు ౧౨-౬
కు ౧౫ బు ఉఫర కు [౫౧-౨౫	కు ౫ సో ఆశ్లే ౩ బు ౨౫-౧౮	బ ౧౧ సో పూఫ ౩ గు ౪-౪౮	గురుచారః	బ ౧౧ సో ఆశ్లే ౧ కు ౫౫-౪
బ ౬ సుం హా ౧ కు ౧౦-౮	కు ౮ బు ఆశ్లే ౪ బు ౨౩-౫౬	కు ౧౪ మంపుష్య ౩ గు ౧౪-౬	కు ౮ బుపున ౨ కు ౫౧-౪౧	బ ౩౦ గు ఆశ్లే ౨ కు [౩౯-౧౦
బ ౧౦ ఆహా ౨ కు ౩౫-౪౧	కు ౧౧ కు మఖ ౧ బు ౩౭-౫౯	బ ౧౧ సో ప్రాగుదయం గు [౧౧-౧౨	కు ౧౧ శపున ౩ కు ౩౪-౧౪	శనిచారః
బుధచారః	కు ౧౨ ఆ మఖ ౨ బు ౩౭-౫	బ ౧౨ మంపుష్య ౪ గు ౫౧- [౩౫	కు ౧౪ మంపున ౪ కు ౧౮-౩౯	కు ౧౩ సో పూషా ౩ వక్రీశ [౪౭-౪
కు ౧౫ శు ఆశ్లే ౧ బు ౩౩-౩౯	కు ౧౪ మం మఖ ౩ బు ౫౨-౫౫		బ ౨ శు పుష్య ౧ కు ౨-౧౦	రాహుకేతుచారానస్తి
	బ ౨ శు మఖ ౪ బు ౨౨-౫౩		బ ౪ ఆపుష్య ౨ కు ౫౫-౩౯	
			బ ౬ మం ప్రాగస్తం కు ౩-౩౧	

శ్రీ ప్రజోత్పత్తిసంవత్సర శ్రావణమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

1931 ఆగష్టు

14 [illegible] కాలః [illegible]

15 [illegible] సంక్రోవయః తరకృంగోన్నతి

16 [illegible] చగ రబ్బిలసాని [illegible]

17 [illegible] ప్రథమపరణే శ్రీశ్రీ నక్షత్రే నిర్గలం సింహారవిః [illegible] హరిశయపుణ్యకాలః సంక్రమణాత్పరతః షోడశఘటికాః సామగానాం [illegible] కర్మ [illegible] [గౌరీవ్రతారంభః [illegible]

18 [illegible] తిథిద్వయం, మంగళ

19 [illegible] సప్తమీతిథిః [illegible]

20 [illegible]

21 [illegible] దగ్ధయోగః, వరలక్ష్మీవ్రతం

22 [illegible] త్యాజ్యాభావః దధివ్రతారంభః [illegible]

23 [illegible] స్మార్తానామేకాదశీ [illegible] [వైష్ణవానామేకాదశీ-విష్ణోః-పవిత్రారోపణం [illegible]

24 [illegible]

25 [illegible] ప్రదోషః [ఋగ్వేదినాం ఉపాకర్మ [illegible]

26 [illegible] ఉపాకర్మ [illegible] పవిత్రార్పణం అనధ్యయన

27 [illegible] అపస్తంబ [illegible] శ్రీ [illegible]

28 [illegible] యోగకాలః [illegible]

29 [illegible]

30 [illegible] పూర్వఫల్గునీ ప్రథమ [illegible] శ్రీ [illegible]

31 [illegible]

సెప్టెంబరు

1 [illegible] త్యాజ్యాభావః [illegible]

2 [illegible] పంచమీతిథిః [illegible]

3 [illegible]

4 [illegible] త్యాజ్యాభావః [illegible] శ్రీకృష్ణజయంతి [illegible]

5 [illegible] శ్రీకృష్ణజయంతి [illegible]

6 [illegible]

7 [illegible]

8 [illegible] పర్వ [illegible] ఏకాదశీ [illegible]

9 [illegible] ద్వాదశీతిథిః ప్రదోషః [illegible]

10 [illegible] తిథిద్వయం, మాసశివరాత్రిః, అనధ్యయనద్వయం [illegible] [స్నానం [illegible]

11 [illegible] అమాతిథిః అన్వాహార్యకమన్వాదిః, అన్వా

12 [illegible] యోగకాలః [illegible] పిత్రు [illegible]

కుజచారః	బుధచారః	[illegible]	శుక్రచారః	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
		గురుచారః		శనిచారంనాస్తి
		[illegible]	[illegible]	రాహుకేతుచారః
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]

శ్రీ ప్రజోత్పత్తి సంవత్సర భాద్రపదమాస తిథివారనక్షత్రయోగకరణాదులు

1931 సెప్టెంబరు

13 [illegible] ఆది [illegible] ప్రథమ [illegible]
చరణే శ్రీ శ్రీ [illegible] అగజలంకారరవిః [illegible] ఉత్తరాభాద్రపద [illegible]

14 [illegible] సోమ [illegible] త్యా [illegible] వామనజన్మ, బలరామజయంతిః, హరితాళిక
స్వర్ణగౌరీవ్రతం షోడశోమావ్రతం [illegible] జమాదిలవల్

15 [illegible] మంగళ [illegible] విఘ్నేశ్వర చతుర్థి [illegible]

16 [illegible] బుధ [illegible] ఋషిపంచమీ [illegible] కుక్కుటీ [illegible]

17 [illegible] గురు [illegible] త్యా [illegible] అహః [illegible] కన్యా సంక్రాంతి రవిః [illegible]
మహాలిష్ఠపుణ్యకాలః సంక్రమణాత్పరత షోడశఘటికాః [illegible]

18 [illegible] శుక్ర [illegible] అముక్తాభరణసప్తమి [illegible] [దశ

19 [illegible] శని [illegible] దుర్గాష్టమి [illegible] ప్రారంభం [illegible]

20 [illegible] ఆది [illegible] నందనవమి [illegible]

21 [illegible] సోమ [illegible] [illegible] [గారఖ

22 [illegible] మంగళ [illegible] పరివర్తన [illegible]

23 [illegible] బుధ [illegible] వామనజయంతి

24 [illegible] గురు [illegible] ప్రదోషః [illegible]

25 [illegible] శుక్ర [illegible] అనంత
పద్మనాభవ్రతం అనన్తవ్రయం [illegible] [illegible]

26 [illegible] శని [illegible] పూర్ణిమ [illegible] అన్వాధానం చంద్రగ్రహణం

27 [illegible] ఆది [illegible] ప్రతిపత్ [illegible] హస్త ప్రథమచరణే
శ్రీ [illegible] జలరాశౌ రవిః [illegible] మహాలయపక్షారంభః, [illegible]

28 [illegible] సోమ [illegible]

29 [illegible] మంగళ [illegible]
[illegible] బృహస్పతివ్రతం [illegible]

30 [illegible] బుధ [illegible] పునర్వసు [illegible]
[illegible] రవిః [illegible] [illegible] భరణీమహాలయః
[illegible] [సర

1931 అక్టోబరు

1 [illegible] గురు [illegible]

2 [illegible] శుక్ర [illegible]

3 [illegible] శని [illegible] మహాలయః [
[illegible] [illegible] మధ్యాష్టమి, రుద్రాష్టమి [illegible]

4 [illegible] ఆది [illegible] సూర్య [illegible]

5 [illegible] సోమ [illegible] అవిధవానవమి, దుర్గాతాపనం [illegible]

6 [illegible] మంగళ [illegible] అనమ [illegible]

7 [illegible] బుధ [illegible] అహః [illegible]
[illegible]

8 [illegible] గురు [illegible] యతీనాంమహాలయః [illegible]
[illegible] [ప్రదోషః

9 [illegible] శుక్ర [illegible] కలియుగాదిః [illegible]

10 [illegible] శని [illegible] శ్రీ శ్రీ [illegible]
నిర్జలరాశౌరవిః [illegible] శస్త్రహతానాం మహాలయః, మాసశివరాత్రిః [illegible]

11 [illegible] ఆది [illegible] మహాలయఅమావాస్య, అన్వాధానం పిండపి
తృయజ్ఞః [illegible]

కుజచారః	బుధచారః	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	శనిచారః
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible] శనివక్రత్యాగః
[illegible]	[illegible]	[illegible]	[illegible]	[illegible]
[illegible]	[illegible]	[illegible]	[illegible]	రాహుకేతుచారాస్తః

శ్రీ ప్రజోత్పత్తిసంవత్సర ఆశ్వయుజమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

12 ౨౬ ౬ సో॥ ప్ర౨౬-౩౭ చి౨౫-౨ వై౧౯-౫౮ బ౨౬-౩౭ రా౭-౫౦ త్యా౩-౪౪ ప్రతిపత్తిథిః, యోగకాలః, దౌహిత్రకర్తృకమహాలయః, దేవీనవరాత్రారంభః, కలశస్థాపనం చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః, రక్తాంఘు౪-౧౭చ౨౯

13 ౨౭ ౭ మం॥ ద్వి౨-౧౭ స్వా౨౧-౧౫ వి౧-౨౬ కౌ౨౦-౧౭ రా౫-౭ తిథిద్వయం ప్రీతిద్వితీయా ఘు౪-౨౭చ౧ గజమాదీపాని

14 ౨౮ ౮ బు॥ తృ౧౫-౭ వి౧౭-౧ ప్రీ౪-౧౯ ఆయు౫౩-౭ గ౧౫-౭ ది౨౭-౪౩ త్యా౩-౪౯ అహః౨౯-౨౨ చిత్రా౨ రవిః౧౩-౧౪ స్తనవృద్ధిగౌరీవ్రతం చతుర్థీతిథిః ఘు౪-౩౭చ౨

15 ౨౯ ౯ గు॥ చ౧౦-౪౬ అనూ౧౫-౧౭ సౌ౫౧-౧౬ భ౧౦-౪౬ ది౨౭-౪౯ త్యా౩-౫౨ ఉపాంగలలితావ్రతం ఘు౪-౪౭చ౩

16 ౩౦ ౧౦ శు॥ పం౬-౪౭ జ్యే౧౩-౧౩ శో౪౬-౫౮ బా౬-౪౭ త్యాజ్యాభావః సరస్వతీపూజా శ్చాతుదయంశుక్రః౩ ౩ శుక్రమౌఢ్యనివృత్తిః ఘు౪-౫౭చ౪ [పుణ్యకాలః మధ్యాహ్నప్రభృతిపుణ్యకాలఃఘు౫-౭చ౫

17 ౧ ౧౧ శ॥ షష్ఠ౪-౭ మూ౧౨-౧౯ అతి౪౧-౩౭ తై౪-౯ ది౭-౨౩ రా౭-౧౨ అహః౨౯-౧౬ చిత్రా౩ తులాయాంరవిః౩౪-౫౪ విషు

18 ౨ ౧౨ ఆ॥ స౨-౨౫ పూషా౧౨-౩౧ సు౩౭-౭ బ౨-౨౫ రా౩-౪౪ ఘు౦-౪ చ౬ [వమిఘు౦-౧౪ చ౭

19 ౩ ౧౩ సో॥ అ౨-౫౯ ఉషా౧౩-౫౬ ధృ౩౫-౩౩ బ౨-౫౯ ది౨౭-౨౪ స్వారోచిషమన్వాదిః, దుర్గాష్టమి, కాళికాష్టమి, మహర్న

20 ౪ ౧౪ మం॥ న౨-౫౭ శ్రవణం౧౬-౩౬ శూ౩౪-౬ కౌ౨-౫౭ ది౨౭-౧౪ త్యా౪-౧౫ అహః౨౯-౭ చిత్రా౪ రవిః౫౫-౩౬ కలశోద్వాసనం, శమీపూజ, విజయదశమి, అపరాజితాపూజ, రాజ్ఞాంపట్టాభిషేకః ఘు౧-౨౫చ ఉద్వాదశవ్రతారంభః

1981 అక్టోబరు

21 ౫ ౧౫ బు॥ ద౪-౫౫ ధని౨౦-౨౪ గం౩౩-౨౬ గ౪-౫౫ రా౧౦-౫౦ త్యా౪-౨౦ సోపపదం ఘు౦-౩౬చ౯

22 ౬ ౧౬ గు॥ ఏ౭-౩౨ శత౨౫-౨౪ వృ౩౩-౪౬ బ౭-౩౨ రా౧౩-౫౭ త్యా౪-౨౩ సర్వేషామేకాదశీ, ఏకాదశీగురువారవ్రతం గోద్వాదశీ ఘు౦-౪౬చ౧౦ [నాభద్వాదశీ రవఘు౦-౫౭చ౧౧

23 ౭ ౧౭ శు॥ ద్వా౧౨-౫౨ పూభా౩౧-౧౪ ధ్రు౩౪-౩౯ తై౧౨-౫౨ రా౨౭-౪౪ త్యా౪-౨౫ త్రయోదశీతిథిః, ప్రదోషః, పద్మ

24 ౮ ౧౮ శ॥ త్ర౧౭-౫౧ ఉభా౩౭-౩౭ వ్యా౩౫-౫౭ తై౧౭-౫౧ శేషః౨-౧౩ అహః౨౭-౫౭ స్వాతీప్రథమచరణే స్త్రీపుంనక్షత్రే పూర్ణజలరాశౌరవిః౧౫-౫౬ శూన్యతిథిః ఘు౧-౭చ౧౨ [చంద్రదర్శనం

25 ౯ ౧౯ ఆ॥ చ౨౩-౭ రేవ౪౪-౧౧ హ౩౬-౪౦ వ౨౩-౭ ది౧౦-౫౪ చతుర్దశీతిథిః ఘు౧-౧౭చ౧౩ దానఫలవ్రతారంభః స్త్రీణాం

26 ౧౦ ౨౦ సో॥ పూ౨౭-౧౭ అశ్వ౫౦-౨౪ వ౩౭-౩౬ బ౨౭-౧౭ రా౧౦-౨౭ త్యా౪-౨౫ పూర్ణిమాతిథిః అహః౨౭-౫౬ వృశ్చికాయనగతోరవిః౭-౭ కౌముదీపూజా ఆగ్రయణం అన్వాధానం ఘు౧-౨౭చ౧౪ [కాలః కుబేరఘు౧-౩౯చ౧౫

27 ౧౧ ౨౧ మం॥ కృ౩౨-౫౪ భర౫౬-౭ సి౩౯-౩౯ బా౦-౩ ఉది౧౬-౪౨ త్యా౪-౨౩ అహః౨౭-౫౦ స్వాతీ౨ రవిః౩౫-౫౩ యోగ

28 ౧౨ ౨౨ బు॥ ద్వి౩౬-౩౯ కృ౬౦-౧౭ వ్య౩౯-౩౧ తై౪-౪౬ ది౨౭-౨౨ త్యా౪-౧౭ ఘు౧-౪౯చ౧౬

29 ౧౩ ౨౩ గు॥ తృ౩౯-౧౪ కృ౦-౩౭ హ౩౭-౪౧ వ౭-౫౬ రా౧౪-౪౧ చంద్రోదయోమావ్రతం ఘు౨-౧చ౧౭ [స్వాతీ ౩ రవిః౫౫-౨౪ ఘు౨-౧౦-౧౭

30 ౧౪ ౨౪ శు॥ చ౪౦-౩౫ రో౪-౭ శు౩౬-౫౬ బ౯-౫౩ ది౧౭-౩౯ త్యా౪-౯ అహః౨౭-౪౪

31 ౧౫ ౨౫ శ॥ పం౪౦-౩౭ మృ౬-౨౪ శి౩౪-౯ కౌ౧౦-౩౬ ది౨౭-౪౫ త్యా౪-౫ ఘు౨-౨౧౯

1 ౧౬ ౨౬ ఆ॥ ష౩౯-౨౪ ఆర్ద్ర౭-౨౫ సి౩౦-౨౩ గ౧౦-౧౭ ది౭-౪౨ త్యా౩-౫౯ శేషఘు౨-౩౧ చ౨౦ [చ౨౧

2 ౧౭ ౨౭ సో॥ స౩౬-౫౯ పున౭-౧౫ సా౨౫-౪౧ భ౭-౧౨ ది౨౬-౫౧ త్యా౩-౫౫ ఘు౨-౪౨

3 ౧౮ ౨౮ మం॥ అ౩౩-౪౭ పుష్య౬-౧౬ శు౨౧-౨ బా౫-౧౭ రా౭-౧౬ త్యా౩-౫౧ అహః౨౭-౩౬ స్వాతీ౪ రవిః౧౪-౩౬ ఘు౨-౫౨చ౨౨

4 ౧౯ ౨౯ బు॥ న౨౯-౧౩ ఆశ్రే౩-౪౯ శు౧౩-౪౭ తై౧-౩౦ రా౩-౪౬ త్యా౩-౪౭ ఘు౩-౩చ౨౩

5 ౨౦ ౩౦ గు॥ ద౨౪-౧౩ మ౧-౪౬ పూఫ౫౬-౩౬ బ్ర౭-౦ వం౫౨-౫౧ భ౨౪-౧౩ ది౧౯-౩౭ త్యా౩-౪౬ దశమీతిథిః ఘు౩-౧౪చ౨౪

నవంబరు

6 ౨౧ ౧ శు॥ ఏ౧౭-౪౩ ఉఫ౫౩-౨౩ వై౫౨-౫౭ బా౧౭-౪౩ ది౧౪-౧౦ అహః౨౭-౩౦ విశాఖా ప్రథమ చరణే స్త్రీనపుంసక నక్షత్రే అగ జలరాశౌరవిః౩౩-౨౭ తిథిద్వయం సర్వేషామేకాదశీ ఘు౩-౨౪చ౨౫ [౨౬

7 ౨౨ ౨ శ॥ ద్వా౧౨-౫౦ హ౪౯-౯ వి౩-౫౯ తై౧౨-౫౦ ది౧౨-౫౪ త్రయోదశీతిథిః శనిప్రదోషః క్షీరాంరావఘు౩-౩౫చ

8 ౨౩ ౩ ఆ॥ త్ర౬-౪౯ చిత్ర౪౫ ప్రీ౩౬-౧౭ వ౬-౪౯ ది౭-౪౪ త్యా౩-౪౩ రా౨౯-౩౩ త్యా౩-౪౪ మాసశివరాత్రిః, అనధ్యయనత్రయం నరకచతుర్దశీస్నానం చంద్రోదయకాలేకర్తవ్యం, స్వాత్యభ్యంగస్నానం చయమతర్పణం ఘు౩-౪౫చ౨౭

9 ౨౪ ౪ సో॥ చతు౧-౧౯ విశ్వం౫౪-౧౯ స్వా౪౦-౫౭ ఆయు౨౭-౩౭ శ౧-౭ శేషః౧-౪౩ రా౨౫-౪౬ త్యా౩-౪౬ అహః౨౭-౨౬ విశాఖా౨ రవిః౫౨-౧౬ దీపావళిః కేదారవ్రతం ఘూర్జరాణాంసంవత్సరాదిః, ధనలక్ష్మీపూజా ఘు౩-౫౬చ౨౮

రా			
	శు౯-తులాయాంరవిః శు౭వృశ్చికేకుజః శు౭తులాబుధః బ౯వృశ్చికేబుధః ౧౭వృశ్చికేశుక్రః		గు
శ		శు	బు-కే ర

కుజచారః	శు౧సో హ౪బు౧౬-౪౫	బ౧మంస్వా౪బు౩౩-౧౫	బు౧౯-౧౪ గురుచారః	శు౧౪ఆవిశా౧శు౧౪-౨౦
శు౨మంవిశా౩శు౩౬-౩౫	శు౩బువి౧బు౧౭-౧౭	బ౩గువిశా౧బు౨౭-౫౬	శు౭ఆఆశ్రే౪గు౨౫-౫౬	బ౧మంవిశా౨శు౫౪-౧౯
శు౭ఆ-విశా౪శు౫౭-౧౪	శు౫శు చిత్రా౨బు౮-౭	బ౫శ విశా౨బు౧౩-౧౨	శుక్రచారః	బ౩శువిశా౩శు౩౪-౬
శు౧౨శుఅనూ౧శు౩౫-౪౧	శు౭ఆచిత్రా౩బు౯-౩౦	బ౭సోవిశా౩బు౧౪-౩౯	శు౩బుస్వా౧శు౩౩-౨౧	బ౭సోవిశా౪శు౧౪-౧౯
బ౨బుఅనూ౨శు౧౯-౩౧	శు౯సోచిత్రా౪బు౫౫-౨౪	బ౯బువిశా౪బు౧౯-౩౯	శు౫శుపశ్చాదుదయం శు౩-	బ౯బుఅనూ౧శు౫౩-౪౯
బ౭సోఅనూ౩శు౪౫-౪౪	శు౧౧బుస్వా౧బు౪౯-౫౬	బ౧౧శుఅనూ౧బు౧౭-౦	శు౬శస్వా౨శు౧౨-౫౨ [౩౩	బ౧౨శఅనూ౨శు౩౩-౫౦
బ౧౨శఅనూ౪శు౧౬-౪౨	శు౧౨శుస్వా౨బు౪౧-౧౧	బ౧౩ఆఅనూ౨బు౧౩-౨౯	శు౯మంస్వా౩శు౫౩-౫౫	శనిచారః బ౧౪సోపూఫా౨శ
బుధచారః	శు౧౪ ఆస్వా౩బు౩౯-౩౩	బ౧౪ సో పశ్చాదుదయం	శు౧౧గుస్వా౪శు౩౪-౪౬	౩౩-౪౭ [illegible]

శ్రీ ప్రజోత్పత్తి సంవత్సర కార్తికమాస తిథివారనక్షత్రయోగకరణాదులు

1931 నవంబరు

10	౨౫	౫	సం॥ శుక్ల పంచమి-౫౬౩౭-౨౯ సాం ౨౦-౧౫౬ ౨౨-౧౨౮ ౧౭-౩౭ గోక్రీడబలిపూజ, కార్తికస్నానారంభః, యోగశాలాః ఘ౪-౬౮౯ [శృంగోన్నతిః శుక్రాం ఘ౪-౧౭చ౩౧
11	౨౬	౬	ఇ॥ ద్వి౪౫-౩౭ అనూ ౩౪-౩౩ శో ౧౪-౧౭ శా ౧౭-౫౧౭ ౧౯-౪౩ త్యా ౩-౫౨ యమద్వితీయ చంద్రోదయః ఉ. శ్రగ
12	౨౭	౭	॥ తృ ౪౨-౧ జ్యే ౩౨-౨౬ అతి ౭-౧ తై ౧౩-౪౯ త్యాజ్యాభావః, త్రిలోచనగౌరీవ్రతం ఘ౪-౨౭ చ౯ రజబులాల
13	౨౮	౮	బు॥ ౩౯-౨౨ మూ ౩౧-౧౬ ... ౨౧౬ ౫౭-౩౭ ౨౧౦-౪౧ ౨౭-౨౭ ౨౭-౦ అహః౨౮-౧౮ విశా ౩ రవిః ౧౦-౪ నాగచతుర్థీ ఘ౪-౩౮ ౧౨
14	౨౯	౯	శు॥ పం ౩౭-౩౯ పూ ౧౦-౧౫ మా ౩-౨౧౨ ౧౫ రా ౨౩-౨౧ త్యా ౪-౪ ఘ౪-౪౮ చ౩
15	౩౦	౧౦	శు॥ ష ౩౭-౪౧ ఉ. షా ౩౨-౨౧౫౧-౩౫ ౭-౩౯ రా ౧౪ ౩౨ ఘ౪-౫౮ చ౪
16	౧	౧౧	సో॥ స ౩౮-౫౧ శ్ర ౩౪-౪౨ వ్యా ౪౯-౪౨౮-౧౫ రా ౧౭-౮ త్యా ప్ర ౪-౧౪ అహః ౨౮-౧౯ విశాఖచతుర్థే వృశ్చికే రవిః, ౨౭-౨౫ నారి పవపుణ్యకాలః, త్రేతాయుగాంతః, సంక్రమణాత్పూర్వ షోడశఘటికాః హరిపదపుణ్యకాలః, సావిత్ర్యాః ఘ౫-౯౧౫
17	౨	౧౨	మం॥ అ ౪౧-౧౧ ధని ౩౮-౧౯ హ్ర ౪౭-౫౯ ౯-౩౧ రా ౨౯-౩౫ త్యా ౪-౧౯ గోష్టాష్టమి ఘ౦-౬౬
18	౩	౧౩	బు॥ ౪౪-౩౧ శత ౪౨-౫౮ వ్యా ౪౭-౫౫ బా ౧౨-౦ శేషః ౨-౦ ఘనస్త్యాజ్యాభావః, కృతయుగాదిః ఘ౦-౧౭ ౮
19	౪	౧౪	గు॥ ౪౮-౫౯ పూ భా ౪౮-౪౧ హ ౪౮-౨౬ తై ౧౬-౪౫ ౧౦-౨౪ త్యా ౪-౨౩ అహః ౮-౬ అనూరాధా ప్రథమచరణ ఘ౧ పుంసకనక్షత్రే వృశ్చికరాశౌ రవిః ౪౫-౧ ఘ౧-౨౮చ౮ [౯
20	౫	౧౫	శు॥ ౫౪-౬ ఉ. భా ౫౪-౫౯ వ్య ౩౯-౩౬ ౭౧-౩ ౨౧౫-౧౫ త్యా ౪-౨ సర్వేషామేకాదశీ, ఉత్థానైకాదశీ ఘ౦-౩౯
21	౬	౧౬	శ॥ ద్వా ౫౯-౪౪ రే ౬౧ ౨౧౫౧-౧౭౨౬-౫౧ రా ౧-౧౬ త్యా ౪-౬ స్వాయంభువమన్వాదిః, తులసీపూజ ఘ౧-౫౦
22	౭	౧౭	ఆ॥ త్ర ౬౧-౧౩ ౧౯ అశ్వ ౫౨ ౩౫ ౫౯-౪౭ ౭౧-౨౯ ౪౪ త్యా ౪-౫ ప్రదోషః, త్రిస్పృక్ ఘ౧-౧౭ ౧ [చ౧౧
23	౮	౧౮	సో॥ చ ౪-౪౯ అశ్వి ౭-౫౬ ౫౩-౪ తై ౪-౪౯ శేషః ౧-౧౭ ౧౬-౧౭ త్యా ౪-౨౩ అహః ౨౮-౦ అనూరాధః ౪-౪౨ అన్నపూర్ణా ... ఘ౧-౧౭౧
24	౯	౧౯	మం॥ ౯-౫ ౧౫౩-౪ ఘ౫౩-౧౨౬ ౯౫ ౧౭-౧౭ త్యా ౪-౨౧ అహః ౭-౫౬ ధనురాయనగతో రవిః ౫-౧౬ మకరం రాశి ... తారంగం మహాకార్తికీ త్రిపురోత్సవం ఘ౧-౨౪చ౧౩ [పూజ
25	౧౦	౨౦	బు॥ ○ పూ ౩-౧౮ కృత్తి ౩౨ ... ౨ ౫౩౧ ౩ త్యాజ్యాభావః, అన్నదానం, వ్యాసపూర్ణిమ ఘ౧-౩౫ చ ...
26	౧౧	౨౧	గు॥ కృ పం ౫-౫౫ ... ౨౫ ... ౧౫-౫౫౭ ౧౫౫ త్యా ౪-౧ అహః ౨౭-౫౪ అనూ రవిః ౧౭-౧౩ ... చాతుర్మాస్యవ్రతమ్ యోగకాలః ఘ౧-౪ ౫౪
27	౧౨	౨౨	శు॥ ద్వి ౧౭-౨ మృగ ౪-౫౬ సా ౪౭-౫౭ గ ౭-౨౧ ౧౮-౩౨ త్యా ౪-౫౯ ఆగ్నేయతిధిః ఘ౧-౫౭ ౧౬
28	౧౩	౨౩	శ॥ ౧ ౭-౫౪ ... ౫౫ ౪౫-౨౫ ధ ౧౭-౫౭ ౨౯-౨౩ త్యా ౪-౧౦౫ ... శివ ఘ౨-౭చ౧౭
29	౧౪	౨౪	ఆ॥ ౫-౪౧ పు ౬-౨౫ శు ౪౬-౫౪ బా ౧౫-౪౧ శేషః ౦-౧౫ ౧౭-౯ త్యా ౩-౫౬ అహః ౨౭-౫౫ మూ ౪ రవిః ౩౬-౨౬ ఘ౨-౧౯ ౧౭
30	౧౫	౨౫	సో॥ పం ౧౩-౨౯ పుష్య ౧౫-౧౩ బ్ర ౩౫-౪ తై ౧౩-౨౯ ౨౭-౨౯ త్యా ౩-౫౨ శువేఘ౨-౩౧ ౧౯ [త్యా ౩-౪౯ ఘ౨-౪౨ ౧౦

డిసెంబరు

1	౧౬	౨౬	మం॥ ష ౧౦-౩ శ్లే ౩-౨౦ ౨౫-౩౧౧ ౧౩ శేషః ౦-౧౨౦ ౨౦-౧౧
2	౧౭	౨౭	బు॥ స ౫-౪౭ మఘ ౨౧-౩ ఇంద్ర ౨-౪౬ బవ ౫-౪౭ ౧౧-౩౭ అహః ౨౭-౪౭ జ్యే ౧ రవిః ౫౩-౧౫౧ పాంక్తిక మన్వాదిః ఘ౨-౫౩ చ౨౧ [ఘ౩-౪చ౨౨
3	౧౮	౨౮	గు॥ అ ౧-౪౯ ఉ. ఫ ౫౪ ౩౭ పూ ౧౯౨-౯౧౫ ౪౯ ౧౦-౪౯ రా ౫-౯ [౨౩
4	౧౯	౨౯	శు॥ దశ ౯-౩ ఉ. ఫ ౧౩-౭౨ హ ౭-౫౪౯ ౨-౪ ౫-౨౯ త్యా ౩-౪౩ ఘ౩-౧౫
5	౨౦	౧	శ॥ ఏ ౪౩-౩౧ హ ౫౧ ౯ ... ౫౨౧-౫౨౬-౩౧ ౧౭ ౧-౧ త్యా ౩-౪౩ సర్వేషామేకాదశీ ... కారా ఘ౩-౨౬ చ౨౪
6	౨౧	౨	ఆ॥ ద్వా ౩౬-౪౨౪ చి ౪౯ ... ౫౫-౧౩ ౬౭ ౧౮-౩ త్యా ౩-౪౪ అహః ౭-౪౯ జ్యే ౪ రవిః ౧౯-౧౬ ఘ౩-౩౬ చ౨౫
7	౨౨	౩	సో॥ త్ర ౩౨-౧ స్వా ౧-౧౫౬ ౧౪ అతి ౩౬-౪౮ గ ౪౪-౬౧౪-౫ త్యా ౩-౪౫ ప్రదోషః మాసశివరాత్రిశ్చ ఘ౩-౪౯
8	౨౩	౪	మం॥ చ ౨౮-౪ అనూ ౫౪-౨ సు ౨౯-౪౮ ౨౮-౪౬ ౩ కృష్ణాంగారకచతుర్దశీ ఘ౪-౧౭ ౨౮ [చ౨౬
9	౨౪	౫	బు॥ ● అమా ౨౨-౪ జ్యే ౫౧-౪౪ ధృ ౨౩-౬ నా ౨౨-౪౨౦౭-౨౯ అహః ౨౬-౪౪ జ్యే ౩ రవిః ౨౩-౨౫ అమా తిధిః, అన్వాధానం పిండపితృయజ్ఞః ఘ౪-౭చ౨౮

కార్తికమాసము ౩౦

రా			
	శు గ్రహః రవిః బుధ మిథునః శుక్ర బుధః రాహు మిథునః		గు
కే	శు బు శు	ర	శ

కుజచారః	౧౧౦ శు పూ ౨ కు ౩-౬౮	శు ౧౭ శ జ్యే ౪ బు ౫ ౨-౧	శు ౧౦ మం ఉ ౩ కు ౩ ౬-౧౫	బ౬ మం మూ ౩ కు ౩౧-౨౯
శు౨బు జ్యే ౧ కు ౧౬-౫౦	౧౧౪ మం మూ ౩ కు ౩౧-౨౫	శు ౧౪ మం మూ ౧ బు ౩ ౯-౦	శు ౩ గు అనూ ౪ కు ౫౩-౮	బ ౧౦ గు మూ ౪ కు ౧౧-౧౦
శు ౬ శ జ్యే ౨ కు ౫౪-౨౮	బుధచారః	బ౨ గు మూ ౨ బు ౫౬-౧౮	శు ౬ శ జ్యే ౧ కు ౩-౯	బ ౨ శ పూ షా ౧ కు ౧౯-౧౧
శు ౧౧ గు జ్యే ౩ కు ౨౬-౩౧	శు ౧ మం అనూ ౩ బు ౧౦-౫౪	బ౭ బు మూ ౩ బు ౧౯-౪౧	శు ౯ బు జ్యే ౨ కు ౬-౨౯	బ౩౦ బు పూ షా ౨ కు ౧౪-౬౬
శు ౧౩ సో పశ్చాదస్తంగ [౩౩-౨౩	శు ౩ గు అనూ ౪ బు ౨౯-౪౨	బ౧౪ మం బుధవక్రారంభః	శు ౧౨ శ జ్యే ౩ కు ౩౫-౫౬	శనిచారో నాస్తి
శు ౧౫ బు జ్యే ౪ కు ౨-౩	శు ౫ శ జ్యే ౧ బు ౩౮-౩౦	గురుచారః [౫-౪౦	శు ౧౩ సో జ్యే ౪ కు ౩౨-౧౭	రాహుకేతుచారః
బ౫సో మూల ౧ కు ౫౧-౪౫	శు ? సో జ్యే ౨ బు ౫౦-౮	శు ౮ మం మ గురుః ౨౪-౨౧	బ౧ గు మూ ౧ కు ౩౨-౪౯	శుక్ర ఉ. భా ౨ రాహు ఘర కేతుః } ౨౯
	శు ౧౦ గు జ్యే ౩ బు ౧౨-౦	శుక్రచారః	బ౩ శ మూ ౨ కు ౫౧-౨౬	

శ్రీ ప్రజోత్పత్తిసంవత్సర మార్గశిర మాసతిథివారనక్షత్రయోగకరణాదులు

10	౨౫		౬	శు॥శుప్రతి౯-౧౬ మూ౫౦-౨౨ శూ౧౭-౧౩ బా౯-౧౬ రా౧౮-౪౩ త్యా౩-౫౪ తిథిద్వయం ...కాలః, చంద్రోదయః ఉత్తరశృంగోన్నతిః భు౪-౨౨వ౯
11	౨౬		౭	శు॥ద్వి౧౬-౪౬ పూ౫౦-౪౫౧-౨౭ కౌ౧౬-౪౬ తై౧౪-౧౪ త్యా॥ తిథిః, శ్రీక్రాం భు౪-౩౩ ...
12	౨౭		౮	శు॥తృ౧౪-౨౧ ఉ.షా౫౦-౫౧ వృ౭-౫౮౧౪-౨౧ తై౧౦-౨౦ త్యా౪-౩ అహః౨౭-౪౨ కే౪౨ రవిః౪౨-౨౩ భు౪-౪౪వ౨
13	౨౮		౯	శు॥చ౧౫-౨౮-శ్రవ౮-౫౬ ధృ౩-౭౧ధ౧౫-౨౮ తై౧-౧౧ త్యా౪-౭ భు౪-౫౫-౩
14	౨౯		౧౦	సో॥పం౧౬-౩౭ ధని౫౬-౧౫ వ్యా౨-౧౯ బా౧౬-౩౭ తై౩-౨౯ త్యా౪-౧౩ భు౫-౭వ౪
15	౩౦		౧౧	మం॥ష౧౯-౪౪ శత౧౦-౦౬-౨-౧౧ తై౧౯-౪౮౫-౩౯ త్యా౪-౧౯ అహః౨౭-౪౦ మూ ...రవిః౫౭-౮ స్కంద షష్ఠి శీతస్నానదానానిభు౫-౧౮వ౫
16	౧		౧౨	బు॥స౨౨-౪౫ శత౧-౧౪౧-౪౮-౨౨-౧౫ ది౧౮-౨౮ త్యా౪-౨౦ సప్తమీ ... తిథిపుణ్యకాలః ఉదయ ప్రభృతి ప్రహరద్వయపర్యంతం, ధనుర్మాసారంభః భు౧-౧౬ మిత్రసప్తమి
17	౨		౧౩	గు॥అ౨౭-౧౫ పూ.భా౬-౩౧ సి౧-౬ బ౨౭-౭౭ రా౫-౨౨ త్యా౪-౨౫ భు౧-౧౦౭
18	౩		౧౪	శు॥న౩౨-౨౯ ఉ.భా౧౨-౪౧ య౨-౪౦ బా౨-౨౯ రా౧౮ ౨౧ ప్రశోయకల్పః భు౧-౨౩-౮
19	౪		౧౫	శ॥ద౩౮-౧౪౧౯-౧౧ ౩-౨౧ తై౫-౧౪ త్యాజ్యాభావః అహః౨౭-౩౬ ... భు౦-౩౪వ౯
20	౫		౧౬	ఆ॥ఏ౪౩-౧౬ అశ్వ౨౫-౪౦ పర-౩౯ ౧౦-౩౯ దిం౪-౨౩ త్యా౪-౨౬ రా౨౪-౨౨ సర్వేషామేకాదశీ, వైకుంఠైకాదశీ భు౦-౪౬వ౧౧
21	౬		౧౭	సో॥ద్వా౪౭-౪౬ భ౩౧-౩౫ శి౫-౩౯ బ౧౫-౩౬ త్యాజ్యాభావః భు౦-౫౬వ౧
22	౭		౧౮	మం॥త్ర౫౧-౪౧ కృ౩౬-౪౫ సి౬-౫౯౧౯-౪౮ ౪౪ త్యా౪-౨౦ అహః౨౭-౩౪ ...రవిః౨౮-౧౭ ప్రదోషః వానుదిగ్విజయంభు౧-౭వ౧౨
23	౮		౧౯	బు॥చ౫౪-౫౩ రో౪౦-౫౧ సా౬-౪౧౭౩-౧౭ ది౧౯-౨౯ త్యా౪-౧౬ ...౫౭ త్యా౪-౧౧ పాషాణచతుర్దశీ అనధ్యాయః త్రయంభు౧-౨౧౧౩
24	౯		౨౦	గు॥పౌ౫౫-౩ మృ౪౩-౪౪ శుక్ల౧౯-౨౫ ౨౧ త్యాజ్యాభావః అహః౨౭-౩౪ మకరాయనగతో రవిః౧౦-౩౮ అన్వాధానం స్త్రీణాం చంద్రదర్శనం దత్తాత్రేయజయంతిః, శివ భు౧-౩౩వ౧౪
25	౧౦		౨౧	శు॥కృ.ప్ర౫౫-౨౮ ఆర్ద్ర౪౫-౨౧ శు౨-౨౫ బ్ర౫౭-౬ బా౨౫-౩౧ ద౫-౧౭ త్యా౪-౬ అహః౨౭-౩౨ మకరరవిః౪౪-౪౩ పుణ్యకాలః చిదంబర క్షేత్రే శార్ద్రాదర్శనమహోత్సవః భు౧-౪౩-వ౧౫
26	౧౧		౨౨	శ॥ద్వి౫౪-౧౨ పున౪౫-౩౮ ఐం౫౫-౧౫ తై౨౪-౫౧ ద౧౫-౩౧ త్యా౪-... ప్రాంభు౧-౫౫-౧౬
27	౧౨		౨౩	ఆ॥తృ౫౦-౧౭ పుష్య౪౪-౫౭ వై౫౧-౧౧ ౨౨-౧౫ ౫-౨౮ త్యా౩-౫౮భు౨-౮౧౭
28	౧౩		౨౪	సో॥చ౪౮-౧౧ ఆశ్లేష౩-౧౧ వి౪౮-౭ బ౯-౧౮ ది౧౬-౧ అహః౨౭-౫౪ పూ.షా౧ రవి౫౯-౧౧ భు౨-౧౮వ౧౮
29	౧౪		౨౫	మం॥౪౩-౪౯ మఖ౩౯-౪౯ ప్రీ౩౨ ౫౫ కౌ౧౬-౧౭౧౧-౨౯ త్యా౩-౪౨ రా౩౧-౨౬ త్యా౩-౪౯ భు౨-౨౯వ౧౯
30	౧౫		౨౬	బు॥మ౩౮-౪౬ పూ.ఫ౩౭-౧౨ ఆయు౩౦-౩ ౫౧౧-౧౭ శేమ౨-౪౫ రా౬-౧౮ త్యా౩-౪౫ భు౨-౪౦వ౨౦
31	౧౬		౨౭	గు॥స౩౩-౧౭ ఉ.ఫ౩౩-౨౬ గా౨౩-౫౧ ౬-౨౦-౨౫ త్యా॥ ఉ౩-౪౨ తి ప్రోష్ఠకాలః, క్రాం రాంభు౨-౫౨వ౨౧
1	౧౭		౨౮	శు॥అ౨౭-౨౮ హ౨౯-౨౩ శో౧౬-౪౬ కౌ౨౭-౨౮ రా౨౧-౨౩ త్యా౩-౪౩ అహః౨౭-౩౬ పూ.షా౨ రవిః౧౫-౨౯ అష్టమీతిథిః కాలభైరవాష్టమి భు౩-౪వ౨౨
2	౧౮		౨౯	శ॥న౨౧-౩౮ చి౨౫-౧౩ అతి౭-౨౯ సు౫౨-౫౫౨౧-౩౮ రా౧౦-౩ ౫ త్యా౩-౪౩ తిథిద్వయం భు౩-౧౫వ౨౩ [తిథిః భు౩-౨౭వ౨౪
3	౧౯	౩౦		ఆ॥ద౧౫-౪౨ స్వా౨౧-౧౫ ౪౬-౧౬ భ౧౫-౪ ౬-౩౧ త్యా౩-౪౫ ఏకాదశి
4	౨౦		౧	సో॥ఏ౧౦-౧౫ వి౧౭-౧౭ శూ౪౪-౨౭ బా౧౧-౧౫ ౨౬-౫౫ అహః౨౭-౩౮ పూ.షా౩రవిః౨౯-౪౮ సర్వేషామేకాదశీభు౩-౩౮వ౨౫ [ప్రదోషః
5	౨౧		౨	మం॥ద్వా౫-౭౭ అను౧౪-౭౫౩ ౭-౪౩ తై౫-౧౭ ౨౭-౩ ౨భు౩-౪౯వ౨౬
6	౨౨		౩	బు॥త్రి౧-౨౨ జ్యేష్ఠ౧౧-౫౯ ౩౮ ౧-౩౪౧-౨ త్యాజ్యాభావః అనుమాస శివరాత్రిః అనధ్యాయత్రయం భు౪-౧వ౨౭
7	౨౩		౪	గు● అమా౫౪-౫౮ మూ౧౦-౯ ధ్రు౨౬-౧౩ చ౨౫-౩౮ ౧౫ త్యా౩-౫౪ అహః౨౭-౪౨ పూ.షా౪రవిః౪౫-౧ చాతుర్మాస్యహోమః, అన్వాధానం, పిండపితృయజ్ఞః భు౪-౧౨వ౨౮

కుజచారః	బుధచారః	...	శుక్రచారః	...
౩ తే మూ౪ ౫౩-౧	౨సో కళ్యాణస్తంబు	౭ గు బుధ వక్రత్యాగః	౩ తే పూ.షా ౩ ౧౧-౨౦	౯ ప్రా ౩ ౪౪-౧౦
౮ గు పూ.షా౧ ౨ -౩౦	[౫౪-౨౪	[౧౦-౧౩	౫సో పూ.షా ౪ ౫౦-౧౮	౧ ౯మం శ్రీ ౧౩-౫౦
౧౨సో పూ.షా౨	౫మం మూ౨ వక్రిబు	గురుచారః	౮ గు ఉ.షా౧ ౨౮-౪౯	౩౦ గు ధని ౫౪-౩౩
[౪౩-౨౩	[౩౭-౩౪	౧౧ గు గురు వక్రారంభః	౧౧ ఆ ఉ.షా౨ ౯-౪౫	శనిచారః
౨౨ శ పూ.షా ౩ ౧౦-౩౮	౧౦ శ మూ౧ వక్రిబు	[౩౫-౩౧	౧౩ మం ఉ.షా ౩ ౪౮-౪౦	౪ ఆ పూ.షా౧ శనిః౦-౧౨
౨౬ బు పూ.షా౪ ౫౮-౫౪	[౩౨-౩౩	౧౦ ఆ ఆర్ద్ర వక్రిగు	౧ గు ఉ.షా౪ ౩౦-౪౩	౧ గు పశ్చాదస్తం ౩౩-౪౭
౧౦ ఆ ఉ.షా౧ ౫౩-...	౧౪ బు శ్రీరవబు ౨౪-౪౫	[౩౨-౪౯	౪ సో ౧౧-౪౨	రాహుకేతుచారావస్థా

రా			
	౨ ధను ... బుధః ౧౪ వృశ్చి బుధః వక్రి		
	౧౧ మక శుక్రః ... గురుః		గు
శ-౧౧ కే-౨	౪		కే

గ్రంథాలయములకును, గ్రంథాలయాభిమానులకును ఇది మంచి తరుణము

ఆంధ్రపత్రికా కార్యాలయమునందు దొరకు గ్రంథములు

30 ఏప్రిలు 1931 వ తేది వరకు అర్ధఖరీదుకు విక్రయింపబడును

పుస్తకములు	గ్రంథకర్తలు మొ.	సైజు	పుటలు	రు.	అ.	పై.
హిందీ పాకెటు డిక్షనరి	పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు	క్రౌను(32)	212	1	0	0
*ఆంధ్రోద్యమము	(మొదటిదాంధ్రమహాసభలఅధ్యక్షోపన్యాసములు)	క్రౌను	448	1	8	0
మహావాక్యరత్నప్రభా (శ్రీ సదాశివయతీంద్ర స్వాములు)	పండిత పురాణం సూర్యనారాయణతీర్థులుగారు (పరిష్కర్త)	క్రౌను	198	0	12	0
హిందీ తెలుగు మొదటి వాచకము	పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు	క్రౌను	48	0	6	0
హిందీ తెలుగు బాలశిక్ష	పంచాగ్నుల ఆదినారాయణ శాస్త్రిగారు	క్రౌను	52	0	6	0
ఏకభాషాలిపిప్రశంస	వెన్నెలకంటి అప్పారావుగారు	క్రౌను	45	0	4	0
ఆరోగ్యసాధనము	మహాత్మాగాంధీ	క్రౌను	114	0	8	0
*భారతీయ చిత్రకళ	తలిసెట్టి రామారావుగారు, బి.ఏ., బి.యల్.	క్రౌను	208	1	0	0
బెల్గాము కాంగ్రెసు అధ్యక్షోపన్యాసము	మహాత్మాగాంధి	క్రౌను	64	0	4	0
*ధమ్మపదము	కిళాంబి రంగాచార్యులుగారు, యం.ఏ.	క్రౌను	112	0	10	0
గాయకజనసభ అధ్యక్షోపన్యాసము	గాళ్లపల్లి అనంతకృష్ణశర్మగారు	క్రౌను	63	0	4	0
ఆంధ్రశబ్దచింతామణి	పారనంది రామశాస్త్రిగారు	క్రౌను	120	0	12	0
*జీవనప్రభాతము (నవల)	వెంకటరమణిగారి "Murugan the Tiller" అను ఇంగ్లీషునవల కనువాదము	క్రౌను	476	1	8	0
*ఆంధ్రవాఙ్మయసూచిక	కా. నాగేశ్వర రావుగారు (ప్రకాశకులు)	డ. క్రౌ.	108-554	3	0	0
*జీర్ణవిజయనగర చరిత్రము	కుందూరి ఈశ్వరదత్తుగారు	క్రౌను	287	1	8	0
*త్యాగరాజస్వామి చరిత్రము	పసుమర్తి కృష్ణమూర్తిశాస్త్రిగారు	క్రౌను	187	0	10	0
భీష్ముడు (పాశ్చాత్యసాంఘిక నాటకము)	ఫ్రెంచికవి ఇబ్సనుగారి 'బ్రాండు' నాటకమున కనువాదము	క్రౌను	302	1	0	0
*నెహ్రూనివేదిక	కాంగ్రెసు ప్రచురణము	క్రౌను	376	1	0	0

శ్రీరామవిజయము (నాటకము)	కోపల్లి వెంకటరమణరావుగారు	క్రౌను	111	0	8	0
రాష్ట్రభాషా హిందీకా ప్రథమ పుస్త	రామానందశర్మగారు	క్రౌను	58	0	3	0
అవిమారకము (భాసకృతికి తెలుగు)	మానవల్లి రామకృష్ణకవిగారు, యమ్. ఏ.	క్రౌను	92	0	10	0
గురుబోధామృతము	కట్టమంచి తిరుమలమ్మగారు	ఫుల్స్కేపు	30	0	4	0
ఆంధ్రకళాశాల; విద్యాప్రవృత్తి	సి. రామలింగారెడ్డిగారు	డెమ్మీ(12)	52	0	4	0
సముద్రయానము	అచ్యుతుని సీతారామయ్యగారు	డెమ్మీ	63	0	4	0
ఇందిరాసుందరము (సంవత్సరకవారవ్రతకథ)	సుందరమ్మగారు	డెమ్మీ	36	0	4	0
శారదాంబ (నాటకము)	టి. శ్రీనివాస రాఘవాచార్యులుగారు	డెమ్మీ	67	0	8	0
నవచోళచరిత్రము (ద్విపద కావ్యము)	పోశెట్టి లింగన	డెమ్మీ	132	0	12	0
సకలనీతిసమ్మతము	మా. రామకృష్ణకవిగారు పరిశోధించినది	డెమ్మీ	111	1	8	0
శ్యామాసుందరము (నవల)	ఒంతెలి సత్యనాథముగారు	డెమ్మీ	178	1	0	0
సంగీతశమంతక నాటకము	వారణాసి రామమూర్తిగారు	డెమ్మీ	91	0	6	0
సత్యవత్యుపాఖ్యానము	మల్లంపల్లి మల్లికార్జునశాస్త్రిగారు	డెమ్మీ	196	1	0	0
చంపూభాగవతము	క. విశ్వనాథశాస్త్రిగారు, బి. ఏ., బి. యల్. (శోధకులు)	డెమ్మీ	97	0	10	0
*శతకమంజరి : భక్తిసంపుటము	కా. నాగేశ్వరరావుగారు (ప్రకాశకులు)	డెమ్మీ	228	1	8	0
మనశ్శరీరములపై పరిసరముల ప్రభావము	పారనంది జగన్నాథస్వామిగారు	డెమ్మీ	111	0	12	0
*బసవపురాణము (ద్విపద కావ్యము)	పాల్కురికి సోమనాథుడు (వే. ప్రభాకరశాస్త్రి గారి పీఠికతో)	రాయలు	478	2	8	0
*శతకకవుల చరిత్రము	పండిత వంగూరి సుబ్బారావుగారు	రాయలు	492	2	8	0
*భగవద్గీత భాష్యార్కప్రకాశాఖ్యవ్యాఖ్యా విలసిత శ్రీ శాంకరభాష్యోపేతము-సంస్కృతము—		రాయలు	1417	8	0	0

ఒకేసారి 20 కొనువారికి ఇతర ఖర్చులేవియు లేకుండ సగము ధరకే పంపబడును.

ఈ పైగ్రంథములన్నియు ఒక్కజతగా కొనువారికి సగము ధరకు పంపబడును. కాని రైలుఖర్చులు మొదలగువానిని కొనువారే భరింపవలయును. రూపాయలకు తక్కువపడని గ్రంథముల కొనువారికి రూ 1-కి 5 అణాల చొప్పున కమీషను ఈయబడును: ఖర్చులు వేరు. పువ్వుగుర్తుగల గ్రంథములు ఒకసారి ఒక ప్రతికంటెను అధికముగ పంపబడవు. రు. 10 మొత్తమునకు కొనునపుడు రూ. 5 అడ్వాన్సు పంపవలయును. గ్రంథములు కావలసినవారు ముందుగా రు. 5 అడ్వాన్సు పంపవలయును.

ఈ జాబితాలోని పుస్తకములందు కొన్ని కాపీలు మాత్రమే గలవు. అవి అమ్మకమైపోవు తరువాత మిగిలినవి మాత్రమే పంపబడును.

ఆంధ్రపత్రికా కార్యాలయము, 7, తంబుశెట్టి వీథి, మద్రాసు.

శ్రీ ప్రజోత్పత్తిసంవత్సర పుష్యమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

1932 జనవరి నెల

8	౨౪	౫	శు॥షు ప౫౨-౨౬పూర్వాషా౯-౨౮వ్యా౨౦-౪౩కి౦౨౩-౪౨దిశ౭-౪౧త్యాజ్య౪-౨౪క్రాం యోగకాలఃభు౪-౨౪చ౯
9	౨౫	౬	శ॥షష్ఠి౫౪-౫ఉషా౧౦-౯హా౧౭-౫౭బా౨౩-౧౫వి౨౦-౨౨త్యాజ్య౪-౭శుక్రాం చంద్రోదయః, ఉత్తరశృంగోన్నతిః భు౪-౩౫చ౩౦
10	౨౬	౭	ఆ॥సప్త౫-౧౩శ్రవ౧-౫౪౭౫-౩౧తై౨౪-౩౮వి౨౨-౨౫త్యాజ్య౧-౨భు౪-౪౬ చ౧౪ంజాక్ష [చ౨
11	౨౭	౮	సో॥అష్ట౭-౫౧ధని౧౪-౫౯సి౧౪-౨౯౨౬-౩౨రా౬-౫౨త్యాజ్య౧-౧౭అహః౨౭-౪౬ఉషా౧ రవిః౧-౪౭ భు౪-౫౮
12	౨౮	౯	మం॥పం౬౦-౦శత౧౯-౨౨వ్యా౩-౨౨బ౨౮-౫౫రా౮-౫౬త్యాజ్య౨-౨౧త్రిస్పృక్ దగ్ధయోగః భు౫-౯చ౩
13	౨౯	౧౦	బు॥పం౧-౫౪పూర్వాభా౨౪-౩౧౧౩-౨౪బా౧-౫౪రా౨౨-౨౭త్యాజ్య౨-౨౪భు౫-౨౧చ౪
14	౧	౧౧	గు॥షష్ఠి-౩౫ఉభా౩౦-౩౪పఠి౪-౧౨తై౬-౩౪త్యాజ్యాభావః అహః౨౭-౪౮ఉషా౨ మకరరవిః౧౬-౧౬ సంక్రమణాత్పరతిఃఉత్తరాయణపుణ్యకాలః, కూష్మాండదానాని, దగ్ధయోగః, సంక్రాం భు౫-౩౨చ౫
15	౨	౧౨	శు॥సప్త౫-౫౨రే౩౬-౫౬శి౧౫-౨౬వ౧౧-౫౨౩-౪౫త్యాజ్య౨-౫కేవలాష్టమీతిథిః భు౧-౭చ౬
16	౩	౧౩	శ॥అష్ట౭-౨౦అశ్వ౪౩-౩౭సి౬-౪౬బ౧౭-౨౮రా౪-౩ త్యాజ్య౨-౭శూన్యతిథిః భు౦-౧౮చ౭
17	౪	౧౪	ఆ॥న౨౨-౩౯భర౪౯-౪౪సా౧౭-౫౩కౌ౨౨-౩౧వి౧౦-౪త్యాజ్య౨౪ అహః౨౭-౫౨ఉషా౩ రవిః౪౧-౪౩ నవమీతిథిః భు౦-౨౮చ౮
18	౫	౧౫	సో॥ద౨౭-౪కృ౫౫-౧౨ను౮-౩౪గ౨౭-౪వి౨౨-౨౮త్యాజ్య౨౨భు౦-౩౯౯ [మన్వాదిః
19	౬	౧౬	మం॥ఏ౩౦-౪౧రో౫౯-౯శు౮-౩౨ధ౩౦-౪౧రా౧౦-౭త్యాజ్య౧౮ సర్వేషామేకా.శీ భు౧-౪౯చ౧౦ శైవా
20	౭	౧౭	బు॥ద్వా౩౩-౭మృ౬౦-౦బ్రా౭-౪౦బ౧-౫౪వి౧౪-౧౯త్యాజ్య౧౨అహః౨౭-౫౨ఉషా౪ రవిః౪౬-౪౨కూర్మద్వాదశీ శైవ శుభ శీవ భు౧-౦౯౧
21	౮	౧౮	గు॥త్ర౩౪-౧౬మృ౨-౯౨౦౧౫-౫౧కా౩-౪౨వి౨౪-౧౩త్యాజ్య౮ప్రదోషః భు౧-౧౦చ౧౨ [భు౧-౨౧చ౧౩
22	౯	౧౯	శు॥చతు౩౪-౫ ఆర్ద్ర౪-౨౪వై౧౩-౧౮౪-౧౦రా౬-౪౯త్యాజ్య౩ అహః ౨౭-౫౬ కుంభాయనగతో రవిః౩౬-౩౭
23	౧౦	౨౦	శ॥◯పూ౩౨-౪౩పున౫-౪౯౫ధ౩-౨౪వి౨౩-౫౪త్యాజ్య౩-౫౮ హిమశోధనపూర్ణిమ అన్వాధానం శ్రీరామచంద్రదర్శనం భు౧-౩౧౧౪ [౩-౩౬యోగకాలఃభు౧-౪౨చ౧౫
24	౧౧	౨౧	ఆ॥కృ ప్ర౩౦-౬పుష్య౪-౩౭ ప్రీ౪-౩౭ ఆయు౫౪-౩౩బా౧-౨౪రా౭-౪౭ త్యాజ్య౩-౫౩ అహః౨౭-౫౮ శ్రీ౧ రవిః
25	౧౨	౨౨	సో॥ద్వి౨౬-౩౫ఆశ్లే౩-౪సౌ౫౨-౫౦గ౨౬-౩౫రా౩-౫౧త్యాజ్య౩-౫౦భు౧-౫౨౧౬
26	౧౩	౨౩	మం॥తృ౨౨-౭మ౦-౩౯పూఫ౫౭-౧శో౪౫-౫౧భ౨౨-౭వి౨౨-౪త్యాజ్య౩-౪౮తిథిక్షయం భు౨-౩చ౧౭
27	౧౪	౨౪	బు॥చ౧౭-౨౦ఉఫ౫౩-౪అతి౩౮-౩౧బా౧౭-౨౦ది౧౪-౫౨అహః౨౮-౪ శ్రీ౨ రవిః౧౯-౪౫ పంచమీతిథిః భు౨-౧౩చ౧౮
28	౧౫	౨౫	గు॥పం౧౧-౨౭హా౪౯-౪౩సు౩౦-౨౧తై౧౧-౨౭ది౧౨-౨౫ త్యాజ్య౩-౪౩ రావేభు౨-౨౪చ౧౯
29	౧౬	౨౬	శు॥ష౫-౪౨చిత్ర౪౫-౪చి౫౫-౪౦కృ౨౨-౫౩౫-౪౨ వి౮-౨౩ త్యాజ్య౩-౪౪ రా౩౦-౨౮త్యాజ్య౩-౪౪ తిస్రోష్టకాః అష్టమభు౨-౩౪చ౨౦
30	౧౭	౨౭	శ॥అష్ట౩-౫౭స్వాతి౧-౩౧ శూల౪-౫౦ బా౨౪-౧౯ కేవ౭-౨౩ రా౨౬-౨౫త్యాజ్య౩-౪౫ అహః౨౮-౧౦ శ్రీ౩ రవిః౩౫-౩౫భు౨-౪౫చ౨౧
31	౧౮	౨౮	ఆ॥నవ౮-౩౦ విశా౩౭-౪౨ గం౭-౩౩ వృ౫౨-౨౭ తై౨౧-౧౩ రా౧౮-౫౪ త్యాజ్య౩-౪౬భు౨-౫౫చ౨౨

రా			
	శు-మకరేరవిః బు-మకరేబుధః శు-మకరేశనిః శు-కుంభేశుక్రః బ-మీనేకుజః		గు
కు కు			
రకే బు			కే

ఫిబ్రవరి నెల

1	౧౯	౨౯	సో॥దశ౩-౩౫అనూ౩౪-౨౧ధ్రువ౧-౩౧వ౧౬-౨౯రా౧౯-౭౭త్యాజ్య౩-౪౯భు౩-౬చ౨౩ [దశి భు౩-౧౬చ౨౪
2	౨౦	౩౦	మం॥ఏ౩౯-౨౧జ్యే౩౧-౪౧వ్యా౪౬-౨౯బ౧౧-౨౭త్యాజ్యాభావః అహః౨౮-౧౬శ్రీ౪రవిః౫౨-౩౪సర్వేషామేకా
3	౨౧	౧	బు॥ద్వా౩౬-౧మూ౨౯-౫౧హ౪౦-౫౩కౌ౭-౪౦ది౨౫-౫౮త్యాజ్య౩-౫౩రా౨౫-౧౨త్యాజ్య౩-౫౭భు౩-౨౭చ౨౫
4	౨౨	౨	గు॥త్ర౩౩-౪౫పూర్వాషా౨౯-౪వ౩౬-౬గ-౪-౫౩రా౨౦-౪౯త్యాజ్య౧ప్రదోషః మాసశివరాత్రిఃభు౩-౩౭చ౨౬
5	౨౩	౩	శు॥చ-శి౩౨-౮ఉషా౨౯-౨౪సి౩౨-౧౫తై౩-౧౨రా౧౧-౧౫త్యాజ్య౬భు౩-౪౮చ౨౭
6	౨౪	౪	శ॥●అమా౩౨-౪౭శ్ర౩౦-౫౭వ్యతీ౨౯-౨౨నా౩-౧౩రా౧౩-౦త్యాజ్య౧౮అహః౨౮-౨౪ధనిరవిః౯-౧౯త్రిగ్రహకూటః అన్వాధానం పిండపితృయజ్ఞః శుక్రాం భు౩-౫౯చ౨౮

కుజచారః	బుధచారః	బ౫కు ఉషా౧బు౫౯-౩౦	శు౩అ ధని౨కు౩౬-౨౨	బ౧౩గు పూభా౩కు౫-౯
శు౧కు ఉషా౨కు౯-౧౦	శు౧కు మూల౧బు౨౪-౫	బ౬కు ప్రాగస్తంబు౫౩-౧	శు౫బు ధని౩శు౧౭-౧౬	బ౩౧శపూభా౪శు౯-౧౨
శు౫ కుం ఉషా ౩ కు [౨౫-౧౪	శు౫బుం మూ౭బు౩౧-౧౯	బ౯అ ఉషా౨బు౨-౪౩	శు౮శ ధనిరశు౦-౭	శనిచారః
శు౮శ ఉషారకుర౦-౫౩	శు౬కు మూ౩బు౧౩-౩౯	బ౧౦సో ఉషా౩బు౯౯-౪౬	శు౧౯సో శత౧శుర౨-౫౬	శు౫మం ఉషా౨శని౧౫-౪౦
శు౧౩గు శ్రవ౩-౨౮	శు౯అ మూరబు౧౭-౩౧	బ౧౨బు ఉషారబు౫౫-౪౩	శు౧౩గు శత౨శుర౩-౨౫	ప్రాగుదయంశనిః౨౯-౧౧
బ౨సో శ్రవ౨౪-౫	శు౧౧బుపూషా౧బు౨౫-౪౫	బ౧౪కు శ్ర౧బు౫౦-౨౭	బ౧అ శత౩శు౨౭-౩౦	రాహుకేతుచారా
బ౬కు శ్ర౩కు౩౯-౧౦	శు౧౪కుపూషా౨బు౫౫-౪౩	గురుచారః	బ౪బు శత౪శు౧౦-౫౬	శు౬గుఉభా౧
బ౧౧ కుం శ్ర౪కు౫౩-౪౮	బ౧అ పూషా౩బు౪౪-౩౯	బ౯అ ఆశ్లే౩పశ్రీగు౧౨-౧౦	బ౬కు పూభా౧శు౩౫-౨౯	రాహుఃకుంభ ౫౬-౫౫
	బ౩మం పూషా౪బు౫౯-౧౦	శుక్రచారః	బ౧౦సో పూభా౨శు౨౦-౪౯	కేతుః

శ్రీ ప్రజోత్పత్తిసంవత్సర మాఘమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

7 ౨౫ ౫ ఆ॥కృ ప్ర౩౪-౧౬ ధని౩౩-౪౫ వ్యతీ-౭౯ కిం౩-౩౭ రా౭౪-౭౯ త్యాజ్యం-౧౬౪ క్రాంయోగకాలః, మాఘస్నానప్రారంభః భుర-౧౦ చ౯ [చ౩౧

8 ౨౬ ౬ సో॥ద్వి౩౬-౫౬ శత౩౭-౪౫ పరి౬-౩౪ బా౫-౩౬ రా౭౬-౩౪ త్యాజ్యం-౨౦ చంద్రోదయః, సమస్త్రీగోన్నతిఃభుర-౨౦

9 ౨౭ ౭ మం॥తృ౪౧-౨౧ పూర్వాభా౪౭-౪౭ శి౭౬-౩౭ తై౮-౩౮ త్యాజ్యాభావః అహః౭౮-౩౦ రవిః౭౬-౧౯ భుర-౫౧ చ౧ చవ్వాల్ [చతుర్థీరాత్రౌ భుర-౪౧ చ౨

10 ౨౮ ౮ బు॥చ౪౫-౨౮ ఉభా౪౮-౪౪ సి౨౮-౧౦ వ౧౨-౫౫ దిగ-౬ త్యాజ్యం-౭౬ సోపపదం, కుంద చతుర్థీ, తిలచతుర్థీ, వరద

11 ౨౯ ౯ గు॥పం౫౦-౪౬ రే౫౫-౧౨ సా౭౮-౧౮ బ౧౮-౬ది౨౧-౫౮ త్యాజ్యం-౭౬ మదనపంచమి వసంతోత్సవః కరాభుర-౫౧ చ౩

12 ౧ ౧౦ శు॥ష౫౭-౩౪ అశ్వ౬౦-౯౩౦-౭ శు౧౪-౧౦ రా౨౨-౪ త్యాజ్యం-౭౬ అహః౭౮-౩౬ రవిః౪౩-౩౨ హరిపద పుణ్యకాలః మధ్యాహ్నప్రభృతిపుణ్యకాలః కలియుగాంతః భు౫-౨౪ [అభోజ్యగ్రహణంత్రిస్పృక్ భుం-౭చ౫

13 ౨ ౧౧ శ॥స౬౦-౧ అశ్వ౧-౫౦ శు౩౦-౯౮-౭౮ ౭౮ జ౨౮-౨౧ త్యాజ్యం-౨౫ వైవస్వతమన్వాదిః, రథసప్తమి, సూర్యచంద్రవ్రతం,

14 ౩ ౧౨ ఆ॥స౧-౨౬ భర-౨ బ౩౧-౫౪ ౧-౭౬ రా౧౨-౬ భీష్మాష్టమి, భీష్మతర్పణం భానుసప్తమిభుం-౧౧౬

15 ౪ ౧౩ సో॥అ౫-౪౭ కృ౧౩-౩౫ వం౩౨-౧౧ బ౫-౪౭ రా౭౭-౫౩ త్యాజ్యం-౧౮ భుం-౨౦ [నవమి భుం-౯ చ

16 ౫ ౧౪ మం॥న౯-౧౯ రో౧౮-౬౩ ౩౧-౩౩ కౌ౯-౧౯ శేషః౨-౫౩ రా౪-౧౧ త్యాజ్యం-౧౪ అహః౭౮-౪౨ నిరరవిః౧-౪ చంద

17 ౬ ౧౫ బు॥ద౧-౩౧ మృ౧-౩౭ వి౩౦-౧౬ గ౧౧-౩౦ రా౧౪-౩౭ త్యాజ్యం-౯ కశేభు౧-౩౮ [చ౧౦

18 ౭ ౧౬ గు॥ఏ౧౨-౯ ఆర్ద్ర౭౩-౫ ప్రీ౭౭-౧౭ భ౧౨-౯ రా౨౫-౩౦ త్యాజ్యం-౪ సర్వేషామేకాదశీ, భీష్మఏకాదశీభుం-౪౭

19 ౮ ౧౭ శు॥ద్వా౧౯-౯ పు౨౪-౪౬ ఆయు౨౧-౧౬ బా౧౨-౯ రా౧౫-౫౨ త్యాజ్యం-౫౯ అహః౭౮-౪౮ శత౧ రవిః౧౮-౫౨ భీష్మద్వాదశీ, ప్రదోషః తిలద్వాదశీ, సోపపదం భుం-౫౬ చ౧౧ [వరాహకల్పః

20 ౯ ౧౮ శ॥త్ర౧౧-౩౯ పుష్య౨౪-౩౪ సౌ౨౧-౧ తై౧౦-౩౯ రా౭౭-౧ త్యాజ్యం-౫౫ అనధ్యయనచతుష్టయం, భు ౧-౫ చ౧౨

21 ౧౦ ౧౯ ఆ॥చ౭-౩౦ ఆశ్లే౨౩-౧౮ శో౧౪-౫౪-౩౦ రా౨౩-౧౭ త్యాజ్యం-౫౧ అహః౭౮-౫౭ మానాయనకలోరవిః౯-౨తిల పాత్ర కంచుకకంబళదానాని, అన్వాధానం కుజ భుం-౧౭ చ౧౩ శ్రీరామాంతరదర్శనం

22 ౧౧ ౨౦ సో॥౦పూర్ణి౪౧-౨౦ మఖ౧౫-౪౨ సు౨౧-౨ అతి౮-౪౧ బ౪-౨౦ రా౧౦-౪౪ త్యాజ్యం-౪౭ అహః౭౮-౫౪ శతరవిః౩౭-౨౧ అవ..., యోగకాలః భు౧-౨౩ చ౧౪ [త్యాజ్యం-౪౫ భుం-౩౨ చ౧౫

23 ౧౨ ౨౧ మం॥ప్రతి౫౪-౯౬ పూ-ఫ ౮-౨ సు౧-౪౬ ధృ౫౨-౫౪ తై౩-౪౪ రా౬-౧

24 ౧౩ ౨౨ బు॥ద్వి౪౯-౬ ఉ౧౪-౨౮ శూ౪౭-౨ ౨-౫౬ రా౫-౨ త్యాజ్యం-౪౮ దక్షిణాయనకాలః శక్రాం భుం-౪౨ చ౧౬ [కు౩౪రవిః౫౫-౨౦భుం-౫౧ చ౧౭

25 ౧౪ ౨౩ గు॥తృ౩-౧హ౧౧-౩౦గ౦౩౯-౩ బా౬-౮ రా౧-౫ త్యాజ్యం-౪౩ అహః౭౯-౦

26 ౧౫ ౨౪ శు॥చ౩౮-౧ ౬-౨ చి౩౧-౫౧ ౧౦-౧౦ ౯-౮ త్యాజ్యం-౪౭ భు౨-౦ చ౧౮

27 ౧౬ ౨౫ శ॥పం౩౧-౨౩ స్వా౨-౩ వృ౫౬-౧ ధ్రు౨౩-౫౯ గ౪-౧ ది౧౫-౩౬ త్యాజ్యం-౪౪ రవి, కుజ, భు౯-౧౯ [కాః భు౭-౧౮ చ౨౦

28 ౧౭ ౨౬ ఆ॥ష౨౬-౧ విశా౫౪-౪౬ వ్యా౧౬-౯ బ౨౬-౧ది౭-౫౪ షష్ఠీతిథిః, గృహోప్త

29 ౧౮ ౨౭ సో॥అ౩౧-౧జ్యే౫-౫౦ హ౯-౨౯ ౨-౫౮ అహః౭౯-౨ శతరవిః౪-౧౭ తిథిక్షయం భు౨-౨౭ చ౨౧

1 ౧౯ ౨౮ మం॥న౧౬-౪ మూ౪౯-౫౯ ౨-౫౮ ౫౩-౫౭ గ౧౬-౪౯ ౧౬-౭ త్యాజ్యం-౫ దశమీతిథిః భు౨-౩౬ చ౨౨

2 ౨౦ ౨౯ బు॥ద౧౩-౩౦ పూర్వాషా౪౮-౫౧ వ్య౫౧-౫౫౧౩-౩౦౧౩-౯ త్యాజ్యం-౫౬ భు౨-౪౫-౨౩

3 ౨౧ ౩౦ గు॥ఏ౧-౪౭ ఉత్తరాషా౪౫-౨౪౭-౪౮ బా౧౧-౪౭ ౫౧ త్యాజ్యం-౧ ౦ ౯-౪౫ త్యాజ్యప్ర౪.౪ అహః౭౯-౧౮ పూర్వాభాగరవిః౩౩-౧ సర్వేషామేకాదశీ శక్రాం భుం-౫౪ ౨౪

4 ౨౨ ౩౧ శు॥ద్వా౧-౧౦ శ్రవ౧-౧ పరి౪-౫౬ తై౧౦-౧౦ శేషః౩-౧౦ పునస్త్యాజ్యాభావః, ప్రదోషః భు౩-౩ చ౨౫

5 ౨౩ ౧ శ॥త్ర౧౧-౨౧ ధని౫౭-౩౮ శి౨-౩౪ ౧౧-౭ ది౧-౩౪ త్యాజ్యం-౯ మహాశివరాత్రిః, మాసశివరాత్రిః అనధ్యయన చతుష్టయం భు౩-౧౨ చ౨౬

6 ౨౪ ౨ ఆ॥చ-శ౧౧-౪౮ శత౫-౭ సిద్ధ౧-శ౧౧-౪౮ ది౧-౪౫ త్యాజ్యం-౧౫ అహః౭౯-౨౬ పూర్వాభా౨ రవిః౫౩-౩ ద్వాపరయుగాదిః, చాతుర్మాస్యవ్రతాదిః, అమాతిథిఃభు౩-౨౧ చ౨౭ [యజ్ఞః భు౩-౩౦ చ౨౮

7 ౨౫ ౩ సో॥ అ౧౪-౯ పూర్వాభా౬౧-౦ సా౪౧-౯ నా౧౪-౨౩ ది౩-౪౦ త్యాజ్యం-౨౧ ప్రతిపత్తిథిః అన్వాధానం పిండపితృ

కుజచారః	బుధచారః			
కు౧౮ ధని౧కు౫౧-౨	కు౧౮ క్రీ౭బు౪౭-౫౦	కు౧౫సో శ౭బు౩౭-౩౭	బ౩౦సో భా౧బు౭౭-౨౫	బ౭మం౪ ౨కు౩౧-౨౧
కు౫గు ధని౭కు౨౮-౦	కు౩ ౧౦ క్రీ౩బు౩౭-౧౬	బ౩బుశ ౨౩బు౨౫-౪౦	గురుచారః	బ౫కుశ ౩ర్-౩౨
కు౮సో ధ౩కు౩౧-౪	కు౫గు క్రీ౪బు౬-౪	బ౫కుశ తర౪బు౯-౪౫	బ౮గు అక్రీ౩వక్రిగు౩-౮	బ౮సో శే౪కు౧౧-౩౨
కు౧౨కు ధ౪కు౫౦-౪౮	కు౭-శ ధని౧బు౭౬-౧౮	బ౭శ పూర్వాభా౧బు౧౧-౫౫	శుక్రచారః	బ౧౧గు అశ్వ౧కు౧-౧
బ౩బు శత౧కు౧౨-౧౨	కు౯సో ధని౨బు౧౦ ౫౩	బ౯మం పూర్వాభా౨బు౪-౫౯	కు౩మం ఉభా౧కు౩౪-౬	బ౧౩శ అశ్వ౨కు౫౪-౪౨
బ౫౮ శత౨కు౩౩-౨౨	కు౧౦బు ధని౩బు౧౧-౨౦	బ౧౧బు పశ్చాదుదయంబు	కు౫కు ఉభా౨కు౨౧-౩౭	శనిచారః
బ౧౧గు శత౩కు౨౪-౧౬	కు౧౧గు ధని౪బు౫౨-౫	౩౧-౪౮	కు౮సో ఉభా౩కు౭-౫౩	కు౨సో ఉషా౩శ౪౯-౧౬
బ౩౦సో శత౪కు౪౪-౧	కు౧౩కు శత౧బు౩౩-౨౩	బ౧౧గుపూర్వాభా౩బు౨౬-౩౩	కు౧౦బు ఉభా౪కు౫౫-౨౬	రాహుకేతుచారాభావః
		బ౧౩శ పూర్వాభా౪బు౨౬-౧౨	కు౧౩శ రే౧కు౪౩-౪౦	

1932 ఫిబ్రవరి, మార్చి

శ్రీ ప్రజోత్పత్తినంవత్సర ఫాల్గునమాసతిథివారనక్షత్రయోగకరణాదులు

8 ౨౬ ౪ సం॥శు॥ప్రతి-౮ పూ॥భా౧-౨౭శుర౧-౫౫బవ-౧౬దిఠ౬-౪౪త్యాజ్య-౨౩ ద్వితీయాతిథిః చంద్రోదయః దక్షిణశృంగోన్నతిః యోగకాలః ఘ౩-౩౯వ౨౯

9 ౨౬ ౫ సో॥ద్వి౨౨-౫౯ఉ॥భా౬-౭శుర౭-౫౧కౌ౨౨-౫౯రా౧౦-౪౯త్యాజ్య-౨౬ శూన్యతిథిః రాత్రౌ క్రాం ఘ౩-౪౭వ౧ జీవా

10 ౨౭ ౬ మం॥తృ౨౭-౧౫రే౧౩-౪౭బ్రా౪౫-౩౩గ౨౭-౧౫త్యాజ్యాభావః అమా౭౯-౩౬ పూ॥భా౩రవిః౧౭-౫౬ కావేఘ౩-౫౬ న౧

11 ౨౯ ౬ బు॥చ౩౩-౩ అశ్వి౨౦-౧౧ఐం౪౫-౪౫భ౧-౫౪దిచి౯-౬త్యాజ్య-౨౬రా౧౬-౩ త్యాజ్య-౨౫ కాంతవసుర్తి ఘ౪-౬౩

12 ౩౦ ౭ గు॥పం౩౭-౩౪భ౨౬-౩౨వై౪౬-౫౫బ౬-౩ తా౨౯-౫౫త్యాజ్యప్ర౪-౨౬ ఘ౪-౧౫౪

1932 మార్చి 13 ౧ ౯ శు॥షష్ఠి౨-౫౫కృ౩౨-౧౯వి౪౬-౩౨కౌ౧౧-౪౫ శేషః౩-౪౫ పునస్త్యాజ్యాభావః అమా౨౯-౪౪పూ॥భా౪ మీ శేరవిః ౩౩-౨౨ ఒకతిథిపూర్వకాలః మధ్యాహ్నప్రభృతి పూర్వకాలః ఘ౪-౨౪ వ౫

14 ౨ ౧౦ శ॥సప్త౬-౧౬రో౩౬-౧౨ప్రీతి౬-౨౨గర౪-౩౬వణి౫-౪౦త్యాజ్య-౧౯రా౨౨-౧౫త్యాజ్య-౧౫ఘ౧-౩వ౬

15 ౩ ౧౧ సం॥అష్ట౭-౨౭మృగ౪౦-౪౬ఆయు౪౬-౧౭భ౧౬-౨౩త్యాజ్యాభావః శివ ఘ౧-౧౧ వ౬ [వృ

16 ౪ ౧౨ మం॥నవ౯-౨౩ఆర్ద్ర౪౩-౫సౌభా౪౪-౬బాల౯-౫౫కౌల౪౯త్యాజ్య-౧౯అమా౨౯-౫౦ఉ॥భా౧రవిః౫౩-౭ ఘ౧-౧౯

17 ౫ ౧౩ బు॥దశ౪-౪౯పున౪౪-౫౫శో౪౧-౪తై౧౯-౬౧౪-౫త్యాజ్య-౫ఘ౧-౨౬౯

18 ౬ ౧౪ గు॥ఏక౬-౨౧పుష్య౪౪-౪౯అ౩౩-౬౧౦౬-౪౨౪-౪౬త్యాజ్య ప్ర౪-౧౬సర్వేషాం ఏకాదశీ ఘ౧-౩౫-౧౧

19 ౭ ౧౫ శు॥ద్వా౪౪-౩౦ఆశ్లే౩-౪౩సు౩౨-౧౯బవ౫-౫౫౬౭-౧౬త్యాజ్య౩-౫౬ నృసింహద్వాదశీ ఘ౧-౪౩ ౧౧

20 ౯ ౧౬ శ॥త్ర౪౦-౩౫మఖ౪౧ ౩౯శూ౨౬-౨౯కౌ౧౨-౩౬తై౨౨-౪౧త్యాజ్య౩-౫౨ అమా౩౧-౧ఉ॥భా౨రవిః౧౫-౧౭ప్రదోషః ఘ౧-౫౧ వ౨

21 ౯ ౧౭ సం॥ ౩౫-౭ఉ॥౩౭-౪౬గండ౯-౫౫గర౧-౫౫బ౧-౩త్యాజ్య౩-౪౯ రా౫-౪౧త్యాజ్య౩-౪౬ అన్వాధానం, కామదహనం ఘ౧-౫౯౧౩

22 ౧౦ ౧౮ మం॥౦ పూ॥౩౦-౪౨ఉ॥భా౩౫-౧౯౬౦౧-౫౬ధ౩-౧౯రా౨౪-౪౯త్యాజ్య౩-౫౪ అమా౩౧-౪౯ మీనగతోరవిః౬-౬ బ్రహ్మసావిత్రీకమన్వాదిః, వసంతోత్సవః, హోళికోత్సవః ఉపవాసానాం స్త్రీణాం ఆందోళనవం కృత్యం, చంద్రగ్రహణం ఘ౧-౬౧౪

౧౨-౦	శు	
౪-౨౨	శుక్ర మీ చేరవిః	గు
	బుధ మీ కుజః	
శ	బృహస్పతి శుక్రః	
		కే

23 ౧ ౧౯ బు॥కృ॥ప్రతి౪-౫౯హ౩౧-౨౩వృద్ధి౩౧ధ్రువ౧౨-౨౪కౌ౨౪-౫౯ తై౧౯-౪౯ త్యాజ్య౩-౪౩ అమా౩౧-౬ఉ॥భా౩రవిః౩౬-౨౩యోగకాలః ఘ౧-౧౫-౧౫ [వా౬

24 ౧౨ ౨౦ గు॥ద్వి౧౯-౩చిత్ర౬-౨౫వ్యా౫౧-౪౯గ౯-౩౦౧౦-౬త్యాజ్య౩-౪౪ తిథిద్వయం సామాన్యాపస్తంబాయనానా మూకరే ఘ౧-౨౩

25 ౧౩ ౨ శు॥తృ౧౬-౧స్వా౨౩-౭హర్ష౨-౨౧ధి౧౩-౧౯౬-౧త్యాజ్య౩-౪౪ బ్రహ్మకల్పః, [illegible] ఘ౧-౩౧వ౧౬

26 ౧౪ ౨౦ శ॥చ౭-౭విశా౧౯-౭౯౩౪-౫౧బా౭-౭దిఠ౭-౩౨త్యాజ్య౩-౪౬అమా౩౧-౧౨ఉ॥భా౪రవిః౫౯-౫౩ఘ౧-౩౯ వ౭

27 ౧౫ ౨౩ సం॥పం౧-౩౯ అనూ౧౪౪-౫-౩౩ విష్టి౭-౪౨ భ౧-౩౯దిఠ౭-౫౧త్యాజ్య౩-౪౭అమా ఘ౧-౪౭ వ౯

28 ౧౬ ౨౪ సో॥షష్ఠి౨-౫౪కృ౭-౩౭ వ్యతీ౨౧-౬ధ౨౩-౩౪త్యాజ్యాభావః, మత్స్యావతారః ఘ౧-౫౫౨౦

29 ౧౭ ౨౫ మం॥సప్త౭-౫౫మూల౧-౩౨ ౬౧౫-౧౧బా౨౧-౩౫౧౬-౪౧త్యాజ్య౩-౫౨౦౩-౩౬త్యాజ్య౩-౫౪ ఘ౨-౩వ౨౧

30 ౧౮ ౨౬ బు॥అష్ట౭-౩పూ॥షా౯-౯పరి౫౫తై౭-౪౬౦౧-౨౧త్యాజ్య౩-౫౭ అమా౩౧-౨౬౯రవిః౨౦-౧౦ఘ౨-౧౧వ౨

31 ౧౯ ౨౬ గు॥నవ౫-౨౬ఉ॥షా౭-౪౪శివ౫౧-౨౧౦౬-౨౭౧౭-౫౬త్యాజ్య౪-౪౪ క్రాం ఘ౨-౧౯౨౩

1 ౨౦ ౨౭ శు॥దశ౫-౩౫శ్ర౫-౫౫౨-౧౫సా౫౬-౧౯బ౫-౩౧౬౨-౧౬త్యాజ్య౪-౯సర్వేషాం ఏకాదశీ ఘ౨-౨౬౪ [వ౨౫

ఏప్రిల్ 2 ౨౧ ౨౮ శ॥ఏక౬-౪౫ధని౨౧-౧౧సు౫౨-౨౧కౌ౨౦-౧౨తై౧-౧౬త్యాజ్య౪-౧౯అమా౩౧-౩౦౬ శతభిష౩-౫౯ ఘ౨-౩౪

3 ౨౨ ౩౦ సం॥ద్వా౯-౪౬శత౫-౩౯శు౫౬-౬౧౯-౫౧౦౨-౧౪త్యాజ్య౪-వ ఘ౨-౪౨ ప్రదోషః

4 ౨౩ ౩౧ సో॥త్ర౫-౩౪పూ॥భా౨౦-౧౫బ్ర౫౧-౧౬గర౨౧-౪౨బ౫౧-౩౨త్యాజ్య౪-౨౨ మాసశివరాత్రిః అన్వష్టకయమశ్రాద్ధం ఘ౨-౫౦-౨౬

5 ౨౪ ౧ సం॥అమా౫౯-౧౧ఉ॥భా౨౫-౪౯ఐం౫౯-౨౩వా౨౫-౪౧రా౨౭-౧౯త్యాజ్య౪-౨౬ క్రాం ఘ౨-౫౯౨౭ అన్వాధానం పిండపితృయజ్ఞః

6 ౨౫ ౨ స్వస్తిశ్రీ అంగీరసనామసంవత్సర చైత్ర శుక్లపక్ష ప్రతి౧౦-౧౬రే౩౨-౪౯౧౦-౧౬౦౨౯-౧౦ శేషః౩-౨౧ పునస్త్యాజ్యాభావః అమా౩౦-౩౭రేవతి౩ రవిః౬-౧౩యోగకాలః కలికాలం దృక్సిద్ధి సంవత్సరాదిః

రవివారః	బుధవారః	గురుశుక్ర యోగాభావః	శుభసాధనవారః	శనివారః
మర౧౧ పూ॥భా౨౧-౧౫	౧౩ ఉ॥భా౨౫-౧౨	[౧౦-౧౧	౧౧ సు॥ధ౪శు౧౦-౫౬	౧౪ మం ఉ॥షాఢ
౧౯ పూ॥భా౩-౨౯	౧౪ ఉ॥భా౩-౧౯	బు౧౪ సో పశ్చాద్ స్తంభ	౧౩ ధ౩-౨౬-౨	[౧౬-౪౩
౧౩ పూ॥భా ౩	౧౬ ఉ॥భా౪-౨౨	[౨౪-౧౬	౧౯ ధ౪-౩-౧	రాహుకేతుచారౌ
[౧౦-౧౧	౧౪ మం రే౧౫-౧	గురుచారోనాస్తి	౧౪ కృత్తిక౨౪-౫౦	౧౧౪ పూ॥భా రాహుః
౨౪ పూ॥భా౩౦-౪౧	౧౧ రే౧౫-౦	శుక్రచారః	౧౪ మం కృత్తిక౫-౧౦	కేతుః ౫౨-౪౫
౨౬ ఉ॥భా౧౫-౪౭	౧౪ సో రే౩౧-౧౨	౧౧ మం అశ్వి౩౨౪-౪౨	౧౦ కృత్తి౭-౨౬	
౨౯ ఉ॥భా౩౧-౫౭	౨౧ రే౩౧-౩౦	౧౪ అశ్వి౪౩౯-౩౩	౨౪ సో కృత్తిక౩౫-౩౬	

ॐ

ప్రస్తావన

శ్లో. ఓం నమః ప్రణవార్థాయ శుద్ధజ్ఞానైకమూర్తయే;
నిర్మలాయ ప్రసన్నాయ దక్షిణామూర్తయే నమః.

శ్రీమన్మహాదేవుని యాజ్ఞానుసారముగ ప్రవర్తమానం బగుచున్న బ్రహ్మాండప్రవృత్తియందు భూగోళమునం దొక చాంద్రమానాబ్దము గడచినది. దిక్కాలబద్ధమైన విశ్వప్రవృత్తియందు దిక్కాలప్రభావము గణనీయమైనను దిక్కాలాతీతుడైన విశ్వేశ్వరునియందు దిక్కాలప్రభావము నిరవధికముగ నున్నది. అనంతమైన కాలము, అఖండమైనవిశ్వము విశ్వేశ్వరుని లీలావిలాసములను పురుషార్థసిద్ధికి ఖండాఖండరూపములను ప్రత్యక్షము చేయుచున్నవి. అనంతమైన కాలచక్రమునం దొక సంవత్సరప్రవృత్తి అతిస్వల్పమైనను వ్యక్తివిషయములందు విశేషముగ గనుపట్టుచున్నది. పిపీలికాదిబ్రహ్మపర్యంతము వ్యాప్తమైన ప్రవృత్తియంతయును జననమరణములకు లోనగుచు కాలప్రభావమును పరిమితము చేయుచున్నది. జననమరణావృతమైన సంసారప్రవృత్తియందు పరబ్రహ్మమువలెనే పరమాణువును పరమానందము ననుభవించుచు జీవయాత్రను సార్థకము చేయుచున్నది. అవ్యక్తము మహదహంకారావృతమై వ్యక్తిరూపమును దాల్చుచు కాలప్రవాహమునకు బద్ధమగుచున్నది. వ్యక్త్యహంకారము జననమునకు మూలమై మమకారావృతమై దిక్కాలపరిమిత మగుచున్నది. నేను నాది యను సంకల్పముతో దిక్కాలసంస్మరణము గలుగుచున్నది. నేను అనంతమైన కాలమునకును, అఖండమైన విశ్వమునకును కర్తృత్వభోక్తృత్వాభిమానములను గలిగి దిక్కాలబద్ధ మగుచున్నది. నిర్వికల్పమైన నేను సవికల్పమై నామరూపములనుదాల్చి దేశకాలపాత్రబద్ధమై మహాప్రవృత్తియందు వ్యవహరించుచున్నది. అహంకారమమకారావృతమైన నేను దిక్కాలముల నాశ్రయించి విశ్వప్రవృత్తిని వెలయించుచున్నది. పరబ్రహ్మమువలె పరమాణువును విశ్వభోక్తృత్వము నభిలషించుచు స్వయంవ్యక్తిత్వమును గోరుచున్నది. నిత్యమైన స్వయంభుత్వము సిద్ధించుటకై అనిత్యములైన దేశకాలములను సంకీర్తనము చేయుట పరిపాటియైనది. సంవత్సరారంభమున పంచాంగశ్రవణ మీమహాఫలమును సమకూర్చుటకు వినియోగపడుచున్నది.

ప్రమోదూత సంవత్సరము గడచినది. ప్రజోత్పత్తి సంవత్సర మారంభమైనది. నూతనసంవత్సరారంభమునందు కాలసంస్మరణమును జేయుట ఆత్మోపలబ్ధికి సాధనము కాగలదు. ఈ ప్రజోత్పత్తిసంవత్సరముతో శాలివాహన శకాబ్దములు 1853, విక్రమార్కశకాబ్దములు 1985, క్రైస్తవశకాబ్దములు 1930, ఫసలీ శకాబ్దములు 1339, భరతశకాబ్దములు 5075 గతించినవి. వైవస్వత మన్వంతరమునందు, కలియుగమునందు ప్రథమపాదమునందు 5032 సంవత్సరములు ముగిసినవి. కలియుగారంభమునుండియు 83 పరివృత్తులు ముగిసి 84 వ పరివృత్తియందు అయిదవసంవత్సరమైన ప్రజోత్పత్తి సంవత్సరము ప్రారంభమైనది. సృష్ట్యాదినుండియును 1,95,58,85,032 సంవత్సరములు గతించినవి. బ్రహ్మకల్పము నందు ద్వితీయపరార్థమునందు పగటియందు 13 గడియలు, 42 విగడియలు గతించినవి. అనంతమైన కాలచక్రమునం దొక వత్సరవృత్తాంతము అతిస్వల్పమైనను అనంతప్రభావమును సంస్మరింప జేయుచున్నది. కాలబద్ధమైన మహాప్రవృత్తియందు నూతనసంవత్సరారంభము నూతన

సంకల్పములకు సాధన మగుచున్నది. ప్రజోత్పత్తి సంవత్సరారంభమునందు ప్రజలు నూతనసంకల్పములను గలిగి కాలసంకీర్తనమును జేసి కామితార్థములను బడయుదురు గాక!

అనంతకాలసంస్మరణమువలె నఖండదేశ సంకీర్తనమును నిత్యానిత్యవివేకమునకు సాధనంబుగనున్నది. కాలమువలె దేశమును ననంతముగ గనుపట్టినను పరిమితముగ నున్నది. అంతవంతములైన దేశకాలము లన్యోన్యాశ్రయములై అవ్యక్తము నాశ్రయించి యున్నవి. అఖండమైన ఖగోళమవ్యక్తప్రభావమును స్ఫురింపజేయుచున్నది. గణకులు, జ్యోతిశ్శాస్త్రజ్ఞులు, ప్రకృతిశాస్త్రజ్ఞులు, తత్త్వశాస్త్రజ్ఞులు దేశకాలనిర్ణయమును చేయజాలకున్నారు. విశ్వపరిమాణమును కాలము నిర్ణయింపజాలకున్నది. కాంతికిరణము క్షణమునకు ౧,౮౬,౦౦౦ మైళ్లచొప్పునను ప్రసరించుచు చంద్రమండలమునుండి భూమండలమున ౧౪ క్షణములో చేరుచున్నది. కాంతికిరణము ఖగోళమునందలి దూరతమమైన గోళమునుండి భూగోళము చేరుటకు ౧౦,౦౦,౦౦,౦౦౦ కాంతిసంవత్సరములు గావలయునని జ్యోతిశ్శాస్త్రజ్ఞులు నిర్ణయించుచున్నారు.

దేశ సంస్మరణము

అనంతమైన కాలమును, అనంతమైన దేశమును సంస్మరించునపుడు స్వస్థలస్వకాలములు జిజ్ఞాసువులకు పరమాణువులుగ గనుపట్టుచున్నవి. విశ్వప్రవృత్తి మానవులందు ప్రాజ్ఞులకు వారి యల్పత్వమహత్త్వములను స్ఫురింపజేయుచున్నది. అనంతమైన కాలమును, అఖండమైన విశ్వమును సంభావించుటకు మానవుల కఖండమైన శక్తిగలదు. ఆశక్తిని విశ్వప్రవృత్తియం దాత్మోద్ధరణమునకు వినియోగించుట సుఖమునకును, ఆత్మనాశమునకు వినియోగించుట దుఃఖమునకును గారణం బగుచున్నది. నామరూపవిలసితమైన విశ్వ భోగాభిలాష దుస్తరమై దుఃఖమునకు మూలమగుచున్నది. జాతులు, వ్యక్తులు అహంకార మమకారపరాయణులై సంసారమును దుఃఖమయము చేయుచున్నవి. మానవు డహంకార మమకారములను విడిచి విశ్వవ్యాపకుడైన పరమేశ్వరుని గనుగొని శాంతిసుఖములను బడయుచున్నాడు. ఈపరమార్థమునే సంవత్సరారంభమునందు పురోహితులు చేసెడి పంచాంగశ్రవణము స్ఫురింపజేయుచున్నది. మానవునకు అనిత్యమును దేశకాలపాత్రబద్ధమును నైన భౌతికసంపదల యల్పత్వమును, నిత్యమును దేశకాలపాత్రాతీతమును నైన దైవసంపదల మహత్త్వమును పంచాంగశ్రవణము స్మరింపజేయు చున్నది.

ప్రజోత్పత్తి సంవత్సరమునకు శుక్రుడు రాజు, గణకుడు-ఫలము:—సస్యసమృద్ధి, సువృష్టి, క్షీరాభివృద్ధి, సాంసారికసౌఖ్యము, గణకబుద్ధివికాసము, సస్యార్ఘవృద్ధి, సర్వజంతుసౌఖ్యము; చంద్రుడు మంత్రి, సేనాధిపతి, అర్ఘాధిపతి, మేఘాధిపతి, గ్రామపాలకుడు-ఫలము:—సువృష్టి, సర్వసస్యఫలము, క్షేమారోగ్యము, సుభిక్షము, అతివర్షము, అతివాయువు, ప్రజారోగ్యసౌఖ్యము, గోక్షీరాభివృద్ధి, అర్ఘవృద్ధి, ధాన్యాభివృద్ధి, చోరభయరాహిత్యము, రాజులసత్యప్రియత్వము, వృక్షఫలాభివృద్ధి; గురువు సస్యాధిపతి, నీరసాధిపతి, పురోహితుడు, పరీక్షకుడు-ఫలము :— యవగోధూమచణకాభివృద్ధి, పీతధాత్రీ సస్యాభివృద్ధి, పూగీఫల రత్నసువర్ణధాన్య కార్పాసచర్మ కుసుమ చందనాభివృద్ధి, ద్విజగణసౌఖ్యము, సర్వసస్యార్ఘాభివృద్ధి, ప్రజానురాగము, పరీక్షకనయమార్గాభివృద్ధి, విప్రుల స్వకర్మనిరతి, ప్రజాసౌఖ్యారోగ్యాభివృద్ధి, గోక్షీరాభివృద్ధి; బుధుడు ధాన్యాధిపతి-ఫలము:—మధ్యవృష్టి, మందతోయము, మేఘపీడ, సర్వనృపసంతాపము; శని రసాధిపతి-ఫలము:—మధ్యవృష్టి, మందసస్యము, రసజాతిధనక్షయము, మ్లేచ్ఛజాత్యభివృద్ధి; సూర్యుడు దైవజ్ఞుడు-ఫలము:— విప్రస్వకర్మనిరతత్వము, సర్వజనసౌఖ్యము, రక్తభూమి సస్యాభివృద్ధి; శ్రీకృష్ణుడు పశుపాలకుడు, స్థానసంరక్షకుడు - ఫలము:—పశువృద్ధి, సుభిక్షము, సస్యార్ఘసంపత్తు, తృణసమృద్ధి, క్షీరసమృద్ధి, సామాన్యఫలము:—

శ్లో. సువర్ణం సర్వధాన్యాని సులభాని యయుర్నరాః,
దర్పితా స్సర్వసంపద్భిః క్షేమారోగ్యం ప్రజాపతౌ.

ప్రజోత్పత్తియందు ప్రజలు పాలకులు ధనధాన్యసమృద్ధి గలిగి సంపన్నులై క్షేమారోగ్యములను గలిగియుందురు. శుభగ్రహములైన శుక్రుడు రాజు, చంద్రుడు మంత్రి, గురువు సస్యాధిపతి, బుధుడు ధాన్యాధిపతి అగుటంజేసి ప్రజోత్పత్తి సంవత్సరమునందు ధనధాన్యాది సమృద్ధి గలిగి ప్రజలు సకలసౌఖ్యములను అనుభవించునటులు సూచనలు గలవు. ప్రజోత్పత్తి సంవత్సరము శాంతియుతమై ప్రజలు సకలశుభములను బడయుటకు భగవంతు డనుగ్రహించు గాక!

ఐరోపా మహాసంగ్రామము గలుగజేసిన విషాదావస్థ ప్రపంచావ్యాప్తమై మహాసంక్షోభమును గలుగజేయుచున్నది. అన్ని దేశములందును మానవకల్యాణసాధనమైన పునర్నిర్మాణము దుస్తరముగ నున్నది. అన్ని దేశములందును ప్రజలు పనిపాటులులేక అన్నాతురులై దుఃఖవేదన ననుభవించుచున్నారు. శ్రీమంతములైన అమెరికా, గ్రేటుబ్రిటను, జర్మనీ, మొదలగు పాశ్చాత్త్యదేశములందు నిరుద్యోగసమస్య భయంకరరూపమునుదాల్చినది. గ్రేటుబ్రిటనునందు నిరుద్యోగుల సంఖ్య 21,11,467 లకు పెరిగినది. నిరుద్యోగులకుగాను ప్రభుత్వము 7,00,00,000 నవరసులను గత సంవత్సరమునందు వ్యయముచేసినది. ప్రజాపోషణమునకు మూలాధారములైన దూదిపరిశ్రమ, లోహపరిశ్రమ, బొగ్గుపరిశ్రమ, మొదలగు పరిశ్రమలు క్రమముగ క్షీణించుచు రాజ్యాదాయము క్రమముగ క్షీణించుచున్నది. ఈ విషమ పరిస్థితులందును సైన్యవ్యయము యథాప్రకారము పెరుగుచునే యున్నది. అమెరికా సంయుక్తరాష్ట్రములందును నిరుద్యోగులసంఖ్య 60,00,000 లకు పెరిగినట్లు లెక్కలు విశదము చేయుచున్నవి. గత సంవత్సరమునందు వందలకొలది ధనాగారములు పడిపోయినవి. అమెరికాయందు గ్రేటుబ్రిటనునందువలె నిరుద్యోగులకు రక్షకధనము లేదు. జర్మనీయందును నిరుద్యోగులసంఖ్య ప్రజలయందారవంతునకు పెరిగినది. కనడా, ఆస్ట్రేలియా, సంయుక్త దక్షిణాఫ్రికా మొదలగు దేశములందును నిరుద్యోగము వ్యాపించుటచే ప్రజలస్థితి దుర్భరముగ నున్నది. సంపన్నదేశములందువలెనే ఇతర దేశములందును నిరుద్యోగుల సంఖ్య క్రమముగ పెరిగి ప్రపంచమునందంతటను మహాసంక్షోభమును గలిగించుచున్నది.

మహాసంగ్రామమునందు దుఃఖవేదన ననుభవించిన ఫ్రాంసుదేశమును మాత్రము నిరుద్యోగసమస్య పీడింపకుండుట విచిత్రముగ గనుపట్టుచున్నది. దీనికి కారణము ఫ్రాంసుదేశపరిస్థితులందే కనబడుచున్నది. ఫ్రాన్సుదేశము చిరకాలమునుండియును వ్యవసాయపరిశ్రమను సంరక్షించుచున్నది. ఫ్రాంసుదేశమునందు మిగిలిన పాశ్చాత్త్యదేశములందువలె వ్యవసాయపరిశ్రమ కృశించలేదు. ఫ్రాంసుదేశ పోషణమునకు వలయు ఆహారపదార్థములు ఫ్రాంసునందే ఉత్పత్తి యగుచున్నవి. యుద్ధానంతరము సంప్రాప్తమైన నిరుద్యోగమును వారించుటకు నిరుద్యోగులకు రాజ్యాధికారులు పనిపాటులు గల్పింపగలిగిరి. బొగ్గు, లోహ పరిశ్రమలు రాజ్యావలంబనము గలిగి ప్రజాపోషణమునకు వినియోగపడుచున్నవి. నిర్మాణ పదార్థములకు స్వదేశమునందు స్వల్పమూల్యమును, విదేశములం దధికమూల్యమును నేర్పడునటుల ఆర్థిక పరిస్థితులు నిర్మితములైనవి. స్వదేశపరిశ్రమలకు రక్షణవిధానము నవలంబించి పరిశ్రమలపోషణము సుకరముచేసినది. దేశమునందు బంగారమును నిలువచేసి ధరలపరిమాణమును నిలువబెట్టినది. సంగ్రామసమయమునందు భగ్నమైన ప్రాంతములను పునర్నిర్మాణముచేయుచు ప్రజలకు పనిపాటులను గల్పించినది. పాశ్చాత్యరాజ్యములందు నిరుద్యోగసమస్య సంక్షోభమును గలుగజేయుచున్న విధమును రాజ్యముల చరిత్రములు విశదము చేయుచున్నవి.

పాశ్చాత్యరాజ్యములు సంగ్రామసన్నాహమునకై చేయుచున్న వ్యయము పరమానర్థములకు గారణం

సంగ్రామ వ్యయము

బగుచున్నది. రాజ్యాదాయమునందు విశేష భాగము సంగ్రామ సన్నాహములకై వినియోగపడుచు ప్రజాక్షేమము ధర్మసంరక్షణము దుర్లభము లగుచున్నవి. సంగ్రామ సన్నాహము లాత్మరక్షణమునకన్నను పరపీడనమున కధికతరముగ వినియోగపడుచున్నవి. యూరపురాజ్యములు స్వదేశ ప్రజలను రక్షించుటకవలంబించెడిరాజ్యనీతి మహాసంగ్రామములకును, సంక్షోభమునకును పరపీడనమునకును సాధనంబుగనున్నది. సంగ్రామబలమంతయును ధర్మనాశనమునకు వలెను ధర్మరక్షణమునకు వినియోగపడుట లేదు; ప్రజానాశనమునకువలెను ప్రజాపోషణమునకు వినియోగపడుటలేదు. రాజ్యాదాయమునందు విశేషభాగము సంగ్రామసన్నాహములకు వినియోగపడుచు విద్వేషము, విశ్వాసరాహిత్యము, హింస, వినాశము సంభవించుచున్నవి. పురుషార్థమునకు సువ్యక్త స్వప్రయోజనము ప్రయోజనమయినపు డింతకన్న నధికఫలము గలుగజాలదు.

సువ్యక్తస్వప్రయోజనము

విశ్వప్రవృత్తియందు పరార్థస్వార్థములకును, త్యాగభోగములకును, ధర్మాధర్మములకును, ఆత్మానాత్మలకును సంరంభ మనవరతము సంప్రాప్తమగుచున్నది. ఈ సంరంభ మంతఃప్రవృత్తికిని బాహ్యప్రవృత్తికిని సంప్రాప్తమగుచు శాంతిసంక్షోభములను గలుగజేయుచున్నది. స్వార్థపరములైన కుటుంబకులాభిమానములు స్వార్థపరములైన వ్యక్తిజాతీయాభిమాన రూపములనుదాల్చి మహాసంక్షోభ సాధనములైనవి. కుటుంబ కులవికాసములకు వ్యక్తివికాసము సాధనంబైనను పరస్పరసంయోగ సాహచర్య విరహితములైన వ్యక్తివికాసము సమిష్టివికాసమునకు నిరుపయోగమై సంరంభమునకు మూలమైనది. జాతీయాభిమానము స్వార్థారాధనముకును, పరపీడనమునకును మూలమైనది. భోగపరమైన స్వార్థారాధనమునకు పరిమాణము గనుపడదు. వ్యక్తులకు జాతులను భాగ్యభోగాభిలాషయా వహించి పురుషార్థమునకు మూలస్కంధమైన ధర్మాభిలాష సంకుచితమైనది. పేరునందు ధర్మమును కార్యమునం దధర్మమును నిత్యకృత్యములైనవి. ప్రబలమైన జాతులు స్వోపభోగమునకై పరదేశముల నాక్రమించుకొని పరపరిశ్రమలను, పరసంపదలను, పరస్వత్వములను, పరసంస్కారమును నిర్మూలముచేసి దుర్బలజాతులనునిర్మూలముచేసినవి. పరాధీనస్థితియందున్న పెద్దజాతులకును గౌరవస్థితి దుర్భరమైనది. పిపీలికాదిబ్రహ్మపర్యంతముగల జీవజాలములాత్మోపలబ్ధినిబడయుటకు సంపూర్ణాధికారమును గలిగియున్నవి. ఈయధికారమునకు సాధనసాధ్యములు త్యాగముగాని భోగముగాదు. పరార్థముగాని స్వార్థము గాదు. పాశ్చాత్యరాజ్యము లారాధించిన సువ్యక్తస్వార్థపరత్వము ధర్మవిరుద్ధమై మహాసంక్షోభమునకు మూలమగుచున్నది. ప్రపంచము సంక్షోభపరమైన పాశ్చాత్యధర్మానుష్ఠానమునుచేయుచు దుఃఖభూయిష్ఠమైన విధమును ప్రపంచపరిస్థితులు విశదము చేయుచున్నవి.

మారణసాధనములు

ప్రపంచసంపదలు మారణసాధనమునకు వినియోగింపబడుచున్న విధమును ఐరోపా మహాసంగ్రామము విశదము చేసినది. సంగ్రామమున కనే కార్బుదములు రూప్యములు వ్యయ మైనటులు పరిగణింపబడినది. సంగ్రామానంతరమునను రాజ్యములు, ప్రజ లన్నము లేకను పరితపించుచున్నను, ప్రతియేటను అర్బుదములను వ్యయము చేయుచున్నవి. సంగ్రామములందు మహారాజ్యముల లక్ష్యము పృథివ్యాధిపత్యము నుండి సముద్రాధిపత్యమునకును, సముద్రాధిపత్యమునుండి ఆకాశాధిపత్యమునకును వ్యాపించినది. ఆకాశసంగ్రామవిమానముల నిర్మాణరక్షణములకు గతసంవత్సరమునందు గ్రేటుబ్రిటను 178, అమెరికా సంయుక్తరాష్ట్రములు 330, ఫ్రాన్సు 460, ఇటలీ 400, జపాను 100, లక్షల సవరనులను, గతసంవత్సరమునందు గ్రేటుబ్రిటను సైన్యములకు 405, యుద్ధనౌకలకు 517, విమానములకు 178, మొత్తము 11,00 లక్షల సవరనులను వ్యయముచేసినది. ఈయపారమైన వ్యయమును భరించుట దుర్భర మనియును, ప్రజా

క్షయమగుచున్నదనియును ప్రాజ్ఞులందరును నంగీకరించుచున్నారు గాని సంగ్రామ సన్నాహములం దెవరును వెనుకబడుట కంగీకరించుట లేదు. అన్ని రాజ్యములును ఒకరాజ్యము నింకొకరాజ్యము మించుటకే ప్రయత్నమును జేయుచున్నవి. గతసంవత్సరమునందు లండను నగరమునందు జరిగిన నౌకాసమావేశము కొంతవరకు సంతృప్తికరముగ నున్నది.

గ్రేటుబ్రిటను, అమెరికా సంయుక్తరాష్ట్రములు, ఫ్రాన్సు, ఇటలి, జపాను రాజ్యముల ప్రతినిధులు నౌకాదళ నిర్మాణమును నియమించుటకు సమావేశమైరి.

నౌకా సమావేశము

యుద్ధనౌకల నిర్మాణమును నియమించుటకు గ్రేటుబ్రిటను, జపాను ఒడంబడికను చేసినవి. ఈ నౌకాయొడంబడికయందు ఫ్రాన్సు, ఇటలి చేరినవి. కాని ఈయొడంబడిక గ్రేటుబ్రిటనుకు అపాయకరమని కన్సర్వేటివు పక్షమువారును సంగ్రామదక్షులును ఘోషించుచున్నారు. గ్రేటుబ్రిటనునందు పన్నులభారము దుర్భరమైనది. పరిశ్రమలు స్తంభించినవి; నిరుద్యోగసమస్య విపరీతముగ నున్నది. వ్యాపారము క్షీణించినది; సకలవ్యవహారములును సందిగ్ధస్థితియందున్నవి. ఈ మహాసంక్షోభసమయమునందు కర్తవ్యము దుర్గ్రాహ్యముగ నున్నది. బ్రిటీషురాజ్యాంగపక్షములన్నియును విపన్నావస్థయందున్న విధమును వ్యవహారములు విశదము చేయుచున్నవి.

బ్రిటీషు రాజ్యాంగ పక్షములు

లేబరుపక్షము రాజ్యాధికారమును వహించుచున్నను బలహీనముగ నున్నది. లిబరలుపక్ష రక్షణము లేకను లేబరుపక్ష మొకక్షణమైనను నిలువజాలదు. లేబరుపక్ష రక్షణమును లిబరలుపక్షము స్వప్రయోజన రక్షణమునకై చేయుచున్నది. గ్రుడ్డిలో మెల్లయను విధమునను బొత్తుగాను లేకపోవుటకన్నను ఏదో నామరూపములనైనను గలిగియుండుట సంతోషదాయకము. బ్రిటీషు రాజ్యాంగములందును ప్రపంచ రాజ్యాంగములందును లిబరలు (మితవాద) పక్షమునకు స్థానము లేదనుట తెలిసినవిషయము. అయినను బుద్ధిపూర్వకముగను ఆత్మహత్యను జేసికొనుట యసంభవము. లిబరలుపక్షము కొంతకాలము వ్రేలాడినను ప్రయోజనరహితముగనే యుండుట సహజము. లిబరలుపక్షమునందును చీలికలు గలిగినవి. సర్ జాన్ సైమను లాయిడు జార్జిగారలకు పొందుపొసగకున్నది. భారతీయ రాజ్యాంగముల విషయమై సర్ జాన్ సైమనుగారు ససేమిరా యనుచున్నారు. కేంద్రప్రభుత్వమునందు బాధ్యతగిట్టదు. సాంఘాతికరాజ్యాంగము దూరాదర్శముగాని ప్రస్తుతము ప్రయోగయోగ్యముగాదు. లాయడుజార్జిగారు తటస్థముగ నున్నారు.

లేబరుపక్షమునందును చీలిక గలిగినది. స్వతంత్రకార్మికపక్షము లేబరుపక్ష కార్యవిధానమును నిరసించుచున్నది. అధికారపక్ష వ్యవహారములను నిరాకరించుచున్నది. భారతీయరాజ్యాంగములందు స్వతంత్రపక్షము పూర్ణస్వాతంత్ర్యప్రదానమును గోరుచున్నది. మోసలె గారు మొదలగువారు ప్రభుత్వపక్షమునుండి విడిపోవుచున్నారు. లేబరుపక్షము నిరుద్యోగసమస్యను, భారతీయ రాజ్యాంగసమస్యను, వ్యయభారసమస్యను, కార్మికసమస్య మొదలగు సమస్యలను ధర్మానుకూలముగను నిర్ణయింపకను స్వపక్షపరపక్షవిశ్వాసములను గోల్పోయినది.

కన్సర్వేటివుపక్షమునందును విభేదము లేర్పడినవి. ఇంతవరకును నాయకుడుగనున్న బాల్డువినుగారిని త్రోసివేసి క్రొత్తనాయకుని క్రొత్తసామ్రాజ్యపక్షమును నిర్మించుటకు బీవర్బ్రూకుప్రభువు మొదలగువారు ప్రయత్నించుచున్నారు. ఈ పక్షప్రయోజనము స్థిరమైన స్వార్థారాధనము పరపీడనము. "నాకాయుష్యము నాకారోగ్యము" అనెడి యసహజపరిస్థితులను సుస్థిరము చేయుటయై యున్నది. గ్రేటుబ్రిటను చిరకాలము నిరాటంకముగ ననుభవించిన పరిశ్రమలను సంరక్షించుకొనుటకు నూతనపక్షము గోరుచున్నది. ఆపక్షము నిర్ణయించెడి విధానము 1. బ్రిటిషువ్యవసాయ పరిశ్రమకు రక్షణము. 2. రాజ్యవ్యయమునందు మితవ్యయము. 3. ఇండియా, ఈ

జిప్టులకు, ఇక నేమియును రాజ్యాంగ సంస్కరణముల నీయకుండుట. 4. బ్రిటీషు సామ్రాజ్యాంతర్భాగములందు సంరక్షణవిధానమును. స్వపరిపాలనముగలసామ్రాజ్యాంతర్భాగములన్నియును పరిశ్రమసంరక్షణవిధానమును నిరాకరించుచున్నవి. పరాధీనస్థితియందున్న భాగములమీదను బలవంతముగ నీవిధానమును మోపినను ప్రయోజనము గలుగదు. చీనా, ఈజిప్టు ఇండియాలు యవలంబించిన బహిష్కారవిధాన మీసత్యమును విశదము చేయుచున్నది. కన్సర్వేటివుపక్షసిద్ధాంతములు వర్తమానకాలమున కనుపయోగములైనను ధనాధికారలాభములను చిరకాలమనుభవించిన పూర్వపరాయణులు సాధ్యమైనంతవరకును స్వప్రయోజనములను విడువజాలరు. ఈపక్షపు భావిపరిణామ మెట్లున్నను పక్షసిద్ధాంతములు గ్రేటుబ్రిటనుకును, సామ్రాజ్యమునకును, ప్రపంచమునకును నిరుపయోగముగ నున్నవి. బ్రిటీషు సామ్రాజ్యభారమును వహింపవలసిన లేబరు, లిబరలు, కన్సర్వేటివుపక్షములు పరస్పర సంయోగములేకను విలయావస్థయందున్నపుడు సామ్రాజ్యభావిపరిణామము దురూహ్యముగ నున్నది. భారతీయ రాజ్యాంగసమస్యను నిర్ణయించుటయందు మూడుపక్షములవారు చూపిన ప్రతిఘటనము స్వరాజ్య సంపాదనమునకు భారతీయుల కర్తవ్యమును విశదము చేయుచున్నది.

ప్రపంచప్రవృత్తియందు పరమాణువును పరబ్రహ్మమును జీవయాత్రయందు ప్రాణసంరక్షణమున కన్నమును గోరుచున్నవి. ప్రాణములన్నగతములు. సకలజీవజాలములకును జీవయాత్రకు ఫలము సుఖప్రాప్తి, దుఃఖ నివృత్తి. ఈఫలములను సాధించుటకు సాంఘిక వ్యవస్థలు, మతధర్మములు, రాజ్యాంగములు, దేశకాలపాత్రముల సంస్కారముల కనురూపముగ నేర్పడుచున్నవి. జీవయాత్రకు ఫలనిర్ణయమునందు, మరణానంతర స్థితియందు భేదాభిప్రాయములున్నను జీవనము విషయమై భేదాభిప్రాయములు లేవు. జీవయాత్రయందు సుఖసాధనమునకు

వస్త్రములు

అన్నము, బట్ట, ఇల్లు, పరమావసరములుగ పరిగణింపబడుచున్నవి. ప్రపంచమునందు పర్యా[illegible]న్న సంఘర్షణములు, సంగ్రామములు ఈలాభమును పొందుటకే ఏర్పడుచున్నవి. ప్రజలు వారిదేశములకు సహజమైన మార్గములనువిడిచి పరమార్గముల నవలంబించుచు సుఖవ్యాజమునను వారుదుఃఖము ననుభవించుచు నితరులకు దుఃఖమును కలిగించుచున్నారు. పాశ్చాత్యరాజ్యములు ప్రజాపోషణమునకు అవసరమైన అన్నపరిశ్రమను విసర్జించి అనవసరమైన భోగ్యవస్తుపరిశ్రమల నవలంబించి ప్రపంచమును దుఃఖమయము చేసినవి. అన్నవస్త్రములకితర దేశములమీద నాధారపడవలసిన దేశములకు శుభస్థితిదుర్ఘటము. ఐరోపామహాసంగ్రామము సకలరాజ్యములకును ఈగుణపాఠమును సుగమముచేసినది. ప్రాణరక్షణమునకును పరాశ్రయ మనవసరమైన దేశములస్థితిగతులు పరమప్రమాదజనకము లనువిషయము సర్వత్ర తెలిసియున్నది. వ్యవసాయపరిశ్రమను నిరర్థకము చేసి వస్తునిర్మాణపరిశ్రమల నపారముగా వృద్ధిచేసిన గ్రేటుబ్రిటనును, ఇతరపాశ్చాత్యరాజ్యములును వర్తమానసమయమునందు పరమవిషాదము ననుభవించుచున్న విధమును గ్రేటుబ్రిటనుపరిస్థితులు విస్పష్టము చేయుచున్నవి. పాశ్చాత్యరాజ్యము లనవసరములైన భోగ్యపదార్థముల నపారముగా నిర్మించి స్వదేశములందును, పరదేశములందును అసహజస్థితిని గలుగజేసినవి. ఈస్థితి ప్రపంచమునందంతటను పరావలంబనమును శరణ్యము చేసినది.

అన్నములేని దేశములందపారమైన పరిశ్రమాగారములునిర్మితములైనవి. వ్యవసాయదేశములందలసత్వము వ్యాపించినిరవలంబనము పరిపాటియైనది. పారిశ్రామిక దేశములందు వ్యవసాయమపరూపమై పారతంత్ర్యము పరిపాటియైనది. ఉభయత్రనిర్వ్యాపారము నిరుద్యోగము సంప్రాప్తము లగుచున్నవి. ప్రపంచమునవర్తమానవిషమస్థితులకీస్థితియే మూలమని ఆర్థికపండితులందరు నంగీకరించుచున్నారు. ఈ మహోపద్రవమునుండి తమ ప్రజలను గాపాడుకొనుటకు వివిధరాజ్యములును చేయుచున్న విశ్వ

ప్రయత్నములను గతశతాబ్దిచరిత్రము సహస్రముఖము లను విశదము చేయుచున్నది. పాశ్చాత్యరాజ్యముల పరాక్రమణ నీతి జాతుల నంతరింపజేసినది; మానమును పోగొట్టినది; ధర్మమును చెఱిపినది; పశుబలమును ప్రమాణము చేసినది; భోగారాధనము పరిపాటిచేసినది; పురుషార్థము లందు ధర్మము లుప్తమై అర్థకామములు పరమార్థము లైనవి. భాగ్యవంతములైన స్వతంత్రదేశములం దీదుర్భర స్థితికి ప్రతీకారములను గల్పించుట కవకాశము లున్నను పరతంత్రదేశములం దేవిధమైన ప్రతీకారమును గనుపడదు. ఈవిషాదస్థితి భరతవర్షమునందు విపరీతాకృతిని దాల్చి సకలమును స్తంభింపజేసినవిధమును సత్యాగ్రహ సంరంభారంభమునందు ఇర్విన్‌ప్రభువునకు గాంధిమహాత్ముడు పంపినలేఖ విశదము చేయుచున్నది.

ఆదికాలమున నుండియును భరతవర్షము ప్రపంచ కల్యాణమునకు బహువిధములను దోడ్పడిన విధమును ప్రపంచేతిహాసము విశదముచేయుచున్నది. మానవసౌఖ్యమునకు సాధనములైన అన్నవస్త్రములను భరతఖండము ప్రపంచమునకు సమకూర్చినవిషయము సుప్రసిద్ధము.

భరత ఖండము

బ్రతుకుట కవసరమైన వ్యవసాయ పరిశ్రమ ఆదికాలముననుండి నేటివరకును ప్రజాదరణమును గలిగియున్నది. భారతమాత తన సంతానమునకేకాక ఇతరులకును ఆహారపదార్థములను నేడును సమకూర్చుచున్నది. ప్రజలయందు 100 కి 85 మందికి వ్యవసాయము జీవనాధారముగ నున్నది. అన్నముతోపాటు బట్టలను భరతవర్షము ప్రపంచమునకు సమకూర్చినవిధము ప్రపంచేతిహాసములం దొకసుందరాధ్యాయము. కాడి కదురు కవ్వము పూజ్యములై స్వయంపోషణము పరపోషణము సులభముగ నేర్పడినవి. పూర్వకాలమునందు సువర్ణభూమియని హిందూదేశము ప్రపంచమునందు ప్రఖ్యాతిని బడసినది. పరదేశీయుల లోభమునకు గురియైనది. లోభావేశపరులైన అలెగ్జాండరులు, తైమూరులు, క్లైవులు, హేస్టింగులు గలుగజేసిన సంక్షోభము పరమవిషాదమును గలుగజేయుచున్నను ఆంగ్లేయాక్రమణము సర్వనాశనమునకును మూలమైనది. దేశమునకు సకలసందర్భములందును పరావలంబనము శరణ్యమైనది. అన్నవస్త్రములు, విజ్ఞానము,ధర్మము, మతము,శౌర్యము, పరాక్రమము, సంకల్పము, సత్త్వము నిరాశ్రయములై మరణయాతన సహజావస్థయైనది. ఈ మహా పీలయావస్థయందు ధర్మసంస్థాపనము పునరుద్ధరణమునకు సాధనముగ నున్నది.

ప్రపంచమునందు ధర్మముచెడి అధర్మము ప్రబలునపుడుధర్మసంస్థాపనమున కాత్మసాక్షాత్కారము సాధనమగుచున్నది. ప్రపంచప్రవృత్తియందు సత్యము,అహింసధర్మములం దుత్తమ ధర్మములు. "సత్యాన్నాస్తిపరోధర్మః" "అహింసాపరమోధర్మః" అనెడి వేదవాక్యములు ధర్మనిర్వచనమును చేయుచున్నవి. ప్రలయావస్థయందున్న వర్తమానసమయమునందు ధర్మసంస్థాపనమును జేయుటకు పరమధర్మమైన సత్యాహింస ధర్మము శరణ్యముగ నున్నది. భాగ్యభోగపరములైన భౌతికసంపదలు సంరంభమునకువలెను శాంతికి సాధనములు గావను విషయమును పాశ్చాత్యసంస్కారము భయంకరముగను వ్యక్తముచేసినది. ప్రపంచ మనుభవించుచున్న దుఃఖవేదన నుపశమింపజేసి శాంతిని స్థాపించుటకు ధర్మోద్ధరణమవసరమని ప్రాజ్ఞులందరును నంగీకరించుచున్నారు. మతాచార్యులు, సేనానాయకులు, ఆర్థికపండితులువ్యవసాయప్రియులు,పరిశ్రమాభిమానులు, కళాకోవిదులు, కవులు, పత్రికాసంపాదకులు, వక్తలు వారివారి సంస్కారానుసారముగను తిరణోపాయములను సూచించుచున్నారు. ఈయుపాయము లన్నియును కొంతి ప్రయోజనకరములైనను శాంతికిని ధర్మమును స్థాపించుటకును నిరుపయోగములుగ నున్నవి. ప్రపంచశాంతికిని ధర్మసంస్థాపనమునకును నిరుపయోగములైన సాధనములను విడిచినవీనసాధనముల ననలంబింపవలసిన యవసరము ప్రపంచమునకు గలిగినది. ఆసాధనమును నిర్ణయింపగల యధికారసంస్కారములు బుద్ధుడు, జినుడు, క్రీస్తు, మహా

ధర్మసంస్థాపనము

మ్మడు, జనకుడు, శ్రీరాముడు, శంకరుడు, రామానుజుడు మొదలగు మహాత్ములకు జన్మస్థానమైన ప్రాచ్యదేశము లకుమాత్రమె గలవని పాశ్చాత్యపండితులును నంగీకరించుచున్నారు. ప్రపంచశాంతికిని ధర్మసంస్థాపనమును అహింసాసత్యాత్మకమైన ధర్మమును స్థాపించుట కాధ్యాత్మికపరమైన సత్యాగ్రహము సాధనముగనున్న విధమును సకలమతములును తత్త్వములును వెల్లడి చేయుచున్నవి. ప్రపంచమునందలి సర్వ మతతత్త్వ సంప్రదాయసిద్ధమైన సత్యాగ్రహ సాధనమును ప్రపంచశాంతికి సకలరంగములందు నవలంబించుటకు గాంధిమహాత్ము డుపక్రమించిన సత్యాగ్రహసాధనము భరతవర్షమునకు వలె ప్రపంచమునకంతకును వినియోగపడగల విధమును కాలము వ్యక్తము చేయగలదు.

గత సంవత్సరమునందు గాంధిమహాత్ము డుపక్రమించిన సత్యాగ్రహ [illegible] వహింపవలసిన లేబరు, లిబరలు, [illegible] స్థనము ప్రపంచచరిత్రయందపూర్వమైన కార్యసిద్ధికి సత్యప్రభావమును సహస్రముఖములను విశదము చేయుచున్నది. దండన

సత్యాగ్రహ ప్రస్థానము

మున కత్యస్తమైన ప్రపంచమైన ప్రపంచమునందు త్యాగాభ్యాసమునుచేయుట దుస్తరమైనను సాధ్యమని మహాత్ముల ప్రభావము విశదము చేయుచున్నది. త్యాగమూర్తులైన బుద్ధునకు, క్రీస్తునకుగల ప్రతిభ మహారథులైన నెపోలియనుకు, హానిబలునకు సీజరుకు రావణాదులకును లేదు. ఈపరమార్థమునే గాంధిమహాత్మునిజీవితమును, సత్యాగ్రహప్రస్థానమును విశదము చేయుచున్నవి. గతసంవత్సరమునందు గాంధిమహాత్ముడు సత్యాగ్రహప్రస్థానము నుపక్రమించినపుడు వారిని ఉన్మత్తుడని పరిహసించిన మహానుభావులు సత్యాగ్రహ మహిమను గ్రహింపజాలరు. ఒకసంవత్సరములో సత్యాగ్రహ ప్రభావము ప్రపంచమునకు విదితమైనది. గాంధిమహాత్ముడు పూనిన సత్యాగ్రహమేతును వేలకొలది స్త్రీలుపురుషులు, బాలురువృద్ధులు, శ్రీమంతులు సామాన్యులును అవలంబించి ప్రభుత్వమును స్తంభింపజేసిన విధము ప్రపంచమున కాశ్చర్యమును గలుగజేసినది. గాంధిమహాత్ముడు మే 5 వ తేదీని నిర్బంధింపబడెను. నానారాష్ట్రములలోని నాయకులు కాంగ్రెసుసభాధ్యక్షుడు నిర్బంధింపబడిరి. ఆ సమయమునందు ప్రభుత్వమవలంబించిన రాజ్యతంత్రము పరమాసహ్యమును గలుగజేసినది. ప్రభుత్వము భేదతంత్రము నెప్పటివలెనే యవలంబించినది. నిరంకుశాధికారులు దేశభక్తులనందరను నిర్బంధించి మితవాదులను చేరదీసి భేదనతంత్రము నవలంబించిన విధమును మహాప్రహసనముగను బరిణమించినది. గాంధిమహాత్ముడును నెహ్రూగారులును వల్లభభాయి సరోజినీగారులును ప్రభుతంత్రమును ప్రతిఘటించినవిధమును యరవడ నైని చెరసాలలందు నిర్బంధితులకును సప్రు జయకరులకును నడిచిన రాయబారములు విశదము చేయుచున్నవి. సంకల్పసిద్ధిగల గాంధిమహాత్ము డేతంత్రములందు చిక్కుకొనకుండుటయందు విచిత్రము గనుపడదు.

[illegible] జయకరు రాయబారములు :

[illegible]

"భారతదేశమున మరల శాంతిపరిస్థితులను కలిగించుటకు రెండు నెలలనుండి మేము చేయుచున్న ప్రయత్నములయొక్క వివరణము.

1. కాంగ్రెసు ప్రతినిధులు రౌండుటేబిలు సభలో పాల్గొనుటకుగూర్చి పండిత మోతీలాలు నెహ్రూగారిని 20-6-1930 వ తేదీని లండను డెయిలీహెరాల్డు పత్రిక ప్రత్యేకవిలేఖకుడు జార్జిస్లోకోంబుగారు సందర్శించి ప్రశ్నింపగా నప్పు డతనితో మోతీలాలుగారు తమ అభిప్రాయములను తెలిపిరి. ఆ సంభాషణ లిదివరకే పత్రికలలో ప్రకటింపబడెను.

2. అటుపిమ్మట కొలదిరోజులకే స్లోకోంబుగారు బొంబాయిలో మోతీలాలుగారిని మరల సందర్శించి సంభాషించిరి. అపుడు స్లోకోంబుగారు కొన్ని షరతులను వ్రాసి మోతీలాలుగారికి చూపించగా ఆ షరతులను మోతీలాలుగా రామోదించిరి. అపుడు మోతీలాలుగారును స్లోకోంబుగారును జయకరుగారును మాత్రమే అచట నుండిరి. ఆ షరతుల పత్రమున కొకప్రతిని స్లోకోంబుగారు జయకరుగారికిచ్చిరి వాటి నాధారముగా చేసికొని జయకరుగారుగాని మరియొకరుగాని రాజప్రతినిధితో సంభాషింపదగునని యూహింపబడెను.

3. అపుడు సప్రూగారు సిమ్లాలో నుండిరి గాన యీ షరతుల పత్రమునకు మరియొక ప్రతిని, ఒక లేఖను స్లోకోంబుగారు సప్రూగారికి టపాలో పంపించిరి.

"ఈ షరతులపై నాధారపడి మనము రాజప్రతినిధితో సంభాషించుటకు పండిత మోతీలాలు నెహ్రూగారు సమ్మతించిరి" అని ఆలేఖలో స్లోకోంబుగారు వ్రాసిరి.

స్లోకోంబుగారు సప్రూగారికి వ్రాసిన లేఖలోనివిషయములు

25-6-1930 వ తేదీని యీ స్టేటుమెంటును బొంబాయిలో నేను పండిత మోతీలాలు నెహ్రూగారికి చూపించితిని. మధ్యవర్తులెవరైన దీనిపై నాధారపడి రాజప్రతినిధితో సంభాషించుటకు నాకెట్టి ఆక్షేపణయును లేదు అని మోతీలాలుగారు తెలిపిరి.

రౌండుటేబిలు సభవారు సంపూర్ణస్వాతంత్ర్యముతో చేయగలుగునట్టి సూచనలను గూర్చి బ్రిటను దొరతనమువారును ఇండియా దొరతనమువారును ఇపుడే ఊహావలన నిర్ణయించుటకు, అవి యిటు లుండగలవని భావించుటకు కొన్ని పరిస్థితులలో వీలులేకపోయినను రౌండుటేబిలు సభవారు చేయగలుగునట్టి సూచనలపైని బ్రిటిషు పార్లమెంటువారు చేయగలుగునట్టి నిర్ణయమిటులుండ గలదని బ్రిటను ఇండియా దొరతనముల వారిపుడు ఊహింపజాలక పోయినను, భారత దేశమునకు సంపూర్ణస్వాతంత్ర్యము నొసంగవలెనను విషయమును భారతదేశముయొక్క ప్రత్యేకపరిస్థితులను ఆవశ్యకములను అతి దీర్ఘకాలమునుండి భారతదేశమునకు బ్రిటను దేశముతోగల సంబంధమునుబట్టి రౌండుటేబిలు సభవారు నిర్ణయించిన రీతిని పరస్పరము అంగీకరించి యేర్పాటు చేసికొను పద్ధతిని అధికారమును మార్చుటకు సంబంధించిన షరతులకు లోబడు పద్ధతిని తాము సమర్థించెదమని బ్రిటను ఇండియా దొరతనములవారు రహస్యముగా గాంధిగారికిని వాగ్దానము చేయుటెపుడును లేక అట్టి వాగ్దానమును దొరతనమువారు చేయుదురని బాధ్యతగల మరి యొకరు తెలిపినయెడలను గూడ తన మట్టుకు మోతీలాలుగారు దానికి సమ్మతించెదరు. అట్టి వాగ్దానమును దొరతనమువారొసంగుటయును మోతీలాలుగారు దాని నామోదించుటయును కొనసాగునెడల అటుపిమ్మట సర్వవిషయములలోను సమాధానప్రయత్నమును జరుపుట కవకాశమేర్పడును. అందువలన వెంటనే సత్యాగ్రహము విరమింపబడును. దొరతనమువారిపుడవలంబించు చున్న కఠినశాసనవిధానముగూడ రద్దుపరచబడును. ఉదారభావముతో రాజకీయఖైదీల విడుదలగూడ జరుపబడును. అటుపిమ్మట పరస్పరము ఆమోదింపబడిన షరతులపైని కాంగ్రెసుప్రతినిధులు రౌండుటేబిలు సభలో పాల్గొనుటకుగూడ నవకాశమేర్పడును అని స్లోకోంబుగారు సపురు జయకరుగారికి వ్రాసిరి.

రాయబారములను ప్రారంభించుట

ఈ లేఖపై నాధారపడియే మేమిద్దరమును జూలై నెల మొదటి వారములో పెక్కుసారులు సిమ్లాలో రాజప్రతినిధికి బాగుగా వివరించితిమి. పిమ్మట నీదిగువ లేఖనుగూడ వ్రాసితిమి.

౧

సప్రూజయకరుగార్లు రాజప్రతినిధిగారికి వ్రాసిన లేఖ.

అయ్యా,

ప్రస్తుతము భారతదేశము నందలి రాజకీయ స్థితిని తాము గమనింపగోరెదము. సహజశాంతిస్థితిని మరల నెలకొలుపుటకు ఎట్టి కాలవిలంబనమును చేయకుండ వెంటనే యేదో కొంత ప్రయత్నమును జరుపు టత్యవసరమని మేము నమ్ముచున్నాము. సత్యాగ్రహమును ప్రారంభించుటవలన కలుగునట్టి విపత్తులను మేము గుర్తించియే యున్నాము. కావుననే ఆయుద్యమముతో మే మెట్టి సంబంధమును కలిగించుకొని యుండకపోవుటయేగాక దానిపట్ల నెట్టి సానుభూతిని గూడ మేము చూపియుండలేదు. సత్యాగ్రహమువలన ప్రజలకును ప్రభుత్వమునకును గూడ సంఘర్షణ మేర్పడినది. అందువలన దొరతనమువారికి కఠినవిధానమును ప్రారంభింపవలసి వచ్చినది. ఆకారణమున ప్రజలకు ప్రభుత్వముపట్ల విద్వేష మధికమైనది. ఈ రీతిగా విషమస్థితి యేర్పడుటవలన దేశముయొక్క స్థిరవసతులకు చాల నష్టము కలుగుటకు గూడ నవకాశ మేర్పడినది.

ప్రస్తుతస్థితిలో సత్యాగ్రహనాయకులు గూడ శాంతిని నెలకొల్పుటలో తోడ్పడునట్లు వారిని ప్రోత్సాహపరుపగలుగుదు మను నమ్మకముతోను ఆశతోను ప్రస్తుతస్థితినిగూర్చి వారిలో కొందరితో మేము స్వయముగా చర్చించుటకు మా దేశముపట్లను మే మొనర్పదగిన ముఖ్యకర్తవ్య మనియే మేము నమ్ముచున్నాము.

సత్యాగ్రహమును ప్రతిఘటించుటకు దొరతనమువారికి తప్పనిసరియే యైనను రాజ్యాంగవిధానమునుగూర్చి అందరికిని సంతృప్తికరమగు నేదో యొక పద్ధతిని కనిపట్టగలుగుటకు సకలప్రయత్నములను చేయవలె ననియే మీరుగూడ చాల ఆందోళనముతో నున్నారని మీ ఉపన్యాసముయొక్క ముఖ్యాభిప్రాయమని మే మభిప్రాయపడుచున్నాము. ఇది సరియైన యభిప్రాయమే యగునని నమ్మెదము. సత్యాగ్రహము విరమింపబడినచో దొరతనమువారు ప్రస్తుతమునందవలంబించవలసివచ్చిన విధానమును, ఆ విధానమును కొనసాగించుటకు తాత్కాలికముగా చేయవలసివచ్చిన ఆర్డినెన్సులను ఇటుపైగూడ కొనసాగించుట కెట్టి ఆవశ్యకమును కలుగదనిగూడ మేము నమ్ముచున్నామని తెలుపు టవసరమే యగును.

అతిముఖ్యమగు భారతస్వరాజ్యవిధానమును నిర్ణయించునట్టి పనిని కొనసాగించుటకు అత్యవసరమగు శాంతిని దేశమునందు నెలకొల్పుటకు తోడ్పడవలెనని కోరుచు మాఅభిప్రాయములను వారికెరిగించి వారితో సాకల్యముగ చర్చించి వారికి నచ్చచెప్పుటకుగాను మేము చెరసాలకు వెళ్లి మహాత్మగాంధి పండిత మోతీలాలు నెహ్రూ పండితజవహరలాలునెహ్రూగార్లతో సంభాషించుటకు మా కనుమతి నొసగవలెనని మేము మిమ్ములను కోరుచున్నాము.

ఇటుల వీరు ముగ్గురితోను సంభాషించుటలో మాసొంత బాధ్యతపైననే వెళ్లుచున్నాముగాని ప్రభుత్వ ప్రతినిధులముగా గాని మరియే పక్షముయొక్క ప్రతినిధులముగా గాని మేము వెళ్లుటలేదని స్పష్టముగా తెలుప గోరుచున్నాము. మా ప్రయత్నము విఫలమైనచో అందులకుగూడ మేమే బాధ్యుల మగుదుము.

ఇటుల మేము ఎరవాడ నాసిక్‌లలో చెరసాలలకు వెళ్లి మహాత్మునితోను, నెహ్రూగారి ద్వరితోను మాటలాడుటకు మాకు అనుమతి నొసంగుటకు మీరు సమ్మతించుచోడల అందులకు మాకు కావలసిన సౌకర్యముల నన్నిటిని కలుగజేయునట్లు బొంబాయి సంయుక్త రాష్ట్రముల ప్రభుత్వములవారికి తాము ఉత్తరువులను పంపగోరెదము.

మేము మహాత్మునితోను నెహ్రూగార్లతోను సంభాషించునపుడు ప్రభుత్వోద్యోగు లెవ్వరునుగూడ నచట నుండరాదు. మేము రహస్యముగా సంభాషించుటకునుగూడ తాము మాకు అనుమతి నియ్యవలెను. ఇందులకు ప్రత్యుత్తరమును పూనా సెంట్రలు జైలునకు జయకరుగారి పేర పంపగోరెదము.

౨

రాజప్రతినిధిగారు పంపిన ప్రత్యుత్తరము

వైస్రీగలు లాడ్జి,
సిమ్లా ౧౬-౭-౧౯౩౦.

అయ్యా,

మీరును సర్ తేజబహదురు సప్రూగారును ౧౩ వ తేదీని వ్రాసినలేఖ నాకు చేరినది. దేశమునందు మరల శాంతిని నెలకొల్పుటకు గాంధి, మోతీలాలు నెహ్రూ, జవహర్‌లాలు నెహ్రూగార్లతో సంభాషించుటకు అనుమతి నియ్యవలెనని మీరు నన్ను కోరితిరి. మీరు ఈ విషయమున శక్తివంచన లేకుండ పనిచేసెద మనిగూడ తెలిపియుంటిరి. సత్యాగ్రహముపట్లను స్వరాజ్యముపట్లను నేనును ఇండియా దొరతనమువారును ఎట్టిభావములను కలిగి యున్నదియును భారత శాసనసభలో ౯-౭-౩౦ తేదీని నేనొసగిన ఉపన్యాసమున స్పష్టముగా తెలిపియే యున్నాను. భారతదేశమున కంతటికిని, ఈ దేశమునందు నివసించుచున్న చాల ముఖ్యములగు సంఘములకును రాజకీయ పక్షములకును వర్గములకును గూడ సత్యాగ్రహమువలన అధికమగు నష్టము కలుగుచున్నదనియే మేము నమ్ముచున్నాము. కావున ఇట్లు నష్టపడుచున్న ప్రజల సాహాయ్యముతో సర్వవిధములను శక్తివంచన లేకుండ సత్యాగ్రహమును ప్రతిఘటించుట దొరతనమునకు ముఖ్యకర్తవ్యమే యగును. దేశమునందలి వివిధ సంఘములవారికిని సామరస్యమును కలిగించి వారి సాహాయ్యముతో పరిపాలనావిధాన సమస్యను పరిష్కరింపవలెనని కూడ మేము చాల ఆందోళనము నొందుచున్నామని మీరు సరిగానే గ్రహింపగలిగితిరి. ఇండియా దొరతనమువారు సైమను నివేదికను సాకల్యముగా పరిశీలించిన పిమ్మట నెట్టి సూచనలను చేయుదురనదియును పిమ్మట రౌండుటేబిలుసభలో బ్రిటను భారతదేశముల ప్రతినిధులు కలసి చర్చించినపిమ్మట వారెట్టి సూచనలు చేయుదురనదియును, అటుపిమ్మట పార్లమెంటుసభవారు రౌండుటేబిలు సభవారి నివేదికను చర్చించి యెట్టి తీర్మానమును చేయుదురనదియునుగూడ ఇపుడు నేనూహించుట కెట్టి అవకాశమునులేదు. కాని భారతదేశ వ్యవహారములలో భారతీయులు వెంటనే యే విషయములనుగూర్చి బాధ్యతలను వహించుట కవకాశము లేదో అట్టివిషయముల పరిపాలననుగూర్చి మాత్రమే ప్రత్యేకపు ఏర్పాటులను చేయునట్టి పద్ధతిని తక్కిన సకల విషయముల పరిపాలనమునందును వీలైనంత అధికముగ బాధ్యతనే భారతీయులకు వశపరుచునట్లు చేయుటలో నేనును ఇండియా దొరతనమువారును గూడ మాకుగల ప్రత్యేకావకాశములలో శక్తివంచన లేకుండ తోడ్పడుటకే సంసిద్ధులమై యున్నామని నేను ఈనెల 9 వ తేదీని చాల స్పష్టముగానే తెలిపికొంటిని. ఆవిషయము లేవో వాటినిగూర్చి చేయదగిన క్షేమములగు నేర్పాటు లెట్టివో యున్నగు విషయములు రౌండుటేబిలు సభలోనే చర్చింప బడవలసి యుండునుగాన రెండు దేశములవారును పరస్పర విశ్వాసముతో కలసి ఆలోచించినచో సమాధానము కలుగకుండుట కెట్టికారణమును లేదనియే నేను నమ్ముచున్నాను.

ఇందులకవసరమగు స్థితిని దేశమునందు మరల కలుగజేయుటకు మీరు కాంగ్రెసు నాయకులతో సంభాషించుటవలన తగిన అవకాశము ఏర్పడవచ్చునని మీరు నమ్ముచున్నపుడును, ఈరీతిగా మీరు తోడ్పడ గోరుచున్నపుడును మీ ప్రయత్నములకు నెట్టి నిరోధములనైన కలుగచేయుట నాకును ఇండియా దొరతనమునకును గూడ సముచితము కాజాలదు. సత్యాగ్రహమును ప్రతిఘటించుటలో మొదటినుండియును ఎవరు ఇండియా ప్రభుత్వ పక్షముననే యుండిరో యొవరి సాహాయ్యము అమూల్యము అని నేను భావించుచుందునో అట్టి మీ విషయమున నేను సకిడుముకతీరిగా ప్రవర్తించుట కెట్టి యవకాశమును లేదు.

ఈ లేఖకు మీయొద్దనుండి మరల ప్రత్యుత్తరము వచ్చినవెంటనే భారతదేశమునందు మరల శాంతిని నెలకొల్పుటకు దేశసేవానిరతితో మీరు చేయదలచిన ప్రయత్నము నిర్విఘ్నముగా కొనసాగుటకు తగిన యుత్తరువులను నేను రాష్ట్రీయప్రభుత్వములకు పంపించెదను.

చిత్తగించవలెను.

(సం) ఇర్విను.

సప్రూజయకరుగార్లు మొదటిసారి
గాంధిమహాత్మునితో సంభాషించుట

మాకును రాజప్రతినిధికిని ఇటుల ఉత్తర ప్రత్యుత్తరములు జరిగిన పిమ్మట 1930 జూలై నెల 23,24 తేదీలను మేము ఎరవాడ

చెరసాలకు వెళ్లి గాంధిమహాత్మునితో సంభాషించితిమి. అపుడు దేశస్థితినంతను మహాత్మునకు వివరించి చెప్పుటయేగాక రాజప్రతినిధికిని మాకును జరిగిన సంభాషణయొక్క సారాంశమును గూడ తెలిపితిమి. అపుడు గాంధిగారు నయిని చెరసాలలోనున్న పండిత మోతీలాలు నెహ్రూ, పండిత జవహర్‌లాలు నెహ్రూగార్లకు చూపించుటకు ఈ దిగువను వివరింపబడిన నోటును లేఖను వ్రాసి మాచేతికిచ్చిరి.

3

రాజ్యాంగప్రయోజనము

(1) ఈప్రశ్నకు సంబంధించినంతవరకు నావ్యక్తి అభిప్రాయమేమనగా, తాత్కాలిక స్థితిలో పూర్ణస్వరాజ్యము (లోకలు సెల్ఫు గవర్నమెంట్) విషయమున అవసరమయిన భద్రములను గూర్చియే రౌండుటేబిలుసభలో చర్చజరుగునెడల అందులకు నాకెట్టి ఆక్షేపణయునులేదు. కాని ఆసభలో ఇండిపెండెన్సు సమస్య నెవరైన నెత్తినచో దానిని సభవారు త్రోసివేయగూడదు. రౌండుటేబిలు సభలో కాంగ్రెసువారు పాల్గొనుటకు ముందు ఆసభయొక్క సంపూర్ణనిర్మాణమును గూర్చి నేను పూర్తిగా తెలుసుకొనగోరెదను.

(2) రౌండుటేబిలు సభ యేర్పాటు కాంగ్రెసువారికి సంతృప్తికరముగా నుండినచో సహజముగానే సత్యాగ్రహము (సివిల్ డిసొబీడియన్సు) విరమింపబడును. అనగా శాసనోల్లంఘనము కొరకు యిపుడు జరుపబడుచున్న కొన్ని చట్టముల ఉల్లంఘనము మాత్రము నిలిపివేయబడును గాని మద్యపానమును విదేశవస్త్రములను గూర్చి దొరతనమువారు నిరోధక శాసనములను ప్రకటించినయెడల తప్ప అనగా మద్యపాన విక్రయములను విదేశవస్త్రధారణ విక్రయములను దొరతనమువారే నిషేధించినయెడల తప్ప లేనిచో మద్యపానమును విక్రయమును విదేశవస్త్రధారణమును విక్రయమును జరుగకుండ శాంతియుతముగ కాంగ్రెసువారు పికెటింగు చేయుచునే యుందురు. మరియు ప్రజలు ఉప్పును తయారుచేయుచునే యుండవలెను. ఉప్పుచట్టము నందలి శిక్షానిబంధనను దొరతనమువారు అమలు జరుపగూడదు. దొరతనమువారు ఉప్పుగల్లలపైనను ఇతరుల ఉప్పుగల్లలపైనను గూడ కాంగ్రెసువారు దాడిసలుపరు. ఈ కడపటి షరతును అంగీకరించితిమని దొరతనమువారు వ్రాతమూలకముగా తెలియజేసినచో దీనిని తక్కిన షరతులపట్టికలో చేర్చుకుండుటకు గూడ నేను సమ్మతించెదను.

(3. ఏ) సత్యాగ్రహమును విరమించిన వెంటనే రాజకీయ ఖైదీల నందరిని, విచారణలో నున్న వారినందరిని అనగా దౌర్జన్య మొనరించినందులకును, దౌర్జన్యమును ప్రోత్సాహపరచినందులకును శిక్షింపబడిన వారిని తప్ప తక్కినవారినందరిని వదలివేయవలెను.

(బి) ఉప్పుచట్టము, ముద్రణాలయచట్టము, ఆదాయచట్టము మున్నగు చట్టములక్రింద దొరతనమువారు వశపరుచుకొనిన ప్రజల సొత్తుల నన్నిటిని మరల వారి కిచ్చివేయవలెను.

(సి) శిక్షింపబడిన సత్యాగ్రహుల వద్దనుండియు ముద్రణ చట్టము క్రిందను తీసికొనబడిన జుల్మానాల ధరావతుల మొత్తముల నన్నిటిని మరల వారికిచ్చివేయవలెను.

(డి) సత్యాగ్రహ సంపర్కమున రాజీనామాల నిచ్చినట్టియు లేక పనిలోనుండి తొలగింపబడినట్టి గ్రామోద్యోగులలోను ఇతర ఉద్యోగులలోను మరల నెవరైన పనులలో చేరగోరినయెడల వారి పనులను వారి కియ్యవలెను.

షరా: వెనుక అసహాయోద్యమమునందు రాజీనామాల నిచ్చిన వారికిని డిస్మిసు చేయబడినవారికిని గూడ ఈ (డి) షరతు వర్తించును.

(ఇ) రాజప్రతినిధి చేసిన ఆర్డినెన్సు లన్నిటిని రద్దుపరచవలెను.

నేనిపుడు తెలిపిన యీ యభిప్రాయములు కేవలము వ్యక్తి అభిప్రాయములు. ఏలనగా ఖైదులో నుంచబడినవానికి దేశమునందు జరుగుచున్న విషయము లేవియును తెలియచేయబడవు గాన ఖైదులో నున్నవాడు రాజకీయములను గూర్చి యెట్టి అభిప్రాయమును వెల్లడింపగూడదు. అతనికి విషయములు సరిగా తెలియవు. నేను నిర్బంధమునందుండుకున్న నా అభిప్రాయమున కుండవలసిన విలువ యిపుడు కుండగూడనిదే నా అభిప్రాయము. జయకరు సప్రూగార్లు ఈ నోటును పండిత మోతీలాలు నెహ్రూ, పండిత జవహర్‌లాలు నెహ్రూ, వల్లభభాయి పటేలుగార్లకును ప్రస్తుతము ఉద్యమమును నడపించుచున్న కాంగ్రెసు నాయకులకునుగూడ చూపించవచ్చును కాని పత్రికలలో మాత్రము ప్రకటింపగూడదు. ఇపుడు దీనిని రాజప్రతినిధికిగూడ చూపింపగూడదు. దొరతనమువారీషరతుల కిపుడు సమ్మతించినను గూడ నన్ను చెరసాలనుండి విడిచినప్పటికి నేనిపుడు కోల్పోయిన ఆత్మవిశ్వాసము నాకు మరల కలుగుటయును రౌండుటేబిలుసభకు ఆహ్వానింపబడు నట్టి విభిన్నపక్షముల నాయకులందరును ముందుగా కలసి ఆలోచించి రౌండుటేబిలు సభలో కోరదగిన కడపటి పరిమితి షరతును గూర్చి యేకాభిప్రాయ మగుటయును జరిగినగాని నేను పాల్గొనజాలను. నేను వెనుక రాజప్రతినిధికి వ్రాసిన లేఖలో వివరించిన 11 అంశములనుబట్టి యిటపైని ఏర్పరుపబడనున్న స్వరాజ్య విధానముల నన్నిటిని సమయము వచ్చినపుడు పరీక్షించుటకు నాకు స్వాతంత్ర్య ముండవలెను.

(సం) యం. కే. గాంధి.

23-7-30, ఎరవాడ సెంట్రలు ప్రిజను.

౪

మహాత్ముడు పండిత మోతీలాలుగారికి వ్రాసిన లేఖ

మహాత్ముడుపైని వివరించిన నోటుతోపాటు ఈ లేఖనుగూడ సప్రూ జయకరుగార్లకిచ్చెను

"నా స్థితి చాల అసంపూర్ణముగ నున్నది. నా స్వభావమట్టి బయటచేరకముందు జరుగుచున్న విషయములనుగూర్చి నేను ఖైదులోనుండి నిర్ధారించి నా అభిప్రాయమును తెలుపజాలను. కావున నా కేవరతులు సంతృప్తికరముగ నుండునో వాటిని కేవలము చిత్తుముసాయిదాగానే వ్రాసి మన మిత్రులద్వారా మీవద్దకు పంపితిని. వెనుక స్లోకోంబుగారు ఈ చెరసాలలో నాతో సంభాషించినపుడుగూడ నేమి తెలుపుటకును నా కంతమాత్రమును మనస్కరించలేదు. కావున మీతో సంభాషించవలసినదనిగూడ నేనపుడు స్లోకోంబుగారితో చెప్పితిని. కాని స్లోకోంబుగారు చాల బతిమాలుటచే నేను నిరాకరింపజాలకపోతిని కాన నా యభిప్రాయము నతనికి తెలిపితిని. మీతో సంభాషించుటకు పూర్వమే పత్రికలలో ప్రకటించుటకునుగూడ అనుమతి నిచ్చితిని. గౌరవప్రదమైన రాజీ కుదురుటకు తగిన అవకాశము కలిగినచో దాని కథ్యంతరము కలిగించుటకు నేను సమ్మతింపనుకాని తగిన కాలము వచ్చినదా అను విషయమున నాకింకను సంశయము మిక్కిలి హెచ్చుగానే యున్నది. చివరకు నిర్ధారణమైన ప్రత్యుత్తరము నియ్యవలసినవారు పండిత జవహరలాలు నెహ్రూగారే. మీరును నేనును జవహరలాలుగారికి సలహానుమాత్రమే యియ్యగలుగుదుము. నేను సప్రూజయకరుగార్ల చేతికిచ్చిన నోటు (మెమో)లో నేను తెలుపగల కనిష్ఠపరిమాణము షరతులనే తెలిపితిని. నేనంతకంటె తగ్గింపజాలను. పండిత జవహరలాలుగారికిష్టమున్నచో ఇంకను తగ్గించుటకు కావలసిన కర్తృత్వ కలదు ప్రస్తుతము ప్రజలచిత్తవృత్తినిబట్టి చూచినను కాంగ్రెసుయొక్క ఆంతరంగిక భావమునుబట్టియును గూడ నా స్థితి అసంపూర్ణముగానే యున్నది. లాహోరు కాంగ్రెసు మహాసభలో ఆమోదింపబడిన తీర్మానము నతిక్రమించకుండ నెంతటి కఠిన షరతులను మీరు కోరినను గూడ ఆమోదించుటకు నాకెట్టి సంశయమును లేదు. కావున ఈ నోటు మీకును జవహరలాలుగారికిని సంతృప్తికరముగా నుండినయెడల తప్ప, లేనిచో మీరు దీని కెట్టి విలువను ఒసగనవసరము లేదు. నేను రాజప్రతినిధికి వ్రాసిన మొదటి లేఖలో తెలిపిన 11 షరతులనుగూర్చి మీరును జవహరలాలుగారును ఆమోదించియుండలేదని నే నెరుగుదును. వాటినిగూర్చి యిప్పటికైనను మీ అభిప్రాయము మారినదో లేదో నాకు తెలియదు. నాకుమాత్ర మిపుడు పూర్తిగ సంశయనివారణము కలిగినది. అవి యిండిపెండెన్సుయొక్క సారాంశములే. వాటిని వెంటనే అమలులో పెట్టుటకు భారతజాతికి అధికారమొసగజాలనట్టి యెట్టిషరతులనుగూడ నే నామోదింపజాలను. ఈ నోటు (మెమో)లో నేను పదకొండు షరతులలోను మూడు షరతులను మాత్రమే వివరించి యుండినను తక్కిన 8 షరతులను నేను విడిచి కొనలేదు. ఈ మూడును సత్యాగ్రహమునకు సంబంధించిన వగుటచే ఈనోటులో ఈమూడింటిని మాత్రమే నేను చేర్కొంటిని. నేడు మనము నిర్ధారణ చేసిన స్థితిని భంగపరచునట్టి యెట్టి సంధిలోను నేను పాల్గొనజాలను.

చిత్తగించవలెను.

(సం) యం. కే. గాంధి.

౫

28-7-30 తేదీగల నెహ్రూపండితుల మెమోరాండము

కేంద్రకారాగృహము. నైనీ అలహాబాదు:—సర్ తేజ్ బహదూర్ సప్రూ, జయకరుగార్లతో మేము చాలసేపు ముచ్చటించియుంటిమి. బ్రిటిషు ప్రభుత్వమునకును, హైందవులకును నడుమ ప్రస్తుతము జరుగుచున్న పోరాటమును సాధ్యమైనచో నంతమొందింపుటకో లేక తాత్కాలికముగనైనను నిలుపుటకో, గాంధిగారిని మమ్ముల నిరువురను మా మా కారాగృహములలో సందర్శించుటకు తమ్ము ప్రేరేపించిన సంభవముల నన్నిటిని వారు మాకు తెలియజేసిరి. సంధి జరుగవలెనని వారియభ్యర్థనము నిచ్చను మేము మెచ్చుకొనుచున్నాము. సంధి సమకూరుట కుపకరింపగల మార్గముల నన్నిటిని మేము సంతోషముతో నన్వేషింతుము కాని, జాతీ యోద్యమములో నెంతయో త్యాగమునాచరించియున్న హైందవులకు ఈ సంధి గౌరవప్రదమయినదిగ నుండవలయును. మరియు, ఈ సంధియొక్క ఫలితము మాదేశముయొక్క స్వాతంత్ర్యముగనే యుండవలయును. కాంగ్రెసుయొక్క ప్రతినిధులముగ మాకు ఈ సంస్థయొక్క తీర్మానములలో ముఖ్యమగు భాగములను మార్చుటకు అధికారములేదు. అయినను కాంగ్రెసుయొక్క మూలసూత్రములను మన్నించినచో విషయములలో మార్పును గావింపవలయునవెడి సిఫార్సును గావించుటకు కొన్ని సందర్భములలో మేము సంసిద్ధులముగ నుండగలము. మొదటి యడుగులోనే మమ్ముల నొక చిక్కు ఎదుర్కొనుచున్నది. మేమిరువురము కారాగృహములో నున్నాము. కొంతకాలముగ బహిఃప్రపంచమునకును, జాతీయోద్యమమునకును దూరమైతిమి. మాలో నొకనికి రమారమి మూడు నెలలుగా దైనికపత్రిక యెద్దియు నొసంగబడియుండ లేదు. గాంధిగారుగూడ చాల నెలలుగా కారాగృహములో నుండియున్నారు. ఇంతేకాదు. ప్రథమకార్యనిర్వాహకసంఘములో మాతోబాటు సభ్యులుగా నుండినవారు రమారమి యందరును ఇపుడు కారాగృహములలోనున్నారు. వర్కింగుకమిటీయే అక్రమసంఘముగా ప్రకటింపబడినది. హైందవజాతీయమహాసభయొక్క నిండుసమావేశమునకు మాత్రమే యధికారములో రెండవస్థానము నాక్రమించు

అఖిల ఇండియా కాంగ్రెసుకమిటీ కాంగ్రెసు సంస్థలలో నాఖరు నిర్ణయమును గావింపగల సంస్థ. దీని సభ్యులు 350 మందిలో రమారమి 100 కి 75 మంది కారాగృహములలో నున్నారు. జాతీయోద్యమమునుండి విడివడియున్న మేము మా సహోద్యోగులతోడను, అందులో ముఖ్యముగా గాంధీజీతోను సమగ్రముగా నాలోచింపనిది స్పష్టముగ నెట్టి నిర్ణయను గైకొనుటకును బాధ్యత వహింపజాలము.

ఇక రౌండుటేబిలు సమావేశము విషయములో, ముఖ్యముగ సంగతులనుగూర్చి ముందుగనే యొకయొడంబడిక కుదిరినగాని యెట్టి ఫలితమునైనను పొందజాలమని మాకు తోచుచున్నది. అట్టి యొడంబడిక చాలముఖ్యమని మేమభిప్రాయపడుచున్నాము. అయ్యది స్పష్టమైనదిగా నుండవలెను. తప్పు అభిప్రాయములకుగాని అపార్థములకుగాని యవకాశ ముండరాదు

సర్ తేజ్ బహదూరు సప్రూ, జయకరుగార్లు తమ సొంత బాధ్యతపైననే వ్యవహరించుచుండుటయు, వారు ఇర్విన్ ప్రభుని తరఫున గాని, వారి ప్రభుత్వము తరఫునగాని రాయబారము నెరపజాల కుండుటయు వారిరువురును ప్రకటనము గావించిరి. తమ లేఖలో ఇర్విను ప్రభువును స్పష్టపరచియున్నారు. కాంగ్రెసునకును బ్రిటిషు ప్రభుత్వమునకును పైన సూచించినటువంటి యొడంబడిక కుదుర్చుటకు మార్గమును తయారుచేయుటలో వారు (సప్రూ జయకరుగార్లు) జయప్రదముగ మాత్రము సాధ్యము కావచ్చును. గాంధీజీతోను మాయితర సహోద్యోగులతోను సంప్రతించక స్పష్టముగ నెట్టి సంధిషరతుల నైనను సూచించుటకు మాకు సాధ్యముగాదు గనుక, సర్ తేజబహదూరు సప్రూ జయకరుగార్లచే గావింపబడిన సూచనలగూర్చియు, మాకు చూపబడిన జూలై 23 వ తేదిగల అను చీటిలో గాంధీజీ గావించియున్న సూచనలగూర్చియు చర్చింపవలసియుంటిమి. మొత్తము మీద గాంధీజీయొక్క యభిప్రాయములలో రెండవదానితోను మూడవదానితోను మేము యేకీభవింపవచ్చును. కాని మా సూచనలను గావించుటకు పూర్వము పై సంగతులనుగూర్చిన వివరములను, అందులో ముఖ్యముగా గాంధీజీయొక్క మొదటియభిప్రాయమును వారితోను, ఇతరులతోను గలసి చర్చింపగోరెదము. ఈ మా చీటిని (నోటును) రహస్యముగా నుంచవలయుననియు, 23-7-30 తేదిగల గాంధీజీయొక్క చీటిని (నోటును) ఎవరికైతే చూపించెదరో వారికిమాత్రమే దీనిని కూడ చూపింపవలయుననియు సూచించుచున్నాము.

౬

మహాత్మునికి పండిత జవహర్లాల్ గారి లేఖ

జూలై, 28 తారీఖున నైని సెంట్రల్ జెయిలునుండి శ్రీయుత పండిత జవహర్లాల్ గారు ఎరవాడయందున్న గాంధిమహాత్మునికి ఈ క్రింది లేఖను వ్రాసిరి:—

బాపూజీ గారి దివ్యసముఖమునకు

ఒక చెరసాలనుండి యింకొక చెరసాలకు వ్రాయుట యైనను, ఇంతకాలము గతించిన తరువాత మీకు ఉత్తరము వ్రాయుట నాకు చాల సంతసము కలుగజేయుచున్నది. ఉత్తరము దీర్ఘముగా వ్రాయవలెనని యిచ్ఛ పొడమచున్నది. కాని అట్లుచేయుట కియ్యది సమయము కాదు. కావున ఈలేఖలో ప్రస్తుతవిషయమునుమాత్రము విచారింతును.

డాక్టరు తేజబహదూరు సప్రూగారును, శ్రీయుత జయకర్ గారును నిన్నవచ్చి మా నాయనగారితోడను నాతోడను చాలసేపు మాటలాడిరి. ఈదినమున మరల వారు వచ్చి మాటలాడెదరు. ఇదివరకె విషయములన్నిటిని వారు మాకు తెలియజేసిరి గనుకను, మీ ఉత్తరమును, నోటును మాకు చూపిరి గనుకను, వారు మరలవచ్చి మాతో మాటలాడకముందే విషయము తండ్రికొడుకుల మిద్దరము విచారించు కొని ఒక తీర్మానమునకు వచ్చుట మేలనని మేము తలచితిమి. రెండవ సారివచ్చి వారు మాటలాడినప్పుడు ఏదైన క్రొత్తవిషయములు బయలుపడినచో ఇప్పుడు చేసికొనిన నిర్ణయమును మార్చుకొనుటకు మేము సంసిద్ధులమై యున్నాము. ప్రస్తుతసమయమున మేము చేసికొనిన నిర్ధారణ తేజబహదూరు సప్రూగారికిని జయకర్ గారికిని ఇచ్చిన నోటులో పొందుపరచితిమి. ఇది స్పష్టముగా నున్నది. కాని మా చిత్తప్రవృత్తులను ఈ లేఖవలన మీరు తెలిసికొనగలుగుదురు. మన నైఖరి యెట్లుండవలెనను విషయమున నాయనగారికిని నాకును భేదాభిప్రాయ మేమియును లేదు. ఇద్దరమును ఏకమనస్కులమై యున్నాము. రాజ్యాంగసమస్యాపరిష్కారమునుగూర్చి మీరు తెలిపిన యభిప్రాయము నాకు ఇష్టము గాలేదు. మా నాయనగారికి కూడ ఇష్టము గాలేదు. మునస్థితులకును వాగ్దానములకును దేశమునందలి ప్రస్తుత పరిస్థితులకును మీయభిప్రాయ మెట్లనుకూలించునో నాకు తెలియుట లేదు. ఇంతకాలము ప్రయత్నమువలన మనకు చేకూరిన స్థానమునకు విఘాతము కలుగు సంధికి మన మొప్పుకొనరాదని మీరు చెప్పినదానితో నేనును మా నాయనగారును సంపూర్ణముగా నేకీభవించుచున్నాము. ఈకారణమువలన మనము ఒక తీర్మానమునకు వచ్చుటకు పూర్వము సంగతిసందర్భములను సమగ్రముగ చర్చించుట యావశ్యకము.

ఎదిరివారు తగినంత ముందంజ వేయలేదని నేనంగీకరింపవలసి యున్నది కావున మనము బలహీనముగ ప్రవర్తించుటకాని తప్పటడుగు వేయుటకాని ఉపద్రవకరమని నాభయము.

నేను అత్యుక్తుల నన్నిటిని వీడి మితవాదమునే కావించుచున్నాను. నాముట్టుకు నేను పోరాటమునిన సంతసింతును. నాయందు ప్రాణమున్నదని తెలిసికొనుట కది తోడుపడును. భారతదేశమునందీ నాల్గుమాసములలో జరిగిన విషయములు నాకు బ్రహ్మానందమును

కలుగజేసినది. నామాతృదేశమునందలి స్త్రీల యెడలను, పురుషుల యెడలను, బాలుర యెడలను గర్వభావము వహించుటకు ఈకాలమునందు జరిగిన విషయములు కారణములైనవి. కాని చాలమంది ప్రజలకు ఈ స్వభావము లేదు. వారు శాంతిని వాంఛింతురు. కనుక నేను తీవ్రముగ ప్రయత్నించి నన్ను నేను చంపుకొని, శాంతికానలేనను భావమును వహించుచున్నాను. మీరు మీయింద్రజాలమహిమచే నవీనభారతదేశమును సృష్టించినందులకు మిమ్ము అనేకవిధముల అభినందించుచున్నాను. ఇకముందు ఏమి రానున్నదో నాకు తెలియదు. కాని జరిగిపోయిన విషయములవలన జీవితము సార్థకమైనది. సామాన్యములగు మనజీవితములు మహోన్నత వహించినవి.

నైనిటాలు చెరసాలలోనున్న నేను దౌర్జన్యరాహిత్య సాధనముయొక్క మహత్త్వమును గూర్చి బాగుగ నాలోచించినాను. ఇదివరకుకంటె నిప్పుడు నేను ఈ సిద్ధాంతమునెడల హెచ్చు అభిమానము కలవాడనైతిని. మీరు ప్రతిపాదించిన దౌర్జన్యరాహిత్య సిద్ధాంతమునకు దేశీయులు చూపిన సానుభూతి మీకు అసంతృప్తిగొలుపలేదని నేను తలంచుచున్నాను. ఎక్కడనో ఒకచోట తప్ప దేశము ఈ దౌర్జన్యరాహిత్యసిద్ధాంతమును ఆశ్చర్యకరమగు విధమున చేపట్టినది. ఇట్టి సానుభూతి చూపబడునని అదివరకెన్నడును నేను తలపలేదు.

మీ 11 షరతులయెడల నాకు అంగీకారములేదు. అవి మంచివి కావని తలచుటవలన నేనిట్లు చెప్పుటలేదు ఇవి చాల ముఖ్యమైనవే. ఐనను ఇవి స్వాతంత్ర్యము యొక్క స్థానము నాక్రమింపజాలవని నాయభిప్రాయము. ఐనను ఈ 11 షరతులను తత్క్షణము అమలులో పెట్టుటకు భారతజాతికి శక్తినియ్యాలని యే సూచనలకును మన మంగీకరింపరాదని మీరు చెప్పినమాటలతో నేనేకీభవింతును. 8 రోజుల క్రిందట మానాయనగారికి యింజక్షను ఇచ్చినప్పటినుండి నాన్నగారికి జబ్బుగనున్నది. ఆయన చాలబలహీనముగ నున్నారు. నిన్న సాయంకాలము చాలసేపు సప్రూ జయకర్లతో సంభాషించుటవలన వారు చాల డస్సిపోయినారు.

(సం) జవహర్లాలు.

పండిత మోటలాలుగారి వాక్యములు

నన్నుగూర్చి ఆదుర్దా పడవద్దు. ఇది తాత్కాలికమగు జబ్బే కాని వేరుకాదు. రెండుమూడు రోజులలో స్వస్థత కాంచగలనని యాశించుచున్నాను. నాప్రేమ నంగీకరింపుడు.

(సం) మోతీలాల్ నెహ్రూ

రెండవసారి మాటలాడినతరువాత వ్రాసినది

సర్ తేజబహద్దూరు సప్రూ, జయకర్ గార్లతో మరల నింకొకసారి మాటలాడితిమి. వారి యిచ్చు చొప్పున మా నోటులో కొన్నిమార్పులు చేసినాము. కాని వానివలన ముఖ్యవిషయములలో నిచ్చిన భేదమేమియు లేదు. మా యభిప్రాయము స్పష్టమే. అందువిషయమున నాకు సందేహమేమియు లేదు. మావైఖరి మీ యాదరణమును పొందగలదని తలచుచున్నాను.

ఆప్రకారమున జూలై 31 వ తేదిని ఆగస్టు 1 తేదీ 2 తేదీలయందును జయకరుగారొక్కరే గాంధిగారిని సందర్శించిరి. అప్పుడు గాంధిగారు ఈ క్రింది లేఖను వ్రాసియిచ్చిరి.

(1) బ్రిటిష్ సామ్రాజ్యమునుండి భారతదేశమును విడగొట్టుటకు భారతీయులకు అధికారావకాశము లేనటువంటియు గాంధిగారు నిర్వచించిన 11 షరతులను అమలుపరచుటకు అధికారావకాశము లేనటువంటియు రాజ్యాంగప్రణాళిక యేదియును గాంధిగారు అంగీకరింపజాలరు.

(2) గాంధిగారియొక్క యీ యభిప్రాయములనుగూర్చి వైస్రాయిగారికి వెంటనే తెలియజేయవలయును. ఎందువల్ల ననగా అటు పిమ్మట రౌండుటేబిలుసభలో ఈ విషయములను గూర్చి గాంధిగారు ప్రస్తావించునెడల వైస్రాయిగారు ఇపుడు గాంధిగారికి పుట్టిన క్రొత్తయూహ లని విస్మయపడకుండుటకై ముందుగా తెలియజేయవలెను. ఇదివరలో బ్రిటిష్వారికి ఒసంగబడియున్న ప్రత్యేకపు హక్కు సౌకర్యముల నన్నింటినిగూర్చి పునర్విమర్శ చేయుటకై యొక నిష్పాక్షిక విచారణసంఘము నేర్పాటు చేయవలసినదిగ గాంధిగారు రౌండుటేబిలుసభయందు నిక్కర్షగ కోరగలరను విషయమునుకూడ వైస్రాయిగారికి తెలియజేయవలెను.

ఈ లేఖ వ్రాసినపిమ్మట ఆగస్టు 13, 14, 15 తేదీల యందు పూనాలోని ఎఱ్ఱవాడ జెయిలులో మాకును గాంధీగారికిని మోతీలాలుగారికిని జవహర్లాలుగారికిని ఒకసంప్రతింపు సమావేశమును మాకును వల్లభభాయిపటేలుగారికిని డాక్టరు సయ్యదుమహమ్మదుగారికిని జైరామదాసు దౌలత్రాముగారికిని సరోజినీనాయుడుగారికిని ఇంకొక సంప్రతింపు సమావేశమును జరిగెను. ఈ సంప్రతింపుల పర్యవసాన మేమనగా:—వైస్రాయిగారికి చూపించ గలందులకై కాంగ్రెసునాయకులు మాకొక లేఖను వ్రాసి యిచ్చిరి. ఆ లేఖ యీ క్రిందరీతిగా నుండెను.

౨

కాంగ్రెసు నాయకులందరును కలసి వ్రాసిన లేఖ

ఎఱ్ఱవాడ చెరసాల 15-8-30

ప్రియమిత్రులారా!

కాంగ్రెసువారికిని బ్రిటిష్వారికిని శాంతి సమాధానములు చేకూర్చుటకై మీరు పూనుకొనినందులకు మీకు మేమెంతయు కృతజ్ఞులము. మాకును వైస్రాయిగారికిని జరిగిన యుత్తరప్రత్యుత్తరములను

బట్టియు, మీకును మాకును జరిగిన సంభాషణలనుబట్టియు చూడగా దేశమునకు గౌరవప్రదమైన సంధిషరతు లేర్పడుటకు పరిస్థితు లింకను పరిపక్వము కాలేదని మాకు తోచుచున్నది. గత అయిదుమాసముల లోను ప్రజాసామాన్యమందు నూతన ప్రబోధము విశేషముగా కలిగినను ప్రజలలోని వివిధసంఘములవారు అనుభవించినకష్టము లెక్కు వగానున్నను, సంకల్పసిద్ధికి తగినంత ఆత్మత్యాగము గాని కష్టపరంపరలు గాని ప్రజల కింకను కలుగలేదు. శాసనోల్లంఘనోద్యమము దేశమున కరిష్ట మాపాదించె నని కాని, రాజ్యాంగవిరుద్ధమైన పద్ధతి యని కాని, ఈ యుద్యమము దురుద్దేశ్యపూర్వకముగ నారంభింపబడిన దని కాని మీరును వైస్రాయిగారును తలంచుచున్నట్లుగా మేము కూడ తలంచుటలేదని మీకు విశదపరచ నవసరములేదు. రక్తసిక్తమైన విప్లవములతో ఆంగ్ల దేశచరిత్ర నిండియున్నది. ఆరుధిరమయ మహావిప్లవములను జంకుగొంకు లేక ఆంగ్లేయులు కొనియాడిరి. ఆ పాఠములనే మాకు నేర్పి ఆ మార్గముల ననుసరింప మాకు బోధించిరి. కాబట్టి సంకల్పమునందును అనుష్ఠానమునందును శాంతముగా వెలయుచున్న యీ యుద్యమమును వైస్రాయిగారుగాని, వివేకియైన యాంగ్లేయుడెవ్వడుకాని గర్హించి దూషించుట ధర్మముకాదు. కాని, యీ శాసనోల్లంఘనోద్యమమునుగూర్చి అధికారులుగాని అనధికారులుగాని ప్రకటించు దూషణ ఖండనములకు మేము నాక్ప్రతివాదములు చేయువారము కాము.

ఈ శాసనోల్లంఘనోద్యమమును జనసామాన్యము శిరసావహించి యవలంబించుటవల్లనే అది సముద్ధింపబడినదై యున్నది. కనుక మేము విశదపరచగోరెడి విషయ మేమనగా ఒకవేళ మీతో మేము చేతులు కలుపుటకు వీలున్నయెడల శాసనోల్లంఘనమును పూర్తిగా నిలిపివేయుటకుగాని, తాత్కాలికముగా నిలిపివేయుటకుగాని మేము కోరుచున్నాము. నిర్నిమిత్తముగా మన దేశమువారిని స్త్రీలను పురుషులను పిల్లలను చెరసాలలపాలు చేయుట గాని, ఆగ్రహము కల్పించుటగాని, ఇతరబాధల నొందజేయుటగాని మాకు వేడుకగాని ముచ్చటగాని కాదు. కాబట్టి శాంతి సమాధానములకు గల అవకాశములను పూర్తిగా విమర్శించుటకై మేము శక్తివంచనలేక కృషిచేయగలమని మీకును మీద్వారా వైస్రాయిగారికిని అభయమొసంగుచున్నాము. కాని, అట్టి అవకాశములు భూనభోంతరాళముల మధ్య నెచ్చటను మాకు కన్పించుట లేదు. భారతదేశాభ్యుదయమార్గమును నిర్ణయించగలవారు భారతీయులే యను దృఢమైన నమ్మిక మాంగ్లేయాధికారులమనస్సున కెక్కినట్లుగా సూచన లేవియు కన్పించుటలేదు. సదుద్దేశసంకలితులైన యధికారుల వాగ్దానప్రమాణములనుకూడ మేము విశ్వసింపజాలకున్నాము. ఈ సనాతన భారతభూమిసంపదైశ్వర్యములను శతాబ్దులనుండియు ఆంగ్లేయులు పీల్చి పిప్పిచేయుటవల్ల, భారతీయులు నేడు అధఃపతితులై తమ రాజకీయార్థిక నైతిక దైన్యమును గుర్తింపజాలకున్నారు. ఈరీతిగా భారతీయుల నిరంతరదైన్యమునకు కారణభూతులైన ఆంగ్లేయు లికనైన ప్రక్కకుతొలగి వెనుకకుమరలి భారతీయుల భావ్యభ్యుదయమున కడ్డము రాకుండుటయే ఆంగ్లేయు లిప్పుడు చేయదగిన యుపకార మనుసంగతి ఆంగ్లేయు లంగీకరింపజాలరు. కాని, మీరును మనసోదర దేశీయులు మరికొందరును ఆంగ్లేయులవలె భావింపరనుసంగతి మాకు తెలియును. రానున్న రౌండుటేబిలుసభలో హాజరై సంప్రతించుటకు తగినంత పరివర్తనము ఆంగ్లేయులయందు కలిగినదని మానమ్మికమైయున్నది. మేము ఇప్పుడు ప్రతిబంధకముల నెక్కియున్నను ఈవిషయమున మాశక్త్యనుసారము మీకు తోడ్పడగలము.—మీరు స్నేహపూర్వకముగ చేయుచున్న యీసంధిప్రయత్నములకు మేము చేయదగిన సహాయ మీక్రింద పేర్కొనిన దొక్కటే. కాబోవు రౌండుటేబిలుసభనుగూర్చి వైస్రాయిగారు మీకు వ్రాసిన యుత్తరములో వైస్రాయిగారి వాక్యములు అస్పష్టార్థభూయిష్ఠములుగ నున్నవి. అందువల్ల గతసంవత్సరము లాహోరులో భారతజాతి కోరిన కోరికల కనుగుణముగ నన్వయించి వైస్రాయిగారి వాక్యములకు విలువకట్టుటకు వీలు లేకున్నది. అదియును గాక, కాంగ్రెసునిర్వాహక కమిటీసభను సశాస్త్రీయముగా జరిపి సంప్రతించకుండగను, లేదా అవసరమైనచో అఖిలభారత కాంగ్రెసు కమిటీసభ జరిపి సంప్రతించకుండగను, కాంగ్రెసు సభాధికారము వహించి ఏదియును నిర్ణయించి మేము చెప్పజాలము. కాని, మామట్టుకు మేము ఈ క్రింది షరతులు లేని సమాధాన మేదియు అంగీకరింపజాలము. రౌండుటేబిలు సభలో నిర్ధారణచేయబడు రాజ్యాంగప్రణాళిక ఏదైనను ఈ మూడు అవకాశములును అట్టి ప్రణాళికలోనుండి తీరవలెను:

(1) బ్రిటిషుసామ్రాజ్యములోనుండి భారతీయులు విడిపోవుటకు ప్రణాళికలో అధికారావకాశము లుండవలెను.

(2) ఆ ప్రణాళికవల్ల భారతీయులకు స్వదేశ సంరక్షకసైన్యాధికారమును, సంపూర్ణార్థిక స్వాతంత్ర్యమును నుండవలెను. వైస్రాయిగారికి గాంధిగారు వ్రాసిన లేఖలో పేర్కొనిన 11 షరతులును ఆ ప్రణాళికలో చెల్లింపబడవలెను.

(3) బ్రిటిషువారికి ఈ దేశములో గల ప్రత్యేకపుహక్కు సౌకర్యముల న్యాయాన్యాయములను గూర్చియు, ప్రజలవద్ద ప్రభుత్వమువారు చేసిన ఋణముల న్యాయాన్యాయములను గూర్చియు స్వరాజ్యప్రభుత్వమువారికి అఋణములయందుండవలసిన బాధ్యతనుగూర్చియు విచారణచేయుటకొరకు నిష్పాక్షికవిచారణసంఘమును నియమించుటకు అధికారావకాశము లా రాజ్యాంగప్రణాళికలో నుండవలెను.

షరా:—ప్రభుత్వాధికారమును భారతజాతీయప్రభుత్వమువారికి ఒప్పగించునప్పుడు బ్రిటిషువారితో పరస్పరమును చేసికొనవలసిన సర్దుబాట్లనుగూర్చి నిర్ణయించుటకు భారతీయ ప్రతినిధిసంఘమే అధికారము కలిగియుండవలెను,

2. పైనిజెప్పినవంతయును బ్రిటిష్‌గవర్న్మెంటువారికి సాధ్యము నని తోచినయెడలను, ఆప్రకారముగ అంగీకారయోగ్యమై యున్నదని వారు స్పష్టముగ ప్రకటించియెడలను, శాసనోల్లంఘనోద్యమము రద్దు చేయగలము అని వర్కింగుకమిటీవారిని మేము కోరగలము. అనగా కేవలము శాసనభిక్కారార్థము చేయుచున్న శాసనోల్లంఘనమును మాత్రము నిలిపివేయుదురు. కాని, విదేశవస్త్రవిక్రయశాలల్వికనిరోధము గాని, మద్యవిక్రయశాలల్వికనిరోధము గాని యథాప్రకారముగ జరుగుచునేయుండును. సంపూర్ణ మద్యపాననిషేధమును ప్రభుత్వమువారు అనుశాసించునంతవరకును విదేశవస్త్ర నిషేధమును ప్రభుత్వమువారు అనుశాసించునంతవరకును పైజెప్పిన సాత్వికనిరోధము జరుగుచునేయుండును. ప్రజలు ఇష్టానుసారము నిరాటంకముగ ఉప్పుపండించుకొనుచునే యుండెగలరు. ఉప్పుచట్టములోని దండనవిధులు లేవియు అమలుపరచబడవు. కాని, గవర్న్మెంటువారి డిపోలమీదకుగాని ఇతర ఆస్తుల మీదకుగాని దండెత్తబడజెగలము.

శాసనోల్లంఘనము నిలిపివేయబడుటకు పూర్వము ఈక్రింది విధులను గవర్న్మెంటువారు నిర్వర్తింపవలెను. 1 హింసాకలితమైన దౌర్జన్యములు చేసినందులకుగాని, అందులకు పురికొల్పినందులకుగాని శిక్షితులైనవారు తప్ప మిగిలిన సత్యాగ్రహఖైదీల నందరను విడుదల చేయవలెను. (2) ఉప్పుచట్టము ననుసరించికాని ముద్రణశాసనము ననుసరించికాని రెవిన్యూచట్టము ననుసరించికాని సర్కారువారు దాఖలుపరచుకొనియుండిన, స్థిరచరాస్తులన్నియు మరల యివ్వబడవలెను (3) ముద్రణశాసనము ననుసరించి నిందితులైన వారివద్ద నుండి వసూలుచేసిన జరిమానాలను పూరాకతులను వాపసుచేయవలెను. (4) శాసనోల్లంఘనోద్యమము ననుసరించి తమయుద్యోగములకు రాజీనామాల నిచ్చియుండిన అధికారులను గ్రామోద్యోగీయులను మరల నుద్యోగము లందు గ్రహించుకొనవలెను. శాసనోల్లంఘనోద్యమ కారణంబున బర్తరఫు చేయబడిన యుద్యోగులుకూడ మరల నుద్యోగపదవులు కోరిన యెడల వారి కా పదవుల నొసంగవలెను.

మరి:—పైని జెప్పిన షరతులు వెనుకటి సహాయనిరాకరణోద్యమ లంబులకుగూడ వర్తింప జేయవలెను.

5. వైస్రాయిగారు తమ స్వతంత్రాధికారముతో అమలుపరచిన నిరంకుశశాసనముల నన్నిటిని (ఆర్డినెన్సులను) రద్దుచేయవలెను.

పైని జెప్పిన షరతు లన్నియు ఆమోదించి చెల్లింపబడిన పిమ్మట రౌండుటేబిలు సభయందు కాంగ్రెసు ప్రతినిధులు హాజరు అయ్యే విషయమును రౌండుటేబిలుసభ్యవర్గవిషయమును నిర్ణయింపబడును.

ఇట్లు సద్భావముతో విన్నవించు:—(సం) మోతీలాలునెహ్రూ, (సం) సరోజనీ నాయుడు, (సం) వల్లభభాయి పటేలు, (సం) జయరామదాసు దౌలతురామ్, (సం) సయ్యదు మహమ్మదు, (సం) జవహర్‌లాలు నెహ్రూ.

౫

రాయబారుల లేఖ

పండితులకును గాంధిమహాత్మునికిని అభినందనములు

బొంబాయినుండి 1930 సంవత్సరము ఆగస్టు 16 తారీఖున సప్రూజయకర్‌గారలు వ్రాసిన లేఖ ఈక్రింద పొందుపరుపబడినది:-

బొంబాయిలో మలబారు హిల్లునందలి వింటర్‌టన్ రోడ్డునుండి మేము ఈక్రింది ప్రత్యుత్తరమును ఆగస్టు 16 తారీఖున పంపితిమి.

మిత్రులారా,

పూనాయందును అలహాబాగునందును మిమ్ముల్ల కలసికొని ముచ్చటించినప్పుడు మీరు మాయెడల చూపిన యాదరమునకును, ఓపికకును మిమ్ముల నెంతయు నభినందించుచున్నాము. దీర్ఘములగు నీ సంభాషణలకలన మీకు కలిగిన కష్టమునకు మేము చింతిల్లుచున్నాము. ఆరోగ్యము చెడిన సమయములో అలహాబాగునుండి బొంబాయికి వచ్చుటయందు పండిత మోతీలాల్ నెహ్రూగారికి కలిగిన కష్టమునకు మేము దుఃఖములగుచున్నాము. శాసనోల్లంఘనోద్యమమును విరమించి, రౌండు టేబిల్ సమావేశమునందు పాల్గొనుటకై మీరు చెప్పిన షరతులుగల లేఖ మా కందినది. మీరు ఇదివరకు తెలియజేసినట్లు ఈపని మేము (1) అప్పుడు కాంగ్రెస్ అధ్యక్షులుగా నుండిన పండిత మోతీలాల్ నెహ్రూగారు జూన్ 20 వ తారీఖున స్లోకోంబుగారికి చెప్పిన ప్రాతిపదికమీదను, (2) జూన్ 25 వ తారీఖున స్లోకోంబుగారు పండిత మోతీలాల్ గారికి పంపినపత్రము ప్రాతిపదికమీదను ప్రారంభించితిమి. ఈషరతులు మాకును, రాజప్రతినిధిగారికిని సంధికుదురుటకు ప్రాతిపదికగా పండిత మోతీలాల్ గారిచే నప్పుడు అంగీకరింపబడెను. స్లోకోంబుగారు ఈరెండు పత్రములను మాకు పంపిరి. తరువాత మేము సంధి కుదురుటకు వీలుకలదేమోయని విచారించుటకు గాంధిమహాత్ముని, పండిత జవహర్లాలుగారిని, పండిత మోతీలాలుగారిని కలసికొని ముచ్చటింప గోరుచు రాజప్రతినిధి యాజ్ఞవేడితిమి. పైని తెల్పబడిన రెండవపత్రము మాసద్దనుండి మీరు తీసికొంటిరి. ఈనెల 14 వ తారీఖున మీరిచ్చిన ఉత్తరములోని షరతులు మనచే నంగీకరింపబడినవే యని యిప్పుడు మాకు కనబడుచున్నది. రాజప్రతినిధి దీనిని విచారించుటకై దానిని పంపవలసియున్నది. వారి నిర్ణయమునకై మేము వేచియుండవలెను. ఈ లేఖలలో ముఖ్యమైనవానిని పత్రికలలో ప్రచురింపవలెనను మీ కోరికను మేము గమనించితిమి. మీ లేఖను రాజప్రతినిధి యాలోచించినతరువాత ఉత్తర ప్రత్యుత్తరముల నన్నిటిని ప్రచురిం

చెదము. ఈలేఖను పూర్తిచేయుటకు ముందు ఒకవిషయమును మీకు చెప్పవలసియున్నది. శాసనోల్లంఘనోద్యమమును విరమించుటవలన దేశములో స్థితి చాల బాగుపడునని నమ్ముటకు మాకు కారణములుండెను. దౌర్జన్యరహితముగా ప్రవర్తించిన ఖైదీలందరును విడుదల చేయబడుదురనియు, చిటగాంగు, లాహోరు కుట్రకేసుల విషయమై ప్రతిపాదింపబడిన ఆర్డినెన్సులు తప్ప తక్కినవన్నియు రద్దుచేయబడుననియు, దేశములో నన్ని రాజకీయసంస్థలకంటె కాంగ్రెసువారికి రౌండుటేబిలు సమావేశములో హెచ్చు ప్రాతినిధ్య మియ్యబడుననియు నమ్ముటకు మాకు కారణము లుండెను. మరియు స్లోకోంబుగారితో సంభాషించుచు పండిత మోతీలాల్ గారు చెప్పినషరతులకును, మోతీలాల్ గారి సమ్మతితో స్లోకోంబుగారు మాకు పంపిన ప్రకటనమునకును, రాజప్రతినిధి మాకుపంపిన లేఖలోని షరతులకును ముఖ్యభేదము లేవియు లేవని మేము అభిప్రాయపడినట్లు తెలిపితిమని చెప్పుట యనవసరము.

మీమిత్రులు,
(సం) తేజబహద్దూర్ సప్రూ,
,, యమ్. ఆర్. జయకరు.

అటుతరువాత జయకర్ గారొక్కరే ఆగస్టు 21 వ తేదీనాడు కాంగ్రెసు నాయకులు వ్రాసియిచ్చిన యుత్తరమును సిమ్లాకు తీసికొనిపోయి వైస్రాయిగారితో సంప్రతించిరి. సర్ సప్రూగారు 25 వ తేదీనాడు జయకరుగారిని కలసికొనిరి. అటుపైని మేము 25,27 తేదీల మధ్య వైస్రాయిగారిని మరికొందరు ప్రభుత్వకార్యనిర్వాహక వర్గ సభ్యులను చాలసార్లు సందర్శించితిమి. దీని కంతకును ఫలితముగ, అల హాబాదులోను ఎరవాడలోను కాంగ్రెసు నాయకులకు చూపింపవలసినదిగా వైస్రాయిగారు మాకీ క్రిందియుత్తరమునిచ్చిరి.

౬

రాజప్రతినిధిగారి లేఖ

వైస్రీగల్ లాడ్జి,
సిమ్లా, 28 ఆగస్టు. 1930.

ప్రియమిత్రులు సర్ తేజబహదర్ గారికి,

జయకర్ గారును మీరును గలసి ప్రస్తుతము జైలులోనున్న కాంగ్రెసు నాయకులతో జరిగించిన సంప్రతింపుల ఫలితములను గూర్చి నాకు తెలియజేసినందుకును, వారందరును గలసి ఆగస్టు 15 వ తేదీనాడు వ్రాసిన లేఖను దానికి మీరు వ్రాసిన ప్రత్యుత్తరమునుగూడ నాకు పంపినందుకును మీకు నేను నా కృతజ్ఞతను దెల్పుకొనుచున్నా ను. భారతదేశములో మరల సాధారణపరిస్థితులను నెలకొల్పుటకై ప్రజాసేవ చేయు నుద్దేశముతో మీ యంతటమీరై భారమును వహించి ప్రయత్నములు కొనసాగించిన మీ యున్నతభావమును నేనెంత యొక్కువగా ప్రశంసించుచున్నదియు మీరు తెలిసికొనగోరెదను. మీరు మీ ప్రయత్నములకు దిగినప్పటి స్థితిగతులు మరలనొకసారి జ్ఞాపకముచేసికొనదగినవి. భారతీయులు ప్రస్తుతము బాధ్యత వహించి నిర్వహించుటకు తగిన స్థితిలో లేని విషయములలో తగిన యేర్పాటులను గావించుచు, తదనుకూలముగ వారి సొంత వ్యవహారములను నిర్వహించుకొనుటలో వారికెంత యెక్కువ యధికారమిచ్చుటకు వీలగునో అంతయెక్కువ యధికారమును వారు సంపాదించుకొనుటకు వారికి హృదయపూర్వకముగ సాహాయ్యపడుటకు నేను సిద్ధముగా నున్నానని యు నాప్రభుత్వమువారును గూడ నట్లే కోరుచున్నారనియు ఆంగ్లేయ ప్రభుత్వమువారి యభిప్రాయముగూడ నిదియే యని నేను నిస్సందేహముగా చెప్పగలననియు, జూలై 16 వ తేదీనాడు నేను వ్రాసిన యుత్తరములో మీకు నేను స్పష్టపరచియుంటిని. ఇట్లు భారతీయులు బాధ్యత వహించుటకు తగిన స్థితిలో లేని యంశములేవి? వానివిషయమున ఎట్టియేర్పాట్లు గావింపవలసి యుండును? అను సంగతులనుగూర్చి లక్షించినంతవరకు సాధనసంపత్తి నంతను పరీక్షించి సమాలోచించుట లండన్ సభ కార్యక్రమమునందొకభాగము 9 వ తేదీ నాడు నేను శాసనసభయందొనర్చిన యుపన్యాసమునందు మరి కొంతసంగతులను నేను స్పష్టపరచియున్నాను.

ఈ రాజ్యాంగసమస్య నంతను, పూర్తిగ, అన్నిదృక్పథముల నుండియు పరీక్షించుటకు, లండన్ సభకు వచ్చు ప్రతినిధులకందరికిని నిరాఘాటమైన యధికారముకలదు, అనుటలో సందేహము లేదు. ఆ సభవారు ఆమోదించిన ప్రతిపాదనలను సరే, అటుతరువాత క్యాబినెట్ వారు, పార్లమెంటువారు గైకొనదగిన నిర్ణయములకు ఆధారముగ నుండునని చెప్పవలెను. కాంగ్రెసు నాయకులు మీకు వ్రాసియిచ్చిన యుత్తరము మీరు వ్యక్తముగా దెలుపుకొన్న యీ కార్యములో మీకు సాహాయ్యపడునది కాదేమో యని నాభయము. మీకుగూడ ఈ సంగతి యొప్పుకొందురని నానమ్మకము. ఈ యుత్తరముయొక్క సారాంశము ఆధారపడిన బట్టయు, అందలి యంశముల ఘోర స్వభావమును, కాంగ్రెసు కార్యక్రమమునకాధారమైన యాశయమునకంతకును, ముఖ్యముగ అర్థమగునట్టి యంశములు గలిగినదియు, చూచినచో, అందలి సూచనలనుగూర్చి విపులముగా చర్చించుటకు ప్రయత్నించుటవలన ఏవిధమైన ప్రయోజనము గాని యుండదని నాకు తోచును. అందు సూచింపబడిన ప్రతిపాదనల సాధారణముగా గొని చర్చింపదగినవికావని నేను స్పష్టముగా చెప్పవలసియుండును. మీరు మరల కాంగ్రెసు నాయకులను దర్శించునపుడు వారికీసంగతి స్పష్టపరచవలయునని నేను కోరుచున్నాను.

ఆగస్టు 16 వ తేదీనాడు మీరు వారికి వ్రాసిన ప్రత్యుత్తరము నందలి కడపటి పేరానుగూర్చి చెప్పవలసిన సంగతి యొకటిగలదు. మన మీ సంగతులనుగూర్చి చర్చించినప్పుడు శాసనోల్లంఘనము విర

మింపబడినప్పు డింక నటుపై ఆర్డినెన్సులకు అవసరముండదు. కాబట్టి ఒక్క లాహోరు కుట్రకేసు, చిట్టగాంగు దోపిడీకేసుల సంబంధమున తప్ప మిగతవిషయములలో ఆర్డినెన్సులను అమలులో నుంచగోరనని నేను చెప్పియుంటిని. కాని శాసనోల్లంఘనము విరమింపబడినదను కారణమునుబట్టి సరిగా అట్లది విరమింపబడినసమయముననే స్థానిక ప్రభుత్వములకు (రాష్ట్రప్రభుత్వములకు) గూడ శాసనోల్లంఘనములో శిక్షింపబడినవారినిగాని ఆరెస్టయి విచారణలోనున్న వారినిగాని వెంటనే విడుదలచేయుటకు తగిన యవకాశముండునో ఉండదో నిశ్చయముగ నేను చెప్పజాలననికూడ స్పష్టపరచియుంటిని. ఈసందర్భమున ఉదారభావముతో కార్యనిర్వాహకమును నిర్వహింపవలసియుండునని నేనెంతగట్టిగ వాశించుచుండినను, ఆయాకేసుల ప్రత్యేకస్వభావములనుబట్టి సానుభూతితో వారిని ఆయారాష్ట్రప్రభుత్వములవారు పరిశీలించునట్లు వారికి సలహానొసంగుటయొక్కటియే నేను చేయగలిగిన పనియనికూడ అప్పుడే నేను స్పష్టముగ జెప్పియుంటిని. కాంగ్రెసువారు శాసనోల్లంఘనమును విరమించి లండను సభలో పాల్గొనగోరినచో వారి కుండవలసిన ప్రాతినిధ్యమునుగూర్చి మీరు సూచించియున్నారు. ఈసందర్భమున కాంగ్రెసువారు, అధికసంఖ్యాకత్వము విషయమున, సభ వెంటనేమీయానే తమకు మెజారిటీ యుండవలెనని కోరుటలేదని మీరు చెప్పినట్లును, అటుపై కాంగ్రెసువారికి తగినంత ప్రాతినిధ్యము సమకూర్చవలసినదిగా సాధ్యమైనని ప్రభుత్వమువారిని కోరుటలో నాకేమియు కష్టముండదని నేను నాయభిప్రాయమును తెలియబరచినట్లును నాకుజ్ఞాపకము. కాంగ్రెసుపక్షమువారు నిర్ణీతమైన ప్రతినిధులపేర్లను వ్రాసియిచ్చినచో అవసరమునుబట్టి ఆపేర్ల పట్టికను పరిశీలించుటకు నేనంగీకరించెదననికూడ నేను చెప్పియుంటిని. ఇట్టి పరిస్థితులలో, మీప్రయత్నములకు తగినఫలము, మీరాశించిన ఫలితము, కలుగకుండ పోయినచో ప్రజలకు పూర్తిగా తెలిసియుండవలయును. అందుచే ఉత్తరములు శీఘ్రముగా ప్రకటింపబడుటముండవలెను. ఈ కారణమునుబట్టి నాస్థితినిగూర్చియు, నా ప్రభుత్వముయొక్క స్థితినిగూర్చియు స్పష్టముగా మీరు తెలిసికొనగోరుచుందురని నా యభిప్రాయము.

ఇట్లు

(సం) ఇర్విన్

నెహ్రూ పండితులను మరల సందర్శించుట

కాంగ్రెసు నాయకుల యుత్తరము విషయమున మాచే సూచింపబడిన కొన్ని సంగతులనుగూర్చి రాజప్రతినిధికిని మాకును జరిగిన సంప్రతింపులయొక్క ఫలితములనుకూడ కాంగ్రెసు నాయకులకు దెలుపుటకు రాజప్రతినిధి మాకనుజ్ఞ నొసంగిరి. ఆగస్టు 28 వ తేదీ నాడు సిమ్లాను వదలి నెహ్రూపండితులను డా. మొహమ్మద్‌గారిని 30, 31 వ తారీఖుల నాడు నైనీలో కలసి సంభాషించితిమి. వారికి రాజప్రతినిధిగారి లేఖను జూపించి మా సంభాషణయొక్క ఫలితములను దెలియబరచితిమి. ఆగస్టు 15 తేదీని వారు మాకు వ్రాసియుండిన యుత్తరమున సూచింపబడి యుండినట్టియు, ఆగస్టు 28 వ తేదీగల రాజప్రతినిధిగారి జాబునందు దెత్తుకొనబడి యుండినట్టియు సంగతుల విషయమున, నీ క్రిందివిషయములపై ఒడంబడిక సాధ్యమగు నని రాజప్రతినిధిగారితో మేము జరిపిన సంభాషణలవలన మేము నమ్మగలిగి యున్నామని వారికి దెలియజెప్పితిమి:—

(అ) రాజ్యాంగసూత్రమువిషయమున ఆగస్టు 28 వ తేదీనాడు రాజప్రతినిధి మాకు వ్రాసియున్న యుత్తరమునందు రెండవ పేరాలో సూచింపబడిన నాల్గుముఖ్యసూత్రములలో నుడువబడిన రీతినే సంగతి సందర్భము లుండగలవు.

(ఆ) ఇండియాకు ఇష్టమున్నప్పుడు సామ్రాజ్యమునుండి విడిపోవుటకు హక్కుండవలెనని నాయను ప్రశ్నను రౌండుటేబిలు సమావేశమున గాంధీజీ గారు తెచ్చుటకు అనుమతింపబడునా యను విషయమున, సంగతిసందర్భము లిట్లున్నవి:—"రాజప్రతినిధిగారు మాకు వ్రాసిన లేఖలో సూచించియున్నట్లుగా, రౌండుటేబిలు సమావేశము స్వేచ్ఛగా సంప్రతింపులను జరుపుటకు ఉద్దేశింపబడిన సమావేశము. కావున నేదైనను తమకు తగినదని యేప్రశ్ననైనను సూచింపవచ్చును కాని, యీ ప్రశ్న నిప్పుడు గాంధీగారు లేవదీయుటకు విశేషకారణము గానరాదని రాజప్రతినిధి యభిప్రాయపడిరి. అయినను, వారు ఇండియా ప్రభుత్వమును ఈ ప్రశ్నతో సంబోధించినచో ఈ ప్రశ్నను చర్చనీయాంశముగా పాలింప ప్రభుత్వమువారు సంసిద్ధులు గారనియే రాజప్రతినిధి యందురు. అప్పటికిని గాంధీగారీప్రశ్నను లేవదీయ గోరుచో రౌండుటేబిలు సమావేశములో వారట్టులు గావింపవలసియున్నారని ఇండియామంత్రి ప్రభుత్వమువారు దెలియబరచిరి.

(ఇ) ధనవ్యయభారమునుగూర్చి ఇండియా భరింపవలసి యుండుటనుగూర్చియు, ఈ విషయమును నిష్పాక్షికమగు విచారణ సంఘముచే పరీక్షింపబడవలెనని చేయుటనుగూర్చియు రౌండుటేబిలు సమావేశములో చర్చించుటకుగల హక్కు విషయములో సంగతిసందర్భము లిట్లుండెను:—ఋణములనన్నిటిని పూర్తిగా నిరాకరించునట్టి సూచనకయినను రాజప్రతినిధి యొప్పుకొనజాలరు. అయినను ఇండియాయొక్క ధనవ్యయభారమునకు సంబంధించిన యెట్టి ప్రశ్ననైనను, ఎవరైనను రౌండుటేబిలు సమావేశములో పరిశీలనార్థము గొనిరావచ్చును.

(ఈ) ఉప్పుచట్టమునుండి రక్షణ యొసంగు విషయమున రాజప్రతినిధిగారి వాదన యిది: (1) ఉప్పుపన్నునుగూర్చి సైమనుకమిషను వారు గావించియున్న సిఫార్సు అంగీకరింపబడుచో ఈపన్ను రాష్ట్రముల వశమునకు మార్పబడగలదు. (2) మరియు, ఇప్పటికే ప్రభుత్వాదాయము చాల లోటుగలిగియుండెను. కాన, ఆదాయమున

కుపకరించు ఈ యుపకరణమును పోగొట్టుకొన ప్రభుత్వమువా రిచ్ఛగింపరు. అయినను, ఉప్పుచట్టమును శాసనసభవారిచే రద్దుపరిపించ గల్గినచో, అట్లు రద్దుపరచుటవలన గలిగిన యాదాయపు నష్టమును భర్తీ చేయుటకు మార్గము సూచింపబడుచో, రాజప్రతినిధియు, వారి ప్రభుత్వమును ఈ ప్రశ్నను దానిగుణాగుణముల ననుసరించి యాలోచింపగలరు. శాసనములలో నుప్పుచట్టమొక భాగముగానుండువరకు నుప్పుచట్టము బహిరంగముగా నుల్లంఘింపబడుటకు రాజప్రతినిధి యుపేక్షింపజాలరు. సద్భావమును, శాంతియు మరల నెలకొనినపిదప దేశములోని బీదలకు ఆర్థికసాహాయ్య మేరీతిని చక్కగా నొసగబడ గలదో రాజప్రతినిధితోను, వారి ప్రభుత్వముతోను గలసి సంప్రతించుటకు హైందవనాయకులిష్టపడుచో రాజప్రతినిధి హైందవ నాయకుల చిన్నసమావేశము నొకదానిని సంతోషముతో జరిపెదరు.

(ఉ) పికెటింగు విషయమున సంగతిసంగ్రహము లివి:— పికెటింగువలన ప్రజలలో నేయొక భాగమునకుగాని యిబ్బందికాకు (న్యూసెన్సు) గల్గినను, పికెటింగుతో సహా మనుష్యులయెడ జబర్దస్తీ, బలప్రయోగము మొదలగునవి జరిగినను, శాసనముల ప్రకారము చర్య దీసికొనుటకు రాజప్రతినిధి హక్కు నుంచుకొనెదరు. మరియు నున్నట్లుండి యుపయోగింపగల పరిస్థితుల నెదుర్కొనుటకు విలయు శాసనానుసారము అధికారమునుకూడ ప్రభుత్వమువారు గల్గియుందురు. పైవరతులకు లోబడి, శాంతి నెలకొనినపుడు పికెటింగు ఆర్డినెన్సు ఉపసంహరింపబడును.

(ఊ) 6 వ ప్రశ్న, శాసనోల్లంఘనోద్యమసందర్భమున రాజీనామా నిచ్చియున్నట్టియు, తొలగింపబడి యున్నట్టియు నుద్యోగస్థులకు సంబంధించినది. ఈ విషయమున ప్రభుత్వమువారు చెప్పున దేమనగా, ఈ ప్రశ్న ముఖ్యముగా స్థానిక ప్రభుత్వములకు సంబంధించినది. ఉద్యోగములు ఖాళీగానుండవలయుననియు, ఇటీవలి చిక్కు సమయమున ప్రభుత్వమువారిచే నియమింపబడినట్టియు, విశ్వసనీయులయినట్టియు మనుజులను వారి యుద్యోగములనుండి తొలగింపరాదనియు షరతులకు లోబడి, యావేశాధిక్యముచేత నుద్యోగములను వదలినవారిని మరలనుద్యోగములలోనికి స్థానికప్రభుత్వము వారు చేర్చుకొనెదరని నమ్మబడును.

(ఋ) పత్రికాశాసనముక్రింద ప్రభుత్వమువారు వశపరచుకొనిన ముద్రణాలయములను వాపసుచేయు విషయమున నేమియు కష్టముండజాలదు.

(ౠ) జరిమానాక్రింద చెల్లింపబడిన మొత్తమును, ఆస్తులను మరల నిచ్చివేయు ప్రశ్న ఎనిమిదవది. ఈవిషయమున స్పష్టమగు నిర్వచన మవసరము. వశపరచుకొనబడినట్టియు, అమ్మబడినట్టియు ఆస్తుల విషయమున నితరుల (మూడవ మనుష్యుని) హక్కులుకూడ నిమగ్నమై యుండవచ్చును. జరిమానాను వాపసు చేయు విషయమునకూడ కష్టములు గలవు. ఈ విషయమున స్థానిక ప్రభుత్వములు న్యాయదృష్టితో సంచరింపగలవని మాత్రమే రాజప్రతినిధిగారు నుడువజాలియున్నారు.

9 వ ప్రశ్న:—ఖైదీలను వదిలిపెట్టు విషయమున జూలై 28 వ తేదీగల తమ యుత్తరములోనే రాజప్రతినిధిగారు తమ యభిప్రాయములను వివరించి యున్నారు.

పై షరతులపైని రాయబారము లింకను కొనసాగింప వీలు గలదనుట

మా శిక్షముందుగల కాలవ్యవధి తక్కువగానున్నప్పటికిని పైని సూచించిన షరతులపై మా రాయబారముల నింకను కొనసాగించుటకు వీలుగలదని నెహ్రూ పండితులకును, డాక్టరు సైయద్ మహమూద్ గారికిని స్పష్టముగా దెలిపితిమి. అయినను ఈ యాధారముపై నెట్టి యొడంబడికను గావించుకొనుటకు సమ్మతింపజాలమని వారు నుడివి, గాంధిగారి కీక్రిందిజాబు (నోటు) నొసంగిరి:—

౧౦

నెహ్రూగారు గాంధిజీకి పంపిన ఉత్తరము

నెయినీ సెంట్రలు జయిలు, ఆగస్టు 30, 1930.

గాంధిజీకి;—నిన్నను, నేడునుగూడ సప్రూజయకర్ గార్లతో నేము మరికొన్నిసార్లు సంభాషించితిమి. వారితో దీర్ఘముగా చర్చించు నవకాశము లభించినది. ఆగస్టు 28 వ తేదీనాడు ఇర్విన్ ప్రభువు తమకు వ్రాసిన ఉత్తరమును వారు మాకిచ్చిరి. ఆగస్టు 15 వ తేదీనాడు మనము సప్రూ, జయకర్ గార్లకు వ్రాసిన లేఖలో గలసూచనల నాధారపరచుకొని చర్చలు సాగించుట అసాధ్యమనియు, అందుచే సప్రూజయకర్ గారల ప్రయత్నములు నిష్ఫలములైన వనియు ఈ యుత్తరములో స్పష్టముగా తెలుపబడినది. మన జాయింటు ఉత్తరములో సంతకము చేసిన వారందరును, తమ తమ వ్యక్తిబాధ్యతలమీద ఎంతవరకు పోగలిగినదియు పూర్తిగ చర్చించినపై మన మా యుత్తరమును వ్రాసియుంటిమన్న సంగతి మీ రెరుగుదురు. కొన్ని కొన్ని ప్రధానములైన షరతు లంగీకరింపబడవలయు ననియు, బ్రిటిషుగవర్నమెంటువారు దీనినిగూర్చి స్పష్టముగా ప్రకటింపవలయుననియు లేకపోయినచో ఎట్టి పరిష్కారమును తృప్తికరముగ నుండజాలదనియు మన మందు వ్రాసియుంటిమి. ఇట్టి ప్రకటన బ్రిటిషు గవర్నమెంటువారు చేసినచో, శాసనోల్లంఘనమును విరమింపవలసినదిగా కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గమువారికి సూచించుటకు మన మంగీకరింపగలమనియు, కాని, శాసనోల్లంఘనము విరమించుటతో నోటుగనే, మన యుత్తరములో సూచింపబడిన కొన్ని యంశములను ఇండియా ప్రభుత్వమువా రమలు పరచవలసి యుండుననికూడ మనమందు వ్రాసియుంటిమి. ముందుగా తేలవలసిన యీ యంశములన్నియు సంతృప్తికరముగా ప్రకటింప

బడినచో తరువాత లండన్ సభ ప్రాతినిధ్యమును గూర్చియు, అందు కాంగ్రెసువారు పాల్గొనుటనుగూర్చియు నిశ్చయింపబడు నని కూడ నంగు తెలిపియుంటిమి.

"ఈ సూచనల నాధారముగా గీసికొని చర్యలను సాగించుటయే అసలు అసాధ్యమని ఇర్విన్ ప్రభువు అభిప్రాయపడుచున్నాడు. ఇట్టి సందర్భములలో మనకు సమాధానమునకు అవకాశమేమియు నుండజాలదు. ఇర్విన్ ప్రభువు ఉత్తరములోని సంగతులును, దానిధోరణియు నటుండ, ఈ నడుమ ప్రభుత్వమువారు సాగించిన చర్యలుగూడ వారికి శాంతి యక్కరలేదని తెలియజేయుచున్నవి. ఢిల్లీలో కాంగ్రెసుకార్య నిర్వాహకసంఘము సమావేశమగునని ప్రకటింపబడినవెంటనే ఢిల్లీ రాష్ట్రములో పైసంఘసమావేశము కాగూడదని నిషేధించుటలోను, అటుతరువాత ఆ సంఘమునందలి సభ్యులను చాలమందిని అరెస్టుచేయుటలోను గల యర్థమిది యొక్కటియే కాని మరియేమియుగాదు. ఈ అరెస్టులనుగూర్చికాని యీగవర్నమెంటువారి తక్కిన చర్యలనుగూర్చి కాని నేమేమియు చెప్పబోము. ఈ చర్యలలో కొన్ని నాగరకతాహీనములైనవనియు క్రూరములనియు మాయభిప్రాయము. వానికి మాసాక్ష్యగతేమి. కాని ఒకవైపునుండి ఏసంస్థ శాంతినీయగలదో, ఏసంస్థతో సమాలోచింప గోరుచున్నారో ఆసంస్థమీదనే దండెత్తుచును, మరియొకవైపునుండి శాంతి కావలయునని కోరుటకును సంబంధ మేమియు గనబడదు. దేశమునందంతటను కాంగ్రెసు కార్యనిర్వాహక వర్గమును నిషేధించి దాని సమావేశములను నిరోధించినచో ఇంక శాంతి కవకాశము స్వల్పతరమైనదేనని దానియర్థము. ఎట్టి పరిస్థితు లలోనైనను, ఈజాతీయోద్యమము మిట్టి కొనసాగుచుండవలయుననియే తప్పక దానియభిప్రాయము. కాకపోయినచో భారతీయులపక్షమున మాట్లాడుట కధికారముగలవా రంతరును భారతదేశకారాగృహము లలో బడియున్నప్పుడు మరి యింకెవ్వరితో సంప్రతింపులు? ఇర్విన్ ప్రభువులేఖయు బ్రిటిషుప్రభుత్వమువారినోట్యుయు సప్రూ జయకర్ గార్ల ప్రయత్నములు భిన్నమైనట్లు స్పష్టపరచుచున్నవి. ఈయుత్తరములోని విషయములను మీరు తెలిపిన సమాధానములనుబట్టి చూడగా ఇంతకుపూర్వము మనము స్థిరపరచిన స్థానముకంటెనుగూడ వెనుకకే పోవునట్లు మాకు కనబడుచున్నది. మన భావములకును ఇర్విన్ ప్రభువు గారి భావములకును అపారమగుభేదము కనబడుచుండుటచే వివరములను తెలుపుట యనవసరము. కాని ఇర్విన్ ప్రభువుగారి లేఖలోని యంశము లను కొన్నిటిని మీకు మేము తెలుపగోరెదము. ఇర్విన్ ప్రభువు వెనుక భారతశాసనసభలో నుపన్యసించినప్పుడు తెలిపిన విషయములును, జూలై 16 వ తేదీన ఇర్విన్ ప్రభువు సప్రూ జయకర్ గార్లకు వ్రాసిన లేఖలోని విషయములును మాత్రమే యిపుడు మరల ఇర్విన్ ప్రభువు లేఖలో తెలుపబడినవి. ఎరవాడచెరసాలనుండి మన మందరమును కలసి వ్రాసినలేఖలో మనము సూచించి యుండునట్లు ఆ ఉపన్యాసములోని వాక్యము లన్నియును ఊహాతీతములుగానున్నవి. వాటిలో గొప్ప యర్థమిమిడియుండినను ఉండవచ్చును లేదా అవి నిరర్థకము లైనను కావచ్చును. భారతదేశమందలి ప్రజలకు బాధ్యమగునట్టి సంపూర్ణజాతీయప్రభుత్వమును వెంటనే యిచ్చుటయును, దేశరక్షక సైన్యముపైనను ఆర్థికవిషయములపైననుగూడ ప్రజలకు అధికారము నొసగుటయును వెంటనే నెరవేర్పవలసిన భారతీయుల కోరికలుగా భావింపబడవలయునని మనమందరమును కలసి వ్రాసినలేఖలో స్పష్టముగానే తెలిపియున్నాము. కావున మావాలుగా భ్రమలు అనబడు వానినిగూర్చి ఆలోచించుటకును, ఆలస్యమును గలిగించుటకునుగూడ నెట్టియవకాశమును చేసేలేదు. ఇప్పు డధికారమును వహించియున్న వారియధికారమును ప్రజాప్రభుత్వమునకు వశపరచుటలో కొన్ని కుదురుపాటులు ముఖ్యముగా జరుగవలసియే యుండును. భారతీయు లచే ఎన్నుకొనబడిన ప్రతినిధులే వీనిని నిర్ణయింపవలెనని యిదివరకే తెలిపియున్నాము.

భారతీయులు తమ యిష్టమువచ్చినప్పుడు సామ్రాజ్యమునుండి విడిపోవుటకు వారికిగల హక్కునుగూర్చియు బ్రిటిషువారి హక్కు లను సదుపాయములనుగూర్చి పరిష్కరించుటకొక స్వతంత్రవిచారణ సంఘము నేర్పరుచుటను గూర్చియు రాజప్రతినిధి లేఖలో "రౌండు టేబిల్ సభ కేవలము స్వతంత్రమైన సభయే కావున అచట ఏసమస్య నైనను చర్చకు తీసికొనిరావచ్చును" అని మాత్రమే యున్నది. ఈ విషయము వెనుక చెప్పినదే. క్రొత్తదేమియుకాదు. "బ్రిటిషుసామ్రాజ్యమునుండి విడిపోవుటనుగూర్చిన సమస్యను భారతీయ ప్రతినిధులు నిజముగా చర్చకు తీసికొని రావలెనన్నచో ఇండియాదొరతనమువారు దానిని బహిరంగసమస్యగా ఆలోచింపజాలరు. భారతీయప్రతినిధులు దీనినిగూర్చి రౌండుటేబిల్ సభలో చర్చింపగోరెదరని మాత్రమే వారు ఇండియామంత్రికి తెలిపెదరు" అని ఇర్విన్ ప్రభువు తెల్పెను.

'ఆర్థిక సమస్యలనుగూర్చి పరిశీలింపబడవలసినవి యేవో కొన్ని మాత్రమే యుండగలవు' అని ఇర్విన్ ప్రభువు వ్రాసెను. అట్టి సమస్య లలో భారత ప్రభుత్వఋణము అను సమస్యకూడ చేర్పవలసియుండు నని మేము కోరుచున్నాము. ఈరెండుసమస్యలును చాలముఖ్యములని మాయభిప్రాయమగుటచే వీనినిగూర్చి ముందుగా మనకు ప్రభుత్వము వారితో సంగీకారము కుదురుట ప్రధానాంశమే యగును.

రాజకీయఖైదీలను విడుదల చేయుటనుగూర్చి రాజప్రతినిధి తెలిపినవిషయములు చాల సంకుచితములుగను అసంతృప్తికరములుగను ఉన్నవి. అహింసాత్మకమగు సత్యాగ్రహమున జైలుకు పోయిన వారి నందరినైనను విడుదల చేయుదురని ఆయన వాగ్దానమీయ లేదు. ఈవిషయమును రాష్ట్రప్రభుత్వములవారే పరిష్కరింప నర్హు లని ఆయన తెలిపెను. ఇట్టివిషయమునందు రాష్ట్రప్రభుత్వముల యొక్కయు స్థానికప్రభుత్వములయొక్కయు అనుగ్రహముపై

నాధారపడియుండుట మాకిష్టముకాదు. అహింసానిరతులగు ఇతర ఖైదీలవిషయమునుగూర్చి రాజప్రతినిధి యేమియు చెప్పలేదు. సత్యాగ్రహము ప్రారంభింపబడుటకు పూర్వమే రాజకీయనేరములకు శిక్షింపబడిన కాంగ్రెసువా రెందరో కలరు. మీరట్ కేసులోని ఖైదీలు ఈతెగలోనివారేయని మనమీవరకే స్పష్టముగా తెలిపియున్నాము. ఈకేసు ఇంకను విచారణలోనే యుండుటచే 18 నెలలనుండి వీరంద రును చెరసాలలోనేయున్నారు. కాన వీరినందరిని వెంటనే విడుదల చేయవలయును.

ఇర్విన్ ప్రభువు బెంగాల్ లాహోరు ఆర్డినెన్సు కేసుల ఖైదీలను ఈతెగలో చేర్చగూడదనెను. మేమిందుల కంగీకరింపజాలము. దౌర్జన్యము సలిపినందులకు శిక్షింపబడినవారినిగూడ వదలివేయవలెనని మనము కోరియుండలేదు. మనయుద్యమము కేవలము అహింసాత్మకముగునాలన చిక్కు కలిగింపకుండుటకే మన మట్లు కోరలేదు. కాని, వారిని వదలుట మన కిష్టములేక కాదు. దౌర్జన్యమునకు సంబంధించిన వారిని ప్రత్యేకన్యాయస్థానములవారు విచారింపవలెను. వాటిపై అప్పీలు లేదు. అని రాజప్రతినిధి ఆర్డినెన్సులను చేసియుండెను. ఇది న్యాయముగాదు. మనదేశీయులగు వీరినిగూడ మామూలు న్యాయస్థానములలోనే విచారణ చేయవలయుననియైన మనము కోరకతప్పదు. వీరివిషయమున ఎన్నియో అద్భుతవిషయములు వినవచ్చినవి. బహిరంగ న్యాయస్థానములలోనే వీరిని కఠినముగా కొట్టిరని తెలిసినది గావున వీరి విచారణ మామూలు న్యాయస్థానములలోనే జరుగుట మిక్కిలి యవసరము. వీరికి ఎట్టి సౌకర్యములను కలిగింప కుండుటచేతను అసమ్మతిని తెలుపుటకు చిరకాలమునుండి వీరిలో కొందరిప్పుడు నిరాహార దీక్షపూనియున్నారు. వారిలో కొందరిప్పుడు మృత్యుద్వారమునకు చేరువగా గూడనున్నారు. బెంగాలు ఆర్డినెన్సును రద్దుపరిచి దానికి బదులుగా ఇప్పుడు వంగరాష్ట్ర శాసనసభవారొక చట్టమును చేసిరని తెలియుచున్నది. ఆ చట్టమును ఆర్డినెన్సునుగూడ మిక్కిలి యాక్షేపణీయములే. ఇప్పుడు వంగరాష్ట్ర శాసనసభలో సరియైన ప్రజాప్రతినిధులెవ్వరును లేరుగావున ఆసభలో ఆమోదింపబడినను ఆచట్టమున కెట్టి విలువయు నుండదు.

సీమగుడ్డలదుకాణములవద్దను, సారాదుకాణములవద్దను ఇకముందు పికెటింగు చేయుటనుగూర్చి యిపుడున్న పికెటింగు–ఆర్డినెన్సులను రద్దుపరచుటకు రాజప్రతినిధి యంగీకరించెను. కాని, అవసరము కలిగినచో మరల పికెటింగును నిరోధించుటకు క్రొత్తన్యాయాధికారముల నుపయోగించెద నని అతడు వ్రాసెను. అనగా అతనికి అవసర మని తోచినప్పుడెల్ల క్రొత్త ఆర్డినెన్సులను చేయుచుండగలడనియే యర్థము. మనమందరమును కలసివ్రాసిన లేఖలో ఉప్పుచట్టమునుగూర్చియు ఇతర విషయములనుగూర్చియు మనము చేసినసూచనలకు రాజప్రతినిధి సమాధానములుకూడ ఎంతమాత్రమును సంతృప్తికరములుగా లేవు. ఉప్పును గూర్చి మీరు ప్రామాణికులని ప్రసిద్ధిపడసియున్నారుగాన ఆవివరము లన్నియు మే మిచ్చట తెలుపుట అనవసరము. ఈ విషయములను గూర్చి యిదివరకు మనము తెలిపినభావములను మార్చుకొనుటకు మాకిప్పు డెట్టి కారణమును కనబడుటలేదు.

మన మందరమును కలసి వ్రాసిన లేఖలో కోరిన ముఖ్యవిషయములనుగూర్చియు కొన్ని స్వల్పవిషయములను గూర్చియునుగూడ రాజప్రతినిధి యంగీకరింపగలిగియుండలేదు. మన దృక్పథమునకును ఇర్విన్ ప్రభువు దృక్పథమునకును అపరిమితమైన భేదము కనబడుచున్నది. ఈ భేదము మిక్కిలి ప్రధానమయినదిగా గూడ నున్నది. మేము వ్రాసిన యీ లేఖను (నోట్) శ్రీమతి సరోజనీదేవి, సర్దార్ వల్లభభాయిపటేల్, జయరాందాస్ దౌలత్‌రాంగార్లకుకూడ చూపించి సప్రూ జయకర్‌గార్లకు ప్రత్యుత్తరము వ్రాసి యీయగోరెదము. ఈ రాయబారములను గూర్చినయంశముల నన్నిటిని దేశీయులకు తెలుపుటలో ఇక నెంతమాత్రమును ఆలస్యము జరుగ రాదను. వారికట్లు తెలుపకుండుట న్యాయమునుగాదు. ఈలేఖల నన్నిటిని పత్రికలలో ప్రకటించుటయేకాక, వీటి ప్రతుల నన్నిటిని ప్రస్తుతము కాంగ్రెసు అధ్యక్షుడుగా నున్న చౌదరీ ఖలీఖుజ్జామన్ గారికి పంపవలయు ననికూడ మేము సప్రూజయకర్‌గార్లను కోరియుంటిమి. ఈ విషయములనన్నిటిని ఇప్పుడధికారము వహించియున్న భారత కాంగ్రెసు సంఘమువారికి వెంటనే తెలుపకుండ మన మేపనిని గూడ చేయగూడదు.

(సం) మోతీలాల్
,, సయ్యద్ మహమద్
,, జవహర్లాల్

కాంగ్రెసునాయకుల కడపటిలేఖ

మీకు వైస్రాయివ్రాసిన లేఖను మే మతిజాగరూకతతో పరిశీలించితిమి. మీరు దాని కనుబంధముగా వైస్రాయిగారికిని మీకును జరిగినసంభాషణలను, లేఖలో చేరనివిషయములను మాకు దయతో నెరుకపరచితిరి. మోతీలాల్, జవహర్లాలు, సయ్యదు మహమ్మదు గారలు మీ మూలకముగా నంపిన లేఖనుగూడ మేము శ్రద్ధతో పరికించినారము. ఈ లేఖపై లేఖాసంభాషణలంగూర్చి వారి దీర్ఘసమాలోచనల సారము, ఈపత్రముల పరామర్శించుటతో మేము రెండు రాత్రులు గడపితిమి. ఈపత్రములందలి విషయములంగూర్చి మీతో సంభాషణలు యథేచ్ఛముగా సలిపి పూర్తిసాహాయ్యమును పొందినారము.

ఇంతకును మేము బహిఃప్రపంచముతో సంబంధములేక యున్నవార మైనందున కాంగ్రెసుతరఫున సంపూర్ణాధికారము వహింప

జాలము. హైనిజైలునందలి విఖ్యాతిపురుషు లంపిన లేఖార్థములతో మేము సంపూర్ణముగ నేకీభవించుచున్నారము. మీరు దేశభక్తిచేతను లయి క్లేశమును కోర్చి కాలహరణమును సగకుగొనక రెండు మాస ములుగా నిర్వహించిన యీసంధిరాయబారములనుగూర్చి కడమాటను మేము మామాటలలో కూర్చవలసినదిగా వారాదేశించినారు. కావున సంధి సాధించుటకు ప్రతిబంధకములైన మాలభిప్రాయములను మేము సంక్షిప్తముగా సూచించెదము. జులై 16 వ తేదినాటి వైస్రాయి గారి లేఖ పంపిరి మోతీలాల్ నెహ్రూగారు జులై 20 వ తేదిని స్లోకోంబుగారి కొసగిన సంప్రతింపునకు సమాధాన మిచ్చుటకుగా నిశ్చితమైనది. స్లోకోంబుగారు మోతీలాలుగారికిచూపి, వారిసమ్మతి నంగీ కరించుకొన్న విజ్ఞాపనమునకును, వైస్రాయిలేఖలోని భావమునకు ఎట్టి తృప్తికరమైన సామరస్యమును గాన కగపడుటలేదు. ఇందు మోతీ లాలుగారి విజ్ఞాపన సంప్రతింపులందలి ప్రస్తుతభాగములను పొందు పరచుచున్నాము.

"రౌండుటేబిల్ సమావేశమునకు చర్చనీయాంశముల నెరుక పరచక, మేము దానికి వచ్చి అధినివేశప్రతిపత్తికిగా వాదించవలెనని గాని నే నంగీకరింపను కాని, స్వతంత్రహిందూదేశమునకు రాజ్యాంగము నిర్మించుటకే సమావేశము కూడునని, హిందూదేశపు ప్రత్యేకావసర ములను, మనపూర్వ సంబంధమును గుర్తించి చేయు నిబంధనల కనుకూల మిచ్చుటకు సమ్మతించుచు, నామట్టమునకు నేను కాంగ్రెసు రౌండు టేబిల్ సభలో పాల్గొనవచ్చు నని హితవొసగువాడను." "మా గృహాం గణమునకు మేమే యజమానులమై మనవలెను. అయినను బ్రిటిషు అధి కారమునుండి పరిపాలనమును బాధ్యతాయుతభారతమంత్రివర్గము నకు కరగతము చేయు మధ్యకాలములో ఉచితమైన నిబంధనలకు మేమొప్పుకొనగల్గుదుము." "ఒకదేశము మరియొకదేశముతో, ఒకజాతి మరియొకజాతితో సమానప్రతిపత్తి గలిగియుండునట్లు మేము బ్రిటిష్ వారితో ముఖాముఖిగ విషయమును నిర్ణింపవలెను."

"రౌండుటేబిలు సమావేశములో ఇరువాగులకును మధ్య పొసగు నిబంధనలకును మధ్యకాలమున ప్రత్యేకావసరములు ప్రస్తుతపరిస్థితులు పూర్వసంబంధములంబట్టి బ్రిటను హిందూదేశములకు కూడు పరతు లకును బద్ధమైన సంపూర్ణబాధ్యతాయుతప్రభుత్వమునకు తాము తోడ్పడెద మని ఇండియాప్రభుత్వము అంతరంగికముగా వాగ్దాన మొసగవలెను."

మరి వైస్రాయిలేఖలో ప్రస్తుతార్థము

'హిందూదేశపుప్రజలు ప్రస్తుతము బాధ్యత వహింపజాలని శాఖలుదప్ప, మిగిలినవాని నెంతవరకైనను భారతీయుల కాయత్తము చేయుటయే నాయభీష్టము. నాప్రభుత్వముయొక్క సంకల్పమును ఇట్టిదే. బ్రిటనుదేశపు ప్రభుత్వమువారును ఇట్టి యభిప్రాయమునే కల్గియున్నారనుటకు నామనమున సందియములేదు. మావేర్వేరు అధి కారనిర్ణీతసంగములందు మేము దీనినే సమర్థించుము. మరి యీ బాధ్యతవహింపజాలనివిషయము లెట్టివో యెట్లు వాటిని భావిరా జ్యాంగమున పొసగింపవలెనో రౌండుటేబిలుసమావేశమువారికి పరా మర్శనీయము కాని, ఇరుపక్షములకును, పరస్పరవిశ్వాస ముండునో ఏకీభావము అసాధ్యమని నేను నమ్మజాలను.'

రెండుసంకల్పములను విస్తారము భేదమున్నదని మా యభిప్రా యము. మోతీలాలుగారు రౌండుటేబిలుసమావేశము మూలకముగా ఇప్పటిస్థితి మారిపోయి స్వతంత్రభారతదేశ మేర్పడుచుటను భావిం చుచున్నారు. వైస్రాయిగారు తమ లేఖలో తమ్మును, తమప్రభుత్వ మును, బ్రిటిష్‌మంత్రివర్గమును భారతీయులకు ప్రస్తుతము బాధ్యత వహింపజాలని శాఖలనుగూర్చి తగిన సదుపాయములను చేయుటలో పొసగునంత వ్యకాశమిచ్చినాగలారము నొసగుటకు మాత్రమే బద్ధులు గావించుచున్నారు. వేరు మాటలలో పెట్టినచో నెహ్రూ సంఘనిర్ణయములతో ప్రారంభించిన పరంపరలో మరికొంచె ముందుకు జరుగుటయే యనిభ యని తేలుచున్నది. మాయీవ్యాఖ్య సరియే అని మాభయమునకుచే, ఆగష్టు 15 వ తేదిని మేమును, మోతీలాల్, జవా హరులాలు, సయ్యదు మహమ్మదుగార్లును సంతకముచేసిన లేఖలో మా యభిప్రాయములను వ్యాసికాక్రిందానూచనమున, ఏది కాంగ్రెసును తృప్తిపరచునో దానిని నిర్వచించితిమి. మా రిపుని వైస్రాయిగారి నుండి తెచ్చిన లేఖ వారి మొదటి లేఖయందలి సారమునే యేక రువు పెట్టుచున్నది. మరి, మాలేఖను సమాలోచనా నిమిత్తము తగని దానిగా తిరస్కారముతో త్రోసివేయుచున్నదని చెప్పుటకు మేము ఖేదము నొందుచున్నాము. మా ప్రతిపాదనలు చర్చకు మూలాధార ముగా నసాధ్యములట. మీరును సంధిమయమున కొంత వెల్తుగా నొస గినారు. హిందూదేశము సామ్రాజ్యమునుండి విడిపోవుట కిచ్ఛానుస్న మైన హక్కుగలిగియుండవలెనను ప్రశ్నతో గాంధిగారు ఒండియూ గస్నమెంటు నెదుర్కొనుచో వైస్రాయిగారు దాని నెత్తుకొన జాలమని చెప్పగలరను విషయ తెలిపినారు. మే మన్ననో, యీ విషయమను స్వాతంత్ర్యహిందూదేశపు భావిరాజ్యాంగమున కాయువు పట్టుగ పరిగణించుచున్నాము. దీని కట్టినిర్ణయము నక్కరలేదు. ఇపుడు హిందూదేశము సంపూర్ణబాధ్యతాయుతప్రభుత్వమో, సం పూర్ణస్వపరిపాలనమో (మరి యేమాట నుపయోగించినను సరే) పొందుచో, ఇచ్ఛికాధారముపైననే యది సామ్రాజ్యమున భాగస్వామి కావలెను. ఇకముందు హిందూదేశము సామ్రాజ్యమున భాగము గాక సమానప్రతిపత్తిగల స్వతంత్రభాగస్వామి కావలయు ననిన, దాని కా సంబంధమువలన అనురాగపు కోర్కెలు తమంతట జనింపవలెను, ఈ సిద్ధాంతమే మేము పైన సూచించిన సంప్రతింపు ప్రకటనయం దును గలదు. కావున, బ్రిటిషుప్రభుత్వము గాని బ్రిటిష్‌ప్రజలు గాని యీసిద్ధాంతమునసాధ్యమనియోఅసమర్థనీయమనియో భావించుచుండు

నంతకాలమును మా యభిప్రాయములో కాంగ్రెసు స్వాతంత్ర్యసమరమును సాగింపవలసినదే.

మరి మేము సూచించిన అల్పవిషయము—ఉప్పుపన్నుపై నైరోయిగారివాదము ప్రభుత్వపుమనంబును నాకు వెల్లడి సేయుచున్నది. ఎవరినిరంతరకృషి ప్రభుత్వమునకు అస్తిభాగమో, ఆజనము కోట్లకొలది హిందూదేశపు మైదానములందు ఆకలిచే గ్రుస్సుచుండ, సిమ్లా శిఖరములందు పరిభ్రమించు బ్రిటిషుపరిపాలకులు సామాన్యజనముయొక్క కష్టనష్టములు లేశమేనియు నెరుగలేరనుట మాకు కరతలామలకము. దీనులకు వాయుజలంబులవలె అవసరమైన ప్రకృతిసిద్ధవస్తువుయొక్క నిర్వక్రమగు నాక్రమణము సమర్థించుటకై నిర్మలహృదయుల రక్తము చిందువారినను ప్రభుత్వమునకు దాని అవినీతి చిత్తమున తెక్కనిచో నైరోయి సూచించినట్టిభాగస్వామ్యకసమావేశము ఎట్టికాలమును నియుజాలదు. ఈయాక్రమణ (మొనాపలి) ను సంహారింప గోరుదానిని ఆదాయమునకు మారాలము చూపలేనని గోరుచు గాయపరచి తలిసేయుచుయున్నను. దీనివలన తేలునదేమనగా మా ప్రాయశ్చిత్తయత్నములును నిరపరిపాలనావిధానమును ప్రభుత్వము కల్పించుటకు నిర్ణయించుకొన్నది. ఇంకొకమాట. ఇదియేగాక ప్రపంచమంతటిలోను గ్రంథస్వరూపు లంబు ప్రకరణము నష్టముల నుపసంహారింపక పోయినను తగినయుల్లంఘనమును సంహారించుచున్నదేమో యున్నది. ఇతరముఖ్యవిషయము లనేకములను మేము విమర్శింపవలసి యున్నదిలేదు. అన్నిటిలోను నైరోయిగారికను ప్రజాభిప్రాయముగా మాచే ప్రతిపాదింపబడిన సిద్ధాంతముల నంగీకరించుటకు ముందుగా కనబడిలేదు. ప్రస్తుతము బ్రిటిషు ప్రభుత్వమువారును కాంగ్రెసుకును ఉగ్రము నిఘటించుచున్నదని ప్రత్యక్షీకరించుటకు మేము ముఖ్యవిషయములను తగినంత విప్పించినామని నమ్ముచున్నాము. సంధిరాయబారములు నిష్ఫలమైనను నిరోధ్యమును సాధించుము చేయుజనులు. స్వాతంత్ర్యమునకై నిర్భీతిపై కాంగ్రెసు సమరము సకలరీతుల సాగినది. మనదేశము అసాధారణపు అతియుద్ధము చేపట్టెను. దీని మహిమ గ్రహించుటకు పాలకులకు కాలము పట్టెను. కొన్ని నెలలవరకు వారిహృదయమును మార్చజాలకపోయెను. ఎవరు సంపాదించుకొన్నను సక్రమమైనసంపత్తును కాంగ్రెసు హానిపరుపపలదుకొనలేదు. బ్రిటిషు ప్రజపై దానికి ద్వేషములేదు. కాని తనసైనికబలమంతటితోను అది బ్రిటిషుపరిపాలనను ప్రతిఘటింపకతప్పదు. అహింసయే నలుగొని యుండును జాతీయాశయములు సఫలమగుకాలము తొందరలోరాగలదని మావిశ్వాసము. అధికారనిశ్చయము శాసనోల్లంఘనమునుగూర్చి పలుమారుపలుకు తిరస్కారంపుభాషల గమనించియు మేము నిర్వచించువారము. ఇదివరకు మాదు సంధిపోసగించుటకై సల్పినకృషికి మేము మిమ్ము ధన్యవదింతుము. కాని కాంగ్రెసుసంస్థయందు అధికారము వహించువారితో రాయబారములు జరుపుటకు తగినకాల మింకను రాలేదని మాయభిప్రాయము. కైదీలముగాన మాకొకలోపముగలదు. మాయభిప్రాయములు మూడవపక్షమువారు చెప్పుమాటలపై నాధారపడునుగాన లోపసంయుతములు. కాంగ్రెసు అధికారులకు మమ్ము సందర్శించుటకు యథేచ్ఛమగు అవకాశముగలదు. ప్రభుత్వమువారు సంధికాశపడుచో వారు మమ్ము సందర్శించుట కెట్టి ప్రతిబంధకము నుండబోదు.

(సం) యమ్. కె. గాంధి.
,, సరోజినీనాయుడు.
,, వల్లభభాయి పటేలు.
,, జయరాందాసు దౌలతరామ్.

సూచన:—బహిఃప్రపంచమునకు తెలియుటకుగాను మేము ముఖ్యమైన వాక్యములమును యథార్థమును ప్రకటించుటతో తృప్తిచెందుచున్నాము. మధ్యవర్తుల గ్రంథముప్రకారము మే మీవాక్యములపై ఈ ప్రకటనలో మా విమర్శనలను చేయుటలేదు. పై వాక్యములకు ప్రమదణకు మేము నైరోయిగారి సమ్మతిని పొందియున్నామని మాత్రమె విన్నవించువారము.

రౌండుటేబిలు సమావేశము

సైమనుకమిషను నిస్సారమువలెనె సైమను కమిషను నివేదికయును భారతీయులయందు నిరాశనుగలుగజేసినది. కన్సర్వేటివు పక్షమువారవలంబించెడి కుతంత్రమును సైమనుకమిషనుప్రహసనము విస్పష్టముచేసినది. మూడుపక్షము లేకాభిప్రాయమును వ్యక్తముచేయుటకై పన్నిన పన్నాగము నిరర్థకమైనది. కన్సర్వేటివ్లు పక్షము పరాజయమును బడసినపుడు భారతరాజ్యాంగముల సందర్భములందు సంకుచితమైనను నవీనలక్ష్య మవసరమైనది. సత్యాగ్రహోద్యమము దుర్జయమైనది. లేబరుపక్షువాగ్దానములు నిరర్థకములైనవి. రాజ్యాంగములందును, పరిశ్రమలందును, వ్యాపారములందును ప్రతిస్తంభనముగలిగినది. రౌండుటేబిలు సమావేశము శరణ్యమైనది. గాంధిమహాత్ముడును కాంగ్రెసునాయకులును రౌండుటేబిలు సమావేశమును నిరాకరించుట న్యాయమనియును జెయిలునందు నడచిన రాయబారములును రౌండుటేబిలు సమావేశ నిర్ణయములును విశదముచేసినవి.

లండనునగరమునందు దివ్యప్రాసాదమునందు మహావైభవముతో రౌండుటేబిలుసమావేశము ప్రారంభ

మైనది. మహారాజులు, రాజ్యాంగవేత్తలు, మంత్రులు, స్త్రీలు, పురుషులు సభాభవనము నలంకరించిరి. జార్జి సార్వభౌముడుచేసిన ప్రసంగము సామ్రాజ్యాశయములను వ్యక్తముచేసినది. సర్ తేజబహద్దరు సప్రూ, శ్రీనివాసశాస్త్రిగారులు, బికానీరు మహారాజు, భోపాలు నవాబు, రామ్సేమాక్డొనాల్డు, సాంకిప్రభువు, బెన్ను గారులు, మొదలగువారుచేసిన గంభీరోపన్యాసము లుదార భావములను విశదముచేసినవి. ఇంగ్లాండునందలి రాజ్యాంగ పక్షములన్నియును భారతీయులసదాశయములను ప్రశంసించినవి. భారతీయప్రతినిధు లనుభవించిన విందులు, వేడుకలు, మర్యాదలు భారతీయులను వినమ్రులనుజేసినవి. రౌండుటేబిలుసమావేశనిర్ణయములు బ్రిటీషుద్వీపములందును భరతవర్షమునందును విజయధ్వానములను బడసినవి. రామ్సేమాక్డొనాల్డుగారి కడపటి ప్రసంగము భారతీయహృదయమునం దాశాంకురములను గలుగజేసినది.

కాంగ్రెసుపక్షావలంబుల కారంభమునుండియును రౌండుటేబిలు సమావేశమునందును దాని నిర్ణయములందును విశ్వాసము గలుగకున్నది. కారణము బ్రిటీషు

రౌండుటేబిలు నిర్ణయములు-కాంగ్రెసు

రాజ్యాధికారు లవలంబించెడి రాజ్యనీతి. మాటలందు బాధ్యతాయుతపరిపాలనమును, క్రియలయందునిరంకుశపరిపాలనమును బ్రిటిషురాజ్యనీతికి లక్ష్యములు. ఈ పరమలక్ష్యమునె లండను సమావేశము నమకూర్చినది. బ్రిటీషురాజ్యతంత్రజ్ఞులు హిందూమహమ్మదీయవిభేదములను, బ్రిటీషుప్రాంతసంస్థానవిభేదములను విస్తరింపజేసి సంయుక్తాభిప్రాయమును దుస్తరముచేయుటకుజేసిన ప్రయత్నములు విఫలములైనవి. హిందువులు, మహమ్మదీయులు, క్రైస్తవులు, నిమ్నజాతులు స్వసంఘాభిమానమును వెల్లడిచేసినను బాధ్యతాయుతపరిపాలన మవసరమని ఏకగ్రీవముగను వ్యక్తముచేసిరి. ఇందుల కనురూపముగను భరతవర్షమునకు, ౧. సంయుక్తపరిపాలనము, ౨. కేంద్రప్రభుత్వమునందు బాధ్యత, 3. రాష్ట్రీయస్వపరిపాలనము, ౪. బ్రిటీషు ప్రయోజనరక్షణములు బాధ్యతాయుతపరిపాలనమును స్థాపించుటకు సాధనములని యంగీకరింపబడినవి. రాజ్యాంగవిమర్శనలతోపాటు నిర్బంధప్రస్థానమును వ్యాపించినది. దీనివలన ప్రయోజనమున్నను లేకున్నను కాంగ్రెసుపక్షాదరణము లేకను దేశపరిపాలనముదుర్భరమని విశదమైనది. ముప్పదిమైదుకోట్లప్రజలను నిర్బంధించి పాలించుట యసాధ్యమని సువ్యక్తమైనది.

భారతప్రభుత్వ మపూర్వమైన నిర్బంధవిధానము నవలంబించి సత్యాగ్రహోద్యమమును నిరోధించుట కుపక్రమించినది. ప్రభుత్వము నాగరకప్రపంచమునకు సహజమైన పరిపాలనధర్మమును విసర్జించి

నిర్బంధప్రస్థానము

నది. ఇష్టానుసారముగను తాత్కాలికశాసనములను ప్రయోగించి సకలస్వత్వములను నిరోధించుట కుపక్రమించినది. దొంగలకు, దోపిడిగాండ్రకు, హంతకులకు, దుర్మార్గులకు వినియోగపడవలసిన శాసనములను సత్యాగ్రహులపై ప్రయోగించి నిరంకుశప్రభుత్వము స్వధర్మమును విసర్జించినది. సత్యాగ్రహులకు భోజనవసతుల నొసంగుట నేరమైనది. పది ఆర్డినెన్సులును పోలీసును విచ్చలవిడిగను రాజ్యము చేసినవి. 144 శాసనము సర్వతోముఖమును బడసినది. ప్రభుత్వమునకు నిర్బంధశాసనములు సంతృప్తిని గలుగజేయలేదు. లాఠీప్రయోగము శరణ్యమైనది. స్త్రీలు, బాలురు, వృద్ధులు అవమానములపాలైరి. స్వల్పనేరములకు కఠినశిక్షలు విధింపబడినవి. జెయిలులందును సత్యాగ్రహులకు 'సి' తరగతి నిచ్చి నిరాదరణావమానములపాలు చేసిరి. ప్రభుత్వమవలంబించిన నిర్బంధవిధానమంతయును నిరర్థకమైనది. సత్యాగ్రహప్రస్థానము మహాప్రళయమువలెను వ్యాప్తమై ప్రపంచమునం దంతటను భయభ్రాంతులను గలుగ జేసినది. సత్యాగ్రహోద్యమము బ్రిటిషుప్రభుత్వమును స్తంభింపచేసినది. బ్రిటిషువస్తుబహిష్కరణము సత్యాగ్రహమునకు జతపడి బ్రిటిషు వ్యాపారమును స్తంభింపజేసినది. బ్రిటిషుప్రభుత్వము దండనోపాయమును విసర్జించి సామోపాయము

నవలంబింపవలసిన యవసరము గ్రహించినది. రామ్సే మాక్డోనాల్డుగారు లండనునందుచేసిన ప్రసంగము భారత రాజ్యాంగ విధానమునందు బ్రిటిషుప్రభుత్వమవలంబింప వలసిన నూతనవిధానమును విశదముచేసినది.

" బాధ్యతాయుతప్రభుత్వముగల రాష్ట్రములందు శాసన సభ్యులను విస్తరింపజేసి ఎక్కువ నియోజకాధికారమునిచ్చి ఏర్పాటు చేయవలెనని ప్రభుత్వమువారు ఆలోచించుచున్నారు. రాజ్యాంగవిధానమును తయారుచేయునపుడు స్వల్పసంఖ్యాకుల రాజకీయప్రాతినిధ్యముతో బాటు వివిధస్వల్పసంఖ్యాకుల హక్కులను గాపాడి జాతిమతకుల భేదములు వీరి పౌరసత్వములకు భంగములేకుండజేయు బాధ్యతను ఏర్పాటు జేయుటవసరమని ప్రభుత్వమువారు తమధర్మముగ తలంచుచున్నారు.

వివిధసంఘములవారు తమ తమ భిన్నాభిప్రాయములను వదలుకొని ఒడంబడిక చేసికొనవలెననియు అయ్యది వారిధర్మమనియు ప్రభుత్వమువారు తలచుచున్నారు. రాయబారములు సాగుచుండగా అట్టి ఒడంబడిక కుదురునో అయ్యదెంతయో లాభించును. అనుకొన్న విషయము చేకూరుటకు ఇదెంతయు తోడ్పడగలదు. క్రొత్తరాజ్యాంగ విధానమును త్వరలో అమలుజరుపుటకు ఆలస్యము గలుగరాదని ప్రభుత్వమువారు ఆతురతను చూపుచుండుటయే గాక ఈ రాజ్యాంగవిధానమును అన్ని సంఘములవారును సుహృద్భావముతోను, విశ్వాసముతోను ప్రారంభించవలెనని ఆతురతతో నుండుటచే ఇట్టి ఒడంబడికయెంతయో లాభించును.

భారతదేశ పరిస్థితులకు వీలగు రాజ్యాంగవిధానమును గూర్చి ముఖ్యసిద్ధాంతములను ఆలోచించుచున్న వివిధోపసంఘములు సవిస్తారముగ ఈ ఫెడరలు విధానమును చాలవరకు పరిశీలించినవి. ఇంకను పరిష్కారము కావలసిన విషయములుగూడా చాలవరకు ఆలోచింపబడెను. అయినప్పటికిని సభాస్వభావమునుబట్టియు లండనులో ఈ సభవారికున్న వ్యవధి కొంచెమగుటచేతను ఇంతవరకు సభ నాపుచేయుటకు ప్రభుత్వమువారు అవసరమని తలంచిరి. ఇంతవరకు చేసిన పనినిగూర్చి భారతీయుల యభిప్రాయమును గనుగొనుటకు ఈ సభ నాపుచేసిరి. వారు వారు తెలిపిన చిక్కులను లేకుండజేయుటకును ఉపాయము వరయుటకును సభ నాపుచేసిరి. మనము పూర్తిచేసిన పని అంతయు క్రొత్తభారతరాజ్యాంగవిధానమున కన్పించునటుల మన సహకారమును సాగించుటకు ఏదైన విధానమును దిలిపెదరేని ప్రభుత్వమువారు ఆలస్యముగాకుండ ఆలోచించెదరు.

ఈలోపుగ ప్రస్తుతము శాసనోల్లంఘమున పనిచేయుచున్నవారు రాజప్రతినిధి కోరినటుల జేసెదరేని ఈ ప్రకటనము ననుసరించి సహకారము సల్పగోరెదరేని వారి సహాయమును బడయుటకు చర్యను దీసికొనెదరు."

మాక్డోనాల్డుగారి ప్రసంగము

ఆ ప్రసంగమున కనురూపముగ భారతప్రభుత్వము భారతకాంగ్రెసు కార్యనిర్వాహక సంఘసభ్యలను జనవరి 19 వ తేదిని నిర్బంధమునుండి విడుదలచేసినది. కాంగ్రెసు కార్యనిర్వాహకవర్గము ప్రయాగయందును, ఢిల్లీ యందును సమావేశమై కాంగ్రెసుకర్తవ్యమును నిర్ణయించినది. కర్తవ్యమును నిర్ణయించినను సప్రూ, శాస్త్రి, జయకరుగార్ల ప్రార్థనలను గమనించి నిర్ధారణలు రహస్యముగ నుంచబడినవి. సప్రూ, శాస్త్రిగార్ల ఆగమనముతో తిరిగి రాయబారములు ప్రారంభమైనవి. గాంధిమహాత్ముడు స్వాభిమానమును విడిచి సమావేశమును కోరుచు ఇర్విను ప్రభువునకు వ్రాసినలేఖ కార్యసాధనమునకు ధర్మజ్ఞులవలంబించెడి మార్గమునకు నిదర్శనముగ నున్నది. మిత్రులు, సహచరులు నివారించినను గాంధిమహాత్ముడు తన అంతరంగికప్రబోధము ననుసరించి ఇర్విను ప్రభువునకు లేఖనువ్రాసి ధర్మవిజయమును బడసిన విధమును దురభిమానులకు హితోపదేశమును జేయుచున్నది. ఆత్మబలము పశుబలమును, ధనబలమును జయించగలవిధమును సత్యాగ్రహప్రతిభ విశదము చేయుచున్నది. ఇర్వినుప్రభువు గాంధిమహాత్ముని కోరిక నంగీకరించుచు సమావేశము నేర్పాటుచేయుట వారి సౌజన్యమును వ్యక్తముచేయుచున్నది. ఇర్విను-గాంధి సంప్రతింపులు గోప్యములైనను ధర్మవినయవిధేయతలయందొకరి నొకరు మించిరని వదంతులు తెల్పుచున్నవి. ఇర్వినుప్రభువు ఇట్టిప్రశాంతస్వభావమునే 1929 డిశంబరు మాసమునందు చూపిన భారతవర్షమునకును, బ్రిటనునకును దుఃఖానుభవముతప్పియుండును. నిరంకుశాధికారుల కధికారాభిమానమునందు గల పట్టుదల ధర్మనిర్వాహణమునందు గలుగుట దుస్తరము. భరతవర్షమునందు తాత్కాలికముగనైనను శాంతినిస్థాపించుటకు గాంధిమహాత్ముడు చూపించిన సహనము, సాహసధైర్యములు, త్యాగము ప్రపంచ చరిత్రయందు శాశ్వతప్రతిష్ఠను బడయుగలవు. శాంతిస్థాపనకు శాస్త్రి, సప్రూ, జయకరు గార్లను

భోపాలు నవాబు, బికనీరు మహారాజాగార్లును, ఇతరులును, చేసిన ప్రయత్నములు ప్రశంసనీయములు. ఇర్విన్ప్రభువు చూపిన శాంతధర్మమార్గ మధికారులకు ముందైనను స్వధర్మనిర్వాహణమునకు ప్రమాణమగుటకు భగవంతు డనుగ్రహించు గాత!

గాంధి-ఇర్విను సంధి

ఇండియా ప్రభుత్వ ప్రకటన

(1) రాజప్రతినిధిగారిని గాంధిగారికిని జరిగిన సంభాషణలకు పర్యవసానముగా శాసనోల్లంఘనోద్యమము విరమింపబడునటులును, ఇండియా ప్రభుత్వమును రాష్ట్రీయప్రభుత్వములును బ్రిటిషుప్రభుత్వపు ఆమోదమును బడసి కొంతచర్య నై కొనవలసినట్లును ఏర్పాటుకుదిరినది.

రాజ్యాంగసమస్య

(2) రాజ్యాంగసమస్యలవిషయములో ఇకముందు జరుగు చర్చలన్నియు రౌండుటేబిలుసభలో విచారింపబడిన రాజ్యాంగవిధానమును మరింత పరిశీలించుటకై యుండగలవు. దీనికి బ్రిటిషుప్రభుత్వమువారి యనుమతి గలదు. రౌండుటేబిలుసభలో విస్తృతగా తయారుచేయబడిన రాజ్యాంగవిధానములో ముఖ్యాంశము "ఫెడరేషను" అట్లే భారతీయులకు పరిపాలనా బాధ్యత హిందూదేశముకొఱకుగానే చేయబడు మినహాయింపులు రక్షణోపాయములును ముఖ్యాంశములు. దేశసంరక్షణము విదేశవ్యవహారములు, అల్పసంఖ్యాకులకు రక్షణలు, హిందూదేశపు ఆర్థికపరపతి, ఋణాదులకు బాధ్యత యనువిషయములం గూర్చినవే మినహాయింపులు గాని రక్షణోపాయములు గాని.

కాంగ్రెసు పాల్గొన నుండుట

3. 1931 సం. జనవరి 19 వ తేదిని ప్రధానామాత్యుడు ప్రకటించినరీతిని జరుగనున్న రాజ్యాంగ సంస్కార పరిష్కారమునందు కాంగ్రెసుప్రతినిధులు పాల్గొనుట కేర్పాట్లు గావింపబడును.

4. శాసనోల్లంఘనోద్యమమునకు చెందినకార్యములం గూర్చి ఒడంబడిక కుదిరినది.

శాసనోల్లంఘనోద్యమోపసంహారము

5. శాసనోల్లంఘనము నిష్కర్షముగా విరమింపబడును. ప్రభుత్వమువారును దీనికిబదులుచర్య నై కొనెదరు. శాసనోల్లంఘనమును విరమించుట యనగా, ఆయుద్యమాభివృద్ధికై దొరకొనబడుచున్న అన్ని చర్యలను విరమించుట—ముఖ్యముగా ఈక్రిందియంశములను గమనింపవలెను.

(అ) ఏ చట్టముయొక్క అంశములను గాని కావలెనని సమష్టిగా ధిక్కరించుట.

(ఆ) భూమిసిస్తును గాని, చట్టప్రకారము చెల్లింపవలసిన యితర యేపన్నును గాని చెల్లింపగూడదను ఉద్యమము.

(ఇ) శాసనోల్లంఘనోద్యమమునకు ప్రోత్సాహకముగా వార్తాపత్రములను ప్రచురించుట.

(ఈ) సివిలు, మిలిటరీఉద్యోగులను గ్రామోద్యోగులను ప్రభుత్వమునకు ప్రతికూలముగ పురికొల్పుట, తమ ఉద్యోగ్యములకు రాజీనామా లిమ్మని ప్రచారము చేయుట.

విదేశవస్తుబహిష్కారము

(6) విదేశవస్తు బహిష్కారములో రెండు సమస్యలు గలవు. ఒకటి—ఆబహిష్కారోద్దేశ్యము; రెండవది - ఆబహిష్కారపద్ధతులు ప్రభుత్వాభిప్రాయ మీక్రిందివిధమున నున్నది:—భారతీయ స్వదేశ పరిశ్రమలను ప్రోత్సహించుటకు ప్రభుత్వమువారి యామోదము కలదు. భారతదేశపు విశాలైశ్వర్యాభివృద్ధి కిందులో నీపారిశ్రామికోద్యమ మొకభాగము కావున, స్వాతంత్ర్యమునకును, శాంతిశాసనసమర్థనమునకును భంగము లేకుండు నట్టియుద్దేశ్యములో చేయుప్రచారమును, ప్రోత్సాహమును, ప్రకటనాదుల కుందింపవలె నని ప్రభుత్వపుకోరిక కాదు. అయినను శాసనోల్లంఘనోద్యమకాలమున విదేశవస్తుబహిష్కారము ముఖ్యముగా బ్రిటిషువస్తువులబహిష్కారముగానే ప్రయోగింపబడెను. (ఒక్క విదేశవస్త్రబహిష్కారవిషయములోమాత్రము బ్రిటిషు ఇతరము-అనుభేదము లేక అన్ని విదేశవస్త్రములును బహిష్కరింపబడెను.) అట్టి బ్రిటిషువస్తు బహిష్కారము రాజకీయోద్దేశ్యములతో కూడుకొన్నదై బ్రిటనుదేశమున ఒత్తిడి కలుగజేయుట కుద్దేశింపబడెను. రాజ్యాంగవిషయమును బ్రిటిషు ఇండియాప్రతినిధులు, సంస్థానప్రతినిధులు, బ్రిటిషుప్రభుత్వమువారు, బ్రిటనులోని యితరరాజకీయపక్షములును కలసి జరుపబోవు సమావేశములో కాంగ్రెసుప్రతినిధులు స్నేహము వహించి పాల్గొనబోవునపుడు, నట్టియుద్దేశ్యములతో కూడుకొన్న బహిష్కారము తగియుండదని అంగీకరింపబడెను. అందువలన శాసనోల్లంఘనోద్యమము విరమింపబడు ననుటలో బ్రిటిషువస్తు బహిష్కారము రాజకీయసాధనముగా నుపయోగించుటకూడ స్పష్టముగా విరమింపజేయబడినట్లే యని అంగీకరింపబడెను. రాజకీయాందోళన కాలమున బ్రిటిషువస్తువులను అమ్ముట గాని, కొనుట గాని మానుకొనినవారు తమ కిష్టమున్నచో, ఆపద్ధతిని, మార్చుకొనుట కెట్టినిరోధమును ఇకముందు ఉండకూడదు.

పికెటింగు

(7) విదేశవస్తువులను పోనడచి, వాటికి బదులు స్వదేశవస్తువుల నుద్ధరించుటకు గాని, మద్యపానమును మానిపించుటకు గాని, అవలంబింపబడుచున్న పద్ధతులలో సాధారణపు చట్టపు హద్దుల ననుసరించి కావింపబడు పికెటింగుతప్ప నితరప్రకారములైన పికెటింగు

ప్రయోగింపబడదు. చట్టసంబద్ధ మని పై నుడివినపికెటింగు నిర్బంధముగా గాని, నిరోధముగా గాని, భయపెట్టుటగా గాని, ప్రతిఘాల ప్రదర్శనములు సేయుటగాగాని, పౌరుల కడ్డము తగులుటగాగాని సాధారణచట్టముల కెట్టి భంగముగా గాని యుండగూడదు. ఎక్కడనైనను ఈపద్ధతు లవలంబింపబడనేని అచట పికెటింగు నిలిపివేయబడును.

పోలీసుచర్యలవిచారణ

(8) పోలీసుప్రవర్తనల నధిక్షేపించుచు కొన్నికొన్ని సందర్భములను గాంధిగారు ప్రభుత్వమునకు తెలియజేసి బహిరంగవిచారణ జరిపింపవలసినదని కోరినారు. ప్రస్తుతసందర్భములలో ఈవిషయమున ప్రభుత్వమునకు గొప్పచిక్కు లున్నవి. అట్టివిచారణలు పరస్పర నిందారోపణలకు కాలుద్రవ్వుట యగును. కావున శాంతిసముద్ధరణకు భంగకారు లగును. ఈఅంశముల గమనించి గాంధిగారు పోలీసువిచారణవిషయమున పట్టుపట్టలేదు.

(9) శాసనోల్లంఘనోద్యమము విరమించుటతో ప్రభుత్వమువారు గైకొనబోవుచర్య క్రింద వివరింపబడినవి.

ఆర్డినెన్సుల ఉపసంహారము

10. శాసనోల్లంఘనోద్యమసందర్భమున కావింపబడిన ఆర్డినెన్సు లన్నియు ఉపసంహరింపబడును. విప్లవోద్యమమును ప్రతిఘటించుటకై కావింపబడిన 1931 సం. ఒకటవ ఆర్డినెన్సు ఇందులో చేరదు.

క్రిమినలు లా సవరణచట్టముక్రింద నిషేధములు తొలగింపబడును

11. 1908 వ సం.పు క్రిమినలు లా సవరణచట్టముక్రింద, అక్రమసంఘములుగా నిర్దేశించుచు నిషేధించినసంఘములపై నిషేధపుటుత్తరువులు ఉపసంహరింపబడును. ఇందుకు పైనిషేధపుటుత్తరువులు శాసనోల్లంఘనోద్యమసందర్భమున కావింపబడినవిగా నుండవలెను. ఇటీవల బర్మాప్రభుత్వమువారు క్రిమినలు లా సవరణచట్టము క్రింద గావించిన నిషేధపుటుత్తరువు ఇందులో చేరదు.

విచారణలోనున్న ప్రాసిక్యూషను లెత్తివేయబడును

12. శాసనోల్లంఘనోద్యమపరముగా ప్రారంభమై జరుగుచున్న ప్రాసిక్యూషనులు విరమించుకొనబడును. ఇందుకుగాను విచారణలో నున్న నేరములు దౌర్జన్యరాహిత్యములుగా నుండవలెను. పరిభాషానుసారముగా దౌర్జన్యయుత మని కాని, అట్టి దౌర్జన్యమునకు ప్రోత్సాహకము లని కాని భావింపబడు నేరములలో కూడ ప్రాసిక్యూషనులు విరమింపబడును.

(ఆ) క్రిమినలు లా ప్రొసీజరుకోడుక్రింద జరుపబడుచున్న సెక్యూరిటీకేసులుకూడ పైనియమములే అనువర్తించును.

(ఇ) శాసనోల్లంఘనోద్యమమందు పాల్గొనినన్యాయవాదులపై రాష్ట్రీయప్రభుత్వములు హైకోర్టులలో లీగల్ ప్రాక్టీషనర్సుచట్టముక్రింద కేసు పెట్టియున్నయెడల అట్టికేసులు విరమించుకొనుట కాయాకోర్టులలో రాష్ట్రప్రభుత్వము లనుమతి కోరగలవు. ఇందుకుగాను ఆయా న్యాయవాదివ్యక్తుల చర్య దౌర్జన్యరాహిత్యమై యుండవలెను.

(ఈ) సోల్జర్లపై గాని పోలీసులపై గాని ఆజ్ఞోల్లంఘనకై జరుపబడు ప్రాసిక్యూషను లీనియమములో చేరవు.

రాజకీయఖైదీలవిడుదల జరుగును

13. (అ) దౌర్జన్యరహితమైన నేరములకు శాసనోల్లంఘనోద్యమసందర్భమున జైలుకు పోయినవారి నందరిని ప్రభుత్వమువారు విడుదలచేసెదరు. దౌర్జన్య మనుశబ్దమునకు పారిభాషికముగా నుపయోగించు దౌర్జన్యము అర్థము కాదు.

(ఆ) ఏఖైదీ గాని (అ) నియమములో చేరియుండి దౌర్జన్యవిరహితము జైలునేరమునకు కేనికైనను శిక్షింపబడియున్నయెడల ఆశిక్ష కూడ రమిషన్ ఈబడును. అట్టిజైలునేరమునకిప్పుడు ఏఖైదీమీద గాని ప్రాసిక్యూషన్ జరుగుచున్నయెడల అట్టి ప్రాసిక్యూషను విరమించుకోబడును. ఇందులో దౌర్జన్యశబ్దము పారిభాషికము కాదు.

(ఇ) ఆజ్ఞోల్లంఘనమునకై శిక్షింపబడినసోల్జర్లను పోలీసులను ఈరాజకీయఖైదీలవిడుదలనియమములో చేరరు.

జరీమానాలు

(14) ఇప్పటికి వసూలుచేయబడని జరీమానాలు వసూలుచేయబడవు. క్రి. ప్రొ. కోడుక్రింద సెక్యూరిటీ రద్దుపరచుట కాజ్ఞ గావింపబడి, అట్టిసెక్యూరిటీమొత్త మింకను వసూలు చేయబడకయున్న యెడల అది యిక వసూలుచేయబడవు. వసూలు చేయబడినజరీమానాలు, గాని రాబట్టుకోబడిన సెక్యూరిటీధనము గాని యేమాత్రమును మరల నిచ్చివేయబడదు.

అదనపుపోలీసుల విరమించుట

(15) శాసనోల్లంఘనోద్యమసందర్భమున అదనపుపోలీసులను ఆయావాస్తవ్యులు వ్యయమును భరించునట్లుగా నియమించినచోట్లనెల్ల రాష్ట్రప్రభుత్వములు తమవిచక్షణత నుపయోగించి ఆయదనపుపోలీసు సిబ్బందిని విరమించెదరు. అదనపుపోలీసువ్యయమున కెక్కువ గాకుండ ఇప్పటికి వసూలుచేయబడినధనమును రాష్ట్రప్రభుత్వములు మరలనిచ్చివేయజాలవు.

ఆస్తిని మరల ఇచ్చివేయుట

(16) (అ) శాసనోల్లంఘనోద్యమసందర్భములలో, సక్రమముగా అనుభోగ్యమైన చరాస్తిని ఆర్డినెన్సుక్రింద గాని క్రిమినలు లా సెక్షనులక్రింద గాని ప్రభుత్వమువారు స్వాధీనపఱచుకొని యున్న

చోట్ల నెల్ల అవి ఇప్పటికిని ప్రభుత్వస్వాధీనమందే యున్నయెడల మరల నిచ్చివేయబడును.

(ఆ) భూమిసిస్తును గాని మరియేపన్నును గాని రాబట్టుటకై జప్తు చేయబడిన చరాస్తి మరల నిచ్చివేయబడును. కాని ఆచెల్లించని మనిషి సమంజసమైనకాలములోపల ధృష్టముగా పన్ను చెల్లింపడని కలెక్టరునకు ఆధార మున్నయెడల పైనియమము చెల్లదు. సమంజసమయినకాలమును నిర్ణయించుటలో పన్ను చెల్లించుటకు సమ్మతి యుండియు శక్తిలేనివారివిషయమునుగూర్చి శ్రద్ధ వహింపబడును. అవసరమైనయెడల భూమిశిస్తు పరిపాలనానియమములప్రకారము సిస్తు వసూలు నిలిపియుంచబడును.

(ఇ) చరాస్తి ఖిలమైనందులకు పరిహార మొసగబడదు.

(ఈ) చరాస్తిని జప్తు చేసినవెనుక ప్రభుత్వమువారు విక్రయించియో మరియెట్లో పరిష్కారము చేసియున్నయెడల, పరిహార మొసగబడదు. విక్రయమువలన వచ్చినడబ్బు చెల్లింపవలసినపన్ను కధికముగా నున్న తప్ప మరల నిచ్చివేయబడదు.

(ఉ) జప్తు న్యాయశాస్త్రరీత్యా జరుగలేదని తోచినవారు కోర్టు కెక్కి కేసుచేసి న్యాయము పొందవచ్చును.

జప్తు చేయబడిన స్థిరాస్తి

(17) (అ) 1930 వ సంవత్సరపు 9 వ ఆర్డినెన్సుక్రింద ప్రభుత్వము స్వాధీనము చేసికొనినస్థిరాస్తి ఆయార్డినెన్సునిబంధనలబట్టియే మరల నిచ్చివేయబడును.

(ఆ) భూమిశిస్తు గాని, మరి ఏపన్నుగాని వసూలు చేయుటకై జప్తు చేసికోబడిన భూమి మొదలగు స్థిరాస్తి విషయములో ఇపుడు ప్రభుత్వస్వాధీనమందున్న స్థిరాస్తి అంతయు మరల నిచ్చివేయబడును. అట్లిచ్చివేసినను పన్ను చెల్లించవలసినవాడు సమంజసమైనకాలములో ధృష్టముగా చెల్లించడని తలచుటకు కలెక్టరున కాధార మున్నయెడల ఆస్తి యిచ్చివేయబడదు. సమంజసమైనకాలమును నిర్ణయించుసందర్భములో పన్ను చెల్లించుటకు సమ్మతి యుండియు శక్తిలేనివారివిషయమున శ్రద్ధ వహింపబడును. అవసరమైనయెడల పన్ను వసూళ్లు పరిపాలనాసూత్రముల ననుసరించి నిలిపివేయబడును.

(ఇ) జప్తు చేసిన స్థిరాస్తి ప్రభుత్వపుచేయి దాటిపోయి మూడవవారికి చేరిపోయినయెడల, ప్రభుత్వమునకు చెందినంతవరకా విషయ మంతటితో ఆఖరైనయట్లే తలంపవలెను.

వరా:—ఈ విక్రయములు కొన్నియైనను అక్రమములు అన్యాయము నని తనకు తెలిసియున్నట్లుగా గాంధిగారు నివేదించినారు. ప్రభుత్వమువారుమాత్రము తమకు తెలిసినజ్ఞానినిబట్టి వివాదము నంగీకరింపజాలరు.

(ఈ) ఆస్తిజప్తువిషయము న్యాయశాస్త్రరీత్యా లేదని తలచువారు కోర్టు కెక్కి కేసుచేసి న్యాయము పొందవచ్చును.

18. చట్టనిబంధనలప్రకారము గాక వేరువిధముగా పన్నులు వసూలు చేయబడినసందర్భము లతిస్వల్పము లనియే ప్రభుత్వమువారి విశ్వాసము. అయినను అట్టిసందర్భములలో న్యాయము కలుగజేయుట కక్రమము స్పష్టపరుపబడినచోట్ల నెల్ల విచారణ సలిపి చర్యగైకొనవలసినదిగా జిల్లాఉద్యోగులకు రాష్ట్రప్రభుత్వములు ఉత్తరువు లంపగలవు.

ప్రభుత్వోద్యోగులను మరల స్వీకరించుట

(19) తమ ఉద్యోగములకు రాజీనామా నిచ్చినవారిస్థానము లందు శాశ్వతముగా ఇతరులను నియమించి యున్నయెడల ప్రభుత్వమువారు మరల పూర్వప్రమనుష్యులను నియమింపజాలరు. రాజీనామా నిచ్చినప్రభుత్వోద్యోగులు కాని, గ్రామోద్యోగులు కాని మరల తమ నౌకరీల నపేక్షించునెడల రాష్ట్రప్రభుత్వము లాయామనుష్యులగుణా గుణములనుబట్టి ఉదారమైనపద్ధతినే అవలంబించెదరు.

ఉప్పు తయారుచేయుట

(20) ఉప్పుశాఖపరిపాలనవిషయములో ఇప్పుడున్నచట్టముల నుల్లంఘించుటను ప్రభుత్వమువా రొప్పుకొనజాలరు. ప్రస్తుతము దేశపు ఆర్థికస్థితిగతులబట్టి ఉప్పుచట్టములను ఎక్కువగా మార్పుచేయుటకును వారికి వీలుగాదు. అయినను కొంతమంది బీదజనుల సౌకర్యార్థము తామిపుడు కొన్నికొన్నిచోట్ల పరిపాలనానిబంధనలబట్టియే అవలంబించు పద్ధతిని ఉప్పు లభ్యమగుచోట్లకు చుట్టుపట్లనున్న గ్రామాదులజనులు ఉప్పును సేకరించుటకును, తయారు చేసికొనుటకును, ఆయా గ్రామాదులలోనే విక్రయించుటకును అవకాశ మందున ట్లేర్పాటు చేసెదరు. ఈనిషిద్ధలవణమును బయటివారికి అమ్మకమునకుగా నుపయోగింపగూడదు.

21 ఈఒడంబడికలోనినియమములను కాంగ్రెసువారు సంపూర్ణముగా పాటింపకపోవునెడల ప్రభుత్వమువారు పౌరస్వత్తిసంరక్షణార్థమును, శాంతిశాసనసమర్థనార్థమును అవసరమైన చర్యలను గైకొనవలసి యుందురు.

(సం) హెచ్. డబ్ల్యు. ఎమర్సన్,
ఇండియా ప్రభుత్వ కార్యదర్శి.

భారతకాంగ్రెసుకార్యసంఘమువారి తీర్మానము

"ఇండియా గవర్నమెంటువారికిని కాంగ్రెసువారి పక్షమున గాంధిగారికిని జరిగిన తాత్కాలికమగు ఒడంబడికలోని షరతులను భారతకాంగ్రెసు కార్యసంఘమువారు ఆలోచించి వాటి నన్నిటిని ఆమోదించిరి. ఈషరతుల ప్రకారము వెంటనే పనిని ప్రారంభింప

వలెనని దేశమునందలి అన్ని కాంగ్రెసు సంఘములకును తెలియజేయు చున్నారు. ఈమరతులలో కాంగ్రెసువారు నెఱవేర్పవలసిన వాటి నన్నిటిని దేశమునం దంతటను కాంగ్రెసువారు సరిగా నెఱవేర్చెద రనియే కార్యసంఘమువారు నమ్ముచున్నారు. ఈ ఒడంబడికలోని షరతులను కాంగ్రెసువారు సరిగా నెఱవేర్చుటపైననే పూర్ణస్వరాజ్య మాధారపడి యుండునని సంఘమువారు స్పష్టపరుచుచున్నారు"

అను తీర్మానము నేడు జరిగిన భారత కాంగ్రెసు కార్యసంఘ సభలో నామోదింపబడెను.

కాంగ్రెసుసంఘముల కన్నిటికిని కర్తవ్యమును స్పష్టపరచుట

"కాంగ్రెసుమహాసభవారిపక్షమున భారతకాంగ్రెసు కార్యసంఘ మువారికిని ఇండియాగవర్నమెంటువారికిని తాత్కాలికముగా ఒడం బడిక కుదిరినందున ఈఒడంబడికప్రకారము పనిచేయుటకు నీరాష్ట్ర మునందున్న కాంగ్రెసుసంఘముల కన్నిటికి వెంటనే తెలియజేయు టకు మీరు తగినయేర్పాటులు చేయగోరెదను.

1. శాసనోల్లంఘనమును, పన్నులనిరాకరణమునుగూడ వెంటనే విరమించవలెను. ఇటుపై నేచట్టములను (గాసు రిస్ట్రిక్షన్సు) కాం గ్రెసువారెవ్వరునుగూడ ధిక్కరింపగూడదు. తిరస్కరింపగూడదు. ఉల్లంఘింపగూడదు.

2. బ్రిటిషువస్తుబహిష్కారమును కేవలము బహిష్కారమాత్ర ముగా ప్రయోగింపగూడదు. ఈ విషయములో వ్యక్తులకు స్వేచ్ఛ నీయవలెను.

3. నిషా చేయునట్టివస్తువులను పానీయములను, అన్ని విదేశ ములబట్టలను సారాదుకాణములను బహిష్కరించుట కనుమతి యియ్య బడెను గాన అవసరము కలిగినచో వీటిని బహిష్కరించుచునే యుండ వలెను.

4. ఈదుకాణములవద్ద పికెటింగు చేయునపుడు తీవ్రచర్యలను (ఎగ్రసివు) జరుపగూడదు. ఎవరినిగూడ బెదరింపగూడదు. నిర్బంధింప గూడదు. నిరోధింపగూడదు. విరోధభావముతో నెట్టిప్రదర్శనములను (డిమానిస్ట్రేషన్సు) చేయగూడదు. రాకపోకల కెట్టి యభ్యంతరమును కలిగింపగూడదు. ప్రజలు రాకుండ అడ్డుపెట్టగూడదు. మామూలు న్యాయశాస్త్రమునకు సంబంధించిన యే నేరమును గూడ చేయగూడదు.

5. ఎచటనైన నీరీతిగా పికెటింగు చేయుటకు వీలు కలుగనిచో అట్టిప్రదేశములలో పికెటింగుచేయుట మానివేయవలెను.

6. విదేశవస్తువుల నన్నిటిని పరిత్యజించి దేశీయవస్తువులనే వాడవలెనని కూడ బోధించుచుండవలెను.

7. చాలమంది గుంపుగా చేరి ఉప్పుచట్టముల నుల్లంఘింప గూడదు. ఉప్పుకొఠారులపైని దాడి సలుపగూడదు.

8. ఉప్పు పోగుచేయుటకును తయారుచేయుటకును వీలుగా నున్నప్రదేశములలో నివసించుచుండు గ్రామస్థులు ఇటుపైనిగూడ ఉప్పు పోగుచేయవచ్చును. తయారుచేయవచ్చును. దానిని వారు ఉప యోగించుకొనవచ్చును. ఆప్రాంతములలో నున్నవారికి విక్రయింప వచ్చును. కాని ఆఉప్పును దూరప్రదేశములం దున్నవారికి విక్రయింప గూడదు. ఆఉప్పుతో పెద్దయెత్తున వ్యాపారము చేయగూడదు.

9. ఇటుపై డిక్లరేషను ఇయ్యకుండ పత్రికలను ప్రకటింప గూడదు.

10. సిస్తులను చెల్లింపజాలకపోవుటవలన గాని ఆర్థికముప దుర వస్థవలనగాని స్వగ్రామములను వదలివేసి యితరస్థలములకు వెళ్లినవారు మరల స్వగ్రామములకు వెళ్లుటకును, భూమిసిస్తును చెల్లింపవలసినవారు దానిని చెల్లించుటకును సంసిద్ధులు కావలెను.

11. దొరతనమువారు భూమిసిస్తులను ముజరా యిచ్చునట్లును వసూలు చేయకుండునట్లును చేయుట కితరపద్ధతుల నవలంబింపవలెను.

12. రాజకీయఖైదీల నందరిని వెంటనే విడుదల చేసెదరు గాన కరాచీకాంగ్రెసుమహాసభకు ప్రతినిధుల నెన్నుకొనువిషయమున ప్రత్యే కముగా ఉత్తరువులు పంపబడును."

అని భారతకాంగ్రెసుకార్యదర్శి డాక్టరు సయ్యాదు మహమదు గారు ప్రతిరాష్ట్రీయకాంగ్రెసుసంఘమునకును తంతివార్త నంపెను.

గాంధిమహాత్ముడు పత్రికావిలేఖకుల సభలో నుపన్యసించుట

ఢిల్లీ, మార్చి 5:— దేశీయపత్రికలవిలేకరులును విదేశీయపత్రి కల విలేకరులును చాలమంది నేడు మహాత్ముని సందర్శించిరి. ఆసభలో మహాత్ముడు ఒకగంటసేపు మాటలాడెను.

"ఇర్విన్‌ప్రభువుసహనము నిరుపమానము; కార్యనిమగ్నత మరింత నిరుపమానము. ఇర్విన్‌ప్రభువు నిరంతరమును చాల సౌజన్య ముతో మిక్కిలి మర్యాదగానే ప్రవర్తించెను.

పూర్ణస్వరాజ్యమును బడయుటయే కాంగ్రెసువారి యాశ యము. దీనినే సంపూర్ణస్వాతంత్ర్యము (కంప్లీటు ఇండిపెండెన్సు) అని కొంద రందురు గాని యీవాక్యము పూర్ణస్వరాజ్య మనుభావమును సరిగా వెల్లడింపజాలదు. ఈపూర్ణస్వరాజ్యమును బడయుటకే కాం గ్రెసువారిపుడు రౌండుటేబిలుసభలో పాల్గొనుచున్నారు.

ఇదివరకు లండనులో జరిగినరౌండుటేబిలుకాన్ఫరెన్సులో సగము వరకైనను మన ఆశయములు కొనసాగలేదు. సమగ్రనిరంకుశవర్గమును

సమగ్ర ప్రజాసత్తాక వర్గమును చేరి ఘటశేవనుగూడ నేర్పడినచో గొప్ప అనర్థకము కలుగకమానదు.

కాంగ్రెసుసభ అశేష భారతీయులకును ప్రతినిధిసభయై యున్నదిగాన బ్రిటిషు యిండియాలోని ప్రజ లెట్టిస్వాతంత్ర్యములను బడయ గోరుచున్నారో అట్టిస్వాతంత్ర్యములనే సంస్థానముల ప్రజలుగూడ బడయగలుగుటకు తగినయేర్పాటులను చేయవలె నని కాంగ్రెసువారు కోరినచో సంస్థానాధిపతులు పెడచెవిని పెట్ట రనియే నమ్మెదను.

కాంగ్రెసువారి యాశయము సిద్ధింపవలె ననిన దేశమునందుగల అన్ని పక్షములవారును సంస్థానాధిపతులును, ఆంగ్లేయులును గూడ తోడ్పడుట ముఖ్యావసర మే యగును.

కావున నిపుడు కాంగ్రెసువారికిని గవర్నమెంటువారికిని తాత్కాలికముగా జరిగెడు ఒడంబడికను కొనసాగించుటకు దేశీయులందరునుగూడ ప్రయత్నింపవలెను. వారిటులు చేసినచో మన యాశయముకొరకు పట్టుపట్టుట కవసరము ప్రతిష్ఠ కాంగ్రెసుకు చేకూరగలదు.

అరాజక వర్గమువారు గూడ కనీసము ప్రస్తుతకాలానుగుణ్యముగ నావశ్యకముగా భావించియైనను తమదౌర్జన్యవిధానమును విరమించి అహింసావిధానమున యాశయమును బడయుటకు కాంగ్రెసువారి కొక యవకాశము నొసగవలె నని కాంగ్రెసువారును నేను స్వయముగాను గూడ అరాజకపక్షమువారిని కోరుచున్నాము. అరాజకపక్షమువారిపు డింగులకు సమ్మతించినచో అటుపిమ్మట రాజకీయఖైదీల నందరిని ఉరిశిక్షకు గురిచేయబడినవారిని గూడ విడిచిపెట్టుదురు. కాని అడియాశలను కలిగింపగూడ దనిమాత్రము నేను హెచ్చరింపక తప్పదు.

మే మిపుడు ప్రారంభించిన యుద్యమమునందు అమెరికా మున్నగు విదేశములవారు సానుభూతిని అధికమును వెల్లడించుచున్నా రని నేను బాగుగా నెరిగియేయుంటిని. ఇటులైనను ఇంకను కష్టతరములగు పరిస్థితులను మే మెదుర్కొనవలసి యుండుటచే అపుడుసైతము విదేశీయు లింతకంటె అధికమైన సానుభూతినిగూడ చూపుచున్నచో మా ప్రయత్నము ఫలించునెడల అఖిలప్రపంచముయొక్క శాంతికిని అత్యధికముగ నాధారమేర్పడగలదు.

ఇర్విను ప్రభువు నాయనుమానముల నన్నిటిని పూర్తిగా తొలగించి నాకు చిత్తశాంతిని కలుగజేసెను. ఇపుడు కాంగ్రెసువారికిని దొరతనమువారికిని ఒడంబడిక జరుగుటవలన ప్రజలపారములగు కష్టములకు పాలుగావలసినదురవస్థ తొలగినది.

ఇది విజయమే అగునెడల నిది కాంగ్రెసువారికిని దొరతనమువారికినిగూడ చెందునుగాన దీనినిగూర్చి కాంగ్రెసువారెవరునుగూడ పొంగను గూడదు క్రుంగను గూడదు. ఎవ్వరునుగూడ నిరాశను చెందగూడదు. త్యాగమునకును కష్టానుభూతికిని పరిమితులు బాగుగానే నిర్ధారణ చేయబడియున్నవి. అపరిమిత పూర్తియైనపిమ్మటగూడ వాటినే కొనసాగించుచుండుట అవివేకమును గొప్ప అక్రమమునుగూడ నగును. ఇదివరకు జరిగిన యన్యాయములనుగూర్చి యెవరును అధికముగా యోచింపగూడదు. పూర్ణస్వరాజ్యముపైననే తమభావములన్నిటిని కేంద్రీకరింపజేయవలెను.

ఒడంబడికలో రెండవరౌండుటేబిలుసభనుగూర్చిన వాక్యమునకు రెండర్థములను చేసికొనుటకు వీ లుండునట్లే ఆవాక్యము వ్రాయబడెను.

ఘటశేవను కేవలము భ్రాంతిమూలకమే కావచ్చును. లేక రెండు ప్రత్యేకాంగములు కలసి పనిచేయుటవలన మొత్తముశరీరమున కంతటికిని అధికమగు బలమును చేకూర్చుటకు తగినసదీపమును పొందము నట్టి వ్యక్తియే కావచ్చును.

స్వాతంత్ర్య శక్తినాయయే కావచ్చును. లేనిచో లేక సముద్రము మహోవృక్షమునకు సంగవట్టియు వంచుటకు వీలులేనట్టియు చేర్పుగూడ కావచ్చును.

రక్షణలు భారతవాతికాలుచేతుల సంచులట్టునట్టి బంగ్రము కావచ్చును. లేదా క్రొత్తగా నాటడిన మొక్కను చాల ప్రేమతోను, శ్రద్ధతోను పెంచవలసి యుండునుగాన నట్లు నాటని కాపాడుట కవసరమగునట్టి సలువిధములగు కంచెలుగూడ కావచ్చును.

రెండుపక్షములవారును తమతమసుస్థితిప్రకారము పనిచేయుట కవకాశ ముండును.

భారతదేశమునందు రాజకీయముగను, సాంఘికముగను, ఆర్థికముగను, నైతికముగనుగూడ నిజమైన అభివృద్ధి కలుగుటకు ఘటశేవను బాధ్యత, రక్షణలు, మినహాయింపులు మున్నగున వన్నియును సాధనభూతములుగా నుండునట్లు చేయవలె ననియే కాంగ్రెసువారు ముఖ్యముగ కోరుచున్నారు. ఈవిషయమును రెండవరౌండుటేబిలుసభవారందరును గూడ నామోదించునట్లు కాంగ్రెసువారు చేయగలిగినచో దానివలన కలుగునట్టిఫలితము పూర్ణస్వరాజ్యమే (కంప్లీటు యిండిపెండెన్సు) అగు నని నేను చెప్పగలను.

ఈ నూతనావకాశమును కాంగ్రెసువారు చక్కగా నుపయోగించుకొనినచో ఈ పూర్ణస్వరాజ్యవిధానమునకు మంచి సోపానమును కలిగింపవచ్చును; లేదా తగిన యాత్మవిశ్వాసమును ధైర్యమును లేకపోవుటవలన ఈ యవకాశమును వ్యర్థ మొనరింపవచ్చును.

ఎటులైనను కాంగ్రెసువారిపుడు ప్రభుత్వమునకు తోడ్పడుటకు పూనుకొనిరి గాన గిట్టితరుణమున దేశమునందు గల అన్ని పక్షములవారును సంస్థానాధిపతులును ఆంగ్లేయులునుగూడ కాంగ్రెసువారికి తోడ్పడుట ముఖ్యతమమై యున్నది" అని మహాత్ముడు నుడివెను.

మరికొన్ని వివరములు

అమెరికా పత్రికావిలేఖరులును ఇండియాపత్రికావిలేఖరులును మొత్తము 18 మంది నేడు మధ్యాహ్నము అన్సారిగారి మందిరమున మహాత్ముని సందర్శించిరి. అపుడు తనకును రాజప్రతినిధికిని జరిగిన ఒడంబడికనుగూర్చి మహాత్ముడు వారి కెరిగించెను.

"రాజప్రతినిధి అపారమగు ఓరిమిని సహనమును బూని మిక్కిలి శ్రమపడి పని చేయుటయును చాల మర్యాదగా సంభాషణలను జరుపుటయును, కలుగకుండినచో ఈ ఒడంబడిక కుదిరియుండదని నేను ముందుగా మీకు తెలుపగోరుచున్నాను. నేను ఇర్విన్‌ప్రభువునకు చాల ఆగ్రహము కలిగింపదగినరీతిని అనుద్దిష్టముగానే చాలసారులు మెలగియుండవచ్చును. అతని యోరిమిని నేను కఠినముగానే పరీక్షించియుండవచ్చును. కాని ఒక్కసారియైన నత డాగ్రహమును గాని, నిస్పృహను గాని అవంతయైన కనబరచియుండలేదు. మొదటినుండి కడవరకును ఇర్విన్‌ప్రభువు మిక్కిలి ధారాళముగానే ప్రవర్తించెను. సాధ్యమైనంతలో నెట్లయినను సమాధానమును కలిగించి తీరవలెనని అతడు దీక్ష పూనెననికూడ నేను నమ్మెదను.

నేను మొదట చాల భయాందోళనములతోనే సంభాషణలను ప్రారంభించితిని. నా సందేహముకూడ హెచ్చుగానే యుండెను. కాని ప్రారంభమునందే యిర్విన్‌ప్రభువు నాసంశయము లన్నిటిని పూర్తిగా తొలగించి నాకు చిత్తశాంతిని కలిగించెను.

నేను మొదట రాజప్రతినిధికి లేఖ వ్రాసినపు డెట్లయినను సమాధానమును కలిగింపతీరవలెనను దృఢసంకల్పముతో వ్రాసియుండలేదు. కాని యిపుడు సమాధానము కుదురనిచో దేశమున ప్రజలకష్టములు వెనుకటికంటె నూరురెట్లధికమై యుండుట నిశ్చయము గాన యిపుడు సమాధానము కుదిరినందులకును, ప్రజ లిట్టిబాధలకు గురిగావలసిన యవసరము తొలగినందులకును నేను భగవంతునకు వందనసహస్రముల నర్పించుచున్నాను.

వినమ్రతతో భగవంతుని ప్రార్థింపుడు

సమాధానము కుదిరినందుల కెవ్వరు నుప్పొంగగూడదు. ఇపుడు జయాపజయములనుగూర్చి ఆలోచించుట కెట్టి కారణమును లేదు. మనకు పూర్ణస్వరాజ్యము లభించువరకును మనము విజయులము కాజాలము. కావున నిపుడు కష్టములపాలగుటవలననైనను లేక మిక్కిలి ఓరిమితోను మృదుమధురవాక్యములతోను వాదప్రతివాదములను జరుపుటవలననైనను తమ యభీష్టముపడయుటకు తమవిధిని నెరవేర్చుట కవసరమగు ధైర్యత్యాగవివేకాదుల నొసగుమని యెల్లవారును వినమ్రులై భగవంతుని ప్రార్థింపగోరెదను. గత 12 నెలలనుండియు సత్యాగ్రహమునందు పాల్గొని అష్టకష్టముల ననుభవించిన లక్షలకొలది దేశీయులందరును ఇపుడుగూడ నటులనే యైకమత్యము వివేకము కార్యనిరతి మున్నగువాటి నత్యధికముగా వెల్లడించుచుందు రని నమ్మెదను.

సమాధానమువలన నిజమైనయవకాశ మేర్పడినది

ఇపుడు సమాధానము కుదిరినందుల కానందభరితులగువారు కొంద రుండునెడల చాల నిరాశను చెందుచున్నవారుగూడ కొంద రుండగల రని నేను బాగుగా నెరుగుదును. శౌర్యసాహసములతో కష్టముల ననుభవించుటయే యిట్టివారికి ప్రియతమము. అందువలననే వారి కత్యధికముగ నానందము కలుగును. ఎంతకాలమునకైనను వారు సహించుచుందురు గాని ఆకష్టదశ తొలగుచో పనిచేయుటకు తమ కవకాశము లేదనియును లక్ష్యముగూడ చాల దూరమైన దనియును వారు భావింపకుండజాలరు. "మీరు సహనముతో భగవంతుని ప్రార్థించుచు శ్రద్ధగా గమనించుచుండుడు" అనియే నే నట్టివారికి తెలిపెదను. కష్టముల ననుభవించుటకుగూడ స్పష్టమగు మితియే కలదు. తనతో చర్చించుటకు ప్రతిపక్షి అవకాశమును కలుగజేసినపుడుగూడ కష్టములపాల్పడుచునే యుండగోరుట గొప్పతప్పిదమే యగును. అవకాశ మేర్పడినపుడు దాని నుపయోగించుటయే ముఖ్యకర్తవ్యమగును. ఇపుడు కలిగినసమాధానమువలన మంచియవకాశ మేర్పడిన దనియే నేను నమ్మెదను. కాంగ్రెసువారు రౌండుటేబిలుకాన్ఫరెన్సులో పాల్గొనుటకు ముందు ఇంకను చాల విషయములు జరుగవలసియే యున్నవి. ఇదివరకు జరిగిన యత్నము లెంత ప్రబలముగా నుండినను వాటికి పరిహారమును బడయగోరుట కాంగ్రెసువారి ప్రధానాశయము కాదు. పూర్ణస్వరాజ్యమును బడయుటయే కాంగ్రెసువారి ప్రధానాశయము. అదియే భారతీయుల జన్మహక్కు. అది పూర్తిగా లభింపనిచో భారతీయులకు సంతృప్తి కలుగజాలదు.

ఈపదమును మిక్కిలి భద్రముగా మరుగుపరచుచున్నట్టివాక్యము రెం డర్థముల నిచ్చుటకు బుద్ధిపూర్వకముగా సమకూర్పబడియున్నది. ఫెడరేషను కేవలము భ్రాంతిమూలకమే కావచ్చును. లేక మొత్తముశరీరమున కంతటికిని బలమును కలిగించుటకు తగినట్టి సంయుక్తప్రత్యేకావయవములు కలసి పనిచేయునట్టి శరీరస్థితికూడ కావచ్చును.

రెండవప్రాపదమగు సంరక్షణలుగూడ నట్టివాయే కావచ్చును. లేనిచో అది సంగతిపట్టియు వంచుటకు వీలు కానట్టియు సమున్నతగంభీరమహావృక్షముగూడ కావచ్చును. రక్షణలవలన భారతదేశమునకు కలుగగల లాభమునుబట్టి చూచినచో నవి కేవలము ఎండమావులును భారతమాతకాలుచేతుల నంటుగట్టు గట్టిబంధములునుగూడ కావచ్చును. అవి భారతమాత మెడకు తగిలింపబడిన ఉరిత్రాళ్లుగూడ కావచ్చును. లేదా క్రొత్తగా నాటబడిన లేతమొక్కను చాలశ్రమతోను శ్రద్ధతోను పెంచవలసియుండును గాన నట్లు దానిని కాపాడుట కవసరమగునట్టి పలువిధములగు కంచెలుగూడ నవి కావచ్చును.

ఈ ప్రాపులకు ఒకపక్షమువా రొకయర్థమును మరియొకపక్షమువారు మరియొకయర్థమును చేయుటకుగూడ నవకాశము కలదు. ఈపదమును మరుగుపరుచుచున్నట్టివాక్యమునుబట్టి రెండుపక్షముల

వారును తమతమనిధానముల ననుసరించి పని చేయుచుండుటకుగూడ నవకాశము కలదు.

భారతదేశమునందు రాజకీయముగను సాంఘికముగను ఆర్థికముగను నైతికముగనుగూడ నిజమైనయభివృద్ధి కలుగుటకు ఫెడరేషను, బాధ్యతరక్షణలు, మినహాయింపులు, మున్నగువాటి నన్నిటిని సాధనభూతములుగా చేయవలెనను నుద్దేశముతోనే కాంగ్రెసువారు రౌండు టేబిలుసభలో పాల్గొనుటకిపుడు తమయామోదమును వెల్లడించిరి.

ఈ విషయమును రౌండుటేబిలుసభప్రతినిధు లందరును బాగుగా గ్రహింపగలుగునట్లు కాంగ్రెసువారు చేయగలిగినచో మనయాశయము పూర్తిగా సిద్ధింపగలదు. కాని యిది చాల కష్టసాధ్యమని నేనెరుగుదును. మార్గము చాల దుర్గమము. కంటకశిలాభూయిష్ఠము. కాని కాంగ్రెసువారు సంపూర్ణధైర్యవిశ్వాసములతో నీనూతనకార్యనిర్వహణమునకు గడంచినచో ఫలసిద్ధి కలుగగలదని నేను నిస్సంశయముగా చెప్పగలుగుదును. కావున నిది యంతయును కాంగ్రెసువారిహస్తగతముగానే యున్నది. వారీయవకాశమును సరిగా నుపయోగించుకొనినచో జగద్విఖ్యాతిని బడయగలుగుదురు. లేనిచో విఫలులగుదురు. కాని యీకార్యమును నెరవేర్పవలెనని కాంగ్రెసువారికి సంస్థానాధిపతుల సాహాయ్యమును నాంగ్లేయులసాహాయ్యమును గూడ నత్యవసరమే యగును.

సంస్థానాధిపతులకు విజ్ఞప్తి

దేశమునందున్న యితరరాజకీయపక్షములవా రందరును యథార్థముగ స్వాతంత్ర్యమును బడయగోరుటలో కాంగ్రెసువారి కెంతమాత్రమును తీసిపోవుట లేదుగాన నిపుడు వారికి నేనెట్టివిజ్ఞప్తిని చేయ నవసరము లేదు.

సంస్థానాధిపతులవిషయ మిట్టిది కాదు. ఫెడరేషనునకు వారు సమ్మతించుటగూడ నాకు చాల ఆశ్చర్యముగానే యున్నది. వారు ఫెడరలుయిండియా సమానభాగస్వాములుగా నుండగోరినచో బుద్ధిపూర్వకముగానే ముందంజ వేయగోరెదను. కావున ఈ ఫెడరేషనులో నిటుపైని తమతో సమానభాగస్వాములుగా నుండగోరు (కాంగ్రెసు) వారుగాని వారిపక్షమున నితరులు గాని చేయునట్టివిజ్ఞప్తిని వినుటకు వారు నిరాకరింపరనియును త్యాగవిరహితమగు పట్టుదలను బూనరనియును నేను నమ్మెదను. కాంగ్రెసువారివిజ్ఞప్తి సంస్థానాధిపతులు తిరస్కరించినచో కాంగ్రెసువారిస్థితి మిక్కిలి అసంగతమును హాస్యాస్పదము నగును. కాంగ్రెసుమహాసభ భారతదేశమునందలి ప్రజల కందరికినిగూడ ప్రతినిధిసభయే గాన సంస్థానములప్రజలు బ్రిటిషుఇండియా ప్రజలు అనుభేదము కాంగ్రెసులో నెంతమాత్రమును లేదు. సంస్థానములపరిపాలనమునుగూర్చి కల్పించుకొనకుండుటలో నిప్పటివరకును కాంగ్రెసువారధిక మగువివేకమును, ఆత్మనిగ్రహమునుగూడ చూపించియుండిరి. సంస్థానాధిపతుల కనవసరముగా నాగ్రహము కలిగింపకేయకుండుటకుమాత్రమే కాక ఇట్టియాత్మనిగ్రహమును తామే విధించుకొనుటచే అవసరము కలిగినపుడు కాంగ్రెసువారివిజ్ఞప్తిని సంస్థానాధిపతులు వినునట్లు చేయుటకుగూడ కాంగ్రెసువారీ తాటస్థ్యము నవలంబించిరి. అట్టియవసర మిప్పుడు కలిగినదని నేను నమ్మెదను గాన సంస్థానములప్రజలపక్షమున కాంగ్రెసువారొనరించినట్టివిజ్ఞప్తిని సంస్థానాధిపతులు తిరస్కరింపరని నేను నమ్మవచ్చునా?

ఆంగ్లేయులకు విజ్ఞప్తి

ఆంగ్లేయులకుగూడ నేనిట్టివిజ్ఞప్తినే చేయగోరెదను. రౌండుటేబిలుసభలో ఆలోచనలు జరుగుటవలన భారతదేశము స్వపరిపాలనమును బడయవలసియున్నయెడల అందుల కాంగ్లేయులసద్భావమును సాహాయ్యమునుగూడ అత్యవసరమే యగును. లండనుసభలో ఆంగ్లేయులంగీకరించినవిషయమువలన మా యాశయమునం దర్ధభాగమైనను మాకు చేకూరజాలదు. ఆంగ్లేయులు నిజముగా మాకు సాహాయ్యము చేయగోరినచో దేనిని బడయుటకు వారు తమప్రాణముల నర్పించుటకుగూడ వెనుదీయరో అట్టిస్వాతంత్ర్యప్రకాశము ననుభవించుటకు వారు భారతీయులకుగూడ నవకాశ మియ్యవలెను.

భగవంతుడిచ్చినస్వాతంత్ర్యమును మనుష్యులుమాత్ర మేల యియ్యకూడదు?

పొరపాటులను చేయుట యను మహారణ్యమున పరిభ్రమించుటకు భారతీయుల కవకాశ మేర్పడువిషయమున ఆంగ్లేయరాజనీతిజ్ఞులు అడ్డుదగులగూడదు. పొరపాటులను చేయుటకుమాత్రమె కాక పాపకార్యముల నొనరించుటకుగూడ సంపూర్ణస్వాతంత్ర్య ముండనిచో అట్టిస్వాతంత్ర్య మెంతమాత్రమును అపేక్షణీయము కాదు. తనసృష్టిలో నెట్టి యధమప్రాణియైనను పొరపాటుల నొనర్చుటకు భగవంతుడే సంపూర్ణస్వాతంత్ర్యము నిచ్చియున్నప్పుడు మానవులు తా మెంతటి యనుభవజ్ఞులైనను ఎంతసమర్థులైనను అట్టి యమూల్యమగు హక్కును తమతోడిమానవు లనుభవింపకుండ చేయుటలో వారి కెట్టియానందము కలుగగలదో గ్రహించుట కలవికాకుండ నున్నది. రౌండుటేబిలుసభకు కాంగ్రెసువారి నాహ్వానించుటనుపట్టి చూచినచో భారతీయులు సంపూర్ణస్వాతంత్ర్యమును బడయగోరుటకు వారికిగల అసమర్థతను తప్ప మరెట్టి యభ్యంతరమును చూపబడదనియే విశ్వసింపదగియున్నది. భారతదేశము రోగిష్ఠిబిడ్డ యనియును ఆబిడ్డకు దాయీలను ఇతరుల సాహాయ్యమును ప్రాపును ఇంకనుఅవసరమే యనియు రౌండుటేబిలు కాన్ఫరెన్సువారు భావింపరనియే నేను నమ్మెదను.

గొప్ప అమెరికాదేశమువారికి విజ్ఞప్తి

గొప్ప అమెరికా రిపబ్లికుదేశమునందలి ప్రజలకును ప్రపంచమునందితరదేశములప్రజలకునుగూడ నేను నావిజ్ఞప్తిని ప్రకటింపగోరెదను.

శ్రీ

సుప్రసిద్ధయకృత్ ప్లీహోదర (Liver and spleen) రోగ చికిత్సకులు. "శ్రీ ఉయ్యాలవాడ వైద్యులు", "జమ్మలమడుగు వారు" ఇత్యాది నామములచే విశేషముగను, జమ్ము వెంకటరామయ్యగారు, అను నిజనామధేయముచేత, [illegible] తెలియబడు చున్నారు.

[illegible]

[illegible]



యొక్కయు, [illegible] యొక్కయు [illegible] లయి, [illegible]

[illegible] బాలరోగ [illegible] ప్రతిష్ఠ వహించినారు.

[illegible] నాటినుండి [illegible] [illegible]

[illegible]

[illegible] అంతకన్న [illegible]


[illegible] సంకల్పించినారు.

[illegible] ప్రకటింప సంకల్పించెను. అంతకన్న ప్రభావమెన్నదగి యుండవలెను.

[illegible] వెంకటరామయ్యగారు [illegible]

ఇంతకన్న [illegible]

వివరములకు:— 4. శాస్త్రివీథి, మైలాపూరు, మద్రాసు.



THE
BANGALORE DISTRICT BOARD
PARK FAIR. 1929.

I do hereby Certify that
a gold medal
has been awarded to
Amrutanjan Depot
For Amrutanjan

Bangalore
6-1-1930

President


బెంగుళూరుజిల్లా బోర్డువారిచే 1929 సం॥ పార్కు-పేరు ప్రదర్శనమునం దొసగబడిన

బంగారుపతకము

నెహ్రూనిర్యాణసమాశ్వాసము

కొంపెల్ల సుబ్బారాయశాస్త్రి గారు

శ్రీమంతుండు వసుంధరామరకులశ్రేష్ఠుండు ధీరుండు సు
త్రామప్రాభవుఁ డాత్మదేశపరతంత్రత్వాపనోదోన్మిష
ద్ధీమంతుం డరిదుర్జయుం డరిగె మోతీలాలు నెహ్రూలస
న్నాముం డాసురలోకపాలనవిధానం బాదివిం దీర్పఁగన్.



భారతవర్షభూస్వపరిపాలనసూత్రనిబంధ మొందు తా
నారసి కూర్పఁ దన్నృపనయజ్ఞత కెల్లరు డిల్లపోయి రా
రౌర! యటంచు నా త్రిదివమం దెదురేగి సుధర్మఁ జేర్చి దై
త్యారులు సంస్తుతింపరె మహామహు నాతని గౌరవంబుతోన్!

తన రూపాంతరమే సుతుం డగుట వేదజ్ఞుండు భూలోకపా
లనముం దీరుపఁ దత్తనూజు జవహర్లాలాఖ్యు నిందుంచి తా

త్రైనయం బాప్ప నమర్త్యలోకమున మోతీలాలు దేవత్వముం
గొని సాహాయ్య మొనర్పఁ దా నరిగె మేల్కాంచెం డింక ధాత్రీజనుల్!

అనఘచరిత్రుఁడై యిహమునందు సుపుత్రకళత్రసంపదల్
ధనకనకాంబరాభరణ ధాన్యగృహాదికభోగభాగ్యముల్
దనివి సనంగఁ దాఁ గుడిచి ధర్మపథంబున వాని రోసి చి
ద్ఘనుఁ డయి మోతిలా ల్వెలసె ధన్యుఁడు చింతిలనేల వానికిన్!

గురుసమధికగుణుఁ డగు జవహరిలాలను పుత్రుఁ గాంచె నల మోతీలాల్
ధరణిక "పుత్రాదిచ్ఛేత్పరాజయ" మ్మనుట యతనిపాల ఫలించెన్.

పరమపదము నందెఁ బండితమోతిలాల్ మనబలంబు తఱిగె ననుకొనకుఁడు
భారతీయులార! పండితోక్తపథంబు వీడకున్న మనకుఁ గీడు సున్న.

మున్ను తండ్రియుఁ గొడుకును భువిఁ జరింప నాత్మశక్తి దౌర్బల్య మబ్బియుండు
నిప్డు దేశాశ్రమంబౌట నినుమడిగ విజృంభణముఁ గాంచి జయ మొందు టేమివింత?

పరమపావనమైన భారతోత్తరభూమి సగ్రవర్ణంబున నవతరించి
సకలసద్విద్యావిశారదుండయి మహాసభల మెప్పొంది యశమ్ముఁ గాంచి
సముపార్జితామితైశ్వర్య మొప్పఁగ వదాన్యత శిబికర్ణప్రభృతుల మించి
పుత్రమిత్రకళత్రపూర్ణగృహస్థుఁడై యఖిలభోగంబుల ననుభవించి
తుదకు గాంధిమహాత్మునితోడఁ గూడి దేశబంధవిముక్తికై దీక్షఁ బూని
సర్వసంగంబులనుఁ బాసి శాంతిసమర విహారిపుఁడయ్యె మోతిలా ల్వీరుఁ డౌర!

ప్రాసాదసౌధాదిపటలంబు విడనాడి చెరసాలలను నివసింప నోర్చె
చీనాంబరాదుల సింగార మెడలించి కఱకువల్వలఁ గూర్చి కట్టనేర్చె
ఇష్టమృష్టాన్నసంతుష్టి నవ్వలఁ బెట్టి గంజియంబళుల నాఁకటినిఁ దీర్చె
స్వైరవినోదవిహారాదులం బాసి కష్టవ్రతాభ్యాసగరిమఁ బేర్చె
దీనులై దుర్దశలఁ గ్రుంగు దేశజనుల నుద్ధరింప మోతీలాలు యోద్ధగాఁగ
నరులు పెడత్రోవఁ బట్టి సత్యాగ్రహుల నలంప రోసియుఁ బాడిఁ దొలంగ కతఁడు.

స్వప్రజాభ్యుదయ మాపాదించి పాడిగా నాంగ్లలోకము యశం బందుఁగాత!
భరతఖండము రాజభక్తి వీడక స్వరాజ్యము సగౌరవముగా నందుఁగాత!
అన్యోన్యమైత్రితో హైందవు లందఱు నొక్కసంఘంబుగా నుండ్రుగాత!
మతసనాతనధర్మరతుల కెగ్గొనరించు దుష్ప్రయత్నము లింకఁ దొలఁగుఁగాత!
మనుజు లెల్లరు స్వస్వధర్మముల నూన నీనుఁ గావుత శుభముల నీశ్వరుండు
తనయభీష్టంబు సిద్ధించెననుచుఁ దెలిసి-మోతిలాల్ దివ్యమూర్తియై మురియుఁగాత!

ROYAL ROYAL


మేము

రాయల్స్ గొప్ప

విజయమును

ప్రకటించుచున్నాము.

నూతనరకపు రాయల్ పోర్టబుల్



[illegible], ఇతర అన్ని యంత్రములకం [illegible] ఎక్కువ శ్రేష్ఠముగా నుండెడిది. నూతనరకపు రాయల్ పో[illegible] అన్నిటిని మించి యెక్కువ ఉన్నతిని బడసినది. అందముగు క్రొత్త [illegible] శ్రేణి [illegible], క్రమ [illegible] ముమును గలిగియున్నది. [illegible] తిన్నగా [illegible] మొనలను, ఆసి అనకుండగ [illegible] [illegible] కాపాడబడును. [illegible] అనేక అభివృద్ధులు [illegible].

నిశ్శబ్దము. [illegible]ము. రయణ. మన్నిక.

[illegible] నీపు [illegible],
[illegible] [illegible]మును.
[illegible] శ్రేణిలో [illegible] గలదు.
[illegible]యబడిన కంసులను, మెరుగును దీనికి [illegible]
[illegible], మెరుగు పెట్టబడిన ఉక్కుతో నిర్మింపబడినవి.
[illegible] జాగ్రత్తగా చేర్చి తెచ్చిన వస్తుసామగ్రితో [illegible] [illegible] కాలము మన్నును [illegible] [illegible] మగును.

యంత్ర నిర్మాణము అనుకూలమును [illegible] కలిగి మిక్కిలి [illegible]గా నున్నది. [illegible] [illegible] అత్యుత్కృష్టమైన [illegible] నిర్మింపబడినది.

నిశ్శబ్దమును, [illegible]యును, [illegible] [illegible] కనపడ్లేటువలన [illegible] [illegible] [illegible], [illegible] యుండ [illegible] యుండును.

[illegible] లేక వాయిదా [illegible]. [illegible] వివరములకు వ్రాయుడు.

దక్షిణహిందూ దేశమునకు ముఖ్య పంపిణీదార్లు.

అడిసన్ & కో., లిమిటెడ్, మౌంటురోడ్డు, మద్రాసు.

ఈసత్యాగ్రహమునకు అహింసాసత్యములే మూలాధారము లగుటచే తదారాధకులను మేము అప్పుడప్పుడు పెడత్రోవను పడుచుండినను గూడ ఈ ఉద్యమము విదేశీయులభాగశక్తిని ప్రకోపింపజేయుటయే కాక దీనిపట్ల వారియాశ్చర్యమును జ్ఞానముగూడ వృద్ధి నొందించెను. వారికి ముఖ్యముగా అమెరికావారి కింతభాగము సానుభూతి క్రింద గూడ మారినది. ఇది నిశ్చయముగ సాహాయ్యమే యగును. ఇట్టిసానుభూతిని చూపుచున్నందులకు నేనును, కాంగ్రెసువారును నిశ్చయముగా కృతజ్ఞులమై యున్నారమని నేను చెప్పగలను.

ప్రపంచశాంతి

ఇప్పుడు కాంగ్రెసువారు ప్రారంభించుచున్నపని యింకను కష్టతరమే యగును గాన కడపటికును ఈ సానుభూతి నిలుపబడుటయే గాకను దినదినము వృద్ధినొందగలదనియూహించి నే నాశించెదను.

ఇప్పుడు ప్రపంచశాంతికొరకే అన్నిదేశములవారునుగూడ పరితపించుచున్నారు. కాన అహింసాసత్యముల సాహాయ్యమున భారతీయులు స్వరాజ్యమును బడయగలిగినచో ప్రపంచశాంతికి ఘనతమమగు సేవ చేసినవారుగూడ నగుదురని నేను విస్రబ్ధుడనై విన్నవించుచున్నాను. ఇప్పుడు వివిధదేశములవారును మనఃపూర్వకముగా చేయుచున్న అత్యధికమగు సాహాయ్యమునకు భారతీయు లప్పు డణుమాత్రముగా నైనను ప్రత్యుపకారమును చేయగలిగినవా రగుదురు.

పోలీసువారికిని సివిలుసర్వీసువారికిని విజ్ఞప్తి

పోలీసుశాఖవారికిని సివిలుసర్వీసువారికిని ఒకవిజ్ఞప్తిని నే నొనరించుచున్నాను. "పోలీసులవలన అత్యాచారములు కొన్ని జరిగినట్లు తెలియుచున్నందుచే వాటినిగూర్చి విచారణ చేయవలెనని కోరితిని" అని యిండియాదొరతనమువారు ఒడంబడికనుగూర్చి చేసిన ప్రకటనలో కలదు. ఆవిచారణనుగూర్చి నేను పట్టుపట్టకపోవుటకు గలకారణముగూడ నందే కలదు. పోలీసుశాఖవారివలన సాగింపబడుచున్న రాజ్యాంగయంత్రమునందు సివిలుసర్వీసుశాఖయొక్క ప్రధానాంగమే యగును.

భారతదేశము త్వరలోనే స్వాతంత్ర్యమును బడయగలదనియు, అప్పుడు తాము భారతమాతకు భృత్యులై భక్తివిశ్వాసములతో సేవ చేయవలసియే యుండును ననియును సివిలుసర్వీసుశాఖవారు మనఃపూర్వకముగా నమ్ముచున్నచో ప్రజలు సివిలుసర్వీసు, పోలీసుశాఖలవారితో వ్యవహరింపవలసివచ్చినపుడే వారు మాభృత్యు లనుదృష్టితోనే మేము వారితో వ్యవహరించుచున్నాము. కాని వారు మాయజమాను లనుభావముతో వ్యవహరించుట లేదు అని ప్రజలిపుడుగూడ నమ్ముటకు తగినరీతి నిప్పటినుండియునుగూడ పోలీసు సివిలుసర్వీసుశాఖలవారు ప్రవర్తింపదగుదు రని నేను విన్నవించుచున్నాను.

దౌర్జన్యమునకు నిరోధింపబడినవారికిని శిక్షింపబడినవారికిని విజ్ఞప్తి

దౌర్జన్య మొనరించినందులకు శిక్షింపబడి చెరసాలలో నున్న నాతోడిఖైదీలు వేలకొలదిగా నుండకపోయినను పెక్కులకొలదిగా నున్నారనుట కెట్టిసంశయమును లేదు. వీ రందరిపక్షముననుగూడ చాలమంది నాకు తంతివార్తల నంపుచున్నారు. దౌర్జన్య మొనరించినవారికి సైతము కారాగృహవాసశిక్షను విధించుటలో నా కెట్టిసమ్మతమును లేనిమాట నిజమే. గత ౧౨ మాసములనుండియు కారాగృహవాసము నొనరించుచున్న సత్యాగ్రహఖైదీల నందరిని ఇపుడు విడుదల చేయబోవుచున్నారు గాన నిపుడు రాజకీయోద్దేశములచే దౌర్జన్యము నొనరించినందులకు శిక్షింపబడినవారుగూడ మాకు గలవివేకమే తమకుగూడ కలదని తెలుపజాలకపోయినను మా కెట్టి ప్రేమత్యాగములు కల వని నేను తెలుపుచున్నానో అట్టి ప్రేమత్యాగములు తమకుగూడ కలవని తెలుపుటకు సౌకర్యము గలిగియుందు రని నే నెరుగుదును కావున నన్నును నాతోడిసత్యాగ్రహులను విడుదలచేయుట మాని వారినే ముందుగా విడుదలచేయవలె నని న్యాయముగా నేను కోరగలిగి యున్నచో తప్పక అటులనే కోరియుందు రనుట కెట్టిసంశయమును లేదు. కాని న్యాయముగా నే నటులు కోరజాలనిస్థితిలో నుంటినను విషయము దౌర్జన్యపక్షమువారుగూడ బాగుగా గ్రహింపగలిగియే యున్నారు.

కాంగ్రెసువారి నూతనసంకల్పము

ఇటు లనుటవలన నేనును భారతకాంగ్రెసుకార్యసంఘమువారును దౌర్జన్యపక్షమువారిని గూర్చి ఆలోచింపనేలే దని యెవ్వరునుగూడ భావింపగూడదు. కాంగ్రెసువారు తాత్కాలికముగానైనను మనఃపూర్వకముగానే దొరతనమువారితో సహకార మొనరించుటకు కృతనిశ్చయు లైరి. ఈయొడంబడికలోనివిషయములు నెరవేర్పవలసిన వాటి నన్నిటిని గౌరవప్రదముగను సమగ్రముగను వారు నెరవేర్పగలుగునెడల కాంగ్రెసువారికి అప్రతిహతమగుప్రతిష్ఠ విధిగా నేర్పడగలదు. సత్యాగ్రహమును సాగించుటలో కాంగ్రెసువారికి శక్తి కలదనునమ్మక మిపుడు దొరతనమువారికి బాగుగా కలిగెనని నేను నమ్మెదను గాన యీసంధిషరతులనుగూడ కాంగ్రెసువారు సరిగా నెరవేర్చినచో నీవిషయమునగూడ కాంగ్రెసువారికి ఘనమగుశక్తియే కల దనునమ్మక మిపుడు దొరతనమువారికిగూడ బాగుగా కలుగగలదు.

ప్రజలసాహాయ్యము

ఇట్టియధికారమును ప్రతిష్ఠయును కాంగ్రెసువారికి లభించుటకు తగినరీతిని దేశీయు లందరును నడచుకొనినయెడల దౌర్జన్యమునకు నిరోధింపబడినవారు మీరట్టుకుట్రకేసుఖైదీలు మున్నగువా రందరును గూడ త్వరలోనే విడుదలచేయబడుదు రని నేను వాగ్దాన మొనరించెదను.

దౌర్జన్యపక్షము

దౌర్జన్యమువలన స్వరాజ్యమును బడయగోరుచున్న యొకపక్షము భారతదేశమునందు కలదనుట కెట్టిసంశయమును లేదు. వీరిసంఖ్య మిక్కిలి తక్కువగానే యుండినను వీరు మిక్కిలి చురుకుగానే యున్నారని కూడ నే నెరుగుదును. దౌర్జన్యమువలన నెన్నటికిని స్వరాజ్యము రాదనునమ్మకము వారికి లేకపోయినను తాత్కాలికముగా విరమించుట కవసరమను నమ్మకముతోనైనను వారు ప్రస్తుతము దౌర్జన్యవిధానమును విరమింపవగుదు రని నే నిదివరకే వారిని కోరియుంటిని. ఇపుడు మరల నింకొకసారిగూడ కోరుచున్నాను.

అహింసామహిమ

అహింసావిధానమునందుగల మహిమను వారుగూడ నిపుడు గ్రహింపగలిగియేయుందురు. భారతదేశమునందుగల 33 కోట్లప్రజలలోను అత్యద్భుతము నపూర్వమును నిట్టియుద్బోధ మిపు డాకస్మికముగా కలుగుటకు అహింసావిధానమే కారణమై యుండు ననువిషయమును దౌర్జన్యపక్షమువారుగూడ కాదనజాల రనియే నేను తలచెదను. అహింసాసత్యములపై నాధారపడినవిధానమును కొనసాగించుటకు కాంగ్రెసువారికిని నాకును సహనముతో దౌర్జన్యపక్షమువారు కలుగజేయవలెనని నేను కోరెదను. నేను దండికి బయలుదేరి యింకను పూర్తిగా ఒకవత్సరమైనను కాలేదు. 33 కోట్ల ప్రజకు సంబంధించిన పరిశోధనకు సంబంధించినచరిత్రలో ఒకవత్సర మనునది ఒకక్షణికముతోనే తుల్యమగును. కావున దౌర్జన్యపక్షమువా రింకను ఓరిమిని బూనగోరెదను.

దేశమాతసేవ నెల్లవారునుగూడ త్వరలోనే చేయవలసి యుందురు గావున నందులకు వారు తమప్రాణములను కాపాడుకొనగోరెదను. వారటులు చేసి హత్య చేసినందులకు ఉరిశిక్ష విధింపబడినవారి ప్రాణములనుగూడ ఉరికంబములనుండి కాపాడుటకు గూడ కాంగ్రెసువారి కవకాశము కలుగచేయవలెనని దౌర్జన్యపక్షమువారిని కోరెదను.

ఇవి నాయొక్కయును కాంగ్రెసువారియొక్కయును ఆశయములై యున్నవి. వీటిని నెరవేర్చుటకు మేము ప్రయత్నింపబూనితిమి గాని ఫలితము భగవదనుగ్రహముపైననే ఆధారపడును గాన నెరవేరుతు లేనిపోనియాశలను పెట్టుకొనగూడదనికూడ నేను కోరుచున్నాను.

స్వరాజ్యసిద్ధికి నాందీపూజ

గౌరవప్రదమగు సంధిని కుదుర్చుటకు నేను సర్వశక్తులను వినియోగించితిని. కాంగ్రెసువారు నెరవేర్పవలసినషరతులను వారు సరిగా నెరవేర్చువిషయమున నేను శక్తివంచన లేకుండ పని చేసెద నని యిర్వినుప్రభువునకు వాగ్దాన మొనరించితిని. ఈ ఒడంబడిక యిపుడు తాత్కాలికమే యైనను క్రమముగా నిదియే స్థిరపడవలెను. స్వరాజ్యమున కిది ప్రాతిపదికము కావలెను అనుసంకల్పముతోనే యీసంధి కొరకు నేను ప్రయత్నించితిని గాని రేపు దీనిని చిన్నభిన్న మొనరించుకొరకు నే నిట్టిగట్టికృషిని సలిపియుండలేదు. ఈసంధి కుదురుటకు సర్వవిధముల తోడ్పడినవారి కందరికినిగూడ నేను వందనముల నర్పించుచున్నాను అని మహాత్ముడు నుడివెను.

ఇపుడు దీనినిగూర్చి కొన్నిప్రశ్నల నడగవచ్చునా? అని కొందరపుడు మహాత్ము నడిగిరి. మీ రందరును రేపు మరల వచ్చి నన్ను ప్రశ్నల నడుగవచ్చును. అంతవరకును వేచియుండగోరెదను అని మహాత్ము డనెను.

గాంధి ఇర్విను ఒడంబడిక సంగ్రామవిరామమును విశదము చేయుచున్నది. ఈ నిర్ణయమునందు సత్యాగ్రహులు విషాదమును బొందవలసిన యవసరము లేదు. ఈ ఒడంబడిక గలుగజేసిన విశ్రాంతిసమయమునందు కాంగ్రెసుపక్షము పూర్వాపరసంబంధములను విచారించి కార్యవిధానమును నిర్ణయించుటకు అవకాశములు గలుగుచున్నవి. విజయము గలిగినదని ఉప్పొంగుటకును అవకాశములేదు. కరాచీయందు కాంగ్రెసునకు సత్యాగ్రహప్రస్థానమును విమర్శించి భావికర్తవ్యమును నిర్ణయించుటకు వ్యవధి గలుగ గలదు. గాంధిమహాత్మునకు హిందూమహమ్మదీయసమస్యను, సిక్కుసమస్యను, సంస్థానముల సమస్యను, బ్రిటిషు ప్రయోజనముల రక్షణముల సమస్యను విమర్శించి నిర్ణయించుట కవకాశములు గలిగినవి. ఈ లబ్ధావకాశములను మహాత్ముని సంకల్పసిద్ధికై దేశీయులందరు యథాశక్తిని తోడ్పడి స్వధర్మనిర్వహణమును చేయుదురు గాక !

పరమేశ్వరానుగ్రహమున ప్రజోత్పత్తి సంవత్సరారంభమునందు 22 వ ఉగాది సంచికను ఆంధ్రలోకమునకు సమర్పింప గలిగినందుల కాంధ్రులకు ధన్యవాదముల నర్పించుచున్నాము. ఈ సంచికయందు గతసంచికయందువలెనే వ్యాసములు వివిధములైన శీర్షికలందు ప్రచురింపబడినవి. రాజకీయములందు రాజనీతి - రాష్ట్రాంగములు, గాంధిమహాత్ముని ఆర్థికాశయములు; సారస్వతమందు స్వభావోక్తి, వ్యాకరణబాహుళ్యము, తన్మయత్వము, ఆంధ్రభారతకావ్యోత్పత్తి, కల్పసూత్రములు,

విమర్శనలు గమనార్హములు. కథలయందు కాళ్ల చప్పుడు, ఏది ప్రేమ, వింత విశాలాక్షి మొదలగునవి నూతనమార్గమున రచింపబడి పాఠకుల హృదయముల నాకర్షింపగలవు. జ్యోతిషము, చరిత్ర, వైద్యము, సంగీతము మొదలగు శాస్త్రములకు సంబంధించిన వ్యాసములు ప్రజాహృదయమునందు వ్యక్తమగుచున్న పరిశోధనాభిలాషను విశదము చేయుచున్నవి. సంచికయందు ప్రచురింపబడిన పద్యములు, గీతములు ప్రజాహృదయము నావరించిన నూతనభావోదయమును, ఉత్సాహమును, కార్యపరత్వమును విశదముచేయుచున్నవి. ప్రజాప్రబోధమునకు సాధనభూతమైన సారస్వతరచనల యందు కవులు, విమర్శకులు, గ్రంథకర్తలు నూతన మార్గముల నవలంబించి సర్వతోముఖమైన ఆంధ్రవ్యక్తిత్వవికాసమునకు తోడ్పడుటకు భగవదనుగ్రహము గలుగుగాక!

ప్రజోత్పత్తి సంచికకు దండియాత్రకు బయలు దేరిన గాంధిమహాత్ముని పటము ముఖపటము. కౌపీనమును ధరించి, కర్రనుబూని, సత్యాగ్రహులను వెంటబెట్టుకొని గాంధిమహాత్ముడు చేసిన సత్యాగ్రహ చిత్రపటములు యాత్ర ప్రపంచేతిహాసములందు పరమాద్భుతదృశ్యముగ నుండ గలదు. శూరుల జైత్రయాత్రలు, మతస్థాపకుల ధర్మయాత్రలు, భక్తుల తీర్థయాత్రలు గాంధిమహాత్ముని సత్యాగ్రహయాత్రకు సాటిగావు. అన్నవస్త్రములకు పరితపించుచు ప్రపంచమును దుఃఖభూయిష్ఠము చేయుచున్న వర్తమాన యుగ సంస్కారమునందు పరివర్తనము చేయుట కవతరించిన గాంధిమూర్తు లనంతరూపములను వ్యక్తమగుచున్నవి. మహాత్ముని మందస్మితము, ముగ్ధముఖారవిందము, దుర్బలదేహము, పవిత్రజీవితము, శుద్ధస్వభావము, సత్యధర్మశీలము సత్యాగ్రహయాత్రయందు లక్షలకొలది ప్రజల కానందమును గలుగజేసినవి. ఆ యానందమును ముఖపటము కావ్యకళారూపమునను వ్యక్తము చేయుచున్నది. సంసారప్రవృత్తియందు లలితకళలు, చేతిపనులు కర్మయోగాభ్యాసమునకు సాధనంబు లగుచున్నవి. వివిధకర్మలును నియత కర్మరూపమును దాల్చినపుడు లలితకళారూపమును దాల్చుచు కర్మయోగారూఢమునకు సాధనంబు లగుచున్నవి. మహాత్ముడైన గాంధిగారికి రాటపునాదమునందు మధురశ్రావ్యనాదము వినబడుచున్నది; పాకీపనియందు పరిశుద్ధాత్మ గోచరంబగుచున్నది; చదువులందువలెను పనులందును పరమాత్మ ప్రత్యక్షమగు చున్నది; సకలపదార్థములందును నిత్యమైన సత్యస్వరూపము స్ఫురించుచున్నది. సత్యాగ్రహి యోగారూఢుడై బ్రహ్మానందము ననుభవింపగల విధమును ముఖపటము జిజ్ఞాసువుల సంభావనకు సాధనభూతముగ నున్నది.

త్రివర్ణపటము లాంధ్రచిత్రకళావికాసమును వ్యక్తము చేయుచున్నవి. వాసుదేవనుగారి గ్రీష్మము, సత్యనారాయణగారి అభిసారిక చిత్రకళావికాసమునకు నిదర్శనములు. నందలాలు బోసుగారి కూతురు శ్రీగౌరిబాలగారి గొర్లకాపరి వంగాంధ్రరచనలకు చిత్రకళారచనలయందు గల భావైక్యమును వ్యక్తము చేయుచున్నది. ఛాయాచిత్రపటములు సత్యాగ్రహశిబిరములను, సత్యాగ్రహోత్సవములను, సత్యాగ్రహసైనికులను దెలుపుచున్నవి. ఆంధ్రదేశమునందు 3000 సత్యాగ్రహులు స్వరాజ్యసిద్ధికిని, శాంతిస్థాపనమునకును ఆత్మార్పణము చేసినవిధమును గత సంవత్సరపుచరిత్ర విశదము చేయుచున్నది. శ్రీయుతులు గుళ్లపల్లి నాగయ్య, కాకుమాని దుర్గాప్రసాద రావు, కంభంపాటి కుమారస్వామి, మాటూరి సత్యనారాయణ గుప్త, ప్రభల సుబ్బారావు, ఆదూరి వేంకటరాజుగారులు, దేశక్షేమమునకై జెయిలులందు ప్రాణములను సమర్పించి అమరత్వమును బడసిరి. స్వాతంత్ర్యసిద్ధికై దుఃఖపరంపరల ననుభవించిన అందఱు సత్యాగ్రహయోధుల పటములను సంచికయందు ప్రచురింపజాలనందులకు చింతిలుచున్నారము. ప్రచురింపకుండుటకు గారణము పటములు లభింపకుండుటయె యని మనవి చేయుచున్నాము. కొందు లేబిల్లు

సమావేశమునకు సంబంధించిన పటములును ప్రచురింపబడినవి. ఆ పటములందు బెన్నుగారు పేర్కొనదగి యున్నారు. భరతఖండమునందు ఇర్విన్ప్రభువర్యుడును, ఇంగ్లాండునందు సాంకేప్రభువు, రామ్సేమాక్డొనాల్డు బెన్నుగారులును భారతరాజ్యాంగసమస్యలపట్లను వారలకు గల సంకుచితావకాశములందును జూపిన విశాలలక్ష్యము ప్రశంసనీయము. శాంతిసమరము నుపసంహారము చేసిన కాంగ్రెసుకార్యనిర్వాహకవర్గపు పటమును గలదు. స్వరాజ్యసంరంభమునందు స్వాతంత్ర్యసిద్ధికై ప్రాణమానధనములను సమర్పించిన పండితమోతిలాలు గారి చిత్రము వృద్ధులకును యువకులకును త్యాగప్రభావమును స్ఫురింపజేయుట కాచంద్రార్కము లక్ష్యముగ నుండ గలదు. భాగ్యభోగపరాయణుండైన శ్రీయుత పండిత మోతిలాలు నెహ్రూగారు విరాగియై ఆనందభవనమును స్వరాజ్యభవనముగ మార్చిన యితిహాసము రాజ్యాంగరంగమునందువలెను నిత్యసంసారప్రవృత్తియందును పరమార్థబోధకముగ నుండగలదు.

గతసంవత్సరమునందు ప్రవర్ధమానంబైన సత్యాగ్రహప్రస్థానము భరతవర్షమునందంతటను నాంధ్రుల ప్రతిభను విస్తరింపజేసినది. ప్రఫుల్లచంద్రరాయిగారు

ఆంధ్రుల ప్రతిభ

చెప్పినటు లాంధ్రులు పరమోత్సాహముతో సత్యాగ్రహరంగమునం దాత్మార్పణము చేసినవిధము ప్రశంసార్హముగ నున్నది. ఏప్రిలు మెయినెలలలోనె వందలకొలది సత్యాగ్రహులు నిర్బంధింపబడిరి. కాంగ్రెసుసంఘము లక్రమసంఘములుగ నిర్దేశింపబడినవి. ఆంధ్రరత్నభవనము, సత్యాగ్రహశిబిరములు ప్రభుత్వాక్రమణమును బొందినవి. దేశమునందు ముఖ్యప్రదేశములందు 144 శాసనము జారీచేయబడినది. గుడివాడ ఏలూరులందు తుపాకులు పేల్చబడినవి. గుంటూరు బందరు రాజమహేంద్రవరము గుడివాడ అంగలూరు మొదలగు ప్రదేశములందు లాఠిప్రయోగము జరిగినది. పోలీసువారు ప్రజలకు జూపిన యవమానదౌర్జన్యములు పరమానవ్యాము గలుగజేసినవి. శ్రీమతి దుర్గాబాయమ్మగారు చెన్నపురియందును, శ్రీమతి లక్ష్మీబాయమ్మగారు గుంటూరునందును, శ్రీమతి రుక్మిణమ్మగారు వేదారణ్యమునందును, ఇతరయువతులు భిన్నప్రాంతములందును జూపిన సాహసోత్సాహము లాంధ్రుల ప్రతిభను విస్తరింప జేసినవి. అఖిలభారతకాంగ్రెసు స్థాయిసంఘసభ్యులును రాష్ట్రీయ కాంగ్రెసుసభ్యులును నిర్బంధింపబడిరి. యువజనులెందరో శ్రీకృష్ణజన్మస్థానమును పరమానందముతోను స్వీకరించి మాతృదేశాశీర్వాదమునకు పాత్రులైరి. గాంధి మహాత్ముని అహింసాసందేశము నాంధ్రదేశము సంపూర్ణముగను గ్రహించిన విధమును దుఃఖానుభవసమయమునందును దేశమునందు వ్యాప్తమైన ప్రశాంతస్థితి విశదము చేయుచున్నది. గతకాలమునందువలెను భావికాలమునందును ఆంధ్రలోకము స్వరాజ్యప్రాప్తికిని, లోకకల్యాణమునకును, ప్రపంచశాంతికిని యథాశక్తిని స్వధర్మనిర్వహణమును జేయుటకు భగవంతు డనుగ్రహించు గాక!

ప్రపంచము వర్తమానసమయమునందు మహాదుఃఖవేదన ననుభవించుచున్న విధమును వివిధదేశముల పరిస్థితులును విశదము చేయుచున్నవి. భూతసంరక్షణ


నవయుగ సందేశము

మునకాధారభూతమైన అన్నమపారముగను నుత్పన్నమగుచున్నను ప్రజలన్నార్తులై క్లేశించుచున్నారు. పరదేశసంబంధమునకై ప్రపంచమునందంతటను మహాసంరంభము సంప్రాప్తమగుచున్నది. ప్రజలవసరమైన యన్నము లేకను క్లేశించుచున్నను అనవసరమైన మాదకపదార్థములకును, చుట్టలకును, సంహారసాధనములకును, కుటుంబాదాయము దేశాదాయము వ్యయమగుచున్నది. ఈ మహోపద్రవము నుండి ప్రపంచము నుద్ధరించుటకు ప్రాజ్ఞులు చేసెడి ప్రయత్నములు నిరర్థకములుగ నున్నవి. నానాజాతిసమితి నిరర్థకముగ నున్నది. ఆయుధనియమసభ నిరర్థకమైనది. ప్రపంచమునం దంతటను నిరుద్యోగసమస్య ప్రబలి దుఃఖవేదన దుర్భరమగుచున్నది. ప్రపంచవ్యాప్తమైన దుఃఖవేదన నుపశమింప జేయవలసినభారము వ్యక్తులమీదను

జాతులమీదను గలదు. ఆ భారమును గాంధిమహాత్ముడు నిర్వహించుచున్న విధమునను నితరులును నిర్వహించి పురుషార్థమును ప్రపంచకల్యాణమునకు సార్థకము చేయుదురు గాక!

గాంధిమహాత్ము డుపక్రమించిన సత్యాగ్రహ కార్యప్రధాన మాంధ్రోద్యమమునందు ప్రతిష్ఠమైయున్న విధమును ఆంధ్రహృదయము విశదము చేయుచున్నది. దేశభక్త వేంకటప్పయ్య పంతులుగారు ఆంధ్రోద్యమము నదేస్లికు పూర్వమె న్యాయవాదివృత్తిని విడిచి దేశసేవను జేయుటకు కంకణమును గట్టుకొని నిర్భయముగను నిర్బంధముల ననుభవించిరి. వారి యుపాసనము దేశారాధన పరాయణుల కాదరణీయమైనది. రావుబహద్దూరు వీరేశలింగము పంతులుగారు చేసిన సాంఘికమతసారస్వతసేవ ప్రజాహృదయమునందు పరివర్తనమును గలుగజేసిన విధమును దేశోద్ధారకులు విశదము చేయుచున్నవి. సంఘసంస్కర్తలు నిమ్నజాతీయోద్ధరణమునకై పాటుపడుచు దేశాభ్యుదయమునకు దోడ్పడుచున్నారు. కవులు, గాయకులు, గ్రంథకర్తలు జాతీయధర్మసంకీర్తనము చేయుచున్నారు. చిత్రకారులు జాతీయధర్మస్వరూపస్వభావములను చిత్రించుచున్నారు. స్త్రీలు, పురుషులు, వృద్ధులు, యువకులు విశ్వకల్యాణమునకు మంగళహారతులను సమర్పించుచున్నారు. ఈసంధ్యాసమయమునం దాంధ్రులు సహజోత్సాహమున కనుకూలమైన యవకాశములను గల్పించుట ఆంధ్రాభ్యుదయమునకును, భరతవర్షాభ్యుదయమునకును నధికతరముగను సాధనము గాగలదు.


సంసారప్రవృత్తియందు వ్యష్టిసమష్టివికాసములన్యోన్యాశ్రయమును గలిగియున్నవి. గతకాలమునం దాంధ్రవ్యష్టివికాసము ప్రపంచాభ్యుదయమునకు వినియోగపడిన విధమును బౌద్ధస్థానములు, మతాచార్యులు, సారస్వతము, సాంఘికవ్యవస్థలు విశదము చేయుచున్నవి. ఆంధ్రదేశము, ఆంధ్రజనము, ఆంధ్రభాష సుస్థితినిబడసి యథావిధిగను దేశకల్యాణమునకై వినియోగపడుట కాంధ్రోద్యమము తేజోవంతమై పరాక్రమించిన యవసరమును ప్రాజ్ఞులు గ్రహించుచున్నారు. ఆంధ్రోద్యమము సర్వతోముఖమై, చైతన్యప్రదమై, పురుషార్థసాధనమై వెలయుటకు మూలాధారమైన భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణము శరణ్యముగనున్నది. మానవాభ్యుదయమునకు కుటుంబములకు గృహములవలెను జాతులకు దేశములు సాధనములుగ నున్నవి. ఆంధ్రులకు సాధనావసరమును వర్తమాన సత్యాగ్రహప్రస్థానమును వ్యక్తముచేసినది. ఆంధ్రదేశమునకు కేంద్రస్థానము లేకను, సత్యాగ్రహప్రస్థానమును నిర్మాణోద్యమములవలెను కేంద్రీకరించుటకు సాధనములు లేకను సంస్థానప్రస్థానమున కష్టాంతరములు గలిగినవి. ప్రజల యుత్సాహమును రక్షించుటకును, వికసింపజేయుటకును ప్రజాభావములను, భాషను సకలరాజ్యాంగములందును సువ్యక్తము చేయవలసి యున్నది. ప్రజాస్వామికములకును సంయుక్తసామ్రాజ్యమునకును భాషాప్రయుక్తరాష్ట్రములు శరణ్యములు. ఆంధ్రాభ్యుదయమునకు మూలాధారమైన భాషాప్రయుక్తరాష్ట్రనిర్మాణమునకు ఆంధ్రులందరును సంకుచితభావములను విడిచి సమష్టిభావములనుబూని ఆంధ్రరాష్ట్రమును బడయుటకు [illegible] భగవదనుగ్రహమువలనను కామితార్థములను బడయుదురు గాక! ప్రజోత్పత్తి సంవత్సరము సర్వజనులకు సౌఖ్యమును, ప్రపంచమునకు శాంతిని నిరంతరము ప్రసాదించుగాక!



శ్రీ భగత్ సింగుగారు

మాతృదేశమునకై తన ప్రాణముల నర్పించిన మహావీరుడు

దంతవైద్యము!! పండ్లుకట్టుట!!



డాక్టరు జి. కె. సాడె ఇ. డి. ఎఫ్. (పారిస్)గారి విద్యార్థియైన డాక్టరు హెచ్. ఎం. రావుగారు త్వరలోనె ఆంధ్రదేశమునగల అన్నిపట్టణములలో సంచారము చేయుదురు.

డాక్టరు హెచ్.ఎం. రావుగారి దంత వైద్యాలయం,

హెడ్ ఆఫీసు, బెజవాడ—బ్రాంచి గుంటూరు.

ఇంద్రజాల మహేంద్రజాలము

ఈ గ్రంథములో జర్మనీగారడి, హస్తలాఘవము, ఆంగ్ల ఇంద్రజాలము, మంత్రశాస్త్రము, భూతవైద్యము, యంత్రములు, చిట్టిపేక తమాషాలు, వినోదవిద్యలు, మనుష్యుని మాయముచేయుట, మామిడిచెట్టును పుట్టించుట, జీవముతో సమాధియగుట, శరీరములేని తలచేత మాట్లాడించుట గాలిలో మనుష్యుని నిలుపుట మొదలగు విచిత్రము లున్నవి. దీనిచే మేజిక్ చేయగలరు. వెల రు 4-0-0 లు.

<u>చమత్కారగణితము:</u>—(అచ్చావుచు) ఇందులో విచిత్ర వినోద మనోగణితములు, సమస్యలు, చిక్కు ప్రశ్నలు, యుక్తితమాషా లెక్కలు, గణితావధానముగలవు. దీనిని చదివిన తెలివికల్గును.

వెల రు 1—0—0.

సంజీవి తాయతు

(మంత్రించి, అద్భుతమైనక్రియతో తయారుజేయబడినది.) విచిత్రశక్తిగల దీనిని ధరించుకొనిన, గొప్పవారి దయ, కార్యసిద్ధి, ధనలాభము, వ్యాపారవృద్ధి, న్యాయస్థలములలో అనుకూలము, పరీక్షలో జయము, ఉద్యోగము చేకూరుట, అదృష్టము మొదలైనవి కలుగును. ప్లేగు, కలరా, స్ఫోటకము సోకవు. కష్టములను, గండములను తొలగించును. ఆరోగ్యము, బలము, తెలివి, ఆయుష్యము నిచ్చును. ఇది అనేకమందిచే మెప్పుపొందినది. 1-కి రూ 1-8-0, 4 కి రూ 4, 12 కి రూ 9.

☞ పి. ఆర్. జనార్దనం నాయుడు, ఒంగోలు.

[గుంటూరు జిల్లా]

THE CRESCENT INSURANCE CO., LTD.,

క్రెసెంటు ఇన్స్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, బొంబాయి.

Purely Indian Company.

" *Guaranteed Bouus of Rs* **12** *per* **1,000** *per year: and* <u>*Triple Protection with 6 Fold Benefits policies*</u> *etc., a Speciality :—*"

"Surplus disclosed in the very first valuation".

"*WANTED:*—AGENTS IMMEDIATELY"

Throughout *Southern India (Including Native States) C. P. & Berar*, on exceptionally good terms for honest and capable gentlemen. Please apply for full particulars and Agency terms to:—

Chief Secretary, MADRAS BRANCH, P. O. BEZWADA.

సిరాలు! సిరాలు!! ఎల్లప్పుడు స్వదేశీ సిరాలు!!! వాడుడు.

STANDARD INKS (Regd).

ఉక్కుకలములకు, ఫౌంటెన్ కలములకు,



సిరాలు, సిరాచూర్ణములు, అన్నిరంగులలోను గలవు.

సువర్ణపతకములు, రజతపతకములు, యోగ్యతాపత్రములు, బహుమతులు బడసినవి. గవర్నమెంటు కెమికల్ ఎగ్జామినర్ గారిచే నామోదింపబడినది. ఏజంట్లు కావలెను.

NARASIMHAM & Co. LTD-, MADRAS,

ఉగాది

సెట్టి లక్ష్మీనరసింహముగారు (కవితాసమితి)

శ్రీ వాగడఁ బ్రజోత్పత్తిం
గావింపఁగఁ దలఁచి యజుని, గాయజుని, జిరం
జీవులుగఁ గనిన ప్రభవి
ష్ణూ, విష్ణూ, వినతు లి ప్రజోత్పత్తి సమన్.

ప్రజోత్పత్తి కేకూర్పఁగ బ్రహ్మవై, యు
ర్వి జీవంబులం బెంప విష్ణుండవై, దే
హజాలంబుఁ ద్రుంపఁగ మహేశుండవౌ దే
వ, జేజే ప్రజోత్పత్తి వర్షాంగనందున్.

ప్రభవము, విభవము నను ప్రావలి, శుక్ల
కృష్ణ గతి వృద్ధి యేర్పడి, ప్రమోద
కరము గాని ప్రజోత్పత్తి కలుగనేల?
ఈ ప్రజోత్పత్తి సుఖదమై యొసఁగుఁ గాక!

ప్రల్లదులఁగు శుకములు పదరిం దోడఁగెఁ; బికములు నై
జోల్లసనము దెలుపఁ గూసె; నోదవె వేఁపచెట్ల స
త్పల్లవములు, విరులుఁ; జూతతరులు పిందెలూనె; మ
త్తిల్లెఁ దేంట్లు; మాధవుఁ డరుదెంచె వసరము గసన్;

"వచ్చె: వచ్చె! క్రొత్త వత్సరం, బిది మహో
త్సవదినం!" బటంచు జనపదనగ
రముల జనులు మిగులఁ బ్రమదంబు నొందిరి
ముదముల పెనుగాది గద యుగాది!

వీరశైవుడు

శ్రీ శివశంకరశాస్త్రిగారు

అనుదినము చెప్పుచుండు కల్యాణనగర
తోరణసమీపభూమి బౌరాణికుండు
గ్రంథముం జూచి చరితముల్, శాంభవులు
చెవులురిక్కించి వినగ నక్కజముతోడ.

నిజవదనభస్మదీధితి నిఖిలదిశల
చంద్రికలుగాయ, కంఠదేశమ్మునందు
దివ్యరుద్రాక్షమాలిక తేజరిల్ల
శైవలింగపసాయిత శస్త్రధారి.

భూరిపంచాక్షరీజపపూతవాక్కు,
వీరశైవుడు కక్కయ్య వీథివెంట
పోవువాడు విలోకించి పుణ్యకథలు
చెప్పుచున్నాడు భట్టని చేర దరికి.

శార్ఙ్గగడియలకాల మూనా డతండు
తత్పురాణమ్ము వినుచు క్రోధమ్ముతోడ
నేత్రములు కెంపురింపగా "నిలువు మింక
పశుపాత, పురాణపుభట్టుగాడ

నీయనక్కథ! గ్రంథమ్ము నీరుచేతు!
ఉన్మదుడ వాక్కు మాశివద్రోహి యిపుడె!"
అని మహోగ్రమ్ముగ నరిరప నచటివారు
భ్రాంతపడిరి భీతిచే నోట మాటరాక.

హరి జగత్కర్తయానగాని హరికి భక్త
యీశ్వరుండని చెప్పరే దీక్షితుడు
హరిపరాశక్తియనిచెప్పె, నంతెగాని
చెప్పడు పరాపరుం డిందుశేఖరు డని.

హరిమహామాయయని యీత డనియె గాని
హరునిగూర్చి మహాదేవు డనగ లేదు
అనియె విశ్వనామాంకుడు హరియటంచు
హరుడు విశ్వేశ్వరుం డని యన డితండు.

హరుడు బ్రహ్మకపాలంబు హస్తమందు
బట్టి భక్షించె మ న్నని పలికె గాని
సంపద లొసంగు నిజభక్తజనుల కనదు:
శ్రీమహాదేవు నిందయే చేసినాడు.

ఇట్టిభవి, యిట్టిద్రోహి, నిట్టిపాపి
కీశ్వరప్రీతి యగునట్టు లిదియె శిక్ష !
అని యముడుపోలె కక్కయ్య యార్చి 'శివ
హర, మహాదేవ, త్రిపురసంహరణ' యనుచు—

చేతిడొంకెనతో భట్టుశిరము ద్రుంచి
శోణితాక్తశరీరసుశోభియగుచు,
'జయ బసవలింగ, నందీశ్వర, కుమార,
శివ, భవానీశ' యనుచు తాండవమునేసె.

స్తుతిరత్నములు

కీ॥ శే॥ వట్టిపల్లి నరకంఠీరవశాస్త్రి గారు

చరణం కరోమి చేతసి
శరణం శరవణభవాగ్రజాతస్య
విఘ్నా నఖిలజనానాం
నిఘ్నానంఝుడితి భక్తినిఘ్నానామ్.

కమలా మాశ్రితకమలాం
కమలాసనముఖ్యవినుతపదకమలామ్
కమలాశయస్య తనుజాం
కమలాక్షప్రేయసీం నమామ్యనిశమ్.

వాణీం మధుకరవేణీం
వీణాపుస్తకశుకోల్లసత్పాణిమ్
నాణీయోగుణవేణీ
మేణీనయనాం భజామి కలవాణీమ్.

వాణీం ప్రణమ్రజనదత్తమనోజ్ఞవాణీం
శ్రేణీభవన్మధుపమండలరమ్యవేణీమ్
శోణాధరీంముహురహం ప్రణమామిమూర్ధ్నా
వీణావినోదరసికాం వచసాం విభూత్యై.


—

సోత్ప్రాసము

పండిత శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రిగారు

కొంకక స్వేచ్ఛఁ బోఁగొట్టితి వాల్జాపుఁ
ద్రాట ముంగాళ్ల బందాలు వేసి,
కౌఁగిట నిఱికించి గంటులుపడి వాడి
పోవ నొక్కితిఁ దీఁగఁ బోలు మేను,
మునిపంటఁ గొఱికి తామూలమ్ము కండకం
[illegible]నాతురిజపపూతవాక్కు, [illegible]
డులు గాఁగఁ [illegible]
కనకుండఁ జేసితిఁ గర్వించి కువకువ
ధ్యానమ్ములను గమ్మనైన నిద్ర
ఇంత చేసినఁ గసి తీర దించుకేని
ఊహ యున్నది నలిపివేయుటకె యింక;
పడయుమీ కృష్ణ! నేడైనఁ బారిజాత
సూనముల శయ్య నలజడిలేని సుఖము.

——




బ్లాక్ స్టోన్

"స్ప్రింగ్-ఇంజెక్షన్"

కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజన్లు

ఒకటి లేక రెండు చక్రములతో, బలముగా నిర్మింపబడినవి. సులభముగా ఉపయోగించ వచ్చును. పనిచేయుటలో మితి వ్యయము.

మే మింకను, "హార్న్‌బీ కూల్డు" కోల్డు స్టార్టింగ్ క్రూడ్ ఆయిల్ ఇంజనులును, వర్టికల్ కిరోసిన్ ఆయిల్ ఇంజనులును, క్రూడ్ లేక కిరోసిన్ ఆయిల్ యింజన్లతో నడుపుటకు వీలైన పోర్టబుల్ అండ్ స్టేషనరీపంపింగ్ సెట్లు; సప్లయి చేయగలము. గొప్ప పవర్ హౌసులనుండి, ఎలక్ట్రిక్ దీపములకు వలయు పవరుకల్పించునట్టి యింజనులును, జనరేటింగు సెట్టులకు ప్రత్యేకధరలు ఇచ్చెదము.



స్వచ్ఛమైన ఎంగల్ బర్గు

రైస్ మిల్లింగ్ మెషినరీ

అమెరికా యందు గల ఎంగల్ బర్గ హల్లర్ కంపెని వారికి మేము భారతదేశమున సోల్ ఏజంట్లము. అసలు ఎంగల్ బర్గ హల్లర్లు, షెల్లరులు యితర విడిభాగములు మావద్దను మాత్రమే దొరకును.

నమూనాలను అంగీకరింపకుడు

రైస్ మిల్లింగ్‌కు సంబంధించిన యావద్విషయములను గురించి మీకు అనుభవము గల సలహాల నివ్వగలము.

పవర్—మెషినరీ, గిరింగ్, బెల్టింగ్ మున్నగునవి

సరఫరా చేయగలము.

మార్షల్ సన్సు అండు కో (ఇండియా) లిమిటెడ్.,

9. సెకండులైన్‌బీచ్—మద్రాసు.

దగ్గు, జలుబు, రొమ్ముపడిసెము, గొంతుమంట, ఉబ్బసము, క్షయ మున్నగు కఠినవ్యాధులకు

జండూగారి చ్యవనప్రాశావలేహ్యమును వాడుడు



ఆయుర్వేదమునందు చ్యవనప్రాశావలేహ్యమని మిక్కిలి ప్రసిద్ధిగాంచినది. శరీరమునకు పుష్టిని కలిగించును. ఇది సకలవ్యాధులను మాన్పుటయేకాక దగ్గులను రానివ్వక ఆపును. మరియు సర్వాంగములు బలపడ మనసే [illegible] బహుకాలముగా అందరికిని తెలిసినవిషయము.

వెల:—1 పౌను బుడ్డి రు. 2-8-0, ½ పౌను బుడ్డి 1-5-0, ¼ పౌను బుడ్డి 0-13-0
సాంపిలు బుడ్డి 1-కి 0-2-0 తపాలుఖర్చు ప్రత్యేకము.

Maunfactured by
THE ZANDU PHARMACEUTICAL WORKS Ltd BOMBAY 14

మదరాసు రాజధానికి సోల్ ఏజంట్లు:—

దామోదర అండు కంపెనీ, 78, చైనాబజారురోడ్డు, మద్రాసు.

అనంతపురం—కె. రామకృష్ణ శాస్త్రి, టౌన్ డిస్పెన్సరీ.
ఆదోని—కల్యాణయ్య ట్రేడింగ్ కంపెనీ.
బళ్లారి—క్షేమచికిత్సాలయము.
బెజవాడ—శ్రీచంద్రమౌళీశ్వర్ అండ్ కో.
కాకినాడ—లక్ష్మీనారాయణ అండ్ కో. సూర్యారావుపేట.

[illegible] పట్టణము—[illegible] అండ్ కో.
ఏలూరు—[illegible] అండ్ కో.
గుడివాడ—సీతారామ్ అండ్ కో.
గుంటూరు—ఆంధ్ర ఆయుర్వేద స్టోర్సు
మచిలీపట్టణము—కె. వి. వెంకటేశ్వరరావు.
ఒంగోలు—తాతా రామయ్య శెట్టి.

నెల్లూరు—ఆర్యన్ ఫార్మసీ, ట్రంకురోడ్డు.
[illegible]—వై. సత్యనారాయణ.
కడప—భాగ్యలక్ష్మి అండ్ కో.
రాజమండ్రి—ఈశ్వరదాస్ అండ్ కో. తూర్పు పశ్చిమగోదావరి జిల్లాలకు.
తెనాలి—[illegible] కృష్ణా ఫార్మసీ స్టోర్సు.
[illegible]—వెంకట్ తారనాథ్.

ఆయుర్వేదవైద్యసంగ్రహము.

1 భాగము:—చరకసుశ్రుత మతానుసారముగా అనుభవసిద్ధములగు [illegible] 600 చికిత్సలుగల తెలుగు [illegible] గ్రంథము. వైద్యుని సహాయము అవసరము లేకుండా [illegible] యోగములు.

అట్టబైండు వెల రు 1—4—0

2-వ భాగము:—గుళికలు, భస్మములు, [illegible] ఔషధములు, ఆసవములు, అరిష్టములు, లేహ్యములు, తైలములు చూర్ణములు, మొదలగునవి చేయువర్గములు. అనుభవపూర్వకముగా వ్రాయబడియున్నవి.

అట్టబైండు పుస్తకం 1-కి రు 1—12—0

సుఖరోగ చికిత్సాదర్పణము.

అన్నివిధములగు సుఖవ్యాధులు అనగా సెగలు, సవాయి మొదలగువ్యాధులనిగా [illegible] ఔషధయోగములు, తమంతట తామే చేసి యుపయోగించుకొనవచ్చును.

పుస్తకం 1-కి రు 1—4—0

ఆయుర్వేదచంద్రిక

ఆరోగ్య, వైద్య, సంబంధమగు వ్యాసములును అనుభవచికిత్సలు, మొదలగునవి వ్రాయబడుచుండు మాసపత్రిక ప్రతివారికిని యుపయోగము.

సంవత్సరమునకు చందా రు 1—8—0 మాత్రమే.

మాదిరి కోరినవారి కుచితముగా పంపెదము, పై పుస్తకములకు పోస్టు ఖర్చులు ప్రత్యేకము.


పి. శి. ఏ. అండు కంపెని ఆయుర్వేద సమాజం—పెరిదేపి—నెల్లూరుజిల్లా.





౧, ౨. ఇండియన్ రౌండుటేబిల్ కాన్ఫరెన్సుకు తయారుచేసిన సభాభవనము-రెండు దృశ్యములు





ఇండియన్ కాన్ఫరెన్సు

౧. రాజకీయము

రాజనీతి—రాష్ట్రాంగములు

వి. బాపిరాజుగారు, బి. ఏ., బి. యల్.

(ప్రమోదూతసంచిక తరవాయి)

3—శాసనవర్గము

రాష్ట్రాంగములందు మూడవది శాసనవర్గము. మూడవది యగుటచే దీని ప్రాముఖ్యము తక్కువ యన రాదు.

పాలకవర్గ మమలులో పెట్టవలసిన శాసనముల నీ వర్గము నిర్మించుచుండును. పాలకవర్గము రాజ్యాంగ చక్రములను నడుపున దయినను తద్విధానమును సూచించుట శాసనవర్గపు విధియై యున్నది. ప్రజాభిప్రాయమును నిరూపించుట కాధారమై యున్నది. పాలకవర్గము ప్రజల హక్కులను ధిక్కరింపకుండ నిది కాపాడుటకు మూలమై యున్నది. ప్రజాభిప్రాయమును వెల్లడిచేయుట కీవర్గ మనవసర మనియు, ఏథెన్సునందువలె ప్రత్యేకాభిప్రాయములను ప్రజలే వెల్లడిచేయవచ్చుననెడి కొందరి యభిప్రాయమీ ప్రస్తుతపు రాజ్యాంగములందు వర్ధిల్ల నేరదు.

శాసనవర్గనిర్మాణము—బాహ్యనిర్మాణము

అనేక దేశములందు శాసనవర్గకార్యక్రమము రెండు వర్గముల క్రింద విభజింపబడి రెండువర్గములును నడుపుచున్నది. ఇది ద్వంద్వవర్గవిధాన మనబడును. ఇరువర్గములామోదించువరకును ఏశాసనమును అమలునకు రాజాలదు. ద్వంద్వవర్గవిధానమం దిరువర్గములందును శాసనములు చర్చింపబడుట కవకాశ మున్నందున న్యాయవిచారణ కవకాశ మెక్కువ యున్నదనియు అల్పసంఖ్యాకులై ప్రాతినిధ్యరహితులైన బుద్ధిమంతులకు ప్రాతినిధ్య మిచ్చుట కవకాశమున్నదనియు కావున ద్వంద్వవర్గవిధాన మవసరమని కొందరి యభిప్రాయము. కాని రెండు వర్గములందున చర్చ జరుగుట చర్విత చర్వణమనియు, ఈ విధానమామోదింపబడిన దేశములం దీ రెండవ వర్గమునకు ప్రాముఖ్యమే లేదనియు, ఏకీభవించియుండు పాలకవర్గమున కవరోధముగ విభక్తమైన శాసనవర్గము బలహీనమగుననియు కొందరు వాదింతురు. వీరివాదనయందలి బలాబలములు మన దేశమందలి Council of State వలన ప్రత్యక్షమగుచున్నవి.

అంతర్నిర్మాణము—మొదటివర్గపు నిర్మాణము

ఈ వర్గమందలి ప్రజాప్రతినిధు లేవిధముగా నెన్నుకొనబడవలె ననునది ప్రథమవిషయము. కొన్నిచోట్ల ఎన్నికల విధానము మూలమునను కొన్ని దేశములందు పాలకవర్గము ఏర్పరుచువిధానము మూలమునను ఈ రెండు విధములుగను సభ్యు లేర్పరుపబడుదురు. ఎన్నికలవిధానమునకే ప్రాముఖ్యము గలదు.

(1) ఈ పద్ధతికొరకు ఒక దేశము కొన్ని సీమలుగను, లేక రాష్ట్రములుగను, లేక నాడులుగను విభజింపబడవలెను. అనగా స్థలవిభాగము ముఖ్యముగాని వృత్తులు, కులములు ముఖ్యములుగావు. తుది రెండుమార్గములవలంబించిన యెడల స్వకీయాభిమానము నెక్కుడై దేశాభిమానమునకు కొరతకల్గును. (2) ప్రజల ప్రత్యేకవు వోట్ల మూలముగ గాని లేక తాలూకాబోర్డు, ఇత్యాది స్థాయిసంఘముల సభ్యులు వారి వోట్లమూలముగగాని, ఈ సభలకు ప్రతినిధు లెన్నుకొనబడుటయు గలదు.

ఎన్నికల విధానము

1. స్వతంత్ర దేశములందు ఎన్నుకొను హక్కు ప్రతిమానవునకును సహజమై యున్నది. పిచ్చివాండ్లు, నేరస్థులు, మైనర్లు తప్ప మిగిలిన ప్రతిమనుజునకును, ఎన్నికహక్కు గలదు. ఈ సర్వతోముఖమైన హక్కు కొన్ని దేశములందు మాత్ర మామోదింపబడినది. కాని దీనికి సర్వతోముఖవ్యాప్తమైన విద్యయు, ఆ హక్కును చలాయించు రాజకీయజ్ఞానమును మూలాధారమై యున్నవి. దీనినే Universal Suffrage అందురు.

2. ఈ హక్కు స్త్రీలు పొందవలె నను వాదన ప్రబలుచున్నది. రాజకీయ హక్కుల విషయములో స్త్రీ పురుషజాతిభేదము పాటింపరాదనియు ఆస్తులకు హక్కుదారులైన స్త్రీలకు పన్నులిచ్చు బాధ్యత కలిగినప్పుడు వారీ హక్కునుకూడ పొందదగినవారై యున్నా రనియు మొదలైన కారణము లీవాదమునకు బలపరుచు చున్నవి. కాని యీవాదమునకు ప్రతికూలు రనేకులు కలరు. సంఘపు కట్టుబాట్లు తొలగినప్పుడు స్త్రీలు రాజకీయసంస్థలయందు పాల్గొనిన యెడల సంఘము విధ్వంస మగుననియు ప్రకృతి నిర్మాణము ననుసరించి స్త్రీ లట్లు గావింపరాదనియు, అన్ని ప్రదేశములందును స్త్రీలహక్కులను కాపాడుటకు స్త్రీలే యావశ్యకమని చెప్పుట మిథ్య యనియు, అనేక దేశములందు చిరకాలమునుండి స్త్రీల హక్కులను వారి కంటె పురుషులే బాగుగ కాపాడుచున్నా రనియు వీరు వాదించుచున్నారు. ఏదియెట్లున్నను ఈ Woman suffrage movement ప్రతి దేశమునందును బలము పొందుచున్నది.

3. మిల్లు అనుశాస్త్రవేత్త ఈమూడవవిధానమునకు మూలము నిట్లు నిరూపించుచున్నాడు.

"రాజ్యాంగమందు విజ్ఞానుల కొసంగబడు రాజకీయసంబంధమగు బాధ్యతలు మూర్ఖుల కిచ్చినయెడల ప్రమాదము వచ్చును. రాజ్యాంగవిధానమునందు ప్రతి మానవునకును హక్కు వుండవలె ననుటలో ప్రతిమానవునకును ఆహక్కు సమానముగా నుండవలెననుట తగదు." కాబట్టి వీరి యభిప్రాయముప్రకారము విజ్ఞానులకు ఒకరి కంటె ఎక్కువవోట్లుండవలెను. వెనుక బెల్జియమ్ దేశమందు 25 ఏండ్ల వయసును మించిన పట్టభద్రులకు 2 వోట్ల హక్కు ఒసంగబడు చుండెడిది. దీనిని Plural Voting అందురు.

4 నాల్గవది Proportional Representation అనబడును. ఇందు అత్యధికమైన వోట్లు వచ్చుట ప్రధానముగాదు. ఒకసీమయందలి వోట్ల సంఖ్యను ఆ సీమ ప్రతినిధుల సంఖ్యచే భాగింపబడి కావలసిన వోట్లసంఖ్య నిర్ధారణచేయబడి మిగిలిన వోట్ల క్రమప్రకారము వరుసగా నెన్నుకొనబడినవారి పరము గావింపబడు చుండును. దీనివలన వోట్లు వృథాకాకుండుటయు వివిధసీమలయొక్క విస్తీర్ణపు భేదము పాటింపకుండుటయు ప్రాతినిధ్యము బాగుగా సమకూరుటయు ఈపద్ధతి ముఖ్యోద్దేశములు.

ఎన్నికలయందు గమనింపవలసిన విధులు

(1) ఎన్నికలవిధానము సంఘమునకును అప్పటికి నిలిచియున్న స్థాయిసంఘములకును సంబంధించి యుండవలెను గాని, క్రొత్తసీమలను సృజింపరాదు.

(2) ప్రతి ప్రతినిధియు ఆయా నియామకుల సముదాయమునకు సంబంధించిన వాడుగ నుండవలెను. అనగా వ్యవసాయదారుల ప్రతినిధి వ్యవసాయమునకు సంబంధించిన వాడుగనే యుండవలెను.

(3) ఎన్నికల హక్కునుపొందిన వారా రాజ్యపు ప్రజలై యుండవలెను.

(4) అట్టిమానిసి కొంత ఆస్తి కలిగినవాడుగ నుండవలెను. కాదేని బాధ్యతయొక్క విలువను గుర్తింపజాలడు.

(5) పాలకవర్గమందు పాల్గొను సర్కారు ఉద్యోగస్థులును, మతి భ్రమించినవారును, మైనర్లును, శిక్షింపబడినవారును వోట్ల హక్కును పొందదగరు.

(6) ప్రతి ప్రతినిధియు తన నియామకుల హక్కులను, కాపాడుటకు ప్రయత్నించుచు వారియభిప్రాయ

ముల ప్రకారము సభలయందు మెలంగుచుండవలెను. ఇందుల కేమాత్రము తప్పరాదనుటకు వీలులేదు. తన నియామకుల ఉద్దేశములకంటె నిష్పక్షపాతమైనట్టియు, నిష్కల్మషమైనట్టియు, సూక్ష్మబుద్ధిచే గ్రాహ్యమైనట్టియు తనబుద్ధి కుశలతవలన విచారింపగల్గునట్టి ధర్మాధర్మవిచక్షణయే ప్రతినిధికిని ప్రధానము అంతేకాని ప్రజల యభిప్రాయములను తన వివేచనతో నిమిత్తములేక వెల్లడిబుచ్చు టెలిఫోను అని చెప్పుటకు వలనుపడదు.

ఆ తీర్మానములందు యోచింపబడిన మరికొన్ని విషయములు

(1) శాసనసభాధ్యక్షుని యెన్నిక—అతని విధ్యుక్తములు.

(2) సభికుల సంఖ్య.

(3) సభాసమావేశము — సమావేశ నియమిత కాలము.

(4) సభ ముగింపు

(5) సభయందు పాలకవర్గాధిపతులు పాల్గొనవచ్చునా? అట్లయిన ఎంతవఱకు? మొదలైన విషయములు.

పై విషయములు ఆయా దేశమున కనుకూలముగా వివిధముగ సమర్థింపబడుచున్నవి.

(6) పక్షవిధానము.

ఇది చాలముఖ్యమైన క్రమము. ఈ విధానమును బర్కు ఇట్లు నిర్వచించుచున్నాడు:

"ఒక యేకాభిప్రాయమైన నియమముల ననుసరించి దేశమున కుచితమైన లాభమును సంస్థలై పెంపొందజేయు కూటమిని, పార్టీ అ గాని, పక్షములేక కక్షఅని గాని అందురు." ఈ పక్షముయొక్క ముఖ్యోద్దేశము దేశీయాన్నత్యమునకు పాటుబడుటకాని, పార్టీయొక్క స్వలాభాపేక్షమాత్రము కాదు.

(1) అంగీకృతమైన నిర్మాణములేనిదే యే విధానము కొనసాగదనుట కిది యొక నిదర్శనము.

(2) ఈవిధానమున వోటర్లు నియమితపక్షాభిప్రాయముల ననుసరించి వోట్ల నిచ్చునట్లు జరుగును.

(3) పార్టీకృషివలన జనసామాన్యమునకు దేశమున కనుకూలమగు విషయములనుగూర్చి తెలిసికొనుటకవకాశము కలుగును.

(4) పార్టీపద్ధతివలన అధికసంఖ్యాకులున్న యొక పార్టీనుండి పాలకవర్గమేర్పరుపబడి, పార్టీయొక్క నియమముల ననుసరించి, నిరాటంకముగ రాజతంత్రమును నడపుట కనుకూలమగును. లేనియెడల ఒక విధానమును ప్రారంభించి అమలులో పెట్టుటకు ఏపాలకవర్గమునకును ధైర్యముగాని అవకాశముగాని కలుగదు.

పార్టీయందలి ముఖ్యాంశములు

(1) దేశమున కనుకూలమగు నియమములు లేదేని ఏదియు పార్టీ అని పిలువబడనేరదు. కాబట్టి మతసంబంధమైనట్టియు, జాతిసంబంధమైనట్టి నియమములు అనర్థకములు.

(2) ఆయాపక్షముల కపజయము సంభవించినను ఆయాకక్షిదారులు, ఏకీభావముతో నుండవలెను. కాని ఆపక్షము నియమితమైన పద్ధతులనుండి కక్షి తొలగినయెడల అందలి యే కక్షిదారుడైనను తిరస్కరించవచ్చును.

పక్షనిర్మాణమున కనుకూలమగు పరిస్థితులు

(1) ప్రజారాజ్యమునందు గాని పక్షనిర్మాణము వీలులేదు.

(2) ఏపక్షముయొక్క అభిప్రాయములును ఆ దేశ ప్రభుత్వనాశమును కోరునవి కాగూడదు.

ఉదా: రాజ్యమందు సమూలమైన మార్పుకోరు పక్షమును రాజ్యాంగమందు సమత్వము నాశించు పక్షమును ఒకేదేశమం దుండుటకు వీలులేదు. కావున ఇంగ్లాండువంటి దేశములందు బోల్షివిక్కులకు ఎడము లేదు.

(3) పార్టీలమధ్య ఉంటతగిన వాదభేదములు, మతసంఘసంబంధములైనవి కాక రాజకీయభేదములతో నుండవలెను.

(4) దేశమందు 2 పార్టీలకంటెయెక్కువ ఉండుట భావ్యము కాదు. ఇది ప్రకృతికి మానవ స్వభావమునకు ననుకూలమై యున్నది. ఏసంఘమందును రాజకీయ విషయములో రెండు అభిప్రాయములు మాత్ర ముండుట సహజము. (1) పూర్వసాంప్రదాయావలంబనము, (2) స్వేచ్ఛానువర్తనము—

ఎన్ని భేదాభిప్రాయము లున్నను అన్నియు పై రెంటికి ననుకూలించియె యుండును. కాబట్టి ఏమూడవ భావముకూడ పై రెంటిలో నొకటిగా భావింప నవకాశ ముండును. అందుచే ఏ రాజకీయ సంస్థయందును కూడ మూడవపార్టీకి ఆవశ్యకత అగపడదు. రెండు పార్టీలకంటె ఎక్కువకతు లున్న దేశమందు ఒకపార్టీయొక్క అభిప్రాయములను కొన్నింటిని మరియొకపార్టీ అవలంబించుటయు, సంఖ్య కొలదియగుటయు, కొంతకాలములో క్షీణించుటయు, బలమునకు తన అభిప్రాయమును మార్చుకొనుచు, మరియొక పార్టీతో రాజీపడుటయు సంభవించుచుండును.

పార్టీపద్ధతి వలన అనర్థకములు

(1) ఒకపార్టీయొక్క అభిప్రాయములందెంతటి ఆశయమున్నను, ఆ యా కట్టుబాట్లవలన స్వేచ్ఛానువర్తన కవకాశము లేదు. కొన్నియెడల స్వబుద్ధిని వీడ వలసి వచ్చును

(2) కక్షియొక్కబలము నిర్మాణమునందున్నది. ఇప్పటి ప్రజారాజ్యములందు దానినిర్మాణమునకు వలయు ధనము సేకరించువారి యధీనమునందు పార్టీ నిలువ వలసి వచ్చుచున్నందున అట్టి ధనికులు పార్టీయొక్క అభిప్రాయములకు కర్తలగుచు వారి యిష్టానుసారము నడపుచుందురు. అట్టియెడ ప్రజామోదమునకు విముఖత సంభవించు చుండును.

(3) ప్రత్యేకతరూపుమాయును. -ఉత్కృష్టాశయముగలవారు ఏ పార్టీకిని చెందకుండ ఎన్నికలలో జయమందినను, వారు పాలకవర్గమునందు పాల్గొనుటకును వారి ప్రాజ్ఞతచూపుటకును నవకాశములేదు. పై కారణముల చేత కొన్ని దేశములందు, పార్టీపద్ధతి నవలంబింపక సముదాయపద్ధతి నవలంబించు చున్నారు. ఇందు ప్రత్యేకత కవకాశ ముండును.—అల్పసంఖ్యాకులకు ప్రత్యేకత కల్గును. దీనిని Group system అందురు. మరియు పై కారణముల చేత కొన్ని దేశములందు రాజ్యాంగమందలి ప్రతిముఖ్యాంశమునకును వోటరుయొక్క అభిప్రాయము కనుగొని పరిపాలనము జరుపబడుచుండును. దీనినే రిఫరెండము అందురు. మరియు ఒకానొక శాసననిర్మాణమునకు ఒకసంస్థ తీర్మానించువరకు వేచియుండక ప్రజలే (అనగా నియమితసంఖ్యాకులు) అట్టి శాసన మావశ్యకమని తోచినేని, వారి వోట్లమూలముగా ఆ శాసనమును తీర్మానించి అమలులో పెట్టుచుందురు. దీనిని ఇనీషియేటివ్ అందురు. ఈ రెండు పద్ధతులును స్విడ్జరులాండునందును అమెరికా దేశమందును అమలు జరుపబడుచున్నవి.

శాసనవర్గాంతర్భాగమందు, అనగా శాసనసభాంతర్భాగమందు జరుగు కార్యక్రమము విషయమై విరివిగ వ్రాయ నవసరములేదు. ఆ యా దేశముల కనుకూలమగునట్లు కార్యక్రమపు వివరములకు వలయు నిబంధనలు పైసూత్రముల ననుసరించి గావింపబడుచుండును.

ప్రజాస్వాతంత్ర్య పరిపాలనము—దానికిగల ప్రతిబంధకములు

చా. వెం. హనుమంతరావుగారు, యమ్. ఏ. బి. ఇ. డి.

ఇరువదవ శతాబ్దములో ఎక్కువగ వ్యాప్తిజెందిన రాజకీయసూత్రములలో ప్రజాస్వామికప్రభుత్వపు అభివృద్ధి ఒక ముఖ్యస్థానము నాక్రమించుచున్నదని ఎల్లరంగీకరింపవలయును. ఐరోపామహాసంగ్రామము అంతమొందిన తరువాత ఈవిధానము చాలదేశములలో ఏర్పాటుకాబడినది. ముఖ్యముగ యూరపుఖండములో పూర్వపు జర్మనీ, ఆస్ట్రియా, రష్యా సామ్రాజ్యములు అంతరించి వాటిస్థానమున అనేకములగు చిన్నచిన్న రాజ్యములు బయల్వెడలినవి. ఇవికాక ఇక కొన్ని దేశములందు రాజప్రభుత్వ మంతమొంది దానికి బదులుగ ప్రజాస్వాతంత్ర్యరాజ్యవిధానములు(Democratic Government) ఏర్పాటుచేయబడినవి. యూరపులోనేకాక ఇతర ఖండములందుకూడ ప్రజాప్రభుత్వములుగాని, ఆప్రభుత్వసూత్రములపై నాధారపడియుండు ఇతరరాజ్యాంగవిధానములు గాని ఎక్కువగ ఏర్పాటు కాబడినవి. యుద్ధము ప్రారంభింపబడినపుడును, అది జరుగుచుండుకాలములో కూడను, దానియందు పాల్గొనిన దేశములవారు తాము ప్రపంచమున ప్రజాస్వామికప్రభుత్వసూత్రమును నెలకొల్పుటకే పోరాడుచుంటిమని అనేకసార్లు ప్రకటించియుండిరి. ఇట్లొక ప్రక్కనుండి ప్రజాప్రభుత్వసూత్రము ప్రబలమగుచుండ వేరొక ప్రక్కనుండి దానివిచ్ఛిన్నమును, విఫలత్వమును ప్రకటించుపద్ధతులును విధానములును బయల్వెడలి దానియందలి నమ్మకమును సడలించుటకు చాల తోడ్పడుచున్నవి. యుద్ధానంతరమున ముఖ్యముగ ఈనమ్మకము ఎక్కువగ క్షీణించుచుండుట స్పష్టముగ కానగును. పరస్పరవిరుద్ధభావములను వెలిపుచ్చు పై రెండుసంగతులయందును ఎంతవరకు నిజ మున్నదియో గ్రహించుటయు, వాటియొక్క నిజానిజములను పరిశీలించుటయు అవసరము. హిందూదేశమందుకూడ ప్రజాపరిపాలనావిధానమును ప్రవేశపెట్టుటకు ప్రయత్నములు జరుగుచున్న ఈసమయములో అట్టి పరిశీలనయొక్క ఆవశ్యకత అందరును అంగీకరించవలయును.

౨

ప్రజాప్రభుత్వ మనగ ప్రజలలోనే ప్రభుత్వాధికారమంతయు నివిడీకృతమై యుండునట్టి ప్రభుత్వవిధానమని అర్థము చెప్పవచ్చును. ఆ పదమునకు అనేకరాజకీయవేత్త లనేకము లగు భిన్నభిన్నవ్యాఖ్యానములు చేసియున్నారు కాని దాని సంపూర్ణార్థమును విస్పష్టపరుచు వ్యాఖ్యానమేదియు లేదనియే అనుకొనవచ్చును. కాని "దేశమందలి అధికసంఖ్యాకు లగు ప్రజల యభిప్రాయము ననుసరించి జరుపబడు"చుండు ప్రభుత్వమే ప్రజాప్రభుత్వ మన జెల్లునని నిర్వచించిన చాలవరకు సరియగు అర్థము వచ్చిన దని తలంపవచ్చును. "ప్రజలు" అనుమాటకు సరిగ సరిపోవు నిర్వచనము చేయుటలో గల కష్టములను మన మూహించుకొనిన పైన చేయబడిన అర్థము చాల సరియైనదే యనుటలో సందేహములేదు.

౩

ప్రజాస్వామికప్రభుత్వ మేదేశమునకూడ పూర్తిగ ప్రజాప్రభుత్వము(Government by the people)గ నుండుట లేదని మనము గ్రహించవలయును. దానికి కారణము ఎచ్చటనుకూడ ప్రజలందరును (అనగా యుక్త

వయస్సు కల్గినట్టి ప్రజలని మన మనుకొనవచ్చును) రాజకీయవిషయములందు పాల్గొనుటకు తగిన స్థితియందు లేకుండుటయే. ఇట్లు పాల్గొన లేకుండుటకు వివిధము లగు కారణము లుండవచ్చును; దేశముయొక్క శీతోష్ణస్థితి, ప్రజలయొక్క అలవాట్లు, వారి రాజ్యాంగవిధానపు అభిప్రాయములు మొదలగున వన్నియు అట్టి అసహాయస్థితికి తెచ్చును. కాని పై కారణము లన్నియు ప్రజాస్వామిక ప్రభుత్వ మా యా దేశములలో ప్రవేశపెట్టబడుటకే అడ్డంకులుగ నుండవచ్చును. ఉదాహరణముగ దక్షిణ-అమెరికాయందున్న వివిధప్రజాప్రభుత్వములు గల దేశముల స్థితిగతులు తెలిసికోవచ్చును. ఆ దేశములలో ప్రజాప్రభుత్వ మేర్పాటు చేయుటయే పొరపాటు. కాని ఆ దేశము లన్నిటియందును ఆవిధానమే అమలునం దున్నది. ప్రస్తుతము మన మాలోచించవలసినది ఒకసారి ప్రజాప్రభుత్వము నేర్పాటు చేసినతర్వాత దానిని జయప్రదముగ నిర్వహించుట కవసరము లగు సిద్ధాంతము లేవి యను విషయము. ఈ సందర్భములో ప్రజలందరును ప్రభుత్వవిషయములలో పాల్గొనవలెనని ఏమి అవసరమని ఆలోచించిన తెలియు నేమన (1) వారికి తగిన నావకాశ ముండవలెను (2) రాజకీయముల నర్థము చేసుకొనుటకు తగినంతవిద్య యుండవలెను. (3) తమతమ యుద్దేశ్యముల ప్రకారము నడచుకొనుటకు శక్తియుండవలెను. కాని ఈ నియామకములు గల ప్రజ లే దేశమందును లేరనియే చెప్పవచ్చును. ప్రజాపరిపాలనావిధానమునందు ఎక్కువ కాలము కృషిచేసినట్టియు, ఎక్కువ అనుభవము కలిగినట్టియు ఇంగ్లండు, అమెరికా సంయుక్తరాష్ట్రములలోనైన నీవిషయములందు ప్రజలు తగినంతవర కభివృద్ధి చెందిరను సంగతి వివాదాస్పదమే. ప్రజాస్వామికప్రభుత్వములు కల ఈ దేశమునందుకాని ఏ యితర దేశములందు గాని జరుగుచున్న దేమన ప్రభుత్వవిషయములు వాటికి తగియుండి, వాటియందు పాల్గొనుటకు నవకాశములు కల్గియున్న కొద్దిమందికే వదలివేయబడుచున్నవి. అట్లు రాజ్యాంగవిషయములలో పనిచేయువారు ఆయా దేశములందలి అధికసంఖ్యాకులగు జనుల యభిప్రాయముల ననుసరించి పరిపాలనావిధానమును నడుపుచున్నారా లేదా యను విషయము ఆయా దేశములందు గల ప్రజాభిప్రాయబలముపై (Strength of Public opinion) నాధారపడి యుండును. కాని ప్రజాభిప్రాయమునకు వ్యతిరేకముగ, అనగా ఏ దేశమునందు గాని అప్పటికియున్న ప్రజాభిప్రాయ మని యర్థము. ఎవ్వరికిని కాని పరిపాలించుట దుస్తరమే యగునను సంగతి మనము జ్ఞాపక ముంచుకొనవలెను. ఇట్లు ప్రజాసమూహమునుండి ప్రజలయందు గల రాజకీయవిజ్ఞానము ఇంకను ఇతరవిషయముల సంపుటివలన బయల్వెడలిన ప్రజాభిప్రాయమున కుత్తరవాదముగ రాజ్యము జరుపబడుచుండు ప్రభుత్వవిధానములనే ప్రజాస్వామికప్రభుత్వవిధానము లని పిల్వబరగును.

౪

ప్రజలందరును ప్రభుత్వవిషయములలో పాల్గొనుటకు వీలులేనప్పుడు దానికిబదులు ప్రజలయభిప్రాయములను సరిగ వ్యక్తీకరించుటకు కొన్ని సంస్థలైనయుండుట ముఖ్యావసరమైయున్నది. ఇప్పుడు ప్రజాస్వామికప్రభుత్వములు గల దేశము లన్నిటియందును కూడ ఇట్టిసంస్థల ద్వారముననే ప్రభుత్వము నడుపబడుచున్నది. వాటినే ప్రజాప్రతినిధిసభ (Represcntative Institutions) లని పిల్చుచున్నారు. కాని, ఈ ప్రజాప్రతినిధిసభలు ప్రజాభిప్రాయమును పూర్ణముగ విశదపర్చుచున్నావా లేదా యను విషయమే ప్రస్తుతము చర్చనీయాంశము. ఒకసారి ప్రజలచే (అనగా వోటర్లుగా నున్న ప్రజలచే) ఎన్నుకొనబడిన తరువాత ప్రజాప్రతినిధిసభలు వాటిదారినే యవిపోవుచు ప్రజాభిప్రాయమునం దప్పుడప్పుడు కల్గుచున్న మార్పులను వ్యక్తీకరించుట కనుకూలించనివిగ నున్నవి. దానివలన చాలచోట్ల ప్రజాభిప్రాయము ఒకపద్ధతిగను, ప్రజాప్రతినిధిసభల యభిప్రాయము వేరొకపద్ధతిగను నుండుటకూడ తటస్థమగుచున్నది. అదియుకాక ప్రజాప్రతినిధిసభలు వాటికార్యక్రమమును నడుపుకొనుటకు కొన్నికొన్ని నిబంధన లుండుట అవసరము. అట్టి నిబం

సన లేవియు లేనినాడు ఆసభలన్నియు యుద్ధభూములక్రింద మారు నని ప్రస్తుతము నిబంధనలక్రింద పనిచేయు చున్న జర్మనీ, ఫ్రాంసు మొదలగు దేశములందలి పార్లమెంటుసభల విషయములను వినుచు చదువుచున్న మనకందరకును విశదమే. నిబంధనల ప్రకారము పనిజరుగుట ముఖ్యమే; కాని వాటివలన ఈసభలందు కార్యక్రమము తొందరగ జరుగకుండుటయు, ముందు జరుగ వలసిన కార్యములు వెనుకను, వెనుక జరుగవలసిన కార్యములు ముందుగను జరుగుటయు కూడ కలవు. మరియు ప్రభుత్వవిధానము ఎక్కువ క్లిష్టమగుచున్న ఈకాలములో, ప్రజల జీవితసౌఖ్యముల కెక్కువ సంబంధము గల విషయములు ప్రభుత్వమువారి ఆలోచనలోనికి వచ్చు చుండుట జరుగుచున్న ఈకాలములో, ప్రజాప్రతినిధి సభలద్వారా ప్రభుత్వపుకార్యములను నిర్వహించుటకు రోజురోజునకును ఎక్కువకష్ట మగుచున్నది. ఈకారణములవలన ప్రజలలో, వాటిపై నమ్మకము, వాటి పరిపాలనాపద్ధతులపై నిరాశ, అనిష్టము దినాదినాభివృద్ధి గాంచి అవి దేనిసందర్భములో ఏర్పాటుచేయబడినవో ఆప్రజాప్రభుత్వవిధానముపైకూడ నమ్మకము నశించుటకు కారణ మగుచున్నవి.

౫

పైనచెప్పబడిన నిరాశ, ఆశాభంగము, అనిష్టము మొదలగునవియే ప్రస్తుతకాలములో ప్రజాస్వామిక ప్రభుత్వముపై మోజుతగ్గుటకు ముఖ్యమగు కారణమై యున్నది. వాటివలననే ప్రపంచమందు ప్రజాస్వామిక ప్రభుత్వములు గల హెచ్చుతగ్గుగ అన్ని దేశములలోను ఏదో ఒకవిధముగ దానికి వ్యతిరేకముగనుండు పద్ధతులు బయల్వెడలుచుండుట మనము కాంచుచున్నాము. ఇటలీ, స్పెయిను, పోలండు మొదలగు దేశములలో ఈప్రతిఘాతము నిరంకుశాధికారి యగు నొకనియంత యొక్క అధికారము (Dictator-ship) గా పరిణమించి నది; రష్యాలోను, ఇప్పుడు కొంతవరకుజర్మనీలోను అది ప్రజానమూహముయొక్క ప్రభుత్వము(Dictatorship of the Proletariat) గా పరిణమించినది; మరికొన్ని దేశములలో, ఉదాహరణముగ చైనా, అర్జింటనా, బ్రేజిల్, పెరు మొదలగు దేశములలో, అది ఆయుధగ్రస్తమగు తిరుగుబాటుగను, మిలిటరీప్రభుత్వముగను పరిణమించుచున్నది. విధాన మేదయినను కారణముమాత్రము అన్నిటికిని ఒక్కటియే. ప్రపంచమందు ఎల్లచోట్లను ఈకాలములో ఆర్థిక సమస్య ప్రబలమై, ఆర్థికదుస్థితి హెచ్చగుచున్నది; దానిని జయప్రదముగ నెదుర్కొని పరిష్కరించుటకు ప్రజాప్రతినిధిసభలకు శక్తిసామర్థ్యములు లేకుండపోవుచున్నవి. దాని పరిష్కరణసందర్భములయందే పైనచెప్పినట్టి పరిస్థితులు గోచరమగుచున్నవి. ప్రజాస్వామికప్రభుత్వమునకు ప్రతిబంధకములును, అడ్డంకులును, శత్రుకోటిలోనివియునగు ఆపరిస్థితులవలననే ఆప్రభుత్వమునకు ప్రపంచమందు ఆదరణ తగ్గిపోవుట కల్గుచున్నది.

౬


నిరంకుశాధికారప్రభుత్వమునకు నవీనకాలములో మూలాధారమును ఆయువుపట్టును ఇటలీదేశమై యున్నది. అచ్చట ముస్సోలినీ (Mussolini) అను నాతడు ఫాసిస్టు విధానము (Fascism) నేర్పాటుచేసి, ప్రజాప్రతినిధిసభలను చెదరగొట్టి తనప్రతిభను చాటి నిరంకుశముగ రాజ్యపరిపాలనను గావించుచున్నాడు. ఇటలీలో ప్రబలిన ఆర్థికదుస్థితి, పనిలేనివారి కష్టములు, వ్యవసాయదారుల నష్టములు-ఇవన్నియు ఇటలీలో యుద్ధానంతరము ఎక్కువ ప్రబలమై ముస్సోలినీకి తనప్రతిభను ప్రకటించుటకు తగిన సావకాశము లేర్పాటుచేసెను; వాటి నాధారముగ గొని ఆతడు నిరంకుశపరిపాలనను ప్రవేశపెట్టి ప్రభుత్వము చేయుచున్నాడు. ఈపద్ధతియే ఇప్పుడు చాలా తొందరగా యూరపుఖండమందలి ఇతరదేశములలో వ్యాప్తి చెందుచున్నదని మనవార్తాపత్రికలకు విదేశపుప్రతినిధులు వ్రాయు లేఖలను బట్టియు, ఇతరమార్గముల నుండియు మనకు తెలియుచున్నది. ప్రజాస్వామికప్రభుత్వమునకు కంటకముగ బయల్వెడలిన విధానములలో ఈఫాసిస్టు విధానము ప్రధానస్థాన మాక్రమించుచున్నది.

౨

రెండవది రష్యాదేశములో ప్రబలుచున్న బాల్షెవిక్ తిరుగుబాటు. బాల్షెవిక్‌లు జార్ (Czar) చక్రవర్తుల నిరంకుశపరిపాలనముపై తిరుగుబాటు చేసి వారిని కూలద్రోసి ప్రజాసమూహముయొక్క నిరంకుశపరిపాలనమును వారిస్థానమున ప్రతిష్ఠించిరి. ఈతిరుగుబాటుకుకూడ ప్రధానకారణము ఆర్థికదుస్థితియు, ఆర్థికపుహెచ్చుతగ్గులేమైయున్నవి. కాని బాల్షెవిక్కులు ప్రజాప్రభుత్వవిధానమును కాని, దానికి మూలాధారములగు ప్రతినిధిసభలనుకాని ఏర్పాటుచేయక, వారి ఆర్థికసౌకర్యముల చేకూర్చుట కనువుగ నుండు సంస్థలనుమాత్రమే ఏర్పరచుకొని పరిపాలన కొనసాగించుచున్నారు. బాల్షెవిక్ పద్ధతికిని, సమష్టివాదన (Communism) కును చాల దగ్గర సంబంధము గలదు. ప్రజాస్వామిక ప్రభుత్వములుగల ఇంగ్లడు, ఫ్రాన్సు, అమెరికా మొదలగు దేశములలో ఈ సమష్టివాదన నెమ్మదినెమ్మదిగ ప్రవేశించి పార్లమెంటరీ సంస్థలు వాటిప్రజలలో పార్లమెంటరీవిధానములందు మక్కువను తొలగించుటకు ప్రయత్నించుచున్నది. సమష్టివాదనకును ప్రస్తుతము ప్రపంచమందములలో నున్న పద్ధతులకును పరస్పరవైరుధ్య మున్నదని చెప్పవచ్చును. ఇప్పుడు వ్యాపించియుండి అనాదినుండి ఒకేవిధముగ వచ్చుచుండిన జాతి, మత, కుల, ఆర్థిక కట్టుబాట్లను భేదములను రూపుమాపి క్రొత్తపద్ధతిపై ప్రపంచనీతిని నడపుటయే దానియొక్క ముఖ్యోద్దేశము, ప్రధానసూత్రమునై యున్నది. బాల్షెవిక్కులు ఈసమష్టివాదనను పూర్తిగఅంగీకరించినవారగుటచే ప్రజాస్వామికప్రభుత్వమునకును వారికిని చాలవిరోధమని వేరుగ చెప్ప నవసరము లేదు.

పైన సూచింపబడిన రెండుసూత్రములును ఈకాలములో ప్రజాప్రభుత్వమును వీలయినట్లయిన వేళ్లతో పెకలించివేయుటకు పూనుకొని యున్నవి. ఇవికాక ఇతర సంస్థలు, ఇతర విధానములుకూడ దానికి వ్యతిరేకముగ నుండి ప్రజాప్రభుత్వమును నిజముగ ప్రజాప్రభుత్వ మని పిల్చుటకు వీలు లేకుండ చేయుటకు ప్రయత్నించుచున్నవి. కాని ప్రజాప్రభుత్వపుసూత్రము మాత్రము వీటియన్నిటివలన సమసిపోవు నని భయపడుట కొంతమాత్రమవసరము లేదు. ఎందువల్ల ననగా, "ప్రజలు" అనువారు సర్వకాల ముండువారే. ఏవిధమగు ప్రభుత్వమైన నేర్పాటు కావచ్చును; ఒకవిధమగు ప్రభుత్వము మారి వేరొక విధమయిన ప్రభుత్వ మేర్పాటు చేయబడవచ్చును; కాని ప్రజలుమాత్ర మెల్లకాలము మారకుండ యుండరు. వారి అభిప్రాయములకు వ్యతిరేకముగ చాలకాలము ఏప్రభుత్వ విధానముకాని జరుగుననుట కల్ల; నిరంకుశాధికారియగు ప్రభుత్వనియంతకాని, లేక ప్రభుత్వమును నడుపు ఒకకూటముకాని ప్రజాభిప్రాయమునుతృణీకరించి జయము పొందుట పొసగదు. ఈఆశయే, ఈసంగతియే ప్రజాప్రభుత్వపుసూత్రము నామోదించు ప్రతివానికిని అది ప్రపంచమునం దెప్పుడునుకూడ అంతరించ దను అభయము నిచ్చుచున్నది.





చెన్నపురి ఉప్పు-సత్యాగ్రహదళము


౧. ఊరేగింపు-సత్యాగ్రహశిబిరమువద్ద. నాయకులు: శ్రీ టంగుటూరి ప్రకాశంపంతులు, శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు, శ్రీ గద్దె రంగ

... శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు,


౧


౨

మైయర్సు
వాటర్ సిస్టమ్స్



విద్యుచ్ఛక్తి గల తావులందు నీటి వసతులకు కావలసిన అన్ని పరికరములు గలవు.

విద్యుచ్ఛక్తి లేని తావులందు, నూనె ఇంజన్లతో సంపూర్ణ మగు పరికరములను సప్లయి చేయ గలము.

మరియు, చేతిపంపులు

ఎట్టి పనులకైనను, ఎంత లోతైనను, పంపులు సరఫరా చేయబడును.

భారత దేశమున సోల్ ఏజంట్లు:—

ది లిమాయి బ్రదర్సు, లిమిటెడ్.

1/173 బ్రాడ్వే, తపాలపెట్టె 202

మద్రాసు.



అమృతాంజనము

అన్ని

నొప్పులకు దివ్యామృతము

*నను ప్రేరేపింపుము

వెలువోలు సీతారామయ్యా చౌదరి గారు

ఋషిమునీశ్వరుల సంతానము, దార్శనికులసంతానము, నేఁ డజ్ఞానాంధకారమున, మోహాంధకారమునఁ దెన్నుఁగానక తల్లడిలుచున్నది. సర్వోత్కృష్టశూరవీరసంతానము నేఁడు పిఱికిపందలైపోయినది. మహాగౌరవశాలిని యగు నార్యజాతి నేఁ డైక్యభావమును, శక్తిని, పరిత్యజించి, దీనయై, హీనయై, దుర్బలయైపోయినది. సర్వజగత్తునకు సభ్యతను, ధర్మజ్యోతిని ప్రదాన మొనర్చెడి భారతజనని నేఁడు దాస్యశృంఖలాబద్ధయై, పదదళితయై తనసంతానమును ఆశాపూర్ణవీక్షణముల విలోకించుచున్నది.

మేము ఋషిసంతతిమని గర్వము సెందువారు నేఁడు మనలో నెందఱుగలరు? తన మాతృదేవి యొక్క దుఃఖదారిద్ర్యములచేఁ బీడితహృదయు లైనవారు నేఁడు మనలో నెందఱుగలరు?

నేను నాజీవనమును, నాజాతీయాదర్శపునరుద్ధరణమునందును, రాష్ట్రపునర్నిర్మాణమునందును, నామాతృభూమికి స్వాతంత్ర్యము సమకూర్చుటయందును అర్పణసేయఁజాలునటుల నాకు శక్తి నొసంగుము, ధైర్య మొసంగుము, సాహస మొసంగుము.

ఓస్వామీ! నాజీవనము ఋషులయొక్క తపోజీవనమై, పవిత్రతాజీవనమై శోభిల్లుఁగాత!

ఓదయానిధీ! నాజీవనమున నార్యుల యాదర్శసేవాప్రేమలు ప్రకాశించుఁగాత!

ఓభాగ్యవిధాతా! న న్నార్యభూమియొక్క పవిత్రచరణములయం దాత్మార్పణ మొనరించుకొనునటులఁ బ్రోత్సాహ మొనరింపుము.

ఓనాథా! నీదివ్యప్రేరణచే నేను లోకహితార్థజీవి నగునటులఁ బ్రేరేపింపుము.

సంవత్సరాది

ఉప్పలూరు వెంకటసుబ్రహ్మణ్యము గారు

“కోడి కూయుచున్నది. తూరుపు తెల్లవాఱుచున్నది. లెమ్ము, వత్సా! లెమ్ము. నేఁ డుగాదిపండుగ కదా! తలంటుకొందువుగాని” యని పిలుచు తల్లిపలుకులకు కండ్లు నులుముకొనుచు లేచునికి నాఁటిదినము తాను తినఁబోవు రుచ్యములగు పిండివంటలనుగుఱించితక్క వేరొక్క యాలోచన తోఁచుట లేదుకదా! కడచిన వత్సరమునుగుఱించి యొక్కతలంపేనియు మనసున కెక్కవలదా! ఆహా! అజ్ఞానము!

మానవునకు లోకమునందుఁ దనకర్తవ్యమును, గతకాలమందుఁ దా నొనర్చిన కృత్యములను, భావికాలమందుఁ దా నొనర్పవలసిన కరణీయములను, నిర్ణీతమగు జీవితకాలలేశమును తలఁపునకుఁ దెచ్చు దినములు ప్రతివత్సరమును తప్పక రెండు వచ్చుచుండును. అం దొకటి జన్మదినము. రెండవది సంవత్సరారంభదినము. జన్మదినోత్సవము జరపుకొనుట కొందఱలో నేకాని, వత్సరారంభదినోత్సవము[illegible]త జరపఁబడుచున్నది. చాంద్రమానరీతి నాంధ్రకర్ణాటమహారాష్ట్రఘూర్జరదేశములందు

---

* [illegible]

చైత్రశుద్ధ పాడ్యమినాఁ డీయుత్సవము జరగును. నాఁటియుత్సవము లెవ్వరైన నైదేశములవా రలవ్యాము చేయుదురా? ఈ దేశములం దిదియే కాలమానమున కారంభదినము. ఇదియొక పర్వదినము. నేఁడు వినిర్మలభావములు మనోవీథి గోచరింపవలయును.

పాఠకమహాశయులారా! ఒక్కసారి వెనుకటి కాలము యోజింపుఁడు గతవత్సరమును గూర్చి; ఒక వత్సరమున మూఁడువందల యఱువదియైదుదినములుకదా! ఇన్ని దినములను వృథ చేయక గడపితిరా? వానిని నిరంతరసత్కార్యకరణముచే ననుదినభగవన్నామసంకీర్తనముచే గడపితిరా? కాని, నా మట్టున నాకు గతవత్సరమున నాచేసిన కార్యములం దలఁచిన గుండియ లదరుచున్నవి. అయ్యో! ఒక్క నిమేషకాలమైనను పరమాత్మచింతనమునకై సరిగా వినియోగింపలేదే! చేసినదైనను, నిక్కముగ, మనఃస్ఫూర్తిగఁ దదేకపరతతోఁ జేసియుంటినా? అదియును సందేహామే! పోనీ, విద్యాభివృద్ధిఁ జేసికొంటినా? నాజ్ఞానజ్యోతిపైనున్న తెరను తొలగింప నేదేనియు ప్రయత్నమును చేసితినా? నాజ్ఞానలేశమునకు నూతనవిషయములఁ జేర్చితినా? ఒక్కటియును లేదే! పోనీ, సోదరమానవసేవఁ జేసితినే? సర్వభూతములను సమదృష్టితోఁ జూచి మృగాదులకుఁ గల్గుహింసను నివారించితినే? ఇఁక నేదైనను ప్రయోజనకారియగు కార్యమును జేసితినే? భగవన్నామసంకీర్తనము సున్న. విద్యాసంపాదనము పూర్ణబిందువు. దేశసేవ యనలేలేదు. నేనేది చేసితినని వంతసింతును. ఇన్ని దినములును నిష్ప్రయోజనము లయ్యెనే! పోయినకాలము మరలవచ్చునా! కాలము రివ్వునఁ బరువెత్తుచున్నయది. మానవుని యాయువా, కొద్ది. ఇంకను తెలిసికొనవలసినవిషయములా సముద్రములో జలబిందువులవలె నగణ్యములు. కావున కాలమును వృథగాఁ బోనిచ్చుట మనకుఁ బాడికాదు. ఈవత్సరము నైనను పాడుచేయక, సత్ప్రయోజనకారియగునట్లు ఉపయోగింప శక్తినిచ్చుఁగాతయని సర్వేశ్వరుని ప్రార్థించెదను.

పాఠకులారా! ఉగాదిపండుగనాఁడు ‘ చేదు ’ అనఁబడు షడ్రసోపేతమైన గుజ్జనొకదానిని మనవా రిచ్చుచుందురు. అది యెందులకో తెలియునా? అనేకరసమిశ్రితమైన యాగుజ్జ నొకభావమున స్వీకరించుచున్నవా రదేవిధమున నావత్సరమునఁ గలుగఁబోవు సుఖదుఃఖములను సమానదృష్టితో స్వీకరింపవలయునని. పండుగదినమున ‘ దుఃఖముల ’ని యనావశ్యకము లాడుచున్నవారలను కోపగింపరాదు. కీడెంచి మేలెంచవలయునుగదా! పండుగనాఁడంతయు నానందమున నుండ నాగుజ్జనకు వికారభావద్యోతకమగు ‘ చేద ’ను పేరు మనవారేల పెట్టిరి? ఇది తెలిసియేకదా!

‘ జాతస్యమరణంధ్రువం ’. మనము కలకాల మిచ్చట సుట్టిఁగట్టుకొని యుండఁబోవునది లేదుకదా! ఉన్నంతకాల మందరికిని పొందుగనుండి మనజీవితమును సద్వినియోగము చేయుదము గాక! సుఖదుఃఖము లస్థిరములుకదా! ఈవత్సరము సుఖోపేతమై యుండునేమో! కావున ప్రమోదూత సంవత్సరమునకు హృదయపూర్వకముగ స్వాగత మొసఁగుదము.

ఈవత్సరమున నాయురారోగ్యైశ్వర్యసంపత్తితో మెలఁగుదురుగాక! ‘ సర్వేజనాః సుఖినో భవంతు ’ అని సర్వేశ్వరుని ప్రార్థించుచు విరమించెదము.







౧. సమ్మర్ స్పిన్నింగు స్కూలు. 'విమన్సు ఇండియన్ అసోసియేషను' వారు, (చెన్నపురి) ఎగ్మూరు పార్థియన్ తోటలో 12-5-1930 నాడు స్త్రీలకొరకు దీనిని స్థాపించిరి. ౨. పైన పేర్కొన్న స్కూలులో స్త్రీలు నూలు వడుకుచుండుట.







గాంధి మహాత్ముని ఆర్థికాశయములు

నేత్రకంటి వెంకట యోగానందరావుగారు, బి. ఎ., బి. యల్.

ప్రస్తుతమున హిందూదేశము పాశ్చాత్త్యదేశములలోవలెనే నవీన - ఆర్థిక సంప్రదాయమునకు కొంతవరకు లోనై యున్నది. ఇప్పుడు హిందూదేశములో 91 బ్యాంకులు (ఒక లక్షకు పైగా మూలధనము కలవి), 80 భీమా కంపెనీలు, 40,000 మైళ్లు రైలు మార్గములు, సుమారు 7000 ఫాక్టరీలును కలవు. ఫాక్టరీలలో పని చేయు కార్మికులును పదిహేను లక్షలకు పైగా కలరు. హిందూదేశముయొక్క విస్తీర్ణమునుపట్టి తక్కినదేశములతో పోల్చిచూచిన పుడు పారిశ్రామికజీవితము మిక్కిలి అల్పస్థితిలోనే యున్నదని ఒప్పుకొనవలసియున్నది. ఈ దేశములోని సుమారు యేడులక్షల గ్రామములలో పెక్కుగ్రామములు నవీన నాగరికతా వాసనను స్వల్పముగానైనను పొందలేదు. నూటికి 71 మంది వ్యవసాయదార్లుగానున్నారు. పారిశ్రామికవృత్తులలో నూటికి ఒక్కరుకూడ లేరు. వ్యవసాయదార్లు, పారిశ్రామికులు చిరకాలమునుంచి ఆచారముగా వచ్చుచున్న పనిముట్లనే ఉపయోగించుచు, ఫలితమునుకూడా కొంచెముగానే పొందుచున్నారు. మఱియు ధనార్జనలో అభివృద్ధి పొందలేకుండావున్నారు. అందువలన పాశ్చాత్త్య దేశములతోపాటు వారి వృత్తులను, పద్ధతులను పూర్తిగా అవలంబింపవలయునా లేక హిందూదేశము తన పురోభివృద్ధికి తన నిజపద్ధతులను పట్టుదలతో నవలంబించుచు, పాశ్చాత్త్యపద్ధతులను కొంతవరకు అవలంబించుచు తన నాగరికతను నిల్పుకొనగలదా యనుప్రశ్న ముఖ్యముగా తీర్చవలసియున్నది. పాశ్చాత్త్యనాగరికతాప్రభావము బొంబాయి, కలకత్తా, మద్రాసు మిల్లులు గల కొన్ని పట్టణములలోతప్ప యితరభాగములయందు బహు స్వల్పమేయున్నది.

మహాత్మ గాంధి ఆర్థికవిషయములలో తాను ప్రమాణ మని చెప్పుకొనకపోయినప్పటికిని, ఆతనికి కొన్ని ఆర్థికవిషయములలో కొన్ని ఖండితములైన అభిప్రాయములు కలవు. వానిని ఆతడు దేశమునకు ప్రబోధము కావించుచు, దేశములో ఏతత్ప్రకారము పునరుద్ధారణ చేయుటకు యత్నించుచున్నాడు. గాంధి మహాత్ముని యుద్దేశ్యము ప్రకారము పాశ్చాత్త్యనాగరికత భయావహమైనందున చాల వరకు త్యజింపదగినది. ప్రాచ్యపాశ్చాత్త్యజీవితములు పూర్తిగా భిన్నములయినవి. ప్రాచ్య నాగరికత ఆధ్యాత్మికమైనది; పాశ్చాత్త్య నాగరికత ఐహిక ప్రాపంచిక సంబంధమైనది. హిందూదేశములో ధర్మసిద్ధాంతము ననుసరించి ఉత్తరగతులను బోధించును. పాశ్చాత్త్యులు ప్రకృతప్రాపంచిక జీవనమునే నమ్ముకొని, భౌతికవృత్తులలో ప్రాముఖ్యముపొంది వృద్ధిపొందుటకు యత్నించుచున్నారు. పాశ్చాత్త్యులు తీవ్రవేగకరమైన జీవితమును అవలంబించుచున్నారు. హిందువులు శాంతియుత వర్తనమునే ప్రశంసింతురు. ఉభయనాగరికతలును వేర్వేరుప్రదేశములలో జనించి, వేర్వేరుప్రదేశములందు వృద్ధి పొందుటనుపట్టి యేప్రదేశమువారు ఆనాగరికతనే అవలంబించుట యుక్తము; లేనియెడల దీర్ఘకాలమునకు ఒకచోటినుండి యితర ప్రదేశములో నాటిన వృక్షమువలె క్షీణించుటయే జరుగును. హిందువులు క్షణక్షణభంగురమగు ప్రాపంచికసౌఖ్యమును విలువచేయరు. కావున హిందూదేశమునకు శాంతియుతమైన నిజనాగరికత వాంఛితమైనది. పాశ్చాత్త్యదేశములనుండి తమకు కావలసిన, ఉపయోగకరములైన విషయమును, హిందువులు నేర్చుకొని నిపుణులు కావచ్చును. కాని పూర్తిగా వారి ననుకరించుటమాత్రము ప్రమాదము. వారి జీవితములనుండి కొన్ని విషయములు మన జీవితములో అనుకరించునటుల యేర్పాటు చేసికొనవచ్చును. కాని, సమూలముగా ఐరోపీయుల జీవితము హిందువులు జీవించుట మాత్రము హేయము.

ప్రజాసామాన్యము హిందూదేశములో వారి నాగరికతనే అవలంబించుచున్నారు. కాని ధనవంతులుమాత్రము పాశ్చాత్త్య నాగరికతకు లోనగుచున్నారు. అందువలన తమ నాగరికతలో వారికి నమ్మకము పునరుద్ధారణ చేయవలెను. (యంగు ఇండియా 1927. పే. 176_253). అట్టి నాగరికత పురాతన ఆర్యుల నాగరికతకాదు. అది యెట్టిదో మనకు తెలియదు.

సంపూర్ణ పారిశ్రామికమును విరోధించవలెను.

(1) గాంధిమహాత్ముని తలంపులో పారిశ్రామికమనగా విశేష వ్యాప్తితో అనేకమంది యేకప్రదేశములో పనులుచేయుచు ఒక్కని మూలధనముతో నడుపు వృత్తులు. ఇట్టివృత్తులు యజమాని లాభము కొఱకై యుండును. ఇట్టి పారిశ్రామిక వృత్తులకు గాంధీజీ "బలవ ద్విరోధి." యూరపులో యిట్టి పారిశ్రామికజీవనమువల్ల కొలదిమంది ధనవంతులై ప్రజాసామాన్యము అధమస్థితికి దిగిపోయిరి. ఇతరదేశీయులు నిర్ధనులైరి. హిందూదేశముకూడ యిట్టిస్థితికి దిగి యింక నెవరిని సాధించి ధనము సేకరింపగలదు? హిందూదేశముకంటె ప్రస్తుతములో అధమదేశము లేకపోవుటవల్ల హిందూదేశమున కట్టి లాభమును గలుగదు. 2. ఇట్టి విశేషపారిశ్రామిక పద్ధతి, వేర్వేరుదేశముల పోటీలకు కారణమై యుద్ధములను దెచ్చును. 3. మఱిన్ని, సామాన్య గ్రామ

జీవనమును నాశనము చేసి అసంతుష్టిని కలుగజేయును. (యంగు యిండియా 1927. పే. 150). 4. వస్తువులయుత్పత్తిలో మెషీనులు ఉపయోగించుటవల్ల, దేశమునందు ప్రజలు నిరుద్యోగులై సోమరులగుదురు. 5. అట్టి పరిస్థితులలో దేశములో కొందరే ధనాధికారులై, మిగత జనులను అణచిపెట్టియుండుట కలుగును. అందువల్ల పూర్ణపారిశ్రామికము గొప్ప అరిష్టము. (యంగు యిండియా 1924–1926). కాబట్టి ఖద్దరు ప్రధాన సాధనముగా ఇట్టి స్థితిని ప్రతిఘటింపవలసియున్నది.

అయినను, కొన్ని మార్పులతో పారిశ్రామికముకూడ సౌఖ్యదాయకముగా చేయవచ్చును. గాంధిమహాత్ముని యుద్దేశ్యములో పరిశ్రమలుకూడ ప్రకృతి శక్తులలో ఒక తరగతికి చెందినవి. ప్రకృతిశక్తులు మన సుఖమున కుపయోగింపవచ్చును; లేక మనయొక్కగాని, యితరులయొక్కగాని నాశనమునకు ఉపయోగింపవచ్చును. హిందూదేశములో పరిస్థితులు, యూరపులోకంటె యితరమయినవి కాబట్టి యీ దేశములో కొన్ని మార్పులతో పరిశ్రమలను వృద్ధి పొందింపవచ్చును. మిల్లు అధికారులు తమ కూలీలను, భాగస్వాములుగను, తాము సంస్థను గౌరవముగ, సుఖకరముగ నడపింపవచ్చిన బాధ్యులుగను యెంచినచో, సామాన్యపరిశ్రమలు యూరోపులోవలె జననాశహేతువులు కావు. హిందూదేశములో ఆధ్యాత్మిక తత్త్వము సహజమగుటవల్ల, పూర్తిగా దేశము పారిశ్రామికమయిపోవునని భయపడ నవసరము లేదు. యూరోపు ఖండమే కొంతకాలమునకు తన జననాశనమును గుర్తించి హిందూదేశపద్ధతుల ప్రకారము సామాన్య గ్రామవృత్తులకు పోవలసివచ్చును. (యంగుయిండియా 1924—1926, వాల్యూం, 683–684). యంత్రసాధనములవిషయమై మహాత్మ గాంధియొక్క అభిప్రాయములు 'ఇండియన్ హోమురూలు' వ్రాసిన నాటినుండి కొంత మార్పుచెందినవి. ఆగ్రంథమునందు సాధారణముగా నుపయోగించు ప్రయాణసౌకర్యము లిచ్చు పాశ్చాత్యయంత్రసామగ్రిని ఖండించియున్నాడు. అందు యంత్రములు మహాపాపసూచకములు (పే. 109). యంత్రములమీద వ్యామోహము వృద్ధియైనయెడల దేశము దుఃఖపూరితమగును (పే. 106). యంత్రసామగ్రియెడల ఒక్క సుగుణమునుకూడ నిరూపించుటకు నాకు జ్ఞప్తికివచ్చుటలేదు. దానియొక్క చెడుగులనుగూర్చి గ్రంథములు వ్రాయవచ్చును. (పే. 109).

గాంధిమహాత్ముడు ఇంతతీవ్రముగ యంత్రములనుగూర్చి వ్రాయుటకు కారణముల నాలోచించినచో ముఖ్యముగా నాల్గు కనిపించుచున్నవి. 1. హిందూదేశమునందు దేశీయములగు చేతివృత్తులను నశింపచేసి, హిందూదేశమును దరిద్రముగ జేసినవి మాంచెస్టరు మిల్లులు కదా? 2. యూరోపువాసులే తమయొక్క యంత్రముల శక్తికి మించినందున వినాశనమును సవిూపించుచున్నారు. 3. యంత్రశాలలో పనిచేయు కార్మికులజీవితము మిక్కిలి హీనముగా నున్నది. 4. యంత్రసామగ్రులు విషయలంపటులగు పాశ్చాత్త్యుల నాగరికతాజనితములు. (యంగుయిండియా 1924-1926 వాల్యూము, పే. 1181.) గాంధి మహాత్మునికి యంత్రవిముఖత ఎంతవరకు వెళ్లినదనగా యంత్రశాలలన్నియు భూమిపైనుండి యొక్కసారిగా అదృశ్యమైనను తా నొక్క కన్నీటి బిందువైనను విడువనని నుడివియున్నాడు.

కాని మహాత్ముడు దూరదృష్టితో వీక్షించి యంత్రములు ప్రకృత నాగరికతలో నుండి పూర్తిగా తొలగించుట అసాధ్యమని గుర్తించియున్నాడు. అందువలన కొన్నితరహాల యంత్రముల నుపయోగింపవచ్చునని కొంతవరకంగీకరించియున్నాడు. 1. అనవసరమయిన మానవప్రయాసను తగ్గించునవి. అనగా సింగరు-కుట్టు-యంత్రములవంటివి. యజమానుల స్వార్థ లాభమునకుగాక లోకమున సమస్తజనుల సౌఖ్యార్థమును, దేశజాతివృద్ధికొరకే యుపయోగింపబడునవి (యం. ఇం. పే 1109). 2. జీవితము సులభముగా గడుపుట కుపయోగించు యంత్రములు. అనగా, పల్లెలలో ముఖ్యముగా ఆరోగ్యమును రక్షించుకొనుట కుపయోగించు యంత్రములు. సైకిళ్లు, మోటారుకారులు ముఖ్యావసరములు కావు. 3. జీవసంరక్షణయందు ఏర్పడినయంత్రములు. మహాత్ముడు స్టీమరులు, టెలిగ్రాఫులు, పాశ్చాత్త్యపారిశ్రామికజీవితమునకు ఉపకరణములు కానియెడల వానినికూడ అంగీకరింతునని నుడివియున్నాడు. "యంత్రముల నిరోధింపను; యంత్రములపై గల వ్యామోహమును నిరోధింతును." మానవశ్రమ తగ్గించు యంత్రములపై వ్యామోహపడి వానిని విరివిగా నుపయోగించినందువల్ల మానవులు తిండిలేక వీధులలో అల్లాడుచున్నారు. మానవప్రయాస కొంతమంది ధనికులకే గాక సర్వమానవులకును తగ్గవలెను. ధనము సర్వజనుల హస్తగతమై యుండవలెను. ప్రస్తుతకాలములో యంత్రములు ఏ కొలదిమందికో, జనసామాన్యము మీద దాడిచేయుట కుపయోగించుచున్నవి. (యంగుయిండియా 1924-1926). పై ఉదాహృత భాగములబట్టి యంత్రశాలలు సామాన్యజనులకు హింసను తెచ్చిపెట్టినందువల్లనే యంత్రములయెడ మహాత్ముడు విముఖుడగుచున్నాడని స్పష్టమగుచున్నది.

ఆర్థికశాస్త్రము, ధనసంపాదనవిషయమై మాత్రమే ఆలోచించును. మహాత్ముడు అనవసరముగా విరివిగా ధనసంపాదనమును నిరసించును. అపరిమితార్థికాభివృద్ధి నైతికజీవితమునకు ప్రతికూలమని అతని యభిప్రాయము. మానవుడు తనకు కావలసిన తిండి, బట్ట, ఉనికితప్ప ఇతరములు వాంఛింపగూడదు. ఈ మాత్రపు పనులకు ఆర్థిక శాస్త్రసాహాయ్య మనవసరము. ఆర్థికశాస్త్రమును వేరుశాస్త్ర మనవసరము (వ్యాసములు-ఉపన్యాసములు పే. 255). ఆర్థికశాస్త్రగ్రంథములకంటె మన ధర్మశాస్త్రములే ఎక్కువ మార్గదర్శకములు. అతనివ్రాతలలో మతమునకును ఆర్థికవిషయములకును గల సంబంధమును చర్చించియున్నాడు. కాని మతబోధచేయుటకు పూర్వము తిండి, బట్ట యిచ్చుట ముఖ్యావశ్యకములై యున్నవి. ఆర్థికశాస్త్రము మతసూత్రముల ననుసరించి యుండవలెను. మరియు ఆర్థికరీతి నుపచరించుటకు సానుకూలమై యుండవలెను. 1927 సం. యంగు ఇండి

యాలో మతమునకును, ఆర్థికజీవితమునకును గల పరస్పరసంబంధమును విపులముగా మహాత్ముడు చర్చించియున్నాడు. దానిలో ముఖ్యాభిప్రాయ మేమనగా జంతుహింసా నివారణసంఘములు, గోరక్షణ సంఘములు మొదలైనవి అశక్తములగు గోవులను రక్షించుటకు తగిన ధనబలముగలవై యుండవలెను. మతసంస్థలుకూడ ఆర్థికవిషయములను మరువరాదు. సర్వజన సౌఖ్యసాధనముగా గాక యేసంస్థను గాని స్వలాభ స్వీకరణమునకై నడుపరాదు.

పెద్దనగరములయెడ నిరసన

పెద్దనగరములయెడల మహాత్మునికి గల నిరసనభావమును ముఖ్యముగా మూడుభాగములక్రింద గమనింపవచ్చును. (1) పట్టణములలోని జీవితము పల్లెలలోని జీవితముకంటె అధమమైయున్నది. (2) ధనధాన్యవృద్ధికి, వానియుత్పత్తికి కారణములైన గ్రామముల భాగ్యమునంతయును పట్టణములు పీల్చి పిప్పిచేసి, తమ అన్యాయపు పోషణకు ఉపయోగించుచున్నవి. (3) హైందవ నాగరికత ముఖ్యముగా గ్రామసంస్కృతిమైనది. పాశ్చాత్య నాగరికత పట్టణములలోనే యుండినది. మన పూర్వులు నగరములను గజ్జాలకు నిలయములుగను, పాపాభారములనియు ఎంచియుండిరి. అందువల్ల పట్టణములలో ప్రజలు క్షేమముగ నుండని యెంచియుండిరి. మహానగరములు మహద్ఘోరనిలయములై వ్యభిచారాదిదోషభూయిష్ఠములై యున్నవి. తత్పరదేశములలో ధనాంగులు గ్రామములను దోచి జీవింతురు. (ఇండియన్ హోమ్ రూలు పే. 65) పేదగుడిసెలకు నాగరికభాగ్యమునుపట్టి గ్రామజీవనమే సహజము. ఎవరికి వారు స్వశ్రేయముగా నుండుటయే కాని, సమూహముగానుండి మ్యునిసిపల్ సదుపాయములనుభవించుట వారికి సహజముకాదు. పాశ్చాత్యులు సహకారమును పరీక్షించి మ్యునిసిపాలిటీలు మొదలైనవి నిర్మించి గ్రామములను కలిపిపెట్టిరి. నగరపారిశుధ్యమునందు పాశ్చాత్యులనుండి మనము అనేకలాభకరములగు సంగతులను నేర్చుకొనవచ్చును. (యంగుఇండియా 1924-26.) మఱియు, అట్టిపెద్దపట్టణములు, గ్రామముల శీరరక్తమును పీల్చి, తాము దేశమునకు చీడవలె వర్తించుచున్నవి. ఖద్దరు పరిశ్రమ ఒకవిధముగా తిరిగి గ్రామపునరుద్ధరణకు ఏర్పాటు చేయబడినది. తూర్పునుండి పడమరకు ఉత్తరమునుండి దక్షిణమునకుపోవు వివిధములైన యినుపదారులు, గ్రామములయందలి సామాన్యజనుల భాగ్యమును లాగివేయు అనేకనాళములై యున్నవి. తిరిగి పట్టణములనుండి పల్లెలకు ధనమును ప్రవహింపజేయవలెను. (యంగుఇండియా 1927)

స్వదేశీ సూత్రము

మహాత్మునితలంపులో స్వదేశీయనగా దేశీయములైన సంస్థలను జీవింపజేసి దేశములో ఉత్పత్తియగు సామగ్రినే ఉపయోగింపవలెను. తత్సూత్రము, మతముప్రకారముగాను, రాజకీయముగాను, ఆర్థికముగానుకూడ వర్తించును. అందువలన మననాగరికత, మతము, భాష, వస్త్రధారణము మనరాజకీయ, ఆర్థికసంస్థలును దేశీయోత్పన్నములై యుండవలెను. తాత్కాలికముగ కొంచెము అసుఖమును కలిగించినను దేశీయవస్తువు మొదలయినవాని విషయములయందు పట్టుదల కలిగియుండి ఒకవిధమగువిధిగా ఎంచి వానిని విడువకుండ నుండవలెను. ఆర్థికముగా, మనదేశములో తయారైనవస్తువులనే మనము ఉపయోగింపవలెను. మఱిన్ని యేర్పాటులు లేనియెడల దేశము పరిశ్రమనో వానిని ప్రోత్సహించి ఆభాగములలోనైనను విదేశవస్తువులను బహిష్కరింపవలెను. అందువలన విదేశవస్తువులను పూర్తిగా బహిష్కరింపవలెనా? దానికి ప్రత్యుత్తరము పూర్తిగా విడువనక్కరలేదనియే. ఈదేశములో తయారుకాని కొన్నివస్తువులనుమాత్రము వాడవచ్చును. అనేక విదేశీయవస్తువులు మనకు అవసరములేనివే. వాని ఉపయోగము తగ్గించుకొనవలెను. అనేక అనవసరదిగుమతులు మానినయెడల దేశము చాల ధనవంతమై యుండును. మనదిగుమతులలో ప్రధానమైనవానిలో బట్ట ముఖ్యమైనది. వస్త్రవిషయములో చేతితోవడుకుట, నేయుట ప్రారంభించినయెడల పూర్తిస్వదేశీ వెంటనే లభించును. మహాత్ముడు ఖద్దరుపై నెంత యెక్కువగా శ్రద్ధవహించుచున్నాడో పైకారణము స్పష్టీకరించును.

మహాత్ముని ఆర్థికాశయములు:— మహాత్ముని ఉపన్యాసములు వ్రాతలు గమనించినచో యీదిగువ అంశములు ముఖ్యముగా తోచును. (1) ఆహారము వస్త్రము, నిలుచుటకు శరణ్యము సర్వమానవులకు ఉండునట్టుల ఏర్పడవలెను. ఈలోటులు తీరినగాని మానవునిదైవచింతనకు అవకాశముండదు. (2) ఆహారవస్త్ర శరణ్యేతరములగు కోరికలు ఆముష్మికమునకు సహాయముగా నుండవు. అందువలన అనవసరములు. (3) ప్రతిమానవుడును తనకు కావలసిన ఆహారము, వస్త్రము స్వయముగా తయారుచేసికొనవలెను. (4) ప్రతిగృహము, ప్రతిగ్రామము ప్రతిదేశము, ఆర్థికముగా స్వయంసహాయయుతములై యుండవలెను. (5) ఆహారము, వస్త్రము లాభమునిమిత్తము వర్తకమునకు లోనై యుండగూడదు. (6) విరివిగా జరుగు వాణిజ్యము వ్యక్తిలాభమునకుగాక సర్వజనోపయోగమునకై యుండవలెను. (7) యంత్రములు కొంతవరకు ఉపయోగింపవచ్చును. కాని వానిని పూర్తిగా త్యజించుటయే ఆశయముగా గమనింపవలెను. (8) సారాయము, నల్లమందు వ్యాపారాలలో వర్తకము నాటంకపరుపవలెను. (9) దేశదేశములనుండి వలసపోవుట శ్రేయోదాయకముకాదు. (10) ప్రజలలో ధనవ్యత్యాసముండుట తొలగింపలేము కాని అన్నితరగతులవారికి పరస్పరస్నేహభావముండవలెను. (11) అనవసర-అపాత్రదానమును వెలివేయవలెను. "పనిచేయక, తిండిలేదు" అనుసూత్రమును అనుసరింపవలెను. భిక్షాటనవృత్తిని పోగొట్టవలెను. (యంగు ఇండియా 1924-26). (12) ప్రతిమానవుడు నేదో యొక శారీరక శ్రమపడవలెను. అందువలన పాటుపడుటయొక్క ఘనత తెలియును. సామాన్య-పాటకపుజాతియెడ అనాదరణ తగ్గి గౌరవము కలుగును.

ఫి ర దౌ సి

జి. జాషువ కవిగారు

ఓ సుల్తాను మహమ్మదూ! కృతకవిద్యుత్కాంతుల న్నమ్మి యా
శాసౌధంబును గట్టుకొంటి నది నిస్సారంపుటాకాశమై
నా సర్వస్వము దొంగిలించి నరకానన్ గూలిపోయెన్ వృథా
యాసప్రాప్తిగ నిల్చినాఁడ నొకదుఃఖాక్రాంతలోకంబునన్.

పూనికరాసికెక్కె మనుజభుక్తి యొనంగెడు రాతిగుండె, సు
ల్తానుల కస్మదీయకవితాసుధఁజిందిన పాతకంబు, నా
పై నటనం బొనర్చినది వాస్తవ మిట్టి స్వయంకృతైకపా
పానలదగ్ధమై చనిన యర్థము నాకు లభింపఁబోవునే.

హాయిగ నీయశస్సు వెలయంగల చక్కని మేడఁగట్టి దీ
ర్ఘాయువుఁ బోసినాఁడ భవదన్వయవల్లికి, వట్టిచేతులన్
బోయెద నంధకారమున మున్గి, సుఖంబుల ప్రొద్దుగ్రుంకె, రా
జా! ఇఁకఁ దాంపవించెద, భయంకరదుఃఖతమాలవాటికన్.

ఒక్కొకపద్దియంబునకు నొక్కొక నెత్తురు బొట్టు మేనిలోఁ
దక్కువఁగా రచించితి వృథాశ్రమయయ్యెఁ గులీనుఁడైన రా
జెక్కరణిన్ మృష ల్వలుకునే? కవితా ఋణమీయకుండునే
నిక్కమెఱుంగనైతి గజనీ సులతాను మహమ్మదగ్రణీ!

ఇంక విషాదగీతికలకే మిగిలెన్ రసహీనమై, మషీ
పంకము నాకలమ్మున, నభాగ్యుఁడనైతి, వయఃపటుత్వముల్
గ్రుంకె, శరీరమం దలముకొన్నది వార్ధకభూతి మీఁదిరా
శాంకితబాష్పము ల్ఫలములైనవి ముప్పదియేండ్ల పూజకున్.

అల్లా తోడని పల్కి నాపసిఁడికావ్యద్రవ్యమున్ వెండితోఁ
జెల్లింపన్ దొరకొన్న టక్కరివి, నీచేఁ బూజితుండైనచో
నల్లాకున్ సుఖమే? మహమ్మదునృపాలా! సత్యవాక్యం బెవం
డుల్లంఘింపఁడొ వాఁడె పో నరుఁడు ధన్యుం డిద్ధరామండలిన్.

చిరముగ బానిసేయు నభిషేక మొనర్చితి, మల్లెపూవు ట
త్తరు లొలికించి, మాయజలతారున రాదుఁగదా? పసిండి తో
కఱకుతురుష్కభూపతి! యఖండమహీవలయంబునందు నా
శిరమునఁ బోసికొంటిని నశింపని దుఃఖపు టగ్నిఖండముల్.

అలసట దీర్చుకొందును మహమ్మదు రాజులతో సమాధిశ
య్యలపయి, ముప్పదేఁడుల ప్రయాసకు డెందము కందిపోయె, ని
ర్మలమగు చిత్తశాంతి కిఁక మార్గము లేదెనలేని పండు వె
న్నెల గురియించు నాకవిత నీకు లభించె నబద్ధవాదికిన్.

యాచ్ఞా దైన్యము

అమ్మిశెట్టి లక్ష్మణస్వామి నాయుడుగారు

౧

నాన యొకింత లేమిని సనాతనధర్మముమాని పొట్టకూ
డూన ననేకమాయలకు నోడి మనంబునఁ బుట్టెఁడాసతోఁ
గాని కులంబుఁ జేరి కడగండ్లకులోనయి "దేహి" యంచు యా
చ్ఞానతమస్తకం బగు జనంబు జనింపగనేల దైవమా!

౨

పాండిత్యంబు యశంబు చూడరు ప్రభావంబన్న నేమున్నదే
మండీ యందురు డబ్బుకోస మిది యెత్తౌనను రంతేను నా
క్కండుం దీర్పఁడు క్షుత్పిపాస లకటా! కాసంత దైన్యంబుతో
నుండంజూచి మొగాన మూతురిఁక నయ్యో యాచ్ఞ యేపాటిదో!

౩

పరువా లేదు, ధనంబు లేదు సుఖమా మాట్లాడఁగారాదు నెం
దటిలోనం జెయి క్రిందుమాత్రమె యిసీ దైన్యంబు యాచ్ఞార్థమై
ధరఁ బుట్టం జనుగాని యెవ్వఁ డిది స్వాతంత్ర్యంబుఁ బోనాడి వెం
బరవిత్తై గరతుల్య దైన్యమును నాహ్వానించుఁ జాతుండఁగన్.

౪

పడుచును లేమచున్ మెరకపల్లములే యనుకోక యేఁగి కా
ల్నడకను వానిపంచఁ బదినాళ్లు పదింబది నెట్టి చాకి రొ
క్కఁడె గతిలేక చేసి తుది గవ్వయుఁ గానఁగలేక తాను సూ
ర్పడి నడువంగలేని నరువాలక మెంతటి జాలిఁగొల్పెడిన్.

౫

కుడువఁగఁ గూడు లేదు పడుకోఁ బరుపా యసలే హుళక్కి, న
క్కడఁ దలఁదాచుకోఁ దలముఁ జేరెడు గల్గదు; కట్టుబట్ట చే
వడను శరీరమెల్లఁ జెడి పాడగుఁ జిచ్చుగతిఁ న్మనంబులోఁ
జిడిముడిపాటు హెచ్చు ఛిఛిఛీ పరదేశము నేఁగ యాచ్ఞకై.

౬

ఫలముంగోరుట సిగ్గు బో గ్గగును సన్మానంబు మన్నానున
త్కళలన్ శక్తియుఁ జట్టుబండ లగు క్రోధావేశమా హెచ్చుఁ జం

చలతంజేసి మతిభ్రమంబు గలుగున్ సర్వంబు నీరీతి క
ష్టాలనొండొంటికి మూలమై చెడును యాచ్ఞాదైన్య నైచ్యంబునన్.

౭

రారమ్మంచొకమారు "పో, తిరిగి నా రావయ్య రే పిప్పుడే
రా, రాలే" దని తూలనాడి పలుకన్ రాపిల్లఁగా ల్తీపులం
బో రామిల్లకు రైలుబండ్లఁ దిరుగన్ ముప్పూటకున్ ఖర్చులిం
తే రానున్న ఫలంబు యాచ్ఞకయి పోతే లోభిగేహాళికిన్.

౮

కాళ్లుపడిపోయె మోకాళ్లు కదలిపోయె, వంటపూఁటింట సొమ్మంత వదలిపోయె
రైలుఛార్జీల నటునిటు రాపిడాయె, చావు బాగాయె యాచ్ఞకై దేవురింప.

౯

సర్వలోకాలు కుక్షిలోఁ జాఁకు నతఁడు, బుడుతఁడై నేలమూఁడడ్గు లడిగికొనుట
దేవదేవుఁడె జంగమై తిరిపెమెత్తి, కొనుట యాచ్ఞానికాటి కైకోలుగాదె.

౧౦

కాలుసేతులు చక్కఁగాఁ గదలుచున్న, బుద్ధి చుఱుకుగఁ బనిసేయ ముందువెన్క-
లను సొటింగిన నిజముగాఁ దనువునందు, నసువు లేయున్న యాచ్ఞకై యరుగనగునె.

వీరధర్మము

ఉభయభాషాప్రవీణ, తుమ్మల సీతారామమూర్తి చౌదరిగారు

(పల్నాటి వీరశిఖామణి యగు బాలచంద్రుఁడు రణమునకుఁబోవు తలంపు వెలువరించినతఱిఁ దల్లియగు నైతాంబ యిట్లనుచున్నది.)

అక్కట కుమార! నీకెవ - రిక్కరణిన్ బోధఁజేసి రీ వెక్కడఁబో
రెక్కడఁ బౌరుషమెక్కడఁ - జెక్కిలి నిటు మీటఁ బాలు సిందెడి నీకున్.

బంతులాటగాదు బలిచెడుగుడుగాదు - బొంగరాల విసరు భంగిగాదు
గోలిగుండ్లనాడి కొనుపక్కిగాదు సం - గరము తగరుపోరు గాదు తనయ!

హుంకారము లతులధను - ష్టంకారము లార్భటులును జంకెనలును బల్
అంకెలుఁ బొంపిరివోయెడు - సంకులసమరోర్వి నిల్వఁజాలుదె తండ్రీ?

మదగజఘీంకృతుల్ తురగమండలిహేషలు భేరిభాంకృతుల్
రథగణనేమిధంధణ లరాళకరాళకృపాణజంఝుళల్
గుదిగొను సింహనాదము లకుంఠితభంగిఁ జెలంగ సాధ్వసా
స్పదమగు యుద్ధరంగమున బాలుఁడ వీ వెటు నిల్తు చెప్పుమా ?

కత్తుల తళతళలకు నీ - చిత్తము కంపింపఁ గనులఁ జీఁకటిక్రమ్మన్
దత్తఱపడు వడిఁ బగ తూఁక మొత్తమ్మై ముట్టనెట్టు మొత్తెదువారిన్.

యుద్ధము లొనర్చి దేశంబు నుద్ధరించి - జాతికిం గులమునకు విఖ్యాతిఁ దెచ్చి
మమ్ము నలరింప భావికాలమ్ము లేదె ? - తరుణమిదిగాదు మాను మీతలఁపుఁ గుఱ్ఱ!

సంతతిలేక కడుంగడుఁ - జింతిలి చింతిల్లి చిట్టచివరకుఁ దెన్నుం
డింత దయ చూప నిన్గని-సంతసపడితిన్ ఫలించె జన్మం బనుచున్.

నానిధానంబవీవు నాప్రాణమీవు - నన్ను నెడఁబాసిపోయెదే నాయనొడసి
తగవుగాదీ ప్రయాణంబు తగదు తగదు - విడువు సంగ్రామవాంఛనో వెడఁగుఁగుఱ్ఱ!

నీతండ్రి రణోర్వికిఁ జన - నా తోడీ వుండవనుచు నమ్మితి నెదలో
నోతండ్రీ! నాకడుపునం - దీతఱిఁ జిచ్చిడకుమేటికీ సాహసముల్.

ఆలింపుము నాపల్కులఁ - జాలింపు మపాయజనకసంగరయాత్రన్
దూలింపుము రోషమ్మును - బాలింపుము నీదుతండ్రి పంపు కుమారా!

వ. అనుటయు నబ్బాలచంద్రుఁ డిట్లనియె.

వెఱఁగయ్యె నీదుపల్కుల - తెఱఁగుం బరికింపఁ దెల్గుఁ దేటవకు నెటపో
టరియగు బ్రహ్మనపత్నికిఁ - బిఱికితనం బిట్లు వెల్లి విరియందగునే.

బాలుఁడవంచు సంగరము భంగు లెఱుంగనివాఁడ వంచు గు
ఱ్ఱా లిగిలించినంతనె కరంబు భయంపడెదంచు నాకహో
పోని చీతులం గఱపఁబోకుము వైరివిదారణక్రియో
ద్వేలయశస్కుఁడౌ వెలమవీరశిఖామణి వీఁడె ఱుంగుమా!

బాలుఁడు గాఁడితండు యువపట్టము నేలెడు దిట్ట యౌవన
శ్రీలలితుండె సత్క్రియలఁ జేయవలంతి యతండె దుస్థితిన్
డీలుపడంగఁ దోలి నిజదేశసముద్ధరణా బొనర్పఁగన్
జాలిన మేటివాఁడె పటుసాహసవోహలఁ దూహసేయఁగన్.

కొండలఁ బిండియొనర్చెద, దండధరుండైన విరోధిదళములనెల్లన్
జెండాడెద వేల్మిశిబ్ర, హమ్మంపంబులఁ బట్టి బంతు లాడెద జననీ!

కారెనుపోఁడి రంగమునఁ గయ్యముకోసము కాలుదువ్వుచు
న్నారు తెలుంగుజోదు లదనన్ గదనంబునఁ దూఁకి మూఁకలో

వీరవిహారము సలిపి విశ్రుతకీర్తిఁ గడింపకున్న నా
పేరును పెంపుసొంపుచెడఁ బెద్దలుఁ బిన్నలు బ్రువ్వఁడిట్టె.

జనకుం డాహవభారము న్నిజభుజస్కంధంబునం దాల్చి తీ
అనికష్టంబులఁ జిక్కి క్రుక్కి తటి ధైర్యస్థైర్యవిభ్రాజి యా
తనయుం డెవ్వఁడు రాణివాసములఁ జింతంబాసి వాసించునో
జననీ! వేగ ననుజ్ఞయిమ్ము సమరోత్సాహంబు తీండ్రించెడిన్.

ఆహవమున కిప్పుడ చని - దోహలమునఁ గసిమసంగి దుష్టవిరోధి
వ్యూహంబులఁ ద్రుంచెద నా - బాహాబలమెల్లఁ దేట పడుచందమునన్.

తెలుఁగుం దేశచరిత్రకుఁ - జెలువిచ్చి సువర్ణవర్ణచిత్రితములునై
పలునాఁటి వీరగాథలు - విలసిల్ల నొనర్తు నారవిషధాకరమున్.

గత్యంతరంబు సెప్పకు - మత్యంతోత్సాహమలర నాజి "యశోవా
మృత్యుర్వా" యని దూఁకెద - నిత్యంబగు ననము దెసల నింపెదఁ దల్లీ.

వెలమలు కమ్మవీరు లతివిక్రమధుర్యులు రెడ్డిజోదులుం
దెలఁగలు దేశదాస్యమును ద్రెంప విరోధిశిరోధిఖండనో
జ్జ్వలకరవాలహస్తులయి సంగరలక్ష్మి నలంకరింప నన్
నిలుపఁదలంచెదిందు జననీ! నిను నేమనువాఁడఁ జెప్పుమా.

స్వార్థనిరతుండు తుచ్ఛభోగాభిరతుఁడు - పాఱుఁబోతు దేశద్రోహి పైసిమాలి
మూలడాఁగిన వాఁడుఁగా కాలమునకు - దూఁగ కెవఁడుండు నిత్తతి పీఁకతోడ.

నీ వెఱుఁగని ధర్మంబులు - లేవైనను బుత్రమోహాలీనాత్మకవై
యీవిధిఁ బల్కెదు దానిం, బోవిడువం దగిన యదను పొమ్మది తల్లీ!

పుత్రుఁడని మిత్రుఁడనియుఁ గళత్రమనియు - భర్తయని సోదరుండని బాంధవుఁ డని
బాలుఁడని వృద్ధని తలంచు వేళగాదు - తల్లిరో సాగుచుండె స్వాతంత్ర్యరణము.

కరికర్ణాంతవిలోలము - శరీరము తటిత్సమంబు సకలార్థంబుల్
సరసీరుహదళగతశీ - కరములు భోగములు వీనఁ గాంతులు దగునే.

కాయం బనపాయముగా - దోయమ్మరో! కీర్తిమాత్ర ముండును గవిరాట్
గేయంబై యాచంద్ర - చ్ఛాయానాయకము దశదిశావ్యాప్తంబై.

వీటనున్నను గాటంపుఁ గాటనున్న - మిత్తి నెదిరింప నెవనికి సత్తిగలదు
ఉప్పతిల్లుచు జెల్లుచు నుండుఁగాని - యొల్లప్రొద్దులు నొక్కమే నెట్లు నిలుచు.

బ్రదికిన నాల్గుదినంబులు - పదిరాయని జగము మెచ్చ పటుపౌరుషవం
పదపొంపిరి పోవఁగనుం - డఁదగున్నరుఁ డంచు బుధు లన న్వినవాక్కుల్.

"అరయు వివృతస్వర్గ - ద్వారము రాజులకు నాహవం" బంచు మహా
నాగఁడు శాంతనవుఁడు తా - భారతసంగ్రామమందు భాషింపఁడొకో.



౧. శ్రీమతి గుమ్మిడిదల దుర్గాబాయమ్మగారు. (*) ౨. శ్రీమతి అంగచ్చి అమ్మాళుగారు. (*) 3. శ్రీమతి కామాక్షి అమ్మాళుగారు, (*)
౪. శ్రీమతి కే. యస్. మీనాక్షి అమ్మాళుగారు. (*) ౫. శ్రీమతి సరస్వతి అమ్మాళుగారు. (*)





చెన్నపురి ఉప్పు-సత్యాగ్రహదళము

౧. నాయకుడు: శ్రీ వి. యల్. శాస్త్రిగారు. ౨. స్త్రీల ఊరేగింపు. నాయకురాలు: శ్రీమతి గుమ్మిడిపల దుర్గాబాయమ్మగారు.

అమ్మరో! వీరసింహముల కాహవరంగ మొకండె వానయో
గ్యమ్మగు కాననం బచటఁ గాయముఁ బాసినఁ బాయకున్నసౌ
ఖ్యమ్మున కించుకంతయును గల్గదు లోటటకేగలేని ద
ద్దమ్మలు భుక్తిముక్తులకుఁ దప్పదురం చనరొక్కొ పండితుల్ !

తను వస్థిరంబు గావున - మనుజుం డనయంబు నప్రమత్తతతోడం
బొనరింపం దగు మృత్యువ - దనసదనావాసి వోలెఁ దనధర్మంబుల్.

ఉత్తమమగునరజన్మం - బెత్తిన ఫలమేమి? సుగతికేగెడుమార్గం
బెత్తోయంబునఁ గానక - మత్తిల్లి చరించునతఁడు మాతరొ చెపుమా!

వ. సుగతికిం బాత్రంబులగు వృత్తంబులు రెండుమాత్రంబకలవు. వాని నెఱింగింతువినుము.

గురుశుశ్రూష లొనర్చి ధర్మవిదుఁడై కోపాదులం గెల్చి సం
సరణాబ్ధిం దరియించి నిశ్చలమతిన్ సత్సంగతిం గాంచి త
త్పరతత్త్వంబు నెఱుంగు మానవుఁడు శుంభత్తేజముం దాల్చి తా
నిరతానందనివాసరాజ్యపదవిన్ నిర్భీకుఁడై నిల్చెడిన్.

ఎవఁడు పరరాజవశ్యమై నవసి దాస్య - శృంఖలాబద్ధమై నిజశ్రీవిలాస
దూరమై గతగౌరవోదారమై దు - రంతపరిభవజనితదుఃఖాగ్నిహేతి
పటలసంతప్తహృదయమై పరితపించు - దేశమాతను గాంచి దుఃస్థితుల నెంచి
నెవ్వగలఁ గుంది వేఁడి కన్నీరురాల్చి - మాతృదాస్యవిమోచనమహితదీక్షఁ
బూంగి స్వాతంత్ర్యసంగ్రామభూమి దూఁకి - వీఁక రేకెత్త మార్తురమూఁక నెదిరి
చించి చెండాడి దోశ్శక్తి చెడినవెనుక - వైరివీరాసినిర్భిన్నవక్షుఁడగుచు
నలసి ధైర్యంబు విడక "ధన్యోఽస్మి" యనుచు - నమలమగు దేశమాతృపాదాబ్జపీఠి
కసువులను ధారవోయు న య్యనఘమూర్తి - గగనవీథికిఁ జని నిరాఘాటధాటిఁ
జండకరమండలముఁ జించి చెండివైచి - గుంపుగూడి నిలింపు లగ్గింపఁ బెంపు
సొంపుదీపింప మోక్షంబుఁ జూఱఁగొనెడి.

వ. ఇందుఁ దొలుకర్జంబు మకుబోంట్ల కయితిగాని చెద్దియంబు కావుటంజేసి కడపటి మార్గంబ మాకుశరణ్యంబు. శస్త్రికజీవనులకు నాలంబ మేలిపసదనంబు. శౌర్యంబు నెడసి యెన్ని ధర్మువు లొనర్చిన మమ్ము విజ్ఞులు మెచ్చంబోరు. పోరికి నీడంబోవు తఱి వెన్నుండు కవ్వడికిం గఱపిన సుద్దులపాలకువ నెఱుంగవే? వెండియు,

మాతృదేశం బన్యమనుజేశ్వరుని చేతఁ - జిక్కి స్వాతంత్ర్యంబు దక్కి తనదు
జాతీయతను బాసి చేతోగతంబైన - తలఁపు వెలువరింపఁ దగినవాక్కు
నెడసి లోలోపలనే క్రుళ్లికుములుచు - నీచదాస్యమున మునింగి పిఱికి
తనము వరించి నితాంతకష్టపరంప - రల నీఁగి దారిద్ర్య మలమదిక్కు
లేక శోకించువేళఁ దల్లిమొర నాల - కించి మైపులకింపఁ జలించి కొంచె
మేని నామెకుఁ దోడ్పడలేనిబిడ్డ - బ్రతుకదేటికి? ధాత్రికి బరువుచేటు.

౨. సారస్వతము

వ్యాసము

రాయసము వేంకటశివుఁడుగారు, యం. ఏ.

వ్యుత్పత్తి, నిర్వచనము

సంస్కృతమున, విపూర్వకమగు ‘అస్’ అను ధాతువునకు ఏర్పఱచుట అనియును, నిపూర్వకమగు ‘అస్’ అనుదానికి ఉంచుట అనియును అర్థము. “వ్యాస మనఁగా నేదేని యొకవిషయమును విరివిగా వ్రాయుట” అనియును, “ఉపవ్యాస మనఁగా నేదేని యొకవిషయము నెత్తి విస్తరించి చెప్పుట” అనియును, శబ్దరత్నాకరము వాకొనుచున్నది. గద్యరూపవిషయప్రస్తావనను ఉపవ్యాస మనుటకంటె వ్యాస మనుటయె సమంజసము. వాగ్రూపాంశకథనమున కుత్తరహిందూదేశమున వ్యాఖ్యాన మనియును, మన యాంధ్రదేశమున నుపవ్యాస మనియును వ్యవహారము కలదు.

ఆంగ్లమున వ్యాసమును ‘ఎస్సే’ యని వ్యవహరింతురు. ‘తూచుటయును’, ‘యత్నించుట’ యును దీని వ్యుత్పత్త్యర్థములు. “అనిబద్ధచిత్తవిహారణమే వ్యాస” మని జాన్సనుపండితుఁడు వచించియున్నాఁడు. “పరిపూర్ణముగఁ గాని, ఏకదేశంబుగఁ గాని పరిపాటిగ నింపులుక్కు శైలిచే నొప్పు నాతిదీర్ఘమగు విషయవిస్తరము వ్యాస” మని ఆక్సుఫర్డు ఇంగ్లీషుకోశకారుని యభిమతమై యున్నది. “రచయిత కిష్టానుసారముగ సులభరీతి వచనరచనను సంక్షేపరూపవిషయవిస్తరణమే వ్యాస” మని బ్రిటానికా సర్వవిషయప్రదీపికయం దున్నది.

అసమగ్రమై, నియమరహితమైనది వ్యాస మని తొల్లింటియాంగ్లేయవ్యాసకర్త లూహించిరి. కాని యిప్పటివారి యభిప్రాయమది కాదు. ఏరచయిత యైనను, చదువరులకు సుబోధకములగు తేటమాటలతో వ్యాసమూలమున తనభావమును వ్యక్తీకరింపవచ్చును. భావ మెంత గూఢమయ్యును, తేటదనము గలిగి, మృదుపదలలితమై యొప్పారుటయె వ్యాసలక్షణము. లఘుగమన మొకటియు, వస్తుతః గంభీరమయ్యు వాలకమున నట్లగపడకుండుటయు—ఇవియే వ్యాసమునకుఁ గల సొంపు. గమనసౌలభ్యమును, భావకవిత్వధోరణియును దానికి జీవకళలై విలసిల్లును. సర్వసాహిత్యార్థసాధనము వ్యాస మని యాధునికుల యభిప్రాయము.

ఇంగ్లీషు వ్యాసచరిత్రము

ఆంధ్రవ్యాసరచనకు ఆంగ్లవ్యాసరచన మూలం బగుటం జేసి, అద్దాని కథాసంగ్రహ మిచ్చుట అత్యంతావశ్యకము. క్రీ. శ. 1571 వ సంవత్సరమున ఫ్రాంసు దేశీయుఁడగు మాంటేను మొట్టమొదట వ్యాసములు రచించెను. మాంటేను వ్యాససృష్టికర్త యనఁబడును. లోకానుభవమును వెదచల్లుచు, మధ్యమధ్య నుపాఖ్యానములచే రసపుష్టినిఁ గావించుచు, తనయిచ్చవచ్చినభంగిని ఆఖ్యాయకుఁడు వ్యాసము వ్రాయవచ్చునను నాచారమున కాతఁడు మార్గదర్శి యయ్యెను. పదునేడు సంవత్సరములకుఁ బిదప ఇంగ్లీషుకృతికర్త యగు బేకను తన ప్రథమ వ్యాసములను ప్రచురించెను. మాంటేనునుండి యాతఁడు వ్యాసరూపమును మాత్రమె గైకొని అవిస్పష్టముగ స్వకపోలకల్పనావిశేషములఁ జిత్రించెను. ఏకాంతవాసియును ఫ్రెంచిగ్రంథకర్తయును, వాకిళరాజకార్యధురీణుఁడగు నాంగ్లేయన్యాయవాదికిని వ్యాసరచనయందు సామ్యము కుదురుట దుర్ఘటము. వ్యాస మనిన సంబంధరహితమగు నూహాపరంపర యని బేకనుని మతము. వ్యాసములు చెల్లాచెదరగు నాలోచన లని బేకను నుడివెను. ఉద్గ్రంథరచనలవలన విసివి వేసారిన బేకనునకు వ్యాసరచన విశ్రాంతిహేతువగుటచేత నయ్యది క్షుద్రకావ్య మని యతఁ డూహించినను, జనసామాన్యమున కది హృదయరంజక మగుటఁ బట్టి అతనికి దానిపూర్వ్వ ముదావహమె యయ్యెను. బేకను వ్రాసిన పూర్వోత్తరవ్యాసములకు శైలిని భేదము గలదు. పూర్వవ్యాసములలోని వాక్యములు మాత్రకొక్కటిని సంక్షేపరూపములై, “కరకర” మనుచుండును. ప్రతివాక్యము భావగర్భితమై యొప్పుచుండును. బేకనునకు విషయమె ప్రధానము. మాంటేనున కది యప్రధానము. ఆంగ్లేయవ్యాసరచనకు బేకను ప్రథముఁడైనను, “కవులీ” వ్యాసబ్రహ్మ యని పరిగణింపఁబడుచున్నాఁడు. స్టీలు అడ్డిసనులు, టాట్లరు, స్పెక్టేటరు మొదలగు తమపత్రికలలోఁ జక్కని వ్యాసములు రచించి ప్రచురించిరి. అడ్డిసనుని రచనలు మృదుహాస్యభూయిష్ఠములై పొలుపారుచుండును. గోల్డుస్మిత్తు, ‘భ్రమరము’, ‘లోకనివాసి’ యను నతిమనోహరములును హాస్యరససమ్మిళితములును నగు వ్యాసములు వ్రాసెను. పదునెనిమిదవశతాబ్దమున నింగ్లండులో వ్యాసరచన క్షీణించెను. 19 వ శతాబ్దమున ల్యాంబు జీర్ణవ్యాసోద్ధరణమును గావించెను.

'ఈలియావ్యాసములు' ఏతత్కృతములే. ఇవి వ్యక్తిగతభావముల కును, మృదుపదసంపదకును, సొంపగు వర్ణనలకును ఆలవాలములై యున్నవి. డిక్వెన్సీ, మెకాలే మున్నగు ప్రముఖులు వ్యాసములు రచించిరి. మెకాలేవ్యాసము లన్నియు నన్ని ప్రత్యేకకావ్యములుగ నెన్నఁదగియున్నవి. ఈశతాబ్దమున బిర్రెలు, గాసు మొదలగువారలు పేరెన్నికఁగన్న వ్యాసకర్తలు.

వ్యాసలక్షణములు

వ్యాసము నాతిదీర్ఘముగ నుండు వచనరచన. కావ్యమునకు వలెఁగాక వ్యాసమునకు విషయనిర్వహణమునందలి జాగరూకతయు, వర్ణనాచిత్యమును ఉపక్రమోపసంహారసామ్యమును ప్రధానాంగములు. వ్యాసకర్త "సూక్ష్మమున మోక్షముఁ" జూపవలెను. విషయ సంగ్రహ రచనారహస్యము నాతఁ డెఱిఁగి యుండవలయును. సంగ్రహముగా నున్నదని రచన నిస్సారమై యుండఁజనదు. సంక్షేప కథనంబును విషయవిస్తృతియు నను లక్షణద్వయోపేతమై వ్యాసమొప్పారుచుండవలెను. కను విస్తృతమైనచో అది వ్యాసం బన నొప్పదు; దానిని వ్యాఖ్యాన మనియు కావ్య మనియు పేర్కొనఁ దగును. పరిగ్రాహ్యభావవిస్ఫూర్తియు, నిశ్శేషాంశచర్చయు వ్యాసమున నుండఁజనదు.

ఉద్గ్రంథములందువలె వ్యాసమందు శాస్త్రచర్చలు, ఖండనమండనములు, విరుద్ధాంశసామరస్యములు సమకూర్పరాదు. పదముల పరుషత్వము లేక, కులుకుదనము గలిగి, కొంతవఱకు క్రమభంగము నొంది వ్యాసము ఉండఁజెల్లును. చర్చయుండినను అది యున్నదా లేదా యను సందేహాస్పదమై యుండనొప్పును. తర్కసహితమైనను తర్కరహితముగఁ గాన్పించు వ్యాసరచన నిర్దుష్టదమత్కృతికిఁ దార్కాణమై యుండును.

వ్యాసమందలి చర్చ శాస్త్రచర్చలవలె గంభీరముగ నుండరాదు. భావకవిత్వమునందువలె గనయితవ్యక్తిత్వము తేటతెల్లముగ నుండవలెను. కావ్యములు వ్యాఖ్యానములు బాహ్యసత్యస్థాపకములు. వ్యాసమున కాంతరంగికసత్యనిరూపణమే ప్రధానము.

వ్యాసరచనను గుఱించి తమ వ్యాసరాజమున అలెగ్జాండరు స్మిత్తుగా రిట్లు చెప్పుచున్నారు. "రూపమున వ్యాసము భావకవిత్వమును బోలియున్నది. ఈ రెంటి రచనకును, లఘువైనట్టిది గాని గురువైనట్టిది గాని యేదోయొక మనోవృత్తియే కారణ మగుచుండును. పట్టుపురుగుచుట్టును పట్టువలె ముఖ్యభావము నేదేని వ్యాస మావరించి యుండును. ఏ దేశసాహిత్యచరిత్రమాచినను, తొలుతనే వ్యాసకర్తలున్నట్లు కాన్పింపదు. కృతికర్తలు చరిత్రకారులు వ్యాసకర్తకు పూర్వులై యుండిరి. ఉద్రేకాదులకు లోనుగాక వ్యాసకర్త శాంతచిత్తుఁడై విశ్రాంతి నొందియుండును. అతఁడు నూతనకల్పనలకుఁ దొడంగక ఇదివఱ కున్న విషయజాలమునకు వ్యాఖ్య లొనరించుచుండును. గ్రంథకర్తలు, గ్రంథరసగ్రాహులు దేశమందు ప్రబలినపిమ్మటనే, వ్యాసకర్త తనరచనలు ప్రకటించును. అతని రచనలు "ఇతిహాస" భూయిష్ఠములు. వీని నెల్ల పాఠకులు గ్రహించి తదనుసరణమును గావింపవలెను."

ఆంధ్రవ్యాస రచనా ప్రారంభము

ఆంగ్లేయ పరిపాలనయు, తద్విద్యాసంస్కారజనితనాగరికతయు ఆంధ్రవ్యాసరచనకు మూలకారణములు. ప్రప్రథమమున చెన్నపురి, బందరు, రాజమహేంద్రవరము మున్నగు పట్టణములలో ఆంధ్రవార్తాపత్రికలు స్థాపితములై కాలక్రమమున ప్రబలినవి. అందలి సంపాదకీయోపన్యాసములు వ్యాసరూపముననే యుండుచు వచ్చినవి. ఆకాలమునఁ బ్రచురింపఁబడిన శ్రీయుత చిన్నయసూరి నీతిచంద్రికయీ వ్యాసశైలికి మార్గదర్శక మయ్యెను. బందరునందలి 'పురుషార్థప్రదాయిని' చెన్నపురియందలి 'ఆంధ్రభాషాసంజీవని'ల నీ సందర్భమునఁ బేర్కొనవచ్చును. ఈ రెండు పత్రికలకును మఱికొన్నింటికిని రాజమహేంద్రవరవాస్తవ్యుఁ డొకయువకుఁ డాకాలమున తెలుగు చిన్నవ్యాసములు వ్రాయుచుండెను. పిమ్మట తానే పత్రికాధిపతియై, 'వివేకవర్ధని' యను పత్రికారాజమును బ్రకటించెను. ఆయువకుఁడే వీరేశలింగకవివరుఁడు.

అప్పటికి ముఖ్యముగ నా కవిపుంగవుఁడు పద్యకావ్యములే రచించుచుండెను. పత్రికాముఖమున పద్యరూపముననే పలుమారు తన యభిప్రాయప్రకటనముఁ గావించుచుండెను. క్రమముగ సాహిత్యాంశములనుండి యాయన సాంఘికాంశములకు దిగవలసి వచ్చెను. ఆనాఁడు వారిగద్యశైలి చిన్నయసూరిశైలి ననుసరించి యుండెడిది. తెలుగున వ్రాయుచుండుటవలన వారిశైలికి మార్దవ సౌలభ్యము లేర్పడినవి. వివేకవర్ధనీప్రథమభాగములకంటె తరువాత వానియందు ఆయనరచనలు భావమున నేగాక భాషయందును నునుపు దేఱెను.

1878-79 వ సంవత్సరములనాఁటికి కాలము చాలవఱకు మాఱిపోయెను. వార్తాపత్రికలు పలుచోట్ల స్థాపితము లయ్యెను. మత, సాంఘిక, రాజకీయవిషయములు జనులహృదయముల నాకర్షింపసాగెను. వీరేశలింగముపంతులు నెలకొల్పిన వితంతువివాహాదిసంస్కరణములును, ఏతద్విషయమై యాయన రచించిన వ్యాసాంశములును, ప్రజలు బాహాటముగఁ జర్చింపసాగిరి. ఇట్లు పత్రికాప్రకటనము, సంఘసంస్కరణమును ఆంధ్రవ్యాసరచనమునకు ప్రబలమగు నుద్బోధకము లయ్యెను.

ఆంధ్రవ్యాసచరిత్రము

వీరేశలింగకవి ఆంధ్రవ్యాసకర్తలలో ప్రథముఁడని చెప్పవచ్చును. ప్రథమమున పద్యరచనయే యాయనకుఁ బ్రియమైనదైనను, సంఘసంస్కరణాభిలాష ఆయన హృదయమున నావిర్భ

లించినప్పటినుండియు ఆయన భావప్రకటనతీవ్రతకు పద్యరచన చాలకుండెను. ఆయన రచనలయందు హాస్యరసము మెండు. వీరేశలింగకవి హాస్యరసముచే ప్రహసనములమూలమున తన సంఘసంస్కరణోత్సాహమును పామరజనుల మనముల నాటింపఁగలిగినను, విద్యార్థులకుమాత్ర మనుపానాంతరము చేతనే యౌషధప్రయోగముఁ జేయవలసివచ్చెను. ఇందులకై నాతికఠినమగు హృద్యగద్యశైలి నాతఁడలవఱచుకొనవలసివచ్చెను. ఏ పేరు పెట్టివ్రాసినను, అతనిరచనలన్నియు తేనియతేటలుగనుండెను! ఆయన వక్త కాఁడు. ఇది యతని కొక దోషమగుటకు మాఱుగా గుణమే యయ్యెను. ఆయన సభల నొసంగిన యుపన్యాసము లన్నియు ముం దింటికడ వ్రాసిన వ్యాసములె. నేఁ డాయన చేసిన బహిరంగోపన్యాసము రేపు వివేకవర్ధనిపత్రికను ముద్రిత మగుచుండును. పంతుల భాషణములు గ్రహించి సంతసించినవారు సభనలంకరించిన పరిమితసంఖ్యాకులగు శ్రోతలు కాక, అసంఖ్యాకులగు పత్రికాపాఠకులును, గ్రంథపఠితలును. వీరేశలింగకవి యొక్క పత్రికలకే వ్రాయుచువచ్చిన చిన్న వ్యాసములకంటె, ఉపన్యాసములుగ నుద్దేశించిన దీర్ఘరచనలే వ్యాసనామమున కెక్కువ యర్హత గాంచియున్నవి. వీరి సంపూర్ణపుస్తకావళిని, 7-8-9 వ సంపుటములలో, ముఖ్యవ్యాసములు గలవు. వివేకవర్ధనిలోనుండి సంగ్రహించిన 8 వ సంపుటములోని 'సత్యము' 'స్త్రీవిద్య' 'వయ్యములు' మొదలగు శీర్షికలు గల చిన్న వ్యాసములకంటె అందే ప్రకటించిన 'ఉపన్యాసమంజరి'లోని వ్యాసములును, 7 వ సంపుటమునందలి 'జన్మాంతరము', 'అతిబాల్యవివాహములు' 'విద్యార్థికులధర్మములు' స్త్రీ పునర్వివాహవిషయకోపన్యాసములును, 10 వ సంపుటమునందలి 'సత్యవాదిని'లోని యుపన్యాసములును, వ్యాసనామార్హత గలవియై మిక్కిలి విరాజిల్లుచున్నవి

వీరేశలింగకవిగద్యశైలి సులభముగను శోభాకరముగను నుండును. పేలవముగాని పేశలతయును,కటువుగాని గ్రాంథికత్వమును ఆశైలి సొంపునకు చిహ్నములు. చెవి కింపగు మృదుపదములు కూర్పుటయందును, అన్యదేశీయుల యభిప్రాయములు మాతృభాషలోనికి సరిగ ననువదించుటయందును ఆయన కసమానసామర్థ్యము గలదు. మృదుమధురశైలి యీకవిసొమ్మే! కాని యాతని రచనామార్దవమాధుర్యాదులు ప్రయత్నపూర్వకమగు యమకాదిశబ్దాలంకారప్రయోగములవలనఁ జేకురినవిగాక పదలాలిత్యసారస్య మెఱిఁగిన స్వతస్సిద్ధమగు రచనాచమత్కృతివలన లభ్యమైనవియే. పెక్కుచోట్ల గానవచ్చెడి హాస్యరసపుఁజిలుకరింపులు ఆయనకవితామాధురిని మఱింత పెంపుచేయుచుండును.

వీరేశలింగకవిసమకాలికు లైన గ్రంథకర్తలలోను, పత్రికాధిపతులలోను, వారిశిష్యబృందములోను వ్యాసరచనకు దొరఁకొనినవార లనేకులు గలరు. శ్రీదుగ్గిరాల సూర్యప్రకాశరావుగారు [illegible] పంతులుగారి శిష్యులుగ నుండినదినములందే వివేకవర్ధనికి [illegible] వ్యాసములు వ్రాయుచువచ్చిరి. అప్పుడును, పిమ్మటను వా రిట్లు వ్రాసిన వ్యాసములు కొన్నిటిని 'నీతిమతవిషయకోపన్యాసము'లను పేర వారు ముద్రించిరి. శ్రీచిలకమర్తి లక్ష్మీనరసింహముగారు తాము ప్రచురించిన 'మనోరమ', 'దేశమాత' పత్రికలందు వ్యాసములు వ్రాయుచుండిరి. ఐనను వారి షష్టిపూర్తిసందర్భమున ప్రచురింపఁబడిన "సంపూర్ణగ్రంథావళి" పదిసంపుటములలోను వారి వ్యాసములు చేర్పఁబడకుండుట శోచనీయము. నాటకనవలారచనయే లక్ష్మీనృసింహకవిముఖ్యాభిరుచి. వీరేశలింగముపంతులవారి కాలమున వారిపత్రికలలోను, వారిసాయమున నేనుప్రకటించిన 'సత్యసంవర్ధని', 'జనానాపత్రిక'లకును వ్రాయుచువచ్చిన పంతులవారిశిష్యులును నా సహాధ్యాయిమిత్రులును నగు కీ. శే. గోటేటి కనకరాజుగారుకూడ వ్యాసరచనయందు సమర్థులు. పైనుదాహరించిన పత్రికలలో నేను వ్రాసినట్టియు, వేరువేరుసందర్భములలో నేను రచించినట్టియు వ్యాసోపన్యాసములు కొన్నిటినిఁ జేర్చి నే నిటీవల "వ్యాసావళి"యను పేరిట రెండు చిన్నపుస్తకములు ప్రకటించితిని. శ్రీపానుగంటి లక్ష్మీనరసింహారావుగారు ఆంధ్రపత్రికలో ప్రకటించిన "సాక్షి" యను పేరిటి యుపన్యాసము లన్నియు నన్నివ్యాసములే. ఈవ్యాసరాజములు పేరును బట్టియు, ధోరణిని బట్టియు అడ్డిసనుని స్పెక్టేటరువ్యాసములను బోలియున్నవి. కాని యీయాంగ్లేయాంధ్రరచయితల వ్యాసములకుఁ జాలభేదము గలదు. ఇరువురి గ్రంథములు హాస్యరసప్రధానములె యైనను, ఆంగ్లేయరచయితశైలిసౌబగును, రసవిస్ఫూర్తియు ఆంధ్రగ్రంథకర్త రచనలందువలె నంత తీవ్రత నొందియుండునవికావు. అడ్డిసనుని వ్యాసము చదివి చిఱునవ్వు నవ్వకొను పాఠకుఁడు, పంతులవారి "సాక్షి" యుపన్యాసపఠనమున పకపకనవ్వి, ప్రక్కనొప్పులచే బాధ నొందవలసియుండును.

కీ. శే. కొమర్రాజు వేంకటలక్ష్మణరావుగారు రచించిన వ్యాసములు కొన్ని, "లక్ష్మణరాయ వ్యాసావళి" అనుపేర విజ్ఞానచంద్రికామండలివారు ప్రకటించిరి. దీనిలో శాస్త్రభాషాచారిత్రక విషయములను గూర్చిన వ్యాసములు గలవు. ఇవి విషయచర్చయె ప్రధానముగాఁగల దీర్ఘోపన్యాసములు. శైలి సులభముగను, మనోహరముగను నున్నది. బౌద్ధవాఙ్మయ బ్రహ్మ, శ్రీయుత దుగ్గిరాల బలరామకృష్ణయ్యగా రిటీవల రచించి ప్రకటించిన "మానవజీవితము" మూఁడుసంపుటములందును, మానవజీవితమును గుఱించిన వివిధవిషయములను గూర్చిన దీర్ఘచర్చలు గలవు. అనేకగ్రంథములనుండి సందర్భానుసారముగ ధర్మసూత్రములు నీతివాక్యములును జేర్పఁబడినవి. శైలి అనర్గళధారతో రసవంతముగ నున్నది.

ప్రకృతమున, "భారతి", "ఆంధ్ర" "కృష్ణా"పత్రికలు మొదలగు పత్రికలకు వ్రాయుచుండు వ్యాసకర్తలు పలువురు గలరు. నిర్దుష్టమైన శైలి నలవఱచుకొని ఆంగ్లేయవ్యాసములవలె చక్కని యాంధ్రవ్యాసములు [illegible] నేర్పరు లిటీవల నానేకులు బయలు వెడలిరి.

వ్యాస రచనము

వట్టి సూత్రపఠనమునను, విధానవర్ణనాశ్రవణమునను ఏకృషియుండైన నిపుణత చేకూరదు. గ్రంథరచనమునకు స్వభావజన్యములగు శక్తి రుచులును, విద్యానుభవములవలన లభించిన రసజ్ఞతయును ఆవశ్యకములు. ఆంధ్రభాషలోను ఇంగ్లీషు సారస్వతమందును గల గొప్ప వ్యాసముల పరిచితి యత్యావసరము. పలుచని హాస్యరసమును మెలకువతోఁ బ్రయోగింప నేర్చియుండుట అత్యావసరము. స్వాభావికముగ జిహ్వకు మాధుర్యము రుచికరమైనను, మితిమించిన నదియె మొగము మొత్తును. వేసవియెండకు శోషిల్లిన నాలుకకు నిమ్మరసముతోఁ గూడిన గోరస మింపుగుల్కు సంహారమున విసిగి వేసారిన మనస్సునకు మృదువగు రచనాచమత్కృతి హృద్యముగ నుండును. గ్రంథరచనకు తదభిలాషాధిక్యము, విశేషానుభవమును ముఖ్యములు. తాను చేతులార నాటిన యమూల్యాంకురములను మిగుల జాగరూకతతోఁ బెంచెడి కర్షకునివలె వ్యాసకర్త తన రచనాకౌశలమును సన్నిటఁ బెంపొందించుకొనుచుండును.

వ్యాసమునకు రచయితయొక్క వ్యక్తిత్వము ప్రధానము. జీవితమును గుఱించియు, వ్యాసవిషయమును గూర్చియు నతని యాలోచనలును, అతని భావపరిణామమును ముఖ్యములు. తన యభిప్రాయము లెట్లు ఉపక్రమించి, సాగించి యుపసంహరింపవలయునో యతఁడెఱిఁగి యుండవలె మెలకువలను గ్రహించుచుండవలయును. భూమిలోనికి బాగుగ వేళ్లుపాఱిన వృక్షము, నలునైపులకును వ్యాపించెడి రమ్యములగు కొమ్మలు, జీవకళతో నొప్పెడి కోమలములగు పర్ణములు, సువాసనలు వెదజల్లెడి సుందరకుసుమములు, జంతుసంతానమున కాదరువగు స్వాదుఫలములును దాల్చియుండెడి తీరున, వ్యాసరాజము విషయప్రాశస్త్యము సత్యనిరూపణము ముఖ్యముగఁ గలిగి, విశాలభావములతోను లలితపదములతోను నొప్పి చదువరుల కానందమును లాభమును జేకూర్చునట్టిదిగ నుండవలయును.

పరిశోధక మహాశయుడు (The Research Worker)



స్వభావోక్తి

కల్లూరి వెంకట సుబ్రహ్మణ్య దీక్షితులు గారు

కవి చిత్రకారుఁడు నను నిద్దఱునుఁ బ్రకృతిపరిశీలకులు. పూఁదేనెం దుమ్మెద యాస్వాదించున ట్లెల్లవస్తువులయందలి సౌందర్యసారమును గ్రహింపఁగల నేర్పు వీరిది. దీనింబట్టి స్థాయిభావపరిణామకారణములగు విభావానుభావాదుల నుచితరీతిం బోషించి సహృదయహృదయాహ్లాదకరమగు నిర్భరానందసంవిద్రూపరసపరిస్ఫూర్తిఁ గావించుటలో వీరి నైపుణ్యమునందుఁ బరస్పరసామ్యము గన్పట్టును. అదిగాక కవి కావ్యమునందును, చిత్రకారుఁడు చిత్రరచనమునందును నారాధింపవలసిన రసాధిదేవతామూర్తి యొక్కటి యగుటచే వీరికిఁ బరస్పరసహకారము నుపకారి కావచ్చును. రసపరిష్కృతములగు నిర్మలహృదయముకురములం దనేకచిత్రవిచిత్రాకృతులు ప్రతిబింబించుచుండును. కల్పనాపటిమచే వింత మెఱుఁగుఁ గూర్చి రసజ్ఞలోకమున కయ్యాకృతుల నెఱుకసేయుటకు వలయు నైసర్గికప్రతిభ వీరిపాలి సొమ్ము. సాధారణజనులవలెఁగాకఁ దొల్తఁ దమ హృదయఫలకమునం దీర్చి దిద్దుకొనిన యాకారమునుగాని, భావమునుగాని యినుమడించినశోభతో వాచికముగా సాక్షాత్కరింపఁజేయఁగలవాఁడు కవి. జీవకళ లుట్టిపడఁ జిత్రింపఁగలవాఁడు చిత్రకారుఁడు. వీరిలోఁ జిత్రకారునకు రసజ్ఞలోకమును సమ్మోహింపఁజేయఁ బ్రధానసాధనము "స్వభావకథనము". ఇతని నిసర్గప్రతిభాసంరంభవిస్ఫారం [illegible]రమావధి యయ్యదియు. మును జొక్కించు నటకునకు నీ "స్వభావకథనమే" పరమావధి. అట్లే —

కవిప్రయత్నమునకు నీ "స్వభావోక్తి" ప్రధానపరికరము. నిసర్గప్రతిభాపరమావధి కధీనములైన యాకారములను, భావములను విదగ్ధజనమనోహరముగ నపూర్వరచనావైచిత్ర్యము ననువుపఱచి శబ్దార్థముల మూలమునఁ బలుకనేర్చిన కవి ధన్యుఁడు. వింతసొంపుల నింపు నాతని పలుకులే కావ్యశోభాకరములగు నలంకారములు. స్వప్రతిభైకగోచరమగు సహజస్వరూపము నిచ్ఛావిలాసముగా మెఱుఁగుసొబఁగులు తుఱంగలింపఁ బలుతెఱంగుల నలంకరించుట కలంకారపరికరము కావలసినంత కవిసృష్టిలోఁ గలదు. అం దీ స్వభావోక్తి యున్నతస్థాన మాక్రమింపఁ గలదు. రసపరికరములగు విభావానుభావాదుల మనోజ్ఞస్వరూపము నీయలంకారము నిరూపించునంత తేటగను, సూటిగను తక్కుంగల యలంకారములు నిరూపింపఁజాలవు. స్థాయిభావవికాసమున కిది ముఖ్యసాధనము. రసికబృందమున కీ యలంకారమునం దాదర మెక్కుడగుట కిదియే కారణము. మనుచరిత్రమున శృంగార రసపోషణకు వలయు పరికరముం గూర్చుటకు—

సీ. కులిశధారాహతి పొలుపునఁ బై నుండి
యడుఁగుమోవఁగ జేగురై నతటులఁ
గనుపట్టులోయగంగా గైరికము వారఁ
జలువయావయేటి కొలఁకులందు

క్రముకపున్నాగనారంగరంభానాళి
    కేరాదివిటపితాం తారవీథిఁ
గెరలు పికశారికాకీరకేకిభృంగ
నారవధ్వని తనలోని చంద్రకాంత
దరులు ప్రతిశబ్దమీన గంధర్వయక్ష
గానఘూర్ణితము నొక్కకోనఁ గనియె.

అని యొక యపూర్వదృశ్యమును కవి స్వభావోక్తి మూలమునం గల్పించెను. ఇదితప్ప యుపమ లెన్నిఁ జెప్పినను, యుత్ప్రేక్ష లెన్నిఁగూర్చినను, శ్లేషచమత్కృతు లెన్నిఁ గుమ్మరించినను మఱి యేయలంకారముల జెసంగు నావహించిన నిట రసోదయము కాదు. సమయోచితముగ స్వభావోక్తి రాణించును. ఆంధ్రకవితాపితామహుఁ డిట్టిసమయములఁ గుర్తించుటలోఁ గడునేర్పరి. అతని —

"తతనితంబాభోగధవళాంశుకములోని
    యంగదట్టపుకావి రంగువలన"
"అబ్బురపాటుతోడ నయనాంబుజముల్ వికసింప"
"చూడి ఝుళంఝుళత్కటకమూచితవేగ పదాగవిందమై"

అను పద్యములందలి స్వభావోక్తుల రామణీయకం బపూర్వమై సమయోచిత మగుటచే సహృదయుల నధికముగా నాకర్షించుచున్నది.

ఈ యలంకారము కేవలరసోపస్కారహేతువే కాక కవికాలమునందలి నాగరికత, శిల్పాదికళల యభివృద్ధి, ఆచారాదర్శములు, రాజ్యాంగపద్ధతులు మొదలగు చరిత్రాంశముల నందందు నిరూపించుటకు ముఖ్యసాధన మగుచున్నది. దానంజేసి కవికిఁగల లౌకికజ్ఞానసంపత్తి వెల్లడియగుటయు, పాఠకులకుఁ బ్రాచీనచరిత్రావబోధమై లోకవ్యవహారజ్ఞానము చేకూరుటయుం దటస్థింపఁ గలదు. అట్లుగాని కావ్యప్రయోజనము సాకల్యముగ ఫలింపదు.

ములు సుస్నితములు నగు వస్త్రములు తయారుకాఁ బడుచుండెడి వని నేఁటి చరిత్రకారులు సిద్ధాంతీకరించుట కవకాశము కలిగినది. రామాయణాదికావ్యముల యందలి స్వభావోక్తులంబట్టి శిల్పాదికళల యభివృద్ధి నిరూపింపఁబడినది. శ్రీనాథుఁడు మొదలగుకవుల చాటుపద్యములును, విశ్వగుణాదర్శమువంటి గ్రంథములును స్వభావోక్తులచే నత్యంతరమణీయములై యిట్టి చారిత్రాంశములను బోధించుచున్నవి. కవికి నైసర్గికప్రతిభ, కూలంకషమగు శాస్త్రపరిచితి, లోకజ్ఞానము, వాక్పుణ్యము అను వీనిలో నేదిలోపించినను స్వభావకథనము లోకోత్తరచమత్కారి కానేరదు. కవికిఁగల వాక్పుణ్యమును, ప్రతిభావిశేషమునుఁ బరీక్షించుట కిది గీటురాయి యనవచ్చును. అందుచేఁ బ్రాచీనాలంకారికు లిద్దాని నాద్యలంకృతియని వక్కాణించి దీని కుపమాదు లన్నిటికంటె ప్రాముఖ్యమిచ్చిరి.

కావ్యాదర్శమున—

"నానావస్థం పదార్థానాం రూపం సాక్షా ద్వివృణ్వతీ
    స్వభావోక్తిశ్చ జాతి శ్చేత్యాద్యా సాలంకృతి ర్యథా."

అని దండ్యాచార్యు లీ యలంకారలక్షణమును దొలుత వివరించుటలో నీ విశేష మిమిడియున్నది. "ఆద్యా" యను కంఠోక్తి దానిని మఱికొంత స్పష్టముచేయుచున్నది.

ఇట్లుండ నవీనులు :—

"తత్ర ప్రథమ మనేకాలంకారబీజభూతత్వా దుపమా నిరూప్యతే"
(విద్యానాథుఁడు.)

అని యుపమాలంకారమును మొదటి దనిరి. అనేకాలంకారబీజభూత మనుకారణముచే నావిషయమును సమర్థించి స్వభావోక్తిని దూరముగ విసరిరి. అందుచే నర్థాలంకారము లుపమాదు లైనవి. ఈవిషయ మొదటిదనుట [illegible]

వలన:—ప్రకృతాప్రకృతములకు సామ్యము వాచ్యమగుచో నుపమ యగునుకదా! అట్లగుచో ప్రకృతమనఁబడు వస్తువుయొక్క సంపూర్ణస్వరూపము కవిప్రతిభాగోచరమైనపుడుగదా అప్రకృతముతో సామ్యము వాచ్యమగుట. ముఖస్వరూప మిది యని నిర్ణయింపఁబడినమీఁదట నది చంద్రునివలె నున్నదనుట పొసఁగునుగాని వర్ణ్యస్వరూపానుభవము లేనప్పుడు సాదృశ్యప్రసక్తి యెట్లు? అందుచే వస్త్వవస్థా స్వరూపానుభవము నున్నదున్నట్లు వివరింపనేరని కవి కుపమాదులతోడి సంబంధము నపుంసకవధూకాంతుఁడే యనఁదగు. ఒకవేళ పూర్వకవిసాంప్రదాయములను, గమనికలను గుర్తించి వారి భావములను, పదములను సేకరించి "పులినిజూచి నక్క వాఁత పెట్టుకొన్నట్లు" ముఖ మిందుబింబమనియు, కనులు కలువరేకులనియు నల్లిబిల్లిగ నాల్గుపదము లల్లవచ్చునది కవిత్వమా? ఆయలంకారములు కవిప్రతిభా విశేషసూచకములా? కావు.

ప్రకృతిసుందరములగు నవయవసంస్థానములు గల మూర్తి నలంకరించుటకు హారనూపురాద్యలంకారము లెట్టివో కవిప్రతిభాగోచరములగు విభావానుభావాదుల నిసర్గసుందరస్వరూపము నలంకరించుట కుపమాదు లట్టివి. అనఁగా జాతిక్రియాగుణద్రవ్యభేదముచే నలుతెఱంగులైన విభావానుభావాదుల యవస్థాస్వరూపములను రసజ్ఞలోకమునకు సులభముగ బోధించి రసానుభవముఁ జేకూర్చుట కుపమాదులు సాధనము లగుచుండును. కవి వివక్షిత మిందు స్వభావోక్తియే యగును. అందుచే నలంకారము లన్నిటికి స్వభావోక్తి బీజ మగుటలో సందియము లేదు.

"శంపాలతికతోడి జలదంబులైవడి
మెఱుఁగుటాల్లియతోడి మేనివాని"

అని పాడుకొను కవీంద్రుని హృదయముకురముఁ దోత్తఁ బ్రతిబింబించినది 'మెఱుఁగుటాల్లియతోడి మేని వాని' సొబఁగుకాని, మెఱుపుతోడి మేఘంబు గాదు. అప్రతిబింబితాకృతినే యాతఁడు ప్రధానముగా రసజ్ఞలోకమున కెఱుకపఱుపఁ దలఁచినదియు. అందుల కాకపోలిక గొనితేఁగోరి ప్రకృతినొక్కమాఱు సింహావలోకముం గావించి మెఱుపుదీవపొత్తు గల మేఘంబు నేర్చికూర్చి రసజ్ఞులకు స్వప్రతిభైకగోచరమగు మూర్తి నతిసులభముగాఁ బ్రత్యక్షము సేసినాఁడు. ఇందు నుపమాలంకారమునకు స్ఫూర్తియున్నను స్వభావోక్తియే యందతిసుందరముగ గోచరించుచున్నది. ఇట్లలంకారజాతమునెల్లఁ దఱచిన నీ స్వభావోక్తి దానిలో నంతర్బింబితమై కన్పట్టకమానదు.

మేఘసందేశమున —


"తస్యాః కించిత్కరధృత మివ ప్రాప్తవానీరశాఖం
హృత్వానీలం సలిలవసనం ముక్తరోధోనితంబమ్
ప్రస్థానంతే కథమపి సఖే లంబమానస్య భావి
జ్ఞాతాస్వాదో వివృతజఘనాం కో విహాతుం సమర్థః"

అని కలదు. సృష్టిం దఃక్రిందసేయఁగల నిసర్గప్రతిభాసంపన్నుఁడగు కవిబ్రహ్మ యొకవిధమగు సృష్టి నిర్మాణమునం దృప్తినందఁజాలఁడు. అందులకుఁ దన కావ్యసృష్టియం దత్యద్భుతనూతనదృశ్యములం గల్పించుకొని వినోదించుచుండును. అతని వినోదము సహృదయహృదయాకర్షకమైనది.


ఈ శ్లోకమున — గట్టుక్రిందకుం దిగిన గంభీరానదియు, నందుఁ జేరిన నల్లనీటిపైకొఱఁగిన వేతసశాఖయు, నందు పైపై నలముకొనిన మేఘంబునుఁ గల యొక మనోహరప్రకృతిదృశ్యము ప్రత్యక్షీకరింపఁబడినది. భావనాప్రపంచమున లీనుఁడైనపుడు స్వప్రతిభలో గోచరించు నైజస్వరూపమును వెల్లడించుటయే కవియొక్క ముఖ్యోద్దేశ్యము. అగుచో నిది స్వభావోక్తియే యగును. అయిన నిది స్వభావోక్త్యలంకార మనఁజెల్లదు. కవిప్రతిభ యంతటితో విశ్రమింపలేదు. స్వభావసిద్ధమైన పూర్వదృశ్యము కావ్యసృష్టిలో నొక వింతపరిణామము నొంది నూతనదృశ్యముగాఁ గన్పట్టుచున్నది. ఇందు

అజంతా చిత్రములు

చిత్రకారుడు : కొ. నరసింహాచార్యులుగారు




౧. బోధిసత్త్వుడు



౨. బుద్ధారాధనము



అంతఃపుర కాంత



గారుగొండ దేవాలయములోని రాతిస్తంభము

చిత్రకారుడు : [illegible]





౧. ఆంధ్రచిత్రకళాశాల, కాకినాడ. (M. S. N. Charities)
౨. ఆంధ్రమహాసభ, చెన్నపురి 1930. నాటకశాఖ-నటబృందము.





గంభీరానది గంభీరనాయిక యైనది. బిడ్డుక్రిందనున్న నల్లనీ రామెనితంబమును వీడిన విరహాసూచకమైన నల్లని వలువయైనది. నీటి కొఱంగిన వేతసశాఖ వస్త్రనిరోధక మగు నామెహస్తమైనది. మేఘుండామెకు నాయకుఁడయ్యెను. కవిబ్రహ్మయొక్క యీవినూత్నశిల్పనాకౌశలమున శృంగారరస ముద్దీపితమైనది. రూపకార్థాంతరన్యాసాలంకారము లిందు బహిర్వ్యక్తములై ప్రాధాన్యము వహించినవి. అందుచే నూత్నశిల్పమునకుఁ బునాది యని స్వభావోక్తి ననవలసియుండును.

అనుకరణప్రధానములగు దృశ్యకావ్యములయం దీ స్వభావోక్తి మిక్కిలిగఁ గూర్పఁబడును.

కాళిదాసుని శాకుంతలమున :—

> "దర్భాంకురేణ చరణః క్షత ఇత్యకాండే
> తన్వీ స్థితా కతిచిదేవ పదాని గత్వా
> ఆసీ ద్వివృత్తవదనా చ విమోచయంతీ
> శాఖాసు వల్కల మసక్త మపి ద్రుమాణామ్."

> గీ. చరణమునఁ గ్రుచ్చికొనెఁ గుశాంకురమటంచుఁ
> గొన్నియడుఁగులె నడచి యా కొమ్మనిలిచె
> తరువు శాఖల వస్త్రంబు దగులకున్నఁ
> దీసికొనుదానివలె వెన్కఁ దిరిగిచూచె. (క.పీ.)

అని గలదు. శృంగారరసాధిదేవత యిందు సహజస్వరూపమునఁ దాండవించుచున్నది, నాయికయొక్క తాదాత్వికావస్థాస్వరూపము నతిసుందరముగఁ బ్రత్యక్షీకరించుటలో కవిప్రతిభ కిందుఁ బూర్తియైన పని కుదిరినది. అత్యద్భుత సంవిధానముచే నాలంబనవిభావముయొక్క సహజసౌందర్యసామ్రాజ్యము కవివాఙ్నైపుణ్యముచే మెఱుఁగుదీరి యెక్కింత వింతరామణీయకము నెనయ నఖండబ్రహ్మానంద సబ్రహ్మచారియగురసము జాలెత్తినది. సహృదయహృదయములయందలి హర్షాంకురముల కది జీవము.

స్థాయిభావవికాసమునకు నీ స్వభావకథనమే హేతువనుటకు,

> "రాజా-సఖే! తపస్విభిః కైశ్చి త్పరిజ్ఞాతోఽస్మి
> చింతయ తావత్కే నాఽపదేశేన సకృద ప్యాశ్రమే వసామః"

అను నాయకుని వాక్యము గుర్తు. తరంగితమగు రసప్రవాహమున నుఱ్ఱూతలూగుచున్న యాతని డెంద మిప్పుడు నిశ్చయస్థానము నధిగమింపఁగలిగినది. 'కుంభగత ప్రదీపకళికాశ్రీ దోఁప నేకాగత న్నిర్వృతిఁ జెందుట' యన నిదికదా! కాకేని యేదేని మిషపెట్టియైన నిటనుండుమను నుత్కంఠాసూచకవాక్యము బయల్పడు టెట్లు? ఇది స్వభావోక్తివలనఁ గలిగిన పరిణామము. ఈస్వభావమును నటకుఁడుగూడ సరసముగా ననుకరింపగలిగెనా, సామాజికుని భాగ్యవిశేష మేమని చెప్పవలయును. ఇట్లు విభావానుభావాదిసామగ్రిఁ బోషించి సహృదయులఁ జొక్కించు నీ స్వభావోక్త్యలంకారప్రాగల్భ్యమును శృంగారాదినవరసక్రమమున వివరించుటకు తావు చాలదు. కాళిదాసాదుల రచనలయం దీ స్వభావోక్తుల పొందిక లనంతములు.

సగుణారాధకుల కీ యలంకారమునం దభిరుచి మెండు. 'లక్ష్యముం జూపినఁగాని వ్యాకరణసూత్రార్థ మవగాహన కానివడువునఁ దా మారాధించు దేవతామూర్తి కనులఁ బొడకట్టినఁ గాని భక్తిరసానుభవము సిద్ధింపదు. భక్తిరసానుభవమునకు మూర్తిసాక్షాత్కారమే పరమావధి కదా! భక్తిరసప్రధానమగు శ్రీకృష్ణకర్ణామృతమునం దీస్వభావోక్తు లతిసుందరములు ననేకములును.

> "అంసాలంబిత వామకుండలధరం మందోన్నతభ్రూలతం
> కించిత్కుంచిత కోమలాధరపుటం సాచిప్రసారేక్షణమ్
> ఆలోలాంగుళిపల్లవై ర్మురళికా మాపూరయన్తం ముదా
> మూలే కల్పతరో స్త్రిభంగిలలితం జానే జగన్మోహనమ్."

> ఉ. మూఁపున వామకుండలము
> మోవి నొకించుక మోద్పునందముం
> జూపెడు నోరచూపు సొగ
> సుంబొమ నొక్కట నిక్కు గన్పడం

శ్రీ కేపులు సొక్కఁ గల్పకము
క్రిందఁ ద్రిభంగిగ నిల్చి యంగుళీ
వ్యాపితవంశపూర్తి యయి
వర్తిలు మోహనమూర్తిఁ గొల్చెదన్.

అని చిన్నికృష్ణుని సహజసుందరస్వరూపము నత్యంతరసోద్దీపకముగఁ జిత్రించి స్వప్రతిభాగోచరమగు మూర్తి నింతకంటెఁ దెలుపఁజాలనో యనునట్లు, "జగన్మోహనమ్" అను పదముచే స్వసంరంభమున కవధిఁ గల్పించికొనినాఁడు కవిపుంగవుఁడు. ఆంధ్రీకరణము నత్యంత రమణీయముగ నున్నది. "శ్రీకేపులుసొక్క" అను పదము మూలాధికమయ్యు నందముఁ గూర్చినది. ఇందలి స్వరూపము చిత్రకారునకుఁ జక్కనివనిఁ గల్పింపఁగలదు.

పరమభక్తాగ్రేసరుఁ డగు పోతన మహాకవికి స్వభావోక్తి ప్రియతమము. అతని గ్రంథమునం దతిలలితము లైన స్వభావోక్తు లనేకములు గన్పట్టును.

చూడుఁడు :—

ఒకచెలికానిపై నొకచేయిఁ జాచి వే
ఱొకచేత లీలాబ్జ మూఁచువానిఁ
గొప్పునకందని కొన్ని కుంతలములు
చెక్కుల నృత్యంబు సేయువాని
గుఱుచచుంగులుపుచ్చి కొమరాఱఁగట్టిన
పసిఁడివన్నియ గల పటమువాని
నొదలఁ దిరిగిరా నలవడఁ జుట్టిన
దట్టంపుఁ బించెపు దండవాని
రాజితోత్పలకర్ణపూరములవాని
మహిత పల్లవపుష్పదామములవాని
భువనమోహన నటవేష భూతివానిఁ
గనిరి కాంతలు కన్నుల కఱవు దీర.

కనినవారు కాంతలేకాదు; కవియు, మనమును. ఇందా గోపికావల్లభుని సహజస్వరూపము గడుసొంపుగఁ గన్పట్టుచున్నది. కవిహృదయమునం దోఁచుచున్న మూర్తిని సంపూర్ణముగఁ జిత్రించుటకీ పద్యఫలకము చాలనేలేదంటకు "కన్నుల కఱవుదీర" అనుపదమే నిదర్శనము. అదిగాక భువనమోహనవటవేషుని మూర్తిం బూర్తిగ నిరూపింప నెవనితరము?

అత్యంతరసోపస్కారకారణమై పండితపామరజన సామాన్యము నానందింపఁ జేయుటలో స్వభావోక్తికి మించిన యలంకార మొండు గానరాదు.

భాగవతమున నీకవి కృష్ణుని శైశవమును వర్ణించుటలో :—

కడుపున దిండుగాఁ గట్టినవలువలో
లాలితవంశనాళంబుఁ జొనిపి,
విమలశృంగంబును వేత్రదండంబును
జారిరానీక డా చంక నిఱికి
మీఁగడపెరుఁగున మేళవించినచల్ది
ముద్ద డాపలిచేత మొనయ నునిచి
చెలరేఁగి కొసరి తెచ్చిన యూఱుఁగాయల
వ్రేళ్ళసందుల నెల్ల వెలయ నిఱికి
సంగడీలనడుమఁ జక్కఁగఁ గూర్చుండి
నర్మభాషణముల నగవు నెఱపి
యాగభోక్త కృష్ణుఁ డమరులు వెఱఁగంద
శైశవంబు నెఱపి చల్దిగుడిచె.

అని శ్రీకృష్ణపరమాత్మను లీలామానుషస్వరూపమునఁ జిత్రించుటలోఁ గవిచూపిన వాఙ్నైపుణ్య మవాచ్యము. గొల్లపిల్లలలో నా భగవానుఁడు, నాయిద్దరిలో పాకకుఁడను నైక్యముగావించుట కీకవి కూర్చుకొనిన పరికరము నిరుపమానము. ఆప్రాకృతతేజోమూర్తి నాలకాఁపరిగఁ జేసి యా మూర్తియొక్క లోఁతైవేషమును "యాగభోక్త" యను పదముచే గోచరింపఁజేసి రెంటిలో భేదముఁ గన్పడుట నిల్పి చూపుటచే నీమహాకవిసంవిధాన మత్యాశ్చర్యకరమైనది. అమరులు వెఱఁగందుటయు నందులకేగదా!

ఇట్లు స్వభావోక్తులు కవిప్రతిభనుబట్టి మనోజ్ఞములై కావ్యలక్ష్మి నలంకరించుచుండును. పూర్వాలంకారికుల మతమున నిది ప్రాధాన్యము వహించుటయు నుచితమే యగును. అభిరుచింబట్టి మతభేదము గాని మతభేదమునుబట్టి యభిరుచి కాదుగదా!

వ్యాకరణ బాహుళ్యము

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రిగారు

ఇప్పుడూరనూరను వ్యాకరణములు బయలుదేరుచున్నవి. వానిలోఁ గొన్ని పాఠ్యపుస్తకములు నగుచున్నవి. గ్రంథములును పెద్దవియే. గ్రంథములని బయలుదేరినవాని నెల్లఁ జూడవలయు నను కుతూహలము విద్యార్థుల కుంటయు వింత కాదు.

ఈ వ్యాకరణపు బొత్తుల నెల్లఁ జదివినవారికి 'అతఁడిన్ని వదలెను. ఇతఁడిన్ని పూర్తిచేసెను. అతనిపాండిత్య మట్టిది. ఈతని రచనాశక్తి యిట్టిది. దాని కిది మూలము. దీని కది వివరణము' అను నీభేదములు తెలియవచ్చుట తప్ప మఱొకపురుషార్థవిశేషములు తెలియవు. ఈ సులభవ్యాకరణములును, ఈ పరిమితవ్యాకరణములును, ఈ సంగ్రహవ్యాకరణములును, ఈ భాషానుశాసనములును ప్రాఁతవ్యాకరణములతోఁ జేరి మనకట్టెదుట నుండుతఱి నేదే నొకవ్యాకరణమును శిష్టభాషావివరణచణము నేఱుకొని విద్యార్థులచేత కంఠీయవలెను. ఇది 'కొండ త్రవ్వి యెలుకను బట్టుట' యైపోవుచున్నది. ఈ విషయమున, ఇప్పటి యుభయభాషాభూషణపరీక్షలో మొదటి సంవత్సరద్వయమున బాలవ్యాకరణకవిజనాశ్రయములను బాఠ్యపుస్తకములను జేసి రెండవ సంవత్సరద్వయమున నన్నయభట్టీయమును, అప్పకవీయమును బాఠ్యపుస్తకములను జేయుటవంటిరీతులను పాఠ్యపుస్తకనిర్ణేతలు మానుకొనవలయును. వ్యాకర్తలు సైతము పూర్వసూత్రకర్తల మార్గములఁ దెలిసికొని లాఘవప్రధానములుగ వ్యాకరణములను సూత్రీకరించి విద్యార్థుల వృథావ్యాసంగభారమును దగ్గింపవలయును. దీనికై పూర్వులగు నాంధ్రభాషావ్యాకర్తల ధోరణు లెట్టివో, స్వపాండిత్యప్రకటనకుఁ గాక విద్యార్థిజనోపకృతికై భాషాప్రవేశసౌలభ్యమును బ్రాచీనవైయాకరణుల వ్యాకరణప్రణాళిక లెట్లు సాధించెడినో, తెలుపుచు వ్యాకరణబాహుళ్యమును గూర్చి కొంచెము పరిశీలింతము.

విద్యార్థి యనేకజ్ఞానములను సంపాదింపవలసి యున్నాఁడు. అన్నిజ్ఞానములు నొకబాసలో నమకూరుట దుర్లభము. కావునఁ గొన్ని బాసలను విద్యార్థి నేర్చికోవలయును. ప్రస్తుతము మనవిద్యార్థికిఁ గావలసిన జ్ఞానములు సమకూడుటకు సంస్కృతము, తెలుఁగు, ఇంగ్లీషు, హిందీ అనుబాసలు నాలుగును తప్పక రావలసినట్లు చెప్పుచున్నారు. అట్టియెడ నొక్కొక్క బాసలోఁ బూర్ణప్రవేశము కలుగుటకుఁ జాలకాలము పట్టును. అట్టిబాస వచ్చుటకు సాధనము వ్యాకరణము. ఆ వ్యాకరణము కొద్దిగా నుండి బాసకు మార్గదర్శిగా నుండవలెను. వ్యాకరణము లేనిబాస నేర్చుకొనుట యఱిది. వ్యాకరణము నేర్చుకొనక, నాలుగు సంవత్సరములకు సాధించెడి భాషను వ్యాకరణముతో నేర్చుకొనుచు రెండు సంవత్సరములలో విద్యార్థి పడయఁగలఁడు. విడివిడిగ నూఱు ప్రయోగములనుండి విద్యార్థి సేకరింపఁగల భాషానియమరహస్యమును చిన్నసూత్ర మొక్కటి కరతలామలకముం జేయఁగలదు. భాషలో నర్థనిర్ణయము సేయుటకును వ్యాకరణ మూఁతగట్టు. కావుననే వేదార్థనిర్ణయసాధనముగ నుండెడి వ్యాకరణమును వేదమునకు రెండవ యంగముగాఁ బెద్దలు పరిగణించిరి. వ్యాకరణ మను పదమునకు వివరించునది యని యర్థము. బాసను వివరించి విద్యార్థికిఁ జూపునది కనుకనే దీని కీపేరు వచ్చినది. ఇంగిలీషుభాష

వ్యాకరణముతోడనే నేర్పఁబడుచున్నది. కావున నది తొందరఁగా బాలురకు వచ్చుచు మాటలాడుటకును వ్రాయుటకును బలికివచ్చుచున్నది. సంస్కృతమును మనము పిల్లలకు వ్యాకరణము లేకుండ నేర్పుచున్నాము. కావుననే ఐదాఱేండ్లకుఁ బంచకావ్యములు నాటకములు చదివి యొకవాక్యమైనఁ దప్పులు లేకుండ వ్రాయలేని వారును, ఒకగంటయేని స్వీయవ్యవహారము మాటాడుకో లేనివారునునై యేకవచనమునకు బహువచనము చెప్ప లేని విద్యార్థులు కొందఱు తేలుచున్నారు. దీనివలన వ్యాకరణము బాసవచ్చుట కెంతముఖ్యమో తెలియఁబడెడి. కాని యేబాస వ్యాకరణమైనను ఆ బాసలోఁ బ్రవేశము రూఢమగునంతవఱకే నేర్పఁబడును. సంస్కృతమున మాత్రము భాష వచ్చినతర్వాతఁ బ్రారంభింపఁబడి అది ప్రత్యేకశాస్త్రముగ నేర్పఁబడుచున్నది. ఆ సంప్రదాయమును దెలుఁగులోనికిఁ గొనివచ్చి వ్యాకరణపుఁ బుస్తకము లను బండ్లమీఁదఁ దోలింపవలయు నని యహోబలపండి తుఁడు కొంత త్రోవ త్రొక్కియున్నాఁడు. ఏ నన్నయభట్టీ యమునో పరమప్రమాణముగఁ బాణినీయమును సంస్కృతమునకుఁ బెట్టికొనినట్లు పెట్టుకొని, ఆసూత్రములచేతనే భూతవర్తమానకాలములందలి భాష నెల్ల సమర్థింపఁ బూనితిమేని యాంధ్రవ్యాకరణములోఁగూడ భాష్యములును, పరిభాషేందుశేఖరములును, శబ్దేందుశేఖరములును బుట్టవలసియేవచ్చును. ఎప్పుడును బెరుగుచుండెడి వాడుకబాస కావున దీనికిఁ బ్రతిశతాబ్దియందును వ్యాఖ్యానములు వ్రాయవలసి వచ్చుచునే యుండును. కాని యిట్టి వ్యాకరణబాహుళ్యము తెలుఁగుబాసకు మనము కోరుకోఁదగ్గది కాదు. ఈశుష్కవ్యాసంగముతోఁ బరిశ్రాంతులైన విద్యార్థులకైహికాముష్మికపారమార్థికవిజ్ఞానసంపాదనలందు విసువు గలుగుట మనకుఁ దీఱని యాపద.

వ్యాకరణ లాఘవమునకుఁ బూర్వులు త్రొక్కిన దారులు

1. చిన్నచిన్న సూత్రములతో గొప్పయంశములఁ జెప్పుట.

2. ప్రసిద్ధమగు ప్రాయికభాషకే వ్యాకరణము వ్రాసి విశేషములఁ బ్రయోగజ్ఞానమునఁ దెలిసికొనుఁడనుట.

3. సామాన్యముగ జనులవాడుకలోఁ గల్గెడి తప్పులనుమాత్రము సవరించుచుఁ జెప్పుట.

4. గొప్పగొప్ప భాషాసంప్రదాయసిద్ధాంతములు నొక్కొక్కమాటతో ధ్వనింపఁజేయుట.

5. ప్రాచీనవ్యాకరణములు చెప్పని యంశములచే వివరించుట.

ప్రాచీనవ్యాకరణనిర్మాతలకెల్ల వ్యాకరణ బాహుళ్య మిష్టము లేదనుటకు వారి సూత్రనిర్మాణమొకసాక్షి. సూత్రములు రచించిన పాణిన్యాచార్యుల వారు మఱింత లాఘవమును గోరి యనువృత్తుల పద్ధతిఁ బెట్టుట జేసి సూత్రముతో వృత్తి వల్లింపవలసిన యావశ్యకత గల్గి లాఘవమును మించిన గౌరవము వచ్చిపోయినది. సూత్రపాఠ మంతయు నష్టాధ్యాయి నెల్ల వల్లించినవారికైనను ముందు సూత్రము స్మృతికి దట్టినను గాని వెనుకటిసూత్రము తట్టదు. కాన వెనుకటి సూత్రములనుండి తఱచుగఁ దెచ్చుకోవలసి యుండెడి యనువృత్తులు వృత్తి రానిదో స్ఫురించుటలేదు. కావున నత్యంతలాఘవము నపేక్షింపక యేసూత్రమున నాసూత్రపదములతో నన్వయము పూర్తి యగునట్లు వ్రాయుట వ్యాకరణలాఘవమునకు గొప్పహేతువు. చాలవఱకు నన్నయభట్టారకుని సూత్రము లీతీరుననె యుండును. కొన్ని సూత్రములను స్పష్టప్రతిపత్తికై గౌరవమును సహించి రచించె. 'భూయఉభయోః' లాఘవాపేక్ష మితిమించి తల పగులఁగొట్టినను అర్థముగాని సూత్రాలు వ్రాసి భాష్యాలకును వ్యాఖ్యానాలకును దారి చూపుట లఘూకరణము కాదుకదా! వ్యాకరణము లఘువుగ నుంటకై నన్నయ త్రొక్కిన త్రోవలలో నిదియు నొకటి.

మఱియుఁ "ప్రాయికనిత్యప్రయోగలక్ష్మ" అను మాటలచే సుప్రసిద్ధులగు మహాకవులు పలుచోట్ల వాడె

ము ప్రయోగములకే వ్యాకరణము గాని దారితప్పి యెక్కడనో ఒక్కచోఁ బ్రామాదికముగఁ గాని జాతీయపదప్రీతితోఁగాని లోకోక్తిలోలతతోఁగాని ధ్వనిపరాయత్తతతోఁ గాని వాడినపదములకు వ్యాకరణము వ్రాయఁబనిలేదనియుఁ జాటుపద్యములలోఁ బ్రాస్తావికపద్యములలో మహాకవులు వాడియున్నను గ్రంథస్థములు కానియట్టి వాని కెల్ల వ్యాకరణ మనావశ్యక మనియు సూచన గన్పట్టెడిని—ప్రాయికము లగుచు దఱచు వాడఁబడినవి నిత్యము లన గ్రంథస్థములై చాలకాలము నిల్చునని.


కొన్ని శ్రీనాథాదుల చాటుపద్యములుకూడ చిరస్థాయితను గాంచినవి. కాని వానిని రచించునపుడు కవి గ్రంథస్థప్రయోగముల మొదలున్నట్టి దోషభీతిని నుండఁడు కాన వానిలోని ప్రయోగాలనుబట్టి వ్యాకరణము రచించి యూదారికి రహదారిని జేయుట నన్నయ కిష్టము లేదు. కావుననే అథర్వణుఁడు మున్నగువారి కట్టి దిద్దుటకు వీలు కలిగినది. "నఃకా"అని సూత్రి మున్నది. వెదకఁగా వెదకఁగా "వినవే ద్రవిడభ్యుకుక్షా, ఉత్సవము కేగు, అండజాధీశ్వరు కొనఁగ, నగునాటు కోర్చి"అను నిట్టి ప్రయోగాలు కన్పట్టినవి. ఐనను నగాగమసహితముగఁ బ్రయోగసమృద్ధి గలదు కాని యితరములకు లేదు. ఇట్టి దిద్దుఁబాటులు కొన్ని తరువాతి కవులనాఁటి వాడుకలు మాఱుటచేఁ గలిగినవి. అది సహజమే. వారినాఁడే విరుద్ధములైన ప్రయోగము లుండునెడ వారిప్రాయికనిత్య ప్రయోగలక్షణ పఠితాతమే లక్ష్యముపెట్టుకుఁ గారణమై వ్యాకరణలాఘవమున కుపకరించె నదనుకోవచ్చును.

మఱియు "ఊర్ధ్వ శ్చ్యస్తాలవ్యశ్చ్చర్వక్రసాన్యస్మితస్న వర్ణశ్చ" అని సూత్రించె. చజలకు 'అఆ ఉఊ ఒఓఔలు కలసినప్పుడు దంత్యాలు గలుగుచుండ, అకారముతోఁ గూడిన చ జ లు దంత్యము లనెను. ఇ ఈ ఎ ఏలం గూడి చజలు తాలవ్యము లగుచుండ, ఎ ఏలతోఁ గూడినవే తాలవ్యము లనెను. ఇది తెలియక చెప్పె ననుట హాస్యాస్పదము. ఇట్లు చెప్పుటచేత నీయన రచనాపద్ధతి యొక కొంత తెల్ల మగుచున్నది. జనుల కుచ్చారణమునఁ బొరపా టెక్కడఁగలుగునో అక్కడనే సవరణలుగ వ్యాకరణము వ్రాసెను గాని 'వాఁడు' అను పదములో వకారమున కొకసూత్రము, డూకు మఱొకసూత్రమును వ్రాసినట్లు వ్రాసి ప్రక్రియను పెంచి యుండలేదని దీనిచేఁ దెలియఁబడును. ప్రౌఢవ్యాకృతిలోని సర్వనామప్రక్రియ యిట్టిది. 'జాణ జడ' మొదలైన పదాలను దాలవ్యయుక్తములుగ వాడుట యిప్పటికిని మాయని వాడుకయై యున్నది. మఱియు చేప, జేన, చేద చేట మొదలైనవి A కు సరిపోయెడి యాకారముతో నుచ్చరించుట యిప్పటికిం గలదు. "చెలువులసాకిరి చాయమగఁడు" అను యతి యిట్టిదోషముననే గల్గె. వీని సవరణమాత్రమే చేయ నెంచి కడమయచ్చులను సవరణయావశ్యకము కామి వానిజోలికు నన్నయ పోలేదు. "సర్వత్రాజ్వాత్కార్యం జ్ఞేయం యస్య ద్రుతప్రకృతికేభ్యః" అను సూత్రము నైత మిట్టి సవరణకే యేర్పడిన ట్లున్నది. "అద్యః క్రియాసు" అను సూత్రముచేత నథర్వణాదులవలెఁ బ్రజ యుచ్చారణమును ద్రోసిపుచ్చక ఇతఁడు అతఁడు మొదలైనవానిని యకారాదులగానే తీసికొని వానికి సంధిలో వైరూప్యము రాకుంటకు యకారదృష్టిని విరసించుచున్నాఁడు. యెతఁడు అనుకొను రోజులలో వచ్చును + యెతఁడు=అను పదములు కలపునప్పుడు వచ్చునెతఁడు అను గ్రాంథికరూపము నిష్పన్న మగును వెల్లవఁడును సంధి చేయఁడు కదా? మీఁదుమిక్కిలి వచ్చున్యెతఁడు అని గ్రామ్యసంధిని గూడఁ జేయునుగదా? అట్టి వైపరీత్యము బాసకు రాకుండఁ బైసూత్రము "సర్వత్రా" అనునది సవరణచేయుచున్నది. ఈ రీతి నన్నయ్య దగుట తిరమైనదోఁ బహుళకారపరతతప్ప నన్నయయందు స్వపాండిత్య ప్రకటనేచ్ఛ యశేషభాషారూపవివరణాగ్రహద్వారమునఁ గన్పట్టఁబోదు. ఆయన సూత్రములు చేసిన లక్ష్యము లెల్ల నిట్టివే యనుట కిప్పటియుచ్చారణము వీలు కలుగఁజేయుటలేదుగాని యప్పటి యుచ్చారణరీతి శాసన పరిశోధనవలనఁ దేలునేని అప్పటి యుచ్చారణము ననుసరించి యే సూత్రములను సవరణకుఁ జేసెనో ఏసూత్ర


పాదసుభాషితైః" అనుచో ప్రయోగములవలననే భాషాస్వరూప మశేషముగఁ దెలియఁబడును గాని వ్యాకరణమువలనఁ గా దని తెల్పెను. వ్యాకరణమును గూడ వ్రాసెఁ గాన భాసకు దిక్ప్రదర్శనము సేయునవి వ్యాకరణము లని యథర్వణాశయము వ్యక్తము.

చిన్నయసూరిగారును "రేఫంబులును లఘ్వలఘువులుం దక్కంగల విశేషంబులు నార్యవ్యవహారంబులం దెలియుట శ్రేయంబు" అని రేఫఅకారనిర్ణయముకై కూచిమంచితిమ్మకవి అప్పకవి మున్నగువారు చేసిన యెత్తికోలునుసైత మీనడించుచున్నాఁడు. ఇతరు లక్షరమున కక్షరమునకును ప్రక్రియాసూత్రములను వ్రాసిన యాచ్ఛికసర్వనామములకు శబ్దమంజరిగా వ్రాసి చూపిన సూరిగారికి వ్యర్థవ్యాకరణకల్పన మిష్టము కా దని వేఱుగఁ జెప్ప నేల?


పట్టణములలో మోటారుప్రమాదములు లేకుండుటకు కొన్ని సూచనలు



రాత్రి కళ్లకు గంతలు, ముందు తెలుపు వెనుక ఎరుపు దీపములు



పగలు హారను, ఎరుపు జండా



మోటారు గుర్తిసను ప్రమాదము లేకుండ



మోటారు [illegible]

తలిశెట్టి రామారావు

మీజీవితము గొప్పగను ఆరోగ్యముగ నుండుటనుగూర్చి మీరు గర్వపడవలదా?

తరుణమే మీ వరములను బుద్ధిని శరీరమును పెంపుచేయును. శరీరద్వార లభ్యమగు, శక్తి క్షీణించుటవలన కల్గు అపాయములను రానీయక కాపాడుటకు మా ఆయుర్వేద రత్న పండిత డాక్టర్ ఎస్. వి. శ్రీరామాచారిగారి అంతగొప్పవైద్యశాస్త్రవేత్తలలో కొనియాడబడి నమ్మకముగ శాస్త్రీయముగ తయారుచేయబడినదైన ... ములకు, మెదడుకు బలమునిచ్చుటలో యమోఘమైనది. సి. క. మ. శరీరమందుఉండి ప్రతిభాగమునకు బలము నిచ్చగల్గి తరుణము యొక్కటి దీర్ఘవ్యాధులైనను, బలహీనతలైనను కుదుర్చుటలో అసమానమైనది. త్వరలోనే బలమునిచ్చి నరములలోను రక్తనాళములలోను పరిశుద్ధమైన నూతనరక్తమును ప్రవహింపజేయును.



సిద్ధకల్పమకరధ్వజము సీసా 60 మాత్రలుగలది రు. 10
మహాచందనాదితైలము 12 ఔన్సుల సీసా రు. 5

ప్రత్యేక మందులు—దీర్ఘవ్యాధులకు ఔషధములు నిర్ణయించబడును. రోగికి ఒకమందు అనుకూలించనిపక్షమున మరియొకమందు నిచ్చి వ్యాధిని పూర్తిగ నిర్ధారణచేసి పంపగలరు. ఇట్టి మందులు మార్చునపుడు ప్రత్యేక చార్జీ యేమియు చేయబడదు స్వయముగగాని, పోస్టుద్వారాగాని సలహాపొందుడు.

నోట్:—

సలహాలను పొందుటకు సదుపాయము.

హెడ్ ఆఫీసు:—289, ఎస్ప్లెనేడ్ బిల్డింగ్సు, చైనా బజారురోడ్డు, సా. కా. 2 మొదలు 4 వరకు.

సిటీబ్రాంచి:—2-4 మౌంటురోడ్డు (బసాటో హోటల్ కు ఎదురుగ) సా. 4 మొదలు 7 వరకు.

ఔషధశాల:—"సీతావిలాస్" నెం. 16 సెంటు జార్జి కెథీడ్రల్ రోడ్డు, గోపాలపేట. ఉ. 8 నుండి 11.

THE MADRAS AYURVEDIC PHARMACY Ltd, P. O. 151, Madras

phone Nos:—3034 & 2737 Tel. Add. 'KALPAM'.
Manager —V RAGHUPATHI B.A., B.L.

భారతదేశమును ప్రోత్సహింపుడు

భారతదేశపు తేయాకును కొనుడు

"చాంద్ మార్కు" "తేయాకు"

భారతదేశపు పెట్టుబడి


భారతదేశపు ఉత్పత్తి

భారతదేశపు పనివారలు

అప్పటముగా భారతదేశీయులచే నిర్వహించబడునది.

బచ్చు శేట్

246, చైనాబజార్ రోడ్ (స్థాపితము 1894) మద్రాసు.



CITROËN

ధరలు "సిట్రోన్" సరసము

4 సిలండర్లు; 6 సిలండర్లు ఫ్రెన్చి మోటారుబండ్లు, బస్సు ఛ్యాసీలు, లారీలు.

బలీయమైన ఇంజన్ - ఉక్కు రేకులతో చేయబడిన బాడి.

50 మొదలు 70 మైళ్లు వేగము.

ఒక గాలన్ పెట్రోలుతో 30 మైళ్లకు తక్కువలేకుండా పోగలిగినది.


కావలసినవారు: మదరాసు మౌంటు రోడ్డులో కార్ హైలు బిల్డింగులో నూతనముగా యేర్పడిన "మోటార్సు లిమిటెడు" కంపెనీవారివద్ద చూడవచ్చును.

నెమలి - కృష్ణమూర్తి బి. ఏ., మేనేజరు.

Wanted Agents in Andhra Districts.










౧. శ్రీమతి బి. లక్ష్మి అమ్మాళుగారు ([illegible]) ౨. శ్రీమతి కమలాబాయిగారు ([illegible])
౩. శ్రీమతి కృష్ణాబాయిగారు ([illegible]) ౪. శ్రీమతి కమలాబాయిగారు ([illegible])














౧. శ్రీ కే. జనార్దనరావుగారు. (కీ) ౨. శ్రీ ఇనటూరి శరభరాజుగారు. (కీ) 3. శ్రీ జవ్వాజి అప్పారావు గుప్తగారు. (కీ)
౪. శ్రీ కొమ్మారెడ్డి సత్యనారాయణమూర్తిగారు. (కీ) ౫. శ్రీ మాణిక్యంగారు. (కీ) ౬. శ్రీ జి. రామచంద్రరావుగారు, యం. ఏ. (కీ)

పాలకురికి సోమనాథకవి; పంచప్రకారగద్య

బండారు తమ్మయ్యగారు

ప్రాచీనాంధ్రవాఙ్మయవ్యాసంగము సెలుంగఁ గోరు వారికిఁ బాల్కురికి సోమనాథుని కృతుల యొక్క సమీమర్శనత మత్యంతావశ్యక మని పలువు రిప్పుడు గుర్తించుచున్నారు. నన్నయభట్టారకునకుఁ బూర్వముండిన యాంధ్రవాఙ్మయము తెలుఁగును సోమ నాథుని కృతులను బట్టి మనము కొంతవఱ కూహింప వచ్చును. ఆంధ్రభాషలో వృత్తరూపమగు పద్యరచనము నన్నయ్యకుఁ బూర్వ ముండినను లేకున్నను మాత్రా గణబద్ధములగు బహువిధపదరచనములును, గద్యరచన ములును నన్నయ్యకుఁ బూర్వము చిరకాలమునుండియే వెలయుచుండినట్లు తలంచు నవకాశములు సోమనాథుని కృతులయందుఁ గానవచ్చును. వెలనాటిచోడుని సభలో మతవివాద మేర్పాటయి మల్లికార్జునపండితుఁ డేఁగు గతి నారని[illegible]ఁ గైవార మొనర్చుచు భక్తు లేతెంచు సందర్భమునఁ జెప్పఁబడిన.—

"శ్రుతి పంచగద్యలు రుద్రానిమహిమ
శతకంబు శివతత్త్వసార మాదిగను
గద్యపద్యంబు లాశాంతఁ జదువుచు
హృద్యంబుగా సత్కవీశ్వరుల్ పొగడ
మది నుబ్బి సంసారమాయాస్తవంబు
పదములు తుమ్మెదపదము ల్ప్రభాత
పదములు పర్వతపదము లానంద
పదములు శంకరపదము ల్నివాళి
పదములు [illegible] గొబ్బి
పదములు వెన్నెలపదము[illegible] సంజ
వర్ణన మఱి గణవర్ణనపదము
లర్ణవఘోషణ ఘూర్ణిల్లుచుండఁ
బాడుచు నాడుచుఁ బరమహర్షమునఁ
గూడి సద్భక్తసంఘుల మేఁగుదేర"

అను వాక్యములనుబట్టి పంచగద్యలవంటి గద్యకృతు లును, తుమ్మెదపదములు ప్రభాతపదములవంటి పద రచనములును బాలఁగాలమునుండియు మన భాషలో నుండియున్నట్లు లూహించుట కెట్టియాటంకము నుండ రాదు. మఱియు సోమనాథుఁడు తన గ్రంథములలో "గద్యపద్యకృతులు" అని తఱుచుగా నుదాహరించు చుండును.

"ఉరుతర<u>గద్యపద్యోక్తులకంటె</u>
సరసమై పరఁగిన జానుతెనుంగు
చర్చింపఁగా సర్వసామాన్య మగుటఁ
గూర్చెద ద్విపదలు గోర్కెదైవార"
(బసవపురాణము)

"బసవన్నమహిమ శుంభద్భక్తియుక్తిఁ
బసరించితివి <u>గద్య పద్యాదికృతుల</u>"

"ఆరూఢగద్య పద్యాది ప్రబంధ
పూరితసంస్కృతభూయిష్ఠరచన
మానుగా సర్వసామాన్యంబు గాదు."

"ఉపమింప గద్యపద్యోదాత్తకృతులుంగాదవిదూరా—
ద్విపదయు పఱియు భావింప సర్గస్థితిలయపాలనచరి

అను వాక్యములవలన మన భాషలోఁ బద్యరచనమున కంటె ముందుగా గద్యరచనము వెలసినట్లును, ఆ గద్య కృతులు తరువాత వెలసిన పద్యకృతులవలెనే సంస్కృత పదభూయిష్ఠములుగా నుండియున్నట్లును, సోమ నాథుఁడు తొలుదొలుత బసవస్తోత్రము లిట్టి గద్య పద్యకృతులలో నొనర్చి, యవి సర్వజనసామాన్యము లయి తన మతప్రచారమున కంతగా నుపకరింపక పోవుటచేఁ దన ప్రధానగ్రంథము లగు బసవపురాణపండితా రాధ్యచరిత్రములను నాంధ్రజనసామాన్యమగు ద్విపదలోఁ గూర్చినట్లును దలంపనగును. మల్లికార్జునపండితుఁడు గూడ నిట్టి గద్యకృతులను గొన్నిటిని గూర్చియుండెను.

"...గద్యపద్యసమితి శివుని మహిమఁ దెల్పినట్టి మల్లికార్జునపండితయ్యగారిఁ దలఁతు ననుదినంబు"

(అనుభవసారము)

"ఉత్పత్తిస్థితి లింగోద్భవు దేవు
గద్యంబు నానొక్క-గద్యంబు చెప్పి."

"పాంచభౌతికపంచ పంచేంద్రియ ప్ర
పంచదుఃఖ మణిఁచుఁ బంచగద్యలను." (పం. చ.)

కాని యీగద్యకృతుల స్వరూపస్వభావము లెట్టివి? గద్య మన వచన మనునర్థమున మన మిప్పుడు వ్యవహరించుచున్నాము. మన లాక్షణికులుకూడ నిట్లే నిర్వచించినారు.—

"గీ. పరఁగుఁ గవిత గద్యపద్యంబు లనఁ బాద
కల్పనంబు వలదు గద్యమునకు
పాదనియతి నొప్పఁ బద్యంబు; లవియు వృ
త్తములు జాతు లనఁగ నమరుఁ గృష్ణ!"

"క. కనుఁగొనఁ బాదరహితమై
పనుపడి హరిగద్దెవోలె బహుముఖరచనం
బున మెఱయు గద్య మది దాఁ
దెనుఁగుకృతుల వచన మనఁగ దీపించుఁ గదా"

౧. శ్రీ కె. జనార్దన తనఛందోదర్పణమున గద్యలక్షణ
౨. శ్రీ కొమ్మరెడ్డి సత్యనారాయణ సమస్తభువనరక్షాదక్ష శ్రీ పుండరీకాక్ష, భుజగపతిసింహాసనారూఢ, సురనికరమకుటతటఘటితసురుచిరమణిగణప్రభావిభాసితపాదపీఠ ......"

ఇత్యాదిగా లక్ష్యము నుదాహరించినాఁడు. భీమకవి, అప్పకవి, చిన్నకోటపెద్దన మున్నగువారు గూడ నిట్లే పాదనియతి గలది పద్య మనియు, అది లేనిది గద్య మనియు నిర్వచించినారు. కాని మన సోమనాథుని గద్యకృతు లిందుకుఁ గొంత విలక్షణముగా నున్నవి. అనంతుఁ డుదాహరించిన గద్యములవంటివానినే కాక మాత్రాగణబద్ధము లయి యొకవిధ మయిన పాదనియతి గల లఘురచనములనుగూడ నాఁడు గద్యములుగనే గణించినట్లు కానవచ్చుచున్నది. (బసవపురాణపండితారాధ్యచరిత్రములలో నాశ్వాసములచివర నీతఁడు వ్రాసిన గద్యలుకూడ వచనములోఁ గాక ద్విపదలోఁ గూర్పఁబడినవి) ఈతని గద్యకృతుల స్వరూపస్వభావములను గొంతవఱకుఁ జర్చించుచు "పాలకురికి సోమనాథకవి: గద్యకృతులు" అను వ్యాసము నిదివఱలో ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికలో (సం 15 సం 5, 6.) ప్రకటించి యుపలబ్ధము లయిన యాతని గద్యకృతులను ముందు క్రమముగఁ బ్రకటింతు ననికూడ వ్రాసియుంటిని. బసవపురాణపీఠికలో శ్రీ ప్రభాకరశాస్త్రిగారీ గద్యకృతుల యాద్యంతములను మచ్చునకుఁ జూపియున్నారు. ఉదాహరణగ్రంథములలోఁ బ్రాచీనమగు నీతని బసవోదాహరణమును శాస్త్రిగారు భారతిలో సమగ్రముగఁ బ్రకటించియున్నారు. సోమనాథుని గద్యకృతులలోఁ బ్రధానమగు పంచప్రకారగద్య నిప్పుడు ప్రకటించుచున్నాను. అయిదు విధములగు గద్యరచనము లిందుండుటచే దీని కీపేరు పెట్టినట్లు తోఁచుచున్నది. మల్లికార్జున పండితుని పంచగద్యలుకూడ నిట్టివే కాఁదగును. అనంతుఁడు చెప్పినట్లు లిట్టి గద్యరచనములు బహుముఖములుగా నుండు నని తోఁచుచున్నది. పాఠకు లీగద్యమును బరికించి తిన్నాలమున సోమనాథుని గద్యకృతుల స్వరూపస్వభావములను గొంతవఱకు గ్రహింతురు గాక!

పంచప్రకారగద్య

శ్లో. స్వస్తి శ్రీప్రమథావ్యయో త్తమశిలా
ద శ్రీ మునీంద్రాత్మజః
శ్రీకంఠప్రతిబింబమూర్తి రనఘ
శ్శ్రీనందినాథో విభః,
తస్యాంశోద్భవ! దండనాథ! బసవ
శ్రీనామధేయప్రభో
త్వత్కారుణ్యతరంగిణం మయి సదా
నిక్షిప్యతాం వీక్షణమ్.

౧

జయ జయ, బసవ— శ్రీమన్మహావృషభేం ద్రావ తార-సమంచితవీరమాహేశ్వరాచారసార - ప్రమథగణాలంకార-జగత్త్రయాధార-దేవబసవా! (౧)

నిరాకుల నిరర్గళ నిరతిశయ నిజభక్తితాత్పర్య శరణగణ చరణారవింద మకరంద ధారాభిషేక సంగత మంగళాలంకారవిరచితోత్తమాంగ - అనవరత సుఖానుషంగ - జ్ఞానవైరాగ్యైశ్వర్య విభ్రాజిత గుణోత్తుంగ-సకల లోకప్రసారితకీర్తికాంతాభుజంగ- దేవబసవా! (౨)

అనర్గళ జ్ఞాన దుర్గాంతర్గత మార్గభ్రష్ట నికృష్ట నానాయోని పరిపీడిత జన్మజరామరణ వైదిక వైష్ణవ జైన బౌద్ధ చార్వాక మాయావాది దుష్టమృగ విసర విశసన వినోద వివిధ లుబ్ధకాయమాన విక్రమోద్దండ- శివసమయపరిపాలన (ప్రచండ)-అణిమాద్యష్టగుణమణి గణకరండ-ఖండితకందర్పకోదండ- దేవబసవా! (3)

అవికల దనుజ మనుజ దివిజేంద్ర చంద్రోపేంద్ర వాణీంద్ర మునీంద్రాది పశుగణ ప్రమథగణ సంభావనీయాగణ్యపుణ్య -దూరీకృతత్రైగుణ్య - సకలమాహేశ్వరాగ్రగణ్యా—చతుర్దశభువనవరేణ్యా— దేవ బసవా! (౪)

నివృత నకలేంద్రియప్రచుర నిరతిశయ సముచ్ఛ్రయ మానస పరమసుఖ నివేశ శివ యోగ నిద్రా సమయ సమాగత దౌవారికవిదారిత ప్రత్యాగత జంగమ లింగ సుగతగమనాగమన నిజప్రాణ—వీరమాహేశ్వరాచార సత్ప్రాణ-అధరీకృతాన్యసమయానంపాదితతర్క పురాణ_అనవరతాభ్యుదయపరమకల్యాణ-దేవబసవా!(౫)

సమధిగతసామవేదసంజాతసప్తస్వరోద్యోతవిభ్రాజిత దేశిమార్గ సముల్లసిత సాలంకార గానకళాకలాప సముద్దిష్ట నిరూపితోత్తమలింగ నాయక— అభీష్టఫలదాయక-భక్తిభాండాగారసంపద్విధాయక— ప్రణమిత చెన్న బసవ దండనాయక— దేవ బసవా! (౬)

సకల వేదాంతాపాదిత లింగప్రసాద విముఖ మదోన్మత్త నిషాదసంహారకారణ ధారణ ప్రత్యక్ష లలాటేక్షణ— అసహసమీక్షణనిదృత్య విపదభక్షణ—సకల జగదవనకళావిచక్షణ—సంచితసద్భక్తిలక్షణ_జంగమావతార సంగమేశ్వర (నిరూపిత)లలాటలిఖిత తృతీయేక్షణ— దేవ బసవా! (౭)

అఖర్వ భక్తి నిర్వాహ నిర్వికల్ప నిర్వ్యాజ క్రియా విక్రమ సంపన్న సముచిత శివార్చాప్రాణాభిమాన— మాని తానర్ఘ్య మణిగణ భాస్వదాముల్య రత్నఖచిత (స్వర్ణ) రజతాలంకారహార భవ్య దివ్యాంబర వరతురగాందోళికా రథాది పరికల్పిత జంగమసపర్యా సమాగత భూతిశాసన రుద్రాక్షమాలికాలంకార నమస్కార ప్రచుర వేష లాంఛన—సన్నిహితవార్తాశ్రవణ లింగ జంగమస్వరూపణ విశ్వాసనికేతన—నిరవధిభక్తి పరితోషిత పురాతన—దురితనికురంబవిదూర నిస్తరంగాంతరంగ నిరాకృత మకరకేతన— దేవ బసవా! (౮)

౨

అపిచ మహామహిమోన్నతవిభవా—భవపాశోత్కర శాతలవిత్రా—విత్రాసిత విజ్జలధరణీశా—ధరణీశ ప్రకరార్చిత చరణా—చరణద్యుతిజిత కోమలపద్మా— పద్మభవప్రముఖామరవినుతా — నుతగాంధర్వసుఖస్ఫురితాంగా—అంగసంగ వికారవిరహితా—హిత శివయోగానంద సుఖాశ్రమ—ఆశ్రమధర్మా ధర్మవివర్జిత—జితమదవిహ్వలమానుషజన్మా—జన్మ జరామరణాదివిదూరా— దూరనిరాకృత భవసంసర్గా — సర్గస్థితిలయపాలనచరి

తా—చరితార్థాఖిలజంగమభక్తా— భక్తజనాంతఃకరణ నియుక్తా—దేవబసవా !

3

జయ జయ నిరవధినిర్మలగాత్రా—జయ జయ దురితలతాచయదాత్రా—జయ జయ కేవలభక్తి కళత్రా—జయ జయ భావాతీతచరిత్రా—జయ జయ తనుగుణ పరిపదమిత్రా—జయ జయ వివిధేంద్రియ మదశాత్రా—జయ జయ సద్గుణ మణిగణపాత్రా— జయ జయ భవదుఃఖాబ్ధివహిత్రా—జయ జయ వీరాచారాచార్యా—జయ జయ చారు పురాతనచర్యా— జయ జయ నందీశ్వర గాంభీర్యా—జయ జయ వందిత మునిగణవర్యా—జయ జయ నిగమోదితసౌదర్యా— జయ జయ సజ్జనహితసత్కార్యా—జయ జయ జగదవనకళాధుర్యా—జయ జయ జంగమభక్తిసపర్యా— జయ జయ బిజ్జల నిరసనశౌర్యా—జయ జయ శరణ గణాలంకారా—జయ జయ పరమవ్యోమ విహారా— జయ జయ కారుణ్యామృతపూరా—జయ జయ వీర వ్రతవిస్తారా—జయ జయ పరివ్రాత జనమందారా— జయ జయ చిత్తజమద సంహారా—జయ జయ సుమహా తత్త్వాధారా—జయ జయ సముదిత లింగకుమారా— జయ జయ భక్తపదాంబుజభృంగా—జయ జయ మంగళ మహిమోత్తుంగా—జయ జయ లింగేంద్రియసర్వాంగా— జయ జయ నవరస వర్ధనరంగా—జయ జయ ధవళిత—కీర్తిభుజంగా—జయ జయ సాక్షాచ్ఛ్రీగురులింగా— దేవ బసవా!!

౪

జయ దురిత పరిహరణ—జయ సుకృత పరిచరణ—జయ నిశ్శ్రితరవికిరణ—జయ సుకవికృతి కలిత—జయ వికచముఖలలిత—జయ వినయనయ మిళిత—జయ విజితభవనదన — జయ సుజనగణ వదన—జయ నిగరణితమదన— జయపరమసుఖసహిత-జయవిషయ.........గుణరహిత - జయ వృషభపదమహిత— దేవబసవా!

౫

జయ శివరంజన—జయ భవభంజన—జయ కరుణాకర—జయ పరభీకర—జయ మితభాషణ—జయ శ్రీపోషణ-జయ గుణరాజిత-జయ గణపూజిత—జయ జయ శ్రీబసవదండనాథ! నమస్తే నమస్తే నమస్తే నమః—

శ్లో. బసవస్య కృపామూర్తే స్సోమనాథప్రసాదినః,
అనవద్య మిదం గద్యం నిరంతరజగన్నుతమ్.

పంచప్రకారగద్య సంపూర్ణమ్.

సుబంధువు

శ్రీ అమరవాది హనుమచ్ఛాస్త్రిగారు, యమ్. ఏ.

గీర్వాణసారస్వతప్రపంచములో సుబంధుమహాకవి ప్రఖ్యాత గద్యప్రబంధకారుడై వెలయుచున్నాడు. సంస్కృతభాషలో రచింపబడిన నవలలలోన దొలుకొల్తది సుబంధుకృతమగు వాసవదత్తయే.

కాళిదాసాదిమహాకవులవలె ఈసుబంధుకవిని గురించికూడ నెక్కువగ దెలియవచ్చుటలేదు. బాణునికి బూర్వమందున్న యేకావ్యకర్తలయొక్కయు కాలనిర్ణయవిషయమున నిదమిత్థమను నిష్కర్షకాధారములు లభించుటలేదు. కావుననే సుబంధుకాలమును నిర్ణయించుట కష్టతర మయిపోయినది.

"సుబంధు" నామము మొట్టమొదట ఋగ్వేదసర్వానుక్రమణికలో గానవచ్చుచున్నది. అందు గోపాయన (లోపాయన) పుత్రుడైన 'సుబంధు' ఋగ్వేద ద్రష్టలలో నొకడని చెప్పబడి యున్నది. ఐనను వాసవదత్తారచయితృసంకేతమగు సుబంధుపదమునకును, ఈసుబంధుపదమునకు నెట్టిసంబంధము గూడ లేదనియు చెప్ప నొప్పు.

లౌకికవాఙ్మయస్వరూపములో సుబంధుమహాకవిని గురించిన ప్రసక్తి యెక్కువలేదు. ఉన్నవానిలోపల ప్రాచీనతమమై ముఖ్యతమమైనది బాణుని హర్షచరితలో గాంచబడుచున్నది.

"కవీనా మగల ద్దర్పో నూనం వాసవదత్తయా
శక్త్యేవ పాండుపుత్రాణాం గతయా కర్ణగోచరమ్."
—ఉపోద్ఘాతము, శ్లో. ౧౨.

బాణుడు తనరెండవకృతియగు కాదంబరిలో గూడ "ఇయ మతిద్వయీ కథా" అని చెప్పియున్నాడు. "అతిద్వయీ" యనుపదమునకు "వాసవదత్తాబృహత్కథల నతిశయించినది" యని విమర్శకు లర్థము చెప్పుచున్నారు.

బాణునితరువాత అష్టమశతాబ్ద్యపరభాగమున జీవించియుండిన, వాక్పతికవి, తనప్రాకృతకావ్యమగు "గౌడవహో" నిట్లు పలికియున్నాడు,

*"భాసమ్మి జలణమిత్తే కాంతీదేవే అజస్స రహుఅరే
సోబంధవే అబంధమ్మి హారియందే య ఆనందో."

1200 A. D. ప్రాంతమువాడైన కవిరాజు తన రాఘవపాండవీయములో—

"సుబంధు ర్బాణభట్టశ్చ కవిరాజ ఇతి త్రయః
వక్రోక్తిమార్గనిపుణా శ్చతుర్థో నోపలభ్యతే."
—౧-౪౧. శ్లో.

అని సుబంధువును ప్రశంసించినాడు. ద్వాదశశతాబ్దిలోనివాడే యగు మంఖకవియొక్క శ్రీకంఠచరితమం దొకశ్లోక మిట్లున్నది.

మేంఠే స్వర్ద్విరదాధిరోహిణి వశం యాతే సుబంధౌ విధేః
శాంతే హంత చ భారవౌ విఘటితే బాణే విషాదస్పృశః,
వాగ్దేవ్యా విరమంతు మంతువిధురా ద్రాగ్ దృష్టయ శ్చేష్టతే
శిష్టః కశ్చన స ప్రసాదయతి తాం యద్వాణిసద్వాణినీ.

ఇతనికి రెండు శతాబ్దముల తరువాత నున్న శార్ఙ్గధరుడు తన పద్ధతిలో నవమశతాబ్దివాడగు రాజశేఖరుని గూర్చి ప్రశంసించియున్నాడు. అందొకశ్లోకములో నీరీతి లిఖింపబడియున్నది.

"భాసో రామిలసోమిలౌ వరరుచిః శ్రీసాహసాంకః కవి
ర్మేంఠో భారవికాళిదాసతరలాస్స్కంద స్సుబంధు శ్చ యః,
దండీ బాణదివాకరౌ గణపతిః కాంత శ్చ రత్నాకరః
సిద్ధా యస్య సరస్వతీ భగవతీ కే తస్య సర్వేఽపి తే."

సదుక్తికర్ణామృతములోను వల్లభదేవుని సుభాషితావళిలోను, రాజశేఖరకర్తృకముగ నుదాహరింపబడియున్న శ్లోకములో సుబంధుప్రశంస కలదు.

*"సుబంధౌ భక్తి ర్నః క ఇహ రఘుకారే న రమతే
ధృతి ర్దాక్షీపుత్రే హరతి హరిచంద్రోఽపి హృదయమ్,

---

* "జ్వలనమిత్రుడైన భాసునియందును, కాంతిదేవుడైన రఘు(వంశ) కారునియందును, సుబంధుకృతియందును, హరిచంద్రునందును, నిరతిశయానందముకలదు" అని శ్లోకార్థము.

* దాక్షీపుత్రుడన పాణినియనియు, రఘుకారుడనే రఘువంశకర్త యయిన కాళిదాసనియు గ్రహించునది.

విశుద్ధోక్తి శ్శూరః ప్రకృతిమధురా భారవిగిరః
తథా ఒప్యంతర్మోదం కమపి భవభూతి ర్వితను తే."

16 వ శతాబ్దమున నుండిన వేమభూపాలు నాశ్రయించియున్న వామనభట్టబాణుడు తన వీరనారాయణచరితమందు (వేమభూపాల చరితమందు) నొకశ్లోకములో శ్లేషరూపముగ స్తుతినొనరించి యున్నాడు. ఆశ్లోకమిది:

"ప్రతికవిభేదనబాణః కవితాతరుగహనవిహరణమయూరః,
సహృదయలోకసుబంధు ర్జయతి శ్రీభట్టబాణకవిరాజః."

ఇట్టి వింకను గొన్ని గలవు గాని యీ వివరణములలో సిద్ధాని యందును సుబంధువునుగూర్చి విశేషించి తెలియదగినయంశ మొక్కటియు లేదు. ఈగ్రంథము లన్నిటికంటెబూర్వికుడు వాసవదత్తాకారు డనిమాత్రమే వీనివలనను విదిత మగుచున్నది.

16 వ శతాబ్దమునాటివాడగు బల్లాలకవి తన భోజప్రబంధము నందు నేకాదశశతాబ్దమున ధారానగరమును బాలించిన భోజరాజుచరిత్రము వర్ణించియున్నాడు. అందులో భోజుని యాస్థాన మయిదు వందల విద్యాధికులచే నలంకరింపబడిన దనియు, వారిలో పదిముగ్గురు మాత్రమే ప్రాముఖ్యము వహించిరనియు నందు సుబంధుమహాకవి యొకడనియును రచింపబడియున్నది. భోజప్రబంధముయొక్క ప్రతు లన్నియుబరిశీలించి చూడగా, ఈ విద్వాంసులయొక్క సంఖ్యావిషయములో పరస్పరభేదము గానవచ్చుచున్నది. అట్లగుటచే నీవాక్యమంతి విశ్వాసపాత్రముగ దోపకున్నది.

ఇక సుబంధుకాలనిర్ణయమున కాధారభూతమగు నే యంశము లేవైనను వాసవదత్తాగ్రంథరాజములో నున్నవేమో పరిశీలింప వలసి యున్నది. ఈగ్రంథములో వాత్స్యాయన కామసూత్రములు, భారతీయ నాట్యశాస్త్రము, శ్రీమద్రామాయణము, మహాభారతహరివంశములు, మొదలైన మహాగ్రంథములేగాక న్యాయ మీమాంసాదర్శనములు, బౌద్ధజైనమతములుగూడ పేర్కొనబడియున్నవి. అయినను, కాలనిర్ణయమున కీవిషయ మంతగా దోడుపడుట లేదు.

వాసవదత్తోపోద్ఘాతములోని పదియవశ్లోక మీసందర్భమున నుపకరించునేమో కనుగొనవలయును. ఆశ్లోక మిది—

"సారసవత్తా విహతా నవకా విలసంతి చరతి నో కంకః,
సరసీవ కీర్తిశేషం గతవతి భువి విక్రమాదిత్యే."

ఇందులో స్తుతింపబడిన విక్రమాదిత్యుడు పూర్వ ముజ్జయినిలో రాజ్యపాలన మొనరించినవాడును, శకపురుషుడును నని తలంపబడు విక్రమార్కుడు కాడేని డనుటమాత్రము స్పష్టము. అసలట్టివాడొక డున్నాడా? అనిరే విమర్శకుల సందేహము.

ప్రాచీన భారతదేశచరిత్రలో, విక్రమాదిత్యబిరుదవిభ్రాజితులగు చక్రవర్తు లిరువు రుండిరని వ్రాయబడియున్నది. మొదటివాడు 374-413 (క్రీస్తుశకము) రాజ్యముచేసిన ద్వితీయచంద్రగుప్త చక్రవర్తి. ద్వితీయుడు యశోధర్మనాముడు. ఈ నృపాలుడు విక్రమాదిత్య బిరుదము వహించి 533 సంవత్సరమున మాళవరాజ్యస్థాపన మొనర్చి 583 సం. వఱకు దానిని పరిపాలించినవాడు. సుబంధుకవి ఈ యశోధర్ముని కాలమువాడే యని యనేకులు పాశ్చాత్యపండితు లభిప్రాయపడుచున్నారు. పై శ్లోక మాధారముచేసికొని, యిట్లు నిర్ధారణము సేయుట కేవల సాహసకార్య మని కొందరు విమర్శకుల తలంపు.

వాసవదత్తకు టీక వ్రాసినవారలలో సుప్రసిద్ధుడైన 'నగసింహవైద్య' యను నాతడు గ్రంథకారునిగురించి యిట్లు పలికి యున్నాడు:—

"కవి రయం విక్రమాదిత్యసభ్యః; తస్మిన్ రాజ్ఞి లోకాంతరప్రాప్తే ఏతన్నిబంధం కృతివాన్." వాసవదత్తయొక్క దక్షిణదేశప్రతిలో సుబంధుకవి "శ్రీ వరరుచిభాగినేయః" అనియున్నది. ఈ వాక్యమునకును, భోజప్రబంధములోని "వరరుచిసుబంధువులు సమకాలికులు" అన్నదానికిని, ఏకవాక్యత సమపట్టుచున్నది. అయినప్పటికిని కాలనిర్ణయసందర్భమున నీయంశము లంత తృప్తికరములు కాజాలవు.

ఈ కవికాలనిర్ణయమునకు శాసనాధారమైన దెక్కడను లభించుటలేదు. క్రీ. శ. 1158 సంవత్సరపునాటిదగు బాలగామియొద్ద లభించిన కన్నడశాసన మొకదానిలో మాత్రము సుబంధునామ ముదాహరింపబడియున్నది*. ఇంతమాత్రమున నిది యొక్కను ప్రయోజనకారి కాజాలదు. ద్వాదశశతాబ్దమునాటికి సుబంధుకీర్తి దక్షిణదేశమందు సైతము విస్తరించినదని మాత్ర మిందువలన విదితమగుచున్నది.

వాసవదత్త నంతయు బరిశీలింపగా కాలనిర్ణయమున కాధార మొకచోట దొరకుచున్నది. ఒక సందర్భములో సుబంధుమహాకవి,

"బౌద్ధసంగతి మి వాలంకారభూషితాం"

అనియు,

"న్యాయస్థితి మివ ఉద్యోతకరస్వరూపాం"

అనియు వర్ణించియున్నాడు.

ఇందు మొదటిదానిలో బౌద్ధాచార్యుడగు ధర్మకీర్తియొక్క "బౌద్ధసంగత్యలంకార" మను గ్రంథమునకు సూచన కలదని నిరూపింపబడుచున్నది. ఈధర్మకీర్తి, క్రీ. శ. 671-695 సంవత్సరములమధ్య హిందూదేశమున కేతెంచిన 'ఇట్సింగ్' అను విదేశ

* Vide, Mysore inscriptions (Rice) p. 111, Bangalore 1879

యాత్రికునిచే గొనియాడబడియున్నవాడు. కావున తత్పూర్వకాలికు డగుచున్నాడు.

రెండవ యుపమానములో న్యాయాచార్యుడైన యుద్యోతకరునికి సూచన యున్నదని గుర్తింపబడుచున్నది. ఈ యుద్యోతకరుడు బౌద్ధదిఙ్నాగుని మతమునకు ఖండనరూపమయిన న్యాయవార్తికగ్రంథము వ్రాసియున్నాడు. దిఙ్నాగాచార్యుడు 520-600 A. D. కాలమువా డనునది నిశ్చితపూర్వమైన విషయము. అట్లగుట నుద్యోతకరుడుగూడ, షష్ఠశతాబ్దాపరభాగమునకంటె ముందు జీవించి యుండ డనుట ధ్రువము.

ఈ పైరెండువిషయముల బరికించినచో సుబంధువుయొక్క కాలము కొంచె మించు మించుగా నిర్ణయింపవచ్చును. అతని జీవితకాలాద్యంతముల నిర్ణయించుటలో బాణుని హర్షచరిత్ర, ఉద్యోతకరుని న్యాయవార్తికము ప్రమాణము లగుచున్నవి. బాణుడు తన హర్షచరితమును 640 సంవత్సరప్రాంతములలో రచించినట్లు సాధింపబడియుండుటచే తత్పూర్వమే సుబంధువు తన వాసవదత్తను వ్రాసియుండవలయు ననునంశము సిద్ధించుచున్నది. ఇట్లే యుద్యోతకరుని గూర్చిన ప్రస్తావన గలదు గాన, వాసవదత్త న్యాయవార్తికరచనాకాలానంతరము రచియింపబడి యుండవలయునని నిర్ధారిత మగుచున్నది. కావున సుబంధువు తన వాసవదత్తను, ప్రాయశః, 606-612 సంవత్సరములమధ్య వ్రాసియుండె ననుట న్యాయ్యము.

ఏదోవిధమున కాలము నిర్ణీత మయినను, దేశము నిర్ణయించుట దుస్సాధ్యము. భోజప్రబంధము ననుసరించి భోజుని సభాస్తారుడుగాన సుబంధువు ధారానగరమున గ్రంథరచన మొనర్చెనని యంగీకరించుట యుక్తియుక్తముగా దోచుట లేదు.

సుబంధుకవియొక్క జీవితాంశము లేవియు, విశేషముగ మనకు లభింప లేదు. వాసవదత్తలోని యుపోద్ఘాతములో దనను గురించి "సుజనైకబంధు" అని చెప్పుకొని యున్నాడు. కావ్యమునకు వ్యాఖ్యానముజేసిన 'శివరామ' పండితు డీమాటకు "మంచివారలకు హితుడు" అని యర్థము జేసియుండ, పాశ్చాత్యపండితులు "సుజననామునికి సోదరుడు" అను నర్థము గల్పించియున్నారు. ప్రాకృతవ్యాకరణకర్తయగు వరరుచి కీకవి భాగినేయుడని యొకప్రతీతి గలది ముందు జెప్పబడియున్నది. కాని యయ్యది విశ్వాసజనకము గాలేదు. కాశ్మీరబ్రాహ్మణు డీకవియని గూడ జనశ్రుతి యొకటి ప్రచారములో నున్నది.

వాసవదత్తగాక యితరగ్రంథము లేవియు సుబంధువు రచించినట్టు తోపదు. శార్ఙ్గధరపద్ధతి, సుభాషితావళి, పద్యావళి, ఇత్యాది గ్రంథములలో సుబంధుకృతములుగ నుదాహరణము లీయబడియున్నవియు వాసవదత్తనుండియే గైకొనబడియున్నవి. ఇది యిట్లుండ 'హాల్' అను పాశ్చాత్యపండితునిచే షాజహాన్ కాలమునకు జెందిన 'వేణీదత్త' కవికృతమగు 'పద్యవేణి' యను గ్రంథమున నున్నదనియు, 'సుబంధు' రచితమనియు నీక్రిందిశ్లోకభాగ ముదాహరింపబడుచున్నది.

"అక్షమాలాప వృత్తిజ్ఞా కుశాసన పరిగ్రహా,
బ్రాహ్మీవ దౌర్జనీ సంస ద్వందనీయా సమేఖలా."

కొంతకాలమువఱకు నీశ్లోకము సుబంధువుదే యని యందరనుకొనిరి గాని యిటీవల విమర్శకుల కృషిచే నియ్యది త్రివిక్రమభట్టకృతిమగు నలచంపూగ్రంథమునందలిదిగా నిరూపింపబడినది.*

వాసవదత్త:— పెక్కు ప్రతులలో వాసవదత్త 'ఆఖ్యాయిక' యనియే పేర్కొనబడియున్నది. ఆఖ్యాయిక యనునది గద్యకావ్యములలో నొక భేద మనియు, దాని కుదాహరణము హర్షచరిత మనియును ఆలంకారికులు చెప్పుచున్నారు. బాణకవి యీ సుబంధుకృతి నాఖ్యాయికగనే గ్రహించియున్నాడు. విశ్వనాథకవిరాజు తన సాహిత్యదర్పణములో నాఖ్యాయికా లక్షణ మిట్లు నిర్వచించినాడు.

"ఆఖ్యాయికా కథావ త్స్యాత్ కవేర్వంశానుకీర్తనం,
అస్యా మన్యకవీనాం చ వృత్తం గద్యం క్వచిత్ క్వచిత్.
కథాంశానాం వ్యవచ్ఛేద ఆశ్వాస ఇతి బధ్యతే,
ఆర్యావక్త్రాపవక్త్రాణాం ఛందసా యేనకేనచిత్.
అన్యాపదేశే నాశ్వాసముఖే భావ్యర్థసూచనమ్."
—6. పరిచ్ఛేదము. 334-335

కథయనునది రెండవభేదము. బాణుని కాదంబరి దీని కుదాహరణము. సాహిత్యదర్పణకారుడు కథాలక్షణ మిట్లు తెల్పియున్నాడు:

"కథాయాం సరసం వస్తు గద్యైరేవ వినిర్మితం,
క్వచి దత్ర భవే దార్యా క్వచి ద్వక్త్రాపవక్త్రకే,
ఆదౌ పద్యై ర్నమస్కారః ఖలాదే ర్వృత్తకీర్తనమ్."
—6. పరిచ్ఛేదము. 332-333

ఈ లక్షణప్రకార మాలోచించినచో వాసవదత్తను కథగా పరిగణించుటయే న్యాయ్యము. ఏలన, ఆఖ్యాయిక కవసరమగు నుచ్ఛ్వాసము లిందు లేవు. పైగా కథ కవసరమగు "ఆదియందు ఖలాదివృత్తవర్ణన" మిందు గానవచ్చుచున్నది. వాసవదత్తాకాదంబరీలకు గల యన్యోన్యసాదృశ్యము వాసవదత్తాహర్షచరితలకు గల పరస్పరభేదమును బురస్కరించుకొని వాసవదత్త ఆఖ్యాయిక కాదనియే నిర్ణయింపబడుచున్నది. కావున కథావిశేషమనుటయే యుక్తము.

* Vide R. Krishnamachariar's introduction to Vasavadatta p. p. 39-40.

అయినను దండి చెప్పినట్లు * "కథాఖ్యాయిక యేకజాతిరేవ" యను భావముతో వాసవదత్తను ఆఖ్యాయిక యనవచ్చును. లేదా కథ యని చెప్పవచ్చును.

సుబంధుకవిత్వము మిక్కిలి ప్రౌఢమై అలంకారాదిశోభితమై యలరారుచున్నది. వాసవదత్తలో గథాసంవిధానమున కంత ప్రాముఖ్య మున్నట్లు తోపదు. ఇతివృత్త మంతయు గుణాఢ్యుని బృహత్కథ ననుసరించి కూర్పబడినది. కథాసూత్ర మాధారము చేసికొని సుబంధువు తన రచనాసామర్థ్యము నంతయు విశదీకరించి యున్నాడు. గంభీరాకృతుల వర్ణింపనపట్టున సుబంధువుయొక్క యత్యద్భుతశక్తి వెల్లడియగుచున్నది. "నదులు, పర్వతములు, బారులుదీర్చిన సేనావాహిని" ఇత్యాదుల వర్ణనము సంస్కృతసారస్వతమునం దసమానమైనదై శోభిల్లుచున్నది.

సుబంధుకవి తన ప్రబంధ మంతయు 'గౌడీ' రీతిలోనే రచించియున్నాడు. ఆలంకారికులు గౌడీరీతి కుండవలసినవని నిర్ణయించిన గుణము లన్నియు వాసవదత్తలో నిరూపింప బడియున్నవి. ఆలంకారికు లీక్రిందివిధమున, 'గౌడీ' రీతిని పలువిధముల నిర్వచించి యున్నారు.

"ఓజః ప్రకాశకై ర్వర్ణై ర్బంధ ఆడంబరః పునః
సమాసబహులా గౌడీ......"

అని సాహిత్యదర్పణకారుడు.

"ఓజఃకాంతిమతీ గౌడీయా" †

అని వామనకావ్యాలంకార సూత్రవృత్తి.

"శ్లేషః ప్రసాద స్సమతా మాధుర్యం సుకుమారతా
అర్థవ్యక్తి రుదారత్వ మోజఃకాంతిసమాధయః,
ఇతి వైదర్భమార్గస్య ప్రాణా దశగుణాః స్మృతాః,
ఏషాం విపర్యయః ప్రాయో దృశ్యతే గౌడవర్త్మని."

అని ఆచార్యదండి.

ఇన్ని లక్షణములును వాసవదత్తలో గానవచ్చుచున్నవి. సుబంధువున కలంకారప్రియత్వము మెండు. అలంకారగర్భితము కాని వాక్యమే లేనట్లు తోచుచున్నది. ఈయలంకారములలో ముఖ్యమైనవి, శ్లేష, ఉత్ప్రేక్ష, విరోధము, అతిశయోక్తిమొదలైనవి. గీర్వాణవాఙ్మయములోని శ్లేషకవితారచనకు సుబంధువు మొదటివా డనవచ్చును. బాణుడు తన కవితాపద్ధతియం దంతటను సుబంధువును విశేషముగ ననుకరించియే యున్నాడు. ఈతని గ్రంథములో ప్రతిపదమందును శ్లేష యుండకేయున్నది. గ్రంథాంతమున దీనిని గురించి తానే,

"సరస్వతీదత్తవరప్రసాద శ్చక్రే సుబంధు స్సుజనైకబంధుః,
ప్రత్యక్షరశ్లేషమయప్రపంచవిన్యాసవైదగ్ధ్యనిధిం ప్రబంధమ్."

అని చెప్పుకొనియున్నాడు.

ఇతనిలో శ్లేష అతిదై యొకప్పుడు పాఠకుని మనస్సునకు విసువు గల్గించునట్టిది గూడ యగుచున్నది. కనుకనే రాఘవపాండవీయ కర్తయగు, "కవిరాజు" తమ యుద్గురిని వక్రోక్తిమార్గనిపుణులుగా బ్రశంసించినాడు.

ఇక నీతనిగ్రంథమునుండి కొద్దిగ నలంకారము లుదాహరింపబడుచున్నవి.—

శ్లేష కుదాహరణము:—

"వానరసేనామివ సుగ్రీవాంగదశోభితాం."

విరోధాభాసః:—

"అగ్రహేణాపి కావ్యజీవజ్ఞేన."

ఉత్ప్రేక్ష:—

"దధిసవశే కాలకుపణకగ్రాస పిండఇవ, నిశాయమునాఫేనపుంజఇవ, మేనకానఖమార్జనశిలాశకలఇవ.. ..."

మాలాదీపకాలంకారము:—

"భుజబంధేన కోదండం, కోదండేన శరాః, శరై రరిశిరః."

రూపకాతిశయోక్తి:—

"విలోచనేందీవరభ్రమరపంక్తిభ్యాం, ముఖమదనమందిర తోరణాభ్యాం, రాగసాగరవేలాభ్యాం, యౌవనరత్నకలాసికాభ్యాం, భ్రూలతాభ్యాం, విరాజమానాం" ఇత్యాదులు—

శబ్దాలంకారములలో సుబంధువుమనస్సునకు వచ్చినవి యమకానుప్రాసములు:—

యమకము:—

"ఆందోళితకుసుమకేసరే కేశరేణుముషి రణితమధుమణీనాం రమణీనాం వికచకుముదాకరే ముదాకరే"

అనుప్రాసము:—

మదకలకలహంససారస రసితోద్భ్రాంతాః కూటవికట పుచ్ఛచ్ఛటా వ్యాధూత వికచకమలఖండ విగళిత మకరందబిందు సందోహసలిలయా......ఉపకూలసంజాత వకనికుంజపుంజిత కులాయకుక్కుట ఘుటఘుటాత్కార ఘైరవతీరయా......"

---

* "తత్కథాఽఽఖ్యాయికే త్యేకాజాతిః సంజ్ఞాద్వయాంకితా" —కావ్యాదర్శము, ప్రథమపరిచ్ఛేదము.

† "ఓజః కాంతిశ్చ విద్యేతే యస్యాం సా, ఓజఃకాంతిమతీ గౌడీయానామ రీతిః, మాధుర్యసౌకుమార్యయో రభావాత్, సమాసబహులా, అత్యుల్బణపదాచ" అని వామనుని సూత్రార్థవృత్తి (వివరణము.)

మేము ప్రచురించిన కొన్ని ముఖ్య గ్రంథములు

		రూ.	అ.
వసుచరిత్రము	...	4	0
స్వారోచిషమను చరిత్రము	...	2	0
ఉత్తర రామాయణము	...	2	0
శృంగార నైషధము	...	3	0
విశ్వగుణాదర్శము	...	2	8
శ్రీసీతారామాంజనేయము	...	3	4
ఆంధ్రనిఘంటుత్రయము	...	1	0
భద్రాచల రామదాసు చరిత్రము		1	2
సప్తమస్కంధము	...	1	8
బాలభారతము 2 భాగములు	...	1	12
సరసపద్యకథాసంగ్రహము	...	0	10
పురాణమణిమంజరి	...	0	12
ధ్రువోపాఖ్యానము	...	0	8
నలోపాఖ్యానము	...	0	8
అంబరీషోపాఖ్యానము	...	0	3
షేక్స్పియరు నాటక కథలు	...	0	10
మార్కండేయ పురాణకథలు	...	0	6
కర్ణుడు	...	0	8
కమలిని	...	1	0
శ్యామల	...	0	8
ఇందిర	...	0	8
భారత బాల వీరులు	...	0	6
కళావతి లేక శివాజీ విజయము	...	0	8

వలయువారికి యితర పుస్తకముల పట్టీ పంపెదము.

ఆర్. వెంకటేశ్వర్ అండు కంపెని,

లోన్ స్క్వేర్,

ఆనంద ముద్రణాలయము,

మద్రాసు.

ప్రకటనసత్యమును గుర్తింపుడు

అసత్యప్రకటనలవలన మోసపోయి పలుమారులను విడనాడి ఆశాభంగము నొందకుడు. నిజానిజములు నిలుకడపకిక పైనిగాని తెలియుట కష్టము. ఇట్టి మోసములనేకము లుండవచ్చును. ఇట్టి స్థితిలో నమ్మకమే పరిష్కారము. "అనుభవించువారు ఇదిలేదనేగాని" అని తెల్పుదురు? సంస్కృతిని పెక్కురు డాక్టర్లు మాను వ్రాసి తెలిపిరి మా మందులయొక్క నిజమగు స్వభావముల కాధారములు. "వైద్యోనారాయణో హరిః" అను మహావాక్య మిట్టి అసత్యప్రకటనలవలన తగ్గునా!

శుద్ధవైద్యభూషణులగు

డాక్టరు జమ్మి వ్యాసారావుగారు, మెడలిస్టు

స్కిన్ అండ్ లివరు రోగములకు స్పెషలిస్టు

"వ్యాసకుటీరము" విజయనగరం పోస్టు

వీరనేక నిష్ఫలమైపోయిన కేసులను బాగుచేసిరి. వీరి ఔషధరాజములు గ్యారంటీగాను ముక్తరములో నిచ్చును. నేడే వ్రాయుడు. వీరి ఔషధముల ననేక డాక్టర్లు ప్రతిదినము వాడుచున్నారు. ఆంధ్రదేశమునందంతటను మా మందు లమ్ముటకు ఏజెంట్లు కావలెను. త్వరపడుడు. నేస్నేహితులారా.

Regestered



Trade Mark.

"పాలినీస్ గనోమిక్చర్"

గనేరియా, లకోరియాలకు అమోఘమైన శాస్త్రీయపరిశోధనము. 5 దినములలో వ్యాధిని సమూలముగా నాశనమొనర్చును. వైద్యులందరిచే శ్లాఘింపబడి అనేకులచే వాడబడుచున్నది.

1. మొదటిమోతాదుతోనే వెంటనే నెమ్మదికలుగును.
2. 12 గంటలలో స్రవించుట ఆగిపోవును.
3. 5 దినములలో పూర్తిగా నయమొనర్చును.

ఒకమారు వాడిచూచిన, దాని అద్భుతగుణమును మీరే కనుగొనెదరు. 16 మోతాదులుగల సీసా 1 కి రు 3/- పోస్టేజి ప్రత్యేకం రు 0-7-0


ఉత్తరములు ఇంగ్లీషులో వ్రాయవలెను.

D. POLINES & Cc.,


Manufacturing Chemints,

5. Hari Mohan Roy Lane,

Beliaghata CALCUTTA



7 ౧. శ్రీమాన్ కొమాండూరు గోవిందరాజాచార్యులుగారు. ౨. శ్రీ రావు అచ్చయ్యారావుగారు. (౩) శ్రీ పుసులూరి కోదండరామయ్యగారు (౪) ౪. శ్రీ చేబియ్యం శ్రీరామమూర్తిగారు (౫) ౫. శ్రీ మల్లాది రామమూర్తి శాస్త్రిగారు(౬)



౧. శ్రీ బులుసు రామజోగారావుగారు (కీ) ౨. శ్రీ వి. యల్. శాస్త్రిగారు (కీ) ౩. శ్రీ డా. పి. నటరాజన్‌గారు (కీ)
౪. శ్రీ పి. చిన్నస్వామయ్యర్‌గారు (కీ) ౫. శ్రీ యస్. సత్యమూర్తి అయ్యరుగారు (కీ)

For Literature, Love, Romance, Thrills, Mystery, Politics Galore.

JOIN THE CURRENT CIRCULATING LIBRARY.

The Only Cheapest and up-to-date Library in S. India.

6 REASONS WHY YOU SHOULD JOIN OUR LIBRARY!

1. The Cheapest Library.

2. Centrally Located.

3. Library is opened from 8-30 A.M. to 7 P.M. on all days including all Government and Commercial Holidays except Sundays.

4. Members can suspend their membership for 15 days and more and subscription will not be charged for such days.

5. Books delivered at subscriber's Residences.

6. We have more than 5,000 new volumes of Fiction and non-fiction. New Books are added to the Library Every week.

Rates of subscription.

	One Month	6 Months	1 Year
1 Book at a time	1 0 0	5 8 0	10 0 0
2 Books at a time	1 8 0	8 0 0	15 0 0
3 Books at a time	2 4 0	12 0 0	22 8 0
Delivery Charges	0 8 0	2 8 0	4 12 0
Deposit (Returnable)	2 0 0	3 0 0	4 0 0

Rates of subscription and Rules for mofussil residents will be sent on application.

Foreign Illustrated Weeklies Fashion, Books and Magazing are also circulated.

A Few select opinions of our Subscribers:

"..I have found your Library very useful and I am sure it must be so to many others as well. Your arrangements with regard to the circulation of books leave nothing to be desired. Your, prompt attention to the demands of your members is a specially noteworthy feature of your Library—" *Mrs. Visalam Govinda Menon c/o Mr. P. Govinda Menon B.A., B.L.,—13—2—31*

"...I have been a member ever since it was started. The Library contains books of general interest, a wide collection of Novels besides many books of standard literature ..The management spares no pains to make the library an useful one of its kind The system of *Home Delivery* makes it convenient for all especially ladies..." *Mahalakshmi Parameswari ammal 24—2—31,*

"...Books relating to political, social, Religious Ecomic and other subjects are kept in the library. The staff employed is courteous and prompt and the library supplies a long felt want—" *T. V. Venkatarama Iyer Avl. B.A., B.L.,—8—2—31.*

"...The current circulating Library started only a few months ago, has been rendering a good service to the reading public at a nominal subscription. I am well pleased with the wide range of books—" *Rao Bahadur C. T. Alwar Chetty, B.A.,—6—2—31*

"...I find the service courteous. There are a number of current books. An intelligent touch with some of the most interesting of modern productions in fiction is kept up and the library is being constantly added to. Your Library supply a felt need to the reading public in Madras—" *T. S. Pillay Esq., B.A., (Hons). Currency Officer, Madras.—10—2—31.*

"...Your library fulfils a much needed service in Madras with a representative collection of books—" *C. R. Sreenivasan, B.A., Editor, Swadesamitran 24—2—31.*

PROPRIETORS:—

THE MADRAS NEWS AGENCY, 183 MOUNT ROAD, MADRAS.



౧. శ్రీ డాక్టరు వి. సుబ్బరావుగారు.(†) ౨. శ్రీ డాక్టరు డి. వి. సుబ్బరావుగారు (†) ౩. శ్రీ ఈ. కృష్ణయ్యరుగారు (†) ౪. శ్రీ సత్య వీరభద్రరావుగారు (†) ౫. శ్రీ టంగుటూరు హనుమంతరావుగారు (†)






౧. శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు బెజవాడలో తమ గృహమున నవరాత్రోత్సవసమయమందు సన్మానించిన పండితబృందము.

Ellams

సైక్లోస్టయిల్ సామానులు ప్రపంచమంతటను ఖ్యాతిగాంచినవి.

మేలైనసట్టియు, అనుగుణమైనసట్టియు రకము








సైక్లోస్టయిల్ [illegible] కేసులు.

చేతితో వ్రాయుటకు మాత్రమే [illegible]		55 [illegible]
టైపురైటింగుకు	,,	,, 55 ,,
రెంటికి	,,	,, 65 ,,

స్టీల్ కలములు. 6-8-0

స్టీల్ కలము [illegible] అంగాలు 0-8-0





[illegible]సిల్ పేపరు, మట్టలుగాను, దుప్పలు లేక [illegible]గాను,

[illegible] వ్రాయుటకు, దస్తా 1 కి		రు 3-12-0
టైప్ రైటింగ్‌కు	,,	,, 4-8-0
సైక్లోస్టయిల్ రోలర్లు		,, 10-0-0

సైక్లోస్టయిల్ సిరా ట్యూబులు

నలుపు లేక [illegible]

చేతితో వ్రాయుటకు లేక టైపురైటింగ్‌కు, ఒక్కొక్కటి	రు 2-8-0
[illegible] ఒకటికి	రు 2-8-0

[illegible] హిందూ దేశమునకు సోల [illegible]దార్లు.

ఆడిసన్ అండు కో., లిమిటెడ్ మౌంటురోడ్డు, మద్రాసు.

పాఠకునియొక్క తన్మయత్వము

కవికొండల వేంకటరావుగారు, బి. ఏ., బి. యల్.

పఠించుచు 'నే నెక్కడున్నాను' అని యొకానొక సంప్రశ్నము ప్రశ్నించుకొనునంత పాఠకునకు స్వీయశక్తి గాక పరశక్తి "నే నిక్కడున్నాను" అని మాఱువలుకుచుండునేని యదియ పాఠకుని తన్మయత్వము.

ఇది పాఠకున కెప్పు డబ్బుచున్న దన, ఎప్పుడు పాఠకుడు తనయొక్క దృష్టిపథమును విడిచి, కవియొక్క దృష్టిపథమును విడిచి యంశము యొక్క దృష్టిపథమున నిలుచుండి ఆనూవాక్యములను పఠించుచున్నాడో అప్పు డబ్బుచున్నది.

ఏదో యొకటి కవి లోకవర్తనమందుఁ గనుఁగొనుచున్నాఁడు. ఆకనుఁగొన్నది పాఠకుఁడు గ్రహింపఁబూనుకొనుచున్నాఁడు. కావున ఏదో అన్న అంశమును మనము గుర్తించుటకు సంకల్పము గొనక, వెయ్యిమాఱు లొక పద్యమును బఠించినను, లక్షసారులు వల్లె వేసినను లాభము లేదు. నాల్కచివర పద్దెమాడునదియు, బుఱ్ఱలో వ్యాఖ్యానము ధ్వనించునదియు, కాని హృదయరంగమునందు దీప్తి సున్న. ఆత్మకు వ్యక్తిత్వము హుళక్కి.

ఉదాహరణము: రామాయణాఖ్య తీసికొనుఁడు. రామాయణకథ కవియను వాల్మీకి యొక్క జీవితమును గాదు; పాఠకులమగు మనయొక్క జీవితమును గాదు. అవి చదువులో మనలను మఱచి, వాల్మీకిని మఱచి, శ్రీరాముడు, సీత, అని స్మరించుకొందుమా లేదా. అదియ పరశక్తి; అదియ తన్మయత్వము. ఈ తన్మయత్వమునకు ప్రప్రథమలక్షణము పాఠకుఁడు తనను, వ్రాయనకానిని గూడ మఱచి అంశమునే లక్ష్యముగాఁ గొనుట [illegible] దున్నది.

అంశమునే లక్ష్యముగాఁ గొనుట యన, అంశమునకు బాహ్యస్వరూపమైన భాషనా? అంశమున కాంతరంగికమగు భావమునా? రెండింటినిం గాదు; తదంశప్రతిపాదితమగుచున్న ధర్మమును లక్ష్యముగాఁ గొనవలెను.

రాను రాను మనవ్యాసమున మన మెచ్చో నున్నాము? తన్మయత్వమునకు లక్ష్యము అంశముచే ప్రతిపాదిత మగుచున్న ధర్మము. ధర్మప్రతిపాదనము సేయని యంశ ముండదు. ప్రతియంశమునకు నొకానొక ధర్మము సహజమర్మమై డాఁగియుండును. దానియందు మనము లక్ష్య ముంచి పఠింపవలయును.

ఉదాహరణము: శ్రీ సీతారాముల నీతిచరిత్రము చదువునప్పుడు రావణాసురుని పదితలలయందుఁ గాని, రాముని కార్ముకమునందుఁగాని లక్ష్య ముంచి, చదువుచు తన్మయుల మగుటచే పరశక్తి గోచరించదు. సీతారాముల చరిత్రమునందలి నైతికవికాసము నెడ లక్ష్యముంచి, భ్రాతృధర్మము, పితృవాక్యపరిపాలనము, ఏకపత్నీవ్రతనైష్ఠికప్రవృత్తి, శరణాగతత్రాణపరాయణత్వము, తొట్టి చరిత్రోదితములగు ధర్మములయెడల లక్ష్యముంచి పఠించిన తన్మయభావము సిద్ధించును.

కావున పాఠకుఁడు తాను చదువునంశధర్మమును ముందుగ నిర్వచించుకొని దాని వెలుతురున లక్ష్య ముంచి పఠింపఁ దొరఁకొనవలయును. తన్మయుఁడై యందలి నిజానంద మనుభవింపవలె నన్న—

ఏతద్ధర్మము లోకమునందు నాయూహ ననుసరించి రెండు తెఱంగులుగఁ దోఁచునది. (1) విశ్రుతము (2) విస్మృతము.

ఉదాహరణము:—కేవలశ్రుతము గాలివానం దోఁచు. ఈలక వీచి, చెట్లు కదలించి, పెద్దపెద్దవాన చినుకుల మొత్తి రొదసేయుధర్మము అద్దానిది. కేవల స్మృతమునకు ఒకానొక తెల్లని మేఘ మొకానొకప్పుడు దూదిగుట్టవోలె ఆకసమున నొకవైపు నిలిచియుండు, సూర్యకాంతి నవార్యశాంతి నారుచున్నదా అన్నట్లు. ఇట్లంటే నని ప్రకృతియం దొకదానికి కేవలము విశ్రుతియు, మఱొక్కదానికి కేవలము విస్మృతియు నని గాదు నాయభిప్రాయము. ఒకధర్మము వెలుగుగొల్పు దాని యందు రెండవధర్మము మఱుగుపడి యుండును. తుపాను విసరునప్పుడు దానిచర్య చూచుచున్నాము; వినుచున్నాము. కాని దాని విరామము ఇంద్రియగోచర మగుటలేదు. అట్లే మేఘ మంతవఱకు చేసిన ప్రయాణము గాని యాపైని చేయఁగల ప్రయాణము గాని మన కగోచరంబు.

కావ్యమునం దట్లు గాదు. రెండు ధర్మములును మిశ్రమములై యుండును. ఒకానొక యంశముయొక్క విశ్రుతధర్మమునందు దానియొక్క విస్మృతిధర్మమును గూడ మేళవించి యంశముయొక్క పరిపూర్ణస్వరూపము మన కగపెంచువఱకు ఆసక్తి నిలుపును.

ఉదాహరణము:—కొండమీద నిలుకడగ నున్న మేఘమును కాళిదాసు తన మేఘసందేశమున దేశదేశములం ద్రిమ్మఱచేసి విశ్రుత మొనరించినాఁడు. విస్మృతి నున్న మేఘమునకు విశ్రుతధర్మ మొనగూర్చినాఁడు. అచ్చో పాఠకుఁడు తన్మయుఁడు కావలెనన్న మేఘము కొండపై నిలుకడ నుంట సాక్షాత్కరించుకొనవలయును; మననము సేయవలయును. తరువాత దానితోపాటు ప్రయాణము సేయునట్లుగ శ్లోకములు పఠింపఁబూనవలయును. మననచాతుర్యము లేక కేవలము పఠనసంభ్రమ మాత్రుఁడగునేని పాఠకుఁడా కావ్యమునందు తన్మయుఁడు గానేరఁడు. అట్లే రెండవపరిస్థితి కుదాహరణము:—తృణావర్తునికథ యున్నది. అందున సుడిగాలి గిఱ్ఱునఁ దిరిగి బాలకృష్ణుని పైకి తీసికొనిపోయెను, అని చదువుచున్నాము. అంతవఱకును చదివి యూఱకొనుటలో అందము పూర్తి కాదు. అంతవఱకు కేవలవిశ్రుతము. ఆసుడిగాలి నడఁగించి మందస్మితుండగుచు క్రిందికిం డిగిన గోపాలునియందు మనము విస్మృతిలోలుర మగుటయం దున్నది సంపూర్ణతన్మయత్వము.

కావున సృష్టియం దొకచో కనిపించనేరని శ్రుత స్మృతములు రెండును సమీకరణము చేయఁబడి కావ్యమునందు మన కొక యంశ మానందము గొల్పుచున్నది. ఆ తెఱంగు ననుసరించి పాఠకుఁడు చదువుటయందును, చదివినదానిని మననము గొనుటయందునుంగూడ తగు శరీర స్వాస్థ్యము, తగునిర్మలమానసము, తగుప్రసన్నతార్ద్రహృదయము కలిగియున్నంగాని తన్మయత్వ మలవఱచుకొననేరఁడు.

ఒక యాంగ్లేయవిద్యాధికు లొనర్చిన విమర్శనపు పరీక్ష

కాశీభట్ట బ్రహ్మయ్యశాస్త్రిగారు, "విమర్శకాగ్రేసర"

ఆంగ్లేయవిద్యాపద్ధతి మనవారి హృదయక్షేత్రములయందు నాటుకొనం బ్రారంభించినది మొదలుకొని విచిత్రభావోదయము కలుగఁజొచ్చినది. స్వీయానుభవవిరక్తియుఁ బరకీయానుభవానురాగమును హెచ్చఁజొచ్చెను. మనపద్ధతు లన్నియు నిస్సారము లనియు విదేశపద్ధతులే యభ్యుదయదాయకము లనియుఁ దలంపులు పుట్టినవి. దానితో నడుగడుగునను బరపదదాస్యమును మనలో హెచ్చినది. ఆదియందు రాజకీయవిషయమునందే మనవారు పరదాస్యము తప్పక చేసి యభివృద్ధి నొందవలసియున్నదని తలంచుచుండెడివారు. అయ్యది క్రమక్రమముగా నన్నివిషయములలోనికిని బ్రాఁకినది. భాషావిషయమునను మతవిషయమునను సాంఘికాచారవిషయమునను వెక్కేల, సమస్తవిషయములందును గూడఁ బశ్చిమకే మనకుఁ బరమావధియై పోయినది. పాశ్చాత్త్యులవలె వేషమువేసినవాఁడే వివేకి, ఆభావను నేర్చినవాఁడే జ్ఞాని యను తలంపులు ప్రబలుటయే కాక మనదేశవేషభాషలెందుకుం బనికిరానివి యను నూహలు ప్రబలుచున్నవి. పాశ్చాత్త్యవిద్యలు నేర్చినవాఁడే విద్వాంసుఁడుగాని దేశీయ విద్యలు నేర్చినవాఁడు విద్వాంసుఁడు గాఁడని లోకజ్ఞశిఖామణిగా నెంచఁబడుచువచ్చిన యాంధ్రదేశవిద్యాసాగరుఁ డనుకొనియుండెను. గ్రంథాదివిమర్శనవిషయమునను బాశ్చాత్త్యవిద్యాపాండిత్యాధికత యత్యవసరమను నాశయములు వాడుకఁజొచ్చెను.

ఈనడుమ "పెద్దన-నీతిపరుఁ" డను వ్యాసరాజమును వ్రాసి యాంధ్రసాహిత్యపరిషత్పత్త్రిక (సంపుటము 19-సంచిక 3) లోఁ బ్రచురించిన మాన్యశ్రీవ్యాపతి కృష్ణారావుపంతులు బి. ఏ., బి. యల్. అడ్వొకేటుగారు, తమ వ్యాసతల్లజములోఁ బైయంశమును ఋజువుచేయుచు నిట్లు లిఖించిరి:

"చరిత్రాత్మకవిమర్శనము లిక్కాలమున నవసరము.- కవి యొక్క కాలమున విమర్శకుఁడు జీవించి యున్నాఁడని యెంచియే దాని విమర్శింపవలెను. ఇట్టి విమర్శనము ఆంగ్లేయవిద్యాధికులకు తెలియునుగాని తెనుఁగువిద్య నభ్యసించిన వారికి తెలియుట దుష్కరము."

చరిత్రాత్మకమగు విమర్శన మాంగ్లేయవిద్యాధికులకు మాత్రమే తెలియుననుట వింత కాదా? ఆంగ్లేయేతరవిద్యాధికులకు నయ్యది యేల తెలియదు? వారికి లోకజ్ఞాన ముండదని శ్రీ కృష్ణారావు పంతులవారి యభిప్రాయమై యుండనోపు. ఇది యసంగతము. మనవిద్యల నభ్యసించిన సుజ్ఞాన మలవడు ననుటకు సందియ మెంతమాత్రమును లేదు. పాప మాసంగతిని మన పంతులువారును నొకమూలనుండి యంగీకరించుచునే యున్నారు. వీరు పెద్దనార్యు నొక గొప్పలోకజ్ఞునిగ భావించుచున్నారు. అతఁ డాంగ్లేయ విద్యాధికుఁడు కాఁడు గదా? అతనికి లోకజ్ఞత యెట్లు వచ్చిన దన, మనవిద్యల నేర్చుకొనుటచేతనే వచ్చిన దనవలెను. ఇట్లు మనవిద్యల నొకవైపునుండి జ్ఞానదాయకములుగా నంగీకరించుచును గూడ సువిమర్శనము లాంగ్లేయవిద్యాధికులకే సాధ్యము లనుట వింత కాదా?

అది యట్లుండనిండు. విద్యాధికులైనంతమాత్రమున లాభము లేదనియు లోకజ్ఞత యంతమాత్రముచే నలవడఁజాలదనియుఁ బ్రాఁకుని గూర్చి ముచ్చటించు సందర్భమున మనపంతులవారు "ఉదరకవిద్యయే లోకజ్ఞానము చేకూర్పదని ధ్వని" యని లిఖించియేయుండిరి గదా! న్యాయము చెప్పవలసివచ్చిన, బి.ఏ.,బి.ఎల్. అయినవారెందఱు తనులోకజ్ఞానము లేనివారై జీవనోపాధికిఁ గావలసినదైన సంపాదించుకొనలేని స్థితిలోఁ బడి నవయుచున్నారుగారు. లోన సహజముగా నిక్కమగు జ్ఞానదీపము లేక మందజ్ఞానదీపముగలవారికి నున్నతవిద్య యను వినిర్మలమగు గాజుకుప్పెయైనను నధిక తేజస్సు నెట్లు కలిగింపఁ గలదు? గంటామడపు దీపముపై విలువగల గాజుకుప్పెను దెచ్చి పెట్టిన దాని తేజ మధిక మగునె? కావున విద్యాధికతయే-యందులో నాంగ్లేయవిద్యాధికతయే జ్ఞానజ్యోతిని హెచ్చుగాఁ బ్రకాశింపఁజేయఁ గలిగియుండునని తలంచుట యుచితము కాదు. ఆంగ్లేయవిద్య సుజ్ఞానప్రద మనుటకు నాకేవిధమగు నభ్యంతరము లేదు. కాని యదియే యుండవలెఁ దక్కినవిద్యలు పనికిరావని తలంచుట యనుచితము నసత్యము నని నాతలంపు.

మన పూర్వులలోని విమర్శకులును జరిత్రాత్మకవిమర్శనములఁ గావించియే యున్నారు. కవులచరిత్రలు మున్నగువానిలో కీ. శే. కందుకూరి వీరేశలింగముగారు మున్నగువారు చరిత్రాత్మకవిమర్శనములను గావించియున్నారు. ఆవిమర్శనములను నాంగ్లేయవిద్యాధికులును శిరసావహించియున్నారు. వీరేశలింగముగా రాంగ్లేయవిద్యాధికులుగారు కదా? వా రట్లేలచేయఁగలిగిరి? ఇప్పుడు బయలువెడలుచున్న

సారస్వతమును బరిశీలించిచూచిన వీరేశలింగముగారికంటెను నల్పాంగ్లేయపాండిత్యము గలవారు-పెక్కండ్ర, నది లేనివారుగూడఁ జారిత్రాత్మకవిమర్శనమును జేయుచున్నట్లు స్పష్టము కాఁగలదు.

ఇఁకఁ బంతులవారు చారిత్రాత్మకవిషయమునఁ దమ విమర్శనములో నేరీతిగా నడచుకొనిరో ముందుగాఁ బరిశీలించి చూచుకొందము. ఈవిషయమై వీ రీక్రిందినియమమును గావించినారు. "కవి యొక్క-కాలమున విమర్శకుఁడు జీవించియున్నాఁడని యెంచి విమర్శింపవలెను." ఇది సరియగు వ్రాఁత కాదు. ఏమన, విమర్శకుఁడు కవికాలమునాఁటివాఁడ ననుకొనుటవలన వచ్చిన లాభ మేదియును లేదు. కవి యేచరిత్రమును వ్రాయునో యాచరిత్రకాలమున నున్న ట్లెంచుకొని కావ్యమును వ్రాయవలెను. కాని తా నున్నకాలపరిస్థితులను బట్టి వ్రాయఁదలఁచుకొన్న పూర్వచరిత్రను చిత్రింపరాదు. ఇప్పు డొక్కరు రామాయణగాథను గావ్యముగాఁ జిత్రించుచు నిక్కాలమున లేని రాక్షసవానరాదులను జిత్రించి తీఱవలెనుగదా! భారతాదులను జిత్రించునో నిప్పుడు లేని నియోగాదులఁ దెలిపితీఱవలెనుగదా! కావున విమర్శకుఁడు కవికాలమునాఁటివాఁడ ననుకొనుటవలన లాభ మేమి? కవి నిర్మించిన చరిత్ర యేకాలమునాఁటిదో యాకాలమునాఁటివాఁడ నని విమర్శకుఁ డెంచుకొనవలసియుండు ననుట యుచితము. కాన పైనీమమునఁ దమ విమర్శనము సద్విమర్శన మగునో కాదో పంతులవారు బాగుగా నాలోచించుకొందురుగాక.

కవి యేకాలమునాఁటి చరిత్రమును జిత్రించుచున్నను దనకాలమునాఁటి విశేషములఁ దనకావ్యములో నెక్కించుట తటస్థింపక మానదు గావునఁ గవికాలపరిస్థితులనుగూడ విమర్శకుఁడు పరిశీలింపవలె నందురా, అట్లు చేయవచ్చును గాని కవి తాను స్వతంత్రగ్రంథము వ్రాసినప్పుడు కొంతవఱ కట్లు చేయవచ్చును.

ఒకగ్రంథము ననుసరించి తనగ్రంథమును వ్రాసి మూలగ్రంథములోని యూహలను వ్యక్తీకరించినప్పు డట్లు చేయరాదు. మూలగ్రంథములో లేని యూహలను దాను స్వతంత్రించి తనగ్రంథములోఁ బెట్టినచో నవు డాతనికాలపరిస్థితులనుబట్టి యాయంశము లాతనిగ్రంథములోఁ జేరిన వనవచ్చును.

ఇఁక నాంగ్లేయవిద్యాధికులగు మనపంతులవారు వివాదమునందున్న విమర్శనములోఁ జారిత్రాత్మకవిమర్శన మెట్లు గావించిరో పరిశీలించి చూచుకొందము.

హంసీచక్రవాకీసంవాదప్రశంస

మనుచరిత్రమందున్న హంసీచక్రవాకీసంవాదమును గూర్చి పెక్కులు వ్రాసివ్రాసి పంతులవారు తుద కిట్లు లిఖించిరి: "స్వరోచి పెక్కండ్రభార్యలను పెండ్లాడుట పెద్దనకు రుచింపలేదు. అయ్యది నీతిబాహ్యమని తోఁచెను. అట్టిది లోకమునఁ బ్రచురింపఁగూడదని యెంచెను. లోకమున నట్టికార్యములు జరుగఁగూడదను నాశతో నీసంభాషణ నిర్మించెను. చక్రవాకి స్పష్టముగ స్వరోచి చేసిన పనులను విమర్శించెను. స్వరోచికి సిగ్గు వచ్చెను."

ఇది సరియగు వ్రాఁత కాదు. హంసీచక్రవాకీసంవాదముగాని, అందలి యూహలుగాని పెద్దన నిర్మించినవే కావు. ఇటఁ బెద్దన చేసిన పని మార్కండేయపురాణములో నున్నకథను, నూహలను దనమాటలతో మనుచరిత్రమునఁ బెట్టుట. మార్కండేయపురాణమందు హంసీచక్రవాకీసంవాదములో హంసాంగన స్వరోచిచేష్టలఁ బెద్దగాఁ జేసి పలుకఁగాఁ జక్రవాకి "నాన యొకింతలేక తననాథులయొద్దన యొక్కనాతియుం, దాను రమించు నీతఁ డొకధన్యుఁడె యొక్కని కర్థి గూర్తురే, మానుగఁ బల్వురంగన" లనెను. స్వరోచి క్రీడాసక్తిని నిరసించుచు నాతని కంతమంది భార్యలపైఁగాని, వారి కాతనియందుఁ గాని యగ్గలమైన ప్రేమ యుండనేరదనియు నాతని విద్యాసైపుణ్యముచే నాస్త్రీలు దొరకి రనియుఁ బలికెను.

"క. విను కలహంసీ యొక్కని
మన మొక్క తెయందు నొకతె మన మొక్కనియం
దు నిలుచుఁ దిరమయి యది వల
పనఁగాఁ దగుఁ బ్రియము పలువురందుఁ గలుగునే?"

అని చక్రవాకి సంభాషించెను.

ఈరీతిగా మార్కండేయపురాణమందున్న యూహలను దనమాటలతో వ్యక్తపఱచిన పెదనను బెద్దచేసి "స్వరోచి పెక్కండ్రభార్యలను బెండ్లాడుట పెద్దనకు రుచింపలేదు. అయ్యది నీతిబాహ్యమని తోఁచెను. అట్టిది లోకమునఁ బ్రచురింపఁగూడదని యెంచెను. లోకమున నట్టికార్యములు జరుగఁగూడదను నాశతో నీసంభాషణ నిర్మించె" నని వ్రాయుట యుచిత మెట్లగును? పెద్దనార్యుఁడు తాను స్వతంత్రగ్రంథమును వ్రాసి యందు బహుభార్యాత్వాదుల నిరసించువాక్యములఁ బెట్టినచో నాతనికి బహుభార్యాత్వాదులు రుచింపక యట్లు చేసె ననవచ్చును గాని మూలగ్రంథములోని భావములఁ దనమాటలతో వ్యక్తపఱచిన వాని నట్లు తలంపఁదగదు. పెద్దనార్యుఁడు మనుచరిత్రములో స్వతంత్రముగా ననేకవిశేషములఁ దెల్పియున్నాఁడు. అందుల కాతని బొగడఁదగుంగాని యిప్పట్టున నట్లు గావింపఁదగదు.

మృగమృగీసంవాదము

హంసీచక్రవాకీసంవాదమువలెనే యిప్పట్టున మనుచరిత్రములో మృగమృగీసంవాదముగూడఁ గలదు. అదియును మూలము నుండి సంగ్రహించి వ్రాసినదేకాని పెద్దన స్వతంత్రించి వ్రాసినది గాదు. అయినను మనపంతులుగారు సంవాదమును నాధారముగాఁ దీసికొని పెద్దన పెద్దసంఘసంస్కర్త యనియు, నాతనికాలమున "బహుళపాణిగ్రహణ" ముండెడిదేమో యనియు, దాని నాతఁడు తీవ్రముగ ఖండించె ననియు నేమేమో వ్రాసిరి. ఇవంతియుఁ

పూర్వాపరసందర్భములఁ దిన్నఁగఁ జూచుకొనక చరిత్రాత్మకవిమర్శనము వ్రాయుపద్ధతి నెఱుంగక వ్రాసిన యసంగతప్రవాత. మార్కండేయపురాణములో నున్న :—

“ఆ. ఈ స్వరోచి గాక యొకింతయు నే లజ్జ
విడువనట్టిత్రోవ విడుచు వినుఁడు
లజ్జ మాఱఁ గడఁ దొలంగుఁడు తొలఁగుఁడు
విగతలజ్జమతుల వెనుకఁ జనుఁడు.

క. పలువురు లలనలు వనకుం
గలుగుట భోగేచ్ఛధర్మకర్మము లెల్ల
న్వొలిసెను వీనికి ధనములు
లలనావర్గంబు కామలంపటుఁ డగుటన్.

ఆ. ఇట్టి యితనిమాడ్కి నెవ్వఁడు వర్తించు
నతఁడు పుణ్యలోకగతుఁడు గాఁడు
గాన నిట్టివానిఁ గామింపఁ డేను స్వ
రోచి నడచునట్టి త్రోవ నడువ.”

అను పద్యముల ననుసరించి పెద్దనార్యుఁడు పంతులుగా రుదాహరించిన పద్యములను దన మనుచరిత్రములో లిఖించెను. ఇవియును నాతని స్వతంత్రోహలు గావు. దీనింబట్టి పెద్దనవిషయమై యేమియును వ్రాయుటకు సత్యరతులకు వలనుపడదు.

“పెద్దనకాలమం దట్టి వివాహములు విపరీతముగ జరిగెడివేమొ” యని యాంగ్లేయవిద్యాధికులగు శ్రీ పంతులుగారు వ్రాయుట చూడ వింతను బుట్టించుచున్నది. అట్టివివాహములు (బహుళభార్యాపాణిగ్రహణములు) మార్కండేయపురాణకాలమున విశేషముగా నుండెడివేమో యనిగాని యంతకంటెను సత్యనిరూపణము చేయుటకై స్వరోచికాలమం దుండెడివేమో యనిగాని చరిత్రాత్మకవిమర్శజ్ఞులు వ్రాసిన వ్రాయవచ్చునుగాని మన పంతులుగారివలెఁ బెద్దనకాలమం దుండెడివేమో యని తలంచుట కవకాశ మింతయును లేదు.

న్యాయముచే నమితసంఖ్యగల భార్యలఁ బెండ్లియాడుట యుత్తరదేశమునందు హెచ్చుగాఁ గలదు గాని దక్షిణదేశమునందు లేదు.

బహుళభార్యాపాణిగ్రహణనిరసన మొనరించుటకై పెద్దన పైకథలను వ్రాసెనని చెప్పుట కాధార మేమియును గాన్పింపదు. అట్టిసందర్భమును దేనిని మనపంతులుగారు చూపియుండలేదు. మార్కండేయపురాణమందున్న యూహల నున్నవియున్నట్లు పెట్టిన పెద్దనవాక్యములంబట్టి పెద్దనకాలమున బహుభార్యాపాణిగ్రహణ మమితముగా నుండెడిదేశాయని యూహించుట సద్విమర్శనము గాదు. పంతులుగారు పురాణవిద్యాధికులై చరిత్రాత్మకవిమర్శనము వ్రాయుటలోఁ జూపిన ప్రౌఢత యేమియుఁ గాన్పించుట లేదు. పంతులవారు హంసీచక్రవాకీసంవాదమునుబట్టియును మృగమృగీసంవాదమునుబట్టియును పెద్దన నీతిపరుఁడని తేలుచున్నదని లిఖించిరి గాని పరికించిచూడ నట్టి యవకాశ మేదియును గాన్పించుట లేదు.

పెద్దనార్యుఁడు ప్రవరపాత్రమును జిత్రించుసందర్భమున నాతనిఁ జాల యోగ్యునిగా వర్ణించెనుగాన దానింబట్టి పెద్దన నీతిపరుఁడని తేలుచున్నదని యూహించి “ప్రవరునిపాత్రమందు పెద్దన పరుషుగాక మఱియొకండని యెట్లు తెలియనగు” నని పంతుల లిఖించిరి.

ప్రవరపాత్రయోగ్యతనుబట్టి

కావ్యమునందలి యోగ్యపాత్రముల యోగ్యతావర్ణనముంబట్టి కవి నీతిపరుఁ డని తేల్చుట సందర్భవిహీనము. చక్కనిబుద్ధిగల కవి యొకనీతిపరునిఁ జిత్రించునపుడు నీతిపరతను జక్కఁగఁ జిత్రించును. అట్లే యవినీతిపరునిఁ జిత్రింపవలసివచ్చినపు డవినీతిలక్షణములను జక్కఁగ వ్యక్తముచేయును. నీతిపరత్వముం జిత్రించుటంబట్టి కవి నీతిపరుఁ డని యెంచుచో నవినీతిపరత్వముం జిత్రించుటంబట్టి యాతఁ డవినీతిపరుఁడనికూడ సిద్ధాంతము చేయవలసివచ్చునుగదా! నీతిపరుని నవినీతిపరునిఁగూడఁ బ్రౌఢముగాఁ జిత్రించిన కవిని నీతిపరతయు నవినీతిపరతయు రెండునుగూడఁ గలవాఁడని చెప్పవలసివచ్చును. అది యసంగతము గదా. కాఁబట్టి పాత్రముల నీతిపరత్వావినీతిపరత్వముల వర్ణించినంతమాత్రమునఁ గవిని నీతిపరుఁడని కాని యవినీతిపరుఁ డని గాని యెంచరాదు. అట్లెంచుట సద్విమర్శనలక్షణము గాదు.

ప్రవరుఁడు ప్రసిద్ధచారిత్రముగల యుత్తమపురుషుఁడుగాని కవికల్పితపురుషుఁడు గాఁడు. ఈతని చారిత్రము మార్కండేయపురాణమున నత్యుత్తమమైనదిగా వర్ణింపఁబడియున్నది. అట్టి ప్రవరపాత్రమును జిత్రింపఁదలఁచిన కవి యెట్టివాఁడైనను వివేకియైనచో నుత్తమపాత్రముగానే చిత్రించి తీఱవలసియుండును గదా! ఇఁక సత్పురుషుఁ డగు ప్రవరుని సత్పురుషునిగాఁ జిత్రించినకతమునఁ బెద్దనార్యుని నీతిపరునిగా భావించుట యెట్లు? ఈ చిత్రించుటలోఁ బెద్దనకు స్వాతంత్ర్య మెక్కడిది?

ఈ ప్రవరపాత్రమునుగూర్చి ముచ్చటించుటలో మనపంతులవారు లోకమున కర్థముగాని తత్త్వములు కొన్ని వ్రాసిరి. “‘బుద్ధిజాడ్యజనితోన్మాదములు’ పెద్దనయొక్క వేదాంతవిస్మయమును దెలుపుచున్నది” అని పంతులవారు వ్రాసిరి. ఆవేదాంతవిస్మయ మేదో తెలిపిన బాగుగ నుండును. ఇప్పట్టున పంతులవారు వ్రాసిన యపూర్వసిద్ధాంతములు కొన్ని గలవు. విదేశవిద్యయే లోకజ్ఞానమునకు మూలమను నపూర్వపండితులు చేయుసిద్ధాంతములును నపూర్వములే యగునుగదా! వానినన్నిటిని జర్చించు టనవసరము. ప్రవరపాత్రమును జిత్రించుటలోఁ బెద్దన నీతిపరుఁ డని తేలుచున్నదనుట యసంగత మని తెలుపుటయే చాలును. మనపంతులుగారును బ్రవరునిఁ బెద్దధీరునిగా నెత్తికొని తుద కమాయకబ్రాహ్మణత్వమునుండి లోకజ్ఞానశూన్యత్వ

ములోనికి దింపివారు. జ్ఞానశూన్యులను ధీరు లనుటకుఁ గాని శూరు లనుటకుఁ గాని నీతిసారు లనుటకుఁగాని యవకాశ ముండదుగదా!

నీతులఁ బలికినంతమాత్రమున నీతిమంతు లగుదురా?

పెద్దనను నీతిపరుఁ డనుటకై యింక నొకయుక్తిని మన పంతులవారు చూపిరి. మనుచరిత్రములో నాంధ్రకవితాపితామహుఁడు రచించిన—

"ఎవ్వఁడు మీఁ దెఱుంగక యథేచ్ఛ సుఖైకరతిం జరింపఁగా
నవ్వల వంశహాని వ్రతహాని యశోధనహాని పుట్టుఁ దా
నెవ్వఁడ గమ్యమున్ వ్యపశు వయ్యవివేకి చెఱుకుఁ జగంబునన్
నవ్వఁగఁ బాలు రౌరవమునన్ బడఁ బాలును నిందపాలునై."

అనుపద్యము నిచ్చి యిట్టి నీతులఁ గ్రుమ్మరించుచున్న దనియు నందుచేఁ బెద్దన నీతిపరుఁడై యుండవలె ననియుఁ బెంచి వ్రాసిరి. కాని పాపము శ్రీపంతులవారు ప్రకరణ మేదియో చూచుకొనలేదు. ప్రకరణమును చూచుకొనకుండ నిచ్చవచ్చినట్లు వ్రాసివేసిరి. మఱియును ప్రకరణాదులఁ జూచుకొనకుండ భావము తెల్పరాదను బోధను బరుల కీక్రిందిరీతిని గావించియుండిరి.

"ఒక వ్యక్తి ఒకకావ్యమును విమర్శించుటచే కావ్యమునంతను విశాలదృక్పథముతోఁ జూచి యందుండు పాత్రల పోషణ, యౌచిత్యమును పాటించి శిల్పప్రకటనసమయముల నవలోకించి, ప్రకరణము నుత్తరించి, పాత్రల యవలోకనవిస్తారముల నిశ్చయించి, కవినైజమును, నీతిని వెల్లడిచేయవలెను."

ఈబోధను స్వవిషయములో నించుకయు వీరు వినియోగించుకొనలేదు. పైపద్యమునందుఁ జక్కని నీతు లున్నమాట నిజము. కాని యయ్యవి లోకవంచనార్థమై యొకవంచకుఁడు పలికిన పలుకులు. పెద్దన యీనీతులఁ బెద్దమోసగాఁడగు కలియను పరమనీచగంధర్వునిచేఁ బలికించెను. వాఁడు నీచమగు నింద్రియలోలత్వమునకు దాసుఁడై యున్నవాఁడు. గంధర్వజాతియే నీచసుఖైకరతి గలదని పెద్దన మనుచరిత్రములో స్పష్టము చేసెను. అట్టి గంధర్వజాతిలోఁ జేరిన యీ కలిగాఁడు మొదట వరూథినిని గామించి యామెచేఁ ద్రోసివేయఁబడియునుగూడ నామె నేమాయోపాయముచేతనైనఁ బొందవలె నని నిశ్చయించుకొని యింతలో వరూథిని ప్రవరునియందు మోహము పెట్టుకొని తద్విరహతాపపీడితయై యుండుటం గని వాని వేషమును దాను దాల్చి యామెకుఁ దనయందు మనస్సు లేకున్నను వంచనపూర్వకముగా నామెను గూడెను. ఇది పరమతుచ్ఛమైనపని. ఈకలిగాఁడు చేసినపని బలాత్కారసంభోగ (Rape) మనియు శిక్షాస్మృతిచే దండనీయ మనియుఁ బెద్దనార్యుని స్థలాస్థలవిచారము చేయకుండ వర్ణించుటయే ముఖ్యకర్తవ్యముగాఁ బెట్టుకొనిన యాంగ్లేయవిద్యాధికులగు శ్రీ వావిలేటి రామచంద్రరావు పంతులు బి. ఏ. గారు కూడ లిఖించియుండిరి. ఇట్టి పరమనీచగంధర్వాధముఁడు వరూథినిని మోసముచేసి కూడినవాఁడయ్యెను, సత్యము తెలిసిన నామె శపించునేమో యని భీతి బాధింప నామెనుగూడి ప్రవరుఁ డను భ్రమచేఁ దనకు వశమైనయామెనుండి తప్పించుకొని పోవుటకై నిశ్చయించుకొని పైనీతులఁ దనమోసప్రకృత్యమునకు నుపోద్ఘాతముగాఁ బలికెను. ఈపలికినవాఁడు నీతియం దాదరముగలవాఁ డెంతమాత్రమును గాఁడు. ఇట్టివానినోటనుండి వచ్చిననీతివాక్యములంబట్టి నీతులఁ బలికినవా రెల్లరును నీతిపరులు గారనియు లోకవంచకులు నిక్కమైన నీతిపరులకంటె హెచ్చుగా నీతులను గూర్చి ఘనోపన్యాసముల నిత్తురనియు గ్రహించుకొనవలెను. కాఁబట్టి పై నీతివాక్యములనుబట్టి పెద్దన నీతిపరుఁ డని తెలుపుట కవకాశ మింతయును లేదు.

ఈవిషయముగాఁ బంతులవారు మనుచరిత్రమునుండి యెంచిన నీతిచ్ఛాయలనియు నాభాసమాత్రములై నవిగాని నిక్కమైన నీతులైనవి గావు.

ఇఁకఁ బెద్దన గావించిన నీతివిరుద్ధబోధల మనపంతులవారు నీతివంతములు గాఁ దలఁపఁ బాటుపడిన గమనిక లెట్లున్నవో కనుఁగొందము.

తరుణియు ననన్యకాంతయు నగు మదవతికోర్కె దీర్పకుండుట తప్పనుట

వరూథినియను పచ్చిలంజ ఘనవ్రతియగు ప్రవరనామక విప్రవరేణ్యునిపైఁ గనువెట్టఁ బెట్టుకొని యాతనిపైఁబడి తనమోహము దీర్పుమని వేఁడ నా మహనీయుఁడు కామపరవశుఁడుగాక నేను వ్రతనిష్ఠగలవాఁడ ననియు ధర్మముదప్పి పరస్త్రీవైన నిన్నుఁ గూడఁజాల ననియుఁ జెప్పి వరూథినిని నావలకుఁ ద్రోసివైచి తనయింటికిఁ దానుజనియె. వరూథినిమాత్ర మాతనియందలి మోహమును విడువఁజాలక విరహతాపముపాలై యుండుటచే సూర్యుఁ డస్తాద్రి గ్రుంకుచుండె. అట్టిసూర్యుని వర్ణించుచు మనపెద్దనార్యుఁడు, తరుణియు, ననన్యకాంతయు నగు వరూథినిని విరహతాపము పాలుచేసి క్రూరుఁడై ప్రవరుఁడను మహీసురాధముఁ డరిగెనను కోపమున సూర్యుఁ డాతనిపై రోషభీషణ స్ఫురణ వహించెనో యనునట్లుగా నెఱ్ఱఁబాఱెనని పలికె. దీనింబట్టి యనన్యకాంతయగు తరుణి తన్ను గామించి యింద్రియసుఖము దీర్పుమని కోరినప్పు డామెకోరికను దప్పక యెట్టి వ్రతనిష్ఠాపరుఁడైనను దీర్పవలసినదే యనియు నట్లు దీర్పక యామెను గామబాధకులోను గావించుట యధమము క్రూరము నహంకారయుతమునగు కృత్యమనియు భావము తేలుచున్నది. కాన నీపద్యమువలన నీతికి హాని కలుగుచున్న దని నే నిదివఱకు వ్రాసియుంటిని. పెద్దన యిచటఁ బెద్దదోషముపాలైనను నాతనిదోషమును దోషమని యొప్పక కొందఱు విద్వాంసు లాతని సమర్థింపఁ బోవుచు వ్యాసములు వ్రాసియుండిరి. వానికన్నిటికిని సమాధానము నే నిదివఱకే చెప్పియున్నాను. వానిని బాగుగాఁ జూచుకొనిన పంతులవారు మరఁ

నీవిషయమై ప్రశంసింప నవసరమే లేకయుండును. అయినను నట్లు చూచుకొనక యిదివఱకు ఖండితమైన వాదమునే మరలఁ దెచ్చిపెట్టిరి. అనాలోచనపూర్వకముగాఁ బ్రతివిమర్శకులు గావించుచున్న ప్రతివాదములవలన విషయము చర్విత చర్వణ మగుచున్నది. అయినను మన పంతులవారు తమ యాంగ్లేయవిద్యాధికతంబట్టి విమర్శనపద్ధతికి నూతనతేజము కల్పించితి మని తెల్పుచున్నారు. కావున నించుక దానిని బరిశీలించుచున్నాఁడను.

ఒకమగువ కామాంధురాలై తనకు సంబంధములేని యొకానొకపురుషునిఁ దనకామము దీర్పఁగోరి యాతఁ డందుల కంగీకరింపక పోవుటచే విరహముపాలై యుండుటంగని నెవ్వనికైన జాలిపుట్టునఁట. ఇంతకంటె వింత యుండఁగలదా ?

వరూధిని జారకామినియు, మంచిచెడ్డ లాలోచింపక ప్రతియగు ప్రవరునిఁ గామించుట తప్పనియు, ధర్మతత్పరుఁడగు ప్రవరుఁడు నిష్కళంకచారిత్రము గలవాఁడనియుఁ దన నీతిరత్నమును బరీక్షించి యొరఁగొట్టఁగల సమయము వరూధినీనామకాప్సరోంగనామోహపూరితాలింగనముచేఁ గలిగినను దానికి వశుఁడుగాక ధర్మవిజయమొందిన ధీరునిగాను నంగీకరించిన మనపంతులవారు ప్రవరుఁ డొల్లమిచే విరహతాపమునొందిన వరూధినింగనఁ జాలిపుట్టుననియు, నామె విరహమునకుఁ గారణభూతుఁ డనుమూహచేఁ బ్రవరుని గనఁ గామోద్రేక ముదయించి యధముఁడని తిట్టఁ దలఁపులు పుట్టుననియు వ్రాయసాహసించుట యసంగతముగాదా ? స్త్రీ (వరూధిని) యవస్థను లెక్కలోనికిఁ దీసికొనుట, పురుషుని (ప్రవరుని) యవస్థను లెక్కలోనికిఁ దీసికొనకుండుట యాంగ్లేయోన్నతవిద్యాప్రభావము గాఁబోలు! కానిండు. కామించిన కామిని జారకామినియనియుఁ గామింపఁబడిన పురుషుఁడు వ్రతనిష్ఠాపరుఁడనియు, విరాగియనియు నెఱింగియున్నవారుగూడ జాలిపడుదురా? అట్లయిన, ప్రవరుఁడు చేసినపని తప్పేయని పంతులవారి యభిప్రాయము గాఁబోలు! పెద్దన వేశ్యమాటయే చేకొనలేదనియు, తరుణి, అనన్యకాంత యీరెండు నాతనిమనస్సునం జొచ్చెననియుఁ గావునఁ బ్రవరనామకమునిశ్రేష్ఠుఁడు "క్రూరత్వమును, నైచ్యమును, అహంకారమును గలవాఁ డని వ్రాసె" ననియు మన యాంగ్లేయవిద్యాధికులు లిఖించిరి.

ఇట ననన్యకాంత యన నేమి ? వేశ్య యనుతలంపుగాక మఱేమగును ? అట్లు కాదనియు వివాహములేని కన్యయనియు నర్థము చెప్పుదురా ? అప్పుడుమాత్రము పెద్దనవ్రాసినది నీతిబాహ్యముగాదా? తరుణియగు నొకకన్యక యేపురుషునైనఁ గామించిన నాతఁ డామె కామమును దీర్పవలసియుండునా ? అట్లుచేయుట యవినీతికి మూలము గాదా ? పెక్కులేల, ఈసందర్భమునఁగల 'అనన్యకాంత'యను పదము తరుణియొక్క వేశ్యాత్వమును సూచించుచునే యున్నది. వరూధిని యొకనిభార్య కాని యావనపతియనియు, నామె సామాన్యయనియుఁ గాన నామెనుగూడుట తప్పుకాదనియుఁ దప్పు కాకుండుటయేకాక కూడకుండుటయే తప్పనియుఁ బెద్దన తాత్పర్యమని ప్రకరణముంబట్టి పైపద్యముం జదివిన బాలుఁడైనను గ్రహించుకొన వచ్చును. ప్రకరణముం బట్టి యర్థము చేసికొనవలెనని కదా మన పంతులవారే వ్రాసియున్నారు? దీనికిఁ జరిత్రాత్మకవిమర్శనముకూడఁ దోడగుచున్నది.

చరిత్రాత్మకవిమర్శనము

చరిత్రాత్మకవిమర్శనమునందు నైపుణ్య ముండవలె నని వ్రాసిన పంతులవారు దాని నిట వినియోగించిన బాగుగనుండి యుండును. పెద్దనార్యుఁడు కృష్ణదేవరాయని యాస్థానమునం దుండినవాఁడు. పరికించిచూడ రాయలకాలమున వేశ్యను గూడుట గౌరవముగా నెంచఁబడుచుండెడి దని తోఁచెడిని. ఏమన, కృష్ణదేవరాయలు చిన్నాదేవియను వేశ్యను మొదట నుంచుకొని తరువాత నామెను భార్యనుగా స్వీకరించెనని చరిత్రములు ఘోషించు చున్నవి. ఈవిషయమై కీర్తిశేషులైన కొమఱ్ఱాజు లక్ష్మణరావు పంతులవారి హిందూదేశకథాసంగ్రహములో ద్వితీయభాగమందు నిట్లు వ్రాయఁబడి యున్నది: "చిన్నాదేవి యొకవేశ్యాంగన యనియు, కృష్ణరాయలు రాజగుటకు పూర్వ మీమెయెడ ననురాగముగలవాఁడై 'నేను రాజునగుదునేని నిన్ను వివాహమాడి పట్టపురాణిని చేయుదు'నని మాటయిచ్చి తాను రాజ్యమునకు రాఁగానే యామెను వివాహ మాడెననియు నన్నిజ వ్రాసియున్నాఁడు."

చిన్నాదేవి యెవరియాఁడుపడుచో తెలియుటలేదు. ఆమె వేశ్యయగుటచేతనే కాఁబోలు నీసంగతి తెలియవచ్చుట లేదు.

కవులు మున్నగువారు చిన్నాదేవిని రాయలదేవేరిగా వర్ణించుటకు వెనుదీయలేదు. ఇంక రాయలసభలో నన్న కవులసంగతి నాలోచించి చూచినను వేశ్యాప్రియత్వము గౌరవదాయకముగానే భావింపఁబడుచుండెడి దని తోఁచెడిని. రాయల యాస్థాన కవివరుఁడగు ధూర్జటింగూర్చి యీక్రింది స్తవము రాయలసభలోనే కావింపఁబడినట్లు వాడుకగలదు.

" చ. స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కుల కేట్లు గల్గె నీ
యతులితమాధురీమహిమ హా తెలిసెన్ భువనైకమోహనో
ద్ధతసుకుమారవారవనితాజనతాఘనతాపహారి సం
తతమధురాధరోదితసుధారస ధారలు గ్రోలఁగాఁ జుమీ."

వేశ్యాధరపానము చేయుటచే ధూర్జటికవి కవిత్వమునందు మాధుర్యము గలిగినదని రాయలసభలో నొక యెన్నిక బయలు వెడలినది. ఇదియొక పెద్దయెన్నిక యనియుఁ దమ తాతఖ్యాతిని వెల్లడించునది యనియుఁ దెలుపుచు కుమారధూర్జటికవి తమ తాతనుగూర్చి "స్తుతమతియైన యాంధ్రకవి" యను పద్యము పుట్టినదని గొప్పగాఁ దన కావ్యములో వ్రాసికొని యున్నాఁడు. తన యాస్థానకవిశేఖరుఁడగు పెద్దనయుఁ దన కావ్యమునకు వేశ్యను కథానాయికనుగాఁ

దీసికొని యామెను గూడినవానిని వంగభవ విద్యాపారగునిగాను, నామెను తిరస్కరించినవానిని అరసికునిగాను చిత్రించినాడు.

రాయలకాలములో నాతని ముఖ్యపట్టణమగు విజయనగరములోని వేశ్యావాటికం గూర్చి శ్రీకుందూరు ఈశ్వర దత్తుగారు వ్రాసిన "శీర్ణ విజయనగరచరిత్రము న నిట్లు లిఖింపఁబడినది. "వేశ్యావాటికను గూర్చి యొకమాట మాత్ర: చెప్పకతప్పదు. టంకసాల వెనుక నించుమించుగా నిరువది గజముల వెల్పును, మూడువందల గజముల పొడుగుగల యొకవీథి గలదు. ఆవీథి కిరుప్రక్కలను చక్కని పూపొదరిండ్లతో నిండిన ముంగిటి వాకిళ్లుగల శోభనగృహములు బారులు తీర్చియున్నవి. ఆ ప్రాంగణములందు జంద్రకాంత శిలానిర్మితములైన వేదికలు నరుసగా గలవు. ఆ వేదికలకు వెనుక మేడ గోడలపై సింహములు, పులులు, చిరుత పులులు, ఏనుగులు మొదలగు వన్యమృగములు అనేకములు జీవములతో నున్నట్లుగా చిత్రింపబడినవి. అపరాహ్ణమున ఎండ వేడిమి యించుక తగ్గుచుండ నావారవిలాసినులు చక్కగా నలంకరింపఁ బడిన తమ యిండ్ల ప్రాంగణములందున్న చంద్రకాంత శిలా వేదికలపై తివాసుల మీదను, కుర్చీల మీదను, సోఫాల మీదను, ...చే ఏజనముతో సుఖోపవిష్టులై యుందురు. ప్రతి వారవిలాసినియు, నొడలంతయు, నవరత్నఖచితామూల్యాభరణములతో, మంచి ముత్తెముల హారములతో గన్నులకు మిఱుమిట్లు గొల్పు చక్కదనముతో, రంగుచీరల గట్టుకొని చూచువారల హృదయములను జూఱగొనుచుందురు. ఒక్కొక్క పడపుటింటికి ఇద్దఱు ముగ్గురు దాసీలు. వారు తమ యజమానులకడ నిలువబడి మార్గమునబోవు విటకాండ్రను .....ప్రయత్నించు చుందురు.—...తెలయాంధ్ర పాత్తును గూడి ...ఖింప గోరువాడు ఈ వీథినిబోయి తన యిచ్చవచ్చిన తరుణిని ...పయావచ్చును"—ఈ వాక్యములను అబ్దుల్ రజా కనుచరిత్రకారుని ...ంథమునుండి ఈశ్వరదత్తుగారు ఆంధ్రీకరించిరి.

పైవేశ్యావాటిక వంటి వాటికలు పెక్కులు విజయనగరమున ...ండెడి వట. పెక్కుల, ఆవాటికలయం దుండెడి వేశ్యల సంఖ్య ...ండ్రెండువేలని చరిత్రములవలనఁ దెలియవచ్చు చున్నది.

వీరాగ్రేసరుఁడై శత్రునాశన మొనరించి నిరంకుశప్రతిభతో ...థ్వి నేలిన రాయలు శృంగారప్రియుఁడును, భోగపరాయణుఁడును ...డ నగుటచే నాతని కాలములో భోగకాంతలు లుచ్చస్థితినంది యుం... వింతగాదు. ఆతనికాలములో వేశ్యాప్రియత్వము గౌరవా...ముగా నుండెడిదని యతనిచే రచియింపఁబడిన యాముక్తమాల్యద ...గ్గూడ బోధపడఁగలదు. ఇఁకఁ బెద్దనార్యుఁడన్ననో యాతఁడును ...పరాయణుండగు శృంగారకవియే. ఆతఁడు శృంగారప్రియుఁ ...రాజసంభుంగవి యని యాతఁడొనరించిన "నిరుపహతిస్థలంబు" పద్యమే చెప్పుచున్నది. ఇట్టి పరిస్థితులతోఁ గూడియున్న శృంగ కవియు బహిరంగముగా వేశ్యాప్రియత్వముఁ జూపిన శ్రీనాథుని యనుయాయియు నగు పెద్దనార్యుఁడు వేశ్యను దృణీకరింప రాదనియు నట్లుచేసినవాఁడు రసవిహీనుఁడు, క్రూరుఁడు, నధముఁడు ననియు వ్రాయుట వింతకానేరదు. ఇట్టి శృంగారప్రియత్వము హెచ్చిన నీతి కొంత సడలునను సంగతియుఁ గ్రొత్తదిగాదు.

మన పంతులవారు తమ ఘనవిమర్శనములో "ఒక్కొక్క పద్యము వలన వ్యక్తుల యభిప్రాయములను నిర్ణయింపుట సరికాదు. కావ్యమంతయు బరిశీలించినచోఁ గర్తయభిప్రాయము లెటు లున్నవో గ్రహింపనగును." అని లిఖించిరి.

పైపద్యమునందు నీతి సడలియున్నదని వ్రాసినవారలు కావ్యమునంతను బరిశీలించిరేమో యాభావమును దేల్చిరి. కావ్యమునందలి యితర భాగములు తరుణీ, ననన్య కాంతయను పద్యమునందలి భావమును ఖండించి వేయుటలేదు. ఆపద్యము అనన్యకాంతయగు వేశ్యను గూడుట తప్పుకాదనియు, వేశ్యవలపును దీర్పకుండుట రసికత్వము గాదనియు సిద్ధాంతీకరించు చున్నది. ఆంధ్రదేశవిద్యాసాగరులవారు కావ్యమునందు నీతిబోధకములగు పద్యములు వేలున్నను దుర్నీతిని బోధించు పద్య మొక్కటి యం దుండుచో నాకావ్యమంతయు దుష్టకావ్యమై పోవుననియు మంచి పద్యములు కలిగించు లాభముకంటెఁ జెడ్డపద్యము కలిగించు నష్టమే హెచ్చగుననియు నొక్క వ్రాసియున్నారు. అది గాక పెద్దనార్యుఁడీ పద్యముద్వారముగా మాత్రమే నీతికి భంగకరమగు విషయమును బోధించి యుండలేదు. గ్రంథమునం దంతటను బచ్చి శృంగారమును విశేషముగా వర్ణించి యున్నాఁడు.

(1) కర్మఠుఁడు విరాగియు నగు ప్రవరునికి బిళ్లల మొలత్రాడు మున్నగు నగలను, అరుణాంశుకోత్తరీయాదుల వలెవాటును, రాకట్లులను, బెద్దజుట్టుముళ్లను బెట్టి వరూథినికడకుఁ దీసికొని పోయినాఁడు.

(2) హిమగిరిపై జితేంద్రియునకు సప్తభార్యలనిమిత్తమై చితిహోత్రుఁడువిరహతాపము పాలైనచోటు మున్నగువానినిజూపినాఁడు.

(3) తన్ను వలచి పైఁబడిన దివ్యసుందరమూర్తియగు వరూథినిని గూడ లక్ష్యము సేయక ధర్మమునందు స్థిరబుద్ధిగలవాఁడై యామెను ద్రోసిపుచ్చి తనపై రాగ్యమును వెల్లడించిన ధీరుఁడగు ప్రవరుని చేలయని, గోలయని, యరసికుఁడని, క్రూరుఁడని, యధముఁడని నిందించినాఁడు.

(4) తనయందు వలపుఁలేని వరూథినిని మోసముచేసి కూడిన కలియను గంధర్వాధముని నంగభవవిద్యాపారగుఁ డని, వియచ్చరప్రవరుఁ డని స్తుతించినాఁడు.

(5) తనసెచ్చెలుల బోధలు నివారితములు గాకుండఁ దానెట్లు భోగముల ననుభవింపఁ గలనని మనోరమ పెండ్లికిముందే పలికిన పలుకులను దీసికొనిపోయి భర్త పడకగదిలో సంభోగించుటకు సిద్ధపడు తఱియందుఁ బెట్టిన సాకోర్కులు జరిగితీఱునని యానవోఢచే నప్పుడు పలికించినాఁడు.

దీసికొని యామెను గూడినవానిని నప్తకళవిద్యాపారగునిగాను, నామెను తిరస్కరించినవానిని అరసికునిగాను జిత్రించినాఁడు.

రాయలకాలములో నాతని ముఖ్యపట్టణమగు విజయనగరములోని వేశ్యావాటికం గూర్చి శ్రీకుందూరు ఈశ్వర దత్తుగారు వ్రాసిన "శీర్ణ విజయనగరచరిత్రము" న నిట్లు లిఖింపఁబడినది. "వేశ్యావాటికను గూర్చి యొకమాట మాత్రము చెప్పకతప్పదు. టంకసాల వెనుక నించు మించుగా నిరువది గజముల వెడల్పును, మూడువందల గజముల పొడవునుగల యొకవీథి గలదు. ఆవీథి కిరుప్రక్కలను చక్కని పూపొదరిండ్లతో నిండిన ముంగిటి వాకిళ్లుగల శోభనగృహములు బారులు తీర్చియున్నవి. ఆ ప్రాంగణములందు జంద్రకాంతశిలానిర్మితములైన వేదికలు నరుసగా గలవు ఆ వేదికలకు వెనుక మేడ గోడలపై సింహములు, పులులు, చిరుత పులులు, ఏనుఁగులు మొదలగు వన్యమృగములు అనేకములు జీవములతో నున్నట్లుగా చిత్రింపబడినవి. అపరాహ్ణమున ఎండ నేడిమి యించుక తగ్గుచుండ నావారవిలాసినులు చక్కఁగా నలంకరింపఁ బడిన తమ యిండ్ల ప్రాంగణములందున్న చంద్రకాంత శిలా వేదికలపై తివాసుల మీదను, కుర్చీల మీదను, సోఫాల మీదను, ...చేఏజనముతో సుఖోపవిష్టులై యుందురు. ప్రతి వారవిలాసినియు, నొడలంతయు, నవరత్న ఖచితామూల్యాభరణములతో, మంచి ముత్తెముల హారములతో గన్నులకు మిఱుమిట్లు గొల్పు చక్కఁదనముతో, రంగుచీరల గట్టుకొని చూచువారల హృదయములను జూఱగొనుచుందురు. ఒక్కొక్క పడపుటింటికి ఇద్దఱు ముగ్గురు దాసీలు. వారు తమ యజమానులకడ నిలువఁబడి మార్గమునబోవు విటకాండ్రను ..... బ్రయత్నించు చుందురు.—.. వెలయాండ్ర పొత్తును గూడి సుఖింప గోరువాడు ఈ వీథినితోయి తన యిచ్చవచ్చిన తరుణిని బడయవచ్చును"—ఈ వాక్యములను అబ్దుల్ రజా కముచరిత్రకారుని గ్రంథమునుండి ఈశ్వరదత్తుగారు ఆంధ్రీకరించిరి.

పైవేశ్యావాటిక నంటి వాటికలు పెక్కులు విజయనగరమున నుండెడి నఁట. పెక్కుల, ఆవాటికలయం దుండెడి వేశ్యల సంఖ్య పంద్రెండువేలని చరిత్రములవలనఁ దెలియవచ్చు చున్నది.

వీరాగ్రేసరుఁడై శత్రునాశన మొనరించి నిరంతర ప్రతిభతో పృథ్విని నేలిన రాయలు శృంగారప్రియుఁడును, భోగపరాయణుఁడును గూడ నగుటచే నాతని కాలములో భోగకామినులుచ్చస్థితినంది యుండుట వింతగాదు. ఆతనికాలములో వేశ్యాప్రియత్వము గౌరవావహముగా నుండెడిదని యితనిచే రచింపఁబడిన యాముక్తమాల్యద వలనఁగూడ శోధకుడగలదు. ఇకఁ బెద్దనార్యుఁడన్ననో యీతఁడును భోగపరాయణుఁడగు శృంగారకవియే. ఈతఁడు శృంగారప్రియుఁ డీనంస్కృత కవి యని యీతఁడొనరించిన "నిరుపహతిస్థలంబు" అను పద్యమే చెప్పుచున్నది. ఇట్టి పరిస్థితులలోఁ గూడియున్న శృంగార [illegible] వేశ్యాప్రియత్వముఁ జూపిన శ్రీనాథుని యనుయాయియు నగు పెద్దనార్యుఁడు వేశ్యనుఁ దృణీకరింప రాదనియు నట్లుచేసినవాఁడు రసవిహీనుఁడు, క్రూరుఁడు, నధముఁడు ననియు వ్రాయుట వింతకానేరదు. ఇట్టి శృంగారప్రియత్వము హెచ్చిన నీతి కొంత సడలుటను సంగతియుఁ గ్రొత్తదిగాదు.

మన పండితులవారు తమ ఘనవిమర్శనములో "ఒక్కొక పద్యము వలన వ్యక్తుల యభిప్రాయములను నిర్ణయించుట సరికాదు. కావ్యమంతయు పరిశీలించినచోఁ గర్త యభిప్రాయ మెటు లున్నదో గ్రహింపనగును." అని లిఖించిరి.

పైపద్యమునందు నీతి సడలియున్నదని వ్రాసినవారలు కావ్యమునంతను బరిశీలించియే యాభావమును దేల్చిరి. కావ్యమునందలి యితర భాగములు తరుణి, ననన్య కాంతయను పద్యమునందలి భావమును ఖండించి వేయుట లేదు. ఆపద్యము అనన్యకాంతయగు వేశ్యను గూడుట తప్పుకాదనియు, వేశ్యావలపును దీర్పకుండుట రసికత్వము గాదనియు సిద్ధాంతీకరించు చున్నది. ఆంధ్రదేశవిద్యాసాగరులవారు కావ్యమునందు నీతిబోధకములగు పద్యములు వేలున్నను దుర్నీతిని బోధించు పద్య మొక్కటి యందుండునో నాకావ్యమంతయు దుష్టకావ్యమై పోవుననియు మంచి పద్యములు కలిగించు లాభముకంటెఁ జెడ్డపద్యము కలిగించు నష్టమే హెచ్చగుననియు నొక్క వ్రాసియున్నారు. అది గాక పెద్దనార్యుఁడీ పద్యముద్వారముగా మాత్రమే నీతికి భంగకరమగు విషయమును బోధించి యుండలేదు. గ్రంథమునం దంతటను బచ్చి శృంగారమును విశేషముగా వర్ణించి యున్నాఁడు.

(1) కర్మఠుఁడు విరాగియు నగు ప్రవరునికి బిళ్లల మొలత్రాడు మున్నగు నగలను, అరుణాంశుకోత్తరీయాదుల వలెవాటును, రాకట్లలను, బెద్దజుట్టుముళ్లను చెప్పి వరూథినికడకుఁ దీసికొని పోయినాఁడు.

(2) హిమగిరిపై జితేంద్రియునకు సప్తభార్యలనిమిత్తమై తీవ్ర మోహోద్రేకుఁడు విరహతాపము పాలైనచోటు మున్నగువానిని జూపినాఁడు.

(3) తన్నువలచి మైఁబడిన దివ్యసుందరమూర్తియగు వరూథినిని గూడ లక్ష్యము సేయక ధర్మమునందు స్థిరబుద్ధిగలవాఁడై యామెను ద్రోసిపుచ్చి తనవైరాగ్యమును వెల్లడించిన ధీరుఁడగు ప్రవరుని బేలయని, గొల్లయని, యరసికుఁడని, క్రూరుఁడని, యధముఁడని నిందించినాఁడు.

(4) తనయందు వలపులేని వరూథినిని మోసముచేసి కూడిన కలియన్న గంధర్వాధముని సంగీతవిద్యాపారగుఁ డని, విరాచ్చర ప్రవరుఁ డని స్తుతించినాఁడు.

(5) తనచెచ్చెలుల బోధలు నివారితములు గాకుండఁ దానెట్లు భోగముల ననుభవింపఁ గలనని మనోరమ పెండ్లికిముందే పలికిన పలుకులను దీసికొనిపోయి భర్త పడకగదిలో సంభోగించుటకు సిద్ధపడు తఱియందుఁ బెట్టిన నాశోక్యములు జరిగితీఱునని యానవోఢచే నప్పుడు పెట్టించినాఁడు.

(6) వేశ్యను గూడుట పరసతిని గూడుటయే యనియు, శాపదాయక మనియు మూలము దెల్పుచుండగా నాభావము తీసి పారవేసినాడు.

(7) స్వరోచి భోగముల ననుభవించి యనుభవించి తుదకు విరాగియై తపస్సొనరించి యుత్తమలోకమునకుఁ బోయినట్లు మూలము నందుఁ దెల్పఁబడి యుండఁగా నాభావమును దీసి పారవేసినాడు.

(8) వేటల రెండింటి ననవసరముగాఁ బెట్టినాఁడు.

ఇట్టి వనేకము లుండుటచేఁ బెద్దనార్యుఁడు పచ్చి శృంగారమును హెచ్చుగా వర్ణించి తుదకు రసాభాసమును గూడఁ బుట్టించినాఁ డని యును దెలుపవలసి వచ్చినది. మన పంతులవారు రస్మదాగులు వ్రాసిన విమర్శనము సరిగాఁ జూచుకొనలేదు. ఏసంవర్భమునవో వ్రాసిన విమర్శనములో నేకదేశమును మాత్రమును జూచి యదియే మాపూర్ణ విమర్శనముగా భావించి ప్రత్యేకరఖండనములఁ గావించినారు. గ్రంథమునంతను జూచుకొనవలెననియుఁ బ్రకరణసందర్భమును బరిశీలింప వలెననియుఁ బరులకు హితోపదేశము చేసిన మన పంతులవారు నీమ యుపదేశమును దామే యతిక్రమించిరి.

"అస్తమించుచున్న సూర్యునకు జూపుల పాత్రనిచ్చి భావము ప్రకటించిన మాత్రమునసే కవినిజోద్దేశ మిది యని యన జెల్లునే" యని మఱియొక వాక్యమును బంతులవారు లిఖించిరి. కవి తనభావ ముల ననేకవిధములుగాఁ బ్రకటించును. ఒకప్పుడు తనభావమును బాత్రముల నోటఁ బలికించును. అప్పుడుకూడ నాభావము కవి వని యెంచు ప్రాజ్ఞులు తనభావమును జనమాటలతోఁ దెల్పినప్పు డయ్యది యాతనిభావ మని గ్రహించుట కేమి యభ్యంతర ముండును? తిరుగిన నన్యకాంత యను పద్యమందలి భావము పెద్దనార్యునిది గాక మఱి య్వరి దగును? అది మూలమునందుఁ గూడ లేదే? కవి స్వయముగఁ దెచ్చిపెట్టినాఁడే! కాన నిప్పట్టున నది పెద్దనార్యునిభావ మనుటకు సందేహింప నవసరము లేదు.

• నాథునిచేఁ గోర్కెఁ దీర్చుకొనుటకు సంభోగకాలమే మంచితఱి యనుట

(1) తన సెచ్చెలుల రోగబాధల నివారించినఁ గాని తాను బెండ్లి భోగముల ననుభవింపఁ జాలనని పెండ్లికిఁ బూర్వమునందే జనకుని కడను, కాఁబోవు నాథునికడను మనోరమ తెల్పుట గర్భాధానపు గదిలో నాథుఁడు కవియ నుంకించుసమయమునకుఁ బెద్దనచే మార్పఁ బడినది. ఈమార్పు కడు రసవంతమనియుఁ బెండ్లికూఁతురగు మనోరమ పెండ్లికొడుకగు స్వరోచితోఁ దన తండ్రియెదుర మాటలాడెననుట యొప్పదని తలఁచి గర్భాధానపుగదిలోఁ బెట్టినాఁ డనియు శ్రీ॥ శ్రీ॥ వేదము వేంకటరాయశాస్త్రులుగారు లిఖించిరి. శేషప్పెరుమాళ్లయ్యగారు చెప్పి నట్లు పెండ్లికిఁ బూర్వమే యనియు మనోరమ తన చెలికత్తెలు వనటం గుందుచుండఁ భోగముల ననుభవింపఁ జాలనని పెండ్లికొడుకుతోఁ బలుకలేద నియుఁ దన తండ్రితో ముచ్చటించెననియు నట్లు తండ్రితో సంభాషించుటకు సిగ్గుపడ నవసరము లేదనియు గర్భాధానపు గదిలో నాథుఁడు పాన్పునఁ జేర్చి కౌఁగిలించుకొని ముద్దిడి మోహోద్రేకము నంది కవియఁ దమకించుచున్న సమయమున నదియే తన యభీష్టమును ప్రియునిచేఁ దీర్చుకొనుటకుఁ దగుతఱి యని భావించి సంభోగము నరికట్టెననుట నవోఢయుఁ గులసతియు నగు మనోరమకుఁ దగదనియు నయ్యది వేశ్యాకృత్యము లనియు నేను నావిమర్శనములో వ్రాసితిని. ఇందులకుఁ దగు కారణముల విపులముగాఁ జూపితిని. కాని వానిని సరిగఁ జూచుకొనక యీక్రిందిరీతినిఁ బెద్దనార్యుని సమర్థింపఁ బంతులవారు యత్నించిరి. "మనోరమ కిదివఱకే తన చెలికత్తెలు కుయ బ్యాలంలనఁ గృశించుచుండిరని విచారముగ నుండెను" అని పంతుల వారి వాదము. ఈవ్రాఁత కాధారము మనుచరిత్రములోఁ గానరాదు సరికదా పైఁగా నామె వివాహాదికాలములయందు మహోత్సాహమును జూపినట్లుగాఁ బెద్దన వ్రాసియుండె. అసంగతుల నన్నిటిని నే నిదివఱకే లిఖించి యున్నాను.

(2) "ఈ వివాహమునకుఁ బూర్వమే తన చెలికత్తెలఁ గూర్చి తండ్రికైనను, భర్తకైనఁ జెప్పుట కవకాశము చిక్కలేదు." అని పంతులవారి వాదము. ఇది సరికాదు. ఆపె కాఁబోవు నాథుని యెదుట నుండఁగా వివాహమునకుఁ బూర్వమే [illegible] చెలికత్తెల గుందుచు చుండఁ దాను వివాహాదిభోగము లనుభ[illegible] కంగీ కారముగా లేదని తండ్రితోఁ జెప్పెనది. ఇది చరిత్రాంశము. మనోరమ చరిత్రమును దెలుపునది మార్కండేయపురాణము. అందామె తన మనోగతిదుఃఖమును వివాహమునకు ముందే తెలిపినట్లు స్పష్టముగ నుడువఁ బడియున్నది. అట్టి సమయమునఁ దెలుపుట సహజమే యని నేనకేకోదాహరణము లిచ్చి ఋజువుచేసి యున్నాను. పెద్దన జరిగిన యథార్థాంశమునకు విరుద్ధముగఁ దాను గల్పించిపెట్టిన కల్పనములవల నిక్కమగు చరిత్రాంశ మసత్యమై పోనేరదు. చరిత్రాత్మకవిమర్శనము చేయు పండితులు మన పంతులవారు వ్రాసినదాని నంగీకరింపఁజాలరు.

(3) "తన యభీష్టమును నెఱవేర్చినగాని తాను వివాహ మాడ నని తెల్పుటగాని తన వివాహమునకు సెచ్చెలుల రోగనివారణము ప్రతిఫలముగ నుంచుటగాని యాసమయమున నిందీవరాక్షునకు మనో రమపై నిరసనభావము కలిగియుండెడిది. కారణము క్షత్రజ తకు మఱియొక ఫలమును గూడఁ గోరుట." అని పంతులవారి వా[illegible] యు నసంగతమే. వివాహమువలె గర్భాధానమును దంపతుల[illegible] దాయకమగు శుభకార్యము. మొదటి సమయముకంటె రెం[illegible] యము నాయిక కెక్కుడు సిగ్గును గలిగించును. తన యభీ[illegible] నెఱవేర్చినఁగాని తాను వివాహమాడ నొల్లననిగాని, తన వివా[illegible] నకు సెచ్చెలుల రోగనివారణము ప్రతిఫలముగ నుంచుటగాని, [illegible] మయమున నిందీవరాక్షునకు మనోరమపై నిరసనభావము కలిగియుం డెడినోఁ దన యభీష్టమును నెఱవేర్చినఁగాని తాను గర్భాధానము నొల్లననిగాని, తన గర్భాధానము సెచ్చెలుల రోగనివారణమునకుఁ

ప్రతి ఫలముగ నుంచుటగాని, యాసమయమున నిందీవరాక్షునకు మనోరమపై నిరసనభావము మఱింత హెచ్చుచేయదా? ఏమన నలుగురిలోఁ దన మనోగతభావమును దెలుపుటకు సిగ్గుపడినను నిద్దఱును గదిలోనికిఁ జేరిన తరువాతనయిన నాథుఁడు తన్ను సమీపించినప్పుడు దెల్పవచ్చును. అప్పుడు దెల్పలేదు. ఆతఁ డామెను బుజ్జగించి సెజ్జఁ జేర్చునపుడైనఁ జెప్పలేదు. ముద్దిడుకొనినప్పుడు గాని, కౌఁగిలించుకొనినప్పుడు గాని చెప్పలేదు. ఆతఁడు శృంగారచేష్టలొనర్చి యొనరించి పూర్ణముగ మోహావేశ మొంది కవియఁ దమకింప నత్తఱిఁ దనకోర్కినిం దెల్పుటకుఁ దగినయదననియెంచి యేడ్వ మొదలిడెను. ఇదియేమి సంతోషసమయమున నేడ్చుచున్నావని నాథుఁడు వింతపడి యడిగెను. అప్పుడామె మెల్లగ,

ఉ. అక్కట నాగొజ్జనిగ్గుల నక్కఱ గల్గిచరించు నెచ్చెలుల్
చిక్కు గుజ్జ్వల్ప్రకాశనాతిఁ జెందిన దుర్దమరోగబాధలం
[illegible]క్కుచునున్నవారు నభూములఁ దద్దశ మాన్పవేని నా
కెక్కడిసౌఖ్య"

మని నుడివె. మనోరమదైన యీచర్య స్వరోచికి నిరసనభావము పుట్టింపదా? ఇట్టి యనుచితచర్యయే నిరసనభావము పుట్టింప నప్పుడు మొదటిదెట్లు పుట్టించును? మనోరమ సంభోగసమయమునఁ గొంత కాలమునందుఁ దన సంభోగేచ్ఛకు నాతంకము గలిగించినను స్వరోచి మఱియొకలాగున నెంచికొనక తన యభిలాషమునంతను నడంచుకొని యారాత్రియే భార్యతోఁగూడ దినియలఁజేతంబూని యరణ్యములలోనికిఁబోయి సఖులంగని పిమ్మట నోషధుల నెవకి తెచ్చి మాత్రలు కట్టి యిచ్చి రోగనివారణ మొనరించెనఁట. ఇది యసంగతము, నసంభవమునై యున్నదని పంతులవారు తెలిసికొనవలయును.

(4) "తన రాక్షసాకారము బోగొట్టిన స్వరోచి నభినందించు మవాని శుభకార్యము నామోదించి సందనపూర్వకముగఁ గానుక లర్పించుచోఁ దన కన్యయేవచ్చి కొండొక యభీష్టము నెలివుచ్చుట యౌచిత్యమును బాటింపదు" అని పంతులవారి వాదము. ఇదియును సందర్భరహితమే. ఇందీవరాక్షుఁడు మనోరమను స్వరోచికిచ్చి వివాహము చేయుదునని చెప్పినదానికి మనోరమ యాతంకమును గలిగింపలేదు. అందులకుఁ దనకుఁగల పరిపూర్ణాంగీకారము వినయభక్తులు మీఱఁ దెల్పినది. మనస్సు దుఃఖితమై యున్నది గావున నెచ్చెలుల గూడ నసుఖలంగునంతకు భోగేచ్ఛ కలుగుటలేదని తెలిపినది. మనోరమ తండ్రియుఁ గాఁబోవునాథుఁడును నాయుర్వేదపారంగతులై యున్నారు. కావున దుఃఖనివారణోపాయమును వారాలోచింపఁగలరను నమ్మకమున మనోగతదుఃఖమును వెల్లడించినది. అది యౌచిత్యభంగము గలిగింపదు. అట్లు కలుగలేదు. అదియే యౌచిత్యభంగమును గలిగించుచో గర్భాధానపుగదిలో నాథుఁడు మహోత్సాహముతో సంభోగింప నుద్దేశించియున్న సమయమున నాయుత్సాహమునకు భంగము గలిగించి యారాత్రియే యడవికరిగి యచ్చటనో యడవియందున్న చెలికత్తియల బాధలు తొలఁగించుమనుటకు సంభోగము నొల్లఁజాలననుట యెక్కుడగు ననౌచిత్యమును గలిగింపదా? తండ్రి తలపెట్టిన వివాహమునకు, వివాహవిషయములోఁ దండ్రిచేసిన యేర్పాటునకు మాఱుపల్కరాదని తన మనోగతదుఃఖము నణఁచుకొనిన మనోరమ గర్భాధాన విషయములో నాథుఁడుచేసిన యేర్పాటునకు మాఱుపలుకరాదని యెంచి భర్తయభీష్టమును దీర్చినపిమ్మట తన మనోగతాభిప్రాయములను వెలిఁబుచ్చుట సహజమగును గదా! మనోరమ యట్లుచేయలేదు గావున నది యసహజము, ననుచితము, నసహ్యాకరము నగుచున్నది.

(5) "ఆమెకు సౌఖ్యము హెచ్చుగ నున్న సమయములన్నిటఁ దన చెలులబాధలు జ్ఞప్తికివచ్చుచుండెను." అని పంతులగారి వాదము. ఇది నిర్మూలము. ఆమెకు వివాహాదిమహోత్సాహసమయములందెప్పుడును నెచ్చెలుల బాధలు జ్ఞప్తికివచ్చినట్లు పెద్దన మనుచరిత్రమువలనఁ గాన్పింపదు సరికదా, మహోత్సాహముతో నామె యాసమయమునందు సంచరించినట్లుగూడ నాగ్రంథమువలన బోధపడుచున్నది.

(6) "రంగము మొత్తమును విచారించి, సందర్భముల నిరీక్షించి మనోరమ యుద్దేశ్యమును గ్రహింపవలెగాని 'సమర్థుండగు నతనిచే నది తీర్పించుకొనఁగలదియై' యను వాక్యములందు వేశ్యాపరముగ నర్థము జేయదగునే?" అని పంతులుగారి వాదము. రంగము మొత్తమును విచారించుటచేతనే మనోరమయుద్దేశము వేశ్యలక్షణముల నవలంబించుట యని సత్యగతి యున్నవారికి బోధపడఁగలదు. వివాహసమయమున భర్తమాపుల కెదురెక్కు మోహంపుఁజూపును జూచి మహోత్సాహముతోఁ దలఁబ్రాలుపోసి వివాహకృత్యములన్నిటిని నానందముతోఁ గొనసాగించి గర్భాధానపుఁగృత్యములలోఁ జుంబనాలింగనాదిశృంగారచేష్టలకు నేనికిని నాతంకము గలుగనీయక యొక్క సంభోగసమయమునందుమాత్రము తనకోర్కి ముందుగాఁ దీర్పించుకొనుటకై జాలినిబుట్టించు నాతంకములఁ గల్పించుట వెలయాండ్రప్రవృత్తిమారితనముగాక మఱియేమగును? ఈ సందర్భముల నెవని సరిగఁ జూచుకొనక పంతులవారు వ్రాసిన వ్రాఁత నిస్సారమును సత్యదూరము నగుచున్నది. మఱియు "గర్భాధానపుగదిలో గ్రహింపవలసిన ముఖ్యవిషయము నెచ్చెలుల రోగము నివారించుటయకాని సంభోగము నరికట్టుటగాదు." అని పంతులవారు వ్రాసిరి. ఇది యాపాతరమణీయము. గర్భాధానపుగదిలో సంభోగము నరికట్టుట ముఖ్యవిషయమని యెవరును దలఁపలేదు. అది ముఖ్యవిషయమైన హానియేలేదు. అందు ముఖ్యమైనది గర్భాధానమని ప్రాజ్ఞులగువారికి వేఱుగఁ జెప్పనక్కఱలేదు. దానికి నెచ్చెలులబాధలు నివారించుకొనవలెనను మనోరమయుద్దేశ మాతంకము గలిగించినది. అది వేశ్యాకృత్యమువంటి కృత్యమని పంతులవారు గ్రహించుకొనవలెను.

మనుచరిత్రమునందలి కథానాయిక యెవరు?

మనుచరిత్రమునందలి కథానాయిక వరూథిని యని నేను దేల్చినట్లు పంతులవారు లిఖించిరి. అట్లు నేనొక్కఁడనే తేల్చియుండ

లేదు. పలువురు విమర్శకు లట్లు వ్రాసియుండిరి. అయినానే నేను చెప్పితిని. దానికేమి? ఇంక నస్మదాదులయూహనుగూర్చి పంతుల వారేమి వ్రాసిరో కనుఁగొందము. పాపము! పంతులవారు కావ్య కథానాయికగా వేశ్య యుండఁగూడదని యంగీకరించిరి. కాని మను చరిత్రమందలి కథానాయిక వేశ్యగాదనిరి. అందు కథానాయిక యొం డనినఁ దుదకుఁ గథానాయికయే లేదనిరి. ఇది పెద్దవింత. మనుచరిత్రము సంభోగ శృంగారరసప్రధాన మగు మహాప్రబంధము. అందు నాయిక లేదనుట కథ లేదనుటయే యగును. అందలి నాయిక పలువురు పండితులు నెంచుచున్నట్లుగాఁ బెద్దనచే వరూథినిగాఁ దీసికొనఁబడినది. కావున నే శృంగారరసవిజృంభణమును నామెకనలోఁ గవి పెట్టియుం డెను. ఆమె వృత్తాంతము మొదటి మూఁడాశ్వాసములలోమాత్రమే కల దనియుఁ దరువాత లేదనియుఁ గాన నామె కథానాయిక గాఁజాల దనియుఁ బంతులవారు లిఖించిరి. ఇది గ్రంథము నరిగ చూచుకొనక వ్రాసిన వ్రాఁత. వరూథిని స్వరోచిని గనినవృత్తాంతము నాల్గ వయాశ్వాసమునందే కనఁబడుచున్నది. అందుండి చదువరుల యుపయో గార్థమై యొక పద్యము నుదాహరించెదను.

"శా. తేజం బబ్జభవాండ గేహమునకు న్దీపాంకురచ్ఛాయమై
రాజిల్లక గ్రహతారకంబు రవిఁ జేరంబోని లగ్నంబునన్
రాజీవాక్షి కుమారుఁగాంచె సమరోరాజన్యమాన్యుఁ జనుల్
జేజేవట్ట ప్రసూనవర్ష మమరశ్రేణుల్ ప్రవర్షింపఁగన్."

ఇందలి రాజీవాక్షి వరూథినియే. ఇది నాల్గవయాశ్వాస ములోని నాల్గవ పద్యము.

"ఒక కావ్యమునందు కథానాయికపాత్ర యాదినుండి యంత మువఱకు పోషింపఁబడవలెను." అని పంతులవారు వ్రాసిరి. ఇది సరికాదు. కథానాయిక మొదటనుండి తుదివఱకును వర్ణింపఁబడ నవసరములేదు. కాళిదాసాదిమహాకవికృతకుమారసంభవాదిప్రబంధ రాజములలో నాయిక తుదివఱకును వర్ణింపఁబడి యుండలేదు. షేక్స్పియర్ మహాకవి వ్రాసిన కింగులీయర్ అను నాటకమునందు నాయిక యగు కార్డీలియా యన్ని యంకములందును గలదా? ఇట్టి వనేకములు గలవు. "కావ్యమునందు రెండుకథ లుండుటవలన నొక నాయికకుఁ దుండుటకు వీలులేదు" అని పంతులవారు వ్రాసిరి. రెండు కథ లుండిన నిద్దఱునాయిక లుండుట కభ్యంతరము లేదుగదా? కావున మొదటికథకు వరూథినిని గథానాయికగాఁ జెప్పితీఱవల యును. "ఉత్తరకథ పూర్వకథయొక్క ఫలితము కానేర" దని పంతులుగారు వ్రాసిరి. ఇదియును సత్యము గాదు. ఉత్తరకథ పూర్వకథయొక్క ఫలితమే. పూర్వకథలోని నాయికయగు వరూథిని యొక్క పుత్రుఁడగు స్వరోచికథయు, మనుమఁడగు స్వారోచిషమని కథయుఁ దెలుపఁబడినవి. పూర్వకథ లేకున్న నుత్తరకథ లేనేలేదు. కావున నిదివఱకుఁ బండితులు దలఁచుచున్నరీతిగా వరూథిని యను వేశ్య మనుచరిత్రమందుఁ గథానాయికగా నున్నదని చెప్పక తప్పదు.

పెద్దన నీతిపరత్వము

ఇఁక నొకయంశమునుగూర్చి కొంతముచ్చటించి విమర్శనము నింతటితోఁ గట్టిపెట్టుచున్నాను. పంతుల వ్యాసమునకుఁ బెద్దన నీతిపరుఁడను శీర్షికనుబెట్టి యుండారి యందాదరము కలవాఁడేయని ఋజువుచేయ నేమేమో వ్ర యంతియు వ్యర్థశ్రమ. ఏమనఁ బెద్దనార్యుఁడు నీతులయ రము లేనివాఁడని యెవ్వరును వ్రాసియుండలేదు. అస పెద్దనార్యుఁడు బహునీతులనుగూర్చి చక్కఁగా వ్రాసినా పులుదేకాక యందుకుఁదగు నుదాహరణములను విపులము యున్నాము. పంతులవారు తమ కాతఁడు వ్యక్తపఱచిన చూపలేకపోయిరి. నేను వ్రాసియున్న వ్యాసములను జూచి బహునీతులంగూర్చి జూపిన యాదరభావము బాగుగ కాఁగలదు.

పెద్దనార్యుని పచ్చిశృంగారప్రియత్వము గ్రంథము యుత్తమత్వమునకు హానిని గలిగించినదని యస్మదాదులము (ఈతఁడు గ్రంథమునఁ జూపినది రసజ్ఞులు మెచ్చుకొనఁదగ శృంగారమని యాంగ్లేయవిద్యాధికులై విద్యావినోద బిరుదా చెన్నపురియున్నత న్యాయస్థాననన్యాయవాదులై విరాజిల్లి కీ ర్తిన పనప్పాకం అనంతాచార్యులవారును నిట్లు వ్రాసిరి:

"He has treated us to the common-pla human affairs and to the physical effects of th of love which coarser minds gloat over and whi want no poet describe to the world."

కాన నస్మత్పక్షము సురక్షితమే. పూర్వమహాకవుల కావ్యములందలి గుణదోషనిరూపణము మన విద్యార్థుల ఉ గార్థమై యస్మదాదులము చేయుచున్నామేకాని యా మహ నిందించుటకుఁ గాదని పంతులవారివంటివారు తెలిసికొని తమ మనిక దిద్దుకొందురుగాక.

పంతులవారు నావ్యాసముల సరిగఁజూచుకొనక యొ యొక్కచోటనున్న యొకయంశమునుమాత్ర మొకింత మాచి భ్రమకులోనై యొక యూహాకాశహర్మ్యమును నిర్మించిరి. వీరిట్లేమం దాము విమర్శింపఁదలఁచుకొనిన విషయమును బాగుగఁజదివి కొని యాంగ్లేయోన్నత విద్యయందుఁ దమకుఁగల ప్రజ్ఞను జూ చరిత్రాత్మకవిమర్శనముల సరసముగ వ్రాసి యాంధ్రులోకమ మహోపకారము చేయుదురుగాక!

ఉ. భాసురసూరదీప్తి పడఁ బన్నగనష్టపదార్థమందునకా
భాసితనీరపంకముల భక్తత యేర్పడు చుండునట్లుగా
వాసిగ సూరిరాడ్రచితభవ్యవిమర్శనమాలికంబుగా
దోసములట్ల గుణంబులును దోఁచకలేగా కృతిలోని పొప్పుగక

ప్రయోగవిశేషవివరణము–నిర్వచనోత్తర రామాయణము

విద్వాన్, దువ్వూరి వెంకటరమణ శాస్త్రిగారు

ఆంధ్రవాఙ్మయమునఁ బ్రాచీనకవుల ప్రయోగవిశేషములఁ దెలిసికొనఁగోరుట భాషాస్వరూపజిజ్ఞాసువులకు సహజంబు. ఆ ...ములను సాకల్యముగ నిర్దేశించుట లాక్షణికుల కర్తవ్యమయ్యును ప్రాచీనలాక్షణికులు వానినెల్ల సమగ్రముగఁ బరిశీలింపకయుఁ, బరిశీలించిన దిక్ప్రదర్శనముగ నిరూపింపఁదలంచియు వ్యాకరణములు రచించుటచే వీనివలన సిద్ధింపవలసిన ప్రయోజనము సాకల్యముగ ...పడయ్యెను. ఇంతియగాక యివి సమగ్రములను భ్రాంతిచే ...లో నిరూపింపఁబడని వెల్ల నసాధువే యను నొకయభిప్రాయము ...మునఁ గొంతవఱకు నాటుకొనియుండుటంబట్టి యీయసమగ్రవ్యా...ములవలన భాషాస్వరూపనిర్ణయమునఁ గొంతయనర్థముగూడ ...భవించుచున్నది. మఱియు నాంధ్రలాక్షణికులలోఁ బెక్కుమంది ...లక్షణములకుఁ బ్రమాణము లగు కవిప్రయోగముల నిర్దేశింపకుండు...చేఁ గొన్ని లక్షణముల ప్రామాణ్యము గొందఱకు సంశయితము గు...ండుటయుం గలదు. ఈయనర్థములు గొంతవఱకుఁ దొలంగుటకుఁ ...బ్రాచీనమహాకవుల ప్రయోగములఁ బరిశీలించి వెలువరించుట భాషా...కుల కర్తవ్యము.

తిక్కన నిర్వచనోత్తరరామాయణమందలి కొన్ని ప్రయోగ...ములు లాక్షణికులచే సంగ్రహింపఁబడినవి. మఱి ...న్నిటిని సాధింపఁగల సూత్రము లున్నను వాని కియ్యవి ప్రమాణ...ముగఁ జూపఁబడి యుండలేదు. కొన్ని సర్వథా యుపేక్షింపఁ...నవి. కొన్నిటి విషయమున లాక్షణికులకు మతభేదము లేర్పడి... వానిలోఁ బ్రధానము లని నాకుఁ దోఁచిన ప్రయోగవిశేష...ల నిట వివరింపఁబూనితిని.

(1)

"......కవితావిలాసవిస్తరమహనీయుఁ డైన
నను...రాఁ బనిచి..." (నిర్వ. 1–2.)

ఆంధ్రశబ్దచింతామణిలో "అస్మదుస్మద్వాచ్యాదేకత్వ ఇతో ...విపరేషాం తు ధర్మోత్తమమధ్యమవత్। బహుషు న మధ్యమవ దుతో ...ప్చ సర్వేషు" అను సూత్రములచే నస్మద్యుష్మదర్థవిశేషణములకు 'ని, వి, న్న, వు, ము, రు' అను నాగమములు నిత్యముగా విధింపఁ...బడినవి. వికృతివివేకమున 'ఇతో ఒస్మద్యుష్మదర్థా త్స్యేన్నా మ్నో నిర్విశ్చ వా క్వచిత్' అని 'ని, వి' యను రెంటికిమాత్రము వైకల్పికత్వము విధింపఁబడెను. ఈ రెండు గ్రంథముల నాధారముగఁ గొని యహోబలపండితుఁడు నీయాగమములు నిత్యము లని తలంచి 'పాండుభూవరునకుఁ గోడ లైతి నిత్యాదివచనం త్వనాకరమేవ' యనియు, 'కోవిదులు గారు, ఇతి కవితాపితామహోక్తి ర్నియ్యాలైవ' యనియుఁ బ్రామాణికాగ్రగణ్యుల ప్రయోగముల నిందమించుగా నిరసించియుండెను. అతఁడు పూనుకొన్నచో నేచకారమునకో యర్థము గల్పించి పయిప్రయోగముల సాధించుటకు మార్గ మిట లేకపోలేదు. ఆమార్గ మీతనికిఁ దోఁచదయుఁ గాదు. ఏలకుల నుపేక్షించెనో! సూరిమంచి తిమ్మకవి యిట్టిప్రయోగములఁ బరికించి తన సర్వలక్షణసారసంగ్రహమున,

"యుష్మదస్మత్పదంబులం దొనర ఘనుఁడ
వైననీవును నధికుఁడ నైననేను
ననెడుచో ఘనుఁ డైన నీ వధికుఁ డైన
నే ననంగ వునుల్ వాయు నీలకంఠ."

(సర్వ-1-ఆ-సంధి-152)

అని 'వు, ను'ల వైకల్పికతను నిరూపించి తిక్కనాది మహాకవుల ప్రయోగములఁ బెక్కిటి నుదాహరించియుండెను. కాని,

"యుష్మదర్థంబు బహువచనోక్తిఁ బలుకు
నపుడు ఘనులు ప్రసిద్ధులు ననుపదముల
కలర ఘనులరు కడుఁ బ్రసిద్ధులరుమీర
నంగఁ జనుఁ గావ్యములయం దనంగపమన."

(సర్వ-1 ఆ-సంధి-162)

అని యుష్మద్విషయకముగ వేఱొక లక్షణపద్యము వ్రాసి బహువచనాంతోదాహరణము లన్నిటిని నాగమసహితంబులనే చూపియుంటచే నీతఁడుగూడ నీయాగమములు యుష్మద్బహువచనమున నిత్యము లనియే తలంచినట్లు తోఁచెడిని. ఇ దంతయుఁ బరిశీలించి యింకను లక్ష్యశోధనము గావించి చిన్నయసూరి "ప్రథమాంతంబులగు యుష్మదస్మద్విశేషణంబుల కేకత్వంబున వునులును, బహుత్వంబున రుములును నంతాగమంబులు ప్రాయికంబుగా నగు" (బాల-కారక-38) నని సకలప్రయోగసమ్మతంబుగఁ బ్రాయికత్వమును విధించి యన్నివచనములందును గొన్నియెడల నివి రాకుంటయుం గల

దని సూచించి కొన్ని యుదాహరణములఁ జూపియుండెను. కాని బహువచనోదాహరణముల నాగమరహితంబు లనువానిని తిమ్మకవి సంగ్రహింపకుండుటచే నట్టివాని నెల్లఁ జూపుట మిక్కిలి యావశ్యక మయ్యెను యుష్మద్బహువచనమునకు మాత్రము 'మీరలు పెద్దలు' అనుదానిని జూపి యస్మద్బహువచనోదాహరణము నేల మాప కుండెనో! దానికి..."ఏమీ ముప్పురున్ మన్ననల్ వడయంగాఁదగు నట్టివారము..."(భార-ఉద్యో-౨-౨౭౨)అను సోమయాజుల ప్రయోగమే కలదు. దీనింగూడ సూరి చూపియుండిన మఱింత సమంజసముగా నుండెడిది. ఈసందర్భమునఁ ద్రిలింగలక్షణశేషకర్త యయినను "తచ్ఛబ్దాంతములను ధాతుజవిశేషణంబులమీఁద నరు వచ్చెట్టదు" (ప్రౌఢవ్యా-కారక-౨౬) అని సూత్రించి 'మీ రెయ్యేగిరుల్ మాచినారు' అను మనుచరిత్ర ప్రయోగము నుదాహరించి యుష్మద్బహువచనవిషయకమగు సూరిగారి ప్రాయికత్వమును వివరించెనేకాని పయిని జూపిన యస్మద్బహువచనోదాహృతిని సంగ్రహింపఁడయ్యె. మఱియు నీతని యీ క్రొత్తలక్షణమునకు విరుద్ధ మయినప్రయోగము భారతమునఁ గానవచ్చెడిని.

క. "పురుడును నీవును ముద్రే
శ్వరుఁడును గర్ణుండుఁ గృపుఁడు సౌబలుఁడు ననన్
ధర యేలింపఁగ నున్నా
రరు నీకుం బగనె సంగరములోఁ గలఁగన్."
(భార-ద్రోణ-౫-౧౧౧.)

పయి పద్యమున 'ఉన్నారరు' అనునది తచ్ఛబ్దాంతధాతుజవిశేషణమనకతీఱదు గదా! ఇట్టిప్రయోగముల నాధారముగఁ గొనియే తిమ్మకవి,

"విన్నారరు కన్నారరు
మన్నారరు ననుచుఁ బలుక నొప్పుం గృతులన్."
(సర్వ-1-సంధి-142.)

అని విశదీకరించెను. పయిని జూపినరీతిని దిక్కనాదిమహాకవుల ప్రయోగము లీయాగమములు సార్వత్రికములు, నిత్యములు గావని స్థాపించుచుండ నిట్టియెడ లాక్షణికుల కిన్ని మతభేదము లేందులకో? ప్రాచీనతాళపత్రగ్రంథములందలి పాఠభేదములు వీరి నిట్లు భిన్నమార్గములఁ ద్రొక్కించియుండు నేమో! ఎట్లయినఁ గానిండు. ఈయాగమములు ప్రాయికము లగుటయే ప్రాచీనప్రయోగతత్త్వము.

(2)

"మఘువిద్యాప్రియుఁడై దివౌకసుల సమ్మానించుఁ బ్రత్యర్థి బాహుఘనాటోపము మాన్చు దిగ్విజయలీలోత్సాహియై సజ్జనాలఘుకార్యంబులు దీర్చు పైదికవిధిశ్లాఘాదరస్వాంతుఁడై రఘుభూపాలకుఁ జెప్ప నొప్పదె జగత్త్రాణప్రవీణాత్మకున్."
(నిర్వ-౧-౨౨.)

'యజ్ఞస్సవోఽధ్వరో యాగస్సప్తతన్తుర్మఖః క్రతుః' (నామలింగానుశాసనము) అను నీయజ్ఞపర్యాయములలోని మఖశబ్దము ఖకారఘటితముగ సంస్కృతమునఁ బ్రసిద్ధము. భానోజీదీక్షితీయము మున్నగు నామలింగానుశాసనవ్యాఖ్యలుగూడ దీనిని ఖకారఘటితముగనే సాధించుచున్నవి. ఇంద్రవాచకమగు 'మఘవాన్' అను దానిలోని మఘుశబ్దము యజ్ఞార్థకము గాదనియు సూచించుచున్నవి. ఆప్టేనిఘంటువునఁగూడ నియ్యది ఖకారయుక్తముగనే కానవచ్చును. ఘకారయుక్తముగఁ గానరాదు. శబ్దరత్నాకరమున మఖ, మఘ యను శబ్దములు రెండును వేర్కొనఁబడినవి. రెంటికిని యజ్ఞార్థకత్వము నిరూపింపఁబడినది. ఒకదానికిని బ్రయోగము చూపఁబడియుండలేదు. ప్రసిద్ధమగు మఖశబ్దమునకుఁ జూప నక్కఱ లేకున్నను విశేషరూపమగు మఘశబ్దమునకుఁ బ్రయోగము చూపుట యావశ్యకము. ఈశబ్దము ఘకారఘటితమై యజ్ఞార్థక మనుటకుఁ బయిపద్యములోఁ బ్రాసనిబద్ధమగు ప్రయోగ మాధారముగ గ్రహింపఁదగును.

(3)

ఇంద్రజిచ్ఛబ్దమునకు, 'ఇంద్రజిత్తు, ఇంద్రజితుండు, ఇంద్రజి' అను తత్సమరూపముల నాంధ్రలాక్షణికులు సాధించియుండిరి. అందు 'ఇంద్రజి' అనునది యాధునికవ్యవహారదూరము. ప్రాచీనభాషలోనైన నీరూప మిట్లుండునా యని కొందఱు సంశయించునంతటి వికారము దాని కేర్పడినది. అద్దాని క్రింది ప్రయోగము లరయఁదగును.

౧ "ఇంద్రజి ననిలోఁ జంపి" (నిర్వ-౧-౭౧)

౨ "ఇంద్రజిచావు విలంప" (నిర్వ-౨-౧3)

3 "విపప నింద్రజి యనువేరుఁ
బెంపుఁ బడసె" (నిర్వ-౪-౧౭.)

(4)

"అక్కల కన్యకాత్వ మిటు లాఱడివోవ నకారణంబ నీ
కెక్కడిచూలు వచ్చె నిది యెఱ్ఱ్యెడ నెమ్మెయిఁ బుట్టె..."
(నిర్వ-౨-౨౪)

అక్క-యను సంబోధనాంతమునకు 'అల' యనుశబ్ద మిటు నను ప్రయుక్త మయినదని త్రిలింగలక్షణశేషకర్త సంగ్రహించెను.(ప్రౌఢ-శబ్ద-౧౫)ఈయనుప్రయోగము తఱచు గానరాకుంటచేనిట 'అక్కట' యనునది కవిప్రయుక్తమయి యుండునేమోయని కొందఱు తలంతురు.

(5)

"పఱతెంచి కదియఁబడి యే
త్తెఱ ప్రేసిన మోము దాఁకి తిరిగ గరుడి..."
(నిర్వ-3-౨౩.)

అట 'తాఁకి' యనఁగఁ దాఁకుటచే నని యర్థము. కావుననే 'ఇ' ప్రత్యయమునకు హేత్వర్థకత్వము గల దని ప్రౌఢవ్యాకరణకర్త యీలక్ష్యముతోపాటుగ మఱికొన్ని ప్రామాణికలక్ష్యములఁ జూపియుండెను. (ప్రౌఢ-క్రి-౧౫) 'జ్వరము వచ్చి యతఁడు రాఁజాలఁడయ్యె' నిత్యాదివాక్యములలో నధునాతనవ్యవహారమునఁగూడ నీహేత్వర్థము రూఢమై యున్నది. సంస్కృతభాషయందును

"...రతాని చ తాని తే రహః స్మర! సంస్మృత్య న శాన్తిరస్తి మే"

(కుమారసంభవము-౪-౧౨)

"శ్రీశైలశిఖరం దృష్ట్వా పునర్జన్మ న విద్యతే"
"మాముపేత్య తు కౌంతేయ! పునర్జన్మ న విద్యతే"

మున్నగు కాళిదాసాదిమహాకవిప్రయోగములలో 'క్త్వా' ప్రత్యయమునకు హేత్వర్థము స్పష్టముగా భాసిల్లుచుండును. కొన్ని యెడలఁ జేవర్థమును స్ఫురించుచుండును. మఱియుఁ బైని జూపిన సంస్కృతవాక్యములలో 'క్త్వా'ప్రత్యయాంతస్థలముల నుండవలసిన సమానకర్తృకతానియమమునకు భంగము వాటిల్లినది. కాని యిట్టియెడ నేవో పదముల నధ్యాహరించికొని నియమభంగము లే దని శాబ్దికులు సమర్థింతురు. ఇట్టి నియమములఁ గొన్నిటిని పాటింపక మహాకవులు నిరంకుశులై ప్రయోగించియుందు రని కొందఱు తలంతురు. అది య టుండ నిండు. త్రిలింగలక్షణశేషకర్త క్రొత్తగ నిరూపించిన హేత్వర్థమే కాక 'ఇ' ప్రత్యయమునకు మఱికొన్ని యర్థములు గలవు. "వాఁడు వచ్చి యొక్కవత్సర మైనది' మున్నగుచోట్ల 'వచ్చుట మొదలుకొని' యని కాని 'వచ్చినపిమ్మట' నని కాని యర్థము చెప్పవలసియుండును. ఈయర్థ మాధునికవ్యవహారముననేకాక ప్రాచీనకవిప్రయోగములందును నుపలబ్ధ మగును. క్రిందివాక్యముఁ బరిశీలింపుఁడు.

"......ఇచటి కిమ్మునివరేణ్యుఁ
డేగ దొరకొని యెన్నియోనాళ్లయ్యె నీ వేమి దిద్దితి వెఱుఁగఁ జెప్పుము"

(కళాపూర్ణోదయము-౨-౩౦)

ఈవాక్యమున బాలవ్యాకరణమున విధింపఁబడిన సమానాశ్రయత్వముగాని, ప్రౌఢవ్యాకరణమున విధింపఁబడిన హేత్వర్థకత్వముగాని లేకుండుట స్పష్టము.—మఱియుఁ 'ఇట్టి కష్టమనుభవించి యెఱుంగను' మున్నగు వాక్యములలో. 'ఇ' ప్రత్యయము భావార్థక (అనుభవించుట) మనఁదగును.

"...కడున్ విచిత్రము ద్వారకాపురి వాయ నీ
కిచ్చి పుట్టుట యెన్నఁడున్ మఱి యిట్టు లేఁగి యెఱుంగ వీ
వచ్చెలుల్ మణిగేహముల్ సిరులిట్లు యున్నవియేకదా."

(కళాపూర్ణోదయము-౩-౧౨౯)

ఇట 'ఏఁగి' యనుచో భావార్థము (ఏఁగుట) స్ఫురించి సమన్వయమున కనుకూలించెడిని. ఇట్టి వింకను ప్రాచీనాధునాతనవ్యవహారములందుఁ బరిశీలింపఁదగును.

(6)

"ఈలోకంబున వరసితి
మే లెల్లెడ వరునిఁ గాన మేదిని కరుగం
జాలక యున్నను బోవదు
బాలికఁ గొని పోవవలయుఁ బరిణయమునకున్"

(నిర్వ-౩-౪౨.)

'ఈ (పాతాళ) లోకమున నెల్లెడ వగసితిని. మేలుగాఁగ వరుని గానను' అని యిట నన్వయము. ప్రౌఢవ్యాకరణకర్త 'విశేషణంబులు గొన్ని వ్యవహితంబులు నగు' (శబ్ద-౧౧) నని సూత్రించి దీని నొక్కదానినే యుదాహరణముగఁ జూపియుండెను. ఆయుదాహరణమునఁ బాఠ మించుక మార్పుతో 'ఈలోకంబున వెదకితి మే లెల్లెడ గాన వరుని' అని యున్నది. తాను నిరూపించిన వ్యవహితత్వమునకు మఱింత యనువుపడునట్లు బహుపదవ్యవధానముగల యీపాఠ మాతని కేతాళపత్రగ్రంథమున లభించినదో ఇచటి యీపాఠభేదమునుబట్టి వ్యవధానమే లేని వేఱొకపాఠ మేదేని దాళపత్రములలో లభించునేమో యనియుఁ గొంద ఱిట సంశయింతురు.

(7)

"...ప్రియం బంతంతకున్ బేర్చున
ట్లుగ నీయన్వయనామధేయములు విండుం జెప్పు నా కేర్పడన్"

(నిర్వ-౪-౨)

'వినుటలు పరంబు లగునపు డన్వాదుల నుస్థానంబున నున్నయు నుండుడులోపంబును విభాష నగు' (క్రి-౫౮) 'ఇట బిందువుమీఁది తపలకు నిత్యవైకల్పికంబులై టడ లగు' (క్రి-౫౯) అను బాలవ్యాకరణసూత్రములచే వినుధాతువునకుఁ బద్ధర్మార్థకోత్తమపురుషైకవచనంబున 'విండును, విందును, వినుదును' అనురూపములు సిద్ధించును. వీనిలో 'విండును' అను డకారఘటితరూపమునకుఁ బ్రయోగము క్వాచిత్కము. పయిపద్యమున 'విండున్' అనుదాని డకారము ఏక్రమమున సంఘటితమై యుండుటచే దీనిని బ్రమాణముగఁ గైకొనఁదగును. ఇట్టి డకారయుక్తరూపములు తిక్కనభాషలో మెండుగాఁ గాననగును. క్రింది భారతప్రయోగము లరయుఁడు:—

౧ "ఇంతకు వాన కోర్చి తనయిల్లు ప్రవాసపుఁజోటు నాక
కోఁడు నలంగుదున్..."

(భార-విరా-౧-౧౩౫)

౨ "గాండీవధన్వ నాహవ
పాండిత్యముఁ దలఁప కతని భండనమున మా
ర్కొండు నని యొకఁడు దలఁచుట.
........................"(భార-ఉద్యో-౧-౨౩౭)

౩ "పాండవులం బాంచాలుగ
....
......పేరుఁ జెంపుం
గంటు స్నే నొండు లేక కార్యము దలఁపన్"

(భార-సౌప్తిక-౧-౫౮)

౪ "..... ......మాచి
కొండ మెల్లపనులు రండు వేగ"

(భార-మౌసల ౧౭౩)

(8)

"...రాక్షసవంశవరుండు నిచ్చెఁ గై
లాసమువోలెఁ బ్రాంశుగవళం బగు నూత్న నికేతరత్నముల్"

(నిర్వ-౪-౧౯)

గృహపర్యాయముగ 'నికేతన' శబ్దము ప్రసిద్ధమై యున్నది. ఏతత్పర్యాయముగ 'నికేత' శబ్దమును సంస్కృతభాషలోఁ గలదు.

"శ్రితగోకర్ణనికేత మీశ్వరమ్"

(రఘువం-౮-౩౩)

"అఖ్యాతవాల్మీకినికేతమార్గః"

(రఘువం-౧౪-౫౮)

"శిలాశయాం తా మనికేతవాసినీమ్"

(కుమారసం-౫-౨౫)

మున్నగు ప్రయోగము లరయఁదగును. ప్రకృతిపద్యమునఁ దిక్కన 'నికేత' శబ్దమును బ్రయోగించియుండెను. ఈపదము శబ్దరత్నాకరమునఁ జేర్పఁబడదయ్యె. ఆంధ్రగ్రంథములలోఁ గానరాని సంస్కృతపదముల నెన్నిటినో పేర్కొని యాంధ్రకవులు ప్రయోగించిన యిట్టి సంస్కృతపదములను పేర్కొనుట యాంధ్రనిఘంటువుల కుచితముగాదు.

(9)

"అది మొదలు గాఁగ విష్ణుని
మది నిల్పి యఖండ వాకు ముగఁ డగు నని యు
ల్లాదపంబు నేయుచుండుదు
....................................." (నిర్వ-౫-౮)

చింతామణిలో 'న వికృతిశబ్దా త్పరత స్సాంస్కృతికానాం భవన్తి గసడదవాః' అని తెలుఁగు శబ్దములమీఁది సాంస్కృతికపదములకు గసడదవాదేశము నిషిద్ధమైనది. ఇట నహోబలపండితుఁడు,

"పరుషా వా స్వరూపేణ ప్రథమాన్తోపరి స్థితాః
కాకా సంబోధనే చాఽపి వ్యాస్యయే కర్మధారయే
అచేతనార్థకే శబ్దే ఇతి శృఙ్గారభూషణః"

అను నథర్వణకారికలఁ జూపి 'సంస్కృతాసంస్కృతపదాధార... అర్థవిశేష... [illegible]

మందార, దాపసమందార' యని వ్యాఖ్య చేసియుండెను. దీనింబట్టి యీ యర్థవిశేషములందుఁ దెలుఁగుమీఁది సాంస్కృతికములకుఁగూడ వికల్పముగ నాదేశము రాఁదగు నని యాతఁడు దలంచినట్లు తోఁచెడిని. అథర్వణకారిక చింతామణిచే 'గసడదవాస్స్యుః ప్రథమా మాత్రాత్' అని నిత్యముగ విధింపఁబడిన యాదేశమును వికల్పించుచున్నదా లేక 'నవికృతిశబ్దాత్' అని నిషిద్ధమయిన యాదేశము నంగీకరించుచున్నదా యనువిషయము మూలపర్యాలోచనచే వేఱుగాఁ జర్చింపఁదగినది. కేతన యాంధ్రభాషాభూషణమున వికృతిశబ్దముల మీఁది సాంస్కృతికముల కేయాదేశమును నిషేధించిన ట్లగపడదు. మఱియు నాతఁడు విజ్ఞానేశ్వరీయమున,

'భూవల్లభు వేదవిదుని
దైవతమును దిట్టినతఁడు దండువు పేరన్
వేనాముల నెనిమిదిటిని
వేవేగ మె యరువవలయు విధికంటిముగన్'

(ప్రాయశ్చిత్తకాండ)

అని ప్రయోగించియుండుటచే నీసంధి యాతనికి సమ్మత మనుటకును వీలు గలదు. అప్పకవి

"పరమాత్మ ప్రథమావిభక్తులమీఁదను దత్సమాంధ్రశబ్దముల మీఁదఁ గల సంస్కృతపదాదిగతపరుషంబు లెల్లెడ నిజరూపముల్ చెడక నిలుచు........................ .. .."

(అప్ప-౫-౧౭౩)


అని యీసంధిని నిషేధించియుండెను. తిమ్మకవి సర్వలక్షణసార సంగ్రహమున 'న వికృతిశబ్దాత్' అను శబ్దశాసనసూత్రమునకు విరుద్ధములగు ప్రయోగములను నిర్వచనోత్తరరామాయణ (ప్రస్తుతప్రయోగమే) కాశీఖండవసుచరిత్రములలోనివానిని జూపి యీసంధి నంగీకరించెను. ఆంధ్రకౌముదిలో 'న వికృతిపదా దాద్యావామ్' అని దీనికి నిషేధము గలదు. చిన్నయసూరియు దీని నిషేధించెను. త్రిలింగ[illegible]కర్త 'కొన్నిరోడలఁ దెనుఁగులమీఁది సాంస్కృతికశతపలకు గడవలు గానంబడియెడి' నని దీని నంగీకరించెను. తిక్కన, కేతన, నాచన సోమనాథుఁడు, శ్రీనాథుఁడు, రామరాజభూషణుఁడు మున్నగు సర్వలాక్షణికసమ్మతులగు ప్రామాణికులు పలువురు ప్రయోగించిన యీసంధిని గ్వాచిత్కముగ నంగీకరించుటయే సమంజసము.

(10)

"..వి
శ్వపతి యహీనబాహుబలసారఘనుల్ మధుకైటభాదిదై
త్యపతుల నెల్లఁ ద్రుళ్ళడఁచె నారయ విష్ణుఁ డమానవీయుఁడే"

(నిర్వ-౫-౧౭)

ఇట విశేష్యము ద్వితీయాంతముగను, విశేషణము ప్రథమాంత... [illegible] విశేషము.




౧. శ్రీ జి. నరసింహరావుగారు(కీ) ౨. శ్రీశిష్ట్లా పూర్ణానందశర్మగారు(కీ) ౩. శ్రీతిరువీథుల వెంకటేశ్వరులుగారు(కీ) ౪. శ్రీ కర్లపాలెం కృష్ణ














చింతామణి 'షష్ఠీవిశేషణానాం ప్రథమా స్యాత్' అని షష్ఠ్యంతవిశేషణములకు మాత్రము ప్రథమను విధించుచున్నది. 'విశేషణం తు సప్తమ్యాం స్యాత్తత్ర షష్ఠీవిశేషణమ్। భావ్యర్థస్యావధానే తు శేషస్య నిఖిలం భవేత్' అను నథర్వణకారిక భవిష్యదర్థవ్యవధానమున విశేషణముల విభక్తు లన్నిటికిని ప్రథమను విధించెడిని. కవిసంశయవిచ్ఛేదమున

"అగు నను క్రియతోఁ బాసియుఁ
దగఁ జెక్కు విభక్తులుం బ్రథమఁ జెందును భ
క్తగణదయమాన......"

(కవిసం-౧-౪౩)

అని మూరకవి యనుభావ్యవధానము లేకున్నను విశేషణవిభక్తు లన్నిటికిని ప్రథమ యగు నని నిర్ణయించెను.

"........నృపధ
ర్మోన్నతయుఁ బెద్దనుతో నీను..."

(భార-ఆది-౬-౫౫)

"నాతిం డ్రి పరాశర సుగు
చేతం బడసితి ననుజ్ఞ.."

(భాగ-ఆశ్రమ-౧-౮౨)

అను నన్నయతిక్కనల ప్రయోగములు పయినిర్ణయమున కాధారములు. తిమ్మకవి యీవిషయమునఁ జింతామణి ననుసరించెను. (సర్వ-౧-విభక్తి-౪౪.) చిన్నయసూరి యథర్వణాచార్యుల ననువర్తించెను. (బాల-కారక-౨౭, ౨౮) ప్రౌఢవ్యాకరణకర్త ద్వితీయాదు లన్నిటికిని ప్రథమ యగు నని (ప్రౌఢ-కారక-౨౨) సూత్రించి ద్వితీయాతృతీయలకుఁ బ్రథమ వచ్చిన యుదాహరణములం జూపియుండెను. మఱియు నిట 'షష్ఠీవిశేషణానామ్' అను చింతామణిసూత్రమునందలి బహువచనమువలనఁ బ్రయోగబాహుళ్యము సూచిత మగుచున్న దని యహోబలపండితుఁడు వ్రాసియుండ నాబహువచనమే ద్వితీయాదులకుఁగూడఁ బ్రథమను సాధించుచున్న దని నూతనసారస్యము నుద్ఘాటించియుండెను. అహోబలపండితునకు షష్ఠీతరంబుల ప్రథమ సాధువు గా దను నాగ్రహ ముండుటంబట్టియే 'అద్యోఁడు హిరణ్యగర్భునం దంతకంబె నిత్యాదికవితాపతామహోద్యుక్తిస్తు నిర్మూలైవ' యని నిరాకరించియుండెను. అతఁడు నిరాకరించిన యీప్రయోగము త్రిలింగలక్షణశేషకర్త గుర్తింపక పోవలయును. ఒనసూత్రమున కావశ్యకము దీనిని లక్ష్యముగాఁ గైకొనఁడయ్యె.

(11)

"వెలి నిట్లంబుధినాథనందనులు దోర్వీర్యంబు సాలించి"

(నిర్వ-౫-౮౭)

'ప్రాయస్తు స్యాత్ క్త్వా మాదిక స్థితః' అను చింతామణి సూత్రమునందలి ప్రాయోగ్రహణముచే నిత్యసంధి క్త్వార్థకస్థలములఁ బ్రవర్తింపదని యహోబలపండితుఁడు వివరించెను. అథర్వణాచార్యుఁడు 'క్త్వార్థతో న భవేత్సదా' యని క్త్వార్థకసంధిని సర్వథా నిషేధించెను. అప్పకవి

"వారిజాతనేత్ర క్త్వాప్రత్యయాంతార్థ
ములు నచింగు దెలుఁగు పలుకులకును
వైస్వరంబు లుంకుపట్టులఁ బ్రకృతిభా
వంబు గాని సంధి నాటపడదు"

(అప్పక-౫-౮౨)

అని యీసంధిని నిషేధించెను. కాని యాతని కవితలో

"...విషదుగ్ధయుగ్మకుచయై యుద్దాడురా కానికు
త్తెజెఁ గిష్టంబుగఁ బాలు ద్రావుమిషచే..."

(అప్పక-౪-౩౨౩)

అని క్త్వార్థకసంధి దొరలియున్నది. కవిసంశయవిచ్ఛేదకారుఁడు 'ఇషుఁగ నమ్చుల్యప్యప్పై నిత్యసంధి' (కవిసం-౧-౧౫) అని యీసంధి నంగీకరించి పెక్కులక్ష్యములఁ జూపియుండెను. వానిలోఁ గొన్ని భారతప్రయోగములును గలవు. కాని వాని కన్నిటికిఁ బాఠాంతరములు గానవచ్చెడిని. చిన్నయసూరి యీసంధిని స్పష్టముగ నిషేధించెను. ప్రౌఢవ్యాకరణమున నియ్యది యంగీకరింపఁబడెను. ఈసంధి నంగీకరించినవా రెల్లరును నీప్రకృతనిర్వచనోత్తర రామాయణపద్యమును 'వెలి నిట్లంబుధినాథనందనుల' నుదాహరించియుండిరి. ఇందే పాఠము తిక్కనకు సమ్మతమో నిర్ణయింప నాధారము లేదు. తాళపత్రములఁ బరిశీలించినను నీపాఠవిసంవాదము తొలఁగదు.

(12)

"రాహొబగన నున్నత్తుం
డై సెంకింపక కడంగ యాతం డింతల్
సేసెఁగద చెడితి రిప్పలి
మీసల నుయ్యాల లూఁగి మెయిమెయిఁ గోయీ"

(నిర్వ-౬-౧౧)

ఇట 'సెంకింపక' యను పదము సకారప్రాసమున నిబద్ధమయియున్నది. దీనిని దద్భవముగ నంగీకరింపవలయును. 'శంకించు' అను నది దీనిప్రకృతి. శసప్రాసము తిక్కనకు సమ్మతము గాకుండుటచే దీనిని సకారయుక్తముగనే యాతఁడు ప్రయోగించె ననుట నిర్వివాదము. ఇది సకారయుక్తముగ శబ్దరత్నాకరమునఁ జూపఁబడియుండవలసినది.

మఱియు నీపద్యమున 'మీసము'లను దాని తుదివర్ణము లోపించి 'మీసలు' అగుట చేతోశవిశేషము.

చింతామణి 'షష్ఠీవిశేషణానాం ప్రథమా స్యాత్' అని షష్ఠ్యంతవిశేషణములకు సూత్రము ప్రథమను విధించుచున్నది. 'విభాషయా సుస్తుం స్యాత్తత్ర షష్ఠీవిశేషణమ్। భ్యాద్యర్థస్యాన్ధాసి శు భేన్యస్య నిఖిలం భవేత్' అను నక్షర్వణకారిక భవత్యర్థవ్యాప్థానమున విశేషణముల విభక్తు లన్నిటికిని ప్రథమను విధించెడిని. కవిసంశయవిచ్ఛేదమున

"అగు నమక్రియతోఁ బాసియుఁ
దగఁ జెప్పువిభక్తులుం బ్రథమఁ జెందును భ
క్తగణదయమాన......"

(కవిసం-౧-౪౩)

అని సూరకవి యగుభాషున్యపధానము లేకున్నను విశేషణవిభక్తు లన్నిటికిని బ్రథమ యగు నని నిర్ణయించెను.

"........నృపథ
ర్మోన్నతయుఁ డర్జునుతోఁ డను..."

(భార-ఆది-౬-౫౫)

"మాతంద్రి పరాశరసుతు
చేతం బడసితి ననుజ్ఞ..."

(భాగ-ఆశ్రమ-౧-౭౨)

అను సన్నయతిక్కనల ప్రయోగములు పయినిర్ణయమున కాధారములు. తిమ్మకవి యీవిషయమునఁ జింతామణి ననుసరించెను. (సర్వ-౧-విభక్తి-౪౪.) చిన్నయసూరి యథర్వణాచార్యుల ననువర్తించెను. (బాల-కారక-౨౭, ౨౭) ప్రౌఢవ్యాకరణకర్త ద్వితీయాదు లన్నిటికిని బ్రథమ యగు నని (ప్రౌఢ-కారక-౨౨) సూత్రించి ద్వితీయా తృతీయలకుఁ బ్రథమ వచ్చిన యుదాహరణములం జూపియుండెను. మఱియు నిట 'షష్ఠీవిశేషణానామ్' అను చింతామణిసూత్రమునందలి బహువచనమువలనఁ బ్రయోగబాహుళ్యము సూచిత మగు చున్న దని యహోబలపండితుఁడు వ్రాసియుండ నాబహువచనమే ద్వితీయాదులకుఁగూడఁ బ్రథమను సాధించుచున్న దని నూతనసారస్యము నుద్ఘాటించియుండెను. అహోబలపండితునకు షష్ఠీతరంబుల ప్రథమ సాధువు గా దను నాగ్రహ ముండుటంబట్టియే 'అద్యోఁడు హిరణ్యగర్భునం దంతకంబె నిత్యాదికవితావితామహాద్యుక్తిస్తు నిర్మూలైవ' యని నిరాకరించియుండెను. ఈతఁడు నిరాకరించిన యీప్రయోగమును త్రిలింగలక్షణశేషకర్త గుర్తింపక పోవలయును ఒనసూత్రమున కావశ్యకము సు దీనిని లక్ష్యముగాఁ గైకొనఁడయ్యె.

(11)

"వెలి నిట్లంబుధిసాధనందనులు దోర్వీర్యంబు సాలించి"

(నిర్వ-౫-౭౭)

'ప్రాయేస్తు స్యాత్ క్త్వాదికో న్యోతః' అను చింతామణి సూత్రమునందలి ప్రాయోగ్రహణముచే నిత్యసంధి క్త్వార్థకస్థలములఁ బ్రవర్తింపదని యహోబలపండితఁగు వివరించెను. అథర్వణాచార్యుఁడు 'క్త్వార్థతో న భవేత్సదా' యని క్త్వార్థకసంధిని సర్వథా నిషేధించెను. అప్పకవి

"వారిజాతనేత్ర క్త్వాప్రత్యయాంతార్థ
ములు సచింను దెలుఁగు పలుకులకును
వైస్వరంబు లుండుపట్టులఁ బ్రకృతిభా
వంబు గాని సంధి వాటపడదు"

(అప్పక-౫-౭౨)

అని యీసంధిని నిషేధించెను. కాని యాతని కవితలో

"...విమదుగ్ధయుగ్మకుచయై యుద్దాసురా కాసికు
ర్తజేఁ గిష్టంబుగఁ బాలు ద్రావుమిషచే..."

(అప్పక-౪-౩౨౩)

అని క్త్వార్థకసంధి దొరలియున్నది. కవిసంశయవిచ్ఛేదకారుఁడు 'ఇడఁగసచ్చుల్యప్పుపై నిత్యసంధి' (కవిసం-౧-౧౫) అని యీసంధి నంగీకరించి పెక్కులక్ష్యములఁ జూపియుండెను. వానిలోఁ గొన్ని భారతప్రయోగములును గలవు. కాని వాని కన్నిటికిఁ బాఠాంతరములు గానవచ్చెడిని. చిన్నయసూరి యీసంధిని స్పష్టముగ నిషేధించెను. ప్రౌఢవ్యాకరణమున నియ్యది యంగీకరింపఁబడెను. ఈసంధి నంగీకరించినవా రెల్లరును నీప్రకృతనిర్వచనోత్తర రామాయణపద్యమును 'వెలిచి ట్లంబుధిసాధనందనుల' నుమార్చుతో నుదాహరించియుండిరి. ఇం గేపాఠము తిక్కనకు సమ్మతమో నిర్ణయింప నాధారము లేదు. తాళపత్రములఁ బరిశీలించినను నీపాఠవిసంవాదము తొలంగదు.

(12)

"రాసాబకున నున్నత్తుం
డై సెంకింపక కడంగ యాతం డింతల్
నే సెఁగ దె చెడితి రిప్పులి
మీసల నయ్యాల లూఁగి మెయిమెయిఁ గోయాక"

(నిర్వ-౬-౧౧)

ఇట 'సెంకింపక' యను పదము సకారప్రాసమున నిబద్ధమయియున్నది. దీనిని దుష్ప్రాసముగ నంగీకరింపవలయును. 'శంకించు' అనునది దీనిప్రకృతి. శసప్రాసము దిక్కనకు సమ్మతము గాకుండుటచే దీనిని సకారయుక్తముగనే యాతఁడు ప్రయోగించె ననుట నిర్వివాదము. ఇది సకారయుక్తముగ శబ్దరత్నాకరమునఁ జూపఁబడియుండవలసినది.

మఱియు నీపద్యమున 'మీసము'లను దాని తుదివర్ణము లోపించి 'మీసలు' అనుట వేఱొకవిశేషము.

(13)

"అడరి మొస లిక్కడక్కడ వడిఁ దిరిగెన" (నిర్వ-ఉ-౧౭౧)

"ఇట్టు కమలషండ మిక్కడక్కడ వడి" (నిర్వ-౮-౬౮)

"అనుమానముతోడ నిక్కడక్కడ వడిననన్" (నిర్వ-౮-౧౦౦)

సయిపద్యములలో 'ఇక్కడక్కడ' అనునది 'ఇక్కడన్ + అక్కడన్' అని పదముల విభజించినచో సంధి గుర్తుటమగును. 'సంధిస్తు ద్రుతపూర్వస్య ప్రాయశో న భవే దతః' అని యప్పార్యుండును 'ఇఁకాదులకుఁ దప్ప ద్రుతప్రకృతికంబులకు సంధి లే దని చిన్నయసూరియు స్పష్టపఱిచిరి. విభక్తిలోపంబు గలుగుట కిట నామ్రేడితంబును లేదు. కావున నియ్యెడ సప్తమ్యర్థమునఁ బ్రాను వచ్చిన ట్లూహింపవలయును. ప్రౌఢవ్యాకరణకర్త జడంబులకు సప్తమ్యర్థమునఁ బ్రాను విధించి (ప్రౌ-కార-౭౦) యితరగ్రంథముల నుండి ప్రయోగములఁ జూపియుండెను. ఆవిధానమున నీప్రయోగములును బ్రమాణములు గానోపును.

(14)

"..........పయోజనూతిసం
తోసమున నాకలోకపతిఁ గోరి నిజోపు నెడన్..."

(నిర్వ-౩-౧౪)

సంతోషశబ్దమునుండి సంతోసము, సంతోసము, సంతసము నని మూఁడురూపము లేర్పడినవి. కవిసంశయవిచ్ఛేదమున,

"కరఁగ సంతోషశబ్దతత్సమము సేయఁ
జనును సంతోసమును సంతసం బటంచు
నిరుదెఱంగులఁ బలుకంగ నెల్లకృతుల
................................"

అని రెండే రూపములు సంగ్రహింపఁబడినవి. "ఆరాటాదులం బ్రథమేతరదీర్ఘంబునకు హ్రస్వంబు విభాష నగు" (బాల-ప్రకీ-౧౧) నను సూత్రమున నారాటాదిగణమున 'సంతోసము' అనుదానిం జేర్చి 'సంతోసము' అనుదానిని సూరి సాధించియుండెను. శబ్దరత్నాకరకర్త పయిరూపములు మూఁటిని దేర్కొనియు సంతోస మనురూపమునకు విధిగాఁ జూపవలసిన ప్రయోగ మొక్కటియుం జూపఁడయ్యె. దాని కీప్రస్తుతప్రయోగము ప్రమాణముగ గ్రహింపఁదగును.

(15)

"...మదిని పరకు గొనక మఱచి యున్న
యెడను గొని దినములకున్"

(నిర్వ-౩-౬౩)

"అక్కటాదుల జడ్డకు లోపంబు విభాష నగు" (బాల-ప్రకీ-౮) ననుసూత్రమున నక్కటాదులలో, 'అన్ని, ఇన్ని, ఎన్ని, కొన్ని' యను శబ్దములఁ బఠించి, 'అని, ఇని, ఎని, కొని' యను రూపాంతరములను జిన్నయసూరి సమ్మతించియుండెను. శబ్దరత్నాకరమున నీరూపాంతరము లన్నియుఁ దేర్కొనఁబడినవి. కాని యిట్టి విశేషరూపములకే ప్రయోగప్రదర్శన మత్యావశ్యకమై యుండ, 'అని' యనుదానికిఁ దక్క శేషించినవానికిఁ బ్రయోగములు నిర్దేశింపఁబడవయ్యె. అందు, 'కొని' యనుదానికిఁ బ్రస్తుతప్రయోగమును సేకరింపవలయును.

(16)

"...రామభరణీపతి తి
న్నని నవ్వు మెఱయ నాతని
కనితిమి యిఁక నొకటి వినఁగ వేడుక యనుచున్"

(నిర్వ-౩-౯౫)

బాలవ్యాకరణముచే (క్రి-౫౭, ౫౯) వినుధాతువునకు భూతార్థకోత్తమపురుషబహువచనంబున వింటిమి, వినితిమియను రూపము లేర్పడును. అందు వినితిమి యనుదాని ప్రయోగ మరుదుగ నుండును. ప్రాసస్థానబద్ధ మగు ప్రస్తుతప్రయోగము దానికిఁ బ్రమాణ మగును.

(17)

"ఆతని రక్షణంబున నహర్నిశము౦ దగ సావధానరై
యేతరుపండు లొప్పు నని యేటి వనంబునఁ దెచ్చి యిచ్చుచున్
................................"

(నిర్వ-౩-౧౦౧)

ఇందలి తరుపండు లనుచోఁ గేవలసంస్కృతమునకును నాచ్ఛికమునకును సమాసము గలిగిన దని కొందఱు భ్రమింతురు. కాని యిది యట్టిసమాసము గాదు. తరువొక్క యను తత్సమశబ్దము పండు లనుదానితో నిట సమసించినది. తరువుయొక్క మున్నగువానిలో వుకర్ణము లేకుండఁ దరుయొక్క మున్నగు ప్రయోగములు భారతకాలమునుండి నేఁటిదనుకఁ బెక్కులు గానవగును. వికృతివివేకము (అజంత-౭౪) కావ్యాలంకారచూడామణి (౯-౧౦౩) సర్వలక్షణసారసంగ్రహము (౧-విభక్తి-౮౩) బాలవ్యాకరణము (తత్స-౪౯) మున్నగు పెక్కులక్షణగ్రంథము లిట్టి వుపర్ణవిరహితరూపముల సాధించుచునే యున్నవి.

(18)

"సొమ్మనమున నివకులము భ్రమ
వమ్మగ సత్పురుషులఁ బడయభరి నని తలఁచెన్"

(నిర్వ-౮-౮౩)

'వలయున్' అను దానిరూపాంతరము 'వలెన్' అను దానిని, దీని వ్యతిరేకరూపమగు 'వలదు' అనుదానిని లాక్షణికులు సాధించిన ట్లగపడదు. క్రియాపదప్రక్రియను వివరించిన చిన్నయసూరి భారతకాలమునుండియుఁ బ్రసిద్ధములగు నీరూపముల ముఖ్యముగ సాధింప వలసియుండెను. 'వలెన్' అనునది 'వలయున్' అనుదాని కాదేశ మని నిరూపించిన శబ్దరత్నాకరకర్త తన త్రిలింగలక్షణశేషమున దీని ప్రక్రియ నించుక పరామర్శించినను సమంజసముగా నుండెడిది.

(19)

"తొమ్మనూటిమీఁదఁ గొంబదితొమ్మిగ (౯౯౯)
వర్షములకు నంత వసుధపట్టి"

(నిర్వ-౭-౭౪)

తొమ్మిదినూఱులమీఁద ననుటకుఁ దొమ్మనూటిమీఁద ననుట వింతప్రయోగము. సంఖ్యావాచకశబ్దప్రక్రియను సాకల్యముగ నే యాంధ్రలాక్షణికుఁడును జూపియుంపలేదు.

(20)

"..................................వా
ల్మీకిపల యాశ్రమంబునసమీపమునన్ మసకృత్యనిశ్చయం
బాకమలాక్షికిం దెలుపు మన్న నృపాలకు నాజ్ఞ నేసితిన్"

(నిర్వ-౯-౧౫)

ఇట 'ఆశ్రమంబున సమీపమునన్' అనుచో షష్ఠీతత్పురుషంబున సగాగమము వచ్చినది. ఈయాగమంబును ప్రౌఢవ్యాకరణకర్త సమాసపరిచ్ఛేదారంభమున విధించి భారతాదులనుండి ప్రయోగములఁ జూపియుండెను. ఇంకను నిర్వచనోత్తరరామాయణప్రయోగములు మఱికొన్ని టని గొన్ని లక్ష్యములకుఁగా లాక్షణికులు గైకొనియుండిరి. వాని నన్నిటిం బరామర్శించుట యిట మనకుఁ బ్రసక్తము గాదు. నాయీవ్యాసము నుపక్రమణమున నిరూపించినరీతి నీగ్రంథమున ముఖ్యము లని నాకుఁ దోచిన ప్రయోగవిశేషములమాత్రము వివరించి యీవ్యాసము నింతటితో నుపసంహరింపఁదలంచితిని.

ఆంధ్రభారత కవితా విమర్శనము

(ఆంధ్రగ్రంథమాల ౧౨-వ గ్రంథము) క్రౌను ౪౨౦ పుటలు. వెల రు. ౨-౦-౦.

గ్రంథకర్త: కోరాడ రామకృష్ణయ్యగారు, యం.ఏ. ప్రకాశకులు: ఆంధ్రగ్రంథమాల; ౭, తంబుశెట్టివీధి, చెన్నపురి.

ఈ గ్రంథమునందు విమర్శింపబడిన క్రిందివిషయములే దీని ప్రశస్తినిచాటును.

ఆంధ్రవాఙ్మయము ; భారతము:—విమర్శనపద్ధతులు ఆంధ్రవాఙ్మయయుగములు ప్రాచీన దేశకాలపరిస్థితులు, చాళుక్యులకాలమున నాంధ్రభాషాస్థితి, అహదనకరశాసనములోని తెలుఁగుభాగము, చాళుక్యభీమరాజ దీర్ఘాసి యుద్ధమల్లాది శాసనములు, శిష్టభాష, జానుదెనుఁగు, భారతరచన-ఛందస్సామగ్రి, ప్రాచీనభాషాస్వరూపము-జన్యభాషలు.

మతస్థితి—వాఙ్మయము:—భారతరచన-అవతారికలు, నన్నయవైదికదృష్టికి నిదర్శనములు, నన్నయతరువాతి కాలస్థితి, అరణ్యపర్వశేషపూరణప్రశంస, అరణ్యపర్వశేషమునందలి తిక్కన యనుకరణములు. తిక్కన భారతరచన, అద్వైతభావము, యవతారికలు, కవితావేశము.

భారతాంధ్రీకరణము—తిక్కన:—విరాటపర్వకథ, అందలివస్త్వైక్యము, పాండవప్రవేశము, శమీవృక్షముపై నాయుధనిక్షేపణము, బృహన్నలసారథిగాఁగుదురుకొనుట, విరటునికొలువు-భీముఁడు, కీచకవధ తదనంతరవిశేషములు.

తిక్కనార్యుని కళావైభవములు:—విరాటపర్వము—ప్రబంధలక్షణములు, మూలకథపై తిక్కన వేసినయాంధ్రతాముద్ర, తిక్కనార్యునివర్ణనలు, ప్రకృతివర్ణనలు, తిక్కనమనోవృత్తివివరణశక్తి, నాటకకళాచాతుర్యము, తిక్కనశృంగారవర్ణనలు, రసపాత్రపోషణరీతులు, నాటకరీతులు, తిక్కనార్యుని భాషాశైలులు, పూర్వోత్తరసందర్భముల పొందిక, ఉపమాలంకారప్రయోగము, సందర్భానుకూలముగ భావమును స్ఫురింపఁజేయు పదరచన, జాతీయప్రయోగనైపుణ్యము, అర్థముమారిన ధాతువులు, పదజాలము, కారకవిశేషములు, ఉపసంహారము.

ఆంధ్రవాఙ్మయవికాసతత్త్వము-ఆంధ్రభారత కావ్యోత్పత్తి

కుందూరు ఈశ్వరదత్తుగారు బి. ఏ.,

ఏ మానవుఁడైనను తన స్వీయచరిత్రను వ్రాయఁబూనుకొనినచోఁ దనకష్టసుఖముల, కలిమిలేముల, గుణావగుణముల నెట్లు పొసఁగుచ్చినట్లు వక్కాణించునో, యారీతినే సారస్వతమును ఆయాయుగముల రాజకీయపరిస్థితుల, మతావలంబనముల, సాంఘికాచారముల మానవమనోవృత్తుల నన్నిఁటిని బరిస్ఫుటము గావించును. ఆయాకాలముల సారస్వతము ఆయాకాలముల స్వీయచరిత్రమని మా మనవి.

ఒకజాతి వాఙ్మయస్వరూపపరిణామతత్త్వనిరూపమున కా దేశజుల రాజకీయమతసాంఘికార్థికపరిస్థితులను, నాగరికాభివృద్ధిని కావ్యనిర్మాణసమయములను జక్కఁగా పరిశీలింపవలెను. అట్టి స్థితిగతు లెప్పు డొకరీతిగ నుండనేరవు. కాలచక్రము క్రిందుమీఁదగుచుండును. వాఙ్మయోత్పత్తిపరిణామములు తత్కాలపరిస్థితుల నాశ్రయించియుండును.

కృతికి విచ్ఛేదము లేదు

సామ్రాజ్యములు నశించిపోవచ్చును. మతనిర్మూలనము పంస్కర్తలు గావింపవచ్చును. సాంఘికవిప్లవములు సంభవింపవచ్చును, కాని కవిలేఖిని కడ్డు లేదు. కవియుఁ గృతియుఁ గల్పాంతమువఱకు నివసించువారె. ఈవిషయమై పిన వీరభద్రకవి జైమినీభారతము ప్రథమాశ్వాసములో మనోహరముగా నిట్లభివర్ణించెను:

ఉ. ఆదటుసప్తసంతతులయందును నొక్కొకకాలమందు వి
చ్ఛేదము గల్గు నాఁటికిఁ జెప్ప విపర్యయ మేయుగంబున
న్లేదు కవిత్వసంతతికి నిక్కము తత్కవితా విలాసముల్
వాదులు నష్టదైవము ప్రసాదము నొ హరికీర్తనంబునన్.

ఇంకొక విశేషము: ఒక మానవుని రూపశీలములు తన జాతికుల మతముల ననుసరించియు, విద్యను బట్టియును గాక, అన్యజాతిమతకులసంపర్కములవల్లను, మనము నిర్ణయింప వలసియున్నది. అట్లే దేశముయొక్క సారస్వతము ఆదేశచరిత్ర ననుసరించియేగాక, వివిధయాంతరదేశసంపర్కముచేఁ గల్గిన మంచిచెడ్డల నాశ్రయించియుండును.

పైకారణముల నాదర్శముగ నుంచుకొని ప్రథమకావ్యమైన భారతోత్పత్తికిఁ గారణములైన పరిస్థితులను సమగ్రముగాఁ బరిశీలింతము. ఆకాలమునాఁటి రాజకీయమతసాంఘికపరిస్థితు లేమి?

కృతికర్త నన్నయ. కృతిభర్త చాళుక్యభూపాలుఁడైన రాజరాజు. ఆంధ్రరాజ్యలక్ష్మి పూర్వచాళుక్యరాజేంద్రుల భుజముల నాశ్రయించియుండెను. క్రీ. శ. 973 సంవత్సరప్రాంతముల రెండవ అమ్మరాజవిజయాదిత్యుని త్రోసిరాజని, జాటపమహారాజు వేంగిరాజ్యము నాక్రమించుకొని, యిరువదిరెండేండ్లు పరిపాలించెను. అమ్మరాజసోదరుఁడైన దానార్ణవుఁడు జాటపునికడనుండి వేంగిరాజ్యమును గైవసము జేసికొనఁ బ్రయత్నించెను గాని విఫలమనోరథుఁ డయ్యెను. దానార్ణవున కిరువురు నందనులు. అందు ప్రథముఁడు మొదటి శక్తివర్మ. రెండవవాఁడు విమలాదిత్యుఁడు. శక్తివర్మ పశ్చిమచాళుక్యనృపాలుఁడైన తైలపదేవుని కుమారుఁడగు సత్యాశ్రయుని సహాయముతో నిజదేశముపై క్రీ. శ. 999 సంవత్సరప్రాంతముల దండువెడలి, జాటపుని సంహరించి స్వరాజ్యమును దన భుజాబలదర్పముచే సంపాదించుకొనెను. కాని శక్తివర్మకు కష్టపరంపరల కోర్చి సంపాదించుకొనిన పైతృకరాజ్యమును నిలువఁబెట్టుకొనుటకుఁ దలప్రాణము తోఁకకు వచ్చెను. సామంతనాయకులు రాజద్రోహులై చెలరేఁగుటచే శక్తివర్మ తన దండనాయకుఁడైన దాశిభీముని సహాయముతో విప్లవకారుల నణఁచివైచి దేశ మరాజకము గాకుండఁగ నిలిపెను. శక్తివర్మ పుత్రహీనుఁడై క్రీ. శ. 1011 సంవత్సరప్రాంతముల స్వర్గస్థుఁడు కాఁగా నతని సోదరుఁడైన విమలాదిత్యుఁడు రాజ్యారూఢుఁ డయ్యెను.

ఈవిమలాదిత్యుఁడె భారతకృతిపతియైన రాజరాజుతండ్రి. ఇతఁడు తన మంత్రిశిఖామణియైన వజ్రిపెగ్గడ సహాయముతో రాజ్యమునందు శాంతి నెలకొల్పి దేశమును బదునొకండేండ్లు పరిపాలించెను. ఇతఁడు ముమ్మడిభీమబిరుదాంకుఁడు. మొదట శైవమతావలంబకుఁడు. తర్వాత జైనమతమును స్వీకరించెను. ఈతని భార్య చామెకాంబ జైనమతస్థురాలు. ఆకాలమున విశాఖపట్టణములోని రామతీర్థము జైనమతనిలయము. ఇచ్చట విమలాదిత్యుని జైనగురువైన త్రైలోక్య

యోగి సిద్ధాంతదేవుఁ డధివసించుచుండెను. ఆ జైనమఠమునకు మహారాజు యాత్ర గావించి, అమఠమునకు భూరిదానములఁ జేసెను. విమలాదిత్యుఁడు రాజరాజచోడుని కుమార్తెయైన కుందమాంబను పెండ్లాడెను. విమలాదిత్యుఁడు క్రీ. శ. 1022 సంవత్సరమునఁ గీర్తిశేషుఁ డయ్యెను.

తండ్రిమరణానంతరము రాజరాజు సింహాసనస్థుఁ డయ్యెను. ఇతఁడు విమలాదిత్యునకు కుందమాంబయందు జనించిన సుతుఁడు. విమలాదిత్యుని రాజ్యారంభమునకే పూర్వచాళుక్యుల కష్టములు గట్టెక్కెను. చోళులతో సంబంధబాంధవ్యములు గలసెను. రాజ్యమునందు శాంతి నెలకొల్పఁబడుటచే ప్రజలు సౌఖ్యమును గాంచుచుండిరి. రాజరాజు తన మేనమామయగు రాజేంద్రచోడుని కుమార్తెయగు అమ్మంగదేవిని వివాహ మాడెను. చోళచాళుక్యబాంధవ్యమువలన పూర్వచాళుక్యరాజ్యమునకు దక్షిణదిశనుండి యేమాత్రము నొత్తిడి లేకపోవుటయేగాక చోళమైత్రి పూర్వచాళుక్యరాజ్యప్రశాంతికి కారణభూత మగుచుండెను. అకాలముననే తూర్పుగాంగవంశజుఁడగు వజ్రహస్తుఁడు పూర్వచాళుక్యరాజ్యమున కుత్తరమున నున్న కళింగరాజ్యమును బహుసమర్థుఁడై పాలించుచుండెను.

బ్రాహ్మణమతోద్ధారణము

రాజరాజు పూర్వచాళుక్యనృపశిఖామణి. ఈ పూర్వచాళుక్యుల మత మేది? ఆకాలమున నాంధ్రదేశమునఁ బ్రబలియుండిన మత మేది? ఆంధ్రదేశము జైనబౌద్ధమతముల కాలవాలమై బౌద్ధమతాలయములతోను జైనమఠములతోను నిండియుండెను. ఆంధ్రదేశమున అమరావతి, విజయవాటిక, రామతీర్థము ఈమతములకు కేంద్రస్థానములు. పూర్వచాళుక్యనృపాలురు జైనమతావలంబులై, జైనగురువుల నాదరించి, జైనమఠములకు దానముల గావించి జైనమతోద్ధారకులైరి. విమలాదిత్యుని జైనమతాభిమాన మిదివఱకే తెలిపియుంటిమి. పూర్వచాళుక్యరాజ్యారంభమున బౌద్ధజైనమతప్రాబల్యముచే నార్యమతము క్షీణించి, వైదికమతము ఆంధ్రభూమండలమున నంతరించిపోవు స్థితికి వచ్చెను. అట్టితఱి కుమారిలభట్టు జైనమతవిజృంభణము నణఁచివేసి వైదికమతోద్ధరణమును గావించెను. రాజరాజుకాలమునాఁటికి తెలుఁగుదేశమున వైదికమతము వ్యాప్తి నొందెను. చాళుక్యులు మొదటినుండియు బ్రాహ్మణభక్తులుగ నుండిరి. శాసనములలో పరమమాహేశ్వరుల మనియు, పరమభట్టారకుల మనియు, పరమబ్రహ్మణ్యుల మనియు వీరు చెప్పుకొనిరి. ఈ పరమబ్రహ్మణ్యబిరుదము పూర్వచాళుక్యనృపాలురగు విష్ణువర్ధనవిజయాదిత్యశక్తివర్మవిమలాదిత్యరాజరాజాదులకుఁ గలదు.

రాజరాజు బ్రాహ్మణమతాభిమానము

నన్నయభట్టు రాజరాజునకార్చి యొనర్చిన సంబోధనబిరుదావళిలో నీరాజరాజు బ్రాహ్మణమతాభిమానము తెలియంగవచ్చును.

క. విమలాదిత్యతనూజుఁడు
విమలవిచారుఁడుఁ గుమారవిద్యాధరుఁడు
త్తమచాళుక్యుఁడు వివిధా
గమవిహితశ్రముఁడు శుభావకరుఁ డురుకాంతిన్.

సీ. ....
బలిమి నీయని భూమిపాలురపసుల
నుక్కడఁగించుచు దిక్కుల దనయాజ్ఞ
వెలిఁగించుచు విప్రకులము నెల్లఁ
బ్రోచుచు శరణన్నఁ గాచుచు భీతుల
నగ్రజన్ములకు ననుగ్రహమున

ఆ. జాగుతరాగ్రహారము లిచ్చుచు
దేవభోగముల మహావిభూతిఁ
దనరఁజేయు నిట్లు మనుమార్గుఁడను విష్ణు
వర్ధనుండు వంశవర్ధనుండు.

మ. ఇవి యేనున్ సతతంబు నాయెడఁ గరం బిష్టంబులై యుండుఁ బా
యవు భూదేవకులాశ్రితగ్రణమహీయఃప్రీతియున్ భారత
శ్రవణాసక్తియుఁ భారతీపతిపదాబ్జధ్యానపూజామహో
త్సవమున్ సంతతదానశీలతయు శశ్వత్సాధుసాంగత్యమున్.

క. అవికృతచరిత్రక
రాదేవాశీఃపరంపరావర్ధితని
త్యోదయ సత్యోచితవిమ
లాదిత్యతనూజ విక్రమాదిత్యనిభా!

క. శ్రీనాథమూర్తి పిలుపున ని
ధానమహాదానతర్పితద్విజవర వే
గీనాథపార్థసిద్ధ యశో
మానసమహర్ష, మహేంద్రమహిమాతిశయా!

వర్ణాశ్రమోద్ధరణము

అట్టి బ్రాహ్మణప్రియుఁడును, బ్రాహ్మణమతాభిమానియు వర్ణాశ్రమోద్ధారణతత్పరుఁ డౌటకు లేశమైనను సందేహము లేదు గదా? అందువల్లనే రాజరాజిట్లభివర్ణింపఁబడెను:

ఉ. ఆశ్రితపోషణంబున ననంతవిలాసమునన్ మనీషివి
ద్యాశ్రమతత్త్వవిత్త్వమున దానగుణాభిరతిన్ సమస్తవ
ర్ణాశ్రమధర్మరక్షణమహామహిమన్ సుహి నొప్పు సర్వలో
కాశ్రయుఁ డాదిరాజవిభుఁ డత్యకలంకచరిత్రసంపదన్.

భారతకావ్యోత్పత్తిక్రమము

వైదికమతోద్ధరణమును, వర్ణాశ్రమధర్మపరిరక్షణము నెట్లు ప్రవర్ధమానము లగును? జైనమతప్రవిష్టు లగు ప్రజలకు ప్రబోధ మొ

ట్లువయించును? ఆకాలమున జైనమతాచార్యులు ప్రాకృతభాషలో ప్రజలకు మతమును బోధించుచుండిరి. అన్యమత మన్యభాషయందు బోధించినచో మతవ్యాప్తి కొనసాగు టెట్లు? ఈమతప్రచారము నరికట్టు, ప్రతిఘటించు మార్గము రాజరాజు గ్రహించెను. స్వమతమును స్వభాషయందె బోధింపవలెను. రాజరాజు అభిమతము భారతాంధ్రీకరణమూలముననే యగును.

ఏలనన—భారతప్రశస్తి నన్నయభట్టు వర్ణించిన విధమును జూడుడు:

"వేదవ్యాసుండు నిజతపోమహత్త్వంబునం జేసి బ్రహ్మచేత ననుజ్ఞాతుండై, యష్టాదశపురాణంబులును, ధర్మశాస్త్రార్థతత్త్వంబులును, చతుర్వేదవేదాంతాభిప్రాయములును, చతుర్వర్గానుబంధబంధురకథేతిహాసంబులును, చతుర్వర్ణమహర్షి రాజవంశచరితంబులును, చతుర్వర్ణాశ్రమధర్మక్రమంబులును, చతుర్ముఖప్రముఖనిఖిలసురవరనికరాపూజితుండైన శ్రీకృష్ణుని మహాత్త్వంబును, పాండవాదిభారతవీరుల మహాగుణంబులును, దన విమలజ్ఞానమయం బైన వాగ్దర్పణంబునం దేర్పడ వెలుఁగుచుండ,

సీ. ధర్మతత్త్వజ్ఞులు ధర్మశాస్త్రంబని
యధ్యాత్మవిదులు వేదాంతమనియు,
నీతివిచక్షణుల్ నీతిశాస్త్రంబని
కవివృషభులు మహాకావ్యమనియు
లాక్షణికులు సర్వలక్షణసంగ్రహ మని
యైతిహాసికు లితిహాసమనియుఁ
బరమపౌరాణికుల్ బహుపురాణసము
చ్చయంబని మహిఁ గొనియాడుచుండ

ఆ. వివిధవేదతత్త్వవేది, వేదవ్యాసుఁ
డాదిముని, పరాశరాత్మజుండు
విష్ణుసన్నిభుండు విశ్వజనీనమై
పరఁగుచుండఁ జేసె భారతంబు."

అట్టి భారతాంధ్రీకరణమె రాజరాజమనోభీష్ట మాయెను. అదియునుఁగాక భారతశ్రవణాసక్తివిలాసుఁడు మన రాజరాజు.

చ. విమలమతిం బురాణములు వింటి ననేకము లర్థధర్మశా
స్త్రముల తెఱం గెఱింగితి నుదాత్తరసాన్వితకావ్యనాటక
క్రమముల పెక్కు సూచితి జగత్పరిపూజ్యములైన యీశ్వరా
గమములయందు నిల్పితిఁ బ్రకాశముగా హృదయంబు భక్తితోన్.

క. అయినను నాకు ననవరతంబును శ్రీమహాభారతమునందలి యభిప్రాయంబు విన నభిలాష పెద్దయై యుండు.

మ. ఇవి యేనున్ సతతంబు నారయుదుఁ గరంబిష్టంబులై యుండుఁ, బాయవు భూదేవకులాభితర్పణ మహాయత్నప్రీతియున్ భారత
శ్రవణాసక్తియుఁ బార్వతీపతిపదాబ్జధ్యానపూజామహో
త్సవమున్ సంతతదానశీలతయుఁ శశ్వత్సాధుసాంగత్యమున్.

చ. అమలసువర్ణశృంగఖురమై కపిలంబగు గోశతంబు ను
త్తమబహువేదవిప్రులకు దానముచేసినఁ దత్ఫలంబు త
థ్యము సమకూరు భారతకథాశ్రవణాభిరతిన్ మదీయచి
త్తము ననిశంబు భారతకథాశ్రవణప్రవణంబుగావునన్.

వంశకర్తల మహిమాతిశయము

రాజనరేంద్రుని తండ్రియగు విమలాదిత్యునకుఁ బూర్వులు వేంగీమండలమును పాలించిన ప్రాక్చాళుక్యప్రభువు లెవ్వరును దాము శీతాంశువంశీయులమని పేర్కొనకున్నను, విమలాదిత్యునినుండి పూర్వచాళుక్యనరపతులు తమ శాసనములందు చంద్రవంశజులమని వ్రాయించుకొనిరి. 'మధ్యవైష్ణవునకు నామములు పెద్ద'యనునట్లు ఈనూతనసాంప్రదాయమును నిలువఁబెట్టుకొనఁ దలఁచిన వీరికి తద్వంశకర్తలును, చంద్రవంశోద్భవులు నగు పాండుభూపతుల యుదంతము నెఱింగించు భారతము గౌరవభాజన మయ్యెను. అందుచేఁ గాబోలుఁ రాజరాజు నన్నయభట్టు నుద్దేశించి యిట్లుపలికెను:

చ. హిమకరుఁదొట్టి పూరు భరతేశకురుప్రభుపాండుభూపతుల్
క్రమమున వంశకర్త లనఁగా మహి నొప్పిన యస్మదీయవం
శమునఁ బ్రసిద్ధులై విమలసద్గుణశోభితులైన పాండవో
త్తముల చరిత్ర నాకు సతతంబు విననిం గభీష్ట మెంతయున్.

అట్టి భారతాంధ్రీకరణము శుభ్రాంశువంశోద్భవచాళుక్యకుల సంజాతుఁడైన నరపతికి హర్షదాయకముగదా!

ఆకాలమున భారతపురాణప్రశస్తి

శ్వశురగృహాభిమాన మాదిమూర్తులగు త్రిమూర్తులకే యుండ ననఁగా సామాన్యులగు మానవులకుండె నన్నచో నబ్బుర మేల? శంకరుఁడు హిమాలయమున వసించెను. విష్ణుమూర్తి పాలసముద్రమ నిల్లు కట్టుకొనెను. చాళుక్యనరేంద్రులు చోళభూపాలురతో బాంధవ్యమును గల్పుకొన్న తర్వాత చాళుక్యులకు అత్తయింటివారనిన గౌరవము మెండయ్యెను. విమలాదిత్యుఁడు కుందవాంబను వివాహమాడి, తన కుమారుఁడును, భారతకృతిపతియు నైన రాజరాజునకు మామగారైన రాజరాజు పేరిడెను. రాజరాజు తన మేనమామయైన రాజేంద్రచోడుని కుమార్తెను పరిణయమై, తనకుమారునకు మాతామహుఁడైన రాజేంద్రచోడుని నామమిడెను. రాజరాజునకు మేనమామల సాంప్రదాయ మబ్బెను. అతనికాలమున చోళమండలమున నుండెడి వేదశాలలలో మహాభారతమొక పఠనీయగ్రంథముగ నుండెడివఁట. అదియుఁగాక చాళుక్యాన్వయులె మహాభారతగ్రంథమునం దధికాదరము కలవారైనట్లు చరిత్రవల్ల తెలియుచున్నది. తల్లియగు అమ్మంగ భారతకథాశ్రవణమునిన నిష్టమై యుండనోపు. ఆపె పుట్టినింట

[illegible] రాజ్యమున నభిమానింపఁబడిన గ్రంథరాజమునకు [illegible] వసంపర్కము వల్ల రాజరాజు మాతృభాషను మఱచిపోయెను. మన ఆంధ్రసారస్వతాభ్యుదయమునకుఁ గారణముచే వెలనొందు మెల్లరము ధన్యులము. ఎందులకా? ద్రావి[illegible] చున్న యిప్పటి తెలుఁగువారికి తెలియదా!

ప్రజల మనోభీష్టము

[illegible] ప్రతిపత్తి [illegible] బోధపడుచుకొనలేని సామాన్యజనులకు మాతృభాషయైన యాంధ్రమునం దామహాకావ్యము నన్నయతిక్కనలు తెనుఁగుఁజేసి, ప్రజలను గృతార్థులఁ గావించిరని మడికిసింగన్నయు, నెత్తా ప్రెగ్గడయు వ్రాసిరి:

ఉ. భారతవేదవాక్యరసభారము లజ్ఞు లెఱుంగలేక ని
స్సారమనస్కులై తిరుగ సందముఁజూచి తెనుంగుబాస కెం
పార రచించి యందఱఁ గృతార్థులఁజేసిన పుణ్యమూర్తులన్
సారమతిన్ భజింతు ననిశంబును నన్నయతిక్కనాదులన్.

ఉ. భాసురభారతార్థముల భంగుల నిక్క మెఱుంగనేరమిన్
గాసటబీసటే చదివి గాసిల త్రవ్వ తెనుంగువారికిన్
వ్యాసమునిప్రణీతపరమార్థము తెల్లగఁజేసినట్టి య
జ్ఞాసనకల్పులన్ దలఁతు నార్యుల నన్నయతిక్కనార్యులన్.

చాళుక్యనృపాలుర కావ్యగీతిప్రియత్వము

రాజరాజునకుఁ బూర్వము వేంగీదేశమును బాలించిన చాళుక్య మనుజాధిపులు తమశాసనములందు విద్యాకల్పతరులనియు, కవిగాయక కల్పతరులనియు వక్కాణింపఁబడిరి. నన్నయభట్టు రాజనరేంద్రుని విద్యాపోషకత్వమును, వైశద్యమును వివిధరీతుల వర్ణించెను.

క. శ్రీవనితావల్లభ కే
ళీవిషయాధిక కావ్యగీతిప్రియ నా
నావనినాథకిరీటత
టీవిలసద్రత్నసంఘటితపదికములా!

క. రాజమహేంద్రకవీంద్రస
మాజసురక్ష్మాజ రాజమార్తాండ గరి
ష్ఠ త్రిజగనుత చారిత్రవి
రాజితగుణరత్న రాజరాజనరేంద్రా! etc.

అన్యభాషలలో భారతానువాదము

సంస్కృతభారతము ఇదివఱకే కన్నడభాషలో భాషాంతరీకరింపఁబడియుండెను. రాజనరేంద్రునకుఁ బూర్వము వేంగీమండల నాయకుఁడగు అరికేసరినృపాలుఁడు విక్రమార్జునవిజయమను పేర కన్నడభారతగ్రంథమును గృతినందెను. తత్కృతికర్త యరికేసరి సేనానియగు పంపాకయనువాఁడు ఈవిషయ మెఱింగినవాఁడగుటచేఁ గాఁబోలు

క. బహుభావల బహువిధముల
బహుజనములవలన వినుచు భారతబద్ధ
స్పృహులగువారికి నెప్పుడు
బహుయాగంబుల ఫలంబు పరమార్థముగన్.

అని రాజరాజు మహాభారతమున వక్కాణించెను.

పైని వివరింపఁబడిన కారణముల ననుసరించి ఆంధ్రమహాజనులకు ప్రథమాంధ్రకావ్యమైన మహాభారతము లభించెను.

కల్పసూత్రములు

శ్రీ. వై. కోటేశ్వరదీక్షితులుగారు

'కల్ప్యతే-సమర్థ్యతే యాగప్రయోగో అనేనేతికల్పః' అను వ్యుత్పత్తిచేత కల్పశబ్దము నిష్పన్న మగుచున్నది. 'శిక్షా వ్యాకరణం ఛందః ఇత్యాదివేదాంగము లాఱింటిలో కల్పసూత్రము ఆఱవ వేదాంగముగానున్నది. అట్టి వేదాంగమగు కల్పసూత్రజాలమునుగూర్చి యొకింత వ్రాయుచున్నాము.

ద్విజాతు లందఱు తాము నిత్యము చేయుచున్న మతాచార విధులందు తా మే వేదమునకు, సూత్రమునకు, గోత్రమునకు చేరి యున్నారో, ఆగోత్రమునకు మూలపురుషు లెవ్వరో ఈ విషయమును సంస్మరించుచు నేయున్నారు:— "చతుస్సాగరపర్యంతం గోబ్రాహ్మణేభ్య శ్శుభం భవతు; కాశ్యప, అవత్సార, నైధ్రువ, త్ర్యార్షేయ ప్రవరాన్వితకాశ్యపసగోత్రః, యజుర్వేదీ, తైత్తిరీయశాఖాధ్యాయీ, ఆపస్తంబసూత్రః, నారాయణశర్మా అహంభో అభివాదయే" అని చెప్పుచుందురు. గోత్రప్రవరశాఖాసూత్ర నామములను తమకు సంబంధించినవి చెప్పుకొందురు. కనుక తమతమ గోత్రశాఖాసూత్రములను గూర్చి తెలిసికొనుట ద్విజు లందఱకు అత్యావశ్యకమని వేఱుగ చెప్ప నక్కర లేదు.

భరతఖండమునందుగల ద్విజాతులందఱు ఋగ్యజుస్సామాథర్వములను నాలుగువేదములకు సంబంధించియున్నారు. అనగా ద్విజాతులని చెప్పబడువా రందఱు పై నాల్గువేదములలో ఏదో ఒక్కవేదమును లోకమునందు ఆదిలో పఠనపాఠనములతో ప్రచారమొనర్చిన మహర్షి యొక్కవంశమునకు సంబంధించినవారని భావము. ఇచట వంశమనునది మాతాపితృసంబంధముగా ఉండితీరవలయు ననునియమము లేదు. గురుశిష్యసంబంధముగా కూడ నుండవచ్చును. అపారమయిన విద్యాసముద్రమును ఒక్కపురుషు డవగాహమొనర్చుట యశక్యమను విషయము నెఱింగిన మహర్షులు అపారమయిన వైదికవిజ్ఞానమంతయు లోకమునందు పఠనపాఠనములతో వ్యాప్తిచెందవలయునను సదూహతో కొందఱను ఋగ్వేదాధ్యాయులుగను, కొందఱను యజుర్వేదాధ్యాయులుగను కొందఱను సామవేదాధ్యాయులుగను, కొందఱను అథర్వవేదాధ్యాయులుగను ఆదియందు నిర్ణయించి ఆయావేదమును చదువవలసినవారి సంతతికి చేరినవారలు ఆదియందు తాము చదువవలసిన వేదమును పూర్తిగ పఠించినతరువాతనే ఇతరవేదముల పఠింప వలయుననియు, తమవేదమును పఠింపక ఇతరవేదముల ...నరో అతడు శాఖారండుడు అని పిలువబడి సర్వధర్మకర్మలయందు వహిష్కృతు డగుననియు కఠినముగ శాసించిరి. ఇట్టి కఠినశాసనము ఆర్థికముగ ఇహలోకమున లాభము లేకపోయినను అవికలముగ పాఠనములందు దేశభేదముగాని, భాషాభేదముగాని లేక భరతఖండమందంతట నాల్గువేదములకు వ్యాప్తి నేటివఱకు గనంబడుచున్న

ఒక్కొక్కశాఖకు సాధారణముగ ఒక్కొక్కకల్పసూత్రము యున్నటుల తోచుచున్నది. ఈ కల్పసూత్రములందు స్మార్త గము, శ్రౌతవిభాగము, ధర్మవిభాగము అని మూడువిభాగము టుల తెలియవచ్చుచున్నది. స్మార్తవిభాగమునకు గృహ్య మనియు, శ్రౌతవిభాగమునకు శ్రౌతసూత్రమనియు, ధర్మ మునకు ధర్మసూత్రమనియు వ్యవహారము విశేషించియున్నది. మయినపిదప పత్నీసహితుడయిన గృహస్థుడు ఔపాసనా లను కొన్నిటిని వివాహాగ్నియం దవశ్యము చేసితీరవలయును. సూత్రమునందు చెప్పిన క్రియలలో కొన్ని ప్రతిదినము చే నవియు, కొన్ని అమావాస్యాదికములను ఆయాతిథులందు చే నవియు గలవు. గృహ్యసూత్రవిహితములగు క్రియలన్నియు గృహ్యాగ్నియందే చేయదగినవి కనుక ఆయగ్నియందు చే వైదికవిధులం దుపయోగింపబడుచున్న మంత్రసమూహ 'ఏకాగ్నికాండ' యను సార్థకనామము సుప్రసిద్ధము.

ఋగ్వేదమునకు ౨౧ శాఖలును, యజుర్వేదమునకు ౧౦ లును, సామవేదమునకు ౧౦౦౦ శాఖలును, అథర్వవేదమునకు లును గలవని వ్యాకరణ మహాభాష్యమున పతంజలి వ్రాసియు ఆప్రకార మిప్పుడు ఆయావేదములయొక్క శాఖలన్నియు ప్ర నందు లేవు. ప్రచారమునందుగల శాఖలకు సంబంధించినంతవఱ సూత్రములను గూర్చి యిచ్చట వివరించుచున్నారము.

౧. ఋగ్వేదకల్పసూత్రములు.

౧. ఆశ్వలాయనకల్పసూత్రము.

ఋగ్వేదమునకు చేరిన ఆశ్వలాయనసూత్రము ననుసరిం బ్రాహ్మణులు పంచగౌడులలోను పంచద్రావిడులలోను అధిక










౧. శ్రీ గరికిపాటి వెంకటరంగయ్యగారు (శ) ౨. శ్రీ బోయిన వెంకన్నగారు (శ) ౩. శ్రీ మానేపల్లి మల్లికార్జునుడుగారు (శ)
(౩౧) ౪. శ్రీ వసల కృష్ణమూర్తిగారు (శ) ౫. శ్రీ దంతు గంగరాజుగారు (శ) ౬. శ్రీ విశాల వీరభద్రరావుగారు (శ)













... వీరభద్రరావుగారు (౯) 3. శ్రీ డాక్టరు శివలెంక మల్లికార్జునరావుగారు

కులు గలరు. ఆంధ్రబ్రాహ్మణులలో వెలనాడు, వేగినాడు, తెలగాణ్యము మున్నగు అంతర్విభాగములందున్నూ ఋగ్వేదమునకుచేరిన ఆశ్వలాయనసూత్రము ననుసరించువార లున్నారు. ఆంధ్రబ్రాహ్మణులలో కరణకమ్మలు, నందవరీకులు అను తెగలవారు కేవలము ఆశ్వలాయనసూత్రమునకు సంబంధించినవారే. ఈకల్పసూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగములుమాత్రము నాగరాక్షరములందు వ్యాఖ్యానసహితముగ ముద్రితములయి యున్నవి. ఆశ్వలాయనధర్మసూత్రము మాత్రము లభించుట లేదు. ఉన్నటులకూడ ప్రాచీననిబంధనగ్రంథములందు దీని నెవరు స్మరించబడియుండలేదు.

ఆశ్వలాయనగృహ్యసూత్రమునకు హారదత్తాచార్యకృతమగు 'అనావిల' యను వ్యాఖ్యయు, గార్గ్యనారాయణకృతమగు వృత్తియు, శ్రౌతసూత్రమునకు నారాయణకృతవృత్తియు నాగరాక్షరములందు ముద్రితము లయియున్నవి. ఇదిగాక ఈగృహ్యసూత్రమునకు జయంతస్వామి, ఆనందరాయవాజపేయి, దేవస్వామి, విష్ణుగూఢస్వామి మున్నగువారిచేత వ్రాయబడిన వ్యాఖ్యానగ్రంథములు గలవు. కుమారిలస్వామి, రఘునాథదీక్షితులు, గోపాలసుధి మున్నగువారొనర్చిన గృహ్యసూత్రకారికలు, తిరుమలయజ్వ, నరసింహభట్టు మున్నగువారిచేత సంకలితములయిన ప్రయోగగ్రంథములు అనేకములు గలవు. 'లఘుఆశ్వలాయనస్మృతి' అను పేరుతో శ్లోకరూపముగనున్న ధర్మశాస్త్రగ్రంథ మొకటి ఆనందాశ్రమగ్రంథమాలికయందు ప్రకటితమయి యున్నది. ఇదిగాక దాదాపు ౨౦౦౦ శ్లోకములు గల 'ఆశ్వలాయనస్మృతి' యను వ్రాతకాపి బొంబాయియూనివర్సిటీలైబ్రరీలో గలదని తెలియవచ్చుచున్నది.

౨. శాంఖ్యాయనగృహ్యసూత్రము ౨.

(కౌషీతకీగృహ్యసూత్రము)

ఈ పేరుతో ఒక గృహ్యసూత్రగ్రంథము, శ్రౌతసూత్రగ్రంథము ముద్రితమయి యున్నది. ఈ సూత్రము ననుసరించు బ్రాహ్మణులు ఆంధ్రద్రావిడదేశములందుగల బ్రాహ్మణశాఖలందు గనబడుట లేదు. మళయాళబ్రాహ్మణులందున్నూ, ఉత్తరహిందూస్థానమునందున్నూ గలరని తెలియవచ్చుచున్నది. ఈసూత్రమునకే కౌషీతకీగృహ్యసూత్రమనియు నామాంతరము గలదు. శ్రౌతసూత్రమునకు శాంఖ్యాయనశ్రౌతసూత్రమనియే ప్రసిద్ధిగాని కౌషీతకీశ్రౌతసూత్ర మను ప్రసిద్ధి లేదు. ఈ గృహ్యసూత్రమునకు బ్రహ్మదత్తకృతభాష్యము, నారాయణకరరఘునాథరామచంద్రాదులచేత రచింపబడిన వ్యాఖ్యలు, శ్రీ ద్వివేదికృతగృహ్యసూత్రపద్ధతి మున్నగు గ్రంథములు గలవు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణు లత్యల్పసంఖ్య గలవారగుటచేత ఈగృహ్యసూత్రమునకు సంబంధించిన వ్యాఖ్యానాదిగ్రంథములలో నొక్కటియు ముద్రితము కాలేదు. ఆనర్తకృతశాంఖ్యాయనశ్రౌతసూత్రవ్యాఖ్యమాత్రము ఏషియాటిక్కుసొసైటీవారిచేత ముద్రితమయి యున్నది.

ఋగ్వేదకల్పసూత్రములు సమాప్తము.

---

౨. యజుర్వేదకల్పసూత్రములు.

యజుర్వేదము కృష్ణమనియు, శుక్లమనియు ద్వివిధముగా గలదు. అందు కృష్ణయజుర్వేదకల్పసూత్రములను గురించి ప్రథమమున వ్రాయుచున్నాడను. కృష్ణయజుర్వేదశాఖలలో తైత్తిరీయశాఖ, మైత్రాయణీయశాఖ, చరకశాఖ అను మూడుశాఖలు, తత్సూత్రములు మాత్రమే వ్యవహారమునం దున్నటుల తెలియవచ్చుచుండుటచేత ఆశాఖలకు సంబంధించిన కల్పసూత్రములను క్రమముగ పేర్కొనుచున్నాడను.

౨. అ. తైత్తిరీయశాఖాకల్పసూత్రములు.

3. ఆపస్తంబకల్పసూత్రము ౧.

ఈయాపస్తంబకల్పసూత్రము తైత్తిరీయశాఖకు సంబంధించిన ఆరు సూత్రములలో నొకటి. ఈకల్పసూత్రముయొక్క గృహ్యశ్రౌతధర్మవిభాగములు మూడున్నూ సభాష్యములుగ ముద్రితములయి లభించుచున్నవి. భరతఖండమునం దన్నివైపుల నీసూత్రము ననుసరించు బ్రాహ్మణులు గలరు. ఆంధ్రద్రావిడబ్రాహ్మణులలో అత్యధికసంఖ్యాకులు ఆపస్తంబసూత్రము ననుసరించుచున్నారు. ఆపస్తంబసూత్రమునకు కపర్దికృతభాష్యము, హరదత్త, రుద్రదత్త, ధూర్తస్వామి, గోపాలయజ్వ మున్నగువార లొనర్చిన వ్యాఖ్యలు, కపర్ది, సుదర్శనాచార్యాదు మున్నగు వార లొనర్చిన కారికలు, తింగాభట్టు, బప్పనభట్టు మున్నగువారలు సంకలితమొనర్చిన ప్రయోగగ్రంథములు అత్యధికసంఖ్యగలవి లభించుచున్నవి. గృహ్యధర్మసూత్రములు ఆంధ్ర, ద్రావిడ, నాగరాక్షరములందుకూడ ముద్రితములయి యున్నవి. శ్రౌతసూత్రము సవ్యాఖ్యగ చాలరోజులక్రిందట నాగరాక్షరములందే ముద్రితమయియుండెను గాని ఇప్పుడాగ్రంథము లభింపదు. ఈ గృహ్యసూత్రమునకు విద్యారణ్యకృతవ్యాఖ్యకూడ యొకటి యున్నటుల తెలియవచ్చుచున్నదిగాని ఆగ్రంథ మింతవఱకు నాకు లభింప లేదు.

౪. సత్యాషాఢహిరణ్యకేశీయకల్పసూత్రము ౨.

ఈసూత్రము తైత్తిరీయశాఖకు సంబంధించిన కల్పసూత్రములలో నొకటి. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు ఆంధ్రులలో లేరు. ద్రావిడ కేరళబ్రాహ్మణులలో నీసూత్రము ననుసరించు బ్రాహ్మణులు గలరు. ద్రావిడబ్రాహ్మణులలో నీసూత్రము ననుసరించు బ్రాహ్మణులకు "కేశియర్లు" అని వ్యవహారము గలదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులలో పలువురు పునహానగరమునను, తత్సమీపమహారాష్ట్ర

దేశమునందును గలరు వారిలో అధికసంఖ్యాకులు మహారాష్ట్రులు. సవ్యాఖ్యానముగ ఈ సూత్రమునకు సంబంధించిన గృహ్య ధర్మ శ్రౌతవిభాగములు పూనాలో ఆనందాశ్రమగ్రంథమాలాధిపతుల చేత ఇప్పుడే ముద్రితములయి యున్నవి. ఈధర్మసూత్రమునందు గల గ్రంథమంతయు అచ్చటచ్చట కొంచెము భేదముతో ఆపస్తంబసూత్రమునకు నకలుగా సరిపోవుచున్నది. ఈసూత్రమునందు వివాహయోగ్యయగు కన్యక "నగ్నిక"గా నుండవలయునని చెప్పబడినది. మహాదేవుడు, వాంఛేశ్వరుడు, గోపీనాథభట్టు, మాతృదత్తుడు మున్నగు వారలు చేసిన కల్పసూత్రవ్యాఖ్యలు కొంతకొంతవఱకు అచ్చటచ్చట లభించుచున్నవి. ఒక్కరేచేసిన సమగ్రకల్పసూత్రవ్యాఖ్యానము లభింపవందువలన ఆయాభాగములకు లభించినంతవఱకు చేర్చి సమగ్రముగ వ్యాఖ్యాసహితముగ నీకల్పసూత్ర గ్రంథము నాగరాక్షరములందు ముద్రింపబడినది.

౫. బోధాయనకల్పసూత్రము ౩.

ఈసూత్రముకూడ తైత్తిరీయశాఖకు సంబంధించిన కల్పసూత్రములలో నొకటియే. గృహ్యధర్మశ్రౌతవిభాగములు మూడున్ను లభించుచున్నవి. ద్రావిడులలోను, కర్ణాటకులలోను ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు గలరు. ఆంధ్రదేశమునందు ఆదిశైవులనియు, శివద్విజులనియు అచ్చటచ్చట గనంబడుచున్న బ్రాహ్మణశాఖాబ్రాహ్మణులలో పలువురు తా మీసూత్రమునకు చెందినవార మని చెప్పుకొనుచున్నారు. ఆంధ్రదేశమునందుగల ఇతరబ్రాహ్మణశాఖలలో నీసూత్రము ననుసరించువారు గనంబడుటలేదు. సర్వవేదవ్యాఖ్యాతలును, మహర్షికల్పులును అగు శ్రీమత్సాయణమాధవాచార్యులు ఈ బోధాయనసూత్రీయు లగు బ్రాహ్మణులే. ఈ కల్పసూత్రగ్రంథము ఇతరకల్పసూత్రగ్రంథములకంటె చాలపెద్దదిగ తోచుచున్నది. నాగరాక్షరములందు మైసూరుగవర్నమెంటువారు గృహ్యధర్మవిభాగములను మూలముమాత్రమే ప్రకటించియున్నారు. శ్రౌతసూత్రము ఏషియాటిక్ సొసైటీవారిచేత ముద్రింపబడుచున్నది. గోవిందస్వామి, అష్టావక్ర, శిష్టి మున్నగువా రొనర్చిన సూత్రవ్యాఖ్యలు, కేశవస్వామి, కనకసభాపతి మున్నగువార లొనర్చిన గృహ్యకారికలు, ప్రయోగపద్ధతులు మున్నగునవి కలవుకాని అవియన్నియు అముద్రితములు. ఆపస్తంబ, హిరణ్యకేశీయగృహ్యసూత్రములందు చెప్పిన విషయములకంటె అధికవిషయము లీసూత్రమునందు చెప్పబడియున్నవి. 'అనుక్తమన్యతో గ్రాహ్యం' అను అభ్యనుజ్ఞ ననుసరించి ఆపస్తంబాదిసూత్రముల ననుసరించు బ్రాహ్మణులు తమతమసూత్రములందు చెప్పబడని స్మార్తకర్మల విషయమయి బోధాయనసూత్రమునందు చెప్పబడిన దాని నాచరించుచున్నారు. ఉపనయనమునందు నాల్గవనాడు చేయునట్టి పాలాశకర్మయున్ను, వివాహమునందు అయిదవ నాడు చేయునట్టి శాకబలికర్మయున్ను బోధాయనసూత్రమునకు సంబంధించినవియే. ఇట్లే అంకురార్పణము, మహాన్యాసాభిషేకము, మృత్తికాస్నానవిధి మున్నగునవికూడ బోధాయనసూత్రప్రతిపాదితములే యని వైదికులు తలంచుచున్నారు. బోధాయనధర్మశాస్త్ర మను పేర శ్లోకబద్ధమయిన ధర్మశాస్త్రగ్రంథముకూడ ఒక్కటి లభించుచున్నది.

౬. భారద్వాజకల్పసూత్రము ౪.

ఈసూత్రముకూడ తైత్తిరీయశాఖకు చేరినదే. ఈ సూత్రమునొక్క గృహ్యవిభాగము మూలముమాత్రము ముద్రితమయియున్నది శ్రౌతవిభాగము ముద్రితముకాలేదు. దాదాపు ౧౫ ప్రశ్నలవఱకు అచ్చటచ్చట లైబ్రరీలలో శ్రౌతసూత్రము లభించునటుల తెలియవచ్చుచున్నది. ధర్మసూత్రముమాత్రము ఇంతవఱకు లభించలేదు. ఈ సూత్రము ననుసరించు బ్రాహ్మణులు ద్రావిడబ్రాహ్మణులం దొకటిరెండు చోట్ల అల్పసంఖ్యాకు లున్నటులు తెలియవచ్చుచున్నది. ఈ సూత్రమునకు కపర్దిస్వామి, భాస్కరుడు, హరిహరుడు భాష్యముల నొనర్చినట్లున్ను, భట్టరంగు డనునాతడు ప్రయోగవృత్తి రచించినట్లున్ను తెలియవచ్చుచున్నది. ఇదిగాక 'భారద్వాజస్మృతి' యను పేరుగల ఒకశ్లోకబద్ధమగు ధర్మశాస్త్రగ్రంథముకూడ గలదని తెలియవచ్చుచున్నది.

౭. వైఖానసకల్పసూత్రము ౫.

ఈ సూత్రముకూడ తైత్తిరీయశాఖకు సంబంధించిన కల్పసూత్రములలో నొకటియే. గృహ్యధర్మశ్రౌతవిభాగములు మూడున్ను లభించుచున్నవి. గృహ్యధర్మవిభాగములుమాత్రము ముద్రితములు. శ్రౌతసూత్రము అముద్రితము. ఈ సూత్రము ననుసరించు బ్రాహ్మణులను వైఖానసవైష్ణవులని యందురు. ఆంధ్రద్రావిడకర్ణాటకదేశములందే ఈ సూత్రము ననుసరించువారు గలరు. మహారాష్ట్రులందుగాని, ఇతరదేశములందుగాని ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు లేరు. స్మార్తబ్రాహ్మణులలోగాని మధ్వబ్రాహ్మణులలోగాని యీసూత్రము ననుసరించువారు ఆంధ్రద్రావిడకర్ణాటకబ్రాహ్మణులలో కూడ లేరు. ఈకల్పసూత్రమునకు నృసింహాకృతి ప్రయోగదర్పణగ్రంథము గలదు. శ్రీనివాసదీక్షితీయవ్యాఖ్యానము కూడ లభించుచున్నది. ఈవైఖానసగృహ్యసూత్రమునందు ఇతరసూత్రములకువలె సూత్రాంతరసహాయ మక్కరలేదనియు, సకలవిషయములను తమసూత్రకారుడే చెప్పియున్నాడనియు, ఇతరసూత్రములకంటె ఇదియే ఈసూత్రమునందుగల విశేషము అనియు తత్సూత్రానుసారులు సగౌరవముగ చెప్పుకొందురు. ఈ గృహ్యసూత్రమునకు సంబంధించిన మంత్రము లన్నియు "వైఖానసమంత్రప్రశ్నాష్టకము" అను పేరుతో ఆంధ్రాక్షరములతో ముద్రితములయియున్నది. ఈ గృహ్యసూత్రమునందు బ్రాహ్మ, దైవ, ఆర్ష, ప్రాజాపత్య, గాంధర్వ, రాక్షస, ఆసుర, పైశాచములను అష్టవిధవివాహలక్షణములు చెప్పబడినవి. వీనిలో బ్రాహ్మణునకు దానపూర్వకములగు బ్రాహ్మ,

ఆర్ష, ప్రాజాపత్యవివాహములే శస్తములనియు, గాంధర్వ, రాక్షస, పైశాచ, ఆసురములను నాలుగువివాహములు నింద్యములుకావున తగవనియు చెప్పబడియున్నది. బ్రాహ్మణక్షత్రియవైశ్యజాతులవారు నగ్నికయగు కన్యనుగాని, గౌరియగుకన్యనుగాని పెండ్లాడవలయుననియు నగ్నికయనగా ౮, ౯, ౧౦ సం॥ వయస్సుగల పిల్లయనియు, గౌరియనగా ౧౦ మొదలుకొని ౧౨ సం॥ లోపల వయస్సుకలిగి ఋతుమతికాని పిల్లయనియు నిర్ణయింపబడినది. ప్రథమఋతుస్నానము చేసినవెంటనే మొట్టమొదట భర్తను సంసర్గించవలయునని, ఈగృహ్యసూత్రమునందు ప్రతిపాదింపబడియున్నది. ఈ కల్పసూత్రమునకు శ్రీనివాసదీక్షితీయ వ్యాఖ్యయు, నృసింహవాజపేయికృతమగు సంస్కారమనువ్యాఖ్యయు గలవు.

౮. వాధూలకల్పసూత్రము ౬.

ఇదియు తైత్తిరీయశాఖకు సంబంధించిన కల్పసూత్రమే. ఈ సూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగము లిప్పుడే లభించినవి. కాని అవ్రాతప్రతి నానాగంవరగోళముగా నున్నది. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు కేరళదేశమునం దేవూలనో ఒకరిద్దఱు గలరట. దాదాపు బోధాయనసూత్రముతో నాలవిషయములం దీసూత్రము పోలియుండునట. ప్రత్యంతరము లభించలేదు. "వాధూలస్మృతి"యను శ్లోకబద్ధ ధర్మశాస్త్రగ్రంథముకూడ ఒక్కటి లభించుచున్నది.

ఈమూరు తైత్తిరీయశాఖాసూత్రములు.

౨. ఆ. మైత్రాయణీయశాఖాసూత్రములు

౯. మానవకల్పసూత్రము ౧.

మైత్రాయణీయశాఖకు సంబంధించిన కల్పసూత్రములలో నిది యొకటి. ఈ కల్పసూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగములు మాత్ర మిప్పుడు లభించుచున్నవి. ధర్మవిభాగముకూడ ఉండియుండవలయుననియు ఇప్పుడు శ్లోకరూపమున మనకు లభించుచున్న మనుస్మృతికి ఆ మానవధర్మసూత్రము మూలముగా నుండియుండుననియు కొందఱు విద్వాంసులు తలంచుచున్నారు. ఈ మైత్రాయణశాఖా సంహిత ముద్రితమయి యున్నది. అష్టావక్రవ్యాఖ్యాసహితముగ మానవగృహ్యసూత్రము బరోడాయందు ముద్రితమయి యున్నది. శ్రౌతసూత్రముకూడ మూలమమాత్రము ముద్రితమయి యున్నది. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు బొంబాయిరాజధానిలో నాసికయందున్నూ గుజరాతుదేశమునందున్నూ గలరు. ఈ గృహ్యసూత్రమందు "నగ్నిక"యగుకన్య వివాహయోగ్యయని చెప్పబడియున్నది. ఈ మైత్రాయణీసంహిత ముద్రితమయి లభించుచున్నది.

౧౦. వారాహకల్పసూత్రము ౨.

ఇదియు మైత్రాయణీయశాఖకు సంబంధించిన కల్పసూత్రమే. గృహ్యవిభాగమమాత్రము ముద్రితమయియున్నది. శ్రౌతవిభాగము కూడ లభించుచున్నట్లు తోచెడిని. ధర్మసూత్రవిభాగముమాత్రము లభించుచున్నట్లు తోచదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు ఆంధ్రద్రావిడకర్ణాటాదిదేశములం దిచ్చటను గనంబడుటలేదు. బహుశః ఘూర్జరదేశమునం దుండవచ్చునని ఊహింపబడుచున్నది. ఈ గృహ్యసూత్రమునందు వివాహయోగ్యయగు కన్యక "అనగ్నిక"గా నుండవలయునని చెప్పబడినది.

ఈరెండు మైత్రాయణీయశాఖాసూత్రములు.

౨. ఇ. చరకశాఖాసూత్రములు

౧౧. కాఠకకల్పసూత్రము ౧.

ఇది చరకాధ్వర్యుద్వాదశశాఖలలో నొకటియగు కాఠకశాఖకు సంబంధించిన కల్పసూత్రము. దీనినే లౌగాక్షిసూత్ర మనియు వచింతురు. ఈకల్పసూత్రముయొక్క గృహ్యవిభాగము సవ్యాఖ్యాకమయి సంస్కృతగ్రంథమాలికయందు లాహోరులో ముద్రితమయి యున్నది. శ్రౌతవిభాగము లభించవచ్చునని తోచుచున్నది. కాని యింతవఱకు లభించలేదు. ధర్మసూత్రవిభాగ మున్నది లేనిది తెలియవచ్చుటలేదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు కాశ్మీరమునం దున్నారట. ఆంధ్రద్రవిడకర్ణాటదేశములం దిచ్చటను గనంబడుటలేదు. ఈ సూత్రమునకు దేవపాలుడు, ఆదిత్యదర్శనుడు, బ్రాహ్మణబలుడు అనువార లొనర్చిన వ్యాఖ్యానములు, గంగాధరుడు సంకలన మొనర్చిన కాఠకాహ్నికము, కాఠకగృహ్యపంచిక, కాఠకగృహ్యపరిశిష్టము మున్నగు గ్రంథములు గలవు. ఈ కాఠకగృహ్యసూత్రము లౌగాక్షికృతమనియే తెలియవచ్చుచున్నది. నిబంధనగ్రంథములం దచ్చటచ్చట లౌగాక్షిస్మృతియను పేరుతో ఆశౌచప్రాయశ్చిత్తాదివిషయములందు శ్లోకరూపప్రమాణవచనములు కొన్ని లభించుచున్నవి. ఈ కాఠకసంహిత నాగరాక్షరములందు ముద్రితమయి లభించుచున్నది.

ఈమూడుశాఖలు కృష్ణయజుర్వేదమునకుసంబంధించినవి.

౨. ఈ. శుక్లయజుర్వేదకల్పసూత్రములు

౧౨. కాత్యాయనకల్పసూత్రము. ౧.

కాత్యాయనకల్పసూత్రము శుక్లయజుర్వేదశాఖకు సంబంధించినది. దీనికే కాతీయసూత్రమనియు, పారస్కరసూత్రమనియు నామాంతరములుకూడ గలవు. శుక్లయజుర్వేదశాఖయొక్క ౧౫ శాఖలలో కాణ్వమాధ్యందనములను రెండుశాఖలుమాత్రము నేడు ప్రచారమునం దున్నవి. ఈ శాఖాద్వయముయొక్క సంహితాబ్రాహ్మణగ్రంథములు రెండున్నూ కాణ్వసంహితయనియు, కాణ్వశతపథబ్రాహ్మణమనియు, మాధ్యందినసంహిత, మాధ్యందినశతపథబ్రాహ్మణమనియు వ్యవహారమునం దున్నవి. ఈ కాణ్వమాధ్యందినశాఖలు రెంటికిన్నీ కల్పసూత్రముమాత్రము కాత్యాయనసూత్రము ఒక్కటియే.

ఈ సూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగములు ముద్రితములయి సర్వత్ర లభించుచున్నవి. ధర్మసూత్రవిభాగముమాత్రము లభించుట లేదు. ఈసూత్రము ననుసరించు బ్రాహ్మణులు పంచగౌడులందున్ను పంచద్రావిడులందున్ను భరతఖండమునం దంతట గలరు. ఆంధ్ర ద్రావిడదేశములం దీసూత్రము ననుసరించువారిని ప్రథమశాఖీయు లనియు వ్యవహరింతురు. ఈసూత్రమునకు కామదేవుడు, హరిహరుడు, కరుక్కుడు, భర్తృయజ్ఞుడు మున్నగువారు లొనర్చిన వ్యాఖ్యానము లసంఖ్యాకములు గలవు. అట్లే గృహ్యపద్ధతులు, పరిశిష్టములు, గృహ్యకారికలు మున్నగునవికూడ చాలగలవు. కాత్యాయనస్మృతి యనియు, వృద్ధకాత్యాయనస్మృతియనియు శ్లోకబద్ధధర్మశాస్త్ర గ్రంథములు లభించుచున్నవి.

యజుర్వేద కల్పసూత్రములు సమాప్తము

---

౩. సామవేదకల్పసూత్రములు

అ. రాణాయనీయశాఖ

౧౩. ద్రాహ్యాయణకల్పసూత్రము ౧.

సామవేదముయొక్క ౧౦౦౦ శాఖలలో ఇప్పుడు ప్రచారమునందు రాణాయనీయ, కౌథుమ, జైమిని అను మూడుశాఖలు మాత్రమే కలవు. ఈ మూడు శాఖలలో రాణాయనీయశాఖకు సంబంధించినది ద్రాహ్యాయణకల్పసూత్రము. ఈ సూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగములు లభించినవి. ముద్రితములయి ప్రచారమునం దున్నవి. ద్రాహ్యాయణగృహ్యసూత్రమునకు ఖాదిరగృహ్యసూత్రమనియు, గౌతమగృహ్యసూత్రమనియు నామాంతరము లున్నటులు తెలియవచ్చుచున్నది. గౌతమపితృమేధసూత్రమని యొక గ్రంథము ముద్రితమయి యున్నది. కాని ఆ గ్రంథము నాకు లభించలేదు. ముద్రితమయిన ద్రాహ్యాయణశ్రౌతము సమగ్రగ్రంథము కాదని తెలియవచ్చుచున్నది. ఈకల్పసూత్రము ననుసరించు బ్రాహ్మణులు భరతఖండమునం దంతట పంచద్రావిడులందును, పంచగౌడులందును గలరు. ద్రాహ్యాయణధర్మసూత్రము లభించలేదు. గౌతమ ధర్మసూత్రమను పేర నొక ధర్మశాస్త్రము సూత్రనిబద్ధము ప్రచారమునం దున్నది. హరదత్తాచార్యుడు, మస్కరియనువారు వ్యాఖ్యానము కూడ నొనర్చిరి. ఆంధ్రటీకాతాత్పర్యసమన్వితముగ మామిత్రులు కావ్యవ్యాకరణతీర్థ, పంచాగ్నుల ఆదినారాయణశాస్త్రులవారు గౌతమ ధర్మసూత్రమును హరదత్తవ్యాఖ్యతో ఆంధ్రాక్షరములతో ముద్రించియున్నారు. ఇది యీ కల్పసూత్రము ననుసరించునని తోచుచున్నది. రుద్రస్కందుడు, శ్రీనివాసుడు మున్నగువారు ద్రాహ్యాయణ గృహ్యసూత్రవ్యాఖ్యాతలు. బాలాగ్నిహోత్రియనునాతడు గృహ్యకారికలను, విశ్వనాథానందుడను నాతడు గృహ్యసూత్రప్రయోగము నొనర్చిరి. ఆంధ్రద్రావిడ దేశములం దీశాఖయే వ్యాప్తియందున్నది.

ఆ. కౌథుమశాఖ

౧౪. గోభిలకల్పసూత్రము ౧.

గోభిలకల్పసూత్రము సామశాఖీయకౌథుమశాఖకు సంబంధించినది. లాట్యాయనశ్రౌతసూత్రమనుపేరనున్న సూత్రగ్రంథమున్ను, గోభిలగృహ్యసూత్రమనుపేరనున్న గ్రంథమున్ను కౌథుమశాఖకు సంబంధించినవని చెప్పుచున్నారు. ఈవిషయమయి ఇంకా విచారించవలసియున్నది. ఈ సూత్రము ననుసరించువారు విశేషించి గుజరాతునందును, ఉత్తరహిందూస్థానమునందును గలరు. ద్రావిడదేశమునందుకూడ అచ్చటచ్చట కొందఱుగలరని తెలియవచ్చుచున్నది. భట్టనారాయణుడు, యశోధరుడు, మహేశచంద్రుడు మున్నగువారు పలువురీసూత్రమునకు వ్యాఖ్యాన మొనర్చిరి. సాయణాచార్యులుకూడ యీ గృహ్యసూత్రమునకు వ్యాఖ్యాన మొనర్చినటులు తెలియవచ్చుచున్నది. గోభిలసంధ్యాసూత్రము, శ్రాద్ధసూత్రము మున్నగు సూత్రగ్రంథములుకూడ గలవు. గృహ్యకారికలు, గృహ్యపద్ధతులు, గృహ్యప్రయోగములు మున్నగునవికూడ చాల గలవు. గోభిలస్మృతియను గ్రంథముకూడ గలదు. ఈ గృహ్యసూత్రమునందు "నగ్నికా"యగు కన్యకను వివాహమాడుట శ్రేష్ఠమని చెప్పబడియున్నది. ఈ సూత్రము సవ్యాఖ్యగ ముద్రితమయి యున్నది.

ఇ. జైమినిశాఖ

౧౫. జైమినీయకల్పసూత్రము ౧.

ఇది సామవేదజైమినీయశాఖకు సంబంధించిన కల్పసూత్రము. ఈసూత్రముయొక్క గృహ్యశ్రౌతవిభాగములుమాత్రము లభించుచున్నవి. ఈసూత్రము ననుసరించువారు ద్రావిడకర్ణాటకకేరళబ్రాహ్మణులందు అత్యల్పసంఖ్యాకు లచ్చటచ్చట గనంబడుచున్నారు. శ్రీనివాసకృతవ్యాఖ్యతోడ ఈగృహ్యసూత్రము ముద్రితమయియున్నది. శ్రౌతసూత్రమునందు కొంతభాగముమాత్రమే ముద్రితమయియున్నది. ఈ జైమినీయ సామశాఖాసంహిత, బ్రాహ్మణ, ఉపనిషద్భాగములుకూడ రోమనులిపిలో విదేశమునందు ముద్రితములయియున్నవి. ఉపనిషద్బ్రాహ్మణ మొకటిమాత్రము నాగరాక్షరములతో లాహోరునందు సంస్కృత దిక్ గ్రంథమాలాధిపతులచేత ముద్రింపబడినది. ఈగృహ్యసూత్రమునందు వివాహయోగ్యయగు కన్యక 'అనగ్నిక'గా నుండవలయునని చెప్పబడియున్నది.

సామసూత్రములు సమాప్తము

---

౪. అథర్వణవేదకల్పసూత్రములు

౧౬. కౌశికకల్పసూత్రము ౧.

అథర్వణవేదముయొక్క తొమ్మిది శాఖలలో ఒక్క శాఖమాత్రము ఇప్పుడు కనంబడుచున్నది. అథర్వణవేద

కేవలము భూతోచ్చాటనమారణాదిప్రయోగములను మాత్రము తెలిపెడి మంత్రశాస్త్రమనియు, ఇతరవేదములవలె దాని ననుసరించి గృహ్యక్రియల నాచరించు బ్రాహ్మణులు లేరనియు, ఆవేదము ఇప్పుడు నామమాత్రశేషముగ నున్నదనియు తలంచువారలుకూడ మనలో కొందఱు గలరు. అది భ్రమ. ఇతరవేదములవలెనే ఈ వేదమునుకూడ అనుసరించు బ్రాహ్మణులు కలరు. ఏతద్వేదశాఖాసూత్రమునకు కౌశికసూత్రమనియు, బ్రాహ్మణమునకు గోపథబ్రాహ్మణమనియు ప్రసిద్ధి. ఈ వేదము ననుసరించు బ్రాహ్మణులు గుజరాతునందును, కాశ్మీరమునందును గలరు. కాశీక్షేత్రమునందుకూడ నీయథర్వశాఖీయబ్రాహ్మణులను రెండుమూడు కుటుంబములవారిని చూచితి మన్నారు. ఆంధ్రదేశమునందు లభించిన దానశాసనములలో అథర్వవేదీయులయిన బ్రాహ్మణులకొందఱకు దాన మిచ్చినటులు చదివినటులు జ్ఞాపక మున్నది. కాని ఎచ్చట చూచితినో చక్కగా జ్ఞప్తియందు లేదు. బహుశః ఆంధ్రసాహిత్యపరిషత్పత్రికయందుండవచ్చునని యూహించెదను. సాయణభాష్యముతోడ నీ యథర్వవేదము సమగ్రముగ ముద్రితమయియున్నది. ఇంకను ... దారిల కేశవదిత్వప్రతివ్యాఖ్యానముతోడ నీకౌశికసూత్రము ముద్రితమయియున్నది. ఇతరకల్పసూత్రములందున్న ధర్మసూత్రభాగములు ఈకల్పసూత్రమునందు విశేషించి లేవు. గృహ్యకర్మలు, అభిచారికకర్మలు, వృద్ధికర్మలు మున్నగునవి యింకను విశేషించి గలవు. గృహ్యప్రయోగకారికాగ్రంథములును గూడ గలవు. కౌశికస్మృతియను పేర ధర్మశాస్త్రము గూడ ఒకటి గలదు.

వైతానసూత్రము అను పేరు గల అథర్వవేదీయసూత్రగ్రంథ మొకటి యున్నటులు తెలియవచ్చుచున్నది గాని ఆగ్రంథము నాకు లభించలేదు.

కల్పసూత్రముల సామాన్యవిచారము.

వేదములు యజ్ఞయాగాదిసత్క్రియలను లోకమునందు ప్రచార మొనర్చుటకు ఏర్పడినవని భారతీయమహర్షుల యభిప్రాయము. ఆవిషయమును చక్కగా నిరూపించుటకై యజ్ఞకల్పసూత్రము లేర్పడినవి. అధ్వర్యుడు, హోత, ఉద్గాత, బ్రహ్మ యను నలుగురు ఋత్విక్కులు యజ్ఞకార్యముల నిర్వహింతురు. వీరిలో బ్రహ్మ అందరిని కనిపెట్టి చూచుచుండును. అధ్వర్యు డొనర్పవలసిన క్రియాజాతముమాత్రమే ప్రధానముగ యజుర్వేదకల్పసూత్రములందు తెలుపబడియుండును. హోతయను ఋత్విక్కు చేయవలసిన క్రియాజాతముమాత్రమే ఋగ్వేదీయకల్పసూత్రములందు వివరింపబడియుండును. ఉద్గాతయను ఋత్విక్కు చేయవలసిన సామగానాదిక్రియాజాతమాత్రమే సామవేదీయకల్పసూత్రములందు వివరింపబడియుండును.

యజుర్వేదీయకల్పసూత్రముల క్రమమును పరిశీలింపగా కల్పసూత్రములందు ప్రథమమున దర్శపూర్ణమాసేష్టులను శ్రౌతక్రియలతో కల్పసూత్రగ్రంథము ప్రారంభమయి హవిర్యజ్ఞములు, సోమసంస్థలు, అగ్నిచయనము, రాజసూయాశ్వమేధాదివిశేషక్రతువులను చెప్పిన పిదప గృహ్యకర్మలను, ధర్మసూత్రములను చెప్పుట పరిపాటిగా నున్నది. ఋక్సామవేదీయకల్పసూత్రగ్రంథముల కీసామాన్యలక్షణము సరిపోవుట లేదు. సమగ్రగ్రంథభాగములు లభింపకపోవుటచేత ఆవిషయమునుగూర్చి 'ఇదమిత్థ'మని నిర్ణయింప శక్యముగాకయున్నది.

బ్రాహ్మణులు తా మాచరించుచున్న శ్రౌతస్మార్తక్రియలందు నిత్యము పఠించుచున్న ప్రవరఖండమునుగూర్చిన వివరము ఋగ్యజుర్వేదకల్పసూత్రములందు అన్నిటియందు 'ప్రవరాధ్యాయ' మను పేర పఠింపబడియున్నది. ద్రాహ్యాయణసూత్రములందు (అనగా సామవేదకల్పసూత్రములందు) కూడ గలదని తెలియవచ్చుచున్నది కాని సమగ్రసామకల్పసూత్రగ్రంథములను చూచు భాగ్యము లభింపకయుండుటచేత ఇంతకంటె విశేషించి చెప్పజాలను.

లభించని గృహ్యసూత్రములు

ప్రాచీనులు వ్యాఖ్యాతలు తమ గ్రంథములం దుదాహరించినట్టియు ఇప్పుడు గ్రంథరూపమున లభించనట్టియు కొన్ని గృహ్యసూత్రములు గలవు. వాని నామములమాత్ర మిట నుదాహరించుచున్నాను —

౧ శాండిల్యగృహ్యసూత్రము:—ఈగృహ్యసూత్రమును ఆపస్తంబశ్రౌతసూత్రవ్యాఖ్యాతయగు రుద్రదత్తుడు ౯. ౧౭. ౨౧. సూత్రము వ్యాఖ్యానమునం దుదాహరించియున్నాడు.

౨. శాట్యాయనకల్పసూత్రము:—ఈకల్పసూత్రము మహాదేవకృతసత్యాషాఢశ్రౌతసూత్రవ్యాఖ్యయందున్నూ ౬. ౫. గోపీనాథవ్యాఖ్య ౧౦. ౧౦ యందున్నూ, ఖాదిరగృహ్యవ్యాఖ్యయందున్నూ ప్రమాణముగ గైకొనబడినది. స్మార్తప్రాయశ్చిత్తవిషయమై శాట్యాయనసూత్రమను పేర స్మార్తానుక్రమణికయందు చాలవచనములు ప్రమాణములుగా నుదాహరింపబడియున్నవి. ఇతరగ్రంథములందు కూడ శాట్యాయనకల్పసూత్రము ప్రమాణముగ గైకొనబడినది.

3. జాబాలిగృహ్యము:—యజుర్వేదీయశాఖకు సంబంధించిన గృహ్యసూత్రముగా నుండవచ్చును. మస్కరికృతగౌతమధర్మసూత్రవ్యాఖ్యయందు రెండుతావుల నీగృహ్యసూత్రవచనము లుదాహరింపబడినవి.

౪. పైంగిగృహ్యసూత్రము.—పైంగికల్ప మనుపేరు పాతంజలవ్యాకరణమహాభాష్యము (పా. సూ. ౪. ౨. ౬౬) నందు స్మరింపబడినది. గౌతమధర్మసూత్రమస్కరిభాష్యమునందు రెండుతావుల నీగృహ్యసూత్రవాక్యము లుదాహరింపబడినవి.

౫. బైజావాపగృహ్యసూత్రము :— యాజ్ఞవల్క్యస్మృతి ౧. ౨౭౫. శ్లోక. అపరార్క వ్యాఖ్యయందు బైజావాపగృహ్య సూత్రమునుండి వినాయకశాంతికి సంబంధించిన ప్రమాణవచనము లుదాహరింపబడినవి. కుమారిలభట్టుగారు తంత్రవార్తికమునందు ౧-౩. ౧౧. పూర్వమీమాంసాసూత్రవ్యాఖ్యయం దీగృహ్యమును స్మరించెను.

౬. అథర్వణగృహ్యసూత్రము —౧౪ అధ్యాయములు, ౧౪౧ కండికలు కలిగియున్నది. ఈ గ్రంథాంతమునందు అనధ్యాయతిథులను గూర్చి చెప్పబడియున్నది. బొంబాయి యూనివర్సిటీ లయిబ్రరీయందు వ్రాతకాపి యున్నటుల తెలియవచ్చుచున్నది. నీలకంఠకృత నీతిమయూఖమునం దీగృహ్యసూత్రమునుండి ప్రమాణవచన ముదాహృత మయినది.

౭. శౌనకగృహ్యసూత్రము —యాజ్ఞవల్క్యస్మృతివ్యాఖ్యయందు విశ్వరూపుడున్ను, అపరార్కవ్యాఖ్యయందున్ను, హేమాద్రికృతచతుర్వర్గచింతామణియందున్ను యీగృహ్యసూత్రము స్మరింపబడినది. ఈగృహ్యపరిశిష్టముకూడ అపరార్కమునందు స్మరింపబడినది. ఋగ్వేదశాఖలలో నిదియొకశాఖకుచేరినసూత్రము కానోపును. శౌనకోక్తబృహత్కారిక యనుపేర ఋగ్వేదసూక్తములయొక్క వినియోగాదికమును తెలుపు ౨౦ అధ్యాయముల గ్రంథము పూనా దక్కను కాలేజి లయిబ్రరీయందు గలదు. ఇండియాయందు ముద్రితమయిన ఋగ్వేదభాష్యమునందుకూడ ఆదియందు యీ శౌనకకారికలు కొన్ని చేర్చబడియున్నవి.

౮. పరాశరగృహ్యసూత్రము :—ఈపేరుతో నొక గృహ్యసూత్ర మున్నటులు మానవగృహ్యసూత్రోపోద్ఘాతమునవలను. బికనీరు పుస్తకసూచియందు 'పరాశరగృహ్యసూత్ర' మనుపేర నొక గ్రంథనామము గనంబడుచున్నది. తంత్రవార్తికము (పూర్వమీమాంసాసూత్రభాష్యమునకు కుమారిలకృతవ్యాఖ్యానరూపగ్రంథము) నందు వేదశాఖావిభాగనామములందు "పరాశరబ్రాహ్మణము" అను పేరు గనంబడుచున్నది. ఈ గృహ్యసూత్రము బహుశః ఆ పరాశరశాఖకు చేరినదయియుండవలయును.

౯. శార్దూలగృహ్యసూత్రము :—ఈ గృహ్యసూత్రము బహుశః సామవేదమునకు సంబంధించియుండునని తోచుచున్నది.

౧౦. శ్వేతాశ్వతర గృహ్యసూత్రము :— శైవప్రచారిణీ పత్రికాసంపాదకులు తమకడ "శ్వేతాశ్వతర" గృహ్యసూత్ర మనుగ్రంథము అసమగ్రముగ గలదని చెప్పిరిగాని నేనాగ్రంథమును స్వయముగా చూచితిని లేదు.

౧౧. నిదానసూత్రము :—ఈపేర సామవేదమునకు సంబంధించిన సూత్రగ్రంథ మొకటి గలదు. ఫుల్లసూత్రమని మరొకసూత్రగ్రంథముకూడ లభించుచున్నది. అయినను నీరెండుసూత్రగ్రంథములు గృహ్యసూత్రముగాని, శ్రౌతసూత్రములుగాని కావని మావిశ్వాసము.

యజుశ్శాఖలలో కపిష్ఠలకఠసంహితయని యొకసంహితయు, అథర్వశాఖలలో పిప్పలాదశాఖయని యొకటియు వ్రాతప్రతులు క్రొత్తగా లభించినటులు తోచుచున్నది. అట్టి యపూర్వగ్రంథములందుబాటులో లేనందువలన వానినిగూర్చి వ్రాయుట కవకాశము లేదు.

వసిష్ఠవిష్ణుహారీతశంఖలిఖితధర్మసూత్రము లాదియందుండె ననియు, ఇప్పుడు గనంబడుచున్న వసిష్ఠవిష్ణుహారీతశంఖలిఖిత స్మృతిగ్రంథములు ఆసూత్రగ్రంథములయొక్క అవశిష్టాంశములనియు కొందఱు తలంతురు. ఈ పేరుగల కల్పసూత్రములుకూడ ఉండియుండునని వారియూహ.

ఉపసంహారము.

కల్పసూత్రములనుగుఱించి యిచట తెలిపిన అంశమంతయు ఆయాదేశములందు ప్రచారములోనున్న కల్పసూత్రగ్రంథములను లభించినంతవఱకు స్వయముగ చూచియు, తత్తచ్ఛాఖీయబ్రాహ్మణులను లభించినంతవఱకు విచారించియు వ్రాసియున్నాడను. వైద్యనాథీయ వర్ణాశ్రమాచారకాండయందున్ను, స్మృతిరత్నాకరనందున్ను కల్పసూత్రములనుగుఱించి ఇట్లు చెప్పబడియున్నది.—

అగ్నివైశ్యగృహ్యే-వాక్యం:—అథాఽత స్సూత్రగణానాం వ్యాఖ్యాస్యామః, ౧. బోధాయనం, ౨. ఆపస్తంబం, ౩, సత్యాషాఢం, ౪. ద్రాహ్యాయణం, ౫. అగస్త్యం, ౬. శాండిల్యం, ౭. ఆశ్వలాయనం, ౮. శాంభవీయం, ౯. కాత్యాయన మితి నవాని పూర్వసూత్రాణి;

౧. వైఖానసీయం, ౨. శౌనకీయం, ౩. భారద్వాజం, ౪. అగ్నివైశ్యం, ౫. జైమినీయం, ౬. వాధూలం, ౭. మాధ్యందినం ౮. కౌండిన్యం, ౯. కౌషీతక మితి నవా న్యపరసూత్రాణి;

అష్టాదశసంఖ్యాతా శ్శరీరసంస్కారా ఇతి.

అని గలదు. ఇందుగల పూర్వసూత్రములు, అపరసూత్రము లనుపదములకుగల వాస్తవార్థ మేమో బోధపడుటలేదు. ఈ ౧౮ సూత్రములలో వ్యవహారమునం దున్న యజుర్వేదీయములగు మానవ, వారాహ, కాఠక సూత్రములున్ను, అథర్వవేదీయకౌశికసూత్రమున్ను ఏలకో పరిగ్రహింపబడలేదు. తెలిసినంతవఱకు పఠనపాఠనాదిప్రచారములలో లేని అగస్త్య, శాండిల్య, శాంభవీయములను మూడు సూత్రములు పూర్వసూత్రములందున్ను, శౌనక, అగ్నివైశ్య, మాధ్యందిన, కౌండిన్యములను నాలుగు సూత్రములు అపరసూత్రములందున్ను చెప్పబడియున్నవి. ప్రచారమునందున్న సూత్రములను వదలుటకును, ప్రచారమునందు లేనిసూత్రములను పరిగ్రహించుటకును గలకారణ

దుర్లభ్యమయియున్నది. కల్పసూత్రములకు సంబంధించిన గ్రంథములలో అధికభాగము ముద్రితమే అయియుండలేదు. ముద్రితములయిన గ్రంథములుకూడ విదేశములందు ముద్రింపబడియుండుటచేత సామాన్యజనులు భరించరానంత మూల్యముతో నున్నవి. ప్రాచీనమగు వైదికవాఙ్మయమును సంరక్షించుట యనగా మనయొక్క ప్రాచీన నాగరకతను కాపాడుకొనుటయే యగునని వేఱుగ జెప్పనక్కఱలేదు. పరిపాలకులు విదేశీయులగుటచేత వైదికవాఙ్మయవ్యాప్తికి యింత కంటె [illegible]షించి వారు ప్రోత్సాహము నొసగజాలరు. మతాచారధర్మసంరక్షణమునకున్నూ, తద్ధర్మబోధకున్నూ శ్రీమచ్ఛంకర భగవత్పాదాచార్యులవారిచే సంస్థాపింపబడిన జగద్గురుపీఠముల నలంకరించుచున్న పీఠాధిపతులున్నూ శ్రీమంతులున్నూ అవకాశము ననుసరించి గ్రంథములను ప్రకటించుటయో, లేక చక్కగా సంస్కరించి, వ్రాయించి ప్రధాననగరములందైనను గ్రంథభాండాగారములందు అందఱకు పరిశీలనార్థము లభించునటుల సదుపాయమును చేయుటయో తమ యావశ్యకకృత్యముగా నెంచెదరుగాక! ఇట్టి జ్ఞానయజ్ఞము యజ్ఞములన్నింటికీ మూలభూతమగుటచేత శ్రేష్ఠతమమనియు శ్రుతిస్మృతిధర్మపరిపాలకుడగు భగవాను డిట్టియుదారాశయమును జగద్గురుపీఠాధిపకార్యనిర్వాహకులకును, శ్రీమంతులకును కలుగజేసి వైదికవాఙ్మయ మపేక్షించెడి అర్హు లెల్లరకు లభించునటుల చేయుదురుగాకయనియు పరమేశ్వరుని ప్రార్థించుచు విషయాంతరమునందు లేఖినిని నియోగించుచున్నాము.

"లోకా స్సమస్తా స్సుఖినో భవంతు"

౪౨



చోటు లేదు

దీపాల పిచ్చయ్యశాస్త్రి గారు

౧

వెనుక ముందుల నరయక వెఱ్ఱివెఱ్ఱి
గాథలను నమ్మి కాలమ్ము గడచిపోయె
నల్లనివి నీళ్లు తెల్లని వెల్ల పాలు
ననుకొను నమాయకత్వమందుందయుండఁగ.

౨

ఆదరము తగ్గె దంభమాహాత్మ్యము ను
పక్షపాతపు రచనల పస నశించె
రసికులకు మీ చరిత్రల విసుపు దోఁచ
పరువుగా నింతటఁ బ్రబంధపురుషులార!
కదలిపొండు లేకైనను, కవికుమారు
లొసఁగుచున్నారు మీకుఁ దిలోదకముల
నింతకెక్కుడు వచియింప నేల? మీకు
నేఁటి కావ్యప్రపంచానఁ జోటు లేదు.

౩

అకట! వినుకలి మోహమ్మునందు గ్రుంగి
విరహిజనులకుఁ దప్పని విధియటంచు
మలయపవనుని దిట్టి, కోకిలముఁ దిట్టి
చందమామను నిందించి, శారికలను
కీరముల షట్పదంబుల దూఱి, యంత
శాస్త్రమును బట్టి శిశిరోపచారములను
కొంతవడకుండఁ జేయించుకొనుటయందు
ఒక్కబడిలోనఁ దీరిన యక్కలార!
వలపు మెలపుల నెఱుఁగని వనితలార!
ప్రణయతత్త్వంబు నెఱుఁగని పడుచులార!
అందచందము లెఱుఁగని యబలలార!
ఉచిత మనుచిత మెఱుఁగని యా ప్రబంధ
నాయికామణులార! మీ సోయగములు
నడవడులు లోకమున కింపు నచ్చవయ్యె,
నయ్యె మీ వర్గమున కెల్ల నంతకములు
నెమ్మదిగ లేచి సాగిపొండమ్మ, మీకు
నేఁటి కావ్య ప్రపంచానఁ జోటు లేదు.

౪

నిమ్నజాతుల కీవలె నేఁటి సకల
నాయకత్వమ్ము, మఱియును, నాయికతయుఁ
గాన తొలఁగుడు మీరు కులీనలార!
అట్లు చూచెదరేమిటి కన్ను? మీకు
నేఁటి కావ్య ప్రపంచానఁ జోటు లేదు.

౫

పుష్పలావికలార! మీ పున్నమాయెఁ
దరలి పొండమ్మ, మీ చమత్కారములకు
వలచి, మీ పూలమాలలు విలుచు రసికు
లేరు నీ నేఁటి కాలాన లేరు, మీకు
నేఁటి కావ్య ప్రపంచానఁ జోటు లేదు.

౬


జాతివైరాన మిగుల మత్సరముఁ గొన్న
అత్తలును మియ్యాలును వియ్యమందు
నేకజాతియులైన మీ కేటి పగలు? ప్రుండ
శకటరేఫము! రేఫంబు సఖ్యమినసి
హాయిగానుండు, మట్టుకాదనిన నీకు
నేఁటి కావ్య ప్రపంచానఁ జోటు లేదు.


౭

పలుకుబడి చక్కఁగాఁగల వర్ణనలకె
తొలఁగెఁ దొల్లిటిసుస్థితి, తొలుతనుండి










తూర్పుగోదావరిజిల్లా ఉప్పు-సత్యాగ్రహదళము- చొల్లంగి

నాయకులు: శ్రీ కళా వెంకటరావుగారు; శ్రీ డాక్టరు బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారు. ౨. ఉప్పు తయారుచేసినవారు, చొల్లంగి.
౩. సీతానగరమునుండి బయలుదేరి రాజమండ్రి ప్రవేశించుట. నాయకులు: శ్రీ బులుసు సాంబమూర్తిగారు;
శ్రీ డాక్టరు బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారు. ౪. శిబిరము, పోలవరం (ఏజెన్సీ.)





నెల్లూరుజిల్లా ఉప్పు-సత్యాగ్రహదళము-నెల్లూరు

౧. నాయకులు: శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు. ౨. నాయకురాండ్రు: శ్రీమతి పొణకా కనకమ్మగారు, శ్రీమతి ఓరుగంటి మహాలక్ష్మమ్మ

పలుకుబడి సుంతయునులేక, వారి వీరి
యండఁ బడియుండు నిన్ను నెవ్వండు నేఁడు
లెక్కచేట్టడు-నరసున్న ! లెమ్ము నీకు
నేఁటికావ్య ప్రపంచానఁ జోటులేదు.

౮

ఎల్లవర్ణమ్ములును మైత్రినెనసి కలసి
మనుటెయభివృద్ధికగుమంచిమార్గమనుచు
ప్రభులు పండితులును నొక్కిపలుకుచుండి
రెవ్వఁడింక మీనియమముల నెంచి,మీకు
భిక్షనిడువాఁడు,యతులార! వెనుకముందు
లాడెదరదేల ! వెడలిపొండయ్య, మీకు
నేఁటికావ్య ప్రపంచానఁ జోటులేదు.

౯

ఎచట వలసిన నచ్చటనే లభించు
పచ్చికబయళ్లు, సెలయేళ్లు, పల్లెటూళ్లు
కావలసినన్ని, మాకెప్డుఁ గానరాని
నందనంబ! సురాపగ! నాకపురమ!
వలదు మీజోలి మాకింక వలదు, మీకు
నేఁటికావ్యప్రపంచానఁ జోటులేదు.

౧౦

వ్యాకృతీ! ఇఁక నీదు నిరంకుశాధి
కారమంతయు నొకమూలఁ గట్టిపెట్టి
అణఁగిమణఁగి ప్రవర్తింపు మమ్మ కవుల
కన్నుసన్నల నెఱిఁగి; కాకున్న నీకు
నేఁటికావ్య ప్రపంచానఁ జోటులేదు.

౧౧

వస్తురూపంబుఁ జెడఁగొట్టి వాస్తవమున
కన్యథాత్వంబుఁ గల్పించు నట్టి వట్టి
మోటుదనపు టలంకృతుల్ దాఁటవలయు
నిందు మోమోటమించుక యేనిలేదు
నేఁటికావ్య ప్రపంచానఁ జోటులేదు.

౧౨

ఆగ్రహింపకుఁడోయి! యిట్లంటిననుచు
తరుణమునుబట్టి, లోకవృత్తంబునరసి
పాడిమెయిఁ గావ్యసంబంధబాంధవమున
హితవు చెప్పితిఁగాని యొండేమిగాదు.

ని రా శ

అప్పల వీరవెంకటజోగయ్యశాస్త్రిగారు

ఓ యెడారి, ప్రచండదినేశకిరణ
జాలసంతప్తకూటస్థసైకతంబు
కలితవాయుప్రసారసంచలితమాన
ఘూర్ణికాతరంగసంచారయుతము-

* * * *

ప్రళయకాలమహోత్పలపటునీల
పుష్కలావృతమేఘముల్ పొంగికురిసి
చనిననిచ్చోట నిసుమంత జలముదొరక
దకట! యేమనిభావించి యరిగితివు ?

* * * *

పాంథ ! యేమిటఁదీరని ప్రబలతృష్ణ
నిన్ను వేధింప నచ్చోట నున్నవిజల
కూపమిక్షించి చనిచూచి పాపమంత
భగ్నహృదయంబుతోనట బాసినావు

కానిత్యపతీరినను నిన్ను కానువిడని
ప్రబలసందేహ మొక్కటి పాదుకొనియె
'నరయనిర్జలమానూతి పరిసరముల
నెటులఁదలయెత్తె పచ్చికయిట్టులనుచు'

* * * *

భవద్వృశాఖలమూర్ఛిత పాంథవితతి-
సలిలతృష్ణాతిరేకసంజనితహృదయ
తాపమున వేగి యటకేగి కూపమందు
జలముఁ గానంగలేకవిషాదమంది.

అంత విఫలమనోరథులై నిరాశ
నేడ్చిపోయినవారి కన్నీటివలన
యీమహాసైకతస్థలి నెలమిఁ బాఱి
పెరిగ నీచిన్నికనవది యెఱుఁగవేమొ?

భక్తుఁడెవఁడు?

గున్నేపల్లి అక్షయలింగము గారు

ఆది శరద్రాత్రి జగమెల్ల నలముకొన్న
సాంద్రతరచంద్రికలు గవాక్షములనుండి
మురువుసూపెడు మందిరాంతరమునందు
మృదులతల్పమ్మునను నేను మేనువాల్చి
కనులుమూయఁగ నంతలోఁ గానవచ్చె
స్వచ్ఛమల్లికాగుచ్ఛసంపచ్ఛాయమ్ముఁ
జాఱగొనినట్టి మైఛాయసొబగుతోడ
దేవకన్యకయొకర్తు; కన్దెఱచి చూడ
నారె! నాశ్రమాలనామెయొయ్యారమెసయ
స్వర్ణపత్రాళినద్దియో వ్రాయుచున్న
సరణిగనఁబడె; నపుడు హస్తములుమోడ్చి
దేవి! నీలేఖనంబేమొ తెలుపుమనినఁ
బరమపావనులగు దైవభక్తిపరుల
నామములటంచుఁ బలికె; నానందమంది
యందునాపేరుకలదేమొయరయుమనుచు
నభిలషించితి, లేదులేదనియె నామె
విన్నదనమింతయును నాత్మ విడలనీక
విశ్వమానవసేవయే విధియటంచు
నెంచివర్తించు నాపేరు నిందుఁ జేర్చి
కృపవహింపవేయనుచుఁ బ్రార్థింప; నామె
చెలువుగవెలర్చ; నట్టులే చేర్తునంచు
నింపుసొంపారఁ బలికియదృశ్యయయ్యె.
మఱునటి నిశీథిని నల్లమెఱుఁగుడాఁపఁ
బాండురద్యుతులొలయ నాభాసురాంగి
దర్శనమొసంగి హేమపత్రములఁ బరఁగు
గ్రంథరాజమ్ముఁ జూపఁ దద్గ్రంథమునను
భగవదర్చనమహితులై వఱలుభక్త
వరులనామములఁ గంటి; నప్పరమభక్త
సమితి నాపేరె తత్ప్రథమభాగమున మెఱయ
డెందమున లేని యానందమొందె, నంతఁ
గనులుమిఱుమిట్లుగొల్పు క్రొక్కారుమెఱుఁగు
కాంతులొక్కటఁబర్వ; నాకాంతులందు
లీనమై యామె మూర్తి తిరోధానమందె.
దేవునికి నెల్లగతుల సంతృప్తినిడు
పావనంబైన మానవసేవకంటె
నరయఁదగు భక్తిమార్గమొండైనఁగలదె?

సానుభూతి

దివాకర్ల వేంకటావధానిగారు

ఎటు పల్కించిన నట్లె పల్కెదవు నీవెల్లప్పుడుం గూడ ను
త్కటహర్షంబును గొల్పి పాలకున కెంతాదృఙ్మహాదాస్యలం
పటచిత్తంబును గాంచి సోదరులు నీపై ద్వేషభావమ్ముఁ బూ
నుట నైనన్ గమనింపఁబోవుకద! గంతుల్వైచుచున్ గీరమా!

చదివెద వేటికి చదువు సార్థకమా నొకో! అర్థహీనమై
పొదలెడు నీ ప్రసంగమును బూర్ణముగా విని సంతసంబు నె
మ్మది నెవఁ డందఁగాఁగలఁడు? మంజులగాన రసాభిషేక సం
పద చెలువొందు కోయిలల పాటియె నీవును, సిగ్గులేదొకో?

భ్రమ జనియింప స్వేచ్ఛనెడఁ బాసి పరాన్నముల న్భుజించి య
న్యమలినభాషలం జదివి యంతటఁబోవక స్వచ్ఛమైన జా
తిమతములన్ గడంకజలధిన్ బడఁద్రోసితివేల యిట్లు శీ
ర్షము నెగురంగవైచెదవు? చక్కనిదాన నటన్న గర్వమా?

ఒకనాఁడేనియుఁ బూర్వవైభవము నీయూహాప్రపంచంబునన్
బ్రకటంబై కనవచ్చునే? తుదకు దుర్యోగంబు సిద్ధించె నా
కకటా! యంచు విచారముం బడసి స్వేచ్ఛానందసామ్రాజ్యమం
దొకమాటేనిఁ జరింప నెంచెదవ యుత్సాహ మింపొందఁగన్?

ఎదఁ గారుణ్యము దాల్చి భుక్తియిడు నాకేవేళ, కావేళ సం
పదకున్ దావొసరించె, స్వర్ణమయమౌ పట్టంబిదే కంఠసీ
మఁ దగుల్పంబడె, గద్దెపై నునిచి సమ్మానించెనా పోషకుం;
డిదియే సౌఖ్యముగాఁగ నున్నయది పోనిమ్మందువే కీరమా?

లోటు సహింపఁబోక ద్విజలోకములోఁ దలవంపు లేక స్వే
చ్ఛాటన మాచరింపుచు మహామహు దేవుని గొల్చు జాతికిన్
చేటును గూర్చు దుర్మతుల చేతికళంకిత మైన బిచ్చపుం
గూటికి నట్లు పాల్పడెనొకో భవదీయమనంబు కీరమా!

[illegible]లు రాల్పు పోవుటకు రేవును మా ఓటులే వసింపుచో
[illegible] జనరాశికి బాధ్యత తప్పిపోవు మి

మ్మక్కట వీడలే ననెదవా? తలవంచి నమస్కరింపుచున్
బ్రాకృతకర్మరీతి నొకపట్టున నీకును స్వేచ్ఛయబ్బుచో.

ఊరక సంతసించెదవయో! ననుఁ బ్రోచుచునుండెఁగాదె మా
ఘోరభయంబునుండి యని శక్తిహరించినవార లెవ్వరో
కీరమ! మాయఁజేసి పరికింపుము స్వేచ్ఛయె నీకు నున్న నీ
తీరునఁ దేఱిచూడఁ గలదే రిపువర్గము నీ మొగమ్మునన్ ?

ఉదయించె లోకమాన్యుండైన సూర్యుండు జగతి నజ్ఞానంబు సమసిపోవ
తన మహత్తరశక్తి దాఁచి మెల్లఁగ లేపుచుండెను గంధవహుండు జనుల
నదె! నిశాకరు మోమునందలి హాసముతొలఁగి వైవర్ణ్యంబు చెందుచుండె
ముదము సంధిలఁగ మార్మ్రోయుచున్నవి ప్రాభాతమంగళధ్వనులు నవిగో!
బారులై పోవుచుండి యీశ్వరునిమహిమ - శారికాదిద్విజంబులు చదువుచుండెఁ
జూచి సంతసింపఁగరాదె? కీచుమనుచు - నట్టులార్చెదవేల క్రోధాగ్నియురల?

పాప మీదాస్యమున కలవాటుపడితి - వెన్నిదినములనుండియో యిప్పుడిట్లు
నిన్ను దూషింపఁగా నేల నీకు మొదట - నిట్టి దురవస్థ దెచ్చిన యీశువిడిచి ?

దిగులు పుట్టుచునుండె నీ మొగముగనిన - సానుభూతియె యిట్లు నీదానవస్థ
నాడిపోయఁగఁ బురికొల్పె నంతెకాని - ద్వేషభావమ్ము లేదు కోపింపవలదు.

స్నాతకబ్రహ్మచారి

అవ్వారి సుబ్రహ్మణ్యశాస్త్రి గారు


శ్రీకరంబైనట్టి లోకకళ్యాణంబు వాంఛనీయము నాకు వల్లభంబు,
సచ్చిదానందసాక్షాత్కారసారంబు కాంక్షణీయము నాకు గమ్యపదము
లోకసంగ్రహశుభాలోకకర్మపథంబు సాధనీయము నాకు సమ్మతంబు
సారసారస్వతాచారప్రచారంబు రక్షణీయము నాకు రమ్యతమము
స్వార్థమిఁక నేమివలయు సర్వార్థసిద్ధి - నిర్మల జ్ఞానదీపికాధర్మమనుచు
పాఠశాలలోనుండి బయలుదేఱు - వామనుండైన స్నాతకబ్రహ్మచారి.

అనిలబంధనము ప్రాణాయామములచేత దేహబలంబు వర్ధిల్లఁజేయ
జపతపంబులు మానసము శుద్ధిసేయుచు ప్రతిభాప్రవాహవైభవముఁ బెంప
గురుపదశుశ్రూషగురుతరశ్రద్ధతో భక్తివిశ్వాసముల్ ప్రబలఁ జేయ
ఆహారనియతి సదాచారనిష్ఠతో సత్త్వసంశుద్ధిని సంగరింప
వాఙ్నియతి వాగ్విశుద్ధి సంపద ఘటింప - వృద్ధిగాంచిన త్రికరణశుద్ధితోడ
గురుకులంబుననుండి వీడ్కోలు వడయుఁ - బావనుండైన స్నాతకబ్రహ్మచారి.


భగవన్మయంబు ప్రపంచమం చెఱింగించి పాఁదూఁకునిజేయు భక్తితోడ
కరతలామలకంబుగా సత్యమెల్లఁ దెల్పఁగల ఋతంభరప్రజ్ఞతోడ
సద్ధర్మనిష్ఠకై సర్వసన్న్యాసంబు సలుపఁగల్గు విరక్తి శక్తితోడ
సత్కార్య నిర్వాహ సాహసలక్ష్మిని సమకూర్పఁగల మంచిశ్రద్ధతోడ
ఆప్తవాక్యవిశ్వాససంతృప్తితోడ - యోగ్యకాఠిన్యమార్దవయుక్తితోడ
నేఁగుదెంచెడి నాచార్య గృహమునుండి - పావనుండైన స్నాతకబ్రహ్మచారి.

భక్తిలేకున్నఁ బ్రపంచమంతయుఁ దనతో సమానం బంచుఁ దోఁచుటెట్లు
జ్ఞానంబులేకున్నఁ గామనాశనముతో స్వార్థపరత్వంబు సమయుటెట్లు
వైరాగ్యసంపద వర్ధిల్లకున్నచోఁ ధర్మరక్షణ చణ త్యాగమెట్లు
శ్రద్ధా సమేత విశ్వాసంబు లేకున్న సత్కార్యదీక్షా ప్రశాంతిమెట్లు
జ్ఞానవైరాగ్యభక్తివిశ్వాసములను - సంతరింపవలయు బ్రహ్మచారులనుచు
గురుకులనివాసమునుమాని యరుగుఁదెంచు - పావనగుణుండు స్నాతకబ్రహ్మచారి.

పాపసంసర్గంబు పరిహరణీయంబు కష్టనివారణకష్టమేల?
ధర్మసంపాదన తప్పనిసరిగాని గొప్పఁదనంబులఁ గోరనేల?
మోక్షైకనీతిను రక్షింపవలెఁగాని మెప్పులకై పదుత్రిప్పులేల?
ఆత్మనుగాంచి యాహ్లాదింపవలెఁగాని దేహవిక్రియకు భీతిల్లనేల?
భగవదారాధనంబు ప్రపంచసేవ - వ్రతముగావలెఁగాని స్వార్థరుచియేల?
అనుచు విద్యాలయమునుండి యరుగుఁదెంచుఁ - బావనుండైన స్నాతకబ్రహ్మచారి.



3. నాటకము



పాత్రల వివరణము

ఆల్ఫ్రెడ్—ఇంగ్లాండు దేశపురాజు.

ఎల్లా—ఆల్ఫ్రెడ్ తాలూకు ఉద్యోగి.

గుబ్బా—ఒక జానపదుఁడు.

గేండలిన్—గుబ్బాభార్య.

రంగము: అథెల్నీ ద్వీపము

ఆల్ఫ్రెడ్—ఈ విజనప్రదేశ మెల్ల ఎంత నిశ్చలముగను, నిశ్శబ్దముగను కన్పట్టుచున్నది! నిర్మలోదకప్రవాహము లెంత వినయవిధేయలతో పాఱుచున్నవి! ఇందావరించియున్న దట్టమగు చిట్టిపొదలు శత్రువులకు [illegible]కనీయవుగదా! క్రూరులగు 'డేను'లీ నిముషమువఱకీ నిర్జనారణ్యములఁ జొరరైరి. వారికి నన్ను వెంబడింపలేరని నాకు ధైర్యమున్నది. ఇప్పటి మట్టునకు నే సురక్షితుఁడ ననియే నమ్ముచుంటిని.

ఇచట నొకపిట్టయు నగపడకున్నదే! ఆఁకలిచే ప్రాణములు కోల్పోవవలసి వచ్చునేమో! ఓహో! భయములేదు, నన్నని నాటుదారి జాడ తెలియవచ్చుచున్నది. అదిగో, ఆ చెట్లనడుమ కొంచెము పొగకూడఁ గాపట్టుచున్నది. మెల్లగసాగి, ఈ ఘుటకను నక్కడఁ [illegible]చ్చెదను.

రంగము: కుటీరము

ఆ—అయ్యా! నమస్కారము. ఒక్కబీదబాటసారి కించుక ఆతిథ్యమొసంగ నిచ్ఛగింతురా?

గు—ఓ! ఈరోజులలో లక్షలు, కోట్లును, అతిథులు! వీరెల్లరను సత్కరించినచో, ఇల్లు నట్టేటఁ గట్టుకొనవలసినదే. సరే, రమ్ము, నాభార్య యేమనునో చూతము! (గేండలిన్నుతో)

ప్రేయసీ! నేఁడు చచ్చి సున్నమైతిని. దినమంతయు కలపకొట్టుటచే;ఒడలు చితుకఁ గొట్టినట్లైనది.

[స్వ]—

పరమేశ్వరా! ఎందుల కొత్తించితివిరా ఈజన్మము, తండ్రీ!

గేం—అదిగో, అశనమునకు తయారు, అయ్యగారు; ఇంకను అమరలేదండి. దానమ్మకడుపు బంగారము గాను! ప్రొద్దుకునుకనేలేదు, అప్పుడే ఆఁకలి పొడుచుకొని వచ్చినదా? కానంతసేపుండుఁడు. [ప్రక్కకు చూచి]—

మీ కూడ నున్న వా రెవ్వరు?

ఆ—అమ్మా! నే నొక పథికుఁడను. ఆతిథ్యమర్థించి వచ్చితిని.

గేం—(కోపముతో)—

అమ్మకాదు, బొమ్మ! అతిథుల సంకమాత్రము నమ్మవలసిన కాలముకాదిది; నమ్మదలచిన యాచక[illegible]

ఆ—నేను మీకు క్రొత్తవాఁడనుగాని, ఆంగ్లేయదేశమునకు పరాయివాఁడనుగాను. నేను అసలైన ఆంగ్లేయుఁడను.

గేం—మంచి, పశువులను దొంగిలించి, ఇండ్లు తగులఁబెట్టి, మనుజులను మారణము చేయుచున్నారే, ఆనీచులు—దుష్టడేనులు—వారలను నీవు ద్వేషింతువా?

ఆ—వారి పేరు వినిన నాకు పరమాసహ్యము

గేం—నిశ్చయముగనే? (గుబ్బావంకకుఁదిరిగి)—

అబ్బే! ఇతఁడు మనఃపూర్తిగఁ జెప్పినట్లు కనఁబడదు.

ఆ—త్రికరణశుద్ధిగఁ జెప్పుచున్నాను. ముమ్మాటికిని వారు నాకు పరమశత్రువులు; నామాటనమ్ము, తల్లీ!

గు—చేతిలో చేయి వేసినఁగాని విశ్వసింపఁజాలను.

ఆ—క్రిందటిసారి జరిగిన యుద్ధములో నేను ఆల్ఫ్రిడ్ గారితో నుంటిని.

గేం—ఆల్ఫ్రిడ్ మహారాజునొద్దనా? పరమేశ్వరుఁడాయనను రక్షించుఁగాక!

గు—మా ఆల్ఫ్రిడ్ భూపాలవతంసముయొక్క గతి యేమైనదో తెలిసినదా?

ఆ—అయినచో, అతఁడు మీకు ప్రేమాస్పదుఁ డన్నమాటయే!

గు—సంశయమా? మావంటి బీదల కెంత భక్తిప్రేమానురాగముండవలెనో, అంతయు మారాజుపై మాకున్నది. "మాప్రభునకు విజయమగుఁగాక! ఆ క్రూరములైన డేనులతోఁ జెల్లు త్వరలో నంతమొందుదురుగాక! అని మేము భగవంతుని ప్రార్థింపని క్షణము లేదు; కాని, దైవసంకల్పము వేఱుగ నున్నట్లు కాన్పించుచున్నది.

—ఆల్ఫ్రిడ్ మీకంటె నాకుఁగల ప్రేమాను

గు—కాని, ఆయననుగుఱించి ఏమియు తెలియలేదా?

ఆ—భూలోకము వదలెనేమో యను వదంతులు ప్రబలియున్నవి.

గు—ఎంతటి దుష్కాలము ప్రాప్తించినది! ఇంకను ఆజగన్నాటక సూత్రధారుని యనుగ్రహమునకై వేచియుండుట దక్క మనము చేయఁగల దేమున్నది? రమ్ము, మాతోపాటు కొంచెము రొట్టెతిందువుగాని, మిక్కిలి యాఁకలితో నున్నట్లున్నావు, పాపము!

గేం—సరే, మాతోవచ్చి సత్కారముఁ బొందుము. రాజోపచారములు జరుపుదుము.

(భర్తతో)—

ప్రాణేశా! మనము వీని నాదరింప కున్నచో రౌరవాదినరకములఁ బడిపోదుము. సత్కరించుట నాకిష్టముగనే యున్నది, కాని యుదరపోషణమునకై యితఁడేల శ్రమపడఁగూడదు? పని చేతనైనవాఁడుగఁ గన్పట్టుచున్నాఁడు; పిక్కవలె నున్నాఁడు.

గు—నిజమే.

(అతనితో)

మిత్రమా! నీ వేపని చేయఁగలవు?

ఆ—మీరు నాకేకార్యము నియమించినను, నెఱవేర్ప సిద్ధముగా నున్నాను. నాపొట్టె నేను స్వయంకృషి సంపాదించుకొనుటే నాయభిలాష.

గు—ఈకట్టెలు చక్కఁగ మోపులు కట్టుము, చూతము.

ఆ—నాకలవాటు లేదు. సరిగ కట్టలేనేమోయని సంశయము పొడముచున్నది.

గు—పోనిమ్ము, పశువులసాల కామూల కమ్మ లెగిరిపోయినవి. నేయఁగలవా?

ఆ—నేత చేతఁగాదు, బాబూ!

గేం—బుట్ట లల్లఁగలఁడేమో కనుఁగొనుఁడు. అవస నున్నవి.

ఆ—ఈ పని యెన్నఁడును నేరిచి యుండలేదు.

గు—సరే, గడ్డి మేటివేయఁగలవా?

ఆ—ఓపలుఁడ.

గు—ఇదేటి వింతమనుజుఁడు! అంగబలమున్నను, ఏప నియుఁ జేయనేరఁడు. కానిమ్ము, పొయిలో పుల్లలు వేయుట, బల్లలు తుడుచుటయు నైనను చేయఁగాదా?

గేం—నేను పాలుపిదుకుకొని వచ్చెదను. ఈ లోపల నీతనిని రొట్టెలు తిరుగవేయుచుండుమని చెప్పుఁడు.

గుం—తిండిసంగతి యింతలో మాట కాదు గనుక, నేను పోయి కొంతసేపు కట్టెలు కొట్టెదను.

గేం—అయ్యా! రొట్టెలు మాఁడనీయకుము; చప్పు చప్పున తిరుగవేయుచుండవలెను.

ఆ—ఆజ్ఞ శిరసావహింతును.

ఆల్ఫ్రెడ్

[స్వ]—

నాపుట్టున కేమి, ఎటు లయిన నోర్చుకొందును; కాని ప్రాణతుల్యమగు నా ఇంగ్లాండు—అయ్యో! రక్తపాతపీడిత మగుచున్న నాదేశమా!—నీ కొఱకే ఈహృదయము దుర్భరపరితాపము నందుచున్నది! 'అంబరు'నది మొదలు 'టెమ్సు'వఱకు ఒకటే రక్తప్రవాహము! తుత్తునియలైన నా యోధుల మృతకళేబరములు!—అయ్యయ్యో! నా ప్రియమైన బిడ్డలు చిత్రవధ నొందిరి; మఱికొందఱు చెప్పరాని దూషణములతో ఇండ్లనుండి తఱుమఁబడిరి; పలువిధముల నవమానింపఁబడిరి. ఈశ్వరునిచే కాపరిగ నియమింపఁబడిన నేను—నిస్సహాయుఁడనై, దిక్కులేని నామందను రక్షింపఁజాలక, "కబళింపుఁడు, మ్రింగుఁడు" అని చేతులార శత్రుమృగములనోటి కందించితిని! నేను ఊరు పేరులేక ఈ నీచస్థితిలోనే శేషజీవిత గడపుకొందును. ఇంగ్లాండు సుఖముగ నున్న నాకదియే మనశ్శాంతికరము. ఓహోహో! కఱకుదాత లుభయులు నిటు వచ్చుచున్నారు కాఁబోలు!

ప్రవేశము—

గుబ్బా—గేండలిను

గేం—కానంత ఈ కడవ దింపుఁడు. ఈ పాలును రొట్టెయు మిళితముచేసిన నెంతయో రుచిగనుండును!

కాని,—ఇదేమి, దురంతము! రొట్టెలు మాఁడి తగులఁబడిన ట్టున్నవి; చెప్పులవలె కాగునలుపు గట్టినవి; ఒక్కసారియైనను తిరుగవేసినపాపమునఁ బోలేదు గదర, మొద్దా! శనివలె దాపరించితివి; ఒడలు కదలు పలేని సోమరిపోతవు:—

ఆ—అమ్మా! నిశ్చయమే, నాది తప్పే; మిక్కిలి వగచుచున్నాను. ఇఁక నీవేమనినను సార్థకము కాదు. నేను చింతానిమగ్నుఁడనై యుంటిని; క్షమింపుము.

గు—సఖీ! యిటురమ్ము. అతనిని మఱేమియు తిట్టవలదు, ఊరకుండు. ప్రేమరసతరంగములలో విహరించుచున్నదేమో, అతనిమనస్సు! నేను నిన్ను మోహించుచుండిన నాఁటి తీయని తలఁపులు జ్ఞప్తికి వచ్చుచున్నవి.—

గేం—ఓహూ, జ్ఞప్తిలో నున్నవా?

గు—ఆ! ఎంతకాలమైనది! మాయమ్మ మజ్జిగ చేయుచున్నపుడు—

గేం—సరి, సరి! ఊరకుండుఁడు! మఱియు చిన్నతనము వచ్చుచున్నది. ఈ ప్రసంగము కట్టిపెట్టి భోజనము సంగతి చూడుఁడు.

ఆ—క్షీరము లెంత మధురముగ నున్నవి, తల్లీ! ఓహో నిశ్చయముగ విందుచేసినావు.

గు—కడుపునిండ భుజింపుము, మిత్రమా!

[గేండలినుతో]—ఈతనికి బస ఎక్కడ ఏర్పాటు చేయుదము?
















...శాస్త్రిగారు(?) ౨.(ఎ) శ్రీ కావూరి వెంకటప్పయ్యచౌదరిగారు(?) (బి) శ్రీ అప్పసాని సాంబయ్యచౌదరిగారు
... శ్రీ ... వెంకటసుబ్బయ్యచౌదరిగారు(?) (బి) శ్రీ కరణం పున్నయ్యగారు(?) (సి) శ్రీ రావర్ల




ప్రసిద్ధి గల నగల వర్తకులు



నమ్మకమునకును, పనితనమునకును, ప్రఖ్యాతిగాంచినవారు

D I A M O N D S



A view of the show rooms of Messrs Bapalal & Co., Madras

వజ్రములు

మావద్ద వజ్రములు విశేషముగా నుండుటవలన, యేరి కోరి మీకు కావలసినను బాగుగా పరిశీలించి, తమకిష్టమగుదాని కొనవచ్చును. మేలు రకపువాటిని సాధ్యమయినంత తక్కువ ధరలకు బడయవచ్చును. ఎందుకనగా, మేము గనుల వారలకు నేరుగా సరకును తెప్పించెదము. అందు వల్ల ఏజంటు లేక కమీషనుదారు లాభములుగాని నరుఘాన ములుగాని యిందు కలియుట లేదు.


చిత్రవస్తువులు

మా చిత్రవస్తువులు బంగారములోను, వెండిలోను అతి సొగసైన నమూనాలు సిద్ధపరుపబడుచున్నవి. స్వచ్ఛమైన లోహమును పనివారల పని నైపుణ్యమును, మాకు పెట్టని కోటలు. మా చిత్రవస్తువు లెందరి గృహములనో అలంకరించి నవి. అయినప్పటికిని కల్తీ లేని, వెండికిని మరియు బంగారమునకును ఖ్యాతి గడించెదము.

బాపాలాల్ & కో


వజ్రముల వ్యాపారులు, నగలను చేయువారు, చైనాబజారు, మద్రాసు.


టెలిఫోను నం 2096 రు. | టెలిగ్రాం నెక్లేస్




౧. శ్రీ మంగిపూడి పురుషోత్తమ శర్మగారు (కీ) ౨. (ఎ) శ్రీ తూములూరు సత్యనారాయణగారు (కీ)
(బి) శ్రీ అధరాపురపు శేషగిరిరావుగారు (కీ) (సి) శ్రీ తూములూరి శేషగిరి శర్మగారు (కీ) ౩. శ్రీ నూరంపూడి హరిరావుగారు (కీ)
౪. శ్రీ దంతులూరు నారాయణరాజుగారు (కీ) ౫. శ్రీ గరికిపాటి మల్లావధానిగారు (కీ) ౬. శ్రీ మల్లాది యజ్ఞనారాయణగారు (కీ)
౭. శ్రీరాములు గుప్తగారు (కీ) ౮. (ఎ) శ్రీ వంక సూరిశాస్త్రిగారు (కీ) ౯. శ్రీ గోపాలకృష్ణయ్యగారు (కీ)













౧. శ్రీ యం. వి. గిరిగారు (?) ౨. శ్రీ వింజమూర్తి అనంతాచార్యులుగారు (?) 3. శ్రీ యన్. నాగేశ్వరరావుగారు (?)
౪. శ్రీ దుగ్గిరాల బలరామకృష్ణయ్యగారు, బౌద్ధవాఙ్మయబ్రహ్మ (?)
౫. శ్రీ వి. రామబ్రహ్మం చౌదరిగారు (?) ౬. శ్రీ కాపమాను నరసింహరావుగారు (?)

గేం—మీకు తెలియని దేమున్నది? చావడిలో నింకను క్రొత్తగడ్డి యున్నట్లున్నది.

ఆ—[స్వ]—

నాకు రాజభోగము లేల? నేనును నా సిపాయీల వలెనే శత్రు నింతును కదా! ఎందఱు యోధులు కటిక నేంపై శాశ్వతముగ పవ్వళించి యున్నారో కదా!

గేం—ఏ మా చప్పుడు? గుఱ్ఱపు కదము వలె నున్నది. సంగతి తెలిసికొని రండు.

ఆ—పాపము శమించుగాక! నన్ను గుఱించి ఈ బీద కుటుంబులు కూడ మడియవలసిన గతి వచ్చినది కాఁబోలును! నేనాయరణ్యములోనే ప్రాణత్యాగము కావించుకొనక పోయితినిగదా!

గేం—దయానముద్రా! మావంతునకు వచ్చినవా, కత్తి త్రేటులా!

గు—అయ్యో! ఇఁక నేమున్నది? డేనులు! డేనులు వచ్చిపడిరి! బాబూ! మమ్ములను చంపకుఁడు!!

ప్రవేశము—ఎల్లా

ఎ—[మోఁకరిల్లి]—

ఓ న్రాప్రభూ! నారాజా! తండ్రీ! నిన్నుఁగన్గొను భాగ్య మబ్బినది; ధన్యుఁడను.

ఆ—[కౌఁగిలించుకొని]—

నా ఎల్లాయే! ధీరుఁడగు నామెల్లా వే నా!!

ఎ—రాజోత్తమా! శుభసందేశము గొని వచ్చితి. 'కిన్వెల్' కోటలో బంధింపఁబడిన మనసైన్యము గట్టి పట్టుదలతో సీవలఁ బడి, అచ్చటి డేనులను చెండాడినది. భయంకరమూర్తియగు వారి నాయకుఁడు—హుబ్బా—కొనయూపిరితో పడియున్నాఁడు.

ఆ—అట్టిపని సంభావ్యమా! ఇంకను నేను రాజుగనుండఁదగుదునా?

ఎ—ప్రఖ్యాతవీరపురుషుఁడగు వారి నాయకశిఖామణి కూలిపోయినతోడనే వారి సైనికులు దిగులుచెంది చెల్లాచెదరైరి. ఈ తరుణమున మనవారలు నడపించుటకై ఎలుగెత్తి నీ నామస్మరణ మొనరించుచున్నారు. ఇదిగో, ఈ యుత్తరములో మిగిలిన వివరములున్నవి.　　[ఒక లేఖ నిచ్చును.]

గు—[ప్రక్కను]—

అయ్యో! మనగతి యేమికానున్నదోకద! నీకు నోటిశుద్ధి లేదు. ఎట్లు తూలనాడి వదరితివి!

గేం—ఇఁకేమున్నది? మనకు చావు మూఁడిన దనుట నిశ్చయము. ఇంతకును, ఆయన ప్రభువని కలగంటినా యేమి?

గు—ఈ మాత్రము కనిపట్ట లేక పోయితివి, ఎందుల కూరక ప్రేలుటకే ఆయన కేవనియుఁ చేతఁగాకుండుటయే గొప్పవాఁడనుటకు తార్కాణము.

ఆ—[ముందునకువచ్చి]—[స్వ]—

దేవా! ఇదంతయు నీకృపకద! నేఁడెట్టి సువార్త తెలియవచ్చినది! నిస్పృహతాదేవత నెలకొనియున్న ఈ విషమపరిస్థితులలో 'ఆశ' యను వెలుఁగు ప్రసాదించితివి!

మిత్రమా!—

తిరిగి నేను సేనలో మెఱయుదునా? ధీరులగు నా యాంగ్లేయులను నడపింతునా? విజయము వరియింతునా? మరల నా మిత్రులు తల లెత్తుదురా?

ఎ—రాజా! నీకువలెనే అడవులలోను, గుహలలోను, తల దాఁచుకొనుచు, ఇంటింటికిఁ దిరుగవలసివచ్చిన యోధులు పలువు రున్నారు. నీవు సజీవుఁడవై తిరిగి సేనాధిపత్యము వహించితి వనువార్త తెలిసినతక్షణము, అధైర్యము వీడి మరల ముందునకు వచ్చి, నీయాజ్ఞను శిరసావహింతురు.

ఆ—సరే, వారినందఱను కలసికొన మిక్కిలి తహతహపడుచున్నాను. ఈ పట్టుననే న్రాప్రజలు కసిదీర్చుకొనవలయు, తరుణము మించనీయఁ గూడదు.

గుబ్బా—గేంశలిను

(రాజుపాదములపైఁబడి)—

మహాప్రభూ!—

గేం—మా శిరములు ఖండించెదవు కాఁబోలును, ప్రభువతంసమా! రాజా! ప్రమాణపూర్వకముగఁ జెప్పుచున్నాను, నీవు మా ప్రభువని తెలియనైతిని, తండ్రీ!

గు—అమాయికురాలైన నాభార్యను క్షమింపఁడా, రాజమౌళీ! పాపము! ఆమెకు నోటితొందరయే కాని, దురుద్దేశము లేదు.

ఆ—సదయహృదయులగు దంపతులారా! క్షమించితిని. క్షమించుటయే కాదు, వందనము లర్పించుచున్నాను. నేను తిరిగి ఇంగ్లాండు దేశపు సింహాసనము నధిష్ఠించునంతటి యదృష్టమే కల్గుచో, మీరొనంగిన యాతిథ్యమునకు యథోచితముగ మిమ్ముల బహూకరించుటయే నా మొదటికర్తవ్యము. మిమ్ములఁ గాపాడుటకే నే నిప్పుడు పోవుచుంటిని.

విశ్వాసపాత్రుఁడవగు నా ఎల్లా! రమ్ము, ఆయుధపాణివి గమ్ము! మఱొక్కసారి డేనులను డీకొనుటకీయాత్మ తపించుచున్నది. పంచభూతములు సాక్షులుగ నేనిదే శపథముఁ బూనుచున్నాఁడ, వినుము—

"నా దేశమునకు శాంతియైన చేకూరవలెను, లేక రణరంగమున నేనసువులనైనఁ బాయవలెను; అంతవఱకు ఈ నాఖడ్గము ఒఱలోనికిఁ బోదు."

శృంగారమాయావిలాసము

బుక్కపట్టణపు రామానుజయ్యగారు

(ఒకచిన్ని ప్రహసనము)

[శ్రీసీతారామలక్ష్మణులు దండకారణ్యము ప్రవేశింతురు.]

రాముఁడు:— ఋషీశ్వరులారా! నమస్కారము. [అనుచు సీతాలక్ష్మణులతోడ సాష్టాంగముగాఁ బ్రణమిల్లును.]

ఋషులు :—[ఆశీర్వదించి] శ్రీరామచంద్రా! ఈదినమే సుదినము. మిమ్ముఁ జూడఁ గంటిమి. మంటిమి. మాతపములు ఫలించె. మాజన్మములు సార్థకములయ్యె.

రాముఁడు :—మీ కెల్లరకుఁ గుశలమే కదా ? ఇందు మీ తపోయాగాదులు నిర్విఘ్నముగఁ గొనసాగుచున్నవా ?

ఋషులు :—అక్కటా! మాకష్టములఁగూర్చి నీతోఁగాక మఱి యెవ్వరితో మొఱపెట్టుకొని మాదగ్ధములఁ బాపుకొనఁగలము? వినవయ్యా, యీయరణ్యమున రాక్షసులు కడుంగడుఁ బ్రబలియున్నారు. ఆమాయావులు మా యాగాదికర్మలప్పుడు రక్తమాంసాదులు గురిసి కార్యభంగము గావింతురు. మాతపమును జెఱుతురు. ఆదుర్మార్గులబారినుండి రక్షించుభారము నీయది.

రాముఁడు :—ఇఁక మీరు భయమొందవలదు. ఇందుల రక్కసులఁ జక్కడంచి మీ కందఱకు సుఖము గూర్చెద. [అని యభయ మిచ్చును.]

[ఇది యెఱింగి కొందఱు రాక్షసులు తమ యజమగు ఖరునకుఁ దెలుపఁ బరుగిడుదురు.]

రాక్షసులు :—మహాప్రభూ! మనవనమునకు వింతవారెవ్వరో యిరువురు రాజకుమారు లతిదృఢకాయులాజానుబాహులు జటావల్కలధారు లై ధనుర్బాణపాణు లై వచ్చియున్నవారు. వారివెంట నొక చక్కని యాఁడుదియును వచ్చియున్నది. అవ్విలుకాండ్రు దశరథచక్రవర్తిపుత్త్రులఁట. వారిలోఁ బెద్దవాఁడు రాముఁ డనువాఁడఁట. వానితో వెడఁగు జడదారులు మనవలని బాధలనుగూర్చి మొఱపెట్టుకొనిరి. వాఁ డది విని, "మీ రిఁక భయపడవలదు. ఇందుల రక్కసుల నుక్కడంతు" ననెను. చిత్తగింపవలయును.

[ఖరుఁడు తల యూఁచి, కనుసన్నచే వారికి సెలవొసంగి, సభలో నున్న విరాధునివంకఁ జూచును.]

విరాధుఁడు :—[లేచి] మహాప్రభూ! దేవరయాజ్ఞకు నెదురుచూచువాఁడ.

ఖరుఁడు :—ఈ వనమునకు ముప్వురు మనుష్యులు వచ్చియున్నా రనుమాట నీవును వింటివికదా! మనుష్యులు మన కొకలెక్కయా? వార్లు మన కాహారభూతులు. అది యటుండనిమ్ము. నీ వచ్చోటికిఁ జని యాస్త్రీని శీఘ్రముగఁ గొనిరమ్ము.

విరాధుఁడు—చిత్తము మహాప్రభూ! [అని సెలవు పొంది త్వరితగతిని శ్రీరామాదు లుండు చిత్రకూటపర్వతమునొద్దకుఁ బోవును.]

శ్రీరామచంద్రుఁడు కొండనెత్తముపైని సీతాదేవితో విహరించుచు నంకుల వినోదముల నామెకుఁ జూపుచుండఁగా, విరాధుఁడు వారలఁ గాంచి, యామెసౌందర్యమున కచ్చెరు వంది, యామెను ఖరునకుఁ గొనిపోవు ప్రయత్నము మాని, తానే యామె నెటకేనిఁ గొంపోవ నుద్యుక్తుఁడై, యామెను వంచించి కొనిపోవుకొఱకు రామునివేషము ధరించి, యం దొకచోటఁ దిరుగులాడు చుండెను.

[విరాధుఁడు రాక మసలుటకు ఖరుఁడు కోపము గొని, సీతను దెచ్చుటకు శూర్పణఖను బంపెను.]

శూర్పణఖ—[రామునివేషమున నున్న విరాధునిఁ గాంచి, తా నదివఱకే రాముని జూచి యాన గొని సమయము వేఁచియున్న దగుటచే]

తనలో — "ఏమి నా నోముఫలము! రాముఁ డెన్నఁడు నిజకాంతను విడిచి యేకాంతమున నాకుఁ జిక్కునా యని యెంచియుంటిని. ఆహా! నేఁడు నా మనోరథము ఫలించె! అదె! యా రాముఁ డీవైపునకే వచ్చుచున్నవాఁడు. అతఁ డెప్పుడును సీతయందే ప్రేమ గలవాఁడు. వేఱొకస్త్రీని కన్నెత్తియైనఁ జూడఁడు. కనుక నామె రూపముచే ధరియించి, యాతని నేమఱించి యెందులకేనిఁ గొనిపోయెద."

అంత, మాయారాముఁడును మాయాసీతయును నొక్కచో సంధింతురు. ఈ విచిత్రప్రదర్శనమును లోకాభిరాము లగు సీతారాములు చూచి నవ్వుకొనుచు, ముందు జరుగఁ బోవు నాటకమునం దా పాత్రధారు లేమాత్ర మభినయింతురో కనుఁగొనువారై యచ్చట వేడుక చూచుచుందురు.

ఆ సీతారాముల రక్షణము నిమిత్తము కొండ దిగువ మిగుల మెలఁకువతోఁ గావలి గాచుచున్న లక్ష్మణుఁడు వనప్రదేశమున నడయాడుచున్న యామాయా దంపతులు తనదృష్టిపథమునఁ బడినంతనె, 'కొండపై నున్నవార లచ్చోటి కెప్పుడు పోయి' రని సంశయించి, మీఁదికిఁ దల యెత్తి చూచి, యచ్చట సీతారాము లుండుటను గాంచి, యెదుట గోచరించు దంపతులు కామరూపు లగు రాక్షసులే యని నిశ్చయించి మిన్నకుండెను.

మాయారాముఁడు:—ప్రేయసీ! యింతసే పెక్కడఁ గ్రుమ్మరుచుంటివి?

మాయాసీత:—మోహనాంగా! నే నొక్కచక్కని కురంగమును జూచితిని. దానిఁ బట్టి తెచ్చి యాడుకొందమని యాసించి, దానిని వెంబడించి చాలదూరము పోయితిని. అది నాచేతికిఁ జిక్క దయ్యెను. నేను నిరాశఁ జెంది యిచ్చటికి వచ్చితి.

మాయారాముఁడు:—ప్రియా! నీ వింత ప్రయాసపడ నేల? నాతో నొక్కమాట చెప్పిన, నెన్ని జింకలేని పట్టితెచ్చి నీముందటఁ బెట్టనా? కాని, జింకమీఁద నుండు ప్రేమకూడ నాయందే యుండవలయు నని నాకోరిక. జింకను దెచ్చి యిచ్చిన, నీవు దానితోనే యెప్పుడు నాడుకొనుచుందువేమో యని, తెచ్చుటకు వెనుదీసెదను. నిన్ను విడిచిన యరనిముసము నాకొకయుగముగఁ దోఁచును. నీకు జింకమీఁదిపిచ్చి, నాకు నీమీఁది...

మాయాసీత:—మనోహరా! నీమనస్సును శోధించుట కట్లు చెప్పితిని. కాని, నేనుమాత్రము నిన్నెడఁబాసి యరక్షణ మైన నుండఁగలనా? నన్ను వెదకికొని వచ్చెదవో లేదో చూడఁ గోరి యీపొదరింట డాఁగి యుంటిని. ఇఁక వ్యర్థముగా నిన్నలయింపఁ గూడ దని యెంచి, నీయెదుటఁ గనంబడితి.

మాయారాముఁడు:—నన్ను నీ వింతగాఁ బ్రేమించుటకు సంతసించితిని. సుందరీ! యింతనుక నిన్నెడఁబాసిన తాపము దీఱ నా కొకతియ్యనిముద్దు ననుగ్రహింపుమా! [అని ముద్దిడుకొనును.]

మాయారాముఁడు—(స్వగతము) ఇఁకను మసలరాదు. రాముఁడు సీతను గానక వెదకికొని యిచ్చటి

వచ్చినఁ గార్యము చెడును. కనుక దీని నుపాయమున దూరమునకుఁ దోడ్కొనిపోవలయును.

(బహిరంగముగా) — పూఁబోఁడీ! అల్లదిగో చూడుము. తనకు మాతా కై వెలయుచున్న యాపోఁక మ్రాఁకునకు సొంపు సంపాదించుచు నొకసంపెంగ దీఁగ యల్లిబిల్లిగ నల్లుకొనియున్నది. చెంతకుఁ బోయి దాని సోయగమును గనుల పండువుగఁ గనుఁగొందము రమ్ము.

మాయాసీత — [స్వగతము]— ఈతఁడు చూపుచున్న ప్రదేశ మీతని నెత్తికొనిపోవుట కెంతయు ననుకూలించున ట్లున్నది.]

(బహిరంగముగా) — మోహనాంగా! యట్లే కానిమ్ము. రమ్ము పోదము. [ఇరువురు నచ్చోటు చేరుదురు.

మాయారాముఁడు — ఆహా! చూచితే? లతాతన్వీ! యీలతిక యొంతయల్లిబిల్లిగ నల్లుకొని పూగుత్తులతోఁ గూడి చల్లనిపిల్లతెమ్మెరలకు నల్ల లాడుచున్నది!

మాయాసీత — [తల యెత్తి చూచి] ఔనౌను. కడు వేడుక య్యెడిని. వేడుకకాఁడా! నాకు సంపెంగ గుత్తు కోసియిచ్చెదవా? నీచేతి కది యందదు. కావున నేను వంగికొనియెద నీవు నావీఁపుపై నెక్కి కోసియిమ్ము.

మాయారాముఁడు — రమణీమణీ! నీ కోమలశరీరమునకుఁ గష్ట మిచ్చుటకు నామనం బొప్పునా? నీ మేని తీవ కందిపోవును. నేను వంగియుండెదను. నాపైని నీ వెక్కి నీకు వలసినన్ని పూవుగుత్తులఁ గోసికొనుము.

మాయాసీత —[స్వగతము] - ఇతఁడు న న్నాపరమ సుకుమారిణి యగు సీతనుగా భావించి యి ట్లనుచున్నాఁడు. నేను రక్కసి నని యెఱుంగఁడు. సంశయము కలిగించినఁ గార్యము చక్కఁబడదు. కనుక నేనే యీతనిపై నెక్కన ట్లనుకరించి నాకాళ్లతో మెలఁకువగా నిఱికించి యొందులకేని యెగిరిపోయెదఁ గాక.

(బహిరంగముగా)—మహావీరపురుషా! నీ యిష్టము చొప్పుననే చేయుము.

విరాధుఁడు వంగికొనును. శూర్పణఖ ఊపిరి బిగఁబట్టి తేలికగా నెక్కును. అంతట వాఁడు త్వరలో నెత్తుకొనిపోవఁ బ్రయత్నించును. విగ్రహము భారముగా నుండుటను గ్రహించును. ఇ దేమియో చోద్యముగా నున్న దని వాఁడు కలవరపడును. శూర్పణఖ తన కాళ్లతో నతని నిఱికించి పై కెగిరిపోవ గమకించును. అతనిమేను చిట్టెపురాయివలెనే గదలుటలేదు. శూర్పణఖ తనబలముకొలఁదిని పైకి లేవఁ బ్రయత్నించును. సాధ్యము కాదయ్యెను. 'ఈతఁడు రాముఁడు కాఁడు. ఖరునిచే మొదటఁ బంపఁబడిన విరాధుఁడే యీరూపమున నున్నవాఁ' డని నిశ్చయించి, వెంటనే క్రిందికి దుమికెను. వాఁడును దోడుతనె లేచి నిలువఁబడి 'మనుజకాంత కింతబలమెక్కడిది? ఎవ్వతియో రక్కసి రాము నాసించి, కల్లసీత యై మెల్లమెల్లఁగ నాయొద్దకు వచ్చి యిన్ని విద్దెలు చూపె' నని నిశ్చయించెను.

[అంతట నిరువురు నొకరి నొకరు దెలిసికొనుత్వరగలవా రై యిట్లు ప్రశ్నించుకొందురు.]

విరాధుఁడు — ఓసీ! నీ వెవ్వతివి? సీతవేసమున నిట్లు పలుపోకలఁ బోయితివి.

శూర్పణఖ — ఓరీ! నీ వెవ్వఁడవు? కుహనారాముఁడ వై బహుభంగుల భాషించి శృంగారవిలాసములఁ జూపితివి.

ఇంతలోన వారల కిరువురకును ఖరునిజ్ఞాపకము కలిగెను. ఖరుఁడు ఖరశాసనుఁడు; ఇంత యాలస్యమునకు మనల దండింపక విడుచునే యను దిగు లొండొరుల మనంబులందు బుగులుకొనెను.

తోడుతనె యిరువురును దమతొంటిరూపములతో నిలువంబడిరి.


విరాధుఁడు — ఓసి! టక్కులాఁడి! నీ విక్కడి కేల వచ్చితివే? సీతవేసము గయికొని యెన్నెన్నివగలఁ గులికితివే! చుప్పనాతి యనుపేరు నీకే యొప్పునే!


శూర్పణఖ — ఔరా! విరాధా! మహాశూరుఁడవు పోలె బిరాన నిందులకు వచ్చి, ఖరాజ్ఞ సేయుట మాని, రామునిరూపమున నీ వేల యిటు తామసించితివి? నీ వింకను రాకుండుటకు ఖరుఁడు కినిసి సీతను దేర నన్నుఁ బంపె. అయిన దయ్యెఁ గాని, మన మురువులు, ముచ్చట లారులుచూచి నవ్వకమునుపే, సత్వరముగ ఖరునొద్దకుఁ బోయి యేదేని బొంకి తప్పించుకొనెదము. రమ్ము, పోదము. [అని నిష్క్రమింతురు.]

పర్వతసానువుపై నున్న రామచంద్రుఁడు సీతాదేవిని జూచి "ఈబూటకపు నాటక మెటు లున్నది?" అని మందహాసముచేసి యడిగెను. సీతాదేవి నిజవల్లభునిఁజూచి "కడుఁ జోద్యముగ నున్న"దని పలికి, కడు పుబ్బ నవ్వసాగెను. అంతట రామచంద్రుఁ డాహ్నికము నెఱవేర్పఁ జనును. సీతాదేవి పెంపుడుజింకతో నాడుకొనఁ బోవును.

మంగళం భవతు.

మన దినచర్య





విద్వాన్, గరిమెళ్ల సోమన్నగారు, యం. ఏ., యల్. టి.

అక్షయదీప్తుల ననిశము వ్రేలెడి
లక్షలు కోటులు నక్షత్రంబులు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా!
భావము నవ్విభుపయి నిడి చనుమా.

నేలయు నీరును నిప్పనిలంబును
నింగియు లోనగు నిఖిలజగంబును
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

సర్వప్రాణుల చైతన్యదుఁ డయి
ఉర్విని దనుపుచు నోపెడి సూర్యుఁడు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

చంద్రునితోడను సరిగా నెగయుచు
సంద్ర మపారము సతతతరంగము
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

చుక్కలఁ జరుగుచుఁ జుట్టుచు భూమిని
చక్కని చంద్రుఁడు చల్లఁగ వెలుఁగుచు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

పర్వతపంక్తుల వనముల నదులం
బర్వి చరాచరవాసం బగుధర
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

నవరత్నంబులు నానాశిలలును
వివిధస్థలజలవిభవాస్పదములు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

వేలక్షల తృణవృక్షలతాదులు
కాలక్రమమునఁ గాయుచుఁ దనుపుచు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

కీటమృగాదులు క్రిములుం బక్షులు
కోటిశతంబులు కూటికిఁ దిరుగుచు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

రేయుంబవళులు ఋతువులు నేండ్లును
సాయంప్రాతస్సంధ్యలు మాఱుచు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

వృక్షాగ్రంబుల విహరించుచుఁ దమి
పక్షుల కులములు పాడుచు నాడుచు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.


పూవిడ తేనెను పుప్పొడి పుర్విడ
స్థావరజంగమసహవాసంబులు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

చెట్టున గూఁటిని చెన్నుగఁ దీర్చుచు
పిట్టలు గ్రుడ్డులు పెట్టి పొదుగుచును
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

పక్షులు మింటను పంక్తులు దీర్చుచు
శిక్షగఁ బాఱుచుఁ జెలిమినిఁ జూపుచు
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

నీ రాకసమున నిల్చుచు వానగ
ధారుణిఁ గురియుచుఁ దనుపుచు జీవుల
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.

అనుదిన మెల్లెడ ప్రాణులు చచ్చుట
గనుచుం స్థిరసంకల్పముఁ గొనుప్రజ
దేవుని మహిమను దెలిపెడిఁ గనుమా! భా.



మల్లాది సూర్యనారాయణ శాస్త్రిగారు

వ. తొల్లి కృతయుగాది నాదిపురుషుండు దైత్యరాజ్యంబునకు యువరాజుగా నియమించిన హిరణ్యకశిపుఁడు తన యన్నయగు హిరణ్యాక్షుని యనంతరము సకలదైత్యసార్వభౌముఁడై యేలుచుఁ దనరాజ్యం బప్రతిహతంబు గావింపఁ దలపోసి యాధిపత్యం బమాత్యుల యందుంచి తపం బాచరింప నుత్సాహంబున బురంబు వెలువడి యొకపుణ్యనదిం జేరి—

పదియు నొకండువే లయిదువందలు నేండ్లు నదీజలంబునం
గదలక యుండి యాకమలగర్భునిగూరిచి లోక మెల్లఁ బె
ల్లదరఁ దపంబు చేయఁగ మహావ్రతనిష్ఠఁ బితామహుండు స
మ్మద మొదవంగ సర్వసురమండలి పేరిమి వెంబడింపఁగన్.

మదకలహంసఁ బూన్చిన విమానము నెక్కి బిత్తాన వచ్చి యా
నదికడ డిగ్గి యోదనుజనాయక! నీదు తపంబు నాకు స
మ్మద మొనరించెఁ జాలు నిఁక మాను తపోవ్రతనిష్ఠ, దెల్పు నీ
యెదఁగలకోర్కి యాక్షణమ యిచ్చెద నన్న నిశాచరేంద్రుఁడున్.

పరమానందముతో నది-దరికిం జనుదెంచి భక్తితాత్పర్యములం
గరములు శిరమున మోడిచి-పరమేష్ఠికి మ్రొక్కి యిట్లు పల్కె నణఁకువన్.

సురసిద్ధసాధ్యరక్షోనాగగంధర్వమానవాదులచేత మడియకుండ
బహువిధశస్త్రాస్త్రబాణకృపాణాదిపాదపాదుల మృతిఁ బడయకుండ
నార్షశాపంబుల నార్ద్రశుష్కపదార్థజాతఘాతంబులఁ జావకుండ
స్వర్గాంతరిక్షభూపాతాళముల దినరాత్రిసంధ్యలఁ జావు రాకయుండ
వర మొసంగుము మఱియును బంచభూత-లోకపాలరవీందుసుశ్లోకశక్తి
నాకుఁ గలుగంగ,రణభూమి నన్నుఁ జేరఁ-బరమదివ్యాస్త్రములు కూర్మివరములిమ్ము.


అని యర్థించిన నిచ్చితి-నని పల్కి విరించి యరిగె హంసవిమానం
బున నిజలోకంబున కా-య్యెన, దేవత లంత నజుని కని రిబ్భంగిన్.

అంబుజగర్భ! నీ విడివయట్టి వరంబుల వాఁడు ముమ్మలో
కంబుల నెల్ల నుక్కణఁచుఁ గావున వానిని జంపఁగా నుపా
యంబు తలంపు మన్న, నతఁ డా నిది నిక్కము కాని వాఁ డవ
శంబును బొందు నీఫలము సల్పినయట్టితపంబు పేరిమిన్.

(1) ౧. శ్రీ కో[illegible]లక్ష్మయ్యనాయుడుగారు. ౨. శ్రీ వల్లభినేని రామబ్రహ్మం చౌదరిగారు. ౩. శ్రీ జే. వి. సుబ్బరావుగారు. [illegible] శ్రీ కోక నాగేంద్రరావుగారు. [illegible] శ్రీ అన్నవరపు సుబ్బరావుగారు. ౬. శ్రీ డాక్టరు జి. యస్. శర్మగారు. ౭. శ్రీ మల్లెల శ్రీరామమూర్తిగారు.








(౯) ౧. శ్రీ పొణకపాటి వెంకటనాగభూషణంగారు. ౨. శ్రీ కానూరి రామానందచౌదరిగారు. ౩. శ్రీ అన్నె అంజయ్యచౌదరిగారు.

శా. ఫలం-బవసానము నొందుపిదప నాతని వెన్నుం
నొందింపఁగ-నవతారం బెత్తు నఁగ నమరులు వేడ్కన్.

ధ్వని /గాఁగడుచుఁ జనిరి యింక్ల-కంత నక్కడ వరలబ్ధి కాత్మ నలరి
కఠినమానసుఁడు హిరణ్యకశిపుఁ డుగ్ర-బాహుదర్పంబు మెఱయంగ బయలుదేఱి.
పుడమిఁ గల్గిన పురంబులఁ గొల్లగొట్టించి నల్లిండ్లుఁ జీకించి పల్లియలను
గాల్పించి యాశ్రమగతులైన విప్రులు పచరించుకర్మముల్ పాడుచేసి
పాతాళమున కేగి పాపఱేని జయించి యంత నాకపురంబు నాక్రమించి
యమరుల యజ్ఞభాగములను దప్పించి యిప్పించి దనుజుల కింద్రపదవి
నాఁచికొని దైత్యవీరుల నందు నిలిపి-విబుధులను గొట్టి గృహములు వెడలఁగొట్టి
నిజపురంబున కరుదెంచె నిఖిలలోక-విజయభేరీనినాదముల్ మిన్ను ముట్ట.
అప్పు డాదైత్యనాయకుఁ డమరులందు-బందెగొనిపోఁగ మిగిలినవారు దేవ
గురుఁడు ముందఱ నడవ వైకుంఠమునకుఁ-బోయి వైకుంఠు దర్శించి మొఱ్ఱలిడుచు.

దేవర! నీదుపాదములె దిక్కుగ నమ్మినమాకు నాకమం
దేవిత కల్గఁబో దనుచు నెన్నితి మింతకుఁ గాని సర్వ సౌ
ఖ్యావహమైన యాపురమునందు వసించెసి భాగ్యరేఖలన్
మావదనంబులం దుడిచె మత్తుఁడు దైత్యవిభుండు నేఁటితో.

బోరన నాహిరణ్యకశిపుం డరుదెంచిన దాడివేఁడి యే
తీరున నోర్చి యెట్లు కడతేఱకయుంటిమొ చెప్పఁజాల మ
మ్మారి మనంగిన ట్లతఁడు మాపయి వచ్చుటలోఁ దలంచినన్
గారుణికోత్తమా! యిపుడు కంపము పుట్టెడు మామనంబులన్.

సురభటు లాయుధాళిఁ గొని చుట్టును గావలియుండ దిక్పతుల్
గురుఁడును నీశచీపతియుఁ గొల్వున మంతన మున్నయంత వే
పరుగున వచ్చి యొక్కొకనిఁ బాదతలంబునఁ దన్ని యాసురే
శ్వరుమెడపట్టి యీడ్చె దనుజప్రభుఁ డయ్యది యాదిగా నటన్.

పాలనలేని దీనులకుఁ బట్టినదుర్గతి పట్టి యష్టది
క్పాలకు లష్టకష్టములపాల్పడి రన్యుల కష్టపాటు లిం
కేల వచింప? దేవతల కెల్ల శిరోమణి యాసురేంద్రుఁ డా
పాలసుబారికిం బడినపాటులు నోట వచింపనట్టివే?

సురపురి కిట్టిచేటు మును చూడఁగ లే దిఁకఁ జూడఁబోము మ
త్సరమున వచ్చు నయ్యసురదాడికిఁ దాళఁగలేక వేల్పులె
వ్వరికిని వారె యై యమరభావము నెంచక జీవితాశఁ గా
తరు లయి పాఱిపోయిరి యథాయథలై సుతదారదూరులై.

సురతాంగనస్నానశుచులైన మిన్నేటి రేవు లన్నియుఁ జాకిరేవులయ్యె
స్నాతానులిప్త నిష్ఠాగరిష్ఠార్థసోపానముల్ చేఁపలబండలయ్యె
బ్రహ్మవేత్తలకు నావాసంబులగు తీర్థశాలలు గుఱ్ఱాలసాలలయ్యె
నగ్నికుండంబు లాయాశ్వంబులకుఁ బెట్టు గుగ్గిళ్ల నుడికించు గుంటలయ్యె
కల్పతరుసుందరానందకందనందనంబు దైత్యులచేతుల నల్లియయ్యెఁ
జెప్పెడి దిఁకేమి ? సురపురి చెన్ను దొఱఁగి-పాడుపడిపోయినట్లుండెఁ బరమపురుష!

సురవారాంగన లాతని-వరవుడు లై రమరభటులు బానిసలై రీ
శ్వర ! యొక్క నమస్కారము-సురపురి కిందుంచి మమ్ముఁ జూడుము కరుణన్.

వ. అని పలుతెఱంగులఁ గుయ్యిడుచుఁ దమపడినపాట్లెల్ల విన్నవింప నప్పరమాత్ముఁడు నిజకృపాపాంగవీక్షాసుధారసధారల వారి హృదయాగ్నిఁ జల్లార్చి మీ కభయం బొసంగితి నే నిటె బయలువెడలి యామదోన్మత్తుని సకలబలంబులతోఁ బరిమార్చి మీ యభిమతంబు సమకూర్చెద మీరు నాకంబున కరిగి సుఖం బుండుఁ డని వారిం బనిచి—

అరిగి హిమాలయంబునకు నప్పుడ తాను సురారిపొందున
వ్వరములు వేఱు చేయు నదుపాయము నాత్మఁ దలంచి కోటిభా
స్కరశతకోటిపావకులకన్నను మిన్నయి తేజరిల్లు సుం
దరనరసింహరూపమును దాలిచి యాఖలుప్రోలితెన్నునన్.

పరమోంకారసహాయుఁడై చని పురోభాగంబునం గాంచె నం
బరవీథీవలమానకేతుశిఖరప్రాసాదమేరుక్ష్మా
ధరపాదాయితదుర్గమావరణమధ్యప్రోన్నతాట్టాలకో
పరిసంచారిభటాళిరక్షితము దేవద్వేషిదుర్గం బటన్.

ఆకోటలోపల నర్కచంద్రోపలధర్మసంఘటితంబు పంచయోజ
నోన్నతంబును శతయోజనవిస్తీర్ణ మధ్యర్ధశతయోజనాయతంబు
కామచారము విశ్వకర్మనిర్మితమును గాంచనద్వారకుడ్యాంచితంబు
కనకరత్నాసందికాస్థిత దేవగంధర్వదానవదైత్యనరగణంబు.

రత్నమయసాలభంజికారంజితంబు-వివిధపుష్పలతాతరువేష్టితంబు
సకలలోకైకరామణీయకపదంబు-నైన యాస్థానమండపం బరసి యందు.

గంధర్వులు విపంచికాశ్రుతి మేళగించినపాట వీనులఁ దనుపుచుండ
నూర్వశీరంభాతిలోత్తమాదులు నృత్యకళలఁ గన్నులకు హాయి గొలుపుచుండ
బందీకృతామరపంకజనేత్రలు వింజామరంబులు వీచుచుండ
సురయక్షకిన్నరాసురవందిమాగధుల్ సంస్తుతిపాఠముల్ చదువుచుండ
హైమసింహాసనాసీనుఁ డైనయట్టి-కవచకుండలరమణీయగాత్రు దివ్య
రత్నమకుటాభిరాము హిరణ్యకశిపుఁ-గాంచి యాతనిమ్రోల సాక్షాత్కరించె.

ముందఱవచ్చి నిల్చిన సమున్నతవక్షము శంఖచంద్రికా
కుందనిభాంగముం జలితకుంచితకేసరసటంబు నైన యా
సుందరనారసింహమును జూచి నిశాచరరాజు నిక్క మే
నెందును జూడలేదు మును పట్టిమృగం బని విస్మయంపడెన్.

కనుఁగొన శాంతమై నివుఱుగప్పిన నిప్పయి, లోఁ దలంపఁగా
ననితరవార్యమైన విలయాంతకతేజమునై చెలంగు నా
ఘననరసింహరూపమును గాంచి సభాసదులైన దైత్యులున్
మనము గలంగ దీనవదనంబునఁ జూడ్కి నిగిడ్చి రత్తఱిన్.

నరసింహాకృతి వచ్చిన-పరమేశ్వరుతత్త్వ మరసి భయసంభ్రమసం
భరితుం డై ప్రహ్లాదుఁడు-హిరణ్యకశిపుఁ దండ్రిఁ జూచి యిట్లని పలికెన్.

దనుజవరేణ్యా! నీవు పెడదారిని బోయి విచిత్రజంతుభా
వనఁ గనుచున్న యీ పరమపావనమూర్తి సమస్తదైత్యమ
ర్దనము తలంచి యిట్టి యవతారము నెత్తిన విష్ణుమూర్తి నా
మనమునఁ దట్టుచున్న దనుమానము మానుము నీకుఁ జూపెదన్.

ఈమహనీయరూపమున నెల్ల నదీనదసింధుశైలభూ
వ్యోమరసాతలంబులు తపోధనమానవదానవామర
స్తోమము తారకాగ్నిశశిసూర్యసమీరదిశావితాననా
నామృగపక్షికీటకగణంబులు గానఁగవచ్చుఁ జూడుమీ!

ఎల్లదైత్యులతోఁ గూడి యీవు నితని-నోటఁ గన్పట్టుచున్నావు, నొసటిమీఁద
వెలయుచున్నారు శూలియు నలువ యింక-సందియం బేల? సచ్చిదానందుఁ డితఁడు.

[ఆంధ్రభవిష్యపర్వములోనిది.]

సాటిలేని ముద్దు

వెదురుమూడి వెంకటకృష్ణారావు గారు

జాతిముత్యము ముద్దు, వజ్రమణి ముద్దు
మల్లెలవి ముద్దు మఱి చందమామ ముద్దు
వసుధ నిక సాటిలేని మువ్వంపుముద్దు
ప్రేయసీప్రియుల్ రచియించు తీయముద్దు.

౧

ఏది ప్రేమ?

ఊటుకూరు సత్యనారాయణరావు బహద్దరుగారు, జమీందారు

౧

“మీకేం తెలుసే? పనికట్టాల్లు. మీకు ప్రేమంటే ఏకటి తెలుసా?”

ముసలమ్మ సణుక్కుంది.

“ఏందెలియందే యింతకాలము గడిచిందా? ఈనాటికి మీరు కలిగి సంఘము, ఆచారాలు మంట్లో గలుపుతున్నారు.”

“కాలం గడవటానికేంలే? అది అనంతమైంది. అది మీకోసం గడవలేదు. దాని స్వభావమది. అంతమాత్రం చేత—అయితే మీకాలేజీల్లో చదువు......”అని చిరునవ్వుతో యేమో చెప్ప బోతుంది మాధురి.

“ఆ! ఈచదువు లొచ్చే ముఖ్యంగా యింతచేసినై. ఇరక వుండి యేమిచేస్తావని మీ నాన్న స్కూలులో వేశాడు. అంతకుముందే వితండవాదా లెక్కడివి? చదువేమోకాని నీయీడుకు నీవు ప్రేమ, గీమ అంటూ అప్పుడే మొదలెట్టావు. నామటుకు నేను మీ నాన్న పుట్టేవరకు మీ తాతయ్యను కన్నెత్తిచూడలేదు. పలకరించలేదు.

“తాతయ్యా? ఆయన....చేలు...ఎద్లు..............”

మాధురి కూలికూలి నవ్వటం మొదలెట్టింది. గొంతు సవరించుకొని ఏమో చెప్పబోయి మళ్లీ నవ్వింది.

ముసలమ్మకు కోపం పైబడివచ్చింది అయితే చిన్నతనంనుంచి పెంచిన ప్రేమవల్ల అప్రసంగా నేమీ లెక్కచేయలేదు. మాధురికి పదిహేనేండ్లు దాటినై. తెనుగులో చాలాపరిచయం సంపాదించింది. ఇంగ్లీషుకూడ తెలుసు. ఆమె మాట్లాడుతూంటే యెంతో విమర్శనాదృష్టి కనుబడుతుంది. న్యాయంముందు సంఘాన్ని, ఆచారాల్ని గమనించదు. ఎప్పుడూ నూతనాభిప్రాయాలు, నూతనమైన మార్గాలు, సత్యాన్వేషపిపాస ఆమెను ఆవరించివుంటయి. ఉదయం యేడుగంటలు కొట్టారు. కాఫీ తీసుకుంటేనేకాని సుదర్శనంస్కూలుకు పోడు. అతనిప్పుడు ఇంటర్మీడియేట్ చదువుతున్నాడు. ప్రపంచవ్యవహారాల గొడవ వచ్చిందంటే అవ్వాళ స్కూలుకు శెలవే. ఎదుటివాడు వోపికష్టుడైతే యెంతకాలపు శెలవులుకూడ అప్పుడే వస్తయి. శ్యామల్‌ను కమ్మని ఉపయాసనే కబురంపాడు. అతడు వస్తాడనే నిరీక్షణలో ఈరోజు కాఫీకి పొద్దెక్కింది.

“అన్నాయి! కాఫీ నేనా?”

మధురంగా లోపల్నించి వినపడ్డది. ఆమె మాధురి.

“కొంచెముండు; శ్యామల్ వస్తాడు. అంతా వక్కసారే” అన్నాడు సుదర్శనం.

శ్యామల్ క్రొత్తగా డాక్టరీప్రాక్టీసు ప్రారంభించాడు. కొంచెం కలిగినవాడు. వివేకంగూడా వుంది. కేవలం ప్రజోపయోగవేఉద్దేశించి ఈపని జేస్తున్నాడు. ఇచ్చినా, యివ్వకపోయినా బాధలేదు. వీళ్లందరిది ఒకటేవూరు. సుదర్శనమంటే శ్యామల్‌కు చాలా అభిమానం. ఐతే సుదర్శనం సంస్కర్త. అప్పుడప్పుడు వివాదపు అభ్యాసం వారికుంది. దాని పర్యవసానమెట్లా మారినా వారి మిత్రత్వానికిమాత్రమేంబాధ లేదు.

“డియర్ సుదర్శనం!”

“అరుగో వచ్చాడు. నీకేం అభ్యంతరం? రావచ్చు” అన్నాడు ఆతురతతో సుదర్శనం.

ఒకగదిలో గుండ్రటిబల్ల ఒకటి వేసుంది. దానిచుట్టూ దంతపనిచేసిన కుర్చీలు. సిల్కుకర్టెన్ ఒకటి ద్వారమునకు పక్కగా త్రోయబడి వుంది. శ్యామల్ వచ్చాడు లోపలికి.

శ్యా—ఇవ్వాళ శెలవే ననుకుంటా

సు—చదువుల్లోకన్నా మిత్రుల్ను కలుసుకోటంలో చాలా వుపయోగం కనపడేనాకు శెలవలె అమూల్యంగా ఉన్నయి.

శ్యా—ఏం కబుర్లు?

‘మాట్లాడుదాం’ అన్నాడు సుదర్శనం.

మాధురి ఫలహారాలుతెచ్చి బల్లమీద పెట్టింది. కప్పుల్లో కాఫీ ఆరుతోంది.

“మధూ! నువుకూడా కూచో” సుదర్శనం అనగా కలిసి ఫలహారాలుచేసి కాఫీ తీసుకుంటున్నారు.

నంలో కలిసిన యీమార్పు, సంస్కరణాభిలాష చాలా ఆనందం గొలిపినై. సుదర్శనంకోసం వచ్చినప్పుడొకసారి శ్యామల్ మాధురిని చూశాడు. కాని మాట్లాడలేదు. ఆమె చాలా చదువుకుందని, ముద్దుగా గీతాలల్లుతుందని విన్నాడు. కాని అవకాశమే చిక్కలేదు ప్రసంగానికి. లక్ష్మీవిలాసములైన ఆకండ్లు ఏ అవ్యక్తప్రపంచయాత్రో చేస్తున్నట్లు కనబడుతై. ఆముంగురులకు మొహంమీద వ్రాలుతూవుండటమే ఒకఅందం. కాఫీ రుచ్యంగానే వుంది. కాని ఎఱ్ఱగా పలుచగా వున్న ఆమె పెదవులకు వేడిగా తగుల్తూవుంటె శ్యామల్ హృదయం కొట్టుకుంది. చైనాసిల్కు రవికలోనుండి దీర్ఘములైన ఆమె బాహువుల సౌష్ఠవం, మెరుపు, ఒక్కటూ, ఆమెశరీరమంతా గులాబితోటల్లే వుంది. కప్పు క్రిందపెట్టింది. గాజులు చేతుల్లో పడ్డై. ఇదేమాస్తూవుంటె సుదర్శన మేమన్నా అనుకొంటాడేమోనని బలంగా దృష్టి సుదర్శనంవైపు తిప్పాడు.

సు—శ్యామల్! ఏమని నిన్న సనాతనధర్మసభవారు తీర్మానించారు?

"విధవావివాహాలు నిషేధాలు. అట్లా చేసుకున్నవాళ్ళెల్లా సంఘంనించి బహిష్కరించా"లని.

"ఇంతేనా?"

"ఇంకా చాలా వున్నై. ముఖ్యవిషయంమాత్ర మిదే."

మాధురి పెదవులపై మందహాసం తొలుకాడింది. కాని కళ్లల్లో జీరలు తేలినై.

"మేంగూడా వినొచ్చా!" అన్నది మాధురి.

శ్యామల్ నవ్వుకండ్లతో "తప్పకుండా" అన్నాడు.

"నీ అభిప్రాయమేమిటి శ్యామల్?"

నాఅభిప్రాయమే అడుగుతే వాండ్లంతా మనుష్యులు కారంటా. నీకభ్యంతరముంటే చెప్పు. బాగుంటుంది."

"తొందరపడకు. వాండ్ల తీర్మానానికి గూడా అర్థం వుంటుంది. లోకాన్ని పవిత్రవంతం చేయాలని ఈవిధంగా చేసియుంటారు."

"బలవంతంగానా?" అన్నది మాధురి ఈర్ష్యతో. శ్యామల్ రివేపు తిరిగి "లేదు, వారిస్వాతంత్ర్యం అట్లా వుపయోగించున్నారు." అన్నాడు.

సు—భర్త గతింపగా నిరాలంబమైన జీవనం, తమ యోగ్యత, ల్లనే గడుపుకొనుట వారిజాతి గర్వింపవలసిన విషయం కాదా?

మాధు—అట్లా అనటానికన్నా పురుషులు తమ వుపయోగం ఇంత మహాకార్యం జేస్తున్నారంటే వివాదపోతుందేం?

"అది మాకవమానం కాదుకీ" శ్యామల్ మెల్లగా అన్నాడు.

మాధు—అవమానంరాకుండా అపకారం చేతామనా? అది చాలా గుస్సాగ్యమైన పని.

శ్యామల్—ఈ ఆగారం ఎప్పుడో భీష్మశ్రీ అంబ వేధంమకు తిన్నరోజుల్లో బహుశా పుట్టివుంటుంది. సంఘంలోనుంచి బహిష్కారం కూడానా? దేశకాలముల ననుసరించి నీతిస్వాతంత్ర్యాలు నశించకుండేకొరకు ఒకసంఘమని, నియమమని పెట్టారు. కాని జాతిపురోవృద్ధి, స్వేచ్ఛ, ఆనందాలు వేరుతో పెకల్చి శాశ్వతఘోరదుఃఖాగ్నిలో త్రేల్చటానికి గాదు. ఇట్లాచేయటాని కేప్రత్యేకవ్యక్తులకును రాగి రేకులమీద ఎవ్వరు చెక్కించి యివ్వలేదు.

మాధురి ప్రతిక్తవాళంలోనుంచి స్వేచ్ఛానందాలు పొంగులెత్తినై. "సనాతనధర్మప్రచారం చాలా తగ్గింది మనదేశంలో. కాని వాండ్లల్లో పట్టుదలమాత్రం తగ్గలేదు. వయస్సుతోగూడా పెరుగుతూంది వాండ్లకు. మధూ! మీ అభిప్రాయాల్లో మీకు విశ్వాస ముండవచ్చు. కానివారినెట్లు తిప్పంటావు?" అన్నాడుత్సాహంతో సుదర్శనం.

శ్యామల్—ఎందుకనగూడదు? వారికి విశ్వాస ముండవచ్చు. ఒకవిషయాన్ని న్యాయానికి వదుల్తే సాధారణంగా అందరికీ ఒకేరీతి తోస్తుంది.

సు—స్త్రీల వ్యక్తిస్వాతంత్ర్యం అరికట్టడం పాపమనే తోస్తుంది నాకూను. ఆబాధ్యత వారికే వదుల్తే బాగుండేది. ఇట్లా బహిష్కారరూపమైన శాసనంచేయడంమాత్రం వారి నిరంకుశత్వం, అనాగరికత వెల్లడిస్తుంది.

'మధూ!' అని ముసలమ్మ పిలిచింది.

మాధు—చదువుకోటానికైనా ఒకనిషేధం వుండేది వెనక. ఇప్పటికి చాలామంది అమలులో పెట్టుతూనే వున్నారు కొంత మంది పెద్దకుటుంబాలవారు.

సుదర్శనం ఆమాటకు సమ్మతించలేదు. "అగ నే నెప్పుడు ఒప్పుకోను" అన్నాడు.

"చదువుకున్న భార్యరావాల్నని నీకోరిక లే! అందుకోసం ను వొప్పుకోవు" అన్నాడు శ్యామల్.

'మధూ!' మళ్లీ పిలుపు.

'ఇదేం గొడవ'అంటూ లేచిపోయింది. పచ్చీర్లు కాళ్లలో తొక్కింది. శ్యామల్, సుదర్శనం ఏదో మాట్లాడుకున్నారు. 'ఆఫీసుకు వేళైంది. మళ్లీ సావకాశంగా మాట్లాడుకుందాం. సాయంత్రము పార్కుదగ్గర కలు'అనిచెప్పి శ్యామల్ వెళ్లాడు ఆలోచనతో.

౨

శ్యామల్ వక్తృత్వం, రూపం చూచినదగ్గరనుంచి మాధురికి అతనిపై ఒకవిధమైన ప్రేమ, అభిమానం మొలకెత్తి పెరుగుతున్నాయి.

వివాహంయొక్క అర్థం తెలియంది మాధురి పెండ్లి చేసుకోటం పాపమనుకుంది. పెండ్లిఅనే పేరుతో లోకంలో చాలా హత్యలు జరుగుతున్నై. వివేకంలేకుండా పెరిగిన పెద్దవాండ్ల చేతుల్లో తరతరాల్నుంచి ఈ మహాయుద్ధమే వివాహవిధిని శాసిస్తోంది. అభిప్రాయం మంచిదైనా ఆచరణలోని కొచ్చేసరకు చాలా విషమరూపం దాలుస్తోంది. దైన్యమైపోయిన మనజాతిని చూచి ఒక్క అశ్రువైనా విడిచే సంస్కర్త లేడు. పిపీలికాదిబ్రహ్మపర్యంతంగల సర్వభూతాల్లో మహావిద్యుత్ప్రవాహంలాగు అనుక్షణం కదుల్తూన్న ప్రేమయొక్క సూత్రంగా వివాహం నిశ్చయింపబడ్డది. అది రానురాను సంకుచితమై అవసరంకొరకు స్వార్థపరంగా ఉపయోగించుకునేరీతిగా దిగింది. ఈ అభిప్రాయం మాధురిమస్తిష్కంలో కదలేవరకు 'మానవప్రపంచమెంత కృత్రిమమైపోయింది. ప్రేమలేని యీలోకం పాడుపడ్డది' అని ఒక్క నిశ్వాసం విడిచింది. ఇంతలో ఏదోచప్పుడైంది. క్రింద ఏవో ఏరి తింటూన్న చిన్నపక్షి ఒకటి చెట్టుమీద కెగిరింది. వరుసగా ముడివేసుకున్నట్టు పక్షికాలుతెగిలి చంపమీద పడ్డది.

'మీ జీవితమే ధన్యమైంది' దాన్ని చూస్తూ అన్నది. విశ్వవ్యాపకమైన ప్రేమ అప్పుడామె కళ్లల్లో నిండివుంది. శ్యామల్‌కు మాధురితో పరిచయం, ఏనాడు ఎక్కువైంది. ఇంచుమించుగా యిరువురి అభిప్రాయాలు ఒక్కటేనని చెప్పాలి. అవకాశం కలిగినప్పుడెల్లా ఒకరినొకరు కలవటం, ఏదోగోష్టితో ప్రొద్దులు పుచ్చటం మామూలయింది. ఆవూళ్లో వున్న మిత్రులందరిలో శ్యామలే చాలావివేకం, ఉత్సాహం గలవాడని మాధురినమ్మకం. తరుచు శ్యామల్‌ను సంపర్శించటం మాధురికి చాలాయిష్టం. ఇలా వివాహంలేకండా చదువుల్లో తేల్తూవుంటె ఆవూళ్లో అందరికి బాధగానేవుంది. లోకం వెర్రిది. పాపం! వాండ్ల క్రూరమైన విమర్శనలకు గురికాకుండా తప్పలేదు. మేరువుకంటె ధైర్యంతో తన్ను ద్వేషించేవాళ్ళనికూడా ప్రేమిస్తూ, జీవితమంతా సౌందర్యానందాల నిలయంగా జేసుకుంటూన్నది మాధురి. స్వార్థపరమై, కామోన్మత్తమై, దురాశాద్వేషయుతమైయున్న లోకదృష్టి ప్రేమస్వరూపాన్ని ఎట్లా చూస్తుంది? నిరాడంబరమును, ప్రేమపూరితమును నైన హృదయాన్ని చూడాలంటె ఈదృష్టి చాలదు. దివ్యదృష్టి కావాలి.

శ్యామల్ కొన్ని క్రీపరు తీగలుతెచ్చి తెనగ్గా [illegible] జుట్లో చుట్టాడు. ఆమెయేదో ఆలోచిస్తోంది.

శ్యామల్ తెలియనట్టే ముందుకు వచ్చాడు. "నీ ఆలోచన నాకు తెలుసు. తీగలుచుట్టుకున్న ఆజుట్లో ఏపువ్వు పెట్టుకుందామని కదూ! నేచెప్పనా ?"

మాధురి ఆశ్చర్యంతో మందహాసంజేస్తూ ముడితెడువుకుంది.

మా—ఇట్లా చెయ్యడం తప్పుకాదు?

శ్యా—పూలేమి తురమకండా వదిలెయ్యడమా ?

మా—కోమలంగా పెరిగి అల్లుకుంటూన్న తీగ తెంపి చుట్టుతే దానిశోభ తగ్గలే ?

శ్యా—లేదు. ఎక్కువైంది. అంతకుమునుపు దాని అందం సహజంగానే వుంది. ఇప్పుడో మేఘాల్లోంచి లతలు ప్రాకులాడుతూన్నట్టుంది. ఇది విచిత్రమైన ఒక అపూర్వసృష్టి. నీముడి మేఘశకలంలా వుంది. ప్రేమతో వర్థించి పెంచుకున్న లతాసౌకుమార్యం చూచి మేఘాము ముద్దెట్టుకుంటున్నట్టుంది.

మా—డాక్టరుకు గనవివేకంకూడానా ?

శ్యా—మీకవిత్వంలో ఊహించి రసాగ్ని చిర్కిస్తారు.

డాక్టరు కొత్తమార్గం కనిపెడదామని కోసిచూస్తున్నాడు.

మాధురి నవ్వు ఆపలేకపోయింది. పెదిమలు దాటిపోయింది నవ్వు. ఆమె సున్నితపుటంపలు కొంచెం కదులాడినై.

"ఓరి పిండ్లిబండతనం, ఊహించలేకపోతే కోసి పాడుచేస్తారా ? పిండ్ల కొత్తమార్గం ఎవరన్న నేర్చుకుంటారేమో? శ్యామల్ ! నువ్వే వృత్తి మాను. నాకేం కావుశ్లేదు.

"నువ్వు చెప్పింది రువాతనా యింకా. మధూ! నువు నన్ను ప్రేమిస్తున్నావా ?"

"నీకు తెలీటం లేదు ?"

"నువు చెప్పు"

"నేనెందుకు చెప్పాలి ?

శ్యామల్ దీనంగా చూరుకున్నాడు.

"నీవు నన్ను గాఢంగా ప్రేమిస్తే నేను నిన్ను ప్రేమించినట్టు కాదూ శ్యామల్ !"

"ఎట్లా, నీ కావుద్దేశమే లేకపోతే ?"

"లేకపోతే నాగురదృష్టం. నీకేం లోపం?"

ఈమాటతో శ్యామల్ పూర్తిగా క్రుంగిపోయినాడు. నిరాశ, నిస్పృహ అంతా ఆవరించినై. దీర్ఘ నిశ్వాసం ఒకటివిడిచి లేచాడు.

"శ్యామల్! వెళతావా యేం?" అన్నది మాధురి.

"ఇవ్వాళ చాలా అస్వస్థతగా వుంది యెంచాతనో. వెళతా"

మాధురి ఎదురుగావచ్చి రెండుచేతులు భుజంమీద వేసి నిలుచుంది. శ్యామల్ కండ్లల్లో చూస్తోంది.

"కోపం వచ్చిందా ?"

"లేదు"

"అప్పుడే యేం పోకపోతే"

"సుదర్శన మేమన్నా అనుకుంటాడు మనం ఇట్లావుంటె"

చేతులు తీసింది.

"లేపు వస్తా చదువుకుందాం" అమితమైన ఉత్సాహంతో, ప్రేమతో అన్నది మాధురి.

శ్యామల్ ధైర్యం తెచ్చుకున్నాడు. ఎంతో నిగూఢమై అగాధంగావున్న ఆమె ప్రేమ అర్థమే కావటంలేదు. కొంచెంనిమిషాలాలోచిస్తూ నిలుచున్నాడు."

"నువు రావూడగు?

"సరే" అన్నది.

3

పార్కులోకి సాయంత్రము చాలామంది వచ్చారు. ఏమో ఆటలు, ప్రసంగాలు; పార్కంతా కోలాహలంగా వుంది. జలయంత్రం చుట్టు కొంతమంది పల్లెవాండ్లు మూగి ఆవిచిత్రం చూస్తున్నారు. ఎవరో వ్రాసుకుంటున్నాడు కుర్రాడు ఒక్కమూల. నీటి కుండంలో తిరిగే బాతోటి రెక్కలార్చింది. కాయితాలు తడిసినై. లేచిపోయినాడు. పారసీకపు స్త్రీ అక్కడ వుంది ఒక ఆమె. మీసాలు గొరుక్కోపోయిన బట్టతల క్రాపింగు జెంటిల్ మెన్ చెవులో ఏమో చెపుతూ లైబ్రరీ కేసి పోతున్నాడు.

మాధురి వేసేపట్టలేదు సుదర్శనానికి. ఏదో ఆలోచిస్తూ పచ్చిక మీద కూచున్నాడు. ఎత్తులపై యెత్తులు వేస్తున్నాడు శ్యామల్.

"నీమాటలు నాకేం అర్థంకావడంలేదు. ఒక ప్రియురాలుంది. ఆమెను గాఢంగా ప్రేమిస్తాను. మనోవాక్కాయాలతో ప్రేమిస్తాను. ఈసృష్టి ఒకప్పుడు మారిపోతే ఏమంటారు?" అన్నాడు సుదర్శనం.

"ఏమంటారు, దాన్నికూడా ప్రేమే అంటారు"

"కాదు. బుద్ధి వ్యభిచరించిందంటారు"

"శ్యామల్! ఉండు నే వస్తున్నా" అంటూ మాధురి లైబ్రరీలోంచి సుదర్శనం శ్యామల్ మాట్లాడుకునే చోటుకే వచ్చింది. ఆమె నిదుస్తులు ధరించుకోనుంది. చేతిలో ఒక పుస్తకం వుంది. అది "ఆర్య ప్రవాహాలు-వారి నాగరికత" అనే పుస్తకం.

శ్యా—ఏమో అన్నావు సుదర్శనం?

సు—బుద్ధి వ్యభిచరించిందంటారు.

శ్యా—అంటే.

సు—ఒకచోట నిశ్చితమైన ప్రేమ శాశ్వతంగా నుండకుండా మరొకరిపై ప్రసరించటం.

శ్యా—అది స్వభావం

నీ వింకా అర్థమయ్యేట్టు మాట్లాట్టంలేదు. అన్నాయ! నే చెపుతా విను. ప్రేమతత్వం చాలా విశాలమైంది. ఈ విశ్వమంతా ప్రేమమయమే. ఇందు ప్రేమించగూడని వస్తువే లేదు. ప్రేమలో సర్వపాపాలు నశించిపోతై. ఒకదేశము నింకొకదేశము, ఒకజాతి నింకొక జాతి, ఒకవ్యక్తి నింకొకవ్యక్తి, ఒకమనుష్యుడొకజంతువును, ఒక జంతు వొకవృక్షమును, ప్రేమించుతూ ఇట్లా సర్వం ప్రేమయొక్క ఆధారంచేతనే సృష్టివ్యాపారం నిరంతరాయంగా జరుగుతున్నదని తెలుపుతున్నయి. అది ఒక నియమంలో బంధింపబడి వుండేదికాదు. దాని నెవ్వరు అరికట్టలేరు. దాని కత్యంతదృఢతరమైన పక్షములున్నై. కొండగుహల్లోనుంచి, జీవాంతబంధగర్భమైన సముద్రగర్భములోనుంచి, ఎంత దాచినా పెకల్చుకొని ప్రేమ స్వేచ్ఛావిహారం చేస్తుంది.

సు—దానికి నీతితో సంబంధమే లేదా?

మాధు—నీతంటే?

సుదర్శనం తీక్ష్ణంగా చూశాడు. ఇది నానాటికి వృద్ధిఅయి పోతున్న యౌవనోద్వేగంవల్ల హిందూపాతివ్రత్యాన్ని నాశనంజేసే ఆలోచనలు చేస్తున్నది. ప్రేమకు ఈవిరుద్ధవ్యాఖ్యానాలేంటి? చదువుకుంటే మంచిజ్ఞానం వస్తుంది. దేశంయొక్క అభ్యుదయంకోసం కృషిచేస్తుంది అని అనుకొన్నాను. తరువాత తన మనోవాక్కాయాల కర్హుడైన వరుణ్ణి ప్రేమిస్తుందనుకొన్నాను. స్వాతంత్ర్యం స్త్రీలకింకు కొంటె వద్దన్నారు వెనక. ఇక చేసేదేముంది? అని విచారించటం మొదలెట్టాడు.

శ్యామల్ ముందుకు వచ్చాడు. 'నేచెపుతా' అన్నది మాధురి. "కొంచెం అభిప్రాయంలో భేదం. జాగ్రత్తగా గమనించు. రాగద్వేష విరహితమై, సర్వవిశ్వశాంతియే ఆశయంగా వుండే ప్రేమతత్వానికి నీతి యేమిటి? అది అంతా నీతికాదా?"

"మధూ! ఆస్వేచ్ఛ ఇష్టంవచ్చినట్లల్లా ఉపయోగించుకునే వాండ్లు ఆయనమాట్లాడిన నీతికి అర్థంచెప్పాలి, నువుకాదు" అన్నాడు శ్యామల్.

గంభీరమైన సుదర్శనం హృదయంలో పెద్దసంక్షోభం ఆరంభమైంది. అగాధమై, అగమ్యమై యున్న మాధురిప్రేమతత్వంలో అతనితల తిరిగిపోయింది. ఆమెమాటలే అతని కర్థంకాలేదు. తానను కొన్నరీతిగా మాధురిప్రేమతత్వమంత సంకుచితమైనది కాదు అని అతనికి తోచింది. సుదర్శనం తనతో పాటు సంఘాన్నికూడా తయారుచేయాలంటాడు. అందాకా వ్యక్తిముందంజ వేయగూడదని, దాని వలన ఏమీ కలుగదని అతనిమతం. ఎంతో సంస్కారం కావలెనంటుంది అతని హృదయం. కాని అతని అభిప్రాయాలు అతననుకొనే మార్పులకేమీసహాయం జెయ్యలేకుండా వున్నయి. అసలది మార్గమున్నూ కాదు. ఆలోచనతో సుదర్శనం లేచాడు. "మీ రనే తత్వం న్యాయంగా వున్నట్టు నాహృదయం ఒప్పుకోటంలేదు. అయినా, నావిధాన మేంటో తెలపటానికి ప్రయత్నిస్తా" అంటూ సాగిపోయినాడు.

పగలల్లా ఎండవేడిమిచే కాగిపోయిన నేలమీదనుంచి వచ్చే గాలి నీళ్లకుండీలోపడి చల్లనై ఆపచ్చికపైన వీచేవరకు మరింత చల్లగా కొట్టింది. లిల్లీ పూలు వికసిస్తున్నాయి. మాధురి ఆపూలకేసి చూస్తూంది. మరుకుగా, గర్వంగా పోతూన్న ఆగమనంలో సమీరుడు అడ్డపడి దుస్తులు అల్లరిజేస్తుంటె శ్యామల్‌కు కోపంవచ్చింది. పార్కులోంచి అంతా వెళ్లిపోయినారు. కొంతదూరంనడిచి మాధురి వెనక్కు చూసింది. శ్యామల్ యథాస్థానంలోనే వున్నాడు.

"వస్తా, అక్కడనే వుండు శ్యామల్ !" అన్నది.

శ్యామల్ పరధ్యానంగా తలయూపాడు. శ్యామల్ ప్రేమలో రాగ మున్నది. అసలు అనురాగంలేంది ప్రేమ యేమిటి? ప్రేమే ప్రధానమైన కామంగూడా ప్రేమలో కలసివుంటుంది. కామంలేకపోతే ప్రేమ అనేదే వుండదు. కోరికలేనివాండ్లు ప్రేమించడ మెందుకు? కనక తప్పకుండా ప్రేమలో కామ మున్నది. ప్రేమంటే ఆమెకింకా అనుభవం లేదు" అనుకుంటూవున్నాడు.

౮

శ్యామల్ యింటిపద్దలేడు. ఆప్రాంతాల కతనే ప్రశస్తమైన డాక్టరు. దగ్గరపల్లెలో ఎవరికో చాలా జబ్బుగా ఉందని తీసుకెళ్లారు. తే పువయానిక్కాని రాడు. ఆయనయిల్లు పెద్దభవనంకాదు. కాని కొద్దిలో చాలాఅందంగా, వీలుగా తయారుచేయించుకొన్నాడు. స్నానానికి, ఆఫీసుకు, చదువుకోటానికి ప్రత్యేకంగా గదు లున్నాయి. స్నేహితు లెవరితో లైన మాట్లాట్టానికి, ఖులాసాగా తిరగటానికి దక్షిణపువైపు వరాండాముందు మంచిని ఆగ్రాప్రాంతాలనుంచి తెప్పించిన క్రోటన్సు, చైనాబాక్సులా, నైట్‌క్వీను, పారిజాతం, అన్నీ వున్నాయి. మధురమైన ప్రకృతిసందేశం రసోపాసకులకే వినిపిస్తుంది.

సుదర్శనం తరచు శ్యామల్ యింటికి వస్తూవుంటాడు. అతని కిప్పుడు క్రిస్టమసు శెలవులు. శెలవల్లో అతని కేం చదువుకోటం అభ్యాసంలేదు. దూక్ష్మగ్రాహిగనక చదవకున్నా క్లాసుల్లో సరిగ్గా మార్కులు వస్తూనేవుండేవి. శ్యామల్ ఉన్నాడేమోనని తిన్నగా అక్కడికి ప్రయాణమైనాడు. తలుపులు తీసే ఉన్నాయి. ఎవరో దాసి మనిషి పని సవరిస్తోంది.

"డాక్టరుగా రున్నారా ?" అని అడిగాడు.

"లేరు. లోపలికిరా. సుదర్శనమూ వచ్చింది" అంటూ కోమల తువ్వాల మడుతూన్న విధంగానే లేచి రెం డడుగు లేసింది. ఆమె అప్పుడే అభ్యంజనం చేసింది. పసరుపోయిన ఆకండ్లు కొంచెం ఎరుపుగావుండటంచూస్తే, నిద్రలేక ప్రియుడి బాహువుల్లో గడిపిన పరిశ్రాంత సౌందర్యం తొలుకుతూన్నట్టుంది.

"మాధురి రావటంలేదు మాయింటికి?"

"నేవచ్చా కాను?"

"మీ డాక్టరుగారికోసం వచ్చావాయ"

"జబ్బులొచ్చేవాండ్లకు డాక్టరుగాని సాకూ డాక్టరే? సరేగాని, ఎన్నాళ్లిలుతా చీకువ్వాల ?"

"మీవాదాలన్నీ కట్టుబడేలోగా కాకపోతుందా?"

"అయితే అతననే మాటలకేమైన అర్థముంది? ప్రేమ చంచలమైందే అంటావా ?"

"వారు పురుషులు, స్వతంత్రులు"

"కోమలా ! నువు పూర్వకాలందానివి. నీకేం తెలియదు. ప్రస్తుతస్థితినిబట్టి మార్పు అవసరమైనా, సంఘాన్నే వేరుతో పెకిల్చే అభిప్రాయాల్లో న్యాయంలేదు. అది క్రమంగా రావాలి. "

సుదర్శనం కోమలను డాక్టరుకన్నా ఎక్కువగా ప్రేమిస్తున్నాడు. కోమల ప్రవర్తన, మాటలు అన్నీ అతని కిష్టం. ఎక్కువ అంపశాలి కాకున్న, సమున్నతమైన ఆకారం, కొంచెం చామనచాయ వంటు, ఆకండలు, వంపులు, ఆమె ఆరోగ్యాన్ని తెలుపుతున్నై. భాగమైన ఆమెజుట్టు, మెరిసే కండ్లు, సాత్విక తేజస్సు అతనికి చాలా యిష్టం. శాంత గంభీరమైన ఆమెవక్షస్థలముపైన అతని హృదయు మెన్నిసార్లో కలలు కన్నది. చూరులోంచి బల్లి వకటి ఆమెభుజంమీద దూకింది. తువ్వాల అక్కడ పడేసి లేచింది. తొందరగా పోయి సుదర్శనం దాన్ని దులిపాడు. బల్లి క్రిందబడి పరుగెత్తిపోయింది. కోమల సుదర్శనంవైపు తీక్ష్ణంగా చూసింది. ఆకళ్లల్లో లజ్జానమానాలు పొంగులెత్తినై. అక్కడనుంచిలేచి యింట్లోకి పోయింది. సుదర్శనం భయావేశంతో కంపించిపోయినాడు. ఏమీ మాట్లాడ్లేదు. ఒకఅడుగుకూడా ముందుకువేయలే . మెల్లగా లేచి వరాండాదాటి యింటికి బయలుదేరాడు.

"ఆమె యిట్లా చూస్తుందా? ఆనేత్రా లంత క్రూరంగా వన రేం? కదుల్తూ మోహనంగావుండే ఆకళ్లల్లో ఎంతగాంభీర్యం నిండి వుంది? సుదర్శనంజీవితం యికవృథాకావలసిందేనా? సౌఖ్యం లేదా? ఆశావివశమైన యీహృదయం విస్మృతిపథంలో పడిపోయింది. సరే, ఈసంగతి ఆమె శ్యామల్‌తో చెపుతుందేమో! ఎంతో చనవుగా తిరుగుతూవున్న నేను నామిత్రుడి కెంతద్రోహం చేశాను? ఎంత మిత్రుణ్నైనా శ్యామల్ నన్ను క్షమిస్తాడా? నిరాశాహతుణ్నై పోవటమేకాకుండా అంతులేని అవమానంతో నశించిపోవాలి సొచ్చింది. నాప్రవర్తనాన్ని గురించి ఎంతో తృప్తి వహించే మాధురి ఏమనుకుంటుంది?" ఇట్లా వితర్కించుకుంటూ సుదర్శనం తనమేడ్లో రెండో అంతస్థుమీద గదిలో ఘోరంగా ఊపిరివిడుస్తున్నాడు. ఒళ్లంతా వే డెక్కింది.

మర్నాడు ఉదయానికి డాక్టరు యింటికి వచ్చాడు. ముందుగా వస్తున్నానని శ్యామల్ మనిషిని పంపాడు. కోమల వంటచేసుకొని



పడమటి కృష్ణాజిల్లా ఉప్పుసత్యాగ్రహదళము - బెజవాడ
౧. నాయకుడు: శ్రీ అయ్యదేవర కాళేశ్వరరావుగారు.





పడమటి కృష్ణాజిల్లా ఉప్పుసత్యాగ్రహదళము

౧. మొదటిదళము బెజవాడనుండి బయలుదేరుట. నాయకుడు: శ్రీ గంపలగూడెం కుమారరాజాగారు.

౨. రెండవదళము బెజవాడనుండి బందరుకు బయలుదేరుట. నాయకుడు: శ్రీ డాక్టరు వి. హనుమంతరావుగారు.

ష్టంగా వుంది. శ్యామల్ భోజనంచేస్తూ—, "మాధురి, సుదర్శన్ ఊళ్లోనే వున్నారా?" అన్నాడు. "ఉన్నా"రన్నది కోమల. సుదర్శనంమాట మళ్లీ జ్ఞాపక మొచ్చింది కోమలకు. కళ్లలో నీళ్లు తిరిగినై. 'నేను చాలాఘోరంగా అతన్ని అవమానించాను. బల్లిపాటుకు నేను భయపడుతుంటే దులిపాడు. అది పెద్దతప్పా? ఇంట్లోకెళ్లి మళ్లీ వచ్చేవరకు అత నక్కడ లేడు. నన్నెట్లా అర్థంచేశాడో! అతని మాధురికి కాదు; నాకు సోదరుడు. మనింటి చనువుతో యిన్నాళ్లనుంచి మాయింటి కొచ్చేవాణ్ణి ఎన్నటికి క్షమించరానంత అన్యాయంగా ప్రవర్తించాను.' తాను చేసిన అన్యాయాన్ని గురించి చాలా పశ్చాత్తాపపడుతోంది కోమల. ఎట్లాగైనా అతన్ని ప్రసన్నం జేసుకోవాలి. తన అపరాధం మరచిపొమ్మని కోరాలె. సంగతి భర్తతో ఏమని చెప్తుంది? అట్లా చెప్పొచ్చునా? ఇక రాబోయే భాగం, వ్యాకులత ఎట్లా తీరుతుంది? పదిరోజులైంది. సుదర్శనం రావటమే లేదు శ్యామల్ యింటికైనా. ఇంటర్ మీడియేటు పరీక్ష కొచ్చింది. వంట్లో ఏమీ స్వాస్థ్యం లేదు. పుస్తకాల మీదికి దృష్టే పోవటంలేదు. కోమల భర్త వ్రాసుకొంటూంటే వెళ్లి దగ్గర కూర్చుంది ఎవరో చెప్పాలని.

శ్యా—అవతలికి పో.

కో—ఇదేమిటి ఇవ్వాళ?

శ్యా—ఏమీ లేదు, కొంచె మాగిరా.

కో—మీయిష్టం వచ్చినప్పుడా?

శ్యా—(విసుగుతో) ఔను.

కో—(మందహాసము చేస్తూ) ఎంచాత?

శ్యా—వాక్కు. చెప్తుంటే.

కో—ఇదేదో కొత్తపద్ధతిలా వుంది—అసలు విషయంలే?

శ్యామల్ కాగితం బల్లమీద పారేసి విసుగుతో "నువ్వు పోయి వంటచెయ్యి" అన్నాడు.

"బాగానే వుంది" అని నవ్వుతో కోమల యింట్లోకి పోయింది. ఉత్తరం వ్రాసి మడిచి కవర్లో పెట్టి బంట్రోతును పిలిచి మాధురి కిచ్చి రమ్మని పంపాడు. తానుగూడా లోపలికి పోయినాడు. మధ్యాహ్నపు ఘంటాలో సుదర్శనంపై మున్ను చాటనే కూర్చొని, కోమల అతని పట్ల ప్రవర్తన, తలుచుకొని తన అవివేకాన్ని నిందించుకుంటూ బాధపడుతూన్నది. కోమల ముగ్ధ. తనజీవితంలో ఎన్నడు శ్యామల్ తప్ప ఇతరవ్యక్తిని ప్రేమించలేదు. చిన్నతనంనుంచి శ్యామల్ తో ఆడుకొని, ఒకచోట తిని పెరిగింది. శ్యామల్ తల్లి దిక్కుమని, తల్లి లేనిదని తన యింట్లోనే వుంచుకొని కొడుక్కన్నా మిన్నగా గారాబంగా పెంచింది. ఆమెవున్నన్నాళ్లు అది అత్తవారి స్పృహే లేకుండా తిరిగింది. కోమల భర్తగూడా చాలా అనురాగంగా కోరి ఎల్లాతెస్తూ క్రమంగా దాక్షిణ్యాసయి మంచిపలుకుబడి, వివేకం సంపాదించి, కోమలను చాలా గౌరవంగా, ప్రాణతుల్యంగా చూస్తూవుండేవాడు. శ్యామలునితల్లి పోయిన మార్చి నెలలో కాలంజేసింది. అప్పటినుంచి కోమలయే యింటివ్యవహారాలన్నీ తానే స్వయంగా చూసుకుంటూ జాగ్రత్తగా భర్తయే దైవంగా నడుచుకుంటూన్నది.

ప్రేమ చంచలమైంది కాదని, ఒకచోట నిశ్చితమై ఏకాగ్రమైనప్పుడది క్రమంగా వృద్ధిపొందుతుంది గాని శాశ్వతమై, క్షణికమై మెరిసెంచే తాత్కాలిక నాటకనాట్యం ప్రేమను చలింపజేయలేదని ఆమె నమ్మకం. ఎందరో నవమన్మథాకారులు, విజ్ఞానవంతులు, ఆమె దృష్టిలో సోదరులుగా మన్నింపబడ్డారు. అట్టి వారిని చూచినప్పుడెల్లా భర్తమీద ప్రేమ, భక్తి, మరింత ఉద్రేకమయ్యేవి. ఎందుకంటే ప్రపంచములోని అద్భుతత్వమంతా అతనిలో ఉపాసిస్తున్నది. శ్యామల్ ఇంతలోనే వచ్చాడు. కోమల లేచినిలుచుంది. నిమ్మోన్నతమైన ఆమెశరీరంకేసి చూస్తున్నాడు. ఆమె యేంమాట్లాడ్లేదు. శ్యామల్ గూడా మాట్లాడవద్దనే అనుకున్నాడు. అయిదునిమిషాలయ్యేసరికి ఆగలేక పోయినాడు. ఏసమయంలో ఎట్లా ప్రేమించాలో శ్యామల్ కు బాగాతెలుసు. అందులో కోమల తన ఆబాల్య కృతజ్ఞతకు పాత్రమైన ప్రవర్తన గలది. తన్ను మహాభోగినిగా జేసిన వినోదయోగాలు. ఆమె యేస్థితిలోవున్నా శ్యామల్ కు ప్రేమార్హురే.

శ్యా—ఏంవచ్చావిందాక?

కో—పనిలేక.

శ్యా—అలాగుంటే యింతే.

కో—అసలు మీకు ప్రేమతెలీదు.

శ్యా—ఓహో! నీకొక్కదానికే యీప్రేమతత్వంబోధపడి ఆవేశించింది? ఏదో రాసుకుంటూంటె ఆమాట లేంటి?

కో—ఏదో చెప్దామని వస్తే 'అవతలికిపో' అనొచ్చు.

శ్యామల్ బలిష్ఠంగావున్న ఆమె బాహువుదగ్గర శిరస్సుంచి "చెప్పుగా చంపక" అన్నాడు.

కోమల భర్త కళ్లల్లోకి చూస్తూ

"సుదర్శనం సుస్తీగావున్నాట్ట. తెలిసిందా?" అన్నది.

శ్యా—ఇవ్వాళ నేగా రావటం. వెళదామనుకొన్నా. వెళ్లలేదు.

కో—అతనికి పరీక్షలు దగ్గరకొచ్చినై పాపం!

"ఇదేనా నువ్వుచెప్తానని వచ్చింది?" అన్నాడు శ్యామల్.

"వెళ్లి చూసి మందిచ్చిరండి"

శ్యామల్ కంఠంలో రేఖలు ఎత్తైనయినై. 'ఈమె యిట్లాచెప్తుందేం? తనకేం సంబంధం' అని కోపంతో లేచిపోయినాడు.

౨

అప్పుడే వానకురిసి వెలిసింది. పొగడచెట్టుక్రిందుగా పోయేవానుజాలులో ఇందాకా పొంగువారినప్రవాహం ఆగిపోయింది. అది తొలకరించిన మొదటివాన. తెల్లని ఆ ఇసుక అంతా, జాలులో తరంగాలు చిత్రించుకుంది. భూమిలోనుంచి బయలుదేరే కమ్మనివాసనలో వానదెబ్బకు రాలిపోయిన గులాబీరేకుల్లోంచి రేగే మాధుర్యం ప్రకృతి గాంభీర్యం ప్రస్ఫుటంజేసింది. మెల్లగా గాలివీచినపుడల్లా అశోకంలో మంచి బిందువులు రాలుతున్నాయి. ఆకాశం నెమ్మదిగా ఉరిమింది. కాని అది వానకోసం కాదు. శ్యామలుడు నిర్వేదంతో ఒక్క నిట్టూర్పు విడిచాడు. “మధూ! మనోహరమైన ఈదృశ్యం వర్షంవల్ల ఎంత బీభత్సమైంది. పాపం ప్రయాసపడిరావుగాదా!” అనుకుంటూ లేచాడు. మేఘాలన్నీ విడిపోయినై. ఒక్క మేఘశకలంమాత్రం అంతులేకుండా పరుగెత్తుతోంది. జాబిల్లి పరుగెత్తిపోయ్యే మేఘంలోంచి తొంగిచూశాడు. వనమంతా ఆనందమయమై పోయింది. చెట్లమీద నీటిబిందువులపైన వెన్నెలకాంతిపడి వనమంతా ముత్యాలతో రణాలుగట్టి యలంకరించినట్లైంది.

ఎవరో తొట్రుపాటుతో వస్తున్నారు. ఆమెచీరంతా తడిసింది పాపం! తలపైని నీలపు ముసుగు. ఆముఖంమీద చంద్రకిరణాలు ప్రసరిస్తూవుంటే కండ్లు తళతళ మెరిసినై. ఆమెమొహంమీది సన్నని నీటిబొట్లు అక్కడక్కడ యింకా ఆరనేలేదు. తల అంతగా చెదరలేదు. కాని ముంగురులు కొన్ని బాగా తడిసి ఒయ్యారంగా గాలికి కొన్ని రేగి కొట్టుకొంటున్నవి.

బలిష్ఠమై మెరిసే ఆమెశరీరసౌష్ఠవం ప్రకృతిశోభను మురిపించింది. శ్యామల్ పొగడచెట్టు కిందికొచ్చేవఱకు ఆమె వెనగ్గా ఆగిపోయింది. అనుక్షణం నిరీక్షించే శ్యామల్‌కు మాధురి వచ్చిందేమోనని పించింది. వెనక్కు తిరిగాడు. హృదయం పొంగివచ్చింది.

పొగడచెట్టునుంచి పూలు రాలినై. “మధూ! మధూ! నాకోరకెంత బాధ?” అన్నాడు.

“నీకోసమేనుగాదు, అందుకోసం” అన్నది. కండ్లవెంట జలజలా నీళ్లు కారినై.

శ్యామల్ ఉద్వేగంతో మధురిని దగ్గరకు తీసుకొని “అయ్యో! బట్టలన్నీ తడిసినై. ఏమిటి అట్లా అంటావు?” అని ఆశ్చర్యంగా ప్రశ్నించాడు.

మాధురి వస్తుందనే ఆతోట్లో డాబాకింద రెండుపక్కలు సిద్ధంచేయించాడు. రెండువేపుల కిటికీల్లోంచి చల్లటిగాలి వీస్తోంది. ఆతోట్లో అప్పుడప్పుడు సమావేశం అవుతూ, ఇష్టాగోష్ఠిగా పొద్దుబుచ్చుకుంటూ, చదువుకుంటూ ఉంటారు. వాండ్ల బట్టలూ, పుస్తకాలు అన్నీ ఆరామంలో పక్కనే వుంటయి.

మాధురితండ్రి తహసీల్దారుపనిలో వుండేటప్పు డీతోట నవుకగా అమ్మకాని కొన్తే తీసుకున్నాడు. ఆయన దానిమీద ఆదాయంకూడా తీసేవాడు. కాని సుదర్శనం ఆవ్యవహారాలు చూస్తున్న దగ్గరనుంచి ఆదాయంకోసం పెనగులాడక అంతా మాధురివిలాసం కోసమే దాన్ని వదిలేశాడు.

శ్యా—ముందు లోపలి కెళ్లి బట్టలేసుకో, మాట్లాడుదాం.

మాధురిలోపలికి పోయి బట్టలు వేసుకుంది. తెల్లని చీర, జరీపనిచేసిన వదులైన చైనా సిల్కురవిక. మాలతీపూలు జారిపోతూన్నయి ఆజుట్లోంచి. ఆమె బయటికి వచ్చింది.

“సుదర్శన మేమన్నా అన్నాడా?”

ఆమె మాట్లాడ్లేదు. నిశ్వాసభారంచేత సుందరమైన ఆమె వక్షస్థలం కంపించిపోయింది.

శ్యా—ఏం చెప్పు. నాతో చెప్పటానికేం అభ్యంతరం? నేనెవరితోటి అననుగా.

మా—మా అన్నయ్య యింత క్రూరుడని నాకు తెలియదు.

“సుదర్శనమా?” అని తనమంచం దగ్గర కీడ్చుకున్నాడు శ్యామల్.

మా—నాప్రవర్తన మతని కర్థమే కాలేదు. నన్ను చాలా అనుమానంగా చూస్తున్నాడు. నావల్ల తనకు సంఘంలో చాలా అవమానంగా వుందిట.

శ్యా—సంఘం? సంఘం న్యాయాన్నే విమర్శిస్తుందా? సంఘం నిజంగా గుడ్డిది. ఏనాడో అవసరపడి నిర్మించుకొన్న తత్వం ఈనాడు సరిపడక దేశమంతా పాడయిపోతున్నా, ఆచారంకొరకు వ్యక్తులూ, తన్మూలకంగా జాతినంతా నిర్వీర్యంజేస్తున్నది సంఘం. ఈయన సంస్కారప్రియుడుగా మరి.!

మా—ఇంతకాలం పెండ్లి లేకుండా వుండటం ఏమిటని మాముసలమ్మ ఒకటే గోల. అన్నయ్యకుగూడా నామీద వేరు భావం కలిగింది. ఇంట్లో వుండటం చాలా కష్టముగా వుంది.

శ్యా—నీకుమాత్రం ఎందుకు స్వాతంత్ర్యం లేదు యింట్లో వుండటానికి? నీకేం కష్టం? నాదగ్గర కొచ్చేయి. నిన్ను తల్లో పెట్టి పూజించుకుంటాను.

మాధురి ఏదో ఆలోచనతో చూస్తోంది. శ్యామల్ ఆమె హృదయావేగం మాన్పటానికి యత్నిస్తున్నాడు. వివాహం స్త్రీ నిర్బంధంగా ఎందుకు చేసుకోవాలో మాధురికి అర్థంకాలేదు. వివాహం చేసుకోని వాళ్లంతా నీతిబాహ్యులేనా? పెండ్లి పేరులో జరిగే ఘోరాలు సామ్యంగాపెట్టుకుంటే ఇది ఎంత పవిత్రమైందో లోకానికి తెలీదు, వివాహం ఒకవిధంగా ప్రేమయొక్క సంకుచితరూపమంగావచ్చు.

ప్రపంచాన్నంతా ప్రేమించటం పెళ్లి చేసుకున్న వాళ్లకు తెలీదు. ఒకరినొకరు ప్రేమించుకోటంతోటే వారిబాధ్యతలు తీరిపోతై. మిగతా లోకమంతా వారి ఆదరణకు పాత్రం కాదు. సర్వం ద్వేషమయంగానే తోస్తుంది. ఇట్లాంటి ఆదర్శంతో జరిగే పెండ్లిండ్ల వల్ల లోకాని కేం ప్రయోజన ముంది? అందును అభిప్రాయ భేదాలు, అన్యోన్య అసహనం ప్రబలి ఒకరిపైనొకరు పశుత్వంగా సంచరించడం, ఇంత అన్యాయం, అవినీతి పాకిపోయినై. ఇంకా సంఘాన్ని పట్టుకొని వ్రేలాడాలంటే వివేకంగల ఏపురుషుడు, ఏస్త్రీ ఒప్పుకొనరు? మాధురికి పదహారేండ్లు వచ్చినయి. ఏకాగ్రమైన ప్రవర్తన గలది. మానవుడు లోకంలో జీవించియుండాలంటే ప్రేమించడమే నేర్చుకోవాలి. శరీరంలోని అన్ని కోశముల్లోంచి ద్వేషం నశించి పోవాలి. ఆప్రేమ సృష్టిలో విద్యుత్ప్రవాహంలాగు అనుక్షణం కదులుతోంది. అన్ని భూతాల్లోకన్నా మానవుడు వివేకంగలవాడు గనుక నే గాని సరియైన స్వరూపం చూస్తాడు. ఆమహాసత్యం లోకానికి చూపిస్తాడు. ఇట్లా ఈసత్యంగ్రహించి ఉపాసించడానికి సంఘంవల్ల రోధం కలుగనే, అవలీలగా సంఘాన్ని త్రోసివేసి వ్యక్తిమనం దంజ యొచ్చు. ఇదే మాధురిమతం.

శ్యా—మధూ! ఏమి టాలోచిస్తున్నావు?

"నే వెళతా" అని లేచింది. వెంటే శ్యామల్ బయలుదేరాడు. ఇరో జెంతో ఆనందంగా గడపా లనుకున్నాడు. పాపం మాధురి మనస్సేమీ ప్రశస్తంగా లేదు.

పున్నాగంశాఖలు క్రిందికే పాకి ఉన్నయి. ఒకశాఖమీద చేయివేసుకుని చంద్రుడికేసి ఊరికె చూస్తూ నిల్చుంది. శ్యామల్ ఎదురుగా వచ్చిని భుజంమీద చెయివేసి, "నీవు వెళ్లొద్దిప్పుడు, ఇంతవిచారంతో" అన్నాడు. మధుముఖంలోని, కళ్లల్లోని అమృతమంతా తాగుతూన్న ట్లున్నయి శ్యామల్ నేత్రాలు. ఆమె యేం మాట్లాడదు. గాలికి తలమీదముసుగు లేచిపోయింది. శ్యామల్ సర్దుతూ—

"నాసేవ నీకిష్టం లేదుకదూ!" అని అన్నాడు.

మధుబొమలు ముడివడ్డయి. తిన్నగా అతనికేసి చూసింది. "నువ్వెందుకు సేవచెయ్యాలె శ్యామల్, నీచిన్న చేతుల్తోటి? నే నొప్పుకోటానా?"

క్రమంగా మాధురి తన ఆలోచనలన్నీ వెనక్కు త్రోసింది. నో సమాధానంచెప్పి.

శ్యా—నీ వట్లా వుంటావుగాని క్షణం నిన్ను చూడక పోయినా నేను.

మా—అయ్యో! నావల్ల ఎంతబాధ నీకు?

మాధురి అతనిచంపలు దయతోనిమిరింది.

"నామీద ఎందుకింత ప్రేమ నీకు?"

శ్యామల్ ఏంమాట్లాడకుండా తల వంచుకున్నాడు.

శ్యా—ఎం దుకంటే—నీవు మాధురివి గనుక.

మా—నిజంగా?

శ్యా—నీవు నాదానివి కావాలని, నీ అమృతమయములైన కళ్లు ఎప్పుడూ చూస్తూ వుండాలనీ నా ఆకాంక్ష.

మా—అది ఎట్లా సిద్ధిస్తుంది?

శ్యా—నావిశ్వాసంచేత—నా నిరతిశయమైన ప్రేమచేత.

మా—నీప్రేమపైన నీకు నమ్మక ముందా?

శ్యా—ఆఁ.

మా—అట్లయితే నేనెప్పుడూ నీయెదుట ఎందుకు శ్యామల్?

మాధురిహృదయంలోంచి అపారమైన ప్రేమతరంగాలు పొంగులు పారినై. ఒక్కసారి శ్యామల్ కళ్లల్లోకి దీనంగా చూసి అన్నది.

"నేనంతా నీదాన్నైపోతే సృష్టిని నేను ద్వేషించినదాన్ని కాదు? నాకు విశాలమైన హృదయమే లేదన్నమాట. ఆగమ్యంగా జరిగిపోతూన్న సృష్టిలోని నిత్యవ్యాపారం నా కెట్లా తెలుస్తుంది? నా కనుభవం ఎట్లా కలుగుతుంది?"

శ్యా—అదంతా నా కవసరం లేదు. నీవు నా క్కావాలె. నిన్నే చూస్తూ ఉండాలి. నన్నేమిచేసినా సరే. నాజీవనం, సౌఖ్యం అంతా అప్పుడే వుంటయి.

మా—ప్రేమగలవాడికి అపారమైన ప్రేమావేశంలో వ్యక్తి లేకపోతేమాత్రం ఏంబాధ?

శ్యా—అదికాదు. ప్రేమవున్నా వ్యక్తికూడా అవసరం. అది దేహధర్మంచేత కలుగుతుంది. అది అనివార్యంకూడాను.

మాధురికి కొంచె మీమాటలో ఆలోచన కలిగింది. "ఔను, దేహానికి, మనస్సుకు అటువంటి సంబంధ ముంది. నిర్గుణమై సర్వవ్యాపకంగా వుండే ఆత్మకు నామరూపాత్మకమైన భిన్నసృష్టి కలగడంచేతనే తానని, పరుడని భేదభావం ఏర్పడుతున్నది. అందులో వివేకంగల వాండ్లుమాత్రం ఆత్మయొక్క ఈసృష్టిక్రమరహస్యం తెలుసుకొని లోకమంతా ప్రేమపూర్ణమైన, భేదమే లేని ఒకే చిన్మయానందమని నిత్యముక్తులై సంచరిస్తారు." అని మాధురి వితర్కించుకొని

"అయినా అది యింకా పక్వదశ కాదంటాను" అన్నది.

శ్యా—ఔను, దేహం ఉన్నంతవరకు కాలేపనే చెప్పాలి.

మా—దేహ మేం ఆటంకం చేయదు. అది కాకుండా దేహం తన అభిప్రాయాన్ని వెల్లడించటాని కొకసాధనంగాకూడా వుంటుంది అనుకుంటాను.

శ్యామల్ ధోరణి నేం పైకెక్కనీయటంలేదు మాధురి. మాధురి సామర్థ్యం, ఆమె ప్రేమయొక్క తత్వం క్రమంగా తెలుస్తున్నయి. ఎవరో వేదాంతులు చెప్పేమాటలుగాని యివి సామాన్యంగా లోకం దీనిని వప్పుకోదు. అయితే యౌవనం రోజురోజు నూత్నవికాసాన్ని పొందేరోజుల్లో ఇట్లామాట్లాడ్డం చాలా ఆశ్చర్యంగా దోచింది అతనికి.

చాలా పొద్దుపోయింది. ఇక యింటికి పోలేక మాధురి వకశయ్య మీద, శ్యామల్ నకశయ్యమీద పడుకున్నారు. చంద్రుడికి రాత్రల్లా వారిని కాపలాచెయ్యటమే సరిపోయింది. కిటికీలోంచి పాకుతూవచ్చి తీగలు మాధురికి ఆవెన్నెలతీక్ష్ణం తగలకుండా చేస్తున్నయి. శ్యామల్ ఊరక మసల్తున్నాడు. ఇందాకటినుంచి మాట్లాడిన మాటలన్నీ అనుక్షణం ఎదుట నిలుస్తున్నయి. చివరకు నిద్రపట్టింది. తెల్లవారుజామైంది. కొంచెం ఈదురుగాలి వేస్తోంది. తెల్లవార్లు మేలుకొన్నందువల్ల శశాంకుడు బడలిపోయి పడమరగా తూల్తున్నాడు. మసకవెల్తురు తీగల సందుల్లోంచి మాధురిమీదపడి కొత్తరకంగా చిత్రిస్తున్నది. మాధురి కండ్లు నులుపుతుంది. లేచిచూచుంది వళ్లు విరుస్తో. చల్లంగా కొట్టింది గాలి. శాలువతీసుకొని వేసుకుంది. శ్యామల్ నిద్రపోతున్నాడు. అతని కనుబొమ్మలేవో ఆలోచన జేస్తున్నట్లుగా సంకుచితమైనై.

మాధురికి శ్యామల్‌ను చూస్తే చాలా జాలేసింది. పాపం! ఈతడు నన్ను ప్రేమించాడు. నేను తనదాన్నైపోవాలని అతని కోరిక. నేను తనమాధురినైతే ఇక ప్రపంచమే అక్కర్లేదు. ఈ వెర్రిలో పాపం కోమలను వదలేస్తాడేమోకూడా. ఇది కామంతో కూడిన ప్రేమ. అందుకోసమనే ఒకదానికన్నా ఒకటి అందంగా కనబడినప్పుడల్లా మారిపోతూంటుంది. సౌందర్యం ప్రేమయొక్క కవచం దొంగిలించిం దొకనాడు. అదివేసుకొని, దుర్బలహృదయాలన్నీ ధ్వంసంచేస్తున్నది. సౌందర్యం జడమైంది. ప్రేమ జీవంగలది. ప్రేమలేని సౌందర్యం భయంకరమైందికూడాను. కనుక సౌందర్యం ప్రేమకాదు. ప్రేమే సౌందర్యం. అది నిశ్చితమైనప్పుడే సౌందర్యాన్ని కాంక్షించదు. ఆ ప్రేమ ఎంత వృద్ధిఅయితే, ఎంత ప్రేమించగలిగితే అంత సౌందర్యం కానుపిస్తుంది. అప్పుడు ఒకశత్రువు, ఒకవికారి, ఒకక్రూరమైన జంతువు, అంతా సౌందర్యమయమే. అప్పుడు సౌందర్య మెక్కణ్ణో వుందని దానికోసం పాకులాడాల్సిన అగత్యం తప్పిపోతుంది.

అయితే ఈభౌతికసౌందర్యానికికూడా ప్రాధాన్య ముంది. ఒకవస్తువు అందంగా కనబడితేనేగాని దానిదగ్గరకు పోడు. అప్పుడు గాని ప్రేమించడం ప్రారంభంకాదు. అప్పుడే ఆరహస్యం తెలియ టాని కారంభం. క్రమంగా ఆ ప్రేమను అర్థంచేసుకొని పక్వదశకు తెచ్చుకున్న ప్రేమతో ఈజగత్తునంతా ప్రేమించవచ్చు. తన ప్రేమలో కామం వుంటే, అది స్వార్థపరమై, సంకుచితమై అక్కడనే నిల్చి పోతుంది. కామాన్ని అధిగమించి స్వచ్ఛతను, సమత్వంను అలవరించు కొన్నప్పుడది విశ్వవ్యాపకమై మహోపకారం జేస్తుంది.

ఇక కామం నశించడ మెట్లా? ప్రేమిస్తేనేగాని కామం నశించదు. అందుకొరకే గృహస్థాశ్రమం మహాఋషులుకూడా అంగీకరించారు. ఆహా! గృహస్థాశ్రమం ఎంతపవిత్రాదర్శముగలది! ప్రేమస్వరూపాన్ని చూడటానికి ఈఆశ్రమం చాలా సహాయం జేస్తుంది. అది స్త్రీపురుషుల జన్మజన్మాంతరసంస్కారంచేత ఏర్పడుతుం దంటారు. ఏదెట్లావున్నా, మనుష్యప్రయత్నం చేత, భౌతికసాధనోపాయాలచేత సిద్ధించే దాంపత్యంకన్నా పైనజెప్పిందే ఉత్తమమైంది. అట్లాంటి దాంపత్యమే సిద్ధిస్తే అందు ప్రదర్శింపబడే కామమే ప్రేమ అవుతుంది. ప్రేమే కామ మవుతుంది. అప్పుడు అవస్థాభేదమేకాని అర్థభేద ముండదు. అప్పుడు ప్రపంచంలో జరిగే మానవజంతుసముదాయాల యోగక్షేమం కొరకు పనిజేస్తూవున్న యేమహావ్యక్తైనా మొత్తంగా ఆవ్యక్తి ప్రేమించడానికి తగిన హృదయదార్ఢ్యం కలిగివుంటుంది. అట్టిలోక కళ్యాణంకోసం భౌతికభోగాలను, ప్రియమైన తన విశిష్టవస్తుజాలమును, ఒక్కసారి ఆమహాప్రపంచప్రేమ యజ్ఞానలంలో హోమంచేయగలుగు తాడు ఆత్మార్పణంచేయటానికైన అభ్యంతరం వుండదు." ఇట్టి ఉత్తమదాంపత్యసిద్ధికోసం మాధురి నిరీక్షిస్తున్నది. ఇందుకొరకే ఆమె వివాహంచేసుకోలేదు. శ్యామల్‌ను పెండ్లాడాలంటే ఆమె హృదయం వప్పుకోటంలేదు. ఇంతకుముందే వివాహితుడైన శ్యామల్ లో కావలసినంత మార్పు కాలేదు. అతని జీవితం ఏపునాదులమీద నిర్మింపబడ్డదో ఇంకా ఆమెకు తెలీదు. మాధురి అభిప్రాయప్రకారం వివాహితుణ్ణికూడా ప్రేమించవచ్చు. అంగీకరించకపోతే ఆ ప్రేమ యింకో పునీతమార్గాన్నే అన్వేషించవచ్చు. శ్యామల్ యింకా లేవలేదు. తెల్లవారకముందే మాధురి తన యింటికి పోయింది.

౬

గ్రామంలోవున్న బ్రాహ్మణులంతా లోలోపల రహస్యంగా జరుపుతూ వున్న ఆలోచనలన్నీ బహిర్గతమైనై. నిన్న సుదర్శనాన్ని పిలిపించి మందలించారు మాధురిప్రవర్తనాన్నిగురించి. "నీతిబాహ్యమైన యీప్రచారం, నడవడి ముందు చాలాకష్టాలకు కారణమౌతై" అని చెప్పినారు. వాండ్ల కుటుంబాన్నంతా బ్రాహ్మణ్యంలోంచి బహిష్కరించటానికి తీవ్రప్రయత్నాలు జరిగినై. తండ్రి సంపాదించిన గౌరవప్రతిష్ఠలుచూచి యింతకాలం ఓర్చారు. కొంతమంది అసలు యిట్లాంటివ్యక్తి మనవూళ్లో వుండటం చాలా అగౌరవమని, రహస్యంగా ఎక్కణ్ణో మాధురిని చంపాలని యత్నం జేస్తున్నారు.

క్రమంగా యీవార్తలన్నీ సుదర్శనానికి తెలియవచ్చినై. శరీరాస్వాస్థ్యము, తీరని ఈవ్యాకులంలో సుదర్శనం మేధస్సంతా కరిగిపోయింది. కోమల తనదికాదని దుఃఖిస్తాడా? ప్రియమైన చెల్లెలు, ఉదారస్వభావం గలది, తన తల్లిదండ్రులు గతించినప్పటినుంచి ఒక్కచోటనే ఎడబాయకుండావుండి తనతోపాటు స్కూళ్లోకూడా తిరుగాడిన ఆస్నేహం, వాత్సల్యం తోసివేస్తాడా? పరిస్థితులన్నీ సర్వ నాశనంగా మారిపోతూనై.

ఇహనైనా వివాహాని కొప్పుకుంటే సుదర్శనం వాళ్ళందరితో ప్ప ఏం ప్రమాదం లేకండా చేయగలుగుతాడు. ఒకరు చెప్పే దేముంది? మిమతం ఆమెది. సుదర్శనం మాధురితో మాట్లాట్టంగూడా లేదు. లాద్వేషంగా చూస్తున్నాడు. తనవగూలకంగా పరువుభంగం. తర గాల్నుంచి వస్తూన్న కులమర్యాదంతా నశించిపోతూన్నది. సంఘ ంతా త్రిప్పింది ఒకరుచేస్తే ఏమవుతుంది?

కోమల తన్ను ప్రేమించలేదు. ఇక బతికడ మెట్లా ఆమె న్ను మన్నిస్తుందని? రహస్యంగానైన ఆమె తన ప్రేమను జూపిస్తే నికి బాధలేదు. సుదర్శనానికి ప్రపంచంలో ఎవరినీ భార్యగా దాలనే అభిలాషే లేదు తన అభిప్రాయం మార్చుకోటానికైనా. లతప్ప తన జీవితానందానికి ఆధారమే లేదు. అట్లాంటి కోమల హృదయం కనుక్కోలేదు. శాశ్వతనరకంలో పడేసింది తన జీవిత తా. తుదకు సుదర్శనం తన మరణశయ్యమీదనైన ఆమె ప్రేమిం నని విని పునర్జన్మభారం తగ్గించుకుంటాడు. కోమలబాహువులు, న్నని చెంపలు, అపరిమళ్ళంగా వున్న ఆనాటి జుట్టు, కంఠ్లు డు అతనికొరకు ప్రసన్నమౌనాయి. "రహస్యంగా జేసిన ప్రమ ం, దీనికింత బాధపడుతావేం!" అని ఆచేతుల్లో, ఆముశికంకల కు మెఱుగువెట్టు ఆలేచేతుల్లో వెనకాల్నుంచి కళ్ళుమూసినా ని జీవిత మంతా తిరించిపోతుంది. సుదర్శనం ఎన్నోసార్లు భగ ంణ్ణిగూర్చి ప్రార్థించాడు ఆమెబాహువుల్లో తన మరణం కల్పించ .

సాత్వికమైన, కళంకరహితమైన సుదర్శనం ప్రేమావేశంలో లకు భర్తవున్నాడనే స్మృతిగూడా లేదు. తానే భర్తనని తనలో ంగ ర్వించుకునేవాడు. ఎన్నోసార్లు కోమల కుత్తిరం వ్రాయాలని చించాడు. ఏదో వ్రాశాడు. చించివేశాడు. శ్యామల్ కు మాపి దేమో అవుత్తరం, నిజంగా ఆనాటి మాపుల్లో ప్రారత్వమే వుంటే. నా కానీయమని ఒకవుత్తరం వ్రాసి పంపాడు.

"నీకొఱకు జీవితమైనా చాలిస్తాను. నీవు లేకమాత్రం బతక అయితే నాసంగతేం శ్యామల్ కు చెప్పకు. నాకలం ఇంతకన్నా వ్రాయలేదు. నీదృష్టిలో ఇదిరప్పైతే నన్ను క్షమించి పూర్ణం నన్ను మరచిపో."

ఈవుత్తరం ప్రమాదవశాత్తు శ్యామల్ చేతుల్లోకి వచ్చింది. ల స్నానంజేస్తూ మల్లెపందిరిఆకుల్లో పెట్టి మరచిపోయింది. చింపివేశా ననుకుంది.

ఏంచేస్తాడు? ఇంత ఘోరం జరుగుతున్నదని తెలిసేవఱకు ్మద మెత్తింది శ్యామల్ కు.

తన భార్యను, కోమలను సుదర్శనం వలచాడా? ఇది యెప్పు సంభవమేనా? ఒకరు వలచి ప్రేమించిన వ్యక్తిని ఇంకొకడు ాస్తాడా? ఎంతపాపం! ఎంతసాహసం! తాను మాట్లాడే నీతికిదేనా అర్థం? తన సంస్కార మంతా పరస్త్రీచేలాకర్షణంతో ప్రారంభ మాతుందా? ఎంతమిత్రుడైనా సరే, వాణ్ణి క్షమించరాదు. ా సంసారం భంగంచేసేవాణ్ణి క్షమించను. తను మిత్రుడని యింటికి చేరనిచ్చినందువల్ల ఇంత మూడింది.

ఇది కోమలతప్పు. దాని మెఱపుల్లో వాడు తగుల్కున్నాడు. లేకపోతే సుదర్శన మట్లాంటివాడు కాడు. స్త్రీలది చంచలమైన స్వభావం. ఈ అవిశ్వాస మంతా కోమలదగ్గరనుంచే ఆరంభమైంది. మాధురి నాతో మాట్లాడుతున్నదని ఉడికిందికావాలె. కోమల వరాం డాలో నిద్రపోతోంది. రాత్రి రెండు యామాలు దాటినై. శ్యామల్ కు నిద్రపట్టలేదు. కోమల సుదర్శనం జ్వరాన్ని గురించి పడే పశ్చాత్తాపం, పదిరోజుల్నుంచి తమయింటికి రావటంలేదని తనను వెళ్ళి కనుక్కొమ్మని నిర్బంధించడం, ఇవంతా అతని అనుమానాన్ని బలపరిచినై. సుదర్శన మెట్లా జ్వరంతో కృశిస్తున్నాడో యిక్కడ కోమల ఉత్సాహంకూడా అట్లాగే తగ్గిపోతూండటం జ్ఞాపకమొచ్చి శ్యామల్ కంపించిపోయినాడు.

భర్త రెండురోజులనుంచి తనతో సరిగ్గా ప్రవర్తించటం లేదని, సుదర్శనానికేంత అన్యాయం చేశానని కోమల నిర్వేదంతో గడుపు తున్నది. "ఇట్లా రాశాడేం సుదర్శనం! అవుత్తరం నాకేం బోధపళ్లేదు. అతనికేదో నామీద వేరే అభిప్రాయం కలిగింది. అయ్యో! యిదేం అన్యాయం! అతని అభిప్రాయాన్ని మరల్చడ మెట్లా? నిష్కారణంగా చచ్చిపోతాడే! ఎట్లా యీఘోరం మాన్పడం? ఈమహావ్యాకులతో, చెప్పటానికి వీలులేని యీవికృతావస్థలో ఊరక శయ్యమీద దొర్లు తూంది కోమల. తన కర్తవ్య మేంటి? ఇప్పుడేమి చెయ్యాలె? శ్యామల్ కాకుండా రెండో వ్యక్తిని ఆమె హృదయం ఎట్లా ప్రేమిస్తుంది? తన ప్రియమైన శ్యామల్, తన్నెంతో గౌరవంగా చూస్తూ కోరినవెల్లా తెచ్చి యిచ్చేశ్యామల్, తనఅమూల్యమైన యౌవనాన్నంతా కరిగించుకొని తానుకున్న శ్యామల్ ను వదుల్తుందా? సుదర్శనం హత్యచేసుకోవడం చూస్తుందా? బ్రతుకల్లా బ్రహ్మచారియై, చదువంతా వృథాపుచ్చి, తన మేధ, ఆస్తి, సంపత్తు అంతా త్యాగంజేసి సన్యాసియై, వేలయై కృశించి జీర్ణించిపోతాడు తాను నిరాకరిస్తే. శ్యామల్ కన్నా కోమలదిక్లిష్టావస్థ.

ఏమైనాసరే, శ్యామల్ తనభార్య నిద్రపోతునట్టు అవిధంగానే లేవకండా నొక్కిచంపెయ్యాలని దృఢసంకల్పం జేసుకున్నాడు. పక్కదిగి కోమలమంచందగ్గరకు తారాడుతాడు. కోమలముఖం జూసి ఆగిపోయినాడు. నిద్రపోతూన్న ఆమొహంలో, కళ్లల్లో ఎంతో విశ్వాసం రాజ్యంచేస్తున్నది. నిద్రపోతున్న ఆకనుబొమ్మలు తన కోసమే నిరీక్షిస్తున్నట్టు తోచింది. శ్యామల్ పెదిమలు తను నంటు కోటంలేదని కావాలె ఆమె మెరుగైన చంపలు చనువుతో కదలి నట్టు నిపించింది. నిశ్వాసభారంచేత బాగా నిద్ర పట్టలేదవ్వాళ. ఎడమ వైపు మళ్లింది. నిద్రలో స్పృహలేకపోయినా ఆమె చేయి తల్లో

పూలుసద్దుకుంది. శ్యామల్ పెద్దనిట్టూర్పు విడిచాడు. కళ్లవెంట బొటబొట నీళ్లురాలాయి. చేతు లాపలేదు. వెనక్కి పోయినాడు.

౭

సుదర్శనానికి జబ్బు జాస్తీఅయింది. జీవించడంకూడా దుర్లభమనే స్థితిలో వున్నాడు. ఒకసారి శ్యామల్‌ను చూడాలనిపించింది సుదర్శనానికి. ఆకబురువిని శ్యామల్ పరుగెత్తాడు. మరేం భయంలేదు అని అతనికి ధైర్యంతోచింది. ఒకసారి కింకోసారి రావాలంటే శ్యామల్ హృదయం వప్పుకోటం లేదు. ఆయనమనస్సులో చాలా సంక్షోభం జరుగుతోంది. ఆరోజల్లా భోజనం లేదు. రోగుల్నికూడా చూట్టాని కెళ్ళలేదు. తనరూములోనే కూచొని ఉన్నాడు. కోమలకు కూడా భోజనం లేదు. భర్తను సమీపించడానికి ధైర్యం లేదు. కారణం తెలియరాకుండా వుంది. తన ముఖం చూసినప్పుడింకా క్రోధం, దుఃఖం ఆవరిస్తున్నట్లు కనుపించింది. రాత్రిజరిగిన ఈవికృతఘట్టం ఆమెకు తెలియనేతెలియదు. ఆమెమరణ మెంత చేరువలో ఉన్నదో ఆమెకేం తెలియదు.

మాధురి రెండుమూడుసార్లు వర్తమానంచేసింది శ్యామల్‌ను వచ్చి మాట్లాడి వెళ్ళమని. ఊళ్లో ద్రోహులు తన్ను హత్య చెయ్యాలనుకుంటున్న సంగతి మాధురికికూడా తెలిసింది. ఈవిషయం శ్యామల్‌తో మాట్లాడుదామనుకుంది. అతను రాకపోతే చివరకు తానే శ్యామల్ యింటికి బయలుదేరింది. శ్యామల్ గదిలోనే కూచొనున్నాడు. మాధురి వచ్చింది.

"శ్యామల్!" అన్నది.

శ్యా—వస్తున్నా.

ఎదురుగా వచ్చాడు శ్యామల్. ఇద్దరు రూములో కూచున్నారు.

మా—అట్లా వున్నావేం యివ్వాళ?

క్రోధంతో పొంగిపోయిన ఆ యెర్రనికళ్లల్లోంచి బొటబొట కన్నీళ్లు రాలినై. తన ప్రకృతావస్థ వెల్లడికాకుండా గంభీరంగా "ఏమీ లే"దన్నాడు.

మా—నీకళ్లట్లా వున్నాయేం శ్యామల్? ఒక్కసారి యిట్లారా. నాదగ్గరకు రా. మాధురినిచూస్తే ఉత్సాహంతో వుండేవాడివి. నేనేమన్న నీలేతహృదయాన్ని నొప్పించానా?

శ్యా—లేదు. ఎప్పుడు లేదు. నీవల్లనే నేనింకా ప్రపంచంలో జీవిస్తున్నాను.

అని మాధురిచేతులు తన వక్షస్థలంమీదికి చేర్చుకున్నాడు.

మా—మాకావా ఈపూరిస్థితి? రహస్యంగా ఈ రాత్రికో, రేపో కొంతమంది నన్ను చంపెయ్యాలని తిరుగుతున్నారుట.

శ్యామల్ వికృతంగా చూస్తూ,

"వాండ్ల కేమొచ్చింది? నీవల్ల వాండ్ల కేంబాధ? ప్రపంచానికి సంఘబాహుళ్యమే కావాలెగాని న్యాయంతో పనిలేదు. వెధవ ఆచారంకోసం ఎంతమంది బలి కావాలిపొచ్చింది! శ్యామల్ జీవించియుండగా అంతపని జరుగనిస్తాడా? ముందు శ్యామల్ వధింపబడందే మాధురికంఠం, ఆసుందరకేశభారంచేత వంపుదిరిగినకంఠం-మణిభూషణాది హారాలుగూడా భౌతికభోగాలని నిరాకరించి ప్రకృతిలతాపుష్పమాలికల నలంకరించు నీకంఠం-స్పృశింపగల కూళ యెవ్వడు?" అంటూ ఆవేశంతో లేచాడు.

మాధురి తన ఆపద నంతా మరచిపోయింది. మహారణ్యరూపమైన ఆగ్రామంలో ఈమాత్రపు వివేక మున్నవాడు, మాధు రంటే ప్రేమించేవాడు శ్యామ లొక్కడే. మాధురి శరీరం, బాహువులు, వక్షస్థలం ధైర్యంతో పొంగినై. శ్యామల్ హృదయంలో జరిగే బీభత్సోన్మాదం, కొత్తదనం మలచుకొన్న మాధురి యౌవనవికాసంలో నక్కిపోయింది.

భర్త భోజనంలేకుండా వున్నాడని, అసలు విషయమే తెలియక కాగిపోతోంది కోమల. ఈదారుణమంతా ఎందుకు జరుగుతున్నది? పునీతురాలైన కోమల అకారణంగా యీవిషమావస్థలో ఎందుకు మగ్గిపోవాలె? అంత మహాపరాధం ఆమె యేంజేసింది? ప్రపంచానికున్న విశ్వాసమైన, అనుక్షణం తెలుసుకుంటూన్న, ప్రేమిస్తూన్న తలమీద పూవువలె ఎంచుకుంటూన్న భర్తకు లేకపోయింది ఈనాటికి. కాళ్లమీదనైనాబడి అతన్ని భోజనానికి బ్రతిమాల్దామనుకుంది. కోమల గదిముందరికి వెళ్లింది. ఆమె యింకా లోపలికి పోనేలేదు. "వెళ్ళిపో, అవతలికి"అని శ్యామల్ గర్జించాడు ఘోరంగా. ఒక్కకేకవేసి కోమల క్రింద పడిపోయింది. మాధురి కేమీ అర్థంకాలేదు దాని తత్వం. వెంటనే పోయి ఆమెను లేవదీసి వరాండాలో మంచంమీద చేర్చింది.

చైతన్యమే నశించినట్లుంది ఆమెకు. నెమ్మదిగా శైత్యోపచారాలు చేసింది. ఆమె తేరుకున్నది. మాధురి శ్యామల్ వద్దకు వెళ్ళి "అట్లా చేయటం చాలా పాపం. కోమల చాలా విధేయురాలు. ఆమె పవిత్రమైన వ్యక్తి. ఆమెదగ్గర నేర్చుకోవాలసిన విషయాలుకూడా చాలా వున్నయి." అని మందలించింది. తన అవస్థను చెప్పుకొనుటకది సమయము గాలేదు. మాధురి వెళ్లిపోయింది.

తరువాత శ్యామల్ లోపలికి వెళ్లాడు. కోమల అతని పాదాలమీదబడి వెక్కివెక్కి ఏడ్వటం మొదలుపెట్టింది. "నేనేమైన అవిధేయతగా ప్రవర్తించానా? క్షమించండి. మీకోమల మీకోసం అగ్నిలో ఉరుకమన్నా సిద్ధంగా వుంది" అని యేడ్చింది. శ్యామల్ కాలు విదిల్చివేశాడు. ఆమె అవతల పడ్డది. అక్కడినుంచి లేచిపోయినాడు శ్యామల్.

౮

తనభర్తలో హఠాత్తుగా యింత మార్పెందుకు కలిగింది? ఇదంతా ప్రేరేపించారు? మాధురి ఇట్లా చేసిందా? లేదు. మాధురి చాలా పిది. కోమలంటే మాధురికి చాలాభక్తి. కోమలను రోజు కొక్కసారైన కలిసి మాట్లాడేది. కోమల దృఢసంకల్పం, వినిర్మలమైన ఆమె ను, శాంతము, మాధురికి చాలా గౌరవ పాత్రంగా వుండేవి. కోమలకు ధురిపైన ఏమీ అనుమానం లేదు. తన శీలమునుగురించి గొప్పనమ్మకం న ఆమెకు ఉత్తరం విషయం స్మృతికే రావటంలేదు. శ్యామల్ న్నా ఆపత్తు తెచ్చిపెడుతూంటే ఇట్లా ఆవేదనపడుతున్నాడేమో ంది. అయితే తనేం జేసింది? కోమల కేమీ బోధపడటం లేదు.

సుదర్శనాన్ని యిల్లా ఆదరించినప్పటినుండి ఆమె కిన్ని అవస్థలు ంచినై. నిజంలో, చనువుగా వచ్చేవాణ్ణి, చిన్నతనంనుంచి తన వాదరణాలకు పాత్రమైనవాణ్ణి పరభావంతో మాచినదాని కేగతి న్యాయమే అనుకుంటూంది. సుదర్శనాన్ని మాపక చాలారోజు . అతనికి జబ్బు ఎక్కువగా వుందని తెలిసింది. అతన్ని చూతా ని కోమల బండిచేసుకుని తిన్నగా సుదర్శనం మేడదగ్గరికొచ్చింది.

మాధురి సగౌరవంగా వచ్చి ఆమెను తీసుకువెళ్లి సుదర్శనం చేర్చింది. అతని మంచందగ్గర ఒక కుర్చీ వేసుంది. సుదర్శనం దాంట్లో కూర్చోమని సంజ్ఞచేశాడు. సవిచారంగా కోమల కూర్చుంది.

కో—సుదర్శనం! ఎట్లా వుంది నీకంట్లో?

సుదర్శనం ఏమీ చెప్పలేక కళ్లనిండా నీళ్లు తెచ్చుకున్నాడు. స్థితిమాచి కోమల దుఃఖం కంఠంలోనే దిగమ్రింగింది.

కో—నీవు యింతకాలంనుంచి మా యింటికి రానందుచేత ంతా విషాదచ్ఛాయలలముకున్నాయి. ఎన్నడు చనువుతో మంద జేస్తు వాదిస్తూ గంటలకొద్ది గడుపుతావో!

సుదర్శనం గద్గదంతో "కోమలా! నన్ను క్షమించు. నేను చాలా ద్రోహిని. నీమనస్సెంతో నొప్పించాను.

కోమల దీర్ఘమైన నిశ్వాసం విడిచింది. ఆనిశ్వాసంలో సుదర్శనం ంతా సన్నిహితమై కంపమైపోతున్నట్లనిపించింది.

కో:—నేనందుకోసమే వచ్చాను. నా అనాదరణ మనస్సులో తీసివెయ్యి నా సుదర్శనా! పవిత్రమైన నీహృదయంతో నన్ను శపిం మన హృదయాలు భిన్నభిన్నమై నమార్గాలు శాశ్వతంగా నిల్చి నై. నన్ను పూర్తిగా మరచిపో. నే నీప్రపంచమున జన్మించనే నీవు నన్ను చూడనే లేదు. నీయభిలాష తెలిసింది. నాకిపు డేమి గ్యం తోచటం లేదు. నీవు సన్యాసివై, నీసర్వవైభవాలు విడిచి, , నశించడం నేను చూడలేను. నీకొఱకు ఈదేహానికి యిక జెప్పిస్తా. ఈశరీరం, ఒకపవిత్రమైన, నిష్కల్మషమైన ప్రేమో పాసకుని బలిగా పరిగ్రహింపదు. తానే ఆమహావ్యక్తి వికృతావస్థలో ఆత్మార్పణం జేస్తుంది.

సుస్నిగ్ధమైన ఆ మెనోకృత్తి బాష్పపూరితములైపోయినై.

సుదర్శనానికి ఇక జీవితంలో అవసరం తీరిపోయింది. గుండె రాయి అయిపోయింది.

సు—'కోమలా! ఇట్లారా. ఒక్కసారి నీచేయి నాహృదయం మీద పెట్టు. నాజీవితం చాలిస్తాను.' అన్నాడు అవ్యక్తంగాను, అస్పష్టంగాను.

కోమల తొట్రుపాటుతో, భయంతో సుదర్శనం హృదయంపైన చేయివేసింది. సుదర్శనం తనచేతుల్లో ఆమెచేయి అదుముకున్నాడు.


మాధురి సంగతి కలుపుకోరాకుండా వెళ్లింది యింకా రాలేదు.

శ్యామల్ బజారునుంచి యింటికి వెళ్లాడు. ఇంట్లో కోమల లేదు. దాసీని ప్రశ్నించాడు. సుదర్శనంమేడకు బండిమీద వెళ్లారని చెప్పింది. ఇంట్లో అంతా వెతుక్కొని తొట్రుపాటుతో ఒకకత్తిని గుప్తం చేసుకున్నాడు. కోమలతో కాపురంజేసిన ఆయింటిలో యిక పాదం పెట్టదలచుకోలేదు. ఆయింటితో, కోమలతో ఆనాడే ఋణం తీరిపోయింది. భోజనంలేదు. జుట్టంతా దుమ్ముకొట్టివుంది. కాలినడకతో తూల్తూ బయలుదేరినాడు. శ్యామల్‌ను ఇంతమోసం చేయటం, ప్రాణమంతా తనదిగా జేసికొన్న నన్నా యీఘోరం. అంటూ సుదర్శనంయింటికి వచ్చాడు.

ఇల్లంతా శాంతంగావుంది. సుదర్శనం పడుకొనియున్న గదిదగ్గరకు వెళ్లాడు. ఏముంది? అతని పిచ్చి నుస్తిష్కమంతా ఆవరించింది. సుదర్శనం హృదయంమీద కోమలచెయ్యి. తనచేతుల్లో అదుముకొని కండ్లు మూసుకొని వున్నాడు సుదర్శనం. శ్యామల్ వికృతంగా కేకలువేసి బొబ్బరించాడు.

"దుర్మార్గురాలా! ఇంత విశ్వాసఘాతకురాల వని అనుకో లేదు. నీ ఆలోచనలు—యత్నాలు—" అంటూ కోమలమీదబడి కంఠమంతా నులిమేస్తున్నాడు. ఆ మహాసాధ్వి కంఠంలో ఏదో ప్రార్థనము నలిగిపోయింది. జేబులోంచి కత్తి తీశాడు. ప్రమాదం! ప్రమాదం! మేడలోని విద్యుద్దీపాలన్నీ ఒక్కసారి ఆరిపోయినై కర్రెంటునిల్చి. మేడంతా పెద్దఅల్లకల్లోలంగా వుంది. ప్రతిధ్వనించిపోతోంది. ఎవరో అడ్డంగా వచ్చారు. "ఇది మహాపాపం. ఎందు కింతవెర్రి?" అని కత్తి పట్టుకోబోయినారు. రెండునిమిషాల్లోమళ్లీ దీపాలన్నీ వెలిగినై.

ఏముంది? చేతుల్నిండా నెత్తురే. ఒళ్లంతా నెత్తురే. శ్యామల్ బాహువుల్లో మాధురి మెడ తెగి వ్రేలాడుతూంది. శ్యామల్ పెద్దకేక వేసి ఏడుస్తూకూలిపోయినాడు. కోమల మాధురికాళ్లమీదబడి జీవితం చాలించింది. ఈ విశ్వప్రళయమంతా సుదర్శనం మరణశయ్యమీద తేలకండ్లతో పరికిస్తున్నాడు.



౧

అప్పుడప్పుడు వినబడేది—కాళ్లచప్పుడు. పగ లేమీ వినబడేదికాదు. రాత్రిళ్లే చప్పు డవుతూండేది,—ఎవరో గబగబా బంగాళాతోటలోంచి నడిచివచ్చి మెట్లెక్కుతున్నట్టుగా. ఆదుర్దాతో తలుపు తెరిచి చూచేది, ఆ అమ్మాయి. కాని ఎన్నిమారులుచూచినా మోసమే. ఎవ్వరూ కనబడేవారు గాదు. "చిత్రంగా వుందే—" అని వూరుకునేది.

ఎంత ధైర్యంగా వున్నా పగటిపూట ఆవిషయం తల్చుకుంటే గుండె తల్లడిల్లేది. బంగళాకంతకు తను, ఒక ముసలమ్మ తప్ప ఎవ్వరూ లేరు. ముసలమ్మకు తన ధోరణేమో, తనేమో తప్ప యితరవిషయాలు అర్థంకావు; వాటినిగూర్చి విచారించదుగూడాను. అందుచేత ఆ అమ్మాయి వొంటరిగానే ఉన్నట్టు భావించేది. అందులో పగలంతా ఎట్లాగో అట్లా కాలయాపనవుతుంది. కాని రాత్రి వొంటరిగా పడుకుంటే ఎన్నోఆలోచనలు తోస్తాయి. ఎన్నోవిషయాలు జ్ఞప్తికి వస్తాయి. ఎన్నోభావాలు పొడచూపుతై. అవి అట్లావుండగా, అప్పుడప్పుడు—కాళ్లచప్పుడు. చూచేసరికి ఎవ్వరూ ఉండరు. ఇక ఆ అమ్మాయి అపరిమితమైన భయం చెందేదంటే అసంభవమేమీ లేదు.

కాని కొన్నాళ్ల కది అలవాటైపోయింది—కాళ్లచప్పుడు. ఆ అమ్మాయికి రాత్రిపూటలందు కలిగే అనుభవాలలో అదొకటైంది. అయినా కొన్నాళ్లదాకా అర్థం చేసుకోలేదు. చివరకు గ్రహించింది—తన వొంటరితనాన్ని పారద్రోలి, కాపలాయుండేటందుకు అతను రాత్రులందు ఆ ప్రాంతాల తారుమారాడుతున్నా కాబోలని. బ్రతికున్నపుడు అత నామెను ఎంతగానో ప్రేమించేవాడు. ఎంతగానో ఆదరించేవాడు. పంచప్రాణాలు ఆమెమీద ఆధారంచేసుకుని జీవించాడు. ఆ అమ్మాయిని తన హృదయరాజ్ఞిగ గౌరవించేవాడు. అట్లా చేసేవాడంటే ఆశ్చర్యమేమీ లేదు;—అత నొక కవి; ఆనందవాటికలో స్వైరవిహారంచేస్తూ రమ్యగీతిక లాలపించే కవి. అందుచేత అత నా అమ్మాయిని మల్లెపువ్వల్లే చూచుకొనేవాడంటే, అ దతని స్వలాభానికే అయివుంటుంది. ఆ అమ్మాయి నొక మంచి గంధపు మంజూషగా భావించేవాడు. ఆమెను చూచి ఉత్సాహంపొందేవాడు.

ఆవిధంగా ఆఅమ్మాయి అతని భావోత్కర్షానికి మూలకారణమైనదంటే, ఆవిడదికూడా కొంతప్రయత్నం వున్నదన్నమాటే. అతని వుద్దేశ్యం గమనించి, అతనికి వ్యుత్పన్నురాలుగా వుండాలని ప్రయత్నించేది. ఏవిధంగా సంచరిస్తే అతని మనోవీథిలో భావవీచికలు వీచేవో ఆ విధంగానే సంచరించేది ఆపిల్ల.

అట్లా ఒకరిలో ఒకరు విలీనమైపోయి రాయంచలల్లె జీవితపథాల్లో విహరించేవారు. స్వచ్ఛమైనప్రేమ వారిది; నిర్మలమైన వాత్సల్యం వారిది;


* * *

౨

అనుకోనిదే తటస్థించింది ఆపద. కల్లోనైనా వారనుకోలేదు అట్లా జరుగుతుందని. తెలిసివుంటే ఏంచేసే












౧. శ్రీ తోట నరసయ్యగారు (కీ) ౨. శ్రీ పాలడుగు సుబ్బారావుగారు (కీ) 3. శ్రీ ముట్నూరి కృష్ణారావుగారు (కీ)
౪. శ్రీ వారణాసి వెంకటాచలంగారు ౫. శ్రీ పిన్నమనేని వీరయ్యచౌదరిగారు.



౧. శ్రీ జనస్వామి నారాయణగారు (కీ) ౨. శ్రీ కన్నిగంటి కోటిసూర్యంగారు (కీ) ౩. శ్రీ మన్యం నమశ్శివయ్యగారు (కీ) ౪. శ్రీపాలేపెద్ది [illegible] మూర్తిగారు (ఎ) ౪. మాచిభట్ల ప్రభాకరశాస్త్రిగారు (ఎ) ౫. శ్రీ కొల్లి సుబ్బయ్యగారు(కీ) ౬. శ్రీ ఏలేశ్వరపు ఆంజనేయులుగారు(కీ) ౭. శ్రీ [illegible] రాఘవయ్యగారు(కీ) ౮. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్యగారు(కీ) ౯. శ్రీ నూరపనేని వెంకటరత్నం చౌదరిగారు(కీ) ౧౦. శ్రీ డా. ఏ. బి. నాగేశ్వరరావుగారు(కీ) ౧౧. శ్రీ కై. సుబ్రహ్మణ్యంగారు(కీ) ౧౨. శ్రీ వక్కలంక సుబ్బరావుగారు(కీ) ౧౩. శ్రీ దేవులపల్లి సూర్యనారాయణమూర్తిగారు(కీ)

ర్ మన మూహించలేం. కాని పర్యవసాన మేమి టే—అతను ఆకస్మికంగా చనిపోయినాడు. అంతటి , అంతటి ప్రియుడు, మరణించాడు. అతను,ఆఅమ్మాయి సి సంతోషంతో నిర్మించే ఆనందమాల పూర్తిగాక నుపే పెరిగిపోయింది.

తనలో ఒకభాగం విడిపోయినట్లుగా విలపించింది. తా శూన్యంగా కన్పించింది—ఆఅమ్మాయికి. భావి కమంతా పెద్ద వారాన్ని ధిరూపం దాల్చి ఆమెముందు ంచింది.

ఇక ఆఅమ్మాయికి మరోలోకం లేద; మరోఆసక్తి ; మరోధోరణిలేద; అంతా గతించిన ప్రియుని స్మర సమసిపోయింది. ఎప్పుడూ అతన్నిగూర్చి విచారిం ; కళ్ళు చెల్లిపడ్డాయేమో యన్నట్లుగా ఏడ్చేది; విధిని చేది; దేవుణ్ణి దూరేది. ఒకప్పుడు తనంతటి అదృష్ట లాలు, సౌఖ్యవంతురాలు లేదని ఆనందించింది. ంతా మాయమైపోయింది. ఒక్కతే జీవితం గడ వచ్చింది. అది ఆమెకు భయం.

అ గాకుండా, అంత పెద్దబంగళాకు ఆమె ఒక్కతే. దూరంగావుండి, శాంతవాతావరణ ముంటేనే కవితాధోరణి రా దనే నమ్మికతో అతను ఊరికి లు అందమైన బంగాళా కట్టించాడు. దాన్ని అందంగా రించాడు. అందులో తను, ఆఅమ్మాయి అందంగా గడిపేవారు. అందులోనే యిప్పు డా అమ్మాయి బరిగా వుండవలసివచ్చేసరికి కష్టమైంది. కొంత ధైర్యం కుని ఉంటూంటే అప్పుడప్పుడు రాత్రిసమయాల్లో చప్పుడు వినబడేది. తనప్రియుడు తనని చూడ్డానికో, తోడుండడానికో వస్తున్నా డని సమన్వయంచేసు ఆ చప్పుడికి అలవాటుపడ్డది ఆ అమ్మాయి.

ఇదంతా యింట్లోవుండే ముసలమ్మకు లేశమైనా దు. * * *

3

కాలం జరిగిపోయింది. ఉషస్సులు, ఉగాదులు పోయినై. బంగాళాలోని చెట్లు యథాప్రకారంగానే చిగురుస్తున్నై. మామూలుగానే సూర్యుడు తన బంగారు కాంతితో బంగాళాని ముంచివేస్తున్నాడు.

అంతకంతకు అతన్నిగూర్చి తలపోయడమే తగ్గిం చింది. ఇంకా కొన్ని నెలలు జరిగినతర్వాత స్మరించడమే మానేసింది. తన మామూలుధోరణిప్రకారం సంగీతం, సాహిత్యం కృషి జేసేది. రాత్రి అడుగులచప్పుడు వినిపిం చేదికాదు. ఆ అమ్మాయిదృష్టిలో అది అంతరించింది. అతనే అంతరించినప్పుడు, యిక అదా మిగిలేది?

* * *

కేవలం చిన్నపిల్ల ఆ అమ్మాయి. పద్దెనిమిదేండ్లు నిండాలేవు. దురదృష్టంవల్ల జీవనభారం విరుచుకు మీద బడ్డదిగాని లేకపోతే ఆనందప్రేంఖలో ఊగుతుండవలసిన పిల్ల.

ఆనాడు లోపలంతా ఉక్కగావుండడంచేత కాస్త చల్లగాలి పోసుకుందామని బంగాళా ముందుతోటలో పచారుచేస్తోంది. వెన్నెలకెరటాలు తోటనంతా ముంచి వేస్తున్నై. నడుస్తూ ఆమె చంద్రకాంతపువ్వులు చెండు గ్రుచ్చుతోంది......తటాలున తల పైకెత్తి చూచింది... గేటు తెరచినట్టుగా శబ్దమైంది. నిదానించి చూచింది...

"......వున్నాడా?" అన్నాడు ఆ వచ్చినతను.

ఆఅమ్మాయి తెల్లబోయింది.

"......వున్నాడా?" అన్నా డతను మళ్లీ.

తెల్లనిసూట్ వేసుకున్నాడు. చేతులో చిన్న పోర్టుమాంటో వ్నది. నడుస్తూ బంగాళావరాండా మెట్లు సమీపించాడు.

"కూర్చోండి"......అని ఆ అమ్మాయి కొంచెం వెనక్కి వెళ్లింది.

పోర్టుమాంటో ప్రక్కనపెట్టి, సోఫాలో కూర్చుని సిగరెట్ ముట్టిస్తూ "క్షమించండి" అన్నాడు.

"పరవాలేదు. ఎక్కడినుంచి రావడం? ఎందుకు ....?"

"నేను, అతను చిన్నప్పటినుంచి స్నేహితులం. నేను అతనిపెళ్లికి కూడా వచ్చాను, మీకు జ్ఞాపకంలేదూ?

అప్పుడే చూచా మిమ్మల్ని. మళ్లీ చూడలేదు. అతను మాత్రం ఏడాదిక్రింద కాంగ్రెస్‌లో కలుసుకున్నాను. ఇప్పుడీ వూరు పనుండివచ్చి, యితనుండగా మరొకచోటబసచేయడ మెందుకని సరాసరి యిక్కడికే వచ్చాను.....ఏంజేస్తున్నాడు. బయటికివెళ్లాడా?" అన్నాడు ఒక్కగుక్కలో.

ఆ అమ్మాయి చలించింది. పూర్వమంతా ఒక్కమారు తళుక్కుమని మెరసింది, ఆమె హృత్ఫలిలో. ఏమీ చెప్పలేక నిలబడిపోయింది. ఇంతలో నిప్పుపుల్లగీసి రిస్టు వాచివంక చూచాడు అతను. ఆ కాంతిలో ఆతని ముఖం తళతళ్లాడింది. కళ్లకు పాన్సునేజోడు వుంది. పాతికేళ్లుండ వచ్చు నతనికి.

"లోపలికి వెళ్లి విశ్రమించరమ్మా. ప్రయాణంలో బడలిక....." అన్నది.

"అత నేడీ, యిప్పుడు వస్తాడా?"

"అదిగో అల్లా వెళ్లవచ్చు. ఆగదిలోకి పదండి..."

ఆతని కేమీ అర్థమైందికాదు. అతనిమాట ఎన్నిమార్లు అడిగినా తటస్థంగావుండి మాట మార్చివేస్తోంది. ఆమె ఆతనిభార్యని అతనికి గుర్తుంది. సరేననుకొని యింట్లోకి ప్రవేశించాడు. హాల్లో పెద్ద లామింగ్టనులైటు వెలుగుతోంది. కుర్చీలు, సోఫాలు, బల్లలు అన్నీ పూలతో నిండివున్నాయి. ఆహాలు దాటి లోపలిహాల్లో ప్రవేశించి కుడివైపునున్న గది జేరాడు. లోపల వాషింగ్టనులాంపు ఉన్నది. గదిఅంతా సువాసనమయం. ఒకప్రక్కను దోమతెర దిగవేసిన పందిరిమంచం ఉన్నది. మధ్య చిన్న టీపాయ్‌మీద రాధాకృష్ణులు రాతివిగ్రహం ఉన్నది.

సూటువిప్పి, పైజామస్ తొడుక్కున్నాడు మిత్రుడు. ఎదురుగావున్న అద్దంలో చూసుకుంటూండగా ఆ అమ్మాయి ప్రవేశించింది. తెల్లని సిల్కుచీర కట్టుకుంది. బోడీస్ తొడుక్కుంది. సంచీజడవేసి చివర రిబ్బనుతో కట్టేసింది. మెళ్లో ఒక్క లాంగ్ చైన్‌మాత్రం వున్నది. దీపంకాంతిలో ఆమెముఖం మెరసింది. మిత్రుడు వెనక్కు తిరిగి చూచాడు. పూర్వం ఆమెను పెండ్లికిచూచినదానికీ యిప్పటికీ చాలా వ్యత్యాసం వున్నది. నిలువెల్లా చూచాడు.

ఇంతలో ముసలమ్మ 'టీ' ట్రే తెచ్చి అక్కడ బల్లమీదపెట్టి వెళ్లిపోయింది. రెండుకుర్చీలు దగ్గరగా లాగింది ఆ అమ్మాయి. ఒకదాంట్లో తను కూర్చుంది. రెండో దాంట్లో అతన్ని కూర్చోమన్నది. అతను కూర్చున్నాడు.

"పుచ్చుకోండి" అని అన్నది చిరునవ్వుతో

"అత నేడీ?"

"పుచ్చుకోండి, చల్లారిపోతుంది"

"అతను.....?"

"వస్తారు, కానీండి"

ఇద్దరూ టీ పూర్తిచేశారు, ఒకరివంక ఒకరు చూచుకుంటూ.

"మిమ్మల్ని చూసి రెండేండ్లయింది..." అన్నాడు మెల్లగా.

ఆమె సిగ్గుపడ్డది. బుగ్గలు ఎర్రబారినై. "కావచ్చు" అన్నది కోమలంగా.

"అప్పుడింత అందం......"

"అయితే మీరు ఏమి చేస్తూంటారు?"

"మొన్న నే ప్రాక్టీసు పెట్టాను, మద్రాసులో"

"మద్రాసులోనా?"

"అవును. బీచి అది హాయిగా వుంటుంది."

"అవును, నిజమే. ఎవరోరుంటున్నారు, అక్కడ"

"ప్రస్తుతం నేను, వంటవాడు, పెండ్లిఅయేదాకా." అన్నాడు చిరునవ్వుతో.

ఆమె నవ్వింది.

ముసలమ్మ వచ్చి భోజనానికి రమ్మంది. ఇద్దరూ లేచివెళ్లారు.

* * *

భోజనంచేస్తూ "అత నేడీ?" అన్నాడు.

"వస్తారులెండి, కానీండి" అన్నది ఆ అమ్మాయి

* * *

రాత్రి గడచిపోయింది. తెల్లవారి కాఫీ త్రాగుతూ "అత నేడీ?" అన్నాడు.

"వస్తారు, కానీండి" అన్నది మామూలుగా.

* * *

౪

అతిథిమిత్రుడు వచ్చి నాలుగురోజు లైంది. "అత నేడీ" అని అడుగుతూనే ఉన్నాడు. "వస్తారు లెండి" అని ప్రత్యుత్తరమిస్తూనే ఉన్నది.

"చాలా వింతగా ఉన్నదే" అనుకునేవాడతడు.

ఆమె అట్లాగే అనుకునేది.

* * *

సాయంకాలం 'టీ' త్రాగి యిద్దరూ గదిలోనే కూర్చున్నారు. వరాండాలోనికి తెరుచుకున్న ద్వారానికి లేసుతెర వ్రేలాడుతోంది. బయట అంతచీకటిగా లేకపోయినా, లోపల చాలాచీకటిగా వున్నది. అయినా, దీపం మాట వారిద్దరిలో ఒక్కరూ అనుకోలేదు. ఏదో ఆలోచనలో బడ్డారు. తటాలున అన్నది ఆఅమ్మాయి: "మరి, మరి, మీకు వొంటరిగావుండడం కష్టంగాలేదూ, మెడ్రాసులో?"

అట్లా అడుగుతుందని అతడనుకోలేదు. ఏమి చెప్పడానికీ తోచిందికాదు; అయినా చెప్పకతప్పదు.

"నిజమే. ఉంటుంది. ఆ అనుభవం ప్రస్తుతం మీకుకూడా వున్నట్టుందే?" అన్నాడు సమాధానంగా.

"అయితే యిద్దరం కలిసి వొంటరితనాన్ని......"

గభాలున గదిలో ప్రవేశించి గాలికెరటం ఆ మాటల్ని చెదరివేసింది.

"ఏమిటి, అంటారు?" అన్నాడు.

"ఇద్దరం కలిసి.........చప్పుడు, చప్పుడు...... వచ్చాడు, వచ్చాడు."......అని అవ్యక్తంగా కేకలేస్తూ భయంతో అతన్ని గట్టిగాపట్టుకుంది.

అతని కేమీ తోచిందికాదు. శరణార్థి యైన ఆ అమ్మాయిని అతను కౌగిట్లో గట్టిగా దాచిపెట్టి— "భయంలేదు. ఏదోచప్పుడు. ఏమీలేదు." అన్నాడు.

"కాళ్ళ చప్పుడు, కాళ్ళ చప్పుడు. వచ్చాడు, వచ్చాడు." అన్నది రుద్ధస్వరముతో.

అతను నాలుగువైపులా చూచాడు. నాలుగు మూలలా పరికించాడు. ఎవ్వరూ లేరు. కాళ్ళూ లేవు; చప్పుడూ లేదు.

"ఎవ్వరూ లేరు. పీడకలలో వాస్తవాళ్ళ కాళ్ళ చప్పుడు, బహుశా. భయం లేదు." అంటూ ఆమె భుజాన్ని నిమిరాడు.

ఆమె తల అతని వక్షస్థలంమీద ఆనుకుంది. చేతుల్తో కళ్ళుమూసుకున్నది.

ఇంతలో ముసలమ్మ లైటు తెచ్చి అక్కడపెట్టి వెళ్ళిపోయింది. పిల్లని గమనించలేదు.

లైటువెల్తురు చూచి ఆ అమ్మాయి గభాలున అతని కౌగిట్లోంచి లేచి పెడమొహం పెట్టి నిలబడ్డది. వెంట్రుకలన్నీ చెదరినై. చీర నలిగింది.

"ఎవ్వరూ లేరు. చూడు" అంటూ అతను ఆమె చెయ్యి పట్టుకుని వరాండాలోకి పోయి చూచాడు. ఎవ్వరూ లేరు. ఆమె కళ్ళల్లో బెదురు ఇంకా తగ్గలేదు.

ఆ అమ్మాయి వరాండా పిట్టగోడ నానుకుని నిల్చున్నది. అతను ఆమె ప్రక్కగా నిలబడ్డాడు. మల్లెపందిరిగున్న ద్రాక్షపందిరిలోనుంచి వెన్నెల వారిమీద పడుతోంది.

"ఎందుకంత భయం......ఎవరు వచ్చారని?"

"అతను. అతను......" అంటూ అతని చేతిని గట్టిగా పట్టుకుంది. తిరిగి బెదిరిపోతుందేమోనని అతడామెను రెండుచేతుల్తో పట్టుకున్నాడు. ఆఅమ్మాయికూడా తన రెండుచేతుల్తో అతన్ని పెనవైచింది. మరి అయిదునిమిషాలవరకు అదే పోజు.

* * *

ఆ అమ్మాయికి యిక కాళ్ళచప్పుడెప్పుడూ వినబడలేదు.

* * *

సావిత్రీ సతీత్వము

శ్రీమతి కనుపర్తి వరలక్ష్మమ్మగారు

౧

మన దేశమునందు సావిత్రీచరిత్రము నెఱుగనివారు లేరు. పిల్లలాడెడి ఆటపాటలు, పామరులాడెడి వీథినాటకములు, హరిదాసులు జరిపెడు హరికథాకాలక్షేపములు, విద్యాధికులాడెడి ఆంగరంగవైభవోపేతములగు సుప్రసిద్ధనాటకములు, సినిమాలోని మూగబొమ్మలు, వేయేల - ప్రజారంజకములగు ప్రతికాలక్షేపమునందును సావిత్రీచరిత్రము సర్వితసర్వాణముగా ప్రజలచే గౌరవింపబడుచునే యున్నది. ఈవిధముగా నవ్యక్తులగు బాలబాలికలాడెడి ఖేలనములు మొదలుకొని కళాప్రవీణుల నాట్యపరిషత్తులవఱకును నెల్లరచే పూజ్యతమముగా నెన్నబడుచున్న ఈ సావిత్రి చరిత్రమునందు గల విశేషమేమి? ఆమె పాతివ్రత్యమహిమచే దండధరుని దర్శించి పెనిమిటి జీవములను గొనివచ్చుటయేనా? ప్రజలకు పరిచితమగు విషయమిదియేకాని సావిత్రీచరిత్రమును పరిశీలించినచో నింతకంటె నధిక విషయములుగూడ కలవు. ఏవ్యక్తి జీవితమునందైనను మనుజుల నధికముగా నాకర్షించునది యావ్యక్తియొక్క అపూర్వత్యాగమే. త్యాగముకంటె ప్రజాహృదయము చూఱగొనగల విషయము మానవ జీవితములో వేఱొండు లేదు. అట్టిత్యాగము సావిత్రిజీవితమునందు మిక్కిలి పిన్నవయస్సుననే ప్రదర్శితమైనది. మఱియు అవివాహితలు, వివాహితలు, పూర్వసువాసినులనని ముత్తైదువలుగా నున్న స్త్రీజాతికంతకును నాదర్శనీయములగు విషయములు పెక్కులుగూడ నామె చరిత్రమునందు గలవు. ఆవిషయము లెట్టివో, భారతములోని సావిత్రీచరిత్రముతో పరిచయము కలుగజేసికొను మనించుక పరికింతము.

మద్రదేశాధీశ్వరుండైన అశ్వపతియను రాజేంద్రుడు పదునెనిమిదేడులు సావిత్రీదేవినిగూర్చి తపంబుచేయ జనించిన తనయ సావిత్రి. ఇట్టి కలుగకకలుగక కలిగిన బిడ్డను తలిదండ్రు లెంత గారాబముగా పెంచుదురో చెప్పవలయునా? సాధారణముగా గారాబముచేసిన పిల్లలు చదువురాని మంకుపిల్ల లగుదురు. కాని సావిత్రి కట్లు విద్యావినయములకు కొఱతగాలేదు. సర్వవిషయములలో అసదృశ యనిపించుకొనినది. తమ కొమార్తె మంచి విద్యాబుద్ధులుకలది కావలయుననిన తలిదండ్రుల కామె తొలుత సంతసముకూర్చెను. కాని తరువాత విచారకారణ మయ్యెను. ఏలనన, ఇంత మంచిబాలకు తగినవరుడు కొరతవలయునుగదా! లేకున్న ఆమె విద్యావినయములు అడవిగాచిన వెన్నెలయేగదా! కావుననే

"కోరి జనపతి వినవార్తిమోతు జూచి
గుణవయోరూపముల కనుకూలుడైన
భర్త నెమ్మయి దీనికి బడయువాడ
నొక్కయనియెందు విచారమెంతో"

౨

ఇట్లుండ నొక్కనాడు నారదమహర్షి అశ్వపతిగృహాంగణ కరుదెంచి యారాజేంద్రునిచే సత్కృతుండై యుచితప్రసంగము చేయుచున్నాడు. ఆసమయంబున రాకుమారియగు సావిత్రి నెచ్చెలిపిండుతో వచ్చి తండ్రికి మ్రొక్కినది. మహారాజగు అశ్వపతి కాపుత్రికామణిపై ప్రగాఢవాత్సల్యము. కాన పాదముల కెరగిన కొమార్తెను ప్రేమంబున లేవనెత్తి తల నిమురుచు, వన్నునిమురుచు ప్రక్కను కూర్చుండబెట్టుకొనినాడు. వివాహయోగ్యయైన కన్యను గాంచినప్పుడీ బాల కెక్కుడైన తగిన వరుని జూచితివా యని ప్రశ్నించుట సాధారణమేగదా! అటులనే నారదమహర్షి వివాహయోగ్యయైయున్న సావిత్రి నరసి "ఇక్కన్నియం దగిన వరున కొసంగక యిట్లేల యునిచినాడ" వని యశ్వపతిని ప్రశ్నించినాడు. అందులకు జవాబుగా అశ్వపతి తానక్కడక్కడ విచారించిన సంబంధములనేవి రుచి పెట్టలేదు. మఱియు కన్యకు స్వాతంత్ర్య మిచ్చినంతనే కులమును, విద్యయు చూడక ఎవడు చక్కనివాడుగా నున్న, వానినే వరించునని యీకాలపు పూర్వాచారపరాయణులవలె భయపడి విపరీతవాదమునుగూడ సేయలేదు. విద్యావినయసంపన్నయగు తన కుమారి యనురూప వరుని వరింపజాలునని యాయనకు దెలియును. కాన నారదుగాని సమక్షమున నాతడు సావిత్రిం గని

"తల్లి! నీగుణరూపవృత్తముల కెందు
దగిన వరు నీవ యిమ్ముగ వడసి నెమ్మి
నీమనస్సున కెక్కిన నృపకుమారు
గోరి వరియింపు మిదియ నాకును బ్రియంబు"

అని యింపుమీర బల్కినాడు. చూడుడు అశ్వపతి ఉచితజ్ఞత! 'నీగుణరూపవృత్తములకు దగిన నృపకుమారు నీవ విచారించుకొనుము,' అనినాడు. 'నీగుణరూపవృత్తముల' కనుటచే నీవుమంచి గుణవంతురాలవు గనుక అట్టి గుణవంతునే విచారించుకొనుమనియు, 'నృపకుమారు' డను

చే అతడితరకులజుడు కాగూడదనియు, తండ్రి తన యభిప్రాయమును ల్లడించినాడు. ఇదియొకవిధముగా భావగర్భితమైన సలహా. అంత ంటె విపరీతాధికారమును తనతిలపై వేసికొనలేదు. తండ్రియైనవాడు న్యాక్షేమార్థి గనుక యుచితానుచితములను మృదులముగా తెలియజెప్ప లయునుగాని కన్యయనగా తనయింటగల జడవస్తుసముదాయము లో నొకటియనియు, తనసొత్తయిన ఆపదార్థమును తానేవిధముననైన ంకుశముగా వెచ్చబెట్టవచ్చుననియు సావిత్రితండ్రి భావింపలేదు. హా! నేటి తలిదండ్రులకును నాటి తలిదండ్రులకును ఎంతవ్యత్యాసము!

తండ్రి యిట్లు చెప్పగనే కన్యకాసహజమైన బిడియ మింతయు విత్రి నావరించినది. కాని వరనిర్ణయభారము ఉచితజ్ఞుడగు తండ్రి తనపైనే యిడుటచే సావిత్రి సిగ్గు నించుక దొలగించుకొని తాను ంచిన నృపకుమారుని నామధేయ మెఱిగించి యాతని తండ్రియగు ద్యుమత్సేన మహారాజు వైరివశుడై రాజ్యహీనుడును విగతనేత్రుడును నై భార్యాసహితముగా కాననమున వసించుచున్నాడనియు, అయినను నాతనినే వరియింతుననియు దృఢముగా బల్కినది. ాగ్త్రి యొక్క అభిప్రాయము తెలియగనే మద్రభూవిభుడు నారదుని కజూచి, "సంయమీంద్రా! మాసావిత్రి చెప్పిన చిన్నవాడు ినవాడేనా?" అనినాడు. తత్క్షణమే నారదుడు, "రాజేంద్రా! సావిత్రి వరించిన రాజకుమారుడు ద్యుమత్సేనుని తనయుడైన త్యవంతుడను వాడు. నిత్యసత్యవాదియగుట సత్యవంతుండన ప్రసిద్ధు డాడు. ఆతని విద్యాగుణరూపశీలవిశేషంబు లసదృశములు" అని నారదుడు చెప్పుచుండగనే అశ్వపతిమోము మంతిగా వికసించినది. విత్రిసంతోసము మేరలుమీఱినది. కాని సత్యవంతునిగూర్చి చెప్పుట దమున కింకను పూర్తిగాలేదు. కాన తుదివాక్యముగా నాతడిట్లు పల్కెనాడు: "వానియందు నీకు నొక్కటి గలదు. నేడు మొదలుగా ఒక సంవత్సరంబునకు మృతిబొందు. ఇది నీకుజెప్పవలయుటజేసి ప్రతిని". అశ్వపతి గుండె లవిసిపోయినవి. ఆయువు స్వల్పుడుకాని వాని ఎన్ని యోగ్యతలున్ననేమి? అట్టియల్లుని గోరెడి మామ యెందైన కునా? కాన కూతుమొగంబు జూచి, "తల్లీ! ఇమ్మహాత్ముండు సనాస్యంబు లెఱుంగు. ఈతనివచనం బమోఘంబు. నీకు నట్టివరుం ఒండొక్కవరుని వెదకికొమ్ము" అని పల్కినాడు అశ్వపతి.

దేవరహస్యవేదియగు నారదమహాముని తానువరించిన నృపకుమారు ఒక్కవత్సరంబుకన్న నెక్కువాయువు లేదనుచున్నాడు. అట్టి అల్పాయుష్కుని వరింపనేల? వేఱొకని వరింపుమని తండ్రి హితము జెప్పుచున్నాడు. తన మనంబో, ఇదివఱకే సత్యవంతునియందు లగ్న మై. తా నిప్పు డేమి చేయవలయును? సావిత్రి కిది యగ్నిపరీక్ష. సత్యవంతుడు రాజ్యచ్యుతుడై దారిద్ర్య మనుభవించుచు కాననంబున వసించుచున్నాడు. విద్యావినయసంపన్నుడగు నాతనియందుగల దారిద్ర్య మామె లెక్కసేయలేదు. కాని, ఏరాజకుమారుడు గుణరూప విద్యావిశేషంబుల నసమానుడని తాను వరింప నెంచెనో, ఆతనితోడి సాంగత్యము తన కొక్కవత్సరమైనను లేదని నారదమహాముని దృఢంబుగా బల్కుచున్నప్పు డేమిచేయవలయును? ఆతనిని పెండ్లాడుట వైధవ్యమును కొనితెచ్చుకొనుటగాని వేఱొండు కాదుగదా! మాచిమాచి దుర్భరమైన వైధవ్యావస్థ తలపై వేసికొను టెట్లు? కాని యీ భవిష్యదాపదలను తలంచి సావిత్రి భీతురాలు కాలేదు. తనమనం బిదివఱకే సత్యవంతునకు సమర్పింపబడియుండుటచే బాహ్యతంత్రమగు వైవాహికక్రియ జరుగకున్నను తా నాతనిని పెండ్లాడినట్టులే. అట్టిచో నాతడు విగతజీవు డయ్యెనేని తాను భర్తను గోల్పోయినట్టులే. అట్టిచో వివాహతంత్రము జరుగకుండ నాపిన ఫలమేమి? మనోవృత్తవాగ్వృత్తక్రియావృత్తములలో నుత్కృష్టమైనది మనోవృత్తమే. కాన తనచే వరింపబడిన రాజకుమారుని జీవిత మత్యల్పమని తెలిసియు మఱొకని వరించుటకై యత్నింపక సావిత్రి తండ్రింగని,

"వినుము మనోవాక్కాయము
లను మూడు దెఱంగులందు నంతఃకరణం
బనఘ ప్రధానము గావున
మనమున నే గొన్న భర్త మానంపగునే!

కాన సత్యవంతుం డెట్టివాడైన నగుంగాని యే నింక నొరుల వరియింపను" అని పల్కినది. త్రికరణములందును శ్రేష్ఠమైన మనంబునకు సావిత్రి యిచ్చిన ప్రాధాన్యము ప్రశంసనీయమైనది. అది తండ్రికి గూడ ధర్మయుక్తముగనే తోచినందున కాదనజాలకపోయినాడు. కాని అల్పాయుష్కుడగు వరుని దలంచిన మనస్సు తల్లడ మందుచున్నది. కాన నేమియు తోచక మద్రేశుడు 'కన్యనిశ్చిత మిట్లున్నది; వరుని యాయు విట్లున్నది. ఇక చేయవలసిన దేమి?' అని ప్రశ్నించినట్లుగా నారదునివంక జూచినాడు. నారదుడుమాత్ర మేమిచెప్ప గలడు? ధర్మయుక్తములైన సావిత్రి వచనంబులు ధర్మవిదుండగు నారదుడుమాత్రము కాదనగలడా? కాన సావిత్రిని ప్రశంసించుచు,

"మానముల ప్రోక నీ యనుగుకూతురు దీనితలంపు మాన్పగా
మనకు నశక్య మింక ననుమానము లేల నరేంద్ర యింతి జ
య్యన నృపసూతి కిమ్ము కమలాననచేసిన పుణ్యగౌరవం
బుననయినం ప్రియుండు పరిపూర్ణచిరాయురుపేతుడయ్యెడున్.

ఆమెచేసిన సుకృతము మంచిదైన అతడే బ్రతుకును. ఇచ్చివేయు"మని నారదుడు ఆమె అభీష్టమును ఆమె తండ్రిమీదనే వేసి వెళ్లిపోయినాడు. అశ్వపతియు కొమార్తెయిష్టప్రకారము వర్తించుట కనుమతించినాడు.

అహా! అశ్వపతి ఓర్పు, నేర్పు, ఔదార్యము! ఎంత సంస్తవనీయములో కనుడు! బాలిక వివాహవిషయములో కన్యకంటె తన కెక్కువ బాధ్యత లేదని యాతడు క్రియారూపముగా జూపుచున్నాడు.

తొలుత కొమార్తెకు వివాహవిషయములో సంపూర్ణమైనస్వాతంత్ర్య మిచ్చినాడు. ఆమె వరించిన రాకుమారుడు దైవికముగ రాజ్యవిహీనుడును దరిద్రుడును నైనాడు. దానికిని తండ్రి యాక్షేపింపలేదు. తరువాత యాతడైనను అయుష్మంతుడుగా డని నారదునివలన తెలిసినది. అప్పుడుమాత్రము 'అమ్మాయీ! వేఱొకని వరించగూడదా?' అని మాట మాత్రముగా తన అభిప్రాయమును తెలియజెప్పినాడుకాని నిశ్చిత చిత్తముగల సావిత్రి తన యభిప్రాయము వెల్లడించిన వెనుక ఆయన మరల మాటలాడలేదు. చూడుడు, ఎంత ఉచితజ్ఞుడో! ఇట్టిసందర్భమునసే సంయుక్తజనకుడగు జయచంద్రుడు తన కహితుడగు పృథ్వీరాజును సంయుక్త వరింపగా నందులకు గినిసి యామెను పరిపరివిధముల నవమానించి తుదకు కూతు, నల్లుని నాశమొనర్చి, తానును జచ్చి, ఉభయకుటుంబములను నాశ మొనర్చెను. ఇప్పటి మనకాలపు జనకులు ప్రభుత్వదండనకు వెఱచియో, ప్రజలకు వెఱచియో అట్టిహత్యాక్రియలు జరుపకున్నను, కూతురుచెవి మెలివేసి మఱొకనికి తప్పక యిచ్చివైతురు. అయినను ఆబాధగూడ వారికి లేదు లెండు! వారికి కొమార్తె నడుగవలసిన పనియే లేదు. ఒకవేళ అడిగినను సావిత్రివలె విద్యావివేకములు లేని పసిబాలలుగదా ఈకాలపు పెండ్లికూతుండ్రు! వారి కేమి తెలియును? సరి, ఇక ప్రస్తుతాంశమునకు బోవుదము.

3

సావిత్రిని సత్యవంతున కిచ్చుటకు అశ్వపతి నిశ్చయించినాడు. కాని పెండ్లియెచ్చట? నారలుగట్టి పూరలకనంబుగ మృగవనంబులో నున్న యాద్యుమత్సేనమహారాజు కుమారుని వివాహమునుగూర్చి కలనైన తలంచియుండలేదు. భగవంతుడు పెట్టిన పెండ్లిగడియ వచ్చినప్పు డొకరి యత్నము లేకనే పెండ్లిండ్లగుచుండును. శుభముహూర్తము తానే చూచుకొని, ఉభయమంగళసూత్రములు తానే చేయించుకొని, పెండ్లికి కావలసిన సర్వసంభారములు, మంగళవాద్యములు తానే తీసికొని, పెండ్లి కొమార్తెను, పెండ్లి పెద్దలను వెంట నిడికొని క్షాత్రవాపహృతరాజ్యుండును, విగతనేత్రుండును నై కాననంబున తపస్వితి నున్న యాద్యుమత్సేనునికడకు తానే వచ్చినాడు మద్రేశుడైన అశ్వపతి.

ఆకోలాహలంబు విని సంభ్రమంబుజెంది అసందడి యేమియని యోచించుచున్నాడు ద్యుమత్సేనుడు. ఇంతలో అశ్వపతి యాతని సన్నిధికివచ్చి కొమార్తెచే యాద్యుమత్సేనమహారాజునకు నమస్కారంబు సేయించి, 'నాపుత్రికయైన సావిత్రిని మీకుమారున కిచ్చి పరిణయంబుసేయ నాయత్తుడనై వచ్చితి' నని తా నేతెంచిన కారణము చెప్పినాడు. మఱియు 'నీకొమరుడైన సత్యవంతుడును, నాకొమరితయైన సావిత్రియు సాటిలేని గుణవంతులు, సమానరూపవంతులు; ఒకరి కొకరు తగుదురు. కాన ఈవివాహమునకు మీరు తప్పక అనుమతింపవలయు'నని తనయభిప్రాయమును అతఁ డడుగకుండనే అసందిగ్ధముగ వివరించినాడు. ఆమాట వినగనే ద్యుమత్సేనునకు కడు భయమైనది. సావిత్రి కడుసుకుమారి; గోముగా పెరిగినబాల. తలిదండ్రులతిప్రేమంబున లాలించుచుండ, అసంఖ్యాకదాసదాసీజనంబులు సమస్తోపచారంబులు సల్పుచుండ మహావైభవోపేతంబులగు రాజభోగంబుల ననుభవించుచున్న రాజపుత్రి. ఎండకన్నెఱుగని యాసుకుమారకన్యకారత్నము తమకు కోడలినిగా జేసికొనినచో నట్టడవిలోని యీపర్ణకుటీరమునందు తమతోబాటు కాయగసురులు దినుచు నుండజాలునా? ఇట్టి సందేహంబులనేకంబులు మనంబున గలుగుటచే "సుకుమారియగు మీపుత్రికారత్నము మాతోబాటు వనవాసక్లేశముల నోర్చగలదా?" అనినాడు ద్యుమత్సేనుడు. శంకాసంకలితంబులగు నప్పలుకులకు కొమార్తెయోగ్యతయందు పరమవిశ్వాసముగల మద్రపతి తత్క్షణమే యిట్లు ప్రత్యుత్తర మొసంగినాడు:

> "కలిమియు లేమియుఁ గ్రమముగాఁ బరి పొందిన లో జెలంగుచుం
> గలుగుచు నున్కి నీరుల ప్రకారమె లెస్సగ నింతిపట్టునే
> దెలియును జెప్పెదఁ గొనుమతీశ్వర పిన్నయనంగ నేరనే
> కొలదియు గాదు ధీరమతి గూతురు వేర్కొనజాలు పెంపునన్".

మఱియు,

> నీతోడ ఓయ్యమింవం
> జేతోగతి నాపజేసి చెచ్చెరనిట్లే
> నేతెంచితి మత్ప్రార్థన
> బ్రాతిగజేకొనక యునికి పాడియె నీకున్"

అని ప్రార్థించి నిష్ఠురము లాడినాడు. ఇక కాదను టెట్లు?

8

సావిత్రీసత్యవంతుల వివాహము మహావైభవముతో జరిగినది. కూతునకును, అల్లునకును వస్త్రాభరణాదు లనేకంబులు బహుమానంబులుగా నొసంగి సావిత్రి తలిదండ్రులు తమ దేశంబునకు వెడలినారు కాని వనవాసినియగు సావిత్రికి వస్త్రాలంకారము లేల? ఆ చీనిచీనాంబరములు, ఆమణిమయాభరణములు, ఆరాజభోగములు, అనవరసాన్నములు క్షణములో పరిత్యజించి వల్కలాజినవసనయై వడలక అత్తకత్తక్కి భర్తృశుశ్రూషాపరత నున్నది సావిత్రి అకోడలు గావించెడి సముచితోపచారములకును, వినయప్రవర్తనమునకును పరితృప్తమానసులై యానందసాగరమున నోలలాడుచున్నారు అత్తమామలు. పుష్పమిపై నడుగిడియెఱుగని యారాకుమారి మృదులపాదములు ఆశ్రమప్రాంగణమునందలి కఱకు టెసుకపై నడచుటచే నెఱ్ఱగ కందుచున్నవి. జలకలశంబులు గొనివచ్చుటచే యామె భుజాగ్రంబులు నొచ్చుచున్నవి. స్థలభాండపారిశుద్ధ్యకృత్యంబులచే పల్లవసదృశంబులగు నామె కరంబులరుణంబు లగుచున్నవి. కాని సావిత్రికి మనంబున నేని యసంతృప్తి లేదు, విచారము లేదు. పితృమందిరమున సమస్తరాజభోగంబు లనుభవించుచరతి యెట్టి యుత్సాహము, ఎట్టి యానందము ఆమె మోముపై తాండవించుచుండెనో, అట్టియుల్లాసమే యిప్పుడును. మనుజాని కష్టసుఖము

లకు తావలము సేయునది మనస్సుగాని కలిమిలేములుగావు. పరితృప్తమైన మనస్సునకు సుందరకౌశేయములైన నొక్కటే; వల్కలాజినములైన నొక్కటే. నవరసాన్నములైన నొక్కటే; కందమూలములైన నొక్కటే. రాజమందిరములైన నొక్కటే; పర్ణకుటీరములైన నొక్కటే. సావిత్రి యట్టి పరితుష్టచిత్తయగుటచేతనే సుకుమారియయ్యు, వనవాస మామె కానందమునే గూర్చినది.

౫

ఎన్నిపనులు చేయుచున్నను, ఏవిఘ్నముగా వసించుచున్నను, …దుడు చెప్పిన గండపుదినము నేమఱక సావిత్రి లెక్కించుచునే …న్నది. సరిగా గడువుకాలము నాల్గుదినములలోనికి వచ్చినది. పర… భగవతిని ప్రార్థించుటయే కర్తవ్యమని నిశ్చయించుకొనినది. మనోవాక్కాయముల ప్రసక్తింపక యొట్టివారికైన భగవద్భక్తి …వముగదా! కాన సావిత్రి త్రిరాత్రోపవాసవ్రతమునకు బూని… సావిత్రి యుపవాసవ్రత మామెయందత్యంతవాత్సల్యముగల …గారి మనంబును సంచలింపజేసినది. కాన "అమ్మా! ఇట్టి కఠిన…ంబునకేల బూనితి" వని ప్రేమంబున ప్రశ్నించినాడు. కొమరునిపై …న యత్తమామలకుగల వాత్సల్యము సావిత్రికి తెలియును. వారికతడే జీవము. అట్టి వారిప్రాణములకు ప్రాణమైన కుమారుని మృత్యువర్తమానమును వారి కెఱిగించినచో వారప్పుడే యసువులను వీడరా? కాన తన ఉపవాసవ్రతకారణమును వారి కెఱిగింపక "నావ్రతభారం…నకు మీరు చింతింపవలదు. పరమశుభములు గోరి నేను దీనిని బూనితి" నని ప్రత్యుత్తరమొసగినది.

ఉపవాసవ్రతదినములు మూడును గడచిపోయినవి. నాల్గవదినము వచ్చినది. అదినమే తన మైదువతనమును గుదముట్టించు దుర్దినము, నాడు సావిత్రి మిక్కిలి వేకువనే లేచినది. కాని మనస్సులో తుదిలేని సొద. కాలు సాగదు. అత్యంతమైన తొట్రుపాటు. కాని ఆమనస్స…లోని వేదన నొక్కింతయైన నితరుల కెఱిగించుట వీలులేదు. ఎంత బాధయైన మనంబుననే ఇముడ్చుకొనవలయును. క్షమాశీలయగు …విత్రి యాకష్టము నించుకేని బయల్పడనీయక ఎప్పటియట్టులు ప్రాతఃకృత్యములను నిర్వర్తించి యత్తమామలకును, భర్తకును వలయు …పర్యలు గావించినది. మరల దేవీపూజకు సన్నాహపడుచున్నది. కాని …నస్సులోని యారాటముమాత్ర ముడుగుజాడ లేదు. ఏయాపద నున్నదో, ఆయాపదను తొలగించెడు చల్లని యూరటవాక్యము కామెమనస్సు పరితపించుచున్నది. కాని కష్ట మిట్టిదని చెప్పిన …, దాని కెవ్వరైన పరిహారముగాని, ధైర్యముగాని చెప్పుదురు! …యాపద నొరుల కెఱిగింపరానిదిగా నున్నది గదా! ఇక నామె స్వవచనంబు లాడువా రెవ్వరు? నిత్యము అత్తమామలకును, …భాగులగు తక్కిన పెద్దలకును నమస్కరించుట సావిత్రికి వాడుక. వారికి నమస్కరించినది. వారెల్లరు సౌభాగ్యవర్ధనంబుగ దీవించినారు. క్షుధాపీడితునకు రుచ్యాహారమువలె నా పెద్దలయాశీర్వచన మామె కెంతయో ఆప్యాయముగా నుండెను. కాన నాడు పెద్దలను వారి కెల్ల పదింబదిగ మ్రొక్కి, వారిచే పలుమారు 'సౌభాగ్యవతీభవ' యనిపించుకొనినది. 'ఇంతమంది పెద్దల యాశీర్వచనము పొల్లువోవునా? నాసౌభాగ్యమునకు మోసము వాటిల్లునా?' అని తనమనంబున తానే సంతుష్టి నందినది. త్రిరాత్రోపవాసవ్రతము పూర్తియగుటచే నాల్గవనాడు పారణముసేయుమని మామగారు సావిత్రికి జెప్పిరి, "నే నీదినము సూర్యాస్తమయమైన వెనుకగాని భు ంపరాదు. నేను వ్రతారంభమున చేసికొనిన నియమ మిది" అని సావిత్రి వాక్రుచ్చినది.

౬

తలిదండ్రుల అగ్నిహోత్రాదికంబులకు సమిత్కుశాదులను, పూజలకు పత్రపుష్పంబులను, ఆహారంబునకు ఫలమూలాదులను తెచ్చుట మునికుమారుల వంతు. సత్యవంతుడుగూడ ప్రాతిరనుష్ఠానంబులు దీఱగనే నిత్య మదియే పని చేయును. కాన నాడును త్రాడు, చిక్కము, గరిడీ, గొడ్డలి మున్నగు వస్తువులు తీసికొని యడవికి బయలుదేరినాడు. నాడు భర్త నొకక్షణమైనను విడనాడుటకు సావిత్రి కిష్టములేదు. కాన తానుగూడ భర్తతో బాటడవి కేగదలంచినది. ముందుగా మగని నడిగినది. "సావిత్రీ! మూడుదినములనుండి యుపవాసముచేసి మిక్కిలి శ్రమగొని యున్నావు. కోరకకోరక నేడడవిజూడ గోరి తేల? ఈదినము మానుము, ఱేపుతప్పక తీసికొనివెళ్లెద" ననినాడు సత్యవంతుడు. "మీరుపోబోయెడి యరణ్యము కడు సుందరముగా నుండునట! దానిని చూడవలయునని నాకు మిక్కిలి కుతూహలముగా నున్నది. ఉపవాసపు బడలిక నా కేమాత్రము లేదు. నా కెట్టులైన ఆయడవిని చూపరా? నాచనవు దీర్పరా!" అని పెనిమిటిని వేడికొనినది సావిత్రి. ఇక ప్రేయసికోరికను నిరాకరించుటకు చిత్రాశ్వునకు బుద్ధిపుట్టలేదు. కాన "అటులయిన మాతలిదండ్రులకు జెప్పి వెళ్లుదము ర" మ్మని భార్యను వారికడకు గొనిపోయినాడు. సతీపతు లిరువురు వారి పాదంబులకు బ్రణమిల్లిన వెనుక సావిత్రి తనకోరిక నత్తమామల కెఱిగించినది. ఎన్నడును, ఏదియు నడుగుట యెఱుగని సావిత్రి నేడు కాననంబును జూడ గోరుటవలన వారును కాదనలేదు.

౭

"సావిత్రీ! ఇదిగో! ఈ కమలాకరంబున రాజహంస లెట్లు విహారంబు సలుపుచున్నవో చూచితివా! అహో! ఈ ఫలవృక్షంబున ఆకులే గానవచ్చుటలేదు; ఎటుచూచిన పండ్లు, కాయలే. ఇదిగో! ఈతీగ నెల్లెడలను విరబూచిన పువ్వులలోని మకరందముత్రావి యీ తేటిదండము లెట్లు ఝుంకారముసేయుచున్నవో కనుము! ఇదిగో! యిటునిటు, దోరపండ్లను తెగతినిన యాచిలుక లెట్లు రొదసేయుచున్నవో!" అని అరణ్యముజూడ నేతెంచిన ప్రేయసికి వేడ్కలు జూపుచున్నాడు సత్యవంతుడు. కాని సావిత్రి కాతనిపలుకులు చెవి

దూరుటయే లేదు. ఆవిపినసౌందర్య మంతకరిత్యక్త కన్నులకు పొడకట్టుట లేదు. చూపినవాని కామోహము లేదు; చూపనివానికి విచారము లేదు, అతడు చెప్పెడుమాటలకు, చూపెడువస్తువునకుగూడ ఒక్కటే అర్థము లేని "ఊ! ఊ!". ఆమె రెండుకన్నులు పెనిమిటిముఖముమీద; ఆమె చిత్తమంతయు రాగల యాపదమీద.

సత్యవంతుడు పండ్లుకోసి గరిడి నింపినాడు. కుశలుకొన్ని త్రుంచి కట్టకట్టినాడు. ఇక కాష్ఠచ్ఛేదనంబు సేయవలయును. ఒకఎండు మానును చూచి కొట్టుటకై గొడ్డలిని చివ్వున పైకెత్తినాడు. కాని వ్రేటు పడలేదు. చేతులు చచ్చుకొనిపోయినవి. గొడ్డలి నేలబడినది. ముఖమున కళ దప్పినది. ఆయాసము పుట్టినది. పాపము! సత్యవంతునికి రావలసిన యాపద రానేవచ్చినది.

"ఒడలువశంబుగాదు భ్రమ నొందినయట్లు మనంబు దూలెడిం
గడునిరంబు శూలవిశిఖప్రకరంబున నొంచినట్టిపి
య్యెడు నిలువంగనోర్వ నొక యించుకసేపు శ్రమంబుదీఱనీ
యెడ శయనింతు"

నని సత్యవంతుడు వచ్చి సావిత్రితొడలపై శిరంబుమోపి వ్రాలినాడు. ఏప్రాణేశ్వరుని యసువుల నిలుప దాను మహావ్రతము సలుపుచున్నదో, ఆప్రాణేశ్వరుడు తన కన్నులయెదుటనే, తనతొడలమీదనే వ్రాలి, సోలి నిశ్చేతనుడైనాడు. ఇక చేయవలసిన దేమి? ఆభయంకరగహనంబున నిక దిక్కెవ్వరు? తన జన్మదాయినియైన భగవతియనుగ్రహ మేమైనది? తన సుకృతవిశేషంబుచేతనైన విభుండు పరిపూర్ణచిరాయురుపేతుడయ్యెడు నని యూహించిన నారదమానితలంపు లేమయ్యె? ప్రొద్దుప్రొద్దుననే లేచి తాను పాదంబులకు బ్రణమిల్ల సౌభాగ్యవర్ధనంబుగ దీవించిన పెద్దల యమోఘాశీర్వచనంబుల ప్రభావం బేమాయె? పరమభక్తితాత్పర్యంబులతో తాను నోచిననోములెల్ల వ్యర్థమై తనకిట్టియాపద తప్పకపోయిన నిక వ్రతాదికంబు లొనర్చిన ఫలమేమి? అనిహతాశంబును, శోకదందహ్యమానంబును నగు చిత్తంబున వితర్కించుచు, వెఱ్ఱిచూపులు చూచుచు అట్టే కూర్చున్నది సావిత్రి.

౮

ఎవరియేడ్పు లెట్లున్న నేమి? దండవిధాయి యయినవాడు తన పనిని తాను చక్కబెట్టుకొనవలయునుగదా! విసిగిగాని, జాలిబూనిగాని తనపనియందు ప్రమత్తుడై చరించిన బ్రహ్మదేవు దూరకొనునా? మంచిహోదాగల ఉద్యోగము పోగొట్టుకొనినచో మరల యెన్నిపాట్లు పడినను వచ్చునా? ఈశటికియుద్యోగముపై కన్నువేసియున్నవారు తత్‌క్షణమే వచ్చి తన్నుకపోరా? కాబట్టి దేవతా-మేజస్ట్రీటైన యమధర్మమహారాజులుంగారు గొప్పవారిని బట్టుటకు గొప్పయుద్యోగియే వచ్చునట్లుపుణ్యాత్ముడైన సత్యవంతునిప్రాణముల గొనిపోవుటకు ప్రధానాధికారియయిన తానే స్వయముగా వచ్చినాడు. నల్లని కాటుకవంటి బలిష్ఠశరీరము, భయంకరమైన తెల్లనికోరలు, కణకణలాడెడి నిప్పుకణికలవంటి ఉజ్జ్వలములయిన కన్నులు, పచ్చని కట్టుపుట్టము, భయంకరమైన నవనము, హస్తంబున నిఖిలప్రాణిచయభీతిదంబగు పాశంబు, ఉద్యోగమునకు దగిన యాకృతి, ఆకృతికి దగిన యుద్యోగము గలిగి జగజ్జనసంత్రాసకరుండైన జముండు సత్యవంతుని జీవహరణార్థంబై యాతని సమీపించినాడు. చేసినయత్నము విఫలమై పోయినది. తన ప్రియపతియైన సత్యవంతుడు విగతజీవుడైన తరువాత తా నింకను బ్రదికినను నొక్కటే, బ్రదుకకున్నను నొక్కటే. జీవములకు జీవమైన జీవితేశ్వరుడు పోయిన వెనుక నామె కింక జీవములపై నాస యేమున్నది? కాలుని కన్నులార చూచినది. భర్తృజీవమును గొని పోవుట గమనించినది. అధికారియైనవాడు కన్నులబడినప్పుడు, అతని నెదరించుటకు జాలనప్పుడు అతని యనుగ్రహమునకై యత్నించుట తుదియత్నముగదా! కాన సావిత్రి తనతొడపైనున్న భర్తృశిరంబు క్రిందనిడి, చయ్యన లేచి యాతనికి నమస్కరించి "బాబూ! తమ రెవ్వరు? ఏంగునిమిత్తమై యిందులకు విజయముచేసితి"రని వినయంబున ప్రశ్నించినది. "అమ్మా, నేను కాలుడను. పుణ్యాత్ముండగు నీభర్త జీవమును గొనిపోవుటకై వచ్చినాడ" నని మెత్తబడినచిత్తంబుతో ప్రత్యుత్తరం బొసగె. సత్యవంతుని జీవమును పాశబద్ధంబు గావించి యముండు నిజదిశాభిముఖుండై సత్వర మే వెడలిపోవుచున్నాడు. సావిత్రి కేమియు దోచదు. చేతులు వడవడ వణకుచున్నవి. గుండెలు తటతట కొట్టుకొనుచున్నవి. కాళ్లు తడబడుచున్నవి. భర్తను గొనిపోవుచున్న దేవతామూర్తి దృష్టిపథమునుండి తొలగిపోవుచున్నాడు. ఎటులైన నాతనికాళ్ల వ్రేళ్లంబడి వేడి విభుని జీవమును రక్షించుకొనవలయునని మనంబున పెల్లారాటము. పాపము! సావిత్రి ఆధర్మమూర్తి నొక్కింత ప్రార్థించి చూడవలయు నను కోరికతో ప్రాణేశ్వరు శరీరం బొకచో దాచి యముని నంటబడించినది.


సావిత్రి తన్ను వెంటాడివచ్చుటను యముడు చూచి, "బాలా, నీవేల నావెంట వచ్చుచున్నావు? ఇకముందు త్రోవ నీకగమ్యము. మరలు వుము"అనినాడు.

" పతులెందు జనిన నచటికి
సతులకు జనవలదె నీ ప్రసాదముననుమ
త్పతిభక్తి శతమునను సం
స్తుతగుణ నాకరుగరాని చోటులు గలవే!

అంతియేకాదు. "సకలమార్గములందును ధర్మమార్గంబు ప్రధానంబు. అట్టి ధర్మంబున కాధారము సజ్జను లని విందుము. అట్టి సజ్జనదర్శనం బెప్పుడు వృథగాదుగావున సజ్జనశేఖరుండవనంజను నీదైన సందర్శనంబున నం బరమశుభంబుం బొందక యేను రిత్తజనంబులతెఱంగున నెట్లు మర లుదు"నని సావిత్రి జముని ధర్మయుక్తంబుగా బ్రశ్నించినది. సావిత్రి ధీవిశేషం బసమానము. అటు లాతనికి ధర్మమార్గం బుపదేశించుచు నాతని యనుగ్రహముపై విశ్వాసమును సూచించుచున్నది. ఇట్లు తన



గుంటూరుజిల్లా ఉప్పుసత్యాగ్రహుల దళము - గుంటూరు
ని. నాయకుడు: శ్రీ ఉన్నవ లక్ష్మీనారాయణపంతులుగారు. శ్రీ బులుసు సాంబమూర్తిగారికి స్వాగతము చెప్పుటకు కొలుసేవమునకుపోవుచున్నా..



౧. గంజాంజిల్లా ఉప్పుసత్యాగ్రహము మొదటిదళము-బరంపురము: నాయకుడు: శ్రీ యర్. యస్. సోమయాజులుగారు, బి. ఏ.,
౨. విశాఖపట్టణము ఉప్పుసత్యాగ్రహము. 3. గంజాముజిల్లా ఉప్పుసత్యాగ్రహము-బరంపురమున ఊరేగింపు.
౪. విశాఖపట్టణము-ఉప్పుసత్యాగ్రహము. ౫. విశాఖపట్టణము-ఉప్పు తయారుచేయుట. నాయకులు: శ్రీ తెన్నేటి విశ్వ
… ౬. విశాఖపట్టణము ఉప్పుసత్యాగ్రహము.

తీధర్మమును ప్రకటించుచు, తన పతిభక్తిని వెల్లడించుచు, యమునకు సాధ్యముకానిది లేదని తన ప్రభావమును వివరించుచున్నది. ధర్మసూత్రంబులును, కరుణారసంబులును నగు సావిత్రి వచనంబులు విని యామె కోరని యుపకారంబు సేయక ముందుకు సాగిపోవ శాల్మ[illegible] యముడు "బాలా, ధర్మయుక్తంబులైన నీవచనంబులకు మెచ్చితిని. కాన నీభర్తజీవము దక్క వేరొక్క వరం బిచ్చెద, వేడు" మనినాడు. తనయభీష్టమైన భర్తజీవితమును తప్ప [illegible]ముం డడగా నుంచి వరం బిచ్చెద ననినందులకు సావిత్రి యాతని [illegible] సంతృప్తచిత్త కాలేదు; అవిశ్వాసమును జూపలేదు. అతని [illegible]త్తానుసారంగా వర్తించుటవలననే యాతని యనుగ్రహమును సంపాదింపనగునని యామె అభిప్రాయము. కాన అతడిచ్చిన వరంబు నుపయోగించుకొనుటకు సావిత్రి నిశ్చయించినది. అయిన తాను కోరవలసిన వరం బెద్ది? [illegible]ను తాను సతీధర్మంబు మీఱరాదు. సాధ్వీమణులకు భర్తకు నవారి సేవ్యులైనవారు అత్తమామలు. కాన నయనవిహీనుండై [illegible]ల్లాడెడి తనమామగారు లబ్ధనయనుడగునట్లు వరంబు కోరినది. "అట్లే యగుగాక!" అని ప్రేతపతి సావిత్రి కోరిన వరం బొసంగి తన త్రోవ పట్టినాడు. సావిత్రియు మరల నాతనిని వెంబడించి నడచుచు

"ఎడపక వాఙ్మనఃక్రియల నేరికి హింసయొనర్పబూన రె
ల్లెడలను దీనులం గరుణ నోర్పడ బ్రోవన మాను రిచ్చచో
గడమవడంగ నీకెదిరి కాంక్షితముల్ దుదిముట్టదీర్తు రె
క్కుడుమది గూర్తు రాశ్రితుల కుగ్గక వినుమిన్నియు సార్వధర్మముల్

నీవెఱుగని దియ్యది
దేవోత్తమ, ధర్మగతుల తెఱగెల్ల భవ
ద్భావాధీనము గుటగా
దే వెలసితి వీవు ధర్మదేవత యనగన్

బుద్ధితోడ ఆయా జీవుల కర్మంబులకు దగిన ఫలమును సమకూర్చు నీవు సమవర్తియని పేరుగాంచితివి. భూతముల యమింపజేయుటచే యముడనంబడితివి. కల్మషముల శమింపజేయుటచే శమనుడవైతివి." యని ప్రేతపతిని పెక్కుభంగుల స్తుతించినది. ఈమాఱు సావిత్రి సద్ధర్మముల నుగ్గడించుచు ఆశ్రితవాత్సల్యమును నిరూపించినది. "వాక్కాయకర్మంబుల నెవ్వరికిని హింసయొనర్పరా" దనినది. దీనులను బ్రోవవలసినదన్నది. ఒకరి యభీష్టమేదైన నీడేర్పదలంచినచో నది పూర్తిగా నలయునట్లుగాని కొఱతలం బెట్టరా దనినది. నీవే ధర్మమూర్తివై నప్పుడు దెలియని ధర్మగతు లేమున్న వనినది. మనోజ్ఞమైన యీసంభాషణ యమునకు సంతసము గూర్చినది. కాన "వ్యాపికోరగుదేవెనను పరహితంబులైన నీసమయ[illegible]లకు" అని మెచ్చి "ఇంకొక వరము వేడు" మనినాడు. వైరులచే నపహరింపబడిన మామగారి రాజ్యము నాతనికి ప్రాప్తించుట ద్వితీయవరముగా సావిత్రి కోరినది. అట్లే యని వైవస్వతుడు [illegible] దయచేసినాడు. సావిత్రి యాతని వెనుక చరణశృంఖలముగానున్నది. మరల ఆగి, "బాలా! ఇక నీవు రావలదు. ఇకముందు మార్గమంతయు దుర్గమంబైనది. నీవటవచ్చు సెలవు లేదు. రాజాలవు." అనినాడు.

"ధర్మాత్ములు దమసలిపెడు
ధర్మక్రియ దప్ప రెట్టి దశలందును మో
హోర్మియు దాపము బుట్టవు
ధార్మికహృదయముల బ్రహ్మధర్మాధ్యక్షా!

ధార్మికహృదయులకు తాపమోహము లుండునా? మోహావేశులగువారు ధర్మానుష్ఠానము సేయగలరా? పాతివ్రత్యమునవలెడు నాకు పతి ననుగమించుట ధర్మమైయుండగా మార్గము సుఖమైనదిగాదని యాతని ననుగమించుట మానితినేని ధర్మమార్గము తప్పినదాన నగుదునా? కాన నాస్వధర్మమైన పత్యనుగమనంబు నెవ్విధంబుననైన, నెట్టిదుష్కరపరంబులందైన మానజాలను." అని సావిత్రి పలికినది. జీవులను శాసించుటయందును, శిక్షించుటయందును వజ్రహృదయుడై ప్రవర్తించెడి దండధరుని చిత్తము సావిత్రి మృదులవచనంబులచే నవనీతసదృశమై కరగి ఆమె దెస కప్రయత్నముగా నాకృష్టంబగుచున్నది. ఆమె ధర్మవాక్యంబులనెడి చిక్కములో బిట్టవలె చిక్కువడిపోవుచున్నాడు యముడు. ప్రకటధర్మవివేకతత్పరయగు నాసాధ్వీమణి యొక్క పరమియ ధర్మనిచిత్తము కుతూహలత జూపినది. "బాలా! ఇంకొక వరంబొసగెదను. నీభర్తజీవము దక్క వేరైన కోరుకొ" మ్మనినాడు. మామగారి క్షేమలాభంబులకై రెండు వరంబులు బడసినది. ఇక తన జన్మమునకు కారకులైన తల్లిదండ్రులకుగూడ నేదేని వరలాభంబు గలుగజేయుట తనధర్మము. అపుత్రకులైనవారికి పుత్రలాభంబుకంటె ఘనమైన వరంబెద్ది? కాన అపుత్రకుండైన తనతండ్రికి పుత్రసంతతిలాభం బనుగ్రహింపుమని యంతకుని వేడినది. "సరే, నీకోరిన వరంబిచ్చితి నింక వెనుకకు మరలుము. నేడు నీవు చాలాదూరము నడచివచ్చితివి. చాల డస్సియున్నావు. ఇకనైన నీవు నిలుచుట మంచిది." అనినాడు శమనుడు.

"నాకుదప్పి యెక్కడిది మనంబు భర్తృ
చరణపంకజసక్తమై కరము భక్తి
నలరుచున్నది సతులకు నన్నమెట్టి
దియును ధర్మమె భర్తృసంశ్రయమె గాక!"

అని సావిత్రి యమునకు ప్రత్యుత్తర మొసగినది. కావలసిన వరములు చేకూరగలేదు. అభీష్టమైన ధర్మనకింతయు దక్కగలుగలేదు. ఇప్పటికే తాను బహుదూరము నడచివచ్చినది. ఇక నడువవలసినమార్గము కఠినకంటకశిలాపరివృతంబగు దుర్గమప్రదేశము. తాను సుకుమారియగు రాజపుత్రి. ఎన్నడును నెట్టికష్టములను ననుభవించియెఱుగనిది. మనస్సులో దుర్భరంబగు పతివియోగవ్యథ. ఆపైని

త్కుణాసక్తియు, దానిసాఫల్యమెట్లొనర్చుకొనవలయునను ఆశయు దప్ప నామెకడ నిక నెట్టిబలమును లేదు. ఆశాబలముచేతనే ఆమె దుర్గమ పథంబున సక్రమంబున నడచుచున్నది. తొట్రుపాటులేక యమునితో భాషించుచున్నది. కాని మాటిమాటికి 'భర్తృజీవము దక్క' అని వరంబు లొసంగుటచే ఆమెకు నిరాశ గలుగుచున్నది. అందున ఆమె గమనసామర్థ్యముగూడ సన్నగిల్లుచున్నది. అయిన తన కితరవరంబు లొసంగుచు జముడు కాలక్షేపము సేయనేల? తనయం దింకను దోషలేక మేదైన గనిపెట్టి యిట్లు తన యందు ప్రసన్నుడుగాకయున్నాడా? అటులనే యగుచో దానికి సమాధానముగా

ఆత్మధర్మనిరతులైన పుణ్యాత్ములు
దుర్లభులు సమస్తదురితములును
శాంతిబొందువారి సంసర్గమున తీర్థ
భూతములువారు భూతలమున.

అట్టిపుణ్యాత్ములవలననే సూర్యచంద్రులు తమగతులు ఒప్పుచున్నారు. సముద్రములు తమమేరలు మీఱకున్నవి. కులనగంబులు చలనంబు లేక నిలిచియున్నవి. పుడమి జంగమస్థావరాత్మకంబైన సర్వవస్తు సముదాయమును భరించుచు నకంపితయై నిలిచియున్నది. అట్టి ధర్మ నిరతులలో నొక్కడవైన నీదర్శనంబున నాదురితములెల్ల నివారితములై వని. దాన నీయనుగ్రహార్హ" నని సూచించినది. అంతకును అంతకుడు ప్రసన్నుడు కాకుండుటచే

"ఏడుమాటలాడినయంత నెట్టివారు
నార్యజనులకు జుట్టంబు లగుదురనిన
జిరసమాలాపసంసిద్ధి జేసినీకు
నేనుజుట్టమనని వేఱ యేలచెప్ప

కావున మిత్రమనోరథం బవశ్యకర్తవ్యంబుగా జిత్తగింపు"మని ప్రార్థించినది. సావిత్రినోటినుండి వెలువడునవి మాటలేకాని కత్తులు, కటారులు కావు; త్రాళ్లువేళ్లు అంతకంటెకావు. అవి అతనిని కొట్టలేవు, కట్టలేవు. కాని సర్వజీవులను భయదపాశబద్ధులనుగావించు నాజముని అమృదులపదజాలములే నిబద్ధుంగావించుచున్నవి. అగుడు, మదిగరగించెడు మార్దవము, శ్రవణపేయంబగు పొందిక, ధర్మము నిరూపించెడు భావము. ఇన్నివిధముల నొప్పియున్న సావిత్రి మనోజ్ఞమంజుల ధర్మాలాపంబులు కాలుడైన నగుగాక, ఎట్లు త్రోసిపుచ్చగలడు? గుణవతియు, సాధ్వియు, భర్తృవియోగవ్యాకులచిత్తయు, తనకటాక్షము వర్షించి తనవెంటబడి వచ్చుచున్నదియు నగు మానవతీమణికి దర్శనంబొసంగియు నామెయభీష్టవరంబొసంగక రిక్తచేతులతో విడిచిచనజాలని యాజముడు ధర్మదేవతయను నభిధేయం బెట్లు నిల్పుకొనగలడు? కావున ఆమె దినం గనుంగొని "నీకుం బ్రసన్నుండనైతి నభీష్టంబైన వరం బొక్కటి యిచ్చెద వేడు" మనినాడు సమవర్తి. "నీపతిప్రాణముదక్క"

అను మినహాయింపులేని జమునివాక్యంబు వినగనే సావిత్రి యపరిమితానంద మైనది.

"మఱిసత్యవతుని జీవిత
మదియిమ్మాగ దొలగబెట్టి యన్యంబుల ని
చ్చెదనని పలుకడు మునునీ
వదియిప్పుడ లేద యింక నడిగెద బ్రీతిక్"

అని యమునిని యభిప్రాయ మెఱుంగుటకు ముందు తా నడుగబోయెడి వరంబు నెఱిగించి

"పతివిరహంబుదుస్సహము భర్తృవిహీనకృతయైనకాంత దూషితయగు సర్వమంగళవిశేషములందును గాన మత్ప్రియుం డతులితకీర్తిశాలి సుగుణాఢ్యుడు సాళ్వసుతుండు లబ్ధజీవితుడుగ నిమ్ము ధర్మపదవీపరిరక్షణ పుణ్యవీక్షణా!"

అని తన యిష్టార్థంబైన భర్తృజీవంబనెడి దివ్యవరం బడిగినది.

ఆమెయందు ప్రసన్నుడైయున్న కృతాంతుడు తత్క్షణమే సత్యవంతుని పాశవిమోచనుం గావించి "కొనుమిదె నీమనఃప్రియుని" అనినాడు. అంతియేగాక "నన్నూఱేండ్లు జీవించును; నూఱ్వురు పుత్రుల గనును, అనేకాధ్వరంబులు సల్పును. నిజవంశాలంకారుడై కీర్తివంతుడై విరాజిల్లు" నని వాక్రుచ్చి యముం డదృశ్యుడైనాడు. సువ్రతయగు సావిత్రి సఫలమనోరథ యైనది. మహాత్ముండగు ధర్మమూర్తికి మనంబున బలుమాఱు మ్రొక్కుచు శీఘ్రగమనంబున సత్యవంతు డున్నయెడకువచ్చి అతని నెప్పటియట్లు ఊరువులపై నిడికొని యెప్పుడు లబ్ధచేతనుండగు నని నిరీక్షించుచు గూర్చున్నది.

౭

"కడు నడవు నిద్రవోయితి, పడతీ, నను దెలుపవలదె?" అనుచ చిత్రాశ్వుడు లేచినాడు. సువ్రతాత్మయగు సావిత్రి చచ్చిబ్రదికిన మగని గని యెంతముదితురాలయ్యెనో, వివరించుటకు పదములు చాలవు కాలుని కీడనంబు సత్యవంతున కించుక యెఱుకలేదు. తాను ప్రాయుక్తుడు కాగనే సత్యవంతుడు సావిత్రి నదియే ప్రశ్నించినాడు. కాంతచిత్తయగు సావిత్రి తన ప్రజ్ఞాజాలెడు ప్రగల్భవాక్యంబు లేమియు పలుకలేదు. అంతయు రేపు చెప్పెద నని యాతని సవధానపఱచి తలిదండ్రులు తన్నుగానక యెంత పరితపించుచున్నారో యని విచారించెను. పెనిమిటి నోదార్చి నవమృణాలమృదులంబులగు భుజంబుల గౌగిలించి లేవనెత్తి జీవితేశ్వరుని బాహువు నిజభుజంబుపయి నిడికొని దక్షిణహస్తంబున నతనిగ్రుచ్చి కౌగిలించుకొని వుండగమనంబున నాశ్రమోద్దేశంబునకు గొనిపోయినది.

అటు ద్యుమత్సేనునకు నేత్రలాభంబు గల్గినది. కాని కుమారుడెక్కడ? కుమారుని గానని కన్నులు కలిగియేమి? కలుగకయేమి? గ్రుడ్డివాడైయుండియు తన కుమారుని చేయు చేతుల నిమురుకొన్న

నాతనికి సంతుష్టిరయేగాని కన్నులువచ్చి కొమరుడు కనుపింపకున్న నాతని కేమి సంతోషము? చెప్పవలసినదేమి! ఆతలిదండ్రుల రోదనంబున కంతు లేదు. అర్ధరాత్రమైనది. సావిత్రీసత్యవంతుల జాడ గాన రాదు. ఆకస్మికంబుగా ద్యుమత్సేనుని కన్నులు వచ్చుటయు, నిత్యము సంజపడకనే యింటికి కేతెంచు సత్యవంతుడు నిశీథంబునకైన నింటికి రాకుండుటయు గని సమీపాశ్రమవాసులైన తాపసు లెల్లరు విస్మిత చిత్తులై సత్యవంతుని యాగమనంబునకై పలుదెసల నరయుచు వృద్ధుల నోదార్చుచున్నారు.

ఇంతలో సావిత్రీసత్యవంతు లాశ్రమంబునకు జేరుకొనినారు. వారిని జూడగనే వృద్ధుల దుఃఖాశ్రువు లానందబాష్పంబులుగా మారి సత్యవంతుని మూర్ధము నభిషేకించినవి. తదుపరి "నాయనా! ఇంతరాత్రి వఱకు నడవి నేమిచేయుచుంటి" వని తలిదండ్రు లడిగినారు. తా నడవికేగి నదిమొదలు కాష్ఠదళనంబుసేయబోయి వివశుడై పడిపోవునంతవఱకు చెప్పి తరువాత నేమైనదో నాకెఱుక లే దనినాడు సత్యవంతుడు. సముచితముగా తరువాతి వృత్తాంతమును పూర్వోత్తరసందర్భములతో వివరించి తన వివాహమునకు పూర్వమే నారదమౌని సత్యవంతుని నాయుష్యమునుగూర్చి చెప్పుటయు, చెప్పినను తా నాతనినే వరించి యాతడు మృతిజెందుదినంబును మనంబున లెక్కించుకొనుచుండుటయు, తా నందులకే యుపవాసవ్రతము బూనుటయు, నా డెల్ల యాతని నందులకే తాను వెంబడి తిరుగుటయు, తరువాత నాతడు విగతజీవుడగుటయు వివరించి సావిత్రి యనంతరము తాను యముని దర్శించినవిధము, అతనిచే దాబడసినవరములు సర్వము చెప్పినది. ఆహా! అప్పు డా యత్తమామలకు గల్గిన యానందము వివరించుటకు సాధ్యముగాదు. కావుననే వారిర్వు రొక్కమాఱుగా

"అపత్యముద్రమగ్నం
బై పోయెడు నస్మదన్వయంబు వెంపెసగం
దేపయయి కడవెట్టిన
నీపుణ్యచరిత్ర కీర్తనీయము తల్లీ!"

అని ప్రేమాతిశయంబుగా శ్లాఘించినారు. యమునివరములు కొం దప్పుడే సఫలమైనప్పుడు తక్కినవిమాత్రము తొలుగిపోవునా! యముని వరప్రభావంబున ద్యుమత్సేనునివైరి హతుండగుటయు, పూర్వప్రభునియందు భక్తిగల సాళ్వదేశపుప్రజలు పట్టపుటేనుగుతో ద్యుమత్సేను డున్న కానవంబున కరుదెంచి యాతని నప్పటనే పట్టాభిషిక్తుం గావించి పుత్రసమేతుండగు నాతని పట్టపుటేనుగుపై నెక్కించి మహావైభవంబున నగరంబునకు గొనిపోవుట మఱుదినంబుననే జరిగినది.

"తనమగని నత్తమామల
జననీజనకులను దన్ను సకలకులంబుల్
ఘనముగ సముద్ధరించెను
జనవర సావిత్రి దత్సుచరితము కంటె!"

అని మహాసాధ్వియగు సావిత్రిచరిత్రమును మార్కండేయమహాముని యుధిష్ఠిరునకు వివరించునెపంబున లోకంబునకు జాటినాడు.

౧౦

తపస్వినియగు సావిత్రి చరిత్రము ముగిసినది. అవివాహితయై వరాన్వేషణారంభమునుండి గతించినభర్తను బ్రదికించుకొని ఆశ్రమంబునకు జేరువఱకును సావిత్రివర్తనము స్త్రీల కాదర్శమైనదే. అందును బాలికల వివాహవయస్సును పెంపుజేయనెంచు నిక్కాలమున సావిత్రి వివాహసందర్భమునందలి వృత్తాంతము కన్నెలును, వారిజనకులును గమనింపదగినవి. అవివాహితలగు బాలికల విషయమున తలిదండ్రులకు గల బాధ్యతయెంత? కన్య వరునియందు జూడవలసిన లక్షణము లెవ్వి? గుణవతియగు బాలిక వివాహవిషయమున వాఙ్మనఃక్రియలలో దేనికి ప్రాధాన్య మీయవలయును? మనఃస్ఫూర్తిగా వరించిన భర్తయందు స్త్రీ యెట్టిప్రేమభావమును గలిగియుండవలయును? దైవికములగు నాపదలందు ధర్మపత్నియగు స్త్రీ యెట్టిధైర్యసాహసములు చూపనగును? ఇట్టి గణనీయములగు విషయములు పెక్కులు సావిత్రి జీవితమునందు బహునిపుణముగా పరిష్కరింపబడి ఆదర్శనీయములై తనరారుచున్నవి.

సావిత్రి దండధరునితో ప్రసంగించుట ఆమెజీవితమునందలి మతియొక ఘట్టములోని ఆదర్శభాగము. మనంబు భర్తృవియోగదుఃఖంబుచే సంతప్తమగుచున్నను కలంకజెందక, తొట్రుపాటు లేక, ధర్మంబు మీఱక సమయోచితముగా మృదుమధురమనోజ్ఞసల్లాపంబులచే యముని చిత్తంబు రంజింపజేసి తన పతిజీవంబు గొనివచ్చినసావిత్రి వాక్కౌశలము స్త్రీ లెల్లరు నేర్చుకొనదగినది.

నిర్మలమైనమనస్సు, ఆమనశ్శుద్ధికి దగి సత్యధర్మనిరతమైన వాక్కు, ఆమనోవాక్కులకు దగిన వినీతవర్తనము ఈవిధముగా మనోవాక్కర్మంబు లొక్కటిగా తనజీవితమునందు ప్రదర్శించి త్రికరణశుద్ధి యొక్క ప్రాశస్త్యమును సావిత్రి నిరూపించినది. ఆంధ్రనారీమణు లెల్లరు పరమపవిత్రురాలగు సావిత్రి చరిత్రమును పలుమాఱు పఠించి, అందలి నియమనీతిధర్మాదులను గ్రహించి, అలవఱ్చుకొని కృతార్థచరిత లయ్యెదరుగాక!



అనుమానమే పెనుభూతము

పురమనుపేర గాని జనముం బరికించిన గ్రామకల్పమో
దొరలును, విత్తవత్తను నెదుర్కొనఁబట్టణమున్, ద్విజాదికు
ల్పరువుఁ బ్రతిష్ఠలం బాదలి భ్రాతృసమానత నేకమార్గనం
చరణము నొంద నొక్కపుడు చాలఁగ శ్రీపుర మొప్పెఁ దూర్పునన్.

పేర శ్రీపురంబు వేఱె చెప్పఁగ నేల, సర్వసంపదలకు స్థాన మగుచు
రాజధాని జయపురంబు దానికి ధన, ధాన్యధర్మవిభవధాని యద్ది

తటికిఁ దగినవాన తానుగాఁ గురియును, చెప్పవలవ దొరులు, చేలకోఁత
లపుడు వాన మాను, నధికవర్షంబైన, దెక్కుమొత్తచినుకు టొక్కమనదు.

లోకాలోకముఁ బోల్గిరుల్ వ్రమయమున్ లోఁగొన్న నక్కారణం
బేకా తక్కిన దేశవాసులకు లోపింపంగఁ దద్దృష్టి ; స
ద్గాకాలంబున వాగులడ్డుకొను, వ్యాఘ్రంబుల్ దిను స్సర్వదా
చేకాసుల్గొని దారిఁ బోవిడక హింసింతెందు దొంగల్గడున్.

జలదుర్గస్థలదుర్గం-బులు దస్యువ్యాఘ్రదుర్గములు తద్గ్రామం
బులకుఁ బెనుగాపుగానం- దలిసిరిఁ బరుఁ జానపదఁగఁ దావున్నదో

నియతకాలమందునే గాని కాంతల- కిల్లు విడల వాళ్ళ సీయ రచట
నన్యదేశ్యులం దనాదివాసులు గొందఁ- కాచరింత్రు శేవ మానియుతికి.

అట్టిదేశమునకు సంచున నున్నది- శ్రీపురంబు కొండచేదువగను
గొండదాఁటఁగా మఱొండు దేశము పర-రాజవిద్వరాది ప్రబల మదట.

ప్రాంతీయరాజ్యములకుం- గొంత యునర్థము నహించుకొనవలయుం ద
త్సాంతప్రభుత్వమప్పట- నుంతురు సైన్యాదికము నసుఖ్యానామయున్.

కోటలోనిసొమ్ము బైటికివచ్చుట- కెంతకష్టమగునొ యంతకంటెఁ
బర్వతములనడిమి వస్తువులు నష్టము- బైటిమార్గ మేగ వలయునన్న.

ఇనుపకాల్లువంట పెనువక్కమండమును- విస్తరాకుదిండ్లు [illegible]
రాజభోగములగు ప్రాసంగులును మొదల్- ధాన్యరాసు లచటఁ దగ్గు ధరలు.

కొండదేశమగుటఁ గొనువారు నస్యందు- వారు మార్గకష్టవర్గమునకు
వెఱచిరారు తెగువ నెదలినవార[illegible] కొక్కఁకొల్పిఁ దాఁక కబ్బు.

మున్నె మునకుఁబోయి మూఁడ దెచ్చిననేమి- లాభమగును వైద్యులకు వరాలు
చెచ్చ పెట్టవలయు విధమగునం దేగి- వచ్చువర్తకులకు బాధమిందు.

జలమును దోయిటం గొనిన జాఱదు క్రిందికి వ్రేళ్లసందులం
జలజలఁ జిక్కనౌట నొకజామయినప్పుడుగాని సూర్యకాం
తులు గనరావు ప్రొద్దునను దొంగలు బెబ్బులు లుష్ణరోగముల్
దలఁచిన నెట్టివర్తకుఁడు ధైర్యముగాఁ జను నట్టిచోటికిన్.

విషములోన్నికీటుల విధమున నుందురా- పట్టుప్రజలు బైటి బాంధవంబు
చేయువార లరుదు చేసిర యేనియు- గుడికి మేఁకపోతు వడుపువారె.

ఎవరైనం బలుకష్టములప్పుడుచు నం దేతెంచిన న్వారికిన్
నవిశేషం బగుగౌరవంబు ప్రభువు ల్సంసారులుం జూపుచున్
నవరిం బ్రచ్చటఁ గాఁపురంబునకు వాసస్థానముల్, భూములున్
వ్యవసాయం బొనరింప, బాలుర నుపాధ్యాయత్వముం జేయఁగన్.

అనపడియె నొక్కఁ డార్యాపురావాసి- కష్టములకు నోర్వఁ గలుగుసుఖము
లేమి కాఁపురంబుతో మిడుకఁగ నేల- పోయి యుందమచట పోయి యనుచు.

తానుఁ దల్లి క్రొత్తగాను వచ్చిన భార్య- వరువ బైలుదేఱి బండిమీఁదఁ
బదిదినంబులకును బహుకష్టములువడి- చేరె శ్రీపురంబు చెప్పనేల.

పరిచయంబుచేసి పదిమంది పెద్దల- తోడ నెట్టుకొనియె దూడదుడికి
కొంపగోడి భూమిబుట్టలు గడియించె- గాజకాయఁబోలెఁ గాచుకొనుచు.

అతనిభార్య రూపవతియై పతిసేవయు దీనపోషణం
బేతజవృత్తి యత్తసెలవే తనకృత్యముగా దెలంగు, వి
ద్యాతిశయంబునం బురుషుఁ డచ్చటఁ గావ్యకథావినోదముల్
ఖ్యాతిగఁ జేసి తెచ్చునది యత్తకుఁజూపి యొనర్చుభద్రమున్.

తానుడిసమెచ్చి గడియించికొన్ని పాఁత- యప్పుదీర్చివైచి యాత్మపత్ని
కాభరణములును మహార్ఘవస్త్రంబులు- గొనుచుఁ బడిన పాట్లు మనుకఁబడిన.

ప్రాఁతకాఁపుపోలె బ్రదుకుచున్నాఁ డందు- వైరివిరహితముగ భయరహితము
గాఁగఁ గొన్నియేండ్లు గడచినసిమ్మటఁ- గొండవేఁకి పట్టుకొనియె నతని.

కుడుపువచ్చె నేని గుబగుబ నిల్లెత్తు- త్రుల్లిపడును మూఁడు దుప్పటములు
ముసుఁగుపెట్టుకొనియు మూల్గుచు నొక్కింత- ప్రొద్దుగడపి లేచిపోవుచుండు.

తేఁచబొట్ట, లోఁతులోచనంబులు, వ్రేలుఁ- జెవులు మొఱుఁగుఁగాళ్లుఁ జేతివడఁకు
మిక్కిలేయును జూడ వెక్కసంబగు వాని- ప్రస్తుతంపురీతిఁ బ్రకటపఱుప.

ఒకనాఁ డుష్ణమువచ్చి కుంపటికడఁ హూహ్హూహ్హాహూ యంచును-
రక కూర్చుండెను వానిసేవకయి భార్యారత్నముం దల్లియుఁ
వికలత్వంబున నుండి ప్రాచిపనియు న్నిర్విప్రమా టింతయే
నొకరుం జూడరు ప్రొద్దుజామయిన న ష్టాకృష్టమై తానిట్లనుఁ.

నిత్య మున్నయదియె నేఁడేమి క్రొత్త మీ- కేల లేచి పనుల కేఁగరేమి
బావినీరుగాద పాతాళముననుండి- తోడవలయు రెమ్ము కోడలమ్మ!

అనిన నత్తపలుకు నమ్మాయి వేవేగఁ- జెలువునీరు దెమ్ము చేదలేవు
చేద దూటిదయ్యె, శీఘ్రముగావత్తు- ననిన మంచిదనియె నామెగూడ.

బిందె బుజమునఁ బెట్టి యాసుందరాంగి- యిల్లు వెడలెను బ్రొద్దెక్కెనెంతలేదు
చిటికెలో వచ్చి మీకింత చేసిపెట్టు- దాన నని పతితోఁ జెప్పి త్వరితముగను.

మిన్నుఁజూచె నుమ్రొక్కెను మిహిరునకును- దేవ! యారోగ్యమిమ్ము నాదైవమునకు
నెట్టలో యుండు సుఖముగా నెట్టుచున్న-వారి మము దైవ మూర్వక బాధపఱుచు.
దినబలఁగంబు నీడి యీయడవులందుఁ-బడియు సుఖయించుచుంటిమి పదుగురకును
మెచ్చుగాఁ గన్నుగుట్టనే మీకభాగ్య- దేవతలు! మఱచిపొందు మాదిక్కు-రాక.

ఇట్లు తలఁచికొనుచు నేఁగెను గోనేటి- గట్టుమీఁది కెవరుఁ గానఁబడరు
బిందెనెత్తనైన; భీతి లో జనియించె- వెలఁదు లిల్లువెడలు వేళమించ.

చింతుట్టదీసి యిసుక ర- వంత కదంబించి బిందె యటునిటు దోమం
గొంతుకగూర్చున్నది య-ల్లంతను బొడగనియె నొక్క-యాశ్వికు నెదుటఁ.

పడఁతి నిర్ఘాతపాతంబువలెను నశ్వ- ధాటి చెవిఁబడ గుండెలుగూఁటదప్పి
నిలువునీరుగ నిలుచుండె నీళ్ళకేవు- లోనగుత్తము దగ్గతెఁ దానుఁగూడ.

కొంతుగుత్తము విప్పఁడు క్రొవనీఁడుఁ- నీరు, కొట్టలఁదినఁడు మానినినిజూచి
పుట్టెఁ గాదామర జనించె బులుపుడిగ్గి- కట్టివైచె నమాంతముగాఁగఁ దురగ
పృష్ఠమునఁ దాను నెక్కి- రివ్వనుబోయెఁ-బోయెమానిని పెనుమూర్ఛ పోయెగు
మెగువుకొండలలోయకు నెగిరినట్లు- రాదు రాదని యింటిలో గమణి యత్త
పతియుఁ గలగుందు వడిరి విభ్రాంతులగుచు- నిరుగుపొరుగులవారితో నిందునంద
వెదకి నీరాకరముచెంత బిందెఁ జూచి- నీటఁ బడి చచ్చె ననుచును నిశ్చయించి
యేడ్చి సరిపెట్టుకొనిరి వేయేలనింకఁ- బలువురును బలువిధములఁ బలికిరపుడు.

పులి పగటిపూఁట రాదు మెయి- నలి నలిలముతోన డిగక సాధింపదు, నీ
కలశము దోచుచు నున్నది- తొలువఁగలే దెట్లుచొచ్చెఁ దొయ్యలి నీటఁ.

అని యెన్నెన్నియొ రీతులం దలఁచి రేమయ్యో న్సరోజాక్షి యం
చనఁ బ్రత్యక్షముగాదె పాతకులకుం వ్యర్థప్రయాసంబులం

గనకే కండలు నేడ్చి నీళ్లు విడువంగా నాశ్వాకాధ్యత్తునిం
టను బల్వంతయొ నంతనంబొ పదునుంశంబోయె యోగంబునన్.

ఎవరితోడఁ జెప్ప నెవ్వరు దిక్కా - మె - కేమి చేయఁగలదు వ్యథగఁ బోనెఁ
గులము బలము మానగుణములతోపాటు - మ్లేచ్ఛు నింటి కట్టి యచ్ఛహృదయ.

కంటికిఁ గడవెఁడు నీళ్లకు - నింటను బతియత్తచేడ్చి రేచ్చి మరణముం
గొంట నిజమనుచుఁ జేసెఁ జి-రంటికిఁ బలె నపరకర్మ రమణుఁడు భక్తిన్.

దుఃఖభారముననో దుర్దశతొలఁగుట - చేతనో క్రమముగ శీతలజ్వ
రంబు గట్టువడియె నంబుజలోచన - మగని కదియుఁ గొంతమంచిగాదె!

దీర్ఘరోగి మగఁడు దినదినగండంబు - వెనుకముందు నెట్లు తనకుఁ జిక్కు-
గలుగునోక్కా - సుతులు గల్గరు పొమ్మని - బలిమిఁ జచ్చెననుచుఁ బలికొనిరి.

రోగము, రొట్ట, కోపము, విరోధము, కోటరమందుఁ గష్టమా
రాగవిహీనుఁడా మగఁడు, ప్రాభవలోపము, తిండిలేద తా
నేగున యొంటి నెందయిన నింతి విరుద్ధము, నిండుప్రాణముం
బోఁగనినందునన్ గతిక భూతముగుం బరికించి చూచినన్.

అనుచు నరుగుపొరుగు నంగన లాడుకో - వారినోట వారివారినోట
నత్తచెవులఁ బడియె ననుమానహేతువై - యంతరంగబాధ కాదిదోడఁగె.

అంతటినుండి చీఁకటిని నవ్వలి కివ్వలి కేగ భీతిలుం
జింతఁగఁ బుత్రు పాన్పునకుఁ జేరిచి తానుబరుండు, నిద్రలోఁ
గాంతునో యేమొ కాంతనని కన్నులు మూయదు నిద్రపట్టినన్
గొంతుక పట్టెనంచు నిదిగోఁ బయిఁ బడ్డది యంచు భ్రాంతిలున్.

భీతి ముదిరిముదిరి బిత్తరిచీరలు - నగలు పెట్టుపెట్టె నాకుఁ జూడ
దుఃఖమగుర యిచటఁ దొలఁగించి యట్టుక - పైని వేయుమనుచుఁ బల్కుచుండు.

తిండి దినదు తిన్నదియు జీర్ణమునకురా - దనుచు నిద్రపట్టదనుచు నాఁడు
నాఁటవత్త మిగుల నరముల ప్రోఁగయి - బైలుపడిచె లోనిభావ మపుడు.

అమ్మ! మొన్నఁధులేదు నీ వట్టులనకు - చచ్చిసాధించుచున్నది సవతిపోరు
గలుగమానును, నే నన్యకాంతఁ గొనను - నన్నుఁ జంపెదవా? నీవు నన్నుఁ జంపు.

అనుచు వాదించుకొనుచుండు ననుదినంబు - పెద్దయనుమానముండుటఁ బెద్దదగుట
భ్రాంతిలోఁబడి నా కొడల్వడఁకుననుచుఁ - నదిగో నెదురుగ నిలుచుండె ననుచు దల్లి.

ప్రొయ్యి రాఁజనీదు పోనీదు నూతికి - నొక్కచోటివస్తు వొక్కచోటఁ
దీసిదాఁచు నన్నుఁ దిరుగనీ దింటిలో - బ్రదుకలేను దీనిబ్రదుకుగాల!

బ్రదుకనేల దీనిబ్రదుకుగాల్పిరి, తిట్ట - కమ్మ దానిఁ దిట్టకమ్మ! తిట్టు
దున శిఖండిఁ గట్టి తుపాకి వేయింతుఁ - ద్రవ్వి పాఁతవలయు దానిఁబట్టి.

పోనీను చెప్పుదెబ్బల- తో నూరేగింతు పీడుదున రక్క-సినిగా.

పరికె ముగ్గువాఁడు పద్మము వేయును- బిందినాదమునను శ్రేవుజంద
ములను దాల్చి దీనిమూలము గనుఁగొందుఁ- బోర నీవు దానిఁ బాగడవల్దు.

నిన్న దానిమొగము నిప్పులలోఁ బెట్ట- బట్ట గాల్చివైచి బావిలోన
నీళ్లు చేఁదుచుండ నిలనీక కాళ్లలో- కిరకిరలను బెట్టి క్రిందఁద్రోసె.

నన్ను విడిచిపొమ్ము నాతోడ నీకేమి- కోకలిత్తుఁ బెక్కు- రూక లిత్తు
ననిన నిన్ను గంగయందున స్నానంబు- చేయఁజూచి విడిచివేయఁగలను.

నీమేలుకోలకె నిన్నుఁగా- కాముల్ఁ బెట్టెదను జచ్చి స్వర్గమునందే
నేమి సుఖంతును మీరలు- పాములై యింటిలోన పాఁతుకొనంగా.


నీవుఁ గొడుకును వెడలుఁడు- పావననదులకును దేవభవనమ్ములకుం
బోవుఁడు సేవింపుఁడు మీ-తో వచ్చెద నంతమండి తొలఁగెద నిన్నుగా.

అనుచుఁ బలికె నింక నాలస్యమేటికి- తని వదల్చుకొందమనుచుఁ గొడుకు
లేవఁదీసివచ్చి యావిశాఖపురంబు- వీథిలోన నడుచువేళ యందు.

అశ్వికుఁడు ప్రాంతదుర్గసైన్యాధిపత్య- మునను మెప్పొంది వైశాఖపురమునకును
మార్పబడి పెద్దపనిమీఁద మగువతోడ- నొక్క-మేడను వసియించి యుండె నందు.

పనిగలిగిపోయెఁ బారుగూరు వనితయొకతె- జాలగట్టలలో నుండి సంధ్యవేళ
రాజమార్గంబునం బోవు రమణుఁ గనియెఁ- దల్లితో నేగువానిఁ దాత్పర్యమునను.
శ్రీపురమునుండి వచ్చిన చిన్ననాఁటి- మగనిఁ బరిచారికను బంపి తెగువతోడఁ
దపనమీపంబునకుఁ బిల్చి తగవుపడిపి- యెవ్వఁడవు నీవు నన్నెఱుఁజేనిఁజూచి
యుంటివా యనఁ బెదరుచు నూరకుండెఁ- దురక బూబమ్మ వేసము తోఁపరాక
యెన్నఁడును జూడలేదనియెను నతండు- ఎందుఁబోయెద వనియె, నాయింటికిచ్చి
తల్లిఁ బెనుభారతమైం పట్టియిల్లువెడలఁ- గొట్టెఁ దీర్థాటనము సేయఁగోరినాము.

పిలువు మీయమ్మ ననియె, రప్పించె నామె- నన్నెఱుంగుదువా యన నిన్నెఱుంగఁ
జూచినట్టులు లేదు నన్ జూచినావా? నీకుఁ గోడల నన్నొకె నీచుఁడిట్లు
చేసి చెఱచెను; మీసేవ చేయుటకును- భాగ్య మిపుడబ్బె మరలఁ బావంగ లేదు
పొందు కోయిగనుండుఁడు పుచ్చుకొనుఁడు-కొంత ధనమిచ్చెదను మీకుఁ గుక్క-మూట్లు
కొన్న కుండనుకొండ్రు మొక్క-లిమీకుఁ-బొందుదయ్యములును శత్రుభారములును
లేని చక్కఁదనుండి మీపై నిఁబడునుఁ- బొంది యనుమానవతే మెరుభారముగను
త్వరగఁ బాం ఉంక నాకఁదు వచ్చెనేని- క్రిందిగావైచును నన్నును మిమ్ముఁగూడ
ననిన ధనమును గొని మెచ్చి యరిగి రవల- దుఃఖమును నంతనంబును దొలఁకుచుండ
దయ్యములను భారమును బోయెఁ దల్లి విడిచి- శ్రీయమారమణునిదయ శ్రీపురంబుఁ
జేరి రోక కొన్ని యాత్రలు చేసికొన్న- పిదప వచ్చుతమంది రీ వింతఁ జెప్ప
విన్నవారలు దొలుదొత్తుగన్నవార తార- యనుమానమెంతటి దనుచు వారు.



అందమైన ఆకారముగల గడియారములు - విలాసవతులగు స్త్రీలకు.

మీ భార్యకు లేక పుత్రికకు "వెస్ట్ ఎండ్" గడియారము అత్యంతోపయోగమే గాక మిగుల శృంగారముగా నుండును.

ఈ పైన చిత్రింపబడిన 3 నాజూకైన గడియారములు, ఆధారపడి యుండదగినవనియు, పెక్కు సంవత్సరములు సరియైనకాలమును చూపెడివన్ని పూచీ యియ్యబడినది.

వాటివెలలు క్రిందఁ వరుసగా (పైనుండి క్రిందకు) పొందుపరచబడినవి.

స్క్వేర్ "బి" (పైది)		స్క్వేర్ "డి" (మధ్యది)		స్క్వేర్ "యఫ్" (క్రిందది)	
ంగ్ సిల్వర్	రు. 38/-	స్టర్లింగ్ సిల్వర్	రు. 38/-	స్టర్లింగ్ సిల్వర్	రు. 38/-
రాట్ బంగారు	,, 62/-	9 కారెట్ బంగారు	,, 68/-	9 కారెట్ బంగారు	,, 60/-
,, బంగారు	,, 72/-	14 ,, బంగారు	,, 80/-	14 ,, బంగారు	,, 70/-
,, బంగారు	,, 82/-	18 ,, బంగారు	,, 92/-	18 ,, బంగారు	,, 80/-

ఇంకను చిన్న సైజు గడియారములు మీకు కావలసినచో, "మినియేచర్" గడియారములలోనొకదాని మీరు కోరవచ్చును. ఈ గడియారముల చిత్రములతో పూర్తి వివరములను దెలుపు మా పెద్దక్యాటలాగు నుచితముగా కోరువారికంపెదము.


వెస్ట్ యెండ్ వాచ్ కంపెని, బొంబాయి & కలకత్తా.


West End Watch Co.


















౧. శ్రీ డా. కొన్నలగడ్డ మల్లపరాజుగారు ౨. శ్రీ ఇరాల్ల ప్రకాశంగారు 3. శ్రీ దువ్వూరి వెంకటేశ్వరులుగారు



వింత విశాలాక్షి

అద్దంపూడి అన్నపూర్ణమ్మగారు

విశాలాక్షికి యేది చూచినా భయమే, అందుచేత పిల్లలందరూ దాన్ని ఆడించేవారు. ఎలకనిచూస్తే భయం; పిల్లినిచూస్తేభయం; కుక్కనిచూస్తేభయం; చుంచునిచూస్తేభయం; చిమ్మటనిచూస్తేకూడా భయం; అంతకంటేనూ బొద్దింకనుచూస్తే చాలా అపరిమితంగా భయం. బొద్దింక పేరుచెప్పితేనే హడలిపోయి, ఉన్నట్టుండి వులిక్కిపడును. పేరుచెప్పితేనే వులిక్కిపడినప్పుడు, దాన్ని చూస్తే యెంతభయమో మీకే తెలియగలదు. దీపాలు పెట్టే సమయం అయిందంటే యెక్కడకూ ఒక్కర్తే వెళ్లదు. తనఇంట్లోనే ధారాళంగా మనం అంతా తిరిగేటట్టు తిరుగదు. విశాలాక్షి ఇంతభయపడుతుందని వాళ్ల ఇంట్లో అందరికీ అదిఅంటే పంచప్రాణాలూను. అయితే యెన్నియేళ్లువచ్చినా ఈ భయంపోలేదు గదా అని అప్పుడప్పుడు కసురుకుంటూ వుండేవారు.

విశాలాక్షికి సుమారు పాతికేళ్లుంటాయి. మంచి అందమయింది. పాటలూ పద్యాలూ కుట్టుపనులూ, మంచి చదువూ అన్నీవచ్చును. భారతభాగవతాలు అన్నీ గడగడ చదువుతుంది. ఆ చదివేటప్పుడు తడుముకోడం కూడా వుండదు. మంచి తెలివితేటలు గలది. ఎవళ్లు యేపనిచేసినా అది చూచి తక్షణం ఆపనిచేస్తుంది. అన్నింటిలోనూ తెలివితేటలేకాని, దానికున్న పిచ్చి ఈ బొద్దింకని చూస్తే భయపడడమే. విశాలాక్షి భర్తకి చాలా డబ్బూ, భూమీపుట్రా అన్నీ వున్నాయి. ఆయనకూడా మంచిమనిషే. ఆయనపేరు గంగాధరరావు. విశాలాక్షి ఈ అల్పజంతువుల కన్నిటికీ భయపడుతుంది గదా అని అప్పుడప్పుడు మనస్సులో కష్టపడేవాడు.

విశాలాక్షి ఒక్కొక్కదినం పొద్దుపోక పక్కింటికి వెళ్లేది. అక్కడ కూచుని కాలక్షేపానికి యేవో మాట్లాడుకుంటూ వుండేవారు. ఆవిడకూ విశాలాక్షికీ చాలా స్నేహం. ఆవిడ పేరు రామమ్మ. ఎక్కడకేనా వెళ్లాలంటే ఇద్దరూ వెళ్లేవారు. రామమ్మకు పదేళ్లకూతురు ఒకత్తె వుంది; దానిపేరు పార్వతి. ఆ పిల్లకు పరిహాసం అంటే చాలాఇష్టం. విశాలాక్షిఅంటే దానికి చాలా ఆశ్చర్యం, అలక్ష్యమున్నూ. దాన్నిచూస్తే సరి అదుగో బొద్దింక, ఇదిగో బొద్దింక అని దాన్ని హడలపెడుతుంది. విశాలాక్షి నిజమే అనుకుని కూచున్న మనిషి లేచి బట్టంతా దులుపుకుని వెర్రిమొఖంపెట్టి "నే నింటికిపోతాను" అనును. అప్పుడు రామమ్మ పార్వతిని నాలుగూ తిట్టి దానిని అవతలకి పొమ్మనిచెప్పి విశాలాక్షితోటి "ఎందుకమ్మా నీకంతభయం, మేమంతా లేమా? నిన్ను మాత్రం అది మింగేసునా, లేకపోతే కరిచేసునా? ఏమిటి, ఇంకా చిన్నతనమేనా పాతికేళ్లొచ్చి? బొద్దింకని చూసి భయపడితే అంతా నవ్వరూ? పార్వతికీ నీకూ యెంత తేడా వుందో చూడూ! అదుగో బొద్దింక, ఇదిగో బొద్దింక అని అది అనడం, నువ్వు భయపడడమూనా?" అని అప్పుడప్పుడు మూకలేస్తూవుండేది. ఎవళ్ళెంత చెప్పినా యేం

విశాలాక్షికి మాత్రం ఆ భయంపోలేదు. అది పోతుంది చిన్నప్పటినుంచీ వున్నది?

ఈలా వుంటూవుండగా గంగాధరరావు మేనమా దుక్కి పెళ్ళొచ్చింది. ఆ పెళ్ళికి గంగాధరరావునీ వభార్య విశాలాక్షినీకూడా తప్పకుండా రమ్మని వ్రాసినారు. అదికాక వాళ్లు స్వయంగాకూడావచ్చి రు. వెళ్లకపోతే యేలాతప్పుతుంది? విశాలాక్షికి ని లేదు. మరెందుకూ కాదు, తనకున్న భయంవల్లనే. ధరరావు వెళ్లకతప్పదన్నాడు. సరి అని యేలాగ నేమి, ప్రయాణం అయ్యేరు. విశాలాక్షి బట్టలన్నీ ఆయనకూ పెట్టెల్లో సర్దింది. పెట్టుకునే నగలు ంది. కొన్ని భద్రంగా పెట్టెలోపెట్టి దాచుకుంది. అన్నీ తాళాలువేసి బయలుదేరి నాలుగురోజులు దనగానే వెళ్ళేరు.

గంగాధరరావు మేనమామపేరు వెంకట్రామయ్య. కు ఒకేకొడుకు; లేకలేకపుట్టేడు. ఆయనకుకూడా డబ్బుంది. పెళ్లి చాలా బాగాచేద్దామని యేర్పా స్తూ వున్నాడు. ఆయనకు బంధువులు చాలామంది రు. బంధువులనందరినీ నాలుగురోజులు ముందరనే చెప్పి వుత్తరాలు వ్రాయించారు. వెంకట్రామయ్య గారు పెద్దపట్టణం. ఆయనఇల్లు పెద్దబంగాళా; పెద్దతోట; ఆ తోటలో అన్నిరకాల పూవులూ లా బాగాపెంచేడు. అంత పెద్దఇల్లు వుండికూడా కేమోఅని వాళ్లఇంటి పక్కనున్న ఇల్లు ఒకటికూడా సరం తీసుకున్నాడు. పెళ్లికి చుట్టాలందరూ వచ్చేరు. గా రంగులతోటీ, పూవులతోటీ, కాగితపు బుట్టల పాదిరసపుగుండ్లతోటీ అలంకారం చేసేరు. రేపు గా ఈ వేళటికి కావలసిన చుట్టాలందరూవచ్చేరు. రరావూ విశాలాక్షీకూడా వచ్చేరు. ఆ పెళ్లిల్లు నికి చాలా వినోదంగాను, అద్భుతంగానూ కల కూ వుంది. ఎంతచూచినా ఇంకాచూడాలని బుద్ధే వతలకు వద్దామన్నమాట వుండదు.

పెళ్లినాడు మేళాలు తాళాలు భోగంవాళ్లూ అంతరూ వచ్చేరు. పెళ్లిఅయింది. ఆపెళ్లికి అందరూ శృంగా రాలుచేసుకొని రక రకాలుగావచ్చేరు. ఆ వూరు వూరం తా వీళ్ల ఇంటికేవచ్చేరు. బ్రాహ్మలందరికీ కాసులూ అర కాసులూ వరహాలూ రూపాయలే కాని అంతకుతక్కువ సంభావనలు పంచిపెట్టలేదు. బీదలకందరికీ అన్నంపెట్టి గుడ్డలులేనివాళ్లకు గుడ్డలుఇచ్చి, "నాలుగురోజులూ మీ రందరూ మాఇంటికేరండి" అని బీదలకందరికీ వంటవా ళ్లనిపెట్టి వండించి నాలుగురోజులూ పప్పు పిండివంటల తోటి భోజనాలు పెట్టడానికి వెంకట్రామయ్య యేర్పాటు చేసేడు.

ఆపెళ్లి నాలుగు రోజులూ బంతులాడించేవాళ్లూ, నలుగులు పెట్టేవాళ్లు, పాటకచ్చేరీలుచూసేవాళ్లు, భోగం ఆటలు చూసేవాళ్లూ ఇలాగ ఆ వూరు వూరంతా వైభ వంగా వుంది. వెంకట్రామయ్య కొడుక్కి పెళ్లి బాగాచేస్తు న్నాడని వచ్చినవాళ్లందరూ పొగడుతూ వున్నారు.

విశాలాక్షిమాత్రం మధ్యాహ్నమంతా సందడి గానే తిరిగేది. సాయంకాలం ఆరుగంటలయేసరికి పది మందీ యెక్కడవుంటే అక్కడేవుండి, వాళ్ల చుట్టు చుట్టూ తిరిగి ఈలాగేవుండేది. వాళ్లంతా వెడుతూవుంటే "నేనూ వస్తా నుండండి" అని వాళ్ల వెనకనే వెళ్ళేది. అక్కడ కూడా దీని శత్రువులే యెక్కువ. అక్కడక్కడ బొద్దిం కలు ఇల్లంతా పాకుతూవుండేవి. రాత్రి పదిగంటలయే సరికి ఇల్లంతా యెగరడం ఆరంభించేవి. అప్పుడు విశాలా క్షికి గుండెల్లో ప్రాణంవుండేదికాదు. అక్క డెక్కడో యెగురుతూందంటే తెయ్యామని గంతులేసేది. ఆ పెళ్లి కొచ్చిన వాళ్లందరికీ ఇదొక వింతగా వుండేది. అక్కడ పాటలూ ఆటలూ వినేవారు కొందరూ, విశాలాక్షిని వేడుక చూసేవారు కొందరూ - ఇలాగుండేది. గంగాధర రావు దగ్గరకు వెళ్లి "నేను రానంటే రమ్మన్నారు." అని విసుక్కునేది విశాలాక్షి. "పెళ్లికొచ్చినదీ చాలు, నాతోవ స్తాచాలు" అని వూరికే విచారపడేది. పాపం దానికి

రాత్రిఅంతా నిద్దరలేదు. ఒకపెద్దహాల్లో అందరూ ఒక యేభై అరవైమంది ఆడవాళ్లు పడుక్కునేవారు. వాళ్లందరి మధ్యకేపోయి పడుక్కునేది. ఆలాపడుక్కుంటే కూడా ఉండి ఉండి వులిక్కిపడేది. ఆ రీతిగా పెళ్లి నాలుగు రోజులూ గడిచేయి. అయిదోరోజు రాత్రికూడా రోజూ పడుక్కున్నట్టే విశాలాక్షి అందరిమధ్యనూ పడుక్కుంది. ఈ నాలుగురోజులూ నిద్రలేక పోయినందువల్ల ఆ వేళ పడుక్కున్న తోడనే నిద్దరట్టిపోయింది విశాలాక్షికి.

ఆ రాత్రి సుమారు ఒంటిగం టయివుంటుంది. అందరూ మంచినిద్దర్లు పోతూవున్నారు. "దొంగ, దొంగ" అని కేకలు వినపడ్డాయి. అందరూ గుంపులు గుంపులుగా లేచి పరుగెత్తేవాళ్లు, "పట్టుకోండి, పట్టుకోండి" అని కేక లేసేవాళ్లూ, పెట్టెలు తాళాలు తెరిచి చూసుకొనేవాళ్లు, కోట్లు వెతుక్కునేవాళ్లూ, చొక్కాలు వెతుక్కునే వాళ్లూ, జేబులు తడుముకొనేవాళ్లూ, వాళ్లవాళ్లడబ్బు సరిగా వుందా లేదా అని అడిగేవాళ్లూ, ఆడవాళ్లనూ పిల్లలనూ చూసుకొనేవాళ్లూ, వాళ్లనగలు సరిగా వున్నాయా లేదా అని అడిగేవాళ్లూ, ఈలా అల్లకల్లోలంగావుంది. పావుగంటయేసరికి నగలూ, పెట్టెలూ యేమీ పోలేదు. అని తీర్మానం చేసుకొని "యే వేపునుంచి కేకలు వినపడ్డాయి?" అని అడిగి అందరూ విశాలాక్షి పడుకున్నహాలని తెలిసికొని, అక్కడకు ఆడవాళ్లూ మొగవాళ్లూ పిల్లలూ అందరూ పరుగెత్తుకొని వెడుతూవున్నారు. ఇక్కడ వున్నవాళ్లంతా "ఎందుకమ్మా?" అని అంటూ వున్నారు. అప్పుడు విశాలాక్షి తనపక్కనున్న ఒకఆమెను గట్టిగా పట్టుకొని "దొంగ, దొంగ" అని కళ్లుమూసుకొని లేస్తూంది. ఆ పక్కనున్నావిడ "నేను కాదు మా నేను కాను మాఅక్క. నన్ను విడిచిపెట్టు. నా ప్రాణాలు పోతున్నాయి." అని కేక లేస్తూంది. వీళ్లిద్ద ఈవిధంగా కనబడ్డారు.

అక్కడ వున్నవాళ్లంతా ఇదేమి చెప్పుమా ఆశ్చర్యపడిపోయి, "ఏమిటిది?" అని విశాలాక్షి పట్టున్నావిడను అడిగేరు. అడిగితే ఆవిడ "నేనుకాదు. మ అక్క" అని చెప్పింది.

చెప్పితే, "ఏమిటి మీ అక్క?" అని అడిగే అక్కడ వున్నవాళ్లంతాను.

"మా అక్క సుబ్బమ్మగారి అడ్డిగ దొంగిలించింద కాని నేనుకాదు. నన్ను విడిచిపెట్టమనండి. మా అక్కన అడిగి ఇప్పిస్తాను." అన్నది.

అక్కడ అందరికీ ఆశ్చర్యం అయిపోయింది. ఆ సమయంలో సుబ్బమ్మ అక్కడనేవుంది కాబట్టి, "అవును, అవును. నా అడ్డిగపోయింది. తెల్లవారినుంచీ వెతికి, వెతికి అందరినీ అడిగి నా ప్రాణం విసిగిపోయింది. ఈ ముండా తీసిందీ" అని సుబ్బమ్మ అన్నది. సరి అని విశాలాక్షిని విడిచిపెట్టమనిచెప్పినా ఇంకా విశాలాక్షి కళ్లుమూసుకునే కేకలేస్తూంది. అప్పుడు వాళ్లందరూ విశాలాక్షి చేతులు గట్టిగాలాగి కళ్లుతుడిచి "నీవు యేలాగు కనిపెట్టేవు, సుబ్బమ్మగారి అడ్డిగ ఈవిడ అక్క దొంగిలించిందని?" అని అందరూ కలసి విశాలాక్షిని అడిగేరు.

విశాలాక్షి "నాకేమీ తెలియదు. నాకు బొద్దింకలు యెగురుతూన్నట్టూనూ, అప్పుడు దొంగలొచ్చినట్టూనూ, కలొచ్చింది. అలాగ కలొస్తే నాకు భయంవేసి, యేమీ తోచక ఈవిదను గట్టిగాపట్టుకున్నాను. ? కాని వేరేమీ నాకు తెలియదు." అని చెప్పింది. అప్పుడు సుబ్బమ్మ చాలా సంతోషపడింది. మిగత వాళ్లందరూ ఆశ్చర్యపడి, నిర్ఘాంతపడి చూస్తూవున్నారు.



విశ్రాంతి

కీ. శే. పెనుమర్తి వెంకటరత్నముగారు.

ఎంత మాధుర్యపరసీమ యీ త్రియామ!
విరియఁబూచిన చంద్రికావీథులందు
సృష్టి, శాంతితశర్వరీస్మితమనోజ్ఞ
పరమపరమునిమూర్తిలోపల శయించె!

అణువు మొదలు సమస్తభూతాంతరముల
కప్పురపు వెన్నెల పిసాళికమ్మఁదనము
తావులూర, నానందచింతావిచలిత
విశ్వజీవనకాంతు లా విర్భవించె!

ఒకటి రెండు మొగిల్లు తద్వ్యోమరంగ
విహరణానందమునఁ బరువెత్తిపోయె!

క్షీరసాగరకౌముదీసారమందు
అమృతధాముడు మాధుకుంభముల గురిసె.

విరహవిహ్వలకామినీతరుఁశిమాంబు
ఎంతవాడెరా, ఈచంద్రికాంతరమున
ఎంతప్రణయామృతమ్ము వాహినులుగట్టి
ముంచుకొన్నదో స్వర్గభూములనుగూడ!

* * *

ఈదృశానేకభావోర్మికాదపీయ
మైన హృదయంపుతాపము మ్లానమొంద
ఒకనిమేషము! జీవవాయూద్గమాతి
భీషణశ్రుతి నాకు విన్పించలేదు.

నా స్థితి

బసవరాజు వేంకట అప్పారావుగారు, బి. ఏ., బి. యల్.

వెన్నెలరాత్రిళ్లు వేగించలేక
చుక్కలసొబగుల్లు చూడగాలేక,
తలవాల్చి నాస్థితి దలచికుంగేను,
కుళ్లికుళ్లిలోన కుమిలిపోయేను!

రాజులలో కవిరాజునౌ నేను
పాడుగువాలో నేడు పొరాడనాయె,
కోకిలలందు పుంస్కోకిలనేను
గొంతునొక్కుకు మూలకూరుచోనాయె!


అమృతహస్తా, చిల్కు మమృతబిందొకటి
గొంతెండిపోయిన కోయిలనోట!
కొయ్యబారినమేను కోరికలీన
రెక్కలు పెట్టువా కాస్త చక్కిలిగింత!












౧. శ్రీమతి లక్ష్మీనారాయణ నాయర్ గారు. [illegible]









౧. శ్రీమతి డా. లక్ష్మీదేవిగారు. ౨. చెన్నపట్టణ స్త్రీమహాసభ. 3. శ్రీమతి శాంతి రామమూర్తి సతీమణిగారు.

నాటకములు—నాట్యకళ

సోపూరి నరసింహశాస్త్రి గారు

ధ్వనులే కావ్యములై వెలసినవి. మరికొంతకాలమునకు నాగరికత కారణముగ మానవసంఘమున మిన్నయగువాఁడు రాజుగ నేర్పడుటయు, తక్కుజన మంతయు వాని చెప్పుచేఁతలకు లోఁబడి మెలంగుటయు నీలోనగు కట్టుబాట్లేర్పడినవి. ఈ నియమముల మూలముననే రానురాను సంఘమున విద్యాబుద్ధులెక్కుడు కాఁదొడంగినవి. ఇట్లగుట నింకఁ గొంతకాలమునకు సంఘమున నందఱును సామాన్యముగ చదివి జ్ఞానవంతులే కాఁదొడంగిరి. నాఁడు చదివి జ్ఞానవంతులగు వారిసంఖ్య ఎక్కుడుగను, అట్లు కానివారి సంఖ్య చాల కొలఁదిగను ఉండియుండెడిది. పిమ్మటఁ జాలకాలము వఱకును దేశమం దెల్లెడల క్షామాదులచే నగు చింతలు లేక సుఖులై కాలమును వెళ్లఁదీయుచుండిరి. తరువాత కాలధర్మముచే నేమి, సాంఘికనియమములు సడలుటచే నేమి ఏలిక లున్మత్తులై క్రిందుమీఁదులు గానక ప్రజాసంరక్షణాదుల యెడ కేవలము వైముఖ్యమును జూపుచు స్వార్థపరాయణత్వాదిదుష్టగుణభూయిష్ఠులు గా నారంభించిరి. ఈతఱిని దృశ్యకావ్యము లారంభమునందినవి. అనఁగా ప్రజాసంరక్షణాదులయందు విముఖులగు నేకిమీఁదులను ఉదాత్తగుణోపేతులును, ప్రాచీనులును నగు రాజులు మొదలగువారి చరితములను వారి కండ్లకుఁ గట్టినట్లు చూపి సత్పథమునకుఁ ద్రిప్పవచ్చు నను నూహపై సంఘమునందలి మతిమంతులు కొందఱు పై 'దృశ్యకావ్యము'లఁ గావింపఁ దొడఁగొనిరి. దీనినిబట్టి చూడఁగా వీని ముఖ్యోద్దేశములు రెండని తేలుచున్నది: నీతిదాయకములై యుండుట యొకటి. ఆనందదాయకములై యుండుట రెండు. ఇతఃప్రాచీనములగు 'శ్రవ్యకావ్యము' లీ 'దృశ్యముల' వలెనే నీతిదాయకములు, నానందదాయకములైనను వస్తుతః దృశ్యములందలి ప్రవృత్తి శ్రవ్యములందు లేకపోవుటయే వీని యుత్పత్తికిఁ గారణము గాఁజాలియున్నది. ఇంకను దృశ్యములం దా నీతిదాయకత్వము, నీతిబోధకత్వము శ్రవ్యములందుకంటె సాక్షాత్తు పరిదృశ్యమానము లౌటకూడ కారణమై యుండవచ్చును.

కాని మరికొందఱు నాటకములలో శ్రవ్యములలోకన్న నుత్తేజకత్వము నుద్బోధకత్వము కలదనియు సంఘములు చప్పఁబడియుండుటఁ జూచి సహింపలేనివారు కొందఱు ముందుహరికథల రూపమునను, తర్వాత నీనాటకముల రూపమునను కొలఁదికొలఁది విపరిణామములతోఁ గావ్యముల రచించుచు వానికి తత్తదుచితనామముల నిడిరనియుఁ జెప్పుదురు.

మరికొందఱు పై నాటకములు కేవల మానందైకప్రయోజనము లైనవనియు వినుటకు వీలైన వానికన్న సాక్షాత్పరిదృశ్యమానము లగువానియందు ఝటితి యానంద ముత్పన్నమగుననియు, కావున నాస్వభావము నెఱిఁగిన మేధావంతులు వానినిఁ జేయ మొదలిడిరనియు, కావుననే 'కావ్యేషు నాటకం రమ్యం' ఇత్యాద్యాభియుక్తోక్తులు పుట్టినవనియుఁ జెప్పుచున్నారు. ఇంతకు నేదియెట్లున్నను నాటకములందు నీతియు నానందమును ముఖ్యము లనుటలో నెవ్వరికి నెట్టి యభ్యంతరము నుండదు.

నాటకనియమములు

ఇఁక నిట్టి నాటకములలో పంచసంధులు ముఖప్రతిముఖాదు లుండవలయు ననియు, నాన్ద్యాముఖాదులు నియతము లనియు, నాయికానాయకులు ప్రఖ్యాతగుణోపేతులై యుండవలయు ననియు, శృఙ్గారవీరాన్యతర మంగిగను, ఇతరములు యథాసందర్భముగ ఒకటిగాని, రెండుగాని, మూఁడుగాని అంగములుగ నుండవచ్చుననియు, విరుద్ధరససమావేశ మొనర్పకుండుట తప్పనిసరి యనియు నీలోనగు నింకకొన్ని నియమములను ప్రాపంచికానుభవమును బట్టియేమి, సందర్భోచితినిబట్టియేమి, ప్రాచీనులు భరతాదు లేర్పరించిరి. అట్లు కావించుటలో కాలపరిస్థితుల ననుసరించికూడ కొన్నిటిని గావించియుండిరి. అట్లగుట నిప్పటి కాలపరిస్థితులఁబట్టి నియమములలోఁ గొన్ని తొలఁగింపవలసినవే యైనను చాలవఱకు నియతముగఁ బాటింపవలసినవే యైయున్నవి. మచ్చునకు: నాంది నియత మనిరి పూర్వులు; అనావశ్యకమనిరి అర్వాచీనులు. ఏది పాటింపఁదగినది? మానవకార్యమునకు ప్రతిదానికిని దైవశక్తి ప్రధానమని యొప్పుకొనవలెను గదా! అట్లే ఈ యభినయరూపకార్యారంభమునఁగూడ దైవసాహాయ్య మవశ్యాపేక్షణీయము గావున దైవభజనాదికము లేక దైవసాహాయ్యలబ్ధి దుర్లభము గావున దైవప్రార్థనారూపమగు నాందిని నాటకములలోఁ జొనిపిరి. దీనికి కాలపరిస్థితిఁబట్టి గాని, మరియే యితరమగు కారణముచేఁ గాని విరోధము లేనప్పుడు దీనినేల తొలఁగింపవలయును? ఇట్టివే యింకనుఁ గొన్ని కలవు.

పంచసంధు లావశ్యకములు

ఒకకథను గాని, మరియొక వ్యాసమును గాని ప్రాయునెడఁ బ్రమాదములు పెక్కులు గలుగవచ్చును. కావున నాకథనుగాని, వ్యాసమునుగాని హృదయమున బాగుగ నిర్ధరించుకొని దానిని సరిగ విభాగించుకొని కలగాపులగము కాకుండ వ్రాయుట సంప్రదాయము. కావుననే విమర్శకులు వ్యాసాదులలో విషయవిభాగము ముఖ్యమని కొట్టుకొనుట. ఈరీతినే నాటకమునకై కథను గూర్చునపు డైదువిధముల విభజించుటకు సామాన్యముగ వీలగునని పూర్వాలోచకులు విమర్శించి తెలిసికొని నియమించిరి. కావున వానినిఁ బాటించుచు వ్రాసినచో, లేక రచించినచో వ్రాయువారికేమి, వినువారికేమి, ఏయే సందర్భమున నేయే కథలు కలిసినవో, ప్రధానకథాభాగమునకును వానికిని గల సంబంధ మెట్టిదో, తత్కథాంశము లెంతవఱకు సమకూరినవో ఈ మున్నగున వన్నియు స్పష్టముగఁ దెలియుట కవకాశ ముండును. శక్తిగలవాఁడు పాటింపక వ్రాయఁజనదా? అన్న నది యిసుకనుండి తైలమును దీయ సాహసించుటయే. ఇటీవలి నాటకరచయిత లిట్లు పొరబడినవి పెక్కులు గలవు. ఆ పంచసంధ్యాదులఁ బాటింపని యధునాతననాటకములలో కార్యకారణాదులు సరిగా లేవనియే నిశ్చయింపనగునేమో? ఇట్టి యీ నియమములను, ఈవిధులను మార్చవచ్చునా? కాక లౌకికవిప్రతిపత్తులుగాని, శాస్త్రీయదోషములుగాని లేని ప్రాచీనవిధులను దొలఁగించుటలో గుఱికి సరియగు కారణము మృగ్యముగాన నట్లొనరించుట పొల్లేయగును. ఇట్లని యన్నింటి నిట్లాచరింప, లేక యనుసరింప నవసరము లేదు. ప్రాచీననియమములలో తొలఁగింపవలసినవి గూడ గలవు. వీరశృంగారాన్యతరమే యంగి కావలయునన్న యాలంకారికనియమమున లౌకికవిప్రతిపత్తులు కన్పట్టుచున్నవి. చూడుఁడు, ఆలంకారికులే శృంగారాదినవరసములలో ప్రతియొక రసమునకును వాసనారూపమగు స్థాయి రసికునిహృదయములో నుండుననియు, నాయాయా రసమునకు సంబంధించిన విభావాదులు సంద్రశ్యమానములైనతఱి నాయాస్థాయి యుద్బుద్ధత నొంది రసరూపేణ పరిణమించుననియుఁ జెప్పియున్నారు. కాని యంద అన్నిరసములవల్లఁ గలుగు నానందము ననుభవింపలేమికి నారసస్థాయి (వాసనయని చెప్పఁబడునది) వాని హృదయమున లేకుంటయే యని గూడ చెప్పియున్నారు. యుక్తము. వీతరాగుఁడగు నొక్కని యెదుట సంపూర్ణాంగసమన్వితమగు శృంగారప్రదర్శన మెంత నేర్పరియగు నటుఁడు కొనసాగించినను తజ్జనితానందరసాస్వాదనశక్తి

యాతనికిఁ గలుగునా? ఇట్లే కరుణ యననేమో యెఱుఁగని కఠోరహృదయుని ద్రిమోల కరుణరసమును వెల్లివిరియు నుత్తరరామచరితాదు లెంత నటునిచే నభినయింపఁబడినను ఏమైనను లాభముండునా?

ఇట్లే రచయితలందును రుచిభేద ముండును. కావున నే రచయితకు రుచించినరీతి నారచయిత రచించును. ఇట్లుండ వీరి శృంగారాన్యతరమే యుండవలెనని నియమ మెట్లు? తదితరరసములలోమాత్ర మేల కూర్చరాదు? ముఖ్యముగ నాటకమునకు రసమేగదా కొలికిపూస! దానిని ఒక్కఁడు హాస్యమున చేకూర్చును. మరొక్కఁడు శృంగారరసమున సమకూర్చును. వేరొక్కఁడు కరుణరసమున. ఇంకొక్కఁడు హాస్యమున. ఈ విషయమున శాస్త్రము ననుసరించిగాని లోకముననుసరించిగాని విప్రతిపత్తి యెట్టిదియుఁ గానుపించుటలేదు. అట్లు లేనిదాని కీ నియమ మేల? ఈనిర్బంధ మేల? ఈ సంకోచ మేల? ఈ వ్యవధి యేల?

అదియునుంగాక సులక్షణకవితాశైలియు సంపూర్ణలోకానుభవమును గలిగి నాటకరచనాసమర్థుఁడగువాఁడు శృంగారవీరములం దభిరుచిలేనివాఁడు నాటకప్రపంచమున నోరు మూసికొనవలసిన దేనా? వాని కందు తావే లేదా? అన్యాయము. 'శ్రవ్యకావ్యములలో వారి ప్రతిభఁ జూపుకొనరాదా?' అన్న చెఱకు ఇష్టమైన వానిని ఉప్పుతినగూడదా యనునట్లే. అట్టి నియమము పెట్టినను అఁగఁజాలదు. మన తొల్లింటి యాలంకారిక పండితతల్లజులు ఎంత లేనిపోని యర్థములను ముడిపెట్టి గ్రంథమునంతను తలక్రిందుగావించి నేఁటిదనుకను విసువు విరామములులేక నొక్కిపెట్టున కరుణవిప్రలంభమని వాదించుచున్నను అం దారస మావిర్భవించునా? అంధుఁడొక్కఁడు, ఆ ముటేనుఁగు చెవిఁడడవి యావల నేనుఁగు చేటవలెనుండునన్నఁ జెల్లివచ్చునా? పోనిమ్ము. ఇట్టి నియమ ముండినచో ప్రతివారునుగూడవానిలోనే వ్రాయుచుందురు. అని యేదే నతుకులమారి సమాధానమును చెప్పఁజూచినను, భవభూతిని "ఏకో రసః కరుణఏవ నిమిత్త భేదాత్ భిన్నః పృథక్ పృథగివాఽఽశ్రయతే వివర్తాన్"అని ఘంటాపథముగా వాదించుకవిని ఇంద ఱాలంకారికులును విరుద్ధముగా నిలచి జుట్లు జుట్లు ముడివెట్టి నేఁటివఱకు హాహాకారిగఁ బోట్లాడునట్లు చేసియును వారిచేతనే "ఉత్తరే రామచరితే భవభూతి ర్విశిష్యతే" అని జగదేకసంవిదితంబగు గొప్పప్రథనుగాంచి మించిన పండితుని శృంగారమున వ్రాయుమని ప్రేరేచినచో కరుణకరవాలమున సాముచేసినట్లు శృంగారపల్లవమును చినుగకుండ పెన్పొందింపఁగలఁడా? అట్లు లేదని యూరకొమ్మంట ధర్మమా? అట్లే యాతఁ డూరకుండినచో మన కీయపూర్వగ్రంథసందర్భసంగ్రథితసరసకరుణరస సహావాస మెట్లలవడును? అట్లే వీతరాగుని అపూర్వకవితాధారాసంభారపరిశోభితుని షడ్గుణాదులను పాత్రలక్రింద మార్చి కల్పించి వానిచేతనే యపూర్వశోభను గల్పించి శృంగారమును నిరసించి చక్కఁగ ముముక్షుమార్గమును కరతలామలకముగఁ జేయుచు శాంతరసము మేరుపుపూసగఁ బ్రబోధచంద్రోదయమును వ్రాసిన కృష్ణమిశ్రుని వీరరసమున వెల్లివిరియుమ న్నట్లు చేయఁగలఁడా? అస లట్లనఁ జెల్లునా? షట్శాస్త్రములఁ జదివిన పండితప్రకాండుని "'సర్వాధారః కాలః'అని గలదు. అట్టి కాలజ్ఞానము జ్యోతిషమునఁగాని గల్గదు. అట్టి యా జ్యోతిషము రాక మీకెన్ని వచ్చినను,ఏమున్నను మీ పాండిత్యము బగ్గిగే" అన్నట్లు గాదా? అందుచే వెనుకఁ జెప్పఁబడిన వానివలె విప్రతిపత్తులు లేనివిషయములలో బాగుగ నాలోచించి స్వతంత్రింపనగును. ఇట్లగుట కొన్ని కొన్ని పాటింపవలసిన వగును. కొన్ని కొన్ని తొలఁగింపవలసిన వగును. అట్లని యన్నింటిని తొలఁగింపనురాదు; అన్నిఁటిని పాటింపను రాదు. తొల్లింటివారుగూడ తమ తమ గ్రంథములయందు ఈ విషయమును సూచించియేయున్నారు. ధనంజయాదులు నాటకలక్షణాదులను నుడివి సాధ్యమగునంతవఱకు ప్రతిపత్త్యనుసారేణ లక్షణములను పాటించుచుండవలయునని చెప్పియున్నారు. విప్రతిపత్తు లున్నయెడలఁ బాటింపనక్కఱలేదని దీనిచే సూచితమగుట లేదా?

రసవిచారము

రస మనుదానినిగుఱించి మన ప్రాచీనులు వారి వారి యూహల ననుసరించి యా యా యారీతులఁ జెప్పియున్నారు. అందు నటునకు రసానుభవము కలదా? లేదా? అని చర్చించునెడ చాలమంది సామాజికునకే రసాస్వాదనశక్తి యుండును గాని నటున కెంతమాత్ర ముండదని నుడువుచు తదవష్టంభకముగఁ గొన్ని కొన్ని యుక్తులఁ జూపుకొనియున్నారు. ఒక్క కొల్లింటి యాచార్యుఁడు మాత్రము తనగీటన్నివంకలకు దిఱుగునట్లు చెప్పియుండెనట! విచారింపఁగా నప్పటి రంగానుభవమును బట్టియు, స్వీయానుభవమును బట్టియు వారిట్లు నిర్ణయించియుందురు. నాయనుభవమును బట్టియు, ఇప్పటిరీతుల ననుసరించియు భిన్నములుగాఁ దోఁచినవాని నిందు తెలియపఱుచుకొనుచున్నాను:

పూర్వులు 'రస్యతే స్వాద్యతే అనేనేతి రసః' అనుభవింపఁ బడుచున్నది రస మని నుడివియున్నారు.

"విభావై రనుభావైశ్చ సాత్త్వికై ర్వ్యభిచారిభిః,
ఆనీయమానః స్వాద్యత్వం స్థాయీభావో రసః స్మృతః."

విభావానుభావసాత్త్వికవ్యభిచారిభావసమ్మేళనమున స్వాద్యత్వమును (అనఁగా రసరూపేణ పరిణతిని) పొందింపఁబడు స్థాయియే (వాసనాత్మకముగ హృదయమున నుండునది) రసమని చెప్పఁబడును. విభావ మనునది రెండు విధములు: ఉద్దీపనమని ఆలంబనమని. ఆలంబన మన నాయికానాయకులు; ఉద్దీపన మన కోకిలారావాదులు. అనుభావములు కటాక్షాదులు. స్వేదరోమాంచాదులు సాత్త్వికములు. గ్లాన్యాదులు వ్యభిచారులు.

ఈ వీని సమ్మేళనముననే గదా రసనిష్పత్తి? అనఁగా ప్రతిమానవుని మనసునను వాసనారూపమగు 'స్థాయి' యను పదార్థ ముండుననియు, నేయే రసాత్మక కావ్యసందర్శనవేళ నా యా యా స్థాయి యా యా భావములచే నుద్బుద్ధతనుఁ బొంది యానందాత్మకమగు రసముగాఁ బరిణమించుననియుఁ జెప్పుచున్నారు. ఇట్టి రస మెవ్వరెవ్వరికిఁ గలుగవచ్చును? అనునది విచారణీయము. మొత్తమునకీ రస మనుదానితో నెట్లో యొకట్లు నేనో యొక కొంత సంబంధముగలవారు మువ్వురు. (1) అనుకార్యుఁడు (నటునిచే ననుకరింపఁబడు రామాదులు) (2) నటుఁడు (3) సామాజికుఁడు. ఈ పై ముగ్వురిలో ననుకార్యునకు రస ముండకపోవుట నిర్వివాదాంశమే. ఏలనన,

"రస స్స ఏవ స్వాద్యత్వా ద్రసికస్యైవ వర్తనాత్;
నాఽనుకార్యస్య వృత్తత్వాత్ కావ్యస్యాఽతత్పరత్వతః."

'రసః స ఏవ'-కావ్యములం దాయా యా స్థాయీభావములచే నుపనిబద్ధమైనదే రసము. 'స్వాద్యత్వాత్' అనునది దానికిఁ గారణము. అనుభవింపఁదగినది కావ్యోపనిబద్ధమైనదే యగుటవలన దానికే రసమని పేరు. కాని అనుకార్యవర్తి యగుదానికి రసమని పేరులేదు. 'రస్యతే స్వాద్యతే; రసః' అని గదా దానిమూలము! అనుకార్యవర్తియగునది యిప్పు డనుభూతి మగుచున్నది గాదుకదా! అట్టిదానిని (అనుకార్యవర్తియగు భావాదికమును) చూచుటచే ప్రేక్షకుల మనఃఫలకంబుల జాలి మొదలగునవి ఉత్పన్నమగునుగాని మరియే రసము నుద్భవింపదు. ఇది యెవ్వరికిఁ గల్గుననఁగ 'రసికస్యైవ'=రసికునికే, దీనికిఁ గారణము? 'వర్తనాత్'=ఇప్పుడుండుటవలన. 'నాఽనుకార్యస్య=అనుకార్యునకు లేదు. 'వృత్తత్వాత్'=జరిగిపోయినదౌటవలన, 'కావ్యస్యాఽతత్పరత్వతశ్చ'=కావ్యము వృత్తరసపరము గాకపోవుటచేతను. ఒకవేళ నదిగూడ రసమే యని యొప్పిదమైనచో నిపుడు వర్తమానమున మనకు అనుభూతమగున దేది? అట్లుగాక రెండును రసములే యైనచో వర్తమానానుభూతమగు దీనికిని, భూతకాలస్థితమగు దానికిని భేదమేమి? అది యెట్టిది? ఇది యెట్టిది? అను నీలోనగు సందేహము లుత్పన్నములగును. కాన దేనికో యొకదానికే 'రస'మను నామము నిడవలెను. అట్లే యొక్కదానికే రసమను నామమిడుటలో దేనికీ వలెనను విచారణయందు నటనిష్ఠమైనదానికే-అనఁగా నటుని యభినయానంతరమున నుత్పన్నమగుదానికే నా నామము తగుననిరి. కావ్యమందున్న రసమునుగూర్చి గదా మనము విచారించుచున్నది! కావ్య మెప్పుడును

వృత్తరసపరము గాఁజాలదు. వృత్తరసపరమే యైనయెడల నద్దానఁ బ్రయోజనం బేమి? దానివలన మనకుఁ గలుగు నానంద మేమి? కావుననే మన సామాన్యానుభవములో భీకరమృగాదులనుగాని, జుగుప్సాకరములగు వస్తువులనుగాని, చక్కని యువతీమణినిగాని చూచునప్పుడు గలుగు నాయాభావములు భయానకరసముగాఁగాని, బీభత్సరసముగాఁగాని, శృంగారరసముగాఁగాని పరిణమింపఁజాలవు. అట్లు పరిణమింపఁజాలమికి అప్పుడు మనకుఁ గలుగు భావములచే కావ్యఘటితభావశ్రవణముచేతవలె నానందము, లేక రసము ఉత్పన్నముగాకపోవుటయే కారణము.

కాని పై శ్లోకమున 'రసికస్యైవ' యనుటవల్ల రసికునకు- అనఁగా సామాజికునకు మాత్రమే యని సూచన యని వచించుచు "యదాకదాఽపి నటస్యాఽపి రసనిష్పత్తిస్తదా సోఽపి సామాజికసంజ్ఞయైవ వ్యవహర్తవ్య ఇతి"-ఒకవేళ నటునకు రసనిష్పత్తియగునెడ నాతఁడును సామాజికుఁడనియే యనఁదగు నని నుడువుచున్నారు. దీనివిషయమున నాయనుమానము: పై రీతిని నటునకు రసనిష్పత్తి యగుచో తద్గతశోకాదులలో రామాదులవలె నాతఁడు విలీనుఁడై యా యాహావభావాదులను మన కాయావోట్ల సరిగఁ జూపఁగలఁడా? లోకమునందు నిజముగా శోకవంతుఁడుగాని, ఒక నాయికయం దనురక్తుఁడైనవాఁడుగాని చూచువారలకు రసనిష్పత్తిని గలుగఁజేయఁ జాలుచున్నారా? అట్లే నటకుఁడును చేయఁజాలఁడు. మఱియును సత్యముగ రసమున విలీనుఁడైన నేరసమున విలీనుఁడగునో, ఆ రసస్వభావము ననుసరించి 'నేను శోకించుచున్నాను, సంతోషించుచున్నాను, కోపించుచున్నాను.' అనుజ్ఞానము ఏ యింతయు లేకయే యేడ్వవలయును, సంతోషించవలయును, కోపింపవలయును. అట్లే యేడ్చుచు, సంతోషించుచుఁ, గోపించుచు నభినయించినచో నెవ్వఁడేని సామాన్యముగ నేడ్చుచు, సంతోషించుచుఁ, గోపించుచున్నపు డేమాత్రము మనకు రస ముత్పన్న మగుచున్నదో యామాత్రమే యప్పుడు నుత్పన్నమగును. అనఁగ రసము నుత్పన్నము గాదనుట. అని నుడువుచున్నారు.

అగును, సామాన్యముగ ఏడ్పు, నేడ్పువల్ల సంతోషించు, సంతోషమువల్ల కోపించు, కోపమువల్లను రస ముత్పన్నము గా దన్నంతమాత్రమున నటుఁడు రసవిలీనుఁడై యభినయించుపట్లఁ గూడ రస ముత్పన్నము గా దనరాదు. మనము మామూలుగఁ జూచువస్తువును జూచినప్పుడువలెఁగాక నొక వింతవస్తువును జూచునెడ నానందమొందు గలుగుట లేదా? అట్లానందము గలుగుటకుఁ గారణ మేమి? ఆవస్తువున నున్న విచిత్రతయే. ఏతావతా ఈ నూత్నవస్తువునందు ఆకర్షణశక్తి యొకటి గల దని యూహింపవలసియున్నది. అట్టి యాకర్షణశక్తిలేమి నీ రెండవవస్తు వానందము నొడఁగూర్పలేదు. తావతా ప్రపంచమునం దుత్పన్నములైనవే గదా రెండును? పైఁగా రెండును వస్తువులే గదా? రెండవది మాత్రము మనకే మానందమును గలుగఁజేయును అనవచ్చునా?

అట్లే యీ రసవిషయమునఁ గూడ ననుగమించుకొనవలయును. లోకమున నొకని యేడ్పున రససిద్ధి లేదు గాన నటుని యేడ్పునను నది లేదనుట యుక్తమా? పై వింతవస్తువునందువలెనే కావ్యోపనిబద్ధమై నటునిచే నభినయించఁబడుచున్నపుడు వాఁ డారసమందు విలీనుఁడైనను కాకపోయినను మనకు రసోత్పత్తియగునెడ నా యభినయపూర్వకంబగు రసమునం దాకర్షకస్వభావము గలిగినట్టియు లౌకికవిభిన్నమైనట్టియు నొకశక్తి యున్నదని యొప్పికొనవలదా? మన మొక్కొక్కతఱి నటుఁడు పూర్తిగ విలీనుఁడై యభినయమ్మొనరించుచున్నను రసోత్పత్తి యగుట కాంచుటలేదా? అది మన కనుభవవిరుద్ధమా? ఏతావతా విభావాదులచేఁ గూర్పఁబడినదైన లోకవృత్తము నాటకరూపమున తన్మయస్థితి గల్గిన నటునిచే నభినయింపఁబడినను దానియం దాశక్తి గలదనియు, మామూలుగ లోకములోనివానియందు లేదనియు నొప్పుకొనవలయును.

ఇంకొకటి. నటునకు రససిద్ధి లేదనుటలో వారు చెప్పు రెండవ కారణము నింత పరిశీలింతము. నటుఁడు

పూర్తిగ రసమునందు విలీనుఁడై యభినయించుపట్ల తత్తదున్మాదాదులందు నైక్యమును పొంది యభినయచాతురిని సరిగఁ జూపలేఁడని. ఇది సర్వత్ర నిశ్చయనుటకు వీలులేదు. ఒకపని బాగుగ చేతనైనమనుజుఁడు దానియందు మనసు నేకాంతముగ నుంచియే చేయనక్కఱలేదు. అవయవముల కొన్ని యలవడియుంటవలన వ్యక్తిగతప్రయత్నమేమాత్రమును లేకుండఁగనే వానియంతట నవియే యా పనిని నిర్వహింపఁగలవు. అట్లే యభినయవిద్యను చక్కఁగ నేర్చినవాఁడు ఆయా యవయవచాలనము మొదలగు వానిని సమయానుకూలముగ నతుకునట్లు, అభ్యాసపాటవమున మనసు స్వవశమున లేనప్పుడును చేయుచు రసము నుత్పాదింపఁ జేయఁగలఁడు. అప్పుడును నటుఁడు రసమునందు విలీనుఁడుగాక, అభినయించునపు డెట్టి రసము, ఎట్టియానందము మనకుఁ గల్గునో వాఁడు విలీనుఁడై యభినయించునపుడును అట్టిరసమే యుత్పన్నమగుచున్నదిగదా? ఇట్లగుటచే నా కొలఁదిసేపుమాత్రము ఆతఁడు నటుఁ డేలకాఁడు? సామాజికుఁ డెట్లగుచున్నాఁడు?

మఱొకటి. మనము సాధారణముగ వినుచున్నాము. లోకమున తనకు బాగుగ నలిగిన, అభ్యాసమైన లేక అలవాటుపడిన బాటయందు నిద్రించుచు కొందఱు నడచుచుందురని. అట్లుచూచుచున్నాముగూడ. దానికిఁ గారణ మేమి? బాగుగ నాబాట వానికి గుర్తుపడియుండుటయే. అట్లు నిమీలితనేత్రుఁడై నడచుచున్నను వాఁడు దారితప్పఁడు. అయినను, ఆనిద్రించుచు నడచుచున్నంతవఱకు వాని నున్మత్తుఁ డని యందుమా? అట్లే బాగుగ నాట్యపథమున నడువ నలవడిన నటకుఁడు- నాట్యసరణిని కాలానుగుణ్యేన అభ్యసించిననటకుఁడు, నాట్యదేవతను మనసార పూజించి యుపాసించి సిద్ధిగన్న నటకుఁడు సామాజికునివలెనే తద్గతరసమును గ్రోలుచునట్లు గ్రోలక యభినయించు నటునివలెనే రసము నుత్పాదింపఁజేసి సామాజికుల నందఱిని యాంరసవాహినులం దోలలాడింపఁ గలఁడు.

అనుభవము గల నటకులు కొందఱు చెప్పుచున్నారు: "నటుఁడు రసభావాదులలో పూర్తిగ విలీనుఁడు కాఁజాలఁడు. వాఁడు విలీనుఁడౌచు మఱల వెన్వెంటనే యౌచిత్యాదుల నాలోచించుకొనుచు నీరీతిగ నభినయింపవలెను. దాదాపు వీనియవస్థ నేలఁగొట్టఁబడిన బంతివంటిదని చెప్పుచున్నారు. బంతి కొట్టఁబడి గాలిలోని కెగిరి తరువాత నేల్కు క్రిందఁబడుచున్నదో యట్లే నటుఁ డాయను కార్యనిలోని కెగిరి మరల మరఁ క్రిందఁబడుచున్నాఁడు. అట్లులేనియెడల రసభంగము గలుగఁగలదు. కావున వాఁ డెంత రసవిలీనుఁడైనను కొంత బాహ్యప్రపంచ జ్ఞానముగూడ నాసమయమున నుండవలయును". ఇది కేవలము వారి వారి యనుభవమే యైనదో కాని ముందు మన సమాధానములు సాగవు.

నాటకముల పరిస్థితియిది. నాటకములకును నాట్యకళకును సంపూర్ణమగు సంబంధము గలదు. కావున నాట్యమును తత్కళను గూర్చి యించుక విచారింతము. నాట్యమనఁగా నటించుట, అభినయించుట యాలోనగు పదము లెవ్వియైనను దానికి సరిపడును. భావానుగుణముగ కరచరణాద్యవయవ సంచాలన మొనరించుచుఁ జేయు క్రియకే నాట్యమని పేరు. తాళము, లయ మొదలగునవన్నియునుగూడ దీని కంగములు. ఆలంకారికు లింకేమేమో నృత్తనృత్యములకు భేదముఁగల్పించి చెప్పిరిగాని అదియంతయు నిట ననావశ్యకము. సామాన్యముగ నాట్యమనఁగా తత్తత్పాత్రోచితరీతిని, తత్తద్భావానుగుణసరణిని కరచరణాద్యవయవసంచాలన మొనర్చుచు నభినయించుటయే యని చెప్పనగును.

నాట్యము కళయా?

నాట్యము కళయా యని యందురు కొందఱు. సామాన్యముగ చిత్రలేఖనము, సంగీతము, కవిత్వము కళలని వ్యవహరించుచుందురు మన పెద్దలు. కాని కళయన నాయుద్దేశమేమన, ఏది కొంతయైన పూర్వజన్మవాసన లేక లభింపదో యది కళ; ఏది యొకానొకవ్యక్తికి అత్యంతము కృషిచేసి(న)

స్వతస్సిద్ధముగ, ప్రకృతిసిద్ధముగ దానియంత టది యబ్బునో అది కళ; ఏది దైవికముగ నబ్బునో యదికళ; సంగీతము, చిత్రలేఖనము, కవిత్వము, నాట్యము, ఈ మున్నగున వన్నియు నట్లు జన్మతః అబ్బవలసినవే. బలవంతముగ కృషిఁజేసి తెచ్చుకొన్నను వారు ప్రకృతిసిద్ధమగు కళాపరిచితి కలవారు కానేరరు. ఇట్టివారు ప్రతి కళలోను కలరు. నేఁడు పత్రికలలో వెలువడుచున్న కవులందఱును తత్కళను గుర్తెఱింగిన వారేనా? నేఁటిగాయకులందఱును గానకళను తెలిసినవారేనా? నేఁటిచిత్రలేఖకులందఱును చిత్రలేఖనము నభ్యసించినవారేనా? కావున నేదియో మారుమూల లోకప్రతీతి ననుసరించి నాట్యము కళ గాదనుట నేఁటిడిలితనము. ఇదియును వానివలె జన్మత, యలవడవలసిన దేగాని వేరుగాదు. ఏకోపమునుగాని, ఏశృంగారమునుగాని, ఏకరుణమునుగాని, మఱేయితరమును గాని స్వాభావికముగ ప్రకృతిసిద్ధముగ నలువురికి నచ్చునట్లుగఁ జూపెంపవలయునన్న సామాన్యమా? ఎరువు సొమ్ము ఎరువుసొమ్మే.

నాట్యమున గానమవసరమా?

దీనిని గుఱించి యనేకు లనేకరీతుల వాదాడుచున్నారు. అసలు నాటకములలో గాన మనావశ్యకమని కొందఱు; తగినంత యుండవలెనని కొందఱు; బాగుగ నుండవలెనని కొందఱు. పై వానికి కారణములు: నాటకమున జరిగిన కథను సత్యముగఁ జూపుట ఆనాఁడు రామపాత్రగాని, మరి యేరాధపాత్రగాని యిట్లు గానమొనర్చియుండెనా? నాటకమున రసము వెల్లివిరియవలయునే! అట్లు వెల్లివిరియవలెనన్న గానము దాని కభ్యంతరము కాదా? ప్రకృతిసిద్ధముగ నానాఁడు జరిగిన కథను నీవాడుచుంటివి. ఆనాఁటిపాత్ర గానమొనర్చి యుండలేదు. నీవు గానమొనర్చుచుంటివి. ఇది విరుద్ధముగాదా? అని యందురు. ఈవిషయమున నాకొక సందియము. వాఁడట్లు మాట్లాడెనో, ఎట్లు నడచెనో, ఏమిచేసెనో, అదియే యట్లే చేయవలయునన్న సాగివచ్చునా? ఈ గ్రాంథికరూపవచనము ఆపాత్ర సంభాషించియుండెనా? కావున ప్రకృతిసిద్ధముగా ననుటలో కొంత వ్యవధి గలదు. కొంత నియమము గలదు. దానికి, నటులయొక్కయు, సహృదయులయొక్కయు హృదయములే నిర్ణాయకస్థానములు. ఔచిత్యభంగము కలుగకుండ, రసచ్యుతి రాకుండ, భావప్రభ పడకుండ నెంతవఱకుండునో, అట్లుండవలెనన్న నేమేమి చేయవలెనో యాలోచించి నటింపవలయును. అంతవఱకు నటునకు స్వాతంత్ర్య మీయవలయును. వారన్న నియమమున నైనచో నాటకమున పద్యములే యుండఁగూడదన్నచో నదుగైన సాగదేమో? అని నేను తలఁచుచున్నాను పై విప్రతిపత్తులవల్ల. కాని రవీంద్రనాథ ఠాకూరు మొదలగువారి యాంధ్రీకరణములను కొన్నిటిని కొన్నికొన్ని పత్రికలలో చూచితిని. నాటకములలో సీనరీ మొదలగున వేమియు నుండఁగూడదనియు, గానము సామాన్యముగా నుండకుండుటయే మంచిదనియు, ఈ పైపై మెఱుపులు నటుని శక్తి నంతయు గ్రమింగివేయుననియు, ఏపరికరములును లేక నిరాడంబరముగ నటించి యెవరు సామాజికులను తన్మయులను గావింపఁగలుగుదురో వారే నటకులనియు వారి ప్రతిభయే ప్రశంసనీయమనియు నుడివియుండిరి. ఇట్లు మనకు ఆదర్శములు గూడ గలవు. ఆరిపోవు దీపప్రభవలె నింకను మిణుకు మిణుకు మని అచ్చటచ్చట తలలెత్తుచున్న కూచిపూడి భాగవతసమాజములు, ఇంకను ఇతరవీథినాటకసమాజములు మొదలైనవి. నాగరికత నాట్యప్రపంచమున యింకను బాగుగ తలయెత్తని సుమా రిరువదిముప్పదిసంవత్సరములక్రిందమాట చెప్పలేనుగాని నేఁటి పరిస్థితినిఁబట్టి వానినిఁ జూచినచో 'రాజును జూచిన కన్నులతో మొగనిఁజూచిన మొట్టబుద్ధియయ్యె' నన్న ట్లగునేమో? అనుభవమును బట్టిచూచిన నట్లు గన్పట్టుచున్నది.

ఇఁక గానము పూర్తిగ గావలయుననువారు. నాటకమనఁగా సంతోషమునకును, కొంతవఱకు కాలక్షేపమునకు నని వారి యుద్దేశము. నాటకమన నేమియో, అయ్యది యెందుల కుత్పన్నమయ్యెనో, దాని యుద్దేశమేమో మొదలు తుద తెలియదు, ఊఱక పాడిన వారికి

సంతోషము. లేనిచో విసుపు. నాటకోద్దేశమే తెలియని వీరిమతము నవలోకించవలసిన పని మనకేల? ఇప్పు డీపిల్లలతో కొనసాగింపఁబడుచున్న బాలమిత్రసభ మొదలగున వన్నియు నిట్లే యుద్దేశపడుచున్నవి. ఆసమాజముల లోని నటకులు గానముమీఁదనే కేవల మాధారపడి యుందురుగాని రసభావాదులకై ప్రయత్నమైన చేయరు. చేయవలయునని వారికి తెలియదు. అట్లాయధినేత చేయింపఁడు. తలఁచి చూచిన సామాజికులలోఁ గూడ నట్టి దుర్బలులే యేర్పడుచున్నారేమో? లేనిచో వారియాట లట్లేల సాగును? అభ్యాసపాటవములు నశించినవి.

కేవలసాంఘికనాటకములలో "కన్యాశుల్కము" మొదలగువానిలో గాన మక్కరలేదు. శాకుంతలమున స్వల్పముగను, విక్రమోర్వశీయమున విపులముగను కాళిదాసు గానమును జొనిపినాఁడు. లాక్షణికులు నాట్యమునకు గానమునుగూడ సహాయకళగా నిరూపించియున్నారు. పద్యమున నున్న సహజగానమునకు గానము నెచ్చెలి. అది భావుకులకు రసవ్యంజకమగునెడల దానిని విడనాడ వలయునని వివదించుట సమంజసము కానేరదుగదా?

తగినంతగాన ముండవలయును

గానము భావము నుద్దీపింపఁజేయునదిగా నుండవలయునుగాని భావమును మ్రింగివైచున ట్లుండఁగూడదు. ఇపుడు నాటకములలో పాడఁబడుగానమున భావము ఆకసమున మిణుకుమిణుకు మని వెలుఁగు చుక్కలవలె ప్రకాశించుచున్నది. నాట్యప్రపంచమున భావము రాజ్యమేలవలసినదానికి బదులు గానమే రాజ్య మేలుచున్నది. అంతయు తలక్రిందై తారుమారైనది. కావున నెంతవరకు గానముండుట యుక్తమో, ఎట్లున్న నౌచిత్యభంగము గలుగదో అంతమాత్రముండుటయ పాడియగును.

నాట్యమందిరము

నాట్యమందిరము ప్రాణము గల దివ్యక్షేత్రము వంటిది. దివ్యక్షేత్రము తైర్థికులకు సుఖమును జేకూర్చునట్లే నాట్యమందిర మను దివ్యక్షేత్రము సామాజికుల కానందమును జేకూర్చును. నీచునిమొదలు జ్ఞానివఱకు దరిద్రుఁడాది ధరాపాలునివఱకు, భోగకాంతనుండి కులకాంతవఱకును గల ప్రవర్తనములను వేరువేరుగా జూ 'హేయమిది, ఉపాదేయమిది'అని నిగూఢముగా నిరూపించును; రహస్యముగా బోధించును.

యువకుఁడగుట, సాధువైయుండుట, చదువుగవాఁడైయుండుట, శాసకుఁడు దృఢిష్ఠుఁడు బలిష్ఠుఁడు యుండుట ఈలోనగునవన్నియు మానుషానందములు మానుషానందముగూడ రసానందమునకు వాచుకొనున కావున మానుషానందాతీతమగు రసానందకందరము నాట్యమందిరము నెవ్వరీదులాడనిచ్చగింపరు? నాట్యమందిరమున ప్రేక్షకుల లౌకికానంద మలౌకికానందముగ మారును. ఆతఁడపుడు ఏమిచేయుచుండెనో, ఎందుండెనో వానికే తెలియదు. ఇట్టిది సాలంబనసమాధివంటిదఁ

నటులును, సహృదయులును కేవల మలౌకికానంద ప్రవాహమున జలకముల నాడుచుందురు. ఒక నిముసమున నెంతమార్పు! ఎంతవిచిత్రము! ఎంతమాయ! సుపర్వతశిఖరాగ్రమునకుఁ గొంపోవు నీ నాట్యమందిర మెంపవిత్రము?

పూర్వము నాట్యమందిరములును, నాటకసమాములును నొక్కనిచే కొనసాగింపఁబడుచుండెడివఁట! అపడప్పు డేయుత్సవసందర్భములలోనో తలుపులు తెఱువఁబడుచుండెడివి. కావున నప్పటి ప్రదర్శనములు చాప్రశాంతితో సాగిపోవుచుండెడివి.


ఇప్పుడో, సార్వజనీనమై, వీలయినపుడెల్ల వీలయి రేట్లలో తెఱువఁబడుచుండుటచే వానిగౌరవము తగ్గిన ఇట్టివిధానమువలన పూర్తిగ నష్టముగలదు. ప్రతివానికి నటునిపై హక్కుగలిగియుండుటచే వాని కేమాత్ర మె యసౌకర్యము గలిగినను నటునికి గౌరవహానిని గలుగ జేయుచున్నాఁడు. సంతసముగలిగెనా, తందనాలాడును కలుగకపోయెనా, వేలకువేలు ఋణమిచ్చినవానివలె నల్ల చేయును. ఈవిధానము నటునికిఁగల గౌరవాదరణముల




శ్రీ పండిత జవహరలాల్ నెహ్రూగారు



శ్రీ కాశీనాథుని నాగేశ్వరరావుగారు



శ్రీ [illegible] శాస్త్రిగారు (?)



శ్రీ దేశభక్త కొండ వెంకటప్పయ్య పంతులుగారు

పచున్నది. సతతప్రదర్శనమువలన ప్రతిపదతారళ్య సౌందర్యమును, జీవమును, శక్తిని, కుంచించుకొని మును, మోటుదనమును నటునకుఁ గలుగుచున్నవి. కుసరించి విసుపు నాపాదించుచున్నది.

నటునకు విశ్రాంతి ముఖ్యము. ఆతనిచూపులు ఇది రునక ప్రపంచమున సర్వవస్తుసంచయములోను లీన వలయును. ప్రదర్శనప్రదర్శనమునకు మధ్యను నూ వములు వానిలో నెన్నెన్నియో యంకురింపవల . దానికి కాలవ్యవధి ముఖ్యము. అట్లు తగినవిశ్రాం లేనియెడల నటుఁడు కొలఁదికాలముననే జీవచ్ఛవ ౦. ఎంతపాటవము గలిగిన నటుఁడైనను ఒకే రూపక రెండుమూఁడుసార్లు వెన్వెంటఁ బ్రదర్శించెనేని సారియే సహృదయుని నాతఁ డకర్షించలేఁడు. సామాజికులకు మొదటఁ గలిగిన యభిప్రాయము లువఁబెట్టికొనుటకును, నూత్నరూపము నొందుట నటునకు కాలము కామధేనువే.

ప్రసాధనమందిరము (Green Room)

ప్రసాధనమందిరమును చాల పవిత్రముగ నుంచ ను. ఇప్పటి ప్రసాధనమందిరములు కేవలము ౦ మొదలైనవానితో నిండియుండును. ఆ ప్రసాధ రమున కితరులను చొరనీయఁగూడదు. ఆప్రసా యమున నున్న గుట్టుమట్లు ప్రేక్షకునకు తెలిసి తేలికయగును నటుఁడన్నను, నాట్యమన్నను. ఁడు కడుపునొప్పి కిచ్చునది జీలకఱ్ఱమందే; కాని 'ది జీలకఱ్ఱయనియే తెలిసిన నామందు జీలకఱ్ఱ యగును. కావున రహస్యమున నంతయు నిమిడి ది. ప్రసాధనమందిరమున నుండు ప్రసాధకులును, లును ఏకోదరులవలె, మిత్రులవలె కలిసిమెలసి నగును. ఇట్లున్న ప్రసాధనమందిరముకంటె పవిత్ర మరి ప్రపంచమున నేది కలదు?

నటుఁడు

నటుఁడుత్తముఁడై యుండవలయును. సర్వసద్గుణ కాటపట్టైనవాఁడుగా నుండవలయును. తనపాత్ర మును బాగుగ నభ్యసించుట, నిలకడగలిగియుండుట యను నీ మున్నగునవి ముఖ్యములు.

నాటకకవికిని నటునకును చాల సంబంధముగలదు. నాటకమునందు కవి నిర్మించిన పాత్రకు జీవమునుపోయ వలసినవాఁడు నటుఁడు.

అతఁడు కవినిర్మితమగు పాత్రకు తనప్రా ణములను తాకట్టువెట్టి, తన యస్తిత్వమునుసైతము దానికే దానమిచ్చునంతటి దాత. అట్టి సమయమున వాని మానసకాసార మెంత నిర్మలముగ ప్రవహిం చుచుండునో ఎఱుఁగ నెవరి కగును? వాచకుని (Prompter) వాక్యమును విన్నంతనే నేలను కొట్టఁ బడినబంతివలె లేచి అనుకార్యునియందు లీనమై వాని సుఖదుఃఖములను మోసికొని మఱలివచ్చి అవన్నియుఁ దనవిగాఁ దలంచుకొని ప్రేక్షకులను నవ్వి నవ్వించి, యేడ్చి యేడ్పించి వారిహృదయములను తన సేవకులఁ జేసికొనును. కవిరాజుల తర్వాత నటరాజులదే కదా రాజ్యము! కవిప్రతిభను సంపూర్ణముగ గ్రమింగఁగలవాఁడు నటుఁడే. కవిపాత్రలకు వన్నెపెట్టఁగల దర్పణము నటుఁడే. కవిని వివరించఁగల వ్యాఖ్యానము నటుఁడే. నటకుఁడనఁగా మనుజుల వివిధప్రకృతు లొక్కచో చూపింపఁబడఁగలందు లకు సర్వప్రకృతులకు ప్రతినిధిగా బ్రహ్మచే సృష్టింపఁ బడిన బొమ్మవంటివాఁడు. నటుని ప్రపంచమునం దానం దముతప్ప వేరొండు కన్పట్టదు. సృష్టికి ప్రతిసృష్టిఁ జేయఁ గలవాఁడు నటుఁడు. దుఃఖమును సంతోషముగా మార్చఁగలవాఁడు నటుఁడు. ధర్మము నధర్మముగా మార్చఁగలవాఁడు నటుఁడు. సత్యము నసత్యముఁ జేయఁ గలవాఁడు నటుఁడు. సీతయేడ్చుటనుచూచి యేడ్చువా రెవ్వరు లేరు? హరిశ్చంద్రుఁడు దుఃఖించుచుండ అశ్రువుల నెందఱు విడువరు? చారుదత్తుని దుఃఖము నెందఱు పంచుకొనఁజూడరు? అం దేమి సుఖము గలదో? నటుఁ డన కవివలన నేర్పఱుపఁబడిన పోతవిగ్రహముగాఁడు. ఆతఁడు తన సూక్ష్మపరిశీలనముచే లౌకికము నలౌకికముగా మార్చుకొనును. లోకవేషభాషాదులలో, నడవడికలలో

తనకుఁ బనిగలదానిని గ్రహించి వాంఛ పనికిరానిసీరమును విడిచినట్లు విడువఁగలఁడు. ఆతఁడెంత పనికిమాలిన వేషమును ధరించినను, అది యుత్తమోత్తమ మగును. అన్నిటి యందును అద్భుతము నావహింపఁ జేయఁగలవాఁడు నటుఁడు. దాదాపు నటుని గారడీఁడని చెప్పవచ్చును. ఏనటుఁడొనర్చినపనిని లోక మనుకరింపఁ బ్రయత్నించునో, వాని నటనము చరమసీమను పొందిన దగును. వాని నడకలలో నడకలు, చూపులలో చూపులు లీనమైపోవును ఇతరమనుజులవి.

కాని ప్రస్తుతము మన కగుపడుచున్న నటకుల దురభ్యాసములవల్లను, తెలివిమాలినతనమువల్లను నాట్యకళ మృతకల్పమై యున్నది. ప్రతినటకుఁడును కేవలము జీవికకొఱకే దాని నభ్యసించుచున్నాఁడు. జీవికకొఱకు గాని, కీర్తికొఱకుగాని దాని నభ్యసింపఁగూడదు. విచారింపఁగా నటుని జీవితమంతటి యొడుదుడుకుజీవిత మింకొకటి లేదు. నేఁటియుగమున చాలమంది పిన్నవయసువారు చదువుసంధ్యలను వీడి యెవ్వరినో, ఏపెద్దనటకునినో చూచి నాట్యకళయందు శీఘ్రముగఁ బేరుప్రఖ్యాతులఁ బడయనగునని తలఁచి పులినిఁజూచి నక్క వాతవెట్టుకొన్న చందమున దానిలోఁ బ్రవేశించి కొరమాలినవారై పోవుచున్నారు. చదువునకు నాట్యమునకు సంబంధము లేదని వారి యుద్దేశము. దానంత వెరిజితనమింక నొకటి కలదా? జీవితోద్దేశములను ఎఱుఁగనివాఁడు నటుఁడు కాఁజాలఁడు. అట్టివాని జీవితము కొన్ని రాత్రులలో, అందును కొన్నిఘంటలు మాత్రమే. ఇంచుమించుగా నతనికి సూర్యభగవానుని దర్శన ముండ దన వచ్చును. కావుననే

ఉ. నీతలపైని దివ్యతపనీయకిరీట మెసంగదా
ఘాతముఁ జెందు నీబుజము, కంచుకిలోనుగ నీదు సేవక
వ్రాతము 'దేవ' యంచనుదు వచ్చును; తోఁడవొదాన? అటత
ర్వాత మషీరసం బెకదరా! మిగులున్నట! నీదుసెమ్మెయిన్.

అని చెప్పఁబడినది. కావున నుచితరీతి నుండినా, నటునియంతటి యాదర్శప్రాయుఁడు లేఁడు. వానియంతటి యుత్తముఁడు లేఁడు. వానియంతటి జ్ఞాని లేఁడు. కొంచెము దారితప్పినా, వానిజన్మవంటి నీచజన్మ యింక నొకటి యుండఁబోదు. భూమిపై సంచరించు క్రిమికీటకాదులకంటెను నధముఁడు వాఁడే. కావున నటుని జీవితము కత్తిపై సామువంటిది. అన్నము మానవజీవితమునకు మూలము. అదియే కొంచెము హెచ్చైన మానవజీవితభంజనమునకు మూలము. కొన్నికొన్ని వస్తువులలో మంచిచెడ్డలు రెండు నిమిడియుండును. చెడుగు గూడ గలదుగదా యని దానిని పరిత్యజింతుమా? మన కుపయుక్తమగురీతిని చెడుగు బైటికి రాకుండునట్లు వాడుకొందుము. విషము ప్రాణహానికరము. అదియే యొకప్పుడు ప్రాణదాయక మగుచున్నది. కావున నటకు లందఱును కాపథచారులై తమజీవితములను కళంకపంకీభూతములనుగాఁ గావించుకొని నాట్యకళను గూడ నీచస్థితికి తేఁజూడక, ఉత్తమగుణముల నలవఱుచుకొని యాదర్శప్రాయులై తా మున్నతిని బొంది నాట్యకళకును ఔన్నత్యమును జేకూర్తురుగాక!

ఇఁక కొంచెము మాత్రము చెప్పి విరమించెదను.

నేఁటి నటకుల యాశయములు

అధునాతనసుప్రసిద్ధనటకులు కొందఱును, నాట్యకళాభిమానులు కొందఱును నూతనత్వస్థాపకులమనియో, వైలక్షణ్యాభావకులమనియో యభిప్రాయపడుచు రంగమును కొంత దుఃస్థితికి మార్చుచున్నారు.

మగవారికి లజ్జాదిభావములు స్వాభావికములు గావనియు, అట్లగుట మగవారు స్త్రీ పాత్రముల ధరించుపట్ల నాలజ్జాదులు సువ్యక్తములు గాఁజాలవనియు, అథవా, ఏరీతిగనో కొంత వ్యక్తీకరింపఁ గలిగినను ప్రకృతులు ప్రకృతులే వికృతులు వికృతులే యనియు, ఆకారణమున స్త్రీలే స్త్రీపాత్రములను, పురుషులే పురుషపాత్రములను ధరించుట న్యాయమనియు వ్రాకుచ్చుటయేగాక యట్లాచరించున ట్లాచరింపఁ జేయుచున్నారు. ఇట్టిదానిచే రసము సువ్యక్తముకాదు సరిగదా? మీఁదుమిక్కిలి రసభంజకము గూడ నగును.

ఇప్పు డీబయలు వెడలు సమాజములలో రెండు రకము లుత్తమములని నాయభిమతము. ఏకకుటుంబమునందలి పురుషులు, స్త్రీలు కలసి రంగమున నభినయించుట మొదటిరకము. మామూలుగ పురుషులు కలసి యభినయించుట రెండవది.

ఈ పై రెండు నిట్లుండ పురుషులవలెనే స్త్రీలు కూడ స్వచ్ఛందముగ (అన్యపురుషులతో నన్యస్త్రీలు) పాత్రముల ధరించవచ్చునని యీమన యధునాతనపండిత ప్రకాండుల మతి.

నాటకమనఁగా సామాన్యమగు ననుభవమున జరిగిపోయిన నొక ప్రసిద్ధకథాత్మకము, లేక కల్పితకథాత్మకము. అట్లు జరిగిపోయినదాని నిప్పుడు సత్యముగ జరుగుచున్నట్లు చూపవలయును. ఇంచుమించు మిథ్యాత్మకము నమిథ్యాత్మకముగ వ్యక్తపఱచుటయందు పరిణమించుచున్నది.

స్త్రీలు స్త్రీపాత్రముల ధరించిన లజ్జాదిభావములు సువ్యక్తములగుననియు,రసధుని యనాటంకముగా స్రవించుననియుఁగదా! నాట్యరంగమునం దిప్పుడు పాత్రధారులై యుండి యింతయో యంతయో శాస్త్రానుగుణ్యమునను, లోకానుగుణ్యమునను అభినయింపఁగలరని పేరెన్నికఁగన్న నటకులు కన్పఱచెడి యాయాహావభావాదుల నేస్త్రీ యేపురుషునిపజ్జ నభినయించుచున్నది? మనకండ్ల యెదుట నాయికానాయకులకు సంభాషణ జరుగునెడ వారికగు హావభావాదులవల్ల రంగమునందు కన్పట్టిన వానివల్లవలె నానంద ముత్పన్న మగుచున్నదా? అయ్యది రసమని యనఁబడుచున్నదా? లేదు. ఎందుచేత? ఉభయమునకును భేదముండుటవల్ల. అట్లే రంగమునందలి హావభావాదులును మన సామాన్యవనితల హావభావాదులును దూరబాంధవ్యము గలవి. అందుచేత వారు రంగమునకు దిగినను వాని నభ్యసింపవలసినవారే యగుదురు. అట్టియెడఁ బైవా రభిప్రాయ పడినట్లు అది ప్రకృతిసిద్ధముగఁ గన్పట్టు టెట్లు?

దానివలన నగు నష్టము

స్త్రీలకుఁ బురుషసాన్నిధ్యము గలిగినపుడు, పురుషులకు స్త్రీసాన్నిధ్యము గలిగినపుడు వికృతికిఁ బాలగుట ప్రకృతియనుట సర్వవిదితమేగదా? 'వికారహేతౌ సతి విక్రియంతే యేషాం నచేతాంసి తఏవధీరాః' అన్నట్టి యేమహామహులమాటో మనము చెప్పలేముగాని పైనిది సర్వసామాన్యము, అట్లు చలించుటవల్ల కలుగు నితరనష్టములను ప్రత్యేకముగ నానోట నుడువఁబనిలేదు. అవి సర్వజనవిదితములేగూడ నైయుండవచ్చును.

ప్రకృతము ఒక స్త్రీ స్త్రీపాత్రమును ధరించి పరపురుషునికడ నభినయించుచున్నదనుకొనుఁడు. వారిద్దఱు నాయికానాయకులు. ఆలింగనాదు లావశ్యకములు. చలింపకుండునా చిత్తము? అట్లు వికృతచిత్తులే యగు వారు సరిగ నెట్లభినయించఁగలరు? ఒకవేళఁ బైయుక్తికి శక్తులగు వారే ధరింతు రనుకొందము. అత్తఱిని లోకమునకైన వెఱువవలదా?

చూడుఁడు, ప్రహ్లాదమున్నగు వీరరసప్రధానములగు నాటకములందు పరస్త్రీపరపురుషులు లీలావతీహిరణ్యకశ్యపపాత్రల ధరించి యభినయించునపుడు ఎన్నియసందర్భములు కలుగునో? విషాదులచే ప్రహ్లాదుని హరినామస్మరణము మానకున్నందున చంపయత్నించుచుండ హిరణ్యకశ్యపుని బ్రతిమాలుచు, ఆప్రయత్నము నుండి తన నాథుని వారింపఁ దివురుచు నెంతకును ఫలము గానక ప్రహ్లాదుని నక్కునఁ జేర్చుకొనియుండును. లీలావతి కోపముచే హిరణ్యకశిపుఁడు వానిని లాగికొనఁజూచును. కోపాభిభూతచేతస్కుఁడగుట నొడలెఱుంగఁడు. అట్టి యప్పు డేవతకమునందో చేయిదగిలినచో సామాజికుల కేరసము కల్గును? రససువ్యక్తతయన్న నిట్టిదేనా? అయ్యది ప్రమాదముననే జరుగుగాక, మరెట్లైన జరుగుగాక, అంత బాహిరముగ జఱుగుట యుక్తమగునా? అసభ్యము దానికంటె వేఱొండుండునా? లేదా కోపోపహతచిత్తుఁడైనను లీలావతిపట్ల శాంతుఁడు కావలయును.

ఇట్లైనను రసభంగమేగదా? ఇట్టినాటకముల నేననేకములను చూచియుంటిని. అందు మొన్న మొన్న నొకసుప్రసిద్ధ నటకులు స్త్రీలచే నభియింపఁజేసిరి. స్త్రీపాత్రములను. వానిలో ప్రహ్లాదయొక్కటి. దానికి నేను నొకప్రేక్షకుఁడనైతిని. వారు చాల సుప్రసిద్ధనటకులని ప్రథ. ప్రహ్లాదుని లాగిపొడువఁబోవునపుడు లీలావతియద్దురా సెంత కోపావేశుఁడైయున్నను పరమశాంతుఁ డయ్యెడివాఁడు. ముఖవికాసములు శాంతికనుకూలముగ నుండుటయే అట్టి దానిని తెలియఁజేయుచున్నది. వారే పురుషునిచే లీలావతి వేయించి యభినయించిన ప్రదర్శనములకును వీనికిని గూడ పోయిచూచితిని. నాకుమటుకు మొదటిదానికంటె రెండవది చాల యసభ్యముగా కన్పట్టినది. చాలమంది యితరప్రేక్షకులవల్లను నట్లే వినియుంటిని. అట్లాయనగారెంత జాగ్రత్తగా మెలఁగినను రావలసిన లేఁతమాట రానేవచ్చినది. పొరబాటున నాయన హస్తాఘాతము ప్రహ్లాదునిపై తగులవలసినది లీలావతీవక్షముపై తగిలెను. దుఃఖము నంతదనుక నభినయించుచున్న లీలావతి సిగ్గు నభినయించెను. నలువురిలో నిట్లయ్యెఁగాదా యని వందురఁజొచ్చెను. ఇట్టిదానిని జూచి యీ నూతనత్వాభిలాషులే పవగించుకొనిరి. పైకిమాత్ర మెవ్వ రేమియు మాటాడలేదు. పెద్దలతప్పులు బైటకు వచ్చునా?

విచిత్రము! వీరిట్లు వాదించుచు భరతాదులు గూడ దీనికంగీకరించిరని నుడువుచున్నారు. అది యసత్యము. మనము పైననుకొన్న శ్లేకకుటుంబీకుల విషయమే గాని యది పరస్త్రీపరపురుషుల విషయముగాదు. అతఁడైనను దాని నంత ప్రధానముగఁ జెప్పినట్లు లేదు. కంఠమార్దవము స్వాభావికముగ వారి కలవడియుండును గాన వారే ధరించినబాగని చెప్పిన ట్లున్నది. వీ రనుకొనినట్లు లజ్జాదులు సరిగా సువ్యక్తములు కాఁజాలవనిగాని, వారే ధరించుట వల్ల నింతకంటె రసస్ఫూర్తి యెక్కుడుగా నగుననిగాని వా రూహించి చెప్పినట్లు లేదు.

ఇట్టి దురూహలకును, దురభ్యాసములకును లోనై పెద్దలకు ఈకళయందసూయ జనించునట్లు చేయుచున్నారు కొందఱు నటకులు. పంక్తిబాహ్యు లనిపించుచున్నారు. కావున నటకు లందఱును ఇట్టివానినిఁ దొలఁగింపఁ జూతురుగాక!

సహృదయులగు జనులుగూడ కొందఱు అసలీకళయందే యట్టి దురభ్యాసములకు తావుగలదని పొరబడుచున్నారు. నటకుల లోపమును కళయందాపాదించుట పాడియా? లెస్సయా? ఇంకనైన ప్రపంచమునట్టి యభిప్రాయము మట్టుగుఁగాక! ఇంతయేల? మన హిందూదేశమందేగాక సమస్తదేశములందును సమస్తదేశీయులచేతను నన్నింటఁ బెద్దగా నెంచఁబడుచున్న సంస్కృతభాషయందుఁగూడ మతిమంతులకు నాకళకొన్ని వందల సంవత్సరములనుండి నేఁటిదాక శ్లాఘాపూర్వకోద్ఘాటనమునకుఁ దావిచ్చియున్నది. ఇతరమగు నేకళకు దీనివంటి తావు గలదు? అంతంతటి మహాశయులు సైతమంతటి యాదరముతో దానియందుఁ బ్రవర్తించుటకుఁ గారణ మేమి? అంత నిందాపాత్రమే యైన వారుమాత్రము దానియందంతటి యాదరాతిశయములను జూపుదురా? కేవలము మునియే! ఆభరతుఁడు పొరబడునా? కావున నిట్టి నిందల కెంతమాత్ర మది తావలముగాదనియు మిక్కిలి యుత్కృష్టమైనదై యున్నదనియు నామనవి. ఏనిందదాని కాపాదింపఁబడినను అయ్యది నటకుల దౌరాత్మ్యమని యెంచుటయ పాడి.



సావిత్రీ మృత్యుదేవతోపాలంభము

తాడూరి లక్ష్మీనరసింహారావు పంతులుగారు

మృత్యువా యేలమ్మ యీరీతి నిప్పు
డత్యుదగ్రతవచ్చి యకట! మాయింటఁ
జొచ్చి నాముద్దులసుతుఁ బసిబాలు
బొచ్చెంబు లెఱుఁగని పుణ్యాలవాలు
నెట్టిదో పాపంబు పృథివిలోఁ బుణ్య
మెట్టిదో యెఱుఁగక యెనఁగెడు బాలు
నొకచెంపఁ బాలును నొకచెంప నీరుఁ
బ్రకటంబుగా రాఁగ వర్తించు బాలు
నాఁడుది యిది మఱి యవనిలో మగఁడు
వీఁడంచు నెఱుఁగక వెలసెడు బాలుఁ
దనచదువేమొకో తానేమొ గాని
మనమున నెఱుఁగక మనియెడు బాలు
వెలయంగఁ గలిగిన వేయియేండ్లకును
నిలలోన నాలుగేం డ్లెడలిన బాలు
మ్రింగితి వేలమ్మ మృత్యువా! నీకు
మ్రింగంగఁ దగువారు పృథ్విలో లేరె?
మొత్తనివారిని మేదినిఁ జూడ
నొత్త బుద్ధి యటంచు నొప్పుగా వినమె?
పరభామలంగూడి పాపంబు చేసి
తిరుగ సిగ్గును లేని ధీయుతుల్ గల్ల
దొంగతనముచేసి దొరవోలె మిగులఁ
బొంగుచుఁ దిరుగాడు పూరుషుల్ గల్గఁ
గల్లలు నిక్కముల్గా నాడుచుండి
బిల్లిమీఁద నెలుకఁ బిల్లిని నెలుక
మీఁద నెక్కించుచు మెలపుతోడుతను
మేదినిమీఁదను మెలఁగువారుండ
భువి నేటినిం దాఁటి పొందేది తెప్ప
దవులంగఁ బెట్టెడు ధన్యాత్ము లుండఁ
జెట్టుమీఁదికిని నెచ్చెలిని నెక్కించి
యట్టె నిచ్చెన తీయునట్టివా రుండ
నధికారకారణంబైనట్టి గర్వ
మధిగతంబుగ నంధులైనవా రుండ
నధికారకారణంబైనట్టి గర్వ
మధిగతంబుగఁ దుచ్ఛులైనవా రుండ
నధికారకారణంబైనట్టి గర్వ
మధిగతంబుగఁ గ్రూరులైనవా రుండఁ
గటకటా! లంచముల్ గైకొని సభల
నటమటమ్ముగ సాక్ష్యమాడువా రుండఁ
గటకటా! లంచముల్ గైకొని సభల
నటమటమ్ముగ వాదమాడువా రుండఁ
గటకటా! లంచముల్ గైకొని సభల
నటమటమ్ముగఁ దీర్పు నధికారు లుండ
నేలమ్మ వారల నిలలోన విడిచి
తేలమ్మ నాబాలు నిట్టె మ్రింగితివి?
కర మొద్దుపొడవును గలవారి విడిచి
హరి హరీ! పసికూనహరియించి తేల?
పసికూన హరియింపఁ బాపమే కాక
నసిగ నీయాఁకలి చచ్చెనే చెపుమ?
భయపడితే వారి భయదరూపంబు
భయదమౌ హృదయంబు పరికించి నీవు?
దుష్టున కుండుము దూరం బటన్న
సుష్టువాక్కు దలంచి చూడవో వారి?
నీకంటెఁ గ్రూరులు నిజము లే రండ్రు
లోకంబులోన నాలోచించి చూడ
నేనిప్డు చెప్పిన యీఖలు లెల్ల
సూనృతం బెక్కుడు సుమ్మి నీకంటె.

గడుసుదనంబొకో కడు పెత్తితనమొ
వడి నిట్టు లోమృత్యువా చేసి తేల?
కర మిట్లు సర్వాధికారంబు నీకు
హరి యిచ్చినాఁడొకో యకట నీగుణము
నరయక! యోదేవి యరయక గుణము
ధర నధికారంబు తగ దేరికీయ.

అరయక గుణ మొక్క టైనను బదవి
నరుల కొసంగుట నాగరకత్వ
మొక్కడైన కొలంది నిన్నిరో వేగ
మొక్కడా చున్న దదే మొకో వింత.


గ్రంథంబు లొకక కొన్ని కంఠపాఠంబు
లంధుల గతిఁ జేసి యక్కటా యందు
ముఖ్యన నిడికొని మూఁడు ముక్కలను
నిక్కి నిక్కి సదుచు నిట్టతాడిఁ బలె
నకట! పరీక్షలయందును దెలి
వికటమానట్లుగా వేషముల్ వేసి
తన రెడువారు విద్యావంతు లనుచు
మనమున నెంచుచు మన్నన చేసి
పృథ్విలో నధికార మీఁజొచ్చినారు
పృథ్వీశు లొకకొంద ఱీకాలమందు.

అట్టిదానవె మృత్యువా నీవుసుమ్మి
యిట్టిదేవిద్య నా మృత్యువా, వినుమ
యిదిమంచి, యిదిచెడ్డ, యిది సూనృతంబు,
నిది కల్ల, యిది దైవ, మిది పౌరుషంబ
టం చెఱుంగు వైరు లార్యుర గల్చి
మంచిగంధపుఁ బాత్రమధ్యమం దొక్క
పదమును రెండవపద మగ్నినుంచి
పదిలంబుగాఁగ నిష్కృతపాతమున
నెవ్వారు వ్యవహార మిలఁ జేయువార
లవ్వారు సువ్వె విద్యావంతు లవని.

అంతెకా కోయమ్మ యంతకురాల
యింతలు సేసెదు నీయట్టివార
లవని విద్యావంతు లాంధ్రులు రే? యాప
దవి నీకు నల బ్రహ్మ తా నేల యిచ్చె?
ఇచ్చెఁ బో తా నిప్పు డిందాఁక నిన్నుఁ
బెచ్చు పెరుగనిచ్చెఁ బేర్మితో నేల?
నిన్ను దప్పింపగ నేరఁడే తాను?
నిన్నేల తప్పించు? నీ వేగి తనదు
పయిఁబడు నను వటంచు భయపడుఁ జుమ్మి
భయముకా కది వాని భక్తి యా నటవె?

విద్దియ గలవారి వేగ దప్పింపఁ
దద్దయు నేర్చిన ధన్యుఁడు వాఁడు
ముదిమది దప్పిన మూఁడు గుణంబు
లదిర యొక్కు వటన్న యామాట వినవె?

తన పెద్దపదవియుఁ దన పెద్ద పేరుఁ
గని మనంబునఁ బెద్ద గర్వించినాఁడు
అత్తయు నొకకోడలను నట్టిమాట
చిత్తగింపకయుండ సిగ్గేల లేదొ?
తాను సేవకుఁడను తథ్యంపు మాట
మానసంబునను నుంపండు గర్వించి.



శ్రీ పదభక్తి

అనంతపంతుల రామలింగస్వామిగారు

అమరాధీశ్వరభాసమానమకుటోద్యద్రత్నరాజిప్రభా
క్రమమై, తాపసమానసప్రసవపూజాభాజనంబై, వియ
ద్విమలద్వీపవతీభవైకపదమై వెల్గొందు నీపాదయు
గ్మము నేనొత్తెద, ముద్దులాడెద, మహాత్మా! సత్యనారాయణా!

అల కాళీయుని మూర్ధరంగమున నాట్యప్రక్రియన్ సల్పి, యా
బలిరాజేంద్రుని శీర్షభాగమున శశ్వద్రీతిఁ గ్రీడించి, త
త్ఫలహూపాతుయమోతులక్ష్మి నిడి యవ్వారిన్ దయం బ్రోచు నీ
లలితాంఘ్రిద్వయి నాశ్రయింతు శ్రితపాలా! సత్యనారాయణా!

భరతుం డేపదభక్తుఁడై మనియె, నేపాదంబు పాషాణమున్
దరుణీరత్నముగా నొనర్పఁదగె, నుద్యద్భక్తియుక్తిన్ గుహుం
డరుదా నేపదపాంసువుల్ గడిగెనో యానాఁడు, నేఁడట్టి నీ
చరణద్వంద్వము నాశ్రయింతు జగదీశా! సత్యనారాయణా!

తన గారాబపుఁ జిన్నికన్నె నిడి యుద్వాహంబుఁ గావించు వే
ళను రత్నాకరుఁ డేపదాంబుజము నుల్లాసంబున న్గడ్గెనో
వనితారత్నము లక్ష్మి యేపదము సంభావించునో యట్టి నీ
కనదంఘ్రిద్వయి నాశ్రయింతు సకలేశా! సత్యనారాయణా!

చిరమై, సుస్మరణీయమై, విబుధసంసేవ్యంబునై, భవ్యమై
పరమామ్నాయనినాదసంజనకదీవ్యద్రత్నమంజీరమై,
నిరతశ్రీదమునై, భవాబ్ధితరియై, నిష్పన్నమై యొప్పు నీ
చరణద్వంద్వముఁ దాల్తు నౌదలఁ బరేశా! సత్యనారాయణా!

తెనాలిరామకృష్ణకవి

నేలటూరి వెంకటరమణయ్యగారు, యమ్. ఏ., పి-హెచ్. డి.

ఈకవియొక్క కాలమును దిగ్దంతులవంటి పండితులు సకారణముగ నిర్ణయించియున్నారు. వీరిలో ముఖ్యులు బ్ర॥ శ్రీ, మానవల్లి రామకృష్ణకవిగారు. వీరు ౧౯౧౪ వ సం॥ర ఉగాదిసంచికలో తెనాలికవు లనుశీర్షికగలవ్యాసమున తెనాలిరామకృష్ణుని కాలమును చక్కగ జర్చించినారు:

"రామకృష్ణకవి కృష్ణరాయలసభలో నూత్నయౌవనము జెల్లించి తిరుమలరాయల రాజ్యకాలమునకు వృద్ధుడై ఘటికాచల మాహాత్మ్యకృతిలో శేవడకుచుండును" "కందర్పకేతువిలాసము చిట్టమంత్రి కంకితముగా రచింపబడినది. ఈ చిట్టమంత్రి నాదండ్ల యప్పనగోపనలకు సన్నిహితజ్ఞాతియు, సమకాలికుడును అగు 'చిట్టగసు' అనువతడే యైనయెడల నాకృతియు 1545 ప్రాంతమున రచింపబడి యుండవలయు." "పాండురంగకృతి రచనాకాలను 1564 అగుచున్నది."

కవిగారి సిద్ధాంతములకు బ్ర॥ శ్రీ, వే. ప్రభాకరశాస్త్రిగారు మెరుగుపెట్టిరి. ఉద్భటారాధ్యచరిత్రకు వీరు వ్రాసిన ఉపోద్ఘాతములో పైవిషయమునే కడు నేర్పుతో పరిశీలించి మానవల్లి రామకృష్ణకవిగారి సిద్ధాంతములను బలపరిచిరినారు:

"తెనాలి రామలింగకవి యించు మించుగా క్రీ 1525 ఉద్భట చరిత్రమును, మఱి ముప్పదియేండ్లకు పాండురంగమాహాత్మ్యమును రచించియుండునని చెప్ప నొప్పుచున్నది" "పాండురంగ మాహాత్మ్య రచనాకాలము క్రీ. శ 1565 ఇంచుమించుగా నగునని యేర్పడుచున్నది." (భారతి సం. ౩, పుట ౮౬).

ఈ యిద్దరు పండితుల సిద్ధాంతము లివి:—

(1) తెనాలిరామకృష్ణకవి కృష్ణరాయలసభలో నూత్నయౌవనము జెల్లించెను.

(2) క్రీ. శ 1525 లో ఉద్భటారాధ్యచరిత్రను రచించెను.

(3) క్రీ. శ 1545 ప్రాంతమున కందర్పకేతువిలాసమును రచించి యుండవచ్చును.

(4) పాండురంగమాహాత్మ్యమును క్రీ 1564-65 ప్రాంతమున రచియించెను.

(5) ఘటికాచలమాహాత్మ్యమును తిరుమలరాయల కాలమున వ్రాసెను.

పైసిద్ధాంతములను బలపఱచు నూతనాధారములు కొన్ని నాకు లభ్యమగుటచేత ఈ చిన్నవ్యాసమును వ్రాయ నుద్యమించుచున్నాను.

కథలు :— వీటినిగూర్చి శ్రీప్రభాకరశాస్త్రిల వారు యిట్లు వ్రాయుచున్నారు:

"తెనాలిరామలింగని కథలని దక్షిణహిందూ దేశమెల్లఁ బ్రఖ్యాతి కెక్కి పెక్కుకథలున్నవి. వానిగూర్చి మనమేమియు చెప్ప జాలము. అతడు హాస్యచతురుడై యుండవచ్చును. నిజముగా కొన్ని కథ లాతనికి సంబంధించినవే కావచ్చును. లోకులు మఱియు నసేకాద్భుతకథ లాతని తలకు దగిలించియుందురు. పెక్కుకథలు శ్రీ కృష్ణదేవరాయల గోష్ఠిలో జరిగినవిగా వినవచ్చును." (భారతి సం. ౨ పుట ౮౮)

ఇచ్చట రెండు కథలను బేర్కొనుచున్నాను;—


౧ "రాయలవారు గుఱ్ఱపుపిల్లలను దూరదేశములనుండి తెప్పించి యింటికొక్కటి చంతున బంపి వానిమేతకు నెలకు మూడువరహాల చొప్పున నిచ్చుచు కొంతకాలమైన పిదప నొక్కనాడు గుఱ్ఱములను బరీక్షించుటకై నగరికి తెమ్మని ప్రజల నాజ్ఞాపించిరి. రాయలవారన్ని హయములను గని సంతోషించి, "రామలింగని గుఱ్ఱమేది?" అని



శ్రీ గద్దె రంగయ్యనాయుడుగారు (౧)



శ్రీ వి[illegible]దాసు (౨)



శ్రీ డా. కె. యస్. [illegible]గారు (౩)









శ్రీ వాగూరు కేశరాజన్ శ్రేష్ఠిగారు (?)



శ్రీ కామర్తి సత్యనారాయణమూర్తిగారు (?)



శ్రీ కొప్పువాని వెంకటనరసింహంగారు (?)



శ్రీ నూగంటి బాపినీడుగారు (?)

యడుగ చెంతనున్న రామలింగడు, "ప్రభో! అందరు పెంచునట్టిది కాదు నాగుఱ్ఱము. మిగుల మదించినందున దాని నిచటకు దెచ్చుటకు నాకు సాధ్యముకాలేదు. సందియము కలదేని తమ యాశ్వికులలో గడ దీరిన మేటి నొక్కనింబంపి దెప్పించిచూడు" డన రాయలవారు దమ గుఱ్ఱపు పటాలపు నాయకుడగు మహమ్మదీయునొకని నతని వెంట బంపిరి. రామలింగడు అంవజీయట్లు తన గుఱ్ఱమును జాగ్రత్తగ కాపాడిక యొక యిరుకుగదియందు మూసియుంచి వేళ కింతికసవును నాగోడ కుండలి యొకరంధ్రమున బడవేయుచు నాదారినే జలమును బోయుచుండుటచే నా యశ్వము విశ్వము సెంతమాత్రము సెఱుంగక కేవలము హుద్భాగ నమభవించుచుండెను. రామలింగను దాడీసాయిబును దీసుకొనిపోయి యారంధ్రమునుదెరచి లోపల గ్రొంగిచూడు మనగా చీకటిగాఢముగుటచే సాయబు రంధ్రమున తల దూర్చినంతనే యాగర్భశూరపు గుఱ్ఱము సాయబుదాడీ కసవని తలచి పెరికివైవ సాయబు, "అల్లారే! అల్లారే!" అని యేడ్చుచు మొఱపెట్టుకొనగా రాయలవారు తామే యచటికివచ్చి గుఱ్ఱమును వెలుపలికి దెచ్చిచూడగా నది నిలువజాలని యొకబక్కగుఱ్ఱముగా నుంటగని కోపమున "రామలింగా! దీనినేల యిట్లులజంపితి" వనగా నతడు, "ప్రభో! దీని నిట్లనే యుంచినప్పుడే మనుజుల కాపడలు గలిగింప నిక జక్కగ పోషింగునేని యిదియెట్లుండునో! దేవరవారే దెలిసికొందురు గాక" యని బలుక రాయలవారు రామలింగని యాగాత్మ్యమునకు నవ్వుచు వెడలిరి." తెనాలిరామలింగని కథలు: జయశంకర్ అంమకో. (పుటలు ౨౬-౨౮).

కృష్ణరాయలు దన సామంత ప్రభువులకు, దొరలకు, సరిదార్లకు గుఱ్ఱములనుబెంచుట కిచ్చువాడని పోర్చుగీసు ప్రయాణీకుడగు దురాతి బర్బోసా వ్రాయుచున్నాడు:

"రాయలకడ ౨౧,౦౦౦ లకంటె నెక్కువగుఱ్ఱములు కలవు. అం దొక్కొకటియు ౪౦౦ మొదలు ౬౦౦ వ్రూజదోల విలువగలది. స్వోప యోగార్థమునకై యుంచుకొనువానిని ౯౦౦ లేక ౧౦౦౦ వ్రూజదోల నిచ్చి కొనుచున్నాడు. వీనిని పోషించుటకై రాయలు తనకు లోనైన సామంతరాజులకు అప్పగించుచున్నాడు. వారు నిరంతరము (తమయొద్దనున్న గుఱ్ఱములకు సంబంధించిన) లెక్కలు చెప్పుచుండవలయును. (తన్ను గొలుచు) దొరలకు గూడ నిట్లే గుఱ్ఱముల నొప్పగించుచున్నాడు. ప్రతి సర్దారునికి స్వారిచేయుటకై యొకగుఱ్ఱమును, (మాలీసు చేయుటకు) గుఱ్ఱపువానిని, చాకిరి చేయుటకు బానిసస్త్రీని, నఫరుకు తగినట్లు నెలనెలవచ్చునకుగాను నాలుగైదు పర్థావులను (పైకమును) ఇచ్చుచున్నాడు. ఇంతే కాక, ప్రతిదినమును ఏనుగులకును, గుఱ్ఱములకును దాణా తయారు చేయు వంటశాలలనుండి గుఱ్ఱమునకును, గుఱ్ఱపువానికిని గావలయు నాహారపదార్థములను సరఫరా చేయించుచున్నాడు...ఎవ్వరి వశముననున్న గుఱ్ఱమైనను క్షీణించుచున్నయెడల వానికడనుండి యా యశ్వమును దీసుకొని, దానికంటె యధమమగు దానిని యిచ్చుచున్నాడు." (The Book of Durate Burbosa Vol. P.210.)

దురాతి బర్బోసా వర్ణించిన రాయల అశ్వసంరక్షణవిధానమును, తెనాలిరామలింగడుబెంచిన గుఱ్ఱపు కథతో బోల్చిచూచిన కథలోనివిషయ మవిశ్వసనీయము కాదని తోచకపోదు. అయినప్పటికిని రామలింగడు రాయల సమకాలికుడని రుజువుసేయుటకు ఇది తగిన సాక్ష్యము కాదు. మఱొకకథను దిలకింతము:—

"ఒకానొక దినమున రాయల యాస్థానమునకు శ్రీకాళహస్తి పురాణమును రచించిన ధూర్జటికవి మిక్కిలి రసవంతమయిన యొక పక్క వ్రాసి తెనికిజూపి బహుమతినంద విజయనగరమున కేతెంచి యాదినమొక పాలునింట భుజియించి విజయనగరమున గల విశేషములన్నియు కనుగొని యారేయిగడపి ఉషఃకాలముననే స్నాన సంధ్యానుష్ఠానములను నిర్వర్తించుకొని భువనవిజయమున రాజాదులు కొలువుదీరియున్న సమయమున ప్రత్యక్షధూర్జటివలె సభకునేగి రాయనిచేత తగుమర్యాదలంది ఒక యర్హాసనమున గూర్చుండి తా రచియించిన పాత్రమును రాజు త్రిప్పుచే సభ్యులకు వినిపించి శ్రోతానందుల చేసెను. కాని వికటకవి మాత్రము సంతోషింపడయ్యె. అయ్యది చేయునది లేక సమయము వేచియుండగా, రాయలు సభ్యులంగాంచి,

చ. స్తుతిమతియైన యాంధ్రకవి ధూర్జటి పల్కులకేల గల్గెనీ
యతులితమాధురీమహిమ—

అని సమస్యాపూరణము చేయమనెను. దాని కొక్కరును సమర్థులు కాకపోయిరి. అంత రామకృష్ణుడులేచి, "అయ్యా! పక్షమురోజులు నాకు సెలవొసంగితిరేని నాకారణము నూహించి విన్నవించెదను" అని సెలవుగైకొని ఆనాడెల్లరు సభచాలించి వారివారి గృహముల కేగిరి. ధూర్జటిమాత్రము చెంతనున్న వారాంగనాగృహప్రవేశమొనరించి దానితో ముచ్చటించుచుండెను. వెంటనే మరుగుగా రామలింగము పోయి, "స్వామీ! నమస్కారము" అనెను. ధూర్జటి గుండె గఠిల్లుమన "ఏమోయి! రామలింగమా" యనెను. "అయ్యా! నేను సమయముగాకుండ వచ్చినందుకు నాతప్పు సైరింపు"డని వెడలిపోయి మరునాడు ఆస్థానములో ధూర్జటి మొదలయిన కవులును, రాయలాదిగా గల రాజులును ఉండగా వికటకవి "పుడమిఱేడా! మీరు మొన్న ప్రశ్నించిన సమస్య పూర్తిచేయుదు"నని యిట్లు చదివెను:

చ. స్తుతిమతియైన యాంధ్రకవి ధూర్జటిపల్కులకేల కల్గెనీ
యతులితమాధురీమహిమ! హా! తెలిసెన్ భువనైకమోహనో
ద్ధతసుకుమారవారవనితాజనితాఘనతాపహారి సం
తతమధురాధరోదితసుధారసధారల గ్రోలుటంజుమీ.

అనగానే ధూర్జటికవి సిగ్గుచే తలవంచుకొని భువనవిజయమును వీడిపోయెను. (తెనాలిరామలింగని కథలు: జయశంకర్ అంమకో, పుటలు ౫౩-౫౫)

కాళహస్తిమాహాత్మ్యరచయితయగు ధూర్జటిని గూర్చి కృష్ణదేవరాయలు పైసమస్యనిచ్చినది నిజమగుట కొకసాక్షిగలదు. అతడు ధూర్జటికి పౌత్రుడగు కుమార ధూర్జటియే. కృష్ణరాయవిజయమున నతడు దన్ను గూర్చి తత్కృతిభర్తయగు యార్వీటి చినవెంకటరాజు చెప్పినట్లు వ్రాసుకొనియున్నాడు.

చ. స్తుతమతియైన యాంధ్రకవి ధూర్జటిపల్కుల కేలగల్గెనో
యతులితమాధురీమహిమ నాముమియాపెద తాతచాల స
న్నుతిగనె కృష్ణరాయల మనోజ్ఞ సభన్...”

ఇందువల్ల సభలో కృష్ణరాయలు ధూర్జటికవిని గురించి సమస్యనిచ్చుట నిశ్చయమని తేలుచున్నదిగదా! అట్లు సమస్యనిచ్చిన రాయలసభలోని కవులందరు పూరింపకుండిరా? రాజిచ్చిన సమస్యకు పూరణము రాకపోవునా? చిరకాలమునుండియును ఈసమస్యను పూరించినది తెనాలిరామకృష్ణుడన్న ప్రతీతికలదు. మఱి యెవ్వరును పైసమస్యను పూరించిన ట్లగపడదు. రామకృష్ణు డీసమస్యను పూరించుట నిజమగునేని అతడు రాయలకు సమకాలికుడు కాకపోవు టెట్లు? ఉద్భటారాధ్యచరిత్రను రామలింగడు నాదెండ్లగోపామాత్యుని కడ ప్రధానోద్యోగియగు యూరెదేచ మంత్రి కంకితము నొసంగెను. ఈగ్రంథమును రామలింగకవి క్రీ. శ 1525 లో వ్రాసియుండుననియు, రామలింగకవియే వైష్ణవము పుచ్చుకొన్న పిమ్మట రామకృష్ణనామమును ధరించె ననియు శ్రీ ప్రభాకరశాస్త్రిగారు సకారణముగ నిర్ణయముచేసియున్నారు. కావున రామకృష్ణుడు రాయల సమకాలికుడని పై రెండుకథలవల్ల తేలిన విషయము ఉద్భటారాధ్యచరిత్రమువల్ల సంరక్షితమగుచున్నది.

ఈ సందర్భమున శ్రీ మానవల్లికవిగారు చెప్పిన విషయ మొక్కటి గమనింపవలసియున్నది. కందర్పకేతువిలాససమను గ్రంథమును రామలింగకవి నాదెండ్ల యప్పనగోపనలకు సన్నిహితజ్ఞాతియు సమకాలికుడు నగు చిటరసు కంకితముచేసెననియు, తద్గ్రంథము 1545 ప్రాంతమున విరచింపబడినదనియు చెప్పియున్నారు. ఇందుకు ఆధారము లెవ్వియో!

కృష్ణరాయల సమకాలికుడగు చిట్టమర సొకడు కలడు. ఇతడు సాళువతిమ్మరసుయొక్క రాజ్యభార ధురంధరుడట. పెద్దకాకాణిలో అతని శాసన మొకటి శకం ౧౪౪౦ బహుధాన్య (L. R. 57. PP 222-27.) అనగా క్రీ. శ. 1518 నాటిది కలదు. కవిగారు చెప్పిన చిట్టమరసు ఇతడే యగునా? అగునేని రెంటూరివంశజుడగు నీ చిట్టమరసు నాదెండ్లవారికి సన్నిహితజ్ఞాతి యగు టెట్లు? కందర్పకేతువిలాసము క్రీ. శ 1545 ప్రాంతమున వ్రాయబడెననుట కాధారము లెవ్వి?

పాండురంగమాహాత్మ్యము:—దీనిని క్రీ. శ 1564 లో వ్రాసెనని రామకృష్ణకవిగారును, క్రీ. శ 1565 లో నని ప్రభాకరశాస్త్రులవారును జెప్పియున్నారు. ఈగ్రంథము విహారి వేదాద్రిమంత్రికి అంకిత మీయబడినది. ఇతడు మంగయగురువరాజు కుమారుడు పెదసంగరాజు కడ వ్రాయసకాడు. విహారి వేదాద్రిమంత్రి కాలమును నిర్ణయించుటకు దగిన శాసనము లెవ్వియు గానరావు. అయినప్పటికిని మనకు మంగయగురువరాజు శాసన మొకటి లభించినది. ఇతడు చోళవంశజుడగు క్షత్రియుడు ప్రస్తుతము కడపమండలములోని అనిమెల సంగమేశ్వర స్వామిభక్తుడు:—

శుభమస్తు

“నమస్తుంగశిరశ్చుంబిచంద్రచామరచారవే
త్రైలోక్యనగరారంభమూలస్తంభాయ శంభవే.”

స్వస్తిశ్రీ విజయాభ్యుదయ శాలివాహన శకవరుషంబులు ౧౪౬౫ అగునేటి శోభకృతునామ సంవత్సర భాద్రపద శుద్ధ ౩ సోమవారం శ్రీ మద్రాజాధిరాజరాజపరమేశ్వర శ్రీ వీరప్రతాప శ్రీ వీరసదాశివదేవ మహారాయలు విద్యానగరమందు వజ్రసింహాసనారూఢులై పృథ్వీ సామ్రాజ్యంచేయు చున్నుండగాను కాశ్యప గోత్రం ఆపస్తంభ సూత్రంయజుశ్శాఖాధ్యాయులైన సూర్యవంశోద్భవులైన శ్రీమన్మహామండలేశ్వర బొమ్మరాజుంగారి పౌత్రులయిన మంగరాజుగారి పుత్రులయిన గురువయ దేవచోడ మహారాజులుంగారు తుంగభద్రా తీరమందు శ్రీవిరూపాక్షదేవుని సన్నిధిని రంగరాజు రామరాజుగారి మూలాన శ్రీసదాశివ దేవ మహారాయలచేత రెండు తామ్రశాసనాలుపుచ్చుకొని శ్రీమద్దేవాది దేవదేవతాసార్వభౌమసచ్చిదానంద పరిపూర్ణ సప్తర్షి వరదులైన అని మెలసంగమేశ్వరదేవునికి, వోబు

శంమయ తింమంమయ అనేదేవుర్లు యిద్దరున్ను, పెద్దసంగరాజు, పినసంగరాజు, తింమరాజు, రుద్రరాజు, బసవరాజు, పెదచిటిరాజు, చినచిటిరాజు, బొజ్జసంగరాజు, పాపసంగరాజు అనే తొంమ్మంద్రు కుమారులు సమీపస్తులయివుండగాను అఘనాశిని పాపఘ్ని సంగమ స్థళాన శివరాత్రి పుణ్యకాలమందు సహిరణ్యోదకదానధారాపూర్వకంగా ధారపోసియిచ్చిన గ్రామాలు" (15-3-6).

ఇందువల్ల మంగయగురువరాజు శకం ౧౪౬౫ అనగా క్రీ. శ. 1543 లో అనిమెలప్రాంతమున ప్రభుత్వము సేయుచుండెననియు, అతనికి వోబళంమయ తింమంమయ యను నిరువురు భార్యలును, పెద్దసంగరాజు, చినసంగరాజు, తింమరాజు, రుద్రరాజు, బసవరాజు, పెదచిటిరాజు, చినచిటిరాజు, బొజ్జసంగరాజు, పాపసంగరాజు అనుపుత్రులు తొమ్మండుగురు కలరనియు విశదమగుచున్నది. విహూరి వేదాద్రిమంత్రి కొలిచిన ప్రభువగు పెద్దసంగరాజు, మంగయగురువరాజు ప్రథమపుత్రుడనియు తెలియుచున్నది. క్రీ. శ. 1543 లో అనగా పైశాసనకాలమున మంగయగురువరాజు వృద్ధుడని అనిమెలకైఫియ్యతునందు వ్రాయబడియున్నది. కావున నతని ప్రథమపుత్రుడగు పెదసంగరాజప్పటికి ఇరువదేండ్ల ప్రాయమువాడై యుండవచ్చును. అట్లగునేని అతడు క్రీ. శ. 1523 ప్రాంతమున బుట్టియుండవచ్చును. పెదసంగరాజు వ్రాయసకాడగు విహూరి వేదాద్రిమంత్రియు క్రీ. శ 1543 ప్రాంతమువా డగును. అతడు కృతినందిన పాండురంగ మాహాత్మ్యము 1543-1550 ల మధ్యకాలమున విరచింపబడి యుండవచ్చు ననుటలో అసంగతమేమియు కానరాదు. కాని పాండురంగమాహాత్మ్యము 1570 కి పూర్వము రచింప బడలేదేమో యని సంశయించుటకు గొంత యవకాశము కలదు. పాండురంగ మాహాత్మ్యము, చతుర్థాశ్వాసము 242 పద్యము ఈ సందర్భమున గమనింపదగినది:

క. గిరికానుషక్తబుద్ధి ను
పరిచరునిం బోలె నొక్క పన్నగ మొకనా
డురుపడి నెచ్చట నుండియొ
మురమర్దను దివ్యభవనమున కేతెంచెన్.

ఈపద్యమున రామరాజభూషణకృతమగు వసుచరిత్రను పాండురంగకవి ప్రస్తావించినాడు. ఇందువల్ల రామకృష్ణునకు రామరాజభూషణుని కవిత్వముపై నుండు అభిమానము దెలియుట యట్లుండ పాండురంగ మాహాత్మ్యము వసుచరిత్రకు బిమ్మట విరచింపబడెనని తెల్లమగుచున్నది. వసుచరిత్రరచనాకాలము క్రీ. శ 1570 లో నని యీమధ్య నిర్ణయము సేయబడినది. క్రీ. శ 1570 లో విరచింపబడిన వసుచరిత్రను పేర్కొను పాండురంగ మాహాత్మ్యము తత్పూర్వమెట్లు వ్రాయబడి యుండును? కావున పాండురంగమాహాత్మ్యరచనాకాలము క్రీ. శ 1570 కి తరువాతనే యని తలచుట సమంజసము.

'భారతీయచిత్రకళ'

కర్త:—శ్రీయుత తలిశెట్టి రామారావుగారు బి. ఏ., బి. యల్.

శ్రీయుత రామారావుగారు భారతియందలి, వారి వ్యంగ్యచిత్రరచనలమూలమునను చిత్రకళావిషయక వ్యాసములవలనను, ఆంధ్రలోకమునకు చిరపరిచితులు. వీరు తమగ్రంథమునందలి విషయములను, అనేకపూర్వవిరచితసుప్రసిద్ధ ఆంగ్లగ్రంథములను చక్కగా పఠించి విమర్శించి వ్రాసినటుల తోచెడిని. భారతచిత్రకళయొక్క ప్రాథమమును ప్రాబల్యమును, చర్చించుచు, ఇతరదేశ చిత్రకళాసంప్రదాయములతో నెట్లు సమ్మిళితమయినదియు, ఆదేశచిత్రకళా సంప్రదాయముల నెట్లు మార్చినదియు వ్రాసి భారతీయచిత్రకళయొక్క యౌన్నత్యమును వెల్లడించిరి.

బౌద్ధయుగమాది పాశ్చాత్యయుగపర్యంతము భారతీయ చిత్రకళ యనుభవించిన బాల్య యౌవన కౌమార వార్ధక్యదశలను విశదీకరించి, ఇకముందు మనచిత్రకళకు, నాశమే గతియగునేమో యని శంకించి, అట్టినాశమును పొందనీయక చేయుటకు ఆంధ్రలోకమునందలి చిత్రకారులను, చిత్రకళాభిమానులను, ప్రోత్సహించుటకీగ్రంథము వ్రాయబడెననుటకు సందియములేదు.

భారతీయచిత్రకళనుగురించి, పూర్వము, భారతీయులును, నిష్పక్షపాతబుద్ధిగల ఆంగ్లపరిశోధకులును వ్రాసిన గ్రంథములందుగలవిషయములుగాక నూతనాంశములు చాలలేకున్నను, ఈగ్రంథము ఆంధ్రమున రచింపబడినందున ఆంధ్రలోకమునకు మిక్కిలి లాభకరమై యున్నది.

మేనేజరు, ఆంధ్రగ్రంథమాల, 6, 7, తంబుశెట్టివీధి, మద్రాసు.

కళింగదేశము

సాహిత్యవిద్యాప్రవీణ, బులుసు వేంకటరమణయ్యగారు

శ్రీమంతమై సమస్తసంపదలకు నిలయమై, భూమికి రత్నగర్భయను పేరుగల్గుటకుఁ గారణభూతమై యన్నివిషయములందును ఖండాంతరవాసుల కన్నులకు మిఱుమిట్లు గొల్పి వారి నాకర్షించిన మన విశాలభారత సామ్రాజ్యముయొక్క భూతభాగ్యోన్నతి నొకపరి సంస్మరించిరేని, వర్తమానయుగమునందే భారతదేశమున కౌన్నత్యమును, నాగరకతయును గల్గుసూచనలు కన్పడుచున్నవనుకొనుకొందఱు పాశ్చాత్త్యనాగరకతావాసనా వాసితాంతఃకరణుల తలఁపుల త్రుప్పు తొలఁగిపోకపోదు. పంచమవేదమగు మహాభారతమునందలి,

"అతిక్రాన్తసుఖాః కాలాః ప్రత్యుపస్థితదారుణాః,
శ్వఃశ్వః పాపీయదివసా పృథివీ గతయౌవనా."

అను వ్యాససూక్తికొకపరి చెవియొగ్గిరేని ప్రాచీనకాలపు ఔన్నత్యము మఱి కలుగఁజాలదనికూడఁ జెప్పవచ్చును. మనప్రాచీనులు నశ్వరములగు నైహికవిషయములందుఁ బరిశ్రమింప నిచ్ఛవొడమక కేవలపారలౌకికసాధనమునందే యుద్యోగించుటచే ప్రత్యేకించి ప్రాచీననిబద్ధములగు దేశచరిత్రములు మన కంతగా లభింపకున్నవి. చరిత్రలభియింపనంతమాత్రమున దేశము గొడ్డుపోయినదని భ్రమించుట యన్యాయము. రామాయణమహాభారతాది మహాగ్రంథములందలి మహాపురుషుల దృష్టిలో, నాధునికులగు రాజుల యొక్కయు, వారిదేశముల యొక్కయుఁ జరిత్రములు గ్రంథస్థము సేయునంతటి ఘనమైనవిగా వారికిఁ దోఁచకపోవుటచేఁగూడ వారు చరిత్రగ్రంథములను వ్రాసియుండలేదని మన మూహింపవచ్చును. కాని గ్రంథాంతరములందుఁ బ్రసంగవశమున వారొసగిన ప్రస్తావనలను లెస్సగా గమనించినచోఁ బ్రాచీనదేశచరిత్రములును, రాజులచరిత్రమును దేటతెల్లము కాకపోదు.

హర్షవర్ధనుని యాస్థానమున నుండిన బాణుఁడును, కల్హణుఁడు, బిల్హణుఁడు మొదలగువారును, వారు రాజుల నాశ్రయించి యుండుటచే వారికోరిక ననుసరించి రాజచరిత్రములు వ్రాసియున్నారు. కాని వానియందతిశయోక్తులు మెండుగఁ గలవనియు, తమ రాజుల చరిత్రములు వ్రాయునపుడు కవి యెంతటి స్వతంత్రుఁడైనను సుగుణముల నుగ్గడించుటయేకాని దుర్గుణములను, బరాజయములను, శత్రురాజుల యథార్థస్థితిని వర్ణింపఁడనియుఁ గాన నీగ్రంథములందలి చరిత్రమంతటి విశ్వాసపాత్రము కాఁజాలదని కొందఱు పాశ్చాత్త్యపండితులయొక్కయు, వారిననుసరించిన భారతీయవిమర్శకులయొక్కయు సిద్ధాంతము. కాని ప్రత్యేకించి రాజుల చరిత్రములను వ్రాయక ప్రస్తావనావిషయముగ గ్రంథాంతరములం దుట్టంకించిన వానిలో నట్లవిశ్వాసమునకుఁ దావుండదని నాతలంపు. మఱియుఁ బ్రత్యేకముగఁ జరిత్రగ్రంథములను వ్రాసిన వారుకూడఁ జరిత్రాంశములఁ ద్రోసిపుచ్చి యతిశయోక్తులతోడనే తమకృత్యము నెఱవేఱెనని యనుకొనిరని నేననుకొనను. ముందు నేను నిరూపించు విషయములఁ బట్టి వారును నిష్పక్షపాతబుద్ధితో లిఖించిరని తెలియఁగలదు.

నేనిపుడు వ్రాయుకొలఁదిపాటి కళింగదేశవృత్తాంతము ప్రాచీన వాఙ్మయమున గ్రంథాంతరములనుండి సంగ్రహించిన కొలఁదివిషయములపైనే యాధారపడి యున్నది. కాని యధునాతనవిమర్శనలపై నాధారపడి యుండలేదు. వ్రాసిన విషయముకూడఁ జాల స్వల్పము. కాన విమర్శకులు కినిసి దాడి వెడలకుందురుగాక!

కళింగదేశము చాల పురాతనమైనది. తొలుత నుండియు నన్నివిషయములయందును జాల ప్రసిద్ధికెక్కి యున్నది. ఆదేశసౌభాగ్య మిపుడు విశాలభూతలమందును జలధియందును సణఁగిపోయి నామమాత్రావశిష్టమై యున్నది. ఒకపరి క్రీస్తుశక ప్రారంభపరిసరములకు దృష్టిని నిగిడించి క్రమక్రమముగఁ జూచినచో నాదేశపు భూతపూర్వభాగ్యోదయము గోచరింపకపోదు. ఇందుఁ గళింగదేశపు సనాతనగౌరవమును గాపాడనెంచి విషయోపక్రమముచేయనెంచుటచేఁ దద్దేశముయొక్క వ్యాపకమగు దక్షిణాపథప్రాశస్త్య మొకించుక యెఱుంగుట ప్రకృతోపయోగకారి కాకపోదు.

i దక్షిణాపథప్రాశస్త్యము

ఎవరైనను దేశములవిషయమై ప్రస్తావించినపుడు తమ దేశముత్కృష్టమైనదనియుఁ దక్కిన దేశములంతకంటె హీనములైనవనియుఁ బలుకుచుందురు. కాని న్యాయమును నిరూపింపఁ దలఁచినవారుమాత్రమట్లుకాక యథార్థమునే లిఖింతురు. ఈరీతి మనప్రాచీనులలో ముఖ్యముగఁ గలదు. ఉత్తరాపథమునఁ బాటలీపుత్రమున నివసించి మౌర్యసామ్రాజ్యమును స్థాపించిన చాణక్యుఁడు (కౌటిల్యుఁడు) తనయర్థశాస్త్రమున దేశప్రాశస్త్యమును దెల్పుచు.

"స్థలపథేఽపి హైమవతో దక్షిణాపథాచ్ఛ్రేయాన్, హస్త్యశ్వగంధదంతాజినరూప్యసువర్ణపణ్యాస్సారవత్తరాః ఇత్యాచార్యాః. నఇతికౌటిల్యః. కంబలాజినాశ్వపణ్యావర్జ్యాః శంఖవజ్రమణిముక్తాసువర్ణపణ్యాశ్చ ప్రభూతతరాః దక్షిణాపథే.

—కౌటిలీయార్థశాస్త్రము, పేజి 298.

అని దక్షిణాపథప్రాశస్త్యమునుగూడ వర్ణించియున్నాఁడు. భరతముని తన నాట్యశాస్త్రమునందు,

"చతుర్విధా ప్రవృత్తిశ్చ ప్రోక్తా నాట్యప్రయోగతః,
ఆవన్తీ దాక్షిణాత్యా చ పాంచాలీ చోఢ్రమాగధీ.

* * * నాట్యస్య మయా చతుర్విధత్వముక్తేహితం భారతీ సాత్వతీ కైశిక్యారభటీచేతి, వృత్తిసంశ్రితే వ్యాయామేషు ప్రయోగేషు అభిరతా దేశాః యతః ప్రవృత్తిచతుష్టయ మభినిర్వృత్తం ప్రయోగశ్చోత్పాదితః, తత్ర దాక్షిణాత్యాస్తావత్ బహునృత్తగీతవాద్యాః కైశికీప్రాయాః చతురమధుర లలితాంగాభినయాశ్చ."

—నాట్యశాస్త్రము, కాశీముద్రితపుస్తకము 135 పేజి.

అని దక్షిణాపథప్రాముఖ్యము నుగ్గడించియున్నాఁడు. దండి వైదర్భిగౌడీరీతులలో గౌడీరీతికంటె దక్షిణాపథమందలి విదర్భదేశపురీతికే ప్రాధాన్యము నొసంగి యున్నాఁడు. వృత్తులలోఁ బ్రధానమైనది కైశికీవృత్తి. అది దక్షిణదేశపువృత్తి. రాజశేఖరుఁడును దీని నిట్లు నిర్వచించెను:

"తతశ్చ దక్షిణాం దిశమాససాద. × × × × × × × తత్రాభియుంజానాత మామే యాతి సమానం పూర్వేణ, సా దాక్షిణాత్యా ప్రవృత్తిః. × × × × తామనుగచ్ఛమానాః పయస్నే పర్యాః సారస్వతేయ ఆసీదితి సమానంపూర్వేణ. సాపియద్వైచిత్రనృత్తగీతవాద్యవిలాసాదిక మావిర్భావయామాస సా కైశికీ ప్రవృత్తిస్తాం తే మునయ ఇతి సమానం పూర్వేణ."

—కావ్యమీమాంస. (గైక్వాడు) పేజి 97.

ii కళింగదేశము దక్షిణాపథములోనిదే.

ఇంతవఱకు దక్షిణాపథప్రాశస్త్యము నిరూపింపఁబడినది. ఇఁక కళింగము దక్షిణాపథములోనిదే యని నిరూపించినచో దానిప్రాశస్త్యము వేఱుగఁ జెప్పవలసిన యవసర ముండదు.

i "మహేంద్రోమలయః సహ్యో మేలకః పలపింజరః,
ఏతేషు సంశ్రితా దేశాః స జ్ఞేయో దక్షిణాపథః
కోశలాస్తోశలాశ్చైవ కళింగా ఏవ గోశలాః,
ద్రావిడాంధ్రమహారాష్ట్రా వైణ్యా వై వానవాసజాః.
దక్షిణస్య సముద్రస్య తథా వింధ్యస్య చాన్తరే
యే దేశాస్తేషుయుంజీత దక్షిణాత్యాంతు నిత్యశః.
—చూ. నాట్యశాస్త్రము, కాశీముద్రితప్రతి, 135 పేజి.

ii ఆగ్నేయ్యాం దిశి కోశల కళింగవంగోపవంగా జఠరాంగాః,
శౌలికవిదర్భవత్సాంధ్ర చేదికాశ్చోర్ధ్వకంఠాశ్చ.
—బృహత్సంహిత 14వ అధ్యాయము.

ఆగ్నేయదిక్కు—ప్రాగ్దక్షిణముల నడుమనున్నది కాన నిది దక్షిణాపథముకొంతయు, తూర్పుకొంతయుఁ గలిసినది కాన వంగాంగాదులు తూర్పు దేశములనియు,కళింగాంధ్రాదులు దక్షిణ దేశము లనియు నూహింపవచ్చును.

iii "తతశ్చ స దక్షిణాం దిశమాససాద యత్ర మలయమేకలకుంతలకేరలపాలమంజర మహారాష్ట్రగంగకళింగాదయో జనపదాః.

—కావ్యమీమాంస (గైక్వాడు.) పేజి 9.

(IV) Southern India comprised the whole of the Peninsula from Nasik on the west, and Ganjam on the east, to Cape Kumari (Comerin) on the south including the Modern districts of Birar add Telingana, Maharastra and the Konkan, with the separate states of Haidarabad, Mysore and Travancore, or very nearly the whole of the Peninsula to the south of the Narbada and Mahanadi rivers.'

[Cunningham's "The Ancient Geography of India," p.p. 11—12.]

v వంగాలౌహిత్యాత్పూర్వేణ. అంగా మహానద్యాః పూర్వేణ. కళింగా గౌడవిషయాద్దక్షిణేన + + +

[వాత్స్యాయనకామసూత్రములపైగల జయమంగళుని వ్యాఖ్యానమందలి దేశవిభాగవిషయ.]

iii కళింగదేశప్రత్యేకప్రాశస్త్యము.

కళింగదేశముయొక్క ప్రత్యేకప్రాశస్త్యమును గుర్తించుటకుఁ గావలసిన గ్రంథములు ప్రస్తుతము నాకు లభింపలేదు. ఆ విషయమై ప్రయత్నించి మున్ముందు తెలుపఁగల కుతూహలముమాత్రము కలదు. కాని లభించిన కొంచెపుసంగతిని తెలియఁజేతును.

దక్షిణాపథమునఁగల దేశములలోఁ గళింగము చాల ఉత్కృష్టమైనది. ఉదారులును, సత్ప్రవర్తకులును అగు మహారాజులు దీనిని పాలించిరి. ఒక ప్రాచీనమహాకవి కళింగప్రభు ని ట్లుగ్గడించెను.

i ఆయుర్దానమహోత్సవస్య వినతక్షోణీభృతాం మూర్తిమాన్
విశ్వాసో, నయనోత్సవో మృగదృశాం, కీర్తేః ప్రకాశః పరః,
ఆనందః కవితాకృతి స్సుమనసాం, వీరశ్రియో జీవితం,
ధర్మస్యైవ నికేతనం, విజయతే వీరః కలింగేశ్వరః.

ii మహాకవి కాళిదాసుఁడు తన రఘువంశమున రఘుమహారాజుగారి దండయాత్రను వర్ణించు సందర్భమునఁ దొలుత తూర్పుదిక్కునకు బయలుదేరెనని వరించెను.

" స యయౌ ప్రథమం ప్రాచీం తుల్యః ప్రాచీనబర్హిషా,
అహితానానిలోద్ధూతైస్తర్జయన్నివ కేతుభిః.

—రఘువంశము 4వ సర్గ.

అట్లువెళ్లి యచ్చటచ్చటనున్న రాజులను జయించెనుగాని వారు ప్రసిద్ధులుకాకపోవుటచే వారిపేర్లు చెప్పఁబడియుండకపోయెను. మఱియుఁ దూర్పుదేశమందలి దిగ్విజయమును సూక్ష్మముగఁ గాళిదాసు,

" త్యాజితైః ఫలముత్ఖాతైః భగ్నైశ్చ బహుధా నృపైః,
తస్యాసీ దుల్బణో మార్గః పాదపైరివ దంతినః."

---రఘు. 4-వ సర్గ.

అనివర్ణించెనుగాని వివరించి చెప్పలేదు. అవసరములేదని యతనితలంపై యుండవచ్చును. ఇట్లు తూర్పునఁగల రాజులను జయించి సముద్రప్రాంతమున కేఁగిన రఘుమహారాజునకు సుహ్మదేశీయులతో యుద్ధమే యవసరము లేకపోయినది. వారే శరణు చొచ్చిరి.

" అనమ్రాణాం సముద్ధర్తు స్తస్మాత్సింధురయాదివ,
ఆత్మా సంరక్షితః సుహ్మైః వృత్తి మాశ్రిత్య వైతసీమ్."

—రఘు. 4-వ సర్గ.

ఆపిదప వంగదేశీయులతోఁ జిన్నపోరాటముకలిగినట్లు

" వంగానుత్ఖాయ తరసా నేతా నౌసాధనోద్యతాన్,
నిచఖాన జయస్తంభాన్ గంగాస్రోతోంతరేషు సః".

—రఘు. 4-వ సర్గ.

అను పద్యమునుబట్టి యూహింపవచ్చును. వంగదేశీయులు శీఘ్రముగఁ బెల్లగింపఁ బడుటచే వారితోడి యుద్ధమునందు శ్రమకలుగలేదనియు, జయస్తంభముల నాటెనను దానింబట్టి పోరాటము మాత్రము కలిగెననియు నిశ్చయింపవచ్చును. ఆపిదప,

"స తీర్త్వా కపిశాం సైన్యైః బద్ధద్విరదసేతుభిః,
ఉత్కలాదర్శితపథః కలింగాభిముఖో యయౌ."

—రఘు. 4-వ సర్గ.

అను దానినిబట్టి యోఢ్రులతోఁ బోరాటము కలుగలేదనియుఁ గలిగినచోఁ జిన్నయుద్ధము తటస్థించి వెంటనే

వారు లొంగిపోయి యతనికిఁ బరిచర్యలొనర్చుచు నతని దయాదాక్షిణ్యములకై నిరీక్షించుచుఁ గళింగరాజ్యమునకు మార్గమునఁ జూప చోపుదారులైరనియు నూహింపవచ్చును. దీనింబట్టి రఘుమహారాజుద్దేశించుకొనిన రాజ్యము కళింగరాజ్యమనియు, దానికొఱకు వెతకుకొని యతఁడు వచ్చుచున్నాఁడనియు, (అనఁగా పాశ్చాత్త్యులకు హిందూదేశమెట్లు అన్వేషణీయమైనదో కళింగము రఘుమహారాజునకట్లే గవేషణీయమైన దనియు,) అతని ప్రతాపాతిశయమున కదియే యుచితమైన తావనియు నూహింపవచ్చును.

> "స ప్రతాపం మహేంద్రస్య మూర్ధ్ని తీక్ష్ణం న్యవేశయత్,
> అంకుశం ద్విరదస్యేవ యన్తా గంభీరవేదినః."
>
> —రఘు. 4-వ సర్గ.

పైశ్లోకమునుబట్టి రఘుమహారాజు కళింగరాజును జయించుట విషయమై తన సామర్థ్యమునంతటిని వినియోగింపవలసివచ్చెనని విశదమగుచున్నది.

> "ప్రతిజగ్రాహ కాలింగ స్తమస్త్రైర్గజసాధనః,
> పక్షచ్ఛేదోద్యతం శక్రం శిలావర్షీ వ పర్వతః.
> ద్విషాం విషహ్య కాకుత్స్థ స్తత్ర నారాచదుర్దినమ్,
> సన్మంగలస్నాత ఇవ ప్రతిపేదే జయశ్రియమ్."
>
> —రఘు. 4-వ సర్గ.

ఈశ్లోకములంబట్టి కళింగరాజప్రతాపమును, రఘుమహారాజు పొందిన యాయాసమును, కష్టమును తేటతెల్లము కాఁగలవు. ఆ పిదప రఘుమహారాజు పాండ్యదేశము వఱకుఁ బోయెను. ఈలోపుగ మఱి యేవర్ణనమును లేదు. పాండ్యదేశము కావేరినది దాఁటిన పిదపఁ గలదని యీ రఘువంశమునుబట్టియే తెలియుచున్నది. కానఁ దూర్పు తీరమునఁగల రాజులందఱిలోఁ గళింగప్రభువే యుత్తముఁడు నజయ్యుఁడు నని యెఱుఁగవచ్చును.

మఱియు వంగదేశీయులు రఘుమహారాజునకు దాసానుదాసులయినట్లు

> "ఆపాదపద్మప్రణతాః కలభా ఇవ తే రఘుమ్,
> ఫలైస్సంవర్ధయామాసు రుత్ఖాతప్రతిరోపితాః."
>
> —రఘు. 4-వ సర్గ.

అను శ్లోకమునుబట్టి తెలియఁగలదు. ఆరీతినే యుత్కళులును లొంగిపోయినట్లు "ఉత్కలాదర్శితపథః" అను శ్లోకమునుబట్టి తెలియుచున్నదని యిదివఱకే నిరూపింపఁబడినది. కాని కళింగరాజట్లు సన్నముఁడై పోయినట్లు వర్ణింపఁబడలేదు.

> "గృహీతప్రతిముక్తస్య స ధర్మవిజయీ నృపః,
> శ్రియం మహేంద్రనాథస్య జహార నతు మేదినీమ్."
>
> రఘు. 4-వ సర్గ.

ఈ పైశ్లోకము కళింగాధీశుని దైన్యమునుగాని, దాసానుదాసత్వమునుగాని చెప్పఁజాలదు.

iii విద్యానాథుఁడు తన యలంకార శాస్త్రమునఁ ద్రిలింగదేశాధీశ్వరుఁడగు ప్రతాపరుద్రదేవుని దండయాత్రలను వర్ణించు సమయమున,

> "ద్వితీ—అథయువరాజాజ్ఞయా ప్రథమం మాఘవనీం దిశం ప్రచలితాని సైన్యాని. × × × ×.
>
> మంత్రిణః—తత స్తతః?
>
> ద్వితీ—అనంతరం సేనాగ్రగైరేవ పౌరస్త్యాన్ క్షుద్రక్షత్రియాన్ విజిత్య సార్వపథీనే నాటోపేన పటీయసి తస్మిన్ మహతి బలే ప్రచలతి
>
> యుద్ధాయ సమసహ్యన్త కళింగాః స్ఫుటపౌరుషాః,
> మాద్యద్ద్విపఘటోద్దామసంభ్రమాడంబరోద్ధతాః.
>
> తైస్సార్ధ మాంధ్రచమూపతీనాం పరాక్రమధనే మహత్యాయోధనే".

అని వర్ణించెను. దీనింబట్టి కళింగదేశీయుల పౌరుషము వ్యక్తపడఁగలదు. మఱియు నంగదే దక్షిణదిక్కున నతని దండయాత్రను వర్ణించుచు

> "అనంతరం పాండ్యప్రముఖాన్ దాక్షిణాత్యాన్ క్షితీశ్వరాన్ శరణముపగతాన్ కాకతీయవీరరుద్రః స్వచమూపతినిర్విశేషం సంభావ్య తైస్సహ ప్రతీచీం దిశం ప్రచలితః"

దీనినిబట్టిచూడఁ గళింగులు పాండ్యులవలె దాసానుదాసులై వెంటనంటిరా లేదనియుఁ దూర్పుదేశవిషయమున నొక్క కళింగులతోడి పోరాటునే వర్ణించుటచేతఁ దక్కినవంత లెక్కలో నివి కావనియు నూహింపవలయును. మఱియుఁ బ్రతాపరుద్రపదాతి పౌరుషమును వర్ణించునపుడు

"రేరే గూర్జర జర్జరోఽసి? సమరే లంపాక కిం కంపసే?
వంగ త్యజ్యగసి కిం? ముధా బలరజః కాణోఽసి కిం కోంకణ?
హా ప్రాణపరాయణోఽభవ! మహారాష్ట్రపరాష్ట్రస్వామి
నోద్ధాగో కయమిత్యరీనభిభవ న్త్వం ద్రక్ష్యమాణ్భృద్భటాః".

అని యాయా దేశపువారిని "రేరే" అనుసంబోధనాదులచే చాలహీనముగ వర్ణించియున్నను, అందు కళింగులు తమస్మృతిపథమున నున్నను వారి నానీచసంబోధనమునఁ బేర్కొనలేదు. అది గౌరవమును దెలుపదా?

యుద్ధవిశేషములను సూక్ష్మముగఁ దెలుపుచు మూఁడున్నత్తములను జెప్పుచు "అంగాః సంగరభీరవః సమభవన్" అని ప్రారంభించి యన్ని దేశములవారిని దూ, చాటిప్పుడుఁ బేర్కొని "కృతయశోభంగాః కళింగా అపి," అని కళింగులను గవలఁ జెప్పెను. వేయేల? తుదకుఁ గళింగులుకూడ లొంగిపోవలసివచ్చెను. అని చెప్పినపుడు వారి గాధికరము విశదముకాఁగలదు. తక్కిన యందరిని సమరభీరువులని, పలాయమానులని, వ్యర్థభజాయుధులని చెప్పుచు, కళింగులకుఁగూడ మచ్చవచ్చెనని (కృతయశోభంగాః—వారి కీర్తిని భంగముచేసికొనినవారు, అని) చెప్పఁబడినది.

ప్రతాపరుద్రుని పట్టాభిషేకసమయమున నాహ్వానింపఁబడిన రాజులు నాయోగ్యరీతిగానుండవలెనని నియమించుచుఁ బ్రతిహారి యిట్లనెను.

"కాళింగ ప్రేక్షిప, కోంక పశే గూరే భవాం గేశ్వర,
ప్రాన్తం ప్రేయు, మాలవేంద్ర శనకైః స్వోపాయనం ప్రాపయ,
పాంచాల ప్రభవ, సేంగక్షితిపతే పశ్చాద్భవాద్యైన వః
స్వామీ కాకతివీరరుద్రనృపతిః సర్వాన్ క్రమా దీక్షతే".

ఇచటఁగూర్చుండుటకు స్థానములభించినదొక్క కళింగాధీశ్వరునకే. మిమ్ములనందరిని రాజక్రమముగాఁ జూచునటుచేఁ దొలుదొల్తకళింగాధీశునే చూడవలసియున్నది. కళింగునిక గౌరవమునాపాదించుటలో నీ యుదాహరణములు చాలును.

iv కళింగదేశమునుగూర్చిన తప్పుటభిప్రాయములు

కళింగ దేశమింతయుచ్చైః స్థితియందుండి ప్రాచీనకాలమునుండియుఁ బరువు,ప్రతిష్ఠసంపాదించికొనియున్నను కళింగదేశము గౌరరానిదనియు, అచటనివసించుట యంతకంటెను దప్పనియు నొకచెడువాడుకయున్నది. ఈవాడుకయిప్పటి వ్యవహారమున నున్నదో లేదో కాని కొన్ని గ్రంథములనుబట్టియు, శ్రీవిక్రమదేవవర్మగారు వ్రాసిన "కళింగదేశ వృత్తాంతము" (చూ. ఆ.సా.పరిషత్పత్రిక 16 సం) వలనను దెలియవచ్చుచున్నది. "కలిం=కలహాంగిచ్ఛన్తీతి కలింగాః"అను వ్యుత్పత్తినిబట్టి కాళింగులెల్లప్పుడును దెబ్బలాడుకొనుటయే స్వభావముగాఁ గలవారని తెలిసికొనవచ్చుననియు, "కళింగదేశః సంప్రోక్తోవాముమార్గపరాయణః" అని దీనినిబట్టి యాచారహీనమైనదనియు నూహింపవచ్చుననియు, "నాహంకళింగాన్ వాత్సేస్య, నాహం కళింగాన్ జగామ" అను సిద్ధాంతకౌముదిలోని వచనములంబట్టి యాదేశమునకుఁ బోవుటయు, [illegible] టయుఁగూడఁ జాలదోషమని యనుకొనవలయు [illegible] గొందఱి కొందఱి యభిప్రాయమైయున్నది.

v ఆ యభిప్రాయములకు సమాధానము.

ఈయభిప్రాయములెట్లు సంభవించినవో, అందులకుఁదగిన కారణమేమో నిశ్చయింపఁ గష్టముగానున్నది. మన ప్రాచీనులు దేశవిషయములఁ దెలియపరచు పుస్తకములనొక్కరీతిగనే వర్ణించినట్లును, కళింగమునుగూర్చి న్యూనభావమునఁజూడక గౌరవభావముతోడనే జూచినట్లును క్రిందివిషయములంబట్టి తెలియుచునేయున్నది.

కాని రాజశేఖరుఁడు తనకావ్యమీమాంసయందు దేశవిభాగాది విషయమునఁ జెప్పిన

"పూర్వాపరయోః సముద్రయోః హిమవద్వింధ్యయోశ్చాంతరమార్యావర్తః. తస్మింశ్చాతుర్వర్ణ్యం చాతురాశ్రమ్యంచ. తన్మూలశ్చ సదాచారః. తత్రత్యో వ్యవహారః ప్రాయేణ కవీనామ్".

ఈ విషయమును బట్టి యార్యావర్తము దాటిన పిదప దేశమంతయు ననాచారభూయిష్ఠమైనదని ప్రాచీనుల యాశయమని మనమూహింపవచ్చును. కావుననే దక్షిణాపథమునఁ గళింగదేశమే యార్యావర్తబహిర్భూతమగు మొదటిదేశమగుటచే దానికీచెడువాడుక కలిగెనని యూహింపవచ్చును. ఈమీఁదిన్యాయమునుబట్టి యార్యా

శ్రీ డా. బ్రహ్మజోస్యుల సుబ్రహ్మణ్యంగారు (కీ)

శ్రీ వీరమాణిక్యంగారు (కీ)

శ్రీ వేము వెంకటసుబ్బా మల్లికార్జున శర్మగారు (కీ)


శ్రీ వేముల రామమూర్తి గుప్తగారు (కీ)

శ్రీ తన్నీరు కృష్ణమూర్తిగారు (కీ)

శ్రీ ఇల్లూరి పాపయ్యచౌదరిగారు (కీ)



శ్రీ టి. ప్రకాశం పంతులుగారు (శ)





శ్రీ ఆత్మకూరి గోవిందాచార్యులుగారు (శ)




శ్రీ బాబు రాజేంద్రప్రసాద్ గారు (శ)

వర్తబహిఃఖ్యాతములగు దేశము లన్నింటికి నీవాడుక కలిగియుండవలసినదే కాని యేల కలుగలేదో నిశ్చయించుట దుర్ఘటమే.

ఇంకొకసంగతి. కళింగదేశపు టుత్తరభాగము కేవలపర్వతప్రదేశము. ఆప్రదేశమునందును, దత్ప్రాంత ప్రదేశములందును సామాన్యముగఁ గోదులు, సవరలు మొదలగు కోయజాతివారును, ఇంచుమించు వారిని బోలి యనాచారప్రవృత్తిగలిగినవారును నివసించుచుండుటచే నార్యావర్తనివాసులగు నార్యులు కంళిగదేశము రాఁదలంచినచోఁ దప్పక వారిపరిచయమే కలుగవలసియుండుటం బట్టి వారివలెనే యందఱునుందు రని కొందఱార్యు లీవ్యవహారమును గల్పించియుండనోపుదురు. మఱియు నీతప్పటభిప్రాయము తప్పక యప్పటివారికుండెడిదని నిర్ధారణ చేయుటకుఁగూడఁ దగినంతయాధారము కన్పింపదు. ఆధుని కవిమర్శకశిరోమణులు చాలమంది చాలయాధారములు చూపించి కళింగదేశపు టౌన్నత్యమునే వేవిధముల నుపన్యసించుచున్నారు.

అవసరములేని ఆర్భాటము (ఒక జర్మనుచిత్రము ననుసరించి)





కాకతీయరాజులు

శ్రీ శేషాద్రిరమణకవులు

కాకతీయరాజు లాంధ్రులకుఁ జిరస్మరణీయములు. ఏనాఁడో విస్మృతమైన యాంధ్రసామ్రాజ్యమును బునరుద్ధరించి చెదరిన యాంధ్రతేజమును కేంద్రీకరించి లలితకళలఁ బునరుద్ధరించిన యాంధ్రభూపతులగు కాకతీయుల చరిత్రామృతము తనివిదీఱఁ గ్రోల నేయాంధ్రుఁడుత్సాహపడఁడు.

చరిత్రపరిశోధనమునఁ దీవ్రకృషి జరుపఁబడు నీ నవయుగమునఁగూడఁ గాకతీయుల చరిత్రమునుగూర్చి సరియగు పరిశోధనము జరుగలేదు. నిజామువారి పరిపాలనమందున్న యాంధ్రదేశమునందలి వేలకొలఁదిశాసనము లింకను బ్రకటితములు కాలేదు. నాఁటి సారస్వతవికాసము దెలుపు గ్రంథరాజము లింక నుపలభ్యములు కాలేదు. అజ్ఞాతవాఙ్మయమున మఱుఁగుపడియున్న కాకతీయరాజుల చరిత్రమునకుఁ బునాదులువేయు చరిత్రజిజ్ఞాసుల యుపయోగమునకై సందిగ్ధములగు నంశములను కొన్నింటినిమాత్ర మిపుడు సమన్వయించెదము.

కాకతీయుల యాచారములు

కాకతీయులలో రాజ్యస్థాపకుఁడు మహామండలేశ్వర ప్రోలరాజు. ఈతనిభార్య ముప్పమ. చరిత్రకారు లీతని జైనుఁడని వ్యవహరించిరి గాని యది సత్యమని తోఁపదు. ఈతఁడొనరించిన భైరవప్రతిష్ఠలఁ దెలుపు శాసనము ఇనుగుర్తిగ్రామమునఁగలదు. ఆర్షమతమునందును జైనమతమునందును నితనికి సమానగౌరవభావముకలదు. మొదటినుండియుఁ గాకతీయరాజులు. పశ్చిమచాళుక్యులకడ సేనానాయకులుగనున్నకతన వారివలెనే వరాహలాంఛనులైరి. కావననే కాకతీయుల శాసనములలో వరాహస్తుతియు వరాహముద్రము జెప్పఁబడినది. ప్రోలరాజు సంగరమున గుండరాజు నోడించి వానియురమున వరాహముద్ర వేసినటులు అనుమకొండశాసనమునఁ గలదు. వరాహాంకులనుట కిదియె తార్కాణము. *

ప్రోలరాజుకాలమున కాకతమ్మదేవాలయములు ఆంధ్రదేశమునఁ బెక్కులుగలవు. పదమూఁడవ శతాబ్దమునాఁటికిఁ గాకతమ్మగుడి ఓరుగంటిలోనున్నటులఁ గ్రీడాభిరామమువలనఁ దెలియును. కాకతమ్మ కథను గొల్లలుచెప్పుదురు. అందామె పార్వతి యవతారాంతరముగఁ జెప్పఁబడినది. మెదకుమండలములో అల్లాదుర్గముచెంత నొకగుట్టపై కాకతమ్మగుడి కలదు. విగ్రహములు భిన్నమైనకతన కాకతిదేవిస్వరూపము గుర్తింప నవకాశము చిక్కలేదు. ఒరంగల్లులో కాకతమ్మబావి కలదు. బహుశః కాకతీదేవియాలయ మాప్రాంతముననేయుండి యవనదౌర్జన్యముచే నశించియుండుననియు నూహింపనగును. ప్రోలరాజు శాసనములలోఁ బ్రధానమైనది పద్మాక్షిదేవళమునందలిది. అందలిలిపి చాళుక్యరాజుల యాంధ్రలిపిని బోలియున్నది. వర్ణములు వట్రువగ లేవు. పశ్చిమచాళుక్యులకడ నితఁడు విశేషకాలము శిక్షితుఁడగుటయే యిందులకుఁ గారణముకానోపు. ఈయనకుఁ బ్రత్యర్థులుగ తైలపదేవుఁడు, గోవిందరాజు, గుండరాజు, జగద్దేవుఁడు హనుమకొండశాసనమునఁ జేర్కొనఁబడిరి. వీరలగూర్చిన వివరములు మున్నొకమాఱు సవిస్తరముగ వ్రాసియుంటిమి. అనుమకొండ రాజధానిగ నుండఁదగినదావుగాఁదని ప్రోలరాజు రామారణ్యత్రిపాదులవారి ప్రోత్సాహముచే ఒరంగల్లు అను పురరాజమునుగట్టింప నారంభించెను. ఈతనికాలమునఁ బూర్తికాలేదు. ప్రోలరాజునకుఁ జరిత్రమునఁ బ్రసిద్ధులగు కుమారులిద్దఱు. మొదటివాఁడు రుద్రదేవచక్రవర్తి; రెండవవాఁడు మహాదేవరాయలు.

రుద్రదేవుని చరిత్రము

తండ్రియగు ప్రోలరాజుకాలమున ననుగ్రహపూర్వకముగ విడువఁబడిన తైలపదేవుని రుద్రభూపతి తెగటార్చెను. మైళిగిదేవుని జయించి పొలవాసరాజ్యము గైకొనెను. దొమ్మరాజును వధించెను. చోడోదయుని జంపెను. భీమరాజును సంహరించెను. ఈ ప్రత్యర్థిరాజుల చరిత్రము చరిత్రకారుల కింకను స్పష్టముగాఁ దెలియలేదు.

మైళిగిదేవుఁడు కరీమునగరుజిల్లాలోని జగిత్యాలతాలూకాకుజేరిన పొలవాస రాజధానిగఁజేసికొని గోదావరి ప్రాంతమంతయుఁ బాలించిన

* కాకతీయులు వరాహలాంఛనులనుటకు

శ్రీమత్కాకతివంశస్య యోవిభుర్వీరలాంఛనమ్ । తద్గురుర్వసుధోద్ధార వరాహస్సపునాతువః. కుందవరశాసనము.

రాజు. ఈతఁడు నెలకొల్పిన ధర్మములఁదెలుపు శాసనములు కాళేశ్వ ము, మంథన, ధర్మపురి ప్రాంతములలోఁగలవు. పశ్చిమచాళుక్యులకు రాజప్రతినిధిగ నీతని పూర్వు లుండిరి. రుద్రదేవునికాలమున నీతఁడు రాజ్యము గోల్పోయెను. అంతతో నీతనికుటుంబ మంతరించెను.

రుద్రదేవుని ప్రత్యర్థులలో మేడరాజొకఁడు. ఈ మేడరాజు పోలరాజు కాలమునందుఁగూడఁ బ్రసిద్ధుఁడై యుండి ప్రతిఘటించి నిలి న దీరుఁడు. ఈయన మంత్రియగు నాగదేవరాజు స్థాపించిన గోవింతా రము (పాకాలతాలూకా) శాసనమువలన మాధవవర్మవంశమున దుర్గ రాజు జనించెననియు నతనికి మేడరాజు జగ్గరాజు పుట్టిరనియు కలదు. రుద్రదేవుని ప్రత్యర్థియగు నీ మేడరాజు క్షత్రియవంశజాతుఁడు. వీరి మంత్రియగు నాగదేవరాజు శా. శ ౧౦౮౯ ప్లవసంవత్సర ఫాల్గున బ ౩ న (క్రీ శ ౧౧౭౭) పార్శ్వనాథేశ్వరాలయము స్థాపించి భూ దానముగావించెను. ఆ శాసనారంభమున జినదేవపాదస్మరణ మీ క్రిందివిధముగాఁ గలదు —

శ్లో॥ శ్రీమన్నరేంద్ర ముకులోజ్వలరత్నభూపా
నాగేంద్రహ స్తసరసీరుహాకర్ణ పూరా
విద్యాధరేంద్ర రచితోత్తమకుంకుమాశ్రీ
భూయాత్ శుభాయ జినదేవపదాంబుజశ్రీః

మేడరాజు కూడ జైనుఁడని విశ్వసింపవచ్చును. ఈతని శాసనములు ఇం కను నన్వేషింపవలసియున్నది.

రుద్రదేవుని ప్రత్యర్థులలో ఉదయచోడుఁ డొకఁడు. ఇతఁడె యిందోదయుఁడని శాసనములలోఁ బేర్కొనఁబడెను. ఉదయ చోడుఁడు నల్లగొండచెంతనున్న పానుగల్లు పాలించుప్రభువు. మల్లి కా ర్జునపండితారాధ్యులవారికి సమకాలికుఁడు. ఈతని శాసనము లిపుడు పానుగంటిలోఁ గనిపించకున్నను ఉదయసముద్రమను తటాక మీతని కీర్తి చిహ్నముగానున్నది. ఉదయావనీశుని మంత్రియగు గోవిందప్ర భుని శాసనములు పానుగంటిలోఁ గలవు. రుద్రదేవుఁ డీరాజ్యమును గైకొనినవెంటనే తంత్రపాలు మల్లినాయకుఁడు ఛాయాసోమేశ్వ రాలయమున నొకశాసనము స్థాపించెను. అందు ఉదయాదిత్యసముద్ర మను తటాకప్రశంస గలదు. శా శ ౧౧౦౯ ప్రభవసంవత్సర అధిక జ్యేష్ఠ ౧౫ లు నాఁటి శార్ఙ్గపాణిరాయలశాసనమున ఉదయసముద్ర ప్రశంసగలదు. శా॥ శ ౧౦౮౭ సంవత్సరమునాఁటి సయిదుసాదాతు మదుశాహోమీరు వేయించిన తెనుఁగుశాసనమున ఉదయసముద్ర ప్రశంస గలదు. ఈ యుదయసముద్రము ఉదయాదిత్యుఁడు, ఉదయ చోడుఁడు అను నామములు గల పానుగంటిపాలకునిచే స్థాపింపఁబడి నది గానే రుద్రదేవుని ప్రత్యర్థియగు ఉదయచోడుఁడు నల్లగొండ చెంత గల పానుగల్లువాసియనుట స్పష్టము. పండితారాధ్యచరిత్రము కూడ నీయంశమును స్థాపించుచున్నది.

కాకతీయరుద్రునకుఁ బ్రబలప్రత్యర్థి భీమరాజు. ఈతఁడు దురాత్ముఁడు. సోదరుఁడగు గోకర్ణుని నీతఁడు చంపినటుల అనుమ కొండశాసనములో స్పష్టముగాఁ గలదు.

“భీమేన భీమనకు లేన కులేనహీనో
గ్రస్తో మమార గృహమూషకవత్ క్షణేన
మార్జారడింభకవరేణ మహాంధకారే
గోకర్ణనామభుజగో భువి కూరమానీ

భీమరాజను భయంకరమగు ముంగిసచే కూరుఁడగు గోకర్ణుఁడను పాము అంధకారమునఁ బిల్లిచే నెలుక చంపఁబడినటులఁ జంపఁబడెను.”

భీమరాజు భ్రాతృహంతయనునంశమును “హంతా భ్రాతృవరస్య భోజనవిధౌ” అను శాసనశ్లోకభాగము బలపఱచుచున్నది. గోక ర్ణుఁడు, భీమరాజు ఏకగర్భజనితులు. భీమరాజు స్వలాభపరాయణుఁడై తమ్ముఁడగు గోకర్ణునితోఁ గపటస్నేహముకల్పించి మోసముగ వధించి యంతతోఁ దృప్తుఁడయ్యెను.

భీమరాజ గోకర్ణుల వృత్తాంతము అమరాబాదుతాలూకాలోని మామిళ్లపల్లి నృసింహాలయమునందుఁ గలదు. అం దీక్రిందివిధముగా వంశవృక్షముగలదు. సూర్యవంశమున కలియుగకర్ణుఁడను గోకర్ణు జనించి ప్రతిష్ఠ నార్జించి సంగరరంగమున మరణించెను. ఆయనకుమారుఁ డుద యాదిత్యుఁడు. ఈతఁడు చోడవంశతిలకుఁడు. ఈయనకుమారులే భీమరాజు, గోకర్ణుఁడు. వీరిరువురైకమత్యము శాసనమున నీ క్రిందిరీతిగాఁ బ్రశంస గావింపఁబడెను.

శ్లో. అథ తత్కృతినక్షత్ర గణప్రగుణచేతసౌ,
భీమగోకర్ణ భూపాలౌ సూర్యచంద్రావివోదితౌ.

శ్లో. నిస్సీమప్రేమబద్ధేన సమానసుఖయాదృశౌ
ఏకాత్మ్యం మన్యతేలోకా యథా పురమురద్విషోః.

రుద్రదేవుని శాసనమువలనఁ దేలినయంశము లీశాసనమువలనఁ దేలినవి. గోకర్ణుఁడు, భీమరాజు అన్నదమ్ములు. భీమరాజు వధించినది తమ్ముఁడగు గోకర్ణునే. లోకప్రతారణమునకై భీమరాజు తనతమ్ము నితో నఖండస్నేహముగ నున్నటులఁ జెప్పుకొనెను. భీమరాజు తైలప దేవుని రాజ్యము హరించెను. సవతితల్లితో గుస్సాంగత్య మొనరించెను. తమ్మునిజంపెను. అందులకనియే రుద్రదేవుఁ డీతని సాధింపఁ బట్టుప ట్టెను. భీమరాజఖండపౌరుషశాలి. అఖండరాజ్యలక్ష్మీసం పన్నుఁడు. ఆతని జయింప రుద్రదేవుఁ డపరిమితబలముతో పండయా త్రచేసి రాజధానియగు వర్ధమానపురమును ముట్టడించెను. భీమరాజు పరిజనముతోఁ బారిపోవ రుద్రదేవుఁడు కీర్తికొలఁది తజిమి ఉదయ చోడునిరాజ్యము వర్ధమానపురము గైకొని తనప్రతినిధిగా నచట మల్యా లగుండ నాయకుని నియమించెను. ఈ వర్ధమానపురము నిపుడు వడ్డమాని యని వ్యవహరించుచున్నారు. ఈ చరిత్రస్థలము మహబూబు నగరమం

డలములో నాగరకర్నూలుతాలూకాలో నున్నది. రుద్రదేవుని యత్యద్భుతవీరజీవిత మీ జీర్ణనగరముగాంచిన కొంతవఱకు బోధకాఁ గలదు. ఛందోగ్రంథము వ్రాసిన గోకర్ణుఁడీభీమరాజుతమ్ముఁడు కాఁడని యుఁ బదన్యుఁడనియు మాతలంపు.

రుద్రదేవుని ప్రత్యర్థియగు ఉదయచోడుఁడు కందూరుపాలకుఁడును జటచర్ల శాసనమునఁ బేర్కొనినవాఁడును నగు నుదయచోడుఁడు గాఁడు. రుద్రదేవుని శాసనమునకు నితని కందూరిశాసనమునకు ౨౬ దినములె వ్యవధిగానను బూర్వజితుఁడగు నీ యుదయచోడుఁ డొకవేళ భీమరాజుగోకర్ణుల తండ్రియైనఁ గావచ్చును. లేదా పానుగంటి యుదయాదిత్యుఁడు కావచ్చును. మహబూబు నగరమండలమున చోడరాజుల శాసనములు పెక్కులుగలవు. వాని నన్నింటిని సమన్వయించినగాని యీయంశము నిశ్చితముకాదు.

రుద్రదేవుని కళాకౌశలము

అనుమకొండలో నీతఁడొక యపూర్వశిల్పరమణీయమగు త్రికూటాలయమును గట్టించెను. ఆలయమున కెదురుగా సహస్రస్తంభమండపము గట్టించెను. ఆలయమునందలి లతావేల్లనములు స్త్రీపురుషవిగ్రహముల విధము, పురాణకథాప్రతిమల విలాసము చూచి తీరవలసినది. మహమ్మదీయుల కుఠారఘాతములకాగి పూర్వప్రశస్తి చిహ్నములునిలుపుకొన్న యీ సుందరాలయము శిల్పకళోపాసకులకు ధ్యేయముగనున్నది. ఇందె రుద్రదేవుని సంపూర్ణవిజయములదెలుపు రామేశ్వరదీక్షితరచితమగు శాసనరాజము గలదు. రుద్రదేవునికాలమునుండి యాంధ్రలిపి కొకనూతనవికాసము వచ్చినదనుట కీశాసనలిపియె తార్కాణకాఁగలదు. నీతిసారమను గ్రంథము నీతఁడు రచించినటులఁ గొందఱు వ్రాసిరి. అది ప్రతాపరుద్రనరపాలకృతమని చెప్పఁబడినదిగానఁ గర్తృత్వ మితని కారోపించుట ప్రమాదము. కాని రుద్రదేవుఁడు వైదుషీభూషణుఁడు, సారస్వతతంత్రజ్ఞుఁడు ననుట కాధారములు అనుమకొండశాసనమున లేక పోలేదు.

నానాశాస్త్రవిచారణైకచతురుఁడు, బ్రాహ్మీవిలాసాశ్రయుఁడనువిశేషణము లీతని సర్వతోముఖసాహిత్యసంపదకు నిదర్శనములు. పితృనంతర మితఁడు ఒరంగల్లు రాజధానిగాఁ జేసికొనెను. శైవులకును, బౌద్ధులకును, జైనులకును దనరాజధానియం దనుకూలములుగనుండు నాలయరాజములను పెక్కింటిని నిర్మింపఁజేసెను. ద్వారములపై గజలక్ష్మివిగ్రహములఁ బాదుకొల్పి మరుభూమియనందగు దుర్గమధ్యప్రదేశమునందు నగాధములు నపరిశోష్యజలములు నగు కూపరాజములను పెక్కింటిని త్రవ్వించి తన దిగ్విజయచిహ్నములుగఁ బెక్కుజయస్తంభముల నాటించెను. నాఁటికూపములలో నిప్పటికిని కాకతమ్మబావి, గడియారములబావి, దేవతలబావి, అక్కచెల్లెంద్రబావులు దర్శనీయములుగా నున్నవి. శోభనాలబావియను రాజకుటుంబినుల క్రీడాసరసు చాలవఱకు నశించినది. ఒరంగల్లుకోటలోని నాలుగు శిలాద్వారములును వినవోలులోని శిలాద్వారములు రుద్రదేవునికాలమున నెలకొల్పఁబడినవి. ఎడతెగని సంగరయాత్రలతో దిన మొకయుగముగా గడపుచు సామ్రాజ్యక్షేమమునకుఁ బాటుపడుచు ఆంధ్రశిల్పములకుఁ బేరెన్నికగాంచిన యాలయముల నిర్మించిన రుద్రదేవుఁడు ఆంధ్రులకుఁ జిరస్మరణీయుఁడు. రుద్రదేవుఁడు నామిరెడ్డి, కాట్రెడ్డి, బేతరాజు, బల్లాలుఁడు మున్నగు సేనానాయకుల తోడ్పాటుతో రాజ్యమేలుచు ప్రోలరాజు కట్టింప నారంభించిన నూతనదుర్గము పూర్తిచేసి అనుమకొండనుండి ఒరంగల్లునకు రాజధానినిమార్చెను. ఒరంగల్లునకు కాకతిపురమనియు, ఆంధ్రనగరమనియు, ఏకశిలానగరమనియు నాకాలమున వ్యవహారనామములుగలవు. కుందాంబిక స్థాపించిన కుందవరశాసనములో ఒరంగంటిని రుద్రదేవుఁడు రాజధానిగఁజేసెనని కలదు. త్రెక్కంటి గాహించరావు శాసనమునఁగూడ నీయంశము స్పష్టముగాఁగలదు. శివతత్త్వసారావతారికలో నీయంశముచెప్పఁబడినది. ఒరంగల్లునకపూర్వప్రశస్తియు మహైశ్వర్యసంపదయు నీరుద్రదేవుని కాలమునుండియే యేర్పడియుండును.

రుద్రదేవునకు నితనితండ్రియగు ప్రోలరాజునకును సమకాలికుఁడుగ నుండిన తైలపదేవుని చరిత్రము గ్రహింపఁదగిన శాసనములు కొన్ని నిజామురాష్ట్రమున లభించినవి. తైలపదేవుఁడు కోడూరు పాలించు ప్రభువు. ఇతఁడు చాళుక్యుఁడు. బూదుపూరునెక్కొండలలో నితనిశాసనములు గలవు. అవి చాళుక్యచకము 46 లోనివిగాన క్రీ. శ. 1124 ప్రాంతమున తైలపదేవుఁడను కాకతీయసామ్రాజ్యప్రత్యర్థి కోడూరు రాజ్యము పాలించుచుండెననుట సత్యము. రుద్రదేవుఁడు తైలపదేవుని రాజ్యము భీమచోడునిరాజ్యము తనసామ్రాజ్యములోఁ గలుపుకొని యాంధ్రసామ్రాజ్యము విస్తరింపఁజేసెను.

ఆకాలపుఁ బరిస్థితులు

రుద్రదేవుని కాలమున ఆంధ్రదేశపరిస్థితు లల్లకల్లోలముగానుండెను. సుప్రసిద్ధములగు జైనక్షేత్రములు వైదికాలయములుగా మార్పఁబడెను. బసవేశ్వరుఁ డాకాలమున విజృంభించి వీరశైవమతము నెలకొల్పి బిజ్జలుని సామ్రాజ్యము కూలఁద్రోచెను. మల్లికార్జునపండితారాధ్యులు వీరశైవమతము నుద్ధరింపఁ దీక్షకృషిగావింపసాగిరి. రుద్రదేవుఁడీకాలమున శైవమతము నాదరించి జైనులనొత్తిడిచేయసాగెను. ఆకాలముననె చాళుక్యరాజధానులలో నొకటియుఁ బ్రసిద్ధజైనక్షేత్రములలో నొకటియు నగు కొలనుపాక శైవక్షేత్రముగా మార్పఁబడెను. ప్రచారకులకు నెలవుగానున్న మతములన్నియు జైనులనుండి తొలంగింపఁబడి వీరశైవుల కొసంగఁబడెను. పలువురు కాకతీయసామ్రాజ్యమును గూలద్రోయ యత్నించుటకు ప్రధానహేతువు రుద్రదేవుఁడు జైనవిద్రోహియనియే. రుద్రదేవునికాలమున నాంధ్రదేశమున జైనమతము సన్నగిల్ల నారంభించెననియు అర్ధశుతస్థులు జైనాలయములను గొలఁదిగ సంస్కరించి వైదికాలయములుగా మార్చిరనియు నిశ్చయించుటకుఁ గొన్నికొన్ని యాధారములందందు నేఁటికిని గోచరించుచున్నవి.

రుద్రదేవునియంతము

విశాలాంధ్రదేశమున కధిపతియై యప్రతిహతపరాక్రమముతో జిరకాలము రాజ్యమేలి రుద్రదేవుఁడు రాజ్యతృష్ణాధురంధరుఁడగు మహాదేవరాయ లనుతమ్మునిచే జంపఁబడెను. భ్రాతృహంతకుఁడగు నీతఁడు రాజ్యమునకువచ్చుటకుఁ బౌరు లంగీకరింపలేదు. కుమారుఁడగు గణపతిదేవుఁడే తండ్రియుండఁగ రాజయ్యెను. రుద్రదేవుని యనంతరము రాజ్యమల్లకల్లోలమైనట్లు రామప్పగుడులలోని శాసనమునందుఁ గలదు. అపుడు రుద్రసేనాని జీర్ణాంధ్రసామ్రాజ్యమును బునరుద్ధరించెనని యాశాసనమునందలి శ్లోకమువలన గ్రహింపనగును. రుద్రదేవుని మంత్రివర్గము పరిపాలనవిశేషములు కుటుంబస్థితులు కాలగర్భమునఁబడి నేఁటికి విస్మృతములైనవి. నేఁటివఱకు సుస్థిరముగా నెలకొనిన ఆంధ్రవ్యక్తిత్వమునకు రుద్రదేవుని మహత్తరరాజ్యనిర్మాణమె ప్రధానహేతువనుట మఱువరానియంశము. కుందాంబికాశాసనమునందు రుద్రదేవునియనంతరము మహాదేవరాయలు రాజ్యమేలినట్లు కలదు.

"తస్మాదనంతరం తస్య మహాదేవో మహీపతిః,
అనుజో మనుజాకారమహాదేవో మహీం మధాత్"

మహాదేవరాయలు బయ్యలదేవివల్లభుఁడు. ఈ దంపతుల పుత్రుఁడే శాంతిస్థాపకుఁడును ధర్మనిర్ణేతయు సత్ప్రభుఁడు నగు గణపతిదేవచక్రవర్తి.

గణపతిదేవుఁడు

గణపతిదేవుఁడు రాజ్యమునకువచ్చునాఁటి కాంధ్రసామ్రాజ్యమునకుఁ దూర్పుదిక్కున సముద్రము, దక్షిణమున శ్రీశైలము, పశ్చిమమున కళ్యాణపురము, ఉత్తరమున మాల్యవంతము సరిహద్దులుగా నుండెను. ఈమధ్యభాగమున నున్న రాజులందఱు నంకితులై కాకతీయరాజ్యమునకుఁ బన్నుఁజెల్లించుచుండిరి. విశాలమగునాంధ్రదేశమున నాతనికత్తి కెదురులేకుండెను. గణపతిదేవుఁడు గౌడదేశమునందలి రాధామండలములోని పూర్ణగ్రామవాసియు ధర్మశంభుని కుమారుఁడును నగు విశ్వేశ్వరశివాచార్యులయొద్దఁ జిన్మయదీక్షబడసెను. అనంతరము గణపతిదేవుఁడు తనరాజ్యమునింపి శివాలయములు గట్టించుటయేగాక శైవుల కండగానుండి జైనబౌద్ధమఠములు రూపుమాపుటలో మిగులఁ గృషిచేసెను. విశ్వేశ్వరశివదేశికుఁడు నిజామురాష్ట్రమునఁ బ్రసిద్ధక్షేత్రమగు త్రిలింగస్థానములలో నొకటియై నగు కాళేశ్వరమున ఉపలమఠమును, మంత్రకూటమున శైవమఠమును స్థాపించెను. ఈ దేశికులు గణపతిదేవునికేగాక మాళవప్రభువునకుఁ గాలచురిన్పపాలురకు దీక్షాప్రదాతగనుండుటయేగాక రాజ్యాంగవేత్తయై కాకతీయసామ్రాజ్యాభ్యున్నతికిఁగూడ సర్వంకషముగాఁ దోడ్పడెను. అందులకనియేకానోపు గణపతిదేవుఁడు తా నీశివదేశికుని పుత్రుఁడననికంఠోక్తిగాఁ జెప్పుకొనెను. మందడముశాసనములోని విధముజూడ నీవిశ్వేశ్వరశివదేశికుఁ డఖండరాజ్యతంత్రకుశలుఁడనియు గణపతిదేవుని శైవమతప్రచారమునకు నీయనయే కారకుఁడనియు నూహింపనగును. ఈయన ప్రోత్సాహమున గణపతిదేవుని యాస్థానమునఁ దిక్కనసోమయాజి యామరసత్కారము లొందియుండును.

గణపతిదేవుఁడు ఆంధ్రసామ్రాజ్యమును సుభిక్షముగావించెను. ఈయనకాలముననే రామప్పచెఱువును రుద్రసేనానియు, పాకాలచెఱువు జగదాళముమ్మడినాయకుఁడును, నామసముద్రమును నామిరెడ్డియు, ఎఱుకసముద్రము ఎఱ్ఱక్కసానమ్మయు, చౌండసేనాని చౌండసముద్రము నిటులే సేనానాయకు లెందఱో కక్కరు దమపేర నఖండములగు తటాకములు నెలకొల్పిరి. గణపతిదేవుఁడు పాకాలసమీపమున గణపురమనుగ్రామమును గట్టించి యపూర్వశిల్పాభిరామములగు రెండుదేవళములు నిర్మింపఁజేసి తనపేర విశాలతరమగు నొకతటాకము నెలకొల్పెను. ఇంతయేల, నిజామురాష్ట్రములోని విశాలతరతటాకములును, మనోహరశిల్పములగు దేవళములు చాలవఱకు గణపతిదేవుని కాలములోని వనుట యతిశయోక్తి కాదు. ప్రోలరాజు రాజ్యస్థాపనమునకై జీవితము వ్యయము గావించెను. రుద్రదేవుఁడు రాజ్యము విస్తృతమొనర్చుటలో జీవితము వెచ్చించెను. గణపతిదేవుఁడు పిత్రుపితృరాజ్యము నిష్కంటకము గావించుటయే పరమార్థముగఁ బెట్టుకొనుటయేగాక ఓరుగల్లుదుర్గమునకు ఱాతికోటగట్టించి ప్రతిపక్షులగు దేవగిరియాదవులు, చోళులు, చాళుక్యులు తనయాజ్ఞాబద్ధులగునటులఁ గట్టడి గావించెను.

గణపతిదేవుని కాలమున ఓరుగంటిలో స్వయంభూదేవాలయము అపూర్వశిల్పవిన్యాసములతో నద్భుతకరముగాఁ గట్టఁబడెను. కాకతీయుల కియాశ్వరుఁడే యిలవేల్పు. ఆదర్శప్రాయమై యాంధ్రదేశమునకు మకుటరూపముగా నున్న యీ దివ్యసుందరాలయము పదమూఁడవ శతాబ్దమునఁ బూర్తిగా రూపుమాపఁబడినది. ఈ మహత్తరశిల్పచిహ్నములు ఓరుగల్లుకోట పునరుద్ధరించు తరుణమునను, మందిరములు గట్టునపుడును యవనులు యథేష్టముగా నుపయోగించుకొనిరి. ఈదైవతప్రశంస విశేషముగాఁ బ్రతాపరుద్రీయమునఁగలదు. ఇష్టదైవతమగు నీస్వయంభూదేవునకుఁ గాకతీయరాజులు సమస్తవైభవములు సమకూర్చిరి. ఆంధ్రదేశమున నింతటి యాలయము లేదనిపించిరి. వినఖిలమేమి యవనాటోపమునఁ బగ్నమాహుతి యయ్యెను.

ఇపు డీయాలయస్థలమున నాఁటి విగ్రహశకలములు నందివిగ్రహములు దర్శనీయములుగా నున్నవి. ఈకాలముననే గల్పింపఁబడిన యాలయములలో పిల్లలమఱ్ఱి నామిరెడ్డిదేవాలయములు పాలెముపట్టులోని రుద్రసేనాని దేవాలయము, కొడికాలలోని రుద్రరెడ్డిదేవళము, కొండిపర్తిలోని చౌండసేనానికాటచమూపతుల దేవళములు ప్రశస్తతరములు. ఈకాలముననే బ్రతిసేనానాయకుఁడును

కట్టికొలఁది దేశకల్యాణముకొఱకుఁ బాటుపడి గుర్గములు నిర్మించియుఁ దటాకముల నెలకొల్పియు దేవళములఁ బ్రతిష్ఠించియు నాంధ్రదేశము నంతటను అగ్రవృత్తులకు స్థిరవసతుల నెలకొల్పిరి. నామిరెడ్డి బేతిరెడ్డి కామిరెడ్డి ప్రముఖులు నల్లగొండ మండలమునను, రుద్రసేనాని, గణపతినాయకుఁడు, గొప్పనాయకుఁడు మానుకోటసీమయంగును కాటసేనాపతి, చౌండసేనాధీశ్వరుఁడు కొండిపర్తిసీమయంగును బల్లాలుఁడు, గదాధరుఁడు కొలనుపాకప్రాంతములంగును గొయ్యరాహుత్త, బయ్యరాహుతు గాహించరావు మడక సీమయంగును రాజప్రతినిధులుగా నుండియు, సేనానాయకులుగ నుండియు గణపతిదేవపాదపద్మోపజీవులమని చెప్పుకొని స్వామిభక్తి వల్లడించిరి. ప్రజావిశ్వాసము నిశ్చయముగాఁ జూరగొని ధర్మసమ్మతముగాఁ జిరకాలము రాజ్యమేలి కృతార్థుఁడైన సార్థకజీవనులలో గణపతిదేవుఁడు డగ్రగణ్యుఁడు. ఆంధ్రదేశమునందలి ప్రతిప్రసిద్ధ స్థలమునను గణపతిదేవుని కీర్తిచిహ్నము లేకపోలేదు. చేబ్రోలు త్రిపురాంతకము, కాళేశ్వరము, శ్రీశైలము, పాడపల్లి, ఏలేశ్వరము, అలంపురి, మున్నగు ప్రసిద్ధక్షేత్రములలో గణపతిదేవుని శాసనములు పెక్కులు గలవు.

గణపతిదేవుని సేనానాయకులు

సువీరపతంసుఁడు దేవగిరియాదవుల విజృంభణము నడంచి యంతతోఁ దృప్తినొందక కొందఱు మహారాష్ట్రుల వెంటఁగొని యాంధ్రదేశమునఁ దనకుఁ బ్రతినిధులుగా నెలకొల్పి వారలకు బిరుదము లొసఁగి గౌరవించెను. పానుగంటిస్థలాధిపతియగు శార్ఙ్గపాణిదేవుఁడు, వెక్కంటిపాలకులగు కల్యాణాగులు, అద్దంకిపాలకుఁడగు మాధవనాయకుఁడు మున్నగువారలు ప్రముఖులు క్రమముగా వీరి వంశజులు ఆంధ్రులలోఁగలసిపోయిరి. గణపతిదేవుని కాలమున సమస్త వర్ణములవారును ఆంధ్రదేశమునెడను గణపతిదేవుని యెడ నభిమానించి రాజ్యక్షేమమునకుఁ బాటుపడియుండిరి. గణపతిదేవునికడ విశ్వేశ్వరశివదేశికులును, వాణసవంశజుఁడును మలుగూరు దుర్గాధిపతియు నగు నన్నయ్యమంత్రి గంగయసాహిణి, సామంతభోజుఁడు, చెన్నాప్రగడగణపామాత్యుఁడు, మున్నగువార లమాత్యపదవి నధిష్ఠించి యవసరసమయములలో దండనాయకత్వము వహించి యాంధ్రసామ్రాజ్యక్షేమమునకు సర్వంకషముగఁ గృషిచేసిరి. ఇందులూరి సోమమంత్రి యను నియోగివీరుఁడు గణపతిదేవుని కడఁ జిరకాలము మంత్రిగానుండి రాజ్యక్షేమమునకై భయంకరసంగరముల యందుఁ బాల్గొని ఓరుగంటికిఁ దూర్పుభాగమునందున్న విశాలాంధ్రదేశమంతయు లోఁగొని గౌతమీతీరమున వసించి ప్రతినిధిపదవి జయప్రదముగ నిర్వహించెను. మల్యాలవంశజులు, రేచర్లవంశజులు, పల్యానివంశజులు, విర్యాలవంశజులు, విశేషించి ఓరుగల్లుప్రాంతములలో సామ్రాజ్యరక్షణమునకు నియోగింపఁబడినట్లు కనిపించుచున్నారు. ఒకానొకశాసనమున "రేచర్ల గోత్రం తే ష్వేకం కాకతీయనృపార్చితమ్" అని యుంటచేఁ జిరకాలమునుండి కాకతీయులకు రేచర్లగోత్రీయులకుఁ బాలకపాల్యసంబంధము కలదని తెలియుచున్నది. రేచర్లగోత్రీయులు కాకతిప్రోలరాజుకంటె ముందు కాలమునుండి కాకతీయులకుఁ బ్రతినిధులుగ నుండిరనియు నందు బ్రహ్మయసేనాని యను ప్రముఖుఁడు కాంచీరాజలక్ష్మిని కాకతిరాజునకుఁ జేపట్టు గావించెననియు రామప్పగుడుల చెంతగల రుద్రసేనానిశాసనమునఁ గలదు. నాటనుండి యీవంశజులు వృద్ధినొంది గణపతిదేవుని కాలమున నాంధ్రదేశమునందలి యన్ని భాగములలోఁ బ్రతినిధులుగనుండి స్వామిభక్తి ప్రకటించి యసామాన్యయశము నార్జించిరి.

గణపతిదేవునినాఁటి విద్వాంసులు

ప్రతాపరుద్రీయనాటకప్రకరణమువలన నాకాలమున నేడుగురు ప్రసిద్ధవిద్వాంసు లున్నట్టులఁ దెలియుచున్నది. గణపతిదేవుని సోదరియగు కుందమాంబ కుందవరమున నొక శాసనము స్థాపించుచు సామంతశూరుఁడను గణపతిదేవుఁ డొకశాసనము ప్రకటించుచుఁ బ్రతిగ్రహీతలగు పండితుల నామములఁ బేర్కొనెను. వీరలు గాక అభినవమయూరకవి, దామోదరకవి, నాగదేవుఁడు, బాలభారతి, మైలారసూరి, మార్కండేయపురాణకర్తయగు మారన, కుమారసంభవకర్తయగు నన్నెచోడుఁడు, (వార్ధకావస్థలో) పాలకురికి సోమనాథుఁడు, చక్రపాణి రంగనాథుఁడు, కేతన, తిక్కన సోమయాజి, రంగనాథరామాయణప్రణేతయగు కోనబుద్ధారెడ్డి, నీతిశాస్త్రముక్తావళి వ్రాసిన భద్రభూపాలుఁడు మున్నగు ప్రసిద్ధకవులు గణపతిదేవచక్రవర్తికి సమకాలికులుగనుండి వాఙ్మయము సేవించి ధన్యులైరి. వీరల కావ్యరచనమునకుఁ గణపతిదేవుని సత్పరిపాలనమె కేలూఁత నొసంగెననుట మఱువరాని యంశము. శివదేవయ్య పరతత్త్వరసాయనము రచించెనని గ్రంథాంతరములలోఁ గలదు. ఈతఁడు గణపతిదేవునికిఁ బ్రహ్మయదీక్ష నొసంగిన విశ్వేశ్వరశివదేశికుఁడై కానోపు. ఏలయన నీయాచార్యుఁడు బాల్యముననె గణపతిదేవుని యాదరసత్కారాదుల నొంది రుద్రమదేవికాలమునఁ గూడ నుండెఁ గాన ప్రతాపరుద్రచక్రవర్తి జనన మీయన యెఱుఁగును. గ్రంథసాధనములు లభించునంతకు నీయనయే పరతత్త్వరసాయనకర్తయని విశ్వసించుట ప్రమాదము కాఁబోదు.

గణపతిదేవుని పరిపాలనము

క్రీ. శ ౧౧౯౯ మొదలుకొని ౧౨౬౧ వఱకు నీయన రాజ్యము పరిపాలించినట్టులఁగలదు. స్థానికచరిత్రములందును నిటులె గలదు గాని రుద్రమదేవి రుద్రదేవుఁ డనుపేరుతో స్థాపించిన శాసనములు ఈమధ్యకాలమునకుఁ జెందినవి కొన్ని యిటీవలిపరిశోధనమున బయటపడినవి. అవి గణపతిదేవుని రాజ్యపాలనకాలమున రుద్రమదేవి రుద్రదేవుఁడని వ్యవహరించుచు వేయించినవి కానోపును. గణపతి

దేవుఁ డాకాలమున రాజ్యవ్యవస్థల సాక్షిమాత్రుఁడై తిలకించుచు శైవాచారరహస్యముల నెఱుఁగుచు వానప్రస్థాశ్రమమునఁగాలము గడుపుచుండెనని యూహింప వచ్చును. గణపతిదేవుని తోఁబుట్టువగు కుండలదేవి నతవాటిరాజుల కీయఁబడుటచేఁ గలిగిన బాంధవ్యము కాకతీయసామ్రాజ్యమునకు బలకరమయ్యెను. ఈకుండాంబకు నతవాటి రుద్రరాజుతో జరిగిన వివాహాదికము ఈయమ నెలకొల్పిన కుండవరపు శిలాశాసనమున నీక్రిందివిధముగాఁ బ్రశంసింపఁ బడియున్నది.

శ్లో. వరాయ సద్వంశవరాయ దాతు
మేనా మనేనాస్నచివైరమంస్త,
శ్రీనాతవాటీ నరనాథ వంశం
తత్కాకతీశస్య కులానురూపం.

శ్లో. శ్రీకాకతీశవంశేన తదేవ విమలం కులం,
అకలంకయుతం స్థానే స్వర్ణే సన్మణిసంగమః.

శ్లో. ...రుద్రనృపతే రదాన్మహీపనృపః
కుండల మహాదేవీం.

దీనింబట్టిచూడ మహాదేవరాయులకు ముందు దుర్జయవంశజులగు నతవాటిరాజులకుఁ గాకతీయులకు సంబంధబాంధవ్యములు లేవనియు మహాదేవరాయలు కులశీలగౌరవాదులు విచారించి మంత్రుల యాలోచనము ననుసరించి యారుద్రదేవునితో బంధుత్వము నెఱపెనని యూహించుట కీశ్లోకములు తోడ్పడుచున్నవి. ఇనుగుర్తిలోని నాగరలిపి శాసనములో బుద్ధరాజునకు ముప్పాంబకుఁగుమారుఁడగు నీరుద్రదేవుఁడు గణపతిదేవుని సోదరియు బయ్యాంబామహాదేవరాయల పుత్రియగు మైలాహ్వయమహాదేవిని బెండ్లాడినట్లుఁ గలదు. కుండలదేవియే ముదుసూరుశాసనములో కుందాంబయని చెప్పఁబడినది. మైలాహ్వయదేవియే మైలాంబయనుపేరుతో రుద్రదేవుని భార్యయనియు సంతానవతియనియు అమరావతిశాసనమునందును త్రిపురాంతకశాసనమునను జెప్పఁబడెను. కుండలదేవి మైలాంబిక యొకతెయో భిన్నులో నిరూపింప వీలుకాలేదు. ఎట్లయినను ఈనూతనసంబంధము నతవాటివారితోఁ గాకతీయులకు మహాదేవరాయల కాలములో జరిగిన దనుట సత్యము. నతవాటిసీమ పాలకులగు రుద్రదేవుని వంశజు లంతటితోఁ గాకతీయుల కంకితులై సాగివంశజుల వలె ఆంధ్రసామ్రాజ్యవృద్ధికిఁ బాటుపడియుందురు.*

గణపతిదేవుని పరిపాలనము

గణపతిదేవుఁడు ప్రజాహితముగఁ బరిపాలించిన రాజులలోఁ బ్రథమగణ్యుఁడు. ఆకాలమున జైనులకు బౌద్ధులకు నీయన కొంచెముగనో గొప్పగనో యిబ్బంది గలిగించినమాట సత్యమాగము కాదు అంతిమాత్రమున నీతఁడు ప్రజారంజకుఁడుగాఁ బేర వీలుండదు. విద్యానాథుఁడు గణపతిదేవుని మానుషశంభువని ప్రశంసించెను.† కొన్నిశాసనములలో గణపతిదేవుఁడు సప్తమచక్రవర్తియనియు శివావతారమనియుఁ బ్రజాపాలనచతురుఁడనియు సత్యహరిశ్చంద్రుఁడనియుఁ జేర్కొనఁబడెను. ఈయన ఓరుగంటిచెంతఁగల కోనేటిపద్ద వేయించిన శాసనస్తంభమువలన వర్తకమునకెంత సౌకర్యములు గలుగఁజేసినదియుఁ దేటతెల్లము కాఁగలదు. గణపతిదేవుఁడు గణపేశ్వర మను ప్రసిద్ధక్షేత్రరాజమును గట్టించి యందు బహుసంఖ్యాకులగు విద్వాంసుల నుంచెను. ఆగణపేశ్వరదైవతము ప్రభావమున కాకతీయకులదైవతమగు స్వయంభూనాథున కనురూపుఁడని ప్రతాపరుద్రీయనాటకప్రకరణమునందుఁగలదు. ఈదివ్యక్షేత్రమునుగూర్చిన వివరములు స్థానిక చరిత్రమునందు విపులముగఁగలవు. ఇతరదేశాగతవర్తకులవలన వచ్చు సుంకములను గణపతిదేవుఁ డీదేవాలయముల కర్పించెను. ఆపన్నులు గూడఁ జాల సులభముగ నుంట నీతని సత్పరిపాలనమునకుఁ దార్కాణము. కర్పూరమున వీసెకు రెండు చిన్నములు, కస్తూరి నూటికి చిన్నములకు రెండు చిన్నములు, పట్టునూలియందుఁ దులమునకుఁ జిన్నము, పంతము, చానూరిపట్టు పచ్చ పట్టంగుకోటబాదిక, చందనము, ముత్యము, రుద్రాక్ష, గాజుబూస మొదలుగాఁగల మణిబండారములం దెల్లను మాడకు వీసము...ఇట్లు పన్నులు వ్యాపారవృద్ధికరముగా విధింపఁబడుటయే గణపతినృపాలుని ప్రశస్తపాలనమునకుఁ దార్కాణము.

గణపతిదేవుని వంశము

గణపతిదేవుని భార్య సోమదేవియని ప్రతాపరుద్రీయమున స్పష్టముగాఁ జెప్పఁబడినది.

"సైవ సోమాచేతి నిర్దిష్టా సోమాచేతి ప్రథామగాత్,
తస్యమాతా శివా సాక్షాద్దేవో గణపతిః పితా."

ఈయనకు కుండలదేవి, మైలాంబ యను నిరువురు సోదరీరత్నములు గలరు. శాసనాంతరములవలన గణపతిదేవునకుఁ జిన్నచోడుని కుమార్తెలగు నారాంబపేరాంబలు కూడ భార్యలని కలదు. పట్టపు

* ఆంధ్రుల చరిత్రమున సాగివంశమునకుఁ జెందిన గొంకదోరపరాజు పేర్కొనఁబడెను. శాసనములలో నాతని ప్రశంస "త్యాగాంకదోరాధిపః" అనిగలదు. త్యాగము చిహ్నముగాఁగల దోరపరాజని యట భావము. గొంకదోరపరాజనుట ప్రమాదము కానోపు.

† ......పరమ మాహేశ్వర శ్రీ స్వయంభూనాథ దేవదివ్య శ్రీపాదపద్మారాధక ప్రత్యక్ష ప్రమథగణావతార లాడచోడ కటకచూఱకారమన్నియ వేంటకారు, కటకప్రచండ చలమర్తిగండ విభవ దేవేంద్ర సత్యహరిశ్చంద్ర చతుస్సముద్ర పరమ దిక్పూరితకీర్తి సప్తమచక్రవర్తి ఉపవాస్యప్రముఖాది సకలభక్తజనానందకారణ వైరిసంహరణ ఆదిరాజచారుచరిత్ర సుజనైకమిత్ర సుస్థిరనిజ రాజాన్వయ నామాది సమస్త ప్రశస్తి సహితం శ్రీకాకతీయ గణపతి దేవరాజులు......

రాణిమాత్రము సోమదేవియనుట నిస్సందేహము. ఈమెయందు గణపతిదేవునకు రుద్రమదేవియను పుత్రికయు గణపాంబయను పుత్రికయు జనన మొందిరి. రుద్రమదేవి చాళుక్యవంశజాతుఁడగు వీరభద్రునకును గణపాంబ ధరణికోటపాలకుఁడగు కోటబేతరాజున కొసఁగి పరిణయము గావింపఁబడెను. రుద్రమదేవి బాల్యావస్థనుండియును రుద్రదేవుఁడను వ్యవహారనామముతో రాజ్యవ్యవస్థలఁ దిలకించుచుండెను. గణపతిదేవుఁడు రుద్రమదేవిని పుత్రభావముతోఁ జూచుచు తనయులు లేరన్న కొఱంతదలంపక కాలము గడిపెను. గణపతిదేవుఁడు రుద్రమదేవిని పుత్రుఁడని వ్యవహరించినటులఁ బ్రతాపరుద్రీయమునందలి యీక్రింది పంక్తు లాధారములు కాఁగలవు.

"అన్యథా కథ మీశ్వరప్రసాదాదృతే నిరంకుశం స్త్రీవ్యక్తి విశేషస్య లోకాధిపత్యం? ఏవం మానుషశంభునా గణపతిమహారాజేన అభ్యంతరస్యాఽనుభవమహిమ్న స్సదృశమత్ర పుత్రి ఇతివ్యవహారః కృతః"

(ఈశ్వరుని దయయే లేకపోయినయెడల ఒక యాఁడుదానికడ్డుకలేని లోకపాలన మెట్లు చేకూరును? ఈవిధముననే మనుజశివుఁడగు గణపతిమహారాజు అంతరంగరహస్యవేత్తయై కొడుకని వ్యవహరించుట తగియున్నది.)

కొందఱు రుద్రమదేవి బాల్యమున మగవాఁడుగ వ్యవహరింపఁబడుటచే నొక కన్యనిచ్చి పెండ్లిచేసిరని యేమో వ్రాసిరి. రుద్రమదేవిని గణపతిదేవుఁడు పుత్రియనియే వ్యవహరించెను. సమకాలిక శాసనములలో స్త్రీగనే వ్యవహరింపఁబడెను. రాజ్యవ్యవస్థలయందు మాత్రము రుద్రదేవుఁడని వ్యవహరించియుండు ననుట వాస్తవము. రుద్రమదేవి చాళుక్యవీరభద్రున కొసఁగి పరిణయము గావింపఁబడుటయు నామెకు ముమ్మడాంబ, రుయ్యాంబ యను నిరువురు తనయలు గలుగుటయుఁ బ్రసిద్ధమైయుండ "రుద్రమదేవిని గణపతిదేవుఁడు పురుషుఁడని వ్యవహరించి లోకమును నమ్మించుటకుఁ గన్యనొకతెం దెచ్చి పెండ్లి తంతునడిపెననియుఁ బ్రసాదాదిత్యుఁడు రుద్రమదేవిని ఖండించెననియుఁ గల కట్టుకథల విశ్వసింపఁబనిలేదు. గణపతిదేవుని పుత్రికారత్నము లిరువురును రాజనీతికుశలురాండ్రు కావున గణపతిదేవుని యనంతరము కాకతీయసామ్రాజ్యమును రుద్రమదేవియు ధరణికోటరాజ్యమును భర్తకనంతరమును లోకోత్తరముగాఁబరిపాలించి స్త్రీలయందు సామాన్యముగాఁ గానరాని యసామాన్యపరిపాలనకౌశలమును బ్రకటించిరి.

గణపతిదేవుని మహత్త్వము


అఖండశివనిష్ఠాగరిష్ఠుఁడగుటచే నీతని దైవాంశసంభూతునిగ లోకులు విశ్వసించి పితృభావముతో వర్తించిరి. కాంచీమండలము వఱకు నొకమాఱు దండయాత్రకేగి యఖండవిజయసంపన్నుఁడై రాజధాని చేరెను. రాజ్యమేలిన యఱువదిసంవత్సరములలో నీతఁడు పరాజయ మెఱుంగఁడు. ఆంధ్రసామ్రాజ్య మీతని కాలమున సర్వవైభవసంపూర్ణమై దినదినాభివృద్ధితో నఖండప్రశస్తి గడించె ననుట సత్యము. గణపతిదేవుఁడు సూర్యవంశజుఁడని పాకాల శాసనమునందుఁ జెప్పఁబడెను. చంద్రవంశజుఁడును జాళుక్యుఁడును నగు వీరభద్రునికిఁ గుమార్తెయగు రుద్రమదేవి నొసంగెను. అంతమాత్రమున గణపతిదేవుఁడు క్షత్రియుఁడనుట కవకాశము లేదు. చతుర్థవంశజులని చెప్పుకొన్న రాజకుటుంబములతో సంబంధబాంధవ్యములు కనిపించుట యీతని క్షత్రియత్వమునకు విరోధము. కాకతీయులు తాము క్షత్రియేతరుల మని చెప్పికొనినటుల శాసనాధారములు గలవు. అనుమకొండ శాసనములో నున్న రుద్రదేవుని "క్షుద్రక్షత్రవులోన్నతి క్షయకృతః" అనువిశేషణము, ప్రతాపరుద్రీయములోని ప్రతాపరుద్రుని విశేషణములగు "క్షుద్రక్షత్రియపక్షశిక్షణవిధా", "సోమార్కాభిజనం తమద్యజయతి శ్రీకాకతీయాన్వయం", "అత్యర్కేందుకులప్రశస్తిమసృజద్యం కాకతీయేశ్వరం", "సూర్యసోమాన్వయామాత్య మహత్త్వోద్యాధరీకృతా" అనునవి కాకతీయవంశము సూర్యచంద్రవంశములకు భిన్నమైనదనియు, క్షత్రియేతరమనియు విశ్వసింప నవకాశము నొసంగుచున్నవి.

క్రీ. శ 1260 ప్రాంతమున నీవీరవతంసుఁడు ఆంధ్రలోకము పారలోకాంబురాశిని ముంచి దివంగతుఁడయ్యెను. పితృసన్నిధిని పరిపాలనరహస్యముల గఱచిన యఖండశేముషీధురంధరురాలగు రుద్రమదేవి చిరకాలము రాజ్యమేలి పితృయశమునకు వన్నెపెట్టెను. గణపతిదేవునితోఁ గాకతీయవంశ మంతరించెనని చెప్పవచ్చును. రుద్రమదేవి చాళుక్యరాజుల ఇంటికోడలుగావున నాయమను కాకతీయరాజ్ఞి యన వీలులేదు. ఆయమ పుత్రియగు ముమ్మడమ్మయుఁ గాకతీయుల కొసంగఁబడినది కాదు. ఆయమ భర్తయగు మహదేవరాయలు కాకతీయేతరుఁడనుట స్పష్టము. ఈపరిస్థితులలో సామంతులు, ఆస్థానకవులు, విద్వాంసులు రుద్రమదేవిని ప్రతాపరుద్రుని కాకతీయవంశజు లనుటకుఁ గారణము మృగ్యము. కాకతీయసామ్రాజ్యమును పాలించుచున్నకతన కాకతీయప్రభువు లనుపించుకొందురు గాని రుద్రమదేవి, ప్రతాపరుద్రుఁడు కాకతీయవంశజు లనిపించుకొనుట పొసఁగదు.


కాకతీయసామ్రాజ్యము మహామండలేశ్వర ప్రోలరాజుతో నారంభమై గణపతిదేవునితో విచ్ఛిన్నమైనది. అన్యగోత్రీయ యగు రుద్రమదేవికతనఁ బెంపొంది ప్రతాపరుద్రదేవునికాలము నంతరించినది. ప్రోలరాజును రుద్రదేవుఁడు చంపుట రుద్రదేవుని మహదేవరాయలు చంపుట మున్నగు నత్యాచారములచే నీకుటుంబము మధ్యమధ్య రాజకీయవిప్లవములకు లోనయ్యెను. రుద్రదేవచక్రవర్తిని మహదేవరాయలు వధించిన పిదప భ్రాతృహంతకుఁడని యాతనిరాజ్యమునకు సేనాపతులు రానీయక పోయిరి. ఈయవకాశమును బురస్కరించుకొని ప్రత్యర్థిరాజులు కాకతీయసామ్రాజ్యమును నాశనముగావించి స్వవశము గావించుకొనఁగా శచర్లరుద్రసేనాని సామ్రాజ్యము నుద్ధరించినటుల రామపృగుడిశాసనమునందు స్పష్టముగాఁగలదు. ఇంకొకమాఱు కాక



శ్రీ నరసింహదేవర సత్యనారాయణగారు (కీ)



శ్రీ మల్లాది రామమూర్తి శాస్త్రిగారు (కీ)



శ్రీ మల్లిమడుగుల జగన్నాథరావుగారు (కీ)




శ్రీ రావూరు రంగరావుగారు (కీ)



శ్రీ [illegible] గారు (౧)



శ్రీ [illegible] శాస్త్రిగారు (౨)



శ్రీ [illegible] శాస్త్రిగారు (౩)



శ్రీ కళా వెంకట[illegible]గారు (౪)



శ్రీ పురాణం సూరిశాస్త్రిగారు (౫)



శ్రీ భట్టిప్రోలు సూర్యప్రకాశరావుగారు (౬)

యసామ్రాజ్యమునఁ బురుషసంతతి లేకపోవుటచే విజయాల కామసాని తన కుమారుని నొసంగి కాకతీయరాజ్యము నిలిపినటుల గూడూరుశిలా శాసనములోని యీ క్రిందిపద్యములవలనఁ దెలియవచ్చును:

చ. అనుపమదుర్జయాన్వయసుధాబ్ధిని సోములు రాజనందనుల్
జనిన బోలంది వెన్నడను సంభవుడయ్యె నతిప్రసిద్ధుడై
వినుతవిరోధిమండలిక వెన్నడు వెన్నుడ వోలె వానికిన్
ఘనుడగు నెఱ్ఱ భూపతి జగద్విదితుం డుదయించె గీర్తితోన్.

ఉ. భావితకీర్తి నాతనికి బాండవమధ్యమ భీముడో యనం
గా విజయాల భీమనృపఘస్మరుడై యుదయించె వానికిన్
భూవినుతుండు మండలిక భూషణు డెఱ్ఱనరేంద్రు డుత్తమ
శ్రీవినుతుండు బంధుజనసేవ్యుడు దానుదయించె నున్నతిన్.

చ. అతడని బొట్టచేత వసుధాధిపుజేకొని వాని వైరి ను
చ్ఛిత్రమున జంపి యాకొలవిదేశమునందు బ్రతిష్ఠసేసి త
త్తనయు సమేతు డోడగలి......యము బిట్టటు గద్యనంబున
ప్రతిముఁడు వానితో మొగడు పర్సియు పంప్రడు నెఱ్ఱరాపుడై.

చ. అగుడగునట్టి ఎఱ్ఱనృపు నంగన కామమసాని మే
ల్గరడని బేత భూవిభుని గాకతివల్లభుజేసి వానితో
బరగగ జేతశెట్టి ఘను బల్లవరాయని నాగిచొచ్చె భా
స్కరనిభ చక్రవర్తిగనికాకతినిల్పుట కోటిసేయదే.

చ. శారకకాలుడై పడుసెగాడయ నాయకు జంపి నూరడ
వ్వేలుపుగొండ రవ్వనృపువేలుపు గొండననిల్పి వానిచే
మేలుగనూడ ముప్పయిని మేలుగ నేరెడు బోదిపాడునం
పె లుగ బేకుమావిడ్లు మేలుగరెండెయ రాజుసంగడై.

ఈశాసనశిలపయి చాళుక్యరాజగు సోమేశ్వరుని శాసన మొక ప్రక్కగలదు. వేఱొకవైపు విజయాలవంశజులగు నూగ విభుఁడు, వానికొడుకు బేతన, కోడలు ఖజ్జమాంబికల ప్రశంసయు ఈదంపతులకొడుకు మల్లనపేరు గలదు. కన్నడపద్యమయమగు నీశాసనభాగమున శతాబ్దము లేదు. ఇంకొకవైపు చాళుక్యసోమేశ్వరుని సంబంధియగు నిమ్మభీముని శాసనముగలదు. ఇవియన్నియుఁ బదునొకండవ శతాబ్దమునాఁటివని లిపివలన నెఱుఁగనగును. వీని సమకాలికమునగు ఉదాహృతపద్యశాసనము పదియవ శతాబ్దములోనిది కావచ్చును. ఆకాలమునఁగల దుర్జయవంశము, అందుఁ బ్రసిద్ధులగు ఎఱ్ఱభూపతి, విజయాలభీముఁడు జనించుటయు, విజయాలభీముఁడు బొట్టబేతరాజును జంపి కొలవిదేశము గైకొనుటయు, ఎఱ్ఱభూపతి భార్య — మసాని పల్లవరాయని విజృంభణమాపి, తనకరదనిచే (బేతరాజుచే) కాకతీయవంశము నుద్ధరింపఁజేయుటయుఁ జరిత్రమునకు గ్రొత్తయంశములు. శాసనస్థాంశముల బలపఱుపనింకఁగొన్ని సాధనాంతరములు గావలసియున్నది. బేతభూపతి కాకతీయవల్లభు నెట్లు చేసెనో కామసాని పూర్వోత్తరములెవ్వియో బేతభూపతి కాకతీయ రాజులలో నేపేరఁబరఁగెనో భావిపరిశోధనమునఁగాని తేలదు. ఇది గణపతిదేవుని కాలపు శాసనముగానను విజయాలవంశ మాకాలమునఁ బ్రసిద్ధముగ నున్నందునను గణపతిదేవున కీయంశమే మైన యన్వయించునేమో యని మాయనుమానము.


పరిశిష్టము

సూర్యుఁ డస్తమించినంతనే అంధకారము జగము నాక్రమింపదు. మనోహరసాంధ్యమరీచు లాకాలమున నేత్రపర్వ మొనర్చును. సాంధ్యరాగతమస్సమ్మేళనము నయనానందకరముగ నుండును. అటులే గణపతిదేవ భాస్కరుఁ డస్తమింపఁగనే ఆంధ్రదేశ మంధకారబంధురము కాలేదు. రుద్రమదేవిపరాక్రమము దిశలకేయెండవలె లోకానందకరముగ నుండెను. తేజస్తమోఘట్టనమె ప్రతాపరుద్రునికి యవనులకు జరిగిన సంగరము. అంతతో ఆంధ్రసామ్రాజ్యభానుఁడు అవశిష్టదీధితుల నాశ్రయించుకొని చిరకాలమున నిశాగర్భమున నిమిడి విద్యానగరసమీపస్థమగు ఋష్యమూకగిరిపై నుదయించెను. ఇది ప్రసంగాంతరము.

గణపతిదేవుఁడు నిర్మించిన యాలయములు నశించినవి. అతఁడు నెలకొల్పిన తటాకములు మహారణ్యగర్భితములైనవి. ఆనాఁటికీర్తిచిహ్నములు యవనపదాఘాతములకుఁ దాళజాలక భూగర్భగతములైనవి. ఐననేమి గణపతిదేవుని యాంధ్రవ్యక్తిత్వపునరభ్యుదయదీక్షు కాలగర్భమును జీల్చుకొని యాంధ్రదేశమును ఆంధ్రవాఙ్మయమును నలంకరించు శుభకాల మాసన్నమైనది. ఈశుభావసరమున మ్రాటుపడిన పశ్చిమాంధ్ర దేశమునందలి (నిజామురాష్ట్రములోని) శాసనసముదయమును సేకరింపఁగలిగితిమేని ఆంధ్రసామ్రాజ్యచరిత్రము భవిష్యత్సోదరసంతతి కర్పింపఁగలుగుదుము. సందిగ్ధములగు చరిత్రగ్రంథములు విచ్చిపోవును. ఆంధ్రసోదరులు కాకతీయసామ్రాజ్యచరిత్రమునకు సేవజేయుట జాతీయసేవయనుకొనఁదగును. అక్కటనపరిపాలనవశమున భిన్నములుగనున్న బ్రిటిషునిజాము దేశములయందలి ఆంధ్రదేశమున కవినాభావమగు సంబంధ మేర్పడును.* పరిశోధకయువకుల శుభాగమమునకు అభ్యుదయాకాంక్షితమగు నిజామురాష్ట్ర మపేక్షించుచున్నది.

తే. అడఁగిపోయిన కాకతీయాంధ్రచరిత
మంతరించునె యాంధ్రు లున్నంతవఱకుఁ
బ్రశిథిలాంధ్రశరీరాస్థిపంజరమున
రాజకుండునె పూర్వపరాక్రమాగ్ని!

* చరిత్రకారులు స్థానికుల ప్రవాదముల పైనను, జరిత్రానుభవము శాసనపఠనాభ్యాసము లేని ప్రజలపైనను ఆధారపడుటచేఁ జరిత్రాంశములు తారుమారగుచున్నవి. కొండిపర్తిదుర్గాధిపతి యగుచౌండసేనానిని అతఁడు స్థాపించిన చౌండసముద్రమును భాండసేనాని భాండసముద్రమనుట యొక్కటే తార్కాణము. ఈవ్యాసమున సూచించిన శాసనములు చాలవఱకుఁ బ్రకటింపఁబడనివి. వీని మాతృకలు కొన్ని మాయొద్దఁగలవు.



దేవేంద్రవర్మ

శ్రీ శ్రీ శ్రీ గోపీనాథ హరిచందన జగద్దేవు రాజాబహద్దూరు గారు

ఉదయాదిత్యుని ఒక శాసనము కంబకాయ గ్రామములో దొరికినది. ఈ యుదయాదిత్యుడు మహామాండలికుడైన ధర్మఖేడీయొక్క పుత్రుడు. ఇతడు కాదంబవంశస్థుడు. ఈ శాసనమును శ్రీ మల్లంపల్లి సోమశేఖరశర్మగారు, 1927 సం॥ నవంబరు భారతిలో ప్రకటించిరి.*

ఈ తామ్రఫలకము చదువుటలో కొంచెము పొరపాటు గలదు. ఏమనగా సోమశేఖర శర్మగారు 'సహస్రైక శతద్వయాధిక' అనగా 1102 శకాబ్దమని చదివినారు. ఇది సరియైన సంవత్సరము కాదు. కారణ మేమనగా కళింగ నగరమున ఈ శాసన మొసంగబడినట్లు వ్రాయబడిన సంగతి తామ్రశాసనములో నుండుటచేత మహారాజాధిరాజు దేవేంద్రవర్మ కళింగేశ్వరుడని తెలిసినప్పటికి వారి ముఖ్యరాజధాని కళింగనగరము కాదు. కారణ మేమనగా సదరుశాసనమున సంవత్సరము వ్రాయుస్థలమున, "దంతపురే ప్రవర్తితాః" అని వ్రాయబడుట చేత. ఈ సంవత్సరమున గంగవంశీయులగు రాజులు దంతపురములో నివసించియున్నారు. అందుచే దంతపురము రాజధాని గాని కళింగనగరము కాదు. ఇంతేగాక గంగవంశీయులు ప్రతిసంవత్సరము భాద్రపదశుద్ధద్వాదశిరోజున గొప్ప యుత్సవమును నేటివరకు వైదికవిధానమున నిష్టదేవతయగు మాణిక్కేశ్వరిదేవి సన్నిధానమున జరుపుచున్నారు. సదరు ఇష్టదేవత ముఖ్యరాజధానియందు తప్ప తదితరస్థలములయం దుంచబడదు.


గంగవంశావతంసుడగు చోడగంగదేవు నగరికటకమందు రాజత్వము చేయుచున్నకాలమున దేవేంద్రవర్మ యను నామముగల మరియొకరాజు దంతపురములో రాజత్వము చేయుచుండెను. ఇందుకు నిదర్శనము గోదావరిజిల్లా రామచంద్రపురం తాలూకా ద్రాక్షారామమున గల శిలాలిపిలో "భస్మీకృత్య కళింగదేశ మఖిలం నిర్జిత్య గంగం రణే భంక్త్వాం కోశలఖండపాలనివహైః దేవేంద్రవర్మాదికాః, వీరః పల్లవరాజ ఇత్యభిహితో రాజేంద్రచోడప్రభోః కీర్త్యుత్తంభ మివోఢ్రసంధిషు జయస్తంభం శుభం న్యక్షిపత్." అని కలదు. చోడవంశీయుడగు రాజేంద్ర చోళదేవుయొక్క సేనాపతి పల్లవరాయుడను వీరుడు తన ప్రభువుయొక్క ఆదేశానుసారముగా యెప్పుడు కళింగమును జయించుటకు తూర్పుదిక్కునకు బయల్వెడలెనో అప్పుడు కోశలఖండపాలులతో గంగవంశీయుడగు దేవేంద్రవర్మను జయించి ఓఢ్రదేశసంధి స్థలమందు జయస్తంభమును నాటించెను. ఈ పల్లవరాయుడు రాజేంద్రచోళుని మనమడగు చోడగంగదేవుని కాపాడుటకు గాను యీప్రాంతములకు వచ్చుట సర్వజనవిదితము. ఈ చోడగంగదేవు 999-1069 శకాబ్దము వరకు, అనగా 1077-1147 క్రీస్తాబ్దమువరకు రాజ్యము చేసెను.

దేవేంద్రవర్మ అనంతరము అతని పుత్రుడు మహేంద్రవర్మ దంతపురాధీశుడాయెను. నైషధకావ్య గ్రంథకర్త శ్రీహర్షుడు నిజకావ్యములో దమయంతీ స్వయం

* శాసనఫలకమందలి విషయసారము ఇదివరలో భారతియందే ప్రకటింబడియున్నందున మరల ప్రకటింప మానితిమి. —సంపాదకుడు.

వరమును వర్ణించుపట్ల కళింగాధీశుడగు మాహేంద్రవర్మను వర్ణించియున్నాడు. చోడగంగదేవునకు సాహసాంకయను పేరుకూడా ఉన్నట్లు ద్రాక్షారామశిలాలిపివలన తెలియుచున్నది. శ్రీ హర్ష కవి తన నైషధకావ్యములో 22-వ సర్గ ఆఖరు శ్లోకమందు తాను సాహసాంకచరితమును వ్రాసినట్లు తెలియపరచియున్నాడు. ఇందువలన శ్రీహర్ష కవి, చోడగంగదేవు, అనంతవర్మ, అతని పుత్రుడు మాహేంద్రవర్మ ఒక్క కాలపువారే యని స్పష్టమగుచున్నది.

చోడగంగదేవుని యొక్క బాల్యసమయమున కళింగదంతపురములో దేవేంద్రవర్మ రాజ్యము చేయుచున్నసంగతి నిజమగు కారణమున పై తామ్రశాసన కాలము శర్మగారు నిర్ణయించినది సరియైనదికాదు. మేము ఈ శాసనమును సరిగా చదివి స్థిరపరిచినది యేమనగా ఆ ఫలకమందు యీప్రకారముగా కాలనిర్ణయమై యున్నది. "శకాబ్దాసహస్రమే కోన్నత్రయాధిక" అనగా, 1021 శకాబ్దమున దేవేంద్రవర్మ దంతపురములో నుండెను. ఈ కాలములోనే దేవేంద్రవర్మయొక్క మరియొక తామ్రఫలకము దొరికినది. దానిలో గాంగేయవంశప్రవర్ధమానవిజయరాజ్యసంవత్సరములు 397 అని యున్నది. ఇందువలన గంగవంశరాజత్వ సంవత్సరములు 624 శకాబ్దము మొదలు ప్రారంభింపబడినట్లు స్పష్టమగుచున్నది. వీరి యొక్క విశుద్ధవంశావళి యిట్లు వ్రాయబడినది:—



రాజ్యార్పణము

వైశాఖి (కవితాసమితి)

రాయగడదుర్గమున మహారాష్ట్రవీర
కేసరి శివాజి మాతృసంక్లేశ ముడుప
నల భవాని పాదాంబుజధ్యానమగ్న
మానసమ్మున విశ్వమే మరచి యుండె.

అంత నాతని చెవి సోకె ప్రాంగణమున
"జయముజయమగురఘువీర జయముజయ"మ
టన్న రామదాసుని కరుణార్ద్రరవము
తడబడి యతండు శోకసంతప్తు డయ్యె.

సంగరమ్మున వైరికుంజరకపోష్ణ
రక్తధారల జిమ్ము వీరప్రతాప
శాలి కనుగవ నశ్రుల దేల రాల్చె
బిచ్చమని వచ్చు సన్యాసి పిలుపు వినిన?

శీఘ్రగమనమ్ముతోడ నశేషవినయ
వినమితోత్తమాంగుండయి వెలికి వచ్చి
నిలిచె రామదాసుని పాదనీరజముల
ప్రోల నారాజమణి వీరపుంగవుండు.

"ఈమహారాష్ట్రరాజ్యాదిశ్యేందిరకు న
ధీశుడవు నీవ కావె సుధీప్రపూర్ణ!
బిచ్చమెత్తెద వేల నిర్వేదవృత్తి
వీథివీథుల దుర్గమవిపినములను?"

అని వచించి శివాజి యాతని కరముల
విజయపత్రాళి నిడ "ఇదే బిచ్చ"మనుచు,
కనుగొనల హర్షభరజలకణము లెడల
స్వామి నిశ్చలహృదియు విస్మయము నంద.

మోవి దరహాసచంద్రిక మొలకలెత్త
నయనయుగళిని సుప్రసన్నత నటింప
పలుకు పలుకున సుధయె చిప్పిలుచు నుండ
స్వామి మెలమెల్ల నతనితో, "భళిర! మేలు
నీదు పూర్ణభక్తికి శివా! మోద మయ్యె.

కాని, సన్న్యాసులకు మాకు కలుము లేల?
జానెడంత పొట్టకును రాజ్యమ్ము లేల?
బిచ్చకులకు బిచ్చమె కాక పెంపు లేల?
వలనదు పరిగ్రహింపుమోవత్స!" అనిన,
పాదముల వ్రాలి యారాజు పలికె నిట్లు:
"ఒసగినది నే గ్రహింపగా నోప దేవ!
నీదె సకలమ్ము నన్ను మన్నింపుమయ్య!"
ఎంత తెలిపిన వినడయ్యె పృథ్వినేత.

క్షణనిమీలితనయనుడై స్వామి పలికె:
"సకలమును స్వీకరించితి సరియె; కాని
ఈవు మాయాజ్ఞ శిరసా వహింపవలయు.


ఈసకలరాజ్యమునకు నీవే కుమార!
ప్రతినిధిగ మాకు పాలింపవలయు వినుము."
వల్లెయని రాజు స్వామికి వందన మిడి
చనియె శుద్ధాంతమునకు హర్షమున దోగి.


అదె మొదలు మహారాష్ట్రరాజ్యమ్ముపైన
తవిలి యెగిరె కాషాయపతాకచయము
యవనపరిపంథిజనహృదయములు వ్రీల
ప్రాభవమున స్వాతంత్ర్యదేవత వెలుంగ.



అఖిలభారతజాతీయమహాసభాకార్యనిర్వాహక సంఘసభ్యులు-అలహాబాదు (కారాగారముననుండి విడువబడినవారు)














మహాత్ముని ఉప్పుసత్యాగ్రహము-దండియాత్ర, సూరతు మకాము (4-5-30)

౧. పతేదారుల ఆశ్రమమునకు మహాత్ముడు వచ్చుచుండుట ౨. పతేదారుల సమావేశమునకు మహాత్ముడు పోవుచుండుట 3. సూరతు వీధిలో మహాత్ముడు ౪. స్త్రీలసభలో మహాత్ముడు ఉపన్యసించుచుండుట ౫. పై యుపన్యాససమయమున మరియొకదృశ్యము ౬. పై ఉ:

౨. వేదాంతము



(౧)

బుర్రా శేషాచలంగారు

భగవంతునిచే సృజింపబడిన జంతుజాలమున కంతయు మానవజన్మ ముత్తమము. అది జన్మాంతరసుకృతపరిపాకవిశేషముచేత కలుగవలసినదేగాని మరియొకదాని వలన గలుగునది గాదు. అట్టి దుర్లభమయిన జన్మ మొకవేళ లభించినను, యథార్థజ్ఞానము పట్టుపడకపోయిన నది వ్యర్థమైపోవును. కాబట్టి మానవుల కందరికిని యథార్థజ్ఞానమత్యావశ్యకమై యున్నది. దేహేంద్రియాది ప్రపంచమున కంతకును విలక్షణమైయున్న యాత్మస్వరూపమును దెలిసికొనుటయే యథార్థజ్ఞాన మనబడును. దేహేంద్రియాదిప్రపంచమంతయు అప్రకాశ్యమై, అనిత్యమై, అశుద్ధమై, ఆద్యంతసహితమై, దృశ్యమై, దుఃఖమయమై,జడమై, వికారమై, పరిచ్ఛిన్నమై, కార్యమై, సంకల్పమై, గుణయుతమై, సావయవమై, సజాతీయవిజాతీయస్వగతభేదసహితమై యుండును. సమష్టివ్యష్టిరూపమైన శరీరత్రయమే అనాత్మ యనబడును. ఆత్మ నిత్యమై, శుద్ధమై,సత్తై, సుఖమై, దృక్కై, నిర్వికారమై, స్వప్రకాశమై, నిస్సంకల్పమై, నిరాధారమై, నిరవయవమై, సుప్రకాశమై, ఆద్యంతరహితమై, సజాతీయవిజాతీయస్వగతభేదరహితమై, నిర్గుణమై యుండును. శరీరత్రయమునందు పంచీకృతప[illegible]మహాభూతములవలన కలిగి ప్రారబ్ధకర్మాధీనమై [illegible]ులయొక్క కర్మముల కనుగుణముగా సంభవించు నానా[illegible]సుఖదుఃఖముల కాశ్రయమై యున్నదే స్థూలదేహ మనియు, అపంచీకృతపంచమహాభూతములవలన కలిగి జ్ఞానేంద్రియకర్మేంద్రియపంచప్రాణమనోబుద్ధులతో గూడుకొన్నదే సూక్ష్మశరీరమనియు, స్థూలసూక్ష్మశరీరములకు హేతుభూతమై, ఆద్యమై, అనిర్వాచ్యమై జడమై, మోహాత్మకమై, ఆత్మాశ్రితమై, జగదుత్పత్తికి మూలకారణమై యున్న యజ్ఞానమే కారణశరీరమనియు చెప్పబడును. ఈ శరీరత్రయము పంచకోశాత్మకమై యుండును. ఈ పంచకోశములకు వ్యతిరిక్తమైనదే ఆత్మ యని వేదములు చెప్పుచున్నవి.

కాబట్టి పంచకోశములయొక్క స్వరూపమును మొదట విచారించి తెలుసుకొనవలయును. ఆ కోశములు అన్నమయమనియు, ప్రాణమయమనియు, మనోమయమనియు, విజ్ఞానమయమనియు, ఆనందమయమనియు నయిదువిధములుగా నుండును. వానిలో అన్నమయము వలన నుత్పన్నమగు శుక్లశోణితములవలన జన్యమై, మరల నన్నముచేత నభివృద్ధినొందుచు స్తంభము వలె స్థూలమై, కరచరణాద్యవయవములు కలిగి షడ్భావవికారములతోగూడి షట్కోశాత్మకమైయున్న స్థూలశరీరమే అన్నమయకోశ మనబడును. కర్మేంద్రియము లయిదును, ప్రాణాదు లయిదును ప్రాణమయకోశ మనబడును. జ్ఞానేంద్రియము లయిదును మనస్సునుగూడి మనోమయకోశ మనబడును. జ్ఞానేంద్రియ

ము లయిదును బుద్ధియునుగూడి విజ్ఞానమయకోశ మనబడును. ప్రియమోదప్రమోదములను వృత్తులు కలిగి జగదుత్పత్తికి మూలకారణమై అనాదియగు అజ్ఞానమే ఆనందమయకోశ మనబడును. ప్రియమనగా ఇష్టవస్తు దర్శనమువల్ల కలిగెడు సంతోషము. మోదమనగా తత్ప్రాప్తిలాభముచేత కలిగెడు సంతోషము. ప్రమోదమనగా తదనుభవమువలన కలిగెడు సంతోషము. ఒర ఖడ్గమును, చింతగుల్ల చింతపండును, గవుసెన వీణను, సిరికాయ పుగుగును, కవచము దేహమును మూసికొని యున్నలాగున అవి అయినను ఆత్మను తెలియనీయక మూసికొనియుండును. కనుకనే అవి కోశములని వ్యవహరింపబడుచున్నవి. ఇవియొర మొదలగు వస్తువులవలె పరిచ్ఛిన్నములును, సమానసత్తాకములును గాక ఆత్మసత్తచే ఉపజీవించుచు దోచెడివే యయ్యును సూర్యసత్తచేతనే ఉపజీవించుచు దోచెడి మేఘము సూర్యుని మరుగుపరచునట్లును, అగ్నిసత్తచేతనే యుపజీవించుచు దోచెడి ధూమము అగ్నిని మరుగుపరచునట్లును, రజ్జుసత్తచేతనే యుపజీవించుచు దోచెడి సర్పము రజ్జువును మరుగుపరచునట్లును, మృత్తిక యొక్క సత్తచేతనే ఉపజీవించుచు దోచెడి ఘటము మృత్తికను మరుగుపరచునట్లును, స్వర్ణసత్తచేతనే యుపజీవించుచు దోచెడి యాభరణము స్వర్ణమును మరుగుపరచునట్లును ఆత్మను మరుగుపరచుచుండును. అయినను, ఒర, కత్తి మొదలగునవి కూడి ఒక్కటిగా వ్యవహరింపబడినను పరస్పరభిన్నములై యున్నట్లు పంచకోశముల తోడి యోగము పరస్పరాధ్యాసమువలన ప్రాప్తించినను కాలత్రయమునందును వానికి యాత్మ వ్యతిరిక్తముగానే యుండును.

పరస్పరాధ్యాస మనగా ఒకపదార్థమునందలి ధర్మము మరియొక పదార్థమునందు దోచుట. ఎట్లన, తాను జీవుడనుట జీవమువలన కలిగిన యధ్యాసము. తాను పుట్టి పెరిగియుండి వృద్ధినొంది క్షీణించి పోవుచున్నాననుట వికారమువలన కలిగిన యధ్యాసము. తాను పురుషుడు, వనిత, నపుంసకుడు ననుకొనుట యంగమువలన కలిగిన యధ్యాసము. ఇట్లే వర్ణమువలన కలిగిన యధ్యాసము, ఆశ్రమమువలన కలిగిన యధ్యాసము, నామమువలన కలిగిన యధ్యాసము మొదలగునవి. ఈయధ్యాసములవలన జీవత్వాదికములయిన అన్నమయకోశము ఆత్మయందును, సచ్చిదానందలక్షణాదికములయిన ఆత్మధర్మములు స్థూలముగా గనుబడుచున్న అన్నమయకోశమునందును దోచుచున్నవి. కనుక అన్నమయకోశమునకును, ఆత్మకును సంబంధము కలిగినది. నేను ఆకలి గొన్నవాడను, దప్పిగొన్నవాడను, శక్తిమంతుడను, పరాక్రమవంతుడను, దాతను, ప్రవక్తను, మూగవాడను, కుంటివాడను, గూనువాడను అను నివి మొదలగు ప్రాణమయకోశధర్మము లెల్లను విలక్షణమైన యాత్మయందును, ఆత్మధర్మములైన సచ్చిదానందలక్షణములు ప్రాణము చక్కగా దోచుచున్నదని ప్రాణమయకోశమునందును దోచుచుండుటవలన అన్యోన్యాధ్యాసమువలన ఆత్మకును ప్రాణకోశమునకును సంబంధము గలిగినది. నేను సంకల్పము గలవాడను, వికల్పము గల వాడను,మోహముగలవాడను,శోకముగలవాడను, ద్వేషముగలవాడను, క్రోధముగలవాడను, వినువాడను, చెవిటివాడను, గ్రుడ్డివాడను, భ్రష్టుడను ఇవి మొదలగు మనోమయకోశసంబంధము లగు సంకల్పాదిధర్మము లెల్లను ఆత్మయందును, ఆత్మధర్మము లెల్లను మనస్సు చక్కగా దోచుచున్నదని మనోమయకోశమునందును దోచుచున్నందున ఆత్మకును మనోమయకోశమునకును పరస్పరాధ్యాసమువలన సంబంధము కలిగినది. నేను కర్తను, బుద్ధిమంతుడను,యోగసాధకుడను,పండితుడను అను మొదలగు విజ్ఞానమయకోశధర్మము లెల్లను ఆత్మయందును, ఆత్మధర్మము లెల్లను బుద్ధి చక్కగా దోచుచున్నదని విజ్ఞానమయకోశమునందును దోచుటవలన ఆత్మకును విజ్ఞానమయకోశమునకును పరస్పరాధ్యాసమువలన సంబంధము కలిగినది. నేను భోక్తను, సంతుష్టిలేనివాడను, సుఖిని, దుఃఖిని, సాత్వికుడను, రాజసుడను, తామసుడను అను మొదలగు ఆనందమయకోశధర్మము లెల్ల ఆత్మ

ందును, ఆత్మధర్మములగు సచ్చిదానందలక్షణము
్నను జ్ఞానము చక్కగా దోచుచున్నదని ఆనందమయ
శమునందును దోచుచున్నందున ఆనందమయకోశ
నకును, ఆత్మకును పరస్పరాధ్యాసమువలన సంబంధ
కలిగినది.

కాబట్టి నా యావుదూడ, నా కుమారుడని తన
సంబంధింపబడి దోచెడు పశ్వాదులు తాను
నట్టు, నా శరీరము, నా ప్రాణము, నా మనస్సు, నా బుద్ధి,
యజ్ఞానమని తనకు సంబంధపడి తోచుచున్న పంచ
శములును తాను కాడనియు, వానికి విలక్షణముగా
న్న యాత్మయే తాననియు నెఱుగవలసినది.

పశువు బలసినదనియు, దూడ చిక్కిపోయిన
నియు, చిన్నవాడు దుర్మార్గుడనియు, చెప్పినట్టు విన
నియు, పెల్లది మూఘురాలుగానున్న దనియు, దండించిన
పుట్టింటికి పోవుచున్నదనియు, నా బిడ్డలు, నా సొమ్ము,
యిల్లు, నా వాకిలి, నా మేడయనియు, నా భార్య గృహ
స్వాతంత్ర్యము వహింపలేదనియు, నాకు హితమైనపని
యొక్కటియైనను చేయలేదనియు చెప్పెడిలాగున అన్న
మయకోశసంబంధములయిన జీవత్వాదివికారములును,
ప్రాణమయకోశసంబంధములయిన క్షుత్పిపాసాదివికార
ములును, మనోమయకోశసంబంధములయిన సంకల్పాద
వికారములును, విజ్ఞానమయకోశసంబంధములయిన
కర్తృత్వాదివికారములును, ఆనందమయకోశసంబంధ
ములయిన భోక్తృత్వాది వికారములును గలుగుచున్నవి.
గాని యవి సాక్షిమాత్రముగా వెలయుచున్న తన్ను కాల
త్రయమునందును స్పృశింపలేవు.

ఈ పంచకోశములతో చేరియున్న యాత్మను
ప్రత్యేకపరచుట యేలాగున సాధ్యమగుననిన, అధ్యయన
సమయమునందు పురుషులచేత నుచ్చరింపబడిన సహజ
శబ్దములను విభజింప వలను పడకపోయినను వివేకయుక్త
మగు బుద్ధిచేత ఇది యిట్టివాని శబ్దము, ఇది యిట్టివాని
శబ్దము అని కనిపెట్టునట్టును, జలములతో కూడియున్న
వేడిమిని ప్రత్యేకపరుప శక్యము కాకపోయినను త్వగింద్రి
యముచేత స్పృశించి బుద్ధిచేత జలమును వేడిమిని
గ్రహించినట్టును, గోడయందు వ్రాయబడిన చిత్రమునం
దలి శ్వేతనీలపీతాదిరూపములను వేరుపరుప శక్యము
కాకపోయినను నయనేంద్రియముచేత కనుగొని బుద్ధిచేత
ఇదిగోడ, ఇదిచిత్రము, ఇది తెలుపు, ఇదనలుపు, అని యెరిగి
నట్టును, జలముతో చేరియున్న లవణాదిరసములను విభ
జింప నలవిగాక పోయినను రసనేంద్రియముచేత ననుభ
వించి ఇదియుప్పు, ఇదిపులుసు, ఇదితీపు, ఇది కారము, ఇది
వగరు, ఇది చేదని తెలిసికొన్నట్టును, బట్టలను పట్టియున్న
పరిమళములను వేరు పరుపగాకపోయినను ఘ్రాణేంద్రియ
ముచేత ఆఘ్రాణముచేసి బుద్ధిచేత ఇది సుగంధము, ఇది
దుర్గంధము అని గ్రహించినట్టును పంచకోశములతో
గూడుకొని యున్న యాత్మ ప్రత్యేకపరుప గష్టముగా
నున్నను వివేకయుక్తమగు బుద్ధిచేత ఆత్మస్వరూప మిట్టి
దనియు, పంచకోశస్వరూప మిట్టిదనియు చక్కగా విచా
రించిన పక్షమున పంచకోశములతోడి సంబంధము
ఆత్మకు నెంతమాత్రము లేదనుట విశదముగా తెలియ
వచ్చును. అయినను రజ్జువునందు ఆరోపింపబడిన
సర్పము రజ్జువునకంటె వ్యతిరిక్తము కానట్టు, ఆత్మ
యందారోపింపబడిన పంచకోశములు అధిష్ఠానభూత
మైన ఆత్మకంటె అన్యములు కావు. ఎండమావులను
కనుగొని జలభ్రాంతి నొందిన పురుషుడు ఆ జలము
నందు స్నానపానాదిక్రియలు నిర్వర్తింపదలంచి తుదకు
విచారజ్ఞానముచేత తనకు గనబడినవిజలములు గావనియు,
ఎండమావులనియు నిశ్చయముగా తెలిసికొన్నను జల
ప్రవృత్తిమాత్రము తొలగిపోనట్టు ఆత్మయం దారోపింప
బడిన పంచకోశములు అధిష్ఠానమైన ఆత్మకంటె అన్య
ములుకావని తెలిసికొన్నను పంచకోశ ప్రవృత్తిమాత్రము
తొలగనేరదు.

మృత్తికయం దారోపింపబడిన ఘటము మృత్తిక
యేగాని వేరుకాదని తెలిసికొన్నను ఘటాదిప్రవృత్తియు,
తద్వ్యవహారములును మరల గలిగినట్టును, స్వర్ణము


నం దారోపింపబడిన కటకమకుటాదికములైన యాభరణములు స్వర్ణముకంటె అన్యములుకావని దృఢముగా తెలిసికొన్నను ఆభరణప్రవృత్తియు, తద్వ్యవహారములును మరల గలిగినట్టును, ఆత్మయం దారోపింపబడిన పంచకోశములు అధిష్ఠానమైన ఆత్మకంటె అన్యములుకావని తెలిసికొన్నను పంచకోశప్రవృత్తియు, తద్వ్యవహారములును మరల గలుగుచుండును. ఘటాదికములయిన మృద్వస్తువులు నామాంతరముల వ్యవహరింపబడుచున్నను మృత్తికకంటె వ్యతిరిక్తములయినవి కావని బుద్ధిమంతులకు తెలియవచ్చునట్లు పంచకోశములు వ్యవహారసిద్ధములై యున్నను ఆత్మకంటె వ్యతిరిక్తములుకావని బుద్ధిమంతులకు తెలియవచ్చును.

ఈప్రకారముగా విచారించి తెలిసికొనుటయే పంచకోశవిలక్షణ జ్ఞానమనియు, ఈజ్ఞానమువలననే అవస్థాత్రయమునందు ఆత్మ అనుస్యూతమైయున్నదనియు పంచకోశములుమాత్రము అవస్థాత్రయమునందు అనుస్యూతములయి యుండలేదనియు, వ్యావృత్తములయిన పంచకోశములు స్ఫురించుచు వ్యవహారప్రవృత్తములయినను ఆత్మకంటె అన్యములు గాలేవనియు దృఢముగా తెలియవచ్చును. ఇట్లు తెలిసికొన్నవాడు నిస్సంశయముగా కృతార్థుడై జీవన్ముక్తుడగును.

ఓమ్ శాన్తి శ్శాన్తి శ్శాన్తిః.

హరిః ఓం తత్సత్.





మండలేముల వేంకటశాస్త్రిగారు, బి. ఏ., యల్. టి.

శ్రీకల్యాణగుణాలవాలుఁడనుచున్ జిత్సౌఖ్యాన్ద్రూపకుం
డాకారప్రవికారదూరుఁడనుచున్ వ్యాసాంబరీషాదిభ
క్తైకప్రాప్యుఁడటంచు నిర్గుణుఁడు నిర్వ్యాపారుఁడంచున్ బుధా
నీకంబుల్ నినుఁగూర్చి వల్కుదురులన్ వింటిన్ సదాయీశ్వరా!

ఈమాటల మర్మం బది యేమోయని తడవి తెల్లమొడలను నిజమా
నీమాడ్కి నన్ఁగనామది కేమియు స్ఫురియింపదయ్యె నిదమిత్థముగన్.

శాంత మొదవక జ్ఞానతేజంబులేదు, జ్ఞానతేజము లేక మోక్షంబు లేదు
స్వాంతమది శుద్ధమైనన శాంత మొదవు భక్తునకునైన వేదాంతపరునకైన.
కావున పనివడి స్వాంతం బేవిధి పరిశుద్ధి నొందు నిరవుగ నరుఁ డా
త్రోవను గనుఁగొనవలయును ధీవిలసితబుద్ధి మెఱయఁ ద్రికరణశుద్ధిన్.
మనుజులకు బంధమోక్షములను ఘటింపఁజాలు కారణమది మానసంబె తలఁప
మానసము నెట్లు మోక్షమార్గాన నిలుపఁగలను, దైవమ! యాగతిఁ దెలియఁజేయు.

చదివితి నేఁ బురాణముల శాస్త్రములన్; ఘనతర్కశాస్త్రకో
విదు లొనరించు వాదముల వింటి; సవిస్తరరీతి యోగ మి
య్యదియని సద్గురుల్ దెలుప నౌనని నేర్చితిఁ గొంతవట్టు; నె
మ్మది పరిశుద్ధమౌవిధముమాత్ర మొకింతయుఁ దోఁప దక్కటా!

జపతపంబులుఁ దీర్థసంచారవిధియు దాననిరతియు జ్ఞానవిజ్ఞానగతులుఁ
చిత్తశుద్ధిని గూర్ప విసీ! యిఁకెట్లు మనము పరిశుద్ధమౌ దేవ! మహితభావ!.

ఏమి యొనర్పఁజాలుదు నహీనకృపామహిమాభిరాము ని
న్నేమని యాశ్రయింతుఁ బరహింసనతత్పరచిత్తవృత్తిఁ బ్ర
జ్ఞామయు నిన్ను నెట్లు గనఁ జాలుదు మోహపరీతబుద్ధి నేఁ
బామరుఁడన్ భవచ్చరణపద్మయుగమ్మును నూత యీఁగదే!

శబరి యెంగిలిపండ్ల నొసంగ మెసవి విదురుకడ సామాన్యంపు విందుఁగుడిచి
భక్తపరతంత్రుఁడ వటన్న వాసిఁగాంచి మించు నిను భక్తిమీర సేవించువాఁడ.

యజ్ఞయాగాదిక మొనర్చియార్యులెల్ల కాంక్షసేసిన స్వర్గసుఖంబు లొల్ల;
సుఖములం దెల్ల మేటియౌ సుఖముగాదె భక్తవత్సల! నీపాదపద్మసేవ!

కామంబు నీపాదకమలసేవనమందె క్రోధంబు నీశత్రుకోటియందె
లోభంబు నీముఖాలోకనక్రియయందె మోహంబు నీజ్ఞానమూర్తియందె
మదము నీభక్తిసామ్రాజ్యానుభవమందె మాత్సర్య మనఘ! నీమహిమయందె
తామసగుణము నీప్రేమరూపమునందె జడత నీనామసంస్మరణమందె
నిలిపి మానసవృత్తు లన్నియును బోలియ నేను నీవును దక్క వేఱేమిలేని
యవ్యయానందవారాశి ననవరతము-మునిఁగి తేలెద నీకృపామూర్తిఁ గనుచు.

ప్రాణికోటుల హృదయాంతరాళములను విమలచైతన్యమూర్తివై వెలయుదనిన
నెవరు శత్రులు, మిత్రులిం కెవరు నాకు సర్వపరిపూర్ణమైన యిజ్జగమునందు?

ఎల్లఱకు హితముఁగూర్పఁగ నెంతు నెపుడుదయయు సత్యంబులోనుగాఁదలఁతు నెపుడు
సంఘసేవ యొనర్తుఁ గర్జముగ నెపుడు నిరుపమానందరసమునఁ బరగు దెపుడు.

మనసునకు శాంత మొదవెడి యనువుఁ దెలిపి భక్తిబీజము నామదిఁ బాదుకొలిపి
యీమనోనిశ్చయము నిల్పు నిరవుసలిపి యరయు మియ్యదె దేవ యాత్మార్పణంబు!

తురీయసమాధి

ఉమర్ అలీషాకవి గారు

*గీతము

సురటరాగము - ఆదితాళము

౧

కోరి వినుము తత్త్వచరితము జేరి
నిజధర్మ మిది మదిని మీరి
పారమార్థికచ్యుతుఁడు శరీరి
మాయతో ప్రపంచము జేరి
సారహీనసంసృతిలోన జారి
ప్రకృతిలోఁ బడి
వైరిషట్కములకుఁ జిక్కి నరుఁడై
దారపుత్రులో యనుచు మూర్ఖుఁడై వారి
హిత మరయుచు పరము కరిగొడు
దారేమిఁ నారయక అవిద్యమ॥ కోరి।

* ఇది అధ్యాత్మరామాయణకీర్తనలలో "చేరివినవె శౌరిచరితము గారి, సుకుమారగిరివరకుమారి" అను వరసలోఁ జదువనగును.

౨

మట్టివంటి తనువు
స్థిరమని
పట్టి ప్రేమ విడవు దీని
గుట్టు తెలియలేవు దేహము
వట్టిరోగముల నెలవు ఇది
పుట్టి మెఱపురీతిఁ దోఁచిపోవును
ఇట్టి మాయమగుచు నొక్క త్రుటియే
పట్టదు నిక్కము నిజరూప మెఱుఁగలే
నట్టి నరుఁ డధోగతినిఁ బడి వి
రాట్టయిన యాత్మను వివిధగతి
గిట్ట భవసముద్రమున నిడి
మట్టై చని తిరిగి మర్త్యుఁడై
పుట్టును యథాస్థితి నింద్రియముల
తట్టు జేరు తన్నుతా నెవంఁడను యోగదీక్ష
నెట్టియు విషయవిరతి
పట్టి స్వప్రకాశభ్రష్టుఁడౌ తుద
ముట్టన్ జనఁడు జీవుఁడ హరియయి॥ కోరి॥

౩

కాలవశముచేత కర్మ
కలాపభీతచేతసుఁడవై
తేలలేక పాతకాంబుధి
మునిఁగిపోయితివి ప్రేతవై
తేలి పూర్వజన్మములను గని
బేలవై విచారపడి వెఱచి తే
లీల నిజసదనము జని గురుని గని
కీలెఱింగి చూపుఁ దెలిసి గుణమి
థ్యాలాలసము ద్రుంచి శమదమ
శీలాన్వితుఁడ వగుదు వందే
ఫాలాగ్రంబున వేణునాద
మాలాపనంబు సేయు చక్రి య
నాలోచితమనస్కు లీరహాన్య
మాలోకనే సేయ రిదె తపసు
మాలికలను ద్రిప్పకొనిన మనసు
మాలిన్యరహితము గాదిదె తెఱవు॥ కోరి॥

౪

మందబుద్ధి గాక ఇంద్రియ
బంధములను జొఱక మోహ
స్పందితుండు నగుచు చెడక క
డింది విషయవిహ్వలుఁడు కాక
అందరాని యమనస్కపదము మొద
లంది తృప్తిఁబొంది తాను తానై
యుందు నందు నొక్కరీతి వెలిఁగి బ్రహ్మ
నందపదవి గని చిత్ప్రకాశుఁడు వి
నిందాత్మకుఁడు పూర్ణుఁ డగుణుఁడు
వందితుండు నిగమనుతుఁడు స
నందానేకఋషులపోలిక
నంది జడతఁ బాసియుండు న
మందదివ్యసుఖము జెందు జన్మల
నందఁబోఁడు యథేచ్ఛగాఁ దిరుగు
సందియంబులేదు ముక్తి విధ మిల
కుందకను కృతార్థుఁడై చనుము॥ కోరి॥

౫

ఆదియందు నీవె ఆయ
నాదియందు నీవె యిటుపై
యాదిమధ్యలయుఁడు నీవె
నాదమై యనంతమహిమా
పాదుఁడై తనువుగలిగిన పోయిన
బాధితుండుగాక శిథిలఘోరప్ర
మాదమౌ యవస్థ లుడిగి జ్ఞానో
పాధికుఁడవగుచు స్వప్రకాశమతి
మోదావహమునైన తన్మయ
సాధకమున నగుపడెదు పద
చ్ఛేదంబైన ప్రతిపదార్థము

భేదబుద్ధి తానుగాగ వి
వాదమణఁచి యంతరాత్మ "సోహం"
పాదద్వయము జపము సేయ కృత
సాధకుండు జ్ఞానమూర్తి మెచ్చట
పాదముంచు నచట స్వారాజ్యమగు॥ కోరి॥

౬

పంచభూతమయుఁడు ఈశ్వరుఁ
డంచు తెలియు నరుఁడు తానదె
యంచు చెప్పఁగలఁడు తన తాఁ
గాంచియే ముక్తియు నతఁడు వీ
క్షించు నీ యజాండభాండము
మంచుబిందువో యన పరికించు న
మంచితమగు చరాచరము వెదన
ర్థించి మేఘములలోన మెఱసి వ
ర్షించి నదీసలిలమై పర
తెంచి కుసుమసౌరభముల
పొంచి, ఉడుకోటిలోపల న
టించి రవియై రవికంటెను
మించి యొక్క అణువై భువి కవత
రించి కోకిలంబునయి వనములు ధ్వ
నించ పాటపాడి తాని సకల మ
టంచు నెంచు విశ్వరూపముగ ॥ కోరి ॥

౭

ఈరహస్య మిందు దెలిసిన
వారె యోగులందు ముఖ్యులు
ధీరు లిందునందు
వెలుఁగుచు పలుకుచుందు రందఱు
ఈదారి నెనసి దివ్యదివ్యను ముట్టి
దారుణమైన తమ స్వప్రకాశమైన
తీరున పవిత్రుఁడు వారి ప్రణవా
కారుఁడైన అఖిలపీ గురుఁ
డేరాద్ధాంత మంత ఈ
మారలీపాకవి కొసంగె భక్తి
కారంభవిదూరులకును సం
సారాగ్నినిమగ్నులకుఁ దెలియ
నేరదిది యమేయదివ్య
స్వారంబైన సువిచారము తేంద్రి
యోరుసంస్కారచారు వేదాంతతత్త్వార్థవి
ద్యారాజపదము బొందుమట ॥ కోరి ॥











౧. శ్రీ ముత్తరాజు గోపాలరావుగారు (కీ) ౨. శ్రీ వెన్నెలకంటి రాఘవయ్యగారు, బి. ఏ., బి. యల్. (కీ)
౩. శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు (కీ) ౪. శ్రీ గండవరపు హనుమారెడ్డిగారు (కీ) ౫. శ్రీ పొనక శేషురెడ్డిగారు (కీ)









(ఎ) శ్రీ పట్నం కోటిరెడ్డిగారు(కీ) (బి) శ్రీ బండి శేషురెడ్డిగారు(కీ) (సి) శ్రీ సుబ్రహ్మణ్యశర్మ శేషిగారు(కీ) (డి) శ్రీ బండి వెంకటరమణారెడ్డిగారు(కీ) (ఎ) శ్రీ బత్తెన రామకృష్ణారెడ్డిగారు(కీ) (బి) శ్రీ బెజవాడ గోపాలరెడ్డిగారు(కీ) (సి) శ్రీ బొమ్మా శేషురెడ్డిగారు(కీ) (డి) శ్రీ లేబూరి సుబ్బరామరెడ్డిగారు(కీ) (ఇ) శ్రీ దువ్వూరి బలరామరెడ్డిగారు(కీ) 3. (ఎ) శ్రీ మేనకూరి సీతారామరెడ్డిగారు(కీ)(బి) శ్రీ ఓరుగంటి వెంకటసుబ్బయ్యగారు(కీ)(సి) శ్రీ ఇల్లపల్లి రామసుబ్బయ్యగారు(కీ)౪. నెల్లూరుజిల్లాఉప్పుసత్యాగ్రహము మొదటిదళము(ఉప్పుచేయుట) మైపాడు. నాయకుడు: శ్రీ బి.గోపాలరెడ్డిగారు

౨. వ్యవసాయము



విత్తనమువృద్ధిచేయుట

మండపాటి సత్యనారాయణరాజుగారు

విత్తుకొలది మొక్క
మొక్కకొలది పంట
పంటకొలది రాబడి

ప్రపంచకమందు మనుష్యులు చెట్లనుపెంచుట మొదలిడినప్పటినుండి వాటిని తమ ఉపయోగము కొరకై అనేకవిధముల వృద్ధిచేయుచున్నారు. క్రొత్త జాతిని కల్పించుటయందు మాత్రము శ్రద్ధవహింపక అట్టి పని దైవాధీనమని యూరకున్నారు. ఇటీవల అమెరికా మొదలైన దేశములలో క్రొత్తజాతులు లేక మంచిజాతులు ఉత్పత్తిచేసి అపారమైన వృద్ధిని బడసిరి. మంచిజాతులను వృద్ధిచేయుటవలన మానవుని కోరికలు సఫలమగునట్లుండెను. మరియు పైరులను వృద్ధిచేయుటకు ఈదిగువ పద్ధతులవసరము:—

1 ఉన్నజాతులనుండి మంచిజాతులను ఏర్చుట.

2 కావలసిన జాతులను మొక్కల సంయోగము వలన (Crossing) సృష్టించుట.

మనము సామాన్యముగా సాగుచేయు ప్రతిరకముల విత్తనములలోను కొన్నిరకములు కలసియుండును. మొట్టమొదట ఒకేరకముగా ఉన్నను అవి క్రమముగా సంక్రమించి కల్తీరకము లనేకములు బయలుదేరుచున్నవి. అట్లు బయలుదేరుటయేగాక ఒకేమాదిరి సేద్యమునందు ఒకేచోట గల పైరునందు పలుమార్పు లుండుట చూచుచున్నాము. కొన్ని హెచ్చుగా పెరుగును; కొన్ని ఒక రంగుగను, మరికొన్ని మరియొక రంగుగను పెరుగును. ఇట్లు అనేకతరహాలు కాన్పించును. కొన్ని వేగిరము కోతకు వచ్చును. మరికొన్ని ఆలస్యముగా కోతకు వచ్చును. ఇట్టి విభేదములవలన పంటలు నశించుచున్నవి. ఇట్టి భేదములను సామాన్యరయితు సయితము తెలుసుకొనుచున్నాడు. కాని అట్టి రకములనుండి మంచిరకములను ఏర్చుకొనుటకు శక్తిమంతుడై యుండలేదు. కాని కల్తీరకమును సాధ్యమైనంతవరకు మార్చి మరియొకరకమును మార్చుచుండును. అట్టివి సంగ్రహించినప్పుడుకూడ కొన్ని లోపము లుండుట తటస్థించుచున్నది. వాటిని సవరించుటకు తగినంత జ్ఞానసంపత్తి కలిగియుండుట ఆవశ్యకము. పట్టుదల, ఓరిమి, మొదలగు సామాన్యగుణములుగల రైతులు సయితము దీనిని సాధించవచ్చును. మనము మంచివిత్తనములను సంగ్రహించ దలచినచో నీదిగువ విషయములను జాగరూకతతో గమనించవలెను. మనదగ్గరనున్న రకమును ఒకమడిలో పైరుచేసి మంచిగుణములు కలిగిన కొన్నిమొక్కలను ఏర్చవలెను. మనకు అవసరమైన గుణములు కలిగియున్నచో దానివిత్తనములను సంగ్రహించి తిరుగ పైరుచేసి దానినుండి విత్తులను వృద్ధిచేయువచ్చును. అట్లుకానిచో మనకు అవసరమైన మంచిగుణములు రెండు తరహాలమొక్కలలో ఒకదానియందు కొన్ని, మరియొకదానియందుకొన్ని యున్నప్పుడు సదరు రెంటియందలి మంచిగుణములు ఒకదానియం దావిర్భవించునట్లు చేయవలసియున్నది. అట్లుచేయుటకు సదరు రెండురకములను పైరుచేసి వాటిసంయోగమువలన సమకూర్చవచ్చును.

ఒక మొక్కపుష్పములోని పురుషభాగమును రెండవమొక్క పువ్వునందలి స్త్రీభాగమందుంచవలెను. ఇట్లు చేసినమొక్కలకు ఏసంపర్కము లేకుండా గుడ్డ సంచులతో మూయవలెను. ఇట్లుచేయుటవలన పైరెండు మొక్కలకు సంకరజాతి మరియొకరకము బయలుదేరును. అనేకవిషయములలో వేర్వేరుగుణములు కలిగియుండు రెండు వివిధజాతి మొక్కలకు సంయోగము కలిగినపుడు వాటినుండి పుట్టు క్రొత్తమొక్కలకు వాటి తలిదండ్రుల కుండు గుణములు అన్నియు అంకురదశయందుండును. అటువంటి సంకరజాతిమొక్కలకు ఇతరజాతిమొక్కల సంపర్కము లేకుండునట్లుచేయవలెను. వాటినితిరిగి పైరుచేసినయెడల వాటినుండి పుట్టినవి చాలభేదము కలిగియుండును.

ఈ రెండవతరము మొక్కలలో వాటి తలిదండ్రు లకుండిన గుణములు వేర్వేరువిధముగా ఉండును. ఇటు వంటి మొక్కలలో వేటికైనను వాటితల్లియొక్క గుణ ములైనను, తండ్రియొక్క గుణములైనను ఉండవచ్చును. కొన్నిటిలో వాటి తలిదండ్రులిద్దరి గుణములుండ వచ్చును. మరియు వాటిలో సక్రొత్తుగా క్రొత్త గుణములుకూడ ఉండవచ్చును. అటువంటి మొక్క లలో ప్రతిదానినుండి వచ్చిన విత్తనములను వేర్వేరుగా విత్తినచో వాటికిపుట్టిన మొక్కలలో కొన్ని మంచిగుణ ములు కలిగియుండును. ఇటువంటి మంచిమొక్కలనుండి విత్తనములను ఏర్చి సాగుచేయుచుండవలెను. కొంతకాల మునకు మనముకోరు మంచిగుణములుగల మొక్కలను అభివృద్ధిచేయవచ్చును. వ్యవసాయదారులు తమ బుద్ధి కుశలతను వినియోగించుటకు ప్రయత్నించినచో మిక్కిలి అద్భుతములైన పనులను చేయుటకు సమర్థులు కాగలరు. ఇట్టిపని యసాధ్యమని తలంపక ప్రతిరైతున్ను విత్తనము లను సంగ్రహించుటకొరకు ప్రత్యేకముగా ఉంచుకొని పరిశోధనలుగావించి మంచివిత్తులను వృద్ధిచేసుకొనుటకు ప్రయత్నించవలెను.

విత్తనములను మార్చుట

విత్తనములందలి మూలపదార్థములు, ఋతుధర్మ ములనుబట్టియు, గాలిపాటునుబట్టియు మారుచుండును. సరియైన ఎరువులు వేయకపోవుటచేతను, ఒకేపైరును ఒకే స్థలమందు పలుమారులు సాగుచేయుచుండుటవలనను కూడ పంటలు క్రమముగా క్షీణించును. రైతులు సామా న్యముగా తమ పొలములలో పండిన పంటలనుండియే తిరిగి విత్తులను ప్రత్యేకించి ఉపయోగించుచుందురు. ఇందు లకు కారణము వారి పొలములలో పండిన పంటయందే ఎక్కువ అభిమానము, తక్కినచోట్ల విత్తనమునందు నమ్మికలేకపోవుట,ధరలు హెచ్చుగానుండుట,సులభముగా సమయమునకు దొరకకుండుట. ఈక్రింది కారణములు తటస్థించినపుడు విత్తనములను తప్పకమార్చుటఆవశ్యకము:

1 కారణము తెలియక పంటలుతగ్గినట్టు కపించుట.
2 వాడుకగా ఉపయోగించు విత్తనములైనను ఏమాత్రము జబ్బుకలిగినట్టుతోచుట.
3 ఋతుధర్మములకు అనుకూలించక పోవుట.

విత్తనములను సంగ్రహించుట.

విత్తుకొలది మొక్క యని చెప్పు వాడుకను బట్టి మంచి వంగడమునకుచెందిన విత్తనములైనను వాటిని చెడ కుండ భద్రపరచుట ఆవశ్యకము. మంచివిత్తనములను సంగ్రహించుటయందు నీదిగువ విషయములను గమనించ వలసియున్నది.

1 మంచి వంగడముగా ఉండుట.
2 ఏపుగాపెరిగిన మొక్కలనుండివిత్తనములనేర్చుట.
3 విత్తనములు బలముగా ఉండుట.
4 విత్తనము బరువుగాను, మంచిరంగునుకలిగియు ను ఉండుట.
5 కంకిధాన్యములైనచో కంకిమధ్యగింజలనుఏరుట.
6 మొదటపండిన మొక్కలనుండి విత్తనములను సంగ్రహించుట.
7 బాగుగా ఎరువువేసినచేనులో విత్తనములేరుట.
8 పరినవిత్తుగాని, చేనుగాని తక్కిన పంటలతో కల పక ప్రత్యేకించి ముక్కకుండా జాగ్రత్తచేయుట.

దొరవు నీ వయ్యేదవురా!

తురగా వేంకటరామయ్య గారు

౧

పరమశివుడే తండ్రిరా! ఈ
ప్రకృతిసుందరి తల్లిరా!
పాడియావులు పంటపొలములు
భాగ్యములు రాజ్యములు రా
దున్నరా ఈ భరతభూమిని
తొలుకరించిన పుణ్యభూమిని
కలువులేని స్వర్గ రాజ్యపు
దొరవు నీ వయ్యేదవురా!

౨

కాలమే తలక్రిందుగానీ
కాలయముడే తేలుకోనీ
నీవు నీ గోవులును శాశ్వత
జీవులై యుండేరు గదరా!
దున్నరా......
దొరవు నీ వయ్యేదవురా!

౩

పాడునేలే లేదురా నీ
భావమే బీడాయెరా
పరిమళించే తోటపెంచీ
పరమశివు నాడింపరా!
దున్నరా......
దొరవు నీ వయ్యేదవురా!

౪

గాలివెలుగులు జూడరా మే
ఘాలవర్షము నడుగరా
సూర్యచంద్రుల గమనలీలా
శోభలను దిలకింపరా!
దున్నరా......
దొరవు నీ వయ్యేదవురా!

౫

ఏటిలంకల మేతమేసీ
పూరగిల్లిన జోడుగిత్తల
పైడినాగటి కఱ్ఱులో జీ
వాల జీవిత ముండె నౌరా
దున్నరా......
దొరవు నీ వయ్యేదవురా!

౬

పైరులను గాచేటి సుందరి
ప్రకృతితో వెలిగేనురా ఆ
మేడలో వర్తించు సానికే
కూడుగుడ్డలు దూరమగురా!
దున్నరా......
దొరవు నీ వయ్యేదవురా!

౭

ఆలుమగలూ జోడు గూడీ
ఆడుకొంటూ పాడుకొంటూ
జీవకాంతుల వెలుగుసస్య
శ్రీలలో విహరించెదరురా!
దున్నరా......
దొరవు నీ వయ్యేదవురా!

౮

శుభదమగు "రాట్నంపు" శ్రుతితో
సుందరీమణి పాడుచుంటే
పొంగుతూ ఆడేటి బిడ్డలే
భూములన్నీ యేలెదరురా!
దున్నరా......
దొరవు నీ వయ్యేదవురా!

౯

కత్తి కలములు బోయెరా నీ
కష్టమే గెలిచేనురా
ప్రకృతిపురుషుల ప్రతినిధులు మీ
ప్రభుతయే నిత్యమ్మురా!
దున్నరా ఈ భరతభూమిని
తొలుకరించిన పుణ్యభూమిని
కలువులేని స్వర్గ రాజ్యపు
దొరవు నీ వయ్యేదవురా!

తృణకణము

కవితావినోద, అల్లంశెట్టి అప్పయ్యగారు

ఇగతి జన్మించు మానవసముదయంబు
నన్నిరీతులఁ బోషించుచున్నయట్టి
యఖిలగోగణములకు నాహారమవయి
ప్రణుతి కెక్కితి వీవెగా తృణకణంబ!

నిన్ను మెసవెడు జంతువుల్ నిశ్చయముగ
సాధురీతిని వర్తింపఁజాలుచుంట
నీప్రశస్తికి మిగుల వన్నియపొసంగె
గణితబహుకార్యకరణంబ! తృణకణంబ!

తొలినమస్కృతులందు నాదొడ్డవేల్పు
గజముఖునిఁ బూజ సల్ప యోగ్యమగు వస్తు
జాలముల ముఖ్యతమవయి గ్రాలునిన్ను
గణుతిసేయంగఁ దరమౌనె తృణకణంబ!

ఎన్నిపూలున్నఁ బత్రంబులెన్నియున్న
గణికపూజల మెచ్చు నాగజముఖుండు
ఏమినోముల నోచితో యిట్టిఫలిత
మెట్లు నీకబ్బెనో కదా తృణకణంబ!

నీచరిత్రంబుఁ గడువర్ణనీయ మయ్యె
జనములకు రోగశాంతి కౌషధములందు
నిను సమేలమొనర్పఁగా ననువుపడెడ
వనుపమానసన్మహిమంబ! తృణకణంబ!

నీవు వెలయుచునుండెడు తావులందు
మున్ను శ్రీకృష్ణుఁడు చరించియున్నకతన
సకలకల్యాణనిధివంచు సంతతంబు
నినుఁ బ్రశంసింపఁదగుఁగదా తృణకణంబ!

ఈవు పూజింపఁబడురీతి నెన్నకెపుడు
జనులు నినుఁ గ్రుమ్ముకొనిపోవు జాడలందు
మొలువ వింతటి సుజ్ఞానకలితమార్గ
మనితరసుసాధమౌగదా తృణకణంబ!

ఏది లభియింప జనుఁడు ప్రహృష్టలీల
ద్రవ్యవంతుండగుచు భువిఁ దనరు నట్టి
మరకతము నిన్ గ్రహించె నెమ్మాడ్కినైన
హేళనము నీకుఁ గలదొటు తృణకణంబ!

జలధివలయితధారణీచక్రమందు
నీవు లేనిప్రదేశంబు నీరులేని
కొలనుగతి నాశలెల్లనుఁ గ్రుంకఁజేసి
హీనభావంబుఁగా దోఁచు తృణకణంబ!

ఆదికవికావ్యపేటికయందు నొకట
నెఱుకపఱిచె నీ మాహాత్మ్యమెపుడు రాము
చే నబ్రహ్మాస్త్రముగ విలసిల్లితపుడె
వినుతిఁగాంచితి లోకాన తృణకణంబ!

ఒక్కయెడ మేరుభూధరం బున్నయటుల
నినుఁదలఁచి తృప్తిఁగాంతురు జనములొకట
నినుఁదృణీకార మొనరింప నీకుదానఁ
జనదు నీరసభావంబు తృణకణంబ!

నిను దహింపఁగఁ జాలకగ్నియుఁ, బెకల్పఁ
జాలక సమీరణుండు విస్మయముఁ జెంది
రనుచుఁ దొలిపల్కులెలమి వాకొనియె నీవ
దెట్టి ప్రఖ్యాతచరితవో తృణకణంబ!

పుడమిదేవత కొకపట్టుపుట్టమయ్యె
జలధి; సౌవర్ణబహుళలతా విలసితమగు
దివ్యకంచుకముగ నీవు తేజరిలుచు
జనుల మురిపించుచుందువో తృణకణంబ!

ఉన్నతోన్నత గతి నందియున్న నీదు
లలితకోమలగాత్రవల్లరి స్పృశించు
మారుతకిశోరునం దభిమాన మునిచి
వినయవైశద్యవయ్యెదు తృణకణంబ!

నీవు గల్గుటచేఁ బశునిచయమునకు
స్వాదుదుగ్ధంబు లభియించె జనుల మనుప
త్వత్కృతజ్ఞత మఱచునంతకును మించు
హీనగుణ మొండు గల్గునే తృణకణంబ!

ఏది న్యాయము మనుజునం దేది సుగుణ
మీవు గల్గు ప్రదేశంబు లెక్కడయిన
నచట నరికట్టు పొలమున కందునైన
జనన మందెదు మేల్ సేయఁ దృణకణంబ!

నీవు బహుభంగులను తపోనిష్ఠఁ బూని
పరుల కుపకారివగుచు సర్వస్వ మెలమి
ధారవోసి స్వలాభానుసారపదవి
ననుభవింప వదేలొకో తృణకణంబ!

విమలకంకణరాజముల్ వేడ్కఁదాల్చి
పెంపు వడయుచు నీ యభివృద్ధికొఱకు
నీవ యత్నించుకొందువు నిన్నుఁ బెంప
ననువుపడ వేరికైనను దృణకణంబ!

కర్కశలవిత్ర మూని నిష్కారణముగను
నిను శిరశ్ఛేద మొనరింప సనయవగుచు
సంతసముఁ గూర్చి మఱునాఁటి కంతకంటె
దివ్యతరశోభఁ గ్రాలెదు తృణకణంబ!

వసుధ నవ్యయమును స్వయంభవమునైన
దివ్యశక్తి వటంచు నిర్దిష్ట రీతి
నిన్నుఁ గొనియాడఁ దగుఁగదా నిఖలజగము
లెలమి నిను నాశ్రయించుటఁ దృణకణంబ!

పరులకై నీదు విభవ మర్పణ మొనర్చి
పెంపుఁ జెందెదు నీప్రజ్ఞ పృథివిఁ గల్గు
నరుల కించుక గలదె యెన్నటికి నయిన
నణఁగఁజాలదు నీపూన్కి తృణకణంబ!

అస్వతంత్రతచే నింట నణఁగుకంటె
స్వేచ్ఛనడయంగ నిల్లు తపించి, త్యాగ
శీలతం జూపి ఫలసిద్ధిఁ జెందఁ దలఁచె
దేమొ నీసాహసం బహో తృణకణంబ!

అన్యులకుఁగాక హేయమైయున్న బ్రతుకు
బ్రతికియుం జచ్చి చెడియెదు గతిగ నెంచి
యీ నిరాడంబరాకృతి నూనినావొ
కనుఁగొనఁగరాదు నీమాయ తృణకణంబ!


సృష్టిలోఁగల్గు నుపకారశీలమతులు
నీ గుణంబులఁగని తాము నేర్చికొనఁగ
మున్ను భగవానుఁడు సృజింపఁబోలునిన్ను
ఘనతర స్నేహముగ్ధంబ! తృణకణంబ!

ఆదినుండియు గురుతరంబగుప్రతిష్ఠ
వెలయుకతమున నీచాయ వివిధగతులఁ
జిత్రకారులు వేడ్కరచించుకొందు
ననుదినముఁ జూపుచుందురు తృణకణంబ!

నీర మించుక గైకొని నిన్ను మెసవు
నట్టిపశుబల మీ జగద్వ్యాప్తిఁబరగ
శక్తియుక్తులు నీలోన సంక్రమించె
నని వచింపఁగనౌగదా తృణకణంబ!

పుడమికి ననంతనామంబు పొసఁగుచుండు
నీకుఁ దన్నామధేయంబు దెగడె నటుల
నీయనంతాకృతి జగాన నిండియుండ
నెనగలదె నీకు వేఱొండు తృణకణంబ!

౯. వైద్యము



అఖిలచరాచరజీవకోటికి జీవనాధారము ఆహారము. సర్వప్రాణులకు ఆహారనిద్రామైథునము లను మూడు కర్మములు స్వాభావికానుభూతములు. సకలస్థావరజంగమములకు సుఖదుఃఖాదిద్వంద్వములు నైసర్గికములు. ఆహారనిద్రామైథునములను మూడు కర్మములకు సుఖదుఃఖాదిద్వంద్వములు ప్రయోజనములు. అందు సుఖ మనుసరణీయము నిహపరసాధకమును. అదియే ఆనందము. ఆనందము రెండు విధములు: భౌతికానందము, మానసికానందము. ఈ భౌతికశరీరసౌఖ్యము భౌతికానందము; మానసికసౌఖ్యము మానసికానందము. ఆనందమనగా బాహ్యాభ్యంతరములయందు అంతర్యామిగానుండు సూక్ష్మరూపమైన సుఖశక్తి (Force). ఇది నిర్వికారము, సర్వవ్యాపి, సూక్ష్మము. ఇది మనస్సునకే తెలియును. మనస్సు విషయాసక్తమైనప్పుడు దుఃఖరూపమైన శక్తి కలుగును. నిర్విషయాసక్తమైనప్పుడు సుఖరూపమైన ఆనందశక్తి కలుగును. దుఃఖమే నరకము, ఆనందమే స్వర్గము. ప్రతిప్రాణియు ఆనందశక్తితో కూడినప్పుడు నేను సుఖవంతుడను, ఆరోగ్యవంతుడను అని తలంచుటకు అర్హుడగుచున్నాడు. ఈలోకములో నెవడు నీరోగి? ఎవడు భోగి? ఎవడు యోగి? నిరతిశయానందరూపమైన స్వతంత్రసుఖశక్తితో గూడిన వ్యక్తియే నీరోగి, భోగి, యోగి యగును. భౌతికమానసికశక్తులయొక్క నిరతిశయానందసౌఖ్యానుభవమే నీరోగము, భోగము, యోగము అగును. భౌతికశక్తి శారీరకము; మానసికశక్తి ఆత్మీయము. భౌతికశక్తియొక్క వృద్ధిక్షయములు పూర్వోక్తములగు నాహారనిద్రామైథునములయొక్క క్రమాక్రమప్రవృత్తులనుబట్టి యుండును. క్రమాహారమువలన శారీరకశక్తియొక్క వృద్ధియు, అక్రమాహారమువలన శారీరకశక్తియొక్క క్షయమును కలుగును. ఇట్లే ఆహారాదిత్రయమునకుం గల్గును. క్రమమనగా జీవులకు స్వాభావికాహారముయొక్క పరిశీలనము. పిపీలికాదిసర్వజీవులకు పోషణశక్తిగలది ఆహారము. ఇది యొకేవిధమైనదిగా నుండదు. వివిధసృష్టికి వివిధములుగా నుండును. అవి దేశకాలపాత్రముల ననుసరించి వివిధరీతులుగా విభజింపబడియున్నవి. పక్షుల కీవిధము, పశువుల కీయావిధము అను విభేదమే క్రమాహారము. ఒకజాతి జీవియొక్క ఆహారము వేరొకజాతికి సరిపడదు. అట్లు మారినచో నక్రమాహారమగును. అందువలన ఆయాజీవులు శారీరకశక్తిని కోల్పోయి నశించిపోవును. ప్రతిజీవియొక్క ఆహారాదికము క్రమపరచు శక్తి సృష్టిలోనే స్వాభావికముగా నుండుటవలన పశుపక్ష్యాదులు, క్రిమికీటకాదులు, క్రమము తప్పక కేవలభౌతికశక్తికి లోనై జీవించుచున్నవి. ఇట్లే మానవుడును జీవించుచున్నాడు. కాని, మానవునకు విమర్శనాశక్తితో గూడిన బుద్ధి యొక్కటిమాత్ర మధికముగా నున్నది. అందువలన ప్రతిమానవుడు ఆహారమును క్రమపరచుకొనుటకు, అక్రమపరచుకొనుటకు గూడ నియుక్తుడు కాగలడు. పశుపక్ష్యాదులలో నిర్ణీతప్రవృత్తియే కలదు గనుక అవి క్రమమును దప్పజాలవు. గోమహిషాదులు తినెడి గడ్డిని చిలుక మొదలగు పక్షులు తినజాలవు. చిలుక మొదలగు పక్షులు తిను ఫలాదులను పశువులు తిననేరవు. అట్లుతినినచో వానికి అక్రమప్రకృతివలన నాశముకలుగును. కొన్నిచెట్లు మంచినీటివలన, కొన్ని యుప్పునీటివలన జీవించును. పశుపక్ష్యాదులవలెనే తరులతాగుల్మములు మాంసమత్స్యశాకాహారములకు సహించి జీవించునవిగ నున్నవి; పరస్పరవ్యతిరేకాహారములచే నశించుచున్నవి. కొబ్బరిచెట్టు బియ్యము, అన్నము, వానికడుగు, గంజి మొదలగు స్పర్శవలన వెంటనే చనిపోవుచున్నది. దానిమ్మ, అంజూరా, ద్రాక్ష మొదలగునవి మాంసమత్స్యసారము (ఎరువుల) వలన పోషింపబడుచున్నవి. ఇట్లే ప్రకృతివిభేదమును బట్టి సర్వజీవులు క్రమాక్రమాహారాదికమువలన జీవించుట, నశించుట జరుగుచుండును. నిద్రావిషయమునగూడ క్రమాక్రమము లున్నవి. కొన్ని జీవులు పగటిభాగమున నిద్రించి రాత్రిభాగమున మేల్కొనును. కొన్ని రాత్రిభాగమున నిద్రించి పగటిభాగమున మేల్కొనును. అట్టివానికి క్రమము తప్పించిన భౌతికశక్తి తగ్గి నశించును. ఇట్లే మిథునకర్మలో ఋతుధర్మమును యెప్పుడు అతిక్రమింపక యుండును. ఋతుకాలమనగా నొకానొక శరత్కాల మనిగాని, ఈచిత్తకార్తియని గాని నిర్దేశింపరాదు. అట్టి కాలనియమము సాముదాయకావస్థకు సరిపెట్టుకొన్నను దేశకాలపాత్రములకు సరిపడియుండును. ప్రతివ్యక్తియు తమతమ భౌతికశక్తి ననుసరించి శారీరక ఋతుధర్మము ప్రవర్తించునప్పుడే మిథునకర్మంబునకర్హంబులగు నను సిద్ధాంతమే మృగపశుపక్ష్యాదులయందు ముఖ్య

ముగా గమనింపదగినది. అట్టిధర్మమును మానవుడు పరిశీలింపక భౌతిక శక్తిని తద్ద్వారా మానసిక (ఆత్మ) శక్తిని గోల్పోయి దుఃఖభాజనమైన నరకమును బొందుచున్నాడు. అనగా శరీరబలము, ఆత్మబలము లేక నశించుచున్నాడు. ఇట్టి క్రమప్రవృత్తియే ధర్మమని వ్యవహరింపబడును. అదియే సృష్టిక్రమాగతధర్మము. దీని నెఱింగిన వాడే ధర్మవిదుడు. ఇట్లు స్వధర్మ పరధర్మంబు లెఱింగిన మానవుడు అక్రమాహారనిద్రాదుల సేవించి స్వశక్తి లేక ఆత్మబలమును గోల్పోజాలడు. ఆహారనిద్రాదులు సర్వప్రాణులకు సర్వసామాన్యకృత్యములు. అవి యొకదానికంటె నొకటి కనిష్ఠములు. అన్నింటిలో నాహారనిద్రలావశ్యకములు, అవిలంఘ్యములునై యున్నవి. అందు బొత్తిగా నుల్లంఘింపరానిది ఆహారమై యున్నది. ఆహారమువలననే ప్రతిప్రాణికి జీవశక్తి కలుగుచున్నది. ఆహారములేక యేప్రాణియు జీవింపజాలదు. పశుపక్ష్యాదులు, స్థావరములు, తమతమ జాఠరాగ్నికి వలసినంతమాత్రమే భుజించి జీర్ణించుకొని, తమతమ ఓజస్తేజోబలంబులను పెంపొందించుకొనుచు నాయురారోగ్యములం బొందుచున్నవి. సమస్తజీవజంతువులకు ఆహారవిషయమున కాలనియమము కలదు. కాలాతిక్రమణము వలన ఆహారము పచనముగాక యనేకరోగముల కాస్పదమై జీవశక్తిని తగ్గించును. జాఠరాగ్నియొక్క శక్తికి మించిన అపరిమితపరిమాణము వలన ప్రకృతిశక్తికి లోపము సంభవించును. ఏయేప్రాణికి యేయేవిధమగు ఆహారమెంత అవసరమో క్రమాగతధర్మము ననుసరించి, భుజించి నిర్ణీతకాలమువరకు ఆరోగ్యవంతముగా నాయాప్రాణులు జీవించును. అట్లే మానవుడును నిర్ణీతకాలమువరకు ఆరోగ్యవంతుడై జీవించుటకు యేవిధమైన ఆహారమెంత పరిమాణ మవసరమో గ్రహించి భుజించవలయును. నియమాతిక్రమణమువలన జన్మతః నిర్ణీతమైన ఆయువునకే లోపము కలుగును. ప్రతిజీవికి నిర్ణీతమైన ఆయువు కలదు. అందు ముఖ్యముగా మానవునకు యుగధర్మము ననుసరించి శతాయుఃపరిమాణము గణింపబడుచున్నది. అందులో పూర్వజన్మ సంస్కారమును బట్టి యొక్కొక్క మానవునికి పుణ్యపాపఫలానుభోగ్యమగు నాయుష్కాలము సాముదాయికపరిమితికి తగ్గిగాని, హెచ్చిగాని యుండును. మానవుడు బుద్ధిపూర్వకముగా నీయాహారాదిత్రయమును నియమాతిక్రమణముగా సేవించిన జీవింపదగిన కాలమునకే లోపముకలిగి యకాలమరణము నొందుచున్నాడు. కావున బుద్ధిమంతుడగు మానవుడు ఆహారాదిత్రయమును క్రమనియమానుసరణము సేవించి ఆయురారోగ్యములం బొందవలయును. "ఆహారముకొరకు మానవుడు జీవింపవలయునా? లేక, జీవించుట కొరకుమాత్రమే ఆహారమువలయునా?" అను విషయము ముఖ్యముగా విమర్శింప దగినది. శ్రీస్వామి వివేకానంద "జీవించుటకొరకుమాత్రమే భుజించుట శ్రేయస్కరము" అని యుపదేశించెను. ఇందెంతయో అర్థమున్నది. క్షుత్తు (ఆకలి) ప్రతిప్రాణికి అవిలంఘ్యమైనది. అది తీర్చుకొనుటకు మాత్రమే ఆహారము వలయును గాని, జిహ్వాచాపల్యము తీర్చుకొనుటకు నియమాతిక్రమణముగా భుజించుట తగదు. అత్యాహారమువలన ఆయుర్బలములు క్షీణించును. అత్యాహారమువలన సర్వేంద్రియములు చలించును. మితాహారమువలన సర్వేంద్రియనియమమును, దాన ఆత్మశక్తియు కలుగును. కర్మేంద్రియపంచకము, జ్ఞానేంద్రియపంచకము, ఈసర్వేంద్రియాధిష్ఠానదైవతమగు మనస్సును మితాహారవిహారములవలన నియమింపబడి పారిశుద్ధ్యము నొందుచున్నవి. అనగా మితాహారవిహారముల వలన మనోనియమము కలుగును. అందువలన సర్వేంద్రియచాపల్యము నివర్తించును. అందువలన నింద్రియాతీతమైన ఆత్మశక్తి ప్రస్ఫురించును. కనుక మనోనియమము నలవరచుకొనుటకు ఆహారవిహారముల నియమపరచుకొనుట విధినియమము అనగా—విషయమును, విషయేచ్ఛను ఒక హద్దులోనుంచుట. దానినే "మిత" మని చెప్పుదురు. ప్రకృతిసిద్ధమగు పరిమాణము "మితము." ప్రకృతి విరుద్ధమగు పరిమాణము "అమిత" మగును. ఎవని జఠరాగ్ని నిరాయాసముగా నెంత పరిమాణము జీర్ణించుకొనగల్గునో ఆపరిమాణము మితసంజ్ఞగలదియగుచున్నది. అంత కేమాత్రము మించిన అమితాహారమగును. సర్వసామాన్యమున నొకేవిధమగు నాహారమనిగాని, ఒకే పరిమాణమని గాని నిర్దేశింపరాదు. దేశకాలముల ననుసరించి పాత్రత యేర్పడును. కొన్ని దేశములయందు గోధుమ, కొన్ని ప్రదేశములయందు జొన్న, కొన్ని చోట్ల శాలి (వరి) ఆహారములుగా నున్నవి. ఏయేదేశస్థులు ఏయే విధములగు నాహారములను ఏయేవిధములుగా నుపయోగించుకొనుచున్నారో ఆయాపద్ధతియే "హిత" మని చెప్పబడును. అట్టిదేశకాలానుగుణమైన ఆహారమే "హితాహార" మని తెలియవలయును. అట్టి హితాహారము మితముగా భుజించుటయే "హితమితాశన" మని పిలువబడును. హితమితాశనమువలన నాయురారోగ్యము లతిశయించును.

గీ. తపమునను బ్రహ్మచర్యవ్రతమున హితమి
తాశనమున రసాయనాభ్యాసమునను
బెరుగు నాయు వాక్రియలపై నరుసు ప్రీతి
గలుగుటయు బూర్వభవ కృతకర్మఫలము.

—భా. శాంతి. ౫ ఆశ్వాసము.

ఆయురారోగ్యప్రదమైన హితమితాశనము నలవరచుకొనువాడే నిరోగి. వాడే భోగి; వాడే యోగి. ఈకాలమున దేశకాలపాత్రములకు వ్యతిరిక్తమైన కాఫీ మొదలగు అక్రమాహారములు, అకాలభోజనములు, నానారోగజననకారణంబులై ఆయుర్బలక్షయముల నిచ్చుచున్నవి. హితమితాభ్యాసమువలన ఆలస్యనిద్రాదులు క్షయించి జవసత్వంబులభివృద్ధిగాంచును. అమితాహారనిద్రలవలన మేదస్సు (క్రొవ్వు) పెరిగి స్థౌల్యరోగము కలుగును. మరియు బద్ధకము, అలసట, బరువు, నిర్వ్యాపారత్వము, గమననిరోధము, ఆయాసము, ప్రాణసంచలనము, అసహిష్ణుత ఎన్నిసారు లెంత తినినను నీరసముగానేయుండుట, ఆకలిని భరింపలేక పోవుట, నిరంతరము ఆహారమునందే దృష్టి, ప్రతిక్షణము

వివిధరుచుల నభిరుచించు చుండుట (జిహ్వాచాపల్యము) మనోబుద్ధి చిత్తాహంకారములకు వికల్పావస్థయు (వైమనస్యము)ను, సర్వేంద్రియ సంచలనము మొదలగు ననేకప్రవృత్తులు కలిగి ఆయుర్బలములు విషమ సంకలితంబు లగును. హితమితాశనమువలన చురుకుదనంబును, శరీరము తేలికగా నుండుటయు, అగ్నిదీప్తియు, స్థౌల్యహరణంబును, కార్య కౌశల్యమును గలుగును.

"అతిభుక్త మభుక్తంవా వర్జయిత్వా ప్రయత్నతః."

అత్యాహారము, నిరాహారము ప్రయత్నపూర్వకముగా వర్జింపదగినవి. అనుయాజ్ఞ్యవల్క్యవచనమువలన హితమితాశనమే శ్రేయస్కరముగా తెలియదగినది. మరియు శ్రీకృష్ణభగవానులు గీతాశాస్త్రమున అర్జునునకు

శ్లో. యుక్తాహారవిహారస్య యుక్తచేష్టస్య కర్మసు,
యుక్తస్వప్నావబోధస్య యోగో భవతి దుఃఖహా.

శ్లో. నాత్యశ్నతస్తు యోగోఽస్తి నచైకాంత మనశ్నతః,
నచాఽతిస్వప్నశీలస్య జాగ్రతో నైవచాఽర్జున.

అని యుపదేశించెను. యుక్తాహారవిహారములును, యుక్తకర్మాచరణంబును, యుక్తనిద్రయు, యుక్తజాగ్రదవస్థయు గలిగినవానికి యోగము దుఃఖహరంబగును. ఇక్కడ యుక్తమనగా దేశకాలపాత్రానుసరణముగ మితపరిమాణము. యుక్తాహారవిహారములు అనుటలో యుక్త=చాలినంత లేక తగినంత — అనగా అలవాటుగా తినెడి ఆహారము వ్యక్తియొక్క క్షున్నివారణమునిమిత్తము చాలినంత లేక జఠరాగ్నికి తగినంత యుక్తాహారమగు చున్నది. మరియు యోగసిద్ధికొరకు అత్యాహారము, అనాహారము, అతినిద్ర, అతిజాగరణము వర్జనీయముగా చెప్పబడినది. మరియు,

"భయంక్రోధమథాఽలస్య మతిస్వప్నాతిజాగరం,
అత్యాహారమనాహారం నిత్యంయోగీవివర్జయేత్."

అని అమృతనాదోపనిషత్తునందును, "బ్రహ్మచారీ మితాహారో యోగీ యోగపరాయణః" అని ధ్యానబిందూపనిషత్తునందును, "లఘ్వాహారో జితేంద్రియః." అని నారదపరివ్రాజకోపనిషత్తునందును చెప్పబడెను. ఇట్లమితాహారము యోగవిఘ్నకరంబనియు, మితాహారము యోగవృద్ధికరంబనియు తెలియవలయును. యోగశక్తి కలుగుటకు నీరోగి కావలయును. ఆయురారోగ్యములుండినగాని యోగి కాజాలడు. "శరీరమాద్యంఖలు ధర్మసాధనం" అను న్యాయముచేత శరీరమే సర్వధర్మములకు మూలసాధనమగును. "జీవన్ ధర్మమవాప్నుయాత్" (బ్రతికితేమేని ధర్మము నాచరింతుము) "ఆత్మానం సతతం రక్షేత్." (తాను తన్నెల్లప్పుడు రక్షించుకొనవలయును) అను న్యాయములచేత శరీరమును ఆరోగ్యవంతముగా నుండునట్లు సంరక్షించుకొనవలయును. అట్లు సంరక్షించుకొనుటకు హితమితాహారవిహారములే సాధనములుగా గ్రహింపవలయును. లేనివాడు లేక యేడ్చుచుండగా నున్నవాడు తినలేక యేడ్చుటేల? భగవంతుడు ప్రాణులను ఇష్టానుసారము తినుటకు విహరించుటకు సృష్టించెను గదా? అని సమర్థించుకొని సర్వకాలసర్వావస్థలయందు నత్యాహారవిహారంబుల సేవించుట మానవధర్మము కాదు గనుక ప్రతిమానవుడు హితమితాహార విహారంబుల నభ్యసించి యాయురారోగ్యములం బొందవలయును. "ఉపవాసాదికాయక్లేశాంశ్చ వర్జయేత్" అని యోగతత్త్వోపనిషత్తునందును,

"అభోజనా దజీర్ణాతిభోజనా ద్విషమాశనాత్,
అసాత్మ్యగురు శీతాతి రూక్షదుష్ట భోజనాత్.
దేశకాలర్తు వైషమ్యా ద్వేగానాంచ విధారణాత్.
దుష్యత్యగ్నిః సదుష్టోఽన్నం నతత్పచతిలఘ్వపి.

అని చరకసంహితయందును చెప్పబడినది. అత్యాహారనిరాహారములు రోగకారణంబులగును. దీపనాగ్ని అసాత్మ్యగురుశీతాదిదుష్టభోజనములవలన దేశకాలర్తు వైషమ్యమువలన దూషితంబై అన్నపాచనశక్తిని కోలుపోవుచున్నది. కనుక హితమితాహారము సర్వవిధముల శ్రేయస్కరమగును. "బలాయుషీ హ్యాహారాయత్తే." (ఆయుర్బలంబులు ఆహారాధీనంబులై యుండును.) అనుచరకవచనమువలన హితమితాహారవిహారంబులు ఆయుర్బలవర్ధకములైనవిగా నెరుంగదగును.


మితాహారముగా పరిగణించుట కొక విధానము —

"స పాదో సలిలంపేయం భోజనే పాన మాచరేత్,
అర్ధాహారే చ భుంజీత తృతీయం వ్యంజనేనతు
చతుర్థం తోయపానేన పూర్ణాహారస్స జాయతే."

అని హారీతసంహితయందు వివరింపబడెను. సగము ఆకలితో నుండుట బలహీనము నిత్యోపవాసము ఆయుఃక్షీణము. ఆకలితీరునంత (జఠరాగ్నికి సరిపోగల) ఆహారము ఆయుర్బలవర్ధకము. మితిమించిన ఆహారము ఆయుర్బలక్షయకారణము. కేవలజలపానముచే మందాగ్నికలుగును గనుక భోజనాత్పూర్వము జలపానము కూడదు. భోజనకాలమందే నీరు త్రాగవలయును. ఆకలిని నాల్గుభాగములు చేయగా రెండుభాగములాహారముచేతను, ఒకభాగము కూరలు పచ్చడులు మొదలగు నన్నసాధనములచేతను, మరియొక భాగము జలముచేతను ఆకలిని తీర్చికొనిన పూర్ణాహారమగును. అనగా కోష్ఠపూరణము నిమిత్తము అర్ధభాగము (మొత్తములో సగము) అనగా రెండుభాగములు ఆహారము (అన్నము)ను, మూడవభాగము కూరలు మొదలగు వ్యంజనములును, నాల్గవభాగము జలమును గ్రహింపవలయును. ఇట్లు కోష్ఠమును పూరించుటచేత తృప్తిగలుగును. ఇది పూర్ణాహారమగును. అనగా భుజించిన ఆహారము మితపరిమాణమునకు వచ్చును. ఆకలి దీరును. మరియు కొందరు "అర్ధభక్తోదకము"ను వచించిరి. అనగా సగము అన్నము సగము నీరు అగును. అన్నపరిమాణము సగము భుజించిన వెనుక తృప్తిదీర




౧. బెజవాడ ఉప్పుసత్యాగ్రహము, స్త్రీదళము ఊరేగింపు. నాయకురాలు : శ్రీమతి అయ్యదేవర దుర్గాంబగారు.
౨. కాకినాడ ఉప్పుసత్యాగ్రహము, స్త్రీదళము ఉప్పుతయారుచేయుట. నాయకురాలు : వేదాంతం కమలాదేవిగారు.













౧. శ్రీమతి తాయారమ్మగారు (౧) ౨. శ్రీమతి వడ్డిపర్తి శకుంతలాదేవిగారు (౨) 3. శ్రీమతి జయంతి సూరమ్మగారు (౩)
శ్రీమతిశృంగారకవి లక్ష్మీనరసమ్మగారు (౪) ౫. శ్రీమతి వేదాంతం కమలాదేవిగారు, బి. ఏ.(౫) ౬. శ్రీమతి ముల్పూరి చుక్కమ్మగారు(౬)

కొంత జలపానము చేయుగా మొత్తముమీద అన్నపరిమాణము మిత సంజ్ఞకలది యగుచున్నది.

"అల్పమృష్టాశనాభ్యాంచ చతుర్థాంశావశేషకం
తస్మాద్యోగానుగుణ్యేన భోజనం మితభోజనమ్.


అని దర్శనోపనిషత్తునందు చెప్పబడినది. అల్పమృష్టాన్నము నాల్గుభాగములలో నాల్గవభాగము శేషించునట్లు భుజించుట మితభోజనమగును. అనగా నాల్గుభాగములలో నొకభాగము విడిచిపెట్టి మూడుభాగములే గ్రహించుట. మరియు యోగచూడామణ్యుపనిషత్తులో

"సుస్నిగ్ధమధురాహార శ్చతుర్థాంశవివర్జితః,
భుంజతే శివసంప్రీత్యా మితాహార స్స ఉచ్యతే."

నాల్గవభాగమువిడిచి భుజించుట మితాహారమగును. మాంసాహారులు, శాకాహారులు, మిశ్రాహారులు, పక్వాహారులు, అపక్వాహారులు హితము, మితము విచారించి భుజించు నభ్యాసమువలన ఆయురారోగ్యములం బొందుదురు. మాంసాహారము శ్రేయస్కరమా? శాకాహారము శ్రేయస్కరమా? లేక పక్వాహారము శ్రేయస్కరమా? అపక్వాహారము శ్రేయస్కరమా? అను విషయములు ప్రత్యేకవ్యాసమున చర్చింప దలచి యిప్పుడిందు కుండలీకరించుచున్నాను. పశుపక్ష్యాదులకును మానవులకును జాఠరాగ్ని విభేదమునననుసరించి పక్వాపక్వాహారములు నిర్ణీతము కాదగినవి. దేశకాలపాత్రముల ననుసరించి కొన్ని పక్వములు, కొన్ని అర్ధపక్వములు, కొన్ని అపక్వములుగూడ గ్రాహ్యములే యగును. కేవలము అపక్వాహారముమీదనే జీవించుట శ్రేయస్కరమను వాదమునకంటె ప్రత్యేకరోగనివారణకొఱకు మాత్రమే అపక్వాహారముయొక్క ఆవశ్యకత గ్రహించుట శ్రేయస్కరమని తలచెదను. ఏప్రాణికి తనతన జాఠరాగ్నికి వలసినంత దేశకాలానుగుణమగు నాహారము ఆవశ్యకమో అదియే హితమితాశనము.

పట్టణములలో దేహపరిశ్రమకు వీలులేదని విచారించవద్దు





చీమలకొండ సూర్యనారాయణశాస్త్రిగారు

మన దేశమున "మకరధ్వజము" అను పేరుతోను, ఈపేరునకు కొన్ని విశేషణములను గలిపియు ఆయుర్వేదవైద్యులు కొంతకాలమునుండి విస్తారముగ ప్రకటనలను జేయుచున్నారు. మొట్టమొదట "మకరధ్వజము" అనుపేరును వెల్లడిచేసినవారు కలకత్తానివాసులగు కవిరాజ, నగేంద్రనాథ సేనుగారు. వీరు ప్రచురణను ప్రారంభించిన చాలకాలమునకును ఆంధ్రదేశవిఖ్యాతవైద్యులైనను మకరధ్వజమునెట్లు తయారుచేయవలయునో యని సంకోచించుచుండిరనిన నతిశయోక్తి గానేరదు. వారి ప్రచురణపుస్తకములయందు జూపించిన పాశ్చాత్యయంత్రముల విగ్రహములవలననే ఆంధ్రవైద్యులు భ్రమను లోనగుట తటస్థించినది. వారు తులము రు 80 ల చొ॥న ప్రథమము నుండి యిప్పటివరకును నొకేధరకు విక్రయించుచున్నారు. పిమ్మట క్రమముగ మకరధ్వజముయొక్క ప్రకటనలు విస్తరించి పెక్కురు వైద్యులు పెక్కువిధముల ధరలను బ్రకటించుచు రానురాను ఇప్పటికి హిందూదేశవైద్యులు తులమును, నాలుగురూపాయిల కిచ్చుచున్నారు. ఇట్టి తక్కువధరకు మొట్టమొదట ఇచ్చినవారు ఢక్కానివాసులగు శక్తిఔషధాలయాధిపతులు. ప్రస్తుతము మనకు జర్మనీదేశము మకరధ్వజమును తులమును రెండురూపాయిలకే పంపుచున్నది. ఢక్కావారు తులమును నాలుగురూపాయిల కిచ్చుటతోడనే ఆంధ్రదేశమున దీనినిగూర్చి విశేషముగ విమర్శనలను జేయుటకు వైద్యులు మొదలిడిరి. ఇదియునుగాక శక్తిఔషధాలయాధిపతులు వారి ప్రకటనయందు దీనిని వారెట్లు చేయుచున్నారో వివరముగ వ్రాసి "దీనిని మకరధ్వజము గాదని రుజువుచేసినవారికి రు 500 బహుమతి యిచ్చెద" మని గూడ బ్రకటించిరి. ఇంతవరకును దీనిని గాదనువా రొక్కరును గానరైరి.

ఇట్టిస్థితిలో వైద్యసోదరులు ఈయౌషధరాజముయొక్క నిజస్థితి యెట్టిదని విచారించి నిర్ధారించుట ముఖ్యమగు సంగతి నిశ్చయము.

ఇట్టి యౌషధమునుగూర్చి గలుగు విచికిత్స యెట్టిదనగా, తులము రెండుమొదలు యేనుబది రూప్యములవరకు ఖరీదుండుటకు గారణ మేమి? ఇట్టి వ్యత్యాసమగు ధరలు గలిగి ఒకేపేరుతో ప్రచారములోనున్న యౌషధ మేకమేనా? విభిన్నమా? శాస్త్రమం దీపేరుగల యౌషధము లెన్ని రకములుగ నున్నవి? వాటివాటికి ప్రత్యే భేదములుగాని, విభిన్నగుణములుగాని యేమైనగలవా? సర్వవ్యాధిహరణక్షమ మెట్లయినది? అను సంశయంబు లుత్పన్నంబులగుట స్వాభావికము.

నాకు తెలిసినంతవరకు శాస్త్రానుసారముగ నిక్రింద చర్చించెదను. కావున వైద్యసోదరుల నెల్లరను సావకాశముగ చిత్తగింప గోరెదను.

కలకత్తానివాసులగు కవిరాజులుగాని, ఢక్కానివాసులగు వైద్యసంఘములవారుగాని, ఆంధ్రదేశమందలి కొందరు వైద్యులుగాని ప్రచురించుచున్న మకరధ్వజ మనునది ఇసుకమాదిరిగ పొడిగ నుండు రససిందూరభేదము. నగేంద్రనాథ సేనుగారు పండిన గాజుకుప్పెలలోనే మకరధ్వజమును బంపుచున్నారు. ఆ కుప్పెకు పైభాగమున నంటియున్న సిందూరరూపరసమే మకరధ్వజము. మరికొందరు "మకరధ్వజ" లేక "చంద్రోదయ" యోగమున జెప్పబడిన అనుపానవస్తువులను జేర్చి నూరిన పిష్టినిగాని, దానిని మాత్రల రూపమునగాని బంపుచున్నారు.

ఆయుర్వేదమున "మకరధ్వజము", "చంద్రోదయము", "షడ్గుణబలిజారితమకరధ్వజము", "సిద్ధమకరధ్వజము" నను పేరులతో కొలదిమార్పులతో గూడిన ఒకే యౌషధయోగము గానిపించుచున్నది. మరియు నాంధ్రదేశమున ప్రచారములోనున్న వైద్యచింతామణి, బసవరాజీయము అను గ్రంథములయందు ఫలశ్రుతియందు మాత్రము కొద్ది విభేదముగలిగి మకరధ్వజముతో సర్వవిధముల సమానమగు—సమానమేగాదు అభేదమగు—యోగమొకటి "చంద్రోదయ" మను పేరుతో విరాజిల్లుచున్నది. బసవరాజీయమున చంద్రోదయయోగమునకు చిట్టచివర "తంత్రాంతరే ప్రసిద్ధోఽయం మకరధ్వజనామతః" అని స్పష్టముగనే అభేదము నిరూపించబడినది. పూర్వగ్రంథములలోను, ఇటీవలి గ్రంథములలోనుగూడ మకరధ్వజమునకును, చంద్రోదయమునకును అభేదము చెప్పబడియుండుట యథార్థము. దీనిని సరిగ జూడక పోవుటచేతనే విచికిత్సకు కారణమైనది.

మకరధ్వజ మనుపేరుతో శాస్త్రమందు రెండుయోగములు మాత్రము పైవాటికన్నిటికి విలక్షణమైనవి గనుపించుచున్నవి. మనకు ప్రచారములోనున్న మకరధ్వజమునకు మాత్రము ఈయోగములు సంబంధించవు.

కావున క్రమముగ మకరధ్వజ మనుపేరుతో శాస్త్రమందు జెప్పబడిన యోగముల నన్నిటిని ఈక్రింద వ్రాయుదును:

భైషజ్యరత్నావళి—జ్వరాధికారము

మకరధ్వజము—షడ్గుణబలిజారితమకరధ్వజము

1\. శ్లో. పలమేకం సువర్ణస్య రసేంద్రస్య పలాష్టకం,
రసస్య ద్విగుణం గంధం కజ్జలీకృత్య యత్నతః.
కుమారికారసైః ర్భావ్యం కాచపాత్రే నిధాపయేత్,
వాలుయంత్రే చ సంస్థాప్య క్రమశ స్త్రిదినంపచేత్.
స్వాంగశీతం సమాదాయ పుష్పారుణరజస్సమమ్,
యవమాత్రం ప్రదాతవ్య మహివల్లీదలైస్సహ.
రసస్య షడ్గుణైర్గంధైః పూర్వవత్కజ్జలీకృతే,
భావితేపాచితే సమ్యక్ షడ్గుణో బలిజారితః.
విధివ త్సేవితో హ్యేష ముహూర్తమపి జీవయేత్,
ఏతదభ్యాసతశ్చైవ జరామరణనాశనమ్,
అనుపానవిశేషేణ కరోతి వివిధా న్గుణాన్.
జ్వరం త్రిదోషజం ఘోరం మందాగ్నిత్వ మరోచకం,
అన్యాంశ్చ వివిధాన్రోగాన్ నాశయేన్నాత్ర సంశయః.
కరోత్యగ్నిం బలం పుంసాం వలీపలితనాశనః,
మేధాయుఃకాంతిజననః కామోద్దీపనకృ న్మహాన్.
భాస్వజ్జ్యోతి ర్యథాభాతి కాచే నీలాదికే శుభే,
తథాఽనుపానభేదేన క్రియావా న్మకరధ్వజః.

ఈ యోగమున అనుపానవస్తువులను ఇతరయోగములలో జెప్పబడినరీతిని జెప్పక ఆయావ్యాధిశమనములగు ననుపానములతో వాడుకొనవలయునని చెప్పబడినది. దీనియందు స్వర్ణము 1 భాగము, రసము 8 భాగములు, గంధకము 16 భాగములు జేర్చి బాగుగ నూరి, కలబందరసముచే భావనజేసి గాజుకుప్పెలలో బెట్టి మూడుదినములు మంద. మధ్యగాఢాగ్నులచే వండి స్వాంగశీతలమున కుప్పెలనుదీసి అందుండు పుష్పారుణరజస్సమమగు నౌషధము (మకరధ్వజము)ను గ్రహించి అనుపానభేదములచే నుపయోగించిన సమస్తవ్యాధులును నశించుటయేగాక ఆసన్నమరణావస్థనుగూడ తప్పించి జరామరణములు లేకుండ జేయునని జెప్పబడినది. ఈ యోగమందే గంధకభాగమును రసమునకు రెండురెట్లకు బదులు ఆరురెట్లు జేర్చి వండినచో సిద్ధించు ద్రవ్యమునకు "షడ్గుణ-బలిజారిత మకరధ్వజ" మనిపేరు.

చంద్రోదయము

2\. శ్లో. పలంమృదు స్వర్ణదళం రసేంద్రాత్పలాష్టకం షోడశ గంధకస్య,
శోణైస్సుకార్పాసభవ ప్రసూనైః సర్వం విమర్ద్యాఽథ కుమారికాద్భిః.
తత్కాచకుంభేనిహితంసుగాఢే మృత్కర్పటైర్దివసత్రయంచ,
పచేత్క్రమాగ్నౌ సికతాఖ్యయంత్రే తతో రజః పల్లవరాగరమ్యమ్.
నిగృహ్యచైతస్యపలంపలాని చత్వారికర్పూరరజస్తథైవ
జాతీఫలంసోషణ మింద్రపుష్పం కస్తూరికాయా ఇహశాణ ఏకం
చంద్రోదయోనామ రసోఽయంకథితో స్వాదుర్భుక్తోఽహివల్లీదళమధ్యవర్తీ
మదోన్మదానాం ప్రమదాశతానాం గర్వాధికత్వం శ్లథయత్యకాండే
ఘృతంఘనీభూతమతీవదుగ్ధం మృదూని మాంసాని సమండకాని
మాషాన్నపిష్టాని భవంతి పథ్యాన్యానందదాంగస్య పరాణిచాఽత్ర
వలీపలితనాశన స్తనుకృతాం నయస్తంభనః
సమస్తగదఖండనః ప్రమదగర్వసంచాననః
గృహేఽపి గృహమేధినాం వసతి యస్య చంద్రోదయః
సపంచశరదర్పితో మృగదృశాం భవే ద్వల్లభః.

ఈ యోగమునందు మొదటియోగమున జెప్పబడిన విధముననే భాగములు జెప్పబడినవి. మర్దనవిధానమునందుమాత్రము శోణకార్పాసపుష్పములచేగూడ మర్దించవలయునని అధికముగ జెప్పబడినది. మొదటియోగమున రెట్టింపు గంధకము గలుపగా సిద్ధించునదియును, ఈ యోగములలో సిద్ధించునదియు ఒకటే మకరధ్వజ మొక్కటే. కాని ఔషధమును దేనియు గలుపకనే తమలపాకులతో సేవించవలయునని మొదటియోగమందును, ఔషధము పలమునకు నాలుగురెట్లు పచ్చకర్పూరము, జాజికాయ, మిరియములు, లవంగములు గలసి నాలుగురెట్లును, కస్తూరి శాణప్రమాణమును గలిపి బాగుగ నూరిన పిష్టిని తమలపాకులతో సేవించవలయునిదియును భేదము గ జెప్పగ, పేరిననెయ్యి, పాలు, మృదువగు మాంసము, మండము, మినుపపిండి మొదలగు సంతోషజనకములగు నాహారములను సేవించవలయుననియు విశేషముగ నియ్యది ధ్వజభంగమున నుపయోగించునని జెప్పబడినది.

మకరధ్వజము

3\. శ్లో. స్వర్ణాచ్చ ష్టగుణం సూతం మర్దయే త్రికంధకైః
రక్తకార్పాసకుసుమైః కుమార్యాశ్చ ద్రవైర్మర్దయేత్
శుష్కం కాచఘటే రుద్ధ్వా వాలుకాయంత్రగం పచేత్
భస్మకుర్యా ద్రసేంద్రస్య నాగార్జునోదితంమహత్
భాగోస్య భాగాశ్చత్వారః కర్పూరస్య సుశోభనాః
లవంగం మరిచం జాతీఫలం కర్పూరం న త్రయా
మేలయే న్మృగనాభించ గద్యానకమితంతతః
శ్లక్ష్ణపిష్టో రసో నామజాయతే మకరధ్వజః
వల్లం వల్లద్వయంవాఽపి తాంబూలీదళసంయుతమ్

భక్షయేన్మధురంస్నిగ్ధం మృదుమాంస మవాతలమ్
శృతశీతంసితాయుక్తంముగ్ధంగో భసమాజ్యకమ్
మధ్యాడ్యం పిష్ట మపరం మద్యాని వివిధానిచ
కరోత్యగ్నింబలం పుంసాం వలీపలిత నాశనః
మేధాయుఃకాంతిజననః కామోద్దీపనకృన్మహాన్
అభ్యాసా త్సాధక స్త్రీణాం శతం గచ్ఛతి నిత్యశః
రతికాలే రతాంతేచ పునస్సేవ్యో రసాయనః
కృత్రిమంస్థావరవిషంజంగమం విషవారిచ
నవికారాయభవతి సాధకానాంచ సత్వరాత్
మృత్యుంజయో యథాఽభ్యాసాన్మృత్యుంజయతి దేహినామ్
తథాఽయంసాధకేంద్రస్య జరామరణనాశనమ్.

ఈ యోగమున మర్దనాదికము, అనుపానవస్తువులు, వంట అన్నియును రెండవ యోగమగు చంద్రోదయయోగమున చెప్పబడిన విధముననే చెప్పబడినవి. ఆ చంద్రోదయయోగమున అనుపానవస్తువులతో గలిపి నూరిన పిష్టికి చంద్రోదయ మనియును, ఈ యోగమున అట్టిపిష్టికే మకరధ్వజమనియును నామకరణము చేయబడినది. తక్కిన ఫలశ్రుతియందు స్వల్పవిభేదముమాత్రమే గలదు. వస్తుసమ్మేళనమున గంధకము రసమునకు మూడురెట్లు చెప్పబడినది. దీనిని రతికాలమందును, రతాంతమందున్నుగూడ సేవించవలయునని చెప్పుటచే వాజీకరణమున నెక్కువగ నుపయోగించుదురు.

రసేంద్రచింతామణి

చంద్రోదయము, మకరధ్వజము

4. శ్లో. "పలంమృదు స్వర్ణదలం" అని ప్రారంభించి ఔషధ నిష్పత్తి పూర్తివరకును రెండవ యోగమగు చంద్రోదయయోగమే వ్రాయబడి పిమ్మట ఫలశ్రుతియందు రెండవ యోగముకంటె విశేషముగ మూడవ యోగమందు వ్రాయబడినదే యీయోగమందు గూడ వ్రాయబడినది. చిట్టచివరన చిన్న వ్యాఖ్యానము గూడ యీక్రింది వ్రాసిన విధమున వ్రాయబడియున్నది: "ఇంద్రపుష్పం = లవంగం, ఉక్తపరిమాణ ముపలక్షణం. దాక్షిణాత్యాః శోణకార్పాసపుష్ప ద్రవమేవ గృహ్ణంతి. అస్యై నిర్వృంతం పుష్పైరేవ యానదార్ద్రత్వం మర్దయంతి. ఉభయత్రైవ నిష్పత్తే రదోషః, శాస్త్రాంతరేఽస్య మకరధ్వజో నామ". ఇచ్చట స్పష్టముగ నాంధ్రలోకమున చిరకాలముగ వాడుకయందుగల చంద్రోదయమే మకరధ్వజమని చెప్పబడియున్నది.

రసరత్నాకరము

చంద్రోదయము

5. శ్లో. "పలంమృదుస్వర్ణదళం" అని ప్రారంభించి నాల్గవయోగమునే వ్రాసి చిట్టచివరగల వ్యాఖ్యానమును "ఇంద్రపుష్పం లవంగం స్యాత్కార్పాసకుసుమద్రవం, తంత్రాంతరే ప్రసిద్ధోఽయం మకరధ్వజ నామతః." అని శ్లోకరూపమున వ్రాసినాడు. ఇచ్చటగూడ చంద్రోదయమకరధ్వజములకు అభేదమే.

యోగరత్నాకరము

చంద్రోదయము

6. శ్లో. "పలం మృదుస్వర్ణదళం" అని ప్రారంభించి సర్వమును రెండవ యోగప్రకారమే వ్రాసినాడు. కాని "తతోరసః పల్లవరాగరమ్యః సౌవర్ణ మేత త్సకలామయఘ్నం, సర్వేషు యోగేషుచ యోజనీయం."—

ఈ యోగప్రకారము వంటను జేయగా సిద్ధించునది సువర్ణమయమగు రసమనియును నయ్యది చిగురుటాకువంటి వర్ణమును గలిగి యుండుననియును, దీనిని సమస్తయోగములయందును జేర్చుకొనవచ్చుననియును చెప్పబడియున్నది. పిమ్మట నీరసమందు అనుపాన వస్తువులను జేర్చి నూరిన పిష్టికే చంద్రోదయమను పేరు నిచ్చినాడు.

సిద్ధ మకరధ్వజము

7. శ్లో. పలమానంరసం సమ్యగ్బహుసంస్కారసంస్కృతం
తథాపలద్వయంగంధం శుద్ధంహేమ్నోఽక్షికం
శైలాసాచలనంఘోరే సుదృఢే కాచకూపికే
శోణప్రస్తరజే ఖల్వే సర్వంసంస్థాప్యమిశ్రయేత్
మర్దయేద్యత్నతో వైద్యో యామానష్టౌనిరంతరం
రక్తకార్పాసపుష్పస్య శ్వేతాంకోటఫలస్యచ
కుమార్యాశ్చరసైస్సమ్యగ్భావయిత్వాపృథక్పృథక్
స్థాపయిత్వాకాచకూపీమధ్యేసర్వం ప్రయత్నతః
రక్తాంగసాలసరలఖుగిగ(?)ఫలోద్భవాం
కాష్ఠేనాఽన్యతి మేషైన నీరసేన ప్రతాపయేత్
మృదునాఽనలయోగేన ప్రాగ్యామద్వితయంపచేత్
పునర్యామద్వయంపాచ్యం మధ్యతాపేనవహ్నినా
అగ్నినా ప్రఖరేణైవ తతోయామద్వయంపచేత్
భూయోమందాగ్నినాపాచ్య మవశిష్టద్వియామకం
స్వాంగశీతముద్ధృత్య నవచూతదలోపమం
భంగురంలోహితంపిష్ట్వా దాడింబకుసుమోపమం
తతోఽనతార్యగంధేన ద్విగుణేనవిమర్దయేత్
భావయేత్పూర్వవద్భూయః పాచయేచ్చప్రయత్నతః
ఏవంవారద్వయంకుర్యాత్ సమ్యగౌషధసిద్ధయే
సన్నిపాతంజ్వరంఘోరం మందాగ్నిత్వమరోచకం
ఆమశూలంకటీశూలం హృచ్ఛూలంపక్తిశూలకం
కాసంశ్వాసంచయక్ష్మాణం శూలంకుష్ఠంచశోషకం

రోగానాం(శ్ర)ధ్వద్ధించ తథా౽తీసార మేవచ
పదంక్షవాతోత్థం చిరజంతులజంతథా
నాడీవ్రణం వ్రణం ఘోరం గుదామయభగందరా
నాయుం బహువిధం హంతి ధ్వజభంగం విశేషతః
సేవనాదస్య నశ్యంతి సర్వేరోగా నసంశయః
రోత్యగ్నిం బలం వీర్యం వలీపలితనాశనః
విధివత్సేవితో హ్యేష ముహూర్తమపి శీఘ్రయేత్
స్వేచ్ఛాచారవిహారో౽పి నకదాచిద్విపద్యతే
మేధాయుః కాంతిజననః కామోద్దీపనకృన్మహాన్
వృద్ధో౽పి తరుణస్పర్ధీ స్త్రీషుచా౽పి వృషాయతే
సేవనాదస్య సమ్రాజో గచ్ఛంతి ప్రమదాశతం
త్రైలోక్యశుభసంశ్రమ దేవదేవ మహాత్మనం
మృత్యుంజయో యథా౽భ్యాసా న్మృత్యుం జయతి దేహినాం
తథా౽యం సాధకేంద్రస్య జరామరణనాశనః
స్వయం త్రైలోక్యనాథేన త్రైలోక్యహిత మిచ్ఛతా
సమర్పితో౽యం సిద్ధేభ్యః కరుణార్ద్రీకృతేయతః
అతో౽యం భువనేఖ్యాతః శ్రీసిద్ధమకరధ్వజః
భాస్వాన్ యథా కాలమోహం హంతి కేసరీ కరిణం యథా
తూలసంఘం యథా వహ్నిః తథారోగా నసౌ వారయేత్.

ఈ యోగమందు స్వర్ణమునకు రెట్టింపు మాత్రమే బహుసం
స్కారసంస్కృతమగు రసమును జేర్చవలయుననియును, ఊడుగు
చెట్ల రసముచే కూడ భావనను జేయవలయుననియు, ఎనిమిది జాము
లోనే వంటను ముగించి తిరిగి ఔషధమందు గంధకమును గలుపుచు
రి రెండుమారులుగూడ పైవిధముననే భావనాదికము, పాచనమును
యువలయుననియును, అట్లు చేయగా సిద్ధించిన రససిందూరమునకే
సిద్ధమకరధ్వజమని పేరనియును జెప్పబడినది. ప్రక్రియాభేదము,
యోగభేదము, ఫలశ్రుతి-వీటియందు కొలది మార్పు. ఇంతియే గాని ఇయ్య
ది యు పైయోగముల మాదిరిగే

ఈ యేడు యోగములు గాక మరి రెండు యోగములు మకర
ధ్వజమను పేరుతో గలవు. వాటినిగూడ వ్రాయుదును:

మకరధ్వజము

1. శ్లో. సిందూరం హేమలోహం చ దేవపుష్పం సచంద్రకం
జాతీఫలం మృగమదం చైకత్ర పరిమర్దయేత్
పర్ణాంభసా తతః కుర్యా ద్వటికాం వల్లసమ్మితాం
సేవితశ్చాగపయసా ప్రమేహాన్ నాశయేత్తథా
క్లైబ్యం ధాతుక్షయం శ్వాసం జీర్ణం చ విషమజ్వరం
నసో౽యం కుపరోక్తార్ణం మకరధ్వజసంజ్ఞకః.

దీనియందు స్వర్ణభస్మము, లోహభస్మము, సిందూరము వీటి
మూటి సమూహమున మిరియములను దీసివేసిన మకరధ్వజ (చంద్రో
దయ) మందలి అనుపాన వస్తువులు జేర్చబడినవి. ఇయ్యది మనము వాడు
చుండు మకరధ్వజముగాదు.

రసరత్నాకరము-రసాయన ఖండము

మకరధ్వజము

9 శ్లో. రాజహేమార్క నూతాభ్ర లోహభస్మక్రమోత్తరం
సర్వంకన్యాద్రవైర్మర్ద్యం శాల్మల్యాశ్చద్రవైస్త్ర్యహం
తద్వృద్ధ్వాకాచకుప్యాంతః వాలుకాయంత్రయాంపచేత్
తత్కల్కం ముశలీక్వాథై ర్వ్యాఘ్రకంక్షీరసంయుతైః
గిసైకం మర్దయేత్తత్వే రుధ్వాతద్భాండకేపుటేత్
యామా దుద్ధృత్య సంచూర్ణ్యం సితాకృష్ణాత్రిజాతకైః
సమైస్సమం విమిశ్రా౽థ మాషైకం భక్షయేత్సదా
మాగదీముశలీయష్టి వానరీబీజక రసమం
చూర్ణం సితాజ్యగోక్షీరైః పలార్థం పాయయే దను
కామినీనాం సహస్రైకం రమమాణో నముహ్యతి
సేవనాద్దృఢకాయస్స్యాత్ ద్రసో౽యం మకరధ్వజః.

ఈ యోగము గూడ ప్రకృత చికిత్సలోనిదిగాదు. ఈ కడపటి
రెండు యోగములుగాక మిగిలిన యేడు యోగములలో మూడవ యోగ
మందు గంధకము రసమునకు మూడురెట్లు గలపబడినది. ఏడవ యోగ
మందు భాగములన్నియు భిన్నములే. వంటగూడ భిన్నమే కాని ఔషధ
మున్మాత్రము తక్కిన యోగముల మాదిరిదే సిద్ధించును. "త్రిగుణే గంధకే
జీర్ణే కామినీదర్పనాశనః" అని జెప్పబడుటచే వాజీకరణముకొరకు
జెప్పబడిన మూడవ యోగమందు గంధకమును మూడురెట్లు గలుపుట
యుక్తమే. సిద్ధమకరధ్వజ యోగమున మూడువంటలు చెప్పుటచే
షడ్గుణగంధకము జారణకాగలదు. ఈవిధముననే షడ్గుణబలిజారిత
మకరధ్వజమునుగూడ షడ్గుణగంధకమును గలిపి యేకముగ ఒకవంటనే
గాని, సిద్ధమకరధ్వజము మాదిరిగ మూడువంటలను గాని జేయవచ్చును.
ఈ యౌషధమునకు ఇట్టి ప్రభావముగలుగుటకు గల కారణమేమో
శాస్త్రప్రమాణములవలన స్థిరపరచుట ఆవశ్యకము. కావున దానినిగురిం
చియే యిందు వ్రాయుదును.

"యస్యరోగస్య యోయోగ స్తేనైవ సహ యోజితః,
రసేంద్రోహరతే వ్యాధీన్ నరకుంజరవాజినాం."

రసము యోగవాహియగుటచే ఆయావ్యాధులకు జెప్పబడిన
ఔషధయోగములలో విధిప్రకారము సిద్ధము జేయబడిన రసమును గలి
పిన ఆయా వ్యాధులను తప్పక పోగొడచును. ఇట్లు జెప్పుటచే రస
సంస్కారాదులు ముఖ్యమనుట నిశ్చయము.

సాధారణముగ నౌషధాదులయం దుపయోగించు పారదమునకు నైసర్గికౌపాధికదోషములు హరించుటకును, వ్యాధిహరణక్షమము కొరకును రసశాస్త్రములందు స్వేదన, మర్దన, మూర్ఛన, ఉత్థాపన, పాతన (ఊర్ధ్వపాతన అధఃపాతన తిర్యక్పాతనములు) బోధన, నియమన, సందీపన, అనువాసన ములను తొమ్మిది సంస్కారములను రసమునకు జేయవలయునని కొందరును, దీపనాంతము వరకు యెనిమిదింటిని జేయవలయునని మరికొందరును జెప్పిరి. ఇట్లు సంస్కారములను జేసినచో మొదట బెట్టిన రసములో యెనిమిదవ వంతు మిగులు ననిరి. ఎట్లనగా, రస రత్నాకరమున—

"స్వేదనాదినవకర్మసంస్కృత స్సప్తకంచుకవివర్జితో భవేత్
అష్టమాంశఅవశిష్యతే తదా శుద్ధసూత ఇతికథ్యతేబుధైః" — అని

ఇకరసాయనము కొరకు రసమును జేయునప్పుడు పదునెనిమిది సంస్కారములు కొందరును, అనువాసనమునుగూడ జెప్పినవారు పంతొమ్మిది సంస్కారములును జేయవలయునని జెప్పిరి.

"సూతస్యాఽష్టౌచసంస్కారాః కథితా దేహకర్మణి,
తథాదశకర్మాణి దేహలోహకరాణిహి"

ఔషధాదులయం దుపయోగించు రసమునకు యెనిమిది సంస్కారములును దేహలోహకరముకొరకు మిగిలిన పదిసంస్కారములును జేయవలయును.

రసమునకు ఇన్ని సంస్కారములను జేయ నసమర్థులకొరకు మరియొక ప్రక్రియ జెప్పబడినది:

1. "అథవా దరదాకృష్టం స్విన్నం లవణాంబుభిస్తు డోలాయాం
రస మాదాయ యథేచ్ఛం కర్తవ్యస్తేనశైవజోయోగః"

2. "అథవాగ్రాహయే త్సూతం దరదా త్తన్నిగద్యతే,
కంచుకైర్నాగవంగాద్యై ర్విముక్తో రసకర్మణి
హింగులాకృష్టసూతస్తు జీర్ణ గంధసమోగుణైః."

3. "నింబూరసేనసంపిష్టా త్ప్రిహరందరదాద్ధృతం,
ఊర్ధ్వపాతనయంత్రేణ సంగ్రాహ్యోనిర్మలోరసః"

4. "అఖిలశోధవరేణచవై యథా సకలకంచుకదోషవివర్జితః,
బహులదోషహరోఽపిభవేత్తథా భవతిశుద్ధతమో దరదోద్భవః"

5. "హింగులా దుద్ధృతస్సూతో భవేద్వా దోషవర్జితః"

6. "యథాషడ్గుణగంధేన జారితోరసరాజకః,
దరదాకర్షితస్సూతో గుణైరేవంవిధో భవేత్."

రసమునకు గంధకజారణాంతములగు సంస్కారములను జేయ నక్కరలేకయే పైన వ్రాసినప్రకారము దరదమునుండి ఊర్ధ్వపాతనమువలన రసమును గ్రహించిన షడ్గుణగంధకజారితరసముతో సమానగుణరసము సిద్ధించునని చెప్పబడినది.

దరదాకృష్టరసముగాక రసమునే గ్రహించి స్వేదనాదినవ సంస్కారములను జేసినచో అట్టిరసమునకు షడ్గుణగంధకజారణ తప్పక జేయవలయుననియు అట్లు జేయబడని రసమునకు రోగహరణము శక్తిగలుగదనియును జెప్పబడినది. రసమాధవమం దిట్లు గలదు:

"గంధకజారణారహిత స్సంశుద్ధోఽపిరసోయోగేషునయోజ్యః గదహంతృత్వశక్త్యనుపయాత్."

"రసగుణబలిజారణం వినాఽయం నఖలు రుజాం హరణక్షమో రసేంద్రః"

రసము శుద్ధమైనదైనను గంధకజారణ జేయబడనిచో రోగహరణసామర్థ్యము గలుగదు గావున యోగములయందు పయోగించ గూడదు.

రసమునకు ఆరురెట్ల గంధకమును జారణను జేయనిచో రసము రోగములను బోగొట్టజాలదు.

గంధకజారణాఫల మీక్రిందివిధమున శివాగమమున గలదు:

1. "తుల్యేతుగంధకేజీర్ణే శుద్ధాచ్ఛతగుణోరసః,
ద్విగుణేగంధకేజీర్ణే సర్వథా సర్వకుష్ఠహా.
త్రిగుణేగంధకేజీర్ణే సర్వజాడ్యవినాశనః,
చతుర్గుణేతత్రజీర్ణే వలీపలితనాశనః.
గంధేపంచగుణేజీర్ణే క్షయక్షయకరోరసః,
షడ్గుణేగంధకేజీర్ణే సర్వరోగహరోరసః"—

2. మతభేదము—
"సమేగంధేతురోగఘ్నో ద్విగుణే రాజయక్ష్మనుత్
జీర్ణతుత్రిగుణేగంధే కామినీదర్పనాశనః,
చతుర్గుణేతు తేజస్వీ సర్వశాస్త్రవిశారదః
భవేత్పంచగుణేసిద్ధః షడ్గుణే మృత్యుజి ద్భవేత్."—

ఇట్టి శాస్త్రము ననుసరించియే పూర్వమునుండియు నాంధ్రదేశమున "షడ్గుణము" అనుపేరుతో రసమునకు ఆరురెట్ల గంధకమును గలిపి వాలుకాయంత్రమున మందమధ్యగాఢాగ్నులచే క్రమముగ మూడుదినములు వండి స్వాంగశీతలమున సిందూరరూపమున కుప్పెకు పైభాగమున నంటియుండు రసమును గ్రహించుటయు, అట్టిరసమును బహుసులభముగ అనుపానభేదములచే అనేకవ్యాధులయందు వాడుచుండుటయును ప్రసిద్ధమే. రసమునకు షడ్గుణగంధకజారణను జేయుటచేతనే ఆయౌషధమునకు షడ్గుణమని పేరువచ్చినది.

హింగులాకృష్టరసము గంధజారితరసముతో సమానగుణములు గలదని పూర్వము జెప్పిన శాస్త్రము ననుసరించియే మనవారు యోగములయందు హింగులోద్ధృతరసము నుపయోగించుచున్నారు.

కాని మన ముపయోగించు హింగుళము కృత్రిమముగాని అకృ
ం గాదు. ఆవిధానమునంతను చివర వ్రాయుదును.

అష్టావిశసంస్కారములు జేయబడిన రసమును క్షేత్రీకరణ
కముగ శరీరక్రామణ (సేవన)ను జేసినచో జరామృత్యు
(లుగనేరవని జెప్పిన మాధవాచార్యులవారు,

"యది కేవలం రోగఘ్నేచ్ఛాచే త్స్వేదనాదిదీపనాంతై
ర్కారై రసం సంశోధ్య ప్రోక్తవిధినా గంధకేన మూర్ఛయిత్వా మాత్ర
య్యయోగేన సంసేవ్యో యావదారోగ్యం."

రసాయనముకొరకుగాక కేవల రోగహరణముకొరకు
ను సేవించవలసినచో స్వేదనాదిదీపనాంతములగు
కారములను జేసినపిమ్మట షడ్గుణగంధకజారణవిధి ననుసరించి
ను మూర్ఛనందించి ("అవ్యభిచరితవ్యాధిఘాతకత్వం మూర్ఛనా"
నకు తప్పక వ్యాధులను హరించుశక్తి గలుగుటయే మూర్ఛన
మును. రసమునకు ఆరు రెట్లు గంధకమును గలిపి గాజుకుప్పె
బోసి విధిప్రకారము వాలుకాయంత్రమున నుండినచో కుప్పెల
గమున నంటియుండు సింధూరరూపరసమే మూర్ఛితరస మన
ు. దీనికే మన ఆంధ్రదేశమున షడ్గుణమనిపేరు) దేశకాలబలా
ననుసరించి ప్రమాణానుసరణిని భక్షించి పథ్యము నాచరించుచు
గ్యము గలుగువరకును సేవించవలయునని జెప్పిరి. ఇట్టి షడ్గు
ను తిరిగి యూర్ధ్వపాతమున వండిన జారితరసము సిద్ధించును.
కజారణావిధాన మనేకరీతులుగ నున్నది. భూధరయంత్రము,
యంత్రము, వాలుకాయంత్రము మొదలగు వాటివలన జారణను
దురు. వాటినన్నిటి నిచ్చట వ్రాయుట విస్తరభీతిచే మానితిని.

"ఆరోటకమంతరేణ హింగుల గంధకాభ్యాంపిష్టాభ్యామపి సింధూర
రసస్సంపాద్యః"

"యది రససింధూరం స్యాత్తదోర్ధ్వపాతనేన హింగుళవన్ని
ష్కాసయేత్"

శుద్ధరసములేనిచో హింగుళమును, గంధకమును గలిపి పిష్టినిజేసి
దివలన వాలుకాయంత్రముచే సింధూరమును జేయవలయును.

రససింధూరము సిద్ధించినపిమ్మట హింగుళమువలన పాతనా
ంత్రముచే రసమును గ్రహించినట్లె సింధూరమువలనగూడ రస
ను గ్రహించవలయును. అని చెప్పినందున సుగమోపాయమును
త్రమే పైన వ్రాసినాడను. గురూపదేశ మెట్టిదనగా—

"అథరసాదౌ పాకావలేహగుటికా మార్గాదౌవా రసయోగే
గాతే యథావచనం సంశుద్ధో మూర్ఛితో గంధజీర్ణో హేమాది
గ్రోవా మృతో ఒమృతో వా రసో యోజ్య ఇతి గురుసంకేతః" అని.

ఇట్లుచెప్పబడుటచే షడ్గుణగంధకజారణను జేయబడని రసమును
సంథాదులయందు దుపయోగించగూడదనుట స్పష్టము. మరియు—

"అథరసాయనగుణేచ్ఛాచే ద్గంధకజారణోత్తరం హేమాభ్రస
త్వాది యథావిధనం గంధకజారణోత్థితే రసే ప్రోక్తవిధినాసంసాధ్య,
జార్య, మారణవిధినా హత్వా మాత్రయా క్షేత్రీకరణపూర్వకం పథ్య
యోగేన మండలావధి, షణ్మాసం, వర్షైకం, ద్వివర్షం, త్రివర్షంవా సం
సేవ్యః, తదా తదుక్తఫల మాప్నోతి. యావజ్జీవంసేవ్యోవా సంపత్తి
శ్చేత్. యద్వాయథావకాశం పౌనఃపున్యేనసంసేవ్యః"

రసాయనము(యజ్జరావ్యాధినాశి తద్రసాయనం)ను జేసుకొ
నువెడల విధిప్రకారము స్వేదనాదినవకర్మసంస్కృతమగు రసమునకు
షడ్గుణగంధకజారణనుజేసి తన ఐశ్వర్యమునకు తగురీతిని బంగా
రము, అభ్రకసత్వము మొదలగువాటిని ఆ గంధజారితోత్థితరసమున
జారణావిధానమున జీర్ణింపజేసి అట్టిరసమును మారణవిధానమున
ఊర్ధ్వభస్మగగాని, తలభస్మగగాని జేసి రసభక్షణ కనువగురీతిని క్షేత్రీ
కరణమును జేసుకొనిన శరీరముగలవాడై విధిప్రకారము పథ్యము
నాచరించుచు నలువదిదినములుగాని, ఆరుమాసములుగాని, ఒక వత్స
రముగాని, రెండు వత్సరములుగాని, మూడువత్సరములుగాని సేవించ
వలయును. ఇట్లుజేసిన రసాయనయోగోక్తఫలములను బొందును.
లక్ష్మీకటాక్షమున్నచో యావజ్జీవము సేవింపవచ్చును. లేనిచో తనకు
అనుగునవు డెల్లను తిరిగి తిరిగి సేవింపవచ్చును.

మన కిచ్చట చర్చలోనున్న "మకరధ్వజము" రసాయనము
గాని వేరుగాదు. దీనియందు జేర్చు రసము గంధజారితమైనది గావల
యును. అట్టిరసమునకు స్వర్ణమును జారణజేసి దానిచే యోగోక్తము
గ భాగములను గల్పించి యథావిధిగ రసాయనమును తయారుజేసినచో
యోగోక్తఫలముల నిచ్చును.

మనవారు జేయుచుండు మకరధ్వజమున స్వర్ణము జీర్ణమగుట
లేదు. బంగారము, రసము, గంధకము ఈమూటిని యోగోక్తముగ గలిపి
విధిప్రకారము మర్దనాదికమునుజేసి, గాజుకుప్పెలలోబోసి, వాలుకా
యంత్రమున వండినచో గంధక మెగిరిపోవును. బంగారము కుప్పెకు
అడుగుభాగమున నిలుచును. రసము కుప్పెకుపైభాగమున నంటుకొ
నును. పైభాగమున నంటియుండు రసము సింధూరరూపమున నుం
డును. దీనినే మకరధ్వజమని కొందరును, దీనియందు కొన్ని యోగ
ములలో జెప్పినరీతిని అనుపానవస్తువులనుగూడ గలిపి నూరినపిష్టిని మక
రధ్వజమనియు, ఈ సింధూరమును, అడుగుననిల్చిన స్వర్ణమును, అను
పానవస్తువులనుగూడ గలిపి నూరిన పిష్టిని చంద్రోదయమనియు, మరి
కొందరును వాడుచున్నారు.

రసమును ఊర్ధ్వభస్మముగ గాని, తలభస్మగగాని జేయుటకు
ముందు రసమునకు స్వర్ణజారణమును తప్పక జేయవలయును.

"అజీర్ణంతు అబీజంతుసూతకం యస్తుఘాతయేత్,
బ్రహ్మహా స దురాచారీ మమద్రోహీ మహేశ్వరి"

గంధకజారణచేయబడనట్టియు, స్వర్ణజారితము గానట్టియు రసమును యెవడు మారణనుజేయునో అట్టివాడు బ్రహ్మహత్య జేసిన పాపమును బొందును. వాడు దురాచారి, శివద్రోహియు నగును. అని మహేశ్వరుడు పార్వతితో జెప్పినట్లు శివాగమమున గలదు.

"గంధకజారణ మాదౌకుర్యాత్పశ్చాజ్జారణం సువర్ణస్య"

"రసగుణబలిజారణం వినా ఓయంనఖలురుజాంహరణక్షమోరసేంద్రః నజలదకలధౌతపాకహీనస్స్పృశతి రసాయనతా మితి ప్రతిజ్ఞా"

"రసస్తు పాదాంశసువర్ణజీర్ణః పిష్టీకృతో గంధకయోగతశ్చ తుల్యాంశగంధైః పుటితః క్రమేణ నిర్బీజనామాసకలామయఘ్నః"

"బీడీకృతై రభ్రకసత్వహేమతారార్కకాంతైః పరిజారితోయః హత స్తతష్షడ్గుణగంధకేన సబీజబద్ధో విపులప్రభావః"—

రసాయనమును జేయునప్పుడు గంధకజారణానంతరమున స్వర్ణజారణమును జేయవలయునని జెప్పినదానిని దృఢపరచుటకే యీ పైన వ్రాసినది వ్రాయుటకు కారణమైనది.

"శుద్ధం స్వర్ణం చ రౌప్యంచ బీజ మిత్యభిధీయతే"

శుద్ధములగు స్వర్ణరజతములకు బీజమని పేరు. గంధకజారణోత్తరమున స్వర్ణజారణమును జేసినచో రసము ముఖముగలదై సర్వలోహములను భక్షించుశక్తి గలదగును గావున ముఖకరణముకొరకు స్వర్ణజారణమును తప్పక జేయవలయును. జారణము సముఖమనియు, నిర్ముఖమనియు రెండువిధములు. రసమందు భాగప్రకారము బీజమునుగలిపి జారణనుజేయుట నిర్ముఖజారణము, రసమందు అరువదినాల్గవ భాగము శుద్ధస్వర్ణమునుగలిపి జారణజేసిన సముఖజారణము నబడును. ఇట్లు సముఖజారణమును జేసినచో రసము ముఖముగలదై లోహాదులను భక్షించుశక్తి గలదగును.

దీని కనువాదము:

"సముఖా నిర్ముఖాచేతి జారణా ద్వివిధా పునః
నిర్ముఖా జారణాప్రోక్తా బీజాదానేన భాగతః
చతుష్షష్ట్యంశతో బీజప్రక్షేపో ముఖ ముచ్యతే
ఏవంకృతే రసో గ్రాసలోలుపో ముఖవాన్ భవేత్.

కఠినాన్యపిలోహాని క్షమోభవతి భక్షితుం
ఇయంహిసముఖా ప్రోక్తాచారణా మృగచారిణా"

—రసవాగ్భటము.

యోగోక్తములగు భాగముల ప్రకారము రసమందు బీజమును గలుపుట నిర్ముఖజారణ మనబడును. సముఖజారణావిధాన మెట్లనగా,

"చతుష్షష్ట్యంశకః పూర్వోద్వాత్రింశాంశో ద్వితీయకః
తృతీయష్షోడశాంశస్తు చతుర్థో ఓష్టాంశఏవచ."

మొట్టమొదట రసమునకు 64 వ భాగము స్వర్ణమును ముందు జెప్పబోవురీతిని జారణమునుజేసి ఆ స్వర్ణము రసమందు జీర్ణమైనదని తెలుసుకొనిన పిమ్మట తిరిగి 32 వ వంతుస్వర్ణమును జారణచేయవలయును. ఇట్లే 16 వ వంతును పిమ్మట 8 వ వంతును స్వర్ణమును రసమందు జారణను చేయవలయును. ఇట్లుచేసినచో రసములో నాల్గవభాగము స్వర్ణమును జీర్ణింపజేయవలయునని పైన వ్రాసిన శాస్త్రానుసారముగ కొంచెముతక్కువగ నాల్గవవంతు స్వర్ణము జారితమగును. (తులము రసమునకు కాని తక్కువ పావలాయెత్తుస్వర్ణము జారితమగును)

"అన్యత్తు దుర్ఘరత్వాన్న లిఖితం" అని స్పష్టముగ రసమాధవమున జెప్పియుండుటచేతను, తాను గురుముఖమున స్వయముగ జేసి జూచిన దానినే వ్రాసినానని మాధవాచార్యులు జెప్పియున్నందునను రసమందు స్వర్ణము పాదాంశముకంటె యెక్కువ జీర్ణముగాదని నిశ్చయముగ నమ్మవలయును.

రసమందు స్వర్ణమును జీర్ణింపజేయు టెట్లనగా,

"చతుష్షష్ట్యంశకం హేమపత్రం మాయూరమాయునా
విలిప్తం తప్తఖల్వస్థే రసే దత్వా విమర్దయేత్
గనం జంబీరతోయేన గ్రాసేగ్రాసేత్వయం విధిః
శనైస్సంస్వేదయేద్భూర్జబధ్వాసపటుకాంజికే
భాండకే త్రిదినంసూతం జీర్ణ స్వర్ణంసముద్ధరేత్
అధిక స్తోలిత శ్చేత్స్యాత్పున స్స్వేద్యస్సమావధి
ద్వాత్రింశత్షోడశాష్టాంశక్రమేణావసు జారయేత్"

నెమలిచేదుచే పూతబెట్టబడిన అతిమృదువులగు బంగారురేకులను రసమునకు 64 వ భాగమును గ్రహించి వీటిని తప్తఖల్వస్థమగు రసమున గలిపి ఒకదినమంతయు నిమ్మపండ్లరసముచే మర్దించిన యీ రసమును భూర్జరపత్రములయందు బంధించి సైంధవలవణముతో గూడిన కాంజికమందు మూడుదినములు స్వేదనముజేసి జీర్ణస్వర్ణమగు ఆరసమును దీసితూచినచో గ్రాసమానము హరించి రసప్రమాణము మాత్రమే తూగవలయును. అట్లుగాక రసప్రమాణముకంటె హెచ్చుతూనికవచ్చినచో స్వర్ణమంతయు రసగర్భమున పూర్ణముగ జీర్ణముగాలేదని గుర్తెరింగి పూర్ణముగ స్వర్ణము జీర్ణమై రసముమాత్రమే తూనికయందు మిగులువరకును పైప్రకారమే స్వేదకర్మను జేయవలయును. ఇట్లు ప్రథమగ్రాసము పూర్ణముగ జీర్ణమైనచో రసమునకు ముఖముగలిగి సమస్తలోహములను సులభముగ భక్షించును. కావున ప్రథమగ్రాసజీర్ణానంతరమున 32 వ వంతును, 16 వ వంతును, 8 వ వంతును స్వర్ణమును పైప్రకారమే రసమందు క్రమముగ జీర్ణింపజేయవలయును.

ఇటుల స్వర్ణమును జీర్ణింపజేసిన రసముతో ఔషధములను జేసినచో యోగోక్తఫలముల తప్పక నివ్వగలవు. గాని చేయవలసిన



౧. శ్రీమతి దుగ్గిరాల కమలావతిగారు(?) ౨. (ఎ) శ్రీమతి తూము రామారావుపంతులుగారిసతి(?) (బి) శ్రీమతి చేబియ్యం సోమయ్యగారిసతి(?)
౩. శ్రీమతి పొదత్తి సుందరమ్మగారు (?) ౪. శ్రీమతి కోటమర్తి కనకమహాలక్ష్మమ్మగారు (?) ౫. శ్రీమతి పి. సుభద్రమ్మగారు (?)











౧. (ఎ) శ్రీమతి తూముల చంద్రమ్మగారు (కీ) (బి) శ్రీమతి తూముల దుర్గాంబగారు (కీ) (సి) శ్రీమతి కలిదిండి సీతాయమ్మగారు (కీ)
౨. (ఎ) శ్రీమతి జి. తాయారమ్మగారు (కీ) (బి) శ్రీమతి పొణకా కనకమ్మగారు (కీ) (సి) శ్రీమతి ఓరుగంటి మహాలక్ష్మమ్మగారు (కీ)
౩. శ్రీమతి తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారు (కీ) ౪. శ్రీమతి కొవ్వలి కనకమ్మగారు ౫. శ్రీమతి సరళాదేవిగారు.

స్కారముల నన్నిటిని జేయకనే యౌషధములలో రసమునువాడిన న శ్రమకు తగినఫలమే గలుగును.

స్వర్ణ జారణను జేయకనే జేయబడుచుండు "షడ్గుణ" మని వారు వాడెడి గంధజారితరససింధూరమున కెట్టి గుణములు జెప్ప నవో జూడుడు.

"అపహరతి రోగబృందం దృఢయతి కాయం మహద్బలం కురుతే,
శుక్రకళతాని చ సూతే సింధూరాఖ్యోరసః పుంసాం."

మరియు,

"స్వరసస్యాయుర్నాగదగహనదావానలశిఖా
పరంస్పర్మ్నేస్త్రీజో బలరుచిరతావల్లీ మదిరః
అపి ప్రౌఢస్త్రీణాం ముకులబలహారీ నిధువనే
రసస్సింధూరాఖ్యస్సకలరసరాజో విజయతే"

కేవల షడ్గుణమునకే యిట్టి శక్తి గలుగుచుండెగా స్వర్ణ జారిత సముతో జేయబడిన మకరధ్వజము (చంద్రోదయము) యోగోక్త లముల నిచ్చుననుటలో అతిశయోక్తి లేదు.

పైన వ్రాసిన విధమున రసమందు స్వర్ణమును జీర్ణింపజేసి దాని తో మకరధ్వజ-(చంద్రోదయ)-మునుజేసినచో తులమునకు ఎనుబది రూప్యములు గాదుగదా నూరురూప్యము లిచ్చినను ఆశ్రమకు గిట్టదు. విరాజెట్టి రసముచే జేయుచుండిరో? తక్కినవారంతయును స్వర్ణమును కసివేసిన సింధూరమునే వాడుచున్నారు. కొందరు ఒకవంటను,కొందరు గూడువంటలను జేయుచున్నారు. వీటిలో ఒక్కవంట చేయబడిన దానికంటె గూడువంటలు కాబడినది గంధక మెక్కువ జీర్ణమగుటచే యొక్కువ ఫలకారిగ గనబడుచున్నది. రసగంధకసమ్మేళనముచే జేయబడిన సింధూరముకంటె స్వర్ణము జీర్ణముగాకపోయినను స్వర్ణమును గూడగలిపి జేయబడిన యౌషధ మెక్కువ ఫలకారిగ నున్నది.

సిద్ధమకరధ్వజమున రసమునకు సగముభాగము స్వర్ణమును గలుప వలయునని యున్నది. దీనియందు జీర్ణరసము బహుసంస్కార సంస్కృతమైనది గావలయును. అట్టి సంస్కారములలో రసమునకు అభ్రకసత్వమును జారణజేసి పక్షచ్ఛేదమును తప్పక జేసి యుండుట గూడ జేరి యుండనిచో దీనియందలి స్వర్ణముగూడ విడిపోవునుగాని రసమందు జీర్ణముగానేరదు. మొత్తము పాదాంశముమాత్రమే నాలుగు గ్రాసములుగా యివ్వవలయుననిజెప్పి "అన్యత్తుదుర్జరత్వాన్న లిఖితి"మని స్పష్టముగ జెప్పియుండుటచే స్వర్ణము జీర్ణమగునేమోయని భ్రమపడ నక్కరలేదు.

అభ్రకసత్వజారణనుజేసి రసపక్షచ్ఛేదనమును జేసినచో ఆరస ముచే జేయబడు నౌషధము కుప్పెయొక్క పైభాగమం దంటుకొనక క్రిందిభాగమందె యుండును. ఎందుచే ననగా,

"బంధనంతు స్వాభావికద్రవత్వే సతి వహ్నినా అనుడ్డీయమానత్వం"

బంధనమనగా స్వభావముగు ద్రవత్వముతో గూడియుండి వహ్నియందుంచిన పైకెగరక నిలిచియుండుట. అట్టి రసమునకే బద్ధ రసమని పేరు. అభ్రకసత్వజారణను వినా సిద్ధించనేరదు. ఆవిధానమునంతను నిచ్చట వ్రాయుటకంటె శాస్త్రమందు జూచు కొనుటయే యుక్తమని వ్రాయనినాడను. అట్టి బద్ధరసమందు బంగారును సగము గలిపినను విడిపోక రసముతో మిళితమై యుం డును.

"లోహం సూతియుతం దోషాం స్త్యజేత్తస్తు తేశ్చ లోహయుక్"

లోహౌషధములయందు రసమును గలిపిన రోగరహితమగు లోహౌషధము సిద్ధించుననియు, రసౌషధములయందు లోహమును గలిపిన నిర్దుష్టరసౌషధము సిద్ధించుననియు జెప్పబడుటచే రసమందు స్వర్ణము జీర్ణముగాకపోయినను రసము నిర్దుష్టమైనదగును గావున అట్టి రసము స్వర్ణమునుగలపని రసముకంటె యెక్కువ ఫలకారి కాగలదు. పాశ్చాత్యరసాయనశాస్త్రజ్ఞులు రసమున స్వర్ణమెప్పటికిని జీర్ణము గాదనియు, గంధకముతో గలిపి వండునప్పుడు రసమెగిరి స్వర్ణభాగ మున విడుచుననియు జెప్పుదురు. వీరికి మన రసశాస్త్రమున రసము నకు జెప్పబడిన సంస్కారములు మొదలైనవి తెలియవేమో? ఈవ్యాస మందిచ్చిన ప్రమాణవాక్యము లెట్టివనగా,

"అశ్రౌషం బహువిదుషాం ముఖాదిపశ్యం
శాస్త్రేషు స్థిత మకృతం నతల్లిఖామి,
యత్కర్మ వ్యరచయదగ్రతో గురూణాం
ప్రౌఢానాం తదిహ వదామి వీతశంకః"

నేను పెక్కురు పండితులవలన వినినదానినిగాని, శాస్త్రముల యందు జూచినదానినిగాని స్వయముగ జేసిజూడకనే దీనియందు వ్రాయలేదు. పరిపూర్ణులగు గురువుల సముఖమున నేను జేసిజూచిన దానినే యీగ్రంథమున నిస్సంశయముగ వ్రాయుచున్నాను. అని గ్రంథ కర్త గ్రంథమునందు ప్రతిజ్ఞను జేసియుండుటచే ఇదివరకు జెప్పిన స్వర్ణజారణాదు లన్నియు యథార్థమైనవే యనియు, పాశ్చాత్యమతము మన కసమ్మతమనియు జెప్పుట స్వభావమే.

ఇంతవరకు చర్చించిన యీచర్చయొక్క ఫలితాంశమేమనగా మన కిచ్చట చర్చలోనున్న మకరధ్వజమును గూడురీతులుగ జేయ వచ్చునని ధ్రువపడుచున్నది.

1. నిర్ముఖజారణావిధానమున జెప్పబడిన విధముగ భాగముల ప్రకారము బంగారము, రసము, గంధకము మూటిని గలిపి యోగోక్త ములుగ మర్దనభావనాదికమునుజేసి మంచిమద్యగాజుల్లలచే మూడు దినములువంటి స్వాంగశీతలమున దీసినప్పుడు కుప్పెపైభాగమున నంటి యుండు సింధూరమే మకరధ్వజము. దీనియందు స్వర్ణము విడిపోవును. ఇయ్యదియే తులము రెండురూపాయిలు మొదలు వారివారి యిష్టము వచ్చినట్టుగ ఖరీదులు వేయబడినదియు, మనవారు విస్తారముగ వాడు

చుండునదియును, మరియును రసమునకు ఆరుశెట్లు గంధకమును మూడు సమానభాగములుగ మూడుసార్లు రసమున గలిపి పైప్రకారమే మూడుసంపులు జేసినదానిని "షడ్గుణబలిజారితమకరధ్వజ"మను చున్నారు.

2. సముఖజారణావిధముగ రసమందు బంగారమును పాదాంశమును జీర్ణింపజేసి ఆట్టిరసముతో యోగోక్తమర్దనాదిపాకాంతవిధులను జేసినచో అయ్యదియును కుప్పెకు పైభాగమునవే సిందూరరూపమునను౦డును గాని కుప్పెకు అడుగుభాగమున స్వర్ణము రసముతో వేరైయుండక పై సిందూరించిన రసమందే లీనమైయుండును. దీనికే యొకబడరూపయిలు కాదుగదా నుకైనను యివ్వచ్చును.

3. రసమునకు షడ్గుణబలిజారణానంతరమున అధికసత్వమును విధిప్రకారముగ జీర్ణింపజేసి పిమ్మట స్వర్ణమును జారణజేసి యోగోక్తముగ మర్దనాదికమునుజేసి పాకమునుజేసిన కుప్పెకు అడుగు భాగముననే రస స్వర్ణములు రెండును సిందూరించి యుండును గాని కుప్పెపైకి యెగిరి నేరదు.

ఈపైన వ్రాసిన మూడువిధములలో ఒకదానికంటె నొకటి ఉత్తరోత్తరముగ అనేకరెట్లు గుణముల నెక్కువగ నిచ్చును.

మొదటిది వ్యాధిహరణమందును, రెండవది రసాయనమందును, మూడవది దేహలోహకరణమందును ఉపకరించును.

ఇట్లు నాకు తెలిసినంతవరకును మకరధ్వజమునుగూర్చి వ్రాసినాడను గావున సహృదయులై సావకాశముగ బరిశీలించి తప్పులున్న దెలుప పండితలోకమును గోరుచున్నాడను.

ఇక హింగుళమునుగూర్చి కొంతచెప్పవలసియున్నది. అయ్యది యే మకరధ్వజమీమాంసకంటెనుగూడ ప్రస్తుతకాలమున నెక్కువ మీమాంస్యమని దీనిని చూచినవారనకపోరని నావిశ్వాసము. రసశాస్త్రములయందు హింగుళశబ్దముకంటె దరదశబ్దముననే హెచ్చుగ వాడినారు. రసము భూమియందు కూపములలోను, మట్టిలోను గూడ దొరకును. కూపములలోని దానిని రసరూపముగనే గ్రహించవచ్చును. దానికే స్వేదనాదినవకర్మలును జెప్పబడినవి. మట్టినుండి యూర్ధ్వపాతనమున రసమును గ్రహించినచో స్వేదనాదినవసంస్కారములను గంధజారణమును గూడ బొందిన రసముతో సమానముగు రసము సిద్ధించును.

హిమాలయపర్వతములకు పశ్చిమదిగ్భాగమున గిరీంద్రమను పేరుగల పర్వత మున్నదనియు, ఆపర్వతమందు రసకూపముగలదనియు రసాహరణముకొరకు రూపయౌవనసంపన్నురాలగు కన్యక అలంకరించుకొని, అశ్వారూఢయై రసకూపమును తొంగిచూడగనే ఆరసము ఆదిన్నదానిని హరించు తలంపున పైకిపొంగి పారలి పర్వతమునకు మట్టును ద్వాదశయోజనముల విస్తారముగు భూమినిండ బడి ఆమట్టిలో కలసిపోయినదనియు, ఆ మట్టిని పాతనాయంత్రమున వండినచో దోషవర్జితమైనట్టియు, స్వయంభువమగు రసము సిద్ధించుననియును "రసప్రకాశ సుధాకర"మున రసోత్పత్తి వర్ణనమున జెప్పబడినది ఇచ్చట మనకు కావలసినది యీకథ యెంతమట్టుకు నిజము, ఎంతవరకు నమ్మతగినది అనికాదు, మట్టినుండి రసమును గ్రహించుటయే. ఇయ్యది యే దరదదేశము కావచ్చును. ఇట్టికథయే రసవాగ్భటమునగూడ గలదు. కథను విడిచి దరదమును గురించిన దానిని మాత్రము వ్రాయుదును.

"పతితోదరగే దేశే గౌరవా ద్వహ్నినక్షిప్తః, సరసోభూతలే లీనః తత్తద్దేశనివాసినః, తాంమృదంపాతనాయంత్రే క్షిప్త్వానూతం హరంతిచ"

ఈశ్వరునిచే వహ్నిముఖమందుంచబడిన రసము (శివవీర్యము) బరువువలన దరదదేశమందు బడిపోయి ఆదేశమందలి మట్టిలో లీనమైపోయినది. ఆయా దేశస్థులు రసము లీనమైయున్న దరదదేశమందలి యా (దరదమును) మట్టినిదెచ్చి పాతనాయంత్రమువలన రసమును దీసుకొందురు. ఇచ్చట స్పష్టముగనే దరదశబ్దమునకు దరదదేశమందలి రసము లీనమైనట్టి మట్టియని చెప్పుటయే సరసముగ గనపట్టుచున్నది. ఇయ్యది అకృత్రిమదరదము.

మనకిప్పుడు హింగుళమనుపేరుతో వాడబడు దరదాపరపర్యాయముగల ఇంగిలీకము కృత్రిమముగాని అకృత్రిమముగాదు. అకృత్రిమహింగుళమునుండి దీయబడిన రసమే స్వేదనాదినవసంస్కారములను, గంధజారణమును బొందిన రసముతో సమానమైనదిగాని కృత్రిమహింగుళోకృష్టరస మట్టిదిగాదు. కృత్రిమహింగుళ విధానమెట్లనగా, రసపద్ధతియందు:

"అశుద్ధపారదంభాగం చతుర్భాగంచ గంధకం, ఉఖాక్షిప్త్వా లోహపాత్రే తుగాం మృద్వగ్నినా పచేత్, తస్మిన్ద్రవత్వమాపన్నం పారదాద్దశమాంశకం, క్షిప్త్వాచాల్యమయోదర్వ్యా హ్యాపతార్యం సుశీతలం, తతస్తుఖండశః కృత్వాకాచకూప్యాం నిరుధ్యచ, వస్త్రమృత్తికయాసమ్యక్ కాచకూపీం ప్రలేపయేత్, సర్వతోఒంగులమానేన ఛాయాశుష్కాం చకారయేత్, వాలుకాయంత్రగర్భేతు దినం మృద్వగ్నినాపచేత్, క్రమవృద్ధాగ్నినా పశ్చాత్పచేద్దినపంచకం, సప్తాహోత్థసముద్ధృత్య హింగులస్స్యాన్మనోహరః"—

ఇట్లు హింగుళవిధానము జెప్పబడినది. ఈకృత్రిమహింగుళము కొరకు గలిపినరసము అశుద్ధమైనదని కంఠోక్తిగ జెప్పబడియేయున్నది. ఇట్టి హింగుళమునుండి గ్రహించినరసమే శుద్ధమైనదగుచో నియమనాంతసంస్కారములను గంధజారణనుజేసి శ్రమపడుటకంటె అశుద్ధరసముచే హింగుళమునుజేసి పిమ్మట పాతనాయంత్రమువలన రసమును గ్రహించుట సులభముగదా! కావున రసశాస్త్రమందు యీ

రింటికిని భేదమున్నదా? లేదా? అని విచారించుట అవసరము. మరియు అట్టి కృత్రిమహింగుళాకృష్టరసమే శుద్ధమైనదగుచో రసశుద్ధి గొరకు జెప్పబడిన సంస్కారములన్నియు వ్యర్థములేయగును. మకరధ్వజచర్చయందు హింగుళాకృష్టరసము శుద్ధమైనదని జెప్పునప్పుడు తిరుమతములను జూపితిని. వారిలో ఐదుగురు దరదశబ్దమునే వాడినారు. ఒక్కరుమాత్రమే హింగుళశబ్దమును వాడినారు. ఆహింగుళశబ్దమునకు గూడ దరదమే యర్థమగునుగాని కృత్రిమహింగుళము గానేరదు. దరదపర్యాయపదములలో హింగుళముగూడ నొక పదమగుటచే దరదపర్యాయపదముగానే అచ్చటగూడ హింగుళశబ్దము వాడబడినది. దరదపర్యాయపదములు—

" హింగుళం దరదం మ్లేచ్ఛం హింగుల శ్చూర్ణపారదం
సురంగం రసగర్భంచ బర్బరం రక్తమప్యథ"

ఇచ్చటగల, దరదమ్లేచ్ఛబర్బరశబ్దములు దేశవాచకములు. మ్లేచ్ఛదేశము హిమవంతమునకు పశ్చిమ దిగ్భాగమున గలదనుట నిశ్చయము గావున రసవాగ్భటరసప్రకాశసుధాకరాదులయందు జెప్పబడిన దేశ మయ్యదియే. ఆ దేశమందలి రసగర్భమగు మట్టియే దరదము. దీనికి హింగుళ మను పర్యాయపద ముండుటచేతనే రానురాను కృత్రిమాకృత్రిమభేదము నశించి హింగుళమన్నను, దరదమన్నను, వేరేల, దరదపర్యాయపద మెచ్చట వచ్చినను కృత్రిమహింగుళమే వాడబడుచున్నది.

కృత్రిమాకృత్రిమహింగుళములకు గుణములు గూడ వేరువేరుగనే రసగ్రంథములయందు గలవు. అకృత్రిమహింగుళమును గురించి రసవాగ్భటమున నిట్లు గలదు:

" హింగుళ స్సర్వదోషఘ్నో దీపనోఽతిరసాయనః
సర్వరోగహరో వృష్యో జారణాయాఽతిశస్యతే"

" దరదః పాతనాయంత్రే పాతితశ్చ జలాశ్రయే
తత్సత్త్వం సూతసంకాశం జాయతే నాఽత్రసంశయః"—

జారణావిధానమున నెక్కువగ యుపయోగించుననియును, దీనినుండి సూతతుల్యమగు సత్త్వమును పాతనాయంత్రమువలన దీయవచ్చుననియు నున్నది.

రసమాధవమున—

"తిక్తంకషాయం కటుహింగులం స్యా న్నేత్రామయఘ్నం కఫపిత్తహారి, హృల్లాసకుష్ఠజ్వరకామలాశ్చ ప్లీహామవాతౌచ గరం నిహంతి"అనియును జెప్పబడినది. మరియును రసమాధవమున అకృత్రిమదరదమునకు మారణవిధిగూడ యీ విధముగ గలదు:


"హింగులం తనువస్త్రకంచుకగతం కృత్వాఘటరంజనకందమధ్యస్థం కృత్వా, మృదాసంవేష్ట్య, పుటపాకవిధానేన దశవనోపలైః పుటేత్. ఏవంశతపుటాని; తతశ్శతపుటాన్యేవంసనస్యంతాకస్య, తతశ్శతపుటాన్యేవం మందారపలస్య, తతశ్శతపుటాన్యేవ మింద్రవారుణికాఫలస్య, తతశ్శతపుటాన్యేవ మమ్లవేతసఫలస్య, జాతతస్సిద్ధో తశ్చాఽత్యరుణవర్ణో భవతి. రక్తికైకామస్యసర్ణఖండేన త్రిగంధాదిసువర్ణద్రవైర్యథాలాభం భక్షయేత్. ద్విగుణాగ్నిర్ద్విగుణకామః కాసశ్వాసజ్వరక్షయాదినాశశ్చ" ఇట్లు విశేషముగ జెప్పి పిమ్మట,

" తిక్తోష్ణం హింగులం దివ్యం రసగంధసముద్భవం
మేహకుష్ఠ హరం రుచ్యం బల్యం మేధాగ్నివర్ధనం"

రసగంధసముద్భవమగు కృత్రిమహింగుళగుణముల నీ పైరీతిగ జెప్పినాడు. ఇచ్చట రెండురకములగు హింగుళము గలదనియు, అందొకటి అకృత్రిమము, మరొకటి కృత్రిమమనియును స్పష్టముగనే జెప్పబడినది. గావున హింగుళాకృష్టరసమనిన అకృత్రిమదరదమునుండి పాతనాయంత్రమువలన సత్త్వరూపముగ వచ్చురసమును గ్రహించవలయునేగాని కృత్రిమహింగుళమునుండి రసమునుదీసి వాడరాదనుట నిశ్చయము. ప్రస్తుతము అకృత్రిమహింగుళము దొరుకుటలేదు గావున రసమును దెచ్చి అనువాసనాంతములగు తొమ్మిది సంస్కారములచే శుద్ధినందించి పిమ్మట గంధకజారణనుజేసి ఔషధములయందు వాడుకొనుట యుత్తమము.

ఈ వ్యాసమందు గుణములేమైనన్నచో వాటిని గ్రహించి దోషములను నాకెరిగించుటకు గుణైకపక్షపాతులగు బంధువులను సవినయముగ గోరుచు యింతటితో విరమించుచున్నాను.

ఇతిశివమ్.



'అత్తవారింటి కనుపుట"

బొడ్డు బాపిరాజు గారు

కంటికి ఱెప్పవోలె నినుఁ గన్నది యాదిగఁ బెంచినార మ
స్నింట సమర్థుఁడౌ మగఁడు నీదు సదృష్టమునన్ లభించె నే
తింట మెఱుంగరాక ధనధాన్యములన్ దులఁదూఁగుచుండి మా
కంటికిఁ జల్వలం బిడుచు కాఁపురమున్ గయిసేయు మమ్మరో!

పట్టి! "సుశీల, సాధ్వి, హితవర్తన" యంచు జను ల్వచింప నె
ప్పట్టున నత్తమామలకు భక్తి సపర్యలు సేయుచుండి బల్
దిట్టతనానఁ గాఁపురము దిద్దుచు నీదగు పుట్టినింటికిన్,
మెట్టినయింటికిన్ జిరము మేటియశమ్మును దెమ్ము పుత్రికా!

తల్లీ! యిన్నిదినాలనుండి నిను నత్యంతంబు గారాముతో
నల్లారుం గడుముద్దుగా నడుగులే యాలస్య మానట్లు నీ
కుల్లంబైనవి గూర్చినార మిఁక సయోగ్యుం బతిం గూడి మా
కుల్లాసంబుగ బిడ్డలం గని సతం బొప్పారుమా సాధ్వివై'

అత్తమామలయెడ భక్తి గల్గి మెలంగు సవతులయందు మాత్సరము విడువు
బావలఁ గడుగౌరవంబునఁ బొడఁగాంచు మఱఁదులయందు నాదరము నెఱపు
ఆఁడుబిడ్డల కెప్డు దణఁకువతో నుండు సఖులయందున మైత్రి సంఘటింపు
పరిజనమ్ములఁ బ్రేమభావమ్మునను మించు కలమట్టములఁ బ్రీతి గారవింపు
కలిమి గల దంచు గర్వింపవలవదెపుడు-విభుఁడు ప్రేమించెనని విఱ్ఱవీఁగఁ జనదు
తరుణులకు నీదుచరిత మాదర్శమగుచు-వెలయఁ బ్రఖ్యాతిఁగని మాకుఁ బేరుదెమ్మ!

చదివితివి గ్రంథములు చాల మది నెఱింగి-మగని కనుగుణమగురీతి మసలుమమ్మ!
ఏమొ? కన్నప్రాణమగుట నింత సేపు-చెప్పితిని కాని నీకొరుల్ జెప్పవలెన?

నెమ్మది నిట్టులాడు జననీవచనమ్ముల నాలకించి లోఁ
గ్రమ్మిన బెంగచే నెలుఁగు డాఁపఁగ నేత్రయుగంబు బాష్పపూ
రమ్ములఁ జిమ్మఁ బయ్యెదచెఱంగున నద్దుచుఁ దల్లిఁ జేరి న
య్యమ్మనఁ గౌఁగిలించి వగనాఁగక నావురు మంచు నేడ్చెనన్.

"ఊఱడిలు మింక నాతల్లి! యూఱడిల్లు-మెటులు కనులుబ్బెనో చూడు మెత్తఁబడియె!"
అనుచు నోదార్పఁ బెంపొందు నశ్రుజలము-నిద్దపుం జెక్కుటద్దాల నిండిపారలె.

బిట్టు వాపోవుచున్నట్టి పట్టిఁ గాంచి-యుప్పతిల్లెడు చింత పై కుబుకనీక
తనకుఁ దా ధైర్యమును దెచ్చుకొని కుమారి-వైపు గన్గొని యిట్లని పలికె నాపె.

ఎందుకే బెంగఁ గొనఁగ? నెంతేని ప్రీతి-నరయఁగలవారు వారు మేమడప దడప
వచ్చి చూచిపోయెదము రావలయునన్నఁ-జదువురాని దానవటె? కాసంతయుత్త
రమును వ్రాయఁదీసికొనివత్తుముగ దమ్మ!-నేనొ మీనాయనయొ వచ్చి నెమ్మిగలుగఁ
జిన్నదానవె? మొన్న నీచెలిమికత్తె-యైన రాధమ్మ యత్తింటి కరుగునపుడు
నీవలెనె యేడ్చినదె? చాలు! నేఁడొ రేపొ-కాఁపురము సేయఁగా నత్తగారియింటి
కరుగకయె తప్పునా? యన్ని యెఱిఁగినావు

మక్కువఁగల్గి నీమగఁడు మన్ననఁ జేసెడి నత్తగారు పెం
పెక్కిన ప్రేమతో నరయు నింటిపనుల్ నవరింప సేవకుల్
పెక్కురు నుండి రేకొఱఁత లేక ననారతమున్ సుఖింపనౌ
నిక్కడికంటె నక్కడనె యెంతయు నా వచనమ్ము నమ్ముమా!

నా రతనాలతల్లిరో! మనమ్మున ని ట్లడలంగ నేల ని
వ్వారును జూడఁబోరు నినువంటి చెలిన్ విభుఁ జేరనేఁగువోఁ
దోరపునెమ్మి నుండ వలదో యిఁకఁజాలు నవెన్నొ సంగతుల్
నేరిచినట్టిదాన విది నేరవటమ్మ కుమారికామణీ!

కలకాలంబు మనోహరుం గలసి విఖ్యాతంబులౌ ధర్మముల్
సలుపంగాఁ దగునన్నమాట చదువుల్ రానట్టివారే మదిన్
దెలియంగా నినుఁబోలె నన్నియును నెంతే నేర్చు కాంతామణుల్
దెలియన్ లేరె? విచారము న్విడిచి తెల్విం బూనుమా తల్లిరో!

తల్లియుఁ దండ్రియున్ గురుఁడు దైవము చుట్టము స్నేహితుండుఁ దా
నెల్లయు భర్తయే యని గణించి పతివ్రతయౌచు వానిడా
నుల్లము రంజిల న్సలుపుచున్న నిహమ్ము పరమ్ము రెండునున్
గొల్ల గొనం దగుంగదవె కూఁతుర పుట్టుకకున్ ఫలంబుగా!

వచ్చుచున్నది సంక్రాంతిపండుగయును-నాఁటి కాతని నినుఁ బదినాళ్లపాటు
తోడుకొనివచ్చి యుంచుకొందుముగదమ్మ!-మాను మిఁకనీదు బెంగ నామాటవినుము

తలనొప్పి యన నమృతాంజనమును దెచ్చి యెవ్వారు రుద్దుదు రిఁకపైన?
చెలులతోఁ గూడి బొమ్మలపెండ్లి గావించి పేరంటమున కేరు పిలుతు రింక?
వల దన్న మానక బలవంతమున సిగ పువ్వులు ముడుచువా రెవ్వ రింక?
ఒకపూఁట భుజియింపకున్న నొట్టులు పెట్టి బతిమాలువార లెవ్వారిఁకపైన?

పనులకును సాయపడుదు రెవ్వరీకమీఁద-అమ్మ! నాకుమాత్రము విచారమ్ము లేదె?
కాని, నీవంటిదానను గానె మునుపు?-నాకు నిది యత్తవారిల్లె కా కుమారి!

అనుచు నోదార్చి నీతివాక్యములఁ దెలిపి- అక్కునం జేర్చి లాలించి యాత్మవిభుని
ప్రేమ వర్ధిల్లు మనుచు దీవెనలు సేసి-అత్తవారింటి కనుప నాయత్తపఱచె

* * * * *

మగనిఁగన నౌనటన్న సంబరము గొంత-ముందునకుఁ ద్రోయఁ గడలేని పుట్టినింటి
ప్రేమ వెనుకకులాగ నాకోమలిమది-వింతయుయ్యాల లూఁగె నొకింత సేపు.

* * * * *

"ఇప్పు డత్తవారిల్లని చెప్పుచుండెఁ-గొంత కాలము సనినయనంతరమ్ము
బిడ్డపాపలఁ గాంచి యీదొడ్డరాలు-నదియె మాయిల్లటంచుఁ దా ననఁగఁ బోదొ?

కనమే యీమమతలు మన-వనజేక్షణ విభునిఁగూడి వసియించెడిచో
మనమాట తలఁపు గల్గునె?"-యని వేళాకోళ మాడి రంతట సకియల్

చెలులమాటకు లోలోన సిగ్గుఁజెంది-యన్నదమ్ములఁ శైలేంద్రుఁ గన్నవారిఁ
బాయఁగావలెనను బెంగ పాయకునికి-ముదము విడి బండినెక్కె నాముద్దరాలు.

భద్రమని చెప్పి యొక కొంతవఱకు బండి-వెనుక నేతెంచి యుత్తరమును మఱవక
వ్రాయుమని కనుగొలకుల బాష్పకణము-లురల నేనుందునని చెప్పి మరలె నాపె
కడుపులోపలఁ జేపెట్టి కలఁచినట్టు-లగుచు బిడ్డను బాసి యాయమ్మ మోము
తెల్లవో నింటఁబడి దూరపిల్లఁ జొచ్చె-ఏఱులై మేరమీఱి కన్నీరు పాఱ
కన్నకూఁతురు చిన్నియ లెన్నుకొనుచు

సదమలంబగు మాతృవాత్సల్యమునకు-నరయఁ బదునాల్గుభువనమ్ములందుఁ గూడఁ
దుల్యమైన పదార్థంబు దొరకుటరిది-యనుచు ముమ్మాటికిం జెప్పనగును గాదె!!!



వారప్రవృత్తినిర్ణయము

సూరి రామసుబ్బరాయశాస్త్రిగారు

౧

"ఉదయా దుదయం వారం" అను వాక్యము ననుసరించి సూర్యోదయమునుండి సూర్యోదయపర్యంత మగు ాలము సావనదిన (Solar day) మని చెప్పఁబడు న్నది. అనఁగా సూర్యోదయద్వయాంతరకాల మగు ష్టిసావనఘటీప్రమాణకాల మొక్కదిన మనఁబడు న్నది. పాశ్చాత్యాచారమునందు నర్ధరాత్రము నుం యే వాసరారంభమనియుఁ దత్సమయమునుండియే ొత్తతేదీ ప్రారంభమనియు స్వీకరింపఁబడుచున్నది. ఈ షయమునందుఁ గల శాస్త్రప్రమాణమును వివరించు న్నాను.

అనాద్యనంతమగు కాలముయొక్క ప్రవృత్తి బ్రహ్మ గుప్తసిద్ధాంతమునందు

శ్లో. చైత్రసితాదే రుదయా ద్భానో ర్దినమాసవర్ష యుగకల్పాః,
సృష్ట్యాదౌ లంకాయాం సమం ప్రవృత్తా దినేఽర్కస్య.

చైత్రశుద్ధపాడ్యమీ రవి వాసరమునందు లంకాపురమున సూర్యోదయమగు సమయమున సృష్టియారంభమగుటచేఁ దత్సమయమునుండియే దినమాసవర్ష యుగకల్పము లారంభమయ్యె నని చెప్పఁబడినది. వాసిష్ఠాది సిద్ధాంతములందును లంకాపురోదయసమయమున నే సృష్ట్యారంభమని చెప్పఁబడినది. సౌరమతమునందు లంకార్ధరాత్రకాలమున సృష్ట్యారంభమని చెప్పఁబడినది. విష్ణుధర్మోత్తరపురాణాంతర్గతమగు బ్రహ్మసిద్ధాంతము నందు భగవద్భృగు సంవాదమున భగవద్వాక్యము:—

"లంకాయామర్కోదయే చైత్రశుక్లప్రతిపదారంభే అర్కదినా
దావశ్వ్యా దౌకింస్తు ఘ్నాదౌరాత్రాదౌ కాలప్రవృత్తిః"

అని లంకోదయకాలమునుండియే కాలప్రవృత్తి యని చెప్పఁబడినది. ఇదియే బ్రహ్మగుప్తభాస్కరాద్యాచార్యులచేతను స్వీకరింపఁ బడినది. సృష్ట్యారంభమున లంకాదేశమున నుదయమయ్యెనని చెప్పఁబడుటచేఁ దత్సమయముననే సర్వదేశములందును వాసరారంభమని యర్థము. ఇట్లే శ్రీపత్యాచార్యులచేతను

శ్లో. సృష్టేర్ముఖే ధ్వాంతమయే హి విశ్వే
గ్రహేషు సృష్టేష్వినపూర్వకేషు,
దినప్రవృత్తి స్తదధీశ్వరస్య
వారస్య తస్మా దుదయా త్ప్రవృత్తిః.

అంధకారబంధురమై యున్న ప్రపంచమునందు సృష్ట్యారంభమున రవ్యాదిగ్రహములు రేవతీయోగతారాసన్నములై యుండఁగా దినప్రవృత్తియయ్యెను. తదుదయమునుండియే వారాధిపత్యమును ప్రవృత్తి యయ్యెనని చెప్పఁబడినది. కావున నిష్టదినమున లంకాపురోదయకాలమున నేదేశమున నేసమయమగునో యాదేశమున నాసమయమునుండియే వారము ప్రారంభ మగుచున్నది. వారప్రవృత్తివిజ్ఞానము వృద్ధవసిష్ఠ సిద్ధాంతము నందు

శ్లో. ప్రభాకరస్యోద్గమనాత్పురే స్యా
ద్వారప్రవృత్తి ర్దశకంధరస్య,
చరార్ధదేశాంతరనాడికాభి
రూర్ధ్వం తథాఽధోప్యపరత్ర తస్మాత్.

దశకంధరుని పట్టణమగు లంకాపురమున సూర్యోదయమగు సమయమునుండి వారము ప్రారంభమగును. తదితర దేశములందు చరార్ధ దేశాంతర నాడికలచే సూర్యోదయమునకుఁ బూర్వముగఁగాని, పరముగఁ గాని వారప్రవృత్తి యగుచున్నదని చెప్పఁబడినది.

౨

దేశాంతర చరఘటీవిజ్ఞానము శ్రీకాళిదాసవిరచితజ్యోతిర్విదాభరణమునం దిట్లు కలదు:—

శ్లో. లంకోజ్జయిన్యాదిలం జపలంబిసూత్రం యామ్యోత్తరం విషువ
తత్స్వపురాంతరం యత్, దేశాంతరం పలముఖం స్వమృణం
క్రమాత్ స్యాత్ ప్రాక్పశ్చిమే చరముదగ్ద్యుదినేఽధికేష్టకే.

లంక, ఉజ్జయిని మొదలగుపట్టణములనుండి మేరువుపైనుండుగాఁ బోవుసూత్రము (Longitude) యామ్యోత్తరవృత్త మనఁబడుచున్నది. ఈవృత్తమునందలి మరికొన్ని పట్టణములు శ్రీపత్యాచార్యులచే —

శ్లో. లంకాకుమారీ నగరీచకాంచీ పానాటమద్రిశ్చ సితష్టమాస్యః,
శ్రీవత్సగుల్మంచ పురీతతశ్చ మాహిష్మతీచోజ్జయినీ ప్రసిద్ధా.
స్యాదాశ్రమోఽస్మాన్నగరం సురమ్యంతతఃపురంపట్ట శివాభిధానం,
శ్రీగర్గరాటంచ సరోహితార్ష్టం స్థానేశ్వరం శీతగిరి స్సుమేరుః.
ఇతీనయామ్యోత్తరగాంధరాయాం రేఖామిమాం గోలవిదో వదంతి,
అన్యాని రేఖాస్థితిభాంి లోకే జ్ఞేయాని తజ్ఞైఃపుటభేదనాని.

ఇట్లు యామ్యోత్తరవృత్తమునందలి కొన్ని దేశములు పేర్కొనఁబడినవి. తద్వృత్తమునం దన్యపురములు గోళజ్ఞులచేఁ దెలిసికొనఁ దగియున్నవి. పాశ్చాత్యులు గోళశాస్త్రమునందు గ్రీనిచ్ (Greenvich) ౦° Longitude యామ్యోత్తరవృత్తస్థ మని గ్రహించినరీతిని, లంకోజ్జయిన్యాదపురగతవృత్తమే ౦° యామ్యోత్తరవృత్తమని (Longitude) యార్ష సిద్ధాంతములందు గ్రహింపఁబడినది. అందు లంకాపురము భూమధ్య రేఖా (Equator) స్థ మని స్వీకరింపఁబడినది. ఈలంకోజ్జయిన్యాదిపురగతయామ్యోత్తరవృత్తమునుండి ప్రాక్పశ్చిమములం దుండు దేశ యంతరములగు యోజనములు దేశాంతర యోజనము లనఁబడుచున్నవి. ఆదేశాంతర యోజనములే విపదముగ - అనఁగాఁ ద్విచరణప్రమాణముగ - దేశాంతరవిఘటిక లగును. యామ్యోత్తరవృత్తప్రాగ్దేశముల సూర్యోదయకాలమునం గీదేశాంతరవినాడికలఁగలుపుటయుఁ బశ్చిమదేశములందుఁ దీసివేయుటయుఁ జేయవలయును. విషువద్దినార్ధమగు ౧౫ ఘటికలకును నిష్టదినార్ధప్రమాణమునకును గల యంతరము చరవినాడిక లనఁబడుచున్నవి. సూర్యుఁడు సౌమ్యగోళమున నున్నపు డీచరవినాడికలను సూర్యోదయకాలమునఁ గలుపుటయు యామ్యగోళమున నున్నపుడు తీసివేయుటయుఁ జేయవలయును. ఇట్లు చరార్ధ దేశాంతరవినాడికలను సూర్యోదయకాలమున సంస్కరించి వారప్రవృత్తిని నిర్ణయించవలయును. ఇట్లే శ్రీపత్యాచార్యులచే సిద్ధాంతశేఖరమునందును:


శ్లో. లంకోదగ్యామ్యసూత్రాత్ప్రతిసమపగతః పూర్వదేశేచపశ్చాత్
అధోవ్యక్తాభి ర్ఘటీభి స్సవితు రుదయతో వాసరేశప్రవృత్తిః,
స్యాద్యామ్యసూర్యోదయాత్ప్రాక్పర శకలభవై శ్చాసుభిర్యామ్యగోళే,
పశ్చాత్ తైస్సౌమ్యగోళే యుతిఃయుతివశాచ్ఛోధయోఃస్పష్టకాలః.

అని చెప్పఁబడినది.

ఉపపత్తి—సూర్యుఁడు భూమధ్యరేఖ కూర్ధ్వమునన్నున్న విషువద్వృత్తమున నున్నపుడు లంకాపురమున సూర్యోదయ మగు సమయమున యామ్యోత్తరవృత్తమునందలి యవంతీ, కాంచీ మొదలగు సర్వదేశములందును నుదయ మగును. లంకాదేశాస్తమయసమయమునఁ దద్యామ్యోత్తరవృత్తస్థపురములం దస్తమయంబును నగును. ఇట్లు భూమధ్యవృత్తమున నుండు నేపట్టణమునైన నుదయమగు సమయమునఁ దత్పట్టణమునకు యామ్యోత్తరములనుండు పురములందును నుదయమగుచుండును. అందుచే లంకాపురమునకును స్వనిరక్షదేశమునకును నంతరమగు యోజనములఁ గనుఁగొనవలసియున్నది. సూర్యుఁడు భూమిచుట్టు నొక్కపర్యాయము









౧. (ఎ) శ్రీ రావు వెంకటజగ్గారావుగారు (శి) (బి) శ్రీ శిద్దుగోవిందుగారు (శి) (సి) శ్రీ పోకల సత్యనారాయణగారు (శి) (డి) శ్రీ వేంకటసదాశివగారు (శి) (ఇ) శ్రీ పోతంశెట్టి బసివిరెడ్డిగారు (శి). ౨. జిల్లా ఉప్పుసత్యాగ్రహము-శిబిరము. చిన్నాపురము. ౩. ఉప్పుసత్యాగ్రహము-సత్యాగ్రహులు ఉప్పు ప్రోగుచేయుచున్నారు. ౪. సత్యాగ్రహులు ప్రోగుచేసిన ఉప్పు మట్టిలో గలుపుట.












౧. శ్రీ సి. రాజగోపాలాచారిగారు (?) ౨. శ్రీ కెప్టను కే. ఉపేంద్రపాయిగారు (?) 3. శ్రీ మొసలికంటి తిరుమలరావుగారు (?)
౪. (ఎ) శ్రీ సింగన రాజయ్యగారు. (బి) శ్రీ సింగని సత్యనారాయణగారు. ౫. శ్రీ మండపాక రంగయ్యనాయుడుగారు (?)






౧. ఆంధ్రపత్రిక సంపాదకశాఖ, ౨. ఆంధ్రపత్రిక కార్యనిర్వాహణశాఖ





౧. ఆంధ్రపత్రిక ఉద్యోగబృందము (సంపూర్ణము), ౨. ఆంధ్రపత్రిక చిత్రకళాశాఖ





౧. ఆంధ్రపత్రిక అచ్చుకూర్పుశాఖ. ౨. భారతి అచ్చుకూర్పుశాఖ





౧. ఆంధ్రపత్రిక అచ్చొత్తుశాఖ, ౨. ఆంధ్రపత్రిక బైండుచేయుశాఖ

తిరిగివచ్చుటకు ౬౦ సావనఘటికల కాలమగుచున్నది. భూమధ్యవృత్తమును నాల్గు సమవిభాగములఁ జేయుచు సమదూరమున నొకదాని కొకటి పశ్చిమమున నున్న లంకారోమకసిద్ధపురీయవకోటు లనెడు నాల్గుపురము లందును సృష్ట్యారంభమునఁ గ్రమముగ నుదయార్ధ రాత్రాస్తమయమధ్యాహ్నము లగును. తదంతరదేశము లందుఁ దత్తద్దేశాంతరయోజనములఁబట్టి కాలభేదము కలుగుచున్నది. ౩౬౦ యామ్యోత్తరవృత్తములఁ జుట్టి వచ్చుటకు ౬౦ ఘటికలు లేక ౩౬౦౦ విఘటికల కాల మగుటచే నొక్కొక్కవృత్తమునకు ౩౬౦/౩౬౦౦=౧౦ విఘటికలు లేక ౪ నిమిషముల కాలమగుచున్నది. ఇట్లు లంకాయామ్యోత్తరవృత్తమునుండి స్వదేశయామ్యోత్తరవృత్తాంతరము తెలిసికొనఁ దగియున్నది. భూవ్యాసము (Diametre) ౧౬౦౦ యోజనములు లేక ౮౦౦౦ మైళ్లు. దానివర్గమును ౧౦ చే హెచ్చించి పదముఁ గనుఁ గొనగా నగు ౫౦౫౯ యోజనములు భూపరిధి(Equator) ప్రమాణమని సౌరాదిసిద్ధాంతములఁ జెప్పఁబడినది. ఇందు II=౧౦ అని స్థూలముగా గ్రహింపఁబడినది. కాని భాస్కరాచార్యులచే సిద్ధాంతశిరోమణియందు:—

శ్లో. ప్రోక్తో యోజనసంఖ్యయా కుపరిధి స్సప్తాంగనందాబ్దయః
తద్వ్యాసః కుభుజంగసాయకభువః సిద్ధాంశకేనాధికః.

భూపరిధి ౪౯౬౭ యోజనములును భూకర్ణము ౧౫౮౧ ౧/౨౪ యోజనములనియు సూక్ష్మరూపమునఁ జెప్పఁబడినది. పాశ్చాత్యసిద్ధాంతమునందును భూపరిధి (Equator) సుమారు ౨౫౦౦౦ మైళ్లని చెప్పఁబడినది. కావున ౫ మైళ్లొకయోజనమని తెలియుచున్నది. ౮ మైళ్లొకయోజన మగునను వాడుకకుఁ బ్రమాణము కాన్పించదు. భూవృత్తము ౪౮౦౦ యోజనములని గణిత లాఘవార్థము కరణాదులందు గ్రహింపఁబడుచున్నది. సూర్యుఁ డెల్లపుడును పశ్చిమమునకుఁ దిరుగుచుండుటచేఁ బశ్చిమమున నుండు దేశములం దొకదానికంటె మరియొక దానియం దాలస్యముగ సూర్యోదయ మగుచుండును. భూవృత్తప్రమాణమగు ౪౮౦౦ యోజనములను సూర్యుఁడు ౬౦ ఘటికలు లేక ౩౬౦౦ విఘటికలలోఁ జుట్టివచ్చుటచే నొక్కొక్క యోజనమునకు ౩౬౦౦/౪౮౦౦=౩/౪ విఘటికల కాల మగుచున్నది. కావున లంకాదేశమునుండి స్వనిరక్షదేశము యొక్క దేశాంతరయోజనముల కెంతకాలమగునను త్రైరాశికమున దేశాంతరయోజనములలోఁ ద్రిచరణము ౩/౪ దేశాంతరవిఘటికలగునని చెప్పఁబడినది. లంకాదేశమునకుఁ బూర్వమున నుండు దేశములందు లంకాదేశమునకంటెఁ బూర్వమే సూర్యోదయ మగుచుండును. తత్పూర్వదేశోదయానంతరముగాని లంకాదేశోదయము కాకుండుటచే నా దేశోదయకాలమున దేశాంతరవినాడికలఁ గలుపఁగా లంకాదేశోదయకాల మగును. లంకాదేశపశ్చిమపురములందు లంకోదయానంతర ముదయ మగును. తత్పశ్చిమదేశోదయమునకుఁ బూర్వమే లంకోదయమగుటచేఁ దత్పశ్చిమదేశోదయకాలమున దేశాంతవినాడికలఁ గసివేయ లంకాదేశోదయకాల మగును. ఇట్లు దేశాంతరవినాడికలఁ బ్రాగ్దేశమునఁ గలుపుటయుఁ బశ్చిమదేశమునఁ గసివేయుటయుఁ జేయఁగా లంకోదయకాల మగును. తత్సమయమునుండియే వారప్రవృత్తి యగును. లంకోజ్జయిన్యాదిపురగతయామ్యోత్తరవృత్తమునుండి కొన్ని ప్రధానపురముల ప్రాక్పశ్చిమదేశాంతరయోజనములు మద్విరచితహోరాసాగరమునందుఁ దెలుపఁబడినవి. అవియే త్రిచరణముగ దేశాంతరవినాడికలుగ గ్రహింపఁదగి యున్నవి.

సూర్యుఁడు విషువద్వృత్తమున నున్నపుడు నిరక్షదేశములందునుఁ దదితరదేశములందును సమరాత్రందివములు కలుగుచుండును. విషువద్వృత్తమునుండి యామ్యోత్తరములం దున్నపుడు నిరక్షదేశమున మాత్రమే సమరాత్రందివములు కలుగునుగాని తదితరదేశముల దివారాత్రప్రమాణములం దెచ్చుతగ్గులు కలుగుచుండును. ఈ వైషమ్యమునకు నిరక్షక్షితిజ స్వక్షితిజములకుఁ గల్గు నంతరరూపకమగుచరము కారణమైయున్నది. సూర్యుఁ డుత్తరగోళమున నున్నపుడు నిరక్షోత్తరక్షితిజమున కంటె స్వక్షితిజము క్రిందుగానుండుటచే లంకోదయమున

కంటె చరవినాడికలచేఁ బూర్వముగనే స్వదేశోదయ మగుచున్నది. సూర్యుఁడు దక్షిణగోళమున నున్నపుడు నిరక్షదేశమునకంటె స్వక్షితిజ మూర్ధ్వముగ నుండుటచే లంకోదయముకంటెఁ జరార్ధవినాడికలచే ననంతరముగ స్వదేశోదయమగును. కావున రవి యుత్తర గోళమున నున్నపుడు చరవినాడికల సూర్యోదయ కాలమునఁ గలుపుటయు దక్షిణగోళమున నున్నపుడు చరవి నాడికలఁ దీసివేయుటయుఁ జేయవలయును. ఇది భూమధ్య వృత్తమునకు నుత్తరముననున్న దేశవిషయము. దక్షిణము ననున్న యూస్ట్రేలియా, న్యూజీలండ్, దక్షిణ అమెరికా, దక్షిణాఫ్రికా మొదలగు దేశములందిది వ్యత్యయముగనగును. ఇట్లు దేశాంతరచరవినాడికలు రెంటిని సూర్యోదయకాలమున సంస్కరింపవలయును. ఇందు రెండును గలుపఁదగిన వైన వీని మొత్తముఁ గలుపుటయు, రెండునుఁ దీసివేయఁదగినవైన వీని మొత్తముఁ దీసివేయుటయుఁ జేయవలయును. ఇందొకటి ధనమును రెండవది ఋణమును నైనయెడల వీని యంతరమును ధనాధికమైనఁ గలుపుటయు ఋణాధికమైనఁ దీసివేయుటయుఁ జేయవలయును. ఇట్లు సాధింపఁగా నేర్వేరు దేశములందు వేర్వేరు సమయములందు వారము ప్రారంభమగును. తద్వారప్రవృత్తికాలము నుండియే వారాధిపత్యమును హోరాధిపత్యమును నారంభమగును.

ఇందులకు వసిష్ఠసంహితయందు:—

శ్లో. "వారప్రవృత్తివిజ్ఞానం క్షణవారార్థ మేవతత్,
అన్యేషు సర్వకార్యేషు దినాది రుదయోరవేః"—

క్షణవారార్థము, అనఁగాఁ గాలహోరాసాధనార్థము గణితాగతవారప్రవృత్తివిజ్ఞాన మవసరము. తదితరసర్వకార్యములందును "ఉదయా దుదయంవారం" అను వాక్యము ననుసరించి సూర్యోదయమునుండియే వాసరారంభమని గ్రహింపఁదగియున్నది. అంతియగాని యర్ధరాత్రమునుండి సర్వదేశములందును వాసరారంభమని గ్రహించుట యప్రామాణికము. సూర్యుని యామ్యోత్తరగోళస్థితిచే నహోరాత్రప్రమాణములందు న్యూనాధిక్యతలు కలుగుచున్నను నర్ధరాత్రమునుండి మధ్యాహ్నపర్యంతమును, మధ్యాహ్నమునుండి మధ్యరాత్రపర్యంతమును నగు కాలము లెల్లపుడును ముప్పదిఘటికలు లేక ౧౨ ఘంటలు ప్రమాణముకలవియే యగును. కావుననే యర్ధరాత్రమునుండియు మధ్యాహ్నమునుండియు ఘంటాగణన మారంభమగుచున్నది. అంతియేగాని యర్ధరాత్రమునుండి సర్వదేశములందును వాసరారంభమని యెంచఁదగదు.

3

వారాధిపత్యక్రమము సూర్యసిద్ధాంతమునందు:—

శ్లో. "హోరేశాః సూర్యతనయా దథోధః క్రమశ స్తథా
మందాదయః క్రమేణాస్యు శ్చతుర్థా దివసాధిపాః".

షష్టిపావనఘటీప్రమాణమగు దినమును చతుర్వింశతివిభాగములఁజేయ సార్ధద్వయఘటికాప్రమాణమగు నొక్కవిభాగ మొక్కహోర యనఁబడుచున్నది. ఇదియే ఘంట (Hour) యనియు వ్యవహరింపఁబడుచున్నది. ఈహోరలకు

"మందామరేజ్యభూపుత్ర సూర్యశుక్రేందు జేందవః"

అను కక్ష్యాక్రమమున శనిగురుకుజరవిశుక్రబుధ చంద్రులధిపతులగుదురు. దినమునందలి ౨౪ హోరలకును వారాధిపతి మొదలుగ నీక్రమముననే మరల మరల నధిపతు లగుదురు. ప్రతిదినమునందును బ్రథమహోరాధిపతియే తద్వారాధిపతియు నగుటచే నాదివారమునఁ బ్రథమహోరకు రవి యధిపతియగును. రవినుండి పూర్వోక్తక్రమమున రవి, శుక్ర, బుధ, చంద్ర, శని, గురు, కుజులు సప్తహోరల కధిపతులగుదురు. ఎనిమిదవహోరకు మరల రవియే యధిపతియగును. ఇట్లు త్రిరావృత్తముచే ౨౧ హోరలుకాఁగ ౨౨ వ హోరకు మరల రవియు ౨౩ హోరకు శుక్రుఁడును ౨౪ వ హోరకు బుధుఁడును నధిపతులగుదురు. ౨౫ వ హోరకు ననఁగా మరుదినమునఁ బ్రథమహోరకు బుధుని తరువాతి గ్రహమగు చంద్రుఁ డధిపతియగును. ప్రథమహోరాధిపతియే దినాధిపతియగుటచే

దినము సోమ(చంద్ర)వార మగుచున్నది. ఈ దినాధిపతి యగు చంద్రుఁడు కక్ష్యాధఃక్రమమున రవినుండి నాల్గవ వాఁడగును. ఇట్లే తదితర వారాధిపతులును నగుదురు. కావు నే "మందాదధః క్రమేణస్యుశ్చతుర్థాదివసాధిపాః" శని నుండి యధఃక్రమమున నాల్గవగ్రహము దివసాధిపతియగు నని చెప్పఁబడినది. ఈ క్రమమున నేడువారములకును రవి, చంద్ర, మంగళ, బుధ, గురు, శుక్ర, శను లధిపతు లగుచున్నారు.

౪

హోరాధిపానయనము వృద్ధవసిష్ఠసిద్ధాంతము నందు:—

శ్లో. వారప్రవృత్తేర్ఘటికాదినే శాత్కాలాఖ్యహోరాపతయః క్రమేణ,
సార్ధేన నాడీద్వితయేన షష్ఠషష్ఠ శ్చషష్ఠశ్చపునః పునశ్చ.—

రెండున్నర ఘటికలొక హోరయని చెప్పఁబడుటచే వారప్రవృత్తిసమయమునుండి గడచిన ఘటికల ౨౫ చే భాగింపఁగా లబ్ధమువలన గతహోరలు తెలియును. వానికిఁ దద్వారాధిపతి మొదలుగ వారాధిపక్రమమున నారవగ్రహము లధిపతులగును. ఆదివారమునఁ బ్రథమ హోరకు రవి యధిపతియగును. ద్వితీయహోరకు నాది వారము మొదలుగ నారవదియగు శుక్రవారమున కధిపతి యగు శుక్రుఁడధిపతియగును. ఇట్లే తదితరహోరలకును నగును. ఇట్లు వారాధిపక్రమమున నారవగ్రహము కక్ష్యాధః క్రమమున రెండవదియే యగును. హోరాధిపానయనము నందు వారప్రవృత్తిని నిర్ణయింపవలసి యుండుటచేతనుఁ బ్రతిదినమునందును బ్రథమహోరాధిపతియే దినాధిపతియగుటచేతను వారాధిపత్యనిర్ణయమును వారప్రవృత్తినుండియే గణింపఁదగియున్నది. కావున నే శ్రీపత్యాచార్యులచే "వాసరేశప్రవృత్తిః" అని చెప్పఁబడినది. ఇట్లే భాస్కరాచార్యులచేతను "దినప్రవృత్తి" అనియుఁ జెప్పఁబడినది. కావున

శ్లో. "వారప్రవృత్తే ర్ఘనోద్ధారః ప్రకల్పనీయస్సదినాధినాథః"—

వారప్రవృత్తిసమయమునుండి దినారంభముఁ గల్పించి తత్సమయమునుండియే తద్వారాధిపత్యమును నిశ్చయింపవలయు ననెడు గణేశవాక్య మయుక్తమనెడు దివాకరవచన మయుక్తికము. గ్రహషడ్బలాంతర్గతకాల బలమునందు దినాధిపబలనిర్ణయార్థమును వారప్రవృత్తి నుండియే వారారంభమని యెంచఁదగియున్నది. తదితర సర్వకార్యములందును సూర్యోదయమునుండియే వార మారంభమని స్వీకరింపఁదగియున్నది.



మొ గ లి రే కు

వేంకట కాళిదాసకవులు, (ఆంధ్రగీర్వాణసాహిత్య పరిషత్తు)

౧

ప్రియుఁడు పంపినకానుకయై ప్రేమలోలుకు
నగమువాడిన యీ తెలిమొగలిరేకు,
సరసగతి వికసించిన జంటపూల
భావిజీవితకావ్యంపుఁ బాటతోడ:

"పూవులు రెండు పూచినవి
ముద్దులు గుల్కెడు నట్టి రూపుతోఁ;
దావులు నించునో, మధుసు
ధారసముల్ కురియించునో, దళ
శ్రీవిభవమ్ముతోడ నల
రించునో, యీ వని భిన్నభిన్నమై
పోవునొకో, పరస్పరము
పోలికలేక యదృష్టశక్తిచే."

౨

మబ్బులోపలి తెలి చందమామ పోలెఁ
దరుణయువతీవినీలకుంతలములందు
స్రగపదవీవిభూషణమై కరమ్ము
పొలుపుఁ గనుచుండు గేదగి పూలరేకు;

చెలియ శయ్యాతలమ్ము రచించుకొరకుఁ
బాలుపడు బ్రతుకెడలిన పూలరేకు;
రాగమూర్తుల యోగవియోగములకు
మూలకారణమగునట్టి పూలరేకు;

మాసిపోవని నూత్నవికాసము నకుఁ
దీయఁదనములు చిప్పిల్లు తేనియలకు,
ఆలయం గాంచు వలపుల కాకరమగు
రాలిపోవని యందపుఁ బూలరేకు!

పూజలకు వినియుక్తమౌ పూలరేకు,
ముగ్ధ జడలోనఁ జెలువొందు పూలరేకు
ప్రేమకు నుపాయనముగ లభించు టెట్లు,
ఏపురా జన్మమునసో పూలీయకుండ?

ముద్దులొల్కుచుఁ బూచిన పూలు రెండు
ప్రిదిలిగాలితో నిటునటు వెదలనిమ్ము,
అవి పరస్పరాశ్లేషసౌఖ్యంబుఁ గాంచు,
వలపుచే దవ్వుదవ్వుల మెలఁగిరైన.

మృదుమధురకంఠములు నశియించినంత
నూహలోనను గాన ముట్టూతలూగు;
విరులు వాడిపోయినయంతఁ బరిమళమ్ము
లాత్మరేకెత్తు భావమునందె క్రమ్ము.

పూలరేకులనే వాడిపోవనిమ్ము,
వలపు లెన్నఁటికేనియు వాడిపోవు;
చెరిగిపోవవి యెదల రచించునట్టి
ప్రేమరేఖ లదృష్టంపు రేఖలగుట.

వాడిపోయిన రేకులో వలపుఁ గాంచి
తలఁపులో శాశ్వతమ్ముగా నిలుపుకొందు;
ఎప్పటికపుడె యెన్నొ నా హృదయమునకు
ఎగవరచు భావగతుల నీ మొగలిరేకు


ప్రేమ మూర్తీభవించిన రేకు గాన
నణువణువునందు వలపులీయుందనములె;
హృదయముల రెంటి నేకీకరించునట్టి
ప్రణయబంధంబు నిల్చు శాశ్వతముగాఁగ;

లేని లీను ప్రణయదృష్టిఁ గాని కానఁ
బడని హృదయాంతరాళపు టడుగునందు
దాఁచియుంచితి నిపుడు భద్రముగఁ గానుక
గా లభించిన యీ తొలిపూలరేకు.

చివురు పొత్తిళ్ల ప్రేమపుఁ జేతులందో,
ప్రియతచేత నెడముకాని వేణియందో,
నలిగి పోనిమ్ము పూరేకు నవయనిమ్ము;
అంతకంతకు వలపు లనంతములగు.

హృదయవేదనకో, స్థిరప్రేమమునకో,
మొదటి చిహ్నము వాడిన మొగలిరేకు—
చిన్ని నాయెదలోన వసించి, లో, వ
హించుకొన్నది భావప్రపంచములను.

౧౧. సంగీతము



వింజమూరి వరాహనరసింహాచార్యులుగారు

ఇదివరలో ఆంధ్రపత్రిక సంచికలందు * భారతీయగానమునందలి ద్వావింశతిశ్రుతులమాత్ర మెంచుటకు గల కారణములును, షడ్జపంచమషడ్జమధ్యమషడ్జగాంధారపద్ధతులవలన అనగా సంవాది పద్ధతి (Quentd and tertian Harmonics) వలన వీనిని కనుగొను విధమును, వివరణమును, అప్పటి వీని విలువలు, తంతియందు వీనిచే స్ఫురింపజేయబడుసంగతి పూర్వపువాగ్గేయకారులు శార్ఙ్గదేవుడు, రామామాత్యుడు, అహోబలుడు, సోమనార్యుడు, వేంకటమఖి మున్నగువారు చెప్పిన వీని వివిధవిధము లగు పేరులును, సామగస్యముచేసి నే చెప్పు విధమును, అందులకు కారణములును శ్రుతులను గూర్చిన పెక్కు ఇతరాంశములు చెప్పబడియుండెను.

మరియు ప్రమోదూత ఉగాదిసంచికయందు ఇరువదిరెండు శ్రుతులను కొన్ని కర్ణాటకరాగములందు ఎంచి సహేతుకము లగు కారణములతోగూడ కొంత చర్చించియుంటిని. పెక్కువత్సరముల నుండి వివాదహేతువగు నీ శ్రుతుల యంశ మిప్పుడు కొంతజనసమ్మతము దాల్చుట సంగీతకళయొక్క భావిభాగ్యదశకు సూచకము. ఈయంశము నెడ విసుగుజెంది, నిరాశగలవారై పూర్తిగ దీనిని విడనాడిన మన పెద్దలుసహిత మిప్పుడు క్రమక్రమముగ దీనియందు శ్రద్ధాభక్తులు కలవారగుచుంట భాగ్యమే.

కాని కొందఱు రాగములందు శ్రుతులను ఎంచి పేర్కొనునప్పుడు అద్దానికి విస్మయముజెంది యెందుల కిష్టపడనివారు పెక్కురిప్పుడు కలరని వినుటకు విచారమగుచున్నది. ప్రకృతపు గాయకులు రాగములందు ఒక్కపన్నెండుస్వరములనే కాక ద్వావింశతిశ్రుతులను పాడుచునేయున్నారు. రాగములు నియతస్వరమూర్ఛనయుతములయ్యు గొన్ని తదితరశ్రుతులనుగూడ చేర్చుకొని మిగుల రంజకములగుచున్న సంగతి-అనగా తమ ౧౨ స్వరములకన్న పెక్కువవానినే రాగములందు పాడునది వీరు గ్రహింతురుకాని ఇదమిత్థమని ప్రత్యేక శ్రుతిని గ్రహించి చెప్ప నొల్లకున్నారు. తత్తద్రాగకళాపోషకము లగు శ్రుతులు-అనగా రాగమును సువ్యక్తముచేయు శ్రుతులు-ప్రకృతమందలి రాగములందు మనవారు పాడువిధమున ఎంచిచెప్పుట సంగీతకళ నుద్ధరించుటే యని వీరు గ్రహింపవలయును. ఇందుచే నిటీవల మద్రాసు సంగీతపరిషత్సభవారు ౧౮ మాసములకు పైగా రాగములందు శ్రుతులను పేర్కొను అంశముగూర్చి చర్చగావించి, కడచిన ఏప్రియల్ మాసమందు ప్రత్యేకసలహాసంఘమును కూర్చి పైసంగతులను, మరికొన్ని భాషాంగరాగముల లక్షణమును విచారించియున్నారు కష్టసాధ్యము గు వీరిపనిని సంగీతప్రియులు మెచ్చుకొనక తప్పదు.

రాగములందు శ్రుతులు సమయమువచ్చినప్పుడెల్ల వ్యక్తము లగుచుండినను పూర్వపు వాగ్గేయకారులు-ముఖ్యముగ నిటీవలి వేంకటమఖి మున్నగువారు-మేళకర్తలనుచెప్పునప్పుడు ద్వావింశతిశ్రుతులను గ్రహించి వానితో జేర్చిచెప్పక వింతగ పదునారుపేర్లను పేర్కొనుచు పండ్రెండు స్వరములనుమాత్రము చేర్చి వీనితోనే మేరువు లెక్కవేసి డెబ్బదిరెండుమేళకర్త రాగములు లేక రాగాంగరాగములు ఏర్పగమటకు కారణము ఇతడు ౮౧/౮౦ విలువగల పైథాగొరియన్ కోమా (Koma) అని పాశ్చాత్యులు చెప్పుకొను శ్రుతిని యెంచకపోవుటయే. ఇందుకు కారణ మిది స్వల్పవ్యత్యాసముగు ధ్వనిమాత్రము కలిగిన దగుటయే. కాని ఈపృథక్ (స్వల్ప) ధ్వనులను మన పూర్వపు వాగ్గేయకారు లేమి, పాశ్చాత్యశాస్త్రవేత్త లేమి గ్రహించియే యుండిరి ఇట్టి పృథక్ధ్వనులు చేర్చనిచో రాగకళ పూర్తికానేరదని ప్రతిదేశము వారును చెప్పుచుంట చూడగలము. భరతుడు పై ౮౧/౮౦ శ్రుతిని ప్రమాణశ్రుతియని యెంచెను. ఈ శ్రుతియొక్క యాధిక్యము నతడు గమనించియుండె ననుట కతడుచెప్పు షడ్జమధ్యమగ్రామము లందలి శ్రుతుల గనుగొనునప్పుడు వీణయందు చెప్పిన దృష్టాంతమే నిదర్శనము. భరతుడు ప్రమాణశ్రుతిగూర్చి యిట్లు చెప్పెను

"మధ్యమగ్రామేతు శ్రుత్యపకృష్టః పంచమః కార్యః.

పంచమశ్రుత్యుత్కర్షాదపకర్షాద్వా యదన్తరం మార్దవాదాయతత్వాద్వా తత్ప్రమాణశ్రుతిః." (భరత. పు. ౩౮౬.)

* చూడుడు ఆంధ్రపత్రిక ఉగాదిసంచికలు శుక్ల ప్రమోదూతసంవత్సరములు.

అనగా షడ్జగ్రామమందలి పంచమము షడ్జముతో సంవాదిగ నున్నది. ఇందుచే నితడు మరియొకతావున

"అత్రయో యత్రాంశః సతత్రివాంగీ, యయోశ్చ నవత్రయోదశకం పరస్పరతః శ్రుత్యంతరే తావన్యోన్యసంవాదినౌ, యథా—షడ్జపంచమౌ ఋషభధైవతౌ గాంధారనిషాదౌ షడ్జమధ్యమావితి షడ్జగ్రామే, మధ్యమగ్రామే త్వేవమేవ షడ్జపంచమవర్జం పంచమర్షభయో శ్చాత్ర సంవాద ఇతి."

అని చెప్పినట్లు షడ్జపంచమములను రెండుస్వరములమధ్య ౧౩ శ్రుతులున్నవి. మరియు మధ్యమగ్రామమున పంచమము ఋషభముతో సంవాదిగ లేదు. పంచమఋషభములు రెండుస్వరములందు పది శ్రుతులు కలవు కావున వీనిని సంవాదిస్వరములుగ జేయుటకు వీనియందలి ౧౦ శ్రుతులలోను ఒక్కశ్రుతి యపకృష్టము చేయవలయును. అనగా వీనియందు ౯ శ్రుతు లుండునట్లు చేయవలయును. ఇందుచే షడ్జగ్రామమందలి షడ్జపంచమముల ౧౩ శ్రుతులు మధ్యమగ్రామమున ౧౨ శ్రుతులగుచున్నవి. ఇట్లు షడ్జగ్రామపంచమము మధ్యమగ్రామమందు ఎంతప్రమాణమున తగ్గింపబడినదో యదియే ప్రమాణశ్రుతియని భరతుడు చెప్పెను. ఇదియే పై ౮౧/౮౦ విలువగల శ్రుతి. ఇయ్యది చతుశ్శ్రుతికమునుండి త్రిశ్రుతికమును తీసివేయునప్పుడు కలుగుచున్నది. (౯/౮ × ౯/౧౦ = ౮౧/౮౦) ఈ ప్రమాణశ్రుతి పూర్వపు గ్రామరాగపద్ధతి యందును కందుము. భరతునికాలమునుండియు రాగములందు 'పృథక్' ధ్వనులు వాడబడుచుండినట్లు పై సంగతివలనను గ్రహింతుము.

ఆనంతరము పైశ్రుతినిబోలు మరిరెండు "పృథక్" ధ్వనులు కూడ పూర్వపు వాగ్గేయకారులు వాడుచుండినట్లు విదితము. ఇవి—

(౧) త్రిశ్రుతికము ౧౦/౯ నుండి ద్విశ్రుతికము ౧౬/౧౫ తగ్గింపబడునప్పటి ౨౫/౨౪ విలువగల శ్రుతియు (౧౦/౯ × ౧౫/౧౬ = ౨౫/౨౪).

(౨) త్రిశ్రుతికద్విశ్రుతికములనుండి చతుశ్శ్రుతికము ౯/౮ తగ్గింపబడునప్పటి ౨౫౬/౨౪౩ విలువగల శ్రుతియు (౧౦/౯ × ౧౬/౧౫ ÷ ౯/౮ = ౨౫౬/౨౪౩) దీనిని పాశ్చాత్యులు పైతాగ్రియన్ లైమా (Pythagorean lima) అని చెప్పుదురు.

వీనిని రామామాత్యుడు, వేంకటమఖి మున్నగువారు రాగములందు చేర్చినట్లు స్పష్టము. పాశ్చాత్యదేశములందును, పూర్వము గ్రీసు, పెరిషియా, అరేబియా మున్నగు దేశములందును నిట్టిశ్రుతులు వాడబడినట్లు వినదుము. శార్ఙ్గదేవుడు తన వికృతస్వరములందు చ్యుతమధ్యమము, చ్యుతషడ్జములను గ్రహించెను. కావున ఇవి రామామాత్యుని చ్యుతమధ్యమగాంధారము, చ్యుతషడ్జనిషాదములే కావున వీనివిలువలు వరుసగ ౬౪/౬౩; ౧౨౮/౧౨౫ అగుటచే వీనితో మధ్యమషడ్జములు చేరిన రాగములందు ౨౫౬/౨౪౩ లైమాశ్రుతి యుపయోగింపబడినట్లు విదితము.

శార్ఙ్గదేవుని వెనుకటివాడగు రామామాత్యుడు పేర్కొనిన యిరువది రాగాంగములందును ౮౧/౮౦; ౨౫౬/౨౪౩ విలువలుగల శ్రుతులను వాడినట్లు చూతుము. ఇట్లు ఒక సంగతి—ఇతడు చెప్పిన ౨౦ మేళములందును ౧౫ మేళములుమాత్రము స్వతంత్రములు. తక్కిన ౫ రాగాంగములును ౧౫ మేళములలో నేదేని యొక మేళమునకు తుల్యమే యగును. ఇతని సారంగనాట యిరువదియవ మేళము కాంభోజినుండి భిన్నముకాదు. ఇందుచే దెలిన ౧౫ రాగాంగములందును పైరెండుమూలు శ్రుతులు వాడబడుట కందుము. దృష్టాంతముగ ౮౧/౮౦ విలువగల శ్రుతి ఇతని శ్రీరాగము సారంగనాట, హిందోళ, దేశాక్షి, కన్నడగౌళ, శుద్ధనాట, ఆహిరి, రీతిగౌళ మున్నగు మేళములందును, ౨౫౬/౨౪౩ విలువగల శ్రుతి మాళవగౌళ, సారంగనాట, హిందోళ, దేశాక్షి, శుద్ధనాట, ఆహిరి, నాదరామక్రియ, శుద్ధవరాళి, వసంతభైరవి, కేదారగౌళమేళములందును చూతుము.

ఇక వేంకటమఖియు వైవిధ్యము శ్రుతులను రాగములందు చేర్చియుండుట గమనింపవలసిన విషయము. ఇవి యీతనికాలమున ప్రసిద్ధములగు ౧౯ మేళములందును కలవు * ౮౧/౮౦ శ్రుతి ఇతని వరాళి భైరవి, గౌళ, ఆహిరి, భైరవి, శ్రీరాగము, ముఖారి?, కాంభోజి, సింహారవ మేళములందును, ౨౫౬/౨౪౩ శ్రుతి సామంతవరాళి, ఆహిరి, శ్రీరాగము, కాంభోజి మున్నగు మేళములందును చూతుము.

ఆనంతరము క్రీ. శ. ౧౭౨౯-౧౭౩౫ కాలమునాటి తులజేంద్రగారి "సంగీతసారామృతము" నుండియు నీ ౮౧/౮౦ విలువగలశ్రుతి ఇతని ౧౯ మేళములందలి శ్రీరాగము, శుద్ధరామక్రియ, దేశావళి, శంకరాభరణము, భైరవి, వేగవాహిని, ముఖారి, వసంతభైరవి మేళములందును మరి ౨౫౬/౨౪౩ శ్రుతి శుద్ధనాట, మాళవగౌడ, దేశావళి, వరాళి, శంకరాభరణము మున్నగువానియందును వాడబడినట్లు స్పష్టము. ఈసంగతులవలన ప్రకృతివికృతిస్వరములకు కారణములగు చతుశ్శ్రుతిక, త్రిశ్రుతిక, ద్విశ్రుతికములును మరి వీనిసంయోగములు, పంచశ్రుతికములు, షట్శ్రుతికములు మున్నగునవే కాక ద్విశ్రుతికము (౧౬/౧౫) కన్న తక్కువగు "పృథక్" ధ్వనులు ౮౧/౮౦; ౨౫/౨౪; ౨౫౬/౨౪౩; ౩౧/౩౦; ౨౮/౨౭; ఇత్యాదులగు విలువగల ఏకశ్రుతి, అర్ధశ్రుతి మున్నగునవి పూర్వమునుండియు రాగములందు వాడబడుట విదితము కాగలదు.

గ్రీసు, పెరిషియా, అరేబియా మున్నగుదేశములందు నీ యంతరములు విరివిగా వాడబడుచుండినట్లు తెలియనగును. ౧౪-వ శతాబ్దమందుండిన అబ్దుల్ ఖాదర్ సంగీతవేత్త మతము అరేబియా పెరిషియా దేశములందు పాదుకొనినట్లు చరిత్రవల్ల గ్రహింతుము. ఇతడు ౨౫౬/౨౪౩ విలువగల లైమాయంతరమును విస్తారముగను, ఇంతకన్న తక్కువశ్రుతి

* ఇతని ౭౨ మేళములు తనకల్పితములని చెప్పుకొనినాడు. కాని తనకాలమునందలి వాడుకయందుండిన రాగాంగములు ౧౯ మాత్రమే అని చెప్పినాడు. వీనివివరణము రాగములగూర్చి వ్రాయునప్పుడు చేతును.

౫౩౧౪౪౧/౫౨౪౨౮౮ విలువగల కోమాయంతరమును కొలగిగను చేర్చుకొని స్థాయియందు పదునారుస్వరములను గ్రహించి చెప్పెను. ఈ ౧౬ స్వరములు ఆయా దేశములందు ప్రబలము లగుటయేకాక మనదేశమునందు నీపద్ధతికి గోటుకలిగియుండెననియు చెంచ చ్చును. ౧౬-౦ శతాబ్దమునాటి రామామాత్యుడు ఈపద్ధతి కొంతి యెరిగియుండియే కాబోలు ఏడు వికృతిములతో జేర్చబడిన ౧౨ స్వరములను పేర్కొనెను. ఆ గ్లంచు లకు కారణము ఆనాటికి పారశీకులు భాగతసామ్రాజ్యలక్ష్మిని చెబట్టి తమదేశమునుండి కవులను గాయకుల నీదేశమునకు తముతో దీసుకువచ్చి యుండిరనియు నిందుచే వీరినుండి మనవారు కొన్ని సంగతులు గ్రహించి కాని, వారికి చెప్పగాని యుందురనియు చందుటకు వీలగు రిత్రాంశ ములు కలవు. అనంతరము వేంకటముఖియు నిట్లు పదునారు స్వరము లకు పేర్లుచెప్పి పైన తెలిపినట్లు ౯/౮ మున్నగు విలువల గ్రసగలను గమనింప నొల్లకుంటచే బండ్రెండుస్వరములే వీనినుండి గ్రహించి యుండెనని యు దలియుదుము.

ఇట్లు భారతీయరాగములందు ల ఇదివరలో చెప్పబడిన శ్రుతులు అనగా ౨౫౬/౨౪౩, ౩౨/౨౭, ౯/౮, ౮౧/౬౪, ౬౫/౫౪, ౪/౩, ౩/౨, ౧౨౮/౮౧, ౨౭/౧౬, ౧౬/౯ మున్నగు విలువ గలవి పై ౯/౮, ౨౫౬/౨౪౩, ౨౫౬/౨౪౩ శ్రుతియంతరములను పండ్రెండు స్వరములకు జేర్చిన కలుగుచున్నవని యెంచితిమికదా. పైవిధములగు శ్రుతులు మాత్రముకాక యనేకవిధములగు శ్రుతులు సంవాదపద్ధతి ననుసరించి కలిగినవానిని పారశీకులు, అరేబియనులు మున్నగు పాశ్చాత్యులు వాడి తమరాగములందు వాడుచుండుట గమనింపదగిన విషయము. ఇందు చేతను పండ్రెండుస్వరములే రాగములను గ్రసపరగాలవను సంకుచిత భావమును కొందరు మనవారికి మనసున పీడగలదు. అరేబియా పారశీక ప్రదేశములందలి "జాల్ జల్" రాగమున ౨౧౭/౨౦౦; ౧౧౧/౧౦౦ యంతరమును, మరి ౧౮/౧౭ విలువగల వనశుద్ధనిషాదమును వాడబడినట్లు విదితము. వారి "నావా" రాగమందు ౩౨/౨౭, ౬/౫ విలువగల మనశుద్ధ గాంధార చతుశ్రుతిఋషభములు వాడియుండుట కంగుము. (ఇందుచే వీనియందుగల ౨౭౬/౨౪౩ శ్రుతిని వీరు గ్రహించియుండుట గమనింపదగిన విషయము) ఇంకను ౨౨౧/౨౦౦ యంతరమునకు చేరువగు వింతయంతరములను ౬౫/౫౪, ౬౬/౬౧ కూడ వారు గ్రహించియుండుట పెక్కుశ్రుతులను చేర్చుకొను ఆతురతను తెలియజేయుచున్నదనవచ్చును. జావాదేశమున మరియొక ౬౫/౬౪ యంతరమును (ఇది స్థాయి ౫-వ భాగిక మగుచున్నది.) ఇట్టి ౨౨౩/౨౦౫, ౧౮౪/౧౭౫ విలువగలవియు వాడబడుచున్నవి. ఇంక ననేకవిధములగు శ్రుతులు ఆయాదేశములందు వాడబడుచుండినట్లు తెలియగలము.

ఈవిధమున అరేబియా మున్నగుదేశములందలి వాడుకలోగల పెక్కుశ్రుతులు ౨౨౦/౨౦౯, ౧౧/౧౦, ౧౨/౧౧, ౩౨/౩౧ మున్నగు విలువగలవానిని మన వారు గ్రహింపకున్నారు. ఈశ్రుతులు చేర్చబడిన పారశీకపు స్వరావళియు పంచమభావము (Perfect fifths) ననుసరించియే నిర్మింపబడినదని హెల్మహోల్జ్సు శాస్త్రవేత్తయు నంగీకరించియుండెను.

పైన చెప్పిన అబ్దుల్ ఖాదర్ శాస్త్రజ్ఞుడు షడ్జపంచమభావము ను పదియారు పర్యాయములు గుణించి తన ౧౭ స్వరములను చెప్పు నప్పటి విలువలతో నలరారు పైయంతరములుగల శ్రుతులు మనము కూడ గ్రహించుట భావ్యమే. ఆతని ౧౭ స్వరము లిట్లు చెప్ప బడెను: స; స ౨; రి†-౩; రి*-౪; రి-౫; గ†-౬; గ*-౭; గ-౮; మ-౯; మ-†౧౦; మ* ౧౧; ప-౧౨; ద†-౧౩; ద*-౧౪; ద-౧౫; ని†-౧౬; ని-౧౭; స-౧౮. [ఇందు †గుర్తుస్వరములమధ్య (అర్థాంశ) ౨౫౬/౨౪౩ విలువకును, *(నక్షత్రాకారము) ౫౩౧౪౪౧/౫౨౪౨౮౮ విలువకును భేదము గల్గు కోమలస్వరము]

ప్రకృతపు రాగములందు మనవారును పెక్కు శ్రుతిప్రమాణ ములను (Ratio) చేర్చి పాడుచుండుట విదితమని యెంచియుంటిమి ఇందుకు తార్కాణముగ ముఖ్యములగు కొన్ని రాగములం దెచ్చట ఈ యాశ్రుతులు కలుగుచున్నదియు సహేతుకముగ గ్రిందటిసంచికయందు కొంత చెప్పియుంటిమి. కొలదిమాసముల క్రితము జరిగిన సంగీతపరిషత్సభయొక్క ప్రత్యేకసంఘము నందీశ్రుతులు రాగములం దీవిధముగ నిరూపింపబడెను.

(౧) ౨౫౬/౨౪౩ (లేక ౩౨/౩౧) విలువగల ఏకశ్రుతిఋషభము ఇప్పటి ౭౨ మేళముల ననుసరించిన తోడి, గౌళ మున్నగురాగములందును
(౨) ౧౬/౧౫ ద్విశ్రుతిఋషభము మాయామాళవగౌళమేళమునను
(౩) ౧౦/౯ త్రిశ్రుతిఋషభము భైరవి, కాంభోజియందును
(౪) ౯/౮ చతుశ్రుతిఋషభము కల్యాణియందున
(౫) ౩౨/౨౭ శుద్ధగాంధారము భైరవి, తోడియందును
(౬) ౬/౫ సాధారణగాంధారము ఖరహరప్రియయందును
(౭) ౫/౪ అంతరగాంధారము కాంభోజి, శంకరాభరణములందును
(౮) ౮౧/౬౪ తీవ్ర లేక చ్యుతమధ్యమగాంధారము కల్యాణియందును
(౯) ౪/౩ శుద్ధమధ్యమము శుద్ధమధ్యమరాగములందున
(౧౦) ౨౭/౨౦ తీవ్రమధ్యమము బేగడయందును
(౧౧) ౪౫/౩౨ ప్రతిమధ్యమము మేచకల్యాణియందును
(౧౨) ౭౨౯/౫౧౨ వరాళిమధ్యమము వరాళిరామప్రియలయందును
(౧౩) ౩/౨ పంచమము పంచమవర్జముకానివానియందును
(౧౪) ౧౨౮/౮౧ (లేక ౩౨/౨౦) ఏకశ్రుతిధైవతము సావేరియందును
(౧౫) ౮/౫ ద్విశ్రుతిధైవతము మాయామాళవగౌళ తోడియందును
(౧౬) ౫/౩ త్రిశ్రుతిధైవతము కాంభోజియందును
(౧౭) ౨౭/౧౬ చతుశ్రుతిధైవతము కల్యాణియందును
(౧౮) ౧౬/౯ శుద్ధనిషాదము కాంభోజి, భైరవియందును
(౧౯) ౯/౫ కైశికినిషాదము ఖరహరప్రియయందును
(౨౦) ౧౫/౮ కాకలినిషాదము శంకరాభరణము, మాయామాళవగౌళ యందును

(౨౧) ౧౫/౮ తీవ్రనిషాదము లేక చ్యుతషడ్జము కల్యాణి, కురంజి యందును

(౨౨) ౧ షడ్జము అన్ని రాగములందును - ఇట్లు వాడబడుచుండినట్లు విదితము.

గ్రీసు మున్నగు పూర్వపు పాశ్చాత్యదేశములందును హిందూ దేశమునందువలె శ్రుతులు వాడబడుచుండినట్లు యోచించితిమికదా! భరతుడు, శార్ఙ్గదేవుడు మున్నగు మనవాగ్గేయకారులు చెప్పుచుండిన ౧౦/౯, ౧౬/౧౫ విలువలుగల శుద్ధఋషభ శుద్ధధైవతములను వారు గ్రహించియుండిరి. కాని వేంకటమఖి సంప్రదాయము ననుసరించిన ౭౨ మేళములందును యీవిలువలను చూడము. ఇతడు వీనిని పాటించుటకు బదులు ౯/౮, ౨౭/౧౬ విలువలుగల చతుశ్శ్రుతిఋషభధైవతముల నే గ్రహించి వీనినిచేర్చి తన ౭౨ మేళముల నేర్పరచెను.

ఇదివరలో చెప్పబడినట్లు ౬/౫, ౩౨/౨౭, ౩౨/౨౫ విలువలుగల "పృథక్" ధ్వనులను మేళములందు వేంకటమఖి చేర్చియుండకపోవుటచే భైరవి ఖరహరప్రియరాగములందు ఒక్క గాంధారమునే - అనగా ౬/౫ విలువగల సాధారణ గాంధారమునే-చెప్పియుండెను. కాని భైరవియందు ౬/౫ సాధారణగాంధారము కాక దీనికి కొంచెము కోమలమగు ౩౨/౨౭ విలువగల శుద్ధగాంధారము వాడబడుట విదితము. ఇట్లు ఖరహరప్రియయందు ౬/౫ గయు, భైరవియందు ౩౨/౨౭ గయు వాడుచుండినను అట్లు యోచింపక రెండు రాగములకు వేంకటమఖి ఒక్క గాంధారమే చెప్పియుండెనని భావించి గురికి బారెడు హెచ్చుతగ్గుగ మనవారు చెప్పుచుంట వింతగొల్పకమానదు. ఈవిధముననే తోడిమాయామాళవగౌళ ఋషభములు, కాంభోజికల్యాణిగాంధారములు, శంకరాభరణ మధ్యమములు మరి పూరికల్యాణివరాళిమధ్యమములు, మాయామాళవగౌళకల్యాణినిషాదములు, కాంభోజిఖరహరప్రియధైవతములు, వేరువేరయ్యు వీనిని ఒక్కవిధమగునవిగనే యెంచుట సరికాదు. ఇట్లు చేయుటది కలాపోషకము కాదు. ఇప్పుడే రాగములు సువ్యక్తములై సులభగ్రాహ్యము లగుచున్నవి. విద్వాంసు లాయాసంగతుల నెరిగియుండినను విద్యార్థి కీరహస్యము తెలియకపోవుటచే రాగమును సుందరముగ సువ్యక్తము చేయజాలకపోవుచున్నాడు కావున వీని వివరణమిప్పుడు ఆవశ్యక మగుచున్నది.

కొంచె మెంచునట్లు పూర్వపు వాగ్గేయకారులు ప్రతిశ్రుతి చేరికగల రాగాంగములను చెప్పక ప్రకృతిస్వరములతోను మరికొన్ని ముఖ్యములగు స్వరములు అనగా ఉత్కర్షాపకర్షల నొందినప్పటి (శ్రుతి మార్పువలన కలిగిన వికృతిస్వరములతోను మాత్రము మేళకర్తల నేర్పరచియుంటచే శ్రుతులను గమనించియుండలేదనుట సరికాదని పై సంగతులవలననే తెలియును. ఈసంగతిగూర్చి యింకను తెలియుటకు ప్రాచీనగ్రామరాగపద్ధతి యెట్లుమారి రాగాంగరాగపద్ధతి కెట్లు తావిచ్చినదియు నీరాగములచరిత్రము నెరిగియుండుట యావసరము. వీని నెల్ల నిట వ్రాయుట వేరుగ్రంథము నిర్మించుట కావున ముఖ్యమగు సంగతిమాత్రము చెప్పెదను.

పూర్వమునుండి శ్రుతులు, మూర్ఛనలు, గ్రామములు, రాగములు, తానములు మున్నగునవి యెట్లు పరిణామము చెందుచుండినదియు నెంచుటకు మూడుకాలము—(౧) గ్రామరాగకాలము (౧౫-వ శతాబ్దమువరకు) (౨) మధ్యకాలము (౧౫-౧౭ శతాబ్దము వరకు) (౩) ఆధునికకాలము-ల నెంచి వీనియందలి వీనిచరిత్ర. నారయవలసియున్నది. గ్రామరాగకాలమున రాగములు ఏడు ప్రకృతిస్వరముల నుండిమాత్రము గ్రహించిరనియు నాకాలమున భరతుడు చెప్పిన మరి నాలుగు అంతరస్వరములు (వికృతిస్వరములు) "స్వరసాధారణ" మను పేర రాగములందు కొంతనియమముతో నైనను వాడబడుచుండెననియు గ్రహింతుము ఇతని పదునాలుగు గ్రామరాగములు విస్పష్టములు కావనియు, షడ్జగ్రామరాగములకును మధ్యమగ్రామరాగములకును కడుస్వల్పభేదమువాత్రి ముంటచే ముఖ్యమగునవి ఏడుగ్రామరాగములుమాత్రము గ్రహింతుమనియు దెలియవలయును. ఇందుచేతనే ఇతడు తనపూర్వపుగ్రామరాగములనుండి ఏడు శుద్ధజాతులనుమాత్రము పేర్కొనె నందుము. ఈ సప్తజాతులు మన మేళకర్తలవలె సప్తస్వరములను కలిగియున్నవి. ఇవికాక ఇతడు పై 'స్వరసాధారణ' చేర్చియు షాడవఔడవభేదములచేత మరికొన్ని వికృతజాతులను చెప్పెను. అనంతరము శార్ఙ్గదేవుడు భరతునిజాతులను పూర్వప్రసిద్ధములుగమాత్రము చెప్పి తనకాలమునందలి వాడుక ననుసరించి పెక్కు వికృతములను చేర్చిన రాగాంగభాషాంగక్రియాంగఉపాంగరాగములను విపులముగ జెప్పియుండెను. ఇందుచే భరతుడు నియమముతో రాగములందు చేర్చిన యన్యశ్రుత్యాశ్రయము లగు వికృతస్వరములను ఇతడు విరివిగ రాగములందు వాడియుంట తెలియుదుము. ఇట్లు పూర్వమునను ప్రతిశ్రుతిచేరికగల రాగములు ధ్రువమగుట లేదు. కాని శుద్ధస్వరములు మరి యన్యశ్రుత్యాశ్రయము లైన వికృతస్వరములు క్రమక్రమముగ రాగములందు వానిని సువ్యక్తములు సేయుటకై చేర్చబడుచుంట కందుము.

ఇక మధ్యకాలమున ప్రకృతివికృతిస్వరసంజాతము లగు రాగములు పెక్కులు వెలసియుంటచే పూర్వపు గ్రామరాగపద్ధతిమారి శార్ఙ్గదేవుడు సూచించిన రాగాంగభాషాంగపద్ధతి నములునకు దెచ్చుటకుగల కుతూహలము మిక్కుటముగ నుంట గమనించగలము. రామామాత్యుడు, సోమనాథుడు, పుండరీకవిఠలుడు, అహోబలుడు మున్నగు నీకాలమువారు రాగములందు ప్రకృతివికృతస్వరముల నన్నియు జేర్చి వారువారివిధమున ౧౯ లేక ౨౦ మేళములు మాత్రము చెప్పుచుండిరి. ఈమేళములు అన్ని స్వరములు క్రమముగా చేరువు లెక్కవలన చేర్చబడియుండకపోవుటచే గాబోలు వేంకటమఖి యట్లులెక్కవేసి తన ౭౨ మేళముల పద్ధతి నెప్పి

వెంట్రుకల పెంచెడి జీవము



మీ శిరోజములు చక్కగా పెరుగక, నెఱసినను లేక ఊడిపోవుచున్న, దీనికి కారణము లను గ్రీజులు ప్రశ్నించినముగా నెరమునం దున్నంతకాలము, యిది కలుగు చునే యుండును. కాని శిరోజములను చక్కగా పెంచు కామాఖ్యునకు శిరోజములకు జీవ మనబడు

కామినియా నూనె (రిజష్టర్డు)

శిరోజములను పట్టుకుచ్చువలె, నిగనిగ మెరయునట్లు పెంచుట కాకర్షకమైన నానా విధములగు నూనెలు, నిజానికలు 37 యిందు గలవు. మొదటకు నల్లనిరంగు కలిగించి పోషించును. ఇందు జేసిన 37 విధములగు దినుసులు మీ వెంట్రుకలకు నూతనకాంత మును తెచ్చును. నేడే కామినియానూనెను కొనుడి.

1 సీసా వెల రు. 1-0-0 వి. పి. చార్జి 6 అణాలు ప్రత్యేకము.
3 ,, 2-10-0 ,, 12 ,,

ఓట్టో దిల్‌బహార్ (రిజష్టర్డు)

ఇప్పటి అత్తరువులకెల్ల రాజస్థాన మాక్రమించినది



ఓట్టోదిల్‌బహార్ యొక్క ఆనందమును పేర్కొన్నట్టి సామర్థ్యము గురించి చెప్పుట నవసరము.

OTTO DILBAHAR.

మీ జేబురుమాలా మీద కొన్ని చుక్కలు వైచి చూడుడు, మిమ్ములనొక సుగంధ పరిమళపుష్పవాటిక యందుంచును.

ఓట్టోదిల్‌బహార్ - మేలైన అత్తరువు
మద్యసార మిందు చేరనేలేదు

దీనికి సాటియైనది లేదు. గొప్ప గొప్ప స్త్రీ పురుషు లందరిచేతను మెచ్చుకొనబడినది.

వెల ½ ఔన్సు సీసా 1-కి రు. 2-0-0 పోస్టేజి అ. 6. ప్రత్యేకము
,, ¼ ,, ,, 1-4-0 ,,
,, 1 డ్రాం ,, 0-12-0 ,,
,, ½ ,, ,, 0-8-0 ,,

పరీక్షార్థము 2 అణాలు పోస్టు స్టాంపు లంపిన నమూనాసీసాను ఉచితముగ నంపుదుము.

పెద్ద అత్తరు దుకాణందార్లందరివద్దను విక్రయించబడును.

ఉచిత నమూనాను పరీక్షింపుడు

జడ్‌మెన్స్ సైప్రెస్ సాల్వ (రిజష్టర్డు)



అలసట, నీర్సనొప్పులు మున్నగు నాయాలకు దివ్యౌషధము. గొంతు, కాళ్లు, నడుము మున్నగు భాగములందగు నొప్పులుకలిగిన, సైప్రెస్ సాల్వును నొప్పి గలచోట రుద్దిన శీఘ్రముగ బాధ లుపశమించును. పరిశీలింపబడి సూచించబడిన సిద్ధౌషధము.

నమూనాలనుచితముగా పంపగోరువారు పోస్టేజి నిమిత్తం రెండణాల స్టాంపు పంపవలెను.

వెల బుడ్డి 1-కి రు. 1-0-0.

వి. పి. చార్జీలు 6 అణాలు ప్రత్యేకము.

కామినియా వైట్‌రోజ్ సబ్బు

యితర రకములకంటె మేలైనది. మంచి పరిమళము గలది. ఆనందము ననుభవించుటకు కిదియే సరియైన సబ్బు.

వెల 3 బిళ్లలు గల పెట్టె 1-కి అ. 0-14-0

వి. పి. చార్జి ప్రత్యేకము.

సోల్ ఏజెంట్లు:—**ది ఆంగ్లో ఇండియన్ డ్రగ్ అండ్ కెమికల్ కంపెనీ,**


285, జుమ్మామసీదు మార్కెట్, తపాలాపెట్టె నెం. 2082, బొంబాయి 2.



శ్రీ ఇర్విను ప్రభువు



శ్రీ గాంధీమహాత్ముడు





ఇండియన్ రౌండుటేబిల్ కాన్ఫరెన్సు సెంటుజేమ్సుభవనము, లండనునగరము.

౧. ఎనుబది తొమ్మండుగురు ప్రతినిధులు.

౨. హౌస్ ఆఫ్ లార్డ్సులో ఇండియన్ కాన్ఫరెన్సు, కాశ్మీరమహారాజు ఉపన్యాసమును చదువుచుండుట

యుండెను. ఈపద్ధతియే నవీనముగ మనము [illegible] మేళముల నేర్పరచునప్పుడెల్లను సప్తస్వరములు [illegible] నట్లును, సాధ్య[illegible] చేరికలుగనే యుండునట్లును [illegible] వాగ్గేయకారులు ఎంచియుండిరి. వీనియందును ద్వావింశతిశ్రుతులు వరుసగ నెంచబడలేదు. అట్లెంచబడుటకు వీలును లేదు. కొన్ని శ్రుతులవలన జనించిన స్వరములే రాగములందు చెప్పుట యాచారముగ నున్నది. ఇవి రాగమునకు ప్రవాదులుగ నుండగలవు. కాని రాగకళలను వట్టి సప్తస్వరములు పోషింపలేవని వారును గ్రహించి యుండకపోలేదు. కావుననే రాగమును విస్పష్టముసేయుటకు కొన్ని గమకములను వారు చెప్పుచుండిరి.

ఇట్లుకాక ద్వావింశతిశ్రుతులను మేరువులెక్కచే రాగముల నెంచినయెడల యనంతములగు రాగాంగములు కలిగి యవి యసహ్యములగుటయేకాక యగ్రాహ్యములుగకూడ నుండగలవు. ౧౨ స్వరస్థానములను చేర్చినప్పుడే మనకు ౭౨ మేళములు కలుగుచుండ, నివియే యనావశ్యకములని కొందరు తలంచుతరి పై విధములగు రాగములు కడువ్యర్థములు ననావశ్యకములు నగుచున్నవనిన వింతలేదు. అందుచే ప్రతిశ్రుతి చేరికగల రాగము లెప్పుడును చెప్పబడియుండలేదు. కాని రాగములందు ఏకశ్రుతి యంతరములను మరి యిట్టి చిన్న యంతరములను పైకాలములం దెల్లప్పుడు వాడబడినసంగతి మరువకూడదు.

మరియొక సంగతి. వేంకటముఖి ౭౨ మేళముల నేర్పరచునప్పుడు ఏకశ్రుతి, ద్విశ్రుతి ఋషభములకు ఒక్కశుద్ధ 'రి'యు, త్రిశ్రుతిచతుశ్శ్రుతిఋషభముల కొక్కచతుశ్శ్రుతి 'రి'యు, నిట్లు శుద్ధచతుశ్శ్రుతి దైవతులకు చతుశ్శ్రుతి 'ధ'యు, శుద్ధసాధారణగాంధారములకు సాధారణ 'గ'యు, అంతరతీవ్రగాంధారములకు అంతర 'గ'యు, తీవ్రశుద్ధమధ్యమములకు శుద్ధ 'మ'యు, ప్రతిమధ్యమ వరాళిమధ్యమములకు ప్రతిమధ్యమమును, శుద్ధకైశికినిషాదముల కొక్కకైశికి 'ని'యు, తీవ్రకాకలినిషాదముల కొక్కకాకలి నిషాదము నిట్లు పదిస్వరములకును ఒక్కొకదానియందు రెండేసి శ్రుతులనుచేర్చి చెప్పియుండెనుకదా! ఈ రెండేసిశ్రుతులయొక్క స్వల్పస్వనముల కొక్కపేరు చెప్పుటకు కారణ మితడు చిన్నయంతరములను [illegible] ఇట్టివానిని స్థాయినుండి తీసివేసియుంట గమనించియుంటిమి. పైరెండుశ్రుతులు స్థూలముగ నించుమించు ఒక్కధ్వనివలె నుండునని యెంచికాని, రాగములను విస్పష్టము నేయుటకు సప్తస్వరములుకాని మరి యితరస్వరములు కొన్నికాని చాలియుండక పోవుటచేతను, స్వరము లెప్పుడును శరీరమందలి యెముకలవలె రాగముల కాధారము లగుచున్నవి కావున అవి రాగమున కందము తీసికొనిరాజాలవని యెంచినప్పుడు సప్తస్వరమూర్ఛనయుతముగనే రాగములను పేర్కొనిన చాలునని యెంచికాని వేంకటముఖి ౧౨ స్వరములయొక్క ప్రస్తారములతోనే రాగాంగములను చెప్పియుండెనని [illegible] కాలమునందేమి, ఇప్పుడేమి రాగముల [illegible] స్వరములుమాత్రము కాక మరికొన్ని శ్రుతులనుకూడ గమకములతో చేర్చి మనవారు రాగకళలను పోషించుచునే యుండిరనుట మరువకూడదు.

కాని వేంకటముఖి యేర్పరచిన ౭౨ మేళములు కొన్ని వివాదిదోషములతో నున్నవని వింతగ కొందరు చెప్పుచుంట కలదు. వివాదిదోషముగల నలువదిమేళములందలి పైదోషమును పారద్రోలుటకు వివాదిస్వరమును వర్జించియు, లేకయది సంవాదియగునట్లు గమకముతో చేర్చియు పాడుట సంప్రదాయమని యి పని సుబ్బరామదీక్షితులు తన 'సంగీతసంప్రదాయప్రదర్శిని' గ్రంథమున జెప్పియుండెను. వివాదిస్వరసంయోగము లనబడువానియందు అవి రంజకము లగుటకు అన్యశ్రుతులను గమకములపేర చేర్చబడుట విదితము కావున రాగములందు పైశ్రుతులు వ్యక్తము లగుచునే యున్నవి ఇట్లు కొన్ని ప్రత్యేకశ్రుతులను గమకములచే వ్యక్తీకరించుచునేయుండిరని యంగీకరించినప్పుడు ఆయాశ్రుతులను రాగములందు పేర్కొనుట యనావశ్యక మగుచునే యున్నది. తక్కినరాగకళ గమకములచే పోషింపబడుచున్నది.

మరియు ద్వావింశతిశ్రుతులు వరుసగ నాలకించుట పూర్వము కాని యిప్పుడుకాని మాటము కాని కొందరు ముఖ్యముగ నుత్తర హిందూస్థానపు విద్వాంసులు వీని నట్లు పాడుట కలవడుచుండినట్లు వినుదుము. ఏరాగమందైనను మూడుశ్రుతులు వరుసగ అనగా చతుశ్శ్రుతి, పంచశ్రుతి ఋషభములు మరి యంతరగాంధారములు పాడబడుట పూర్వగ్రంథములనుండియు జూడము. ఇందుకు కారణము ఒకస్వరమునకును మరియొక స్వరమునకును ముఖ్యముగ యంతరము వివాదిగ నుండుట యందురు శుద్ధస్వరములలో (రిగ) ధనిలు పరస్పరవివాదులగుననియు వికృతస్వరములలో సాధారణ అంతరగాంధారములు, కైశికికాకలినిషాదములు వివాదులగుననియు వేంకటముఖి యెంచియుండెను. వివాదిస్వరములగూర్చి సోమనాథు డిట్లు చెప్పెను:

"ఏకశ్రుత్యంతరితౌ వివాదినౌ వైరిణౌ మిథో భవతః"

ఈసంగతి గ్రీకులును గ్రహించియుండిరి. అరిష్టోక్సనసు (Aristoxeneus) వరుసగ నుండిన మూడుశ్రుతులను వినుట దుస్తరమని యెంచెను. (It is impossible to hear three next door notes in succession) తంత్రి కంపించునప్పుడు కలుగు 'స్వయంభు' ధ్వనులు లేక "అనురణనాత్మకధ్వనుల"ను మనము గ్రహించునప్పుడవి వరుసక్రమమునకాక పంచమము, మధ్యమము, అంతరగాంధారము, సాధారణగాంధారము ఇట్లు కలుగుచుండుట ప్రకృతిస్వాభావికము. ఇందుచే వరుసశ్రుతులు పాడుటకు యోగ్యము లనదగదు. కావుననే ఇట్టివానిని రాగములందు ఏకాలమునను కానము.

పైసంగతులవలన నిప్పటికి తేలినయంశము లిట్లు గమనింతుము: (౧) శ్రుతియనినను స్వరమనినను ఒక్కయర్థముగనే భరతాదివాగ్గేయకారులు ఎంచిరి (౨) ఇట్లే యనంతరము రామామాత్యులు మున్నగు శాస్త్రవేత్తలు గ్రహించియుండిరి. (3) శ్రుతియన వినబడుశబ్దము లేక ధ్వనికావున యిది శ్రావ్యమగుధ్వని (Musical sound) లేక ధ్వనిగ (Any sound) నుండవచ్చును. కాని స్వరము రంజకత్వము గల ధ్వనియే (౪) స్వరము విశింబము చేయబడిన శ్రుతియనవచ్చును (౫) శ్రుతులు రాగములం దుపయోగింపబడినప్పు డవి స్వరములనే గణించబడెను (౬) కొన్ని శ్రుతులుమాత్రము రాగములం దుపయోగింపబడనప్పుడు వీనిని రాగములందలి వానినుండి ప్రత్యేకముగ జెప్పుటకై శ్రుతియని వ్యవహరింపబడుచుండెను (౭) ఇట్లు రాగములందు వదలివేయబడిన శ్రుతులు మరియొకరాగమున నుపయోగింపవచ్చు ననుటచే నివెల్ల శ్రావ్యమైనవిగనే గ్రహింపవలయును (౮) శ్రుతులు ఆయారాగములందుండి రాగకళను పోషించుచున్నవి (౯) మన రాగకళ నిట్లు పోషింపదగు శ్రుతులు ఇరువదిరెండుమాత్రము పూర్వము నుండియు మనవారు గ్రహించుచుండిరి కావున నవియే చాలును (౧౦) రాగకళ నింకను సువ్యక్తము సేయగలుగుటకు మనవారు గమకములు చేర్చుచుండిరి కావున విస్తారములగు శ్రుతులు ఆవశ్యకములు కావు (౧౧) పెక్కురాగములందు సూక్ష్మములగు శ్రుతులు గమకసంజాతములు కానివే యిరువదిరెండుమాత్రము రాగములం దావశ్యకములు కావున వానిని ప్రతిపాదించుటయే సరియైయుండుట సహజము. (౧౨) పెక్కుశ్రుతులను మనస్థాయియందు చేర్చుట ద్వావింశతిశ్రుతిపద్ధతిని వ్యతిక్రమముగ మార్చుటగును కావున నట్లు మను నీపద్ధతికి భంగము కలుగునట్లు అనేకశ్రుతులను చేర్చుట భావ్యము కాదు. (౧౩) అనేకులు అనేకరీతుల శ్రుతి నామములు చెప్పుచుండినను పైన తెలిపిన పేర్లు నవీనకాలమునకు తగియున్నవని గ్రహింపబడుచున్నవి. (౧౪) రాగలక్షణము నాగయునప్పు డీపేర్ల నుపయోగించుట భావ్యము.

వసంతము

అంబటిపూడి నరసింహశర్మగారు

౧

అరుణసహకారమృదుపల్లవాంకురములు
కొరికి కోయిలల్ గీతాల గూర్చుకొదమ
తుమ్మెదల పిండు పుష్పరసమ్ముం గ్రోలి
యవనిమార్మ్రోంగ ఝుంకారరవము సేయ
పశ్చిమానిలు డతిశుష్కపత్రములను
దాకి యుత్కటమర్మరధ్వని రచింప
చెట్లులన్నియు చివురెత్తి, చిన్ని చిన్ని
పవడములగాసి బహుమతుల్ పైకి జూప
ప్రకృతినృత్యవిద్యాభ్యాసపాటవమ్ము
నెఱపు నవవసంతర్తుమందిరములోన.

౨

ప్రకృతివర్ణనాసక్తులౌ భావకవుల
తరళరత్నమ్ములైన గీతాలలోన
లలితసుమనోజ్ఞవ్యాససంకలనమునను
చెలగునట్టి ఉగాదిసంచికలలోన
పటుతరప్రేమపాశసంబద్ధులైన
కామినీకాముకాంతరంగాలలోన
రక్తవిద్రుమదీప్తివిరాజితమయి
నవనవంబగు చూతపల్లవములోన
ప్రవిమలంబగు కోయిల పాటలోన
జాగరించెడి నూత్నవసంతలక్ష్మి.

౩

ఓ వసంతమా! వివిధవిధోరుపుష్ప
సంచయం బేకడల సమార్జించినావు
సర్వదిగ్వ్యాప్తగంధవిస్తారములను
చిన్ని పుష్పాలలో నెట్లు చేర్చినావు
ప్రకృతిచిత్రమ్ములో పాదపమ్ము కొసల
రక్తరేఖాంకితమ్ముగా రక్తపల్ల
వప్రసూనాల చిత్రించి వ్రాసినావు
గరిమ నెట నేర్చి తీచిత్రకారవిద్య.

రాత్రి

తల్లాప్రగడ విశ్వసుందరమ్మగారు

కోపభరవివశురాలు
కోమలాంగి మోమురీతి
సాయంసంధ్యారుణ రుచి
సాంద్రం బయ్యెన్.
ఆపైదలి గట్టిన న
ల్లని చీరయొ యనుష్ఠవిధమ,
నల్లని చీకట్లు డాసె
నల్లుగడ లందున్.

పొరుగువారి జగడంబుల
పొంచి చూచులోకుల నగ
మినమిన లాడుచు మిన్కులు
మింటను మెరసెన్.
తొయ్యలి దేర్పగ వచ్చిన
నెయ్యపు ప్రియుడేమోయన
అర్ధచంద్ర దుదయించెను
ఆకసమందున్.

కోల కిరుపంకల నిలబడి
వీచోపుల విసరు భటుల
పగిదిని పయ్యెర గ్రాలుచు
పలుమారు వీచెన్.

కావలి రా భటుడు బట్టు
కంచు కాగడా రీతిని
వేగుజుక్క విహాయసమున
వెలుగులు నించెన్.

రాజగృహము ముంగట గా
కాలు బట్టువారిరీతి
కుక్కుటగణములు కొక్కొరొ
కోయని కూసెన్.

నిశనల్లని చీరవిడి
తెలివలువను దాల్చులీల
తలికాంతులతోడ జగతి
తెల తెలవారెన్.

నీ తి గీ త

నండూరి శివరావుగారు

౧

మఱల రాని నిన్న కొఱకు కడఁగక, రాక
నరయరాని రేపు కానపడక
కడచునేఁడె నీదిగా నెంచి యెప్పటి
దపుడు చేయు మెల్లియనక సుమతి!

౨

తిని పనిం జేయకుంటచేఁ దనువు సెడును
తనువు చెడుటను దలఁపులు తాఱుమాఱు
దానఁ దీరని యిడుములు తవులుఁ గాన
సోమరికి సౌఖ్యమన్నది సున్న యెపుడు.

౩

ఒరుని కలిమికిఁ దన లేమి కోర్వలేక
యన్యసత్కృతులకు దురూహలు ఘటించి
వాని చెఱుపంగఁ బన్నినవన్నుగడలఁ
బడి నశించును సాలీని పగిది కుమతి.

౪

దుర్దశలు నీయవాంకారదుష్కృతముల
ఫలమని యెఱింగి, విధిదూఱ కలఁతి మతిని
చక్కపఱచుము, ఫలములు చక్కనగును
విత్తొకటి వేయఁ జెట్టట్టు వేఱుదగును.

౫

తృప్తికంటె సుఖము తృష్ణకంటెను దుఃఖ
మొనఁగునట్టి పవని నొండు లేవు;
కలుగుదానఁ దృప్తికలవాఁడు కలవాఁడు
లేనివాఁడు దాని లేనివాఁడు.

౬

సహజముగ న్యాయకామ్యముల్ సఫలపఱచు
విశ్వపిత నీహితాహితవిధము లరసి
యధికకష్టప్రయత్న కార్యములు కొన్ని
చెఱుపవగవకు మది మేలుకొఱకె యగును.

౭

ధనము తఱుగుకొలఁది తఱుగుపై పేరుప
కున్నవారి తూఱకొనఁగనేల?
తఱుగు కొలఁది వెఱుగు తగు పేరుకోరిన
బీదసాద కిడుము ప్రియమొలర్ప.

౮

తలకు మీఱినపనిఁ జేయఁదలఁప కెపుడు
మొదలిడిన కార్యమును నసంపూర్తి విడకు
ధైర్యసాహసముల కసాధ్యంబు లేదు
సంశయాత్మకుఁ డెందు నాశంబునందు.

సనాతనధర్మవాదులు

వల్లూరి సూర్యనారాయణరావు గారు, బి.ఏ., బి.ఎల్.

శ్రుతి స్మృతి పురాణేతిహాసములమీద యాధారపడిన మన కర్మకాండయంతయు, దైవనిర్మితమనియు, అనాదియనియు, అనుల్లంఘనీయమనియు, ఈ కర్మలను విధ్యుక్తముగ నాచరించనివారు పతితులై నరకమున బడుదురనియు, లేక నికృష్ట జన్మపరంపరల నెత్తుదురనియు, మన హిందూసనాతనధర్మవాదుల వాదనయని నేనభిప్రాయపడుచున్నాను. ఇదియే వారిలో బహుమంది యభిప్రాయమైనయెడల వారివాదన నెదుర్కొనుట యీసమయములో ముఖ్యావసరము. పూర్వకాలమం దన్నిజాతులలో నున్న మూఢవిశ్వాసములు, మూఢాచారములు, మూఢభయములు, మనలో కూడ నుండెను. ఇవి కాలవశమున కొన్ని పూర్తిగా నశించినవి; కొన్ని మారుచున్నవి; కొన్ని యింకను ప్రతిదేశములోను విద్యాగంధములేని పామరజనములో వ్యాపించియున్నవి. కాని, వానియందు పిచ్చినమ్మకము కలిగి గాని, లేక ప్రజలలో బాహ్యాంతశ్శుద్ధులను కలుగచేయవలెననిగాని, మరి యే యితరయుద్దేశ్యములతోనో మనపూర్వులు వానిని మతముతో ముడిపెట్టి వాని నుల్లంఘించిన వారికి దైవికశిక్షల నేర్పరచి వర్ణాశ్రమధర్మముల నిలబెట్ట ప్రయత్నించిరి. వీని మంచి చెడ్డలు ఆవశ్యకతానావశ్యకతలు మన స్వతంత్రాలోచనకు వదలక ధర్మశాస్త్రరూపముగ జనుల నెల్లపుడు బంధించునట్లు చేయగలిగిరి ఇట్లు రెండుమూడువేల సంవత్సరములు గడచినవి మనదేశములో బుద్ధదేవుడు, జైనగురువులు, రామమోహనరాయి, దయానందసరస్వతి మొదలగువారు వివిధమార్గముల సంస్కరణలకు ప్రయత్నించినను జనసామాన్యమంతయు ధర్మశాస్త్రములకే పేరునకుమాత్రము కట్టుపడుచున్నట్లు కనుపడుచుందురు. వీనిని విమర్శించి కాలానుసారముగ మార్చుకొనుటకు అధికారముగల పూర్వపు ధర్మజ్ఞసభల కీనాడులలో తావు లేకపోవుటచే వ్యక్తుల యింగితజ్ఞానమునకు వీనిని వదలక తప్పనిసరి వచ్చుచున్నది. కాని యిట్టిస్థితిలో మన మనవసరముగ సంఘము కొరకు అనేకమూఢాచారములను పట్టుకొని వ్రేలాడవలసివచ్చుచున్నది.


ఈ యాచారకర్మకాండలు సృష్ట్యాదినుండి దేవుడు మనకేర్పరచెనని యీ సనాతనధర్మవాదులు చేయువాదన మన సాంఘికాభివృద్ధికి మిక్కిలి యాటంకము. కలిగించుటయే కాక యీ వాదన సత్యమునకు విరుద్ధమయినట్లు సాంఘికపరిణామశాస్త్రము వేనోళ్ళ ఘోషించుచున్నది. మానవకోటిలో ఆయా జనసంఘములలో యెప్పుడెప్పుడు ఎట్టి విధానములు ప్రబలుచుండినవో, అప్పటప్పటి కాలస్థితులనుబట్టి అవి యెట్లెట్లు మారుచుండినవో మన ప్రజాసామాన్యము తెలిసికొనజాలమిచే కూపస్థమండూకములవలె మన పూర్వధర్మశాస్త్రములలో వ్రాసిన విధులన్నియు నిత్యములు, అనుల్లంఘనీయములు నని నమ్ముటయు, వానిని "యథాశక్తి సహగమన"మను సామెత ప్రకారము ఏదియొ యొక విధముగ సంప్రదాయముగ నాచరించుటయు జరుగుచున్నది. ఈ శిలారూపములయిన కట్టుబాట్లు కాలానుసారముగ కొంతవరకు సడలుచున్నను ఈ సనాతనధర్మవాదులు వానిని తిరిగి నిలబెట్టుటకు కొన్ని భగీరథప్రయత్నములు చేయుచుండుటచే వీరిని ఢీకొనుట సంఘసంస్కరణవాదుల విధి. వీరికి ఇతరుల సువిమర్శనలు తలకెక్కవనియు, ఈ పూర్వాచారములు, నమ్మకములు శ్రౌతస్మార్తకర్మకాండలు నిలువనేరవని యెంత వీరికి సహేతుకముగ బోధించినను తమప్రయత్నములు విడువరనియు మావంటివారికి తెలిసియున్నను లోకసంగ్రహార్థము వీరిమాటలుపాటింపకూడదని మేము తరుచుగా ప్రజలకు నచ్చజెప్పకతప్పదు. మనలో ప్రబలియున్న ఆచారము లనేకములు, మతముతో సంబంధింపజేయబడవలసినవి కావు. వీనిలో వర్ణాశ్రమధర్మములు ముఖ్యములు ఇవి లేనిచో హైందవమత మెక్కడుండుననని కొందరడుగవచ్చును. ఇది ఆధ్యాత్మికతత్త్వజ్ఞానములోనే యున్నది. జ్ఞానభక్తికర్మయోగముల సముచ్చయమే నిజమైన హైందవమతము. శ్రౌతస్మార్తకర్మకాండలు, వర్ణాశ్రమ ధర్మములు మొదలగునవి సుమారు మూడువేల సంవత్సరములక్రింద యేర్పడిన బ్రాహ్మణమతము. ఈ రెండవదానిని క్రమక్రమముగ వేరుపరచి లేక తగ్గించివైచి, మొదటిదానిని జనసామాన్యములో వ్యాపింపజేసి రాజకీయసాంఘికసంస్కరణలకు మనతోడి మానవులతో పాటుపడవలెనుగాని పరలోకశిక్షలకు భయపడి యీ పిచ్చిమతాచారములచేత అనవసరముగ బంధింపబడుట మనకు తగదు.

నిజముగా ఈ మతాచారములే దైవప్రోక్తములైనచో పరమకరుణాళుడును నిష్పక్షపాతియు నగు దేవుడు ఇన్ని భిన్నమతముల నేర్పరచి వానివిధుల నుల్లంఘించినవారిని, ఆమతము ననుసరించనివారిని నర

కమున బడద్రోయునా? అన్ని జాతులకును ఒకవిధమైన యాచారముల నేల కల్పింపలేదు! ఈ యాచారములు కాలానుసారముగ మారుచుండగా ఏల యూరుకొనుచున్నాడు? అడవిజాతులకు కూడ ఈ నవనాగరికుల బుద్ధులను అనాగములను ఏల ప్రసాదింపలేదు? ఏకకాలమందు బహుభార్యాస్వీకరణము, బహుభర్తృస్వీకరణము మొదటనుండియు అనేక జాతులలో నుండగా వానిని లేకుండ అనేకమతములు శాసించుటేల? వివాహములకు వారిగురునల విషయమై కొంచెము మాలోచింతుము. సమీపబంధువులలోనుండి తెచ్చుకొనకూడదను నాచారము అనేకములగు అడవి జాతులలో ఇప్పటికిని కలగు అన్యములగు తెగలలోనుండియే గరుగిగాని, వరుసగాని తెచ్చుకొనవలెను కొన్ని జాతులలో అన్నదమ్ముల బిడ్డలు, అప్పచెల్లెండ్ర బిడ్డలు ఒండొరులతో వివాహము చేసికొనగాడదుగాని మేనత్తబిడ్డలు, మేనమామబిడ్డలు వివాహములు చేసికొనవచ్చును నాగరికజాతుల మనుకొను క్రిస్టియనులలో, మహామ్మదీయులలో అన్నదమ్ముల బిడ్డలు వివాహము చేసికొనెదరు సమైత్రాదీవిలో మేనత్తకూతురిని వివాహము చేసికొనకూడదుగాని మేనమామకూతురిని చేసికొనవచ్చును మళయాళదేశములోవలె స్త్రీలకుండా నాగరత్వముగల జాతులలో తండ్రి గన కొడుకుయొక్క లాభమునకు తన చెల్లెలికి కాకపోయినను ఆమె కొమార్తెకున, తన కూతురుయొక్క లాభమునకును ఆమెను గినక తనో దరి కొమారునకును ఇచ్చి వివాహము చేయుచుండును కన్నడదేశములో కప్పిలియన్ అను జాతివారు చెల్లెలికొమార్తెను, పినతల్లికొమార్తెను విధిగా వివాహము చేసికొందురు జింటీకొండలలో ఇగులన్ జాతివారు తమ్ముని కూతురును వివాహము చేసికొందురు గారోలు జాతిలో పినతల్లిని చేసికొనుట ఆచారము. పినతల్లిగాని పెదతల్లిగాని లేకపోతే మేనమామకొమార్తెలను చేసికొందురు వితంతువులైన పెదతల్లి పినతల్లులుండగా వారు దూరపుబంధువులను వివాహము చేసికొనట గొప్ప తప్పుగా భావించబడును వీరు చనిపోతే వీరికొమార్తెలను తప్పక వివాహము చేసికొనెదరు కొన్ని జాతులలో రాజవంశమువారు తమలో పరులరక్తము కలియకూడదని తమ అక్కచెల్లెండ్రనే వివాహము చేసికొనెదరు

ప్రపంచములో నెక్కడను తల్లి కొమారుని, తండ్రి కొమార్తెను వివాహముచేసికొను నాచారము కనబడదు. ఈక్వడారురాష్ట్రి మంపరి కొన్నిజాతులలో వితంతువులు తమ కొమాళ్లనే యుంచుకొనుచున్నట్లును, అమెరికాసంయుక్తరాష్ట్రముల వాయవ్యభూమినుండు అడవిజాతులలో భార్య చనిపోయినవారు తమ కొమార్తెల నుంచుకొనుచున్నట్లును కనపడుచున్నదట గాని, అట్టి సంపర్కములు హేయముగానే చూడబడుచున్నవని వ్రాయబడియున్నది. సాలోమన్ ద్వీపములలో తండ్రి తనకొమార్తెలవలన పిల్లలను కని పెంచుకొనునట. ఇట్టి సంబంధములు మలయామార్షల్ ద్వీపములయందును, పెరూ మెడగాస్కర్ సింహళములలోకూడ కనుపడుచున్నవట ఈజిప్టులో పూర్వరాజులు తమ చెల్లెండ్రను తప్పక వివాహము చేసికొనుచుండిరి బర్మాలోను, సయాములోను రాజులు తమ సవతిచెల్లెండ్రను వివాహము చేసికొను నాచారము కలదు 1900 సంవత్సరములో సయాముదొరనకు మొదటి యిద్దరుభార్యలు ఆయన సవతిచెల్లెండ్రే గ్వాటిమాలాలో అన్నయు చెల్లెలు తమతండ్రులు వేరైన యెడల వివాహము చేసికొనవచ్చును నేటికిని అనేకజాతులలో సహోదరునియొక్కయు, సహోదరియొక్కయు కుమార్తెలను, మేనత్తను, పినతల్లిని వివాహమును చేసికొనుట విశ్వస్తాచారముగ నున్నది బర్మాదేశములో తల్లి, కూతురు, చెల్లెలు, పినతల్లి, అవ్వ, మనుమరాలు తప్పతక్కిన సమీపబంధువులను వివాహము చేసికొనవచ్చును రష్యా ఆస్ట్రియా హంగేరీ స్పెయిన్ దేశములలో సహోదరులబిడ్డలు చెల్లెండ్ర బిడ్డలు ఒండొరులతో వివాహములు చేసికొనకూడదు కొన్ని యడవిజాతులలో తమతెగలలో చేరని పురుషులనుండియే సంబంధములు కుదుర్చుకొని మన నవనాగరికులకు మార్గదర్శకులుగ నున్నారు

ఈవిధముగానే వివాహములకు తల్లిదండ్రుల యంగీకారావశ్యకత, గాంధర్వవివాహములు, వివాహచ్ఛేదనము, బహుభార్యాత్వము, వివాహకర్మలు మొదలగువానిలో, యిన్నియో భేదము లున్నవి. వీని నన్నిటిని దేవుడు సృజించెనా? వీనిని మార్చుకొనుచున్న పాతిత్యమా! వీనిలో ఉత్తమమని తోచినవానిని గ్రహించుచు, తక్కినవానిని విసర్జించుచు అనావశ్యకశృంఖలములను త్రెంచివైచి సంఘములు ముందుకు పోవుచుండును మనలో ముఖ్యముగా మంచిచెడుదినములు, వారములు వర్జములు, తిద్దినములు మొదలగు కర్మలు జ్యోతిషము, సాముద్రికము, అస్పృశ్యత మొదలగు విషయములందు జనులకున్న మూఢవిశ్వాసములను తొలగించవలెను. కాని యీ సనాతనధర్మవాదులు విశాల దృష్టితో విమర్శించుటమాని తమ పూర్వాచారపరాయణత్వమును నిలకొట్ట జూచుట మిక్కిలి విచారకరము.





వివాహవిచ్ఛేదకశాసనము

అయ్యదేవర లక్ష్మీనరసింహంగారు

దేశము నేడు విపరీతగతుల నడుచుచున్నది. ప్రపంచమున చెలరేగిన విప్లవతరంగములు కేవల రాజకీయములుమాత్రమే గాక, ధార్మికసాంఘికములుగా గూడ పరిణమించి వాని సీమల నున్మూలించుచున్నవి. ప్రపంచము సకలయుగముల నొకే నడక నడువజాలదనియు, కాలానుగుణముగ మతసాంఘికనియమములు మారుచుండుననియును ప్రాపంచికచరిత్రవలనను, ప్రాచీనగ్రంథసమాలోకనమువలనను తెలియగలదు.

మార్పులేక నిర్వికారముగా నిలుచుట ఈశ్వరునకైన దరముగాదు. మన భరతవర్షమున మతసాంఘికనియమములు చాలవరకు వాని పరిపూర్ణవికాసకాలమున సృజింపబడినవే. కావుననే యుగములు గడచినను, నిర్మాతలు, అస్తంగతులయినను చెక్కుచెదరక నిలిచియున్నవి. కొన్ని నియమములుమాత్రము కాలప్రవాహమున కెదురీదలేక నిర్బంధములపాలై యినుపపంజరముల బడి నేటివరకు నడచుచున్నవి. కొన్ని నైజస్వరూపధర్మముల గోల్పోయి నామమాత్రావశిష్టములుగా నున్నవి. సంఘము అనేకదురాచారములపాలయి కుంటినడకల నడచుచున్నది. సక్రమపథమున సంఘమును నడపుటకు సంస్కార మవసరమే. లోపముల కప్పిపుచ్చి మాసంఘమే సర్వోత్కృష్ట మయినదనియును, మేమే సర్వజ్ఞులమనియును, మాయాచారము లనాదులనియును, నిర్దుష్టము లనియును, వానివిషయమున వేలుజూపిన మహాపాతకమనియును భావించువారు స్వాభిమానులు, అహంకారులు ననకతప్పదు. ప్రతిమానవునకు తన జాతి, తన సంఘము, తన ధర్మము-వీటిపై నభిమానముండుట తప్పుగాదు. అభిమానము, ప్రేమ లేనివాడు పుడమిలేనివాడే.

మనలో వ్యాపించిన కొన్నిదురాచారముల రూపుమాపుటకు కొందఱు మహనీయులు పూనుకొని కృషి సల్పుచున్నారు. పాపము! ఆమహనీయులకు మతగ్రంథపరిచితి స్వల్పము. అదియును ఏ మాక్సుముల్లరువంటో పాశ్చాత్యవిద్వాంసుల దయవలననో గల్గినదేగాని వారికి స్వయముగా మాతృకవలన గ్రహించినది అల్పమే. వారికి పాశ్చాత్త్యాచారములు పరమాదర్శములు. భారతదేశము నొక్కసారిగా యింగ్లండునకు ప్రతిబింబముగా జేయనెంతురు. రెండవవారు సనాతనాచారులమని చెప్పుకొను సంకుచితస్వభావులు గ్రామఘోనుల వలె వేదశాస్త్రముల నప్పగించుచుందురు. కాని విషయవిమర్శనమన్న వీరికి తలనొప్పి. వేదార్థముల ముచ్చటించుటమహాపాపము. సంస్కారముపే రెత్తినవారు వీరి దృష్టియందు చండాలురు. ఈ రెండుకక్షులవారి నడుమ జిక్కి సంఘము ముక్కిరిబిక్కిరి యాడక కృశించుచున్నది.


మనదేశమున సాంఘికజీవనము ఐహికసుఖానందముల నిచ్చునదిమాత్రమేగాక యాధ్యాత్మికమోక్షమునకు గూడ మార్గముగా వచింపబడినది. హైందవసాంసారికజీవనము అనేకబాధ్యతలతో గూడి సంఘసేవ కత్యంతోపకారియై పరమపవిత్రమయినదిగా గల్పింపబడినది. ఇందు కేవలధర్మచింతనమే ప్రధానము.

హిందూవివాహము జీవితమును సఫలమొనర్చునొక పవిత్రకర్మ. హిందూదాంపత్యబంధనము వధూవరుల శాశ్వతప్రేమపాశబద్ధుల జేయునది. వారి యిష్టముపై త్రెంచివేయసాధ్యమయినది కాదు. మరణానంతరమునగూడ సంబంధము వీడునదిగాదు. ఇతరసంఘములలో నిది విషయసుఖ మాదర్శముగాగల యొకఒడంబడిక

(Contract). తక్కిన కంట్రాక్టు లన్నిటివలెనే పాక్షికుల (Parties) యిష్టముపై విచ్ఛేదముగూడ కావచ్చును. ఇదియే హిందూసంఘమునకును తదితరసంఘములకును గల విలక్షణవిభేదము. కావుననే వధూవరు లిరువురు అనురూపశీలవయోవిద్యాదులు గలవారై తమ బాధ్యతలు గురితింపగలవారుగా నుండవలెను. వివాహము వధూవరుల యానందముకొఱకుగా నుండవలెగాని లోకుల యానందముకొఱకు గాదు. దానికి వయఃపరిపాకము, దేహస్వాస్థ్యము, విద్యాశిక్షణము అనునవి అవసరము. బొమ్మపెండ్లిండ్లు చూచువారు సంతోషించుటకే. కొంతకాలమునుండి బాల్యవివాహములు మనలో నేకారణముననో బాదుకొని సంఘమునకు వేగుపురుగులై బాధించుచున్నవి. వాని నాపుటకై సంస్కారులు సల్పిన కృషి తాత్కాలికముగా ఫలకారి కాజాలకపోయినను వ్యర్థము కాలేదనిమాత్రము చెప్పవచ్చును. వివాహపరిమితి మైచ్ఛికముగనో, అనైచ్ఛికముగనో పెరుగుచునే యున్నది. కాని సంఘసంస్కారులు సనాతనధర్ము లను ముల్లాలచేతులలో బడి హిందూసంఘము ముర్గీముర్దార్ (శవప్రాయము) అయినది. సనాతనాచారులు మనలో ఎన్నిసాంకర్యము లున్నను ఒక పెంద్రుకవాసిమైన ముందు సాగరాదని పట్టుబట్టినారు. సంఘసంస్కారులు ఒక్కగంతున కైలాసశిఖరముపై కెగరవలెనన్నారు. పోతే కైలాసము, పడితే పాతాళము; రెండవమార్గము పనికిరాదని పట్టుబట్టిరి. ఎన్ని ప్రగల్భములు పలికినను, ఎంత పలుకుబడిగలవారమని తలచినను, ఎంతప్రయోజకుల మని గర్వపడినను నేటివరకు తరతరములుగా నాటుకొనిన యాచారములందుగల యాదరము అభిమానమును ప్రజాసామాన్యము విడుచునట్లు చేయ సాధ్యమగునా? వారియెదుట వీరియాటలు సాగునా? కనుకనే వీరు శారదాగారిని ముందుబెట్టుకొని యొక నూతన శాసనమును సృజించి మతస్వాతంత్ర్యమును మంటగలిపిరి. వివాహపవిత్రతను విచ్ఛేద మొనర్చిరి. వయఃపరిమితి హెచ్చించిన హెచ్చించవచ్చును. దీనికి శాసనము శరణ్యముగా బడయనేల? వివాహము రిజిస్టరీ కావలెను. వివాహములకై ప్రత్యేకకచేరీలు, రిజిష్ట్రారులు, కోర్టులు స్థాపనకావలసి వచ్చినది. ఇన్నికట్టుదిట్టములు, ఇన్ని కాగితపత్రములు జరిగిన యీ వివాహబంధము చిరస్థాయిగా నుండవలెనను నియమముకూడ లేదు. సూర్యచంద్రులు, పంచభూతములు, అగ్నిహోత్రము సాక్షులుగా జేయబడిన వైదికవివాహమునందలి పవిత్రత చిరస్థాయిత్వము యీనవీనవివాహమున నెక్కడ గలదు? ఈ శాసనము విషయమున నీదేశమున తీవ్రాందోళన బయలుదేరినది. గోరుచుట్టుపై రోకటిపోటువలె స్త్రీసంఘపవిత్రతను రూపుమాపుటకు వివాహవిచ్ఛేదకశాసనములకై కృషిసల్పుచున్నారు. వివాహవిచ్ఛేదకశాసనముల గోరువారు వివాహమేల జేసికొనవలెనో బోధపడకున్నది. ఈ కృత్రిమవివాహముల జేసికొనిన యిల్లాండ్రకన్న వివాహమే యెల్లక మనసుకు నచ్చిన యొకపురుషునితో జీవయాత్ర గడపిన వారవధూమణి యేల పరమపూజ్యురాలు గాదు? ‘మాదేశము సీత, సావిత్రి మున్నగు పరమపతివ్రతాశిరోమణుల గన్నతల్లి. మా జన్మభూమియందలి ప్రతియణువును వారి పాదస్పర్శచే పవిత్రమైనది. వారి యశోగానమును మనదేశమునందలి ప్రతి చెట్టు, గట్టు, పుట్ట సల్పుచున్నది—కాదు, ప్రపంచమునందలి ప్రతివస్తువును వారిని కీర్తించుచున్నది. వారి పవిత్రరక్తమింకను వేడిగనే మా శరీరముల ప్రవహించుచున్నది. మేము వారి బిడ్డలము. మాజాతి యత్యంతశ్రేష్ఠమైనది’ అని యితరుల యెదుట జెప్పుకొనుచుంటిమే, ఇంక నేమొగముతో మన యాధిక్యము జెప్పుకొనగలము?

మన స్వాతంత్ర్యమా మాసిపోయినది. ఐశ్వర్యమడుగంటినది. పౌరుషము పాడైనది. అవిద్య తాండవమాడుచున్నది. అన్నియు నస్తంగతము లయినను అభిజాత్యమును గోల్పోక, పవిత్రతను పరుల కమ్ముకొనక ప్రత్యేకవ్యక్తిత్వముతో తపోమూర్తు లగు మహర్షులయు, పావనశీలలగు పతివ్రతామతల్లులయొక్కయు సంతతివారమని జెప్పికొని మురియుచున్నాము. వారి పాతివ్రత్యవిఖ్యాతి ఖండఖండాంతరముల గీర్తింపబడుచుండ, వారి

రౌండు టేబిలు మహాసభ - లండను - ౧౯౩౦, ప్రతినిధులు



రాంసే మెక్డొనాల్డుగారు, ప్రధానమంత్రి



వెజ్ వుడ్ బెన్నుగారు, ఇండియామంత్రి



సాంకే ప్రభువుగారు



హెచ్. జి. హేగుగారు



సర్. మాల్కం హెయిలిగారు



ఆర్థర్ హెండర్సన్ గారు.




ఆస్కార్ డి. గ్లాన్విల్ గారు .



రీడింగు ప్రభువుగారు





సర్. ఛారల్సు ఇన్నిస్ గారు



జే. హెచ్. థామస్‌గారు


ఆర్. ఏ. హెచ్. కార్టరుగారు


శ్రీ పేలుప్రభువుగారు



శ్రీ|టి. వి. కృష్ణమాచార్యులుగారు


శ్రీ నవనగర మహారాజాగారు


సర్. సామ్యూల్ హోర్‌గారు


శ్రీ బికనీరు మహారాజాగారు


శ్రీ ఆళ్వారు మహారాజుగారు


శ్రీ పాటియాలా మహారాజాగారు

శ్రీ సాంగ్లీ రాజాగారు

శ్రీ ధోల్‌పూరు (ధవళపురము) రాణాగారు

శ్రీ భోపాల నవాబుగారు

శ్రీ దర్భాంగ మహారాజుగారు

శ్రీ జమ్ము కాశ్మీరముల మహారాజుగారు

శ్రీ బరోడా మహారాజుగారు

శ్రీ ఛతారి నవాబుగారు

శ్రీ సర్. అక్బర్ హైదరిగారు (నైజాము)

శ్రీ సర్. మిర్జా యమ్. ఇస్మాయిలుగారు (మైసూరు)

శ్రీ బి. శివరావుగారు

శ్రీ ది. బ. ఎ. రామస్వామి ముదలియారుగారు

శ్రీ పర్లాకిమిడి రాజా గారు

శ్రీ సర్. సి. పి. రామస్వామయ్యరుగారు

శ్రీ యస్. ఓ. లింబెగారు

శ్రీ సర్. ఏ. పి. పాత్రోగారు

శ్రీ యం. ఆర్. జయకరుగారు

శ్రీ వి. యస. శ్రీనివాసశాస్త్రిగారు

శ్రీ సర్. తేజబహాదర్ ప్రూగారు


శ్రీ రా. బ. ఆర్. శ్రీనివాసన్ గారు


శ్రీ రా. బ. ఏ. టి. పన్నీరుసెల్వమ్ గారు


శ్రీ కే. టి. పాలుగారు


శ్రీ సర్. మహమద్ షాఫీగారు


శ్రీ మహమ్మదాలిగారు


శ్రీ నవాబ్ సర్.
మహమ్మద్ యూసఫ్ గారు


శ్రీ హెచ్. పి. మోడిగారు


శ్రీ సర్. ఫిరోజ్ సేత్నా గారు


శ్రీ సర్. కోవాస్జీ జహాంగీర్ గారు




శ్రీ ఎ. హెచ్. గిజ్నవిగారు



శ్రీ జె. యన్. బాసుగారు



శ్రీ నరేంద్రనాథ్ లా గారు



ఖా. బ. సర్.
షానవాజ్ ఖాన్ గులాం ముర్తజాఖాన్ భుట్టో



శ్రీ ఏ. కె. ఫజుల్ హక్‌గారు



శ్రీ యం. ఏ. జిన్నాగారు



శ్రీ సర్. చిమన్‌లాల్ సెతల్వాడ్‌గారు



శ్రీ డా. బి. యస్. మూంజిగారు



శ్రీ సర్దారు సాహెబ్ ఉజ్జ్వలసింగ్ గారు



శ్రీ యు. బా పెగారు



శ్రీ యం. యం. [illegible] ఘనే గారు



శ్రీ యు. యం. [illegible]షిగారు



శ్రీ వి. వి. జాధవ్



శ్రీ ఓ. పి. గ్రాన్విల్



శ్రీ దీ. బ. యం. రామచంద్రరావుగారు



శ్రీ నవాబ్ సుల్తాను అహమద్ ఖాన్ గారు



శ్రీ సర్. పి. సి. మిత్తర్ గారు



శ్రీ రాజా నరేంద్రనాథ్ గారు




శ్రీమతి సుబ్బరాయన్ సతిగారు



శ్రీమతి షా నవాజ్ గారు



శ్రీ ఆగాఖాన్ గారు



సౌశీల్యము ఆదర్శముగా నంగీకరింపబడుచుండ వారి సంతతియగు మనమే వారి కీర్తిని మంటగలప వలెనా? మనకు పాశ్చాత్యధర్మములు పరమప్రమాణములా? భార్యాభర్తలు ఒకరిలోపముల నొకరు మన్నించి చెడు వర్తన గలిగినవారిని మంచిత్రోవను నడిపించుటకు యత్నింపవలెను. అప్పుడే వివాహము సౌఖ్యప్రదము కాగలదు. మనసంసార మాదర్శప్రాయమై యలర గలదు. సోదరసోదరీమణులారా! వివాహవిచ్ఛేదముల గావింపకుడు. సంసారముల నిస్సారము జేయకుడు. మీ జాతిని దుర్నీతిపాల్జేయు విపరీతసంస్కారములకు గడంగ కుడు. మీ మూలపురుషు లగు, భరద్వాజన, విశ్వామిత్ర, వసిష్ఠ మొదలైన మహర్షులయొక్కయు, అరుంధతి, అనసూయ, గార్గి మొదలైన సాధ్వీమణులయొక్కయు సందేశముల దేశదేశాంతరముల జాటుడు. శాసనము నూతనము గొని హైందవజాతీయగౌరవమును నాశనము చేయకుడు. వివాహవిచ్ఛేదకశాసనము పనికిరాదని దొరతనమువారికి మహజర్ల ద్వారా తెలియపరచుడు.

శంపావిరహిణి

మల్లవరపు విశ్వేశ్వరరావుగారు

శంపాలతాతన్వి
కింపారుపూలసె
జ్జను కూర్చి నాదు చం
ద్రుడు నింగిపై తార
కాసంతతిని విచ్చి!

ఆ పూలలో రత్న
జ్యోతిర్లసత్కాంతు
లసియాడి మిసిమి వె
న్నల గీటకల బాడి
మిలమిలా నినదించు:

" సురభికాంతులను మా
మరిగించు గీతాల
ననుభవించ వరించి
యరుగు దెంచెడి ప్రేమ
శాలినీ మణియెవ్వరో?
రావమ్మ! శంపాలతా, కూరుచో!"

" నే నిరాశాభావ
జీమూతముల నెక్కి,
యంతరాళాంతమ్ము
లంటి, యందని మనో
హారు నేకాంకరకా ఈ
యిరుల బాయ్యామ్మ పంత

మేలేని యన్వేష
ణాన నిస్పృహ జెంది
నాను, సామై వాడి
నాను,—పిల్చెడి నెవ్వరో!
ఆహ్వాన మీని పాడెడి దెవ్వరో?"

" అడుగడుగు నాబాష్ప
ముల ముత్తియము లురల,
నడుము బంగారు ఒ
డ్డాణమ్ముతోడ వి
న్నాణమ్ముగా బ్రాల,

అమీననేత్రాల
నే భావగంభీర
మానాశలో నిరా
శలా చంచలించంగ
కళపెళా బ్రాగంగ,

నడిరేయి నిట్టూర్పు
నుడులతో మము పల్క
రించునో మెరపుకాం
తా! చుక్కలము మేము
తళుకు పూవుల మేము!

నిలిచి వెళ్లెడినింగి
నీరాజనము లేము!

పలుకరిస్తున్నాము—
సురభిళాహ్వానాలు
పరచి పిల్చెడిది మేమమ్మా
మా రాణి! విరియు శుభగీతాలుమావే."

" ఓ తారకా రత్న
భాసమాన సుమా
వళీ! సెజ్జగామిమ్ము
దూసి కూర్చిన రాజు
రాకాశశాంకుడే?

నా వెన్నెలల రేడే?—
నన్ను గన్పాత్రిమి యా
మిన్ను వాక హ్మాదంత
రాన నే చీకట్ల
లోనో నదృశ్యమై,
దరిలేని యెడబాటు
దరికొల్పి, నామొకం
ద విదుర్చు రాకాసు
ధాకరుండే నేడు
మీకే తళుకులిచ్చె?,
మీకే పలుకులిచ్చి
నాకోసమే పూల
గాసెజ్జ నమరించె?
పిలిపించె? పలికించె?—
ఓ చుక్కలార మీరేనా
నన్నిట్లు నటియించి పిల్చుచున్నారా?"—

* * *

ఆనింగి-మొలదాగి
ఆలకించె సుధాంశు
డావేళ నామంజు
తారాసుమాలతో
గోరిపల్కెడి కంప!

అంత నంతంత నా
శాంతమ్ములను సుధా
కాంతు లల్లన బిచ్చి,
వింతగా బెరుగుతూ
విరిసి పల్కెను రాజు:

" క్రూరాత్మకుడ నేని
కోరి నిన్నెడబాసి
నాను కంపాలతా!
నాప్రేయసీ! నిన్ను
నడి శూన్యతను డించి;

ఆ నీలమేఘాల
దూలి సోలుచుపోయి
నావో, నీ కన్నీరు
కారనో సుమకోర
కాలభాతి, లతాంగి!

నీ ఎడంద విదుర్చి
నిట్టూర్పు వెతలెల్ల
నాత్తపహా గుండె
నదిమి తీర్తుననేడు,
పొదివి కౌగిలిలోన!

ఆపూల వన్నెవ
న్నెల తారకాసెజ్జ
నీకోసమే పాడు!
నీకోసమే యాడు!
నీకోసమె చలించు!
ఓ తటిత్కాంత! నీ
వో సరిల్లిన తార
లాదిగి మిలమిలబాడు!
కదలువో నీమోవి
కలకలా వికసించు!

కష్టంపు చీకట్లు
కడచిపోయెను ప్రియా!
కారు నైరాశ్యమ్ము
గరగించె నీరాలు
వడ్డ కంతశ్రుతులె!
ప్రేమపథము విచ్చె,
ప్రియప్రేయసుల గూర్చె,
నీగుండెల వ్యథా
నిశితగీతారవమె!
ఓ విరహిణీ! నీ తపస్సే
విరియించె నీఘనీభవమా తమస్సులో,"

౧౩. ప్రకీర్ణకము

ఉన్నతవిద్య — హ్వారాగునివేదికవిమర్శన

ఏ. లోకనాథంగారు

హిందూదేశము తూర్పు ఇండియా సంఘము వశములో నుండగా ౧౮౫౪ సంవత్సరములో ఇండియా దొరతనమువారు ప్రాథమిక విద్యనుండి విశ్వవిద్యాలయ విజ్ఞానమువరకు బాధ్యులైయుండవలసినదని ఇంగ్లాండు కంపెనీవారు త్తరవు చేసిరి. తదాది ఉన్నత విద్య కూడ దొరతనమువారి యధీనమం దుండెను. ౧౮౫౮ సంవత్సరములో తూర్పు ఇండియా సంఘపరిపాలన బ్రిటిషురాజుల వశమయ్యెను. బ్రిటిషురాజులుకూడ విద్యావ్యాప్తియందెట్టి మార్పులుచేయక కలకత్తా, మదరాసు, బొంబాయిపట్టణములలో విశ్వవిద్యాలయములు స్థాపించి ఉన్నతవిద్యావ్యాప్తికిమాత్ర మెక్కువ యుత్సాహము చూపిరి. ౧౮౫౪ సంవత్సరము డిస్పాచిలో నిర్వచింపబడినట్లు, ౧౮౭౧ సంవత్సరములో కేంద్రప్రభుత్వమువారు విద్యాశాఖను స్థానికప్రభుత్వములకు వదలివేసి కొంత గ్రాంటును మాత్ర మిచ్చుచుండిరి.

౧౮౮౨ సంవత్సరములో ఉన్నతవిద్యాభివృద్ధిని గణించుటకై యొక సంఘము నేర్పరచిరి. ఈసంఘమువారు ప్రాథమికవిద్యావిషయమై పెక్కు సలహాల నిచ్చిరి. సదరువిద్య, స్థానికసంస్థల వశముచేయవలసినదిగా గొప్ప సలహాల నిచ్చిరి. ౧౯౦౧ సంవత్సరములో లార్డ్ కర్జను విద్యావిషయసభ నొకదానిని జరిపి, ౧౯౦౨ సంవత్సరములో హిందూదేశవిద్యావిధానపు తీర్మానము నొకదానిని ప్రచురించిరి. సదరు తీర్మాన ప్రకారము విద్యా సంస్థలు స్థానిక సంఘముల వశమయ్యెను. ఉన్నత విద్యా పాఠాను క్రమణిక యాయాదేశములకు తగినట్లుగను, మాతృభాషలోనే విద్య నేరుపవలయునని నిర్వచింపబడెను. తదాది ఉన్నత విద్య వృద్ధిచెందు చుండెను. ౧౯౧౨ సంవత్సరములో జార్జి సార్వభౌముడు విద్యా విషయమందు చూపించిన పట్టుదలను శ్లాఘించుచు ఇండియా దొరతనమువారు దేశములోని విద్యా విధానములను విమర్శించి తీర్మాన రూపమున ప్రకటించిరి. ఈతీర్మానమునందు ఉన్నత విద్య ప్రధానముగా ప్రజాసంఘములచే పోషింప బడవలయుననియు దొరతనమువారు గ్రాంట్ విధానముల అమలు పరుచవలయుననియు పాఠానుక్రమణిక, దేశకాలపాత్ర భేదముల ననుసరించ వలయుననియు ననిరి. యుద్ధానంతరము దేశములో ప్రబలిన ఆర్థికదుస్థితివలన విద్యావ్యాప్తి అంత ఎక్కువగా జరుగలేదు. ౧౯౨౧ సంవత్సరములో విద్య, ప్రతిరాష్ట్రములోను మంత్రుల వశమయ్యెను. తదాది వృద్ధికంటె ఉన్నత విద్య నిష్ప్రయోజకత్వము బయల్పడెను.

విద్యావిషయకములగు లెక్కలు

ఉన్నతమాధ్యమికపాఠశాలలో ప్రస్తుతము చదువువారు ఎనిమిదిలక్షలు. పండ్రెండుకోట్ల మగవారికి ఉన్నతపాఠశాలలలో చదువు విద్యార్థుల సంఖ్య ౪ లక్షల ౫౦ వేలు. ఇందులో ఇంగ్లీషు చదువువారు ౩౪ లక్షలు. ఉన్నత పాఠశాలల సంఖ్య ౫౬౪౫. దొరతనమువారి ఉన్నత పాఠశాలలు ౪౧౭. స్థానిక సంస్థలు (జిల్లాబోర్డు మునిసిపాటీలు) ౪౦౪. దొరతనమువారి గ్రాంటును పొందు ఇతర విద్యాశాలలు ౩౩౭౭. గ్రాంట్ పొందనివి ౧౨౧౯. ఇందు మాధ్యమికపాఠశాలలు ౩౨౦౦. చెన్నరాజధానిలో ౩౪౨ హైస్కూలులు మాత్రమే కలవు. ౨ కోట్ల ౫౦ లక్షల ప్రజలున్న వంగదేశములో ఉన్నతపాఠశాలలో ౨ లక్షల ౩౭ వేల విద్యార్థు లున్నారు. ఒకవేయి ఉన్నత పాఠశాలలున్నవి. ౩ కోట్ల ప్రజలుగల చెన్నరాజధానిలో ౧ లక్ష ౪౦ వేలు విద్యార్థులుమాత్రమే కలరు.

ఉన్నతవిద్య లక్ష్యములు

ప్రస్తుతము మనదేశమందున్న ఉన్నతపాఠశాలల గమ్యస్థానము రెండువిధముల పరిణమించుచున్నది. (౧) విశ్వవిద్యాలయవిద్యాభ్యాసమునకు తయారుచేయుట (౨) గవర్నమెంటు ఉద్యోగములకు ప్రవేశార్హతను బొందుట. ఈరెండు ఆదర్శముల బట్టి పైసంఖ్యలను విమర్శించినయెడల ఉన్నతవిద్య పెంపొందుచున్నదని ఉత్సాహపడవలసిన యవసరము కాన్పింపదు. రెండవ యాదర్శమునకు లోనైన విద్యార్థుల పాట్లు ప్రస్తుతము చెప్పకయే ప్రతివానికి తెలియును. నూటికి సగమునకు పైగా నిరుద్యోగులై తిరుగుచున్నారని ప్రతిరాష్ట్రములవారు ప్రచురించుచున్నారు. ఉన్నత విద్య ప్రస్తుతము ఆరు, ఏడు సంవత్సరముల పరిమితిగలిగి యున్నది. ఈసంవత్సరమునుండి వంగదేశమందు ఉన్నత పాఠశాల లన్నిటిలోను మాతృభాష ద్వారానే విద్య జరుపబడును. ౧౯౨౫ మొదలు చెన్నరాజధానిలో మాతృభాషద్వారా విద్య నేర్పుట కనుమతి యివ్వబడినను, మిగుల నల్పసంఖ్యాకము లైన పాఠశాలలు మాత్రమే మాతృభాష ద్వారా

విద్య నేర్పుటకు గడంగినవి. మొత్తముమీద ఉన్నత విద్య నేటివరకు ఆంగ్లేయభాషాద్వారముననే బోధింపబడుచున్నది. ఉన్నతవిద్య త్రిమూర్త్యధీనమైయున్నది: (౧) దొరతనమువారు (౨) విశ్వకళా పరిషత్తులు (౩) ప్రత్యేక సంస్థలు. దొరతనమువారు గ్రాంటు నిచ్చుటకై పాఠశాలల పరీక్షచేయు అధికారము గలిగియుండి వారి స్వంత ఆలోచనపరులు చెప్పు విద్యా విధానక్రమణికల ననుసరించినది లేనిది మంచుటయు వీరివిధి. భవననిర్మాణములు వగైరాపనులు ఒకరీతినుండవలయునని, నిబంధన లేర్పరచియున్నారు. మద్రాసు రాజధానిలో అయిదింట మూడుపాళ్లు ప్రయివేటు పాఠశాలలు. ఇవి వంగదేశములో మూడింట రెండుపాళ్లు. బొంబాయిలో సగమునకు సగము. మొత్తముమీద బ్రిటిషు ఇండియాలో అయిదింట మూడుపాళ్లు ప్రైవేటుపాఠశాలలు. ఇట్లు ప్రజలచే నేర్పరుపబడి గ్రాంటు పొందు పాఠశాలపై దొరతనమువారు సంపూర్ణాధికారము గలిగియున్నారు. విశ్వకళాపరిషత్తులు ఉన్నతవిద్యావిధానమందు పాఠానుక్రమణిక యేర్పరుచుటలో జోక్యము కలిగించుకొనక ఉన్నత విద్యాంతపరీక్ష యందుమాత్రమే అధ్యక్షపీఠము నధిష్ఠించియున్నవి. అనగా తమ విశ్వవిద్యాలయములలోనికి వచ్చువారి యర్హతను నిర్ణయించుచుండును. ఇట్టి యర్హత నిర్ణయించుటే దీని విధిగావున ఉన్నతవిద్యాలక్ష్యమును నిర్వచింప వీటికి పనిలేదు. విశ్వకళాపరిషత్ప్రవేశపరీక్షగా ఉన్నతవిద్యాంతపరీక్షను జేయుట వీరికార్యము. దీనికిగాను పాఠ్యగ్రంథముల ప్రచురించుట దీనిపనియే. ప్రత్యేక - ఉన్నతవిద్యాసంస్థలు కొన్ని రాష్ట్రములలో సలహాల నిచ్చునవిమాత్రమే. మొత్తముమీద ఈప్రత్యేకసంస్థలు ఉన్నతవిద్యాంతపరీక్షను ఒరుపుటకు, జరిపించుటకు ఏర్పరుపబడినవి. ఇవి కలకత్తా విశ్వవిద్యాలయకమిషన్ రిపోర్టుగారి ఫలితములు. ఈపరీక్ష జరిపించు నధికారము విశ్వకళాపరిషత్తుల యధీనములనుండి తొలగించబడెను. కొన్ని విశ్వవిద్యాలయములకీజరిపించు అధికారము గలదు. కాని కొన్నిచోట్ల పాఠానుక్రమణికలు తయారుచేయుట, పాఠశాలలకు రికగ్నిషన్ యిచ్చుట, ఈసంస్థల అధీనమైయున్నవి. ఈత్రిమూర్తుల యధీనమందున్న ఉన్నతవిద్య కెవరును బాధ్యత వహించగలసినవారు కాకపోవుటచే, నామమాత్రావశిష్టమై సరియైన ఆదర్శములు లేక దిక్కుమాలినదై యల్లాడుచున్నది. దొరతనమువారు గ్రాంటుల సద్వినియోగము, విశ్వకళాపరిషత్తువారు తమకు కావలసిన ఉత్తీర్ణసంఖ్యలు, ప్రత్యేకసంస్థలు పరీక్ష జరిపించు అనుకూలములు యోచించుచున్నారే కాని యీ ఉన్నతవిద్యావిధానాంత మేమి, దీనిలక్ష్య మెట్లుండవలె మొదలగు ప్రశ్నలను పరిష్కరించవలసిన అవసరము కలిగించుకొనుటలేదు. నెలకు తనకు వచ్చు పరాసరి ౫ రూపాయల ఆదాయములో తనకుమారుని ఉన్నతవిద్యకై వెచ్చింపవలసిన రెండురూపాయల నాలుగు అణాలెట్లు వ్యర్థమైపోవుచున్నవో గమనించు తండ్రియు లేడు. పరిస్థితులు విమర్శించుచుండ నిరుద్యోగసమస్య తలయెత్తినది. తన రాబడిలో

నాల్గవ వంతు కుమారుని విద్యకై ఖర్చుపెట్ట బడుచున్నదనియు, పదరు ఖర్చు ఆర్థికముగా బూడిదలోపోసిన పన్నీ రగుచున్నదనియు ఉన్నత విద్యనేర్చు విద్యార్థుల తండ్రులు గుర్తెరుంగగలరను సూచన గన్పడుచున్నది. ఇట్టి యాందోళన ప్రజలలో అంకురించినది. హార్టాగు కమిటీవారు కొంతవరకు దీనిని గమనించియే యున్నారు. వారు సూచనలు చెప్పుటకు పూర్వము మరికొన్ని విషయములు తెలిపెదను. బ్రిటిషు ఇండియాలో మొత్తముమీద ౭ కోట్ల రూపాయలు ఉన్నతవిద్యకు ఖర్చు అగుచున్నవి.

స్కూలుపిల్లల జీతముమీద ఆదాయము	౪౨. ౩%
లోకల్ బోర్డు సెస్సులు	౯. ౯%
గవర్నమెంటు కోశమునుండి	౩౩. ౭%
ఇతర ఆదాయములనుండి	౧౪. ౧%

గవర్నమెంటువారు ఉన్నతవిద్యకై వెచ్చించుచున్నది ఖర్చులో మూడింట ఒకపాలు. మదరాసు రాజధానిలో రూపాయకు మూడుఅణాలవరకు గవర్నమెంటువారు ఇచ్చుచున్నది. విద్యార్థుల జీతమునుండి రూపాయకు ౯ అణాలవరకు; లోకల్ బోర్డుసెస్సుల నుండి రూపాయకు అణాకాని ఖర్చగుచున్నది. వంగదేశమునందు విద్యార్థుల జీతములనుండి నూటికి ౬౩. ౯ ఖర్చగుచున్నది. మొత్తముమీద గవర్నమెంటువారు ఉన్నతవిద్యకై వెచ్చించు సొమ్ము ఎక్కువో తక్కువో పాఠకులే గమనించెదరు గాక! ప్రాథమికవిద్యకై వెచ్చించు ధనముతో దీనిని సరిపోల్చ నవసరము లేదు. దొరతనమువారు వెచ్చించిన ధనమెట్టి వినియోగముపొందుచున్నదో పాఠకులే గమనించగలరు. కొంతకాలమువఱకు ఉన్నతవిద్యాపరిపూర్ణులు ఉద్యోగముల పొందగలిగిరి. కాని నేడు వీరు అధిక సంఖ్యాకులగు పట్టభద్రులతో తులమాగ లేకున్నారు. ఇది ఐహికముగా చూచిన తేలినఫలము. ప్రస్తుత ఉన్నతవిద్యావిధానము మొదలంట లోప భూయిష్ఠమైనదని నేటికి తేటతెల్లమైనది. హార్టాగుకమిటీవారు ఉన్నతవిద్యాఫలితములు రెండుగా తేలినవని నిర్వచించుచు ఆంగ్లేయభాషయం దభిమానము ప్రజలయం దెక్కువగుచున్నదని చెప్పుచున్నారు. వీరియిట్టి వ్యామోహమునకుగల కారణములను పూర్తిగా నియ్యక అక్కడక్కడ స్వవచనవ్యాఘాతములతో పేజీల నింపియున్నారు. ప్రాథమికవిద్యావిధానములోనున్న 'దండుగ' (Wastage) ఉన్నతవిద్యావిధానమునందు లేదని చెప్పుచున్నారు. "More Practical" విధానములు ఉన్నత పాఠశాలలో లేవనియు, ఉన్నతవిద్య ప్రతివిద్యార్థికిని విశ్వకళాపరిషత్ప్రవేశ ఉద్యోగప్రవేశములకు అర్హతలను మాత్రమే కలుగజేయగలదని తెలుచున్నదనియు వచించినారు. ఉన్నతవిద్యాంతపరీక్ష ఫలితాంశములను జూడ నూటికి ౪౦ మంది మాత్రమే విశ్వకళాపరిషత్తునకు ప్రవేశార్హులగుచుండ మిగిలిన అరవైమంది యేమగుచున్నారో హార్టాగు కమిటీవారు చెప్పకపోయినప్పటికిని ప్రాథమిక

విద్యావిషయసందర్భమున నిర్వచింపబడిన 'దండుగ' సిద్ధాంతములో చేరుచున్నారని తేలుచున్నది. అధికసంఖ్యాకులు పరీక్షలో తప్పుటకు కారణములు చెప్పుచు పాఠశాలలయందు నిర్మాణకార్యక్రమములలో లోపము లుండవచ్చుననియు విద్యావిధానములు విద్యార్థుల స్వభావములకు విరుద్ధములై యున్నవనియు నుడివినారు. ప్రస్తుతవిధానములో గొప్పలోపము సంవత్సరాంతమున జరుగు తరగతివారి పరీక్ష ఫలితములు. కారణాంతరములచే ప్రధానోపాధ్యాయులు తరగతులవారి ఉత్తీర్ణ సంఖ్య బహుళము చేయుటవల్లనే విద్యాగరిష్ఠత (Efficiency) తగ్గిపోవుటకు కారణమయ్యెనని చెప్పుచున్నారు. పర్యవసానముగా వీరు తేల్చిన విషయ మేమన: బహుళసంఖ్యాకులగు విద్యార్థులు ఉన్నత పాఠశాలలలో తమ ఆర్థికశారీరకశక్తులను దుర్వ్యయపరచుచున్నారనియు దీనికి కారణ మెట్టి లక్ష్యములేని ప్రస్తుత విద్యావిధానమే యనియు ఘంటాపథముగ జెప్పుచున్నారు ఇటువంటి 'దండుగ'ను ఈకమిటీవా రెంతయో చింతిల్లుచున్నారు. అన్నిరాష్ట్రములలోను తరగతులవారి ప్రమోషనులు బహుచులకనైనవని వీరినిశ్చితాభిప్రాయము.

హార్టాగు కమిటీవారు విద్యాభివృద్ధినిమాత్రమే విచారించుచు ప్రధానాంశము వదలిపెట్టవలసి వచ్చినవారైరి. ఉన్నతవిద్యాలోపముల క్రోడీకరించి యాయాలోపములు సవరించు శక్యత కలుగజేసికొనక రెండు సామాన్యసిద్ధాంతములను మాత్రము పొందుపరచిరి. విద్యావిధానము దేశమంతయు ఒక్కరూపమున నుండగూడదనుటకు తగిన కారణములు చూపకయే మాతృభాషలో విద్యగఱపు మాధ్యమికపాఠశాలలు పల్లెటూళ్ల నుండవలయుననియు అందు పాఠానుక్రమణికలు వివిధములుగ నుండవలయుననియు మొదటిదిగ జెప్పిరి. సదరు పాఠశాలలో విద్యార్థులకు పారిశ్రామిక వ్యాపార సంబంధమైన కళాశాలల ప్రవేశమునకు తగు ప్రథమశిక్ష గఱపవలయుననియు నిర్వచించిరి. వ్యవసాయవిద్య కెక్కువ ప్రాధాన్యము పొందవలయుననియు గ్రామపరిశుద్ధత, సహకారసంఘసూత్రములు మొదలగునవి పాఠ్యములుగ నుండవలెనన్ని వీరి కోరిక. దొరతనమువారి కోరికలకు కొఱతయుండదు. ఉద్దేశ్యములు భావగర్భితములు. ఊరడింపు లెక్కువ. కార్యము లల్పములు. గవర్నరు ఉడ్డుగారి డిస్పాచినుండి నేటివరకు పరిపాలకుల విద్యావిషయములగు తీర్మానములన్నియు భావగర్భితములు. క్రియారూపమును దాల్చువేళలయందు ఈచు వ్రాతసాబడుచున్నవి. సంకుచితములై నిష్ప్రయోజనములై విద్యార్థినిసైతికార్థికబలహీనునిగ జేయుచున్నవి. దొరతనమువారి తీర్మానముల సారాంశమేదన మాతృభాషలలో ఉన్నతవిద్య వ్యాపింపజేయుట. మాతృభాషలో విద్యగరపుట కెట్టి ప్రోత్సాహము పొందుటలేదు. ప్రతిబంధకములు దొరతనమువారు సృష్టింపబనిలేదు. ఉద్యోగములకు, విశ్వకళాపరిషత్ప్రవేశములకు మాతృభాష చెల్లని డబ్బు. మరియు, ఉన్నతపాలతో నాంగ్లేయభాష సర్వస్వమంది శానివల్ల నెక్కు ఐహికగౌరవములను సంపాదించిన ఆంగ్లమానసపుత్రుల యధికారములకు లోనినై, సంకుచితభావప్రపంచమున దిరుగులాడు తార్కికుల కుతర్కవాదములకు ఆలవాలమై యుండు విశ్వకళాపరిషత్తులు, మాతృభాషాప్రాధాన్యము గల ఉన్నతవిద్య నెట్లు గౌరవింపగలవు? మాతృభాషను విద్య గఱపుటకు నిరసించు విశ్వకళాపరిషత్తులు గొప్ప పరిషత్తు లనిపించుకొనుచుండ ఉన్నతవిద్యావిధానమునందు మాతృభాష యెట్లు ప్రధానస్థానము పొందగలదు? ఒక్కపెట్టున మాతృభాష ఉన్నతవిద్యలోనికిని, విశ్వకళావిద్యలోనికిని జొరబడలేదు. మాతృభాష ప్రవేశము కలిగించుకొనుట కెట్టి పరిణామము పొందవలెనో విద్యాభిమానులని గర్వపడెడు ఆంగ్లమానసపుత్రులే చెప్పవలెను.

వ్యవసాయవిషయమై విచారించుటకేర్పడిన రాయల్ సంఘమువారు ఉన్నతవిద్యయొక్క నిజమయిన రూపమును మోమోటములేక దెల్పిరి. 'అరుదు' సూత్రము ననుసరించి కొంతకాలముక్రిందట ఆంగ్లవిద్యయందు ప్రజలు గాఢాభిమానులై యుండిరనియు అందువల్ల పల్లెటూళ్ల విద్యార్థులు బస్తీల నింపిరనియు, ప్రస్తుతము సప్లయికావలసినదానికంటె సరకెక్కువైనదనియు అందుచే విద్యావిధానము సంపూర్తిగ మారవలయుననియు అల్లుమారి నూటికి 75 మంది విద్యగలవారైనప్పుడు విద్యయొక్క పరమార్థలక్ష్యములు సరిగా గ్రహింపబడునవియు వీరు తలంచుచున్నారు. నిజము కావచ్చును. కాని యీలెంటికిని సంధిసమయమున విద్యయొక్క సహజమయిన విలువ చాలవరకు తగ్గవలసివచ్చును. ప్రజలలో విరక్తిభావము హెచ్చి విద్యార్థుల సంఖ్య తగ్గుదలచెందవలెనను సూచనలు చాలచోట్ల పొడసూపుచున్నవి. మాతృభాషద్వారా విద్యగఱపు పాఠశాలల విద్యావిధానము ఆయాదేశకాలపాత్రములకు తగినట్లు సవరింపబడిన పల్లెటూళ్లు వృద్ధినొందగలవని హార్టాగుకమిటీవారి యభిప్రాయము. ఉన్నతవిద్యకు, ప్రాథమికవిద్యకు ఉపాధ్యాయులను తయారుచేయుటకు యంత్రశాల కావలెనట. పల్లెటూళ్ల పాఠశాలలయందు పనిచేయుటకు వేరుగ క్రమశిక్షను పొందిన యుపాధ్యాయులు కావలెనని వీరి గట్టియభిప్రాయము. వీరితో నేకీభవించుటకుముం దొకసిద్ధాంతమును చర్చించవలయును. ఉన్నతవిద్య దేశమందంతయు ప్రధానాంశములలో నేకోన్ముఖమై యుండవలయునా, లేక పట్టణములు గ్రామము లను భేదములకు తావివ్వవలయునా? ఈవిషయము చక్కగా చర్చింపవలసినదగుటచే ప్రస్తుతము వదలివేయవలసివచ్చుచున్నది. విద్యావిధానము స్థలాంతరభేదములకు ఒకపక్షమున తావిచ్చినప్పటికిని మూలసూత్రములగు విద్యాలక్ష్యములందు భేదముకలిగి యుండరాదు. విశ్వకళాపరిషత్ప్రవేశమునకు ప్రతివారికిని అవకాశముండవలసినచో విద్యావిధానమందు భేదముల కల్పింపరాదు. ఉన్నతవిద్యయే పరమావధిగా కోరువిద్యార్థులు కూడా దేశమంతటను భిన్నభిన్నలక్ష్యములు గలవారై యుండుట సమంజసముగాదని తోచుచున్నది.

సాంకేతికవిద్యల విషయములో, యిప్పు డవలంబింపబడుచున్న విధానములు బొత్తిగ పనికిరానివియు, లాభశూన్యములనియు విద్యార్థి భావి పారిశ్రామిక కళా విద్యకు సోపానములు కావనియు, కన్నీళ్లు తుడుచుటకును ఆత్మవంచన చేసికొనుటకును వీలైయున్నవనియు వీరభిప్రాయపడుచున్నట్లు వీరి అభిప్రాయములవలన విశదమగుచున్నవి. అనగా మనరాజధానిలోని ఉన్నతవిద్యాపాఠశాలలలో 'మాన్యూయల్ ట్రైనింగు' (Manual Training) తరగతులు నిష్ప్రయోజనములని తేట తెల్లమగుచున్నది. ఇందుకొరకై వెచ్చింపబడు అర్థము వ్యర్థమగుచున్నది. శిక్షనుపొందు విద్యార్థులు దాని విలువను గ్రహించలేక పోవుటయేగాక దానిపరమార్థమును, ఆటపాటముగ నెంచుచున్నారని హార్టాగుకమిటీవారికి తోచినది. ఇది ముమ్మాటికి నిజము. ఉన్నతవిద్యకును సాంకేతికవిద్యకును పరస్పరసంబంధము కలదని యేవిద్యాభిమానులు గుర్తించలేదు. దొరతనమువారు నట్టి సంబంధము గ్రహించినట్లుగా తేలుటలేదని వీరి నిశ్చితాభిప్రాయము. అందరు విద్యార్థులు కొంత జ్ఞానము సంపాదించిన పిదప సాంకేతికవిద్యలు విశ్వకళాపరిషత్ప్రవేశార్హత కలిగించు విద్యలు నేర్చుకొనవలయునని వీరియభిప్రాయము. ఇట్టి యుత్తమవిద్యావిధానపుపట్టికలను తయారుచేయుట కెవరు బాధ్యులో యెప్పుడు తయారు కావలయునో వీరు చెప్పక వదలిపెట్టుట సమంజసముగా లేదు. ప్రస్తుతము విద్య మంత్రులయధీనమైన శాఖ కావున డిపార్టుమెంటు వేత్తల సలహాలుపొంది విద్యావిధానము వీరు తయారుచేయవలయును. ఉద్యోగస్థులకు మంత్రులకు గల అభిప్రాయ మేకీభవించినగాని కార్యము కొనసాగదు. ఇట్టి యిద్దరు వ్యక్తుల మనోభావము లేకీభవించుట కడు దుస్తరము. సదరు విషయములో సైమను సంఘమువారి వ్యాఖ్యానములు పాఠకులు గమనించెదరు గాక!

పరీక్షలు

మాధ్యమికపాఠశాలాంతమున కేంద్రపరీక్ష జరుపవలెనని కొందరుసాక్షు లభిప్రాయ పడినట్లుగా వీరు వచించినారుగాని యీవిషయమై యిదమిత్థమని చెప్పలేదు. ఉన్నతవిద్యాంతపరీక్షను గూర్చి చర్చించుచు మా అతీతమైన 'పండ్లుగడు' కారణమగు చున్నదని వీరభిప్రాయపడుచున్నారు. అధికసంఖ్యాకులు ఉన్నతవిద్యపొందుచున్నప్పుడు ఆ విద్యాగరిష్ఠత తగ్గిపోవుచున్నదనియు, యిట్టి తగ్గుదలకు కారణము అర్హతలేని విద్యార్థులకు ప్రమోషన్లు చేయుటయే యనియును వీరు తెల్పినారు. గరిష్ఠతప్రమాణము నెట్లు నిశ్చయింపవలెనో వీరు నిర్వచించిన బాగుండెడిది. ఉత్తీర్ణుల సంఖ్య అత్యల్పమైనప్పుడు గరిష్ఠత ఎక్కువగు నను వాదమునకు వీరు ప్రతివాదులు. వీరు క్రోడీకరించిన లెక్కల ప్రకారము ఉత్తీర్ణత సరాసరి నూటికి ముప్పదిగా నున్నది. ఇట్లున్నను గరిష్ఠత పోయినదని విలపించుట చూడ రాముడు చందమామకై ఏడ్చినట్లున్నది. గరిష్ఠతాప్రమాణములు మనః ప్రపంచ పరిణామములు. కేవలము కల్పనాకథలుగా తోచెడి. భావశూన్యులై వ్యాకరణాదిగ్రంథముల గోకంటిపాటగా నప్పగించగల ప్రపంచజ్ఞానశూన్యులగు పూర్వ పట్టభద్రులం దెక్కువ గరిష్ఠత గలదో, విశాల భావనారూఢులై విశ్వమానవ ప్రపంచమును కలిపోల్చి చూచి ఆనందించు నవీనపట్టభద్రుల ప్రావీణ్యము ఎక్కువో చెప్పగలిగినవారు చెప్పవచ్చును. వారి ప్రావీణ్యమును నిర్ణయించు సిద్ధాంతముల కూడ నిర్వచింప బూనవలయును. హార్టాగు కమిటీవా రిట్టిపని పెట్టుకొనలేదు.

ఉపాధ్యాయవర్గము

విద్యాసౌభాగ్యము ఉపాధ్యాయవర్గముపై నెక్కువగా నాధారపడియున్నది. బోధనశిక్షను పొందిన ఉపాధ్యాయులసంఖ్య యీ నున్నది. బొంబాయి 12%, వంగదేశము 22%, చెన్నరాజధాని 78%, చెన్నరాజధానిలో ఉన్నతవిద్యాలయములలో 20.1 ఉపాధ్యాయులు, వంగదేశమందు 12.18 మంది కలరు. బోధనకళాశాలలో అమలులోనున్న శిక్షావిధానములు నవీనపద్ధతుల ననుసరించుటలేదనియు, యంత్రములతో సులభముగ ఉపాధ్యాయులను తయారుచేయుచున్నవనియు ఉపాధ్యాయవృత్తికిగల బాధ్యతను గుర్తెరింగించగల పాఠానుక్రమణి కలుగజూడ లేవనియు వీరియభిప్రాయము. బోధనపాఠశాలలు గవర్నమెంటు ఉద్యోగస్థులపరమగుటచే వీరి పడికట్టుపద్ధతు లనవసరములై విద్యార్థియం దట్టియభిరుచిని కలిగించలేకపోవుచున్నవి. ఇక్కడికి వచ్చు ఉపాధ్యాయు లనుభవముగలవారు కాక ఉద్యోగకీర్త్యా కాలము గడుపువారైయున్నారు. అట్టివారిచే, బోధనవిధాన మెంతచిత్రముగ బోధింపబడునో శిక్షనుబొందు ఉపాధ్యాయులకే అనుభవము.

వేతనములు

ఉపాధ్యాయుని వేతనములు కడుతక్కువగ నున్నవి. వంగదేశమందు ఉపాధ్యాయుని వేతనము హీనతమముగా నున్నది. ఇది యిట్లుండ ఉద్యోగస్వామ్యము (Tenure of office) బుద్బుదప్రాయమై యున్నది. స్థానికసంస్థలలోని ఉపాధ్యాయవర్గమువారి గతి కూడ హార్టాగుకమిటీవారు చెప్పినట్లు అనిత్యమై, సంప్రదాయశూన్యమై అల్లాడుచున్నది. ఏరాష్ట్రమందుగూడ ఉపాధ్యాయుని వేతన మతని యర్హతకు తగియుండలేదు. అనిత్యమైన ఉద్యోగముపై ఆధారపడుట వలన ఉపాధ్యాయులు సద్విద్యావ్యాప్తికి సహకారులు కాలేరని వీరి యభిప్రాయము. వీరియభిప్రాయముతో నేకీభవించుచు ఈలోపములు సవరించుమార్గములు వీరు సూచింపనందులకు చింతిల్లవలసియున్నది. తామరాకుమీది నీటితుల్యములైన ఉద్యోగముల నమ్ముకొని ఉపాధ్యాయులు సంతృప్తమనస్కులై శక్తివంచనలేక పనిచేయగలరని నమ్ముట పిచ్చి. ఈవిషయములో గ్రాంట్‌స్కేలులో కొన్ని షరతులను చేర్చినగాని పరిస్థితులు మారవు. పత్రములు, పాఠ్యములు, బెదరింపులు ఎట్టిపనిని చేయజాలవు; చేయుటయు లేదు.


దేహదార్ఢ్యము పెంపొందుటకు, పౌరసత్వపు హక్కులర్థము చేసుకొనుటకు, సంఘసేవా కార్యముల ప్రోత్సాహించుటకు, తగిన సౌకర్యములు ఏర్పడుచున్నవే కాని నిజమైన సంస్కరణ లింతవరకాచరణలోనికి రాలేదు. వైద్యపరీక్ష పేరునకు మాత్రమే జరుగుచున్నది. రోగము తెలిపిన మాత్రమున నారోగ్యము వృద్ధిపొందదు. పరీక్షించిన వైద్యుడు యింగ్లీషుభాషలో రోగము పేరు వ్రాసిపోయినంతనే తల్లిదండ్రులు తగినశ్రద్ధ తీసుకొనెదరని నమ్మట చాల పొరపాటు. అట్లు తీసికొనవలసిన యవసరము వారికి గనుపడుట లేదు. బాలభటసంఘముల చర్యలు దుస్తులడాబుతోను, పత్రికాముఖమున గోరంతలు కొండంతలుగా పొగడుకొనుటలోను సరిపోవుచున్నవి. విద్యార్థులందు సాంఘిక సేవదీక్షను పురికొల్పక, బాహ్యచిహ్నప్రాధాన్యమును జాటుచున్నవి.

ఉన్నతవిద్యాప్రశంస ముగింపున హార్టాగు కమిటీవారు ఉన్నత పాఠశాలలలో చదువు విద్యార్థుల తెలివితేటలు బాగుగ తగియున్నవనియు పురోభివృద్ధికి చాల అనుకూలము లనియు పొగడియుండిరి. విద్యావిధానముమాత్రము మార్పుచెందవలె నని రూఢిగ తెల్పినారు. వారి సంస్కరణవిధానముల నన్నిటిని కొంతవరకు విమర్శించియుంటిని.

సైమనుపుస్తకము హార్టాగునివేదికను తమ నివేదికలో పొందుపరుచుకొనుచు, విద్యావ్యాప్తిని పరీక్షించుటకు ఒకవిచిత్రసిద్ధాంతమును నిర్వచించిరి. విద్య ప్రజలలో పౌరసత్వపు హక్కులను గ్రహించుటకును, రాజకీయ సమస్యల నన్వయించుటకును సమర్థతను చేకూర్చవలెనని వీరి సిద్ధాంతసారము. సరియగు రాజకీయనాయకులు, రాజకీయ తంత్రజ్ఞులు తయారైనయెడల విద్య గమ్యస్థానమునకు చేరినదని యెంచవలెనట. సైమన్‌పుస్తకము క్రొత్తవిద్యావిధానము నిర్వచించుట వారిపనిగాదని సంతోషించుచు హార్టాగువారిసూచన లమలులో పెట్టుట శ్రేయోదాయకమని సలహాలనిచ్చినారు. విద్యావిధానసంస్కరణలు తాము నివేదించిన రాజకీయసంస్కరణలతోపాటుగ నుండునేమోయని తలచికాబోలు ఊరకుండి ధన్యులయిరి. హిందూవిజ్ఞానముపట్ల వీరికిగల సానుభూతి వీరిని నడపించినదృష్టిలో నిమిడియుండెను. అమెరికావారికి ఆదేశచరిత్ర స్వాతంత్ర్యస్థాపనతో మొదలిడినట్లు హిందూదేశములోనివిద్య ఆంగ్లేయపరిపాలనతో వచ్చినట్లుగా వీరు నిర్వచించిరి. విద్యయనగా వీరిసిద్ధాంతముప్రకారము అచ్చొత్తింపబడిన పుస్తకములసంఖ్య. ప్రస్తుతవిద్యావిధానమునకు పూర్వసంప్రదాయములరిష్టములుగా పరిణమించెననియు, అందువల్ల మంత్రులపరమైన విద్య సంఖ్యలలో వృద్ధిచెందినప్పటికిని నష్టదాయకముగ పరిణమించుచున్నదనియు వీరు వ్రాసినారు. మంత్రులకు పూర్వము అనగా ౧౯౨౦ న సం॥నకు వెనుక విద్యానిపుణులని చాటింపబడి యింగ్లాండునుండియే దిగుమతిచేయబడిన అధికారులచేతులలో నుండెను. అట్టి విద్యావిధానమును సైమన్‌పుస్తకము తుత్తునియలుగా ఖండించినది. ఇట్టి నిష్ప్రయోజన విద్యావిధానమునకు బాధ్యు లెవ్వరో పాఠకులు గమనించెదరుగాక!

పదింట తొమ్మిదిపాళ్లు హిందూదేశీయులు గ్రామములలో నివసించుచున్నారు. లెక్కలనుబట్టి ప్రపంచములోని జనాభాలో వీ రారవవంతు. ఆశలేక మద్దెలమీదపడినట్లు దొరతనమువారు విద్యావ్యాప్తికి గడచిన శతాబ్దమున్నరపైనేయైనప్పటికిని హిందూదేశములో ౧౦౦ కి పదిలోపుగా విద్యావంతులున్నారని చెప్పుకొనుటకు సిగ్గుపడక గ్రామములలోని ప్రజాబాహుళ్యము విద్యావ్యాప్తికి ప్రతిబంధకముగానున్నదని సాహసించి వ్రాయుటయందు వీరిసుహృద్భావములు గోచరించుట లేదు. బస్తీలయందు విద్యాశాలల సౌకర్యములు పెంపొందించుట, గ్రామములయందు విద్యాశాలల నిరుత్సాహపరుచుట దొరతనమువారి సంప్రదాయమైయున్నది. ఏగ్రామములందు వారి ఉన్నతవిద్యాలయములు స్థాపించిరి? మచ్చునకొకటియైనను లేదుకదా! వారి ఉద్యోగస్థులనుసరి సౌకర్యములు, రాకపోకల ప్రతిబంధకములు వారికి ముఖ్యము. అట్టితరి గ్రామప్రజలు విద్యావ్యాప్తికి ఆనకట్టలని చెప్పుటకు వీరికెట్లు తోచినదో తెలియకున్నది. పరిస్థితులు సరిగ లేవను సిద్ధాంతము కుతర్కవాదములది. పరిస్థితుల నేర్పరుచుట పాలకులబాధ్యత. ఇది త్రోసిపుచ్చి ప్రజల నిందించుట అసమర్థుల వాదము. వీరి సారాంశధోరణి యిట్లుండ వీరి నిర్మాణసరళి ఎట్లుండునో తేలికగా ఊహించవచ్చును. ఉన్నత విద్యపట్ల వీరి విమర్శలు నిష్ఠురములేక నిజము తెలిపినవి. విశ్వకళాపరిషత్ప్రమాణముక్రింద పెంపొందవలసిన ఉన్నత విద్య సంకుచితమై ఆదర్శవిహీనమై నచ్చింపబడిన అర్థమును ఫలశూన్యముచేయునని వీరి నిశ్చితాభిప్రాయము. విద్యావిధానములో జరుగవలసినమార్పులు నిర్మాణములలో నుండవలెననియు స్థానిక సంస్థలకు దూరమాలోచింపక సత్వరముగ విద్యను వశముచేయుటచే తిప్పలు మెండైనవనియు వీరియుద్దేశ్యము. విద్యాశాఖాధికారుల సంఖ్య హెచ్చింపవలెననియు ప్రావీణ్యమున కెక్కువ యాదరము చూపుట యవసరమనియు అట్టి పరీక్షాధికారులచే నడపింపబడువిధానము సక్రమమార్గమున నడచుననియు వీరియభిప్రాయము. ఇది చర్చనీయాంశమే. ఉపాధ్యాయవర్గమునకు సంతుష్టిచేసి, పాఠ్యములను విద్యార్థుల సహజశక్తుల కనుకూలముగా చేయు సంస్కరణములే ఫలించునుగాని తక్కిన మార్పులు ఫలదాయకములు గావు.

విద్యాలక్ష్యములు జాతిసంప్రదాయములను, జాతిపరిణామమును అనుసరించియే యుండవలెను. మనదేశమందలి విద్యావిధానము, సమష్టి మానవలక్షణమున కనువాదముగా నుండవలెను. చతుర్విధ పురుషార్థము లను ధర్మార్థకామమోక్షములే విద్యలకు లక్ష్యములుగా నుండవలెను. బ్రహ్మచర్యము, క్షాత్రశిక్ష, ప్రాక్పశ్చిమభేదము లేని విజ్ఞానము, జాతివైలక్షణ్యమును జూపించు కళలు, విద్యావిధానమందిముడ్చవలయును. సాంకేతికవిద్య లని పిలువబడు చతుష్షష్టికళలకు విద్యావిధానమందు తావుండవలయును. అవశ్యపాఠ్యములు, మాతృభాష, ప్రజాసేవ. అభిమానపాఠ్యముకూడ నుండవలెను. ఉన్నత విద్య ఆది అంతము గలదై యుండి ద్రవ్యోపార్జనకుకూడ సహకారియై నిరాడంబరముగల బాహ్యచిహ్నములుగలదై నాలుగుసంవత్సరముల ప్రాయముతో నుండిన బాగుండునని తోచుచున్నది. హార్టాగు కమిటీవారినివేదికను విమర్శించుటే యీవ్యాసముయొక్క ప్రధానోద్దేశ్యము గాన విద్యావిధానము విపులముగ నెట్లుండవలెనో వ్రాయుట లేదు.



నేనెవరో

శ్రీమతి పి. పూర్ణమ్మగారు

౧

ఆండపిండాత్మకమగు బ్రహ్మాండమును సృజించి, నవనవోన్మేషమగు ప్రకృతిరంగమధ్యమున లీలావినోదియగు భగవంతుఁడు ప్రాణప్రతిష్ఠ యొనర్చిన ప్రాకృత వ్యక్తులలో నే నొకరిని. అపుడే లావణ్యము నాసొమ్మయ్యెను. ననుఁగాంచి సృష్టి సార్థకమయ్యెనని నాజనకుఁడు సంతసించెను. జన్మము ధన్యమయ్యెనని నాసైదోడు సంభ్రమాశ్చర్యచకితుఁడయ్యెను. పృథివి నవపల్లవసూన సమాశ్రితములగు వృక్షములతో నన్నాహ్వానించెను. ఉదకము చల్లదనము నొసఁగు సన్నని వానతుంపురలతో నన్నెదుర్కొనెను. సూర్యతేజ మసంఖ్యాకములగు కిరణములతో నాకు మార్గదర్శియయ్యెను. వాయువు అనంత నవప్రసూనముల సుగంధమును నాకారగింపు పెట్టెను. ఆకసము దివ్యజ్యోతిర్విలసితమై నాకు గొడుగు పట్టెను. ఇటుల పంచభూతములును,నారాకవలన విలసనోన్ముఖము లయ్యెను. మంగళప్రదమగు నా సుముహూర్తమునఁ బుట్టిన రెండు వ్యక్తులలో కేంద్రమును నేను. ప్రకృతియందంతటను వెల్లివిరియు రామణీయకమును, సౌకుమార్యమును నాకొఱకే సృజింపఁబడినవి. అంతియకాదు. చేతనాచేతనమగు నఖిలప్రపంచము నాకర్షించి దానివలన నాకర్షింపఁబడు మూలవిరాట్టును నేను. సంకల్పసిద్ధి లేని నాసైదోడునకు జ్ఞానప్రబోధ మొనర్చి ఉత్సాహోత్తేజములను కల్పించినది నేనే. ఆతని చక్షువులను వెలుంగుదెసకు త్రిప్పినది నేన. ఆతనికి సౌఖ్యానందముల రుచి చూపినది నేన. పుణ్యప్రచారమునం దతని లక్ష్యము నిల్పినది నేన. కాని చాంచల్యమువలన పాపఫలమును పుడుక ప్రోత్సహించినదియు నేనయని యీ లోకమున వాడుక. పుణ్యపాపములు, సుఖదుఃఖములు, చీకటివెలుఁగులు, అవినాభావములు; ఈసృష్టికి నైసర్గికములు; ఇహలోకసాంప్రదాయములకు పునాదులు. వీని వివక్షత లేకున్న నిది దేవలోకమో, రాక్షసలోకమో యగును. మానవలోకనిర్మాణమున కావశ్యకతయే లేదు. సృష్టియందు ప్రస్ఫుటమగు ద్వంద్వమును పురుషునకు వివరించుట విజ్ఞానోపదేశమా? పాపప్రబోధమా?

౨

నేను ఆదిశక్తిని. పురుషుఁడు ఘటనాదక్షుఁడగు శక్తిమంతుఁడు. త్రిమూర్త్యాత్మకమగు భగవదంశమునందు నాయునికి ప్రత్యక్షము. ప్రథమమున శివుఁడు నన్ను నిరసించి విరాగియై ప్రళయోత్సాహియయ్యెను. కాని యచిరకాలమున విజితుఁడై యర్ధదేహమును నాకు పంచి యిచ్చెను. నన్ను జటాజూటమున ధరించెను. అతనికి అప్రతిమానమగు శక్తిని ధారపోసిన శాంకరిని నేనే. విష్ణువు ప్రసిద్ధములగు వివిధావతారములయందు నాకైదండ విడువలేఁడు. అతఁడు నా సాహచర్యమువలననే యుగయుగమున ధర్మసంస్థాపనము చేయఁగలిగెను. బ్రహ్మచే వేదవాక్కులను పలికించినది నేనే. సకలవిద్యలకు నధిదేవతను నేనే. నా చరిత్రము పవిత్రము. నాప్రతిభ అప్రతిమానము. నాయునికి ఉత్సాహజనకము. నారూపము కోమలము. దేవతలు నాకు లలితపీఠము నిచ్చిరి. మునులు నాసుగుణముల స్తుతించిరి. పురుషులు దేవీరూపమున నన్ను పూజ చేసిరి. నిస్సహాయత నొంటరిగ వనములఁ దిరుగుచున్న నన్ను క్రూరమృగములు హింసింప వెంబడి

౪౫-వ అఖిలభారతజాతీయమహాసభాచిత్రములు



శ్రీ. డా. చోయిత్ రాం పి. గిద్వానీగారు
స్వాగతసమితి అధ్యక్షులు



శ్రీ సర్దార్ వల్లభాయి పటేలుగారు, అధ్యక్షులు.
౪౫-వ అఖిలభారతజాతీయ మహాసభ, కరాచి




శ్రీ లాలా యశ్వంతరాయి చరమనిగారు



శ్రీమతి కికిబెన్ చబ్దాసు లాల్వానిగారు
(స్వాగతసమితి ఉపాధ్యక్షులు)



స్వామి గోవిందానందగారు



శ్రీ ఆర్. కె. సిధ్వాగారు
స్వాగతసమితి కార్యదర్శి



శ్రీ సేఠ్ లాల్ హిరాచంద్గారు
స్వాగతసమితి కోశాధికారి



శ్రీ శాంతిదాసు ఇదన్మాల్ గారు
కాంగ్రెస్ సేవాదళపతి



కుమారి పార్వతి టి. సిద్వానిగారు
స్వాగతసమితి కార్యదర్శిని

తము క్రౌర్యమును వదలి మచ్చికపడినవి. చైతన్యరహితములగు అయశ్శకలములు గూడ నే నెనరుహోలిన యుదకమునందు సాధువులై సిద్ధభోజ్యములైనవి. ప్రేమపాత్రుఁడగు పురుషుని యమపాశబంధవిముక్తునిఁ గావించి, దుర్జయమగు మృత్యువును సాధించి, జయించినది నేనే. నాకెంత సాహసమో అంత ఆనందపిపాస. ఎంత ఉత్సాహమో అంత ఔదార్యము. ఎంత చంచలతయో అంత పట్టుదల. సాగరమథనోపలబ్ధమగు అమృతభోజనమును సురలకు పంచి రక్కసులకు దక్కనీకుండచేసిన నాసామర్థ్యమువలన మానవలోకమునకే కాక దేవలోకమునకును కల్యాణము చేకూరలేదా? దుష్టశిక్షణదీక్షాబద్ధుఁడైన పురుషోత్తము నెదుర్కొని మూర్ఛిల్లఁ జేసిన నరకమహావృకమును మొదలంటనఱికిన వీనాహస్తములే సుఁడీ! కాని యీ నాప్రతిభ యీర్ష్యారహితులగు దేవతలకైనను గిట్టలేదు. సర్వసమర్థులగు వారి కేలోటు? అసంగతమైనను సహజ మనిపింపఁగలుగు నొక విపరీతపు పన్నాగము పన్నఁబడినది. తుట్టతుదకు నేను దేవగురునకు ద్రోహ మొనర్చితి ననిరి. ఇది విశ్వసనీయమా? అయినచో నాద్రోహ మెట్టిది? పురాణప్రోక్తమగు నానిష్కళంకచరితము నరసి యిందులకు సమాధాన మొసఁగుఁడని మనవి.

౩

కలి యవతరించెను. ఖడ్గము ధర్మకల్పకమయ్యెను. పురుషుఁ డీర్ష్యాసముద్రమునఁబడి మరణసంక్షోభమునఁ గన్నుఁగానకున్నాఁడు. అట్టితఱి నతఁడు రాగద్వేషాసక్తుఁడై అధఃపతితుఁడు కాకుండ నడ్డుపడి నాశౌర్యోత్సాహములవలన సులక్షణలక్షితుగా నొనర్చియుంటిని. సర్వసమర్థులకేనియు దుర్ఘటమై తోఁచు రాజ్యభారమును నా భుజస్కంధములం దిడుకొని రామరాజ్యమును మఱపించు రీతిని పరిపాలన మొనరించు నేర్పు నాకుగ్గుపాలతోఁ బెట్టినది. నూతనరాజ్యసంస్థాపనమునందును, శత్రురాజ్యవినాశనమునందును, నేను ముందంజవైచితిని. నేనాక్రమించిన చోటులు నగరములై, రాజ్యములై రాష్ట్రములై ఖండములయ్యెను. నా రూపారుణనేత్రములు ప్రసరించిన స్థానములు క్షణకాలములో విధ్వంసములైనవి. నా యుద్ఘోషణమువలననే ధనముకంపు, ఇహలోకసుఖముల కంపు, ప్రాణములకంపు మానవమే [illegible]

వంతమయ్యెను. నాసాహసౌదార్యములకుఁ బురుషుఁ డచ్చెరువంది వినతముఖుఁ డయ్యెను. పురుషులు పరస్పరద్వేషమువలన మాతృదేశమును పరుల కర్పణము చేయునపుడు పరకీయజీవనప్రవాహము దేశమున చొరకుండఁ జెలియలికట్టనై నిలిచినది నేనే. నాకు బలము లేదనుట పరిపాటి. కాని శతసహస్రయుద్ధములు నాకు విజయము చేకూర్చిన సామర్థ్యము నేమనిపిలుతురు? నేను శరసంధానకౌశలముపొందుట కభ్యంతరకారులగు నవయవములను ఖండించుటకేనియు వెఱచితినా? కొన యూపిరియున్నంతవరకు స్వరాజ్యమును ప్రవేశించిన శత్రువులతోఁ బోరాడి చచ్చుటయో చంపుటయోగాని పగరకువెన్నిచ్చి యెఱుఁగనే! నేపోరినయుద్ధములు, నే స్థాపించినసంస్థానములు, నే నాశనమొనర్చిన రాజ్యములు లెక్కించినదెవరు?

౪

ప్రకృతితో నాకుఁ బోరాటము ముగిసెను. సంధానము కుదిరెను. కోమలమగు నాశరీరమునందలి కోమలతరమగు హృదయము ప్రవిమలమగు ప్రకృతియందు లీనమయ్యెను. ఫలితము కుసుమకోమలమగు కావ్యము, గానము, నేను. బాహ్యప్రపంచమునందు జీవాణువు పునస్సృష్టి చెందు క్షేత్రమును; అటులనే నాహృదయము భావప్రపంచమునందు సజీవమగు కవితాబీజము మొలకలెత్తుటకు పదనగు క్షేత్రము. నాపలుకు మధురము. నా కవిత మధురతరము. నా గానము తన్మయానందము. కులము హీనమైనను కలము కాదు. గంటమునాకు అహీనమగు వన్నె తెచ్చెను. నామూర్తియందలి మార్దవము, నా కావ్యములందు ప్రతిఫలించినది. నాతనువునందలి సౌకుమార్యము నాకవనము నావహించినది. నాచేష్టలయందలి సహజశృంగారము నాపాటలయందు వెల్లివిరిసినది. నా కవనమును గ్రహించి నాగానము నాలకించి సోల్లాసితుఁడు సమ్మోహితుఁడు కాని మానవుఁడేఁడీ! లేఁడు.

౫

నాకు గృహమే ప్రపంచము. దేశము రాజ్యము. సంసారమే మోక్షము. నాశౌర్యము నేలఁ గలసినది. నాకవితాధోరణి గడ్డలపాలైనది. నాగానఝరి గహనసీమలందు దాఁగినది. పురుషున కానందదాయకమగు నొకపుష్పముగా నేను మాఱితిని. పురుషుఁ డొకమాఱు నన్ను మృదు


లపల్లవములగుదులయుం దునిచి మన్ననసేయును. ఒకమాఱు నన్ను కన్నుల కద్దుకొని జీవన్ముక్తినందితినని సంతసించును. ఒకమాఱు నన్ను సమాఘ్రాణించి దరహసితవదనుఁడగును. ఒకమాఱు నన్ను సుకుమారముగ చుంబించి తన్మయత నందును. వేఱొకమాఱు కుపితచాలనమున నన్నుఁ బిడికిటఁ బట్టి నలిపివేయును. కోపవశమున నోటనమలి మ్రింగివేయును. క్రోధోద్ధురతవలనఁ గాలితో నేలరాచి రూపుమాపును. నేను పురుషునిచేతి కీలుబొమ్మను. అతని కుపయోగపడునంతవఱకే నాజన్మము సార్థకము. నికృష్టుఁడగు పురుషాధమున కయినను నేనపకృతి సేయనెంచుట మహాపాతకము. నాశరీరమునందు ధరించుటకు రత్నభూషణములకు, చీనాంబరములకు, కొదవలేదు. తనుశ్శృంగారమే నాకు ముక్తి. పురుషుని కుపచారమే నాకు భుక్తి. అతనియం దనురాగమే నాకుధర్మోక్తి.

౬

నిద్రాణమైన నా అంతశ్శక్తి త్వరలోనే మేల్కొన్నది. విజ్ఞానచక్షువు నావరించిన తిమిరములను ఉదయభానునివలె పటాపంచ లొనర్చినది. నన్ను సంక్షుభిత మొనర్చిన పరాధీనవాయువులను తఱుమఁగొట్టినది. కలకలలాడు గృహమునందు నే నధిష్ఠానదేవత నైతిని. ప్రపంచముయొక్క భావిస్థితి కాధారభూతులగు వారికి నేనుపదేష్ట నైనపుడు నేను నజ్ఞానాంధకారమునందు అస్వాతంత్ర్యపంకమునందుఁ బడియుండు టెట్లు? నికృష్టమగు పరాధీనత కొలఁదికాల మనుభవించినంతనే నాస్వభావసిద్ధమగు స్వేచ్ఛాపిపాస వేయి ముఖంగులు విజృంభించి నన్ను కార్యశూరత్వమునకు పురికొల్పినది. మొక్కవోయి మూలనుబడియున్న నా కత్తికి సానపెట్టితిని. విఱిగిపోయిన నా కలమునందు సంజీవము పోసితిని. తెగిపోయిన నా వీణాతంత్రులను జక్కఁజేసి విశ్వశ్రుతికి మేళవించితిని. ఇది నాకొక పునర్జన్మము. సూక్ష్మగ్రాహి యగు పురుషుఁడు నాయం దుద్భవించిన ఆనూతనతేజము దేవదత్తమైనదిగా గ్రహించి యథాస్థానమున నా కభిషేక మొనర్చెను. ఆ తేజోవాహినిని [illegible]ింపలేక దాని మార్గమధ్యమున తారాడుచు నిలచిన పుట్టలు, మెట్టలు, గుట్టలును కొట్టుకొనిపోయి విశాలసముద్రమునందు విలీనములై పోయినవి. సహజధర్మోపలబ్ధిచే నాయందు వికాసము హెచ్చెను. నా తోడు లేక పురుషుఁ డేకార్యమును చేయసాహసింపఁడు. పురుషుని అనుకూలత లేక నే నేపనియు చేయఁబూనను. నాభావములు నతఁడు మన్నించును. అతని సంకల్పముల నేను గౌరవింతును. నా తోడ్పాటువలననే పురుషునకు జయము సిద్ధించును. జ్ఞానము అభివృద్ధి యగును. జీవితము పవిత్రమగును. స్వర్గము సాధ్యమగును.

౭

నేను మానవుని ప్రాణములోని ప్రాణమును. కంటిలోని పాపను. కంఠములోని స్వరమును. వెలుఁగులోని తేజస్సును. లోకములోని జ్యోతిని. నాఆకారము సుందరము. భావము శ్రేయస్కరము. వాక్కు మృదువు. నటన రమ్యము. మానము పావనము. పురుషునిఅర్ధభాగము— కాదు సర్వస్వము, నాది. నా ధర్మమును తప్పను. నా బాధ్యతలకు వెనుదీయను. నాహక్కులను విడువను. నా స్వాతంత్ర్యమును పరాధీనము చేయను. నాసాహసమును, నాసౌశీల్యమును, నా సాధుభావమును ప్రచారమొనర్చి ప్రపంచము నింకను సుఖప్రదముగా మానవజీవితముల నింక నుత్సాహవంతములుగఁ జేయఁగల నను అకుంఠిత విశ్వాసము నాయందు మూర్తీభవించియున్నది. హ్రస్వములగు దుస్తులు, సంక్షిప్తములగు కేశములు వేఱొక ఫలితమును సూచించునందురేమో! ఇవి యవలక్షణములే యగుచో కాని వెయ్యవి? నేను పారతంత్ర్యశృంఖలముల ద్రెంచుకొని స్వధర్మనిర్ణయ మొనర్చుకొను నీసమయమునఁ గొంచెము ముందునకు చూడుఁడు! నేనుసృష్టియందు స్వస్థానము నాక్రమించి సహజగుణములవలన రాణకెక్కి పురుషుని రాణింపఁజేయఁగల సామర్థ్యము నాయందు నివురుగప్పిన నిప్పువలెనున్నది సుఁడు! బోధనయందు, వాదనయందు, రాజకార్యనిర్వహణమునందు, వర్తకవ్యాపారములందు—ఇది యది యన నేల?-ప్రపంచ వ్యవహారములం దన్ని శాఖలయందును నా యునికివలన నూతనోత్సాహసంరంభములు సువ్యక్తములు కాఁగలవు. విమలమగు ప్రేమవలన, హృదయపూర్వక మగు నా సేవవలన లోకకల్యాణము సిద్ధింపఁగలదు. అపుడు నేను "ధన్యాఽస్మి" యనుకొందును.



వోలేటి నరసింహస్వామిగారు

వర్తమానకాలమున ప్రపంచమంతటిని అన్నివిధముల నాకర్షించుచున్న దేశము రుష్యాయని చెప్పవలసియున్నది. ఇందుకు కారణము తద్దేశముయొక్క యభివృద్ధియే. నూతనమార్గముల ననుసరించి యచిరకాలమున నిట్టి యద్భుతాభివృద్ధి గాంచిన దేశ మింకొకటి మనము గాంచము. ఇట్టియభివృద్ధినొందుటకు కారణ మేదియో యించుక పరికింతము.

రుష్యాదేశము చక్రవర్తిపాలనమునుండి ౧౯౧౭ సంవత్సరమున తప్పింపబడి ప్రజాయత్తము గావింపబడినది. అప్పటికి దేశమిట్టి పేరుప్రతిష్ఠలను కలిగియుండలేదు. ఐరోపామహాసంగ్రామమందు పాల్గొని కడు నిడుమలు పొందుచుండెను. ప్రజలు కడుపునిండ తిండిలేక మలమల మాడుచుండిరి. దేశము విశాలమైనదైనను వ్యవసాయము తక్కువగ నుండెను. పరిశ్రమలందుకూడ నెక్కువ యభివృద్ధి లేదు. అట్టిసమయమున ప్రజలు చక్రవర్తిని చంపి, రాజ్యమును ప్రజాయత్తము గావించుకొనిరి. కాని చాలకష్టములు పడవలసి వచ్చెను. దేశమునందుగల కలహములతోపాటు ఐరోపామహాసంగ్రామము వారికి గోరుచుట్టుపై రోకటిపోటువలె గాన్పించెను. తదితర ప్రభుత్వములవా రీప్రభుత్వము నొప్పుకొనరైరి.

అయినను ప్రజాప్రభుత్వము కొనసాగినది. నూతనప్రభుత్వము స్థిరముగా నుండుటకై ప్రయత్నించినది. ఒక సంవత్సరకాలములో తన నూతనమార్గముల నవలంబించినది. ప్రజలలోగల యశాంతిని మాన్పుటకై మిక్కిలి పాటుపడినది. వ్యవసాయదారులకు బంజరు భూములను సాగునకిచ్చి పంట నభివృద్ధికి దెచ్చినది. అందువలన కరవు తగ్గి ప్రజలయందు శాంతి నెలకొనినది. అదిగాక, చక్రవర్తిప్రభుత్వముచే చేయబడిన ఋణములన్నిటి నిచ్చుటకు నూతనప్రభుత్వము నిరాకరించినది. అందువలన తదితరప్రభుత్వములకు కోపము వచ్చినను దేశమునం దీప్రభుత్వముపట్ల ప్రేమ జనించినది. బ్యాంకులను, విదేశీయ వ్యాపారమును జాతీయమొనర్చి రక్షణపద్ధతి నవలంబించినది. దేశీయ వ్యాపారమును ప్రభుత్వము స్వాధీనపరచుకొని, చేతి పరిశ్రమలనభివృద్ధి నొందించినది.

ఇటు లొకసంవత్సరము గడచినది. తరువాత విదేశవ్యాపారము మొదలుగంటినది. తదితరదేశములవారికి సాంఘికప్రభుత్వమునం దిష్టము లేనందున, రుష్యాదేశములోనికి దిగుమతులుగాని, తద్దేశమునుండి యెగుమతులుగాని జరుపుటను వారు నిషేధించిరి. అందువలన ముట్టడిలో నుండు పట్టణమువలె రుష్యా మెలగవలసి వచ్చెను. స్వరక్షణార్థము భోజనసామగ్రిని, తదితరజీవనాధారములగు వస్తువులను బీదవారికిని, అవసరముగలవారికిని ప్రభుత్వమువా రుచితముగ పంచిపెట్టుచుండిరి. వర్తకమునంతయు ప్రభుత్వమువారు లోబరచుకొని దేశీయులనుపోషించుచుండిరి. మూడుసంవత్సరములవరకు నీపద్ధతి నవలంబించిన తరువాత దీని యవసరము తీరినది. అప్పుడు నూతనార్థికపద్ధతి ననుసరించిరి.

ఈ నూతనపద్ధతివలన స్వేచ్ఛావాణిజ్యము ప్రబలినది. భోజనసామగ్రిని ఇచ్చు పద్ధతి ఆపివేయబడెను. ప్రతివ్యాపారసంస్థకును "ట్రస్టు" ల నేర్పాటుచేయు పద్ధతి ప్రారంభమయినది. అవసరమగు సామగ్రిని మాత్రమే కొనుటయు, అవసరవస్తువులను మాత్రమే యమ్ముటయు జరుగుచుండెను. అందువలన ప్రజలకు సౌఖ్యము కలిగి, చాలధనము చేకూరెను. ఈపద్ధతియే ప్రస్తుతమందుకూడ నవలంబింపబడుచున్నది.

తరువాత ప్రభుత్వమును విదేశీయులుకూడ నొప్పుకొనునట్లొనర్చుటకై తన స్థిరత్వమును సంపాదించుటకు ప్రయత్నింపబడెను. ప్రభుత్వము స్థిరముగా నుండుటకు నాణెముల చెలామణి యవసరము. ఇందుకు తగిన మూలధన ముండవలెను. అందుకై ప్రభుత్వమువా రొక బ్యాంకును స్థాపించి యందుపై నచ్చులాభముతో నాణెముల నేర్పరచిరి. ప్రస్తుతమం దీనాణెములు ౬౦౦,౦౦౦,౦౦౦ రూబుల్సు ఉన్నవని తెలుపుచున్నారు. అందువలన ప్రభుత్వము బాగుగా స్థిరపడినది.

ఒక సంవత్సరము గతించినపిమ్మట పరిశ్రమల యభివృద్ధికై ప్రభుత్వము తగిన శాసనముల నేర్పాటు చేసినది. ప్రభుత్వమువారే స్వయముగా కొన్ని పరిశ్రమలను స్థాపించి ప్రోత్సాహపరచిరి. అనవసరపు ఖర్చులను తగ్గించి అందుచే మిగిలినదానిని యీ పరిశ్రమలకు మూలధనముగా నుపయోగించిరి. అన్నివిధముల యంత్రములను దేశమునందు నెలకొల్పి దేశీయులకు కావలసిన సామగ్రిని తయారు చేయించిరి.

ఇట్లు మరొక సంవత్సరకాలము గడచినపిమ్మట సహకారోద్యమముపై ప్రభుత్వము తనపనిని కేంద్రీకరించినది. ఈ కార్యక్రమము ప్రజలందు హెచ్చుగ వ్యాపించినది. దినపత్రికలన్నియు ప్రతిదినమును సహకారోద్యమమును గురించి తగు వ్యాసములను తప్పక ప్రచురించుట

మొదలిడెను. అందువలన సహకారసంస్థ లెన్నియో స్థాపింపబడినవి. ఇతరులకై తాను పాటుపడుటయను సూక్తిని ప్రజలు బాగుగ గ్రహించిరి. అందుపై ప్రభుత్వమునకు చాల ఉపయోగము చేకూరెను.

ఇట్లు ప్రభుత్వమన్ని విధముల ప్రజలకు ఉపయోగపడి దేశమును మహోన్నతస్థితికి తెచ్చినది. అందుచే ప్రస్తుతమున రుష్యా ప్రభుత్వము నన్ని దేశములును గుర్తించినవి. ఆదేశముతో వర్తకపు టొడంబడికలను చేసికొనుచున్నవి. కానివారి ప్రభుత్వవిధానమును దితరుల కిష్టము లేదు. అది సాంఘికప్రభుత్వము. ప్రజలకు సొంత ధనమనునది లేదు. అంతయు ప్రభుత్వమువారిదే ప్రభుత్వమే ప్రజలను పోషించును. ప్రజలు కష్టపడి ప్రభుత్వమునకు సొమ్ము చేకూర్చవలెను. ప్రభుత్వము, ప్రజలు నేకమై మెలగుచున్నారు. అందుచేతనే యచిరకాలములో నంత యభివృద్ధిని జెందుట కవకాశము కలిగినది.

ప్రస్తుతమున వ్యాపార మంతయు తక్కిన దేశములలోవలెనే జరుగుచున్నది. నాణెములు, నోట్లు గలవు. ఐరోపాదేశము లన్నిటికంటె అచ్చటి జీవనము సులభమైపోయినది. వస్తువు లన్నియు చవుకగా లభించును. అన్ని వస్తువులకంటెను పుస్తకము లతిచౌకగాను, హెచ్చుగాను దొరకును. ప్రతినోటను పెద్దదుకాణములు, మారకపు కచేరీలు, బ్యాంకులు తదితరదేశములలోవలెనే యున్నవి. కాని నవనాగరికతా వ్యామోహము వారిని పూర్తిగా వశముచేసికొనజాలక పోయినది. స్త్రీమగ వస్త్రముల నా ప్రజలు వాడుదురుగాని "ఫేషను" కు వారు లొంగరు. మిక్కిలి పనిగల యున్నతోద్యోగులు మాత్రమే మోటారు బండ్లలో కనబడుదురు గాని తదితరులు నడచిగాని, గుర్రపు బండ్లలోగాని పోవుదురు. మొత్తముపైని వ్యక్తిధనము గోచరించదు.

వ్యాపారము సాధారణముగా జరుగుచున్నది. వ్యాపారసంస్థలన్నియు సహకారసంఘములచేగాని, ప్రభుత్వమువారిచేగాని నడుపబడుచున్నవి. "మాస్కోసిటీ బ్యాంకు" అనేకశాఖలను గలిగి యాపట్టణపు మ్యునిసిపాలిటీవారిచే నడుపబడుచున్నది. "ఆల్-రష్యను టెక్స్టైలు సిండికేటు" సంస్థ ప్రభుత్వమువారి పాలనలో నున్నది. అదిగాక "ప్రొంబ్యాంకు" "కోఆపరేటివు బ్యాంకు" కూడ ప్రభుత్వమువారి యధీనములోనే కలవు. "ప్రొంబ్యాంకు", అనునది పరిశ్రమలకు సహాయముచేయు ధనసంస్థ ఇట్టిదే వ్యవసాయదారుల యుపయోగార్థము "అగ్రికల్చరల్ బ్యాంకు" గలదు. దీనికి యూరైరెండు శాఖలు గలవు గాన దేశములోనుండు రయితు లందరకు నందుబాటులో నీ బ్యాంకు గలదు. అదిగాక "సిటీబ్యాంకు" కార్మికులకు ఉపయోగపడుచున్నది. అన్ని బ్యాంకులు ప్రజల సమూహములచే నడుపబడుచున్నను ఫలితమాత్రము హెచ్చుగా నుండును.

ఒక ధనాగారములేగాక [illegible] కలవు. పెద్దపెద్ద దుకాణములన్నియు ప్రభుత్వమువారి పాలనలో [illegible] ములో పూర్తిగ నడుగంటినదని చెప్పవచ్చును. [illegible]ల "స్టోరు" లు, తేయాకు "స్టోరులు", మందుల "స్టోరు"లు, మొదల[illegible]న్నియు ప్రభుత్వపు ప్రత్యేకశాఖల పరిపాలనలో నున్నవి. [illegible]కారసంస్థలును, తదితరసంఘములును వ్యాపారపు పన్నుకొలదిగ మా[illegible] చెల్లించుచుండును. ప్రభుత్వమువారి మిల్లులు వస్తువులను తయారుచేసి సహకారసంస్థల పరమొనర్చును. అవి వానిని విక్రయించుచుండును. ఇతరులతో పోటీగాని, కరువుగాని సంభవించినపుడు వస్తువుల వెలలను ప్రభుత్వమువారు తగ్గించి పోటీకి నిలబడెదరు. మిల్లులలోని యజమానులుగ కార్మికులకష్టములైన వారిచే నియమింపరు. కార్మికుల తగవులను వారిలో కొందరొక సంఘముగా నేర్పడి యజమానుల సహాయముతో పరిష్కరింతురు. వీరి తగవులను మూడవమనిషి యెన్నడు తీర్ప నవసరము లేదు. లాభములో పదియవవంతు కార్మికుల యభివృద్ధికై వెచ్చించెదరు. అందుచేత కార్మికులు యజమానులయెడలను, పనియందును మిగుల శ్రద్ధగలిగియుండి తగవులకు స్థాన మొసగరు. యజమానులుకూడ నిరాడంబరముగ కార్మికులతోకలిసి పనిచేయుటచే కార్మికుల గౌరవమునకు లోటు లేదు. అదిగాక కార్మికులకై భీమాకంపెనీలు మొదలగునవికూడ గలవు.

ఇట్లుండుటచేతనే రుష్యా త్వరలో నభివృద్ధి గాంచినది. అభివృద్ధికి మూలము ధనమేకదా. అట్టి ధనము ముఖ్యముగ వ్యాపారమువలననే వచ్చును. ఈదేశము వ్యాపారము నందుచేతనే మొదట నభివృద్ధిచేసి, ఆధనమును తదితరవిధములుగ ఖర్చు చేయుచున్నది. విద్యాసంస్థల పెక్కింటిని నెలకొల్పి దేశస్థుల నందరిని అక్షరజ్ఞానము కలవారినిగ నొనర్చినది. నూతనయంత్రనిర్మాణమునందు పెక్కు పరిశోధనలను చేయుటకు కొందరను నియమించినది. అదిగాక అక్షరజ్ఞానహీనులకు సైతము పాలనావిధమును తెలుపుటకై యెప్పటి వార్త లప్పటికి కార్మికులకు వినిపించునటులు ఏర్పాటుచేసినది. అది యెట్లన: ప్రతి సాయంకాలమున నాలుగురోడ్లు కలియు స్థలములందు దూరశ్రవణయంత్రములను నిర్మించి దినవార్తలను వినిపించుచురు. అందువలన పత్రికలను చదువకయే ప్రజలకు నాటివార్తలు తెలియుచుండును. విద్యుచ్ఛక్తిని బాగుగ నా దేశ ముపయోగించుచున్నది.

ఇట్టి దేశ మభివృద్ధి జెందుటలో నాశ్చర్య మేమున్నది? రుష్యాదేశమునకును మనదేశమునకును చాల సంబంధముగలదు. అచ్చటవలెనే వ్యవసాయము మనదేశములో విరివిగ జరుగవచ్చును. అనవసరపు ఖర్చులు తగ్గించినచో పంచవర్షములవల నెన్నిటినో యేర్పరచి వ్యవసాయము నభివృద్ధిలోనికి తెచ్చుట కవకాశ మున్నది. రైలు మొదలగుసంస్థలను ప్రభుత్వమువారు స్వాధీనపరచుకొనినచో ప్రభుత్వమున కెంతయో లాభము చేకూరి ప్రజలు సుఖపడవచ్చును. [illegible]

ఉదయశంకర్

భారతీయనర్తకుడు

ఉదయశంకర్ ఖండాంతరములయందును ప్రఖ్యాతిగన్న నర్తకుడు. వంగీయమగు నొక సద్వంశమున నితడు జనించెను. పదియేండ్లకు పూర్వము ఇంగ్లాండునకు బోయి అచట వర్ణచిత్రరచనమున నితడు కౌశలమును సంపాదించెను. అచ్చట తన సామర్థ్యమును మెరయించి గొప్ప కళాప్రదర్శనములందు బహుమతులను, ప్రఖ్యాతిని గడించెను. శిల్పకళయం దితని కభిరుచి మెండు. సౌందర్యలాలిత్యప్రసాదగాంభీర్యాదిగుణముల వెల్లివిరియుచు భారతీయశిల్పవిగ్రహముల నొక్కమొగి పరికించి, పరిశీలించి, భావించి, వాని సౌందర్యము మననము చేసికొని, వానిస్థితిసన్నివేశములను గుర్తెఱిగి, నృత్యకళ నభ్యసించి యందు ప్రవీణుడయినాడు. యూరపుఖండమున ప్రసిద్ధములయిన మహానగరములయందు నృత్యమొనరించి ప్రఖ్యాతికెక్కినాడు. భారతదేశసంస్థానములను, మహాసభలను నృత్యముచేసి 'ఔరా' అనిపించినాడు. ఈతని ఈకళకు భావము, ఆపాదమస్తకము తాళలయబద్ధమగు శరీరసంచలనము ప్రధానాంగములు. భారతీయనృత్యకళ నుజ్జీవింపజేయ నితడు నడుముకట్టినాడు.

ఇతనివెంట చిత్రకళాకుశలులు, గాయకవాదకశ్రేష్ఠులు నగు పదుగురుభారతీయులు గలరు. వా రందరు పట్టభద్రులు, సద్వంశములవారలు. వారిలో నొకరు కొత్తరాహాగాయకచక్రవర్తి పండిత విష్ణుదిగంబరు నొద్ద పదిరేండ్లు గానకళ నభ్యసించినవారు. ఏబదియైదుజాతులకు చెందిన నూటయెనుబది వాద్యముల నుదయశంకర్ తనమేళమున కేర్పరుచుకొనినాడు. ఇంతయు నొరులవలన ధనసాహాయ్య మందకగా లేక తానే నిర్వహించుకొనుచున్నాడు. ఇదికాక:—

ఉదయశంకర్ పదునైదువేల అడుగుల పొడవుగల చలనచిత్రమాలనొకదాని నిటీవల తయారుచేయించినాడు. కళామయ మగు భారతీయజీవితముయొక్కయు, శిల్పాదికళలయొక్కయు, ప్రశస్తనృత్యనాట్యములయొక్కయు గొప్ప దేవతామహోత్సవముల యొక్కయు సుందరదృశ్యము లిందుగలవు. ఈచిత్రమాలకు శబ్దసంయోజనము కావించి సంభాషణ చిత్రములు (Talkies) గ తయారుచేసి యూరపు, అమెరికాఖండములయందు ప్రదర్శింపనున్నాడు.

ఉదయశంకర ౧౯౨౨ వ సంవత్సరమున ప్రపంచవిఖ్యాతిగన్న రష్యను నర్తకిని పవ్లోవాను కలిసికొని యామెకు భారతీయనృత్యమును నేర్పెను. ఆమెతోడ తానును పెక్కు పాశ్చాత్యనగరములయందు నృత్యము చేసెను. ఈ యిరువురి నృత్యములలో 'రాధాకృష్ణ' నృత్యము మేలుబంతి. ఇతడు యూరపుఖండపు బాలికలకు పెక్కురకు భారతీయనృత్యమును నేర్పెను. ఇపు డాదేశములలో ప్రజలు భారతీయనృత్యప్రదర్శనములనిన చెవిగోసుకొనుచుందురు. ఇట్లు ఉదయశంకర్ భారతీయనృత్యకళకు పేరుప్రఖ్యాతులను దెచ్చుట కెంతయొ వ్యయప్రయాసములకు లోనయ్యెను.

ఇతడు కడచిన సంవత్సరమున పదునెనిమిదేండ్ల ఫ్రెంచిబాలికను 'సింకీ' అను నామెను తన మేళమున కలుపుకొని ఆమెకు భారతీయనృత్యమును నేర్పినాడు. క్రొత్తభావములను, క్రొత్త యావేశమును గలిగించు క్రొత్తక్రొత్తనృత్యముల నలవరుచుకొనుటకయి యిపుడు యూరపున తిరుగుచున్నాడు. ఇక నొకసారి డాదికి తనసమాజమువారితోడ భారతదేశమునకు రానున్నాడు. ఈ చిత్రములు అతని వెవ్వేఱు నృత్యప్రదర్శనములు.

ఉదయశంకర్ భారతీయనృత్యచిత్రములు

(G. S. A. ఛాయాచిత్రములు.)



శివతాండవము

ఉదయశంకర్-శివుడు.

కుమారిసింకి-పార్వతి (ఫ్రెంచిదేశపు యువతి)




సావిత్రీసత్యవంతులు

ఉదయశంకర్-సత్యవంతుడు.

కుమారి అడిలైడ్ లా ఫ్రాంచి-సావిత్రి. (ఇటలీదేశపు యువతి)

ఉదయశంకర్ భారతీయనృత్యచిత్రములు



గోపికానృత్యము

ఉదయశంకర్. సింకీకుమారి.



వసంతనృత్యము

కుమారి సింకి






నాగనృత్యభేదము
(SNAKE DANCE)
ఉదయశంకర్.



నృత్యము:
ఉద: శంకర్.



జాలరి

చిత్రకారుడు: మ. సూ. ప్రకాశరావుగారు.



వరదలు

చిత్రకారుడు : పి. వి. రామారావుగారు.








౧, ౨, ౩. విదేశవస్త్రముల పికెటింగ్ — చెన్నపురి





౧. ఆంధ్రపత్రికా కార్యాలయమున ప్రమోదూత సం॥ జరిగిన వినాయకుని ఉత్సవము, ౨. ఆంధ్రపత్రికాసంపాదకవర్గము



సింగంపల్లి వెంకటాద్రిగారు

మన దేశములో సమస్తరాష్ట్రములందలి జనులలో కొందఱు నల్లమందును కొలదిగనో గొప్పగనో పలువిధముల వాడుచునే యున్నారు. కొందరు మాత్రలుగజేసి భోజనమున కించుక పూర్వము తినెదరు. క్రమాభ్యాసమువలన కుంకుడుగింజపరిమాణముగల మాత్రలనుగూడ సేవించువారు గలరు. ఉత్తరహిందూదేశమున ఉత్సవాగులందును, పండుగదినములలోను స్నేహితులు, బంధువులుకలసి నల్లమందును నీటితో కలిపి పానకమువలె త్రాగెదరు. మరికొందరు గొట్టములలో-అనగా చిలుములలో-వేసి పొగపీల్చెదరు. నల్లమందు గసగసాలు పండునట్టి చెట్లనుండి లభించును. గసగసాలు కాయలలో పండును. ఈగసగసాల కాయలచెట్లను సాధారణముగా నవంబరునెలలో విత్తుదురు. అవి కాలక్రమమున పెద్దవియై పుష్పించును. ఫిబ్రవరినెలలో ఈచెట్లన్నియు పుష్పించి చూచుట కందముగా నుండును. ఈపుష్పములలోని అండకోశమునుండి ఒకవిధమగు ద్రవము స్రవించుచుండును. ఆద్రవము కాలక్రమమున కుమ్మరిజిగురువలె ఘనీభవించును. సేద్యగాండ్రు దానినంతటిని ప్రోగుచేసి సర్కారునకు విక్రయింతురు.

మనదేశములో తయారగునట్టి నల్లమందు రెండురకములుగ నున్నది. ౧. బెనారెస్ నల్లమందు, ౨. మాల్వానల్లమందు. బెనారెస్ (కాశీ) నల్లమందు ఐక్యమాగాణములలో నగా ఆగ్రా అయోధ్య పరగణాలలో నుత్పత్తిచేయబడును. మాల్వానల్లమందు అనునది మధ్యయిండియా ఏజన్సీలోను రాజపుత్రస్థానమునను తయారుచేయబడును.

బెనారెస్ నల్లమందు

సంయుక్త పరగణాలలో నియమిత పరిమాణముగల భూములలో మాత్రమే లైసెన్సు అనగా ననుమతి పత్రములను పొందిన రైతులచే తయారుచేయబడును. ఈరైతులకు ఆపంట పండించుట కగు ఖర్చులో మూడవవంతు పైకమును ప్రభుత్వమువారు ముందుగనే వడ్డీ ఏమాత్రము లేకుండగ పెట్టుబడి పెట్టుదురు. కాని ఆవ్యవసాయదారులు సర్కారువారికి ప్రతిఫలముగ తాము పండించిన యీనల్లమందంతటిని నిర్ణీతమగు ధరకు తప్పనిసరిగ విక్రయించవలెను. ప్రస్తుతకాలమున రైతులనుండి సర్కారువారు నల్లమందు సేరు ౧ కి రూ ౧౦-౦-౦ కు మాత్రమే యిచ్చి పుచ్చుకొనుచున్నారు. గసగసాలచెట్లు వేయబడు భూముల పరిమాణము కాలక్రమమున తగ్గిపోవుచున్నది. ౧౯౧౦-౧౧కి సంవత్సరములో ౨౮౫,౨౨౦ బీఘముల భూమి ఐక్యమాగాణములందు వేయబడెను. ఆసంవత్సరమున లభించిన నల్లమందు పరిమాణము ౨౬,౮౧౩ మణుగులు. కాని ౧౯౨౫—౨౬ సంవత్సరమున గసగసాల చెట్లు వేయబడిన భూమి ౧౧౩,౬౯౧ బీఘములు మాత్రమే. ఆసంవత్సరమున లభించిన నల్లమందు ౧౭,౦౦౧ మణుగులు మాత్రమే. రైతులచే నుత్పత్తిచేయు నల్లమందు ముడిసరకుగ నుండును. దానిని ప్రభుత్వమువారు తక్కువ ధరకుకొని ఘాజీపురము (Ghazipoor) అనుచోట నున్న సొంత ఫ్యాక్టరీలో దానిని పరిశుద్ధమొనర్చి మూడు రకములుగ తయారుచేసెదరు. (౧) ప్రొవిన్షల్ నల్లమందు (౨) ఎక్సైజ్ నల్లమందు (3) మెడిసినల్ నల్లమందు. వీనిలో మొదటి రకము నల్లమందు చీనా మొదలగు అతిప్రాచ్యదేశముల కెగుమతి చేయుదురు. ఈనల్లమందును తొటబెల్లపు ముద్దవలె అచ్చులచ్చులుగ జేసి పెట్టెలలో భద్రముగా పెట్టి పంపెదరు. ఈపెట్టెను 'ఓపియంఛెస్టు' అందురు. ఒక్కొక ఛెస్టులో నలుబదేసి అచ్చులుండును. ఒక్కొక అచ్చు ౧౦ పౌన్లుల తూకముండును. ఎక్సైజ్ నల్లమందనునది మనదేశములో వాడుక నిమిత్తము తయారు చేయబడును. ఈనల్లమందు సూటు ఎక్కువ. ఒక్కొక పెట్టెలో ఇరువదేసి అచ్చుల నమర్చి రాష్ట్రీయ ప్రభుత్వముల కంపెదరు. రాష్ట్రీయ ప్రభుత్వమువారు ఈనల్లమందుపెట్టెలను ప్రధానమగు కోశాగారములందు భద్రము గావించెదరు. ఈనల్లమందు అచ్చు సేరుతూకముండును.

మెడిసినల్ నల్లమందు-అనగా ఔషధములనిమిత్తము చేయబడు నల్లమందు ఇంగ్లండులోను, ఇండియాలోను ఔషధములను తయారు చేయగలందుల కుపయోగపడుచున్నది.

మాల్వా నల్లమందు

ఈరకము నల్లమందు ఇండోరు, గ్వాలియర్, బరోడా, రట్లాం, జవోరా, మేవార్, ప్రతాపఘడము, జాల్వార్, కోటా, టోంక్ అను స్వదేశరాజ్యభాగములందు ముఖ్యముగా పండుచున్నది. ఈపంటతో కొంతకాలముక్రిందట బ్రిటిష్ప్రభుత్వమువారికి ఎట్టి జోక్యము, బాధ్యత లేకుండెను. కాని ౧౯౧౭వ సంవత్సరమున బ్రిటిష్ ప్రభుత్వమువారు స్వదేశప్రభుత్వములతో గావించుకొనిన యొడంబడికల ననుసరించి యీపంటకు సంబంధించిన యెల్లహక్కులును ధా

మును బ్రిటిష్‌వారి స్వాధీనమయ్యెను. ఈ స్వదేశరాజ్యములం దుత్పత్తి యగు నల్లమందులో విశేషభాగము చీనాదేశమున కెగుమతియగుచుండును. చీనాదేశమునకు ఎగుమతి కావలెననిన సముద్రమార్గము తప్ప వేఱొండుత్రోవ లేదు. పడవలరాకపోకల కనువగు నౌకాశ్రయ మెద్దియును ఈ స్వదేశరాజ్యభాగములందు లేకుండుటచే బ్రిటిష్‌వారి వశమునను్న బొంబాయిరేవుగుండా ఎగుమతిచేయుట విధాయకమయ్యెను. ఆకారణమున ౧౯౧౩ నకు పూర్వము బ్రిటిష్ ప్రభుత్వము వారు ఈ నల్లమందు ఎగుమతివిషయమై కొన్ని కట్టుబాట్లొనర్చి సుంకముకూడా విధించుచు వచ్చిరి. ప్రాచ్యదేశములలో ముఖ్యముగా చీనా, సయాం, ఫ్రెంచి, యిండో చీనా, డచ్చి యీస్టుయిండీస్ మొదలగు దేశములకు ఈ నల్లమందు ఎక్కువగా నెగుమతి యగుచుండును.

చీనాదేశములో జరుగుచున్న నల్లమందు వ్యాపారము కాలక్రమమున తగ్గిపోవుచున్నది. ౧౯౦౭ వ సంవత్సరమున చీనాదేశ ప్రభుత్వమువారు తమప్రజలను పీల్చి పిప్పిచేయుచున్న యీ నల్లమందు దురభ్యాసమునుండి రక్షించుటకు తీవ్రముగ కృషిచేయనారంభించిరి. చీనాప్రభుత్వమువారి యభీష్టముననుసరించియును, ఇచ్చటి ప్రజానాయకుల తొందరలనుబట్టియు మనప్రభుత్వమువారు చేయునదిలేక చీనాదేశముతో నీవ్యాపారమును కాలాంతరమున రద్దుచేయుటకు నిశ్చయించుకొనిరి. ౧౯౦౮ సంవత్సరమునకు పూర్వము ఏటేట ౬౭,౦౧౦ పెట్టెల నల్లమందు ఎగుమతి యయ్యెడిది. ఏడాదికొకటింటికి ౫,౧౦౦ పెట్టెల చొప్పున తగ్గించి ఎగుమతిచేయునటుల యొడంబడికలు ఉభయప్రభుత్వములవారును ఏర్పఱచుకొనిరి. ఇట్లే జరుగుచుండగా చీనాదేశములో కొన్నిచోట్ల నల్లమందు గసగసాలచెట్లువేసి పండింపసాగిరి. ఈనల్లమందుఉత్పత్తి కాలక్రమమున నధికము కాజొచ్చెను. ఈసంగతి బ్రిటిష్‌ప్రభుత్వమువారు తెలిసికొని పూర్వపుషరతులను రద్దుచేసెదమని బెదిరించిరి. ఆకారణమున ఉభయప్రభుత్వములకును కొంతచర్చ జరిగెను. తుదకు ఇండియాప్రభుత్వమువారు నల్లమందు పరిమాణము (ఎగుమతిచేయుటలో) తగ్గించినను మూల్యము హెచ్చుచేయజొచ్చిరి. ఇంతిలో చీనాదేశమునందు జాతీయోద్యమము స్వదేశప్రచారము విజృంభించెను. ఈకారణమున నల్లమందు భక్షణము నల్లమందువ్యాపారము పడిపోయెను. ఎట్లయిననేమి ౧౯౨౩ వ సంవత్సరములో చీనాదేశముతో నల్లమందువ్యాపారముపూర్తిగ విరమింపబడెను.

౧౯౨౬ సంవత్సరమున పూర్వము ప్రభుత్వమువారు నల్లమందును బహిరంగముగ ఏలముచేసి విదేశీయ వ్యాపారులకు కలకత్తా నగరమున విక్రయించెడివారు. కాని ౧౯౨౬ ఏప్రిల్‌నుండి ప్రాచ్యదేశములలో చీనా గాక మిగిలియున్న సయాం, ఇండో చీనా మొదలగు దేశములందలి ప్రభుత్వములవారు ఇండియా ప్రభుత్వమువారితో ఏర్పఱచుకొనిన షరతుల ననుసరించి తామే స్వయముగా ఇండియా ప్రభుత్వమునుండి నల్లమందును కొనుగోలుచేయజొచ్చిరి. ప్రపంచమున నీమాదకద్రవ్యములను గూర్చియు, మధుపానములను గూర్చియు జరుగుచున్న నిషేధప్రచారముల గుర్తెఱిగి ఇండియా ప్రభుత్వమువారు ఈప్రాచ్యదేశములతో జరుపుచున్న యీనల్లమందు వ్యాపారమును కాలక్రమమున అనగా పదేండ్లలో పూర్తిగా రద్దగునట్లుచేయ ౧౯౨౬ సంవత్సరమున నిశ్చయించిరి. ౧౯౩౫ డిసెంబరు నాటికి ఈవ్యాపారము పూర్తిగా రద్దుకాగలదనుట నిశ్చయము. ౧౯౧౨ వ సంవత్సరమున ౩౪,౮౨౭ పెట్టెల నల్లమందు ప్రాచ్యదేశముల కెగుమతికాగా ౧౯౨౬లో ౮,౧౧౫ పెట్టెలుమాత్రమే ఎగుమతి చేయబడెను.

హిందూదేశమునను నల్లమందు ఖర్చు కాలక్రమమున తగ్గుచున్నదనియే చెప్పవచ్చును. నల్లమందుపై రాబడి పడిపోవుట ఇండియా ప్రభుత్వమువారికి సమ్మతము గాకపోయినను, గాంధి, ఆండ్రూసు మున్నగు మహనీయుల ప్రచారప్రబోధములవలనను, ప్రస్తుతజాతీయోద్యమమువలనను, శాసనసభ్యుల అలజడివలనను ప్రభుత్వమువారికి కొన్ని మార్పులు చేయుట తప్పనిసరి యయ్యెను. ౧౯౧౨-౧౩ లో బ్రిటిష్ ఇండియాలో ౫౬౩,౫౯౫ సేర్ల నల్లమందు ఖర్చుకాగా ౧౯౨౫-౨౬ లో ౨౯౧,౨౭౨ సేర్ల నల్లమందు మాత్రమే ఖర్చు కాగల్గెను. ఇంకను కాలక్రమమున నీఖర్చుకూడా చాలావఱకు తగ్గిపోవుననియే విశ్వసించుచున్నాము. ఇండియా ప్రభుత్వమువారు రాష్ట్రీయప్రభుత్వములకును, రాష్ట్రీయప్రభుత్వములు మండలాధికారులకును నల్లమందుపెట్టెలను పంపుదురు. మండలాధికారులు ఏలముమూలమున లైసెన్సుదారులకు విక్రయించెదరు. వారు ప్రజలకు విక్రయింతురు. ఈనల్లమందు ధరలు ఒక్కొకరాష్ట్రములో నొక్కొక విధముగా నుండును. ఇండియాప్రభుత్వమువారికి నల్లమందుపై ఏటేట వచ్చు ఆదాయము మీ క్రిందివిధముగా నున్నది.

౧౯౧౫-౧౬	౨౮౭,౦౨,౭౧౨	రూపాయలు.
౧౯౧౬-౧౭	౪౭౪,౦౦,౦౭౩	,,
౧౯౧౭-౧౮	౪౬౧,౮౩,౫౩౮	,,
౧౯౧౮-౧౯	౪౯౩,౩౬,౬౭౦	,,
౧౯౧౯-౨౦	౪౫౫,౬౨,౨౧౨	,,
౧౯౨౦-౨౧	౩౫౩,౪౧,౨౩౪	,,
౧౯౨౧-౨౨	౩౦౭,౨౪,౭౯౮	,,
౧౯౨౨-౨౩	౩౭౮,౯౨,౦౬౮	,,
౧౯౨౩-౨౪	౪౨౪,౮౧,౬౫౪	,,
౧౯౨౪-౨౫	౩౭౯,౭౬,౧౭౭	,,
౧౯౨౫-౨౬	౪౧౪,౯౯,౭౮౧	,,
౧౯౨౬-౨౭	౪౩౧,౪౮,౮౭౬	,,
౧౯౨౭-౨౮	౩౮౩,౦౮,౦౯౦	,,

ఈ పైలెక్కలనుబట్టి నల్లమందు ఉత్పత్తి తగ్గిపోవుచున్నను, నల్లమందువ్యాపారము విదేశములతో విరమింపబడుచున్నను ప్రభుత్వమువారికి వచ్చుఆదాయములో విశేషము మార్పులేనటుల కనబడుచున్నది. దీనికి కారణమొకటియే గలదు. ప్రభుత్వమువారు మనదేశములో ఖర్చగుచున్న నల్లమందుధర విపరీతముగ హెచ్చుచేయుటయే. సామాన్యప్రజలకు అందుబాటులో లేకుండచేయుటకై ధరలను హెచ్చించుచున్నామని సాకుచెప్పుచుందురు. ప్రభుత్వమువారి యీదృష్టి మాఱినగాని నల్లమందు అభ్యాసము తగ్గిపోజాలదు. ౧౯౨౮-౨౯ లో ప్రభుత్వమువారికి నల్లమందువ్యాపారముపై వచ్చిన ఆదాయము ౩,౪౭, ౭౭,౦౦౦ రూపాయలు. ౧౯౨౭ నుండి కాలక్రమమున ఆదాయము తగ్గిపోవుచున్నటుల ప్రభుత్వపు లెక్కలవలన తెలియగలదు. ప్రాణహానికరమగునట్టి యీ మారకద్రవ్యవిషయమున వ్యాపారము చేయుపద్ధతి నింకను కొనసాగించుట అరిష్టదాయకము. ప్రకాశమునకు విరుద్ధముగ ప్రభుత్వమువారు ఈ వ్యాపారమూలమున ధనము గడించుట న్యాయ్యముకాదు.

సాంఘికారోగ్యము

పొరనంది జగన్నాథస్వామిగారు, యమ్. ఏ., యల్. టి.

ప్రాణి కెట్లు ఆరోగ్యము అవసరమో అదేరీతిగా సంఘమునకుగూడా ఆరోగ్యము అవసరము. ప్రాణియొక్క ఆరోగ్యముకొరకు ఆప్రాణియొక్క స్వప్రయత్నములేగాక, ప్రాణిపరిస్థితులుకూడా అవసరములు. ఆపరిస్థితులలో ఇతరప్రాణులు ముఖ్యములైనవి. అల్పప్రాణిజాతులలోకంటె ఎక్కువగా ఉత్కృష్టప్రాణిజాతులలో ఈసంబంధముయొక్క ఆవశ్యకత వ్యక్తమవుతుంది. వాటిలోకూడా ఏయేజాతులు గుంపులలో నివస్తవో వాటిలో ఈధర్మము మరింత స్పష్టముగా వ్యక్తమవుతుంది. రానురాను మనుజునిలో దీని విజృంభణము పూర్తినొందినదని చెప్పవచ్చును.

ఉదాహరణకొరకు కుటుంబములోనుండే స్థితిగతులు పరిశీలింతము. ఒకరి ఆరోగ్యము మిగిలినవారందరి ఆరోగ్యముపై చాలావరకు ఆధారపడి యుంటుందని చెప్పవచ్చును. ఆరోగ్యమునకు కేవలశారీరకారోగ్యమే నిర్వచనముగా స్వీకరించినా ఈపరస్పరారోగ్యము స్పష్టమే. ఒకరిపై నొకరు ఆధారపడి జీవనవ్యాపారాలు నడుపే బీదకుటుంబాలలో ఈ అన్యోన్యమునకు చాలా అవసరమున్నది గదా! మరీ చిన్నపిల్లలమాట విడిచిపెట్టినప్పుడు, అందరూ కష్టపడి ఆర్జించి తెస్తున్నప్పుడే కుటుంబనిర్వహణము నిరాటంకముగా నడవనప్పుడు, అందులో ఏ ఒక్కరైనా అవశలైతే, ఒక కాలుకుంటిదైన వాని నడకవలెనే ఆకుటుంబముగతికూడా ఉంటుందని చెప్పనక్కరలేదు. ఈ ఒకని అనారోగ్యము కుటుంబముయొక్క రాబడిలో న్యూనత తెచ్చి, దానిద్వారా ఆహారములోను, వైద్యచికిత్సలోను, ఇతర ఉపకరణములలోను లోపములకు కారణ మవుతుంది. ఇవన్నీ ప్రత్యేకముగా ఒక్కొక్కటే ఆరోగ్యమునకు కావలసినంత బలమైన హేతువైనప్పుడు, అన్నీ కొద్దిగానో ఎక్కువగానో మేళనమైనప్పుడు ఫలితము ఎట్లుండునుగదా! రాబడి తక్కువగుటచేతనే కాదు. ఈ రోగములలో అనేకములు అంటురోగములు. ఒకరినుండి ఒకరికి సంక్రమించవలసినవి. కొన్నిటినుండి కాపాడుకొనుటకు శక్యమైనా కొన్నిటినుండి తప్పించుకొనుట సాధ్యమైనపనికాదు. ఒకరిఅనారోగ్యము అందుచేత ఇతరుల ఆరోగ్యమునకు హానికారణము.

ఇంతవరకు కేవలశారీరకారోగ్యమునే నిర్వచించగా ఈసూత్రము ఇట్లున్నది. కాని ఆనిర్వచనము చాలా సంకుచితమైనది; ఆరోగ్యమువల్ల భౌతికసౌఖ్యమునే అర్థముచేసుకోకూడదు; ఆత్మసౌఖ్యమును వదిలివేయ వీలులేదు. మనశ్శరీరములకు నిరంతరసంబంధము కలదు. శరీరారోగ్యమునకు నిశ్చలమైనమనస్సు సంతుష్టహృదయము, ముఖ్యసాధనములని చెప్పగలము. అంతే కాదు. శరీరముకంటె అనేకరెట్లు ఆత్మకు ప్రాధాన్యమునిచ్చేదృష్టిని పరిశీలిస్తే, ఈ ఆత్మసౌఖ్యవస్తువుయొక్క విలువ తెలుస్తుంది. అప్పుడు కుటుంబముయొక్క సౌఖ్యమునకు కుటుంబములోని అందరి సమాహారసౌఖ్యమునకూ (ఆత్మసౌఖ్యమునుకూడా ఆరోగ్యపద నిర్వచనానికి స్వీకరించి మాట్లాడితే) ఈ అన్యోన్యారోగ్యసూత్రము ఎంతబలమైనది అవుతుందో ఆలోచించండి. కుటుంబములో ఉండేవారి అందరి మనస్సులూ కలియకపోతే, ఆకుటుంబముయొక్క ఆరోగ్యస్థితికి ఎంతోముప్పుఅని అందరి అనుభవమునకూ తెలిసినదే.

కుటుంబమును ఉదాహరణముగా తీసుకొని సాధించిన సూత్రాలను సంఘముగురించి నిర్వచించుట సులభమని తలచి కుటుంబములోని పరిస్థితులను పరిశీలించి యుంటిమి. కాని కుటుంబమువంటిది కాదు సంఘము;

అనేకవిధములైన భేదము లున్నవి. నిజమే. కాని ఈ ఆరోగ్యవిషయమైనంగా పరస్పర సంబంధము కుటుంబములో కంటె సంఘములో ఏమాత్రమూ తగ్గదు సరేకదా మరింత తీవ్రముగా ఉంటుం దని చెప్ప వచ్చును. అయితేనేమి? కుటుంబము విషయమైనస్పష్టమై నంత సులభముగా సంఘవిషయమై కాదు. కుటుంబములో వ్యక్తమయే ఈ అన్యోన్యభావము సంఘములో అందరికీ అంత సులువుగా వ్యక్తము కాకున్నది. మరొకటి; కుటుంబములో పరస్పరము విడబడిపోవుట సాధ్యము. సంఘములో అది యెంతమాత్రమూ సాధ్యము కాదు. సమష్టికుటుంబములోనుండి అన్నదమ్ములు తల్లిదండ్రులనుండి ఎదిగినపిల్లలు, భర్తనుండి భార్య విడబడిపోవుట సాధ్యమూ సంభవముకూడా. కుటుంబమంటూ ఏదీ కూడా లేకుండా ఒకవ్యక్తి ఉండడసాధ్యము. కాని ఇట్టి విడబడిపోవుటలు సంఘమునుండి అసంభవములు. సంఘములేని వ్యక్తిలేడు; ఉండ నసంభవముకూడా. కాబట్టి వ్యక్తిపై సంఘముయొక్క ప్రబలమైన ప్రభావము.

కాని సంఘములో అవసరమైయున్న అన్యోన్యము చాలా తక్కువగా ఉంటున్నది. వ్యక్తి చాలా పాళ్లు స్వార్థపరుడు. ఈ స్వార్థపరత్వము మంచి పక్వమైనవారి స్వభావములోనుండే తొలగిపోదు. ఒక రూపమునుండి మరొకరూపమునకు మారుతూవుంటుంది. ఇక పక్వము కాని వారివిషయమై దీని ప్రభావము వర్ణించనక్కరలేదు. కేవల స్వార్థపరులసంఖ్య ఎక్కువ. కొందరి మతములో ఈ స్వార్థపరత్వమే మాయవేషము వేసుకొని సంఘలాభ మనే రూపమున వర్తిస్తుందట. అట్టి ప్రభావముగల ఈ స్వభావము సంఘములో ఆవశ్యకమైన అన్యోన్యమును పాడుచేస్తూవుంటుంది. కుటుంబములోవుండే అన్యోన్యమును సూక్ష్మదృష్టితో పరీక్షించిచూస్తే, ఈ స్వార్థపరత్వముయొక్క ప్రభావము వ్యక్తమవుతుంది. అందుచేతనే కుటుంబములు కలిసిమెలిసి ఎక్కువకాలము వుంటున్నవి. ఎంతవరకైతే పరస్పరస్వార్థము సమష్టికుటుంబములో సమకూడుతుందో అంతవరకే ఆకుటుంబము సమష్టిగా వుంటున్నది. అన్నదమ్ముల అన్యోన్యసాహాయ్యములో ఎక్కువతక్కువలు రాగానే, వారు విడబడిపోవుటకు ఉద్యుక్తులగుదురు. ఈ అన్యోన్యసాహాయ్యము సమష్టికుటుంబములోని అన్నదమ్ములమధ్యకంటె భార్యాభర్తలమధ్య ఎక్కువగా వుండడమే ఒక కారణము వారి విడబడుటలు తక్కువగుటకు స్వార్థపరత్వముకాక మరే భావములూ ప్రభవింపలే దని అభిప్రాయముకాదు. ఆచర్చ అప్రస్తుతము.

ఈస్వార్థపరత్వమునకు ఇంత స్పష్టమైన నిర్వచనము చేయడానికి ప్రయోజనము ఉన్నది. సాంఘికారోగ్యము కొరకు అనాదిగా ప్రయత్నాలు ఉంటూనే యున్నవి. మతప్రచారకులు, ఉదారస్వభావులు, స్వర్గకాములు, పుణ్యాపరులు, ధనవంతులు కొంతకొంతవరకు సాంఘికారోగ్యము కొరకు కొన్నికొన్నిరీతుల ప్రయత్నములూ ఏర్పాటులూ చేసియున్నారు, చేస్తున్నారు. దీనివలన రెండుపొరనులు సంభవించినవి. ఈబాధ్యత ఎవరికో కొందరికేగాని సంఘములో ఉన్న అందరికీ కాదనే అభిప్రాయము సిద్ధాంతమైనది. రెండోది; ఈబాధ్యతకు కారణముగా కొన్ని ఉన్నతభావములని ప్రతిపాదించడమువల్ల ఈబాధ్యత నెరవేరలేదు. ఈ ఉన్నతభావములు మనుజుని నైజస్వార్థత్వమునకు విరోధముగా ఉండినవి. తన స్వార్థసౌఖ్యముతో సంతృప్తి జెందనివాడు ఇతరుల సౌఖ్యముకొరకు ఔదార్యమును చూపవలెనని బోధపరచే నీతివాక్యాలు నిష్ప్రయోజనములవుతూ ఉండినవి.

మీందచేసిన చర్చవలన సాంఘికారోగ్యము అట్టిది కాదని స్పష్టము కాగలదు. సంఘములో ఉండే ప్రతీవాని ఆరోగ్యము అందరిఆరోగ్యముపైనీ కొంతవరకు—చాలా వరకని చెప్పినా చెప్పవచ్చును—ఆధారపడి యున్నది. కాబట్టి తన ఆరోగ్యముకొరకైనా, ఇతరుల బాగుకొరకు కాకపోయినా, ప్రతీవ్యక్తి ఇతరుల—ముఖ్యముగా తన ఇరుగు పొరుగువారియొక్క తన గ్రామస్థులయొక్క తన నగరవాసులయొక్క తన దేశస్థులయొక్క ఆరోగ్యము కొరకు, క్షేమముకొరకు పాటుపడి తీరవలెను. ఈవిధముగా ఈసమస్యను ఎదుర్కొన్నచో కార్యము సులభముగా ఫలించగలదు.

దీనిసంబంధమైన వివరములను స్థలభీతిచే ఇక్కడ చర్చించలేను. మరొక అవకాశమును చూసుకొనవలెనని ఉద్దేశము.



గ్రామపంచాయతులు

జాస్తి సాంబశివరావు చౌదరిగారు, బి. ఏ., బి. యల్.

హైందవ రాజ్యాంగభావిసౌభాగ్యమునకు గ్రామపునర్నిర్మాణమును, గ్రామమునందలి ప్రజలయొక్కయు, నందు ముఖ్యముగ నధికసంఖ్యాకులగు రైతులయొక్కయు క్షేమమును ముఖ్యాధారము. ప్రస్తుతరాజ్యాంగవిధానముకన్న మంచి రాబోవు రాజ్యాంగవిధానమునందు సంపూర్ణ బాధ్యతాయుత ప్రభుత్వమును స్థాపించుట రాజ్యాంగకర్తల యాశయమైయున్నది. అందు ముఖ్యముగా సంపూర్ణ రాష్ట్రస్వాతంత్ర్యము మనకు త్వరలో లభింపనున్నదని యూహింపవచ్చును. కనుక నిదివరకన్నను భవిష్యత్కాలమునందు "గ్రామము" రాజ్యాంగవిధానములో ప్రాముఖ్యమును బడయవలసియున్నదని నిస్సందేహముగా జెప్పవచ్చును. పూర్వము హిందూరాజ్యాంగ విధానమునందేమి, తరుపరి మహమ్మదీయప్రభుత్వమునందేమి, హిందూదేశమునందు "గ్రామము" ప్రాముఖ్యమునుబడసి రాజ్యసౌధమునకు మూలాధారమై మిగుల నాగరికతతో వర్థిల్లుచుండెనని మనము చరిత్రవలన గ్రహించగలిగి యున్నారము. ఈవిషయమై డాక్టరు అనిబిసెంటుగారు పురాతన హిందూదేశచరిత్రను పరిశోధించి యప్పటి హైందవగ్రామసౌభాగ్యమును, నాగరికతయును, ప్రపంచమునకంతయు మిన్నయై యాదర్శప్రాయముగా నుండెనని వ్రాసియున్నారు.

అదియునుగాక "గ్రామపంచాయతి" యను మాసపత్రికలో పంచాయతినిగురించి యిట్లు వ్రాయబడియున్నది. "పంచాయతి మనదేశమునకు క్రొత్తగాదు. మనదేశము పుట్టినప్పుడు అదియుంబుట్టినది కాని పూర్వము దానికున్న పరిపూర్ణమైనయంతస్తు ఈదినమున లేదు. ఎరుకలు ఏనాదులలో పంచాయతికింకను పూర్వబలమున్నది. పెండ్లి, చావు, పోట్లాటలు, కొట్లాటలు అన్నిటిని వారిలో పంచాయతి తీర్చును. అదియే వారికి హైకోర్టు; ప్రివికౌన్సిలు. పైకులములలోను అనుదినము ఫలానావారు ఫలానాచోట పంచాయతిపడినందున పోయియున్నారను మాటలువినవచ్చును. నిజమే. ఈపంచాయతిలో సభ్యుడు ఒక్కొక్కప్పుడు ఏబలవంతుడైనరెడ్డియో గావచ్చును. కాని మనదేశహృదయములో పంచాయతికి గల తావు నిది ప్రబలముగా ధ్రువపరచుచున్నది. 'పంచాయతి' మనరక్తములోని గుణముగా బుట్టినదనుటను నది వ్యక్తపరచుచున్నది. పంచాయతి నిశ్చయముగా మనమూలపురుషులతో బుట్టినది మనతో బుట్టువుగనుండ పెనగులాడుచున్నది. మనము నశించుటయు నది లేకపోవుటయు నేకకాలమునందే జరుగగలయును. మనము లోకమున మనసంతతులతోడ గూడ సజీవులమైయుండనోచుకొనినచో పంచాయతియే మన కానోమును నిలుపగలది." ('గ్రామపంచాయతి' నవంబరు 1930, పేజి 50).

ఇక ప్రస్తుతకాలములో మన 'గ్రామములు' రాజ్యాంగవిధానమునం దెంతవరకు పాల్గొనుచున్నవో విచారింతము. రాజ్యాంగమున కెక్కువభాగము సిస్తు (రివిన్యూ) చెల్లించునది గ్రామము. అట్లు ఒక గ్రామము చెల్లించిన సిస్తునకు దగినట్లుగా తిరిగి యాగ్రామము లాభమును పొందుచున్నదా? లేదు. ఆగ్రామవిషయములలో నాగ్రామము జోక్యము కలుగజేసికొని గ్రామాభివృద్ధిని గ్రామస్థులు గావించుకొనుచున్నారా? లేదు. గ్రామమునకు సంబంధించిన రోడ్లను, వంతెనలను, గ్రామస్థులు చేయించుకొని ఆరోగ్యమునకు సంబంధించిన కార్యములను గ్రామస్థులు చేసికొనుటకు మారుగ తాలూకాబోర్డువారో లేక జిల్లాబోర్డువారో, లేనియెడల రివిన్యూ డిపార్టుమెంటునకు సంబంధించిన కలెక్టరులో చేయవలసియున్నారు. కాని యేగ్రామమునకు సంబంధించిన యభివృద్ధులు ఆగ్రామముయొక్క ధనముతో నాగ్రామస్థులు చేసికొనుటకు వారికి శక్తియు, నవకాశమును లేదు. 6000 మైళ్లదూరమున నున్న బ్రిటిషు పార్లమెంటు మనదేశమును పాలించుటకన్నను మనదేశస్థులైన ప్రజాప్రతినిధులు, మనదేశముయొక్క పరిస్థితులు, కష్టసుఖములు బాగుగా నెరిగినవారు, పరిపాలించిన నెట్టుల నెక్కువ లాభదాయకమో, అట్లే గ్రామమునకు చాలదూరములో నున్న స్థానికసంఘములుగాని రివిన్యూ ఆఫీసర్లుగాని గ్రామములోని యభివృద్ధికి సంబంధించిన విషయములలో జోక్యములు కలుగజేసికొని పరిపాలించుటకన్న గ్రామములోని పరిస్థితులను, లోపములను, కష్టసుఖములను తెలిసిన గ్రామస్థులే, అనగా గ్రామములోని కొంతమంది పెద్దమనుష్యులు, పరిపాలించుట గ్రామాభ్యుదయమునకు మిగుల లాభదాయకమని నిస్సందేహముగా చెప్పవచ్చును. ఇట్టి లాభమును గుర్తిం

చియే మద్రాసు గవర్న్మెంటువారు 1930 సం. రంలో లోకలుబోర్డుల ఆక్టును సవరించి గ్రామములకు పంచాయతులను స్థాపించవలసినదిగా నేర్పాటుచేసియున్నారు. ఈసవరణకు పూర్వము గ్రామవ్యవహారములుగూడ తాలూకాబోర్డుకు లోబడియుండి తాలూకాబోర్డువారిచేతనే పరిపాలించబడుచుండెడివి. 1920 సం. రపు పంచాయతి ఆక్టు అమలులో నున్నను మొత్తముమీద గ్రామపంచాయతులు ప్రతి గ్రామమునకున్ను స్థాపించబడియుండలేదు. ప్రస్తుతము సవరణయైన చట్టము ప్రకారము సాధ్యమైనంతవరకు ప్రతి గ్రామమునకున్ను గ్రామపంచాయతి యేర్పరచబడి గ్రామ వ్యవహారము లన్నియు నాగ్రామపంచాయతికి లోబడియుండును. అప్పుడు ప్రతి గ్రామమున్ను దానియొక్క యభివృద్ధి వ్యవహారములను తానే చక్కబెట్టుకొని మిగల యావర్ప్రాయమై రాష్ట్ర ప్రభుత్వమునకున్ను అఖిలభారత రాజ్యాంగవిధానమునకున్ను సహాయభూతముగా నుండును. కనుక భావికాలమున "గ్రామపంచాయతి" రాజ్యాంగవిధానమునందు పాల్గొని గ్రామాభ్యుదయమునకున్ను ప్రభుత్వసౌష్ఠవమునకున్ను తోడ్పడుటకు చాల యవకాశమున్న దని చెప్పవచ్చును.

1929-30 సం. రపు ప్రభుత్వమువారి "పంచాయతుల పరిపాలన రిపోర్టు" ప్రకారము మద్రాసురాజధాని మొత్తముమీద సంవత్సరాంతమునకు 3756 పంచాయతులు గలవు. ఇందులో 231 పంచాయతులు కొన్ని కారణములవలన రద్దుచేయబడినవి. మద్రాసురాజధాని మొత్తముమీద అన్నిజిల్లాలయందును గలసి షుమారు 15000 గ్రామములుగలవని చెప్పవచ్చును. ఇందులో 3 వేలకుపైగా మాత్రమే పంచాయతులపరిపాలన యేర్పరచుకొని యున్నవనుటలో నేమియు గొప్పతనము లేదు. క్రమక్రమముగా ప్రతిగ్రామమునందును పంచాయతు లేర్పడినగాని గ్రామజీవనము ఆదర్శప్రాయముగ నుండజాలదు. గ్రామములకు పంచాయతు లెంత యుపయోగకరములో గ్రహించుటకు తూర్పుగోదావరిజిల్లాలోని యొకగ్రామ పంచాయతి నిదర్శనముగా దీసికొనవచ్చును. కోటిపల్లి యను నొక గ్రామముగలదు. ఆగ్రామపంచాయతి సిబ్బందిఖర్చు రు 800 లు మాత్రమే. వారి ఆదాయవ్యయములు రు 18700 లు; అంత కొద్దిఖర్చుతో ఇంత పెద్దకార్యనిర్వాహణముచేసి యున్నది. ఈపంచాయతి నీటివసతులుచేయుట, బాటలు సరిచేయుటే గాకుండా గొప్ప యుత్సవముకూడా నిర్వహించుచున్నది. ఆసుపత్రిని నిర్వహించుచున్నది. దీపములను వెలిగించుచున్నది. గ్రామపు ఆరోగ్యావసరములను కనిపెట్టుచున్నది.

గ్రామపంచాయతులు అనగా నేమి? గ్రామపంచాయతియనగా "గ్రామప్రభుత్వ" మని సులభశైలిలో నిర్వచింపవచ్చును. అఖిలభారతదేశమునకు ఇండియాగవర్న్మెంటు ఎట్టిదో, మద్రాసురాష్ట్రమునకు మద్రాసుగవర్న్మెంటు ఎట్టిదో, జిల్లాకు జిల్లాబోర్డుపరిపాలన యెట్టిదో, తాలూకాకు తాలూకాబోర్డుపరిపాలనయట్టిదో, గ్రామమునకు 'గ్రామపంచాయతి' పరిపాలనయట్టిది. ఇండియా వ్యవహారములను ఇండియాగవర్న్మెంటుకు అధిపతియైన గవర్నరుజనరలు లెజిస్లేటివ్ అసెంబ్లీసహాయముతో పరిపాలించును. మద్రాసు రాష్ట్రవ్యవహారములను మద్రాసుగవర్నరువారి కౌన్సిలర్లయొక్కయు, మంత్రులయొక్కయు, లెజిస్లేటివ్ కౌన్సిలుయొక్కయు సహాయముతో పరిపాలించును. జిల్లావ్యవహారములను ప్రజాయత్తమైన శాఖలను జిల్లాబోర్డుప్రెసిడెంటు తన బోర్డుయొక్క సహాయముతో పరిపాలించును. తాలూకాబోర్డు వ్యవహారములను ప్రజాయత్తమైనవరకు తాలూకాబోర్డుప్రెసిడెంటు తన బోర్డుయొక్క సహాయముతో పరిపాలించును. అట్లే గ్రామమునకు గ్రామపంచాయతి యున్నయెడల ఆపంచాయతి ప్రెసిడెంటు పంచాయతి మెంబర్లసహాయముతో నా గ్రామవ్యవహారములను పరిపాలించును. మన గ్రామముయొక్క పరిస్థితులు, కష్టసుఖములు, వ్యవహారములు చాలాదూరములోనున్న యితరులకన్న గ్రామములో నివసించువారికే బాగుగా దెలిసియుండును గాన యే గ్రామముయొక్క వ్యవహారములైనను ఆగ్రామస్థులే పరిపాలించుకొన్నయెడల గ్రామపరిపాలన, గ్రామప్రభుత్వము, గ్రామస్థులకు ప్రీతికరముగను సౌఖ్యకరముగను లాభకరముగను ఉండునని పైనచెప్పియుంటిమి. అట్టి గ్రామపరిపాలనను మిగుల సౌష్ఠవమైనదానిని గను గ్రామస్థులకు సౌఖ్యకరముగానున్ను యుండునట్లుచేయుటకు నిప్పుడు గ్రామపంచాయతులు గ్రామములందు స్థాపించవలసినదిగా చట్టసమ్మతమైనది.

మనదేశముయొక్క సౌభాగ్యమంతయు గ్రామస్థులయొక్క సౌభాగ్యముమీదనే యాధారపడియున్నది. దీనినిబట్టి పట్టణవాసుల సౌఖ్యమునకై మనము శ్రద్ధవహించ నవసరములేదని నాయభిప్రాయము గాదు. పట్టణవాసులతో బోల్చిచూడ మన గ్రామస్థులు అనేక విషయములందు హీనస్థితియందున్నారు. పట్టణవాసుల కిదివరకు చాల సౌకర్యములు గల్పించబడియున్నవి. కాని గ్రామస్థులును వారితో పోల్చిచూడ మిగుల దుస్థితిలో నున్నారు. అదియునుగాక మనదేశములో పట్టణవాసులకన్న గ్రామములందు వసించువారు పెక్కుమడుంగులు యెక్కువ. మనదేశపు ప్రజలలో 100 కి 90 మంది గ్రామవాసులు పోగా మిగిలినయే 10 మందిమాత్రమే పట్టణవాసులై యున్నారు. ఐనప్పటికిన్ని విద్యావంతులయొక్కయు మేధావంతులయొక్కయు జ్ఞానము, శక్తిసామర్థ్యములు పట్టణవాసులయొక్క క్షేమాభివృద్ధికొరకై వినియోగించబడి గ్రామస్థుల క్షేమాభివృద్ధి నిరసింపబడుట కడుశోచనీయము. అమెరికాదేశమునందు విద్యావంతులు పట్టణములయందెంత శ్రద్ధవహించెదరో గ్రామాభివృద్ధియందుగూడ నంత శ్రద్ధవహించి పనిచేసెదరు. అందుచే నమెరికాయందు గ్రామములు మిగుల సౌకర్యములు గలవై వెలయుచున్నవి. అక్కడ ప్రతి గ్రామమునందును మంచి కంకరరోడ్లున్ను, రైలుమార్గముల యనుకూలములున్ను, పోస్టాఫీసులును, టెలిగ్రాపు ఆఫీసులున్ను, ఆస్పత్రులున్ను, [illegible] దీపములున్ను, అతిసౌకర్యములగు బంగాళాలున్ను, [illegible]

మొదలుగా గల సౌకర్యములున్నవి. ఇక మనదేశమునందున్నవో గ్రామస్థులలో 100 కి 5 గురికి కూడా సరియగు చికిత్స జరుపుటకు ఆస్పత్రులుగూడ లేవు. విద్యాగంధులెల్లరును దేశక్షేమము నారసి ప్రప్రథమమున ముఖ్యముగ గ్రామజీవనమును సౌఖ్యముగ జేయుట ముఖ్యావసరము. గ్రామస్థుల సౌకర్యము దేశసౌఖ్యమునకు పునాదియని వేర చెప్ప నవసరము లేదు.

అట్టితరి గ్రామస్థుల యభివృద్ధికిన్ని యశస్సౌభాగ్యముల కొరకున్ను "పంచాయతులు" చేయవలసిన పనియేమి? ఇప్పటి లోకలు బోర్డుల ఆక్టు ప్రకారము పంచాయతీ గ్రామము కొన్ని వార్డులుగా విభజింపబడి ప్రతి వార్డునుంచిన్ని ఒక మెంబరు ఎన్నుకొనబడును. గ్రామమునందు ప్రతి మనుజునికిన్ని 21 సంవత్సరముల వయస్సుగలవానికి వోటింగు అధికారమున్నది మరియొక ముఖ్యమైన సంగతియే మన స్త్రీలకుకూడ వోట్లనిచ్చుటకున్ను తాలూకాబోర్డు జిల్లాబోర్డులకు మెంబర్లుగా నిల్చుటకున్ను హక్కు యివ్వబడియున్నది. నిమ్నజాతులకు సంబంధించినవారికి కొంతిమందికి స్థానములు ప్రత్యేకించబడియున్నవి. ఎన్నుకొనబడ్డ మెంబర్లనుండి యొకరు ప్రెసిడెంటుగా ఎన్నుకొనబడెదరు. అట్టి ప్రెసిడెంటు యితర మెంబర్ల సలహాతో గ్రామ వ్యవహారములను పరిపాలించుచుండును. ఇట్టి పంచాయతియున్న గ్రామమొక చిన్న రాజకీయ సంస్థగా భావించవచ్చును అదియే యొక చిన్న రాజ్యము. అట్టి పంచాయతి దానియొక్క సరిహద్దులలో, 'ఏరియాలో' పరిపాలన జేసికొను చుండవచ్చును.

ప్రతి గ్రామపంచాయతిన్ని చేయవలసిన పనులు చాలగలవు. రోడ్లను వేయించుకొనుట, బాగుచేయించుకొనుట, బజారులను పూడ్పించి పరిశుభ్రముగా నుంచుట, ఆస్పత్రులు బెట్టి గ్రామారోగ్యమును గాపాడుట, పాఠశాలలను బెట్టి విద్యనభివృద్ధిచేయుట, పారిశ్రామిక వృత్తులను నేర్పుట, వంతెనలను కట్టించుట, చెరువులను బావులను బాగుచేయించుట మొదలుగా గలపను లెన్ని యోగలవు. అదియునుగాక ప్రతి గ్రామమునందును అత్యావశ్యకములగు గ్రంథాలయములు, కోఆపరేటివు సొసైటీలు, బ్యాంకులు యేర్పాటుచేసి గ్రామస్థులకు సౌఖ్యము నభివృద్ధిచేయవచ్చును. ఇదివరకు పంచాయతీ ఆక్టులో లేని అధికారములు పంచాయతులకు ప్రస్తుత లోకలుబోర్డుల ఆక్టుక్రింద నివ్వబడియున్నవి.

65–ఏ, 65–బి సెక్షనుల ప్రకారము పంచాయతీ, గ్రామమునకు సంబంధించిన తోటలు అడవులపైనను, ఇర్రిగేషన్ పనులయందును అధికారము గల్గియున్నది. మరియు 65, 65–సి సెక్షనుల ప్రకారము పంచాయతులు భూమిసిస్తును, పేష్‌సిస్తున్ను మొదలగు సిస్తులను వసూలు చేసుకొనుటకు అధికారము గల్గియున్నది. ఇవిగాక నింకను ఇతర అధికారములు చాలగలవు.

ఇంకొక ముఖ్యవిషయమేమనగా గ్రామగ్రామమునకును పంచాయతులు యేర్పాటుజేయుటకును, పంచాయతులస్థితినివృద్ధిజేయుటకును, పంచాయతులమీద జిల్లాయంతయు దిరిగి తనిఖీచేయుటకును "జిల్లా పంచాయతీ ఆఫీసరు"ను ఒకరిని 68 సెక్షను ప్రకారము నియమించుటకు యేర్పాటు చేయబడియున్నది. ఇదివరకు పంచాయతులు జిల్లాకలెక్టర్లయొక్కయు, వారికిపైన పంచాయతుల రిజిస్ట్రారుజనరల్ గారియొక్కయు అజ్మాయిషీకిలోబడియుండెడివి. ఇప్పుడు ముఖ్యముగా జిల్లాపంచాయతీ ఆఫీసరునకున్ను జిల్లాబోర్డు తాలూకాబోర్డు ప్రెసిడెంట్లకున్ను, వీరికిపైన లోకలు సెల్ఫు గవర్నుమెంటువారికిన్ని లోబడియున్నవి. కాబట్టి యికపంచాయతుల భావిభాగ్యోన్నతి ముఖ్యముగా జిల్లాపంచాయతిఆఫీసరుమీద ఆధారపడియున్నదని చెప్పవచ్చును. గ్రామములన్నియు స్వయముగా పరిశీలించి ప్రతిగ్రామమునకున్ను పంచాయతిస్థాపించుట యీ ఆఫీసరుయొక్క శక్తిసామర్థ్యములపై నాధారపడియున్నది. ఈ జిల్లా పంచాయతీ యధికారియొక్క బాధ్యత "గ్రామపంచాయతి" యను మాసపత్రికలో నీవిధముగా వర్ణింపబడినది "నిజముగా నీ జిల్లా పంచాయతి అధికారి లెక్కలు తనిఖీచేసి ఆడిటుచేసి కర్రపెత్తనముమాత్రము వహించుటకు నేర్పడలేదనని అభిప్రాయమెన్నడునుగాదు. సహకారోద్యమము ఆరంభమైనప్పుడు రిజిస్ట్రారులు వారిసహోద్యోగులు సంఘములను ప్రోత్సహించి స్థాపించి శ్రమపడినయట్లే వీరును ఇప్పుడు పంచాయతుల సందర్భమున పనిచేయవలసినవారు. పంచాయతీయుద్యమము యొక్క పరమరహస్యము ప్రజాసామాన్యమున కందజేయుట యీ యధికారియొక్క కార్యమని యెల్లరును గుర్తించగలరు. ఈ యధికారులును దేశములోని అనధికార ప్రముఖులును ఈవిషయమునందు చేతులుకలిపి యుత్సాహముతో నారంభింతురేని శాసనములో 1000 మంది జనసంఖ్యగల గ్రామములకంతిటికిని పంచాయతులేర్పడవలసినదని నామకార్థమునిర్బంధముపెట్టినప్పటికంటె నిప్పుడేకీ ఘుతరముగ పంచాయతులేర్పడుటకు నెక్కువ అవకాశముకలిగినను కలుగవచ్చును." ("గ్రామపంచాయతి" అక్టోబరు 1930) 1000 మందికి మించియున్న ప్రజలుగల ప్రతిగ్రామమునకున్ను పంచాయతిస్థాపించవలయునని బిల్లులో ముందు నుదాహరించబడియుండెను కాని కొన్ని కారణములవల్ల అనగా ప్రస్తుతము ప్రతిచిన్నగ్రామమునకు గూడ పంచాయతిస్థాపించుట కార్యరూపమున బెట్టుట మిగుల దుర్లభమని యెంచి యానిబంధన ఆక్టులోనుంచి తొలగించబడెను. ఆరంభములో కార్యరూపమున బెట్టుట కొంచెముకష్టమైనను, ప్రతిచిన్నగ్రామమునకును పంచాయతి స్థాపించుట దుస్సాధ్యముకాజాలదు ఇంగ్లండులో మనగ్రామమునకు సరిపోల్పదగినది "పారిష్" అను చిన్నపల్లెగ్రామము ఈ గ్రామము కడుచిన్నదైనప్పటికిన్ని 300 మందికి మించిన జనాభా వున్నయెడల అక్కడ ఒక "పారిష్‌కౌంసిలు" అనగా మనగ్రామ పంచాయతికి సరియగు రాజకీయసంస్థ యేర్పాటు చేయబడియున్నది.

కనుక మనకుకూడా 1000కి మించిన జనాభాగల ప్రతిగ్రామములోను పంచాయతిస్థాపించుట కష్టముగాదు. అట్లు ప్రతిగ్రామమునకున్ను పంచాయతి స్థాపించుట జిల్లాపంచాయతి ఆఫీసరుయొక్క శక్తిసామర్థ్యములమీదనున్ను, గ్రామముయొక్క ఆర్థికపరిస్థితులమీదనున్ను, గ్రామపంచాయతులకు లోకల్ సెల్ఫ గవర్నమెంటువారు యిచ్చే గ్రాంటుమీదనున్ను ఆధారపడి యుండును. ఈ పై సౌకర్యములను త్వరలో సమకూర్చి త్వరలో ప్రతిగ్రామమునకున్ను పంచాయతి యేర్పరచునట్లు ఆక్టులోని నిర్బంధనిబంధనను లోకల్ గవర్నమెంటువారు గావించెదరని యాసించెదము.

ఇదియునుగాక గ్రామపంచాయతులు జిల్లాబోర్డు ప్రెసిడెంటు గారికిన్ని పంచాయతి ఆఫీసరుగారికిన్ని లోబడి పనిచేయవలయునా లేక తాలూకాబోర్డు ప్రెసిడెంటుగారికిహూడా లోబడి పనిచేయవలయునా యనువిషయముపై లెజిస్లేటివ్ కౌంసిలులో చాలా చర్చజరిగెను. ప్రస్తుతపు ప్రధానమంత్రిపర్యులగు దిll బll బి. మునిస్వామి నాయుడుగా రాసందర్భములో వచించినట్లుగా, నధికసంఖ్యాకములగు తాలూకాబోర్డులు పంచాయతుల యభివృద్ధికై చాలశ్రద్ధతో బనిచేయుచున్నవనియు, కావలసినప్పుడు ధనసహాయముగూడ చేయుచున్నవనియు, అందుచే నేకొన్ని తాలూకాబోర్డులో పంచాయతుల యభివృద్ధికి తోడ్పడలేదను నెపమున, పంచాయతులకు తాలూకాబోర్డులతోగల సంబంధమును తీసివేయుట యుక్తముగాదని చెప్పవచ్చును. ఈవిషయములో ఓటింగుహూడా జరిగెను. పంచాయతులు తాలూకాబోర్డుకులోబడియే పని చేయవలయునని యధిక సంఖ్యాకులచే నామోదించబడెను. కనుక నిప్పుడు జిల్లాపంచాయతి ఆఫీసరు, తాలూకాబోర్డు ప్రెసిడెంటు సలహాతోనున్ను, జిల్లాబోర్డు ప్రెసిడెంటు సలహాతోనున్ను మినిస్టరుగారికి లోబడి పంచాయతుల యభివృద్ధి కొరకు పనిచేయవలసియుండును.

ఇక పంచాయతీధనమును (ఫైనాన్సు) గురించి ముఖ్యముగా నాలోచించవలసియున్నది. పంచాయతులు చేయవలసినపనులు చాలగలవని పైని పేర్కొనియుంటిమి. కాని యీపనులన్నియు నెరవేర్చునెట్లు? పంచాయతి యెంతయో బాగుగాపనిచేయ నుద్దేశించియుండవచ్చును. ఎన్నియోప్లానులు స్కీములు వేసియుండవచ్చును. అవన్నియు నెరవేర్చుటకు ధనముగావలసియుండును. పంచాయతి ధనాగారమునకు మూలాధారములు రెండుగలవు: (1) ప్రభుత్వపుగ్రాంటు. (2) పంచాయతి ఏరియాలో వసూలుజేయబడు వివిధమైనపన్నులు, సిస్తులు మొదలగునవి. ప్రస్తుతము ప్రభుత్వమువారు యిచ్చేగ్రాంటు రెవిన్యూలోనే కొద్దిభాగమైయున్నది. క్రమక్రమముగా సంవత్సరములు గడచిన కొలది గ్రామమునుంచి వసూలుచేయబడుసిస్తులో నెక్కువభాగము గ్రామపంచాయతికి వినియోగించు యేర్పాటుజరుగునట్లు గవర్నమెంటువారు శాసించవలసియుండును. అట్లుజరిగినగాని రాజ్యాంగమునకంతకును పునాదియగు గ్రామమున్ను గ్రామపంచాయతియున్ను యభివృద్ధిగానేరదు.

ప్రస్తుతము గ్రామపంచాయతులు బాగుగా పనిచేయవలయుననిన వానిరాబడి సాధ్యమైనంతవరకు హెచ్చుజేసికొనవలయును. పంచాయతికిరాబడి నివ్వగలవిషయములు చాలా గ్రామములలో గలవు. ఆరాబడి సరియైనపద్ధతిలోబెట్టి సక్రమముగా మానేజిమెంటు జరుగునట్లు పంచాయతి ఉపవిధులు (బైలాస్, రూల్సు) యేర్పాటుచేయబడవలయును. గ్రామములో ముఖ్యముగరాబడినిచ్చునవి చెరువులు, పోరంబోకులోనిచెట్లు మొదలగునవియు, కాల్వలంకలలోని పచ్చిగడ్డి, గ్రామఅడవులు, తోటలు, మొదలుగాగలవియునైయున్నవి. ఇవన్నియు ప్రతిసంవత్సరము వేలముపాటబెట్టి వాటిలో నాసంవత్సరమునకు అనుభవించుహక్కును విక్రయించివేయవలయును. అదియునుగాక ఇంటిపన్ను, వృత్తిపన్ను, కొలగారపుహక్కుమీదిపన్ను, మోటారుబండ్లు, గుర్రపుబండ్లు, అన్నివిధములగు బాడుగబండ్లు, వీటిమీదపన్ను పంచాయతికి రాబడినివ్వగలవు. ప్రస్తుత స్థితినిబట్టి రైతులయొక్కయు, కూలీలయొక్కయు వ్యవసాయపు బండ్లమీదను యితర వస్తువులమీదను పన్నువిధించుట పాడిగాదు. ఇంకను గ్రామస్థులందరు నైక్యముగ సుహృద్భావముతో మెలగుచున్నయెడల "దానధర్మముల ఫండు" యొకటి యేర్పాటుచేసి, పెండ్లిధర్మములు, శుభకార్యముల యందు ధర్మములు, తదితరధర్మములువలన కొంతధనమును చేకూర్చవచ్చును. ఇట్లు పంచాయతీలవలన గ్రామాభివృద్ధిగావించుటకు యెన్నియో అవకాశములుగలవు. ఆయవకాశముల నుపయోగించి గ్రామమును బాగుపరచి అందలి ప్రజలజీవనము నెంతయో సౌఖ్యదాయకముగాచేయవచ్చును. ప్రతిగ్రామమునందును వైద్యశాలలు బెట్టవచ్చును. గ్రంథాలయములు స్థాపించవచ్చును. నీటిసప్లయికిగాను యేర్పాటులు జేయవచ్చును. అన్నిటికన్నను ప్రాముఖ్యమైన విషయమేమన గ్రామపంచాయతి ప్రాథమికనిర్బంధవిద్యావిధానమునకు పునాదిగానుండగలదు. అప్పుడు గ్రామజీవనము పట్టణజీవనమునకంటె మిగుల అనుకూలమై ఆరోగ్యమున కాటపట్టయి సౌఖ్యజీవనమునకు మూలాధారముగా నుండగలదు.

ఈసందర్భములో విదేశములగు 'అమెరికా' మొదలుగాగలవాని యందు గ్రామములు గ్రామజీవనము, గ్రామపరిపాలన యెట్లున్నదో పరిశీలించుటవలన మనకు కొంచె ముపయోగముగా నుండగలదు. అమెరికా గ్రామజీవనముగురించి పైనకొంచెమువర్ణించియున్నాము. "బ్రైస్" గారు వ్రాసిన "అమెరికా కామన్ వెల్తు" అను గ్రంథములోన మరియొక్క గ్రామపరిపాలన రాజ్యాంగవిధానమున కెట్లుప్రధానమయిన మెట్టుగానున్నదో విపులముగా వ్రాయబడియున్నది. అక్కడగూడ ఇంగ్లండులోమాదిరి 800 మంది ప్రజలు నివసించు ప్రతిగ్రామమునకున్ను గ్రామ-"కాన్స్టేబులు"గలదు. ఒక్కొక్క గ్రామమునకు అరుగురుగాన్యిమంత్రా యొక్కువమందిగాని "గ్రామట్రస్టీలు"అనగా పెంచాయతి మెంబర్లు







శ్రీ [illegible]ల్లూరి రా[illegible]రావుగారు (౧)   శ్రీ [illegible]ప్రగడ రామ[illegible] [illegible]గారు (౨)   శ్రీ [illegible] లక్ష్మీనరసింహాంగారు (౩








శ్రీ. దండు నారాయణరాజుగారు (౪)   శ్రీ పులుసుర్త దుర్గాప్రసాద్‌రావుగారు (౫)   శ్రీ మతిలాల్ కొఠారిగారు



వెల్లూరు జైలునుంచి విడుదలగాంచిన సత్యాగ్రహిణులు



విడుదలగాంచిన మద్రాసు శాంతిసైనికులు


బడెదరు. అందులో నొకరిని "మేయర్"గా అనగా ప్రెసిడెంటుగా ఎన్నుకొనెదరు. గ్రామపరిపాలనమంతయు నితర మెంబర్ల సలహాతో నతడు నిర్వహించుచుండును. అట్టి గ్రామకార్యాలయమునకు కొంత మంది నౌకర్లుండెదరు. 1 గుమాస్తా, 1 కోశాధిపతి, 1 గ్రామభటుడు (కానిస్టేబిలు), 1 బజారు కమిషనరు ముఖ్యులుగానుండెదరు. అవసరమైనయెడల మరికొందరు నౌకర్లుగూడ నియమించబడుదురు. గ్రామస్థులు వేరుగా విలేజిమేజిస్ట్రేటును (న్యాయాధిపతిని)గూడ నొకరిని ఎన్నుకొనెదరు. అయన తగవులు విచారించి తీర్పులు చెప్పుచుండును. అతడే గ్రామములో న్యాయస్థాపకుడుగను, శాంతిని నెలకొల్పువాడుగను నుండును. గ్రామములోని ప్రజలందరును విద్య నేర్చియుందురు. అది గ్రంథపఠనపువిద్యయేగాదు. రాజకీయవ్యవహారములందు గూడ వారితేరి స్థానికస్వపరిపాలనమందు మిక్కిలి నేర్పరులుగానుందురు.

ఇటులే ఫ్రాంసు, జర్మనీ, ఇటలీ, స్విట్జర్లాండు మొదలగు దేశములందు "కమ్యూని"యను గ్రామము మనదేశపు గ్రామమునకు సరిపోల్పదగియుండును. ఆయాదేశములలో నది స్థానికస్వపరిపాలనమునకు మొదటిమెట్టుగానుండి రాజ్యాంగమునకు సహకారిగానుండును. ఇంగ్లండులో "పారిష్"అనునది గ్రామమునకు సరియైనదని పైన చెప్పియున్నాము. ఈపైన సంస్థలన్నిటిలోనున్న గ్రామస్థులమీదగాని యితరవిధములగాని వేసినపన్నునందు యొక్కువభాగము బీదజనుల యొక్క జీవనోపాధికొరకున్న గ్రామస్థులయొక్క సౌఖ్యముకొరకున్ను వినియోగింపబడుచున్నది. ప్రతిగ్రామమునందును కుంటి, గ్రుడ్డి, గూని మొదలుగాగల బీదజనులకొరకు శరణాలయములున్నవి. కనుక వారు యింటింటికి దిరిగిభిక్షమెత్తుకొనవసరము లేదు. ఇవ్విధముగా గ్రామసంస్థలు ప్రజలకు సంరక్షణ నిచ్చుచున్నవి. మనదేశమునందుగూడ పంచాయతులు ఈపనులన్నియు చేయగలవు.

గ్రామపంచాయతులు పంచాయతి కోర్టులనుగూడ నిర్వహించి పరిపాలించుటకు అవకాశముగలదు. గ్రామమునందలి సివిలుకేసులు క్రిమినలుకేసులు విచారించి న్యాయమును గలుగజేయుట పంచాయతుల ముఖ్యమగు బాధ్యతయున్ను హక్కున్ను అయి యున్నది. సన్న గ్రామములోని యొకకేసు యొక్క నిజానిజములు గ్రామస్థులకు తెలిసినటుల దూరముగానుండు పట్టణవాసులగు అధికారులకు తెలియవు. కోర్టు దూరమైనకొలదియు నిజము బయలుపడుటకు మారుగ దాగుటకు అవకాశముగలదు. అదియునుగాక చిన్నచిన్నకేసులందుగూడ పట్టణముల కెక్కుట వృథాఖర్చులకు పాల్పడుటయగును. కనుక గ్రామములోని కేసులను పంచాయతికోర్టులు విచారించి న్యాయమును గలుగజేయుట గ్రామవాసులగు రైతులకు మిగుల లాభముగానుండును. గ్రామమునిసిఫు క్రిమినలుకేసులు విచారించుటకుగల యధికారమును పంచాయతికోర్టులు తీసికొనగలవు. గ్రామ పోలీసు, అనగా గ్రామతలయారి, వెట్టి, మోతాదు మొదలుగా గల సిబ్బందియంతయు పంచాయతిచేత నియమించబడి పంచాయతికి లోబడియుండగలదు. ఈనౌకర్ల ద్వారా పంచాయతికోర్టు తీర్పులను అమలు జరిపించవచ్చును. రాత్రులందును, పగటి పూటయందును గ్రామ నౌకరులు గ్రామ కాపలాగాయుచు గ్రామములో "లాఅండు ఆర్డరు" కాపాడగలరు. అప్పుడు గ్రామము పట్టణమువలె విరాజిల్లుచుండును.

ఇక ఫారెస్టుపంచాయతులను (అటవీపంచాయతులను) గురించి కొంచెము విచారింతము. ఈపంచాయతులు 1882 సం. ఆక్టు ననుసరించి పరిపాలితమగుచున్నవి. అనేకరాష్ట్రములందు ఫారెస్టు పరిపాలన క్లిష్టమైన సమస్యలతో గూడుకొనియున్నది. 1912 సం॥ రము నుండియు ఫారెస్టుపంచాయతు లారంభించబడి పనిచేయుచున్నవి. ప్రస్తుతము మనరాష్ట్రమునందు 22 జిల్లాలలో నిట్టిపంచాయతులు 1100 గలవు. 3500 చదరపుమైళ్ల అడవిని పరిపాలించుచున్నవి. కాని పంచాయతీదారులు చేసే యభివృద్ధి ఫలితమంతయు గ్రామ ప్రజలు అనుభవించుటలేదు. ప్రభుత్వపు పన్ను తగ్గించబడి నామమాత్రముగా నుండి రాబడియంతయు ప్రజల సౌకర్యముల కొరకు వినియోగించవలసియుండును. ఇర్రిగేషన్ పంచాయతులుగూడా రాష్ట్రమునందక్కడక్కడ నెలకొనియున్నవిగాని యవియింకను వృద్ధిచేయబడి సక్రమముగా పరిపాలించబడిననే గాని ప్రజలకెక్కువ లాభము గలుగజాలదు.





స్త్రీ విద్యావిధానము

శ్రీ విక్రమదేవవర్మ గారు

విద్ = జ్ఞానే యను ధాతువువలన నుత్పన్నమగుటవలన "విద్య" యను శబ్దము జ్ఞానాభివృద్ధిహేతుకార్థము నందు వ్యవహరింపంబడుచున్నది. విద్యయనంగాం జదువు. జ్ఞానము విజ్ఞానము నని జ్ఞానము ద్వివిధము. పరవస్తు బోధము జ్ఞానము; ఇహవస్తుజాలబోధము విజ్ఞానము. కనుక విద్యావంతు లనంగ జ్ఞాను లనియో లేక విజ్ఞాను లనియో యెఱుంగనగును. లేనిజ్ఞానమును గాని విజ్ఞానమును గాని విద్య గలిగింపంజాలదు. అది బుద్ధిని సంస్కరించి మూసికొనియున్న కన్నులను దెఱచునట్లు మౌఢ్యము నొందియున్న తెలివిని వెలిఁగించును. కనుకనే విద్య నేర్చినవారి తెలివి చికిలిచేసినకత్తివోలె మెఱయుచుండును. విద్య నేర్వనివారి బోధము జడత్వము నొంది యుండుటవలననే యట్టివారు పశుసమాను లని నిశ్చయించి "విద్యావిహీనః పశుః" అని కవి నుడివెను. కావున స్త్రీపురుషులందఱును విధిగా విద్య నభ్యసింపవలెను. పడఁతి విద్యావతి యగునేని చెడు ననునది యార్యోక్తి గాదు. తన యర్ధాంగి యగు భార్య విద్యాహీన యగునేని విద్యావంతుఁ డగువాని జీవితము పక్షఘాతరోగాక్రాంతశరీరమును బోలి యుండునుగదా! కాన స్త్రీసైతము విద్యావతియై యుండవలె ననుట సుస్పష్టము. అట్లయ్యు స్త్రీలకును బురుషులకును వలయువిద్య యేకవిధముగా నుండవలెనా? లేక తారతమ్యముగలదిగా నుండవలెనా? అనునది విచార్యవిషయము. స్త్రీలకును బురుషులకును జ్ఞానాభివృద్ధికర మగు చదువునందుఁ దారతమ్య మక్కఱలేకున్నను, విజ్ఞానాభివృద్ధికరమగు చదువునందు నది యుండవలెను. [illegible] పోషణమునకును దన కుటుంబపోషణమునకును వలయు ధనాదుల నార్జించుట కుపయోగించు చదువు పురుషునకును, తానును దన కుటుంబమును సుఖముగా జీవించుట కుపయోగించు చదువు స్త్రీకి నుండవలెను. స్త్రీ తవగృహమున నివసించి యింటిపనులను నెఱవేర్చుచు ధనార్జనసాధనముల నవలంబింప వచ్చును.

[illegible] పురుషులకు రక్తమాంసాదులయందును బుద్ధియందును [illegible] లేకుండఁగాఁ జదువునందును బనులయందును భేదమే[illegible]వలెను? అని కొందఱ తలంపు. పశుపక్ష్యాదులలో [illegible] మభేదములేక యవన్నియు నాహారములను సంపాది[illegible]చు స్వేచ్ఛగాఁ జరియించుచుండ, మనుజులుమా[illegible]ట్లాచరింపరాదు? అని స్థూలబుద్ధులకు స్ఫురిం[illegible]గుగా నాలోచించినచో నజ్ఞానులయి వివా[illegible]ను [illegible]నవారు పరికథితపశుపక్ష్యాది పద్ధతి నవలంబిం[illegible]చ్చును. కాని వివాహ మయి కుటుంబాభివృద్ధిని గోరువా రట్టు లవలంబింపరాదు. కుటుంబాభివృద్ధినిగోరువారు ముందుగా నివాసము నేర్పఱచుకొనవలెను. పురుషులు వెలుపలితావులకు వెళ్లుచు ధనాదుల నార్జించి తెచ్చి నిజమందిరమునఁ [illegible]

అట్లు తెచ్చినపదార్థములు రక్షణాపేక్షణములను స్త్రీ లోనర్చుచు వానిని దమవారి యొక్కయుఁ దమయొక్కయు సౌఖ్యముకొఱకు యుక్తముగా నుపయోగించుచుండవలెను. అట్లు చేయఁబడుచున్న కుటుంబమె సుఖించును. స్త్రీపురుషు లింటఁగూర్చుండి కుడుచుచు ధనాదుల నార్జింపనిచోఁ దమ జీవయాత్ర సాగదు. స్త్రీపురుషు లుభయులు నన్యస్థలముల కేగి ధనాదుల నార్జింపఁగడంగుదురేని, అవి వృద్ధి నొందినను, వారికి దాంపత్యసుఖము క్షీణించును; మఱి కుటుంబార్జనమువలన నొంద నాసించు సుఖము సన్నగిల్లును.

ఇఁక నేతద్దేశముయొక్క వర్తమానవిద్యావిధానముఁగూర్చి యించుక చర్చింతము. మన పాఠశాలలందు నేర్పఁబడుచున్న విద్య కొంతవఱకు భాషాభివృద్ధిని జేయుచున్నను, దానివలన జ్ఞానముగాని విజ్ఞానముగాని పెంపొందక యాముష్మికలాభము గాని యైహికలాభము గాని లభింపదు. ఇప్పటి విద్యావిధానము కేవలము సేవకవృత్తికే యుపకరించును. సేవకవృత్తియే గౌరవావహమనియు లాభకరమనియు నెంచు మానవుల మానసములకుఁ దద్విధానము రుచించినను, విద్యావంతులు స్వచ్ఛందజీవనము సేయుచుండవలెనని తలంచువారి మనస్సుల కది రుచింపదు. ఇప్పటి చదువులలో వైద్యవిద్యమాత్రమే స్వచ్ఛందజీవనము సేయుటకుఁ గొంతవఱకు వలనుపడు ననియుఁ దక్కుఁజదువులు సేవకవృత్తికే యుపయోగించు ననియు నుడివెడినుడి యతిశయోక్తి గాఁజాలదు. కనుక మనపాఠశాలలందు నేర్పఁబడుచున్న చదువు పురుషులకే నిరుపయోగమగుచుండ నది స్త్రీల కుపయోగించునా? బొత్తిగ నుపయోగింపదు. తమ దేశమందుఁగల పాఠశాలలు సర్వాంగపూర్ణలనియుఁ దాము విదుషీమణులమనియు విఱ్ఱవీఁగు పాశ్చాత్యభామలను బరికించి డాక్టరు జె. ఎ. హోఁడియసను నార్వేదేశపండితుఁడు నిజమునుఁ గుందుచుఁ బాశ్చాత్యదేశములందు నేర్పఁబడుచున్న విద్యలు స్త్రీలకు నుపకరింపమి స్త్రీలు స్త్రీత్వమును బోఁగొట్టుకొనుటవలన నచ్చటి కుటుంబములు కూలిపోవుచున్న వనియుఁ దద్దేశవిశ్వవిద్యాలయములు బాలికలపాలిటి శ్మశానములే యనియు ఘోషించుచుండఁగా నిక్కడి విద్యావిధానము మనస్త్రీల కుపయోగకరముగా నున్నదనఁగలమా? మన పాఠశాలలకును విశ్వవిద్యాలయములకు నేమి పేరిడవలెనో యది నాకుఁ బోడకట్టకున్నది. కుటుంబములు వృద్ధియగుటకు నారోగ్యము వొందుటకును సుఖజీవనము సల్పుటకును వలయు విజ్ఞానము నిచ్చు విద్యలనే స్త్రీలకు నేర్పవలెను. బాలికలు యుక్తముగాఁ జదువుటను వ్రాయుటను నంకగణితమును నేర్పినపిమ్మటఁ బూర్వుల చరితములను దెలిసి తాము సద్గుణవతులగుటకుఁ బురాణములను, పాకశాస్త్రాది గార్హ్యశాస్త్రములను, శిశుపోషణమును స్వల్పచికిత్సలను బోధించు విద్యలను, సంగీతము, సీవనము, చిత్రలేఖనము మొదలగుకళలను కొన్ని కుటీరశిల్పములను నేర్చి పెంపొందవలెను. అంతేకాని దాస్యమున కుపయోగించు విద్యల నభ్యసింపరాదు.

ఏతద్దేశసతులు పాశ్చాత్యభామల పైతళుకుబెళుకులను గాంచి భ్రమయక యుక్తవిజ్ఞానయుక్తలగుచు సత్సంతానవతులయి స్వదేశక్షేమాభివృద్ధిని జేయుదురు గాక!

శ్రీ రామకృష్ణులు

శ్రీ వివేకానందస్వామి

ప్రపంచము నుల్లాసలూగింపజాలు ఋషిపుంగవులును, మహామహులను నవతారపురుషులును ననేకులున్నారు. వారి సంఖ్యయనంతముగనుండునని భాగవతములో వ్రాయబడినది. భారతవర్షమున విశేషముగ నారాధింపబడు నవతారమూర్తులు శ్రీరాముడును, శ్రీకృష్ణుడును. పురాతనవీరయుగపురుషుడగు శ్రీరాముని యందు సత్యము, ధర్మము రెండును మూర్తీభవించియున్నవి. ఆదర్శమూర్తియగు పుత్రుడై, భర్తయై, జనకుడై యన్నింటికన్నను మిన్నగనొక రాజన్యమాయుడై రాణించిన యా శ్రీరామచంద్రమూర్తిని మహాకవి వాల్మీకి మనకనులకగుపడునట్లు నిలిపియున్నాడు. రాముని జీవితమును ప్రకటించుటయందీమహాకవి వాడిన శైలికంటెనే యితరశైలియు నంత స్వచ్ఛముగ, నంత నిర్దుష్టముగ నుండకపోవుటయేగాక యేకకాలముననే యంత సుందరముగను సులభగ్రాహ్యముగను నుండజాలదు. ఇక సీతవిషయమై నేనేమి చెప్పగలుగుదును! అట్టి మరియొక సీతను మీరు కనుగొనవలయునన్నచో నిప్పటివరకును గడచిపోయిన కావ్యసారస్వతమునంతయు మీరోడ్చి నడపోసిచూచినను మీకు గనబడదు సరికదా యికముందుండనున్న కావ్యసారస్వతమును సర్వమును గూడ మీరు తుదిముట్టవెదకినను కృతకృత్యులు కాజాలరని నేను ఘంటాపథముగ చెప్పుచున్నాను. చూడుడు! సీత లోకైకసాధ్వీమణి! ఆపాత్ర యీ ప్రపంచమునం దొక్కసారి నిరూపితమైపోయినది. అంతియ. ఇక మరిరాదు. ఒకవేళ రాములనేకులుద్భవింప వచ్చునేమో కాని సీత—ఒక్కసీతయే- అంతకుమించదు. నిజమైన భారతస్త్రీరత్నమిట్టిదని రూపించుటకు పాత్రమైన సతీమణి సీత. ఆసీతాసతి జీవితమునుండియే భారతీయులుత్తమస్త్రీలక్షణములును, నాదర్శములను గ్రహించియున్నారు. ఆ సేతుహిమాచలము గల యీవిశాలార్యావర్తమునం దంతటను నివసించుచున్న ప్రతిపురుషునియొక్కయు, ప్రతిస్త్రీయొక్కయు, బాలబాలికలయొక్కయు నారాధనలనందుచు నామహాసాధ్వి యనేకవేల సంవత్సరములుగా నిచ్చటనే సుప్రతిష్ఠితయై విరాజిల్లుచున్నది. తేజోరాశియగు నీసీత, పవిత్రతకంటెను పవిత్రమూర్తియగు నీజానకి, మూర్తీభవించిన సహనభావము దుఃఖానుభవము నగు నీమైథిలి ఇచ్చట కలకాలము నిలిచి వెలుగొందుచుండును. దుఃఖమయమగు తనజీవితమునంతయు నణుమాత్రమేని విసుగునందక భరించిన యీసహనశీల, నిత్యపావనియగు పతివ్రతామణియు నగు నీగృహిణీరత్నము, సకలమానవులకు, సర్వదేవతలకును గూడ నాదర్శమూర్తియగు నీపరమపూజ్యురాలు, మాజాతీయదైవతమూర్తియై వెలుగొందు నీమహాసీత, ఇట్లే సుస్థిరశాశ్వతవిరాజితయై యుండును. మేమామెను పూర్తిగ నెఱుగుదుము. విశేషించి యామెనుగూర్చి మాకెఱిగింప నవసరములేదు. మాపురాణగాథలన్నియు నంతరించిపోయినను సరే, తుదకు మావేదములు మమ్ములను వీడిపోయినను సరే, తిరిగి వినబడకుండ మాసంస్కృతవాఙ్మయమంతయు మాయమైపోయినను సరే, వేయేల, పనికిమాలిన మోటు గ్రామ్యమునేని మాట్లాడుచు మాహిందూజాతి కంతకును కడకైదుగురు మనుష్యులు మాత్రమే మిగిలియున్నను సరే, వారెంతకాలము సజీవులై యుందురో యంతవరకును మా యీసీతావృత్తాంతము నిలిచి తీరవలసినదేయని నేను నిశ్చయముగ చెప్పుచున్నాను, చూడుడు. సీత మాజాతియొక్క పంచప్రాణములలో నొక ప్రాణమైపోయినది. హిందూజాతియందలి ప్రతిస్త్రీయొక్కయు, ప్రతిపురుషునియొక్కయు రక్తములో మిళితమైపోయినది. మనమందరమును సీతయొక్క బిడ్డలము. అట్టి 'సీత'యను నాదర్శమునుండి విడదీసి మన భారతస్త్రీల నందరను నవీనలుగా మార్పజూచు నెట్టి ప్రయత్నమైనను తత్క్షణమే భగ్నమైపోవును. ఇది మన మనుదినమును కనుగొనుచున్నారము. భారతనారీమణులెల్లరును సీతాదేవి యడుగుజాడలనే నడచి వికాసమునంది కృతార్థలు కావలెను. ఇదియొక్కటియే మార్గము.

అనేకముఖముల నారాధింపబడుచు నాబాలవృద్ధులకు స్త్రీపురుషాదులకునెల్ల నారాధనీయుడై యాదర్శస్వరూపుడగుచు వెలుగొందు మహనీయునొకనినిగూర్చి మనమిప్పుడు ప్రసంగించవలసియున్నది. అతడొక యవతారమూర్తియనుటతో తృప్తినందక, 'మిగిలిన యవతారములన్నియు నీశ్వరునియం దొక్కొక్కయంశమే యగునుకాని యీమహాత్ముడు కేవలమీశ్వరుడే యగునని భాగవతకారు డెవ్వనిగూర్చి వ్రాసెనో యట్టి శ్రీకృష్ణునిగురించి నేను మీకు జెప్పుచున్నాడను. అతివిస్మయావహమై యీతని వృత్తాంతము నానాముఖములుగ వెలసియున్నప్పుడన్ని విశేషణములతో నామహనీయుని వర్ణించియుండుటలో ఫలితాపులకేమున్నది? మహాద్భుతమూర్తియగు సన్న్యాసియు ... యుండిరమునం జేర్చుచుండవ...

నాతఁ డొక్కఁడే యైయున్నాఁడు. ఒకవైపునుండి చూచితిమా మహాద్భుతముగనున్న రజోగుణప్రవృత్తిని వెలయించినాడు; మరియొక దిస నుండి వీక్షించితిమా, పరమాద్భుతమగు వైరాగ్యజీవనమధ్యమున నిస్సంగుఁడై ప్రకాశించుచున్నాఁడు. భగవద్గీత నభ్యసించిననేకాని శ్రీకృష్ణుని తత్త్వము సరిగ మీరు గ్రహింపజాలరు. ఆయనచేసిన యుపదేశము లాయన జీవితమునందే నిరూపితములై యున్నవి. ప్రతి యవతారమూర్తియు దా నేయేధర్మముల బోధించుటకై యవతరించెనో, నాయాధర్మములు తన జీవితమునందే యాచరణరూపమున ప్రదర్శించి యున్నాఁడు. అటులనే గీతాబోధకుడగు శ్రీకృష్ణుని జీవితమునందు గీతారహస్యములు సువ్యక్తములైయున్నవి. నిస్సంగత్వమున కా మహనీయుఁ డొక గొప్పయుదాహరణము. తన రాజ్యపీఠమును బరిత్యజించినాడు. తిరిగి దానిని లక్ష్యముసేయలేదు. యావద్భారతవర్షమునకును నాయకుఁడై వెలుఁగొందిన యా మహామహుఁడు, తన యాజ్ఞానుసారముగ సార్వభౌములనుసైతము సింహాసనములు దిగవచ్చునట్లుచేసిన యా ప్రతిభాశాలి, తాను రాజు కావలెనని యన్నను వాంఛింపలేదు. గోపికలతో క్రీడలొనరించు సామాన్యుఁడగు కృష్ణుఁడే తాను. ఆహా! ఆమహనీయుని జీవితచరిత్రయందు దాయన్యాయమే యద్భుతమైనది. అది యర్థముగుట మిగులకష్టము. తాను మంచుగ, స్వయముగ పరిశుద్ధుఁడై పవిత్రతనలవరచుకొనిననే గాని యేమాను నడును దానినర్థము జేసుకొనుటకు ప్రయత్నింపరాదు. మనోహరమగు నా బృందావనలీలావర్ణనమునందు వ్యంగ్యముగ వ్యక్తముచేయబడి కడుంగడు విస్మయావహముగనున్న యా ప్రేమోన్మీలనము నిజముగ ప్రణయామృతపానవిశేషమత్తచిత్తముగలవానికిగాని యర్థముకాదు. ఆగోపికల ప్రణయవేదనాపరంపరల నెవ్వఁడు గ్రహింపగలఁడు? ఏ యితరవస్తువునుగాని వాంఛింపని యా ప్రేమ, స్వర్గసుఖములనైన యపేక్షింపనొల్లని యా ప్రేమ, ఇహపరములయందు దేనినిగాని యభిలషించని యా ప్రేమ— అదియే నిజమగు ప్రేమ. ఓ! నా సచ్చెలులారా! ఇదిగో యిచ్చటనే, యీ గోపికాప్రణయభావమునుండియే, ఈశ్వరుని సాకారనిరాకార తత్త్వముల రెంటికి గల పరస్పరసంఘర్షణమునకు సమాధానము గ్రహింపబడినది. సాకారుఁడగు నీశ్వరుఁడు మానవజీవితపు మహోన్నతస్థానమెట్లట్లో మన మెఱుఁగుదుము. ప్రతిపదార్థమునందును తానే వ్యక్తమైయుండి యట్టి పదార్థసంచయముతో నిండిన విశ్వమంతయు నిండియుండిన యా యీశ్వరుఁడు నిరాకారుఁడై కనుబడుట యొక్కతత్త్వదృష్టికే యనియు మనకు దెలియును. కాని మనయాత్మలు తమకొక స్థూలపదార్థము తామంటిపట్టుకొనియుండుట కనువైన యొకస్వరూపముకొరకై వెవకులాడుచున్నవి. దానిపాదములచెంతి తమ సర్వస్వమును ధారవోయుటకు మనము కోరుచున్నాము. ఈశ్వరుని శరీరునిగ భావించుటకం పెంపవకమున్న తమగుభావమును మానవప్రకృతి యందుకొన్న [illegible] తనరాక్కబుద్ధి కతిపరమవిరుద్ధముగ [illegible] స్వరపడుచున్నది. ఈశ్వరున కొకయాకారముకలదా యను నీప్రశ్న యతిపురాతనమైనది. అది యే బ్రహ్మసూత్రములయందు చర్చింపబడినది. అరణ్యవాసమయమున యుధిష్ఠిరునితో ద్రౌపదీదేవి దీని గూర్చియే వాదించినది. కేవల కరుణామయుఁడై సర్వశక్తిసంపన్నుఁడగు నీశ్వరు డొకడున్నయెడల నీభూలోకనరక మేల కలుగవలయును? దీని నాత డేందులకు సృజించవలెను? ఆతడు నిశ్చయముగ పక్షపాతియగు దేవుడు కావలెను. వీనికన్నింటికిని మనకు సమాధానమొక్క గోపికాప్రేమ కథనమును పఠించునప్పుడో తోచుచున్నది. వేరొకచో నదిలేదు. శ్రీకృష్ణుని వర్ణించు నితరవిశేషము లెవ్వియు వారికిష్టములేదు. ఈసృష్టికంతటికిని నాతఁడు ప్రభుఁడైయున్నాఁడా, లేదా? అమితబలవంతుఁడగునా కాదా? సర్వశక్తిసంపన్నుఁడగునా కాదా? అను నిత్యాదివిషయముల గ్రహించుటలో వారికట్టి నిమిత్తమును లేదు. ఆయన యనంత ప్రేమస్వరూపుఁడను విషయమునొక్కటియే వారు గ్రహించిరి. తదితరవిషయమేదియు వారి కవసరములేదు. కృష్ణుడనిన బృందావనకృష్ణుఁడనియే గోపికాజనుల యర్థము. మహాసైనికనికాయములను గన్నాయై నడిపించిన యా మహామహుఁడు, రాజులకెల్ల రాజై విరాజిల్లిన యాచక్రధారి వారిదృష్టియందు గొల్లవాఁడే. ఎన్నిటికిని గొల్లఁడే.

"ఈశ్వరా! నా కైశ్వర్యము వద్దు, సంతానము నేనుకోరను, పాండిత్యమును నేను వాంఛించుటలేదు. వేయేల? స్వర్గమునకు బోవలయునను కోరికయైనను నాకులేదు. ఇట్లే యనేకజన్మము లెత్తుచుండెదను. ఇటులనేకానిమ్ము కాని నిరంతరమును నిన్నే ప్రేమించునట్లును, నదియును ప్రేమకొరకే ప్రేమించునట్లును— యీయొక్క వరము మాత్రము నాకు బ్రసాదింపుము! నాకదినాలును!" సర్వమతచరిత్రయందును సత్యపూర్వమైన యొక మహాసిద్ధాంత మిందేయున్నది. ప్రేమకొరకే ప్రేమించుట, కర్మముకొరకే కర్మము చేయుట ధర్మముకొరకే ధర్మము నాచరించుటయను నీ యపూర్వవాక్యములు చరిత్రయందు వెలువడుట కదియే మొదటిసారి. అవియును నీమహావతారపురుషుని వాగ్వ్యగ్రము నుండియే వెలువడినవి. సర్వమానవచరిత్రయందు నిట్టి యాదర్శములు తొలిసారి యీభారతభూమియందే బహిర్గతములైనవి. భయాపేక్షలతో గూడిన మతావలంబనము లంతర్ధానములైనవి. నరకబాధల వలని భయమును, స్వర్గభోగములందలి యపేక్షయు నటుండనిచ్చి ప్రేమకొరకే ప్రేమించుట, ధర్మముకొరకే ధర్మమాచరించుట, కర్మముకొరకే కర్మచేయుట యను మహోజ్జ్వలాదర్శములు బయలువెడలినవి.

ఆహా! ఏమి యాప్రేమ! గోపికాస్త్రీల ప్రేమభావము నర్థముజేసికొను టెంతయు గష్టమని నేనిదివరకే మీకుచెప్పియుంటిని. పురాణగ్రంథములయందల్ల నత్యద్భుతమగు భాగవతపురాణములోని మహాద్భుతమగు నంతరార్థమును గ్రహింపజాలని మూఢులు మనవారియందు సైతములేకపోలేదు. ఏదోయొక యపవిత్రమగు మలినపదార్థ

మునుపలె నద్దానిని ముట్టుకొన జంకుచుండు నపవిత్రులు కొందరు మూర్ఖులు మన యీయార్యరక్తము కలిగినవారియందే కలరని మరియొకసారి నుడువుచున్నాను. ముమ్ముందు మిమ్ములను మీరు శుద్ధచేసుకొనుడనియే వారికి నేను చెప్పవలసియున్నది. గోపికల ప్రేమచరిత్రమును వచించు మహనీయుడు శుకదేవుడు కాని యన్యుడు కాడని మాత్రము మీరు జ్ఞాపకముంచుకొనుడు. ఆగోపికా ప్రణయోదంతమును గ్రంథస్థము గావించిన చరిత్రకారు డాజన్మపరిశుద్ధుడై, నిరంతర పవిత్రశీలుడై, వ్యాసభట్టారకునికి తనయుడై వెలసిన శ్రీశుకుడు! హృదయమునందెంతకాలము స్వార్థపరత్వము నిలిచియుండునో అంతవరకును భగవద్భక్తి కలుగనేరదు. అది యసంభవము! అది వట్టి వ్యాపారకమే కాని వేరేదియుకాదు. "నేను నీకీదే నొకవస్తువును నివేదించుచున్నాను కావున నోయీశ్వరా! నీవు తిరిగి నాకేదైన నీయవలయును. నీ విదిచేయనియెడల నీమరణానంతరము నిన్ను నేనుకాపాడెదను. మీ జీవితశేషమంతయు మిమ్ములను గెల్చి వేసెదనని బహుశా ఆంగ్లేశ్వరుడనును" ఒకనిబుద్ధియం దిట్టిభావము లెంతకాలముండునో, యంతకాలమును నాతఁడాగోపికాస్త్రీల ప్రణయోన్మాదవివేచనల నెట్లు గ్రహము చేసుకొనగలుగును? ఆయధరపానమొక్కసారి- ఒక్కసారి యీ యధరామృతపానములభించునా? కేవల మొకపర్యాయమేని నీయధరాధర సుధాపానము లభించినచో, యికనాతనికి, నీయందలి తృష్ణ యతిశయించును. సర్వదుఃఖములును సమసిపోవును. అన్యపదార్థముపై ప్రేమ యంతరించి నీయందే—నీయొక్కనియందే నిలచిపోవును! అయ్యో! ధనముపై, పేరుపై, ప్రతిష్ఠపై, యీ మనచిన్న బూటకపు ప్రపంచముపై మీకుగల ప్రేమను మరచిపోవుడు; అప్పుడే—అప్పుడే మాత్రమే. మీ కాగోపికల ప్రేమ యర్థముకాగలదు. ఆప్రేమ సర్వసంగపరిత్యాగ మొనర్చిగాని, ప్రయత్నముగావించుటకు వీలుకానంత పవిత్రమైనది! మరియు బూర్తిగ చిత్తశుద్ధయొదవిననేకాని గ్రాహ్యముకానంతపరమపావనమైనది. అర్థములేని, స్త్రీపురుష విభేదభావములతో, నైశ్వర్యకాంక్షలతో, యశోభిలాషతో, నిముసనిముసమునకును గుడి గలువేయుచుండు చిత్తవికారముగల మనుజులు కూడ, గోపికాప్రణయముపై విమర్శనలకు దొరకొనెదరే! ఎంతసాహసము! కృష్ణావతారమునందలి ముఖ్యసారాంశ మిందేయున్నది. తినంతటితో నొక మహోపనిషత్తుగా వెలసిన గీతాశాస్త్రముసైత మాయున్మాదప్రణయముతో సరితూగజాలదు. కారణ మేమందురేమో మాడుడు! సాధకుడు తన గమ్యస్థానమును నెమ్మదిగ క్రమక్రమముగ నెట్లు చేరుకొనవలయునో యనువిషయము మాత్రమే గీతాశాస్త్రమున రూపింపబడియుండగా నీప్రణయమో, కేవల మాదివ్యభోగానుభవముయొక్క యున్మాదస్థితియే యాప్రేమామృతపానవిశేషమత్తతయే యైయున్నది. బోధకుడు, బోధితుడు, బోధన, బోధనాగ్రంథములు మున్నగునవి అన్నియు దీనియం దేకముగ కరగి యొక్కటియై పోవుచున్నవి. తుదకు దేవుడు, స్వర్గము, భయము మున్నగుభావములు సైతము దీనియందు లయమై యంతర్ధానములగును. ప్రతివస్తువును దూరముగ విసర్జింపబడినది. ఇక మనకు మిగిలియున్న దేది? ఆప్రేమోన్మాద మొక్కటియే. ప్రతివస్తువును మరచిపోయి, వస్తుదృష్టియే యంతరించి, భక్తుడు సర్వజగత్తునందును నొక్క శ్రీకృష్ణుని—శ్రీకృష్ణుని మాత్రమే సందర్శించును. మిగిలినదేదియు గానబడదు. ప్రతిపదార్థమును శ్రీకృష్ణస్వరూపమే. తనముఖమునందును శ్రీకృష్ణుని ముఖమే కానవచ్చును. తనయంతరాత్మ సర్వమును కృష్ణతత్త్వమిళితమై యలరారును. ఆశ్రీకృష్ణు డట్టి మహామహుడు.

స్వల్పములగు వివరములతో వృథాకాలక్షేప మొనరింపకుడు. శ్రీకృష్ణజీవితమునందలి సారమేమియో, దాని యస్థిపంజరమేదియో గ్రహింపుడు. తరువాత నితరముల మార్చబడి నట్టియు, నన్యోన్యవిరుద్ధములుగ నున్నట్టియు సంశయము లనేకము లాజీవితమునందుండవచ్చును. ఇవియన్నియు సత్యములై యుండవచ్చును! కాని మనము సరిగ యోచించినయెడల మహోద్దండమును నూతనమార్గమునకును సిద్ధాంతమునకును నేదైన నొక ప్రాతిపదిక యుండి తీరవలయునుకదా! ఏయితర ఋషీశ్వరుని యొక్కగాని, ప్రవక్తయొక్కగాని జీవితము నరసితిమేని యామహనీయుని జన్మమునకు బూర్వము నడచిపోయినకాలమునందలి భావములు, వాసనలును క్రమక్రమముగ పరిణామవికాసములనంది యాతనిజన్మమునకు గారణభూతములై యుండుట మనకు గోచరించును. తనజీవితకాలమునందును, సంపదకు బూర్వమును, నేయే భావములు దేశమునందు నలుదెసలను వ్యాప్తములై యున్నవో వానినే యాతడుపదేశింప గలుగుచున్నాడు. కాని యీసందర్భమును గమనింపుడు! కర్మముకొరకే కర్మ, ప్రేమకొరకే ప్రేమ, ధర్మముకొరకే ధర్మము మున్నగు నీయాదర్శసూత్రములు శ్రీకృష్ణునివేకాని మరియొకనివికావు. గీనికి వ్యతిరేకముగ నెవ్వడు చెప్పగలిగినను సరే. ఇదిగో నేను సవాలుచేసి యడుగుచున్నాను. కావున నశ్రుతపూర్వములగు నిట్టి వానిని తాను స్వయముగ వెలిబుచ్చిన మహనీయుడొక డుండి తీరవలయును. ఏయితరుని యొద్దనుండి కాని వానిని నెరవుగ గ్రహించి యుండుటయు నసంభవము. శ్రీకృష్ణుడు జన్మించిన తరుణమునందీ భావములా గాలిలో తేలియాడుట లేదు. ఈవిషయములను బోధించిన ప్రథమగురువు శ్రీకృష్ణుడు. ఆయన శిష్యుడగు వ్యాసు డావిషయములను ముందు తాను గ్రహించి మానవలోకమున కుపదేశించియున్నాడు. దానికి మించిన యంశము నేదియు మనమూహింప జాలము. శ్రీకృష్ణుడన బృందావనవిహారిణులగు గోపికాస్త్రీల ప్రేమనిధానమును, గోపీజనవల్లభుడునని గ్రహించుటయే యాయననుగూర్చి నేర్చుకొనవలసినదానిలో నెల్ల సత్యోత్తమమైనది. మీకుగూడ నట్టిపిచ్చియెత్తినప్పుడే, ధన్యురాండ్రగు గోపికా [illegible] త్త్వము నర్థముచేసికొనినప్పుడే, ప్రేమయన నెట్టి [illegible] ము. ఇతర ప్రపంచమంతయు మాయమైపోయి, [illegible] వణగిపోయి, దేకోరికయు, తుదకు [illegible] శేష మావవుళు

పరిశుద్ధహృదయులై, వెలయునప్పుడే—అప్పుడుమాత్రమే, యాప్రేమోన్మాదము—ప్రేమకొరకే ప్రేమించిన యాగోపికల ప్రేమయంగుగల ఆశక్తి, ఆబలము—ఆవియన్నియు మీముందు వెల్లివిరిసి ప్రవహించును. అదియొక్కటియే గమ్యస్థానము. అది నీకు లభించినదా మిగిలినవన్నియు నీకు లభించిన వనుకొనుము.

కృష్ణుడు గీతాబోధకు డనుట క్రిందిమెట్టులోనిమాట. గుఱ్ఱమునకు ముందు బండిని నిలువబెట్టి కట్టజూచు ప్రయత్నమువంటి దొకటి యిప్పుడు హిందూదేశమున కలదు. శ్రీకృష్ణుని గోపీజనవల్లభుడనుట తప్పుగా భావించువారు మనయం దనేకులున్నారు. ఇక నైరోపావారి కది యసలే రుచింపదు. ఒకానొక దొరగారి కదియిష్టము లేదట. అయ్యో! ఇక నేది గతి? గోపికలందరును గంగను కలసిపోవలసినదే. ఐరోపావారి యనుమతి లేనియెడల శ్రీకృష్ణునకు బ్రదుకు తెరువేది? ఏమాత్రమును లేదు. ఐరోపావారి కిష్టములేని వస్తువేదియు ప్రపంచకములో నుండరాదు. మహాభారతములో గోపికలనుగూర్చి యొక్కడనో యొకటి రెండు సందర్భములందు, అవియును నంత ప్రధానములుగాని, తక్కినవిగాని చెప్పబడియుండలేదట. ఇవియును నిటీవల దూర్చిన వేనట. బాగు! బాగు! వర్తకవ్యాపారములయందు నిలువెల్లను మునిగిపోయిన యీమనుష్యులు, తుదకు మతముయొక్క యాదర్శమును సైతి మొక వాణిజ్యవస్తువుగా మార్చివేసిన యీ బేరగాండ్రు తామీలోకమున నేదియో కొంచె మాచరించి, దానిబలమున స్వర్గమున కేగవలయునని యాశించుచున్నారు. షాహుకారునకు కాంపౌండు వడ్డీయే కదా కావలసినది! ఆకారణముచే నీభూలోకమున నేదియో కొంచెము పెట్టుబడిపెట్టి యీయాసలుమీద వడ్డీక్రింద పైలోకమున సుఖముల ననుభవింపజూతురు. నిశ్చయముగా గోపికల విఘ్నమైన భావములలో తావులేదు. శ్రీకృష్ణుడు ప్రేమికుల కాదర్శమూర్తి. ఆస్థానమునుండిదిగి క్రిందిమెట్టులోనికి వచ్చినప్పుడే యాయనను గీతాబోధకుడుగ నెంచుచున్నాము.

పెమ్మరాజు లక్ష్మీపతి.

శ్రీ పండిత మోతీలాల్ నెహ్రూ స్మృతి

ఆలమూరు వెంకటాచలముగారు

తనజీవితంబు నంతయు దేశసేవకై
ధారవోసినయట్టి దానపరుఁడు
అనయంబు గాంధిమహాత్మునకుఁ గుడి
భుజమై తనర్చిన పుణ్యమూర్తి
కన నన్నివిధములఁ దనకు సమానుఁడై
ఘనుఁడైన కొడుకును గన్నతండ్రి
అణుమాత్రమైన జంకనుమాట యెఱుఁగని
యసమానసత్యాగ్రహవ్రతుండు,
వేయిముఖములఁ దనకీర్తి వినుతిసేయ
భారతీయుల భావప్రపంచములను
పాంచభౌతికదేహంబుఁ బాసి యున్న
వెడలిపోలేదు మోతిలాల్ పుడమి నిండె.

ధూమశకటము

కీ॥ శే॥ తర్కాలంకార వాగీశభట్టాచార్య, వట్టిపల్లి నరకంఠీరవశాస్త్రి గారు

సలిలభారంబుచే నిల గూలి భ్రమియించు కాలాంబుదశ్రేణికరణి దనరి
చరమాచలమునుండి చలితమై యుదయాద్రి కరుదెంచు గజరాజిననుకరించి
తపనాంశుమయఖడ్గ దళితమై వ్రాలిన తిమిరఖండంబుల తెఱఁగుగలిగి
కాలక్రమోదీర్ణ గరుదంకురంబులై చరియించు భూధరోచ్చయముబోలి
వచ్చు బవమానసమానసపైన తేయ, జవతిరస్కారణక్రమజాంఘికమగు
జవములెనరార నిదె ధూమశకట మిచట, ప్రకటవికటకటాద్భటరటన మెసగ.



ఆహ్వానము

కాళ్ళూరి వేంకట నరసింగరావుగారు

పల్లెటూరి తోటలశోభ పాడుపక్షు
లంతరిఁచూన భారతసంతతులకు
సాంధ్యకుంకుమాంకితము నిశాముఖమ్ము
పలుకరించు మంగళరుచి బాంధవముగ

సాదరాహ్వాన మారుతసరణి, నరుణ
జలదశకలశుభాంకలేఖ లవె తేలె!
ఏయదృశ్యబాలికలంపిరో, యమాయి
కంపుసిగ్గుల నును కెంపు లొంపిరక్తి

పశ్చిమాశాచ్ఛకాశ్మీరవాటికలను
అపరసంధ్యల నిత్యకల్యాణరాగ
శోభనోత్సవముల సల్పుచుందు రేమొ!
ఈడువచ్చిన వేలుపు టిగురుబోండ్లు

చిన్ని నెలకన్నె, ముగ్ధసుస్నిగ్ధహృదయ
నిలిపినారేమొ సౌధదేహళి వెలుంగ
పిలుచుచున్నదదో వలపులు బెళుకుచు
కలకల రుచి ప్రపంచ దిక్తలులు పలుక!

* * *

సాహితీసార మధురి మాచారు లాంధ్ర
కవికుమారకుల్ స్వాగత మవధరించి
సరసభావనా పక్ష సంచాలనముల
నధిగమింపు డనంతవిహాయసగతి

సాంధ్య జీవనదోర్మికపాయలహరి
తరుణ చంద్రరేఖావికస్వర వితాన
రమ్యతా దివ్యకల్హార కామ్యపదవు
లవతరింపు డూహాచంచలాంచలముల

మోహనేందు కళాశ్లేషములను గరగి
తన్మధురహాసకిరణచంద్రకితసరణి
సరగ గయికొందు సాగరస్వామి స్వర్ణ
హర్మ్య వీథికాస్వైరవిహారసుఖము.

* * *

ప్రణయశాసనా చణుడగువరుణువాన
వయసుకాండ్రు జవ్వనులకు వావిగరపు
పాడి, వలపువసంతమ్ము లాడుకొందు
రేమొ కోర్కెల వాడల సిపుడురక్తి!

మధురమందారమధుపానమత్తవిహార
కాలసమరుద్విలాసినీలోలలోచ
నారుణి మవారుణ పురివిస్ఫారబోలు
మనకిచట సంజ దీర్ఘమై మనలెనేడు.

వారుణపురివేల్పుల నాగవాసమందు
ప్రౌఢలేమేడలనో మేలిముసుగునీడ
నపరవారాశి నీదెడు తపను పసిడి
మేని యొప్పు లానుదు రనిమేషదృష్టి.

ఆమహోత్సవలాస్యలీలాభిరతల
జారు ముచ్చట ముల్లలో పారిజాత
గుచ్ఛములె తారకాభ్రాంతి గొలిపి యిపుడు
మినుకు మినుకని మాయమైచనెనో మనకు!

ముచ్చటగ తెన్గుతీపులు మచ్చరించు
దివిజసాహితీరసపాండితీనిపుణుల
కచ్చరలకు కళల్ రుచులావహిల్ల
నచటకైత జెప్పునో పెద్దనార్య డిపుడు!

రాగిణులుభావ గాంధర్వరక్తి సాగసి
ఒరగు గంధర్వ రాసుతు లులికిపడగ
మిన్నులను బాడునట! పికమిథునములట
భారతీయప్రణయనీతిసారగీతి

వేడ్కదిలకింప ననిలాధ్వవీథి నేగు
తారకాతరలేఖణల్ తలచుకొంద్రు
జ్యోతిరేకాంతసంసారసుఖమధువుల
కటికి చీకటి తోటల కలఘణితుల.

మృదుహృదయరుచిరములు తన్మధురగోష్ఠు
లమర నిర్ఝరిణీతరంగములుపాడు;
మనసుగలవారె సంసార మనుభవించు
సరసులె వినంగలారు తచ్ఛ్రావ్యగీతి.







శ్రీమతి కొండా సత్యవతమ్మగారు(3)



శ్రీమతి సరోజినీ దేవి గారు(3)



శ్రీమతి ... సుబ్బమ్మగారు(3)







శ్రీ పాంగ్వతమ్మగారు



శ్రీ [illegible]సుమూర్తి జానకీబాయమ్మగారు



శ్రీ ఉన్నవ లక్ష్మీబాయమ్మగారు

ప్రజోత్పత్తి

భోయపాటి వేంకటకృష్ణారావు చౌదరిగారు

ఆండపిండబ్రహ్మాండంబు నిండియున్న
సర్వమయునాజ్ఞ శిరముపై చాల నిల్పి
సృష్టిపూర్తికి నొకమారు సంతసమున
ప్రకృతిచిత్రంబు వీక్షించి ప్రజ్ఞ చూప
నగుదెంచితివా ?—కాద, అట్లు గాదు—
ఓ ప్రజోత్పత్తివర్షంబ! యొసగు శుభము.

* * * *

శాంతిసంగ్రామరంగంబు సాగుచుండ
ప్రాక్ప్రతీచిజనంబుల భావ మెరిగి
సంధి యొనగూర్చు నేర్పు లేక నరసమితిని
స్వేచ్ఛ యొనగూర్చు పాలకశ్రేణిపై
నచ్చజెప్పుటకో యన—వచ్చినావు
ఓ ప్రజోత్పత్తివర్షంబ! యొసగు శుభము.

* * * *

కర్మ మగునట్టి సనికని దాసు లగుచు
న్యాయవర్తనమందున నడచినట్టి
హింస యన నేమొ యెరుగక నహింసచేల
శృంఖలాబద్ధులను జేసి చూచుచుంట
పాడి గాదని నీవచ్చు భావ మరిరె!
ఓ ప్రజోత్పత్తివర్షంబ! యొసగు శుభము.

* * * *

మూడొ నాలుగో సాలులు ముదము వీడి
భారతీయులనైక్యంబు బాసె ననుచు
ఎటుల వచ్చితివో యటు దొంగియుంటి
వింక నటు గాదు; నీకృషి వేగ బరపి
గాంధివాంఛ స్వాతంత్రంబు గలుగజేయు
మో ప్రజోత్పత్తివర్షంబ! యొసగు శుభము.

* నూ

వస్త్రాపహరణము

గర్భాం అప్పారావు గారు, బి. ఏ.

బాలుఁడ వెన్న నేర్పితివి వారివిహారము సల్పువేళ మా
చీరల నెత్తివచ్చు టది చెల్లునె? యూర్పుతె మెద్దు? రాధికా
లోల! త్వదీప్సితంబు చెప లోకరహస్యవిధానమెద నీవు కన్
జాలవె చెప్పవే? నీ పని లోనెఱ్ఱినయంతనె లోఁగిపోయెదే!

చేలము లేయకుండినను జంతె ఏలికింతయు లేదు వైదిక
స్నానమందు హింసకును మూలము మైదుసఁ ద్వయాగ్రకముల్
జాలఁగ ఖండించి హింస యనుజ్ఞాము నేర్పవి రాష్ట్ర ముంగఁగా
వేలకొలందిచీరలు ననినము లిత్తుము నీవు కోరినన్.

కాంచనచేల! మానము వైకొని వస్త్రము లమ్ముదేమి? నీ
రంచిత చేలముల్ కొనెనెంతకాలము లేవు; క్షమింపు మయ్య కా
వించుట కల్ల; నూల్ వడుకు వేడుక నైపుణ మారఁ గీ
రించు వస్త్ర, మాపి త్రోస్తి సజీకింపుగా! నరసుజన వన్నిటన్.

ఘన వంశంబునఁ బుట్టి దుష్టమతులై గర్వించి దశ్శాసనుల్
తన వస్త్రంబులు నూడ్చి మానము చెడన్ దయిసించఁగా నార్తిచే
మునుముందే నిన్నుఁ దలంచి వేఁడుకొను ద్రౌపద్యాంగనాంబరశ్రేణికో
కొనసాగించితివా? యదేల హరి! మాకున్ మానహానెంతయున్.

అట్లు గాదేని స్వదేశవస్త్రహరణం బౌనే భవిష్యత్తునం
దటు సత్కర్మలు మార్గదర్శకములై హింసాస్వరూపంబు నోం
పాటు సూక్ష్మత్వము మూర్ఖులుండ? నయా! వాగ్దోషంబు మన్నింపవే
ఇటు నిన్ బల్కెడివారమే? యెఱుఁగనే యీభూమి రక్షింపఁగాన్!

ఓహరి! కంట మనయుక్తులకున్ జనుస ప్రవృత్తి నం
దేహము మాన్పి "సన్నుఁ గను దేశము శోకము పొందు; దుష్ట సం
దోహము గర్వ మింక పడఁ దెంచు; సుజనావళి గాంచు" నంచనే
మోహనచంద్రుఁడే పదన మోహనుఁడే హరి లోకమాన్యుఁడే.





తాళం

* నూత్న విరళ
37

చిత్రకారుడు: శ్రీ కే. శే. యం. శేషాచార్యులుగారు


షోలాపూరుశిక్షితులు (ఉరిదీయబడిరి)



శ్రీ మల్లప్పధన సెట్టిగారు



శ్రీ హుసేనుగారు





శ్రీ లక్ష్మీనారాయణ శార్దాగారు

కవిశేఖర, వడ్డాది సుబ్బారాయఁడుగారు

జడమా నీ జగదండమండమునకున్ జైతన్యసంప్రాప్తి నీ
కడకంటం బ్రసరించు చూడ్కిన కదా; కల్యాణసంధాయి! యీ
తడవే శ్రావణశుద్ధపంచమిఁ బ్రమోదంగంటిఁ బుట్టున్ దిథిన్;
గడచెన్ డెబ్బది యాఱు వబ్దమిది వక్కన్; భక్తచింతామణీ!

౨

అడుగున్ బాలుఁడు నిల్చి మావికడఁ "జిల్కా! చిల్కా! నాకొక్క పం
డిడవే యీవె!" యటంచుఁ గంచుఁ బయి; కట్లే మ్రొక్కి నిన్ వేఁడఁ దోఁ
చెడి భావంబుల నల్లుపద్దెములు తుష్టిన్ నే నివేదింతు నీ
యడుగుం దమ్ములఁ; గందుకొమ్ము పరమాత్మా! భక్తచింతామణీ!

౩

వివిధం బైన ప్రపంచవాంఛలను, ప్రవృత్త్యాలకల్లోలినీ
నవవారిప్రతిమానమైన మనమున్ నైర్మల్యమొందింపఁగా
భవదీయాచలపాదసేవ కతకప్రాయం బటంచెంచి, మ
త్కావనంబున్ బచరింతుఁ దత్కృతి; ముకుందా! భక్తచింతామణీ!

౪

నాకున్ నీ విడునర్థ మొక్కతృణ మైనన్, నే మహామేరు వం
చాకాశంబును దాఁకుదున్; సకలలోకానందదుండో మహా
త్మా! కొండం తగుఁగా కనర్థ, మది యుత్పాటింతు పీ వంచు ని
ర్భీకత్వంబున నుందు నిం దలఁచి; తండ్రీ! భక్తచింతామణీ!

౫

కుడిపై ఱెప్పకు మార్పు మింక నదురుం; గొన్నాళ్లుగా వామపుం
గడకన్నేలా స్ఫురించుచున్ సిలుఁగు శంకన్ నాకుఁ గల్గించెడున్;
జెడుగున్ గోడు ఘటింప, మే లరుసముం జేకూర్ప, నీవేగదా!
యొడయండై భువనంబు లేలెదు; దయాళూ! భక్తచింతామణీ!

౬

మేలుల్ గీడులుఁ గాలగర్భమున సామీ! దాఁగి నీ సైగలం
బైలై చిత్త మెఱింగి వంతుమెయి సర్వప్రాణులం బొందెడున్;
కేళీసౌధమునందు భోగపరుఁడై క్రీడించు వాఁడట్టి పా
తాళం బంట నొకప్డు మున్గుఁ బెనువంతన్ భక్తచింతామణీ!

౭

మనసుం ద్రోయుచు వహ్నికుండమున సంసారంబు; తత్తాపమే
ననుభూతిం గ్రహియించి, భీతమతినై సానందసంధాయి వం
చనుకంపానిధి వంచు నార్తశరణుం డంచున్ నినున్ గొల్చెదన్
నను దప్పింపవె దాని బారికి ముకుందా! భక్తచింతామణీ!

౮

అనుదుర్ కష్ట మటంచు గర్భనరకం; బమ్మాటయాథార్థ్యమం
దనుమానం బనుభూతి లేమి; నిది ప్రత్యక్షంబ హే మూత్రి హే
య నికృష్టం బగుమేని యూడిగ మసహ్యంబౌ మహాకష్ట; మీ
జని దుఃఖంబును బాపు బాపు, పరమేశా! భక్తచింతామణీ!

౯

ధరలో నెన్నదినాళ్ళుఁగుంతులు భవత్కారాగృహంబుల్ చరా
చరముల్; ద్రోసితివందు; నిప్పు డీట శిక్షం జూచుచున్నాఁడ నీ
శ్వర! యింకే చెఱసాలకేయుటకు మార్గంబున్ దల్ప కందుండి నా
యిరవొందం ద్వదనుజ్ఞ నాకు దయ సేవే! భక్తచింతామణీ!

౧౦

మమతాశృంఖలముం దగిల్చి పటుకామక్రోధలోభాదివ
ర్గముఁ బైకాపిడి యొంది బందియట నిర్బంధించి, జీవాత్మచే
శ్రమసంధాయకహేయకార్యచయమున్ సల్పించె; దెందాఁక నీ
యమబాధల్; పరమాత్మ! నిత్యసుఖ మిమ్మా! భక్తచింతామణీ!

౧౧

పౌనఃపుం దావకభూతసృష్టి విధికిన్ ము ప్పెల్లరుం గొన్న స
న్యసనంబున్ భవబంధముక్తి కని దేవా! నీవు లోనంతరా
యసహస్రంబు ఘటించు కామమదమోహద్రోహులం జేర్చుటన్
వసమే సంసృతి దాటఁ గోటి కొలఁదైనన్! భక్తచింతామణీ!

౧౨

మనసా చంచల, మీషణత్రయము ద్రెంపన్ రానిబంధంబు, మే
ననిశం బైహికసౌఖ్యలంపటము, కామాదుల్ పరద్వేషు, లీ
వన సుజ్ఞానసుయోగగమ్యుఁడవు, సాధ్యంబౌనె మోక్షంబు నా
కనుజీవాత్ముని కుందు వాపవె; ముకుందా! భక్తచింతామణీ!

౧౩

తనువుల్ పెక్కులు దాల్చియైనఁ దుద కాత్మజ్ఞాననిర్మోహుఁడై
యనఘుండై పెడబాసి సంసరణ మైక్యంబొందఁ దీలోన జీ
వున కెంతో యవకాశమిచ్చిన దయాంభోరాశివంచున్ సదా
మన ముప్పొంగ భజింతు నిన్నుఁ; బరమాత్మా! భక్తచింతామణీ!

౧౪

నను దృష్టాంతముగా నొనర్చికొనుచున్ ద్వత్సృష్టలోకాళిపై
ననఘా! తావకవత్సలత్వముచు నే నాత్మన్ విమర్శింపఁ దోఁ
చును మార్జాలకిశోరసామ్య మెటు నేచున్ బ్రోచుకోఁ దమ్మ నీ
కను గ్రుడ్డుల్ జగదండముల్ భవదుపేక్షన్! భక్తచింతామణీ!

౧౫

మును తజ్ఞుల్ నినుఁ బొందు నిష్ఠలు దయాపూర్ణాత్ము లాత్మానుభూ
తిని గ్రంథావళి నంటిపండొలిచి ప్రీతిన్ జేతి కందించు లీ
ల నెఱింగింప దదర్థ్యబోధసుధ గ్రోలం బ్రాలుమాలించు దు
ష్టను దోలంగదవే యవిద్య; భవనాశా! భక్తచింతామణీ!

౧౬

నీ తత్త్వం బిదమిత్థమంచుఁ దెలియన్ నిక్కంబు శక్యంబె! ప్ర
ఖ్యాతుల్ మువ్వురు మూఁడు త్రోవలయి వేదంబొ ఋతం బచ్యుతా!
చేతం బయ్యెలలూఁగు; భక్తియె నినున్ జేరన్ సుమార్గంబు; స
ర్వాతీతం బది లేని తెల్వి వృథగాదా; భక్తచింతామణీ!

౧౭

ప్రేమన్ దల్లిగఁ జేసి, సృష్టజగముం బెంపింతు వద్దానిచే
స్వామీ! ప్రేమ పిపీలికాదికసమస్తప్రాణిసంరక్షణ
క్షేమాధారము; ప్రేమ నీవు తను బోషింతెట్లు, లోకంబు ని
న్నామై భక్తి భజింపఁ దెల్పితివిదు; దేవా! భక్తచింతామణీ!

౧౮

తా నీపై యరలేక యుండుటయె కాదా యోగసిద్ధి య
ద్దానన్ సిద్ధుఁడు సర్వశక్తుఁడు సమస్తజ్ఞుండు నీ యట్లు; దే
వా! నీ వాక్యమునందుఁ గల్గి దృఢవిశ్వాసంబు యత్నించి యీ
మేనన్ ధన్యులు గాంతు తత్ఫలము; సామీ! భక్తచింతామణీ!

౧౯

కనుఁగొ లేకునికిన్ విదేశమున విఖ్యాతంపుఁ బట్నంబునం
బెనువీథుల్ బినసందులుం దిరిగితిన్ భీతాత్మునై స్వప్నమే
యనుకొంచున్ ద్రుటి మధ్యమధ్యమున; మిధ్యంగా జగం బెంచుచున్
నిను నల్లేఁగన గమ్యు; మాన్పు మజ! భ్రాంతిన్; భక్తచింతామణీ!

౨౦

అలమన్ మబ్బులు పన్ని మిన్నొకటఁ, గన్నగ్గూబలెన్, వ్యర్థపుం
దలపుల్ లోఁ దెఱపీక మూఁక లగుచుంటన్, వెల్గు లన్నింటికిన్
వెలుఁగౌ నిన్ గనలేక వ్యాకులపడున్ జీవుండు; త్వద్ధ్యానమున్
సలుపన్ నిర్మలమానసం బొసఁగు మీశా! భక్తచింతామణీ!

౨౧

స్తవగీతంబులఁ దోమి గట్టిగను మీఁదన్ భవ్యభక్త్యార్పణో
ద్భవహార్ద్రాశ్రుజలంబులం దొలఁచి యంతం బోని దుర్వాసనన్
బ్రవినాశం బొనరింపఁ దావకపదాబ్జంబుల్ మనఃపీఠియం
దవిరామంబుగ నిల్పు భక్తుఁ డఘనాశా! భక్తచింతామణీ!

శ్రీకోపల్లి కృష్ణారాయనిర్యాణము

(ఫాల్గునబహుళ అష్టమినాడు గతించిరి.)

చిల్లరిగె శ్రీనివాసరావుగారు



అల్లదె కంటిరే వనము
నందున వృద్ధతపస్వి కోకిలన్
బెల్లగు దుఃఖ మేదో మదిఁ
బీడన సేయఁగ దాని నాఁచి తా
నుల్లమునందు రామభజ
నోత్సవ మొప్పఁగఁ జేయుచున్ స
పల్లెలవారితో సరస
భాషల నాడుచుఁ బ్రొద్దుఁ బుచ్చెడు
నల్లనివాఁడు దీర్ఘనయ
నంబులఁ బ్రేమలఁ జల్లువాఁడు నే
కల్లలఁ బోనివాఁడు సరి
గా వ్యవహార మొనర్పఁ జేతిలో
బిల్లనగ్రోవి నాఁగఁగను
పంచెడి లేఁగనిబట్టి దానితోఁ
జల్లనివాక్యముల్ రచన
సల్పెడువాఁ డపుడౌ కొకో చెప్పి

అతఁడట కృష్ణరావు తనయష్టదళాకృతిశాలలోపలన్
సతతము డోలికాభిరతిఁ జక్కఁగ నూఁగుచు యోగముద్రలో
మతి నిడి రామమంత్రమును మాటికిమాటికి సంస్మరించుచున్
జతురతఁ గాలమున్ గడపుసన్ముని నై తప మాచరించెడున్.

వెదకుచుఁ బోయెనో తనదు విద్దెలరాశినిఁ గూర్మిపుత్త్రి నా
పదవడి యున్నవాఁ డనుచుఁ బట్టియ తా నిట వచ్చి పల్కెనో
యుద నిది ర మ్మటంచుఁ బరమాత్ముఁడె దూతల నంపఁ జీరెనో
సుదినమునన్ యశోధనము సూనుల కర్పణఁ జేసి యేఁగెడిన్.

పొంగుచు శాస్త్రచర్చలకు బుద్ధులు సెప్పచుఁ జిన్నవారికిన్
బొంగుచు వేదముల్ వినఁగఁ బొంగుచుఁ బిల్లల మంజుభాషలన్
రంగుగ సేవఁ జేయు నికరంబు తరింపఁగఁ జేసి సంసృతి
రంగము వీడి యాతఁ డలరం జనియుండును బుణ్యలోకముల్.

పండిత పురాణం సూర్యనారాయణ తీర్థులుగారు

[illegible]ల యనంతుని[illegible]ంశ నవతరించినయట్టి రేవతీశునకు [illegible]స్యదైవతమ్ము
భారాభిభూతవిశ్వంభరా దేవికి విశ్రాంతి యొనగూర్చు విష్ణుమాయ
[illegible]వంశమ్ము నర్ధక్షణములోన సంయమనికిం దార్చు చతురదూతి
[illegible] ఖ్య దేశవాసిమహాజనుల నసూర్యంపశ్యలుగం జేసినట్టి జాణ
[illegible]గ్యయుగ దేశ్యరాజుల ధైర్యరమా వర్ధనమునకుం గడలితొల్పట్టి భరత
ఖండమున క[illegible]టికిని సాంక్రామికగుజ-యగు విషాదేవి కొనరింపుం దంజలియిక.

[illegible] కామాతురతం గనుల్ గానలే కాచార్యభార్యతోం గవగూడువాండొకండు
క్రోధగ్రహముచేం బరాధీనచిత్తుండై బ్రహ్మహత్య యొనర్చువాండొకండు
[illegible]భాతి గేకతాలోలమానసుండై సువర్ణమ్మును హరించువాండొకండు
[illegible]హమ్ముచే వెన్క ముందు చూడక మద్యపానమ్ము చేసినవాండొకండు
మానసు[illegible]గు నీచతుష్టయమ్ము-వారి నలుగురతోడ సావాస మొక్క
[illegible]యునను జేసినవాండొకండుం-గలసి పంచమహాపాతకులు నిజమ్ము.

[illegible] పోవును మానమూ చెడును విద్యా నాశముం జెందు హా!
[illegible] రోగనిధాన మూను పలునిందల్ నెత్తిపై కెక్కు నా
[illegible] తామసవృత్తియందు మునుంగుర్ మర్యాద యూ తప్పు బ్రాం
[illegible] చెడివారి దుర్గతులు వర్ణింపంగ వీలున్నదే!

[illegible]ల్లం జిత్తమునం దప్పక భ్రాంతి జనించు, దాన బో
[illegible]ంగంజాల కయయో పొనరింతురు ఘోరపాతకో
[illegible], దాన నిష్టపుడు దుర్గతిపాలగుచుంద్రు కావునన్
[illegible]! మద్యమును త్రాగకుండీ!! మఱి తాకంబోకుండీ!!!

[illegible] మే నెఱుంగని యెదో సంమోదమే కాని మీ-
[illegible]ల కాళరాత్రి, తమ యాయుర్వృత్తముం గాల్పంగా
[illegible]ము, సర్వనాశమున కావిర్భూత మై యున్న యీ
[illegible]న్నిడ్నాడి బాగుపడుండా మాభారతీయానుజుల్!

కల్లు [illegible] గంజాయి సారాయి-బ్రాంది భంగు వగయిరా లి వెల్ల
విష్ణ[illegible]లు కావునం-బిల్ల లున్నచోటం దల్లి యుండు.

నిషాదేవి కొనరింపుఁ డంజలి యిఁక"

పండిత పురాణం సూర్యనారాయణ తీర్థులుగారు

శ్రీల యనంతునిగుంశ నవతరించినయట్టి రేవతీసునుఁ [illegible]స్యదైవతమ్ము
భారాభిభూతవిశ్వంభరాదేవికి విశ్రాంతి యొనగూర్చ విష్ణుమాయ
[illegible]దవవంశమ్ము నర్ధక్షణములోన సంయమనికిఁ దార్చుచతురదూతి
[illegible]ఖ్య దేశవాసిమహాజనుల నసూర్యంపశ్యులుగఁ జేసినట్టి జాణ
[illegible]ర్యయుగ దేశ్యరాజుల ధైర్యరమ[illegible]—వర్ధనమునకుఁ గడలితోల్పట్టి భరత
ఖండమున క్షంతటికిని సాంక్రామికరుజ-యగు నిషాదేవి కొనరింపుఁ డంజలియిఁక.

[illegible]మాతురతఁ గనుల్ గానలే కాచార్యభార్యతోఁ గవగూడువాఁ డొకండు
క్రోధగ్రహముచేఁ బరాధీనచిత్తుఁ డై బ్రహ్మహత్య యొనర్చువాఁ డొకండు
[illegible]భాతిరేకతాలోలమానసుఁ డై సువర్ణమ్మును హరించువాఁ డొకండు
[illegible]హమ్ముచే వెన్క ముందు చూడక మద్యపానమ్ము చేసినవాఁ డొకండు
మానసు లగు నీచతుష్టయమ్ము-వారు నలుగురతోడ సావాస మొక్క
యయినను జేసినవాఁ డొకండుఁ-గలసి పంచమహాపాతకులు నిజమ్ము.

[illegible] పోవును మానమా చెడును విద్యా నాశముం జెందు హా!
[illegible] రోగనిధాన మౌను పలునిందల్ నెత్తిపై కెక్కు నా
[illegible] తామసవృత్తియందు మునుఁగుల్ మర్యాదయూ తప్పు బ్రాం
[illegible] చెడివారి దుర్గతులు వర్ణింపంగ వీలున్నదే!

[illegible]ల్లఁ జిత్తమునఁ దప్పక భ్రాంతి జనించు, దాన బా
[illegible]ంగఁజాల కయయో పొనరింతురు ఘోరపాతకో
[illegible]ము, దాన నిష్టపుడు దుర్గతిపా లగుచుంద్రు కావునన్
[illegible]! మద్యమును త్రాగకుఁడీ !! మఱి తాఁకఁబోకుఁడీ !!!

[illegible]మే నెఱుంగని యెదో సంమోదమే కాని మీ
[illegible]ల కాళరాత్రి, తమ యాయుర్వృతమ్ముం గాల్పఁగా
[illegible]ము, సర్వనాశమున కావిర్భూత మై యున్న యీ
[illegible] నాడి బాగుపడుఁడా మాభారతీయానుజుల్ !

కల్లు [illegible] గంజాయి సారాయి-బ్రాంది భంగు వగయిరా లీ వెల్ల
[illegible]లు కావునఁ-బిల్ల లున్నచోటఁ దల్లి యుండు.